శ్రీవేదవ్యాస విరచితం

అగ్నిమహాపురాణం

ప్రథమభాగం

(తెలుగు అనువాదంతో)

అనువాదకులు

ఆచార్య కె. ప్రతాప్


సంపాదకులు

ఆచార్య సింగరాజు దక్షిణామూర్తి శర్మ

ప్రత్యేకాధికారి ఐ/సి

పురాణేతిహాస ప్రాజెక్టు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

2021

AGNI MAHAPURANAM
FIRST PART
(with Telugu Translation)

Translated by
Prof. K. Pratap

Editor
Prof. S. Dakshinamurthy Sarma

T.T.D. Religious Publications Series No.1396


First Print : 2021

Copies: 500


Published by:
Dr. K.S. Jawahar Reddy, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Cover Design
Type Setting
Office of the Special Officer, Purana Itihasa Project,
TTD,Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press
Tirupati - 517 507.



శ్రీపద్మావతి అమ్మవారు   శ్రీవేంకటేశ్వరస్వామివారు



వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥

తిరుమల తిరుపతి దేవస్థానములు
పురాణ ఇతిహాస ప్రాజెక్టు
పండితపరిషత్తు
(సలహామండలి)

అధ్యక్షులు

డా॥ కె.యస్. జవహర్ రెడ్డి గారు ఐ.ఏ.యస్.

కార్యనిర్వహణాధికారి, తి.తి.దేవస్థానములు

సభ్యులు

శ్రీ ఎ.వి.ధర్మారెడ్డి గారు ఐ.డి.ఇ.యస్.
అదనపు కార్యనిర్వహణాధికారి
తి.తి.దే.,తిరుపతి

శ్రీమతి యస్. భార్గవి గారు ఐ.ఏ.యస్.
సంయుక్త కార్యనిర్వహణాధికారిణి
తి.తి.దే.,తిరుపతి

డా॥ కందాడై రామానుజాచార్యులు గారు
విశ్రాంత ప్రాచ్య కళాశాలాధ్యక్షులు
శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల
హైదరాబాద్

డా॥ శ్రీపాద సత్యనారాయణమూర్తిగారు
విశ్రాంత ఉపకులపతి
రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి

డా॥ శ్రీపాద సుబ్రహ్మణ్యం గారు
విశ్రాంత సంచాలకులు,
ఓరియంటల్ మాన్స్క్రిప్ట్స్ లైబ్రరీ - హైదరాబాద్

డా॥ ధూళిపాళ మహదేవమణి గారు
విశ్రాంత కళాశాలాధ్యక్షులు
ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల, రాజమండ్రి

డా॥ సముద్రాల లక్ష్మణయ్య గారు
పూర్వ ప్రత్యేకాధికారి
పురాణేతిహాస ప్రాజెక్టు, తి.తి.దేవస్థానములు

డా॥ కొంపెల్ల రామసూర్యనారాయణ గారు
విశ్రాంత ఆచార్యులు
రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం - తిరుపతి

డా॥ ఈ.ఏ.శింగరాచార్యులు గారు
విశ్రాంత కళాశాలాధ్యాపకులు
శ్రీవేంకటేశ్వర ప్రాచ్య కళాశాల - తిరుపతి

డా॥ కె. ప్రతాప్ గారు
విశ్రాంత ఆచార్యులు, సంస్కృత విభాగం
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం - తిరుపతి

కన్వీనర్

ఆచార్య సింగరాజు దక్షిణామూర్తి శర్మ
ప్రత్యేకాధికారి ఐ/సి, పురాణేతిహాస ప్రాజెక్టు
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుమల తిరుపతి దేవస్థానములు

పురాణేతిహాస ప్రాజెక్టు

పరిష్కరణ పరిషత్తు

డా॥ సముద్రాల లక్ష్మణయ్యగారు
పూర్వ ప్రత్యేకాధికారి, పురాణేతిహాస ప్రాజెక్టు,
తిరుమల తిరుపతి దేవస్థానములు,తిరుపతి.

డా॥ కందాడై రామానుజాచార్యులుగారు
విశ్రాంత ప్రాచ్య కళాశాలాధ్యక్షులు
శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృతకళాశాల
హైదరాబాద్

డా॥ కొంపెల్ల రామసూర్యనారాయణగారు
విశ్రాంత ఆచార్యులు
రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి

డా॥ ఈ.ఏ.శింగరాచార్యులుగారు
విశ్రాంత కళాశాలాధ్యాపకులు
శ్రీవేంకటేశ్వర ప్రాచ్యకళాశాల, తిరుపతి

డా॥ సూరం శ్రీనివాసులుగారు
విశ్రాంత ప్రాచ్య కళాశాలాధ్యక్షులు
శ్రీ గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కాలేజ్
తిమ్మసముద్రం

డా॥ ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తిగారు
విశ్రాంత డిస్ట్రిక్ట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్
నిడదవోలు

డా॥ కలవకొలను కాశీ విశ్వేశ్వరశర్మగారు
సంస్కృతోపన్యాసకులు,
కె.ఎస్.ఎన్.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
అనంతపురం

డా॥ తూమాటి సంజీవరావు గారు
మేనేజింగ్ ట్రస్టీ – చెన్నపురి తెలుగు అకాడమి
చెన్నై, తమిళనాడు.

డా॥ వేదాల వేంకట సీతారామాచార్యులుగారు
విశ్రాంత కళాశాలాధ్యక్షులు
ఎస్.బి.ఎస్. సంస్కృతకళాశాల, పొన్నూరు

డా॥ ధూళిపాళ మహదేవమణిగారు
విశ్రాంత కళాశాలాధ్యక్షులు
ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల, రాజమండ్రి

డా॥ ధూళిపాళ అన్నపూర్ణగారు
విశ్రాంత కళాశాలాధ్యాపకురాలు
ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల, రాజమండ్రి

డా॥ శ్రీపాద సత్యనారాయణమూర్తిగారు
విశ్రాంత ఉపకులపతి
రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి

డా॥ శ్రీపాద సుబ్రహ్మణ్యంగారు
విశ్రాంత సంచాలకులు,
ఓరియంటల్ మాన్‌స్క్రిప్ట్ లైబ్రరీ, హైదరాబాద్

డా॥ కె.నీలకంఠంగారు
విశ్రాంత ఆచార్యులు, సంస్కృత విభాగం,
ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్.

డా॥ పి.పి.వి.డి నాగత్రిశూలపాణిగారు
విశ్రాంత కళాశాలాధ్యక్షులు
ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ&పిజి కళాశాల,అనంతపురం.

శ్రీ గార్లపాటి ప్రభాకరశర్మగారు
విశ్రాంత ప్రిన్సిపాల్, ధర్మప్రబోధ కళాశాల
హిందూ ధర్మప్రచారపరిషత్, తి.తి.దే

కన్వీనర్

ఆచార్య సింగరాజు దక్షిణామూర్తి శర్మ
ప్రత్యేకాధికారి ఐ/సి, పురాణేతిహాస ప్రాజెక్టు,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

విషయానుక్రమణిక



తొలిపలుకు



ప్రాచీనసాహిత్యాన్ని సామాన్యుల కందుబాటులో వుంచాలన్న సదుద్దేశంతో ఇప్పటివరకు తిరుమల తిరుపతి దేవస్థానములు వ్యాసభాగవతాన్ని, వాల్మీకి రామాయణాన్ని వ్యాఖ్యానాలతో ప్రసిద్ధ పండితుల సహకారంతో ముద్రించి ప్రచురించడం జరిగింది. ఆ తరువాత పురాణ ఇతిహాస ప్రాజెక్టు ఆధ్వర్యవంలో పదునెనిమిది పురాణాలను తెలుగులోనికి అనువదించే కార్యక్రమం చేపట్టింది. అతిప్రాచీనమైన పురాణసంహితలను విభజించి పదునెనిమిది మహాపురాణాలుగా సత్యవతీసుతుడయిన వ్యాసుడు లోకానికందించాడని సంప్రదాయం చెబుతోంది.

ప్రస్తుతం ప్రచురించబడుతున్న అగ్నిమహాపురాణం అష్టాదశమహాపురాణాలలో ఒకటి. అగ్నిరూపుడయిన శ్రీమహావిష్ణువునుండి ఆవిర్భవించడం చేత దీనిని అగ్నిమహాపురాణంగా పేర్కొనటం జరిగింది. అగ్నిదేవుడు తొలుత వసిష్ఠమహర్షికి చెప్పిన ఈ పురాణాన్ని వ్యాసుడు ఆయననుండి గ్రహించి తన శిష్యుడయిన సూతునికి బోధించాడట. సూతుడు నైమిశారణ్యంలో ఇతర ఋషులకు బోధిస్తూ వున్నట్టు ఈ పురాణం ఆరంభమవుతుంది.

పన్నెండువేల పైచిలుకు శ్లోకాలతో మూడువందల ఎనభైమూడు అధ్యాయాలు కలిగిన అగ్నిమహాపురాణం ప్రస్తుతం రెండు భాగాలుగా విభజింపబడింది. మొదటి భాగంలో 209 అధ్యాయాలున్నాయి. రామాయణ, భారత భాగవతాది ఇతిహాసాల కథనంతో పురాణం ప్రారంభమౌతుంది. భగవదారాధనాకేంద్రాలయిన దేవాలయాలకు సంబంధించిన ఆలయనిర్మాణం, ప్రతిమాలక్షణం, ప్రతిష్ఠావిధి విధానం, మంత్ర – యంత్ర– తంత్ర ప్రయోగాలవంటి వివిధ అంశాలతోనూ, కాశీ ప్రయాగ లాంటి తీర్థక్షేత్రాదుల మాహాత్మ్యాలతోనూ, వైశిష్ట్యాలతోనూ ఈ భాగం అంతమవుతుంది. ఇందలి తీర్థక్షేత్రాల వర్ణన, వ్రతాల వివరణ – సనాతనధర్మం పట్ల ప్రజలకు విశ్వాసం పెంచుతుందన్న విషయంలో సందేహంలేదు.

ఇప్పటివరకు పురాణ ఇతిహాస ప్రాజెక్టు ద్వారా కూర్మపురాణం, బ్రహ్మపురాణం (రెండుభాగాలు), విష్ణుపురాణం, మత్స్యపురాణం (రెండు భాగాలు) ముద్రించబడ్డాయి. ఈ పురాణభాగాన్ని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, సంస్కృతవిభాగ విశ్రాంతాచార్యులైన డా॥ కె. ప్రతాప్‌గారు అనువదించారు. వీరు ప్రాజెక్టునందు కన్సల్టెంట్‌గా కూడా పనిచేస్తున్నారు. వీరికి అభినందనలు.

ప్రస్తుతం పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న ఆచార్య సింగరాజు దక్షిణామూర్తి శర్మనూ, పండితపరిషత్తు సభ్యులనూ, పరిష్కరణ పరిషత్సభ్యులనూ, ఇందుకు సహకరించినవారందరినీ అభినందిస్తున్నాము.

శ్రీవేంకటేశ్వరస్వామి దయతో మిగిలిన పురాణాలు కూడా త్వరలో వెలుగు చూడగలవని ఆశిస్తున్నాము.

డా॥ కే.యస్.జవహర్ రెడ్డి ఐ.ఏ.యస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

నివేదన

అగ్నిమహాపురాణాన్ని అగ్నిదేవుడు వసిష్ఠమహర్షికి బోధించాడు. ఈ పురాణానికి పురాణసాహిత్యంలో ఒక ప్రత్యేక స్థానమున్నది. వైదిక ఋషులు తొట్టతొలుత దర్శించిన దైవం అగ్నిదేవుడు. 'అగ్నిమీళే పురోహితం' అంటూ ఋగ్వేదసంహిత ఆరంభమవుతుంది. కనిపించే మర్త్యలోకానికి కనబడని స్వర్గలోకానికి వారధి అగ్ని. ఇతడు రూపారూపుడు. యజమానుడు సమర్పించే ఆహుతులను దేవతలకందించి, వారి అనుగ్రహాన్ని వరుణరూపంలో మానవులకు అందించే మధ్యవర్తి అగ్నిదేవుడు. దేవతలు అగ్ని ముఖాలుగా పేర్కొనబడ్డారు. వారు అగ్నిద్వారానే హవిస్సులను స్వీకరిస్తారు.

ఆధునిక సమాజశాస్త్రజ్ఞులు కూడా మానవసమాజవికాసానికి అగ్నిని, చక్రాన్ని ఆదిమమానవుని తొలి అన్వేషణా పరికరాలుగా పరిగణిస్తారు. అటువంటి అగ్నిదేవుడు వక్తగావున్న ఈ పురాణం, అనేకానేక శాస్త్రవిషయాలను సంకలనరూపంలో అందిస్తుంది. పురాణం పూర్వార్ధంలో ఆరాధనానికాధారమైన ఆలయవిజ్ఞానానికి సంబంధించిన, శిల్ప, మంత్ర, యంత్ర, తంత్ర, వాస్తు, పూజా, దీక్షా, వ్రత, దానాది అంశాలను సుదీర్ఘంగా వివరిస్తుంది.

భావాలకు భౌతికరూపం కల్పించే ప్రక్రియలో భాగంగా అగ్నిదేవునికి కూడా ఒక మూర్తిని రూపకల్పన చేసే ప్రయత్నం ఈ పురాణంలో జరిగింది. జ్వలించే మంటలను నాలుకలుగా భావించి 'సప్తజిహ్వుడనే' పేరుతో అగ్నికి ఆకారాన్ని కల్పించి, ఆ జిహ్వలు హిరణ్య, కనక, రక్త, కృష్ణ, సుభద్ర, అతిరిక్త, బహురూప అనే వర్ణాలను కలిగివుంటాయని చిత్రీకరణ చేస్తుంది. అటువంటి అగ్నిదేవుని ఒక్కొక్క ముఖాన్ని ఒక్కొక్క బీజాక్షరంతో ఆరాధించాలని య్రూ, ల్రూ, వ్రూ, శ్రూ, ష్రూ, స్రూ, హ్రూ అనే బీజాక్షరాలను కూడా సూచించింది అగ్నిపురాణం.

బీజాని సప్తజిహ్వానా మగ్నేర్వ్యోమాయ భణ్యతే ॥

విరేపావన్తిమౌ వర్ణౌ రేఫషష్ఠస్వరాన్వితౌ ।
ఇందు బిందు శిఖాయుక్తౌ జిహ్వే బీజాద్యనుక్రమాత్ ॥ (అగ్ని పు. 81-45, 46)

వక్తృ శ్రోతృ పరంపరలో సాగే ఈ పురాణం పేరుకి ఏకకర్తృకమనిపించినా ప్రతిపాదించే వివిధ శాస్త్ర విషయాలు ఆయా శాస్త్రకర్తలే బోధించినట్లుగా చెప్పడంవల్ల ఇది బహుకర్తృకమనిపించక మానదు. ఉదాహరణకు ఆరంభంలోని విష్ణు అవతారాలు, రామాయణాది ఇతిహాసాలు, పురాణలక్షణాలు, కర్మకాండ, ప్రాయశ్చిత్తాలు, వ్రతాలు, అగ్నిదేవుడు బోధిస్తాడు. విష్ణువుకు సంబంధించిన అర్చనా ప్రకారాలను, తాంత్రిక విధానాలను నారదుడు చెబుతాడు. దేవాలయ నిర్మాణం, కలశస్థాపన, వాసుదేవ విగ్రహలక్షణాలు హయగ్రీవుడు వివరిస్తాడు. గణపతి, సూర్య, శివ, చండ, కపిలాది ఆరాధనా విధానాలను పరమేశ్వరుడు ప్రతిపాదిస్తాడు. వర్ణాశ్రమధర్మాలు, నిత్యాచారవిధి, ద్రవ్యశుద్ధి, పాపప్రాయశ్చిత్తాదులు పుష్కరుడు తెలియచేస్తాడు. ఆలాగే శ్రీరాముడు రాజనీతి శాస్త్రాన్ని, సముద్రుడు సాముద్రిక శాస్త్రాన్ని, ధన్వంతరి ఆయుర్వేద శాస్త్రాన్ని, పాలకాప్యుడు గజవైద్యాన్ని, శాలిహోత్రుడు అశ్వవైద్యాన్ని,

స్కందుడు కుమారవ్యాకరణాన్ని, శ్రీకృష్ణుడు భగవద్గీతను, యముడు యమగీతను బోధించినట్టుగా స్పష్టంగా ఇందులో తెలియజేయడమయింది. ఈ కారణం చేతనే ఈ పురాణానికి సర్వశాస్త్రసారమని ప్రసిద్ధి. ఇది తామసిక పురాణంగా పరిగణించడం చేత శివారాధనా ప్రాధాన్యము ఇందులో కనబడుతుంది. అయినా –

విష్ణుః కాలాగ్నిరుద్రోఽహం విద్యాసారం వదామి తే ।
బ్రహ్మాగ్నేయం పురాణం యత్సర్వం సర్వస్య కారణమ్ ॥ (అగ్ని పు. 1-14)

విష్ణువునైన 'నేనే కాలాగ్ని రుద్రుడను, సర్వస్వరూపమును, సర్వకారణమును, ప్రాచీనమైన విద్యాసారమును నేనే' అంటూ అగ్నిదేవుడు పురాణారంభాధ్యాయంలోనే హరిహరాత్మకమైన సమన్వయవాదానికి నాంది పలుకుతాడు. నూటడెబ్బై నాల్గవ అధ్యాయంలో (13) విష్ణువు, అగ్ని ఒకే దేవతయొక్క రెండు రూపాలని పేర్కొన్న శైవాగమాలకు, శాస్త్రాలకు సంబంధించిన విషయాలు పురాణంలో సగభాగానికి పైగా వివరించడం ద్వారా మూలాలన్నింటినీ సమన్వయ దృష్టితో ప్రతిపాదించడం అగ్నిపురాణం యొక్క వైశిష్ట్యం అని మనకు స్పష్టంగా తెలుస్తోంది.

దాదాపు పంద్రెండువేల శ్లోకాలు కలిగిన ఈ పురాణాన్ని రెండు సంపుటాలుగా ప్రచురించడం జరిగింది. రెండు వందల తొమ్మిది అధ్యాయాలు కలిగిన మొదటి సంపుటాన్ని అనువదించటంతో పాటు ప్రస్తుతం ప్రాజెక్టునందు కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న ఆచార్య కె. ప్రతాప్‌గారికి కృతజ్ఞతలు.


ఈ గ్రంథభాగాన్ని ముద్రణార్హంగా తయారుచేసిన పరిష్కరణ పరిషత్సభ్యులకూ, సహాయ పరిశోధకుడు డా॥ యస్. దశరథకూ, కన్సల్టెంట్ శ్రీ యస్. బి.యస్. భట్టాచార్యగారికీ, సుందరంగా డి.టి.పి చేసిచ్చిన డి.టి.పి ఆపరేటర్లకూ అభినందనలు.

ప్రాజెక్టులో ఎప్పటికప్పుడు సిద్ధం చేస్తున్న పురాణాలు వెలుగులోకి రావడానికి తోడ్పడుతున్న తి.తి.దే. ధర్మకర్తలమండలివారికీ, కార్యనిర్వహణాధికారి అయిన డా॥ కే.యస్. జవహర్ రెడ్డి, ఐ.ఏ.యస్., తి.తి.దే గారికీ, అదనపు కార్యనిర్వహణాధికారి శ్రీమాన్ ఏ.వి. ధర్మారెడ్డి, ఐ.డి.ఇ.యస్., తి.తి.దే. గారికీ, సంయుక్త కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి సదా భార్గవి ఐ.ఏ.యస్., తి.తి.దే., గారికీ ప్రాజెక్టు పండిత పరిషత్తు సభ్యులకూ కృతజ్ఞతా పూర్వకవందనాలు.

ఈ పురాణయజ్ఞం నిరాటంకంగా జరుగునట్లు శ్రీనివాసుడు అనుగ్రహించుగాక!

ఆచార్య సింగరాజు దక్షిణామూర్తి శర్మ
ప్రత్యేకాధికారి ఐ/సి
పురాణ ఇతిహాస ప్రాజెక్టు, తి.తి.దే.

పురాణ పురుషుడు శ్రీమన్నారాయణుడు



బ్రాహ్మం మూర్ధా హరేరేవ హృదయం పద్మసంజ్ఞకమ్ । వైష్ణవం దక్షిణో బాహుః వాయుర్వామో మహేశితుః ॥
ఊరూ భాగవతం ప్రోక్తం నాభిః స్యాన్నారదీయకమ్ । మార్కండేయం చ దక్షాంఘ్రిః వామో హ్యాగ్నేయముచ్యతే ॥
భవిష్యం దక్షిణో జానుర్విష్ణోరేవ మహాత్మనః । బ్రహ్మవైవర్తసంజ్ఞం తు వామో జానురుదాహృతః ॥
లైంగం తు గుల్ఫకం దక్షం వారాహం వామగుల్ఫకమ్ । స్కాందం పురాణం లోమాని త్వగస్య వామనం స్మృతమ్ ॥
కౌర్మం పృష్ఠం సమాఖ్యాతం మాత్స్యం మేధః ప్రకీర్త్యతే । మజ్జా తు గారుడం ప్రోక్తం బ్రహ్మాండం చాస్థి గీయతే ॥
ఏవమేవాభవద్విష్ణుః పురాణావయవో హరిః ।

పురాణప్రశస్తి
(అష్టాదశపురాణాలు)

మహామహోపాధ్యాయ డా॥ సముద్రాల లక్ష్మణయ్య

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥
నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్ ॥

అతి ప్రాచీనకాలంలో గురుకులాలలో విద్యనభ్యసించే విద్యార్థులు పదునాలుగు విధాలైన విద్యల నభ్యసించేవారు. ఆ విద్యల నిలా పేర్కొనడం జరిగింది.

అంగాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః ।
పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతాశ్చతుర్దశ ॥

శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం–అనే ఆరు వేదాంగాలు, ఋగ్యజుస్సామాథర్వణము లనే నాలుగు వేదాలు, మీమాంస, న్యాయం, పురాణం, ధర్మశాస్త్రం–అనేవే పదునాల్గు విద్యలు.

'వేదోఽఖిలో ధర్మమూలం' అన్నట్లు వేదమంతా ధర్మమూలమైనది. వేదోక్తమైన ధర్మాలను గ్రహించడం అందరికీ సాధ్యంకాని పని. అందుచేత వేదాలను విభజించిన వేదవ్యాసుడే వేదార్థాలను సామాన్యులు గూడా గ్రహించడాని కనువుగా పురాణాలను రచించాడు. **అష్టాదశపురాణానాం కర్తా సత్యవతీసుతః** –అను ప్రమాణవచనం కూడా పదునెన్మిది పురాణాల రచయిత సత్యవతీ సుతుడైన వ్యాసుడే అని నిరూపిస్తున్నది.

ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్ ।
బిభేత్యల్పశ్రుతాద్వేదో మామయం ప్రహరిష్యతి ॥

అల్పజ్ఞుడు తనకు హాని కల్గిస్తాడేమో అని వేదం భయపడుతుంది. అందువల్ల ఇతిహాసాలతోనూ, పురాణాలతోనూ వేదార్థాలను విస్తరింపజేయాలి. ఈ దృష్టితోనే, అనగా అల్పజ్ఞులను దృష్టిలో పెట్టుకొనే వ్యాసుడు వేదార్థాలను పురాణాలద్వారా విస్తరింపజేశాడు. అట్లని పురాణాలు అల్పజ్ఞులకు మాత్రమే పరిమితమైనవి కావు. అధికజ్ఞులు కూడా గ్రహించవలసిన విషయాలు పురాణాలలో ఎన్నో ఉన్నాయి.

వేదం ప్రభువుతో సమానమైనది. శబ్దప్రధానమైన వేదవాణి కర్తవ్యవిషయంలో రాజాజ్ఞను పోలి వుంటుంది. పురాణవచనం మిత్రతుల్యంగా వుంటుంది. అది అర్థప్రధానమై శ్రోతను కర్తవ్యానికి పురికొల్పుతుంది. కావ్యం కాంతాసమ్మితమై సరసంగా బోధించి పాఠకుణ్ణి కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తుంది అని ఆలంకారికులు వేదార్థాలను వివరించే పురాణాలకు మిత్రసాదృశ్యాన్ని ప్రతిపాదించారు.

యద్వేదాత్ప్రభుసమ్మితాదధిగతం శబ్దప్రధానాచ్చిరం
యచ్చార్థప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్సమ్మితాత్ ।

కాన్తాసమ్మితయా యయా సరసతామాపాద్య కావ్యశ్రియా
కర్తవ్యే కుతుకీ బుధో విరచితస్తస్మై స్పృహాం కుర్మహే ॥ (ప్రతాపరుద్రీయం)

పురాణాలలో గూడా కావ్యశైలిని పాటించి రసవత్తరంగా కర్తవ్యబోధ కావించిన ఘట్టాలెన్నో ఎడనెడా కానవస్తాయి.

పురాణాలలో పూర్వకాలానికి చెందిన అనేక కథలున్నాయి. కథాకథనం ద్వారా ధర్మస్వరూపం అందులో నిరూపింపబడింది. పురాణకథలు వాగ్వైభవాన్ని ప్రదర్శించడానికి చెప్పినవి కావనీ, విజ్ఞాన వైరాగ్యాలను విస్తరించి చెప్పడానికే ఆ కథలను వివరించడమయిందనీ భాగవతపురాణంలో వ్యాసభగవానుడే చెప్పాడు.

కథా ఇమాస్తే కథితా మహీయసాం
వితాయ లోకేషు యశః పరేయుషామ్ ।
విజ్ఞానవైరాగ్య వివక్షయా విభో!
వచోవిభూతిర్న చ పారమార్థ్యమ్ ॥ (భాగవతం–12–3–14)

ఇక్కడ 'విజ్ఞాన' మంటే వేదవిజ్ఞానమనే గ్రహించాలి.

'వేదాః ప్రతిష్ఠితాస్సర్వే పురాణే నాత్ర సంశయః' పురాణాలలో వేదాలు ప్రతిష్ఠితాలై ఉన్నాయి. ఇందులో సందేహం లేదు. కథల ద్వారా అవి ఆవిష్కృతాలవుతాయి.

పురాణ ప్రాముఖ్యం

యన్నదృష్టం హి వేదేషు తత్సర్వం లక్ష్యతే స్మృతౌ ।
ఉభయోర్యన్న దృష్టం హి తత్పురాణే ప్రతీయతే ॥

వేదాలలో గోచరం కానిదంతా స్మృతులలో కనిపిస్తుంది. శ్రుతి స్మృతులు రెండింటిలో కనిపించనిది పురాణం ద్వారా అవగతం అవుతుంది అన్న ప్రమాణాన్ని బట్టి శ్రుతులలోనూ, స్మృతులలోనూ లేని విషయాలను సైతం విస్తృతరచనావిధానం కల పురాణాలద్వారా గ్రహించవచ్చునని తెలుస్తున్నది. **'పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతమ్'** అన్నట్లు శాస్త్రాలన్నింటిలోను మొదటిదిగా పురాణాన్ని విధాత స్మరించాడని విదితమవుతున్నది. యాగానుష్ఠానసమయంలో పురాణాలు పఠించే సంప్రదాయం కద్దు. ఇంకా పురాణాలలో భగవన్మహిమ, భగవదవతారాలు, భక్తిప్రబోధం, నానావిధాలైన ఆచారాలు, ధర్మాధర్మాలు, సాంఘిక –చారిత్రకాంశాలు, కళలు, వేదాంతతత్త్వాలు, నీతి ఇత్యాదిగా ఎన్నో విషయాలు నిరూపితాలయ్యాయి.

పురాణం ఐహికాముష్మిక సుఖసాధనం. మన సంస్కృతి సంప్రదాయాలను గ్రహించడానికి పురాణజ్ఞానం అవసరం.

పురాణ శబ్ద నిర్వచనం

పురాణం అంటే – పురా భవం ప్రాచీనకాలంలో రచించబడినది అని అర్థం.

పురాఽపి నవం – ప్రాచీనమైనా విషయ విశిష్టతను బట్టి క్రొత్తది అని మరొక అర్థం.

పురా–అణతి–ఆగతానాగతే కథయతీతి పురాణం–అంటే జరిగిన, జరుగనున్న కాలానికి చెందిన విషయాలను వివరించునది అని వేరొక అర్థం.

పురా–పూర్వస్మిన్ జాతమితి పురాణమ్–పూర్వం ఎప్పుడో జరిగిన వృత్తాంతం పురాణం అని భావం.

పురా–అంటే పరంపరను వ్యక్తం చేసేది పురాణం అని మరొక వివరణ.

పురా–ప్రాచీన కాలోదంతం అనక్తీతి పురాణం – పురాతన కాలానికి చెందిన చరిత్రను చెప్పునది పురాణం.

ఇలా పురాణ శబ్దానికి పలు విధాల నిర్వచనం పెద్దలు చెప్పారు.

పురాణోత్పత్తి

అథర్వవేదంలో పురాణ శబ్దం ప్రయుక్తమైంది. యజ్ఞోచ్ఛిష్టంనుండి పురాణం పుట్టినదని అందులో చెప్పబడింది.

ఋచః సామాని ఛందాంసి పురాణం యజుషా సహ ।
ఉచ్ఛిష్టాజ్జజ్ఞిరే సర్వే దివి దేవా దివి శ్రితాః ॥ అథర్వ సంహిత (11-7-24)

నాల్గువేదాల తరువాత ఇక్కడ పురాణోత్పత్తి నిర్దేశించబడింది. పురాణాల ఉనికి వేద సమకాలికమని తెలుస్తున్నది.

అందుచేత వేదసంహితల కాలంలోనే పురాణాలకు చెందిన మూలస్వరూపం రూపొందిందని భావించవచ్చు. బృహదారణ్యకోపనిషత్తులోని ఈ క్రింది వాక్యం గమనార్హం.

"అస్య మహతో భూతస్య నిఃశ్వసితమేతత్ యదృగ్వేదో, యజుర్వేదస్సామవేదోఽథర్వాఙ్గిరసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణి".(2-4-10)

ఈ ఉపనిషద్ వాక్యం వేదాదులతోపాటు పురాణం కూడా పరమాత్మయొక్క నిఃశ్వాసరూపమైనదని వ్యక్తం చేస్తున్నది. దీనివల్ల వేదం ఎంత ప్రాచీనమో పురాణం కూడా అంతే ప్రాచీనమని గ్రహించవచ్చు. ఇక్కడ పురాణ శబ్దం ఏకవచనంలో ప్రయుక్తమైనది. అందుచేత పూర్వం సంక్షిప్తంగా ఉండిన పురాణం కాలక్రమంలో విస్తృతరూపం సంతరించుకొని వివిధ పురాణాలుగా విస్తరించిందని భావించవచ్చు.

భారతీయసంస్కృతిని ప్రతిబింబించే దర్పణాలు పురాణాలు. సామాన్య జనానీకంలో సనాతన ధర్మతత్త్వాన్ని ప్రచారం చేయడంలో అవి ప్రముఖపాత్ర వహించాయి. ఆధునికకాలంలో ప్రాచ్య పండితులేకాక పాశ్చాత్య పండితులు కూడా పురాణాల విశిష్టతను గుర్తించారు. పురాణం అన్న వ్యవహారమే ఇది అతిప్రాచీన సాహిత్యమని తెలియజేస్తుంది.

పురాణాలకంటే భిన్నంగా ఇతిహాసాలను గూడా మన పెద్దలు పేర్కొన్నారు. గతకాలంలో జరిగిన సంఘటనలను తెలిపేవి ఇతిహాసాలు. ఇతి హ+ఆస = ఇతిహాసం అనగా ఇలా పూర్వం జరిగినది–అని అర్థం. పురాణంలోని విషయాలు ఇతిహాసంలోని అంశాలకంటె వ్యాపకంగానూ, విస్తృతంగానూ వుంటాయి.

సాధారణ పురాణాల నుద్దేశించి నిర్దేశించిన సర్గం, ప్రతిసర్గం మొదలైన లక్షణాల కంటె భిన్నమైన వివిధ విషయాలు పురాణాలలో గోచరిస్తాయి. ఉదా: అగ్నిపురాణాన్ని పరిశీలిస్తే వివిధ విద్యలు, పదార్థలక్షణాలు, స్వప్నాలు,

శకున ఫలితాలు, కావ్యనాటక లక్షణాలు, ప్రళయస్వరూపం, నరకం తీరుతెన్నులు, అద్వైత బ్రహ్మతత్త్వం మున్నగు అంశాలు అందులో ఉండడం గమనార్హం. అందుకే అగ్నిపురాణాన్ని 'జ్ఞానకోశం' అన్నారు.

సృష్ట్యారంభంనుండి నేటివరకు సమాజంలోని స్థితిగతులను చెప్పే పురాణాలను శ్రద్ధతో పఠించి పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అంతేకాని అవేవో కల్పనాత్మకమైన కథలని ఉపేక్షించడం తగదు. పురాణాలను ఏ దృష్టితో వ్యాసభగవానుడు రచించాడు? అన్న ప్రశ్నకు ఈ క్రింది శ్లోకం సమాధానమిస్తున్నది.

విష్ణోరంశో మునిర్జాతః సత్యవత్యాం పరాశరాత్ ।
పురాణసంహితాం దధ్యౌ తేషాం ధర్మవిధిత్సయా ॥

విష్ణ్వంశంతో జనించిన సత్యవతీ పరాశరుల పుత్రుడగు వ్యాసుడు ధర్మస్వరూప నిరూపణకై పురాణసంహితను రూపొందించాడని భావం.

అంతేకాక శ్రీమన్నారాయణుడు స్వయంగా వ్యాసరూపుడై వేదార్థాల విస్తృతి నపేక్షించి భూతలములో పురాణాలు రచించాడని ఈ క్రింది శ్లోకం నిరూపిస్తున్నది.

విస్తారాయ చ వేదానాం స్వయం నారాయణః ప్రభుః ।
వ్యాసరూపేణ కృతవాన్ పురాణాని మహీతలే ॥

సూతుని ద్వారా ఈ పురాణవాఙ్మయం ప్రచారంలోకి వచ్చింది. నైమిశారణ్య నివాసులైన శౌనకాది మునులు సూతునినుండి ఈ పురాణాలను విన్నారు.

విష్ణువుయొక్క అవయవాలే పురాణాలు

త్రిమూర్తులలో ఒక్కడుగా, స్థితికారకుడుగా, దుష్టశిక్షకుడుగా, శిష్టరక్షకుడుగా, ధర్మసంస్థాపకుడుగా ప్రసిద్ధుడైన శ్రీమహావిష్ణుదేవుని యొక్క అవయవాలుగా పదునెన్మిది పురాణాలను పేర్కొనడం కద్దు. దీన్నిబట్టి ధర్మప్రభువైన అచ్యుతునికీ, ధర్మస్వరూప నిరూపకాలైన పురాణాలకూ కల సామ్యాన్ని గ్రహించవచ్చు. పురాణాలు ఈ క్రిందివిధంగా విష్ణుదేవుని అవయవాలుగా పేర్కొనబడ్డాయి.

బ్రాహ్మం మూర్ధా హరేరేవ హృదయం పద్మసంజ్ఞకమ్ ।
వైష్ణవం దక్షిణో బాహుః వాయుర్వామో మహేశితుః ॥

ఊరూ భాగవతం ప్రోక్తం నాభిః స్యాన్నారదీయకమ్ ।
మార్కండేయం చ దక్షాంఘ్రిః వామో హ్యాగ్నేయముచ్యతే ॥

భవిష్యం దక్షిణో జానుర్విష్ణోరేవ మహాత్మనః ।
బ్రహ్మవైవర్తసంజ్ఞం తు వామో జానురుదాహృతః ॥

లైంగం తు గుల్ఫకం దక్షం వారాహం వామగుల్ఫకమ్ ।
స్కాందం పురాణం లోమాని త్వగస్య వామనం స్మృతమ్ ॥

కౌర్మం పృష్ఠం సమాఖ్యాతం మాత్స్యం మేదః ప్రకీర్త్యతే ।
మజ్జా తు గారుడం ప్రోక్తం బ్రహ్మాండం చాస్థి గీయతే ॥
ఏవమేవాభవద్విష్ణుః పురాణావయవో హరిః ।

దీని తాత్పర్యం ఇది-శ్రీమహావిష్ణువునకు బ్రహ్మపురాణం-శిరస్సు, పద్మపురాణం-హృదయం, విష్ణుపురాణం-దక్షిణహస్తం, వాయుపురాణం-వామహస్తం, భాగవతపురాణం-తొడలు, నారదపురాణం-నాభి, మార్కేండయపురాణం-దక్షిణపాదం, అగ్నిపురాణం-వామపాదం, భవిష్యపురాణం-కుడి మోకాలు, బ్రహ్మవైవర్త పురాణం-ఎడమ మోకాలు, లింగపురాణం-కుడి చీలమండ, వరాహపురాణం-ఎడమ చీలమండ, స్కాంద పురాణం-కేశాలు, వామనపురాణం-చర్మం, కూర్మపురాణం-వీపు, మత్స్యపురాణం-మెదడు, గరుడపురాణం-మజ్జ, బ్రహ్మాండపురాణం-ఎముకలు. ఇలా శ్రీహరి పురాణాలే అవయవాలుగా కల్గి వున్నాడు.

పురాణ సంఖ్య

పురాణాలు మొత్తం పదునెనిమిది. వీటిని ఆ యా పురాణాల పేర్లలో మొదటి అక్షరాన్ని మాత్రం పేర్కొనే ఒక శ్లోకంలో ఇలా చెప్పడమయింది.

మద్వయం భద్వయం చైవ బ్రత్రయం వ చతుష్టయమ్ ।
అనాపలింగ కూస్కాని పురాణాని విదుర్బుధాః ॥

'మ' అనే అక్షరంతో ప్రారంభమయ్యే పురాణాలు రెండు-(1) మత్స్యపురాణం (2) మార్కండేయపురాణం. 'భ' అను అక్షరంతో ప్రారంభమయ్యేవి, రెండు -(1) భాగవతం (2) భవిష్యపురాణం -'బ్ర'తో ప్రారంభమయ్యేవి -మూడు (1) బ్రహ్మపురాణం (2) బ్రహ్మాండపురాణం (3) బ్రహ్మవైవర్త పురాణం -'వ' కారంతో ప్రారంభమయ్యేవి నాల్గు (1) విష్ణుపురాణం (2) వాయుపురాణం (3) వామనపురాణం (4) వరాహపురాణం -అ=అగ్నిపురాణం నా=నారదపురాణం-ప=పద్మపురాణం, లిం=లింగపురాణం, గ=గరుడపురాణం, కూ=కూర్మపురాణం, స్కా=స్కాందపురాణం ఇలా మొత్తం పురాణాల సంఖ్య పదునెన్మిది.

పురాణ విభాగం

పురాణాలను మహాపురాణాలనీ, ఉప పురాణాలనీ రెండు విధాలుగా విభజించడం కద్దు. పైన ప్రథమాక్షర నిర్దేశంతో పేర్కొన్నవన్నీ మహాపురాణాలే. ఈ క్రిందివిధంగా కూడా ఈ పురాణాలను పెద్దలు నిర్దేశించారు.

బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ వాయవీయం తథైవ చ ।
భాగవతం నారదీయం మార్కండేయం చ కీర్తితమ్ ॥
ఆగ్నేయం చ భవిష్యం చ బ్రహ్మవైవర్తలింగకే ।
వారాహం చ తథా స్కాందం వామనం కూర్మసంజ్ఞకమ్ ।
మాత్స్యం చ గారుడం తద్వద్బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్ ॥

ఈ పదునెన్మిది పురాణాలనూ పద్మపురాణం సాత్త్వికాలు, రాజసాలు, తామసాలు అని మూడు వర్గాలుగా విభజించింది.

సాత్త్వికాలు–

వైష్ణవం నారదీయం చ తథా భాగవతం శుభమ్ ।
గారుడం చ తథా పాద్మం వారాహం శుభదర్శనే ॥

రాజసాలు–

బ్రహ్మాండం బ్రహ్మవైవర్తం మార్కండేయం తథైవ చ ।
భవిష్యం వామనం బ్రాహ్మం రాజసాని నిబోధత ॥

తామసాలు–

మాత్స్యం కౌర్మం తథా లైంగం శైవం స్కాందం తథైవ చ ।
ఆగ్నేయం చ షడేతాని తామసాని నిబోధత ॥

ఇందులో (1) వైష్ణవం (2) నారదీయం (3) భాగవతం (4) గారుడం (5) వారాహం (6) పాద్మం –అనునవి సాత్త్వికపురాణాలు. (1) బ్రహ్మాండం (2) బ్రహ్మవైవర్తం (3) మార్కండేయం, (4) భవిష్యం (5) వామనం (6) బ్రాహ్మం–అనేవి రాజసాలు. (1) మాత్స్యం (2) కౌర్మం (3) లైంగం (4) వాయవీయం (శైవం) (5) స్కాందం (6) అగ్నేయం అనేవి తామసాలు.

ఇలా ఒక్కొక్క వర్గంలో ఆరేసి పురాణాలు లెక్కకు వస్తాయి.

సాత్త్వికపురాణాలు శ్రీమహావిష్ణువు యొక్క ప్రాధాన్యాన్నీ, రాజస పురాణాలు చతుర్ముఖ బ్రహ్మ ప్రాముఖ్యాన్నీ, తామస పురాణాలు శివునియొక్క ఆధిక్యాన్నీ వర్ణిస్తున్నాయి. ఈ ముగ్గురు దేవతలు త్రిమూర్తులుగా ప్రసిద్ధులు.

అన్ని పురాణాలూ ఈ దేవత లందరికీ సమప్రాధాన్యాన్ని ప్రతిపాదించక కొన్ని పురాణాలు ఒక దేవతను ఇతర దేవతల కంటె అధికుడని చెప్పడం యుక్తమా? అనే సంశయం కలుగవచ్చు.

వేదం **'ఏకం సత్ విప్రా బహుధా వదంతి'** అని చెప్పింది. అంటే సద్రూపుడైన పరమాత్మ ఒక్కడే, తత్త్వజ్ఞులు ఆయనను నానా నామరూపాలతో వర్ణిస్తారని భావం. పరబ్రహ్మానికి మూర్తమని, అమూర్తమని రెండు రూపాలు కలవనీ; అందులో మూర్తం క్షరం–అంటే నశించే స్వభావం కలిగినదనీ, అమూర్తం నాశం లేనిదనీ గ్రహించాలి. క్షరాక్షరాలు సకలభూతాలలోనూ సమంగా ఉన్నాయి. అక్షరం పరబ్రహ్మం కాగా, ఈ చరాచరజగత్తు క్షరం అవుతున్నది. ఈ విషయాన్ని విష్ణుపురాణం ఇలా వివరించింది. –

ద్వే రూపే బ్రహ్మణస్తస్య మూర్తం చామూర్తమేవ చ ।
క్షరాక్షరస్వరూపే తే సర్వభూతేష్వవస్థితే ।
అక్షరం తత్ పరం బ్రహ్మ క్షరం సర్వమిదం జగత్ ॥

దీనినిబట్టి పురాణాలలో వర్ణింపబడిన త్రిమూర్తులలో ఒకరు పెద్ద, మరొకరు చిన్న అనే తేడాలు లేవు. ఒకే తత్త్వం మూడు రూపాలతో విరాజిల్లుతున్నది. ఆ దేవతలు నిర్వహించే క్రియలలోని భేదమే వారిని మూడు రూపాలతో నిర్దేశించడానికి హేతువైనది. ఈ సంగతినే విష్ణుపురాణం ఈ విధంగా వివరించింది.

సృష్టిస్థిత్యంతకరణాత్ బ్రహ్మవిష్ణుశివాత్మికామ్ ।
స సంజ్ఞాం యాతి భగవాన్ ఏక ఏవ జనార్దనః ॥

ఒక జనార్దనుడే సృష్టి, స్థితి, లయం – అనే మూడు కార్యాలు నిర్వహించడంవల్ల బ్రహ్మ, విష్ణువు, శివుడు అన్న మూడు సంజ్ఞలు పొందాడని భావం.

ఈ సత్యాన్ని గ్రహిస్తే ఆయా దేవతల పట్ల వైషమ్యం తొలగి సమత్వం నెలకొంటుంది. అందువల్ల త్రిమూర్తుల ప్రభావాలను సమయానుగుణంగా వర్ణించే పురాణాల పట్ల సమన్వయదృష్టినే కలిగివుండాలి.

మహాపురాణాల లాగానే ఉపపురాణాలు గూడా పదునెన్మిది ఉన్నాయని కూర్మపురాణం పేర్కొంటున్నది.

ఆద్యం సనత్కుమారోక్తం నారసింహం తథాఽపరమ్ ।
తృతీయం స్కంద ముద్దిష్టం కుమారేణ తు భాషితమ్ ॥

చతుర్థం శివధర్మాఖ్యం సాక్షాన్నందీశభాషితమ్ ।
దుర్వాససోక్తమాశ్చర్యం నారదోక్తమతః పరమ్ ॥

కపిలం వామనం చైవ తథోశనససేవితమ్ ।
బ్రహ్మాండం వారుణం చాథ కాలికాహ్వయమేవ చ ॥

మాహేశ్వరం తథా సాంబం సౌరం సర్వార్థ సంచయమ్ ।
పరాశరోక్తమపరే మారీచం భాస్కరాహ్వయమ్ ॥

ఉపపురాణాలు–(1) సనత్కుమారోక్తం (2) నారసింహం (3) స్కాందం (4) శివధర్మం (5) దౌర్వాసం (6) నారదోక్తం (7) కాపిలం (8) వామనం (మానవం) (9) ఉశనసఃప్రోక్తం (10) బ్రహ్మాండం (11) వారుణం (12) కాలికా పురాణం (13) మాహేశ్వరం (14) సాంబం (15) సౌరం (16) పరాశరోక్తం (17) మారీచం (18) భాస్కరం (భార్గవం).

కొందరి మతం ప్రకారం ఉపపురాణాల సంఖ్య ముప్పదినాల్గుగా నిర్దిష్టమయింది. వీటికి తోడుగా ఔపపురాణాలు అన్న పేరుతో మరొక పదునెన్మిది పురాణాలను గూడ నిర్దేశించడం కద్దు.

పురాణలక్షణం

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణి చ ।
వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణమ్ ॥

సర్గం, ప్రతిసర్గం, వంశం, మన్వంతరాలు, వంశానుచరితం–అని పురాణం ఐదు లక్షణాలు గల్గి యుంటుంది. వీటి సంగ్రహవివరణ ఇది.

1. సర్గం – అవ్యాకృతతత్త్వం నుండి మహత్తత్త్వం, దానినుండి అహంకారతత్త్వం, దానినుండి సూక్ష్మభూతాల సృష్టి.
2. ప్రతిసర్గం – మరీచ్యాదులవల్ల జరిగిన చరాచరసృష్టి.
3. వంశం – ఆ యా ఋషుల, రాజుల వంశాలు.

4. మన్వంతరాలు – మనువుల పరిపాలనకాలంలో జరిగిన విషయాలు మరియు ఆ యా మన్వంతరాలలో సప్తఋషులు, మునులు మొదలగువారి వివరణ.

5. వంశానుచరితం–ఆ యా రాజవంశీయులైన రాజుల పరిపాలన మున్నగువాటికి చెందిన కథలను వివరించడం.

పక్షాంతరంలో పురాణాలకు పది లక్షణాలు గూడా నిర్దేశించడం కద్దు. పైన చెప్పిన ఐదు లక్షణాలు సాధారణ పురాణాల లక్షణం కాగా, క్రింద చెప్పబోయే పది లక్షణాలు మహాపురాణాలకు చెందినవని పెద్దల అభిప్రాయం.

అత్ర సర్గో విసర్గశ్చ స్థానం పోషణమూతయః ।
మన్వంతరేశానకథా నిరోధో ముక్తిరాశ్రయః ॥

సర్గం, విసర్గం, స్థానం, పోషణం, ఊతులు, మన్వంతరాలు, ఈశాన కథలు, నిరోధం, ముక్తి, ఆశ్రయం–అనేవే ఈ పది లక్షణాలు.

వీటి సంగ్రహ వివరణ ఇది–

(1) సర్గం: –భగవత్ప్రేరణతో సత్త్వరజస్తమోగుణాలలో క్షోభ ఏర్పడి పంచభూతాలు, పంచతన్మాత్రలు, ఇంద్రియాలు, అహంకారం, మహత్తత్త్వం జనించడాన్ని సర్గమంటారు.

2) విసర్గం:–విరాట్పురుషునినుండి ఉదయించిన బ్రహ్మ వివిధ చరాచరాలను సృష్టిస్తాడు. ఈ సృష్టినే విసర్గమంటారు.

3) స్థానం:–వినాశోన్ముఖమైన సృష్టిని ఒక మర్యాదలో నిల్పడమే స్థానం.

4) పోషణం:–భగవానుడు దుష్టశిక్షణ, శిష్టరక్షణ కావిస్తాడు. జగత్తుకు మేలు గల్గించే సందేశాన్ని అందిస్తాడు. నామరూపాలతో పుష్టిని కల్గిస్తాడు. దీనిని పోషణమంటారు.

5) ఊతులు:–కర్మవాసనలను ఊతులంటారు.

6) మన్వంతరాలు:–మనువులు మారినప్పుడు మన్వంతరకాలంలో తత్కాలానికి చెందిన అధిపతులు భక్తినీ,ధర్మాన్నీ ప్రబోధించే సంఘటనను మన్వంతరమంటారు.

7) ఈశానకథలు:– భగవదవతారాలు, భక్తులు–వీరికి సంబంధించిన చరిత్రలు.

8) నిరోధం:–జీవోపాధులను తనలో లీనం చేసుకొని భగవానుడు యోగనిద్రాముద్రితుడు కావడమే నిరోధం.

9) ముక్తి:–వేరే రూపాలు వదలి స్వస్వరూపంతో వుండడమే ముక్తి. ప్రకృతినుండి విముక్తి లభించే స్థితి ఇది.

10) ఆశ్రయం:– అధిష్ఠానమే ఆశ్రయం. దీని విశుద్ధికొరకే పై తొమ్మిది లక్షణాలనూ వివరించడం జరిగింది.

పై పది లక్షణాలూ మహాపురాణమైన శ్రీమద్భాగవతానికి చక్కగా అన్వయిస్తాయి. పెద్దలు వ్రాసిన గ్రంథాలలో వాటి సమన్వయాన్ని చూడవచ్చు.

పురాణశ్లోక సంఖ్య

భాగవతంలోని ద్వాదశస్కంధమందలి పదమూడవ అధ్యాయంలో ఆ యా పురాణాలలోని శ్లోకాల సంఖ్య ఈ క్రిందివిధంగా నిర్దేశించడమయింది.

బ్రాహ్మం దశ సహస్రాణి పాద్మం పఞ్చోనషష్టి చ ।
శ్రీవైష్ణవం త్రయోవింశచ్చతుర్వింశతి శైవకమ్ ॥
దశాష్టౌ శ్రీభాగవతం నారదం పఞ్చవింశతిః ।
మార్కండేయం నవాగ్నేయం దశ పఞ్చ చతుశ్శతమ్ ॥
చతుర్దశ భవిష్యం స్యాత్తథా పఞ్చ శతాని చ ।
దశాష్టౌ బ్రహ్మవైవర్తం లైఙ్గమేకాదశైవ తు ॥
చతుర్వింశతి వారాహమేకాశీతిసహస్రకమ్ ।
స్కాందం శతం తథా చైకం వామనం దశ కీర్తితమ్ ॥
కౌర్మం సప్తదశాఽఽఖ్యాతం మాత్స్యం తత్తు చతుర్దశ ।
ఏకోనవింశత్సౌపర్ణం బ్రహ్మాండం ద్వాదశైవ తు ॥
త్రయోదశే పురాణానాం సంఖ్యామాహ యథాక్రమమ్ । **(భాగవతం-12-13-2-9)**

1. బ్రహ్మపురాణం	-	10,000	శ్లోకాలు
2. పద్మపురాణం	-	55,000	,,
3. విష్ణుపురాణం	-	23,000	,,
4. వాయుపురాణం	-	24,000	,,
5. భాగవతపురాణం	-	18,000	,,
6. నారదపురాణం	-	25,000	,,
7. మార్కండేయపురాణం	-	9,000	,,
8. అగ్నిపురాణం	-	15,400	,,
9. భవిష్యపురాణం	-	14,500	,,
10. బ్రహ్మవైవర్తపురాణం	-	18,000	,,
11. లింగపురాణం	-	11,000	,,
12. వరాహపురాణం	-	24,000	,,
13. స్కందపురాణం	-	81,100	,,
14. వామనపురాణం	-	10,000	,,
15. కూర్మపురాణం	-	17,000	,,
16. మత్స్యపురాణం	-	14,000	,,
17. గరుడపురాణం	-	19,000	,,
18. బ్రహ్మాండపురాణం	-	12,000	,,
మొత్తం శ్లోకాలు	-	**4,00,0000**	

పురాణాలలో ముఖ్యాంశాలు

పురాణాలు మానవకర్తవ్యాలను నిర్దేశిస్తూ కొన్ని ముఖ్యమైన సందేశాత్మక ప్రబోధాలు కావించాయి. ధర్మాన్ని రక్షించవలసిన ఆవశ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివిధ కథల ద్వారా అవి విశదీకరించాయి.

విశ్వమంతా భగవన్మయమనీ, మోక్షప్రాప్తికి భక్తి ముఖ్యసాధనమనీ, వివిధ వ్రతాలను వాటికి తగిన కాలాలలో అనుష్ఠించి పవిత్రులు కావాలనీ, పుణ్యక్షేత్రాలను సందర్శించాలనీ, ఆ యా క్షేత్రాలలో ప్రతిష్ఠితులైన దేవతలను ఆరాధిస్తే శుభాలు సిద్ధిస్తాయనీ, పితృదేవతలకు శ్రాద్ధవిధిని తప్పక అనుష్ఠించాలనీ, కర్మఫలం అనుభవించక తప్పదనీ ఇత్యాదిగా పురాణాలు ప్రబోధించే అంశాలు అందరికీ గమనింపదగినవై యున్నాయి.

వర్ణనాశైలి

కవితా రూపంలో గల రచనలను కవులు ఆలంకారిక ప్రక్రియలో కొనసాగిస్తారు. ఈ ప్రక్రియ పాఠకులను ఆకర్షిస్తుంది. యథాతథంగా సాగే కథాకథనంతోపాటు అవసరమైనచోట అలంకార ప్రక్రియనాశ్రయించి కవులు వర్ణన నిర్వహిస్తారు. అతిశయోక్తులను గూడా మేళవిస్తారు. ఉన్నదున్నట్లు చెప్పడం యథాతథకథనం కాగా కథనంలో ఉపమా, రూపకాదులను ఆశ్రయించడం ఒక విశిష్టమైన పద్ధతి. వేదాలలో గూడ ఈ పద్ధతి కనిపిస్తుంది. ఉదాహరణకు కఠోపనిషత్తులో

ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు ।
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ ॥

ఇత్యాదిగా శరీరానికి రథరూపకల్పన చేసి ఆత్మను రథికునిగా పేర్కొనడం జరిగింది. సూర్యుని కిరణాలలోని ఏడు రంగులను ఏడు గుర్రాలుగా వర్ణించడం గూడా ఈ ప్రక్రియకు చెందిన విషయమే.

పురాణాలు గూడా ఈ శైలిని విస్తృతంగా అనుకరించాయి. అతిశయోక్తిని గూడా విపులంగా వినియోగించాయి. ఈ పద్ధతి పురాణ వాఙ్మయానికి శోభావహమైం దనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

పురాణ ప్రయోజనం

యథా పాపాని పూయన్తే గంగావారివిగాహనాత్ ।
తథా పురాణశ్రవణాద్దురితానాం వినాశనమ్ ॥

గంగాజలంలో స్నానం చేయడంవల్ల పాపాలు నశించినట్లే పురాణశ్రవణంవల్ల దురితాలు నశిస్తాయి.

సదాచారప్రబోధం

యజ్ఞాలు, దానాలు, తపస్సులు ఇత్యాదిగా ఎన్ని చేసినా – సదాచారం లేనివాడు ఆత్మోన్నతి పొందలేడు.

దురాచారో హి పురుషో నేహ నాముత్ర నందతి ।

అన్నట్లు దురాచారుడైన మనుజుడు ఇహపరలోకాలు రెండింటా సుఖానికి దూరమౌతాడు.

ఆచారహీనం న పునన్తి వేదా యద్యప్యధీతాః సహ షడ్భిరంగైః ।

సదాచారం లేనివాడిని వేదాలు గూడా పవిత్రుణ్ణి చేయజాలవు. దురాచారాలు, సదాచారాల స్వరూపాన్ని వివిధ కథల ద్వారా పురాణాలు చక్కగా నిరూపించాయి. రామాయణంలో రామాదివద్వర్తితవ్యం, న రావణాదివత్, –రామాదులవలె ప్రవర్తించాలి కాని, రావణాదులవలె ప్రవర్తించరాదు అన్న విధంగా నీతిప్రబోధం పురాణాలలో రమణీయంగా చేయబడింది.

అందువల్ల పురాణ పఠన శ్రవణాలు సమాజాభ్యున్నతి కల్గిస్తాయి. పూర్వం గ్రామసీమలలో గూడ రాత్రివేళల పౌరాణికులు పురాణ పఠనం కావించి, అందలి విశేషాలను సామాన్య జనులకు బోధించేవారు. ఈ బోధ ప్రజానీకానికి సముచితసంస్కారం కల్గించేది. తద్వారా వారు ఆత్మోన్నతి కల్గించే మార్గంలో నడిచేవారు.

కాలనిర్ణయం

పురాణాల కాలనిర్ణయం అంత సుకరం కాదు. శ్రీ శంకరభగవత్పాదులు మున్నగువారు తమ రచనల్లో పురాణాల నుదాహరించియున్నారు. బాణకవి (క్రీ.శ.625) తన హర్షచరిత్రలో **పురాణేషు వాయుప్రలపితం** అని చెప్పి వాయుపురాణాన్ని ప్రస్తావించాడు.

కలియుగరాజులను నిర్దేశించిన పురాణాలు గూడా ఉన్నాయి. విష్ణుపురాణంలో మౌర్యవంశం పేర్కొనబడింది. మాత్స్యపురాణం–దాక్షిణాత్యులైన ఆంధ్రరాజులను (క్రీ.శ 225) ప్రస్తావించింది. గుప్తరాజుల ప్రస్తావన వాయుపురాణంలో కనిపిస్తున్నది.

లక్ష శ్లోకాలుగల ఇప్పటి మహాభారతం రూపొందకముందే పురాణాల ఉనికిని పరిశోధకులు గుర్తించారు. మహాభారతవక్త అయిన రౌమహర్షణి పురాణాలలో పారంగతుడు. అతని తండ్రిగూడ పౌరాణికుడుగా ప్రసిద్ధుడే. మహాభారతంలో పెక్కు శ్లోకాలు పురాణాంతర్గత శ్లోకాలతో సామ్యం కల్గి వున్నాయి. మహాభారతంలోని కొన్ని ఆఖ్యానాల ప్రాచీన స్వరూపం పురాణాలలో గోచరిస్తున్నది. దీన్ని బట్టి మహాభారతం కంటె పురాణాలు ప్రాచీనమైనవని విశ్వసించవచ్చు.

కౌటిల్యుని అర్థశాస్త్రంలో పురాణ ప్రస్తావన ఉన్నది. అపమార్గగాములైన రాజకుమారులను పురాణోపదేశం ద్వారా సన్మార్గగాములను చేయాలని కౌటిల్యుడు వచించాడు. రాజుకు సంబంధించిన అధికారులలో పౌరాణికుడు గూడా ఒకడని కౌటిల్యుడు పేర్కొన్నాడు. అంచేత కౌటిల్యుని కంటె పురాణాలు ప్రాచీనాలని భావించడం సముచితం. కౌటిల్యుడు క్రీ.పూర్వం తృతీయ శతకం వాడని అనేకుల భావన. అందువల్ల ఆ కాలానికంటె ముందే పురాణాలుండేవని భావించాలి.

గౌతమ–ఆపస్తంబ సూత్రగ్రంథాలలో గూడ పురాణప్రస్తావన వస్తుంది. రాజు శాసనవ్యవస్థలో వేదంతోపాటు పురాణాన్ని గూడా ప్రముఖంగా గ్రహించాలని గౌతముడు చెప్పాడు. అతిప్రాచీన పురాణభాగాలనుండి మూడు శ్లోకాలను ఆపస్తంబ ధర్మసూత్రాలలో ఉదాహరించడం జరిగింది. ఆ శ్లోకాలతో సామ్యం కల శ్లోకాలు నేటి పురాణాలలో లభిస్తున్నాయి. కాబట్టి సూత్రకాలంలో గూడా పురాణ గ్రంథాలుండేవని బోధపడుతున్నది.

మరొక ముఖ్యాంశ మేమంటే అతిప్రాచీనములైన ఉపనిషత్తులలో గూడా పురాణ ప్రస్తావన కలదు, ఛాందోగ్యంలో నారద సనత్కుమారుల సంవాదంలో ఇతర శాస్త్రాలతోపాటు పురాణాలను పేర్కొన్నారు.

“ఋగ్వేదం భగవో౽ధ్యేమి యజుర్వేదం సామవేదమాథర్వణం చతుర్థమితిహాస పురాణం పంచమం వేదానాం వేదం” (ఛాందో 7-1-2).

అందుచేత క్రీ.పూ 600 సం॥ పూర్వం పురాణాల నిర్మాణం జరిగిందని పెద్దల భావన. వాటికి మూల భూతమైన పురాణా లిప్పుడు లభించవు.

పురాణాలు ఏ ఒక్క శతాబ్దానికో చెందిన రచనలు కావు. కాలక్రమములో వాటిలో క్రొత్తక్రొత్త అధ్యాయాలు చేర్చడం జరిగింది. గుప్తకాలానికి పురాణాలు నేటిరూపం సంతరించుకొన్నాయని చెప్పవచ్చు.

పురాణ వైశిష్ట్యం

పురాణాలు సామాన్యులకు దుర్బోధమైన వేదార్థాలను వారికవగతమయ్యే రీతిలో కథలు జోడించి చెప్పాయి. ప్రాచీన కాలానికి చెందిన భారతీయ సమాజ స్వరూప స్వభావాలను అర్థం చేసుకోవడానికి పురాణాలే ప్రామాణికమైన ఆధారాలు. ఆనాటి ఋషుల చరిత్రలను మనం పురాణాలనుండే సమగ్రంగా గ్రహించడానికి వీలవుతుంది.

భారతభౌగోళికస్థితి, నదీనదపర్వతాల ఉనికి, వివిధ తీర్థాల స్థితిగతులు, పలువృక్షాలు, జంతువులు- వీటిని గూర్చిన విజ్ఞానం కూడా పురాణాలలో లభిస్తుంది.

పురాణాలను, శిలాశాసనాదులగు ఇతర ప్రామాణికాధారాలతో తులనాత్మకంగా పరిశీలిస్తే గత చరిత్రకు చెందిన అనేక విషయాలు తేటతెల్లమవుతాయి.

కాబట్టి భారతీయులే కాక పాశ్చాత్యులు గూడా పురాణాలను శ్రద్ధతో పరిశోధించి మానవజాతి గతచరిత్రను సమగ్రంగా అవగతం చేసుకోవచ్చు.

ధార్మికంగానూ, ఆధ్యాత్మికంగానూ సామాన్యప్రజలను చైతన్యవంతులను చేయడంలో పురాణాలు నిర్వహించిన పాత్ర ఎంతో గణనీయమైనది. మొత్తం పదునెనిమిది పురాణాలలోని శ్లోకాల సంఖ్య నాల్గు లక్షలని ముందే చెప్పుకొన్నాం. ఇంత విస్తృతమైన గ్రంథరాశి సంస్కృతభాషానిబద్ధమై లభిస్తున్నది.

వేదాలలోని నిగూఢమైన వేదాంతతత్త్వాన్ని సామాన్య జనులకు గూడా అర్థం కావాలనే దృష్టితో ఆఖ్యానాలతోనూ, ఉపాఖ్యానాలతోనూ పురాణాలు వివరించాయి.

ప్రాచీనకాలంలో యజ్ఞాలు నిర్వహించే ప్రదేశాలలో పురాణపఠనం విధిగా నిర్వహింపబడేది. పురాణపఠనం పాపనివారకమనీ, పుణ్యప్రదమనీ ప్రశంసింపబడింది. పౌరాణికులు పురాణాలను పఠిస్తూ ప్రవృత్తి నివృత్తి రూపాలైన రెండు విధాల ధర్మాలనూ ప్రజలకు వివరించేవారు.

పురాణాలను ఆధారంగా చేసుకొని కవులు కావ్యనాటకాదులు విస్తృతంగా రచించారు. భారతీయుల జీవితాలకూ, విశ్వాసాలకూ పురాణాలు శతాబ్దాల తరబడి మార్గనిర్దేశకా లయ్యాయి. వేదార్థాలను అతివిస్తృతస్థాయిలో జనానీకానికి అందజేయడానికి పురాణాలు ముఖ్యసాధనా లయ్యాయి.

వేదాంతతత్త్వాన్ని బోధించడాని కవతరించిన శ్రీశంకర రామానుజాద్యాచార్యులు గూడా అవసరమైన చోట పురాణవచనాలను ప్రమాణాలుగా పేర్కొనియున్నారు.

కర్మ-భక్తి-ధ్యాన-జ్ఞాన యోగాలు మోక్షసౌధాన్ని అధిష్ఠించడానికి సోపానాలు. ఇందులో కలియుగంలో భక్తియొక్కటే సులభమైన తరణోపాయమని పెద్దలు పేర్కొన్నారు.

"కలౌ భక్తిః కలౌ భక్తిః భక్త్యా కృష్ణః పురః స్థితః" అన్నట్లు కలియుగంలో అనన్యభక్తిచేతనే భగవదనుగ్రహం కలుగుతుందన్న సత్యాన్ని భాగవతాది పురాణాలు ప్రహ్లాదచరిత్రాది కథల ద్వారా మనోజ్ఞంగా నిరూపించాయి.

అట్లే గృహస్థులు పాటించవలసిన పలురకాలైన కర్మవిధానాలూ, వ్రతాలూ, వాటివల్ల కలిగే ఫలితాలూ పురాణాలలో ఎడనెడా విశదంగా నిరూపించబడ్డాయి. ఈ విధంగా కర్మయోగ నిరూపణం గూడా పురాణాలలో కనిపిస్తుంది. వివిధ విషయాలతో కూడిన పురాణాలను విజ్ఞానసర్వస్వాలుగా, జ్ఞాననిలయాలుగా భావించవచ్చు.

పురాణాలలో వివిధ ప్రదేశాలలో గల నానాతీర్థాలు, ఆ తీర్థాల ప్రాముఖ్యం, తీర్థయాత్రలవల్ల కలిగే ప్రయోజనాలు మొదలైన విషయాలు పలుచోట్ల వివరింపబడివున్నాయి. తీర్థయాత్రలవల్ల ప్రజలలో ఏకజాతీయతాభావం పెంపొందుతుంది. గతచరిత్రకు సంబంధించిన విజ్ఞానం భావిపురోగతికి దోహదం చేస్తుంది. పురాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే భారతదేశ గతచరిత్రకు చెందిన ఎన్నో విషయాలు గోచరిస్తాయి. "పురోఽభివృద్ధి గోరువారు పూర్వవృత్తాంతమును మరువరాదు" అని శ్రీమలయాళస్వామి సూక్తి. అందుచేత చారిత్రక పరిశోధకులు పురాణాలను పరిశీలనాత్మకమైన దృష్టితో అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. తమ పాలనలో ఎదురయ్యే సమస్యలను ఆనాటి పాలకులు పురాణ వృత్తాంతాలను ప్రమాణంగా పరిగ్రహించి పరిష్కరించేవారు. అందుచేత రాజధర్మ పరిజ్ఞానానికి గూడా పురాణ సారస్వతం ఉపకరిస్తుంది.

పురాణాలలో బోధింపబడిన నీతులను కేవలం హిందూజాతికి మాత్రమే పరిమితాలని భావించరాదు. ప్రపంచజను లందరికీ ఉపయోగపడే శాశ్వత నైతికబోధ లందులో ఉన్నాయి.

ఆధునిక విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన పలు అంశాలు పురాణాలలో నిర్దిష్టములై యున్నాయని ఇప్పటి శాస్త్రజ్ఞులలో కొందరి భావన. అందుచేత వైజ్ఞానిక పరిశోధకులకు గూడా పురాణజ్ఞానం అవసరమే.

అతి ప్రాచీన కాలంనుండి నేటివరకూ అమూల్య సారస్వతరూపంలో మనకు ఉపలబ్ధమవుతున్న వాఙ్మయంలో పూర్వోక్తపద్ధతిలో పురాణాలకు గల ప్రాముఖ్యాన్ని గుర్తించి మానవజాతి పురోగతికి వాటిని వినియోగించుకొని సర్వతోముఖమైన శ్రేయస్సును పొందుదుము గాక!

సముద్రాల లక్ష్మణయ్య
పూర్వ ప్రత్యేకాధికారి
పురాణ ఇతిహాస ప్రాజెక్టు - తి.తి.దే.

అష్టాదశపురాణాల సంగ్రహపరిచయం

1. బ్రహ్మపురాణం

పురాణాలలో మొదటిది బ్రహ్మపురాణం. ఇది విష్ణుదేవుని మాహాత్మ్యాన్ని విశదీకరిస్తుంది. ఆ దేవుని శిరస్సుగా వర్ణింపబడిన ఈ పురాణం ధర్మార్థకామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాల ప్రాప్తికి తగిన ఉపాయాలను వివరిస్తుంది.

14,000 శ్లోకాలు గల ఈ పురాణంలో పలు ఆఖ్యానాలు, ఉపాఖ్యానాలు ఉన్నాయి. నైమిశారణ్య వర్ణనం, ప్రళయస్వరూపం, హరిశ్చంద్ర సగరాదుల చరిత్రలు, సప్తద్వీపాలు, పార్వతీ స్వయంవరం, సాగరస్నానవిధి, గోదావరీ పవిత్రత, క్షీరసాగరమథనం, దధీచి వృత్తాంతం, వరాహాద్యవతారాలు–ఇత్యాదిగా అనేక విషయాలు ఇందులో నిబంధింపబడి వున్నాయి.

భారతావని, దండకారణ్యం, గంగాదినదుల ప్రాశస్త్యం విస్తృతంగా ఈ పురాణంలో వివరించడ మయింది.

ప్రతిపురాణంలోనూ తత్త్వాన్నీ, నీతినీ, ధర్మాన్నీ బోధించే కథలు ఉంటాయి. ఈ పురాణంలోని కథలలో 'కండు' మహర్షి కథ ఎంతో ఆసక్తిదాయకంగా ఉన్నది. అతని తపస్సుకు భంగం కల్గించడానికి దేవతలు పంపిన అప్సరస ప్రమ్లోచ దాదాపు 900 సంవత్సరాలు అతనితో విహరించి అతని నియమానికి భంగం కల్గిస్తుంది.

చివరికి తన పొరబాటు గుర్తించిన మహర్షి పురుషోత్తమ క్షేత్రమనే పూరీ జగన్నాథక్షేత్రానికి వెళ్ళి శ్రీ జగన్నాథుని సేవించి ముక్తుడవుతాడు.

తరువాతి కథలలో కార్తవీర్యార్జునుని వృత్తాంతం ప్రముఖమైనది. ఇది మిక్కిలి విస్తృతమైన చరిత్ర. దత్తాత్రేయుని అనుగ్రహంతో సహస్రబాహువులు కల్గి శిష్టరక్షణ కావిస్తూ రావణాదులను జయించి ధర్మబద్ధంగా రాజ్యపాలన గావించిన ఈ రాజు చివరికి తనకంటె బలవంతుడైన పరశురామునిచే వీరమరణం పొందుతాడు. ఏడువందల యాగాలు నిర్వహించినవాడుగా ఈతడు ప్రసిద్ధుడయ్యాడు. విష్ణుతత్త్వం బోధించే పలు విషయాలు ఇంకా ఎన్నో ఈ పురాణంలో గోచరిస్తాయి.

ఇదం యః శ్రద్ధయా నిత్యం పురాణం వేదసమ్మితమ్ ।
యః పఠేచ్ఛృణుయాన్మర్త్యః స యాతి భువనం హరేః ॥

వేదతుల్యమైన ఈ పురాణాన్ని శ్రద్ధతో చదివినవాడు, లేక విన్నవాడు హరినిలయమైన వైకుంఠం చేరుకుంటాడని ఫలశ్రుతి.

2. పద్మపురాణం

మహావిష్ణువుయొక్క హృదయస్థానంతో పోల్చబడిన పురాణమిది. సృష్టి ప్రక్రియ ఆ దేవుని నాభికమలంనుండి జన్మించిన బ్రహ్మద్వారా మొదలయింది. ఆ ప్రక్రియయే ఈ పురాణాని కాధారం. కాన ఇది 'పద్మపురాణ' మనబడింది. ఇందులో 55,000 శ్లోకాలున్నాయి.

సృష్టిఖండం, భూఖండం, స్వర్గఖండం, పాతాళఖండం, ఉత్తరఖండం – అని ఐదు ఖండాలుగా విభజింప బడిన ఇందులో మొత్తం 641 అధ్యాయాలున్నాయి.

కాలపరిమాణం, క్షీరసాగరమథనం, దక్షయాగధ్వంసం, చంద్రవంశం, వామనావతారం, తారకాసుర వృత్తాంతం, నృసింహావతారం, సదాచారం – ఇత్యాదిగా పలువిషయాలను ఈ పురాణం వివరిస్తున్నది.

శరీరవర్ణనం, ఆత్మస్వరూపం, విష్ణుభక్తి మహిమ, కార్తికమాస ప్రాశస్త్యం, దీపావళీమాహాత్మ్యం పూజావిధానాలు, యుగధర్మాలు మున్నగు విషయాలను విపులంగా ఇందులో చూడవచ్చు.

ప్రపంచమంతా శ్రీహరిమయమే అని ఈ పురాణం ఘోషిస్తున్నది. ఇందులో పేర్కొన్న సదాచారాలు అవశ్యం ఆచరింపదగి వున్నాయి.

తల్లిదండ్రుల విశిష్టతను ప్రశంసించి **"మాతరం పితరం తస్మాత్సర్వయత్నేన పూజయేత్"** –సకల ప్రయత్నాలతోనూ తల్లిదండ్రుల నర్చించాలి అని ఈ పురాణం బోధించింది. ఇది **'మాతృదేవో భవ, పితృదేవో భవ'** అన్న శ్రుతివచనానికి వివరణగా ఉన్నది.

ఇంకా ఉసిరికాయకు గల పవిత్రత, దాన్ని సేవించే విధానం విపులంగా ఇందులో పేర్కొనబడింది. అట్లే తులసికి గల ప్రాశస్త్యం కీర్తించబడింది.

పురాణపఠనావశ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనం, కలియుగ ధర్మాలు, ఆ యుగంలో స్త్రీపురుషుల స్వభావాలు, జనుల విపరీతప్రవృత్తులు విశదంగా ఇందులో నిరూపింపబడి యుండడం గమనార్హం.

కలియుగంలో ధర్మాత్మకమైన కర్మను మనుజుడు భక్తితో భగవదర్పితంగా ఆచరిస్తే సర్వపాప నిర్ముక్తు డవుతాడని ఈ పురాణం ప్రతిపాదించింది. ఇలా ఏ పురాణాన్ని పరిశీలించినా నానావిధములైన, ఆత్మోన్నతి హేతువులైన, మానవ జీవితాని కవసరములైన పెక్కు విషయాలు విశదీకరింపబడి వున్నాయి.

ఈ పద్మపురాణాన్ని చదివేవారికి, వినేవారికి కోరిన కోర్కెలన్నీ శ్రియఃపతి అనుగ్రహంవల్ల సిద్ధిస్తాయని ఫలశ్రుతి.

యద్యదిష్టం పఠంత్యేతత్ శృణ్వంతి చ ముముక్షవః ।
లభన్తే తత్తదేవాశు ప్రసాదాత్కమలాపతేః ॥

3. విష్ణుపురాణం

శ్రీ మహావిష్ణువు యొక్క దక్షిణబాహువుగా విష్ణుపురాణం వర్ణించబడింది. ఆరు అంశాలుగా విభజింపబడిన ఈ పురాణంలో 126 అధ్యాయాలున్నాయి. విష్ణుధర్మోత్తరంతోగూడ కలుపుకొంటే ఇందలి మొత్తం శ్లోకాలు 23,000. పరాశరమహర్షి మైత్రేయునకు జెప్పిన పురాణ మిది.

ఇరవైనాలుగు తత్త్వాలు, జగదావిర్భావం, కాలస్వరూపం, వరాహావతారం, భూవిభజన, సనకాదుల జననం, స్వాయంభువమనువు పుట్టుక, దక్షపుత్రికల వివాహం, ధ్రువచరిత్ర, నృసింహావతారం, భరతవంశవర్ణన, జడభరతోపాఖ్యానం–ఇత్యాదిగా అనేకాంశాలు ఈ పురాణంలో విశదీకరింపబడ్డాయి.

మరియు బ్రహ్మజ్ఞాన ప్రాశస్త్యం, వేదవిభాగం, బ్రహ్మచర్యాద్యాశ్రమాలు, దేవాసురుల యుద్ధం, సగరవంశవర్ణన, శ్రీకృష్ణావతారం, కలి లక్షణాలు, నామసంకీర్తన ప్రభావం మొదలైన విషయాలు గూడ విపులంగా ఇందులో నిరూపించడమైనది.

వైష్ణవులకు మిక్కిలిగా ఆరాధనీయమైన పురాణమిది. వైష్ణవసిద్ధాంతాలకు మూలభూతమైన గ్రంథం గాన శ్రీభగవద్రామానుజాచార్యులు ఆ సిద్ధాంతప్రచారాన్ని ఈ పురాణాన్ని ఆధారంగా స్వీకరించి నిర్వర్తించారు.

శరణాగతి, భగవద్గుణ కర్మ నామాల గానం, విష్ణ్వర్పణంగా కర్మల ననుష్ఠించడం మొదలగు అంశాలకు ఈ పురాణంలో ప్రాముఖ్యం ఇవ్వడమయింది.

మరియు శ్రవణం, కీర్తనం మున్నగు నవవిధభక్తి మార్గాలు ఇందులో విస్తృతంగా ప్రతిపాదింపబడి వున్నాయి. భాగవతపురాణం లాగా ఈ పురాణం గూడా భక్తియోగానికి ప్రాధాన్యాన్ని ప్రతిపాదించింది.

దేవతలను ఆరాధించేవారిలో అనేకులు శివకేశవులలో భేదాన్ని చూస్తారు. అయితే ఈ పురాణంలో–

అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః ।
వదంతి భేదం పశ్యన్తి చావయోరన్తరం హర! ॥

'అవిద్యామోహితులే నీకూ, నాకు భేదం పాటిస్తారు' అని కేశవుడు శివునితో చెప్పాడు. ఈ శివకేశవాభేద సిద్ధాంతం ఇక్కడ గమనార్హం.

ఈ పురాణంలో జడభరతుని వృత్తాంతం మిక్కిలి ఆసక్తిని రేకెత్తించేదిగా వర్ణితమై వున్నది. ఆతని మూడు జన్మలకు సంబంధించిన విశేషాలు గ్రహిస్తే మనలో జ్ఞానవిజ్ఞానాలు వికసిస్తాయి.

యో నరః పఠతే భక్త్యా యః శృణోతి చ సాదరమ్ ।
తావుభౌ విష్ణులోకం హి వ్రజేతాం భుక్తభోగకౌ ॥

అన్నట్లు – భక్తితో దీన్ని పఠించేవాడు, ఆదరంతో వినేవాడూ ఈ లోకంలో భోగాలనుభవించి తుదకు విష్ణుసాన్నిధ్యం చేరగలరని ఫలశ్రుతి.

4. వాయుపురాణం

వాయుదేవుడు శివలీలలను వివరించిన పురాణమిది. అందుచేత దీన్ని 'శివపురాణ' మని కూడా పేర్కొంటారు. **'చతుర్వింశతి సాహస్రం పురాణం'** –అనుటవల్ల ఇందులో 24,000 శ్లోకాలున్నాయని గ్రహించాలి. కాని ఇపుడు మనకు లభించేవి 11,000 శ్లోకాలు మాత్రమే. శ్లోకసంఖ్యలలో ఇట్టి వ్యత్యాసాలు కొన్ని పురాణాలలో కనిపిస్తున్నాయి. ఈ పురాణం మహావిష్ణువుయొక్క వామభుజంగా పేర్కొనబడింది.

ఇందులో (1) ప్రక్రియాపాదం (2) అనుషంగ పాదం (3) ఉపోద్ఘాత పాదం (4) ఉపసంహార పాదం–అని నాలుగు పాదాలున్నాయి.

భూగోళ–ఖగోళాలు, బ్రహ్మాండసృష్టి, యుగధర్మాలు మున్నగు విషయాలతోపాటు కైలాసవర్ణన, గంగావతరణవర్ణన మొదలగు వర్ణనలు గూడా ఇందు గోచరిస్తాయి.

ఇది శైవపురాణం. అయినా సందర్భానుగుణంగా మహావిష్ణువు గూడా ఇందు వర్ణింపబడినాడు.

వివేకవిజ్ఞానాలు కావాలంటే తప్పకుండా పురాణాల అధ్యయనం చేయాలని ఈ పురాణం చెబుతున్నది.

యో విద్యాచ్చతురో వేదాన్ సాంగోపనిషదో నరః ।
న చేత్పురాణం సంవిద్యాన్నైవ స స్యాద్విచక్షణః ॥

నాల్గువేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు చదివినా పురాణం చదువనివాడు విచక్షణుడు కాలేదని భావం. కాబట్టి పురాణాధ్యయనం ఎంత ముఖ్యమైనదో గ్రహించాలి.

ఈనాడు మనం యోగాభ్యాసాని కెంతో ప్రాముఖ్యం ఇస్తున్నాము. వాయుపురాణంలో యోగాని కవసరమైన ప్రాణాయామాన్ని గూర్చి విపులమైన వివరణ ఉన్నది. బ్రహ్మప్రాప్తికది అవసరం. శాంతి, ప్రశాంతి, దీప్తి, ప్రసాదం–అనే నాల్గు ప్రయోజనాలు దానివల్ల కల్గుతాయని ఈ పురాణం చెబుతున్నది.

ఓంకారోపాసన గూడా ఇందులో చెప్పడమయింది. ఓంకారధ్యానపరులకు శివసాయుజ్యం కల్గుతుందని ఇందులో నిరూపించబడివున్నది.

'రమణకం' అనే దేశంలోని ప్రజలు పదివేల సంవత్సరాలు, 'హిరణ్యకం' లోనివారు పదకొండు వేల సంవత్సరాలు జీవిస్తారంటూ అక్కడి ప్రకృతివిశిష్టతను ఇక్కడ చెప్పడమయింది.

అక్కడి చెట్లు ఫలాలతోపాటు వస్త్రాలనూ, ఆభరణాలను గూడా ప్రసాదిస్తాయని చెప్పడం ఆశ్చర్యావహంగా ఉన్నది. కథాకథనంకంటే ఇట్టి వర్ణనలే ఈ గ్రంథంలో ఎక్కువగా గోచరిస్తాయి.

గయాక్షేత్రప్రాముఖ్యం గూడా ఇందు చెప్పడమయింది. గయను సందర్శించిన పుత్రుడు పితరులకు రక్షకుడనీ, అతణ్ణి చూచి పితరులు హర్షిస్తారనీ ఇక్కడ పేర్కొనబడింది.

ఈ పురాణకీర్తనం శ్రవణం,ధారణ–కీర్తినీ, పూర్ణాయువునూ, పాపనాశాన్నీ కల్గిస్తాయని ఫలశ్రుతి.

ధన్యం యశస్యమాయుష్యం పుణ్యం పాపప్రణాశనమ్ ।
కీర్తనం శ్రవణం చాస్య ధారణం చ విశేషతః ॥

5. శ్రీమద్భాగవతం

శ్రీమహావిష్ణుని ఊరువుగా వర్ణించబడిన శ్రీమద్భాగవతంలో పంద్రెండు స్కంధాలు, 18,000 శ్లోకాలున్నాయి. ఇది భక్తియోగ ప్రాముఖ్యాన్ని కథలతో, ఉపకథలతో వివరించే పురాణం.

'నిగమకల్పతరోర్గళితం ఫలం'–అన్నట్లు వేదమనే కల్పవృక్షంనుండి జారిపడిన పండుగా దీన్ని కీర్తించడమయింది. భక్తితోపాటు జ్ఞానవైరాగ్యాలు గూడా ఇందు నిర్దేశించబడి వున్నాయి.

వేదాలను విభజించిన వ్యాసుడు ధర్మనిరూపకమైన ఒక లక్షశ్లోకాలతో గూడిన మహాభారతం రచించాడు. అయినా మనశ్శాంతి లేక, చింతాక్రాంతు డయ్యాడు. నారదుడాయన చెంతకు వచ్చి 'నీ చింతకు కారణ మేమి?' అని ప్రశ్నించాడు! 'అదేదో నీవే చెప్పు' అని వ్యాసుడన్నాడు.

అపుడు నారదమహర్షి ఊరక ధర్మాలు చెప్పితే చాలదు, విష్ణుకథాప్రధానమైన గ్రంథం రచిస్తే కానీ నీకు మనశ్శాంతి లభించదంటాడు. ఆయన చెప్పినట్లు వ్యాసభగవానుడు భగవంతుని గుణ కర్మ నామాలను కీర్తించే విష్ణుకథలను వర్ణిస్తూ భాగవతం రచించాడు, మనశ్శాంతి పొందాడు. భాగవత రచనకు చెందిన వృత్తాంతమిది.

దీని కథాప్రారంభమిది–పాండవవంశంలో జన్మించిన పరీక్షిత్తు వేటకు వెళ్ళి, అలసిపోయి, తపోనిమగ్నుడైన శమీక మహర్షిని నీళ్ళిమ్మంటాడు. నిర్వికల్పధ్యానంలో ఉన్న ఆ ముని కతని మాట వినిపించదు. కోపించిన రాజు అతని మెడలో సర్పశవాన్ని వేసి శృంగిశాపానికి గురి అవుతాడు. వారం దినాలలో మరణించవలసిన దుఃస్థితి పాలవుతాడు.

అంతట రాజకార్యాలు త్యజించి ప్రాయోపవిష్టుడై ఏడు దినాలలో ముక్తి పొందే ఉపాయమేమి? అని విచారిస్తాడు. అపుడు శుకుడు వచ్చి అందుకు ఉపాయం భాగవత శ్రవణమే అని చెప్పి భాగవత ప్రవచనం కావిస్తాడు.

ఇందులో ధ్రువుడు, జడభరతుడు, అజామిళుడు, దధీచి, ప్రహ్లాదుడు, గజేంద్రుడు, అంబరీషుడు, రంతిదేవుడు మున్నగు భాగవతుల కథలు మనోజ్ఞంగా వివరింపబడివున్నాయి. ఆ కథల ద్వారా విజ్ఞానవైరాగ్యభక్తివిశేషాలు నిరూపితాలయ్యాయి.

దశమస్కంధం ఇందులో అతిముఖ్యమైనది. శ్రీకృష్ణావతార ప్రతిపాదకమైన ఇందులో శ్రీకృష్ణుని లీలలు, ఆయన కావించిన కంసాదుల సంహారం, రుక్మిణీ కల్యాణం, కుచేలాదుల ఉద్ధరణ-ఇత్యాదిగా పలు అంశాలు రసవత్తరంగా చిత్రించబడినాయి.

ముఖ్యంగా గోపికలు కృష్ణుణ్ణి ప్రేమించిన ఘట్టం మనోహరంగా ఉన్నది. మధురభక్తితత్త్వం ఇందులో ప్రతిపాదితమయింది.

పదకొండవ స్కంధంలోని ఉద్ధవగీత ప్రశస్తం. శ్రీకృష్ణుడు అవసానదశలో గావించిన ఆధ్యాత్మిక ప్రబోధమిది. చివరి స్కంధంలో కలి స్వరూపం నిరూపించబడింది. మార్కండేయ చరిత్రను గూడా ఇందులో చూడవచ్చు.

'విద్యావతాం భాగవతే పరీక్షా' అన్నట్లు విద్యావంతుల జ్ఞానవిజ్ఞానాలను భాగవతం ద్వారా పరీక్షించవచ్చు. భగవన్నామసంకీర్తనం సర్వపాపప్రణాశకమని భాగవతం చెప్పింది. భారతావనిలో జన్మించి గూడా భాగవతం విననివారు ఆత్మఘాతకులని పేర్కొనబడ్డారు.

భారతే మానవం జన్మ ప్రాప్య భాగవతం న యైః ।
శ్రుతం పాపపరాధీనైరాత్మఘాతస్తు తైః కృతః ॥

భాగవత శ్రవణ ఫలం ఈ క్రిందిశ్లోకంలో ఇలా పేర్కొనబడింది.

మత్కథావాచనే నిత్యం మత్కథాశ్రవణే రతమ్ ।
మత్కథాప్రీతమనసం నాహం త్యక్ష్యామి తం నరమ్ ॥

'నా కథలు పఠించేవాడు, వినేవాడు, నా కథలచే సంతోషించేవాడు అయిన జనుణ్ణి నేను వదలను' అని శ్రీకృష్ణుడు చెప్పాడు.

6. నారదపురాణం

మహావిష్ణువుయొక్క నాభిస్థానంగా కీర్తింపబడిన పురాణమిది. నారదుడు ఉపదేశించినది కావడం వల్ల 'నారద పురాణం' అనే పేరు దీనికి స్థిరపడింది. ఇందులో ఇరువదియైదువేల శ్లోకాలున్నాయి.

పూర్వఖండం, ఉత్తరఖండం అని ఈ పురాణం రెండు ఖండాలుగా విభక్తమై యున్నది. పూర్వఖండంలో 125, ఉత్తరఖండంలో 82 అధ్యాయాలు ఉన్నాయి.

పురాణాల ప్రశస్తి. శివకేశవుల అభేదం, భక్తికి గల ప్రాముఖ్యం, సదాచార ప్రాశస్త్యం, పౌరాణికుల గురుత్వం-ఇత్యాదులు ఇందులో చక్కగా కీర్తితాలయ్యాయి.

సత్యహరిశ్చంద్రుని గాథ ఇందులో ఉన్నది. అట్లే శ్రీకృష్ణుని ప్రభావం చక్కగా పేర్కొనబడివున్నది. బ్రహ్మాండోత్పత్తి ఎలా జరిగిందో ఇందులో చూడవచ్చు.

విష్ణుభక్తికి గల ప్రాముఖ్యాన్ని వర్ణించే ఈ పురాణంలోని క్రిందిశ్లోకం గమనార్హమై యున్నది–

లోకే స ధన్యః స శుచి స్స విద్వాన్ స ఏవ వక్తా స చ ధర్మశీలః ।
జ్ఞాతా స దాతా స చ సత్యవక్తా యస్యాస్తి భక్తిః పురుషోత్తమాఖ్యే ॥

పురుషోత్తమునిపై భక్తి గలవాడే లోకంలో ధన్యుడు, శుచి, విద్వాంసుడు, ధర్మశీలుడు, జ్ఞాత, దాత, సత్యవక్త అని భావం. భక్తిలేనివాని గుణాలు విలువలేనివని తాత్పర్యం.

ఒక్క భక్తినే కాక తీర్థయాత్రలో సేవించవలసిన తీర్థాల ప్రాశస్త్యాన్ని గూడా ఈ పురాణం విశదీకరించింది. అయోధ్య, మధుర, మాయ, కాశి, కంచి, అవంతిక, ద్వారక–ఈ ఏడు నగరాలు మోక్షప్రదాలని ఈ పురాణం ఉద్ఘాటించింది.

రాజధర్మాలను గూడా ఈ పురాణం వివరించింది. ప్రజారక్షణ, శత్రుసంహారం, న్యాయబద్ధంగా పన్నులు వసూలు చేయడం, గోరక్షణ, అన్న–వస్త్ర గృహాలు అనే కనీసపు సౌకర్యాలను ప్రజలకు కల్గించడం, మద్యనిషేధం–మున్నగు రాజుల కర్తవ్యాలు గూడా ఇందులో నిర్దేశింపబడివున్నాయి.

పరులపై దౌర్జన్యం, వారిని హింసించడం మున్నగు పది పాపాలు పరిహరణీయాలు. వాటి వినాశానికే, 'దశహరా' అని పేరు. దానికి ప్రతీకగానే నేటికీ 'దశరా' పండుగ జరుపుకొంటున్నాము.

భర్తృహరి సుభాషితంవంటి గ్రంథాలలో మనం ఎన్నో సుభాషితాలు చదువుతుంటాం. వాటిని పోలిన పలు సుభాషితాలను మనం ఈ నారదపురాణంలో గూడా చూడవచ్చు.

యః శృణోతి నరో భక్త్యా శ్రావయేద్వా సమాహితః ।
స యాతి బ్రహ్మణో ధామ నాత్ర కార్యా విచారణా ॥

అని ఫలశ్రుతి. ఎవడు భక్తితో ఈ పురాణాన్ని వింటాడో, లేదా వినిపిస్తాడో, అతడు బ్రహ్మలోకం చేరుతాడు. ఇందుకు సందేహం లేదు.

7. మార్కండేయ పురాణం

మునులు తమ సందేహాలను మార్కండేయ మహర్షికి తెల్పగా ఆయన వారి సంశయాలు తొలగిస్తూ చెప్పిన పురాణమిది. విష్ణు భగవానుని దక్షిణపాదంగా ఇది కీర్తింపబడింది. ఇందులో 134 అధ్యాయాలు, తొమ్మిదివేల శ్లోకాలు ఉన్నాయి.

బలరాముని తీర్థయాత్రలు, హరిశ్చంద్రుని వృత్తాంతం, పతివ్రతాస్త్రీల ప్రభావం, కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయుని అనుగ్రహం పొందడం, రాజధర్మాలు, యోగశాస్త్రవిషయాలు, ఓంకారనిరూపణ, బ్రహ్మాండోత్పత్తి, దేవీమాహాత్మ్యం, సూర్యవంశవర్ణన ఇత్యాదిగా గల వివిధ విషయాలు ఈ పురాణంలో నిరూపించడమయింది.

దుర్గాదేవి జనుల ననుగ్రహించి వారి కోర్కెలు తీర్చే దేవత. ఆ దేవిని ఆరాధించడంలో సప్తశతీపారాయణం ముఖ్యకర్తవ్యం. ఆ సప్తశతి ఈ పురాణంలోని భాగమే. దేవీనవరాత్ర్యుత్సవాలలో సప్తశతిని పారాయణం చేస్తారు.

మహిళామణులలో కొందరు మహాయోగిను లున్నారు. వారిలో మదాలసాదేవి ఒకరు. ఈమెకు సంబంధించిన అద్భుతమైన చరిత్ర ఈ పురాణంలో అతి విపులంగానూ, రమణీయంగానూ నిరూపింపబడివున్నది.

ఋతధ్వజుడనే రాజుయొక్క ధర్మపత్ని మదాలస. ఈమెకు విక్రాంతుడు, సుబాహుడు, అరిమర్దనుడు, అలర్కుడు–అని నల్గురు కుమారులు. ఆమె ఉగ్గుబాలతోపాటు మొదటి ముగ్గురికీ బ్రహ్మవిద్యను గూడా బోధించింది. వారు అధ్యాత్మవిద్యలో ఆరితేరి సంసారవిరక్తులవుతారు. ఋతధ్వజుడు నాల్గవ కుమారుణ్ణి తల్లి వద్ద అధ్యాత్మవిద్యనభ్యసింపనీకుండా లౌకికవిద్యలు బోధించే ఏర్పాటు చేస్తాడు. అవసానదశలో ఆమె అతణ్ణి కూడా సత్సంగప్రభావముతో తత్త్వవేత్తగా రూపొందేటట్లు చేస్తుంది. ఇది ఆ కథా సంగ్రహ సారాంశం.

విష్ణువుయొక్క నాల్గు రూపాలు వాసుదేవ–శేష–ప్రద్యుమ్న–అనిరుద్ధములని ప్రసిద్ధాలు. వీటికి సంబంధించిన వివరణ కూడా ఈ పురాణంలో వస్తుంది.

ఇక ధర్మపక్షులుగా ప్రసిద్ధి వహించిన పక్షుల వృత్తాంతం గూడా మార్కండేయపురాణంలో పేర్కొనబడివున్నది. జైమినిమహర్షి తనకు గల్గిన సంశయాల నన్నింటినీ ఈ పక్షులద్వారానే తొలగించుకొంటాడు.

ఈ పురాణం పుత్రులను మూడురకాలుగా విభజించింది. తండ్రినుండి సంక్రమించిన కీర్తినీ, ధనాన్నీ పెంపొందించేవాడు ఉత్తముడు. పెంపొందించకున్నా పోగొట్టకుండా ఉండేవాడు మధ్యముడు. పోగొట్టుకొనేవాడు అధముడు. ఎంతో చక్కని ప్రబోధమిది.

తండ్రిపేరు చెప్పుకొని కాలం గడపువాడు వ్యర్థజన్ముడు. తండ్రికి కీర్తి తెచ్చేవాడు ఉత్తముడు. ఇలాంటి విషయాలు యుక్తియుక్తంగా ఆసక్తిజనకంగా ఇందులో వివరించబడి వున్నాయి.

శ్రుత్వా తత్పూజయేద్యస్తు పురాణం సప్తమం పునః ।
సర్వపాపవినిర్ముక్తః పునాత్యేవ నిజం కులమ్ ॥

అని ఫలశ్రుతి. ఇది విని దీనిని పూజించేవాడు సకలపాపవిముక్తుడై తన కులాన్ని పావనం చేస్తాడు.

8. అగ్నిపురాణం

అగ్నిదేవుడు వసిష్ఠమహర్షికి ఉపదేశించినదే అగ్నిపురాణం. ఇది విష్ణుదేవుని ఎడమపాదంగా వర్ణింపబడింది. ఇందులో 383 అధ్యాయాలు, 15,400 శ్లోకాలు ఉన్నాయి.

దశావతారాలు ఇందులో వర్ణింపబడ్డాయి. మరియు రామాయణ మహాభారతాలలోని కొన్ని ఘట్టాలు ఇందులో కనిపిస్తాయి.

దేవాలయ నిర్మాణం, సాలగ్రామలక్షణాలు, సూర్యపూజ, శివపూజ, వాస్తుపూజ, చతురాశ్రమధర్మాలు ఈ పురాణంలో పేర్కొనబడివున్నాయి. పలురకాల వ్రతాలు, రాజధర్మాలు, స్వప్న ఫలితాలు, స్త్రీ పురుష లక్షణాలు, ఆయుర్వేద విషయాలు, అద్వైతవేదాంతతత్త్వం ఇత్యాదిగా గల పలువిషయాలు ఈ పురాణంలో కనిపిస్తాయి.

కూర్మావతారవర్ణన సందర్భంలో విష్ణువు దేవతలకు ఎలా ఉపకరించాడో ఇక్కడ మనోజ్ఞంగా చెప్పడమయింది.

ఇక రామాయణ ఘట్టాలలో సుగ్రీవుడు సీతాన్వేషణ విషయంలో అశ్రద్ధ చూపినప్పుడు రాముడతనికి పంపిన తీక్ష్ణపదజాలంతో కూడిన సందేశం పాఠకులలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. రామాయణంలో సీతాపహరణకు రావణుడు మారీచుణ్ణి ప్రేరేపించినప్పుడు మారీచుడు చెప్పిన ఈ క్రిందిశ్లోకం గమనార్హం.

రావణాదపి మర్తవ్యం మర్తవ్యం రాఘవాదపి ।
అవశ్యం యది మర్తవ్యం వరం రామాన్న రావణాత్ ॥

"రావణుని ఆజ్ఞ పాటించకుంటే అతనినుండి చావు తప్పదు. పాటిస్తే రామునిచేత మరణం తప్పదు. రావణునికన్న రామునిచేత మరణించడమే మేలు" అని భావం. ఇలా రామాయణ భారతాదులలోని కొన్ని ఘట్టాలు ఈ పురాణాల్లో కనిపిస్తాయి.

భగవంతు డనే పదానికి ఈ క్రింది శ్లోకంలో ఇచ్చిన నిర్వచనం అర్థవంతంగా ఉంది.

ఉత్పత్తిం ప్రళయం చైవ భూతానామాగతిం గతిమ్ ।
వేత్తి విద్యామవిద్యాం చ స వాచ్యో భగవానితి ॥

సృష్టిస్థితిలయాలు, జీవుల జననమరణాలు, విద్యా విద్యల స్వరూపం సమగ్రంగా ఎరిగినవాడే భగవంతుడు.

ఇక దేవాలయ నిర్మాణానికి చెందిన విశేషాలు కూడా ఈ పురాణంలో లభిస్తున్నాయి. ఆలయనిర్మాణం వల్ల బ్రహ్మహత్యాది దోషాలు కూడా తొలగిపోతాయని చెప్పడం విశేషం.

ఈ పురాణంలో కథలకు అంతగా ప్రాముఖ్యం లేదు కాని విద్యలు, పదార్థ లక్షణాలు, శుభాశుభస్వప్నాలు, శకునాలు, ఇవి మొదలుగాగల అనేక విషయాలు నిరూపింపబడి వున్నాయి. వివిధ శాస్త్రాలకు చెందిన విషయాలు ఇందులో ఉండడం వల్ల ఇదొక విశిష్టమైన పురాణంగా ప్రశంసింపబడుతున్నది. దీని ఫలశ్రుతి యిది–

'ఆగ్నేయం పఠితం ధ్యాతం శుభం స్యాద్భుక్తిముక్తిదమ్'

ఈ ఆగ్నేయ పురాణాన్ని చదివినా, ధ్యానించినా భుక్తిముక్తులు చేకూరుతాయని, శుభం కలుగుతుందని చెప్పడమయినది.

9. భవిష్యపురాణం

విష్ణుదేవుని కుడిమోకాలితో పోల్చబడిన ఈ పురాణంలో 14,500 శ్లోకాలున్నాయి. ఇందలి అధ్యాయాల సంఖ్య 585.

సృష్టివివరణ, పురాణాల ఉత్పత్తి, షోడశసంస్కారాలు. సావిత్రీమాహాత్మ్యం, స్త్రీలక్షణాలు, వివిధ వ్రతాలు ఇందులో వివరించడమయినది. రథసప్తమీ మాహాత్మ్యం, సూర్యుని ప్రభావం, ప్రతిమాలక్షణాలు, ధర్మస్వరూపం, జీమూతవాహనాదుల చరిత్రలు, అన్నదానప్రశస్తి మున్నగు విషయాలు అతివిస్తృతంగా ఇందులో వర్ణించడం జరిగింది.

భర్తపట్ల భార్య, భార్యపట్ల భర్త ప్రవర్తించవలసిన తీరుతెన్నులు చక్కగా ప్రతిపాదింపబడినాయి. సూర్యప్రభావవర్ణనా సందర్భంలో రాజు, దొంగలు, గ్రహాలు, పాములు, పేదరికం, దుఃఖాలు–ఇవేవీ సూర్యానుగ్రహం పొందిన వారిని బాధించవు అని చెప్పడం విశేషం.

ఇక జీవితంలో అతిముఖ్యమైన వివాహాన్ని గురించి వివరిస్తూ సమస్థాయిగలవారిలో జరిగే వివాహాలు శుభకరాలని, తదితరవివాహాలు దుఃఖదాయకాలని ఈ పురాణం చెప్పింది. స్మృతులలో పేర్కొనబడిన వివిధ

వివాహభేదాలు ఇందులో ప్రతిపాదింపబడివున్నాయి. సామాజిక జీవితంలో అత్యావశ్యకాలైన వివాహాది విషయాలను ఈ పురాణంలో ప్రతిపాదించడంవల్ల సంఘశ్రేయస్సుపట్ల పురాణకర్తకు కల అభినివేశమెట్టిదో వ్యక్తమవుతున్నది.

అన్నదాన ప్రాశస్త్యాన్ని పేర్కొంటూ–

"అన్నం వై ప్రాణినాం ప్రాణా అన్నమోజో బలం సుఖమ్ ।
ఏతస్మాత్కారణాత్సద్భిరన్నదః ప్రాణదః స్మృతః ॥

ప్రాణులకు అన్నమే ప్రాణం. అన్నమే ఓజస్సు, బలం, సుఖం. అందుచేత అన్నదాత ప్రాణదాతగా పేర్కొనబడినాడు. ఈ పురాణంలో మరొక విశేషం విక్రమాదిత్యుడికీ, బేతాళునికీ సంబంధించిన కథలు. ఈ కథలు మిక్కిలి లోకప్రసిద్ధి వహించాయి. కథలలో జీవితంలో ఎదురయ్యే గడ్డు సమస్యలను పరిష్కరించే నైతికసూత్రాలు మనోజ్ఞంగా నిరూపింపబడివున్నాయి.

ఈ పురాణానికి ఫలశ్రుతిని వివరిస్తూ గ్రంథకర్త ఇలా అన్నాడు–

యచ్ఛ్రుత్వా సర్వపాపేభ్యో ముచ్యతే మానవో నృప! ।
అశ్వమేధఫలం ప్రాప్య గచ్ఛేద్భానుం న సంశయః ॥

ఈ పురాణం వింటే సకలపాపవిముక్తి చేకూరుతుంది. అశ్వమేధయాగఫలం లభిస్తుంది. చివరికి సూర్య సాయుజ్యప్రాప్తి కలుగుతుంది.

10. బ్రహ్మవైవర్తపురాణం

సావర్ణిమనువు నారదమునీంద్రునికి చెప్పిన పురాణమిది. ఇందులో వరాహమూర్తికి, శ్రీకృష్ణునికి సంబంధించిన విషయాలు ప్రధానంగా ప్రతిపాదించబడివున్నాయి. ఈ పురాణం శ్రీమహావిష్ణువుయొక్క ఎడమ మోకాలుగా కీర్తింపబడింది.

బ్రహ్మఖండం, ప్రకృతిఖండం, గణేశఖండం, శ్రీకృష్ణఖండమని నాలుగు ఖండాలుగా ఇది విభజింపబడివున్నది. అన్ని ఖండాలలోను కలిపి మొత్తం 18,000వేల శ్లోకాలున్నాయి. **'సారభూతం పురాణేషు బ్రహ్మవైవర్తముచ్యతే'** అన్నట్లు ఈ పురాణం పురాణా లన్నింటికీ సారభూతమైనదిగా ప్రశస్తి పొందింది.

బ్రహ్మఖండంలో పరబ్రహ్మవర్ణన చేయబడింది. ప్రకృతిఖండంలో దుర్గాదేవి మున్నగు స్వరూపాలతో ప్రకృతి ఆవిర్భవించడం నిర్దేశించబడింది. గణేశఖండంలో వినాయక చరిత్ర నిబద్ధమైనది. శ్రీకృష్ణఖండంలో దుష్టశిక్షణ, శిష్టరక్షణ, ధర్మస్థాపన మొదలగు అంశాలు పేర్కొనబడ్డాయి.

అతిథిని పూజించవలసిన అవశ్యకతను వివరిస్తూ ఈ పురాణం చెప్పిన విషయమిది–

అపూజితోఽతిథిర్యస్య భవనాద్వినివర్తతే ।
పితృదేవాగ్నయః పశ్చాద్గురవో యాన్త్యపూజితాః ॥

ఏ గృహస్థుని యింట అతిథి ఆదరింపబడడో ఆ యింటినుండి పితరులు, దేవతలు, అగ్నిదేవుడు, గురువులు పూజలను తిరస్కరించి వెళ్ళిపోతారని భావం.

ఇక జన్మకారణమైన తండ్రితోపాటు విద్యాదాత, అన్నదాత, భయమునుంచి కాపాడినవాడు, కన్యాదాత– ఈ నలుగురు కూడ తండ్రులుగానే పేర్కొనబడ్డారు. అట్లే సేవకుడు, శిష్యుడు, పోషితుడు, ఔరసుడు, శరణాగతుడు– ఈ ఐదుగురు పుత్రులుగానే పరిగణింపదగి ఉన్నారు.

ఈ గ్రంథంలో మొదటి పురుషార్థమైన ధర్మముయొక్క ప్రాశస్త్యం ఈ క్రిందివిధంగా ఉగ్గడింపబడింది–

నాస్తి ధర్మాత్పరో బన్ధుర్నాస్తి ధర్మాత్పరం ధనమ్ ।
ధర్మాత్ప్రియతరః కో వా స్వధర్మం రక్ష యత్నతః ॥

"ధర్మంకంటే శ్రేష్ఠుడైన బంధువు లేడు. మేలైన ధనం లేదు. ధర్మంకంటే ప్రియతరమైన దేదీ లేదు. కాన ప్రయత్నంతో ధర్మాన్ని రక్షించాలి." అని భావం. అట్లే మరొక చోట గురువులో సకలదేవతలూ ఉన్నారని గురుమహిమ ప్రశంసింప బడినది.

పై విషయాలతోపాటు భగవంతుని స్వరూపం, సరస్వతీపూజ, భూదానప్రాశస్త్యం, గంగావతరణం, సంక్షిప్త రామాయణం, తులసీమాహాత్మ్యం, దుర్గోపాఖ్యానం మొదలైన విషయాలు కూడా ఈ పురాణంలో వివరింపబడి వున్నాయి.

ఈ గ్రంథంలో పేర్కొన్న కథలలో ముఖ్యంగా పేర్కొనదగినది వేదవతీ చరిత్ర. కృతయుగంలో వేదవతిగా, త్రేతాయుగంలో సీతగా, ద్వాపరయుగంలో ద్రౌపదిగా వేదవతిని పురాణం వర్ణించింది. తదుపరి పురాణాల కథలలో ఈ వేదవతియే పద్మావతిగా అవతరించి విష్ణుని రూపాంతరమైన వేంకటేశ్వరుణ్ణి చేపట్టినట్లు చెప్పడమయినది.

కశ్యపమహర్షిమానసపుత్రిక జరత్కారువుయొక్క స్తుతి కూడా ఈ పురాణంలోనే లభిస్తున్నది.

శుభదం పుణ్యదం చైవ విఘ్ననిఘ్నకరం పరమ్ ।
హరిదాస్యప్రదం చైవ పరలోకే ప్రహర్షదమ్ ॥

ఇత్యాదిగా ఈ పురాణ పఠనం శుభాన్నీ, పుణ్యాన్నీ, విఘ్నవినాశాన్నీ, హరిదాస్యాన్నీ, పరలోకంలో సంతోషాన్నీ ప్రసాదిస్తుంది అని చెప్పడమైనది.

11. లింగపురాణం

అగ్నిలింగంలో అంతర్గతుడైవున్న శివుడు ఉపదేశించినదే లింగపురాణం. ఇది విష్ణుదేవుని కుడిచీల మండతో పోల్చబడింది. శివుని ప్రభావాన్ని వర్ణించే ఈ పురాణంలో 11,000వేల శ్లోకాలున్నాయి. ఇది పూర్వార్ధమనీ, ఉత్తరార్ధమనీ రెండు భాగాలుగా ఉన్నది. పూర్వార్ధంలో 108, ఉత్తరార్ధంలో 55 కలిపి మొత్తం 163 అధ్యాయాలున్నాయి.

శివుని అవతారాలను ఈ పురాణం విరివిగా వర్ణిస్తున్నది. అందుచేత శైవులు ఈ పురాణాన్ని ప్రముఖంగా ఆదరిస్తారు. అష్టాంగయోగ సహితమైన శివారాధన, విష్ణువు కావించిన శివస్తోత్రం, బ్రహ్మజననం, లింగార్చనావిధానం, శివునికి చెందిన మానసపూజ, యుగధర్మాలు, సప్తద్వీపాలు, సప్తసాగరాలు, దిక్పాలకుల నగరవర్ణన, చంద్రవంశరాజుల వృత్తాంతం, త్రిపురాసురసంహారం, కైలాసగిరివర్ణన, సదాచారం ఇత్యాదిగా పలు విషయాలు ఈ పురాణంలో అతివిస్తృతంగా ప్రతిపాదింపబడివున్నాయి.

ఇందలి ఉత్తరార్ధంలో పృథివి, జలం, అగ్ని, వాయువు మొదలగు అష్టవిధాలైన శివుని మూర్తుల వివరణ వున్నది. శివభక్తిని ప్రతిపాదించే కథలు కూడా ఈ పురాణంలో చోటు చేసుకొనివున్నాయి.

మృత్యువు సమీపించిన శ్వేతుడు అనే శివభక్తుడు శివుని అనుగ్రహంచేత మరణంనుంచి తప్పించుకొనిన కథ శివారాధనవల్ల కలిగే ఫలితాన్ని వివరిస్తున్నది.

ఇక కాశీక్షేత్రమహిమ ఇందులో విస్తారంగా ప్రతిపాదితమయింది.

కామం భుంజన్ స్వపన్ క్రీడన్ కుర్వన్హి వివిధాః క్రియాః ।
అవిముక్తే త్యజేత్ ప్రాణాన్ జంతుర్మోక్షాయ కల్పతే ॥

భుజిస్తూ, నిద్రిస్తూ, క్రీడిస్తూ, యథేచ్ఛగా వివిధక్రియలాచరిస్తూ కూడ ఈ క్షేత్రంలో మరణిస్తే మోక్షం సిద్ధిస్తుందని ఇందులో చెప్పడమయినది.

అష్టదిక్పాలకులుగా ఇంద్రాదులు ప్రసిద్ధులు. వారు నివసించే నగరాలు క్రమంగా 1. అమరావతి 2.తేజస్విని 3.వైవస్వతి 4.కృష్ణవర్ణ 5. శుద్ధవతి, 6.గన్ధవతి 7.అలక 8.యశోవతి – అనేవి ఈ పురాణంలో పేర్కొనబడ్డాయి.

ఇది శైవపురాణం కాన శివపూజామాహాత్మ్యాన్ని ఘనంగా కీర్తిస్తున్నది. శివానుగ్రహంతోనే పరాశరుడు ఎన్నడో మరణించిన తన తండ్రిని, పినతండ్రులను చూస్తాడు. ఇట్టి విశిష్టమైన కథలతోను, వర్ణనలతోనూ సాగిపోయే లింగపురాణం చాలా ప్రభావోపేతమైనది.

మంచినీతులు చెప్పిన సందర్భాలు కూడా ఈ పురాణంలో లేకపోలేదు. భోగాశను నిరోధించాలనీ, విషయ విచారణచేత అది సాధ్యమనీ, మనోవాక్కాయాలతో వైరాగ్యాన్ని పాటించాలనీ చెప్పే ఈక్రింది శ్లోకం గమనార్హం–

భోగేన తృప్తిర్నైవాస్తి విషయాణాం విచారతః ।
తస్మాద్విరాగః కర్తవ్యః మనసా కర్మణా గిరా ॥

ఈ పురాణపఠన ప్రయోజనాన్ని ఈ క్రిందిశ్లోకం ఇలా చెప్పింది–

యః పఠేచ్ఛృణుయాద్వాఽపి లైంగం పాపహరం నరః ।
స భుక్తభోగో లోకేఽస్మిన్నన్తే శివపురం వ్రజేత్ ॥

పాపహరమైన ఈ పురాణాన్ని చదివేవారు, వినేవారు ఈ లోకంలో ఉన్నంతకాలం సకల భోగాల ననుభవించి కడపట కైలాసం చేరుకోగలరు.

12. వరాహపురాణం

వరాహావతారధారియైన విష్ణుదేవుడు భూదేవికి చెప్పిన పురాణమే వరాహపురాణం. ఇందులో 24వేల శ్లోకాలున్నాయి. విష్ణువుయొక్క ఎడమ చీలమండతో ఈ పురాణాన్ని పోల్చడమయింది. ఇందలి అధ్యాయాల సంఖ్య 215.

నానావిధ సృష్టులు, నారదమునీంద్రుని పూర్వజన్మచరిత్ర, విష్ణుభగవానుని అష్టమూర్తులు, ధర్మవ్యాధుని చరిత్ర, దక్షయాగధ్వంసం, పార్వతీజననం, వినాయకుని పుట్టుక, వివిధవ్రతాలు, వాటి ఫలితాలు, నాలుగు యుగాలు,

అన్నదానప్రాశస్త్యం, వరాహస్వామి భూదేవిని ఉద్ధరించడం, నాచికేతుని వృత్తాంతం ఇత్యాదిగా పలువిషయాలు ఈ పురాణంలోని అంశాలుగా ఉన్నాయి.

అష్టాదశపురాణాల క్రమమూ, వివరణ గూడా ఇందులో నిర్దేశింపబడివున్నది. మహావిష్ణువు తన భక్తులకు అంగరక్షకుడై ఉంటాడన్న విషయం ఈ గ్రంథంలో చెప్పడమయింది.

శ్రీకృష్ణుడు గీతలో **'మమ మాయా దురత్యయా'** అని అంటాడు. 'నా మాయ దాటరానిది' అని దీని అర్థం. భూదేవి 'మాయ' అంటే ఏమిటి? దాని స్వరూపం వివరించుమని విష్ణువును అడుగుతుంది. అందుకా దేవుడు తన మాయాస్వరూపాన్ని ఈ పురాణంలో అతి విస్తృతంగా వివరిస్తాడు.

లోకంలో తరచు సంభవించే అతివృష్టి, అనావృష్టి మున్నగు విపరీత సంఘటనలు, మాయవల్లనే కల్గుతున్నాయనీ, సృష్టిలో క్రమబద్ధంగా జరిగే సూర్యోదయాదులు, పంచభూతాల ప్రవర్తన, మాయాప్రభావం వల్లనే ఏర్పడుతున్నాయనీ ఇక్కడ చెప్పడమయింది.

దానాలన్నింటిలో అన్నదానం ప్రశస్తమయింది. అట్లే మనం వాడే వివిధములైన లోహాలతో నిర్మించబడిన పాత్రలలో రాగిపాత్రలు మేలైనవి అని ఈ పురాణం నిరూపించింది.

ఇంకా ఈ పురాణంలో వివిధతీర్థాల ప్రభావం గూడా వర్ణింపబడివున్నది. ఏ తీర్థాన్ని ఎప్పుడు సేవిస్తే మంచిదో ఇక్కడ వివరించబడివున్నది.

విష్ణుమందిరాలలో సేవలు చేసే వారికి గలిగే ఫలమేమి? అన్న భూదేవి ప్రశ్నకు విష్ణువు అట్టి వివిధ సేవాఫలాలను వివరంగా పేర్కొంటాడు. సకల జగత్తుకు సత్యమే ఆధారం కాన, సత్యాన్ని తప్పక పాటించాలన్న సంగతి ఇందులో చెప్పడమయింది.

ఇక కఠోపనిషత్తులో నాచికేతుని వృత్తాంతం ఇందులో రమ్యంగా ప్రతిపాదితమయింది. ఇంకా ఎన్నో కథాంశాలు ఈ పురాణంలో కనిపిస్తాయి.

శ్రుత్వా తు పూజయేద్యస్తు శాస్త్రం వారాహసంజ్ఞితమ్ ।

సర్వపాపవినిర్ముక్తో విష్ణుసాయుజ్యమాప్రజేత్ ॥

అన్నట్లు దీన్ని ఎవరు శ్రవణం చేసి భక్తితో పూజిస్తారో, వారు సర్వపాపనిర్ముక్తులై విష్ణుసాయుజ్యం పొందుతారని ఫలశ్రుతి.

13. స్కాందపురాణం

స్కందుడనగా శివుని కుమారుడైన కుమారస్వామి. ఆ దేవుని పేరుతో ఈ పురాణం ప్రసిద్ధమయింది. శివుడు స్కందుణ్ణి ఉద్దేశించి చెప్పిన విషయమే ఈ స్కాందపురాణం. తండ్రినుండి విన్న ఈ పురాణాన్ని తరువాత స్కందుడు మునుల కుపదేశిస్తాడు.

'ఏకాశీతిసహస్రం తు స్కాందం సర్వాఘకృంతనం' – అన్నట్లు సకల పాపవిచ్ఛేదకమైన ఈ పురాణంలో 81,000 శ్లోకాలున్నాయి. దీన్ని బట్టి ఇతర పురాణాలకంటె ఇది ఆకృతిలో చాలా పెద్ద పురాణమని తెలుస్తున్నది.

మహావిష్ణుని వెంద్రుకలతో పోల్చబడిన ఈ గ్రంథంలో మహేశ్వరఖండం, వైష్ణవఖండం, బ్రహ్మఖండం, కాశీఖండం, అవంతీఖండం, నాగరఖండం, ప్రభాసఖండం అని ఏడు ఖండాలున్నాయి.

మహేశ్వరఖండంలో కేదారఖండం, కౌమారీ ఖండం, అరుణాచలమాహాత్మ్యం మొదలైన అంశాలున్నాయి. వైష్ణవఖండంలో వేంకటాచల–జగన్నాథక్షేత్రాల మాహాత్మ్యం, బ్రహ్మఖండంలో సేతు మాహాత్మ్యం, ధర్మారణ్య, బ్రహ్మోత్తరఖండాలున్నాయి. కాశీఖండంలో కాశీక్షేత్రప్రభావం విస్తృతంగా వర్ణింపబడి వున్నది. నాగరఖండంలో వివిధ తీర్థాల వర్ణన ఉన్నది. విశ్వకర్మోపాఖ్యానాది కథలు గూడా ఉన్నాయి.

ప్రభాసఖండంలో ద్వారకానగర పరిసరాల ప్రభావం వివరించబడివున్నది. సంహితారూపంలో గూడా ఈ స్కాందపురాణం ప్రసిద్ధమైవున్నది.

సనత్కుమారసంహిత, సూతసంహిత, శంకరసంహిత, వైష్ణవసంహిత, బ్రహ్మసంహిత, సౌరసంహిత అనేవే ఈ సంహితలు.

సూతసంహితలో శివోపాసనాప్రాముఖ్యం కీర్తింపబడివున్నది. కాశీక్షేత్రప్రభావాన్ని వర్ణించే కాశీఖండంలో అయోధ్యాదిక్షేత్రాలలో మరణించినవారు స్వర్లోకసుఖం అనుభవించి తరువాత కాశిలో జన్మించి అక్కడ ముక్తులవుతారని చెప్పడం విశేషం. **'కాశ్యాం తు మరణాన్ముక్తిః'** అన్న మాట గూడా ప్రసిద్ధం.

జీర్ణదేవాలయోద్ధరణ చేసేవారికి కలిగే ఫలాన్ని గూడా ఈ పురాణం వివరించింది. సత్యనారాయణ వ్రతస్వరూపం ఇందలి రేవాఖండంలో నిరూపితమయింది.

ఇంకను రామావతారం, క్షీరసాగరమథనం, గిరిజా కల్యాణం, కుమారోత్పత్తి, ఓంకారప్రభావం, 14 మంది మనువుల వర్ణన ఇత్యాద్యంశాలు ఇందులో గోచరిస్తాయి. అంతే కాక వనభోజనం, కార్తికవైభవం, ఉసిరిక విశిష్టత, ఇత్యాదివిషయాలు గూడా గమనింపదగి వున్నాయి.

సర్వేషామేవ ధర్మాణాం గురుపూజా పరా మతా ।
గురుశుశ్రూషయా సర్వం ప్రాప్నోతి హి న సంశయః ॥

అన్ని ధర్మాలలోనూ గురుపూజ మేలైన ధర్మం. గురుసేవచేత అన్ని ఫలితాలూ పొందవచ్చు అని గురుసేవా ప్రాశస్త్యం పేర్కొనబడింది. రుద్రాక్ష మహిమ కథాకథన పూర్వాంకంగా ఇందులో వివరించబడింది.

పురాణ శ్రవణ ఫలాన్ని ఈ పురాణం 136 శ్లోకాలలో వివరించింది. జ్ఞానదీపాలుగా, భవరోగౌషధాలుగా పురాణాలిందులో కీర్తింపబడివున్నాయి.

14. వామనపురాణం

బ్రహ్మదేవుడు వామనావతార ప్రభావాన్ని కీర్తిస్తూ చెప్పినదే వామనపురాణం. మహావిష్ణుని చర్మంతో దీన్ని పోల్చారు. ఇందలి శ్లోకాలు పదివేలు, అధ్యాయాలు 95.

వైష్ణవధర్మ ప్రతిపాదకమైన ఈ పురాణంలో విష్ణుమందిరాలు, విష్ణుభక్తుల వృత్తాంతాలు అధికంగా కనిపిస్తాయి. ఉత్పత్తి ప్రళయాలు, కామదహనం, ప్రహ్లాదవరదానం, దేవీమాహాత్మ్యం, నానావిధ తీర్థాలు, వినాయక విజయం ఇత్యాద్యంశాలు ఈ పురాణంలో వర్ణించబడివున్నాయి.

వివిధ దేవతలకు చెందిన 25 స్తోత్రాలు ఈ పురాణంలో లభిస్తాయి. దేవతలలో మహావిష్ణువు, ఆయుధాలలో సుదర్శనం, పక్షులలో గరుడుడు, సర్పాలలో వాసుకి, ఈ రీతిగా ఆయా వర్గాలలో మేలైనవారినీ, వస్తువులను కీర్తించే ఇందలి ఘట్టం ఆసక్తిజనకంగా ఉంటుంది.

లోకంలో ఎన్నో పాపాలున్నాయి, కాని అన్నింటినీ మించిన పాపం కృతఘ్నత్వమని ఈ పురాణం చెబుతున్నది.

నిత్యమూ ఉదయం లేవగానే త్రిమూర్తులు, గ్రహాలూ, సప్తర్షులూ, సప్తలోకాలూ తనకు శుభావహాలు కావాలని ప్రార్థించాలని ఈ గ్రంథం బోధిస్తున్నది.

జీవితంలో ఎన్ని విపత్తు లెదురైనా, షండుడు, మార్జారుడు, ఆఖువు, కుక్కుటుడు, పతితుడు, అపవిద్ధుడు, నగ్నుడు, చండాలుడు, అధముడు–ఇట్టివారిని ఆశ్రయించరాదని ఇందులో చెప్పడమయింది.

మనుజుడు అవశ్యం ఆచరించవలసిన సదాచారాలను 122 శ్లోకాలలో ఈ పురాణం వివరించింది.

పుత్రుడు – శిష్యుడు–వీరిరువురిలో శ్రేష్ఠు డెవరు? అన్న ప్రశ్నకు ఇందులో బ్రహ్మ పుత్రునికంటె శిష్యుడే శ్రేష్ఠుడని సమాధానం చెబుతాడు.

పున్నామ్నో నరకాత్త్రాతి పుత్రస్తేనేహ గీయతే ।
శిష్టపాపహరశ్శిష్య ఇతీయం వైదికీ శ్రుతిః ॥

'పుత్' అనే నరకం నుండి మాత్రమే రక్షించువాడు పుత్రుడు కాగా తక్కిన సకల పాపాలనుండీ కాపాడేవాడు శిష్యుడని భావం.

పాపాలను దూరం చేసుకొనే విధానాన్ని ప్రతిపాదిస్తూ దానికి ఉదాహరణంగా ఇందులో కోశకారుని వృత్తాంతం చక్కగా వర్ణించబడింది. పూర్వజన్మకృతపాపాలు తరువాతి జన్మలో స్మరణకు వస్తాయని ఈ కథ ద్వారా తెలుస్తున్నది.

యే పఠంతి చ శృణ్వంతి తేఽపి యాన్తి పరాం గతిమ్ ।

అన్నట్లు ఈ వామనపురాణం చదివేవారు, వినేవారు ఉత్తమగతిని పొందుతారని ఫలశ్రుతి.

15. కూర్మపురాణం

17000 శ్లోకాలు గల కూర్మపురాణం విష్ణువు యొక్క పృష్ఠంగా వర్ణించబడింది. పూర్వార్ధం, ఉత్తరార్ధం అని రెండు విభాగాలుగా ఉన్న ఈ పురాణంలో 53+46=99 అధ్యాయాలున్నాయి.

కూర్మరూపంలో ఉన్న విష్ణుదేవుడు మహర్షుల నుద్దేశించి చెప్పిన పురాణమిది. లక్ష్మి–ఇంద్రద్యుమ్నుల సంవాదం, విష్ణువు–మహర్షులకు జరిగిన సంవాదం, సృష్టివిధానం, వర్ణాశ్రమాలు, భృగువంశవర్ణన, యుగధర్మాలు, కాశీప్రయాగక్షేత్రాల మాహాత్మ్యం, సదాచారాలు, ద్వాదశాదిత్యుల వర్ణన–ఇత్యాదిగా గల అనేకాంశాలు ఈ పురాణంలో ఉన్నాయి.

మరీచి, భృగువు, అంగిరసుడు, పులస్త్యుడు. పులహుడు, క్రతువు, దక్షుడు, అత్రి, వసిష్ఠుడు–అనే తొమ్మిదిమంది బ్రహ్మపుత్రులుగా ఇందు పేర్కొనబడినారు. మొదటికాలంలో ప్రజలు సుఖసంతోషాలతో వుండేవారనీ, క్రమంగా రాగద్వేషాలు కారణంగా ప్రజలకు దుఃస్థితి ఏర్పడిందనీ ఈ పురాణం చెబుతున్నది.

ధర్మం ఆచరణీయమనీ, ధర్మంవల్లనే తక్కిన పురుషార్థాలు సిద్ధిస్తాయనీ ఈ పురాణం పేర్కొంటున్నది.

ధర్మాత్సంజాయతే హ్యర్థో ధర్మాత్కామోఽభిజాయతే ।
ధర్మ ఏవాపవర్గాయ తస్మాద్ధర్మం సమాశ్రయేత్ ॥

అనగా ధర్మంనుంచే అర్థ,కామ,మోక్షాలు సిద్ధిస్తాయి. కాన ధర్మాన్ని ఆశ్రయించాలి అని భావం.

శివకేశవులకు భేదం లేదని, భక్తులు ఏఏరూపాలను ఆరాధిస్తారో భగవంతుడు ఆయా రూపాలతోనే వారిని అనుగ్రహిస్తాడని ఈ పురాణంలో చెప్పిన విషయం భగవద్గీతలోని

'యే యథా మాం ప్రపద్యన్తే తాంస్తథైవ భజామ్యహం' అనే వచనానికి అనుగుణంగా ఉన్నది.

స్వధర్మాన్ని త్యజించి చేసే తీర్థయాత్రలవల్ల ప్రయోజనం శూన్యమనీ, దేవాలయాదులను మిక్కిలి పరిశుభ్రంగా ఉంచాలనీ, మూత్రవిసర్జనాదులతో అపరిశుద్ధం చేయరాదనీ, అలాచేయడం పాపహేతువనీ ఈ పురాణం హెచ్చరిస్తున్నది. పుణ్యక్షేత్రాల ప్రాశస్త్యం ఇందులో చక్కగా వివరించబడింది.

వేదాన్ని విభజించేవారు వేదవ్యాసు లనబడతారు. అట్టివారు 26మంది ఉన్నారనీ పరాశరపుత్రుడైన కృష్ణద్వైపాయనుడు చివరివాడనీ ఈ పురాణం చెప్పిన విషయం గమనార్హమై ఉన్నది.

ఇంకను సమాజంలో వున్నవారి కర్తవ్యాలు, గురువులవద్ద ఉండవలసిన తీరుతెన్నులు, పాపాత్ములతో చేసే సాంగత్యంవల్ల కలిగే దోషాలు–ఇత్యాది విషయాలు మిక్కిలి ఆసక్తిదాయకంగా ఈ పురాణంలో చెప్పడమయినది.

ఇందులో వామనావతారానికి సంబంధించిన చరిత్ర చాలా చక్కగా నిరూపించబడివున్నది. భక్తిప్రధానమైన దుర్జయు దనేవాని కథవంటి కొన్ని కథలు పాఠకులకు చక్కని చైతన్యం కలిగిస్తాయి. అట్టివి ఇందులో పలుకథలు వున్నాయి.

ఏతత్కూర్మపురాణం తు చతుర్వర్గఫలప్రదమ్ ।
పఠతాం శృణ్వతాం నృణాం సర్వోత్కృష్టగతిప్రదమ్ ॥

ఈ పురాణం చదివేవారికి, వినేవారికి చతుర్వర్గ ఫలాలు సిద్ధిస్తాయి. సర్వోత్కృష్టగతి కూడా కలుగుతుంది.

16. మత్స్యపురాణం

మహావిష్ణువు మత్స్యరూపుడై వైవస్వతమనువు నుద్దేశించి చెప్పిన పురాణమిది. విష్ణువుయొక్క మెదడుతో దీన్ని పోల్చడమైనది. ఇందులో 14,000 వేల శ్లోకాలున్నాయి. మొత్తం అధ్యాయాల సంఖ్య 283.

ఇందలి ముఖ్య విషయాలివి–మత్స్యావతారవర్ణన, అజాండసృష్టి, సూర్యచంద్రవంశాలు, గయాక్షేత్రవర్ణన, పురూరవుని చరిత్ర, కచదేవయానుల కథ, కార్తవీర్యార్జునుని వృత్తాంతం, కలిధర్మాలు మరియు కృష్ణాష్టమి, అక్షయ తృతీయ, కల్యాణసప్తమి మున్నగు పలువ్రతాల వర్ణన, సప్తద్వీపాల వివరణ, త్రిపురాసురవృత్తాంతం, తారక వృత్తాంతం

మున్నగు విషయాలే కాక రాజధర్మాలు, చతుర్విధ దండోపాయాలు, స్వప్నఫలాలు, వామన వరాహావతారాల వర్ణన ఇత్యాదిగా గల విషయాలు ప్రతిపాదితాంశాలై వున్నాయి.

పుట్టిన ప్రతివాడూ పురుషార్థసాధనకై ప్రయత్నించాలి. అలా చేయనివాని జన్మ వ్యర్థమని ఈ పురాణం నొక్కి వక్కాణిస్తున్నది.

లబ్ధ్వా జన్మ న యః కశ్చిద్ఘటయేత్పౌరుషం నరః ।
జన్మ తస్య వృథా భూతమజన్మా తు విశిష్యతే ॥

శ్రాద్ధకాలంలో పితృదేవతలకు అన్నపానాదులు సమర్పించడాన్ని గూర్చిన విశేషవివరణ యిందులో కనిపిస్తున్నది. శ్రాద్ధ కర్మలు అవశ్యాచరణీయాలని ఇక్కడ పేర్కొనడమైనది.

ఇక కాలమానం గురించి ప్రస్తావిస్తూ బ్రహ్మ, శివుడు, విష్ణువు అను త్రిమూర్తులకు చెందిన వివిధ కాలమానాల విశ్లేషణ ఇందులో చేయబడింది.

1.భృగువు 2.అత్రి 3. వసిష్ఠుడు 4. విశ్వకర్మ 5.మయుడు 6. నారదుడు 7. నగ్నజిత్తు 8. విశాలాక్షుడు 9. పురందరుడు 10. బ్రహ్మ 11. కుమారుడు 12.నందీశుడు 13.శౌనకుడు 14. గర్గుడు 15. వాసుదేవుడు 16. అనిరుద్ధుడు 17. శుకుడు 18. బృహస్పతి అనే ఈ పదునెనిమిది మంది వాస్తుశాస్త్రోపదేశకులుగా ఇందులో పేర్కొనబడినారు.

తల,లలాటం మున్నగు అవయవాల కదలికవల్ల కలిగే ఫలాన్ని కూడా భగవంతుడు ఈ పురాణంలో చెప్పియున్నాడు.

ఇక పితృశ్రాద్ధంవల్ల కలిగే ఫలాన్ని వివరించే కౌశికుడనే విద్యావంతుడు, అతని ఏడుగురు కుమారులకు చెందిన విస్తృతమైన కథ ఇందులో కనిపిస్తున్నది. భక్తిశ్రద్ధలతో ఆచరించిన పితృశ్రాద్ధం గోహత్యను కూడా పోగొడుతుందని ఈ కథలో నిరూపితమయినది. బ్రహ్మదత్తుని కథలో ఆడు చీమ, మగ చీమల మధ్య జరిగే సంభాషణ ఎంతో ఆసక్తిదాయకంగా ఉన్నది.

పతివ్రతల ప్రభావం గురించి చెప్పే ఈ క్రింది శ్లోకం వారిపట్ల గౌరవంతో వుండాలని హెచ్చరిస్తున్నది.

పతివ్రతానాం వచనం ప్రకృష్టం తాసాం తు వాక్యం భవతీహ మిథ్యా ।
న జాతు లోకేషు చరాచరేషు తస్మాత్సదా తాః పరిపూజనీయాః ॥

పతివ్రతల మాట శ్రేష్ఠమైనది. ఎప్పుడును వారి మాట మిథ్య కాదు. అందువల్ల వారు సదా పూజింపదగినవారు.

ఇక ఫలశ్రుతి –

అస్మాత్పురాణాదపి పాదమేకం పఠేత్తు యస్సోఽపి విముక్తపాపః ।
నారాయణాఖ్యం పదమేతి నూనమనంగవద్దివ్యసుఖాని భుంక్తే ॥

ఈ పురాణంలో ఒక్క పాదం చదివినా పాపనివృత్తుడై వైకుంఠం పొందగలడని, సకల దివ్యసుఖాలు అనుభవింపగలడని ఫలశ్రుతి చెబుతున్నది.

17. గరుడపురాణం

విష్ణువాహనమైన గరుడుడు అడిగిన ప్రశ్నలకు విష్ణుదేవుడు చెప్పిన సమాధానాలే గరుడపురాణం. ఇందులో 19వేల శ్లోకాలు గల పూర్వఖండం, ఉత్తరఖండం అనే రెండు ఖండాలున్నాయి.

పూర్వఖండంలో 229, ఉత్తరఖండంలో 35 కలిపి 264 అధ్యాయాలు గల పురాణమిది. విష్ణుదేవుని "మజ్జ" గా ఇది వర్ణించబడింది.

ఈ పురాణంలోని ఉత్తరఖండంలో ప్రేతకల్పం మిక్కిలి ప్రశస్తమైనది. మరణానంతరం జీవుని స్థితిగతులను విస్తృతంగా వివరించే ఘట్టమిది. అందువల్లనే మరణించిన వానియింట పదవ దినంలోగా ఈ పురాణాన్ని పఠించే సంప్రదాయమేర్పడింది.

గరుడపురాణం కేవలం యమలోకవృత్తాంతాన్ని మాత్రమే చెబుతుందని కొందరు భావించడం కద్దు. ఈ భావన తగదు. ఇందలి పూర్వఖండంలో ఈ క్రింద నిర్దేశించబడిన నానావిషయాలున్నాయి.

భగవదవతారాలు, సరస్వత్యుపాసన, విష్ణుదీక్ష, శివార్చనావిధి, సుదర్శనచక్ర పూజావిధానం, సూర్యార్చన, దేవతాప్రతిష్ఠ, నిత్యనైమిత్తిక కామ్యకర్మల వివరణ, పాపప్రాయశ్చిత్తవిధి, నవరత్నాల పరీక్ష, వివిధములైన వ్రతాలు, ఆయుర్వేద వైద్యవిధానాలు మున్నగు అనేక విషయాలు ఈ పురాణంలో గోచరిస్తాయి. పశువుల చికిత్సా విధానం కూడా ఇందులో నిర్దిష్టమైయున్నది.

మానవజీవితానికి అత్యవసరమైన పలు నీతులు గూడా ఈ గ్రంథంలో పేర్కొనబడివున్నాయి. యజమానులు నిష్కారణంగా సేవకులను నిందించరాదన్న ఉపదేశం ఇందులో ఉన్నది. ధనం, జ్ఞానం, రూపం, మిత్రులు-వీరి స్వభావా లెలా ఉండాలో ఇందులో సూచించబడింది.

అర్థేన కిం కృపణహస్తగతేన పుంసాం జ్ఞానేన కిం బహుశఠాకుల సంకులేన ।
రూపేణ కిం గుణ పరాక్రమవర్జితేన మిత్రేణ కిం వ్యసనకాలపరాఙ్ముఖేన ॥

కృపణుని చేతి ధనం, మొండి మనిషికి గల జ్ఞానం, గుణపరాక్రమాలులేని రూపం, వ్యసనకాలంలో కనిపించని మిత్రుడు ఉండీ ప్రయోజనం లేదని భావం. కష్టకాలంలో పరిచితవ్యక్తులు సైతం ఎలా తప్పించుకొంటారో సోదాహరణంగా ఈ పురాణం వివరించింది. గృహంలో వుంటూనే ముక్తిని సాధించే విధానం గూడా చెప్పడమయింది.

గరుడ పురాణంలో ఎన్నో కథలున్నాయి. కథలకంటె ఇందలి నీతివచనాలు మనోజ్ఞాలు. ఉదాహరణకు వేలకొలది గోవులలో దూడ తన తల్లిని గుర్తించి అనుసరించినట్లు మనమెంత దూరంగా ఉన్నా మనకర్మ మనల్ని విడువక వెంటాడుతూ వుంటుందని నీతిబోధ.

హయగ్రీవ పూజావిధి, పంచమహాయజ్ఞాలు, రాజలక్షణాలు, సేవకలక్షణాలు, రోగనివారణోపాయాలు మున్నగునవి కూడా ఈ పురాణంలో చూడవచ్చు.

'కీర్తితం పాపశమనం పఠతాం శృణ్వతాం నృణామ్' అనగా ఈ పురాణం చదివేవారు, వినేవారు సకల పాపాల నుండి విడుదల పొందుతారని దీనికి ఫలశ్రుతి చెప్పబడింది.

18. బ్రహ్మాండపురాణం

బ్రహ్మదేవుని సృష్టిని వివరించే పురాణమిది. **"బ్రహ్మాండం చాస్థి గీయతే"** అన్నట్లు విష్ణువుయొక్క ఎముకలుగా ఇది పేర్కొనబడింది. ఇందులో 12,000 శ్లోకాలున్నాయి. బ్రహ్మాండపురాణం పూర్వభాగం, మధ్యభాగం, ఉత్తరభాగమని మూడు భాగాలుగా వున్నది. పూర్వభాగంలో 38, మధ్యభాగంలో 74, ఉత్తరభాగంలో 44, మొత్తం కలిపి 156 అధ్యాయాల గ్రంథమిది. రోమహర్షణుడనే ముని కురుక్షేత్రంలో ఋషులకు చెప్పిన పురాణమిది.

ప్రక్రియాపాదం, అనుషఙ్గపాదం, ఉపోద్ఘాతపాదం, ఉపసంహారపాదమని నాలుగు భాగాలుగా ఈ పురాణం విభజింపబడింది. నైమిశారణ్యవర్ణన, చతుర్ముఖబ్రహ్మ వర్ణనం, వరాహావతారం మున్నగు విషయాలు ప్రక్రియాపాదంలో కనిపిస్తాయి.

తరువాతి పాదంలో చతురాశ్రమ ధర్మాలు, మునుల జన్మవృత్తాంతం, దక్షుడు గావించిన శివనింద, సతీదేవి అగ్నిప్రవేశం, దక్షుడు, శంకరుడు పరస్పరం శపించుకొనడం, ప్రియవ్రతవర్ణన మున్నగు విషయాలతోపాటు సప్తద్వీపాల వర్ణన, సూర్యుని మహిమ, సూర్యుని అధీనంలో ఉండి ఇతర గ్రహాలు సంచరించడం, రాత్రింబవళ్ళు, మాసాలు, ఋతువులు, సంవత్సరాలు, యుగాలు అనబడే కాలానికి సూర్యుడే మూలకారణమని నిరూపించడం, లింగజననం, యుగధర్మాలు, మొదలగు విషయాలు ఇందులో కనిపిస్తాయి.

మూడవదైన ఉపోద్ఘాతపాదంలో సప్తర్షులజననం, నృసింహావతార వర్ణన, కుమారసంభవం, పుణ్యప్రదేశవర్ణన, శ్రాద్ధాలకు ప్రశస్తమైన నదులు, తీర్థాలు, అన్నదానం, గయలో శ్రాద్ధం, మొదలగు విషయాలు నిరూపింపబడి వున్నాయి. పరశురాముని తపస్సు, జమదగ్నిని కార్తవీర్యార్జునుడు హతమార్చడం, జమదగ్నిపునర్జననం, సగర యయాతుల చరిత్ర మున్నగు విషయాలు కనిపిస్తాయి.

చివరిపాదంలో లలితాదేవి వర్ణన, కామాక్షీ మాహాత్మ్యం, దేవీదీక్ష, మొదలైన విషయాలు ఉన్నాయి. ఈ పురాణపఠనఫలం క్రింది విధంగా పేర్కొనబడింది.

య ఇదం కీర్తయేద్వత్స! శృణోతి చ సమాహితః ।
స విధూయేహ పాపాని యాతి లోకమనామయమ్ ॥

బ్రహ్మాండపురాణం పఠించేవాడు, ఏకాగ్రతతో వినేవాడు పాపరహితుడై సర్వోత్తమలోకాలను చేరుకుంటాడు అని భావం.

సముద్రాల లక్ష్మణయ్య
పూర్వ ప్రత్యేకాధికారి
పురాణ ఇతిహాస ప్రాజెక్టు – తి.తి.దే.

అగ్నిమహాపురాణం ప్రథమభాగ కథాసంగ్రహం

పదునెనిమిది పురాణాలలో అగ్నిపురాణానికి ఒక ప్రత్యేక స్థానమున్నది. పురాణపురుషుడయిన శ్రీమహావిష్ణువు యొక్క వామపాదంగా భావించబడిన అగ్నిమహాపురాణం భారతీయ విజ్ఞానసర్వస్వంగా తనను తాను పరిచయం చేసుకుంటూ ఇలా చెబుతుంది.

వేదేషు స పురాణేషు యజ్ఞమూర్తిశ్చ గీయతే ।
ఆగ్నేయాఖ్యం పురాణం తు రూపం విష్ణోర్మహత్తరమ్ ॥
ఆగ్నేయాఖ్యపురాణస్య కర్తా శ్రోతా జనార్దనః ।
తస్మాత్పురాణమాగ్నేయం సర్వవేదమయం మహత్ ॥ (అగ్ని -271-16, 17)

తాను యజ్ఞమూర్తి అయిన విష్ణుస్వరూపమని, దీని కర్తా, శ్రోతా జనార్దనుడే అని, ఇది సర్వవేదసారమనీ, సర్వవిద్యాస్వరూపమనీ, సర్వజ్ఞానసమాహారమనీ తన స్వరూపాన్ని వివరిస్తుంది.

అగ్నిపురాణావిర్భావం నైమిశారణ్యంలో జరుగుతుంది. శౌనకాదిమహర్షులు శ్రీహరినుద్దేశించి యజ్ఞమాచరిస్తారు. తీర్థయాత్రలనాచరిస్తూ అక్కడికి ఏతెంచిన సూతమహర్షిని జ్ఞానసారమయిన బ్రహ్మజ్ఞానాన్ని తెలియజేయమని వారు ప్రార్థిస్తారు. వారి ప్రార్థనననుసరించి సూతమహర్షి బ్రహ్మజ్ఞానాన్ని తానొకప్పుడు బదరికాశ్రమంలో వ్యాసమహర్షి ద్వారా తెలుసుకున్నానని, వ్యాసమహర్షి వసిష్ఠమహర్షి నుండి ఈ జ్ఞానాన్ని పొందాడని, వసిష్ఠునికి అగ్నిదేవుడు పురాణరూపంలో బోధించాడని, అందుకే దీనికి అగ్నిమహాపురాణమన్న వ్యవహారం కలిగిందని చెబుతూ పురాణాన్ని ఆరంభిస్తాడు.

'సర్వం విష్ణుమయం జగత్' అనే వాక్యాన్ని వివరించడానికా అన్నట్లు విష్ణువు దాల్చిన దశావతారాల కథనంతో అగ్నిపురాణం ఆరంభమవుతుంది. రామాయణ, మహాభారత, శ్రీహరివంశాల కథా వస్తువుని పరిచయం చేస్తుంది. జగత్సృష్టికి ఆరంభమయిన స్వాయంభువ, కశ్యప వంశాలను వివరిస్తుంది.

భుక్తి, ముక్తి ప్రదాలయిన వైయక్తికమైన సామాన్యపూజల పరమార్థాన్ని తెలిపి, వివిధదేవతలను పూజించే విధివిధానాలలో భాగంగా అగ్నికుండ నిర్మాణవిధిని, పూజకవసరమైన మంత్రాలను, ముద్రలను, దీక్షాప్రక్రియలను, అభిషేకవిధానాలను చెబుతుంది. సామూహిక సమారాధనా విధానాలకు ఆధారమైన ఆగమశాస్త్రసారాంశాలయిన సర్వతోభద్ర మండలరచనను, మార్జన-అపామార్జన విధానాలను, పవిత్రారోపణ, పవిత్రాధివాసనాది ప్రక్రియలతో ఆరంభించి, దేవాలయనిర్మాణానికి సంబంధించిన శిలాన్యాస, ప్రాసాద, ప్రతిమా, పిండికా, సాలగ్రామ లక్షణాలను, భేదాలను, వివిధ దేవతామూర్తుల కొలమానాలను చర్చిస్తుంది. శిల్పశాస్త్రం విస్తృతంగా వివరించే శ్రీమహావిష్ణువు యొక్క దశావతార ప్రతిమల లక్షణాలను, ద్వాదశ సూర్యుల, అష్టదిక్పాలకుల, అరువది నాలుగు యోగినుల ప్రతిమామానాలను, లింగ పీఠికా లక్షణాలను, ఆలయ ప్రాంగణంలో కూప, వృక్ష, సభాగృహాది కల్పనలను, ప్రాసాద స్వరూపాలను వివరించి, కాలగతిలో జీర్ణములయిన దేవాలయ పునరుద్ధరణలను కూడా తెలియచేస్తుంది.

ఆలయనిర్మాణం తరువాత దేవాలయాలలో జరిగే ప్రతిమా ప్రతిష్ఠాదులను వివరించి ప్రధానంగా శివాలయాలలో అనుసరించే శివపూజావిధానాన్ని, చండీపూజ, కపిలపూజ, పవిత్రాధివాసన, పవిత్రారోపణ, దమనకారోహణాది ఉత్సవాలను, శిష్యులకు ఆచార్యపురుషు లనుగ్రహించే సమయదీక్షా, సంస్కారదీక్షా, నిర్వాణ దీక్షా విధానాలను, వివిధ కళాశోధనాప్రకారాలను వివరిస్తుంది. నగరవాస్తులక్షణంతో ఈ అంశం అంతమవుతుంది.

తరువాత భువనకోశవర్ణనలో భూమి విస్తారాన్ని, భూమికి గ్రహాలకు మధ్య ఉన్న దూరాన్ని, ఏడు ఊర్ధ్వలోకాలను, ఏడు అధోలోకాలను, సప్తద్వీప స్వరూపాలను, నక్షత్ర మండలాలను తెలియచేస్తుంది. మానవుడు విధిగా చేయవలసిన తీర్థయాత్రలలో భాగంగా గంగ, యమున, నర్మదాది నదుల ప్రాశస్త్యాన్ని, గయా, ప్రయాగ, వారాణస్యాది క్షేత్రవైశిష్ట్యాలను, గయ, ప్రయాగాది ప్రదేశాలలో చేయవలసిన శ్రాద్ధాది విధులను, సంధ్యోపాసనాది క్రియలను, వాటి ఫలితాలను విస్తృతంగా ప్రస్తావించడం జరిగింది.

తదనంతరం నాలుగు లక్షల శ్లోకాలలో ప్రతిపాదించబడిన జ్యోతిశ్శాస్త్రాన్ని పరిచయం చేసి, దాని సారాంశాన్ని కాలగణనాప్రకారాన్ని, రాశి, మాస, నక్షత్ర, తిథి, వారలక్షణాలను, గ్రహణ సమయాలను, ఆ సమయాలలో చేయవలసిన ఉపాసనలను, శుభాశుభముహూర్తాలను, వాటి ఫలితాలను చక్కగా వివరిస్తుంది.

తరువాత రాజనీతిలో భాగమైన యుద్ధరీతిని, యుద్ధంలో విజయాన్ని సాధించడానికుపకరించే సాధనలను, బలాలను తెలిపి విజయానికి మంత్రశాస్త్రం ఎలా ఉపయోగపడుతుందో వివరిస్తుంది అగ్నిపురాణం. వాటిలో ప్రధానంగా త్రైలోక్యవిజయవిద్య, సంగ్రామవిజయవిద్య, మహామారీవిద్య, శాంతి, వశ్య, స్తంభన, ద్వేష, ఉచ్చాటన, మారణం అనే షట్కర్మలను పేర్కొంటూ వాటికవసరమైన నానా యోనులు, మంత్రాలు, మండలాలు, ఘాతచక్రాలు, ఔషధాది నక్షత్రచక్రాలను పేర్కొంటుంది. కుబ్జికా, త్వరితాది దేవతాపూజావిధానాలను, మాలినీమంత్రాదిన్యాసాలను, అష్టాష్టకచక్రాలను, లక్ష-కోటి హోమాలను, వాటి ప్రయోజనాలను, యుద్ధవిజయానికి ఎలా ఉపయోగించాలో తెలియచేస్తుంది.

అనంతరం మన్వంతరాలలో భాగంగా స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుష, శ్రద్ధా, సావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, ధర్మసావర్ణి, రుద్రసావర్ణి, రౌచ్యుడు, భౌత్యుడు అనే పదునాలుగు మంది మనువులను పేర్కొని ఆయా మన్వంతరాలలో వారి కుమారులను, దేవతలను, ఇంద్రులను వరుసగా నిర్దేశిస్తుంది. వర్ణాశ్రమ ధర్మాలు, వివాహబంధాలు, ఆచారవిచారాలు, శౌచాశౌచఫలితాలను వివరిస్తుంది. అలాగే మనువు, విష్ణువు, యాజ్ఞవల్క్యుడు, హారీతుడు, అత్రి, యముడు, అంగీరసుడు, వసిష్ఠుడు, దక్షుడు, సంవర్తుడు, శాంతతపుడు, పరాశరుడు, ఆపస్తంబుడు, ఉశనస్సు, వ్యాసుడు, కాత్యాయనుడు, బృహస్పతి, గోతముడు, శంఖలిఖితుడు వంటి ధర్మశాస్త్ర ప్రవర్తకులను పేర్కొని, వారు ప్రతిపాదించిన ధర్మాలను సంక్షిప్తంగా ప్రస్తావిస్తుంది. నవగ్రహ విధానం, అయుతలక్షకోటి హోమవిధానం కూడా శాస్త్రానుష్ఠానంలో అంగంగా చెప్పడం జరిగింది. తరువాత ప్రాయశ్చిత్త విధివిధానాలను విస్తృతంగా ఎనిమిది అధ్యాయాలలో పొందుపరచడం అనేది వాటి ప్రాశస్త్యాన్ని తెలియచేస్తుంది.

తరువాత వ్రతపరిభాషను పరిచయం చేసి పక్షవ్రతాలలో భాగంగా ప్రతిపత్, ద్వితీయ (విదియ), తృతీయా, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ, అష్టమీ, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి (శ్రవణ, అఖండ), త్రయోదశి,

చతుర్దశీ తిథులలో అనుష్ఠించవలసిన వ్రతాలను, శివరాత్రివ్రతాన్ని, దిన, వార, నక్షత్ర, మాసాలలో చేయవలసిన విశేషవ్రతాలను, మాసోపవాస, భీష్మపంచకాది ప్రత్యేక వ్రతాల వివరణతో ఈ వ్రతఖండం సమాప్తమవుతుంది.

వివిధ వ్రతాలలో దానము చేయవలసిన వస్తువులను పేర్కొని, ఏ ఏ వస్తువుకు ఎటువంటి ఫలితము పొందబడుతుందో వివరిస్తుంది. ప్రత్యేకంగా దీపదానవ్రతాన్ని పేర్కొంటూ విదర్భరాజకుమారి లలిత దీపదానవ్రతం వలన చారుధర్మరాజుకు భార్యయై, అతని వందమంది రాణులలో ప్రాధాన్యాన్ని సంపాదించుకున్న రీతిని తెలియచేసి, తన సవతులందరిచేత ఆమె ఈ వ్రతాన్ని ఆచరింపచేసి వారికి స్వర్గప్రాప్తిని కలుగచేస్తుంది. అలాగే దీపమును హరించినవాడు పొందే వివిధ నరకాలను కూడా ఇలా పేర్కొంటుంది. గోహత్య చేసినవాడు 'మహావీచీ' నరకాన్ని; బ్రహ్మహత్య చేసినవాడు 'తామ్రకుంభ' నరకాన్ని; భూమిని అపహరించినవాడు 'రౌరవాది' నరకాన్ని; స్త్రీ–బాల–వృద్ధులను చంపిన పాపాత్ముడు 'మహారౌరవ' నరకాన్ని; దొంగతనము చేసినవాడు 'తామిస్ర'మను నరకాన్ని; మాతృహత్య చేసినవాడు 'అసిపత్ర' నరకాన్ని; ప్రాణుల హృదయాలను కాల్చినవాడు 'కరంభవాలుక' నరకాన్ని; పరులకు పెట్టకుండా మృష్టాన్నము తిన్నవాడు 'కాకోల' నరకాన్ని; నిత్యకర్మలననుష్ఠించనివాడు 'కుట్టల' నరకాన్ని; శరణాగతుని చంపినవాడు 'తైలపాక' నరకాన్ని; సత్కార్యానికి వస్తువునిస్తానని చెప్పి ఇవ్వనివాడు 'నిరుచ్ఛ్వాస' నరకాన్ని; రసవిక్రయం చేసేవాడు 'వజ్రకటాహ' నరకాన్ని; అసత్యమాడువాడు 'మహాపాతక' నరకాన్ని పొందుతాడని నరకలోకభేదాలను తెలియచేస్తుంది.

అలాగే పుష్పాధ్యాయప్రకరణంలో ఏ ఏ పూలతో ఏ ఏ దేవతలను పూజించాలో సవివరంగా విశదీకరిస్తూ, మాలతీ, తమాల, మల్లికా, యూథికా, అతిముక్తకలోధ్ర, కరవీర, జపా, పావంతీ, కుబ్జక, తగర, కర్ణికార, కురంట, కమల, కుంద, కేతకీ, బాణ, కృష్ణతులసీ, అశోక, తిలక, అటరూప, బిల్వ, శమీ, తమాల, భృంగరాజ, కల్హార, ఉత్పల, పద్మ, కోకనద పుష్పాలు, నీప, అర్జున, కదంబ, కింశుక, అగస్త్య, గోకర్ణ, నాగకర్ణ, సంధ్యాపుష్పీ, బిల్వాతక, రంజనీ, కూష్మాండ, గ్రామకర్కటీ, కుశ, కాశ, ద్యూత, విభీతక, మరవకాది పత్రాలు యోగ్యమైనవని చెబుతుంది.

అలాగే రాలిన పూలు, అధికమైన అవయవాలు కలిగిన పూలు, నలిగిన పూలు పూజకు ఉపయోగించరాదని చెబుతూ, కాంచనార, ఉమ్మెత్త, కొండగన్నేరు, కుటజ, శాల్మలీ, దిరిశెన, పుష్పాలతో విష్ణువును పూజించరాదని, కుటజ, కర్కటీ, కేతకీ పుష్పాలు శివపూజకు పనికిరావని పేర్కొంటుంది. ఆరాధనలో అహింసాది అష్టవిధ భావపుష్పాలు భగవదనుగ్రహానికి అత్యంతశ్రేష్ఠాలని తెలుపుతుంది.

తదుపరి దానపరిభాషను పరిచయంచేసి, దానస్వరూపపరిచయంతో అగ్నిమహాపురాణంలోని పూర్వభాగం సమాప్తమవుతుంది.

ఆచార్య కె. ప్రతాప్
అనువాదకులు

అగ్నిపురాణమ్ - అగ్నిపురాణం

మహర్షివేదవ్యాసప్రణీతం అగ్నిపురాణమారభ్యతే

వేదవ్యాసమహర్షి రచించిన అగ్నిపురాణం ప్రారంభింపబడుతున్నది.

ప్రథమభాగః - మొదటి భాగం

ప్రథమోఽధ్యాయః - మొదటి అధ్యాయం

ప్రశ్నోఽధ్యాయః - ప్రశ్నాధ్యాయం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ప్రణవస్వరూపుడైన భగవంతుడు వాసుదేవునకు నమస్కారం.

నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం చైవ తతో జయముదీరయేత్ ॥1॥

శ్రీమన్నారాయణునకు, మానవులలో ఉత్తముడైన నరునకు, సరస్వతీదేవికి నమస్కరించి, ఆ తరువాత (ఆరంభించిన అగ్నిపురాణ రచనాకార్య సాఫల్యతకు) జయమును కోరుతున్నాను.

శ్రియం సరస్వతీం గౌరీం గణేశం స్కందమీశ్వరమ్ ।
బ్రహ్మాణం వహ్నిమింద్రాదీన్ వాసుదేవం నమామ్యహమ్ ॥2॥

శ్రీ మహాలక్ష్మికి, సరస్వతీదేవికి, పార్వతీదేవికి, గణపతికి, కుమారస్వామికి, మహేశ్వరునకు, బ్రహ్మకు, అగ్నిదేవునకు, వాసుదేవునకు ఇంద్రాది ఇతర దేవతలకు నమస్కారం.

నైమిషే హరిమీజానా ఋషయః శౌనకాదయః ।
తీర్థయాత్రాప్రసంగేన స్వాగతం సూతమబ్రువన్ ॥3॥

నైమిశారణ్యంలో శ్రీమహావిష్ణువుయొక్క అనుగ్రహానికై యాగం చేయుచున్న శౌనకాది మహర్షులు, తీర్థయాత్రలు చేయుచు తనకు తానుగా అక్కడికి వచ్చిన [1]సూతమహర్షిని ఇలా ప్రశ్నించారు.

---

1. 'సూత' శబ్దం నామవాచకము గాను, జాతివాచకము గాను ప్రయోగించబడింది. మహర్షికి సంబంధించి ఇది నామవాచకము. బ్రాహ్మణస్త్రీకి క్షత్రియుని ద్వారా జన్మించిన సంతతికి ఇది జాతివాచకము. ఈ జాతివారికి అశ్వపోషణ, రథ నిర్మాణ, సారథ్యాదులు జీవనోపాధులు. పురాణాది విజ్ఞానకోవిదులుగా సూతులు సుప్రసిద్ధులు. 'సూతస్సూత్యాం సముత్పన్నః' అని ఒక పురాణవచనం. యజ్ఞంలో సోమరసం తీస్తున్నప్పుడు జన్మించినవాడని మరొక అర్థం.

ఋషయః ఊచుః - ఋషులు ప్రశ్నించారు.

సూత! త్వం పూజితోఽస్మాభిః సారాత్సారం వదస్వ నః ।
యేన విజ్ఞాతమాత్రేణ సర్వజ్ఞత్వం ప్రజాయతే ॥4॥

సూతమహర్షీ! తమరు మాకు పూజ్యులు. స్వామీ! దేనిని తెలుసుకుంటే తెలియదగిన విషయాలన్నీ తమకు తాముగా అవగతమవుతాయో అటువంటి సారములన్నిటిలోనూ సారవంతమయిన జ్ఞానమును తెలియజేయండి.

సూత ఉవాచ - సూతమహర్షి చెప్పసాగాడు.

సారాత్సారో హి భగవాన్ విష్ణుః సర్గాదికృద్విభుః ।
బ్రహ్మాహమస్మి తం జ్ఞాత్వా సర్వజ్ఞత్వం ప్రజాయతే ॥5॥

సృష్టిస్థిత్యాదికారకుడు, సర్వవ్యాపకుడు అయిన శ్రీమహావిష్ణువు సారాలలో కెల్లా సారమైనవాడు. 'నేనే ఆ పరబ్రహ్మస్వరూపుడను' అని ఆ విష్ణువును గూర్చి తెలుసుకున్నవానికి సర్వజ్ఞత్వము కలుగుతుంది.

ద్వే బ్రహ్మణీ వేదితవ్యే శబ్దబ్రహ్మ పరం చ యత్ ।
ద్వే విద్యే వేదితవ్యే ఇతి చాథర్వణీ శ్రుతిః ॥6॥

బ్రహ్మము శబ్ద(అపర)బ్రహ్మము, పరబ్రహ్మము అని రెండు విధములు. దీనినే అధర్వణవేదము 'తెలియదగినవి రెండే రెండు విద్యల'ని చాటుతున్నది.

అహం శుకశ్చ పైలాద్యా గత్వా బదరికాశ్రమమ్ ।
వ్యాసం నత్వా పృష్టవంతః సోఽస్మాన్సారమథాబ్రవీత్ ॥7॥

నేను, శుకుడు, పైలుడు మొదలయినవారము బదరికాశ్రమమునకు వెళ్ళి, వ్యాసమహర్షికి నమస్కరించి ప్రశ్నించగా, మాకు వారు సారవంతమయిన జ్ఞానమునిట్లు ఉపదేశించారు.

శుకాద్యైః శృణు సూత త్వం వసిష్ఠో మాం యథాఽబ్రవీత్ ।
బ్రహ్మసారం హి పృచ్ఛంతం మునిభిశ్చ పరాత్పరమ్ ॥8॥

వ్యాస ఉవాచ - వ్యాసమహర్షి చెప్పసాగాడు.

నేను మునులతోపాటు పరముకంటే పరము, సారభూతము అగు బ్రహ్మమును గురించి అడిగిన ప్రశ్నకు వసిష్ఠుడు చెప్పిన సమాధానమును యథాతథముగ చెప్పెదను. ఓ సూతా! శుకాదులతో పాటు ఆలకించుము.

వసిష్ఠ ఉవాచ - వసిష్ఠమహర్షి చెప్పసాగాడు.

ద్వివిధం బ్రహ్మ వక్ష్యామి శృణు వ్యాసాఖిలాత్మగమ్ ।
యథాగ్నిర్మాం పురా ప్రాహ మునిభిర్దైవతైః సహ ॥9॥

ఓ వ్యాసమహర్షీ! పూర్వము అగ్నిదేవుడు మునులకు, దేవతలకు, నాకు వివరించిన సర్వవ్యాపకమగు రెండు విధాల బ్రహ్మాన్ని గురించి చెప్తాను. ఆలకించు.

పురాణం పరమాగ్నేయం బ్రహ్మవిద్యాక్షరం పరమ్ ।
ఋగ్వేదాద్యపరం బ్రహ్మ సర్వదేవసుఖం పరమ్ ॥10॥

నాశరహితమైనది బ్రహ్మవిద్య. అటువంటి పరబ్రహ్మమును ప్రతిపాదించు అగ్నిపురాణం శ్రేష్ఠమైనది. సమస్తదేవతలకు సుఖమును కలిగించు ఋగాది వేదాలు అపరబ్రహ్మను ప్రతిపాదిస్తున్నాయి.

అగ్నినోక్తం పురాణం యదాగ్నేయం వేదసమ్మితమ్ ।
భుక్తిముక్తిప్రదం పుణ్యం పఠతాం శృణ్వతాం నృణామ్ ॥11॥

అగ్నిదేవుడు చెప్పిన **పురాణము** అగ్నిపురాణము. ఇది వేద సమ్మతమైనది. దీనిని చదివినవారికి, విన్నవారికి ఇహలోక భుక్తి, పరలోకముక్తి రెండూ సిద్ధిస్తాయి.

కాలాగ్నిరూపిణం విష్ణుం జ్యోతిర్బ్రహ్మ పరాత్పరమ్ ।
మునిభిః పృష్టవాన్ దేవం పూజితం జ్ఞానకర్మభిః ॥12॥

కాలాగ్నిరూపుడు, జ్యోతిస్వరూపుడు, పరాత్పరమైన బ్రహ్మము, జ్ఞాన, కర్మలచే పూజింపబడువాడగు విష్ణువును మునులతో కూడుకున్న వసిష్ఠుడు ఇలా అడిగాడు.

సంసారసాగరోత్తారనావం బ్రహ్మేశ్వరం వద ।
విద్యాసారం యద్విదిత్వా సర్వజ్ఞో జాయతే నరః ॥13॥

సంసారమను సాగరమును తరించుటకుపకరించు నావవంటిది, సర్వశక్తివంతము, సకల విద్యాసారము అయిన దేనిని తెలుసుకున్న నరుడు సర్వజ్ఞత్వమును పొందుచున్నాడో, అటువంటి బ్రహ్మమును గూర్చి తెలియ జేయుడు అని.

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

విష్ణుః కాలాగ్నిరుద్రోఽహం విద్యాసారం వదామి తే ।
బ్రహ్మేగ్నేయం పురాణం యత్సర్వం సర్వస్యకారణమ్ ॥14॥

విష్ణువునయిన నేనే కాలాగ్ని రుద్రుడను. అత్యంతప్రాచీనము, సర్వకారణములకు కారణము అయిన బ్రహ్మవిద్యాసారాన్ని నీకు చెప్తాను.

సర్గస్య ప్రతిసర్గస్య వంశమన్వంతరస్య చ ।
వంశానుచరితాదేశ్చ మత్స్యకూర్మాదిరూపధృక్ ॥15॥

మత్స్య, కూర్మాది అవతారములను ధరించిన నేను సృష్టికి, ప్రళయమునకు, వంశములకు, మన్వంతరములకు, వంశానుచరితములకు కారణమైనవాడను.

ద్వే విద్యే భగవాన్ విష్ణుః పరా చైవాపరా ద్విజ ।
ఋగ్యజుః సామాథర్వాఖ్యా వేదా అంగాని షడ్ ద్విజ ॥16॥
శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం జ్యోతిషాం గతిః ।
ఛన్దోఽభిధానం మీమాంసా ధర్మశాస్త్రం పురాణకమ్ ॥17॥

న్యాయో వైద్యకగాంధర్వం ధనుర్వేదోఽర్థశాస్త్రకమ్ ।
అపరేయం పరా విద్యా యయా బ్రహ్మావగమ్యతే ॥18॥

యత్తదదృశ్యమగ్రాహ్యమగోత్రచరణం ధ్రువమ్ ।
విష్ణునోక్తం యథా మహ్యం దేవేభ్యో బ్రహ్మణా పురా ॥19॥

తథా తే కథయిష్యామి హేతుం మత్స్యాదిరూపిణమ్ ॥20॥

ఓ బ్రాహ్మణుడా! పర, అపర అను రెండు విద్యలు, ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము అను నాలుగు వేదములు, శిక్షా, కల్ప, వ్యాకరణం, నిరుక్తం, జ్యోతిష్యం, ఛందస్సు అను ఆరు అంగములు, మీమాంసాశాస్త్రము, ధర్మశాస్త్రము, పురాణము, న్యాయశాస్త్రము, వైద్యశాస్త్రము, సంగీతశాస్త్రము, ధనుర్వేదశాస్త్రము, అర్థశాస్త్రము ఇవి అన్నియు అపరవిద్యలు. చూడశక్యము కానిది, పట్టుకొన వీలుకానిది, గోత్రము గాని, శాఖ గాని లేనిది, నిత్యమైనది అయిన బ్రహ్మమును తెలియజేయు విద్య పరవిద్య. పూర్వము బ్రహ్మ దేవతలకు, విష్ణువు నాకు చెప్పినట్టుగానే, మత్స్యాది రూపములను ధరించి జగత్కారణభూతుడైన విష్ణువును గురించి మీకు తెలియజేస్తాను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వ్యాసప్రోక్తే ప్రథమః ప్రశ్నోఽధ్యాయః ॥1॥

అగ్నిమహాపురాణంలో ప్రశ్నాధ్యాయమనే ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వితీయోఽధ్యాయః - రెండవ అధ్యాయం

మత్స్యావతారకథావర్ణనమ్ - మత్స్యావతార కథావర్ణనం

వసిష్ఠ ఉవాచ - వసిష్ఠ మహర్షి అడిగారు.

మత్స్యాదిరూపిణం విష్ణుం బ్రూహి సర్గాదికారణమ్ ।
పురాణం బ్రహ్మ చాగ్నేయం యథా విష్ణోః పురా శ్రుతమ్ ॥1॥

ఓ అగ్నిదేవా! మత్స్యాది అవతారములను ధరించినవాడు, సృష్టి స్థితులకు కారణమయినవాడు అయిన విష్ణువును గురించి చెప్పుము. పూర్వము విష్ణువు ద్వారా వినిన అగ్నిపురాణమును, అందు ప్రతిపాదించిన బ్రహ్మ తత్త్వమును తెలియజేయుము.

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

మత్స్యావతారం వక్ష్యేఽహం వసిష్ఠ శృణు వై హరేః ।
అవతారక్రియా దుష్టనష్ట్యై సత్పాలనాయ హి ॥2॥

ఓ వసిష్ఠా! శ్రీమహావిష్ణువు ధరించిన మత్స్యావతారమును గురించి చెప్పెదను వినుము. అవతారములు దుష్టులను దండించుటకు సత్పురుషులను రక్షించుటకు ఉద్దేశించబడ్డాయి.

ఆసీదతీతకల్పాంతే బ్రాహ్మో నైమిత్తికో లయః ।
సముద్రోపప్లుతాస్తత్ర లోకా భూరాదికా మునే ॥3॥

ఓ మునీశ్వరా! గడిచిన కల్పం యొక్క అంత్యకాలంలో బ్రహ్మగారి దినప్రళయం సంభవించింది. (అనగా ఒక కల్పం గడిచింది.) అపుడు భూలోకాదులన్నీ సముద్రంలో మునిగిపోయాయి.

మనుర్వైవస్వతస్తేపే తపో వై భుక్తిముక్తయే ।
ఏకదా కృతమాలాయాం కుర్వతో జలతర్పణమ్ ॥4॥

తస్యాంజల్యుదకే మత్స్యః స్వల్ప ఏకోఽభ్యపద్యత ।
క్షేప్తుకామం జలే ప్రాహ న మాం క్షిప నృపోత్తమ ॥5॥

గ్రాహాదిభ్యో భయం మేఽత్ర తచ్ఛ్రుత్వా కలశేఽక్షిపత్ ।
మనుం వృద్ధః పునర్మత్స్యః ప్రాహ తం దేహి మే బృహత్ ॥6॥

స్థానమేతద్వచః శ్రుత్వా రాజాథోదంచనేఽక్షిపత్ ।
తత్ర వృద్ధోఽబ్రవీద్భూపం పృథు దేహి పదం మనో ॥7॥

వైవస్వతమనువు ఇహపరలోక సుఖాలకోసం తపస్సు చేయసాగాడు. ఒకనాడు కృతమాలానదిలో జల తర్పణం చేస్తూ వుండగా, అతని దోసిలిలోని నీటిలో ఒక చిన్న చేపపిల్ల కనిపించింది. దానిని నీటిలో వదలి పెట్ట వలెననుకున్న అతనితో (ఆ చేప పిల్ల) 'ఓ నరోత్తమా! నన్ను నీటిలో వదలిపెట్టకు. నాకు జలచరముల నుండి

భయమున్నది' అని పలుకగా మనువు దానిని ఒక కలశంలో వుంచాడు. కలశమంత పెద్దదిగా ఎదిగిన చేప ఇంతకన్నా పెద్దదయిన ఆశ్రయాన్ని కలిగించమని కోరింది. రాజు దానిని ఒక చేదలో (పెద్దపాత్రలో) వేశాడు. చేదంత పెరిగిన చేప మరింత పెద్ద ఆశ్రయం కావాలని కోరింది.

సరోవరే పునః క్షిప్తో వవృధే తత్ప్రమాణవాన్ ।
ఊచే దేహి బృహత్స్థానం ప్రాక్షిపచ్చాంబుధౌ మనుః ॥8॥

ఒక సరస్సులో వదలబడిన (ఆ చేప) చెరువు ప్రమాణమంత పెరిగి, అంతకన్నా పెద్ద ఆశ్రయం కావాలని కోరడంతో మనవు దానిని సముద్రంలో వదిలాడు.

లక్షయోజనవిస్తీర్ణః క్షణమాత్రేణ సోఽభవత్ ।
మత్స్యం తమద్భుతం దృష్ట్వా విస్మితః ప్రాబ్రవీన్మనుః ॥9॥

నీట వదలిన మరుక్షణమే ఆ చేప లక్ష యోజనాలకు విస్తరించింది. అద్భుతమైన ఆ చేపను చూసి ఆశ్చర్యంతో మనువు ఇలా అడిగాడు.

కో భవాన్నను విష్ణుస్త్వం నారాయణ నమోఽస్తు తే ।
మాయయా మోహయసి మాం కిమర్థం త్వం జనార్దన ॥10॥

ఎవరు నువ్వు? (విపరీతంగా విస్తరిస్తున్నావు గనుక) నీవు విష్ణువు కాదు కదా! ఓ నారాయణా! నీకు నమస్సులు. ఓ జనార్దనా! నన్నెందుకిలా నీ మాయాశక్తితో మోహింపచేస్తున్నావు?

మనునోక్తోఽబ్రవీన్మత్స్యో మనుం వై పాలనే రతః ।
అవతీర్ణో భవాయాస్య జగతో దుష్టనష్టయే ॥11॥

సప్తమేఽథ దినే హ్యబ్ధిః ప్లావయిష్యతి వై జగత్ ।
ఉపస్థితాయాం నావి త్వం బీజాదీని నిధాయ చ ॥12॥

సప్తర్షిభిః పరివృతో నిశాం బ్రాహ్మీం చరిష్యసి ।
ఉపస్థితస్య మే శృంగే నిబధ్నీహి మహాహినా ॥13॥

పరిపాలనారతుడైన మనువు చేత అడగబడిన ఆ చేప ఇలా చెప్పింది – 'జగత్తును రక్షించడానికి, దుర్మార్గాన్ని తుది ముట్టించడానికి నేనే ఇలా అవతరించాను. ఇప్పటి నుండి ఏడవరోజున సముద్రం భూమండలాన్నంతా ముంచివేస్తుంది. నీ వద్దకు వచ్చే నావలో (జీవజాలముల) బీజములన్నింటినీ భద్రపరచుకొని, సప్తర్షులతో పాటు బ్రహ్మరాత్రిని నీవు నావలో గడపవలెను. నేను నిన్ను (మత్స్యాకారంలో) సమీపించినపుడు ఆ చేపకొమ్ముకు ఈ పడవను మహాసర్పంతో బంధించు'.

ఇత్యుక్త్వాంతర్దధే మత్స్యో మనుః కాలప్రతీక్షకః ।
స్థితః సముద్ర ఉద్వేలే నావమారురుహే తదా ॥14॥

ఏకశృంగధరో మత్స్యో హైమో నియుతయోజనః ।
నావం బద్ధ్వా తస్య శృంగే మత్స్యాఖ్యం చ పురాణకమ్ ॥15॥

శుశ్రావ మత్స్యాత్పాపఘ్నం సంస్తువన్ స్తుతిభిశ్చతమ్ ।
బ్రహ్మవేదప్రహర్తారం హయగ్రీవం చ దానవమ్ ॥16॥

అవధీద్వేదమంత్రాద్యాన్పాలయామాస కేశవః ।
ప్రాప్తే కల్పేఽథ వారాహే కూర్మరూపోఽభవద్ధరిః ॥17॥

ఇలా చెప్పి ఆ చేప అంతర్ధానమయింది. సమయమునకై ఎదురుచూచుచున్న మనువు సముద్రము సీమోల్లంఘనము చేయగా నావనధిరోహించాడు. పదివేల యోజనముల ప్రమాణముగల ఒక బంగారు చేప అతనిని సమీపించగా దాని కొమ్ముకు నావను సర్పముతో బంధించాడు. ఆ మత్స్యమును స్తోత్రములతో స్తుతిస్తూ పాపాలను తొలగించే మత్స్యపురాణాన్ని ఆ మత్స్యం చెప్పగా ఆలకించాడు. బ్రహ్మ నుండి వేదాలను అపహరించిన హయగ్రీవుడను రాక్షసుని సంహరించి, కేశవుడు వేదమంత్రాలను రక్షించాడు. తరువాత వరాహకల్పము ఆరంభం కాగా శ్రీహరి కూర్మరూపాన్ని ధరించాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయేఽగ్నిప్రోక్తే మత్స్యావతారవర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః ॥2॥

అగ్నిమహాపురాణంలో మత్స్యావతారవర్ణనమనే రెండవ అధ్యాయం సమాప్తం.



తృతీయోఽధ్యాయః - మూడవ అధ్యాయం

కూర్మావతారవర్ణనమ్ - కూర్మావతారవర్ణనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వక్ష్యే కూర్మావతారం చ సంశ్రుతం పాపనాశనమ్ ।
పురా దేవాసురే యుద్ధే దైత్యైర్దేవాః పరాజితాః ॥1॥

దుర్వాససశ్చ శాపేన నిశ్శ్రీకాశ్చాభవంస్తదా ।
సురాః క్షీరాబ్ధిగం విష్ణుమూచుః పాలయ వై సురాన్ ॥2॥

(ఇంతకు ముందు) నాచే చక్కగా వినబడి, పాపాలను తొలగించేది అయిన కూర్మావతారకథను చెప్తాను. పూర్వము దేవాసురయుద్ధములో దుర్వాసుని శాపంవల్ల దేవతలు రాక్షసుల చేతిలో ఓడిపోయి నిర్ధనులయ్యారు. అపుడు దేవతలు క్షీరాబ్ధిపై నున్న విష్ణువును స్తుతించి, తమను కాపాడమని వేడుకొన్నారు.

బ్రహ్మాదికాన్ హరిః ప్రాహ సంధిం కుర్వంతు చాసురైః ।
క్షీరాబ్ధిమథనార్థం చ అమృతార్థం శ్రియే సురాః ॥3॥

అరయోఽపి హి సన్ధేయాః సతి కార్యార్థగౌరవే ।
యుష్మానమృతభాజోఽథ కరిష్యామి న దానవాన్ ॥4॥

మన్థానం మన్దరం కృత్వా నేత్రం కృత్వా చ వాసుకిమ్ ।
క్షీరాబ్ధిం మత్సహాయేన నిర్మథత హ్యతంద్రితాః ॥5॥

శ్రీమహావిష్ణువు బ్రహ్మాది దేవతలతో 'సురలారా! క్షీరసాగరాన్ని మథించి అమృతలక్ష్మిని పొందడానికి రాక్షసులతో సంధి చేసుకొనుడు. మహత్కార్యాలను సాధించడానికి శత్రువులు కూడా సంధికి యోగ్యులే కదా! (సంధి ఫలంగా) లభించే అమృతం దానవులకు దక్కకుండా మీకు మాత్రమే దక్కునట్టు నేను చేసెదను. మందర పర్వతమును కవ్వముగ చేసి, వాసుకిని కవ్వపు త్రాడుగా చేసి, నా సహాయముతో జాగరూకులై క్షీరాబ్ధిని మథింపుడు.

విష్ణూక్తాః సంవిదం కృత్వా దైత్యైః క్షీరాబ్ధిమాగతాః ।
తతో మథితుమారబ్ధా యతః పుచ్ఛం తతః సురాః ॥6॥

ఫణినిశ్వాససంగ్లానా హరిణాఽఽప్యాయితాః సురాః ।
మథ్యమానేఽర్ణవే సోఽద్రిరనాధారో హ్యపోఽవిశత్ ॥7॥

విష్ణువు చెప్పినట్టు (దేవతలు) రాక్షసులతో ఒప్పందము చేసుకొని, క్షీరాబ్ధిని చేరుకున్నారు. చిలకడానికి ఆరంభించిన దేవతలు వాసుకి యొక్క తోకవైపు నిలిచారు. వాసుకి నిట్టూర్పుల వేడికి బాధపడుతున్న దేవతలను శ్రీహరి ఓదార్చాడు. సముద్రములో మథించబడుతున్న పర్వతం ఆధారము లేనందున నీటిలో మునగసాగింది.

కూర్మరూపం సమాస్థాయ దధ్రే విష్ణుశ్చ మన్దరమ్ ।
క్షీరాబ్ధేర్మథ్యమానాచ్చ విషం హాలాహలం హ్యభూత్ ॥8॥

హరేణ ధారితం కణ్ఠే నీలకణ్ఠస్తతోఽభవత్ ।
తతోఽభూద్వారుణీ దేవీ పారిజాతశ్చ కౌస్తుభః ॥9॥

గావశ్చాప్సరసో దివ్యా లక్ష్మీర్దేవీ హరిం గతా ।
పశ్యన్తః సర్వదేవాస్తాం స్తువంతః సశ్రియోఽభవన్ ॥10॥

విష్ణువు కూర్మరూపాన్ని దాల్చి మందరపర్వతాన్ని ఎత్తి పట్టుకున్నాడు. క్షీరసాగరమథనం నుండి హాలాహల విషం వెలువడింది. ఆ విషమును శివుడు కంఠంలో ధరించి నీలకంఠుడైనాడు. తరువాత వారుణీదేవి, పారిజాతము, కౌస్తుభము, గోవులు, అప్సరసలు పుట్టారు. లక్ష్మీదేవి ఆవిర్భవించి విష్ణువును చేరింది. దేవతలు ఆమెను చూచి స్తోత్రములతో స్తుతించి తాము శ్రీమంతులయ్యారు.

తతో ధన్వన్తరిర్విష్ణురాయుర్వేదప్రదర్శకః ।
బిభ్రత్కమండలుం పూర్ణమమృతేన సముత్థితః ॥11॥

అమృతం తత్కరాద్దైత్యాః సురేభ్యోఽర్ధం ప్రదాయ చ ।
గృహీత్వా జగ్ముర్జంభాద్యా విష్ణుః స్త్రీరూపధృక్తతః ॥12॥

తాం దృష్ట్వా రూపసంపన్నాం దైత్యాః ప్రోచుర్విమోహితాః ।
భవ భార్యాఽమృతం గృహ్య పాయయాస్మాన్ వరాననే ॥13॥

తరువాత ఆయుర్వేదవిద్యా ప్రవర్తకుడగు ధన్వంతరి రూపంలో విష్ణువు అమృతపూర్ణమగు కమండలముతో ఆవిర్భవించాడు. ఆ ధన్వంతరి చేతిలోనుండి జంభుడు మున్నగు రాక్షసులు అమృతకుంభాన్ని లాక్కొని దానిలో సగభాగం దేవతలకిచ్చి మిగిలినదానితో పారిపోయారు. అపుడు విష్ణువు మనోహరమైన స్త్రీ శరీరమును దాల్చి వారి ముందు నిలిచాడు. అతిలోక సౌందర్యవతియైన ఆమెను చూచి దైత్యులు మోహితులై 'ఓ సుముఖీ! నీవు మాకు భార్యవై ఈ అమృతమును మాకు పంచిపెట్టుము' అని అన్నారు.

తథేత్యుక్త్వా హరిస్తేభ్యో గృహీత్వాఽపాయయత్సురాన్ ।
చంద్రరూపధరో రాహుః పిబంశ్చార్కేందునార్పితః ॥14॥

హరిణాప్యరిణా ఛిన్నం సబాహు తచ్ఛిరః పృథక్ ।
కృపయాఽమరతాం నీతం వరదం హరిమబ్రవీత్ ॥15॥

అటులనే అని హరి వారి నుండి అమృతమును తీసుకొని దేవతలకు పంచసాగాడు. చంద్రునిరూపము దాల్చి అమృతము నాస్వాదిస్తూ రాహువు సూర్యచంద్రులచేత గుర్తించబడగా అతని శిరస్సు చక్రాయుధంతో శ్రీహరి చేత వేరుచేయబడింది. అపుడు రాహువు దయతో తనకు అమరత్వమును ప్రసాదించిన వరదుడైన శ్రీహరితో నిట్లు పలికాడు.

రాహుర్మత్తస్తు చంద్రార్కౌ ప్రాప్స్యేతే గ్రహణం గ్రహః ।
తస్మిన్ కాలే చ యద్దానం దాస్యతే స్యాత్తదక్షయమ్ ॥16॥

నాచే సూర్యచంద్రులు గ్రసించినపుడు అది గ్రహణమనబడును. ఆ సమయమున చేయు దానమునకు అక్షయఫలమగునట్లు అనుగ్రహింతురు గాక! అని.

తథేత్యాహాథ తం విష్ణుస్తతః సర్వైః సహామరైః ।
స్త్రీరూపం సంపరిత్యజ్య హరేణోక్తం ప్రదర్శయ ॥17॥

విష్ణువు అతనితో 'అట్లే యగుగాక!' అని పలికి తన స్త్రీరూపమును పరిహరించగా, తన స్త్రీరూపమును మరియొకసారి చూపించుమని శివుడు అడిగాడు.

దర్శయామాస రుద్రాయ స్త్రీరూపం భగవాన్ హరిః ।
మాయయా మోహితః శంభు గౌరీం త్యక్త్వా స్త్రియం గతః ॥18॥

నగ్న ఉన్మత్తరూపోఽభూత్ స్త్రియః(యాః) కేశానధారయత్ ।
అగాద్విముచ్య కేశాన్ స్త్రీ అన్వధావచ్చ తాం గతామ్ ॥19॥

భగవంతుడయిన హరి తన స్త్రీరూపమును రుద్రునకు చూపించాడు. మాయామోహితుడైన శంభువు పార్వతీదేవిని వదలి ఆ స్త్రీరూపము వెంటబడి, నగ్నుడై, ఉన్మత్తుడై ఆమె కేశపాశమును పట్టుకొన్నాడు. వెంట్రుకలను విడిపించుకుని ఆమె పరుగెత్తగా ఆమెను శివుడు వెంబడించాడు.

స్ఖలితం తస్య వీర్యం కౌ యత్ర యత్ర హరస్య హి ।
తత్ర తత్రాభవత్క్షేత్రం లింగానాం కనకస్య చ ॥20॥

మాయేయమితి తాం జ్ఞాత్వా స్వరూపస్థోఽభవద్ధరః ।
శివమాహ హరీ రుద్ర జితా మాయా త్వయా హి మే ॥21॥

న జేతుమేనాం శక్తో మే త్వదృతేఽన్యః పుమాన్ భువి ।
అప్రాప్తాశ్చామృతం దైత్యా దేవైర్యుద్ధే నిపాతితాః ॥22॥

ఈశ్వరుని వీర్యము స్ఖలితమై భూమిపై ఎక్కడెక్కడ పడెనో, అక్కడక్కడ బంగారు లింగములుద్భవించి క్షేత్రములుగా వెలిశాయి. అది అంతయూ మాయ యని తెలుసుకొని శివుడు స్వస్థచిత్తుడయ్యాడు. అపుడు విష్ణువు శివునితో 'రుద్రా! నీవు నా మాయను జయించావు. ఈ లోకములో నీవు తప్ప మరెవ్వరు నా మాయను జయింపజాలరు అని పలికాడు. అమృతమును పొందజాలని దైత్యులు దేవతలచేత యుద్ధంలో ఓడించబడ్డారు.

త్రిదివస్థాః సురాశ్చాసన్ దైత్యాః పాతాలవాసినః ।
యో నరః పఠతే దేవవిజయం త్రిదివం వ్రజేత్ ॥23॥

దేవతలు స్వర్గలోకవాసులు కాగా, రాక్షసులు పాతాళలోక వాసులయ్యారు. ఈ దేవతల విజయగాథను పఠించు మానవుడు స్వర్గమును చేరుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే విద్యాసారే కూర్మావతారవర్ణనం నామ తృతీయోఽధ్యాయః ॥3॥

అగ్నిమహాపురాణంలో కూర్మావతారవర్ణన మనే మూడవ అధ్యాయం సమాప్తం.

చతుర్థోஉధ్యాయః – నాల్గవ అధ్యాయం

వరాహనృసింహ వామన పరశురామావతారాణాం వర్ణనమ్

వరాహ నారసింహ వామన పరశురామావతారముల వర్ణనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

అవతారం వరాహస్య వక్ష్యేஉహం పాపనాశనమ్ ।
హిరణ్యాక్షోஉసురేశోஉభూద్దేవాన్ జిత్వా దివి స్థితః ॥1॥

పాపముల పరిహరించు వరాహావతారమును గురించి చెబుతాను ఆలకించండి. హిరణ్యాక్షుడనే రాక్షసరాజు దేవతలను జయించి స్వర్గలోకంలో వుండేవాడు.

దేవైర్గత్వా స్తుతో విష్ణుర్యజ్ఞరూపో వరాహకః ।
అభూత్తం దానవం హత్వా దైత్యైః సార్ధం తు కణ్టకమ్ ॥2॥

ధర్మదేవాదిరక్షాకృత్తతః సోஉంతర్దధే హరిః ।

దేవతలందరిచేత స్తుతించబడిన యజ్ఞస్వరూపుడగు విష్ణువు వరాహావతారము నెత్తి, లోకకంటకుడైన ఆ దానవుని సంహరించి, ధర్మదేవాదులను రక్షించి అతడు అంతర్ధానమైనాడు.

హిరణ్యాక్షస్య వై భ్రాతా హిరణ్యకశిపుస్తథా ॥3॥

జితదేవయజ్ఞభాగః సర్వదేవాధికారకృత్ ।

హిరణ్యాక్షుని సోదరుడైన హిరణ్యకశిపుడు దేవతల యజ్ఞభాగమును జయించి దేవతలపై అధికారమును సంపాదించాడు.

నారసింహం వపుః కృత్వా తం జఘాన సురైః సహ ॥4॥

స్వపదస్థాన్ సురాంశ్చక్రే నారసింహః సురైః స్తుతః ।

విష్ణువు దేవతలతోపాటు వెళ్ళి నరసింహరూపమును ధరించి హిరణ్యకశిపుని సంహరించాడు. దేవతలచే స్తోత్రము చేయబడిన నారసింహుడు దేవతలను వారి వారి స్థానములలో నియమించాడు.

దేవాసురే పురా యుద్ధే బలిప్రభృతిభిః సురాః ॥5॥

జితాః స్వర్గాత్పరిభ్రష్టా హరిం తే శరణం గతాః ।
సురణామభయం దత్త్వా అదిత్యా కశ్యపేన చ ॥6॥

స్తుతోஉసౌ వామనో భూత్వా హ్యదిత్యాం స క్రతుం యయౌ ।
బలేః శ్రీయజమానస్య గంగాద్వారే గృణన్ స్తుతిమ్ ॥7॥

పూర్వము సురాసురులయుద్ధంలో బలి మొదలైన దానవులచేత పరాజితులయిన దేవతలు స్వర్గమును కోల్పోయి శ్రీహరిని శరణు జొచ్చారు. దేవతలకు అభయమిచ్చిన శ్రీహరి అదితి కశ్యప దంపతుల చేత ప్రార్థించబడి, వారికి ఆదిత్యుడుగా వామనావతారమున జన్మించి, గంగాద్వారమున బలిచక్రవర్తి యాజమాన్యమున జరుగుతున్న క్రతువునందు వెళ్ళి (యాగద్వారమున) వేదములను పఠించసాగాడు.

వేదాన్పఠంతం తం శ్రుత్వా వామనం వరదోఽబ్రవీత్ ।
నివారితోఽపి శుక్రేణ బలిర్బ్రూహి యదిచ్ఛసి ॥8॥

తత్తోఽహం సంప్రదాస్యామి వామనో బలిమబ్రవీత్ ।
పదత్రయం మే గుర్వర్థం దేహి దాస్యే తమబ్రవీత్ ॥9॥

వేదగానమును విని (సంతోషముతో అతనికి) వరముల నీయదలచి శుక్రాచార్యుడు వారించుచున్నను, బలిచక్రవర్తి అతనితో 'నీకిష్టమైన దానిని కోరుకొమ్ము దానిని నీకిచ్చెద'నని చెప్పగా, వామనుడు 'మా గురువు కొరకు మూడడుగుల నేల నిమ్మ'ని అడిగాడు. దానికి బలి 'ఇచ్చెద'నని అంగీకరించాడు.

తోయే తు పతితే హస్తే వామనోఽభూదవామనః ।
భూర్లోకం స భువర్లోకం స్వర్లోకం చ పదత్రయమ్ ॥10॥

చక్రే బలిం చ సుతలే తచ్ఛక్రాయ దదౌ హరిః ।
శక్రో దేవైర్హరిం స్తుత్వా భువనేశః సుఖీ త్వభూత్ ॥11॥

దానజలము చేతిలో పడగానే వామనుడు అవామనుడై (పెద్దశరీరము కలవాడై) భూలోక, భువర్లోక (అంతరిక్షము) స్వర్గలోకాలను మూడడుగులతో ఆక్రమించి బలిచక్రవర్తిని పాతాళలోకమునకు పంపి, ముల్లోకములను ఇంద్రునకిచ్చి వేశాడు. ఇంద్రుడు దేవతలతో పాటు శ్రీహరిని స్తుతించి భువనేశుడై సుఖించసాగాడు.

వక్ష్యే పరశురామస్య చావతారం శృణు ద్విజ ।
ఉద్ధతాన్ క్షత్రియాన్మత్వా భూభారహరణాయ సః ॥12॥

అవతీర్ణో హరిః శాంత్యై దేవవిప్రాదిపాలకః ।
జమదగ్నే రేణుకాయాం భార్గవః శస్త్రపారగః ॥13॥

ఓ బ్రాహ్మణుడా! పరశురామావతారమును చెప్పెదను వినుము. పాలకులైన క్షత్రియులు ఉద్ధతులుగా వున్నందున భూదేవికి గలిగిన భారమును తగ్గించుటకు, దేవ - బ్రాహ్మణులను రక్షించి, శాంతిని స్థాపించుటకు జమదగ్ని - రేణుకల కుమారుడుగా, శస్త్రవిద్యాపారంగతుడుగా భార్గవుడు అవతరించాడు.

దత్తాత్రేయప్రసాదేన కార్తవీర్యో నృపస్త్వభూత్ ।
సహస్రబాహుః సర్వోర్వీపతిః స మృగయాం గతః ॥14॥

శ్రాంతో నిమంత్రితోఽరణ్యే మునినా జమదగ్నినా ।
కామధేనుప్రభావేణ భోజితః సబలో నృపః ॥15॥

దత్తాత్రేయుని అనుగ్రహముచే వేయి బాహువులు గల కార్తవీర్యుడు సమస్త భూమండలానికి రాజై ఒకరోజు వేటకు వెళ్ళాడు. అరణ్యములో సేనాసమేతుడై అలసిపోయిన ఆ రాజును జమదగ్నిమహర్షి తన ఆశ్రమానికి ఆహ్వానించి కామధేనువు ప్రభావము చేత రాజు పరివారానికంతటికీ విందు చేశాడు.

అప్రార్థయత్కామధేనుం యదా స న దదౌ తదా ।
హృతవానథ రామేణ శిరశ్ఛిత్వా నిపాతితః ॥16॥

యుద్ధే పరశునా రాజా సధేనుః స్వాశ్రమం యయౌ ।

కార్తవీర్యార్జునుడు ఆ కామధేనువు నిమ్మని కోరాడు. ఇవ్వటానికి (జమదగ్ని) నిరాకరించగా దానిని అపహరించాడు. తరువాత పరశురాముడు యుద్ధంలో అతని శిరస్సును ఖండించి కామధేనువుతో తమ ఆశ్రమం చేరుకున్నాడు.

కార్తవీర్యస్య పుత్రైస్తు జమదగ్నిర్నిపాతితః ॥17॥

రామే వనం గతే వైరాదథ రామః సమాగతః ।
పితరం నిహతం దృష్ట్వా పితృనాశాభిమర్షితః ॥18॥

త్రిఃసప్తకృత్వః పృథివీం నిఃక్షత్రామకరోద్విభుః ।
కురుక్షేత్రే పంచ కుండాన్ కృత్వా సంతర్ప్య వై పితౄన్ ॥19॥

కశ్యపాయ మహీం దత్త్వా మహేంద్రే పర్వతే స్థితః ।
కూర్మస్య చ వరాహస్య నృసింహస్య చ వామనమ్ ॥20॥

అవతారం చ రామస్య శ్రుత్వా యాతి దివం నరః ॥21॥

పరశురాముడు వనమునకు వెళ్ళియుండగా కార్తవీర్యుని కుమారులు పూర్వవైరముతో జమదగ్నిని చంపివేశారు. తిరిగి వచ్చిన పరశురాముడు చంపబడిన తండ్రిని చూసి తండ్రి హత్యకు కోపోద్రిక్తుడై, ఇరువదియొక్క మారులు భూమిని చుట్టి దానిని క్షత్రియరహితంగా చేశాడు. ఆ తరువాత కురుక్షేత్రములో అయిదు కుండముల నేర్పరచి, వాటితో పితృదేవతలను తృప్తిపరిచి భూమండలాన్ని కశ్యపునికి దానం చేసి మహేంద్రపర్వతంపై తపస్సు చేసుకోసాగాడు. కూర్మ, వరాహ, నరసింహ, వామనావతార కథలను విన్న మానవుడు స్వర్గానికి వెళతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వరాహనృసింహవామనపరశురామావతారవర్ణనం నామ చతుర్థోఽధ్యాయః ॥4॥

అగ్నిమహాపురాణంలో వరాహ, నారసింహ, వామన, పరశురామ అవతారవర్ణనము లనే నాల్గవ అధ్యాయం సమాప్తం.

పంచమోఽధ్యాయః - అయిదవ అధ్యాయం

శ్రీరామావతారకథావర్ణనమ్ - శ్రీరామావతార కథావర్ణనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

రామాయణమహం వక్ష్యే నారదేనోదితం పురా ।
వాల్మీకయే యథా తద్వత్పఠితం భుక్తిముక్తిదమ్ ॥1॥

ఇహలోకంలో భుక్తిని పరలోకంలో ముక్తిని ప్రసాదించే రామాయణాన్ని పూర్వం నారదమహర్షి వాల్మీకి మహర్షికి చెప్పినట్టుగానే నేను చెబుతాను.

నారద ఉవాచ - నారదమహర్షి చెప్పసాగాడు.

విష్ణునాభ్యబ్జజో బ్రహ్మా మరీచిర్బ్రహ్మణః సుతః ।
మరీచేః కశ్యపస్తస్మాత్సూర్యో వైవస్వతో మనుః ॥2॥

తతస్తస్మాత్తథేక్ష్వాకుస్తస్య వంశే కకుత్స్థకః ।
కకుత్స్థస్య రఘుస్తస్మాదజో దశరథస్తతః ॥3॥

విష్ణువుయొక్క నాభికమలము నుండి బ్రహ్మ పుట్టాడు. బ్రహ్మకు మరీచి జన్మించాడు. మరీచికి కశ్యపుడు కుమారుడు. అతనికి సూర్యుడు పుట్టాడు. సూర్యునికి వైవస్వతమనువు, మనువుకు ఇక్ష్వాకువు, అతని వంశంలో పుట్టినవాడు కకుత్స్థుడు, కకుత్స్థునికి రఘువు, రఘువుకు అజుడు, అజునికి దశరథుడు జన్మించారు.

రావణాదేర్వధార్థాయ చతుర్ధాభూత్స్వయం హరిః ।
రాజ్ఞో దశరథాద్రామః కౌసల్యాయాం బభూవ హ ॥4॥

కైకేయ్యాం భరతః పుత్రః సుమిత్రాయాం చ లక్ష్మణః ।
శత్రుఘ్నశ్చార్వ్యశృంగేణ తాసు సందత్తపాయసాత్ ॥5॥

ప్రాశితాద్యజ్ఞసంసిద్ధాద్రామాద్యాశ్చ సమాః పితుః ।

రావణాది రాక్షససంహారం కోసం శ్రీమహావిష్ణువు స్వయంగా తనను నాలుగు భాగాలుగా విభజించుకుని ఋష్యశృంగుని సహాయంతో చేసిన యజ్ఞఫలమైన పాయసం ద్వారా దశరథ మహరాజుకు కౌసల్యయందు రాముని గాను, కైకేయియందు భరతుని గాను, సుమిత్రయందు లక్ష్మణ, శతృఘ్నులుగాను జన్మించారు. యాగానంతరం యజ్ఞఫలాలుగా రామాదులు పితృప్రేమను సమానంగా పొందారు.

యజ్ఞవిఘ్నవినాశాయ విశ్వామిత్రార్థితో నృపః ॥6॥

రామం సంప్రేషయామాస లక్ష్మణం మునినా సహ ।
రామో గతోఽస్త్రశస్త్రాణి శిక్షితస్తాదకాంతకృత్ ॥7॥

యజ్ఞవిధ్వంసకారులయిన రాక్షసుల వినాశనం కోసం విశ్వామిత్రుడు ప్రార్థించగా దశరథమహారాజు రామలక్ష్మణులను అతని వెంబడి పంపాడు. విశ్వామిత్రుని శిక్షణలో అస్త్రశస్త్రాలను సంపాదించుకున్న రాముడు తాటకను అంతం చేశాడు.

మారీచం మానవాస్త్రేణ మోహితం దూరతోఽనయత్ ।
సుబాహుం యజ్ఞహంతారం సబలం చావధీద్బలీ ॥8॥

మానవాస్త్రంతో మారీచుని మోహితుని చేసి బలసంపన్నుడైన రాముడు దూరంగా పడవేశాడు. యజ్ఞనాశకుడైన సుబాహువును సేనాసహితంగా సంహరించాడు.

సిద్ధాశ్రమనివాసీ చ విశ్వామిత్రాదిభిః సహ ।
యతః క్రతుం మైథిలస్య ద్రష్టుం చాపం సహానుజః ॥9॥
శతానందనిమిత్తేన విశ్వామిత్రప్రభావతః ।
రామశ్చ ప్రథితో రాజ్ఞా సమునిః పూజితః క్రతౌ ॥10॥

సిద్ధాశ్రమ నివాసి అయిన రాముడు, లక్ష్మణుడు వెంటరాగా విశ్వామిత్రాదులతోపాటు మిథిలానాథుడు చేస్తున్న క్రతువును, అతని శివధనస్సును చూడటం కోసం బయలుదేరాడు. శతానందుని ద్వారా విశ్వామిత్రుని ప్రభావాన్ని తెలుసుకున్న రాముడు, విశ్వామిత్రునితోపాటు యజ్ఞంలో (జనక) మహారాజుచేత పూజించబడినాడు.

ధనురాపూరయామాస లీలయా స బభంజ తత్ ।
వీర్యశుల్కాం స జనకః సీతాం కన్యాం త్వయోనిజామ్ ॥11॥
దదౌ రామాయ రామోఽపి పిత్రాదౌ హి సమాగతే ।
ఉపయేమే జానకీం తామూర్మిలాం లక్ష్మణస్తదా ॥12॥
శ్రుతకీర్తిర్మాండవీ చ కుశధ్వజసుతే తథా ।
జనకస్యానుజస్యైతే శత్రుఘ్నభరతావుభౌ ॥13॥

రాముడు సునాయాసంగా శివధనస్సును ఎక్కుపెట్టగా అది విరిగిపోయింది. వీర్యశుల్క, అయోనిజ అయిన తన కూతురు సీతను జనకుడు రామునికి సమర్పించాడు. బంధుమిత్రులతో వచ్చిన తండ్రి సమక్షంలో రాముడు జానకిని, లక్ష్మణుడు ఊర్మిళను, జనకుని తమ్ముడైన కుశధ్వజుని కుమార్తెలు శ్రుతకీర్తి – మాండవిలను శత్రుఘ్నుడు, భరతుడు వరుసగా పరిణయమాడారు.

కన్యే ద్వే తూపయేమాతే జనకేన సుపూజితః ।
రామోఽగాత్స వసిష్ఠాద్యైర్జామదగ్న్యం విజిత్య చ ॥14॥
అయోధ్యాం భరతోఽప్యాగాత్సశత్రుఘ్నో యుధాజితః ॥15॥

కుమార్తెల వివాహానంతరం జనకుని చేత చక్కగా సత్కరించబడిన రాముడు జామదగ్ని (పరశురాముని)ని జయించి వసిష్ఠాదులతో అయోధ్యకు బయలుదేరాడు. భరతుడు శత్రుఘ్నుని వెంట బెట్టుకొని మేనమామ అయిన యుధాజిత్ నగరానికి బయలుదేరాడు.

ఇత్యాది మహాపురాణే శ్రీ రామావతార కథా వర్ణనం నామ పంచమోఽధ్యాయః ॥5॥

అగ్నిమహాపురాణంలో శ్రీ రామావతార కథా వర్ణనం అనే అయిదవ అధ్యాయం సమాప్తం.

షష్ఠోఽధ్యాయః – ఆరవ అధ్యాయం
అయోధ్యాకాండమ్ – అయోధ్యాకాండం

నారద ఉవాచ – నారదుడు చెప్పసాగాడు.

భరతేఽథ గతే రామః పిత్రాదీనభ్యపూజయత్ ।
రాజా దశరథో రామమువాచ శృణు రాఘవ ॥1॥

గుణానురాగాద్రాజ్యే త్వం ప్రజాభిరభిషేచితః ।
మనసాఽహం ప్రభాతే తే యౌవరాజ్యం దదామి హ ॥2॥

భరతుడు అటు వెళ్ళిన తరువాత రాముడు (అయోధ్యలో) మాతాపిత్రాది పెద్దల నందరినీ భక్తితో పూజించాడు. దశరథమహారాజు రామునితో ఇట్లన్నాడు – రాఘవా! నీ గుణానురాగంతో ప్రజలు నిన్ను రాజ్యాభిషిక్తుని చేసినారు. అందువల్ల రేపటి ప్రాతఃకాలాన నిన్ను యువరాజును చేయాలని నిర్ణయించుకున్నాను.

రాత్రౌ త్వం సీతయా సార్ధం సంయతః సువ్రతో భవ ।
రాజ్ఞశ్చ మంత్రిణశ్చాష్టౌ సవసిష్ఠస్తథాఽబ్రువన్ ॥3॥

దృష్టిర్జయతో విజయః సిద్ధార్థో రాజ్యవర్ధనః ।
అశోకో ధర్మపాలశ్చ సుమంత్రః సవసిష్ఠకః ॥4॥

ఈ రాత్రికి నీవు సీతతోపాటు సంయమనంతో వ్రతమునవలంబించుము. అని రాజు ఈ విషయాన్ని వసిష్ఠాది మహర్షులకు, దృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, రాజ్యవర్ధనుడు, అశోకుడు, ధర్మపాలుడు, సుమంత్రుడు అనే ఎనిమిది మంది అమాత్యులకు తెలియచేశాడు.

పిత్రాదివచనం శ్రుత్వా తథేత్యుక్త్వా స రాఘవః ।
స్థితో దేవార్చనం కృత్వా కౌసల్యాయై నివేద్య తత్ ॥5॥

తండ్రి మొదలైన పెద్దల మాటలు విన్న రాఘవుడు అలానే అని, దేవతారాధన చేసి తల్లి అయిన కౌసల్యకీ విషయాన్ని తెలియజేశాడు.

రాజోవాచ వసిష్ఠాదీన్ రామరాజ్యాభిషేచనే ।
సంభారాన్ సంభరంతు స్మ ఇత్యుక్త్వా కైకేయీం గతః॥6॥

దశరథమహారాజు రాముని పట్టాభిషేకానికి అవసరమైన సంభారాలను సమకూర్చమని వసిష్ఠాదులకు తెలిపి కైకేయీ మందిరానికి బయలుదేరాడు.

అయోధ్యాలంకృతిం దృష్ట్వా జ్ఞాత్వా రామాభిషేచనమ్ ।
భవిష్యతీత్యాచచక్షే కైకేయీం మంథరాఽసతీ ॥7॥

అలంకరించబడుతున్న అయోధ్యానగరాన్ని చూసి రాముని పట్టాభిషేకవార్తను తెలుసుకొని కైకేయికి విశ్వాసపాత్రురాలయిన మంథర జరగబోయే పట్టాభిషేకవిషయాన్ని కైకకు చేరవేసింది.

పాదౌ గృహీత్వా రామేణ కర్షితా సాపరాధతః ।
తేన వైరేణ సా రామం వనవాసం చ కాంక్షతి ॥8॥

(పూర్వమొకప్పుడు చేసిన అపరాధానికి) రాముడు తన పాదముల బట్టి లాగినాడను కారణముచేత రాముని పట్ల వైరాన్ని పెంచుకున్న మంథర అతనికి వనవాసాన్ని కోరుకుంటూ కైకతో ఇలా పలికింది.

కైకేయి త్వం సముత్తిష్ఠ రామరాజ్యాభిషేచనమ్ ।
మరణం తవ పుత్రస్య మమ తే నాత్ర సంశయః ॥9॥

ఓ కైకేయీ! లేలెమ్ము! రామునికి జరిగే రాజ్యాభిషేకం నీ కుమారునికి, నాకూ మరణం వంటిదనడంలో సంశయం లేదు.

కుబ్జయోక్తం చ తచ్ఛ్రుత్వా ఏకమాభరణం దదౌ ।
ఉవాచ మే యథా రామస్తథా మే భరతః సుతః ॥10॥

ఉపాయం తం న పశ్యామి భరతో యేన రాజ్యభాక్ ।
కైకేయీమబ్రవీత్క్రుద్ధా హారం త్యక్త్వాథ మంథరా ॥11॥

కుబ్జ(మంథర) మాటలు విన్న కైకేయి ఒక ఆభరణాన్ని బహుమానంగా ఇచ్చి 'నాకు సుతుడైన భరతుడెంతో రాముడు కూడా అంతే అని' చెప్పింది. దానికి కోపగించిన మంథర కైకేయి యిచ్చిన ఆభరణాన్ని తిరస్కరిస్తూ, భరతుడు రాజ్యాధికారాన్ని పొందే మార్గాన్ని కానలేకున్నాను. (అంటూ ఇలా అన్నది)

మంథరోవాచ – మంథర ఇలా చెప్పింది.

బాలిశే రక్ష భరతమాత్మానం మాం చ రాఘవాత్ ।
భవితా రాఘవో రాజా రాఘవస్య తతః సుతాః ॥12॥

రాజవంశస్తు కైకేయి భరతాత్పరిహాస్యతే ।

ఓ అమాయకురాలా! రాముని నుండి భరతుణ్ణి, నిన్ను, నన్ను కూడా రక్షించు. రాఘవుడు రాజయితే ఆ తరువాత అతని కుమారులు రాజులౌతారు. ఈవిధంగా ఓ కైకేయీ! భరతుడు రాచరికాన్ని కోల్పోయి పరిహసించబడతాడు.

దేవాసురే పురా యుద్ధే శంబరేణ హతాః సురాః ॥13॥

రాత్రౌ భర్తా గతస్తత్ర రక్షితో విద్యయా త్వయా ।
వరద్వయం తదా ప్రాదాద్యాచేదానీం నృపం చ యత్ ॥14॥

రామస్య చ వనే వాసం నవ వర్షాణి పంచ చ ।
యౌవరాజ్యం చ భరతే తదిదానీం ప్రదాస్యతి ॥15॥

పూర్వం దేవదానవుల నడుమ జరిగిన యుద్ధంలో శంబరుడు దేవతలను సంహరించాడు. దేవతల పక్షాన వున్న నీ భర్త గాయపడగా అతనిని నీవు నీ విద్యా ప్రభావంతో రక్షించావు. అపుడు అతడు నీకు రెండు వరాలనిచ్చాడు. నీవిపుడు పదునాలుగు సంవత్సరాలు రామునికి వనవాసము, భరతునికి యువరాజ పట్టాభిషేకము అనే రెండు వరాలను యాచించు. అతడు తప్పక ఇస్తాడు.

ప్రోత్సాహితా కుబ్జయా సా అనర్థే చార్థదర్శినీ ।
ఉవాచ సదుపాయో మే కథితః స కరిష్యతి ॥16॥

క్రోధాగారం ప్రవిశ్యాథ పతితా భువి మూర్ఛితా ।

మంథరచేత ప్రోత్సహించబడిన అనర్థంలోను సౌభాగ్యాన్ని చూడగలిగిన కైకేయి 'మంచి ఉపాయమే చూపావు. అతడు తప్పక నా వరాలను తీర్చగలడు'. అంటూ కోపగృహంలోకి వెళ్ళి మూర్ఛిల్లిన దానిలాగా నేలమీద పడుకుంది.

ద్విజాదీనర్చయిత్వాథ రాజా దశరథస్తదా ॥17॥

దదర్శ కైకేయీం రుష్టామువాచ కథమీదృశీ ।
రోగార్తా కిం భయోద్విగ్నా కిమిచ్ఛసి కరోమి తత్ ॥18॥

యేన రామేణ హి వినా న జీవామి ముహూర్తకమ్ ।
శపామి తేన కుర్యాం తే వాంఛితం తవ సుందరి ॥19॥

బ్రాహ్మణాదులను అర్చించిన తరువాత దశరథమహారాజు అంతఃపురంలో కోపంగా పడివున్న కైకను చూసి, 'ఇలా వున్నావేమి? అనారోగ్యంతో వున్నావా? భయోద్వేగాలకు లోనయ్యావా? ఏం కావాలో కోరుకో ఇస్తాను. ఏ రాముడు లేకుంటే క్షణకాలం జీవించలేనో, అటువంటి రాముని మీద ఒట్టువేసి చెబుతున్నాను. నీ కోరికను తప్పక నెరవేరుస్తాను' అని పలికాడు.

సత్యం బ్రూహీతి సోవాచ నృప మహ్యం దదాసి చేత్ ।
వరద్వయం పూర్వదత్తం సత్యార్థం దేహి మే నృప ॥20॥

చతుర్దశ సమా రామో వనే వసతు సంయతః ।
సంభారైరేభిరద్యైవ భరతోఽత్రాభిషేచ్యతామ్ ॥21॥

విషం పీత్వా మరిష్యామి దాస్యసి త్వం న చేన్నృప ।

ఆమె రాజా! సత్యమునే పలుకుము. నాకు పూర్వము వాగ్దానం చేసిన రెండు వరముల నిమ్ము. సంయమనముతో రాముడు పదునాలుగేండ్లు వనవాసం చేయాలి. ఈ రోజే ఇక్కడే సకల సంభారాలతో భరతుడు రాజ్యాభిషిక్తుడు కావాలి. ఓ రాజా! ఈ వరాలను ఇవ్వనిచో నేను విషం త్రాగి మరణిస్తాను' అని.

తచ్ఛ్రుత్వా మూర్ఛితో భూమౌ వజ్రాహత ఇవాపతత్ ।।
ముహూర్తాచ్చేతనాం ప్రాప్య కైకేయీమిదమబ్రవీత్ ।। 22।।

దశరథ ఉవాచ – దశరథుడు అన్నాడు.

ఆ మాటలు విన్న దశరథుడు పిడుగుపడిన వానివలె నేలపై బడి మూర్ఛిల్లాడు. కొద్దిసేపటికి సచేతనుడై కైకతో ఇలా అన్నాడు.

కిం కృతం తవ రామేణ మయా వా పాపనిశ్చయే ।
యన్మామేవం బ్రవీషి త్వం సర్వలోకాప్రియంకరి ।।23।।

కేవలం త్వత్ప్రియం కృత్వా భవిష్యామి సునిందితః ।
న త్వం భార్యా కాలరాత్రిర్భరతో నేదృశః సుతః ।।24।।

ప్రశాధి విధవా రాజ్యం మృతే మయి గతే సుతే ।

ఓ పాపాత్మురాలా! రాముడు నీకేమపకారం చేశాడు. నేనేం అపకారం చేశాను. లోకానికంతటికీ అప్రియాన్ని కలిగించే నీవు నన్నెందుకిలా అడుగుతున్నావు. కేవలం నీకిష్టమైనదానిని మాత్రమే చేసినట్లయితే లోకమంతటికీ నేను నిందితుడినౌతాను. నీవు నా భార్యవు కావు. కాళరాత్రివి. భరతుడు నీవంటివాడు కాడు. నేను చనిపోతే, రాముడు అడవికి పోతే, నీవు ఈ రాజ్యాన్ని విధవగా పాలించుకో!

సత్యపాశనిబద్ధస్తు రామమాహూయ చాబ్రవీత్ ।।25।।

కైకేయ్యా వంచితో రామ రాజ్యం కురు నిగృహ్యా మామ్ ।
త్వయా వనే తు వస్తవ్యం కైకేయీ భరతో నృపః ।।26।।

సత్యపాశబద్ధుడైన దశరథుడు రాముని పిలిపించి 'ఓ రామా! కైకేయి చేత వంచింపబడ్డాను. నన్ను బంధించి ఈ రాజ్యాన్నేలుకో! (లేకపోతే) నీవు వనం వెళ్ళవలసి వుంటుంది. కైకేయి సుతుడు భరతుడు రాజౌతాడు' అని పలికాడు.

పితరం చైవ కైకేయీం నమస్కృత్య ప్రదక్షిణమ్ ।
కృత్వా నత్వా చ కౌసల్యాం సమాశ్వాస్య సలక్ష్మణః ।।27।।

సీతయా భార్యయా సార్ధం సరథః ససుమంత్రకః ।
దత్త్వా దానాని విప్రేభ్యో దీనానాథేభ్య ఏవ సః ।।28।।

మాతృభిశ్చైవ పిత్రాద్యైః శోకార్తైర్నిర్గతః పురాత్ ।

ఇది విన్న రాముడు తండ్రికి, కైకేయికి, కౌసల్యకు ప్రదక్షిణాపూర్వకంగా నమస్కరించి, వారిని ఓదార్చి భార్య అయిన సీత వెంటరాగా లక్ష్మణునితోపాటు బ్రాహ్మణులకు, దీనులకు, అనాథలకు దానాల నిచ్చి, శోకతప్తులయిన తల్లులు, పెద్దలతో నిండిన నగరాన్ని వదలి సుమంత్రుడు తెచ్చిన రథాన్నెక్కి రాముడు వనానికి బయలుదేరాడు.

ఉషిత్వా తమసాతీరే రాత్రౌ పౌరాన్ విహాయ చ ॥29॥

ప్రభాతే తమపశ్యంతోఽయోధ్యాం తే పునరాగతాః ।

రాత్రికి తమసానదీతీరంలో విడిది చేసిన రాముడు వెంబడించి వచ్చిన పౌరులను వదలిపెట్టి ముందుకెళ్ళిపోయాడు. ప్రాతఃకాలంలో రాముని గానక పౌరులు అయోధ్యకు తిరిగివచ్చారు.

రుదన్ రాజాపి కౌసల్యా గృహమాగాత్సుదుఃఖితః ॥30॥
పౌరా జనాః స్త్రియః సర్వా రురుదూ రాజయోషితః ।

దుఃఖితుడైన దశరథుడు రోదిస్తూ కౌసల్యాగృహానికి బయలుదేరాడు. పౌరులు, జనపదులు, అంతఃపురస్త్రీలు అందరూ ఎంతగానో కుమిలిపోయారు.

రామో రథస్థశ్చీరాఢ్యః శృంగబేరపురం యయౌ ॥31॥

గుహేన పూజితస్తత్ర ఇంగుదీమూలమాశ్రితః ।
లక్ష్మణః సగుహో రాత్రౌ చక్రతుర్జాగరం హి తౌ ॥32॥

నారచీరలను ధరించి రథము నెక్కిన రాముడు శృంగబేరపురం చేరాడు. అక్కడ గుహుని చేత పూజల నందుకుని రాత్రికి ఇంగుదీవృక్షమూలం(గారచెట్టు)లో గడిపాడు. లక్ష్మణుడు, గుహుడు రాత్రంతా మేల్కొని వుండిపోయారు.

సుమంత్రం సరథం త్యక్త్వా ప్రాతర్నావాఽథ జాహ్నవీమ్ ।
రామలక్ష్మణసీతాశ్చ తీర్త్వా తేఽగుః ప్రయాగకమ్ ॥33॥

ఉదయాన రథాన్ని, సుమంత్రుణ్ణి వదలిపెట్టి నావమీద గంగను దాటి సీతారామలక్ష్మణులు ప్రయాగను చేరారు.

భరద్వాజం నమస్కృత్య చిత్రకూటగిరిం యయుః ।
వాస్తుపూజాం తత్ర కృత్వా స్థితా మందాకినీతటే ॥34॥

సీతాయై దర్శయామాస చిత్రకూటం చ రాఘవః ।

అక్కడ భారద్వాజమహర్షికి నమస్కరించి చిత్రకూటాన్ని చేరుకున్నారు. చిత్రకూటంలో వాస్తుపూజచేసి మందాకినీ నదీతీరంలో విశ్రమించారు. రాముడు సీతకు చిత్రకూటపర్వతాన్ని చూపాడు.

నఖైర్విదారయంతం తం కాకం తచ్చక్షురాక్షిపత్ ॥35॥

ఐషీకాస్త్రేణ శరణం ప్రాప్తో దేవాన్ విహాయ సః ।

చిత్రకూటంలో సీతను గోళ్ళతో గాయపరిచిన కాకి కళ్లను రాముడు ఐషీకాస్త్రంతో పెకిలించాడు. ఆ కాకి శరణుకోసం దేవతలనందరినీ ఆశ్రయించి చివరికి రాముణ్ణే ఆశ్రయించింది.

రామే వనం గతే రాజా షష్ఠేఽహ్నినిశి చాబ్రవీత్ ॥36॥

కౌశల్యాయై కథాం పూర్వాం యదజ్ఞానాద్ధతః పురా ।
కౌమారే సరయూతీరే యజ్ఞదత్తకుమారకః ॥

శబ్దభేదాచ్చ కుంభేన శబ్దం కుర్వంశ్చ తత్పితా ॥37॥
శశాప విలపన్మాత్రా శోకం కృత్వా రుదన్ముహుః ॥38॥

పుత్రం వినా మరిష్యావస్త్వం చ శోకాన్మరిష్యసి ।
పుత్రం వినా స్మరం శోకాత్కౌసల్యే మరణం మమ ॥
కథాముక్త్వాథ హా రామముక్త్వా రాజా దివం గతః ॥39॥

రాముడు అరణ్యానికి వెళ్ళిన ఆరవరోజు రాత్రి దశరథుడు గతంలో జరిగిన కథను కౌసల్యకిలా చెప్పాడు– 'నేను కౌమారదశలో సరయూనదీతీరంలో అజ్ఞానంతో కడవతో నీళ్ళు నింపుతున్న యజ్ఞదత్తుడనే ఋషికుమారుని శబ్దభేది నుపయోగించి చంపాను. ఎంతగానో విలపించిన ఆతని తల్లిదండ్రులు నన్ను – 'మేము పుత్రశోకంతో మరణిస్తున్నాము. నీవు కూడా మా లాగే పుత్రశోకంతో మరణిస్తా'వని శపించారు. కనుక కౌసల్యా! నాకు పుత్రవియోగమే మరణకారణమవుతుంది' అంటూ గతాన్ని స్మరించుకుని "హా రామా! అంటూ దివంగతుడైనాడు.

సుప్తం మత్వాఽథ కౌశల్యా సుప్తా శోకార్తమేవ సా ॥40॥

సుప్రభాతే శయానం తం సూతమాగధవందినః ।
ప్రబోధకా బోధయంతి న చ బుధ్యత్యసౌ నృపః ॥41॥

కౌశల్యా తం మృతం జ్ఞాత్వా హా హతాస్మీతి చాపతత్ ।
నరా నార్యోఽథ రురుదుస్తైలద్రోణ్యాం నిధాయ తమ్ ॥42॥

రాజు శోకోద్వేగంతో నిదురించినాడని భావించిన కౌసల్య తాను కూడా నిదురపోయింది. సుప్రభాతవేళ రాజును మేల్కొలిపే వందిమాగధుల ప్రబోధికలు నిదుర నుండి మేల్కొలపలేకపోయాయి. అతడు మరణించాడని గ్రహించిన కౌసల్య 'హా! హతాస్మి' అంటూ నేలవాలిపోయింది. రాజు పార్థివశరీరాన్ని నూనెతొట్టిలో భద్రపరచి అక్కడి స్త్రీపురుషులందరు రోదించసాగారు.

వసిష్ఠేన చ తత్కాలమానీతో భరతః కిల ।
సుమంత్రాద్యైః సశత్రుఘ్నః శీఘ్రం రాజగృహాత్పురీమ్ ॥43॥

వసిష్ఠాదులు తక్షణమే మేనమామ ఇంటనున్న భరతుని శత్రుఘ్నునితో పాటు నగరానికి రప్పించారు.

దృష్ట్వా సశోకాం కైకేయీం నిందయామాస దుఃఖితః ।
అకీర్తిః పాతితా మూర్ధ్ని కౌశల్యాం స ప్రశస్య చ ॥44॥

పితరం తైలద్రోణీస్థం సంస్కృత్య సరయూతటే ।
వసిష్ఠాద్యైర్జనైరుక్తో రాజ్యం కుర్వితి సోఽబ్రవీత్ ।

శోకతప్త అయిన కైకేయిని చూసి దుఃఖించి 'అపకీర్తిని నెత్తిన వేసుకున్నావు కదా!' అని నిందించి, కౌసల్యను ప్రశంసించిన భరతుడు, నూనె తొట్టెలో పెట్టిన తండ్రి శరీరానికి సరయూనదీతీరంలో అంత్యకర్మలతో సంస్కరించి 'రాజ్యమును పాలించుము' అన్న వసిష్ఠాది పౌరులకు ఇలా చెప్పాడు.

వ్రజామి రామమానేతుం రామో రాజా మతో బలీ ॥45॥

శృంగబేరం ప్రయాగం చ భరద్వాజేన భోజితః ॥46॥

నమస్కృత్య భరద్వాజం రామం లక్ష్మణమాగతః ।
పితా స్వర్గం గతో రామ అయోధ్యాయాం నృపో భవ ॥47॥

అహం వనం ప్రయాస్యామి త్వదాదేశప్రతీక్షకః ।
రామః శ్రుత్వా జలం దత్త్వా గృహీత్వా పాదుకే వ్రజ ॥48॥

రాజ్యాయాహం న యాస్యామి సత్యాచ్చీరజటాధరః ।
రామోక్తో భరతశ్చాగాన్నందిగ్రామే స్థితో బలీ ॥49॥

త్యక్త్వాఽయోధ్యాం పాదుకే తే పూజ్య రాజ్యం ప్రపాలయత్ ॥50॥

'పరాక్రమశాలి అయిన రాముడే రాజు కావాలన్నది అందరి అభిమతము' నేను రాముని తీసుకురావటానికి వెళుతున్నాను. అని ముందు శృంగబేరపురాన్ని తరువాత ప్రయాగను చేరి భరద్వాజమహర్షికి నమస్కరించి, అతని ఆతిథ్యాన్ని స్వీకరించి, అటుపైన రామలక్ష్మణులను కలిశాడు. 'తండ్రి స్వర్గస్థుడైనాడు. ఓ రామా! అయోధ్యకు నీవు రాజువు కమ్ము. నీ ఆదేశానికి ఎదురు చూస్తూ నేను అరణ్యానికి వెళతాను' అని అన్నాడు. భరతుని మాటలు విన్న రాముడు తండ్రికి పుణ్యోదకాలను సమర్పించి, నారచీరలను, జటలను ధరించిన తాను రాజ్యపాలన చేయలేనని తన పాదుకలనుంచుకుని రాజ్యమును పాలించమన్నాడు. అతని మాటల ననుసరించి భరతుడు అయోధ్యను వదిలి, నందిగ్రామంలో రాముని పాదుకలను పూజిస్తూ రాజ్యపాలన కొనసాగించాడు.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే రామాఖ్యానేఽయోధ్యాకాండే షష్ఠోఽధ్యాయః ॥6॥

అగ్నిమహాపురాణంలో రామాఖ్యానములో అయోధ్యాకాండం అనే ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తమోఽధ్యాయః - ఏడవ అధ్యాయం

అరణ్యకాండమ్ - అరణ్యకాండం

నారద ఉవాచ - నారదుడు చెప్పసాగాడు.

రామో వసిష్ఠం మాతౄంశ్చ నత్వాత్రిం చ ప్రణమ్య సః ।
అనసూయాం చ తత్పత్నీం శరభంగం సుతీక్ష్ణకమ్ ॥1॥

అగస్త్యభ్రాతరం నత్వా అగస్త్యం తత్ప్రసాదతః ।
ధనుః ఖడ్గం చ సంప్రాప్య దండకారణ్యమాగతః ॥2॥

రాముడు వసిష్ఠమహర్షికి, తల్లులకు నమస్కరించి వారిని అయోధ్యకు సాగనంపి, చిత్రకూటము నుండి బయలుదేరి మార్గమధ్యంలో అత్రిమహర్షిని అతని భార్య అనసూయను, శరభంగుని, సుతీక్ష్ణుని, అగస్త్యభ్రాతను దర్శించుకుని అగస్త్యమహర్షి అనుగ్రహంచేత ధనస్సును, ఖడ్గాన్ని పొంది దండకారణ్యానికి చేరుకున్నాడు.

జనస్థానే పంచవట్యాం స్థితో గోదావరీతటే ।
తత్ర శూర్పణఖాఽఽయాతా భక్షితుం తాన్ భయంకరీ ॥3॥

రామం సురూపం దృష్ట్వా సా కామినీ వాక్యమబ్రవీత్ ॥4॥

గోదావరీ నదీతీరంలో పంచవటి ప్రాంతంలో జనస్థానమనే చోట రాముడు నివాస మేర్పరుచుకున్నాడు. అక్కడికి వారిని భక్షించడానికి భయంకరమైన ఆకారంతో శూర్పణఖ అనే రాక్షసి వచ్చింది. రాముని సుందరాకారాన్ని చూసి మోహించి ఇలా అన్నది.

శూర్పణఖా ఉవాచ - శూర్పణఖ చెప్పింది.

కస్త్వం కస్మాత్సమాయాతో భర్తా మే భవ చార్థితః ।
ఏతౌ చ భక్షయిష్యామి ఇత్యుక్త్వాత్తు సముద్యతా ॥5॥

నువ్వెవ్వరు? ఎక్కడి నుండి వచ్చావు? ఇష్టపడిన నాకు భర్తగా వుండు, ఆ యిద్దరినీ భక్షిస్తాను. అంటూ సీతాలక్ష్మణులను భక్షించడానికి ఉద్యుక్తురాలయింది.

తస్య నాసాం చ కర్ణౌ చ రామోక్తో లక్ష్మణోఽచ్ఛినత్ ।
రక్తం క్షరంతీ ప్రయయౌ ఖరం భ్రాతరమబ్రవీత్ ॥6॥

మరిష్యామి వినాసాఽహం ఖర జీవామి వై తదా ।
రామస్య జాయా సీతాఽస్తి తస్యాసీల్లక్ష్మణోఽనుజః ॥
తేషాం యద్రుధిరం కోష్ణం పాయయిష్యసి మాం యది ॥7॥

రాముని ఆదేశంతో లక్ష్మణుడు ఆమె ముక్కు చెవులను కత్తిరించాడు. రక్తసిక్త అయిన ఆమె సోదరుడైన ఖరునితో - 'ఖరా! ముక్కులేని నేను మరణిస్తాను. రామునికి సీత అనే భార్య, లక్ష్మణుడనే తమ్ముడు వున్నారు. వారి వేడిరక్తాన్ని నన్ను నీవు త్రాగిస్తే గాని నేను జీవించను'- అని అన్నది.

ఖరస్తథేతి తాముక్త్వా చతుర్దశసహస్రకైః ॥8॥

రక్షాసాం దూషణేనాగాదథ త్రిశిరసా సహ ।
రామం రామోఽపి యుయుధే శరైర్వివ్యాధ రాక్షసాన్ ॥9॥

హస్త్యశ్వరథపాదాతం బలం నిన్యే యమక్షయమ్ ।
త్రిశీర్షాణం ఖరం రౌద్రం యుధ్యంతం చైవ దూషణమ్ ॥10॥

అలాగుననే అని ఆమెకు చెప్పిన ఖరుడు పదునాలుగు వేల రాక్షససైన్యంతో దూషణ, త్రిశిరులు వెంటరాగా రామునిపై దండెత్తి వచ్చాడు. రాముడు తన పదునైన బాణాలతో రాక్షసుల గజ-తురగ-రథ-పదాతి బలాలను, మహారౌద్రంగా పోరాడిన దూషణ, త్రిశిరస్సులను యమలోకానికి పంపాడు.

యయౌ శూర్పణఖా లంకాం రావణాగ్రేఽపతద్భువి ।
అబ్రవీద్ రావణం క్రుద్ధా న త్వం రాజా చ రక్షకః ॥11॥

ఖరాదిహంతా రామస్య సీతాం భార్యాం హరస్వ చ ।
రామలక్ష్మణరక్తస్య పానాజ్జీవామి నాన్యథా ॥12॥

శూర్పణఖ లంకకు వెళ్ళి రావణుని ముందు నేలపైబడి కోపంతో 'నీవు మాకు రాజువు కాదు, రక్షకుడవూ కాదు. ఖరాదులను వధించిన రాముని భార్యను నీవు అపహరించు. రామలక్ష్మణుల రక్తాన్ని త్రాగితేనే గాని నేను జీవించలేను' అని అన్నది.

తథేత్యాహ చ తచ్ఛ్రుత్వా మారీచం ప్రాహ వై వ్రజ ।
స్వర్ణచిత్రమృగో భూత్వా రామలక్ష్మణకర్షకః ॥13॥

సీతాగ్రే తాం హరిష్యామి అన్యథా మరణం తవ ।

అలాగేనని రావణుడు మారీచుని పిలిచి బంగారుజింకరూపాన్ని దాల్చి సీత ముందు సంచరించి రామలక్ష్మణులను దూరంగా తీసుకుపో నేను సీతను అపహరిస్తాను. అలా చేయకపోతే నీకు మరణమే గతి అన్నాడు.

మారీచో రావణం ప్రాహ రామో మృత్యుర్ధనుర్ధరః ॥14॥

రావణాదపి మర్తవ్యం మర్తవ్యం రాఘవాదపి ।
అవశ్యం యది మర్తవ్యం వరం రామో న రావణః ॥15॥

ఇతి మత్వా మృగో భూత్వా సీతాగ్రే వ్యచరన్ముహుః ।

మారీచుడు రావణునితో ధనువు ధరించిన రాముడు నాకు నిజంగా మృత్యువే. రావణుని చేతనైనా చావవలసిందే. రాముడి చేతనైనా చావవలసిందే. చావవలసివస్తే రాముని చేతి మరణమే శ్రేయస్కరము రావణుని చేత చావరాదు' అని తలచి మారీచుడు బంగారు జింకరూపములో సీతముందు తిరగసాగాడు.

సీతయా ప్రేరితో రామః శరేణాథావధీచ్చ తమ్ ॥16॥

మ్రియమాణో మృగః ప్రాహ హా సీతే! లక్ష్మణేతి చ ।
సౌమిత్రిః సీతయోక్తోఽథ విరుద్ధం రామమాగతః ॥17॥

సీతచే ప్రేరేపించబడిన రాముడు దానిని వెంబడించి చివరికి బాణంతో చంపాడు. ప్రాణాలను వదులుతూ జింక 'హా సీతా! హా లక్ష్మణా! అంటూ అరిచింది. సీతప్రేరణతో లక్ష్మణుడు అయిష్టంగానే రాముని కోసం బయలు దేరాడు.

రావణోఽప్యహరత్సీతాం హత్వా గృధ్రం జటాయుషమ్ ।
జటాయుషా స విరథో అంసమాదాయ జానకీమ్ ॥18॥

గతో లంకామశోకాఖ్యే ధారయామాస చాబ్రవీత్ ॥19॥
భవ భార్యా మమాగ్ర్యా త్వం రాక్షస్యో రక్ష్యతామియమ్ ।

అదే సమయంలో రావణుడు సీతను అపహరించి, అడ్డువచ్చిన జటాయువు అనే గ్రద్దతో యుద్ధం చేసి విరథుడై దానిని చంపివేశాడు. తరువాత జానకిని తన భుజముపై నుంచుకొని లంకనుచేరి, అశోకవనంలో వుంచి తనకు పట్టమహిషివి కమ్మని సీతను, సీతను తమవశంలో వుంచుకొమ్మని రాక్షసస్త్రీలను ఆదేశించాడు.

రావణ ఉవాచ – రావణుడు చెప్పాడు.

రామో హత్వాథ మారీచం దృష్ట్వా లక్ష్మణమబ్రవీత్ ॥20॥

'నీవు నాకు పట్టమహిషివి కమ్మ'ని సీతకు 'రాక్షసస్త్రీలారా! ఈమెను మీ రక్షణలో వుంచుకొనుడు'. అని రాక్షస స్త్రీలను ఆదేశించాడు.

మాయామృగోఽసౌ సౌమిత్రే! యథా త్వమిహ చాగతః ।
తథా సీతా హృతా నూనం నాపశ్యత్స గతోఽథ తామ్ ॥21॥

మారీచుని సంహరించిన రాముడు, తన చెంతకు వచ్చిన లక్ష్మణుని చూచి, మారీచుడే మాయామృగము గనుక అక్కడ తప్పక సీత అపహరించబడి వుంటుంది అని వూహించాడు. ఆశ్రమంలో ఆమె కనబడకపోవటంతో దుఃఖితుడై ఆమెను వెతకసాగాడు.

శ్రీరామ ఉవాచ – శ్రీరాముడు చెప్పాడు.

శుశోచ విలలాపార్తో మాం త్యక్త్వా క్వ గతాసి వై ।
లక్ష్మణాశ్వాసితో రామో మార్గయామాస జానకీమ్ ॥22॥


దృష్ట్వా జటాయుస్తం ప్రాహ రావణో హృతవాంశ్చ తామ్ ।
మృతోఽథ సంస్కృతస్తేన కబంధం చావధీత్తతః ॥23॥

శాపముక్తోఽబ్రవీద్రామం స త్వం సుగ్రీవమావ్రజ ॥24॥

‘ సీతా! నన్ను వదలి ఎక్కడికి వెళ్ళావు అంటూ శోకంతో సామాన్యునిలా విలపించిన రాముడు లక్ష్మణుని చేత ఓదార్చబడి జానకిని వెతకడానికి బయలు దేరాడు. రాముని చూసిన జటాయువు జానకిని రావణుడు అపహరించాడని తెలిపి ప్రాణాలను వదిలింది. దానికి రాముడు అంత్యసంస్కారాలను చేశాడు. తరువాత రామునిచే చంపబడిన కబంధుడు శాపవిముక్తుడై సుగ్రీవునితో మైత్రిచేసి సీతను పొందుమని రామునికి సూచించాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే రామాయణేఽరణ్యకాండే సప్తమోఽధ్యాయః ॥7॥

అగ్నిమహాపురాణంలో రామాయణంలోని అరణ్యకాండం అనే ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టమోఽధ్యాయః - ఎనిమిదవ అధ్యాయం

కిష్కింధాకాండమ్ - కిష్కింధాకాండం

నారద ఉవాచ - నారదుడు చెప్పసాగాడు.

రామః పంపాసరో గత్వాఽశోచత్స శబరీం గతః ।
హనూమతాఽథ సుగ్రీవం నీతో మిత్రం చకార హ ॥1॥

రాముడు పంపాసరోవరతీరంలో సీతావియోగంతో శోకించాడు. తరువాత శబరిని కలిశాడు. ఆ తరువాత హనుమంతుని ద్వారా సుగ్రీవునితో మైత్రిని చేశాడు.

సప్తతాలాన్ వినిర్భిద్య శరేణైకేన పశ్యతః ।
పాదేన దుందుభేః కాయం చిక్షేప దశయోజనమ్ ॥2॥

సుగ్రీవుని సమక్షంలో రాముడు ఏడు తాళవృక్షాలను ఒక్క బాణంతో కూల్చి, దుందుభి అనే రాక్షసుని మృతదేహాన్ని పది యోజనాలకవతల పడేలా కాలితో తన్నాడు.

తద్రిపుం వాలినం హత్వా భ్రాతరం వైరకారిణమ్ ।
కిష్కింధాం కపిరాజ్యం చ రుమాం తారాం సమర్పయత్ ॥3॥

సుగ్రీవునికి సోదరుడు, వైరానికి కారకుడు అయిన వాలిని సంహరించి వానరరాజ్యమైన కిష్కింధను, రుమను, తారను సుగ్రీవుని కర్పించాడు.

ఋష్యమూకే హరీశాయ కిష్కింధేశోఽబ్రవీదథ ।
సీతాం త్వం ప్రాప్స్యసే యద్వత్తథా రామ! కరోమి తే ॥4॥

వానరాధిపతి అయిన సుగ్రీవుడు ఋష్యమూకపర్వతంపైన రాముడు సీతను పొందేలా తాను చేస్తానని అన్నాడు.

న చ సంకుచితః పంథా యేన బాలీ హతో గతః ॥
సమయే తిష్ఠ సుగ్రీవ మా వాలిపథమన్వగాః ॥6॥

సుగ్రీవ ఆహ సంసక్తో గతం కాలం న బుద్ధవాన్ ॥7॥

ఇత్యుక్త్వా స గతో రామం నత్వోవాచ హరీశ్వరః ॥8॥

అపుడు రామునిచే ఆదేశించబడిన లక్ష్మణుడు అతనిని కలిసి 'సుగ్రీవా! రాముని వద్దకెళ్లు! రాముడు చంపిన వాలి వెళ్ళినమార్గం ఇంకా మూయబడలేదు. మాటపై నిలబడు. వాలిమార్గము ననుసరించకు'. అని

అన్నాడు. 'విషయసుఖాలలో మునిగిన నేను గతించిన కాలాన్ని గమనించలేదు' అంటూ రాముని దగ్గరకెళ్ళి నమస్కరించి కపిరాజిలా పలికాడు.

సుగ్రీవ ఉవాచ - సుగ్రీవుడు చెప్పాడు.

ఆనీతా వానరాః సర్వే సీతాయాశ్చ గవేషణే ।
త్వన్మతాః ప్రేషయిష్యామి విచిన్వంతు చ జానకీమ్ ॥9॥

పూర్వాదౌ మాసపర్యంతం మాసాదూర్ధ్వం నిహన్మి తాన్ ।

మీ ఆదేశానుసారం సీత జాడ తెలుసుకోవడానికి సమస్త వానరులను నలుదిక్కులా పంపి నెలరోజులలో తిరిగి రమ్మని, అలా తిరిగి రాని వారిని చంపుతానని తెలియజేశాడు.

ఇత్యుక్తా వానరాః పూర్వపశ్చిమోత్తరమార్గగాః॥10॥

జగ్ము రామం ససుగ్రీవమపశ్యంతస్తు జానకీమ్ ।

సుగ్రీవుని ఆజ్ఞతో వానరులు తూర్పు, పశ్చిమ, ఉత్తరదిక్కుల్లో సీతకోసం వెదికి వెదికి ఆమెను కానలేక తిరిగి రామసుగ్రీవులను చేరి ఈ వార్తను తెలియజేశారు.

రామాంగులీయం సంగృహ్య హనూమాన్ వానరైః సహ ॥
దక్షిణే మార్గయామాస సుప్రభాయా గుహాంతికే ॥11॥

హనుమంతుడు రాముని ఉంగరాన్ని తీసుకుని వానరసైన్యంతో దక్షిణ దిక్కునున్న సుప్రభ అనే యోగిని యొక్క గుహప్రాంతంలో వెదకసాగాడు.

మాసాదూర్ధ్వం చ వింధ్యస్థా అపశ్యంతస్తు జానకీమ్ ॥12॥

ఊచుర్వృథా మరిష్యామో జటాయుర్ధన్య ఏవ సః ।
సీతార్థే యోऽత్యజత్ప్రాణాన్ రావణేన హతో రణే ॥13॥

వింధ్యపర్వతప్రాంతాల్లో నెలరోజులపాటు వెదికి సీతజాడ తెలుసుకోలేని హనుమంతాదులు 'మనం అనవసరంగా మరణించబోతున్నాము. మన కన్నా సీతకోసం రావణునితో యుద్ధం చేసి ప్రాణాలు విడిచిన జటాయువు ధన్యుడు గదా!' అని అన్నారు.

తచ్ఛ్రుత్వా ప్రాహ సంపాతిర్విహాయ కపిభక్షణమ్ ।
భ్రాతాసౌ మే జటాయుర్వై మయోడ్డీనోऽర్కమండలమ్ ॥14॥

అర్కతాపాద్రక్షితోऽగాద్దగ్ధపక్షోऽహమత్రగః ।
రామవార్తాశ్రవాత్పక్షౌ జాతౌ భూయోऽథ జానకీమ్ ॥15॥

పశ్యామ్యశోకవనికాగతాం లంకాగతాం కిల ।
శతయోజనవిస్తీర్ణే లవణాబ్ధౌ త్రికూటకే ॥16॥

జ్ఞాత్వా రామం ససుగ్రీవం వానరాః కథయంతు వై ॥17॥

ఈ మాటలు విన్న సంపాతి అనే పక్షి వానరులిచ్చిన ఆహారాన్ని ప్రక్కన బెట్టి ఇలా చెప్పింది. 'జటాయువు నాకు సోదరుడు. ఒకప్పుడు మేమిరువురము ఆకాశంలో సూర్యమండలం దగ్గర ఎగురుతున్నప్పుడు సూర్యకిరణాల వేడికి నా రెక్కలు కాలి నేనిక్కడ వుండిపోయాను. రాముని వార్త విన్నంతనే నా రెక్కలు మళ్లీ మొలిచాయి. వందయోజనాల విస్తీర్ణంగల సముద్రానికి ఆవల త్రికూటపర్వతముపై లంకానగరంలో అశోకవనంలో సీత నాకు కనబడుతున్నది. ఈ వార్తను రామసుగ్రీవులకు తెలియజేయండి అని అన్నది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే రామాయణే కిష్కింధాకాండేఽష్టమోఽధ్యాయః ॥8॥

అగ్నిమహాపురాణంలోని రామాయణంలో కిష్కింధాకాండమనే ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



నవమోఽధ్యాయః - తొమ్మిదవ అధ్యాయం

సుందరకాండమ్ - సుందరకాండం

నారద ఉవాచ - నారదుడు చెప్పసాగాడు.

సంపాతివచనం శ్రుత్వా హనూమానంగదాదయః ।
అబ్ధిం దృష్ట్వాఽబ్రువంస్తేఽబ్ధి లంఘయేత్కో ను జీవయేత్ ॥1॥

సంపాతి మాటలు విని హనుమంతుడు అంగదుడు మొదలైనవారు సముద్రాన్ని చూస్తూ 'ఈ సముద్రాన్ని దాటి మనలను జీవింపజేయు వారెవరు?' అంటూ ఆలోచించసాగారు.

కపీనాం జీవనార్థాయ రామకార్యప్రసిద్ధయే ।
శతయోజనవిస్తీర్ణం పుప్లువేఽబ్ధిం స మారుతిః ॥2॥

వానరుల ప్రాణరక్షణకోసం, రామకార్యసంసిద్ధికోసం హనుమంతుడు వంద యోజనముల విస్తీర్ణము గల సముద్రాన్ని దాటాడు.

దృష్ట్వోత్థితం చ మైనాకం సింహికాం వినిపాత్య చ ।
లంకాం దృష్ట్వా రాక్షసానాం గృహాణి వనితాగృహే ॥3॥

దశగ్రీవస్య కుంభస్య కుంభకర్ణస్య రక్షసః ।
విభీషణస్యేంద్రజితో గృహేఽన్యేషాం చ రక్షసామ్ ॥
నాపశ్యత్పానభూమ్యాదౌ సీతాం చింతాపరాయణః ॥4॥

సముద్రమధ్యలో పైకి లేచిన మైనాకపర్వతాన్ని చూసి, తనను మ్రింగనెంచిన సింహిక అనే రాక్షసిని సంహరించి, లంకను చేరి, అక్కడ రాక్షసస్త్రీల అంతఃపురాలలోను, దశగ్రీవ, కుంభ, కుంభకర్ణ, విభీషణ,ఇంద్రజిత్ వంటి రాక్షసుల మందిరాలలోనూ, పానశాలలలోను సీతాదేవియొక్క జాడ కానరాక హనుమంతుడు చింతాపరుడైనాడు.

అశోకవనికాం గత్వా దృష్టవాన్ శింశపాతలే ॥5॥
రాక్షసీరక్షితాం సీతాం భవ భార్యేతివాదినమ్ ।
రావణం శింశపాస్థోఽథ నేతి సీతాం సువాదినీమ్ ॥

భవ భార్యా రావణస్య రాక్షసీర్వాదినీః కపిః ॥6॥

ఆ తరువాత హనుమంతుడు అశోకవనానికి వెళ్ళి, అక్కడ ఒక శింశపావృక్షపు క్రిందిభాగంలో రాక్షసజనం చేత రక్షింపబడుతూ, ఆ వృక్షానికి ఆనుకుని 'నాకు భార్యవు కమ్మ'ని అడుగుతున్న రావణునితోను, రావణునికి భార్య కమ్మని ప్రలోభపెడుతున్న రాక్షసస్త్రీలతోను, తగదని వారించుచున్న సీతను హనుమంతుడు చూశాడు.

గతే తు రావణే ప్రాహ రాజా దశరథోఽభవత్ ॥7॥
రామోఽస్య లక్ష్మణః పుత్రో వనవాసం గతౌ వరౌ ।
రామపత్నీ జానకీ త్వం రావణేన హృతా బలాత్ ॥8॥

రామః సుగ్రీవమిత్రస్త్వాం మార్గయన్ ప్రైషయచ్చ మామ్ ।
సాభిజ్ఞానం చాంగులీయం రామదత్తం గృహాణ వై ॥9॥

రావణుడు వెళ్ళిన తరువాత హనుమంతుడిలా చెప్పసాగాడు – 'దశరథుడనే రాజుండేవాడు. అతనికి రామలక్ష్మణులని ఇద్దరు కుమారులు. ఉత్తములైన వారు వనవాసం వెళ్లారు. రాముని భార్య వయిన నీవు రావణుని చేత బలవంతంగా అపహరించబడినావు. రాముని మిత్రుడయిన సుగ్రీవుడు నిన్ను వెతకడానికి నన్ను పంపాడు. గుర్తు కోసం రాముడిచ్చిన ఈ ఉంగరాన్ని స్వీకరించు' అని.

సీతాంగులీయం జగ్రాహ సాఽపశ్యన్మారుతిం తరౌ ।
భూయోఽగ్రే చోపవిష్టం తమువాచ యది జీవతి ॥10॥

రామః కథం న నయతి శంకితామబ్రవీత్కపిః ॥11॥

చెట్టుపైనున్న మారుతిని, అతడిచ్చిన ఉంగరాన్ని చూసి తన ముందుకు వచ్చి కూర్చున్న అతనితో 'నిజంగా రాముడి జీవించివుంటే, అతడు వచ్చి నన్నెందుకు తీసుకువెళ్ళలేదు' అని సందేహాస్పదంగా చూస్తున్న ఆమెతో కపిరాజిలా చెప్పాడు.

హనుమానువాచ – హనుమంతుడిలా చెప్పాడు.

రామః సీతే న జానాతి జ్ఞాత్వా త్వాం స నయిష్యతి ।
రావణం రాక్షసం హత్వా సబలం దేవి మా శుచః ॥12॥

సాభిజ్ఞానం దేహి మే త్వం మణిం సీతాఽదదాత్ కపౌ ।
ఉవాచ మాం యథా రామో నయేచ్ఛీఘ్రం తథా కురు ॥13॥

కాకాక్షిపాతనకథాం ప్రాతర్యాహి హి శోకహా ।

ఓ సీతా! నీవెక్కడున్నావో రాముడికి తెలియదు. నా ద్వారా తెలుసుకుని సైన్యంతో రావణుని సంహరించి నిన్ను ఆ స్వామి తీసుకొనివెళతాడు భయపడవలదు. నీ గుర్తుగా ఏదైనా ఇమ్మని అడిగిన హనుమంతునకు సీత మణిని ఇచ్చి, వీలయినంత తొందరగా రాముడు వచ్చి నన్ను తీసుకుని వెళ్ళునట్లు చేయమని అడిగింది. అలాగే రామునికి కాకాసురుని కంటి కథను కూడా జ్ఞాపకం చేయమని చెప్పింది.

మణిం కథాం గృహీత్వాఽఽహ హనూమాన్నేష్యతే పతిః ॥14॥
అథవా తే త్వరా కాచిత్పృష్ఠమారుహ మే శుభే ।
అద్య త్వాం దర్శయిష్యామి ససుగ్రీవం చ రాఘవమ్ ॥15॥

గత కథను మణిని స్వీకరించిన హనుమంతుడు ఆమెతో 'నీపతి నిన్ను తొందరలోనే తీసుకు వెళతాడు. లేకుంటే ఓ శోభనవతీ! నా వీపు నధిరోహించు. ఆ రోజే నీకు సుగ్రీవునితోనున్న రాముణ్ణి చూపిస్తాను.అని పలికాడు.

సీతాఽబ్రవీద్ధనూమంతం నయతాం మాం హి రాఘవః ।
హనూమాన్ స దశగ్రీవదర్శనోపాయమకరోత్ ॥16॥

హనుమంతునితో సీత 'రాముడే నన్ను తీసుకొనివెళ్ళుగాక' అని చెప్పింది. రావణుని ప్రత్యక్షంగా చూడటానికి మారుతి ఒక ఉపాయం చేశాడు.

వనం బభంజ తత్పాలాన్హత్వా దంతనఖాదిభిః ।
హత్వా తు కింకరాన్ సర్వాన్ సప్త మంత్రిసుతానపి ॥17॥

పుత్రమక్షం కుమారం చ శక్రజిచ్చ బబంధ తమ్ ।
నాగపాశేన పింగాక్షం దర్శయామాస రావణమ్ ॥18॥

ఉవాచ రావణః 'కస్త్వం' మారుతిః ప్రాహ రావణమ్ ॥19॥

లంకలోని ఉద్యానవనాలను నాశనం చేశాడు. తన పళ్ళతోను, గోళ్ళతోను వనపాలకులని, అక్కడున్న సేవకులను హతమార్చాడు. అలాగే తనను నియంత్రించడానికి వచ్చిన ఏడుగురు మంత్రి కుమారులనీ, రావణపుత్రుడైన అక్షుణ్ణీ సంహరించాడు. ఆ తరువాత ఇంద్రజిత్తు నాగాస్త్రంతో హనుమంతుని బంధించి రావణుని ముందుంచాడు.'నువ్వెవరివి' అని ప్రశ్నించిన రావణునితో మారుతి ఇలా చెప్పాడు.

హనుమానువాచ – హనుమంతుడు చెప్పాడు.

రామదూతో రాఘవాయ సీతాం దేహి మరిష్యసి ।
రామబాణైర్హతః సార్ధం లంకాస్థై రాక్షసైర్ధ్రువమ్॥20॥

'నేను రాముని దూతను. అతని భార్య అయిన సీతను రాముని కప్పగించు. లేకుంటే నీవు రాముని బాణాలకు లంకలోని రాక్షసులందరితో పాటు మరణించడం నిశ్చయం యథార్థం'. అని,

రావణో హంతుముద్యుక్తో విభీషణనివారితః ।
దీపయామాస లాంగూలం దీప్తపుచ్ఛః స మారుతిః ॥21॥

దగ్ధ్వా లంకాం రాక్షసానాం దృష్ట్వా సీతాం ప్రణమ్య తామ్ ।
సముద్రపారమాగమ్య దృష్టా సీతేతి చాబ్రవీత్ ॥22॥

అంగదాదీన్ అంగదాద్యైః పీత్వా మధువనే మధు ।
జిత్వా దధిముఖాదీంశ్చ దృష్ట్వా రామం చ తేఽబ్రువన్ ॥23॥
దృష్టా సీతేతి రామోఽపి హృష్టః పప్రచ్ఛ మారుతిమ్ ॥24॥

హనుమంతుని చంపడానికుద్యుక్తుడైన రావణుడు విభీషణుని చేత వారించబడి హనుమంతుని తోకకు నిప్పు పెట్టించాడు. హనుమంతుడు మండుతున్న తోకతో రాక్షసుల లంకను కాల్చి, సీతకు నమస్కరించి, సముద్ర తీరాన్ని చేరి, ఎదురుచూస్తున్న అంగదాదులతో సీత కనిపించిందని చెప్పాడు. ఆనందాతిరేకంతో అంగదాదులతో పాటు మధువనంలో మధువును సేవించి అక్కడి దధిముఖుణ్ణి జయించి, రాముని చెంతకు చేరి సీత జాడ తెలియజేశాడు. సీత కనిపించినదన్న వార్తతో సంతసించిన రాముడు మారుతినిలా అడిగాడు.

శ్రీరామ ఉవాచ – శ్రీరాముడిలా అడిగాడు.

కథం దృష్టా త్వయా సీతా కిమువాచ చ మాం ప్రతి ।
సీతాకథామృతేనేవ సించ మాం కామవహ్నిగమ్ ॥25॥

సీతను నీవు చూశావా? నాతో ఆమె ఏమి చెప్పమన్నది? ఆమెను చూడాలన్న కోరికతో దహించిపోతున్న నన్ను ఆమె సాంత్వనామృతంతో తడుపుము.

హనుమాను ఉవాచ – హనుమంతు చెప్పసాగాడు.

హనూమానబ్రవీద్రామం లంఘయిత్వాబ్ధిమాగతః ।
సీతాం దృష్ట్వా పురీం దగ్ధ్వా సీతామణిం గృహాణ వై ॥26॥

హత్వా తం రావణం సీతాం ప్రాప్స్యసే రామ మా శుచః ।

సీతను చూసి, లంకను కాల్చి సముద్రాన్ని దాటి తిరిగి వచ్చాను. సీత గుర్తుగా ఇచ్చిన ఈ మణిని స్వీకరించండి. రావణుని సంహరించి సీతను తప్పక పొందగలరు. ఓ రామా! విచారించకుము' అని హనుమంతుడు రామునితో చెప్పాడు.

గృహీత్వా తం మణిం రామో రురోద విరహాతురః ॥27॥

మణిం దృష్ట్వా జానకీ మే దృష్టా సీతాం నయస్వ మామ్ ।
తయా వినా న జీవామి సుగ్రీవాద్యైః ప్రబోధితః ॥28॥

మణిని స్వీకరించిన రాముడు సీతావియోగంలో బాధతో రోదించాడు. మణిని చూసిన నాకు సీతనే చూసినట్టున్నది. ఆమె చెంతకు నన్ను తీసుకుని వెళ్ళండి. ఆమె లేకుండా నేను జీవించలేనని విలపించసాగాడు. తరువాత సుగ్రీవాదుల సాంత్వనవాక్యాలతో రాముడు చల్లబడినాడు.

సముద్రతీరం గతవాంస్తత్ర రామం విభీషణః ।
గతస్తిరస్కృతో భ్రాత్రా రావణేన దురాత్మనా ॥29॥

రామాయ దేహి సీతాం త్వమిత్యుక్తేనాసహాయవాన్ ।
రామో విభీషణం మిత్రం లంకైశ్వర్యేఽభ్యషేచయత్ ॥30॥

సీతను రామునికప్పగించమని సదుపదేశం చేసినందువలన, దురాత్ముడయిన రావణుని చేత తిరస్కరించబడిన విభీషణుడు వానరసైన్యంతో సముద్రతీరం చేరిన రాముని ఆశ్రయించాడు. అసహాయుడైన విభీషణునితో మైత్రిని నెరిపి రాముడు అతనిని లంకాసామ్రాజ్యానికి ముందుగానే పట్టాభిషిక్తుణ్ణి చేశాడు.

సముద్రం ప్రార్థయన్మార్గం యదా నాదాత్తదా శరైః ।
భేదయామాస రామం చ ఉవాచాబ్ధిః సమాగతః ॥31॥

లంకకు మార్గమిమ్మని ప్రార్థించినా, ప్రతిస్పందించని సముద్రునిపై రాముడు బాణాన్నెక్కుపెట్టాడు. భయపడి పరుగున వచ్చిన సముద్రుడు రామునితో ఇలా అన్నాడు.

సముద్ర ఉవాచ – సముద్రుడిలా చెప్పాడు.

నలేన సేతుం బద్ధ్వాఽబ్ధౌ లంకాం వ్రజ గభీరకః ।
అహం త్వయా కృతః పూర్వం రామోఽపి నలసేతునా ॥32॥

కృతేన తరుశైలాద్యైర్గతః పారం మహోదధేః ।
వానరైః స సువేలస్థః సహ లంకాం దదర్శ వై ॥33॥

సముద్రముపై నలుని చేత సేతువు నిర్మింపజేసి, లంకను చేరుము. నన్ను నువ్వే కదా పూర్వము అగాధమైన వానినిగా చేసినది అని అన్నాడు. తరువాత రాముడు నలుని చేత సముద్రముపై శిలలతోను, వృక్షములతోను నిర్మించిన సేతువుపై వానరసైన్యంతో సముద్రాన్ని దాటి సుందరమైన లంకను చూశాడు.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే రామాయణే సుందరకాండే నవమోఽధ్యాయః ॥9॥

అగ్నిమహాపురాణంలో రామాయణంలోని సుందరకాండం అనే తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



దశమోఽధ్యాయః – పదవ అధ్యాయం

యుద్ధకాండమ్ – యుద్ధకాండం

నారద ఉవాచ – నారదుడు చెప్పసాగాడు.

రామోక్తశ్చాంగదో గత్వా రావణం ప్రాహ జానకీ ।
దీయతాం రాఘవాయాఽఽశు అన్యథా త్వం మరిష్యసి ॥1॥

రాముని ఆదేశంతో అంగదుడు రాయబారిగా వెళ్ళి 'తక్షణం సీతను రాఘవుని కప్పగించు. లేకుంటే నీవు చనిపోతావు' అని రావణునితో చెప్పాడు.

రావణో హంతుముద్యుక్తః సంగ్రామాద్ధతరాక్షసః ।
రామాయాఽఽహ దశగ్రీవో యుద్ధమేకం తు మన్యతే ॥2॥

ఔద్ధత్యం నిండిన రాక్షసరాజు రావణుడు అంగదుణ్ణి చంపడానికి సిద్ధపడ్డాడు. తిరిగి వచ్చిన అంగదుడు రావణుడు యుద్ధాన్నే కోరుకుంటున్నాడని రామునికి తెలియజేశాడు.

రామో యుద్ధాయ తచ్ఛ్రుత్వా లంకాం సకపిరాయయౌ ।
వానరా హనుమాన్ మైందో ద్వివిదో జాంబవాన్నలః ॥3॥

నీలస్తారోఽంగదో ధూమ్రో సుషేణః కేసరీ గజః ।
పనసో వినతో రంభః శరభో కంపనో బలీ ॥4॥

గవాక్షో దధివక్త్రశ్చ గవయో గంధమాదనః ।
ఏతే చాన్యే చ సుగ్రీవ ఏతైర్యుక్తో హ్యసంఖ్యకైః ॥5॥

రావణుడు యుద్ధసన్నద్ధుడని విన్న రాముడు, హనుమంతుడు, మైందుడు, ద్వివిదుడు, జాంబవంతుడు, నలుడు, నీలుడు, తార, అంగదుడు, ధూమ్రుడు, సుషేణుడు, కేసరి, గజుడు, పనసుడు, వినతుడు, రంభుడు శరభుడు, కంపనుడు, బలి, గవాక్షుడు, దధివక్త్రుడు, గవుడు, గంధమాదనుడు మొదలైన అనేక మంది యుద్ధవీరులను కలిగిన సుగ్రీవుడు వెంటరాగా రాముడు లంకను చేరాడు.

రక్షసాం వానరాణాం చ యుద్ధం సంకులమాబభౌ ।
రాక్షసా వానరాన్ జఘ్నుః శరశక్తిగదాదిభిః ॥6॥

వానరా రాక్షసాన్ జఘ్నుర్నఖదంతశిలాదిభిః ।
హస్త్యశ్వరథపాదాతం రాక్షసానాం బలం హతమ్ ॥7॥

రాక్షసవానరుల నడుమ సంకులసమరం సాగింది. బాణ, శక్తి, గదాది ఆయుధాలతో రాక్షసులు వానరులను చంపారు. రాళ్లు, గోళ్లు, పళ్ళతోటి వానరులు రాక్షసులను చంపారు. యుద్ధంలో రాక్షసుల గజ – అశ్వ–రథ–పదాతిదళాల సైన్యం నాశనమయింది.

హనూమాన్ గిరిశృంగేణ ధూమ్రాక్షమవధీద్రిపుమ్ ।
అకంపనం ప్రహస్తం చ యుధ్యంతం నీల ఆవధీత్ ॥8॥

పర్వతశిఖరంతో హనుమంతుడు శత్రుసైన్యంలోని ధూమ్రాక్షుని సంహరించాడు. నీలుడు అకంపనుణ్ణి, ప్రహస్తుణ్ణి యుద్ధరంగంలో సంహరించాడు.

ఇంద్రిజిచ్ఛరబంధాచ్చ విముక్తౌ రామలక్ష్మణౌ ।
తార్క్ష్యసందర్శనాద్బాణైర్జఘ్నుతూ రాక్షసం బలమ్ ॥9॥

ఇంద్రజిత్తు ప్రయోగించిన నాగాస్త్రబంధనంనుండి రామలక్ష్మణులు గరుడదర్శనంతో విముక్తులై తమ బాణాలతో రాక్షసుల సైన్యాన్ని మట్టికరిపించారు.

రామః శరైర్జరితం రావణం చాకరోద్రణే ।
రావణః కుంభకర్ణం చ బోధయామాస దుఃఖితః ॥10॥

రాముడు తన బాణాలతో రావణుణ్ణి గాయపరిచాడు. దుఃఖించిన రావణుడు తమ్ముడైన కుంభకర్ణుని నిద్రనుండి లేపి యుద్ధానికి ప్రేరేపించాడు.

కుంభకర్ణః ప్రబుద్ధోఽథ పీత్వా ఘటసహస్రకమ్ ।
మద్యస్య మహిషాదీనాం భక్షయిత్వాఽఽహ రావణమ్ ॥11॥

మేల్కొన్న కుంభకర్ణుడు వేయి కడవల మద్యాన్ని సేవించి మహిషాదుల మాంసంతో విందునారగించి రావణునితో ఇలా అన్నాడు.

కుంభకర్ణ ఉవాచ - కుంభకర్ణుడు అన్నాడు.

సీతాయా హరణం పాపం కృతం త్వం హి గురుర్యతః ।
అతో గచ్ఛామి యుద్ధాయ రామం హన్మి సవానరమ్ ॥12॥

సీతాపహరణం చేసి మహాపాపం చేశావు. నీవు నాకన్నా పెద్దవాడివి గనక యుద్ధానికి వెళుతున్నాను. వానరసహితుడైన రాముణ్ణి సంహరిస్తాను.

నారద ఉవాచ - నారదుడు చెప్పసాగాడు.

ఇత్యుక్త్వా వానరాన్ సర్వాన్ కుంభకర్ణో మమర్ద హ ।
గృహీతస్తేన సుగ్రీవః కర్ణనాసం చకర్త సః ॥13॥

కర్ణనాసావిహీనోఽసౌ భక్షయామాస వానరాన్ ।

కుంభకర్ణుడు వానరులనందరినీ మర్దించసాగాడు. అతని చేత పట్టుబడిన సుగ్రీవుడు కుంభకర్ణుని ముక్కు చెవులను కత్తరించాడు. ముక్కు చెవులను పోగొట్టుకున్న కుంభకర్ణుడు దొరికిన వానరులను తినడమారంభించాడు.

రామోఽథ కుంభకర్ణస్య బాహూ చిచ్ఛేద వానరాన్ ॥14॥

తతః పాదౌ తతశ్ఛిత్వా శిరో భూమౌ న్యపాతయత్ ।

తరువాత రాముడు కుంభకర్ణుని బాహువులను, పాదాలను తన బాణాలతో ఛేదించి అతని శిరస్సును నేలకూల్చాడు.

అథ కుంభో నికుంభశ్చ మకరాక్షశ్చ రాక్షసః ॥15॥

మహోదరమహాపార్శ్వౌ మత్త ఉన్మత్తరాక్షసః ।
ప్రఘసో భాసకర్ణశ్చ విరూపాక్షశ్చ సంగరే ॥16॥

దేవాంతకో నరాంతశ్చ త్రిశిరాశ్చాతికాయకః ।
రామేణ లక్ష్మణేనైతే వానరైః సవిభీషణైః॥17॥

యుధ్యమానాస్తథా త్వన్యే రాక్షసా భువి పాతితాః ।
ఇంద్రజిన్మాయయా యుధ్యన్ రామాదీన్ స బబంధ హ ॥18॥

తరువాత కుంభ, నికుంభ, మకరాక్ష, మహోదర, మహాపార్శ్వ, మత్త, ఉన్మత్త, ప్రఘస, భాసకర్ణ, విరూపాక్ష, దేవాంతక, నరాంతక, త్రిశిర, అతికాయులనే రాక్షసులు రామునితోను, లక్ష్మణునితోను, విభీషణునితోను, ఇతర ప్రముఖ వానరులతోనూ జరిగిన యుద్ధంలో తీవ్రంగా పోరాడి నేలకొరిగారు. ఇంద్రజిత్తు మాయాయుద్ధంలో (వరంగా పొందిన) నాగాస్త్రంతో రామాదులను బంధించాడు.

వరదత్తైర్నాగపాశైరోషధ్యా తౌ విశల్యకౌ ।
విశల్యయాఽవ్రణౌ కృత్వా మారుత్యానీతపర్వతే ॥19॥

హనూమాన్ధారయామాస తత్రాగం యత్ర సంస్థితః ।
నికుంభిలాయాం హోమాది కుర్వంతం తం హి లక్ష్మణః ॥20॥

శరైరింద్రజితం వీరం యుద్ధే తం తు న్యపాతయత్ ।
రావణః శోకసంతప్తః సీతాం హంతుం సముద్యతః ॥21॥

హనుమంతుడు విశల్యక అనే ఓషధిని, (ఆ ఓషధిని కలిగిన) పర్వతంతో పాటు తీసుకువచ్చి రామలక్ష్మణుల గాయాలను మాన్పి ఆ పర్వతాన్ని మరలా యథాస్థానంలో వుంచాడు. నికుంభిలలో హోమం చేస్తున్న వీరుడైన ఇంద్రజిత్తుని లక్ష్మణుడు యుద్ధంలో హతమార్చాడు. ఆ వార్తతో శోకసంతప్తుడయిన రావణుడు సీతను చంపడానికుద్యుక్తుడైనాడు.

అవింధ్యావారితో రాజా రథస్థః సబలో యయౌ ।
ఇంద్రోక్తో మాతలీ రామం రథస్థం ప్రచకార తమ్ ॥22॥

అవింధ్య అనే భార్యచేత వారించబడిన రావణుడు ఆవేశంతో రథమెక్కి యుద్ధరంగానికి బయలుదేరాడు. రావణునితో యుద్ధం చేయడానికి ఇంద్రుని ఆదేశంతో మాతలి రామునికి రథాన్ని సిద్ధం చేశాడు.

రామరావణయోర్యుద్ధం రామరావణయోరివ ।
రావణో వానరాన్ హంతి మారుత్యాద్యాశ్చ రావణమ్ ।।23।।

రామరావణుల యుద్ధం నిరుపమానంగా రామరావణయుద్ధంలాగా సాగింది. రావణుడు అనేకమంది వానరులను చంపాడు. మారుత్యాది వానరులు రావణుని హింసించారు.

రామః శస్త్రైస్తమస్త్రైశ్చ వవర్ష జలదో యథా ।
తస్య ధ్వజం స చిచ్ఛేద రథమశ్వాంశ్చ సారథిమ్ ।।24।।

ధనుర్బాహూశిరాంస్యేవ ఉత్తిష్ఠంతి శిరాంసి హి ।
పైతామహేన హృదయం భిత్త్వా రామేణ రావణః ।।25।।

భూతలే పాతితః సర్వై రాక్షసై రురుదుః స్త్రియః ।
ఆశ్వాస్య తం చ సంస్కృత్య రామాజ్ఞప్తో విభీషణః ।।26।।

రాముడు తన శస్త్రాస్త్రాలను మేఘంలాగా రావణుని పైన కురిపించి, అతని రథధ్వజాన్ని, రథాన్ని, రథసారథిని, గుర్రాలని ధ్వంసం చేశాడు. అయితే తిరిగి తిరిగి పుట్టుకొస్తున్న అతని తలలను, బాహువులను బ్రహ్మాస్త్రంతో రాముడు ఛేదించి రావణుని నేలకూల్చాడు. అతని అంతఃపుర స్త్రీలు హృదయవిదారకంగా రోదించారు. రాముని ఆదేశంతో విభీషణుడు రావణుని పరివారాన్ని ఓదార్చి అతనికి అంత్యసంస్కారాలు చేశాడు.

హనూమతాఽఽనయద్రామః సీతాం శుద్ధాం గృహీతవాన్ ।
రామో వహ్నౌ ప్రవిష్టాం తాం శుద్ధామింద్రాదిభిః స్తుతః ।।
బ్రహ్మణా దశరథేన త్వం విష్ణూ రాక్షసమర్దనః ।।27।।

ఇంద్రోఽర్థితోఽమృతవృష్ట్యా జీవయామాస వానరాన్ ।।28।।

హనుమంతునితో తీసుకుని రాబడి అగ్నిప్రవేశముచేత పరిశుద్ధ అయిన సీతను రాముడు పరిగ్రహించాడు. బ్రహ్మేంద్రాది దేవతలు, దశరథుడు 'నీవు రాక్షస సంహారం కోసం అవతరించిన విష్ణుమూర్తివి' అని రాముని ఎంతగానో స్తుతించారు. రాముడు కోరగా ఇంద్రుడు అమృతవర్షాన్ని కురిపించి మరణించిన వానరులనందరినీ పునరుజ్జీవితులను చేశాడు.

రామేణ పూజితా జగ్ముర్యుద్ధం దృష్ట్వా దివం చ తే ।
రామో విభీషణాయాదాల్లంకామభ్యర్చ్య వానరాన్ ।।29।।

ససీతః పుష్పకే స్థిత్వా గతమార్గేణ వై గతః ।
దర్శయన్ వనదుర్గాణి సీతాయై హృష్టమానసః ।।30।।

యుద్ధాన్ని తిలకించిన దేవతాసమూహం రామునిచేత పూజించబడి స్వర్గానికి బయలుదేరింది. రాముడు విభీషణునికి లంకా సామ్రాజ్యాన్ని ప్రసాదించాడు. వానరులనందరినీ సత్కరించాడు. సీతాసమేతంగా రాముడు విభీషణుడేర్పాటు చేసిన పుష్పకవిమానాన్నెక్కి హృష్టమనస్కుడై తాము వచ్చిన మార్గంలోని వనదుర్గాలను, కొండకోనలను సీతకు చూపుతూ అయోధ్యకు బయలుదేరాడు.

భరద్వాజం నమస్కృత్య నందిగ్రామం సమాగతః ।
భరతేన నతశ్చాగాదయోధ్యాం తత్ర సంస్థితః ॥31॥

నందిగ్రామంలో భరద్వాజ మహర్షికి నమస్కరించి, వినీతుడైన భరతునితో పాటు రాముడు అయోధ్యను చేరుకున్నాడు.

వసిష్ఠాదీన్నమస్కృత్య కౌశల్యాం చైవ కైకయీమ్ ।
సుమిత్రాం ప్రాప్తరాజ్యోఽథ ద్విజాదీన్ సోఽభ్యపూజయత్ ॥32॥

అక్కడ వసిష్ఠాది గురువులకు, తల్లులయిన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు నమస్కరించి రాజ్యాన్ని పొంది బ్రాహ్మణాదులను విశేషంగా పూజించాడు.

వాసుదేవం స్వమాత్మానమశ్వమేధైరథాయజత్ ।
సర్వదానాని స దదౌ పాలయామాస స ప్రజాః ॥
పుత్రవద్ధర్మకామాదీన్ దుష్టనిగ్రహణే రతః ॥33॥

అశ్వమేధయాగం చేయడం ద్వారా రాముడు వాసుదేవుడైన తనను తానే ఆరాధించుకున్నాడు. అన్ని రకాల దానాలను చేశాడు. దుష్టులను నిగ్రహించి, ధర్మనిర్వహణలోను, ఆర్తులనాదరించుటలోను ప్రజలను బిడ్డల్లాగా పాలించాడు.

సర్వో ధర్మపరో లోకః సర్వసస్యా చ మేదినీ ॥34॥
నాకాలమరణం చాసీద్రామే రాజ్యం ప్రశాసతి ॥35॥

రాముని రాజ్యపాలనలో లోకమంతా ధర్మబద్ధంగా నడిచింది. భూమి పుష్కలంగా పంటల నందించింది. అకాలమరణాలు లేవు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే రామాయణే యుద్ధకాండే దశమోఽధ్యాయః ॥10॥

ఆగ్నిమహాపురాణంలో రామాయణంలోని యుద్ధకాండం అనే పదవ అధ్యాయం సమాప్తం.



ఏకాదశోఽధ్యాయః - పదకొండవ అధ్యాయం

ఉత్తరకాండమ్ - ఉత్తరకాండం

నారద ఉవాచ - నారదుడు చెప్పసాగాడు.

రాజ్యస్థం రాఘవం జగ్ముగరస్త్యాద్యాః సుపూజితాః ।

రాజ్యాధిపతి అయిన రాఘవునకు ఆశీర్వదించ వచ్చిన అగస్త్యాదిమహర్షుల నందరినీ భక్తితో పూజించాడు.

ఋషయ ఊచుః - ఋషులు చెప్పసాగారు.

ధన్యస్త్వం విజయీ యస్మాదింద్రజిద్వినిపాతితః ॥1॥

'ఓ రామా! నీవు ధన్యుడవు. ఇంద్రజిత్తును సంహరించడం ద్వారా నీవు నిజంగా విజయుడయినావు'.

బ్రహ్మాత్మజః పులస్త్యోఽభూద్విశ్రవాస్తస్య కైకసీ ॥2॥

పుష్పోత్కటాఽభూత్ప్రథమా తత్పుత్రోఽభూద్ధనేశ్వరః ।
కైకస్యాం రావణో జజ్ఞే వింశద్బాహుర్దశాననః ॥
తపసా బ్రహ్మదత్తేన వరేణ జితదైవతః ॥3॥

బ్రహ్మ కుమారుడు పులస్త్యుడు. పులస్త్యుని పుత్రుడు విశ్రవసువు. అతనికి పుష్పోత్కటా, కైకసి అని ఇద్దరు భార్యలు. మొదటి భార్య పుష్పోత్కటకు జన్మించినవాడు కుబేరుడు. రెండవదయిన కైకసికి పుట్టిన వాడు రావణుడు. అతనికి పది తలలు ఇరువది చేతులు. అతని తపస్సుకు మెచ్చిన బ్రహ్మ యిచ్చిన వరాల చేత దేవతలను జయించాడు.

కుంభకర్ణః సనిద్రోఽభూద్ధర్మిష్ఠోఽభూద్విభీషణః ॥4॥

స్వసా శూర్పణఖా తేషాం రావణాన్మేఘనాదకః ।
ఇంద్రం జిత్వేంద్రజిచ్చాభూద్రావణాదధికో బలీ ॥
హతస్త్వయా లక్ష్మణేన దేవాదేః క్షేమమిచ్ఛతా ॥5॥

విశ్రవసువు రెండవకుమారుడు కుంభకర్ణుడు నిద్రావశుడైనాడు. మూడవకుమారుడు విభీషణుడు ధర్మాత్ముడు. ఈ ముగ్గురికి చెల్లెలు శూర్పణఖ. రావణునికి జన్మించిన మేఘనాథుడు ఇంద్రుణ్ణి జయించి ఇంద్రజిత్ అయినాడు. ఇతడు రావణుని కన్నా గొప్ప బలవంతుడు. అటువంటి మేఘనాథుని దేవతల క్షేమంకోసం లక్ష్మణునితోపాటు నీవు సంహరించావు.

నారద ఉవాచ - నారదుడు చెప్పాడు.

ఇత్యుక్త్వా తే గతా విప్రా అగస్త్యాద్యా నమస్కృతాః ।
దేవప్రార్థితరామోక్తః శత్రుఘ్నో లవణార్దనః ॥6॥

అలా తెలియజేసిన అగస్త్యాది మహర్షులకు రాముడు వినయంగా నమస్కరించాడు. తరువాత మహర్షులు వారి ఆశ్రమాలకు బయలుదేరారు. దేవతల ప్రార్థననుసరించి రామునిచే ఆదేశించబడిన శత్రుఘ్నుడు లవణాసురుణ్ణి సంహరించాడు.

అభూత్పూర్మథురా కాచిద్రామోక్తో భరతోఽవధీత్ ।
కోటిత్రయం చ శైలూషపుత్రాణాం నిశితైః శరైః ॥7॥

శైలూషం దృప్తగంధర్వం సింధుతీరనివాసినమ్ ।
తక్షం చ పుష్కరం పుత్రం స్థాపయిత్వాఽథ దేశయోః ॥8॥

భరతోఽగాత్సశత్రుఘ్నో రాఘవం పూజయన్ స్థితః ।
రామో దుష్టాన్నిహత్యాజౌ శిష్టాన్సంపాల్య మానవః ॥9॥

మధురా అనే ఒకానొక నగరముండేది. దానిని పాలించే శైలూషుడనే గంధర్వుడు అహంకారంతో విర్రవీగేవాడు. రాముని ఆదేశంతో భరతుడు తన పదునైన బాణాలతో శైలూషుణ్ణి అతని మూడుకోట్ల కుమారుల్ని సంహరించాడు. సింధునదీ తీరంలోని దుష్టగంధర్వుడయిన శైలూషని కూడా చంపాడు. తరువాత వారి కుమారులయిన తక్షునికి పుష్కరునికి రాజ్యపాలన మప్పగించి, శత్రుఘ్నునితో పాటు రాముని చెంతకు వచ్చి అతనిని సేవించసాగాడు. యుద్ధరంగంలో దుష్టులను సంహరించి శిష్టులయిన వారి యోగక్షేమాలను కాపాడుతూ రాముడు రాజ్యపాలన చేశాడు.

పుత్రౌ కుశలవౌ జాతౌ వాల్మీకేరాశ్రమే వరౌ ।
లోకాపవాదాద్యుక్తాయాం జ్ఞాతౌ సుచరితశ్రవాత్ ॥10॥

(శీలాన్ని గురించి సర్వం తెలిసినా) లోకాపవాదానికి వెరసి రాముడు పరిత్యజించిన సీతకు వాల్మీకి మహర్షి ఆశ్రమంలో కుశలవులనే అత్యుత్తమమయిన ఇద్దరు కుమారులు జన్మించారు.

రాజ్యేఽభిషిచ్య బ్రహ్మాఽహమస్మీతి ధ్యానతత్పరః ।
దశ వర్షసహస్రాణి దశ వర్షశతాని చ ॥

రాజ్యం కృత్వా క్రతూన్ కృత్వా స్వర్గం దేవార్థితో యయౌ ॥11॥
సపౌరః సానుజః సీతాపుత్రో జనపదాన్వితః ॥12॥

వారికి పట్టాభిషేకం ద్వారా రాజ్యాధికారమప్పగించి రాముడు 'అహం బ్రహ్మాస్మి' భావనతో, ధ్యానాన్నాచరిస్తూ, పదకొండు వేల సంవత్సరాలు పాలించి అనేక యజ్ఞయాగాదులు నిర్వహించి దేవతల ప్రార్థన ననుసరించి పౌరులు, తమ్ముళ్ళు వెంటరాగా రాముడు దేవలోకాన్ని చేరుకున్నాడు. సీతాపుత్రుడయిన కుశుడు తరువాత రాజయ్యాడు.

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వాల్మీకిర్నారదాచ్ఛ్రుత్వా రామాయణమకారయత్ ।
సవిస్తరం య ఏతచ్చ శృణుయాత్స దివం వ్రజేత్ ॥13॥

ఈ వృత్తాంతాన్ని నారదుని ద్వారా విన్న వాల్మీకిమహర్షి రామాయణాన్ని రచించాడు. బహువిస్తృతమైన ఈ వృత్తాంతాన్ని విన్నవారు తప్పకుండా స్వర్గాన్ని చేరుకుంటారు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే రామాయణ ఉత్తరకాండ నామ ఏకాదశోఽధ్యాయః ॥11॥

ఆగ్నిమహాపురాణంలోని రామాయణంలో ఉత్తరకాండం అనే పదకొండవ అధ్యాయం సమాప్తం.

ద్వాదశో௨ధ్యాయః - పంద్రెండవ అధ్యాయం

కృష్ణావతారకథావర్ణనమ్ - కృష్ణావతార కథ

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

హరివంశం ప్రవక్ష్యామి విష్ణునాభ్యంబుజాదజః ।
బ్రహ్మణో௨త్రిస్తతః సోమః సోమాజ్జాతః పురూరవాః ॥1॥

తస్మాదాయురభూత్తస్మాన్నహుషో௨తో యయాతికః ।
యదుం చ తుర్వసుం తస్మాద్దేవయానీ వ్యజాయత ॥2॥

ద్రుహ్యుం చానుం చ పురుం చ శర్మిష్ఠా వార్షపర్వణీ ।

హరివంశాన్ని చెబుతాను (ఆలకించండి). శ్రీమహావిష్ణువుయొక్క నాభికమలము నుండి బ్రహ్మ పుట్టాడు. బ్రహ్మకు అత్రి, అత్రికి సోముడు, సోమునకు పురూరవుడు, పురూరవునకు ఆయువు, ఆయువునకు నహుషుడు, నహుషునకు యయాతి జన్మించారు. యయాతికి దేవయాని (అను భార్య) వలన యదువు, తుర్వసుడు (అను కుమారులు), వృషపర్వుని కుమార్తె అయిన శర్మిష్ఠవలన ద్రుహ్యుడు, అనువు, పురుడు (అను కుమారులు) జన్మించారు.

యదోః కులే యాదవాశ్చ వాసుదేవస్తదుత్తమః ॥3॥

భువో భారావతారార్థం దేవక్యాం వసుదేవతః ।
హిరణ్యకశిపోః పుత్రాః షడ్గర్భా యోగనిద్రయా ॥4॥

విష్ణుప్రయుక్తయా నీతా దేవకీజఠరం పురా ।
అభూచ్చ సప్తమో గర్భో దేవక్యా జఠరాద్బలః ॥5॥

సంక్రామితో௨భూద్రోహిణ్యాం రౌహిణేయస్తతో హరిః ।

యదుకులములో యాదవులు పుట్టారు. వారిలో వాసుదేవుడు శ్రేష్ఠుడు. భూభారాన్ని తొలగించడానికి పూర్వజన్మలో హిరణ్యకశిపుని ఆరుగురు పుత్రులు వసుదేవుని మొదటి భార్య అయిన దేవకీ గర్భంలో విష్ణువు యొక్క యోగమాయా ప్రభావంతో జన్మించారు. దేవకీ గర్భాన బలరాముడు ఏడవ శిశువైనాడు. అతడు వసుదేవుని రెండవభార్య అయిన రోహిణీ గర్భమునకు సంక్రమింప చేయబడినందున 'రౌహిణేయు'డని పిలువబడినాడు.

కృష్ణాష్టమ్యాం చ నభసి అర్ధరాత్రే చతుర్భుజః ॥6॥

దేవక్యా వసుదేవేన స్తుతో బాలో ద్విబాహుకః ।
వసుదేవః కంసభయాద్యశోదాశయనే௨నయత్ ॥7॥

యశోదాబాలికాం గృహ్యా దేవకీశయనేఽ నయత్ ।
కంసో బాలధ్వనిం (శుత్వా తాం చిక్షేప శిలాతలే ॥8॥

నాలుగు చేతుల శ్రీహరి దేవకీ వసుదేవుల (ప్రార్థన ననుసరించి దేవకీదేవి అష్టమ గర్భాన రెండు చేతులతో (శావణకృష్ణపక్షం అష్టమి అర్ధరాత్రిలో జన్మించాడు. వసుదేవుడు కంసునకు భయపడి ఆ మగశిశువును యశోద (ప్రక్కలోను, యశోద శిశువును దేవకిపరుపుపైన పరుండబెట్టాడు. శిశువు ఏడుపు విన్న కంసుడు ఆ శిశువును రాతినేలకేసి కొట్టాడు.

వారితోఽపి స దేవక్యా మృత్యుర్గర్భోఽష్టమో మమ ।
(శుత్వాఽశరీరిణీం వాచమతో గర్భాంస్తు మారితాః ॥9॥

సా క్షిప్తా బాలికా కంసమాకాశస్థాఽబ్రవీదిదమ్ ॥10॥

దేవకీదేవి వారించిననూ కంసుడు ఆమె అష్టమగర్భము తనకు మృత్యువన్న అశరీరవాణి వాక్కు ననుసరించి (అంతకుముందు ఆమె గర్భమున జన్మించిన) శిశువులనందరినీ హతమార్చాడు. నేలపై పడవేసిన ఆడశిశువు ఆకాశముపైకెగసి కంసునితో ఇలా పలికింది.

కిం మయా క్షిప్తయా కంస జాతాం యస్త్వాం వధిష్యతి ।
సర్వస్వభూతో దేవానాం భూభారహరణాయ సః ॥11॥

'ఓ కంసుడా! నన్ను నేల పడవేసి ఏమి ప్రయోజనము? దేవతలకు సర్వస్వమయినవాడు జన్మించాడు. భూ భారమును తగ్గించడానికి అతడు నిన్ను వధిస్తాడు' అని.

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

ఇత్యుక్త్వా సా చ శుంభాదీన్హత్వా ఇంద్రేణ చ స్తుతా ।
ఆర్యా దుర్గా దేవగర్భా అంబికా భద్రకాల్యపి ॥12॥

భద్రా క్షేమ్యా క్షేమకరీ నైకబాహుర్నమామి తామ్ ।
(త్రిసంధ్యాం యః పఠేన్నామ సర్వకామాన్స చాప్నుయాత్ ॥13॥

ఇలా పలికిన ఆమె పూర్వము శుంభాదిరాక్షసులను సంహరించింది. ఆమెను దేవేంద్రుడు "ఆర్యా! దుర్గా! దేవగర్భా! అంబికా! భద్రకాళీ! భద్రా! క్షేమ్యా! క్షేమకరీ! అనేకబాహూ! నేను నీకు నమస్కరిస్తున్నాను. నీ నామములను త్రికాలములందు పఠించువాడు సమస్త కోరికలను పొందుతాడు" అని ప్రార్థించాడు.

కంసోఽపి పూతనాదీంశ్చ (ప్రేషయద్బాలనాశనే ।
యశోదాపతినందాయ వసుదేవేన చార్పితౌ ॥14॥

రక్షణాయ చ కంసాదేర్భీతేనైవ హి గోకులే ।
రామకృష్ణౌ చేరతుస్తౌ గోభిర్గోపాలకైః సహ ॥15॥

సర్వస్య జగతః పాలౌ గోపాలౌ తౌ బభూవతుః ।

(జన్మించిన) బాలుని సంహరించడానికి కంసుడు పూతనాది రాక్షసులను నియోగించాడు. వసుదేవుడు కంసునికి భయపడి రక్షణకోసం గోకులమునందలి యశోదాపతి అయిన నందుని చెంతకు బలరామకృష్ణులను పంపాడు. అక్కడ గోవులు, గోపాలకుల నడుమ వారు పెరగసాగారు. సకల విశ్వపాలకులైనవారు గోపాలకులైనారు.

కృష్ణశ్చోలూఖలే బద్ధో దామ్నా వ్యగ్రయశోదయా ॥16॥

యమలార్జునమధ్యేఽగాద్ భగ్నౌ చ యమలార్జునౌ ।

(చిలిపి పనులకు) విసుగెత్తిన యశోదచేత తాటితో రోటికి బంధించబడిన కృష్ణుడు రోటితోపాటు రెండు మద్ది చెట్లమధ్య వెళ్ళగా అవి రెండు కూలిపోయాయి.

పరివృత్తశ్చ శకటః పాదక్షేపాత్స్తనార్థినా ॥17॥

పూతనా స్తనపానేన సా హతా హంతుముద్యతా ।
వృందావనగతః కృష్ణః కాలియం యమునాహ్రదాత్ ॥18॥

జిత్వా నిఃసార్య చాబ్ధిస్థం చకార బలసంస్తుతః ।
క్షేమం తాలవనం చక్రే హత్వా ధేనుకగర్దభమ్ ॥19॥

కృష్ణుడు స్తనపానరతుడై కాలు విసిరి శకటాసురుని తలక్రిందలు చేశాడు. చంపుటకై ప్రయత్నించిన పూతనను స్తనపానముచేత సంహరించాడు. బృందావనము వెళ్ళిన కృష్ణుడు యమునానది మడుగున కాలీయుని జయించి అతనిని సముద్రానికి పరిమితము చేశాడు. బలరాముని అభిమతము ననుసరించి ధేనుక గర్దభాదిరాక్షసులను సంహరించి తాలవనమును సురక్షితమయిన వాసస్థానం చేశాడు.

అరిష్టవృషభం హత్వా కేశినం హయరూపిణమ్ ।
శక్రోత్సవం పరిత్యజ్య కారితాం గోత్రయజ్ఞకః ॥20॥

వృషభరూపమందున్న అరిష్టుని, గుర్రమురూపమునందున్న కేశిని సంహరించి శక్రోత్సవమును రద్దుపరిచి వైదికయాగకర్మలను పునరుద్ధరించాడు.

పర్వతం ధారయిత్వా చ శక్రాద్ వృష్టిర్నివారితా ।
నమస్కృతో మహేంద్రేణ గోవిందోఽథార్జునోఽర్పితః ॥21॥

(గోవర్ధన)పర్వతము నెత్తిపట్టి ఇంద్రుడు కురిపించిన వర్షము నుండి గోపాలురను రక్షించాడు. (వినయముతో) మహేంద్రుడు నమస్కరించి తన కుమారుడైన అర్జునుని గోవిందునికి అప్పగించినాడు.

ఇంద్రోత్సవస్తు తుష్టేన భూయః కృష్ణేన కారితః ।
రథస్థో మధురాం చాగాత్కంసోక్తాక్రూరసంస్తుతః ॥22॥

సంతసించిన కృష్ణుడు ఇంద్రోత్సవాలను యథావిధి జరుగునట్లు చేశాడు. కంసుడు పంపిన అక్రూరునిచే స్తుతించబడి, కృష్ణుడు రథముపై మధురను చేరాడు.

గోపీభిరనురక్తాభిః క్రీడితాభిర్నిరీక్షితః ।
రజకం చాప్రయచ్ఛన్తం హత్వా వస్త్రాణి సోఽగ్రహీత్ ॥23॥

అనురక్తులై అతనితో క్రీడించిన గోపికలనుండి శలవు తీసుకున్నాడు. (వస్త్రముల) అపహరించి అడిగినా ఇవ్వని రజకుని చంపి వస్త్రాలను తన వశము చేసుకున్నాడు.

సహ రామేణ మాలాభృన్మాలాకారే వరం దదౌ ।
దత్తానులేపనాం కుబ్జామృజుం చక్రేఽహనద్గజమ్ ॥
మత్తం కువలయాపీడం ద్వారి రంగం ప్రవిశ్య చ ॥24॥

కంసాదీనాం పశ్యతాం చ మంచస్థానే నియుద్ధకమ్ ॥25॥

చక్రే చాణూరమల్లేన ముష్టికేన బలోఽకరోత్ ।
చాణూరముష్టికౌ తాభ్యాం హతౌ మల్లౌ తథాఽపరే ॥26॥

బలరామునితో పాటు పుష్పమాలలను ధరించి మాలాకారునికి వరమిచ్చాడు. సుగంధలేపము నర్పించిన గూనిపడతికి గూనిని తొలగించాడు. రాజద్వారమున కువలయపీడనమను మదించిన ఏనుగును నేల కూల్చాడు. కంసాదులు చూచుచుండగనే సభాప్రాంగణములోనికి ప్రవేశించి చాణూరమల్లునితో మల్లయుద్ధం చేశాడు. బలరాముడు ముష్టికుడను రాక్షసునితో తలపడినాడు. ఇట్లు వారిరువురు చాణూర ముష్టులతో పాటు ఇతరులను కూడా సంహరించారు.

మధురాధిపతిం కంసం హత్వా తత్పితరం హరిః ।
చక్రే యాదవరాజానమస్తిప్రాప్తీ చ కంసగే ॥27॥

జరాసంధస్య తే పుత్ర్యౌ జరాసంధస్తదీరితః ।
చక్రే స మధురారోధం యాదవైర్యుయుధే శరైః ॥28॥

కృష్ణుడు మధురాధిపతి అయిన కంసుని సంహరించి అతని తండ్రిని యాదవులకు రాజును జేశాడు. కంసుని భార్యలయిన అస్తి, ప్రాప్తులు జరాసంధుని కుమార్తెలు. వారిచే ప్రేరేపించబడిన జరాసంధుడు మధురపై దండెత్తి వచ్చి బాణములతో యాదవులతో యుద్ధం చేశాడు.

రామకృష్ణౌ చ మధురాం త్యక్త్వా గోమంతమాగతౌ ।
జరాసంధం విజిత్యాఽఽజౌ పౌండ్రకం వాసుదేవకమ్ ॥29॥

దాంతో రామకృష్ణులు మధురనుండి గోమంతకము వచ్చి యుద్ధములో జరాసంధుణ్ణి, పౌండ్రకవాసుదేవుణ్ణి జయించారు.

పురీం తు ద్వారకాం కృత్వా న్యవసద్యాదవైర్వృతః ।
భౌమం తు నరకం హత్వా తేనానీతాశ్చ కన్యకాః ॥30॥

దేవగంధర్వయక్షాణాం తా ఉవాహ జనార్దనః ।
షోడశ స్త్రీసహస్రాణి రుక్మిణ్యాద్యాస్తథాఽష్ట చ ॥31॥

ద్వారకానగరాన్ని రాజధానిగా చేసుకుని రామకృష్ణులు యాదవులతో నివసించసాగారు. భయంకరుడైన నరకాసురుణ్ణి సంహరించి (అతనికి బంధీలుగా వున్న) దేవ-గంధర్వ-యక్ష కన్యలను విడిపించి పదునారు వేలమంది గోపికాస్త్రీలనూ రుక్మిణితోపాటు ఎనిమిదిమందినీ జనార్దనుడు పరిణయమాడాడు.

సత్యభామాసమాయుక్తో గరుడే నరకార్దనః ।
మణిశైలం సరలం చ ఇంద్రం జిత్వా హరిర్దివి ॥32॥

పారిజాతం సమానీయ సత్యభామా గృహేఽకరోత్ ।
సాందీపనేశ్చ శస్త్రాస్త్రం జ్ఞాత్వా తద్బాలకం దదౌ ॥33॥

నరకాసుర సంహారకుడైన కృష్ణుడు సత్యభామతో కలిసి గరుడునిపై నెక్కి ఇంద్రుని జయించి స్వర్గలోకము నుండి రత్నములతో నిండిన మణిపర్వతాన్ని, అలాగే పారిజాతవృక్షాన్నీ తీసుకువచ్చి సత్యభామ అంతఃపురంలో నాటాడు. సాందీపుని శిక్షణలో శస్త్రవిద్య నభ్యసించి మరణించిన అతని కుమారుని కానుకగా యిచ్చాడు.

జిత్వా పంచజనం దైత్యం యమేన చ సుపూజితః ।
అవధీత్కాలయవనం ముచుకుందేన పూజితః ॥34॥

పంచజనుడను రాక్షసుని వధించి యమునిచే పూజించబడినాడు. ముచుకుందుని చేత పూజించబడి కాలయవనుని చంపినాడు.

వసుదేవం దేవకీం చ భక్తవిప్రాంశ్చ సోఽర్చయత్ ।
రేవత్యాం బలభద్రాచ్చ జజ్ఞాతే నిషధోల్ముకౌ ॥35॥

తిరిగి నగరము చేరిన కృష్ణుడు దేవకీ వసుదేవులకు, విప్రులకు భక్తియుక్తులతో నమస్కరించి పూజించాడు. బలభద్రునికి రేవతీదేవి యందు నిషధ - ఉల్ముకులనే కుమారులు కలిగారు.

కృష్ణాత్సాంబో జాంబవత్యామన్యాస్వన్యేఽభవన్సుతాః ।
ప్రద్యుమ్నోఽభూచ్చ రుక్మిణ్యాం షష్ఠేఽహ్ని స హృతో బలాత్ ॥36॥

శంబరేణాంబుధౌ క్షిప్తో మత్స్యో జగ్రాహ ధీవరః ।
తం మత్స్యం శంబరాయాదాన్మాయావత్యై చ శంబరః ॥37॥

కృష్ణుడు జాంబవతియందు సాంబుణ్ణీ, ఇతర భార్యలవలన అనేకమంది సంతతిని పొందాడు. అలాగే రుక్మిణివలన ప్రద్యుమ్నుడు జన్మించాడు. ఆ శిశువు శంబరుడనే రాక్షసునిచేత ఆరవ రోజున బలత్కారంగా

అపహరించబడి సముద్రములో పడవేయబడినాడు. ఆ శిశువునొక చేప మ్రింగింది. ఆ చేపనొక జాలరి పట్టి శంబరుని కిచ్చాడు. శంబరుడు దానిని మాయావతికిచ్చాడు.

మాయావతీ మత్స్యమధ్యే దృష్ట్వా స్వం పతిమాదరాత్ ।
పుపోష సా తం చోవాచ రతిస్తేఽహం పతిర్మమ ॥38॥

కామస్త్వం శంభునాఽనంగః కృతోఽహం శంబరేణ చ ।
హృతా న తస్య పత్నీ త్వం మాయాజ్ఞః శంబరం జహి ॥39॥

మాయావతి చేపకడుపున తన పతిని చూసి ఆదరముతో పోషించుచు ఇతనితో "నేను నీ భార్యనైన రతిని. నీవు నా పతివి. మన్మథుడవైన నిన్ను పరమేశ్వరుడు అనంగునిగా చేసినాడు. నేను శంబరుని చేత అపహరించబడినాను. నేనతని భార్యను కాను. మాయలు తెలిసిన నీవు శంబరుని సంహరించుము" అని పలికింది.

తచ్ఛ్రుత్వా శంబరం హత్వా ప్రద్యుమ్నం సహ భార్యయా ।
మాయావత్యా యయౌ కృష్ణం కృష్ణో హృష్టోఽథ రుక్మిణీ ॥40॥

దీనిని విన్న ప్రద్యుమ్నుడు శంబరుని సంహరించి భార్య అయిన మాయావతితోపాటు కృష్ణుని చెంతకు చేరాడు. అతనిని చూచి రుక్మిణీశ్రీకృష్ణులు సంతసించారు.

ప్రద్యుమ్నాదనిరుద్ధోఽభూదుషాపతిరుదారధీః ।
బాణో బలిసుతస్తస్య సుతోషా శోణితం పురమ్ ॥41॥

ప్రద్యుమ్ననకు, ఉదారబుద్ధి మరియు ఉషకు కాబోయే భర్త అయిన అనిరుద్ధుడు జన్మించాడు. బలికుమారుడు బాణుడు. అతనికి ఉష అనే కూతురు, శోణితపురమనే అందమైన నగరముండేది.

తపసా శివపుత్రోఽభూన్మయూరధ్వజపాతతః ।
యుద్ధం ప్రాప్స్యసి బాణ త్వం బాణం తుష్టః శివోఽభ్యధాత్ ॥42॥

తన తపస్సుతో శివపుత్రుడనిపించుకొన్న బాణునితో శివుడు అతనితో 'బాణుడా! ఈ మయూరధ్వజము నేలకొరిగినపుడు నీవు యుద్ధము చేయవలసివచ్చును' అని చెప్పి అంతర్ధానమైనాడు.

శివేన క్రీడతీం గౌరీం దృష్ట్వోషా సస్పృహా పతౌ ।
తామాహ గౌరీ భర్తా తే నిశి స్వప్నే తు దర్శనాత్ ॥43॥

వైశాఖమాసద్వాదశ్యాం పుమాన్భర్తా భవిష్యతి ।
గౌర్యుక్తా హర్షితా చోషా గృహే సుప్తా దదర్శ తత్ ॥44॥

శివునితో క్రీడించుచున్న గౌరిని చూసి ఉష భర్తపట్ల అభిలాషను పెంచుకొన్నది. అపుడు గౌరి 'వైశాఖమాస ద్వాదశితిథి రాత్రి నీకు కలలో కనిపించు పురుషుడే భర్త అవుతాడు' అని చెప్పగా సంతసించిన ఉష తన మందిరమున నిదురించుచూ స్వప్నమున తన భర్తను చూసింది.

ఆత్మనా సంగతం జ్ఞాత్వా తత్సఖ్యా చిత్రలేఖయా ।
లిఖితాద్వై చిత్రపటాదనిరుద్ధం సమానయత్ ॥45॥

కృష్ణపౌత్రం ద్వారకాతో దుహిత్రా బాణమంత్రిణః ।
కుంభాండస్యానిరుద్ధోఽగాద్రరామ హ్యుషయా సహ ॥46॥

(అతడు) తనతో సంగమించినట్టుగా తెలుసుకున్న ఉష, తన చెలికత్తె (బాణుని మంత్రి కుంభాండుని కూతురు అయిన) చిత్రలేఖ ద్వారా అతని బొమ్మను చిత్రఫలకమున చిత్రించి దానితో కృష్ణుడి మనుమడైన అనిరుద్ధుని ద్వారకనుండి రప్పించుకుని అతనితో చాలకాలము సుఖించింది.

బాణధ్వజస్య సమ్పాతో రక్షిభిః స నివేదితః ।
అనిరుద్ధస్య బాణేన యుద్ధమాసీత్సుదారుణమ్ ॥47॥

బాణుని రక్షకభటులు మయూరధ్వజపతన విషయమును అతనికి తెలియచేశారు. బాణ అనిరుద్ధుల నడుమ భయంకరమైన యుద్ధము జరిగింది.

శ్రుత్వా తు నారదాత్కృష్ణః ప్రద్యుమ్నబలభద్రవాన్ ।
గరుడస్థోఽథ జిత్వాఽగ్నీన్జ్వరం మాహేశ్వరం తథా ॥48॥

నారదుని ద్వారా విషయము తెలుసుకున్న కృష్ణుడు ప్రద్యుమ్న బలభద్రులతో కలిసి గరుడునిపై యుద్ధభూమికి చేరి అగ్నిజ్వాలనీ, శివజ్వరాన్నీ జయించాడు.

హరిశంకరయోర్యుద్ధం బభూవాథ శరాశరి ।
నందివినాయకస్కందముఖ్యాస్తార్క్ష్యాదిభిర్జితాః ॥49॥

హరిశంకరుల నడుమ జరిగిన సమరము బాణప్రతిబాణాలతో సాగింది. గరుడాదులు నంది, వినాయక, స్కందాది ప్రముఖులను ఓడించారు.

జృంభితే శంకరే సుప్తే జృంభణాస్త్రేణ విష్ణునా ।
ఛిన్నం సహస్రం బాహూనాం రుద్రేణాభయమర్థితమ్ ॥50॥

విష్ణునా జీవితో బాణో ద్విబాహుః ప్రాబ్రవీచ్ఛివమ్ ॥51॥

జృంభణాస్త్ర ప్రభావం చేత శివుడు నిదురతో ఆవలించగా విష్ణువు బాణుని వేయి చేతులను ఖండించాడు. బాణుడు శివుని శరణు వేడగా విష్ణువు బాణుని రెండు చేతులను మాత్రముంచి శివునితో ఇట్లన్నాడు.

కృష్ణ ఉవాచ - కృష్ణుడు చెప్పసాగాడు.

త్వయా యదభయం దత్తం బాణస్యాస్య మయాఽపి తత్ ।
ఆవయోర్నాస్తి భేదో వై భేదీ నరకమాప్నుయాత్ ॥52॥

నీవు బాణునకు అభయమిచ్చుట వలన నేనునూ అతనికి అభయమిచ్చుచున్నాను. మన మధ్య ఎటువంటి భేదము లేదు. భేదమున్నదనువాడు నరకానికి వెళతాడు.

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

శివాద్యైః పూజితో విష్ణుః సానిరుద్ధ ఉషాదియుక్ ।
ద్వారకాం తు గతో రేమే ఉగ్రసేనాదియాదవైః ॥53॥

శంకరాదులతో పూజించబడిన కృష్ణుడు ఉషానిరుద్ధులతో పాటు ద్వారకను చేరి ఉగ్రసేనాది యాదవులతోపాటు సుఖంగా కాలం గడిపాడు.

అనిరుద్ధాత్మజో వజ్రో మార్కండేయాత్తు సర్వవిత్ ।
బలభద్రః ప్రలంబఘ్నో యమునాకర్షణోఽభవత్ ॥54॥

ద్వివిదస్య కపేర్భేత్తా కౌరవోన్మాదనాశనః ।

అనిరుద్ధుని కుమారుడైన వజ్రుడు, మార్కండేయమహర్షి ద్వారా సర్వవిద్యలను నేర్చుకున్నాడు. ప్రలంబుడనే రాక్షసుని సంహరించి, ద్వివిదుడనే కపినాయకుని ఓడించి, కౌరవుల అహంకార నాశకుడయిన బలభద్రుడు యమునానది గతిని తన నాగలితో మార్చాడు.

హరీ రేమేఽనేకమూర్తీ రుక్మిణ్యాదిభిరీశ్వరః ॥55॥

పుత్రానుత్పాదయామాస త్వసంఖ్యాతాన్స యాదవాన్ ।
హరివంశం పఠేద్యస్తు ప్రాప్తకామో హరిం వ్రజేత్ ॥56॥

శ్రీహరి వివిధ అవతారాలతో రుక్మిణీ మొదలైన భార్యలతో సుఖిస్తూ, వారి ద్వారా అనేకమంది యాదవ పుత్రులను పొందాడు. ఈ హరివంశమును పఠించినవాడు తన కోరికలను సిద్ధింప చేసుకొని చివరికి శ్రీహరినే చేరుకుంటాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే హరివంశో నామ ద్వాదశోఽధ్యాయః ॥12॥

అగ్నిమహాపురాణంలో హరివంశమనే పంద్రెండవ అధ్యాయం సమాప్తం.

త్రయోదశోఽధ్యాయః - పదమూడవ అధ్యాయం

భారతాఖ్యానమ్ - భారతాఖ్యానం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

భారతం సంప్రవక్ష్యామి కృష్ణమాహాత్మ్యలక్షణమ్ ।
భూభారమహరద్విష్ణుర్నిమిత్తీకృత్య పాండవాన్ ॥1॥

కృష్ణుని ప్రాశస్త్య నిరూపణం కోసం భారతాన్ని చెబుతాను ఆలకించండి. పాండవులను నిమిత్తం చేసుకొని విష్ణువు భూదేవి భారాన్ని తగ్గించాడు.

విష్ణునాభ్యబ్జజో బ్రహ్మా బ్రహ్మపుత్రోఽత్రిరత్రితః ।
సోమః సోమాద్ బుధస్తస్మాదైల ఆసీత్పురూరవాః ॥2॥

తస్మాదాయుస్తతో రాజా నహుషోఽతో యయాతికః ।
తతః పురుస్తస్య వంశే భరతోఽథ నృపః కురుః ॥3॥

విష్ణువు నాభికమలం నుండి బ్రహ్మపుట్టాడు. బ్రహ్మ కుమారుడు అత్రి. అత్రికుమారుడు సోముడు. సోముని కుమారుడు బుధుడు. అతని కుమారుడు ఐలుడు, ఐలుని కుమారుడు పురూరవుడు. అతనికి ఆయువు, ఆయువుకు నహుషుడు, నహుషునకు యయాతి, యయాతికి పురువు, పురువువంశమున భరతుడూ జన్మించారు. ఆ భరతుని కుమారుడు కురురాజు.

తద్వంశే శంతనుస్తస్మాద్ భీష్మో గంగాసుతోఽనుజౌ ।
చిత్రాంగదో విచిత్రశ్చ సత్యవత్యాం చ శంతనోః ॥4॥

కురువంశమున శంతనుడు పుట్టాడు. శంతనునకు గంగాదేవి వలన భీష్ముడు, సత్యవతీదేవి వలన చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు అనే కుమారులు జన్మించారు.

స్వర్గం గతే శంతనౌ చ భీష్మో భార్యావివర్జితః ।
అపాలయద్ భ్రాతృరాజ్యం బాలశ్చిత్రాంగదో హతః ॥5॥

చిత్రాంగదేన ద్వే కన్యే కాశిరాజస్య చాంబికా ।
అంబాలికా చ భీష్మేణ ఆనీతే విజితారిణా ॥6॥

భార్యే విచిత్రవీర్యస్య యక్ష్మణా స దివం గతః ।
సత్యవత్యా హ్యనుమతాదంబికాయాం నృపోఽభవత్ ॥7॥

ధృతరాష్ట్రోఽంబాలికాయాం పాండుశ్చ వ్యాసతః సుతః ।
గాంధార్యాం ధృతరాష్ట్రాచ్చ దుర్యోధనముఖం శతమ్ ॥8॥

శంతనుడు స్వర్గస్థుడుకాగా, భీష్ముడు బ్రహ్మచారిగా వుండి సోదరుల రాజ్యాన్ని పాలించాడు. చిత్రాంగదుడనే యక్షునిచేత బాలుడైన చిత్రాంగదుడు చంపబడినాడు. శత్రువులను జయించిన భీష్ముడు కాశిరాజు కుమార్తెలయిన అంబిక, అంబాలికలను దెచ్చి విచిత్రవీర్యునకు పెళ్ళి చేశాడు. విచిత్రవీర్యుడు క్షయవ్యాధితో మరణించాడు. సత్యవతి అనుమతితో వ్యాసుని వలన అంబికకు జన్మించిన ధృతరాష్ట్రుడు రాజయ్యాడు. వ్యాసునివలన అంబాలికకు పాండురాజు జన్మించాడు. ధృతరాష్ట్రుడు గాంధారివలన దుర్యోధనాది వందమంది కుమారులను పొందాడు.

శతశృంగాశ్రమపదే భార్యాయోగాదథో మృతః ।
ఋషిశాపాత్తతో ధర్మాత్కుంత్యాం పాండోర్యుధిష్ఠిరః ॥9॥

వాతాద్భీమోఽర్జునః శక్రాన్మాద్ర్యామశ్వికుమారతః ।
నకులః సహదేవశ్చ పాండుర్మాద్రీయుతో మృతః ॥10॥

శతశృంగాశ్రమంలో పాండురాజు భార్యసంగమంవల్ల మరణిస్తాడని శపించబడతాడు. అందువలన పాండురాజు, మొదటి భార్య కుంతీదేవియందు యమధర్మరాజువల్ల యుధిష్ఠిరుని, వాయుదేవునివలన భీముని, దేవేంద్రుని వలన అర్జునుని, రెండవభార్య అయిన మాద్రియందు అశ్వినీకుమారుల వలన నకుల సహదేవులను పుత్రులుగా పొందాడు. ఆ తరువాత మాద్రితో సంగమించి మరణించాడు.

కర్ణః కుంత్యాం హి కన్యాయాం జాతో దుర్యోధనాశ్రితః ।
కురుపాండవయోర్వైరం దైవయోగాద్ బభూవ హ ॥11॥

కన్య అయిన కుంతికి జన్మించిన కర్ణుడు దుర్యోధను నాశ్రయించాడు. దైవయోగము వలన కురుపాండవుల నడుమ శత్రుత్వమేర్పడింది.

దుర్యోధనో జతుగృహే పాండవానదహత్కుధీః ।
దగ్ధాగారాద్వినిష్క్రాంతా మాతృషష్ఠాస్తు పాండవాః ॥12॥

దుష్టబుద్ధి అయిన దుర్యోధనుడు పాండవులను లక్కయింటిలో వుంచి నిప్పుపెట్టాడు. కాలుతున్న ఇంటిలోనుండి తల్లితో పాటు పాండవులు బయటపడినారు.

తతస్త ఏకచక్రాయాం బ్రాహ్మణస్య నివేశనే ।
మునివేషాః స్థితాః సర్వే నిహత్య బకరాక్షసమ్ ॥13॥

తరువాత ఏకచక్రపురంలో బ్రాహ్మణుని ఇంట మునికుమారులవేషములో వుండి బకుడనే రాక్షసుని సంహరించారు.

యయుః పాంచాలవిషయం ద్రౌపద్యాస్తే స్వయంవరే ।
సంప్రాప్తా బహువేషేణ ద్రౌపదీ పంచపాండవైః ॥14॥

తరువాత వారు ద్రౌపదీస్వయంవరానికి పాంచాలరాజ్యం వెళ్ళారు. అక్కడ బహురూపవతి ఐన ద్రౌపదీదేవి పంచపాండవులను భర్తలుగా పొందింది.

అర్ధరాజ్యం పునః ప్రాప్తా జ్ఞాతా దుర్యోధనాదిభిః ।
గాణ్డీవం చ ధనుర్దివ్యం పావకాద్రథముత్తమమ్ ॥15॥

సారథిం చార్జునః సంఖ్యే కృష్ణమక్షయ్యసాయకాన్ ।
బ్రహ్మాస్త్రాదీంస్తథా ద్రోణాత్సర్వే సర్వవిశారదాః ॥16॥

దుర్యోధనాదుల చేత గుర్తించబడిన పాండవులు తమ అర్ధరాజ్యాన్ని మరలా పొందారు. అర్జునుడు అగ్నిదేవుని నుండి ఉత్తమమైన రథాన్ని, గాండీవమనే దివ్యమైన ధనువును, యుద్ధసమయమున సారథిగా కృష్ణుని సంపాదించుకున్నాడు. అదేవిధంగా పాండవులందరూ ద్రోణుని ద్వారా బ్రహ్మాస్త్రాది అక్షయతూణీరాలను పొంది సర్వవిద్యాపారంగతులయ్యారు.

కృష్ణేన సోఽర్జునో వహ్నిం ఖాండవే సమతర్పయత్ ।
ఇంద్రవృష్టిం వారయంశ్చ శరబంధేన పాండవః ॥17॥

కృష్ణుని సాయముతో అర్జునుడు ఖాండవవనాన్ని అగ్నిదేవునికి ఆహుతి చేశాడు. అగ్నినార్పడానికి ఇంద్రుడు కురిపించిన వర్షాన్ని తన శరబంధాలతో అడ్డుకున్నాడు.

జితా దిశః పాండవైస్తు రాజ్యం చక్రే యుధిష్ఠిరః ।
బహుస్వర్ణం రాజసూయం న సేహే తత్సుయోధనః ॥18॥

అన్నిదిక్కులు జయించి రాజ్యమునేలిన పాండుపుత్రుడయిన యుధిష్ఠిరుడు అతిస్వర్ణవ్యయంతో కూడుకున్న రాజసూయయాగాన్ని నిర్వహించాడు. దానిని సుయోధనుడు సహించలేకపోయాడు.

భ్రాత్రా దుఃశాసనేనోక్తాః కర్ణేన ప్రాప్తభూతినా ।
ద్యూతకార్యే శకునినా ద్యూతేన స యుధిష్ఠిరమ్ ॥19॥

అజయత్తస్య రాజ్యం చ సభాస్థో మాయయా హసన్ ।
జితో యుధిష్ఠిరో భ్రాతృయుక్తశ్చారణ్యకం యయౌ ॥20॥

దుర్యోధనుడు తమ్ముడయిన దుశ్శాసనుని మాటలవలనను, తన ద్వారా ఐశ్వర్యమును పొందిన కర్ణుని చేతను, మాయాద్యూతకర్త అయిన శకునివలనను యుధిష్ఠిరుని సభాసదుల నడుమ మాయా జూదములో ఓడించి అతని రాజ్యాన్ని జయించాడు. పరాజితుడైన యుధిష్ఠిరుడు సోదరులతోపాటు అరణ్యవాసానికి వెళ్లాడు.

వనే ద్వాదశ వర్షాణి ప్రతిజ్ఞాతాని సోఽనయత్ ।
అష్టాశీతిసహస్రాణి భోజయన్ పూర్వవద్ ద్విజాన్ ॥21॥

ఇచ్చిన మాటప్రకారం యుధిష్ఠిరుడు యథావిధి ఎనబది ఎనిమిది వేల మంది బ్రాహ్మణులకు భోజనాదులతో సంతోష పరచుచు పంద్రెండేళ్ళు వనవాసం చేశాడు.

స ధౌమ్యో ద్రౌపదీషష్ఠస్తతః ప్రాగాద్విరాటకమ్ ।
కంకో ద్విజో హ్యవిజ్ఞాతో రాజా భీమోऽథ సూపకృత్ ॥22॥

బృహన్నలాऽర్జునో భార్యా సైరంధ్రీ యమజౌ తథా ।
అన్యనామ్నా భీమసేనః కీచకం చావధీన్నిశి ॥23॥

ద్రౌపదీం హర్తుకామం తమర్జునశ్చాజయత్కురూన్ ।
కుర్వతో గోగ్రహాదీంశ్చ తైర్జ్ఞాతా పాండవా అథ ॥24॥

ద్రౌపదితో పాటు పాండవులు విరాటనగరాన్ని ప్రవేశించారు. ఇతరులు గుర్తించనటుల రాజైన ధర్మజుడు కంకుడను బ్రాహ్మణుడుగాను, భీముడు వంటలవానిగాను, అర్జునుడు బృహన్నలగాను, ద్రౌపది సైరంధ్రిగాను కవలలైన నకులసహదేవులు మారుపేర్లతో విరాటుని కొలువున చేరారు. ద్రౌపదిని చెరబెట్టనెంచిన కీచకుని భీముడు అర్ధరాత్రి సమయాన సంహరించాడు. గోగ్రహణమునకు ప్రయత్నించిన కౌరవులను జయించి అర్జునుడు వారిచేత గుర్తించబడినాడు.

సుభద్రా కృష్ణభగినీ అర్జునాత్సమజీజనమ్ ।
అభిమన్యుం దదౌ తస్మై విరాటశ్చోత్తరాం సుతామ్ ॥25॥

కృష్ణుని చెల్లెలయిన సుభద్ర అర్జునునివలన అభిమన్యుని కన్నది. అతనికి విరాటరాజు తన కూతురు ఉత్తరనిచ్చి పెళ్ళిచేశాడు.

సప్తాక్షౌహిణీశ ఆసీద్ధర్మరాజో రణాయ సః ।
కృష్ణో దూతోऽబ్రవీద్గత్వా దుర్యోధనమమర్షణమ్ ॥
ఏకాదశాక్షౌహిణీశం నృపం దుర్యోధనం తదా ॥26॥

యుధిష్ఠిరాయార్ధరాజ్యం దేహి గ్రామాంశ్చ పంచ వా ।
యుధ్యస్వ వా వచః శ్రుత్వా కృష్ణమాహ సుయోధనః ॥27॥

యుద్ధమునకై ధర్మరాజు ఏడు అక్షౌహిణీల సైన్యాన్ని సమీకరించుకున్నాడు. పదకొండు అక్షౌహిణుల సైన్యమున కధిపతిగా ఎదురులేని సుయోధనుని సముఖమునకు దూతగా వెళ్ళిన కృష్ణుడు, యుధిష్ఠిరునకు అర్ధరాజ్యమును గాని లేదా అయిదు గ్రామములను గాని ఇవ్వమని లేదా యుద్ధమునకు సిద్ధము కమ్మని చెప్పగా సుయోధనుడు కృష్ణునితో ఇలా అన్నాడు.

సుయోధన ఉవాచ – సుయోధనుడు అన్నాడు.

భూసూచ్యగ్రం న దాస్యామి యోత్స్యే సంగ్రహణోద్యతః ॥28॥

'సూదిమొన మోపునంత భూభాగమును కూడా ఇవ్వను. రణోత్సాహముతో వారితో యుద్ధమునకు సిద్ధము' అన్నాడు.

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

విశ్వరూపం దర్శయిత్వా అధృష్యం విదురార్చితః ।
ప్రాగాద్యుధిష్ఠిరం ప్రాహ యోధయైనం సుయోధనమ్ ॥29॥

(అక్కడి వారికి) అసదృశమయిన తన విశ్వరూపమును ప్రదర్శించి విదురుని పూజలందుకుని కృష్ణుడు యుధిష్ఠిరుని సమీపించి సుయోధనునితో యుద్ధమునకు సన్నద్ధుడవు కమ్మని చెప్పాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఆదిపర్వాదిభారతాఖ్యానం నామ త్రయోదశోఽధ్యాయః ॥13॥

అగ్నిమహాపురాణంలో ఆదిపర్వముతో ఆరంభమగు భారతాఖ్యానమనే
పదమూడవ అధ్యాయం సమాప్తం.

卐 卐 卐

చతుర్దశోఽధ్యాయః – పదునాల్గవ అధ్యాయం

భారతాఖ్యానే కురుపాండవసంగ్రామవర్ణనమ్ – మహాభారతమున కురుపాండవసంగ్రామం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

యౌధిష్ఠిరీ దౌర్యోధనీ కురుక్షేత్రం యయౌ చమూః ।
భీష్మద్రోణాదికాన్దృష్ట్వా నాయుధ్యత గురూనితి ॥1॥

పార్థం హ్యువాచ భగవానశోచ్యా భీష్మముఖ్యకాః ।
శరీరాణి వినాశీని న శరీరీ వినశ్యతి ॥2॥

యుధిష్ఠిరుని దుర్యోధనుని ఇరుసైన్యాలు కురుక్షేత్రం చేరుకున్నాయి. భీష్మద్రోణాదులను చూసి పెద్దలతో యుద్ధం చేయుట కిష్టపడని అర్జునునితో కృష్ణుడిలా చెప్పాడు. భీష్మాది ప్రముఖుల గురించి శోకింప పనిలేదు. శరీరములు నశిస్తాయి. శరీరి (ఆత్మ) నశించదు.

అయమాత్మా పరం బ్రహ్మ అహం బ్రహ్మాస్మి విద్ధి తమ్ ।
సిద్ధ్యసిద్ధ్యోః సమో యోగీ రాజధర్మం ప్రపాలయ ॥3॥

'ఈ ఆత్మయే పరబ్రహ్మము', 'నేనే పరబ్రహ్మమును' అని తెలుసుకొనుము. జయాపజయములందు సమానదృష్టిని కలిగి యోగివై రాజధర్మమును అనుసరించుము అని.

కృష్ణోక్తోఽథార్జునోఽయుధ్యద్రథస్థో వాద్యశబ్దవాన్ ।
భీష్మః సేనాపతిరభూదాదౌ దుర్యోధనే బలే ॥4॥

పాండవానాం శిఖండీ చ తయోర్యుద్ధం బభూవ హ ।

కృష్ణోపదేశము ననుసరించి అర్జునుడు రథము నెక్కి రణశంఖము పూరించాడు. దుర్యోధనుని సైన్యానికి భీష్ముడు, పాండవులసైన్యానికి శిఖండి తొలి సేనాపతులుగా సమరమారంభమైనది.

ధార్తరాష్ట్రాః పాండవాంశ్చ జఘ్నుర్యుద్ధే సభీష్మకాః ॥5॥

ధార్తరాష్ట్రాంశ్శిఖండ్యాద్యాః పాండవా జఘ్నురాహవే ।
దేవాసురసమం యుద్ధం కురుపాండవసేనయోః ॥6॥

బభూవ ఖస్థదేవానాం పశ్యతాం ప్రీతివర్ధనమ్ ।

భీష్మాదుల బలముతో కౌరవులు పాండవసైన్యాన్ని, శిఖండి నాయకత్వములో పాండవులు కౌరవసైన్యాన్ని యుద్ధరంగంలో సంహరించారు. దేవాసురసంగ్రామం లాగా కురుపాండవ సేనల నడుమ సాగినయుద్ధం ఆకాశమునుండి చూస్తున్న దేవతలను ఎంతగానో అలరించింది.

భీష్మోஉస్త్రైః పాండవం సైన్యం దశాహోభిర్న్యపాతయత్ ॥7॥

దశమే హ్యర్జునో బాణైర్భీష్మం వీరం వవర్ష హ ।
శిఖండీ ద్రుపదోక్తోஉస్త్రైర్వవర్ష జలదో యథా ॥8॥

తొలి పదిరోజులు పాండవసైన్యాన్ని భీష్ముడు తన అస్త్రపాటవంతో నిలవరించాడు. పదవ రోజు అర్జునుడు భీష్మునిపై తన శరవర్షాన్ని కురిపించాడు. ద్రుపదుని ప్రేరణతో శిఖండి మేఘం లాగా అస్త్రవర్షాన్ని కురిపించాడు.

హస్త్యశ్వరథపాదాతమన్యోన్యాస్త్రనిపాతితమ్ ।
భీష్మః స్వచ్ఛందమృత్యుశ్చ యుద్ధమార్గం ప్రదర్శ్య చ ॥9॥

వసూక్తో వసులోకాయ శరశయ్యాగతః స్థితః ।
ఉత్తరాయణమీక్షంశ్చ ధ్యాయన్ విష్ణుం స్తువన్ స్థితః ॥10॥

ఇరువర్గాలకి చెందిన గజ-తురగ-రథ-పదాతిదళాలు పరస్పరం వారి వారి ఆయుధాలనుపయోగించి భయంకరంగా పోరాడాయి. యుద్ధమార్గాన్ని చూపించి వసువుచేత వసులోకానికి ఆహ్వానించబడిన మరియు స్వేచ్ఛామృతుడయిన భీష్ముడు శరశయ్యాగతుడై ఉత్తరాయణ పుణ్యకాలమునకై ఎదురుచూచుచు విష్ణువును ధ్యానిస్తూ ఉండిపోయాడు.

దుర్యోధనే తు శోకార్తే ద్రోణః సేనాపతిస్త్వభూత్ ।
పాండవే హర్షితే సైన్యే ధృష్టద్యుమ్నశ్చమూపతిః ॥11॥

దుర్యోధనుడు దుఃఖార్తుడు కాగా ద్రోణుడు సేనాధిపతి అయ్యాడు. సంతోషించిన పాండవసైన్యానికి ధృష్టద్యుమ్నుడు సేనాపతి అయ్యాడు.

తయోర్యుద్ధం బభూవోగ్రం యమరాష్ట్రవివర్ధనమ్ ।
విరాటద్రుపదాద్యాశ్చ నిమగ్నా ద్రోణసాగరే ॥12॥

వారి నడుమ జరిగిన తీవ్రమైనయుద్ధం యమలోకపు పరిధులను పెంచింది. ద్రోణసాగరంలో విరాట ద్రుపదాదులు మునిగిపోయారు.

దౌర్యోధనీ మహాసేనా హస్త్యశ్వరథపత్తినీ ।
ధృష్టద్యుమ్నాద్ధి పతితా ద్రోణః కాల ఇవాబభౌ ॥13॥

దుర్యోధనుని గజ-తురగ-రథ-పదాతిదళ మహాసేనను ధృష్టద్యుమ్నుడు చిత్తుచేయగా ద్రోణుడు కాలయముడైనాడు.

హతోஉశ్వత్థామా వేత్యుక్తో ద్రోణః శస్త్రాణి చాత్యజత్ ।
ధృష్టద్యుమ్నశరాక్రాంతః పతితః స మహీతలే ॥
పంచమేஉహని దుర్ధర్షః సర్వక్షత్రం ప్రమథ్య చ ॥14॥

'అశ్వత్థామ హతుడైనాడు' అన్న మాటను విన్న ద్రోణుడు అస్త్రములు త్యజించాడు. ఎదిరింప శక్యంగాని ద్రోణుడు సర్వక్షత్రియులను సంహరించి, అయిదవ దినమున ధృష్టద్యుమ్నుని బాణమునకు నేలకొరిగాడు.

దుర్యోధనే తు శోకార్తే కర్ణః సేనాపతిస్త్వభూత్ ॥15॥

అర్జునః పాండవానాం చ తయోర్యుద్ధం బభూవ హ ।
శస్త్రాశస్త్రి మహారౌద్రం దేవాసురరణోపమమ్ ॥16॥

శోకార్తుడైన సుయోధనుడు కర్ణుని సేనాపతిని చేశాడు. అర్జునుడు పాండవసేనాని అయ్యాడు. వారి శస్త్రాస్త్రసంధానముతో సాగిన భయంకరమైన యుద్ధం దేవాసురసంగ్రామాన్ని తలపించింది.

కర్ణార్జునాఖ్యే సంగ్రామే కర్ణోఽరీనవధీచ్ఛరైః ।
ద్వితీయేఽహని కర్ణస్తు అర్జునేన నిపాతితః ॥17॥

కర్ణార్జునుల సమరంలో కర్ణుడు శత్రు సైన్యాన్ని తన బాణాలతో నేలకూల్చాడు. రెండవరోజున అర్జునునిచేతిలో కర్ణుడు అసువులు బాసాడు.

శల్యో దినార్ధం యుయుధే హ్యవధీత్తం యుధిష్ఠిరః ।
యుయుధే భీమసేనేన హతః సైన్యః సుయోధనః ॥18॥

బహూన్ హత్వా నరాదీంశ్చ భీమసేనమథాఽద్రవత్ ।
గదయా ప్రహరంతం తు భీమస్తం తు వ్యపాతయత్ ॥19॥

గదయాఽన్యానుజాంస్తస్య తస్మిన్నష్టాదశేఽహని ।
రాత్రౌ సుషుప్తం చ బలం పాండవానాం న్యపాతయత్ ॥20॥

అక్షౌహిణీప్రమాణం తు అశ్వత్థామా మహాబలః ।
ద్రౌపదేయాంశ్చ పాంచాలాన్ ధృష్టద్యుమ్నం చ సోఽవధీత్ ॥21॥

అర్ధరోజు పోరాడిన శల్యుని యుధిష్ఠిరుడు చంపివేశాడు. తర్వాత భీమసేనునిచేత సుయోధనునిసేన చంపబడింది. దుర్యోధనుడు అనేకమంది సైనికులను చంపి భీమునిపై పడినాడు. గదతో తలపడిన సుయోధనుని అతని ఇతర తమ్ముళ్ళను భీముడు పదునెనిమిదవ దినమున గదాఘాతానికి గురిచేశాడు. మహాపరాక్రమశాలి అయిన అశ్వత్థాముడు రాత్రి నిదురలోనున్న పాండవుల అక్షౌహిణీ ప్రమాణముగల సేనను, ద్రౌపది కుమారులను, పాంచాల రాజకుమారులను, ధృష్టద్యుమ్నుని హతమార్చాడు.

పుత్రహీనాం ద్రౌపదీం తాం రుదతీమర్జునస్తతః ।
శిరోమణిం తు జగ్రాహ ఐషీకాస్త్రేణ తస్య చ ॥22॥

పుత్రశోకంతో విలపిస్తున్న ద్రౌపదిని అర్జునుడు తన ఐషీకాస్త్రముతో అశ్వత్థాముని శిరోమణిని తొలగించి సాంత్వనపరిచాడు.

అశ్వత్థామాస్త్రనిర్దగ్ధం జీవయామాస వై హరిః ।
ఉత్తరాయాస్తతో గర్భం స పరీక్షిదభూన్నృపః ॥23॥

అశ్వత్థాముని అస్త్రాలకు గురియైన వారందరినీ కృష్ణుడు పునరుజ్జీవింపజేశాడు. అలాగే ఉత్తర గర్భమునందున్న పిండశిశువు ఆ తరువాత పరీక్షిన్మహారాజు అయింది.

కృతవర్మా కృపో ద్రౌణిస్త్రయో ముక్తాస్తతో రణాత్ ।
పాండవాః సాత్యకిః కృష్ణః సప్త ముక్తా న చాపరే ॥24॥

(కౌరవపక్షమున) కృతవర్మ, కృపాచార్యుడు, అశ్వత్థామ ముగ్గురు మాత్రమే యుద్ధము తరువాత మిగిలారు. పాండవపక్షమున పాండవులు, సాత్యకి, కృష్ణుడు ఈ ఏడుగురు తప్ప మరి ఎవ్వరూ మిగులలేదు.

స్త్రియశ్చార్తాః సమాశ్వాస్య భీమాద్యైః స యుధిష్ఠిరః ।
సంస్కృత్య ప్రహతాన్ వీరాన్ దత్తోదకధనాదికః ॥25॥

దుఃఖితులైన అంతఃపురస్త్రీలను సమాశ్వాసము చేసిన ధర్మరాజు భీమాదులతో కలిసి యుద్ధమున మరణించిన వీరులందరికీ ప్రేతకార్యాలను నిర్వహించి, తిలోదకాలనిచ్చి ధనదానాదికర్మలను నిర్వహించాడు.

భీష్మాచ్ఛాంతనవాచ్ఛ్రుత్వా ధర్మాన్సర్వాంశ్చ శాంతిదాన్ ।
రాజధర్మాన్ మోక్షధర్మాన్ దానధరాన్ నృపోఽభవత్ ॥26॥


అశ్వమేధే దదౌ దానం బ్రాహ్మణేభ్యోఽరిమర్దనః ।
శ్రుత్వాఽర్జునాన్మౌసలేయం యాదవానాం చ సంక్షయమ్ ॥27॥

రాజ్యే పరీక్షితం స్థాప్య సానుజః స్వర్గమాప్తవాన్ ॥28॥

శంతనుకుమారుడైన భీష్మునిద్వారా శాంతిప్రదములయిన రాజధర్మాలను, మోక్షధర్మాలను, దానధర్మాలను సర్వధర్మాలను గ్రహించిన యుధిష్ఠిరుడు రాజయ్యాడు. అరిమర్దనుడై అశ్వమేధయాగం చేసి బ్రాహ్మణులకు దానధర్మాలను చేశాడు. ముసలము వలన సంభవించిన యాదవకుల నాశనాన్ని అర్జుని ద్వారా విని, పరీక్షిత్తును రాజ్యాధికారిని చేసి సోదరులతోపాటు ధర్మరాజు స్వర్గం చేరాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే భారతాఖ్యానం నామ చతుర్దశోఽధ్యాయః ॥14॥

అగ్నిమహాపురాణంలో భారతాఖ్యానమనే పదునాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచదశోఽధ్యాయః - పదునైదవ అధ్యాయం

పాండవస్వర్గారోహణవర్ణనమ్ - పాండవ స్వర్గారోహణవర్ణనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

యుధిష్ఠిరే తు రాజ్యస్థే ఆశ్రమాదాశ్రమాంతరమ్ ।
ధృతరాష్ట్రో వనమగాద్ గాంధారీ చ పృథా ద్విజ ॥1॥

యుధిష్ఠిరుడు రాజ్యాభిషిక్తుడు కాగా, ధృతరాష్ట్రుడు గాంధారితో పాటు పృథా అను బ్రాహ్మణుని సహాయముతో వానప్రస్థముననుసరించి ఒక ఆశ్రమంనుండి మరియొక ఆశ్రమానికి వెళ్ళసాగాడు.

విదురస్త్వగ్నినా దగ్ధో వనజేన దివం గతః ।
ఏవం విష్ణుర్భువో భారమహరద్ దానవాదికమ్ ॥2॥

ధర్మాయాధర్మనాశాయ నిమిత్తీకృత్య పాండవాన్ ।
స విప్రశాపవ్యాజేన ముసలేనాహరత్ కులమ్ ॥3॥

యాదవానాం భారకరం వజ్రం రాజ్యేఽభ్యషేచయత్ ।
దేవాదేశాత్ప్రభాసే స దేహం త్యక్త్వా స్వయం హరిః ॥4॥
ఇంద్రలోకే బ్రహ్మలోకే పూజ్యతే స్వర్గవాసిభిః ।
బలభద్రోఽనంతమూర్తిః పాతాలస్వర్గమీయివాన్ ॥5॥

విదురుడు దావాగ్నిలో దహించబడి స్వర్గస్థుడైనాడు. విష్ణువు ఈవిధంగా ధర్మస్థాపనకు అధర్మనాశనమునకు పాండవులను నిమిత్తము చేసుకొని దానవులను సంహరించి భూభారమును తగ్గించాడు. అలాగే బ్రాహ్మణశాప వ్యాజముతో ముసలమును నిమిత్తం చేసుకొని భారకారకమయిన యాదవకులాన్ని నిర్వీర్యము చేసి వజ్రుని రాజ్యాభిషిక్తుని చేశాడు. దేవతల ఆదేశము ననుసరించి ప్రభాసక్షేత్రాన స్వయముగా దేహత్యాగం చేసి ఇంద్రలోకంలోను, బ్రహ్మలోకంలోను స్వర్గవాసులచేత పూజించబడినాడు. అనంతుని అవతారమైన బలభద్రుడు పాతాళస్వర్గం చేరాడు.

అవినాశీ హరిర్దేవో ధ్యానిభిర్ధ్యేయ ఏవ సః ।
వినా తం ద్వారకాస్థానం ప్లావయామాస సాగరః ॥6॥

నాశరహితుడైన కృష్ణుడు మునుల చేత ధ్యానించబడుచు ధ్యానగమ్యుడైనాడు. అతడు లేని ద్వారకానగరాన్ని సముద్రం తనలో కలుపుకుంది.

సంస్కృత్య యాదవాన్ పార్థో దత్తోదకధానాదికః ।
స్త్రియోఽష్టావక్రశాపేన భార్యా విష్ణోశ్చ యాః స్థితాః ॥7॥
పునస్తచ్ఛాపతో నీతా గోపాలైర్లగుడాయుధైః ।
అర్జునం హి తిరస్కృత్య పార్థః శోకం చకార హ ॥8॥

అర్జునుడు యాదవులకు ప్రేతసంస్కారాలు చేసి తిలోదకాలిచ్చి దానధర్మాలు చేశాడు. అష్టావక్రుని శాపప్రభావంచేత గోపాలురు బాణాకర్రలతో అర్జునుని అడ్డుకుని కృష్ణుని భార్యలను బలత్కారముగా అపహరించారు. అర్జునుడు తన నిస్సహాయతకు మిక్కిలి శోకించాడు.

వ్యాసేనాశ్వాసితో మేనే బలం మే కృష్ణసన్నిధౌ ।
హస్తినాపురమాగత్య పార్థః సర్వం న్యవేదయత్ ॥9॥

యుధిష్ఠిరాయ సభ్రాత్రే పాలకాయ నృణాం తదా ।
తద్ధనుస్తాని చాస్త్రాణి స రథస్తే చ వాజినః ॥10॥

వినా కృష్ణేన తన్నష్టం దానమశ్రోత్రియే యథా ।

వ్యాసునిచే ఓదార్చబడిన పార్థుడు కృష్ణుని సాన్నిధ్యంలో మాత్రమే తను బలవంతుడనని తెలుసుకుని హస్తినాపురానికి వచ్చి జరిగిన విషయమును సోదరులతో కూడుకున్న ధర్మరాజుకు ఇలా చెప్పాడు 'అదే ధనువు, అవే అస్త్రాలు, అదే రథము, అవే గుర్రాలు. కృష్ణుడు లేని ఇవి అన్నీ శ్రోత్రియుడు కానివానికి చేసిన దానం లాగే వ్యర్థాలే' అని.

తచ్ఛ్రుత్వా ధర్మరాజస్తు రాజ్యే స్థాప్య పరీక్షితమ్ ॥11॥
ప్రస్థానం ప్రస్థితో ధీమాన్ ద్రౌపద్యా భ్రాతృభిః సహ ।
సంసారానిత్యతాం జ్ఞాత్వా జపన్నష్టశతం హరేః ॥12॥

దీనిని విన్న ధీమంతుడైన ధర్మరాజు సంసారముయొక్క అశాశ్వతత్వాన్ని గ్రహించి, పరీక్షిత్తుని పట్టాభిషిక్తుని చేసి ద్రౌపదీ, సోదరులు వెంటరాగా విష్ణువు యొక్క నూటఎనిమిది (అష్టోత్తరశత) నామాలను జపిస్తూ అంతిమ ప్రస్థానానికి బయలుదేరాడు.

మహాపథే తు పతితా ద్రౌపదీ సహదేవకః ।
నకులః ఫాల్గునో భీమో రాజా శోకపరాయణః ॥13॥

మహాప్రస్థాన మార్గంలో ద్రౌపది, సహదేవుడు, నకులుడు, అర్జునుడు, భీముడు పడిపోయారు. ధర్మరాజు శోకసంతప్తుడయ్యాడు.

ఇంద్రానీత రథారూఢః సానుజః స్వర్గమాప్తవాన్ ।
దృష్ట్వా దుర్యోధనాదీంశ్చ వాసుదేవం చ హర్షితః ॥14॥

ఏతత్తే భారతం ప్రోక్తం యః పఠేత్స దివం వ్రజేత్ ॥15॥

తరువాత దేవేంద్రుడు తెచ్చిన రథాన్నధిరోహించి సోదరులతోపాటు స్వర్గాన్ని చేరుకొన్నాడు. అక్కడ దుర్యోధనాదులను వాసుదేవుని చూచి ఎంతగానో సంతసించాడు. ఇటువంటి భారతము నీకు చెప్పబడింది. దీనిని పఠించినవాడు స్వర్గాన్ని తప్పక పొందుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పాండవప్రాస్థానికపర్వవర్ణనం నామ పంచదశోఽధ్యాయః ॥15॥

అగ్నిమహాపురాణంలో పాండవస్వర్గారోహణమనే పదునైదవ అధ్యాయం సమాప్తం.

షోడశోఽధ్యాయః – పదునారవ అధ్యాయం

బుద్ధావతారవర్ణనమ్ – బుద్ధావతారవర్ణనం

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

వక్ష్యే బుద్ధావతారం చ పఠతః శృణ్వతోఽర్థదమ్ ।
పురా దైవాసురే యుద్ధే దైత్యైర్దేవాః పరాజితాః ॥1॥

రక్ష రక్షేతి శరణం వదంతో జగ్మురీశ్వరమ్ ।
మాయామోహస్వరూపోఽసౌ శుద్ధోదనసుతోఽభవత్ ॥2॥

ఇపుడు బుద్ధావతారాన్ని చెబుతాను. దీనిని విన్నవారికి చదివినవారికి, సంపదలు సమకూరుతాయి. పూర్వము జరిగిన దేవాసురసంగ్రామంలో రాక్షసులచేతిలో దేవతలు ఓడిపోయారు. దేవతలు రక్ష!రక్ష! అని పరమేశ్వరుని శరణుజొచ్చారు. మాయామోహస్వరూపుడైన పరమేశ్వరుడు శుద్ధోధనుని కుమారునిగా జన్మించాడు.

మోహయామాస దైత్యాంస్తాంస్త్యాజితా వేదధర్మకమ్ ।
తే చ బౌద్ధా బభూవుర్స్తే తేభ్యోఽన్యే వేదవర్జితాః ॥3॥

అతడు దేవతలను సమ్మోహితులను జేసి వైదికధర్మాన్ని వదిలిపెట్టేలా చేశాడు. వారే బౌద్ధులై ఇతరులను కూడా వైదికధర్మంనుండి వేరు చేశారు.

ఆర్హతః సోఽభవత్పశ్చాదార్హతానకరోత్పరాన్ ।
ఏవం పాషండినో జాతా వేదధర్మాదివర్జితాః ॥4॥

ఆ పరమేశ్వరుడే తరువాత ఆర్హతుడై ఇతరులను కూడా అర్హులుగా చేశాడు. వైదికధర్మాన్ని వదిలిపెట్టినవారు పాషండులైనారు.

నరకార్హం కర్మ చక్రుర్గ్రహీష్యన్త్యధమాదపి ।
సర్వే కలియుగాంతే తు భవిష్యంతి చ సంకరాః ॥5॥

దస్యవః శీలహీనాశ్చ వేదో వాజసనేయకః ।
దశ పంచ చ శాఖా వై ప్రమాణేన భవిష్యతి ॥6॥

వారు నరకమును చేర్చు కర్మల నాచరించుచు అధములయిన వారినుండి కూడా ప్రతిగ్రహము (దానముల) స్వీకరించుచు కలియుగాంతమునకు వీరందరూ సంకరజాతులవుతారు. వీరు శీలరహితులై చోరులవుతారు. పదునైదు శాఖలు గల వాజసనేయవేదము ప్రామాణి కగ్రంథమవుతుంది.

ధర్మకంచుకసంవీతా అధర్మరుచయస్తథా ।
మానుషాన్ భక్షయిష్యంతి మ్లేచ్ఛాః పార్థివరూపిణః ॥7॥

ధర్మమనే కంచుకము(ముసుగు)ను కప్పుకొన్న మ్లేచ్ఛులు, అధర్మమునందాసక్తి గలవారై, ప్రభువులై, ప్రజలను పీడిస్తున్నారు.

కల్కీ విష్ణుయశః పుత్రో యాజ్ఞవల్క్యపురోహితః ।
ఉత్సాదయిష్యతి మ్లేచ్ఛాన్ గృహీతాస్త్రః కృతాయుధః ॥8॥

స్థాపయిష్యతి మర్యాదాం చాతుర్వర్ణ్యే యథోచితామ్ ।
ఆశ్రమేషు చ సర్వేషు ప్రజా సద్ధర్మవర్త్మని ॥9॥

విష్ణుయశుని పుత్రుడు, యాజ్ఞవల్క్యుని పురోహితునిగా గలిగిన కల్కి, శస్త్రములను ఆయుధములను ధరించి మ్లేచ్ఛులను నాశనముచేసి చాతర్వర్ణ్య వ్యవస్థకు తగిన గౌరవమును సాధించగలడు. అటులనే ప్రజలు సమస్తములయిన ఆశ్రమములందు జీవించుచు మంచి మార్గమును అనుసరించువారే వారు.

కల్కిరూపం పరిత్యజ్య హరిః స్వర్గం గమిష్యతి ।
తతః కృతయుగం నామ పురావత్సంభవిష్యతి ॥10॥

ఆ తరువాత విష్ణువు కల్కిరూపాన్ని వదలిపెట్టి వైకుంఠమునకు వెళతాడు. తరువాత యథాపూర్వం కృతయుగం నెలకొంటుంది.

వర్ణాశ్రమాశ్చ ధర్మేషు స్వేషు స్థాస్యంతి సత్తమ ।
ఏవం సర్వేషు కల్పేషు సర్వమన్వంతరేషు చ ।
అవతారా అసంఖ్యాతా అతీతానాగతాదయః ॥11॥

వర్ణాశ్రమధర్మాలు సమస్త కల్పాలలోను, సమస్తమన్వంతరాలలోను వాటి వాటి ధర్మాలతో ప్రతిష్ఠించబడతాయి. ఇప్పటివరకు వచ్చిన అవతారాలతో పాటు భవిష్యత్తులోనూ అనేక అవతారాలు రాబోతున్నవి.

విష్ణోర్దశావతారాంశాన్యః పఠేచ్ఛృణుయాన్నరః ।
సోఽవాప్తకామో విమలః సకులః స్వర్గమాప్నుయాత్ ॥12॥

ధర్మాధర్మవ్యవస్థానమేవం వై కురుతే హరిః ॥13॥
అవతీర్ణః స జగతః సర్గాదేః కారణం హరిః ॥14॥

శ్రీమహావిష్ణువుయొక్క దశావతార కథలను వినినవాడు, చదివినవాడు సమస్త కోరికలను పొందినవాడై, పాపరహితుడై సకులంతో స్వర్గాన్ని పొందుతాడు. ఈ ప్రపంచముయొక్క సృష్టి, స్థితి, సంహారాలకు కారణమైన హరి లోకమున ధర్మస్థాపనము, అధర్మనాశనమను వ్యవస్థను ప్రతిష్ఠించుటకే అవతారములను ధరించుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే బుద్ధావతారవర్ణనం నామ షోడశోఽధ్యాయః ॥16॥

ఆగ్నేయమహాపురాణంలో బుద్ధావతారమనే పదునారవ అధ్యాయం సమాప్తం.

సప్తదశోఽధ్యాయః – పదునేడవ అధ్యాయం

జగత్సర్గవర్ణనమ్ – జగత్సర్గవర్ణనం

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

జగత్సర్గాదికాం క్రీడాం విష్ణోర్వక్ష్యేఽధునా శృణు ।
స్వర్గాదికృత్స సర్గాదిః సృష్ట్యాదిః సగుణోఽగుణః ॥1॥

ఇప్పుడు విష్ణువుయొక్క జగన్నిర్మాణక్రీడను చెబుతాను వినండి. స్వర్గాదులను నిర్మించిన అతడే సృష్టికి కూడా ఆరంభకుడు. అతడు సగుణుడు నిర్గుణుడు కూడా.

బ్రహ్మావ్యక్తం సదగ్రేఽభూన్నఖం రాత్రిదినాదికమ్ ।
ప్రకృతిః పురుషం విష్ణుం ప్రవిశ్యాక్షోభయత్తతః ॥2॥

ఆరంభంలో సత్పదార్థమయిన బ్రహ్మ అవ్యక్తమైన స్థితిలో వుండేది. ఆకాశం గాని, రాత్రింబవళ్ళు గాని వుండేవి కావు. (ఆ బ్రహ్మ) ప్రకృతిలోనికి పురుషుడయిన విష్ణువును ప్రవేశపెట్టి క్షోభింపచేసింది.

సర్గకాలే మహత్తత్త్వమహంకారస్తతోఽభవత్ ।
వైకారికస్తైజసశ్చ భూతాదిశ్చైవ తామసః ॥3॥

సృష్టి సమయంలో (ప్రకృతి పురుషుల సంక్షోభం వల్ల) మహత్ తత్త్వం పుట్టింది. అందులోంచి అహంకారం జనించింది. ఇంద్రియాది వికారాలకు కారణమైన అహంకారం తైజస మనబడింది. పంచభూతాలకు కారణమైన అహంకారం తామస మనబడింది.

అహంకారాచ్ఛబ్దమాత్రమాకాశమభవత్తతః ।
స్పర్శమాత్రోఽనిలస్తస్మాద్రూపమాత్రోఽనలస్తతః ॥4॥

రసమాత్రా ఆప ఇతో గంధమాత్రా ధరిత్ర్యభూత్ ।
అహంకారాత్తామసాత్తు తైజసానీంద్రియాణి చ ॥5॥

వైకారికా దశ దేవా మన ఏకాదశేంద్రియమ్ ।

(తామస అహంకారం నుండి శబ్దతన్మాత్రరూపమైన ఆకాశము, దాని నుండి స్పర్శతన్మాత్ర రూపమయిన వాయువు, దాని నుండి రూపతన్మాత్ర రూపమయిన అగ్ని, దాని నుండి రసతన్మాత్ర రూపమయిన నీరు, దాని నుండి గంధతన్మాత్ర రూపమయిన నేల జన్మించాయి. ఇవన్నీ తామసాహంకారము నుండి రూపొందినవి. తరువాత (తైజసాహంకారం నుండి) తేజస్సంబంధములయిన పది ఇంద్రియాలు (వాటి వైకారిక దేవతలు) పదకొండవ ఇంద్రియమైన మనస్సు పుట్టాయి.

తతః స్వయంభూర్భగవాన్ సిసృక్షుర్వివిధాః ప్రజాః ॥6॥

అప ఏవ ససర్జాఽఽదౌ తాసు వీర్యమవాసృజత్ ।
ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః ॥7॥

అయనం తస్య తాః పూర్వం తేన నారాయణః స్మృతః ।
హిరణ్యవర్ణమభవత్తదండముదకేశయమ్ ॥8॥

తస్మిన్ జజ్ఞే స్వయం బ్రహ్మా స్వయంభూరితి నః శ్రుతమ్ ।
హిరణగర్భో భగవానుషిత్వా పరివత్సరమ్ ॥9॥

తదండమకరోద్ ద్వైధం దివం భువమథాపి చ ।
తయోః శకలయోర్మధ్య ఆకాశమసృజత్ప్రభుః ॥10॥

తరువాత భగవంతుడైన బ్రహ్మ వివిధరకములైన ప్రజలను సృష్టించదలచి ముందుగా నీటిని సృష్టించి ఆ నీటిలో తన వీర్యాన్ని విడిచాడు. నీటికి నారములు అని పేరు. అవి నరుని (బ్రహ్మ) వలన పుట్టినవి గనుక. పూర్వము నారములు (నీళ్ళు) నరునకు స్థానమయినందున అతడు 'నారాయణు'డని పిలువబడినాడు. ఆ నీటి యందలి వీర్యము బంగారు రంగుగల అండమయింది. ఆ అండము నుండి బ్రహ్మ స్వయముగా (తనకు తానుగా) జన్మించినందున 'స్వయంభూ బ్రహ్మ' అనబడినాడు. భగవంతుడయిన బ్రహ్మ హిరణ్యగర్భుడుగా అండము నందు సంవత్సరకాలముండి దాని రెండు వ్రక్కలను ద్యులోకము, భూలోకములుగాను రెండు వ్రక్కల నడుమనున్న భాగాన్ని ఆకాశము గాను సృష్టించాడు.

అప్సు పారిప్లవాం పృథ్వీం దిశాశ్చ దశధా దధే ।
తత్ర కాలం మనో వాచం కామం క్రోధమథో రతిమ్ ॥11॥

ససర్జ సృష్టిం తద్రూపాం స్రష్టుమిచ్ఛన్ ప్రజాపతిః ।
విద్యుతోఽశనిమేఘాంశ్చ రోహితేంద్రధనూంషి చ ॥12॥

వయాంసి చ ససర్జాదౌ పర్జన్యం చాథ వక్త్రతః ।
ఋచో యజూంషి సామాని నిర్మమే యజ్ఞసిద్ధయే ॥13॥

నీటిలో మునిగిపోతున్న భూమిని పది దిక్కులు ఎత్తిపట్టుకున్నాయి. సృష్టిని ఆరంభించదలచిన బ్రహ్మ అపుడు కాలమును, మనస్సును, వాక్కును, కామమును, క్రోధమును, రతిని సృష్టి చేశాడు. అలాగే విద్యుత్ నుండి పిడుగులను మేఘములను, ఎరుపురంగు నుండి ఇంద్రధనుస్సును, పక్షులను సృష్టించాడు. దానికి తరువాత ముందు పర్జన్య (ఇంద్రు)ని, తన ముఖము నుండి ఋగ్యజుస్సామవేదాలను సృష్టించాడు.

సాధ్యాస్తైరయజన్ దేవాన్ భూతముచ్చావచం భుజాత్ ।
సనత్కుమారం రుద్రం చ ససర్జ క్రోధసంభవమ్ ॥14॥

మరీచి అత్ర్యంగిరసం పులస్త్యం పులహం క్రతుమ్ ।
వసిష్ఠం మానసాన్సప్త బ్రాహ్మణానితి నిశ్చితమ్ ॥15॥

సప్తైతే జనయంతి స్మ ప్రజా రుద్రాశ్చ సత్తమ ।
ద్విధా కృత్వాత్మనో దేహమర్ధేన పురుషోఽభవత్ ॥16॥

అర్ధేన నారీ తస్యాం స బ్రహ్మా వై చాసృజత్ప్రజాః ॥17॥

యజ్ఞసిద్ధికై వేదముల నుండి సాధ్యులను, దేవతలను అనేక విధములగు భూతములను సృష్టించాడు. తన భుజముల నుండి సనత్కుమారుని, క్రోధము నుండి రుద్రుని సృష్టించాడు. తరువాత మరీచి, అత్రి, అంగిరసు, పులస్త్య, పులహ, క్రతువు, వసిష్ఠుడు అను మహర్షులను సృష్టించాడు. ఈ ఏడుగురు బ్రహ్మ యొక్క మానసపుత్రులుగా ప్రసిద్ధి చెందారు. ఈ సప్తబ్రహ్మలు, రుద్రులు కలిసి ప్రజాసృష్టి చేశారు. తన శరీరమును రెండు భాగములుగా చేసి, ఒక భాగమును పురుషుడుగాను, మరొక భాగమును స్త్రీగాను చేసి, వాటి ద్వారా ప్రజలను బ్రహ్మ సృష్టించాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే జగత్సర్గవర్ణనం నామ సప్తదశోఽధ్యాయః ॥17॥

అగ్నిమహాపురాణంలో జగత్సర్గమనే పదునేడవ అధ్యాయం సమాప్తం.



అష్టాదశోఽధ్యాయః - పదునెనిమిదవ అధ్యాయం

స్వాయంభువమనువంశవర్ణనమ్ - స్వాయంభువమనువంశవర్ణనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

ప్రియవ్రతోత్తానపాదౌ మనోః స్వాయంభువాత్ సుతౌ ।
అజీజనత్ సుతాం రమ్యాం శతరూపా తపోఽన్వితా ॥1॥

స్వాయంభువమనువుకు ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు అను ఇద్దరు కుమారులు, తపశ్శాలిని సౌందర్యవతి అయిన శతరూప అను కుమార్తె జన్మించారు.

కామ్యా కర్దమకన్యాతః సమ్రాట్ కుక్షిర్విరాట్ప్రభుః ।
సురుచ్యాముత్తమో జజ్ఞే పుత్ర ఉత్తానపాదతః ॥2॥

సునీత్యాం చ ధ్రువః పుత్రస్తపస్తేపే సుకీర్తయే ।
ధ్రువో వర్షసహస్రాణి త్రీణి దివ్యాని హే మునే ॥3॥

(ప్రియవ్రతునికి) కర్దమకన్య అయిన కామ్య వలన సామ్రాట్, కుక్షి అను ఇద్దరు కుమార్తెలు కలిగారు. ఉత్తానపాదునకు సురుచి అను భార్యవలన ఉత్తముడు, సునీతి అను భార్యవలన ధ్రువుడు జన్మించారు. ధ్రువుడు కీర్తికోసం మూడువేల దివ్యసంవత్సరాలు తపస్సు చేశాడు.

తస్మై ప్రీతో హరిః ప్రాదాన్మున్యగ్రే స్థానకం స్థిరమ్ ।
శ్లోకం పపాఠ హ్యుశనా వృద్ధిం దృష్ట్వా స తస్య చ ॥4॥

అహోఽస్య తపసో వీర్యమహో శ్రుతమహోఽద్భుతమ్ ।
యమద్య పురతః కృత్వా ధ్రువం సప్తర్షయః స్థితాః ॥5॥

ధ్రువుని విషయమున సంతసించిన విష్ణువు, సప్తర్షుల కన్నా వున్నతమైన స్థానాన్ని అతనికి ఇచ్చాడు. అతని ఔన్నత్యమును చూచిన ఉశనులను మహర్షులు "ఈతని దెంతటి గొప్ప తపస్సు, ఈతని శాస్త్రజ్ఞానమెంతటి అద్భుతము! సప్తర్షులే అతనిని తమ ముందు వుంచుకుని వున్నారు", అని ప్రశంసించారు.

తస్మాద్ వృద్ధిశ్చ భవ్యశ్చ ధ్రువాచ్ఛంభుర్వ్యజాయత ।
వృద్ధేరాధత్త సుచ్ఛాయా పంచ పుత్రానకల్మషాన్ ॥6॥

రిపుం రిపుంజయం పుష్యం వృకసం వృకతేజసమ్ ।
రిపోరాధత్త బృహతి చాక్షుషం సర్వతేజసమ్ ॥7॥

అజీజనత్పుష్కరిణ్యాం వీరిణ్యాం చాక్షుషో మనుమ్ ।
మనోరజాయంత దశ నడ్వలాయాం సుతోత్తమాః ॥8॥

ధ్రువునకు వృద్ధి, భవ్యశంభువు అను కుమారులు కలిగారు. వృద్ధికి సుచ్ఛాయవల్ల నిష్కల్మషులయిన రిపు, రిపుంజయ, పుష్య, వృకస, వృకతేజస అను అయిదుమంది కుమారులు జన్మించారు. రిపునకు బృహతీ వలన చాక్షుషుడు, సర్వతేజసుడు అను కుమారులు కలిగారు. చాక్షుసుడు వీరుణి వంశజాత అయిన పుష్కరిణి యందు మనువును, మనుచాక్షుసువునకు నడ్వల వలన పదిమంది కుమారులు పుట్టారు.

ఉరుః పురుః శతద్యుమ్నస్తపస్వీ సత్యవాక్కవిః ।
అగ్నిష్టుదతిరాత్రశ్చ సుద్యుమ్నశ్చాతిమన్యుకః ॥9॥

వారి పేర్లు వరుసగా ఉరువు, పురువు, శతద్యుమ్నుడు, తపస్వీ, సత్యవాక్, కవి, అగ్నిష్టుడు, అతిరాత్రుడు, సుద్యుమ్నుడు, అతిమన్యుడు.

ఉరోరజనయత్పుత్రాన్షడాగ్నేయీ మహాప్రభాన్ ।
అంగం సుమనసం స్వాతిం క్రతుమంగిరసం గయమ్ ॥

ఉరువు తన భార్య ఆగ్నేయి ద్వారా అంగ, సుమనస్సు, స్వాతి, క్రతు, అంగిరసు, గయ అను ఆరుమంది తేజస్సంపన్నులయిన కుమారులను పొందాడు.

అంగాత్సునాథాపత్యం వై వేనమేకం వ్యజాయత ।
అరక్షకః పాపరతః స హతో మునిభిః కుశైః ॥11॥

ప్రజార్థమృషయోఽథాస్య మమంథుర్దక్షిణం కరమ్ ।
వేనస్య మథితే పాణౌ సంబభూవ పృథుర్నృపః ॥12॥

అంగునకు సునాథుని కుమార్తె (సునీతి) యందు వేనుడను ఒక కొడుకు పుట్టాడు. పాపాసక్తుడై ప్రజారక్షణము చేయని ఆ వేనుడు మునులతో ప్రయోగించబడిన కుశముల చేత చంపబడినాడు. తరువాత మునులు వంశాభివృద్ధికై వేనుని కుడిచేతిని మథించగా దాని నుండి పృథు చక్రవర్తి జన్మించాడు.

తం దృష్ట్వా మునయః ప్రాహురేష వై ముదితాః ప్రజాః ।
కరిష్యతి మహాతేజా యశశ్చ ప్రాప్స్యతే మహత్ ॥13॥

మునులందరూ అతనిని చూచి 'తేజస్సంపన్నుడయిన ఇతడు ప్రజలను రంజింపజేయగలడు. గొప్ప కీర్తిని కూడా పొందగలడ' ని ప్రకటించారు.

స ధన్వీ కవచీ జాతస్తేజసా నిర్దహన్నివ ।
పృథుర్వైన్యః ప్రజాః సర్వా రరక్ష క్షత్రపూర్వజః ॥14॥

క్షత్రియులకు ఆదిపురుషుడు, వేణుని కుమారుడు, తేజస్సుచే దహింపబడుచున్నట్లు కనబడు పృథువు ధనస్సును, కవచమును ధరించి సమస్త ప్రజానీకమును రక్షించాడు.

రాజసూయాభిషిక్తానామాద్యః స పృథివీపతిః ।
తస్మాచ్చైవ సముత్పన్నౌ నిపుణౌ సూతమాగధౌ ॥15॥

ఆ రాజు రాజసూయయాగమును చేసి పట్టాభిషేకము పొందినవారిలో మొదటివాడు. ఆ సందర్భముననే నిపుణులయిన సూత మాగధులు జన్మించారు.

తత్స్తోత్రం చక్రుతుర్వీరౌ రాజాఽభూజ్జనరంజనాత్ ।
దుగ్ధా గౌస్తేన సస్యార్థం ప్రజానాం జీవనాయ చ ॥16॥

జనరంజకముగా ప్రజలను పాలించిన ఆ రాజు అతనికి జనమానసములను రంజింపచేయుటవలననే అతడు 'రాజు' అని పిలవబడినాడని వీరులయిన సూతమాగధులు అతనిని ప్రశంసించారు. ప్రజల జీవనాధారమునకు ఉపయోగపడు సస్యములకై పృథువు భూమి అను గోవును పితకసాగాడు.

సహ దేవైర్మునిగణైర్గంధర్వైశ్చాప్సరోగణైః ।
పితృభిర్దానవైః సర్పైర్వీరుద్భిః పర్వతైర్జనైః ॥17॥

తేషు తేషు చ పాత్రేషు దుహ్యమానా వసుంధరా ।
ప్రాదాద్యథేప్సితం క్షీరం తేన ప్రాణానధారయన్ ॥18॥

దేవతల చేత, మునిగణముల చేత, గంధర్వుల చేత, అప్సరోగణము చేత, పితృదేవతల చేత, దానవుల చేత, సర్పముల చేత క్రిమికీటకముల చేత, పర్వతముల చేత, జనుల చేత పితకబడిన భూదేవత వారు కోరినట్లు వారి వారి పాత్రల కవసరమయినంత క్షీరమునిచ్చి వారి ప్రాణముల కాధారమయ్యెను.

పృథోః పుత్రౌ తు ధర్మజ్ఞౌ జజ్ఞాతేఽన్తర్ధిపాలితౌ ।
శిఖండినీ హవిర్ధానమంతర్ధానాద్ వ్యజాయత ॥19॥

పృథుచక్రవర్తికి ధర్మవేత్తలయిన అంతర్ధి, పాలితుడు అను ఇరువురు కుమారులు పుట్టారు. అంతర్ధి శిఖండినీ యను భార్య ద్వారా హవిర్ధానుడను కుమారుని కన్నాడు.

హవిర్ధానా త్షడాగ్నేయీ ధిషణాజనయత్సుతాన్ ।
ప్రాచీనబర్హిషం శుక్రం గయం కృష్ణం వ్రజాజినౌ ॥20॥

అగ్ని కుమార్తె ధిషణా హవిర్ధానుని వలన ప్రాచీనబర్హిస్సు, శుక్రుడు, గయుడు, కృష్ణుడు, వ్రజినుడు అజినుడు అను ఆరుగురిని సంతతిగా పొందింది.

ప్రాచీనాగ్రాః కుశాస్తస్య పృథివ్యాం యజతో యతః ।
ప్రాచీనబర్హిర్భగవా న్మహానాసీత్ప్రజాపతిః ॥21॥

యజ్ఞమును చేయునపుడు కుశముల యొక్క అగ్రభాగములు తూర్పువైపునకుండునట్లు భూమిపై పరుచుట చేత పూజ్యుడయిన ఆ ప్రజాపతికి 'ప్రాచీనబర్హిస్సు' అను పేరు పెట్టబడింది.

సవర్ణాఽధత్త సాముద్రీ దశ ప్రాచీనబర్హిషః ।
సర్వే ప్రచేతసో నామ ధనుర్వేదస్య పారగాః ॥22॥

ప్రాచీనబర్హ్నకు సముద్రుని కుమార్తె అయిన సవర్ణా వలన పదిమంది కుమారులు కలిగారు. వారందరికీ ప్రాచేతసులనియే పేరు. వారందరు ధనుర్వేదమున పారంగతులయినవారే.

అపృథగ్ధర్మచరణాస్తేఽ తప్యంత మహత్తపః ।
దశ వర్షసహస్రాణి సముద్రసలిలేశయాః ॥23॥

ఒకే విధమయిన ధర్మపరాయణులయిన వీరందరూ పదివేల సంవత్సరాలు సముద్రజలములో గొప్ప తపస్సు చేశారు.

ప్రజాపతిత్వం సంప్రాప్య తుష్టా విష్ణోశ్చ నిర్గతాః ।
భూః ఖం వ్యాప్తం హి తరుభిస్తాంస్తరూనదహంశ్చ తే ॥24॥

విష్ణువు నుండి ప్రజాపతిత్వమును పొంది సంతసించినవారు నీటి నుండి బయటికి వచ్చారు. అపుడు భూమ్యాకాశాలను ఆవరించిన వృక్షములను తమ నిశ్వాసములచేత దహింప మొదలుపెట్టారు.

ముఖజాగ్నిమరుద్భ్యాం చ దృష్ట్వా చాథ ద్రుమక్షయమ్ ।
ఉపాగమ్యాబ్రవీదేతాన్ రాజా సోమః ప్రజాపతీన్ ॥25॥

వారి ముఖముల నుండి వెలువడుతున్న వేడిగాలుల చేత కాల్చబడుతున్న వృక్షసమూహమును చూసి రాజయిన సోముడు ప్రజాపతుల దగ్గరికెళ్లి వారితో ఇలా చెప్పాడు.

కోపం యచ్ఛత దాస్యంతి కన్యాం వో మారిషాం వరామ్ ।
తపస్వినో మునేః కణ్డోః ప్రమ్లోచాయాం మయైవ చ ॥26॥

భవిష్యం జానతా సృష్టా భార్యా వోఽస్తు కులంకరీ ।
అస్యాముత్పత్స్యతే దక్షః ప్రజాః సంవర్ధయిష్యతి ॥27॥

'కోపాన్ని ఉపసంహరించండి. తపస్సంపన్నుడయిన కండూమహర్షికి ప్రమ్లోచవలన జన్మించి, నాచే పెంచబడిన శ్రేష్ఠురాలయిన మారీష అను కన్యను మీకిచ్చెదను. భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని సృష్టించిన ఈ కన్య మీ వంశమును వృద్ధిపొందించు భార్య యగుగాక! ఆమెకు పుట్టు దక్షుడు (అను కుమారుడు) ప్రజలను వృద్ధి పొందించును' అని.

ప్రచేతసస్తాం జగృహుర్దక్షోఽస్యాం చ తతోఽభవత్ ।
అచరాంశ్చ చరాంశ్చైవ ద్విపదోఽథ చతుష్పదః ॥28॥

స సృష్ట్వా మనసా దక్షః పశ్చాదసృజత స్త్రియః ।
దదౌ స దశ ధర్మాయ కశ్యపాయ త్రయోదశ ॥29॥

సప్తవింశతి (తిం) సోమాయ చతస్రోఽరిష్టనేమినే ।
ద్వే చైవ బహుపుత్రాయ ద్వే చైవాంగిరసే హ్యదాత్ ॥30॥

ప్రాచేతసులు ఆమెను స్వీకరించారు. ఆమెకు తరువాత దక్షుడు జన్మించాడు. ఆ దక్షుడు మనస్సుచే చరాచరములను, ద్విపాదు(మనుష్యాదు)లను, చతుష్పాదు(జంతువు)లను సృజించి పిమ్మట స్త్రీలను సృజించాడు.వారిలో పదిమందిని యమధర్మరాజునకు, పదముగ్గురిని కశ్యపునకు, ఇరువది యేడుగురిని సోమునకు, నలుగురిని అరిష్టనేమికి, ఇద్దరిని బహుపుత్రునకు, ఇద్దరిని అంగిరసునకును ఇచ్చాడు.

తాసు దేవాశ్చ నాగాద్యా మైథునాన్ మనసా పురా ।
ధర్మసర్గం ప్రవక్ష్యామి దశపత్నీషు ధర్మతః ॥31॥

పూర్వం వారియందు మానసమైథునముచే దేవతలు నాగాదులు జన్మించారు. (యమ)ధర్మరాజునకు తన పదిమంది భార్యలవలన కలిగిన సంతానమును చెబుతాను.

విశ్వేదేవాస్తు విశ్వాయాః సాధ్యా సాధ్యాన్వ్యజాయత ।
మరుత్వత్యా మరుత్వంతో వసోస్తు వసవోఽభవన్ ॥32॥

భానోస్తు భానవః పుత్రా ముహూర్తాస్తు ముహూర్తజాః ।
లంబాయా ధర్మతో ఘోషో నాగవీథీ చ యామిజా ॥33॥

విశ్వకు విశ్వేదేవతలు, సాధ్యకు సాధ్యులు, మరుత్వతకి మరుత్వంతులు, వసువుకు వసువులు, భానువుకు భానులు, ముహూర్తకు ముహూర్తులు, లంబకు ఘోషుడు, యామికి నాగవీథీ జన్మించారు.

పృథివీవిషయం సర్వం మరుత్వత్యాం వ్యజాయత ।
సంకల్పాయాస్తు సంకల్పా ఇందోః నక్షత్రతః సుతాః ॥34॥

ఆపో ధ్రువశ్చ సోమశ్చ ధరశ్చైవానిలోఽనలః ।
ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవోఽష్టౌ చ నామతః ॥35॥

మరుత్వతికి పృథివికి సంబంధించిన సమస్త వస్తుజాలము, సంకల్పకు సంకల్పులు జన్మించారు. చంద్రునకు నక్షత్రములవలన ఆపుడు, ధ్రువుడు, సోముడు, ధరుడు, అనిలుడు, అనలుడు, ప్రత్యూషుడు, ప్రభాసుడు అను ఎనిమిది మంది వసువులు జన్మించారు.

ఆపస్య పుత్రో వైతండ్యః శ్రమః శాంతో మునిస్తథా ।
ధ్రువస్య కాలో లోకాంతో వర్చాః సోమస్య వై సుతః ॥36॥

ఆపుని పుత్రులు వైతండ్యుడు, శ్రముడు, శాంతుడు ముని అనువారలు. లోకాంతుడైన కాలుడు ధ్రువుని కుమారుడు. వర్చస్సు సోముని కుమారుడు.

ధరస్య పుత్రో ద్రవిణో హుతహవ్యవహస్తథా ।
మనోహరాయాః శిశిరః ప్రాణోఽథ రమణస్తథా ॥37॥

ధరునకు మనోహరయందు ద్రవిణుడు, హుతహవ్యవహుడు, శిశిరుడు, ప్రాణుడు, రమణుడు అనువారు కుమారులుగా జన్మించారు.

పురోజవోఽనిలస్యాసీదవిజ్ఞాతోఽనలస్య చ ।
అగ్నిపుత్రః కుమారశ్చ శరస్తంబే వ్యజాయత ॥38॥

అనిలుని కుమారుడు పురోజవుడు, అనలుని కుమారుడు అవిజ్ఞాతుడు. కుమారుడు అనువాడు అగ్నిపుత్రుడుగా శరస్తంభమున జన్మించాడు.

తస్య శాఖో విశాఖశ్చ నైగమేయశ్చ పృష్ఠజః ।
కృత్తికాతః కార్తికేయో యతిః సనత్కుమారకః ॥39॥

కుమారునకు శాఖుడు, విశాఖుడు, నైగమేయుడు, పృష్ఠుడు అను పుత్రులు కలిగారు. కృత్తిక నుండి కార్తికేయుడు, యతి అయిన సనత్కుమారుడు జన్మించారు.

ప్రత్యూషాద్దేవలో జజ్ఞే విశ్వకర్మా ప్రభాసతః ।
కర్తా శిల్పసహస్రాణాం త్రిదశానాం చ వర్ధకిః ॥40॥

ప్రత్యూషుని కుమారుడు దేవలుడు. ఇతడు దేవతల వడ్రంగి, కాంతివంతుడు, విశ్వకర్మ. ఇతడు దేవతలకోసం సహస్రాది శిల్పాదికళలకు కారకుడైనవాడు.

మనుష్యాశ్చోపజీవంతి శిల్పం వై భూషణాధికమ్ ।
సురభీ కశ్యపాద్రుద్రానేకాదశ విజజ్ఞుషీ ॥41॥

ఇతడు నిర్మించిన భూషణశిల్పాదికళలు మానవులకు జీవనోపాధులయినవి. విదుషి అయిన సురభి కశ్యపుని వలన ఏకాదశరుద్రులకు జన్మనిచ్చినది.

మహాదేవప్రసాదేన తపసా భావితా సతీ ।
అజైకపాదహిర్బుధ్న్యస్త్వష్టా రుద్రశ్చ సత్తమ ॥42॥

త్వష్టుశ్చైవాత్మజః శ్రీమాన్ విశ్వరూపో మహాయశాః ।
హరశ్చ బహురూపశ్చ త్ర్యంబకశ్చాపరాజితః ॥43॥

వృషాకపిశ్చ శంభుశ్చ కపర్దీ రైవతస్తథా ।
మృగవ్యాధశ్చ సర్పశ్చ కపాలీ దశ చైకకః ॥44॥

రుద్రాణాం చ శతం లక్షం యైర్వ్యాప్తం సచరాచరమ్ ॥45॥

తన తపస్సుచే పవిత్రురాలయిన సతీదేవి మహాదేవుని ప్రసాదముతో అజైకపాదుని, అహిర్బుధ్నుని, త్వష్టాను, రుద్రుని కన్నది. త్వష్టా కుమారుడయిన విశ్వరూపుడు అత్యంత సుందరుడు అపార యశస్వి అయ్యాడు. హరుడు బహురూపుడు, త్ర్యంబకుడు, అపరాజితుడు, వృషాకపి, శంభు, కపర్ది, రైవతుడు, మృగనాథుడు, సర్పుడు, కపాలి అను పదిరూపాలను దాల్చి మరలా ఒక్కొక్కటి పది రూపాలుగా విస్తరించి సహస్రాది రుద్రులను చరాచర విశ్వమంతటా వ్యాపింపచేశాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే స్వాయంభువమనువంశవర్ణనం నామ అష్టాదశోఽధ్యాయః ॥18॥

అగ్నిమహాపురాణంలో స్వాయంభువమనువంశ వర్ణనమనే పదునెనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోనవింశోఽధ్యాయః - పందొమ్మిదవ అధ్యాయం

కశ్యపవంశవర్ణనమ్ - కశ్యపవంశవర్ణనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

కశ్యపస్య వదే సర్గమదిత్యాదిషు హే మునే ।
చాక్షుషే తుషితా దేవాస్తేఽదిత్యాం కశ్యపాత్పునః ॥1॥

ఆసన్ విష్ణుశ్చ శక్రశ్చ త్వష్టా ధాతా తథార్యమా ।
పూషా వివస్వాన్ సవితా మిత్రోఽథ వరుణో భగః ॥2॥

అంశుశ్చ ద్వాదశాదిత్యా ఆసన్ వైవస్వతేఽంతరే ।
అరిష్టనేమిపత్నీనామపత్యానీహ షోడశ ॥3॥

ఓ మునీశ్వరా! కశ్యపునకు అదిత్యాదుల వలన కలిగిన సంతానమును తెలిపెదను. చాక్షుషమన్వంతరమున తుషిత దేవతలుగా వున్నవారే మరలా వైవస్వతమన్వంతరమునందు విష్ణువు, శక్రుడు, త్వష్ట, ధాత, అర్యముడు, పూష, వివస్వంతుడు, సవిత, మిత్రుడు, వరుణుడు, భగుడు, అంశు అను ద్వాదశాదిత్యులుగా అదితికి జన్మించారు. అరిష్టనేమి భార్యలు పదునారు మంది పుత్రులకు జన్మమిచ్చారు.

బహుపుత్రస్య విదుషశ్చతస్రః విద్యుతః స్మృతా ।
ప్రత్యంగిరసజాః శ్రేష్ఠాః కృశాశ్వస్య సురాయుధాః ॥4॥

విద్వాంసుడయిన బహుపుత్రునికి కలిగిన కుమార్తెలు నాలుగు విద్యుత్తులు (మెరుపులు)గా పిలవబడినారు. ప్రత్యంగిరసుని వలన శ్రేష్ఠములయిన కృశాశ్వుని సురాయుధములు జనించినవి.

ఉదయాస్తమనే సూర్యే తద్వదేతే యుగే యుగే ।
హిరణ్యకశిపుర్దిత్యాం హిరణ్యాక్షశ్చ కశ్యపాత్ ॥5॥

సింహికా చాభవత్కన్యా విప్రచిత్తేః పరిగ్రహః ।
రాహుప్రభృతయస్తస్యాం సైంహికేయా ఇతి శ్రుతాః ॥6॥

సూర్యుని ఉదయాస్తమానముల వలె ప్రతియుగములోను వీరి ఉత్పత్తినాశనములు జరుగుచుండును. కశ్యపునికి దితి వలన హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడు అను కుమారులు, విప్రచిత్తుడు చేపట్టిన సింహిక అను కుమార్తె జన్మించిరి. సింహికకు జన్మించిన రాహువు మొదలైన కుమారులు సైంహికేయులుగా ప్రసిద్ధి చెందారు.

హిరణ్యకశిపోః పుత్రాశ్చత్వారః ప్రథితౌజసః ।
అనుహ్రాదశ్చ హ్రాదశ్చ ప్రహ్లాదశ్చాతివైష్ణవః ॥7॥

సంహ్రాదశ్చ చతుర్థో౽భూత్ హ్రాదపుత్రో హ్రదస్తథా ।
సంహ్రాదపుత్ర ఆయుష్మాన్ శిబిర్బాష్కల ఏవ చ ॥8॥

హిరణ్యకశిపునకు తేజస్సంపన్నులయిన అనుహ్రాదుడు, హ్రాదుడు, విష్ణుభక్తుడైన ప్రహ్రా(హ్లా)దుడు, సంహ్రాదుడు అను నలుగురు కుమారులు కలిగారు. హ్రాదుని కుమారుడు హ్రదుడు ఆయుష్మంతుడు. శిబి, బాష్కలుడు అనువారు సంహ్రాదుని పుత్రులు.

విరోచనస్తు ప్రాహ్లాదిర్బలిర్జజ్ఞే విరోచనాత్ ।
బలేః పుత్రశతం త్వాసీత్ బాణజ్యేష్ఠం మహామునే ॥9॥

ప్రహ్లాదుని కుమారుడు విరోచనుడు. విరోచనుని పుత్రుడు బలి. బలికి నూరుగురు పుత్రులు. ఓ మునీ! వారిలో బాణుడు శ్రేష్ఠుడు.

పురాకల్పే హి బాణేన ప్రసాద్యోమాపతిం ప్రభుమ్ ।
పార్శ్వతో విహరిష్యామి ఇత్యేవం ప్రాప్త ఈశ్వరాత్ ॥10॥

పూర్వకల్పమున బాణుడు ఉమాపతిని ప్రసన్నుని చేసుకొని 'అతని ప్రక్కనే విహరించెదను' యను వరమును ఈశ్వరుని నుండి సంపాదించాడు.

హిరణ్యాక్షసుతాః పంచ శంబరః శకునిస్త్వితి ।
ద్విమూర్ధా శంకురార్యశ్చ శతమాసందనోః సుతాః ॥11॥

హిరణ్యాక్షునకు శంబరుడు, శకుని, ద్విమూర్ధుడు, శంకుడు, ఆర్యుడు అను అయిదు మంది కుమారులు. దనువుకు వందమంది కుమారులు కలిగారు.

స్వర్భానోః సుప్రభా కన్యా పులోమ్నస్తు శచీ స్మృతా ।
ఉపదానవీ హయశిరా శర్మిష్ఠా వార్షపర్వణీ ॥12॥

స్వర్భానువునకు సుప్రభ, పులోమునకు శచీ అను కుమార్తెలు కలిగిరి. ఉపదనువు కుమార్తె హయశిరుస్సు. వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ.

పులోమా కాలకా చైవ వైశ్వానరసుతే ఉభే ।
కశ్యపస్య తు భార్యే ద్వే తయోః పుత్రాశ్చ కోటయః ॥13॥

పులోమా, కాలకా అను ఇద్దరు వైశ్వానరుని కుమార్తెలు. వీరిరివురు కశ్యపుని భార్యలు. వారికి కోట్ల కొలది పుత్రులు జన్మించారు.

ప్రహ్లాదస్య చతుష్కోట్యో నివాతకవచాః కులే ।
తామ్రాయాః షట్సుతాః స్యుశ్చ కాకీ శ్యేనీ చ భాస్యపి ॥14॥

గృధ్రికా చ శుచిర్గ్రీవా తాభ్యః కాకాదయో౽భవన్ ।
అశ్వాశ్చోష్ట్రాశ్చ తామ్రాయా అరుణో గరుడస్తథా ॥15॥

వినతాయాః సహస్రం తు సర్పాశ్చ సురసాభవాః ।
కాద్రవేయాః సహస్రం తు శేషవాసుకితక్షకాః ॥16॥

దంష్ట్రిణః క్రోధవశగా ధరాయాః పక్షిణో జలే ।
సురభ్యాం గోమహిష్యాది ఇరోత్పన్నాస్తృణాదయః ॥17॥

ప్రహ్లాదుని కులమున నాలుగుకోట్ల నివాతకవచులు పుట్టారు. (కశ్యపుని భార్య అయిన) తామ్రకు కాకి, శ్యేని, భాసి, గృధ్రిక, శుచి, గ్రీవ అను ఆరుగురు కుమారులు. వారికి కాకులు మొదలైనవి పుట్టినవి. తామ్రకు గుర్రములు, ఒంటెలును జన్మించినవి. అరుణుడు, గరుడుడు వినతకుమారులు. సురసకు వేయి సర్పములు పుట్టినవి. కద్రువకు శేష, వాసుకి, తక్షకాది వేయిమంది కుమారులు కలిగారు. వీరందరూ కోరలు గలవారు. కోపముగలవారు. భూమిపై నివసించువారు. నీటిలో వీరు రెక్కలను కలిగి వుందురు. సురభికి గోవులు మహిషములు పుట్టినవి. అన్ని విధములయిన తృణాదులు ఇరా నుండి జన్మించినవి.

ఖసాయాం యక్షరక్షాంసి మునేరప్సరసోఽభవన్ ।
అరిష్టాయాస్తు గంధర్వాః కశ్యపాద్ధి స్థిరం చరమ్ ॥18॥

కశ్యప మునివలననే ఖస యను అప్సరస నుండి యక్షులు, రాక్షసులు, అరిష్ట నుండి గంధర్వులు జన్మించారు. ఈ విధంగా కశ్యపుని నుండి ఈ చరాచరజగత్తు ఏర్పడినది.

ఏషాం పుత్రాదయోఽసంఖ్యా దేవైర్వై దానవా జితాః ।
దితిర్వినష్టపుత్రా వై తోషయామాస కశ్యపమ్ ॥19॥

పుత్రమింద్రప్రహర్తారమిచ్ఛతీ ప్రాప కశ్యపాత్ ।
పాదాప్రక్షాలనాత్సుప్తా తస్యా గర్భం జఘాన హ ॥20॥

ఛిద్రమన్విష్య చేంద్రస్తు తే దేవా మరుతోఽభవన్ ।
శక్రస్యైకోనపంచాశత్సహాయా దీప్తతేజసః ॥21॥

వీరి పుత్రులు, మనుమలు, అసంఖ్యాకులు. ఒకప్పుడు దేవతలు దానవులను జయించారు. పుత్రులను పోగొట్టుకున్న దితి కశ్యపుని సంతోషపరచి, (అతని నుండి) ఇంద్రుని సంహరించగల కుమారుని పొందదలచి, అటువంటి వరమును కశ్యపుని నుండి పొందినది. అయితే పాదప్రక్షాళనము చేయకనే నిదురించిన ఆమెయొక్క గర్భమును ఇంద్రుడు ఛేదించాడు. అట్లు ఖండించ బడినవారు తేజోవంతులయి ఇంద్రునికి సహకరించు నలుబది తొమ్మిది మంది మరుత్తులు అనువారు దేవతలయ్యారు.

ఏతత్సర్వం హరిర్బ్రహ్మా అభిషిచ్య పృథుం నృపమ్ ।
దదౌ క్రమేణ రాజ్యాని అన్యేషామధిపో హరిః ॥22॥

హరి, బ్రహ్మలు, పృథువును రాజ్యాభిషిక్తుని చేసి రాజ్యము నంతటిని అతనికి ఇచ్చారు. ప్రభువయిన హరి క్రమముగ ఇతరులకు ఆయా రాజ్యాధికారముల నప్పగించాడు.

ద్విజౌషధీనాం చంద్రస్తు అపాం తు వరుణో నృపః ।
రాజ్ఞాం వైశ్రవణో రాజా సూర్యాణాం విష్ణురీశ్వరః । ॥23॥

వసూనాం పావకో రాజా మరుతాం వాసవః ప్రభుః ।
ప్రజాపతీనాం దక్షోఽథ ప్రహ్లాదో దానవాధిపః ॥24॥

పితౄణాం చ యమో రాజా భూతాదీనాం హరః ప్రభుః ।
హిమవాంశ్చైవ శైలానాం నదీనాం సాగరః ప్రభుః ॥25॥

గంధర్వాణాం చిత్రరథో నాగానామథ వాసుకిః ।
సర్పాణాం తక్షకో రాజా గరుడః పక్షిణామథ ॥26॥

ఐరావతో గజేంద్రాణాం గోవృషోఽథ గవామపి ।
మృగాణామథ శార్దూలః ప్లక్షో వనస్పతీశ్వరః ॥27॥


ఉచ్చైఃశ్రవాస్తథాశ్వానాం సుధన్వా పూర్వపాలకః ।
దక్షిణస్యాం శంఖపదః కేతుమాన్ పాలకో జలే ॥28॥

హిరణ్యరోమకః సౌమ్యే ప్రతిసర్గోఽయమీరితః ॥29॥

బ్రాహ్మణులకు, ఓషధులకు చంద్రుడు రాజు. జలములకు వరుణుడు రాజు. రాజులకు వైశ్రవణుడు, సూర్యులకు విష్ణువు, వసువులకు అగ్ని, మరుత్తులకు ఇంద్రుడు, ప్రజాపతులకు దక్షుడు, దానవులకు ప్రహ్లాదుడు. పితృదేవతలకు యముడు, నదులకు సముద్రుడు, గంధర్వులకు చిత్రరథుడు, నాగులకు వాసుకి, సర్పములకు తక్షకుడు, పక్షులకు గరుడుడు, గజములకు ఐరావతము, గోవులకు వృషభము, మృగములకు పులి, వనస్పతులకు ప్లక్షము (రావి), అశ్వములకు ఉచ్ఛైశ్రవము రాజులయ్యారు. అలాగే తూర్పునకు సుధన్వుడు, దక్షిణమునకు శంఖపదుడు, ఉత్తరమునకు కేతుమంతుడు, పశ్చిమమునకు హిరణ్యుడు పాలకులయ్యారు. ఈ విధంగా అవాంతర సృష్టి చెప్పబడింది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రతిసర్గే కశ్యపవంశవర్ణనం నామ ఏకోనవింశోఽధ్యాయః ॥19॥

అగ్నిమహాపురాణంలో కశ్యపవంశవర్ణనమనే పందొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



వింశోఽధ్యాయః - ఇరవయ్యవ అధ్యాయం

జగత్సర్గవర్ణనమ్ - జగత్సర్గవర్ణనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

ప్రథమో మహతః సర్గో విజ్ఞేయో బ్రహ్మణస్తు వః ।
తన్మాత్రాణాం ద్వితీయస్తు భూతసర్గో హి స స్మృతః ॥1॥

బ్రహ్మ చేసినది మొట్టమొదటి సృష్టి మహత్తు సృష్టి. రెండవది తన్మాత్రల సృష్టి. ఇది భూతసృష్టిగా పిలువబడింది.

వైకారికస్తృతీయస్తు సర్గ ఐంద్రియకః స్మృతః ।
ఇత్యేష ప్రాకృతః సర్గః సంభూతో బుద్ధిపూర్వకః ॥2॥

మూడవది ఇంద్రియములకు సంబంధించిన వైకారిక సృష్టి. ఈ విధముగా బుద్ధిపూర్వకముగా మహత్తునుండి రూపొందించినది ప్రాకృతసృష్టి.

ముఖ్యః సర్గశ్చతుర్థస్తు ముఖ్యా వై స్థావరాః స్మృతాః ।
తిర్యక్స్రోతాస్తు యః ప్రోక్తస్తైర్యగ్యోన్యస్తతః స్మృతః ॥3॥

ఇక నాల్గవది ముఖ్యసృష్టి. అది స్థావరములకు సంబంధించినది. పక్షులకు జంతు జాలమునకు సంబంధించిన సృష్టి 'తిర్యక్స్రోతస్సు' సృష్టి అనబడింది.

తథోర్ధ్వస్రోతసాం షష్ఠో దేవసర్గస్తు స స్మృతః ।
తతోఽర్వాక్స్రోతసాం సర్గః సప్తమః స తు మానుషః ॥4॥

ఆరవదయిన ఊర్ధ్వ స్రోతస్సును దేవసృష్టి అన్నారు. ఆ తరువాత ఏడవదయిన 'ఆర్వాక్స్రోతస్సు' మానవసృష్టికి సంబంధించినది.

అష్టమోఽనుగ్రహః సర్గః సాత్త్వికస్తామసశ్చ యః ।
పంచైతే వైకృతాః సర్గాః ప్రాకృతాశ్చ త్రయః స్మృతాః ॥5॥

సాత్త్విక, తామసములకు సంబంధించిన ఎనిమిదవ సృష్టిని 'అనుగ్రహసృష్టి' అన్నారు. చివరి అయిదు వైకృత సర్గలని, మొదటి మూడు ప్రాకృత సర్గలని చెప్పబడినవి.

ప్రాకృతో వైకృతశ్చైవ కౌమారో నవమస్తథా ।
బ్రహ్మతో నవ సర్గాస్తు జగతో మూలహేతవః ॥6॥

ప్రాకృతసర్గలు మూడు, వైకృతసర్గలు అయిదు, కౌమారమను నది తొమ్మిదవసర్గము. బ్రహ్మచే చేయబడిన ఈ తొమ్మిది సర్గలు జగత్సృష్టికి మూలకారణములు.

నిత్యో నైమిత్తికః సర్గస్త్రిధాఽత్ర కథితో జనైః ॥7॥

ప్రాకృతో దైనందినీయాదాంతర ప్రలయాదను ।
జాయంతే యత్రానుదినం నిత్యసర్గో హి స స్మృతః ॥8॥

సృష్టి నిత్యము, నైమిత్తికము, దైనందినము అని మూడు విధాలని చెప్పబడింది. అవాంతర ప్రళయములందు జరుగునది దైనందిన సృష్టి. దీనినే ప్రాకృత సృష్టి అని పిలిచారు. ప్రతి నిత్యము జరుగు దానిని నిత్యసృష్టి అన్నారు.

ఖ్యాత్యాద్యా దక్షకన్యాస్తు భృగ్వాద్యా ఉపమేయిరే ।
దైవో ధాతావిధాతారౌ భృగోః ఖ్యాతిరసూయత ।
శ్రియం చ పత్నీ విష్ణోర్యా స్తుతా శక్రేణ వృద్ధయే ॥9॥

భృగ్వాది ఋషులు దక్షుని కుమార్తెలయిన ఖ్యాత్యాదులను వివాహమాడారు. భృగువునకు ఖ్యాతియందు ధాత, విధాతలను ఇద్దరు దేవతలు, ఇంద్రుడు వృద్ధికొరకై ప్రార్థించిన విష్ణుపత్ని అయిన లక్ష్మి జన్మించారు.

ధాతుర్విధాతుర్ద్వౌ పుత్రౌ క్రమాత్ప్రాణో మృకండుకః ।
మార్కండేయో మృకండోశ్చ జజ్ఞే వేదశిరాస్తథా ॥10॥

ధాతకు ప్రాణుడు, విధాతకు మృకండుడు అను పుత్రులు కలిగారు. మృకండుని కూమారుడు మార్కండేయుడు. అతడికి వేదశిర జన్మించాడు.

పౌర్ణమాసశ్చ సంభూత్యాం మరీచేరభవత్సుతః ।
స్మృత్యామాంగిరసః పుత్రాః సినీవాలీ కుహూస్తథా ॥11॥

రాకా చానుమతిశ్చాత్రేరనసూయాప్యజీజనత్ ।
సోమం దుర్వాససం పుత్రం దత్తాత్రేయం చ యోగినామ్ ॥12॥

ప్రీత్యాం పులస్త్యభార్యాయాం దత్తోలిస్తత్సుతోఽభవత్ ।
క్షమాయాం పులహాజ్జాతః సహిష్ణుః సర్వపాదికః ॥13॥

మరీచిమహర్షికి సంభూతి వలన పౌర్ణమాసుడను కుమారుడు కలిగాడు. అంగిరసుని వలన స్మృతికి సినీవాలి, కుహూ, రాకా, అనుమతి అను పుత్రులు జన్మించారు. అనసూయయందు అత్రిమహర్షి సోముని, దుర్వాసుని, యోగి అయిన దత్తాత్రేయుని పుత్రులుగా పొందాడు. పులస్త్యుడు, భార్య అయిన ప్రీతి ద్వారా దత్తోలి యను పుత్రుని కన్నాడు. పులహునికి క్షమయందు సహిష్ణువు, సర్వపాదికుడను కుమారులు జన్మించారు.

సన్నత్యాం చ క్రతోరాసన్ బాలఖిల్యా మహౌజసః ।
అంగుష్ఠపర్వమాత్రాస్తే యే హి షష్టిసహస్రిణః ॥14॥

క్రతువునకు సన్నతి వలన మహాతేజోమూర్తులు, బొటున వేలు కణుపు ప్రమాణము కలవారును అగు అరవైవేలమంది వాలఖిల్యులు జన్మించారు.

ఊర్జాయాం చ వసిష్ఠాచ్చ రాజా గాత్రోర్ధ్వబాహుకః ।
సవనశ్చానఘః శుక్రః సుతపాః సప్త చర్షయః ।15॥

వసిష్ఠుని వలన ఊర్జయందు రాజు, గాత్ర, ఊర్ధ్వబాహువు, సవనుడు, అనఘుడు, శుక్రుడు, సుతపుడు అను ఏడుగురు ఋషులు జన్మించిరి.

పావకః పవమానోఽభూచ్ఛుచిః స్వాహాగ్నితోఽభవత్ ।
అగ్నిష్వాత్తా బర్హిషదోఽనగ్నయః సాగ్నయో హ్యజాత్ ॥16॥

స్వాహా వలన అగ్నికి, పావకుడు, పవమానుడు, శుచి అను ముగ్గురు కుమారులు కలిగారు. అగ్నిష్వత్తులు, బర్హిషదులు, అగ్నిసంబంధము లేనివారు, అగ్నిసంబంధమున్నవారు పితృదేవతలుగా ప్రసిద్ధులు.

పితృభ్యశ్చ స్వధాయాం చ మేనా వైధారిణీ సుతే ।
హింసా భార్యా త్వధర్మస్య తయోర్జజ్ఞే తథాఽనృతమ్ ॥17॥

కన్యా నికృతిస్తాభ్యాం భయం నరకమేవ చ ।
మాయా చ వేదనా చైవ మిథునం త్విదమేతయోః ॥18॥

తయోర్జజ్ఞేఽథ వై మాయా మృత్యుం భూతాపహారిణమ్ ।
వేదనా చ సుతం చాపి దుఃఖం జజ్ఞేఽథ రౌరవాత్ ॥19॥

పితృదేవతలకు స్వధ యందు మేనా, వైధారిణీ అను కుమార్తెలు పుట్టారు. అధర్మునికి భార్య అయిన హింస వలన అనృతము అను కుమారుడు, నికృతి అను కుమార్తె జన్మించారు. అనృత నికృతి జంటకు భయము, నరకము అను కుమారులు. మాయా, వేదన అను కుమార్తెలు కలిగిరి. మాయకు ప్రాణుల బాధలను తొలగించు మృత్యువు అను కుమారుడు, వేదనకు రౌరవునివలన దుఃఖము అను కుమారుడు జన్మించాడు.

మృత్యోర్వ్యాధిజరాశోకతృష్ణాక్రోధాశ్చ జజ్ఞిరే ।
బ్రహ్మణశ్చ రుదన్ జాతో రోదనాద్రుద్రనామకః ॥20॥

భవం శర్వమథేశానం తథా పశుపతిం ద్విజ ।
భీమముగ్రం మహాదేవమువాచ స పితామహః ॥21॥

మృత్యువునకు వ్యాధి, జర, శోకము, తృష్ణ, క్రోధము సంతానముగా జనించిరి. బ్రహ్మదేవుని నుండి రోదించుచు పుట్టిన కుమారుడు రుద్రుడను పేరు గలవాడైనాడు. అతనిని పితామహుడయిన బ్రహ్మ – భవ, శర్వ, ఈశాన, పశుపతి, భీమ, ఉగ్ర, మహాదేవ అను పేర్లతో పిలిచారు.

దక్షకోపాచ్చ తద్భార్యా దేహం తత్యాజ సా సతీ ।
హిమవద్దుహితా భూత్వా పత్నీ శంభోరభూత్పునః ॥22॥

దక్షుని యందలి కోపముచేత రుద్రుని భార్య సతీదేవి దేహత్యాగము చేసింది. మరలా ఆమె హిమవంతుని కూతురై శంభువునకు (రుద్రునకు) భార్య అయ్యింది.

ఋషిభ్యో నారదాద్యుక్తాః పూజాః స్నానాదిపూర్వకాః ।
స్వాయంభువాద్యాస్తాః కృత్వా విష్ణ్వాదేర్భుక్తిముక్తిగాః ॥23॥

స్వాయంభువాదుల చేతను, నారదాదిమహర్షుల చేతను ఋషులకు చెప్పబడిన స్నానపూర్వకముగా చేయవలసిన విష్ణ్వాదిదేవతల పూజలను వివరిస్తాను. ఈ పూజలు భక్తి, ముక్తులను కలుగజేస్తాయి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే జగత్సర్గవర్ణనం నామ వింశోఽధ్యాయః ॥20॥

అగ్నిమహాపురాణంలో జగత్సర్గవర్ణనమనే ఇరవయ్యవ అధ్యాయం సమాప్తం.



ఏకవింశోఽధ్యాయః – ఇరవై ఒకటవ అధ్యాయం

విష్ణ్వాదిదేవానాం సామాన్యపూజావిధానమ్ – విష్ణ్వాదిదేవతల సామాన్యపూజావిధానం

నారద ఉవాచ – నారదుడు చెప్పాడు.

సామాన్యపూజాం విష్ణ్వాదేర్వక్ష్యే మంత్రాంశ్చ సర్వదాన్ ।
సమస్తపరివారాయ అచ్యుతాయ నమో యజేత్ ॥1॥

ఇపుడు విష్ణువు మొదలయిన దేవతల సామాన్యపూజను, సర్వఫలములనిచ్చు మంత్రములను గురించి చెప్పెదను. సకల పరివారదేవతా సమేతుడైన అచ్యుతనకు నమస్కరించి పూజించాలి.

ధాత్రే విధాత్రే గంగాయై యమునాయై నిధి తథా ।
ద్వారశ్రియం వాస్తునరం శక్తిం కూర్మమనంతకమ్ ॥2॥

పృథివీం ధర్మకం జ్ఞానం వైరాగ్యైశ్వర్యమేవ చ ।
అధర్మాదీన్ కందనాలపద్మకేసరకర్ణికాః ॥3॥

ఋగ్వేదాద్యం కృతాద్యం చ సత్త్వాద్యర్కాదిమండలమ్ ।
విమలోత్కర్షిణీ జ్ఞానా క్రియా యోగా చ తా యజేత్ ॥4॥

విష్ణుపూజాంగముగ ధాతను, విధాతను, గంగను, యమునను, నిధిని, ద్వారలక్ష్మిని, వాస్తుపురుషుని, శక్తిని, కూర్మమును, అనంతుని, పృథివిని, ధర్మమును, జ్ఞానమును, వైరాగ్యమును, ఐశ్వర్యమును, అధర్మాదులను, కంద–నాల–పద్మకేసర–కర్ణికలతో కూడుకున్న పద్మమును, ఋగ్వేదాదులను, కృతయుగాదులను, సత్త్వాది గుణములను, సూర్యాదిమండలములను, సర్వశ్రేష్ఠములయిన జ్ఞాన – క్రియా – యోగాదిశక్తులను పూజించాలి.

ప్రహ్వీ సత్యా తథేశా చానుగ్రహామలమూర్తికా ।
దుర్గాం గిరం గణం క్షేత్రం వాసుదేవాదికం యజేత్ ॥5॥

ప్రహ్వీ, సత్య, ఈశ, అనుగ్రహివంటి అమలమూర్తులను, దుర్గను, గిరందేవిని, (భూత) గణములను, క్షేత్రములను, వాసుదేవాదులను పూజించాలి.

హృదయం చ శిరశ్చూదాం వర్మ నేత్రమథాస్త్రకమ్ ।
శంఖం చక్రం గదాం పద్మం శ్రీవత్సం కౌస్తుభం యజేత్ ॥6॥

హృదయమును, శిరస్సును, శిఖను, కవచమును, నేత్రములను, అస్త్రమును, శంఖమును, చక్రమును, గదను, పద్మమును, శ్రీవత్సమును, కౌస్తుభమును పూజించాలి.

వనమాలాం శ్రియం పుష్టిం గరుడం గురుమర్చయేత్ ।
ఇంద్రమగ్నిం యమం రక్షో జలం వాయుం ధనేశ్వరమ్ ॥7॥

ఈశానం తమజం చాస్త్రం వాహనం కుముదాదికమ్ ।
విష్వక్సేనం మండలాదౌ సిద్ధిః పూజాదినా భవేత్ ॥8॥

తరువాత వనమాలను, లక్ష్మిని, పుష్టిని, గరుడుని, గురువును, ఇంద్రుని, అగ్నిని, యముని, రక్షను, జలమును, వాయువును, కుబేరుని, ఈశ్వరుని, బ్రహ్మను, అస్త్రమును, వాహనమును, కుముదాదులను, పూజించాలి. విష్వక్సేనుని మండలారంభములో పూజించిన సిద్ధి లభిస్తుంది.

శివపూజాథ సామాన్యా పూర్వం నందినమర్చయేత్ ।
మహాకాలం యజేద్దుర్గం యమునాం చ గణాదికమ్ ॥9॥

గిరం శ్రియం గురుం వాస్తుం శక్త్యాదీన్ ధర్మకాదికమ్ ।
వామా జ్యేష్ఠా తథా రౌద్రీ కాలీ కలవికారిణీ ॥10॥

బలవికారిణీ చాపి బలప్రమథినీ క్రమాత్ ।
సర్వభూతదమనీ చ మదనోన్మాదినీ శివా ॥11॥

ఆ తరువాత శివునికి సంబంధించిన సామాన్య పూజలో ఆరంభమున నందిని పూజించాలి. మహాకాలుని, దుర్గను, యమునను, గణాదులను, వాగ్దేవిని, లక్ష్మిని, గురువును, వాస్తుపురుషుని,(ఆధార) శక్త్యాదులను, ధర్మాది ఇతర దేవతలను పూజించాలి. వామ – జ్యేష్ఠా–రౌద్ర–కాళీ– కలవికరిణీ – బలవికరిణీ – బలప్రమథినీ – సర్వభూతదమనీ–మదనోన్మాదినీ అను తొమ్మండుగురు శక్తులను పూజించాలి.

హాం హూం హాం శివమూర్తయే సాంగవక్త్రం శివం యజేత్ ।
హౌం శివాయ హౌమిత్యాది హామీశానాదివక్త్రకమ్ ॥12॥

'హాం, హూం, హాం శివమూర్తయే నమః' అను మంత్రముతో ఆయా అవయవములను, ముఖములను పూజించుచు శివపూజచేయాలి.'హౌం శివాయ హౌం' అని శివుని, 'హాం' అను బీజాక్షరములతో ఈశానాది ముఖములను పూజించాలి.

హాం గౌరీం గం గణః శక్రముఖాశ్చండో హ్రదాదికాః ।
క్రమాత్సూర్యార్చనే మంత్రా దండీ పూజ్యశ్చ పింగలః ॥13॥

'హాం' అని గౌరిని, 'గం' అని గణములను, ఇంద్రుని, చండుని, హృదయమును పూజించాలి. సూర్యార్చనలో మంత్రములను వరుసక్రమములో పఠించాలి. తరువాత పింగళ వర్ణములోని దండధరుని పూజించాలి.

ఉచ్చైఃశ్రవాశ్చారుణశ్చ ప్రభూతం విమలం యజేత్ ।
సోమం సంధ్యే పరసుఖం స్కందాద్యం మధ్యతో యజేత్ ॥14॥

తరువాత వరుసగా ఉచ్చైఃశ్రవస్సును, సూర్యరథసారథి అయిన అరుణుని పూజించాలి. ఆ తరువాత ప్రభూతుని, విమలుని, సోముని, సంధ్యలను, పరసుఖుని, స్కందాదులను మధ్యలో పూజించాలి.

దీప్తా సూక్ష్మా జయా భద్రా విభూతిర్విమలా యజేత్ ।
అమోఘా విద్యుతా చైవ పూజ్యాథో సర్వతోముఖీ ॥15॥

దీప్తా-సూక్ష్మా-జయా-భద్రా-విభూతి-విమలా-అమోఘా - విద్యుతా - అను ఎనిమిది మంది పిడుగుకు సంబంధించిన శక్తులను పూజించాలి. ఈశక్తులు అన్ని వైపులా వ్యాపించి వుంటాయి.

అర్కాసనం హి ఖం ఖం సోల్కాయేతి చ మూర్తికమ్ ।
హ్రాం హ్రీం సః సూర్యాయ నమ ఆం నమో హృదయాయ చ ॥16॥

'హం, ఖం, ఖం' అను బీజాక్షరములతో అర్కాసనమును, 'సోల్కాయ' సూర్యవిగ్రహమును, 'హ్రాం హ్రీం, సః సూర్యాయ నమః' అని సూర్యుని 'ఆం నమో హృదయాయ" అని హృదయమును పూజించాలి.

అర్కాయ శిరసే తద్వదగ్నీశాశ్రయవాయుగాన్ ।
భూర్భువః స్వరే జ్వాలినీ శిఖా హూం కవచం స్మృతమ్ ॥17॥

'ఓం అర్కాయ నమః' అని శిరస్సును, అట్లే అగ్ని ఈశ, వాయువులను అధిష్ఠించిన సూర్యుని పూజించాలి. 'భూః, భువః,స్వః' అను మంత్రములో జ్వలించు శిఖను, 'హూం' అను మంత్రముతో కవచమును పూజించాలి.

భాం నేత్రం రస్తథార్కాస్త్రం రాజ్ఞీ శక్తిశ్చ నిఃస్వకా ।
సోమోఽంగారేకోఽథ బుధో జీవః శుక్రః శనిః క్రమాత్ ॥18॥
రాహుః కేతుస్తేజశ్చండః సంక్షేపాదథ పూజనమ్ ।
ఆసనం మూర్తయే మూలం హృదాద్యం పరిచారకః ॥19॥

ప్రకాశమును, నేత్రములను, అస్త్రములను, సూర్యునికిచెందిన రాజ్ఞీ, శక్తి, నిఃస్వకా అను శక్తులను పూజించాలి. ఆ తరువాత వరుసగా సోమ - అంగారక- బుధ- గురు-శుక్ర-శని-రాహు-కేతు చంద్రాదుల పూజలను సంక్షేపముగా చెబుతాను. సాధకుడు, తాను పూజించు దేవతామూర్తుల ఆసనములను, హృదయాది మూలమంత్రములను తెలుసుకోవాలి.

విష్ణ్వాసనం విష్ణుమూర్తే రాం శ్రీం శ్రీం శ్రీధరో హరిః ।
హ్రీం సర్వమూర్తిమంత్రోఽయమితి త్రైలోక్యమోహనః ॥20॥

'రాం హ్రీం శ్రీం, శ్రీధరాయహరయే నమః' అనునది విష్ణుమూర్తి ఆసనమునకు సంబంధించిన మంత్రము. ముల్లోకాలను సమ్మోహనము చేయు 'హ్రీం' అను మంత్రము సమస్త(దేవతా)మూర్తులకు వినియోగించదగిన మంత్రము.

క్లీం హృషీకేశో హూం విష్ణుః స్వరైర్దీర్ఘైర్హృదాదికమ్ ।
సమస్తైః పంచమీ పూజా సంగ్రామాదౌ జయాదిదా ॥21॥

'క్లీం హృషీకేశాయ (నమః)' 'హూం విష్ణవే(నమః)' అను మంత్రములను దీర్ఘస్వరములతో హృదయాదులను పూజించాలి. ఈ మంత్రములతో చేయు పంచమీపూజ యుద్ధములందు విజయము చేకూరుస్తుంది.

చక్రం గదాం క్రమాచ్ఛంఖం ముసలం ఖడ్గశార్ఙ్గకమ్ ।
పాశాంకుశౌ చ శ్రీవత్సం కౌస్తుభం వనమాలయా ॥22॥

అలాగుననే వరుసగా చక్రమును, గదను, శంఖమును, ముసలమును, ఖడ్గమును, శార్ఙ్గమును, పాశమును, అంకుశమును, శ్రీవత్సమును, కౌస్తుభమును, వనమాలను పూజించాలి.

శ్రీం శ్రీర్మహాలక్ష్మీస్తార్క్ష్యో గురురింద్రాదయోఽర్చనమ్ ।
సరస్వత్యాసనం మూర్తి రోం హ్రీం దేవీ సరస్వతీ ॥23॥

'శ్రీం' అను మంత్రముతో శ్రీదేవిని, మహాలక్ష్మిని, తార్క్ష్యుని, గురువును, ఇంద్రాదులను పూజించాలి. 'రోం హ్రీం దేవ్యై సరస్వత్యై నమః,' అను మంత్రముతో సరస్వతీదేవి మూర్తిని, ఆసనమును పూజించాలి.

హృదాద్యా లక్ష్మీర్మేధా చ కలా తుష్టిశ్చ పుష్టికా ।
గౌరీ ప్రభా మతిర్దుర్గా గణో గురుశ్చ క్షేత్రపః ॥24॥

తరువాత లక్ష్మీ, మేధా, కలా, తుష్టి, పుష్టి, గౌరీ, ప్రభా, మతి, దుర్గా, గణదేవతలను, గురువును క్షేత్రపాలుని హృదయాది మంత్రములతో పూజించాలి.

తథా గం గణపతయే చ హ్రీం గౌర్యై చ శ్రీం శ్రియై ।
హ్రీం త్వరితాయై ఐం క్లీం సౌం త్రిపురా చతుర్థ్యంతా నమోంతకా ॥25॥

ప్రణవాద్యాశ్చ నామాద్యమక్షరం బిందుసంయుతమ్ ।
ఓం యుతా వా సర్వమంత్రాః పూజనాజ్జపతః స్మృతాః ॥26॥

'గం' అను బీజాక్షరమును గణపతికి, 'హ్రీం'ను గౌరికి, 'శ్రీం'ను లక్ష్మికి, 'హ్రీం'ను త్వరితకు, 'ఐం,క్లీం, సౌం'లను త్రిపురాదేవికి చేర్చి, చతుర్థ్యంతములతో 'నమః' అను పదముతో మంత్రములను ముగించాలి. (అలాగుననే నామమునకు ముందు బిందు సంయుతమయిన ప్రణవమును చేర్చి గాని లేదా 'ఓం' తో కూర్చి గాని, సమస్త మంత్రములను నిర్మించుకుని జపమున వుపయోగించాలి. ఉదాః 'ఓం గం గణేశాయనమః', 'ఓం హ్రీం గౌర్యై నమః', 'ఓం శ్రీం లక్ష్మైః నమః', 'ఓం హ్వీం త్వరితాయైనమః', 'ఓం ఐం క్లీం సౌం త్రిపురాయై నమః')

హోమస్తిలఘృతాద్యైశ్చ ధర్మకామార్థమోక్షదాః ।
పూజామంత్రాన్ పఠేద్యస్తు భుక్తభోగో దివం వ్రజేత్ ॥27॥

నువ్వులు, నేయి మొదలయిన ద్రవ్యములను వినియోగించి పై మంత్రముల నుచ్చరించుచు చేసిన హోమము ధర్మార్థకామమోక్షముల నిచ్చి జీవించి యుండగా సుఖమును, అనంతరము స్వర్గమును ఇచ్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే విష్ణ్వాదిదేవతాసామాన్యపూజావిధాన వర్ణనం నామ వింశోఽధ్యాయః ॥21॥

అగ్నిమహాపురాణంలో విష్ణ్వాదిదేవతల సామాన్యపూజావిధాన వర్ణనమనే
ఇరవై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వావింశోऽధ్యాయః - ఇరవై రెండవ అధ్యాయం

పూజాధికారార్థం సామాన్యస్నానవిధిః - పూజాధికారం కొరకు సామాన్యస్నానవిధి

నారద ఉవాచ - నారదుడు చెప్పసాగాడు.

వక్ష్యే స్నానం క్రియాద్యర్థం నృసింహేన తు మృత్తికామ్ ।
గృహీత్వా తాం ద్విధా కృత్వా మలస్నానమథైకయా ॥1॥

నిమజ్యాచమ్య విన్యస్య సింహేన కృతరక్షకః ।
విధిస్నానం తతః కుర్యాత్ ప్రాణాయామపురస్సరమ్ ॥2॥

యాగాదిక్రియలను నిర్వహించుటకు (ముందు, చేయవలసిన) స్నానమును గురించి చెప్పెదను. నృసింహ మంత్రముతో మృత్తికను (మట్టిని) తీసుకొని దానిని రెండు భాగములుగా చేసి ఒక భాగముతో మలస్నానము చేయాలి. నీట మునిగి ఆచమనం చేసి నృసింహమంత్రముతో న్యాసం చేసి రక్షణను పొంది, ప్రాణాయామపూర్వకం స్నానవిధిని ఆచరించాలి.

హృది ధ్యాయన్ హరిం దేవం మంత్రేణాష్టాక్షరేణ హి ।
త్రిధా పాణితలే మృత్స్నాం దిగ్బంధం సింహజప్తతః ॥3॥

వాసుదేవప్రజప్తేన తీర్థం సంకల్ప్య చాలభేత్ ।
గాత్రం వేదాదిమంత్రైశ్చ సమ్మార్జ్యారాధ్యమూర్తిగమ్ ॥4॥

స్మృత్వాఘమర్షణం వస్త్రం పరిధాయ సమాచరేత్ ।
విన్యస్య మంత్రైర్నిర్మాజ్య పాణిస్థం జలమేవ చ ॥5॥

నారాయణేన సంయమ్య వాయుమాఘ్రాయ చోత్సృజేత్ ।
జలం ధ్యాయన్ హరిం పశ్చాత్ దత్త్వార్ఘ్యం ద్వాదశాక్షరమ్ ॥6॥

జప్త్వాऽన్యాన్ భక్తితస్తర్ప్య యోగపీఠాదితః క్రమాత్ ।
మంత్రాన్ దిక్పాలపర్యంతాన్ ఋషీన్ పితృగణానపి ॥7॥

మనుష్యాన్ సర్వభూతాని స్థావరాంతాన్ యథాచమేత్ ।
న్యస్య చాత్మని సంహృత్య మంత్రాన్ యాగగృహం వ్రజేత్ ॥8॥

ఏవమన్యాస్తు పూజాసు మూలాద్యైః స్నానమాచరేత్ ॥9॥

అష్టాక్షరమంత్రమును జపించుచు శ్రీమహావిష్ణువును హృదయంలో ధ్యానించాలి. అరచేతిలోని మట్టిని మూడు భాగములుగా చేసికొని నృసింహమంత్రమును జపించుచు దిగ్బంధము చేయాలి. వాసుదేవమంత్రమును జపించుచు సంకల్పించి, తీర్థమును స్పృశించాలి. వేదాది మంత్రములచే గాత్రమును తుడుచుకుని మూర్తిలోని దేవుని ఆరాధించి, అఘమర్షణమంత్రమును పఠించుచు వస్త్రమును ధరించాలి. మంత్రములచే విన్యాసం చేసి, చేతిలోని నీటిని నిర్మార్జనము చేసి, నారాయణమంత్రముతో ప్రాణాయామం చేసి, జలమును వాసనచూచి వదలిపెట్టాలి. హరిని ధ్యానించుచు అర్ఘ్యము నిచ్చి ద్వాదశాక్షరమంత్రమును జపించాలి. యోగపీఠమును ముందుగా పూజించి, క్రమముగా ఇతర దేవతలకు తర్పణము చేయాలి. మంత్రములను, దిక్పాలుర వరకు ఇతర దేవతలను, ఋషులను, పితృదేవతలను, మనుష్యులను, సర్వభూతములను తన అంగములందు న్యాసమును చేసి, మంత్రపఠనమును ఆపి యాగమంటపమును ప్రవేశించాలి. ఇట్టి ఇతర పూజలలోను మూలమంత్రములతో స్నానం నాచరించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సామాన్యస్నానవిధివర్ణనం నామ ద్వావింశోఽధ్యాయః ॥22॥

అగ్నిమహాపురాణంలో పూజాధికారం కొరకు సామాన్యస్నానవిధి అనే
ఇరవై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోవింశోఽధ్యాయః – ఇరవై మూడవ అధ్యాయం

మూర్త్యాదిదేవానాం సామాన్య పూజావిధిః – మూర్తి మొదలగు దేవతల సామాన్య పూజావిధి

నారద ఉవాచ – నారదుడు చెప్పసాగాడు.

వక్ష్యే పూజావిధిం విప్రా యం కృత్వా సర్వమాప్నుయాత్ ।
ప్రక్షాలితాంఘ్రిరాచమ్య వాగ్యతః కృతరక్షణః ॥1॥

ప్రాఙ్ముఖః స్వస్తికం బద్ధ్వా పద్మాద్యపరమేవ చ ।
యం బీజం నాభిమధ్యస్థం ధూమ్రం చండానిలాత్మకమ్ ।
విశ్లేషయేదశేషం తు ధ్యాయన్ కాయాత్తు కల్మషమ్ ॥2॥

ఓ విప్రులారా! ఏ పూజావిధిచే సమస్త కోరికలు పొందవచ్చునో దానిని తెలిపెదను. పాదప్రక్షాళనం చేసుకొని, ఆచమనం చేసి, మౌనం నవలంబించి, రక్షణను చేసుకొని, పూర్వాభిముఖముగా స్వస్తికాసనమున గాని, పద్మాసనమున గాని లేదా మరి ఏదైనా ఒక ఆసనమున కూర్చొనాలి. నాభిమధ్యము నందున్నదియు, ధూమ్రవర్ణమును కలిగినదియు, తీవ్రవాయురూపము నందుండునదియు అయిన 'యం' బీజమును ధ్యానించుట ద్వారా శరీరమునందలి కల్మషము నంతటిని శోషింపచేయాలి.

క్షౌం హృత్పంకజమధ్యస్థం బీజం తేజోనిధిం స్మరన్ ।
అధోర్ధ్వతిర్యగ్గాభిస్తజ్జ్వాలాభిః కల్మషం దహేత్ ॥3॥

హృదయపద్మంయొక్క మధ్యమున తేజోనిధియగు 'క్షౌం' అను బీజమును స్మరించుచు క్రిందికి, పైకి, అన్ని వైపులా ప్రసరించు జ్వాలలచే కల్మషమును కాల్చివేయాలి.

శశాంకాకృతివద్ధ్యాయేదంబరస్థం సుధాంబుభిః ॥4॥
హృత్పద్మవ్యాపిభిర్దేహం స్వకమాప్లావయేత్సుధీః ।
సుషుమ్నాయోనిమార్గేణ సర్వనాడీవిసర్పిభిః ॥5॥

ఆకాశమునందు చంద్రుని ఆకారమువంటి ఆకారమును ధ్యానించాలి. బుద్ధిమంతుడైన సాధకుడు ఆ ఆకారము నుండి స్రవించునవియు, సుషుమ్నానాడి ద్వారా సమస్త నాడులకు వ్యాపించునవియు, హృదయపద్మమున వ్యాపించియున్నవి అగు అమృతధారల చేత తన దేహమును నింపాలి.

శోధయిత్వా న్యసేత్తత్త్వం కరశుద్ధిరథాస్త్రకమ్ ।
వ్యాపకం హస్తయోరాదౌ దక్షిణాంగుష్ఠతోఽంగకమ్ ॥6॥

మూలం దేహే ద్వాదశాంగం న్యసేన్మంత్రైర్ద్విషట్కకైః ।
హృదయం చ శిరశ్చైవ శిఖావర్మాస్త్రలోచనే ॥7॥

ఉదరం చ తథా పృష్ఠం బాహూరూజానుపాదకమ్ ।
ముద్రాం దత్త్వా స్మరేద్విష్ణుం జప్త్వాష్టశతమర్చయేత్ ॥8॥

తత్త్వము(పూజ్యాద్రవ్యము)లను పవిత్రీకరించిన తరువాత తన చేతులను పవిత్రీకరించుకొనవలెను. ముందు కుడిచేతి బొటనవ్రేలితో ఆరంభించి రెండు చేతివ్రేళ్లను న్యాసము చేయాలి. తరువాత పన్నెండక్షరముల మూల మంత్రములచేత దేహమునందలి హృదయము, శిరస్సు, శిఖ, వర్మ, అస్త్రము, నేత్రములు, ఉదరము, పృష్ఠభాగము, చేతులు, ఊరువులు, మోకాళ్ళు, పాదములు అను ద్వాదశాంగములపై న్యాసము చేయాలి. తరువాత ముద్రలను పట్టి విష్ణునామమును నూటఎనిమిది సార్లు జపించి పూజించాలి.

వామే తు వర్ధనీం న్యస్య పూజాద్రవ్యం తు దక్షిణే ।
ప్రక్షాల్యాస్త్రేణ చార్ఘ్యేఽథ గంధపుష్పాన్వితే న్యసేత్ ॥9॥

జలకుంభమును ఎడమవైపునను, పూజాద్రవ్యములను తనకు కుడివైపునను వుంచుకొని అర్ఘ్యాస్త్రముల చేత వాటిని ప్రక్షాళనం చేసి గంధపుష్పాదులతో అలంకరించాలి.

చైతన్యం సర్వగం జ్యోతిరస్త్రజప్తేన వారిణా ।
ఫడంతేన తు సంసిచ్య హస్తే ధ్యాత్వా హరిం పరమ్ ॥10॥

సర్వవ్యాపకం, జ్యోతిస్వరూపం అయిన చైతన్యమును 'అస్త్రాయఫట్' అని అభిమంత్రించిన ఉదకముతో చేతులను తడుపుకుని పరుడైన హరిని ధ్యానించాలి.

ధర్మం జ్ఞానం చ వైరాగ్యమైశ్వర్యం వహ్నిదిఙ్ముఖాన్ ।
అధర్మాదీని గాత్రాణి పూర్వాదౌ యోగపీఠకే ॥11॥

పూర్వాది యోగపీఠం నందు ధర్మమును, జ్ఞానమును, వైరాగ్యమును, ఐశ్వర్యమును ఆగ్నేయాది దిక్కులందు భావించి, శారీరకమయిన అధర్మాది పాపములను విసర్జించు కోవాలి.

కూర్మం పీఠే హ్యనంతం చ పద్మం సూర్యాదిమండలమ్ ।
విమలాద్యాః కేసరస్థాః గ్రహాః కర్ణికసంస్థితాః ॥12॥

పూర్వం స్వహృదయే ధ్యాత్వా ఆవాహ్యార్చేచ్చ మండలే ।
అర్ఘ్యం పాద్యం తథాచామం మధుపర్కం పునశ్చ తత్ ॥13॥

స్నానం వస్త్రోపవీతం చ భూషణం గంధపుష్పకమ్ ।
ధూపదీపనైవేద్యాని పుండరీకాక్షవిద్యయా ॥14॥

(పూజా) పీఠమునందు కూర్మమును, అనంతుని, పద్మమును, సూర్యాది మండలములను, కేసరములందుండు విమలాది దేవతలను, కర్ణికాదుల యందుండు గ్రహములను, ముందు తన హృదయమునందు ధ్యానించి ఆ తరువాత మండలముపై (ఆ దేవతలను) ఆవాహనముచేసి, వైష్ణవవిధి ప్రకారం అర్ఘ్య, పాద్య, ఆచమన, మధుపర్క, స్నాన, వస్త్ర, యజ్ఞోపవీత అలంకారములను, గంధ, పుష్ప, దీప, ధూప, నైవేద్యాదులను సమర్పించి పూజించాలి.

యజేదంగాని పూర్వాదౌ ద్వారి పూర్వే పరే஽ ండజమ్ ।
దక్షే చక్రం గదాం సౌమ్యే కోణే శంఖం ధనుర్న్యసేత్ ॥15॥

దేవస్య వామతో దక్షే చేషుధి ఖడ్గమేవ చ ।
వామే చర్మ శ్రియం దక్షే పుష్టిం వామే஽ గ్రతో న్యసేత్ ॥16॥

ఆ తరువాత మూర్తికి పూర్వాది దిక్కులందు అంగదేవతలను పూజించాలి. మూర్తికి ద్వారమునను, తూర్పు–పశ్చిమ దిక్కులందు గరుత్మంతుని, కుడివైపున చక్రమును, గదను ఎడమవైపున శంఖమును ధనుస్సును, ఎడమవైపు క్రిందిభాగమున అంబులపొదను డాలును, కుడివైపున ఖడ్గమును వుంచాలి. క్రిందిభాగమున మూర్తికి ముందు ఎడమవైపున లక్ష్మిని, కుడివైపున పుష్టిని వుంచాలి.

వనమాలాం చ శ్రీవత్సకౌస్తుభో దిక్పతీన్ బహిః ।
స్వమంత్రైః పూజయేత్సర్వాన్ విష్ణోరర్చావసానతః ॥17॥

అలాగే (మూర్తి శరీరముపై) వనమాలను, శ్రీవత్సమును, కౌస్తుభమును అలంకరించాలి. తరువాత వెలుపల దిక్పాలకులను, అంగదేవతలను అందరినీ ఆయా మంత్రములతో పూజించాలి.

వ్యస్తేన చ సమస్తేన అంగైర్బీజేన వై యజేత్ ।
జప్త్వా ప్రదక్షిణీకృత్య స్తుత్వార్ఘ్యం చ సమర్ప్య చ ॥18॥

హృదయే విన్యసేద్ధ్యాత్వా అహం బ్రహ్మ హరిస్త్వితి ।
ఆగచ్ఛావాహనే యోజ్యం క్షమస్వేతి విసర్జనే ॥19॥

విష్ణుపూజాంతమున బీజమంత్రములను సంక్షేపముగా గాని, సమగ్రముగా గాని పఠించుచు అంగదేవతలను పూజించాలి. జపించుచు, ప్రదక్షిణము చేయుచు, స్తుతించుచు, అర్ఘ్యమును సమర్పించుచు, 'నేనే బ్రహ్మను, నేనే హరిని' అని హృదయమున ధ్యానము చేయుచు, ఆవాహన సమయున 'ఆగచ్ఛ' అనియు విసర్జన సమయమున 'క్షమస్వ' అనియు పలుకవలెను.

ఏవమష్టాక్షరాద్యైశ్చ పూజాః కృత్వా విముక్తిభాక్ ।
ఏకమూర్త్యర్చనం ప్రోక్తం నవవ్యూహార్చనం శ్రుణు ॥20॥

ఈ విధంగా ముక్తిని కోరువారలు అష్టాక్షరాదిమంత్రములతో పూజించాలి. ఇప్పటివరకు ఒక మూర్తిని అర్చించు విధానమును తెలిపితిని. (ఇప్పుడు) తొమ్మిది వ్యూహముల పూజను వినుము.

అంగుష్ఠకద్వయే న్యస్య వాసుదేవం బలాదికాన్ ।
తర్జన్యాదౌ శరీరేఽథ శిరోలలాటవక్త్రకే ॥21॥

హృన్నాభిగుహ్యజాన్వంఘ్రౌ మధ్యే పూర్వాదికం యజేత్ ।
ఏకపీఠం నవవ్యూహం నవపీఠం చ పూర్వవత్ ॥22॥

నవాబ్జే నవమూర్త్యా చ నవవ్యూహం చ పూర్వవత్ ।
పద్మమధ్యే చ తత్స్థాని వాసుదేవం చ పూజయేత్ ॥23॥

ముందు రెండు బొటనవ్రేళ్ళ మీదను, ఇతర వ్రేళ్ళమీదను, శరీరము నందును, శిరస్సు, నుదురు, ముఖము, హృదయము, నాభి, గుహ్యము, మోకాలు, పాదము వీటియందు వాసుదేవుని బలాదులను న్యాసము చేసి, మధ్యయందు పూర్వాది దిక్కులను పూజించవలెను. ఒకే వేదికమీద క్రమముగా నవవ్యూహములను, నవపీఠములను మునుపటి వలె స్థాపనము చేసి, వాటి మీద నవాబ్జములను వాటియందు నవమూర్తులను నవవ్యూహములను స్థాపనము చేసి పద్మమధ్యమునందు వాసుదేవుని పూజించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మూర్త్యాదిదేవానాం సామాన్యపూజావిధి నామ త్రయోవింశోఽధ్యాయః ॥23॥

అగ్నిమహాపురాణంలో మూర్తి మొదలగు దేవతల సామాన్య పూజావిధి అనే ఇరవై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్వింశోఽధ్యాయః – ఇరవై నాల్గవ అధ్యాయం

కుండనిర్మాణాగ్నికార్యాదివిధిః – కుండనిర్మాణము, అగ్నికార్యాది విధులు

నారద ఉవాచ – నారదుడు చెప్పసాగాడు.

అగ్నికార్యం ప్రవక్ష్యామి యేన స్యాత్సర్వకామభాక్ ।
చతురభ్యధికం వింశమంగులం చతురస్రకమ్ ॥1॥

సూత్రేణ సూత్రయిత్వా తు క్షేత్రం తావత్ ఖనేత్సమమ్ ।
ఖాతస్య మేఖలాః కార్యాస్త్యక్త్వా చైవాంగులద్వయమ్ ॥2॥

సమస్త కోరికలను నెరవేర్చు అగ్నికార్యమును చెప్పెదను. ఇరువది నాలుగు అంగుళముల విస్తీర్ణముగల చతురస్ర క్షేత్రమును సూత్రముతో కొలచి సమముగా త్రవ్వాలి. అట్లు త్రవ్విన దానికి రెండంగుళములు విడిచి ఒడ్డు మేఖల వేయాలి.

సత్త్వాదిసజ్ఞాః పూర్వాస్యా ద్వాదశాంగులముచ్ఛ్రితాః ।
అష్టాంగులా ద్వ్యంగులాథ చతురంగులవిస్తృతా ॥3॥

సత్త్వము మొదలగు పేర్లు గల ఆ మేఖలలు (పరిధులు) పూర్వాభిముఖములుగా, పండ్రెండు అంగుళముల ఎత్తు (పొడవు) కలవిగా వుండవలెను. ఒకటి ఎనిమిది అంగుళముల విస్తారమును, రెండవది రెండంగుళముల విస్తారమును, మూడవది నాలుగు అంగుళముల విస్తారమును కలిగి వుండాలి.

యోనిర్దశాంగులా రమ్యా షట్చతుద్వ్యంగులోచ్ఛ్రితా ।
క్రమాన్నిమ్నా తు కర్తవ్యా పశ్చిమాశావ్యవస్థితా ॥4॥

ముందువైపున రమ్యమైన యోని పది అంగుళముల విస్తీర్ణము కలిగి, వరుసగా ఆరు, నాలుగు, రెండు అంగుళముల ఎత్తును (పొడవు) కలిగివుండాలి. పడమట నున్న దానిని క్రమంగా లోతుగా నుండునట్లు చేయాలి.

అశ్వత్థపత్ర సదృశీ కించిత్కుండే నివేశితా ।
తుర్యాంగులాయతం నాలం పంచదశాంగులాయతమ్ ॥5॥

రావి ఆకు ఆకారములో ఉన్నదానిని కొద్దిగా కుండములోనికి చేరినట్లు నిర్మించాలి. దాని నాళము నాలుగు, ఐదు, పది అంగుళముల పొడవు వుండవలెను.

మూలం తు త్ర్యంగులం యోన్యా అగ్రం తస్యాః షడంగులమ్ ।
లక్షణం చైకహస్తస్య ద్విగుణం ద్వికారాదిషు ॥6॥

ఆ యోనియొక్క మూలము మూడు అంగుళములు, దాని అగ్రము (ముందుభాగము) ఆరు అంగుళములు వుండాలి. ఏకహస్త కుండలక్షణము ద్విహస్తకుండాదుల విషయమున రెట్టింపు అవుతుంది.

ఏకత్రిమేఖలం కుండం వర్తులాది వదామ్యహమ్ ।
కుండార్ధే తు స్థితం సూత్రం కోణే యదతిరిచ్యతే ॥7॥

తదర్ధదిశి సంస్థాప్య భ్రామితం వర్తులం భవేత్ ।
కుండార్ధం కోణభాగార్ధం దిశి చోత్తరతో బహిః ॥8॥

పూర్వపశ్చిమతో యత్నాల్లాంఛయిత్వా తు మధ్యతః ।
సంస్థాప్య భ్రమితం కుండమర్ధచంద్రం భవేచ్ఛుభమ్ ॥9॥

ఒక మేఖల, మూడు మేఖలలు గల వర్తులాది కుండములను గురించి చెప్పెదను. కుండము యొక్క అర్ధమునందు సూత్రంయొక్క ఒక కొసను వుంచి, కోణమునందు మిగిలిన సూత్రపు కొసనుంచి దిక్కులందు త్రిప్పిన అది వర్తులమవుతుంది. కుండార్ధమును మించిన కోణభాగార్ధమును బయట ఉత్తరభాగమున పెంచి, పూర్వపశ్చిమములవైపు బయటకు చాపి, మధ్యము నందుంచి సూత్రమును త్రిప్పినచో శుభకరమైన అర్ధచంద్రాకార కుండమేర్పడును.

పద్మాకారే దలాని స్యుః మేఖలాయాం తు వర్తులే ।
బాహుదండప్రమాణం తు హోమార్థం కారయేచ్ఛుభమ్ ।
సప్తపంచాంగులం వాపి చతురస్రం తు కారయేత్ ॥10॥

పద్మాకారమయిన వర్తులకుండము నందు, మేఖల యందు దళము నేర్పరుచవలెను. హోమం చేయుటకు చేతిప్రమాణము లేదా పంద్రెండు అంగుళములు గల సృక్కును (గరిటెను) చేయించాలి.

త్రిభాగేన భవేద్గర్తం మధ్యే వృత్తం సుశోభనమ్ ॥11॥
తిర్యగూర్ధ్వం సమం ఖాత్వా బహిరర్ధం తు శోధయేత్ ।
అంగులస్య చతుర్థాంశం శేషార్ధార్ధం తథాంతతః ॥12॥

దాని మధ్యలో మూడవభాగము అందమయిన వర్తులాకార(గుండ్ర)ముగా పల్లమును చేయాలి. పైభాగమున అడ్డముగా సమానముగా పల్లమును చేసి మిగిలిన అర్ధాంగుళభాగము శోధించ (నున్నగా చేయ)వలెను.

ఖాతస్య మేఖలాం రమ్యాం శేషార్ధేన తు కారయేత్ ।
కంఠం త్రిభాగవిస్తారం అంగుష్ఠకసమాయతమ్ ॥13॥

సార్ధమంగుష్ఠకం వా స్యాత్తదగ్రే తు ముఖం భవేత్ ।
చతురంగులవిస్తారం పంచాంగులమథాపి వా ॥14॥

త్రికం ద్వ్యంగులకం తత్స్యాన్మధ్యం తస్య సుశోభనమ్ ।
ఆయామస్తత్సమస్తస్య మధ్యనిమ్నః సుశోభనః ॥15॥

సుషిరం కంఠదేశే స్యాద్విశేద్యావత్కనీయసీ ।
శేషం కుండం తు కర్తవ్యం యథారుచి విచిత్రితమ్ ॥16॥

నాలుగవ వంతు అంగుళమును మిగిలిన అర్ధములో అర్ధమును కూడా శోధించాలి. మిగిలిన సగభాగమును గోతికి అందమైన మేఖలను ఏర్పరుచవలెను. త్రిభాగవిస్తారము కలిగిన, మరియు అంగుష్ఠమంత ఆయాతనము కలిగిన కంఠమును చేయవలెను. దాని ముందుభాగమున నాలుగు లేదా అయిదు అంగుళముల ప్రమాణము గల ముఖమును చేయవలెను. దాని మధ్యభాగం ఆరు అంగుళముల ప్రమాణముండాలి. దాని ఆయమము కూడా అంతే యుండి, దాని మధ్యభాగం పల్లముగా వుండాలి. దాని కంఠదేశమునందు చిటికినవ్రేలు ప్రవేశించునంత రంధ్రము వుండవలెను. మిగిలిన కుండభాగమును, స్రుక్కును (వారివారి) అభిరుచుల కనుగుణముగా చేయించవచ్చును.

స్రువం తు హస్తమాత్రం స్యాద్దండకేన సమన్వితమ్ ।
బటుకం ద్వ్యంగులం వృత్తం కర్తవ్యం తు సుశోభనమ్ ॥17॥

గోపదం తు యథా మగ్నమల్పపంకే తథా భవేత్ ।
ఉపలిప్య లిఖేద్రేఖామంగులాం వజ్రనామికామ్ ॥18॥

సౌమ్యాగ్రాం ప్రథమాం తస్యా రేఖే పూర్వముఖే తయోః ।
మధ్యే తిస్రస్తథా కుర్యాద్దక్షిణాదిక్రమేణ తు ॥19॥

ఏవముల్లిఖ్య చాభ్యుక్ష్య ప్రణవేన తు మంత్రవిత్ ।
విష్టరం కల్పయేత్తేన తస్మిన్ శక్తిం తు వైష్ణవీమ్ ॥20॥

అలంకృతామృతుమతీం క్షిపేదగ్నిం హరిం స్మరన్ ।

స్రువము, దండముతో సహా చేయిపొడవు వుండాలి. కొంచెము పంకములో (బురదలో) ఆవు పాదము దిగిన లోతు ఎట్లుండునో, అట్లు అందమైన రెండంగుళముల వృత్తమును చేయాలి. అగ్నికుండమును అలికి, అంగుళప్రమాణముగల వజ్రనామికారేఖను గీయాలి. అది ఉత్తరాగ్రముగ మొదటి రేఖ. దానిపై పూర్వాభిముఖములైన రెండు రేఖలు గీయాలి. వాటి మధ్య దక్షిణాదిక్రమమమున మూడురేఖలు గీయాలి. ఈ విధంగా మంత్రవేత్త రేఖలు గీచి, ప్రణవమును ఉచ్చరిస్తూ, నీళ్ళు చల్లి పీఠమును కాల్పించి దానిపై ఋతుమతి యగు వైష్ణవీశక్తి నలంకరించి, హరిని స్మరించుచు అగ్నిని వుంచాలి.

ప్రాదేశమాత్రాః సమిధో దత్త్వా పరిసమూహ్య తమ్ ॥21॥

దర్భైస్త్రిధా పరిస్తీర్య పూర్వాదౌ తత్ర పాత్రకమ్ ।
ఆసాదయేదిధ్మబర్హిర్ద్వయం స్రుక్స్రువకద్వయమ్ ॥22॥

జానెడు పొడవుగల సమిధల నుంచి ఆ అగ్నిని ప్రజ్వలింపజేసి పూర్వాదిదిక్కులందు దర్భలు మూడు విధములుగా (చుట్టూ) పరచి, వాటిపై పాత్రను ఇధ్మమును, అగ్నిని సమీపమున నుండునట్లు చేసి స్రుక్కును, స్రువమును భూమిపై వుంచాలి.

ఆజ్యస్థాలీం చరుస్థాలీం కుశాజ్యం చ ప్రణీతయా ।
ప్రోక్షయిత్వా ప్రోక్షణీం చ గృహీత్వాపూర్య వారిణా ॥23॥

పవిత్రాంతర్హితే హస్తే పరిస్రావ్య చ తజ్జలమ్ ।
అగ్నిం ధ్యాత్వాథ ప్రోక్షణ్యాం యోన్యా అగ్రే నిధాయ చ ॥24॥

తదద్భిస్త్రిశ్చ సంప్రోక్ష్య ఇధ్మం విన్యస్య చాగ్రతః ।
ప్రణీతాయాం సపుష్పాయాం విష్ణుం ధ్యాత్వోత్తరేణ చ ॥25॥

ఆజ్యస్థాలీమథాజ్యేన సంపూర్యాగ్రే నిధాయ చ ।
సంప్లవోత్ప్లవనాభ్యాం తు కుర్యాదాజ్యస్య సంస్కృతిమ్ ॥26॥

అఖండితాగ్రౌ నిర్గర్భౌ కుశౌ ప్రాదేశమాత్రకౌ ।
తాభ్యాముత్తానపాణిభ్యామంగుష్ఠానామికేన తు ॥27॥

ఆజ్యస్థాలిని, చరుస్థాలిని, కుశాజ్యమును ప్రణీతచేత ప్రోక్షించి, ప్రోక్షణిని గ్రహించి, దానిని నీటితో పాత్రను తూర్పుగా తీసుకువెళ్ళి, దానిని అగ్నికి ఎదురుగా వుంచి ఉదకముతో మూడు సార్లు ప్రోక్షించి, ఎదుట నుంచి, ఉత్తరమున పుష్పములతో కూడిన ప్రణీతపై విష్ణువును ధ్యానించి, ఆజ్యపాత్రను ఆజ్యముతో నింపి ఎదుట వుంచి తెగిన చిగుళ్ళు గల, గర్భము లేని జానెడు పొడవైన రెండు కుశములను వెల్లకితల చేయబడిన హస్తములచే బొటనవ్రేలితోను అనామికతోను పట్టుకొని, వాటిని నేతిలో ఇటునటు త్రిప్పి నేతిని సంస్కరించాలి.

ఆజ్యం తాభ్యాం తు సంగృహ్య త్రివారం చోర్ధ్వముత్క్షిపేత్ ।
స్రుక్స్రువౌ చాపి సంగృహ్య తాభ్యాం ప్రక్షాల్య వారిణా ॥28॥

ప్రతప్య దర్భైః సమ్మృజ్య పునః ప్రక్షాల్య చైవ హి ।
నిష్టప్య స్థాపయిత్వా తు ప్రణవేనైవ సాధకః ॥29॥

ప్రణవాదినమోऽంతేన పశ్చాద్ధోమం సమాచరేత్ ।

రెండువేళ్ళతో ఆజ్యమును సంగ్రహించి రెండు పర్యాయములు తీసి, మూడు పర్యాయములు క్రిందికి చిమ్మవలెను. వాటిలో స్రుక్ స్రువములు గ్రహించి, నీటిచే తడిపి, వెచ్చచేసి, దర్భలచేత తుడిచి, మరల కడిగి, వెచ్చచేసి, ఓంకారము నుచ్చరించుచు, వాటిని క్రింద వుంచి, సాధకుడు, మంత్రములను ఓంకారముతో ఆరంభించి 'నమః' పదముతో అంతం చేస్తూ, హెూమం చేయాలి.

గర్భాధానాదికర్మాణి యావదంగవ్యవస్థయా ॥30॥
నామాంతం వ్రతబంధాంతం సమావర్తావసానకమ్ ।
అధికారావసానం వా కుర్యాదంగానుసారతః ॥31॥

ప్రణవేనోపచారం తు కుర్యాత్సర్వత్ర సాధకః ।
అంగైర్హోమస్తు కర్తవ్యో యథావిత్తానుసారతః ॥32॥

గర్భాధానాది కర్మలను వాటి అంగవ్యవస్థను చక్కగా పాటించుచు, ఆయా వ్రతములను నామాంతముగా గాని, అధికారాంతముగా గాని, సమావర్తాంతముగా గాని చేయవలెను. సాధకుడు అన్నింటను ఓంకారముతో ఉపచారం చేయాలి. ధనలోభము చేయకుండగా యథాశక్తి యథావిత్తము హోమములను సాంగముగా నిర్వహించాలి.

గర్భాధానం తు ప్రథమం తతః పుంసవనం స్మృతమ్ ।
సీమంతోన్నయనం జాతకర్మ నామానుశాసనమ్ (న్నప్రాశనమ్) ॥33॥

చూడాకృతిం వ్రతబంధం వేదవ్రతాన్యశేషతః ।
సమావర్తనం పత్న్యా చ యోగో యాగాధికారకః ॥34॥

యాగం నిర్వహించుటకు అధికారము గల సాధకుడు తన భార్యతోపాటు గర్భాధానము, పుంసవనము, సీమంతోన్నయనము, జాతకర్మ, నామకరణము, అన్నప్రాశనము చూడాకృతి, వ్రతబంధము ఉపనయనము మొదలయిన సమస్త వైదిక సంస్కారములన్నిటినీ వరుసగా చేయాలి.

హృదాదిక్రమతో ధ్యాత్వా ఏకైకం కర్మ పూజ్య చ ।
అష్టావష్టౌ తు జుహుయాత్ ప్రతికర్మాహుతీః పునః ॥35॥

ప్రతియొక్క కార్యమును హృదయాది క్రమముతో ధ్యానించి పూజించి మరల ఒక్కొక్కదానికి ఎనిమిది ఎనిమిది ఆహుతులతో హోమం చేయాలి.

పూర్ణాహుతిం తతో దద్యాత్స్రుచా మూలేన సాధకః ।
వౌషడంతేన మంత్రేణ ప్లుతం సుస్వరముచ్చరన్ ॥36॥

సాధకుడు 'ఔషట్' తో అంతమగు మంత్రములను ప్లుతస్వరముతో చక్కగా ఉచ్చరించుచు స్రుక్కు యొక్క ముందు భాగముతో పూర్ణాహుతి నివ్వాలి.

విష్ణోర్వహ్నిం తు సంస్కృత్య శ్రపయద్వైష్ణవం చరుమ్ ।
ఆరాధ్య స్థండిలే విష్ణుం మంత్రాన్ సంస్మృత్య పూజయేత్ ॥37॥

వైష్ణవాగ్నిని సంస్కరించి విష్ణు సంబంధమైన చరువును సమర్పించవలెను. స్థండిలముపై విష్ణువును పూజించి మంత్రపూర్వకంగా పూజించాలి.

ఆసనాదిక్రమేణైవ సాంగావరణముత్తమమ్ ।
గంధపుష్పైః సమభ్యర్చ్య ధ్యాత్వా దేవం సురోత్తమమ్ ॥38॥

అథాయేధ్మమథాధారావాజ్యావగ్నీశసన్నిధౌ ।
వాయవ్యనైరృతాశాది ప్రవృత్తౌ తు యథాక్రమమ్ ॥39॥

ఆజ్యభాగౌ తతో హుత్వా చక్షుషీ దక్షిణోత్తరే ।
మధ్యే తు జుహుయాత్ సర్వమంత్రైరర్చాక్రమేణ తు ॥40॥

ఉత్తమమయిన సాంగావరణములను ఆసనాది క్రమముననుసరించి, గంధపుష్పములతో పూజించి, దేవతాశ్రేష్ఠుడైన ఆ విష్ణువును ధ్యానించి, సమిధను వుంచి, తరువాత ఆగ్నేయ, ఈశాన్యదిక్కులందు ఆజ్యాఘారములను, వాయవ్య, నైఋతి దిక్కులందు ఆజ్యభాగములను క్రమానుసారముగా సమర్పించి, పిమ్మట దక్షిణోత్తర చక్షుర్హోమములను చేసి, పిమ్మట అర్చాక్రమానుసారముగ మధ్యలో సర్వమంత్రములతోడను హోమం చేయాలి.

ఆజ్యేన తర్పయేన్మూర్తిం దశాంశేనాంగహోమకమ్ ।
శతం సహస్రం వాజ్యాద్యైః సమిద్భిర్వా తిలైః సదా ॥41॥

ఆజ్యము చేత మూర్తిని తృప్తి పరచాలి. పది అంశములతో హోమం చేయాలి. ఆజ్యము మొదలయిన వాటితో లేదా తిలలతో కూడిన సమిధలతో వంద లేదా వేయి హోమాలను చేయాలి.

సమాప్యాచాం తు హోమాంతాం శుచీన్ శిష్యానుపోషితాన్ ।
ఆహూయాగ్నే నివేశ్యాథ హ్యస్త్రేణ ప్రోక్షయేత్పశూన్ ॥42॥

హోమాంతమునందు చేయవలసిన పూజను చేసి, ఉపవాసమున్న పవిత్రులయిన శిష్యులను రప్పించి, తన యెదుట కూర్చుండజేసి పశువులను అస్త్రమంత్రములచే ప్రోక్షించాలి.

శిష్యానాత్మని సంయోజ్యావిద్యాకర్మనిబంధనైః ।
లింగానువృత్తం చైతన్యం సహ లింగేన పాలితమ్ ॥43॥

ధ్యానమార్గేణ సంప్రోక్ష్య వాయుబీజేన శోషయేత్ ।
తతో దహనబీజేన సృష్టిం బ్రహ్మాండసంజ్ఞికామ్ ॥44॥

నిర్దగ్ధాం సకలాం ధ్యాయేత్ భస్మకూటనిభస్థితామ్ ।
ప్లావయేద్వారిణా భస్మ సంసారం వాఙ్మయం స్మరేత్ ॥45॥

శిష్యులను విద్యాకర్మ నిబంధనములచే తనలో కలుపుకొని, లింగశరీరముననుసరించి వుండునది, లింగముచే పాలించబడునది, అగు చైతన్యమును ధ్యానమార్గమున సంప్రోక్షించి, వాయుబీజముచే శుష్కింపచేయాలి. తరువాత బ్రహ్మాండమను పేరు గల ఈ సృష్టియంతయు అగ్నిబీజముచే కాల్చివేయబడి భస్మరాశిగా ఉన్నట్టు ధ్యానం చేయాలి. ఆ భస్మము నీటిలో ముంచబడినట్టు ప్రపంచమంతయు జలమయమయినట్లు స్మరించాలి.

తత్ర శక్తిం న్యసేత్పశ్చాత్ పార్థివీం బీజసంజ్ఞికామ్ ।
తన్మాత్రాభిః సమస్తాభిః సంవృత్తం పార్థివం శుభామ్ ॥46॥

అండం తద్భవం ధ్యాయేత్తదాధారం తదాత్మకమ్ ।
తన్మధ్యే చింతయేన్మూర్తిం పౌరుషీం ప్రణవాత్మికామ్ ॥47॥

తరువాత దానియందు 'బీజ' మను సంజ్ఞను కల్గిన పృథివీ సంబంధమయిన శక్తిని న్యాసం చేయాలి. సమస్త తన్మాత్రలచే కూడుకున్నది, శుభకరము, పార్థివము, అఖండము అయిన శక్తి నుండి వుద్భవించిన

తదాత్మకమయిన దాని కాధారమయిన అండములను ధ్యానించి, దాని మధ్య యందు ప్రణవరూపమయిన పురుషమూర్తిని ధ్యానించాలి.

లింగం సంక్రామయేత్పశ్చాత్పార్శ్వస్థం పూర్వసంస్కృతమ్ ।
విభక్తేంద్రియసంస్థానం క్రమాద్ వృద్ధం విచింతయేత్ ॥48॥

పిమ్మట ఇంతకుముందు సంస్కరింపబడిన తనలోని లింగశరీరమును దాని మీదికి సంక్రమింపజేయాలి. అది క్రమముగా విభక్తములైన ఇంద్రియములను, అవయవస్థితులను కలిగినదై వృద్ధి పొందినట్లు భావించాలి.

తతోఽణ్డమబ్దమేకం తు స్థిత్వా ద్విశకలీకృతమ్ ।
ద్యావాపృథివ్యై శకలే తయోర్మధ్యే ప్రజాపతిమ్ ॥49॥

జాతం ధ్యాత్వా పునః ప్రోక్ష్య ప్రణవేన తు తం శిశుమ్ ।
మంత్రాత్మకతనుం కృత్వా యథాన్యాసం పురోదితమ్ ॥50॥

తరువాత ఆ అండము ఒక సంవత్సరముపాటు వుండి, రెండు ముక్కలైనట్లును బ్రద్దలైన ముక్కలు ద్యులోక పృథివీలోకములైనట్లు గాను, వాటి మధ్య ప్రజాపతి జన్మించినట్లుగా ధ్యానించాలి. మరల ఒకసారి చూచి, ఆ శిశువునకు ప్రణవముతో ఇంతకు ముందు చెప్పినట్టు న్యాసములు చేసి, మంత్రాత్మకమగు శరీరము కలవానిగా చేయవలెను.

విష్ణుహస్తం తతో మూర్ధ్ని దత్వా ధ్యాత్వా తు వైష్ణవమ్ ।
ఏవమేకం బహూన్వాపి జపిత్వా ధ్యానయోగతః ॥51॥

కరౌ సంగృహ్య మూలేన నేత్రే బద్ధ్వా తు వాససా ।
నేత్రమంత్రేణ మంత్రీ తానశేషానాహతేన తు ॥52॥

ఆ శరీరముపై విష్ణుహస్తము నుంచి వైష్ణవమంత్రమును ధ్యానయోగముతో ఒకసారి గాని, అనేక సార్లుగాని జపించుచు, హస్తములను మొదళ్ళయందు పట్టుకొని, నేత్రమంత్రమునుచ్చరించుచూ, అంచుకలిగి, చినగని వస్త్రముచే శిష్యుల నేత్రాలను బంధించాలి.

కృతపూజో గురుః సమ్యగ్దేవదేవస్య తత్త్వవాన్ ।
శిష్యాన్ పుష్పాంజలిభృతః ప్రాఙ్ముఖానుపవేశయేత్ ॥53॥

దేవదేవుని తత్త్వమును బాగుగా నెరిగిన గురువు చక్కగా పూజించి, దోసిళ్ళలో పూవులను ధరించిన శిష్యులను పుర్వాభిముఖులుగా కూర్చుండబెట్టాలి.

అర్చయేయుశ్చ తేఽప్యేవం ప్రసూతా గురుణా హరిమ్ ।
క్షిప్త్వా పుష్పాంజలిం తత్ర పుష్పాదిభిరనంతరమ్ ॥54॥

వాసుదేవార్చనం కృత్వా గురోః పాదార్చనం తతః ।
విధాయ దక్షిణాం దద్యాత్ సర్వస్వం చార్ధమేవ వా ॥55॥

ఆ శిష్యులు కూడా గుర్వాజ్ఞతో పుష్పాంజలిని చల్లి హరిని పూజించాలి. తరువాత పుష్పాదులతో వాసుదేవార్చనం చేసి తరువాత గురుపాదార్చనం చేయాలి. తరువాత సర్వస్వమును గాని లేదా దాని యందలి అర్ధభాగమును గాని, గురుదక్షిణగా ఇయ్యాలి.

గురుః సంశిక్షయేచ్ఛిష్యాంస్తైః పూజ్యో నామభిర్హరిః ।
విష్వక్సేనం యజేదీశం శంఖచక్రగదాధరమ్ ॥56॥

గురువు శిష్యులకు బోధించాలి. శిష్యులు విష్వక్సేనాది నామములతో శంఖుచక్రాదులను ధరించిన హరిని పూజించాలి.

తర్జయన్తం చ తర్జన్యా మండలస్థం విసర్జయేత్ ।
విష్ణునిర్మాల్యమఖిలం విష్వక్సేనాయ చార్పయేత్ ॥57॥

శంఖచక్రగదాధారియై తర్జనితో బెదిరించుచున్న ప్రభువైన విష్వక్సేనుని పూజించి మండలము నందున్న హరికి ఉద్వాసన చెప్పాలి. విష్ణునిర్మాల్యము నంతను విష్వక్సేనునకు సమర్పించాలి.

ప్రణీతాభిస్తథాత్మానమభిషిచ్య చ కుండకమ్ ।
వహ్నిమాత్మని సంయోజ్య విష్వక్సేనం విసర్జయేత్ ॥58॥

బుభుక్షుః సర్వమాప్నోతి ముముక్షుర్లీయతే హరౌ ॥59॥

ప్రణీతలతో తనపై జలమును చల్లుకొని, కుండములోనున్న అగ్నిని తనలో చేర్చుకొని, విష్వక్సేనుని విసర్జన చేయాలి. ఈ విధంగా చేసినచో భోగముల ననుభవించు కోరికకలవాడు సకలభోగములను పొందును. మోక్షేచ్ఛ గలవాడు హరి యందు లీనమగును.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే కుండనిర్మాణాద్యగ్నికార్యదివర్ణనం నామ చతుర్వింశోఽధ్యాయః ॥24॥

అగ్నిమహాపురాణంలో కుండనిర్మాణం, అగ్నికార్యాదివర్ణనం అనే
ఇరవై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచవింశోऽధ్యాయః - ఇరవై అయిదవ అధ్యాయం

వాసుదేవాదిమంత్రాణాం లక్షణాని - వాసుదేవాది మంత్రలక్షణములు

నారద ఉవాచ - నారదమహర్షి చెప్పసాగాడు.

వాసుదేవాదిమంత్రాణాం పూజ్యానాం లక్షణం వదే ।
వాసుదేవః సంకర్షణః ప్రద్యుమ్నశ్చానిరుద్ధకః ॥1॥

నమో భగవతే చాదౌ అ ఆ అం అః సబీజకాః ।
ఓంకారాద్యా నమోऽన్తాశ్చ నమో నారాయణస్తతః ॥2॥

పూజ్యములయిన వాసుదేవాది మంత్రముల లక్షణములను చెప్పెదను. 'నమో భగవతే' అను పదములతో ఆరంభించబడునవి, అ, ఆ, అం, అః' అను బీజాక్షరములను కలిగినవి, ఓంకారమును ముందుగా గలిగినవి, 'నమః' అను పదముతో అంతమగునవి అయిన 'వాసుదేవ', 'సంకర్షణ', 'ప్రద్యుమ్న', 'అనిరుద్ధ' అను పదములతో మంత్రములు ఏర్పడును. ('ఓం అం నమో భగవతే వాసుదేవాయ నమః, ఓం ఆ నమో భగవతే సంకర్షణాయ నమః', ఓం అం నమో భగవతే ప్రద్యుమ్నాయ నమః', 'ఓం అః నమో భగవతే అనిరుద్ధాయ నమః') పిమ్మట 'ఓం నమో నారాయణాయ' అను మంత్రము ఏర్పడుతుంది.

ఓం తత్సద్ బ్రహ్మణే చైవ హూం నమో విష్ణవే నమః ।
ఓం క్షౌం ఓం నమో భగవతే నరసింహాయ వై నమః ॥3॥

ఓం భూర్నమో భగవతే వరాహాయ నరాధిపాః(?)
జపారుణహరిద్రాభా నీలశ్యామలలోహితాః ॥4॥

మేఘాగ్నిమధుపింగాభా వల్లభా నవనాయకాః ।
అంగాని స్వరబీజానాం స్వనామాంతైర్యథాక్రమమ్ ॥5॥

హృదయాదీని కల్పేత విభక్తైస్తంత్రవేదిభిః ।
వ్యంజనాదీని బీజాని తేషాం లక్షణమన్యథా ॥6॥

'ఓం తత్సద్ బ్రహ్మణే నమః', 'ఓం హూం నమో విష్ణవే నమః', 'ఓం క్షౌం ఓం నమో భగవతే నరసింహాయ నమః', 'ఓం భూః భగవతే వరాహాయ నమః' (అనునవి) మంత్రములు. జపాపుష్పమువలె అరుణవర్ణము, పసుపువర్ణము, నీల, శ్యామల, లోహిత, మేఘ, అగ్ని, మధు, పింగళవర్ణములు గల తొమ్మండుగురు నరాధిపులు మంత్రములకు నాయకులు, తంత్రవేత్తలు విభజించినట్లుగా, స్వరరూపములైన బీజాక్షరములకు, ఆయా మంత్రములందలి నామములకు చివరన హృదయాద్యంగములను చేర్చి కల్పించవలెను. వ్యంజనాది బీజాక్షరముల లక్షణములు వేరుగా వుండును.

దీర్ఘస్వరైస్తు భిన్నాని నమోంతాంతః స్థితాని తు ।
అంగాని హ్రస్వయుక్తాని ఉపాంగానీతి వర్ణ్యతే ॥7॥

'నమః' శబ్దము అంతమునందు గల మంత్రముల మధ్య, దీర్ఘస్వరములతో నున్న వ్యంజనములు అంగములనియు, హ్రస్వస్వరములతో నున్న వ్యంజనములు ఉపాంగములనియు చెప్పబడినవి.

విభక్తం నామవర్ణాంతస్థితబీజాత్మముత్తమమ్ ।
దీర్ఘస్వరైశ్చ సంయుక్తమంగోపాంగైః స్వరైః క్రమాత్ ॥8॥

వ్యంజనానాం క్రమో హ్యేష హృదయాదిప్రక్లృప్తయే ।
స్వరబీజేషు నామాంతైర్విభక్తాన్యంగనామభిః ॥9॥

యుక్తాని హృదయాదీని ద్వాదశాంతాని పంచతః ।
ఆరభ్య కల్పయిత్వా తు జపేత్ సిద్ధ్యనురూపతః ॥10॥

దీర్ఘస్వరములతో కూడిన అంగోపాంగస్వరములతో కూడిన, విభజించబడిన నామాక్షరముల అంతమునందుండు బీజాక్షరము ఉత్తమమైనది. హృదయాది కల్పనకు వ్యంజనముల క్రమమిది – తన నామము యొక్క అంతము నందు గల అంగనామములచే విభక్తములై స్వరబీజాక్షరములతో కూడిన ఐదు మొదలు పండ్రెండు వరకు గల హృదయాదులను కల్పించి సిద్ధికి అనుగుణముగా నుండునట్లు జపించాలి.

హృదయం చ శిరశ్చూడా కవచం నేత్రమస్త్రకమ్ ।
షడంగాని తు బీజానాం మూలస్య ద్వాదశాంగకమ్ ॥11॥

హృచ్ఛిరశ్చ శిఖా చైవ హస్తౌ నేత్రే తథోదరమ్ ।
పృష్ఠబాహూరుజానూంశ్చ జంఘే పాదౌ క్రమాన్న్యసేత్ ॥12॥

హృదయము, శిరస్సు, శిఖ, కవచము, నేత్రము, అస్త్రము, అను ఈ ఆరును బీజాక్షరముల యొక్క అంగములు. ఉదరము, పృష్ఠభాగము, బాహువులు, ఊరువులు, మోకాళ్ళు, పిక్కలు, పాదములు ఈ పండ్రెండును మూలమునకు అంగములు. క్రమముగా వీటి అన్నింటిపై న్యాసం చేయవలెను.

కం ఠం శం పం వైనతేయః ఖం ఠం ఫం షం గదానుజమ్ ।
గం డం వం సం పుష్టిమంత్రో ఘం టం భం హం శ్రియై నమః ॥13॥

చం ణం మం క్షం పాంచజన్యం ఛం తం పం కౌస్తుభాయ చ ।
జం ఖం వం సుదర్శనాయ శ్రీవత్సాయ సం వం దం చ లమ్ ॥14॥

ఓం వం పం వనమాలాయై పద్మనాభాయ వై నమః ।
నిర్బీజపదమంత్రాణాం పదైరంగాని కల్పయేత్ ॥15॥

'కం ఠం శం పం వైనతేయాయ నమః',
'ఖం ఠం ఫం షం గదానుజాయ నమః',
'గం డం వం సం పుష్టిమంత్రాయ నమః',
ఘం టం భం హం శ్రియై నమః',

'చం ణం మం క్షం పాంచజన్యాయ నమః',
'ఛం తం పం కౌస్తుభాయ నమః',
జం ఖం వం సుదర్శనాయ నమః',
సం వం దం చం లం శ్రీవత్సాయ నమః',
ఓం వం పం వనమాలాయై నమః',
ఓం పద్మనాభాయ నమః'
బీజరహితములైన పదములు గల మంత్రములకు పదములచేతనే అంగములను కల్పించాలి.

జాత్యంతైర్నామసంయుక్తైర్హృదయాదీని పంచధా ।
ప్రణవం హృదయాదీని తతః ప్రోక్తాని పంచధా ॥16॥

ప్రణవం హృదయం పూర్వం పరాయేతి శిరః శిఖా ।
నామ్నాత్మనా తు కవచమస్త్రం నామాంతకం భవేత్ ॥17॥

జాత్యంతములగు పదములచేతను, నామసంయుక్తముల చేతను, హృదయాదిపంచక న్యాసములను చేయాలి. ప్రణవము తరువాత అయిదు హృదయములు చెప్పబడినవి - ముందుగా ప్రణవముచే హృదయమును, 'పరాయ' పదముతో శిరస్సును, పేరుతో శిఖను, ఆత్మ చేత కవచమును నామాంతరముతో అస్త్రమును విన్యసించాలి.

ఓం పరాస్త్రాదిశ్చ నామాత్మా చతుర్థ్యంతో నమోఽంతకః ।
ఏకవ్యూహాదిషడ్వింశవ్యూహాంతః స్యాత్సమో మనుః ॥18॥

'ఓం'కారమును ఆది యందు, నామాత్మకపదమునకు చివర 'నమః' అను పదమును చేర్చి, నామాత్మక పదమును చతుర్థ్యంతము చేసి చెప్పవలెను. (ఓం రామాయ నమః). ఏక వ్యూహమంత్రము మొదలు ఇరువది యారవ వ్యూహమంత్రముల వరకును ఇది సమానముగా నుండును.

కనిష్ఠాదికరాగ్రేషు ప్రకృతిం దేహకేఽర్చయేత్ ।
పరాయ పురుషాత్మా స్యాత్ ప్రకృత్యాత్మా ద్విరూపకః ॥18॥

కనిష్ఠికాది వ్రేళ్ళ అగ్రభాగములందు, దేహము నందును ప్రకృతిని అర్చించవలెను. పురుషాత్మయే పరాత్పరుడు. ప్రకృత్యాత్మ ద్విరూపము.

ఓం పరాయాగ్న్యాత్మనే చ వస్వకౌ వహ్నిరూపకః ।
అగ్నిం త్రిమూర్తౌ విన్యస్య వ్యాపకం కరదేహయోః ॥20॥

వాయ్వర్కౌ కరశాఖాసు సవ్యేతరకరద్వయే ।
హృది మూర్తౌ తనావేష త్రివ్యూహే తుర్యరూపకే ॥21॥

'ఓం పరాయాగ్న్యాత్మనే నమః' ఇది వ్యాపకమంత్రము. వసువు, అర్క, వహ్ని ఇవి త్రివ్యూహాత్మక మూర్తులు. ఈ మూండింటిపై అగ్నిన్యాసము చేసి, కరదేహములపై వ్యాపకమును విన్యసించి, వ్రేళ్ళయందు, సవ్యాపసవ్య

(కుడి ఎడమ) హస్తముల యందును, హృదయమునందును, మూర్తియందును, తుర్యరూపకమగు త్రివ్యూహమైన తనువునందును, వాయ్వర్కులను విన్యసించాలి.

ఋగ్వేదం వ్యాపకం హస్తే అంగులీషు యజుర్న్యసేత్ ।
తాలద్వయేఽథర్వరూపం శిరోహృచ్చరణాంతగమ్ ॥22॥

ఆకాశం వ్యాపకం న్యస్య కరే దేహే తు పూర్వవత్ ।
అంగులీషు చ వాయ్వాది శిరోహృద్గుహ్యపాదకే ॥23॥

వ్యాపకమైన ఋగ్వేదమును హస్తమునందును, అంగుళులపై యజుర్వేదమును, రెండు అరచేతులలో అధర్వమును, శిరోహృదయచరణములందు సామవేదమును, పంచవ్యూహమునందు ఆకాశమును విన్యసించి, కరములందు, దేహమునందు, అంగుళీ, శిరో, హృదయ, గుహ్య, పాదములందు వాయ్వాదికమును పూర్వము చెప్పినట్లు న్యసించవలెను.

వాయుర్జ్యోతిర్జలం పృథ్వీ పంచవ్యూహః సమీరితః ।
మనః శ్రోత్రం త్వగ్దృక్ జిహ్వా ఘ్రాణం షడ్వ్యూహ ఈరితః ॥24॥

వాయువు, అగ్ని, జలము, పృథివీ (ఆకాశము) ఇవి పంచ వ్యూహములు. మనస్సు శ్రోత్రము, త్వక్కు, నేత్రములు, జిహ్వ, ఘ్రాణము, ఇవి షట్ వ్యూహములు అనబడినవి.

వ్యాపకం మానసం న్యస్య తతోఽంగుష్ఠాదితః క్రమాత్ ।
మూర్ధాస్యహృద్గుహ్యపత్సు కథితః కరణాత్మకః ॥25॥

వ్యాపకమైన మానసమును విన్యసించి పిమ్మట అంగుష్ఠాదులయందు, శిరస్సు, ముఖము, హృదయము, గుహ్యప్రదేశము, పాదములు వీటియందు న్యాసము చేయవలెను. ఇది పరమాత్మక వ్యూహన్యాసము.

ఆదిమూర్తిస్తు సర్వత్ర వ్యాపకో జీవసజ్ఞితః ।
భూర్భువః స్వర్మహర్జనస్తపః సత్యం చ సప్తధా ॥ 26॥

కరే దేహే న్యసేదాద్యమంగుష్ఠాదిక్రమేణ తు ।
తలసంస్థః సప్తమశ్చ లోకాత్మా దేహకే క్రమాత్ ॥27॥

దేవః శిరోలలాటాస్య హృద్గుహ్యాంఘ్రిషు సంస్థితః ।

ఆదిమూర్తి యగు జీవుడు సర్వవ్యాపకుడు. భూః, భువః, సువః, మహః, జనః, తపః, సత్యం అను ఈ ఏడింటిని ముందుగా కరమునందును, దేహము నందును అంగుష్ఠాదిక్రమమున విన్యసించాలి. ఏడవది తలములందుండును. లోకేశుడైన దేవుడు దేహమునందు క్రమముగా శిరస్సు, లలాటము, ముఖము, హృదయము, గుహ్యము, పాదములందు వుండును.

అగ్నిష్టోమస్తథోక్తస్తు షోడశీ వాజపేయకః ॥28॥

అతిరాత్రాஉప్తోర్యామశ్చ యజ్ఞాత్మా సప్తరూపకః ।

అగ్నిష్టోమము, ఉక్తము, షోడశి, వాజపేయము, అతిరాత్రము, ఆప్తోర్యామము అని యజ్ఞాత్మ ఏడురూపములు కలిగి యున్నది.

ధీరహం మనః శబ్దశ్చ స్పర్శరూపరసాస్తతః ॥29॥

గంధో బుద్ధిర్వ్యాపకం చ కరే దేహే న్యసేత్క్రమాత్ ।
న్యసేదంఘ్రౌ చ తలయోః కే లలాటే ముఖే హృది ॥30॥

నాభౌ గుహ్యే చ పాదే చ అష్టవ్యూహః పుమాన్స్మృతః ।
జీవో బుద్ధిరహంకారో మనః శబ్దో గుణోஉనిలః ॥31॥

రూపం రసో నవాత్మాయం జీవ అంగుష్ఠకద్వయే ।
తర్జన్యాదిక్రమాచ్ఛేషం యావద్వామప్రదేశినీమ్ ॥32॥

ధీ, అహంకారము, మనస్సు, శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము, వ్యాపకమైన బుద్ధి వీటిని క్రమముగా కరమునందును, దేహమునందును, పాదములు, తలములు, శిరస్సు, లలాటము, ముఖము, హృదయము, నాభి, గుహ్యప్రదేశము, పాదములపై విన్యసించాలి. జీవుడు అష్టవ్యూహుడని చెప్పబడినాడు. జీవుడు, బుద్ధి, అహంకారము, మనస్సు , శబ్దము, గుణము, వాయువు, రూపము, రసములతో నవాత్మకుడు అని చెప్పబడినాడు. అంగుష్టద్వయము నందు జీవుని, మిగిలినవాటిని తర్జనీ మొదలుకొని వామప్రదేశినీ వరకు గల వాటి యందు విన్యసించాలి.

దేహే శిరోలలాటాస్యహృన్నాభిగుహ్యజానుషు ।
పాదయోశ్చ దశాత్మాయమింద్రో వ్యాపీ సమాస్థితః ॥33॥

అంగుష్ఠకద్వయే వహ్నౌ తర్జన్యాదౌ పరేషు చ ।
శిరోలలాటవక్త్రేషు హృన్నాభిగుహ్యజానుషు ॥34॥

పాదయోరేకాదశాత్మా మనః శ్రోత్రం త్వగేవ చ ।
చక్షుర్జిహ్వా తథా ఘ్రాణం వాక్పాణ్యంఘ్రీ చ పాయు చ ॥35॥

ఉపస్థం మనసా ధ్యాయన్ శ్రోత్రమంగుష్ఠకద్వయమ్ ।
తర్జన్యాది క్రమాదష్టావతిరిక్తం తలద్వయే ॥36॥

దశాత్మకుడుగా పేర్కొనబడిన జీవుని యందు ఇంద్రుడు వ్యాపించి యున్నాడు. (దశాత్మకుడగు జీవుడు) దేహము, శిరస్సు, లలాటము, ముఖము, హృదయము, నాభి, గుహ్యప్రదేశము, మోకాళ్ళు, పాదములు ఇవి పది ఇంద్రియములు. అంగుష్ఠద్వయమునందును, తర్జన్యాదులయందు, శిరసు-లలాట-ముఖ-హృదయ-నాభి- గుహ్య జాను పాదములందు విన్యసించాలి. మనస్సు, శ్రోత్రము, త్వక్కు, చక్షువులు, జిహ్వా, ఘ్రాణం, వాక్కు, పాణి, అంఘ్రి, పాయు, ఉపస్థ రూపమున ఏకాదశాత్మకుడగు ఈ జీవుని మనసున ధ్యానించి శ్రోత్రమునందు, అంగుష్ఠ ద్వయమునందు తర్జనీ మొదలగు ఎనిమిదింటియందు, మిగిలిన తలద్వయములందు విన్యసించాలి.

ఉత్తమాంగం లలాటాస్యహృన్నాభ్యంఘ్రిషు గుహ్యకే ।
ఊరుయుగ్మే తథా జంఘాగుల్ఫాపాదేషు చ క్రమాత్ ॥37॥

అట్లే దేహముపై క్రమముగా శిరో-లలాట-ముఖ- హృదయ-నాబి-అంఘ్రి- గుహ్య - ఊరుద్వయ - జంఘా (పిక్కలు) - గుల్ఫ (చీలమండలము)- పాదములపై విన్యసించవలెను.

విష్ణుర్మధుహరశ్చైవ త్రివిక్రమకవామనౌ ।
శ్రీధరోఽథ హృషీకేశః పద్మనాభస్తథైవ చ ॥38॥

దామోదరః కేశవశ్చ నారాయణః ఇతః పరః ।
మాధవశ్చాథ గోవిందో విష్ణుర్వై వ్యాపకం న్యసేత్ ॥39॥

అంగుష్ఠాదౌ తలే చైవ పాదే జానుని వై కటౌ ।
శిరః శిఖోరః కట్యాస్యజానుపాదాదిషు న్యసేత్ ॥40॥

విష్ణువు, మధుహరుడు, త్రివిక్రముడు, వామనుడు, శ్రీధరుడు, హృషీకేశుడు, పద్మనాభుడు, దామోదరుడు కేశవుడు, నారాయణుడు, మాధవుడు, గోవిందుడు అని పండ్రెండు పేర్లతో విష్ణువు ద్వాదశాత్ముడగుచున్నాడు. వీటితో విష్ణువును వ్యాపకునిగా విన్యసించి, అంగుష్టాదులందును, తలాదులందును, పాదములందును, జానువునందును, కటియందును, శిరస్సు, శిఖ, ఉరస్సు, కటి, ముఖము, జానువు, పాదము మొదలైన వాటి యందు విన్యసించాలి.

ద్వాదశాత్మా పంచవింశషడ్వింశవ్యూహకస్తథా ।
పురుషో ధీరహంకారో మనశ్చిత్తం చ శబ్దకః ॥41॥

తథా స్పర్శో రసో రూపం గంధః శ్రోత్రం త్వచస్తథా ।
చక్షుర్జిహ్వా నాసికా చ వాక్పాణ్యంఘ్రీ చ పాయవః ॥42॥

ఉపస్థో భూర్జలం తేజో వాయురాకాశమేవ చ ।
పురుషం వ్యాపకం న్యస్య అంగుష్ఠాదౌ దశ న్యసేత్ ॥43॥

శేషాన్ హస్తతలే న్యస్య శిరస్యథ లలాటకే ।
ముఖహృన్నాభిగుహ్యోరుజాన్వంఘ్రికరణోద్గతే ॥44॥

ద్వాదశాత్ముడైన విష్ణువే ఇరువది అయిదు, ఇరువదియారు వ్యూహములను కలవాడగుచున్నాడు.(అది ఎట్లనగా) పురుషుడు, ధీ, అహంకారము, మనస్సు, చిత్తము, శబ్దము, స్పర్శ, రసము, రూపము, గంధము, శ్రోత్రము, త్వక్కు, చక్షువు, జిహ్వా, నాసిక, వాక్కు, పాణి, అంఘ్రి, పాయు, ఉపస్థ, భూమి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము ఇవి ఇరువది ఐదు వ్యూహములు. పురుషుని వ్యాపకునిగా విన్యసించి పదింటిని అంగుష్ఠాదులందునూ, మిగిలిన వాటిని హస్తతలమునందునూ విన్యసించాలి. తరువాత శిరస్సు, లలాటము, ముఖము, హృదయము, నాభి, గుహ్యము, ఊరువులు, జానువులు, పాదములు, వీటి యందును క్రమముగా విన్యసించాలి.

పాదే జాన్వోరుపస్థే చ హృదయే మూర్ధ్ని చ క్రమాత్ ।
పరశ్చ పురుషాత్మాదౌ షడ్వింశే పూర్వవత్ పరమ్ ॥45॥

పాదములు, జానువు, ఉపస్థ, హృదయ, శిరస్సు వీటిపై క్రమముగా విన్యసించవలెను. షడ్వింశ వ్యూహము నందు పురుషాత్మకు ముందు పరరూపము వుండును. మిగిలినదంతయూ పూర్వము చెప్పినట్టే (చేయదగును).

సంచిన్త్య మండలేఽబ్జే తు ప్రకృతిం పూజయేత్ బుధః ।
పూర్వయామ్యాప్యసౌమ్యేషు హృదయాదీని విన్యసేత్ ॥46॥

అస్త్రమగ్న్యాదికోణేత్రేషు వైనతేయాది పూర్వవత్ ।
దిక్పాలాంశ్చ విధిస్తుల్యస్త్రివ్యూహేఽగ్నిశ్చ మధ్యతః ॥47॥

బుద్ధిమంతుడయినవాడు మండలాబ్జమునందు చక్కగా ప్రకృతిని పూజించాలి. పూర్వ-దక్షిణ-పశ్చిమ-ఉత్తర దిశలందు హృదయాదులను విన్యసించవలెను. అగ్న్యాది కోణములందు అస్త్రములను, వైనతేయాదులను, దిక్పాలకులను పూర్వమువలెనే పూజించాలి. త్రివ్యూహమునందు అగ్ని మధ్యలో వుంటుంది.

పూర్వాదిదిగ్దలావాసైః పాద్యాదిభిరలంకృతః ।
కర్ణికాయాం నాభసశ్చ మానసః కర్ణికాస్థితః ॥48॥

విశ్వరూపం సర్వసిద్ధ్యై యజేద్రాజ్యజయాయ చ ।
సర్వవ్యూహైః సమాయుక్తమంగైరపి చ పంచభిః ॥49॥

గరుడాద్యైస్తథేంద్రాద్యైః సర్వాన్ కామానవాప్నుయాత్ ।
విష్వక్సేనం యజేన్నామ్నా వై బీజం వ్యోమసంస్థితమ్ ॥50॥

పూర్వాది దిక్కులందు, వాటి కోణములందు వుండు దేవతలచే రాజ్యాద్యలంకృతుడై కమల కర్ణికయందు నభోరూపుడగు మానసాత్మ (అంతరాత్మ) వుండును. ఈ విధంగా సర్వవ్యూహములతోను, గరుడాదిపంచాంగముల తోను, ఇంద్రాదులతోను కూడిన విశ్వరూపుని లోకకల్యాణము నిమిత్తము, రాజ్యజయము కొరకు పూజించవలెను. అటువంటి వాడు సమస్త కోరికలను పొందుచున్నాడు. ఆకాశమునందున్న బీజమును స్మరించుచు విష్వక్సేనుని పేరుతో పూజించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వాసుదేవాది మంత్రలక్షణవర్ణనం నామ పంచవింశోఽధ్యాయః ॥25॥

అగ్నిమహాపురాణంలో వాసుదేవాది మంత్రలక్షణవర్ణనం అనే ఇరవై అయిదవ అధ్యాయం సమాప్తం.



షడ్వింశోஉధ్యాయః - ఇరవై ఆరవ అధ్యాయం

ముద్రాలక్షణాని - ముద్రాలక్షణాలు

నారద ఉవాచ - నారదమహర్షి చెప్పసాగాడు.

ముద్రాణాం లక్షణం వక్ష్యే సాన్నిధ్యాదిప్రకారకమ్ ।
అంజలిః ప్రథమా ముద్రా వందనీ హృదయానుగా ॥1॥

ఊర్ధ్వాంగుష్ఠో వామముష్టి దక్షిణాంగుష్ఠబంధనః ।
సవ్యస్య తస్య చాంగుష్ఠో తస్య చోర్ధ్వం ప్రకీర్తితః ॥2॥

దేవతా సాన్నిధ్యాదులను కలుగజేయు ముద్రల లక్షణమును చెప్పెదను. మొట్టమొదటిది అంజలి ముద్ర. రెండవది వందనీ ముద్ర. మూడవది హృదయానుగ ముద్ర. ఎడమచేతి పిడికిలిని బిగించి బొటనవ్రేలిని పైకి నిలిపి వుంచుట (అంజలి ముద్ర). కుడిచేతి పిడికిలిని బొటనవ్రేలితో బంధించినట్లు వుంచుట (వందనిముద్ర). రెండు పిడికెళ్ళ అంగుష్ఠములను పైకి తీసి వుంచుట (హృదయానుగ ముద్ర).

తిస్రః సాధారణా వ్యూహే అథాసాధారణా ఇమాః ।
కనిష్ఠాదివిమోకేన అష్టౌ ముద్రా యథాక్రమమ్ ॥3॥

ఈ మూడును వ్యూహమునందు సాధారణముద్రలు. కనిష్టిక మొదలయిన వ్రేళ్ళ కదిలికలచేత ఏర్పడు ఎనిమిది ముద్రలు అసాధారణములు. ఇవి వరుసగా.

అష్టానాం పూర్వబీజానాం క్రమశస్త్వవధారయేత్ ।
అంగుష్ఠేన కనిష్ఠాంతం నామయిత్వాంగులిత్రయమ్ ॥4॥

ఊర్ధ్వం కృత్వా సమ్ముఖం చ బీజాయ నవమాయ వై ।
వామహస్తమథోత్తానం కృత్వోర్ధ్వం నామయోచ్ఛనైః ॥5॥

వరాహస్య స్మృతా ముద్రా అంగానాం చ క్రమాదిమాః ।
ఏకైకా మోచయేన్ముద్రాం వామముష్టౌ తథాంగులీమ్ ॥6॥

ఆకుంచయేత్పూర్వముక్తాం దక్షిణేஉప్యేవమేవ చ ।
ఊర్ధ్వాంగుష్ఠో వామముష్టిర్ముద్రాసిద్ధిస్తతో భవేత్॥7॥

ఈ ఎనిమిది ముద్రలను పూర్వము చెప్పిన ఎనిమిది బీజములకు క్రమముగా వినియోగించాలి. కనిష్ఠిక వరకు వున్న మూడు వ్రేళ్ళను అంగుష్ఠము చేత వంచి, పైకి వుండునట్లు, సమ్ముఖముగా చేసి నవమ బీజమునకు వినియోగించాలి. వామహస్తమును తిరగదీసి మెల్లగా పైకి వంచాలి. అది వరాహముద్ర. అంగములకు వరుసగా ఈ చెప్పబోవు ఎనిమిది ముద్రలు ఉపయోగించాలి. వామముష్టియందు ఒక్కొక్కవ్రేలిని ముడిచి చూపవలెను. పూర్వముద్రను వంచాలి. దక్షిణహస్తమునందు కూడా ఇట్లే చేయాలి. వామ ముష్టియందలి అంగుష్ఠమును నిలిపి వుంచాలి. ఈ విధంగా చేసిన ముద్రాసిద్ధి గలుగుతుంది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ముద్రాలక్షణవర్ణనం నామ షడ్వింశోஉధ్యాయః ॥26॥

అగ్నిమహాపురాణంలో ముద్రాలక్షణాలనే ఇరవై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తవింశోఽధ్యాయః - ఇరవై యేడవ అధ్యాయం
శిష్యేభ్యో దీక్షాదానవిధిః - శిష్యుల దీక్షాదానవిధి

నారద ఉవాచ - నారదమహర్షి చెప్పసాగాడు.

వక్ష్యే దీక్షాం సర్వదా చ మండలేఽబ్జే హరిం యజేత్ ।
దశమ్యాముపసంహృత్య యాగద్రవ్యం సమస్తకమ్ ॥1॥

విన్యస్య నారసింహేన సమ్మంత్ర్య శతవారకమ్ ।
సర్షపాంస్తు ఫడంతేన రక్షోఘ్నాన్సర్వతః క్షిపేత్ ॥2॥

సర్వఫలములనిచ్చు దీక్షను చెప్పెదను. మండలమునందలి పద్మమున హరిని పూజించాలి. దశమి యందు సమస్తమైన యాగద్రవ్యములను సమకూర్చుకుని, వాటిని నేలపై నుంచి 'ఫట్'ను అంతమున కలిగిన నారసింహమంత్రం చేత ఆవాలను నూరుసారులు అభిమంత్రించి, దోషములను ధ్వంసము చేయుటకై వాటిని అన్ని వైపులా వెదజల్లాలి.

శక్తిం సర్వాత్మికాం తత్ర న్యసేత్ప్రాసాదరూపిణీమ్ ।
సర్వౌషధీః సమాహృత్య వికిరానభిమంత్రయేత్ ॥3॥

శతవారం శుభే పాత్రే వాసుదేవేన సాధకః ।
సంసాధ్య పంచగవ్యం తు పంచభిర్మూలమూర్తిభిః ॥4॥

నారాయణాంతైః సంప్రోక్ష్య కుశాగ్రైస్తేన తాం భువమ్ ।
వికిరాన్వాసుదేవేన క్షిపేదుత్తానపాణినా ॥5॥

అచట సర్వాత్మికయు, ప్రసాదరూపిణియు అగు శక్తిని నిలుపవలెను (సాధకుడు) శుభ్రమైన పాత్రయందు సమస్త ఓషధులను సేకరించి నూరు పర్యాయములు వాసుదేవ మంత్రముచే వికిరములను అభిమంత్రించాలి. పంచ గవ్యమును నారాయణాంతములయిన అయిదు మూలమూర్తులను నేలపై నుంచి కుశాగ్రములతో సంప్రోక్షించి, వాసుదేవమంత్రముచే చిమ్ముచు, వెల్లకిల వుంచిన హస్తముతో మూడు పర్యాయములు విసిరివేయాలి. పూర్వాభిముఖంగా నిలబడి హృదయమున హరిని ధ్యానించాలి.

త్రిధా పూర్వాముఖస్తిష్ఠన్ ధ్యాయన్ విష్ణుం తదా హృది ।
వర్ధన్యా సహితే కుంభే సాంగం విష్ణుం ప్రపూజయేత్ ॥6॥

శతవారం మంత్రయిత్వా త్వస్త్రేణైవ చ వర్ధనీమ్ ।
అచ్ఛిన్నధారయా సించన్నైశాన్యంతం నయేచ్చ తామ్ ॥7॥

వర్ధినితో కూడిన కుంభమునందు విష్ణువును సాంగముగా పూజించాలి. వర్ధినిని అస్త్ర(మంత్ర)ము చేత వందమారులు అభిమంత్రించి, అవిచ్ఛిన్నధారతో తడుపుతూ, ఈశాన్యదిక్కు వరకు తీసుకొని వెళ్లాలి.

కలశం పృష్ఠతో నీత్వా స్థాపయేద్వికిరోపరి ।
సంహృత్య వికిరాన్దర్భైః కుంభేశం కర్కరీం యజేత్ ॥8॥

కలశమును వెనకనుండి తీసుకొనివెళ్ళి వికిరములపై స్థాపించాలి. వికిరములను దర్భల చేత ప్రోగుచేసి కుంభేశుని కర్కరిని పూజించాలి.

సవస్త్రే పంచరత్నాఢ్యే స్థండిలే పూజయేద్ధరిమ్ ।
అగ్నావపి సమభ్యర్చ్య మంత్రైః సంతర్ప్య పూర్వవత్ ॥9॥

ప్రక్షాల్య పుండరీకేణ విలిప్యాంతః సుగంధినా ।
ఉఖామాజ్యేన సంపూర్య గోక్షీరేణ తు సాధకః ॥10॥

ఆలోడ్య వాసుదేవేన తతః సంకర్షణేన చ ।
తండులానాజ్యసంసృష్టాన్ క్షిపేత్ క్షీరే సుసంస్కృతే ॥11॥

వస్త్రముల చేతను పంచరత్నముల చేతను అలంకరించబడిన స్థండిలముపై నుంచి హరిని పూజించాలి. అగ్నియందును పూజించి, పూర్వమువలె మంత్రములను జపించి, సువాసనలు గల పద్మములచే పాత్రలోపలి భాగమును తుడిచి, (దానిని) నేతితోను, గోక్షీరముతోను నింపి, వాసుదేవ మంత్రమును పఠిస్తూ, దానిని చూసి, సంకర్షణ మంత్రముతో సంస్కరించబడిన క్షీరములో నెయ్యి పూసిన తండులములను పోయాలి.

ప్రద్యుమ్నేన సమాలోడ్య దర్వ్యా సంఘట్టయేచ్ఛనైః ।
పక్వముత్తారయేత్పశ్చాదనిరుద్ధేన దేశికః ॥12॥

ప్రద్యుమ్న మంత్రముతో కలిపి మెల్లగా గరిటతో ఎనపవలెను. బాగుగా ఉడికిన తరువాత దానిని గురువు అనిరుద్ధ మంత్రముతో దింపవలెను.

ప్రక్షాల్యాలిప్య తత్కుర్యాదూర్ధ్వపుండ్రం తు భస్మనా ।
నారాయణేన పార్శ్వేషు చరుమేవం సుసంస్కృతమ్ ॥13॥

ఆ పాత్రను కడిగి నారాయణ మంత్రముతో భస్మముచేత పాత్ర చుట్టూ ఊర్ధ్వపుండ్రములు వుంచాలి. ఈ విధంగా ఆ చరువును చక్కగా సంస్కరించాలి.

భాగమేకం తు దేవాయ కలశాయ ద్వితీయకమ్ ।
తృతీయేన తు భాగేన ప్రదద్యాదాహుతిత్రయమ్ ॥14॥

(ఈ చరువునందలి) ఒక భాగమును దేవునకు, రెండవభాగం కలశమునకు సమర్పించి, మూడవభాగమును మూడు ఆహుతులు చెయ్యాలి.

శిష్యైః సహ చతుర్థం తు గురురద్యాద్విశుద్ధయే ।
నారాయణేన సమ్మంత్ర్య సప్తధా క్షీరవృక్షజమ్ ॥15॥

దంతకాష్ఠం భక్షయిత్వా త్యక్త్వా జ్ఞాత్వా స్వపాతకమ్ ।
ఐంద్రాగ్న్యుత్తరకైశానీముఖః స్నాతో హ్యనుత్తమమ్ ॥16॥

శుభం సిద్ధమితి జ్ఞాత్వాచమ్య ప్రాణాన్నియమ్య చ ।
పూజాగారం విశేన్మంత్రీ ప్రార్థ్యం విష్ణుం ప్రదక్షిణమ్ ॥17॥

నాలుగవభాగమును గురువు శిష్యులతో పాటు భుజించవలెను. క్షీరవృక్షమునుండి దంతకాష్టమును గ్రహించి, దానిని నారాయణ మంత్రముచే ఏడు సార్లు అభిమంత్రించి, పవిత్రీకరించి దానిని నమిలి విడువవలెను. తన పాపమంతయు ఈశాన్యాభిముఖముగా పడిపోయినట్లు భావించవలెను. శుభమైన నారసింహ మంత్రముతో నూరుసార్లు హెూమం చేసి, ఆచమనం చేసి, పూజాగృహము ప్రవేశించి తూర్పున విష్ణువును స్థాపించి ప్రదక్షిణముచేసి పూజించాలి.

సంసారార్ణవమగ్నానాం పశూనాం పాశముక్తయే ।
త్వమేవ శరణం దేవ! సదా త్వం భక్తవత్సలః ॥18॥

దేవదేవానుజానీహి ప్రాకృతైః పాశబంధనైః ।
పాశితాన్ మోచయిష్యామి త్వత్ప్రసాదాత్పశూనిమాన్ ॥19॥

"భక్తవత్సలుడైన ఓ దేవా! సంసారసాగరమునందు మునిగియున్న పశువుల పాశములను తొలగించుటకు నీవు ఒక్కడవే సమర్థుడవు. ఓ దేవదేవా! ప్రాకృతములయిన పాశబంధములచే బంధించబడిన ఈ పశువులను నీ అనుగ్రహంవలన ముక్తులను చేసెదను. ఆనతినిమ్ము" అని విష్ణువును ప్రార్థించాలి.

ఇతి విజ్ఞాప్య దేవేశం సంప్రవిశ్య పశూంస్తతః ।
ధారణాభిస్తు సంశోధ్య పూర్వవజ్జ్వలనాదినా ॥20॥

సంస్కృత్య, మూర్త్యా సంయోజ్య నేత్రే బద్ధ్వా ప్రదర్శయేత్ ।
పుష్పపూర్ణాంజలీంస్తత్ర క్షిపేత్తన్నామ యోజయేత్ ॥21॥

దేవేశుడైన విష్ణువునకు ఇట్లు విన్నవించి పశువులను సమీపించి, ఇంతకుముందు చెప్పినట్లు ధారణల చేతను, జ్వలనాదికముచేతను, సంశోధనము చేసి, సంస్కరించి మూర్తితో కలపి, నేత్రములను బంధించి చూపవలెను. అచట పుష్పములతో నిండిన దోసిళ్ళతో (పూవులను) విసిరి, వాటికి ఆయా పేర్లను చేర్చాలి.

అమంత్రమర్చనం తత్ర పూర్వవత్కారయేత్ క్రమాత్ ।
యస్యాం మూర్తౌ పతేత్పుష్పం తస్య తన్నామ నిర్దిశేత్ ॥22॥

అచట వెనుకటివలె క్రమముగా మంత్రరహితముగా అర్చన చేయాలి. పుష్పములు ఏ మూర్తిపై పడునో ఆ మూర్తియొక్క పేరు అతనికి పెట్టవలెను.

శిఖాంతసమ్మితం సూత్రం పాదాంగుష్ఠాది షడ్గుణమ్ ।
కన్యయా కర్తితం రక్తం పునస్తత్ త్రిగుణీకృతమ్ ॥23॥

యస్యాం సంలీయతే విశ్వం యతో విశ్వం ప్రసూయతే ।
ప్రకృతిం ప్రక్రియాభేదైః సంస్థితాం తత్ర చింతయేత్ ॥24॥

పాదాంగుష్ఠము మొదలు శిఖవరకు పొడవుగల ఆరుపేట్ల ఎఱ్ఱటిదారమును కన్యచేత ఛేదింపచేసి మరల దానిని మూడు పేటలు చేసి, ఈ విశ్వము ఎందులో లీనమౌతున్నదో, దేనినుండి జనిస్తున్నదో అట్టి, ప్రకృతిని వివిధ ప్రక్రియలతో భావన చేయాలి.

తేన ప్రాకృతికాన్ పాశాన్ గ్రథిత్వా తత్త్వసంఖ్యయా ।
కృత్వా శరావే తత్సూత్రం కుండపార్శ్వే నిధాయ తు ॥25॥

తతస్తత్త్వాని సర్వాణి ధ్యాత్వా శిష్యతనౌ న్యసేత్ ।
సృష్టిక్రమాత్ ప్రకృత్యాదిపృథివ్యంతాని దేశికః ॥26॥

ఆ సూత్రములో ఎన్ని తత్త్వములున్నవో అన్ని ప్రాకృతిక పాశములను ముడివేసి, దానిని మూకుడులో అగ్నికుండముయొక్క పార్శ్వము నందుంచి, ప్రకృతితో ఆరంభించి పృథివి వరకు గల తత్త్వములను సృష్టిక్రమానుసారము ధ్యానించుచు గురువు శిష్యుని శరీరముపై న్యాసము చేయాలి.

త్రేధా వా పంచధా వా స్యాద్ దశద్వాదశధాపి చ ।
దాతవ్యః సర్వభేదేన గ్రథితస్తత్త్వచింతకైః ॥27॥

అంగైః పంచభిరస్రాంతం నిఖిలం ప్రకృతిక్రమాత్ ।
తన్మాత్రాత్మని సంహృత్య మాయాసూత్రే పశోస్తనౌ ॥28॥

వికృతుల క్రమము ప్రకారం నిఖిలమార్గమును పంచాంగములతో తన్మాత్రాత్మకమగు మాయాసూత్రమైన పశువు శరీరమునందు ఉపసంహరించి, తత్త్వచింతకుడైన గురువు అచట, అయిదు, పది, లేదా పంద్రెండు విధముల చేత గ్రథితమైన సూత్రమును పర్వభేదముచే ఇయ్యాలి.

ప్రకృతిర్లింగశక్తిశ్చ కర్తా బుద్ధిస్తథా మనః ।
పంచతన్మాత్రబుద్ధ్యాఖ్యం కర్మాఖ్యం భూతపంచకమ్ ॥29॥

ధ్యాయేచ్చ ద్వాదశాత్మానం సూత్రే దేహే తథేచ్ఛయా ।
హుత్వా సంపాతవిధినా సృష్టేః సృష్టిక్రమేణ తు ॥30॥

ఏకైకం శతహోమేన దత్త్వా పూర్ణాహుతిం తతః ।
శరావే సంపుటీకృత్య కుంభేశాయ నివేదయేత్ ॥31॥

తన ఇచ్ఛానుసారము సూత్రమునందు, దేహమునందును, ప్రకృతి, లింగశక్తి, కర్త, బుద్ధి, మనస్సు, పంచ తన్మాత్రలు, (పంచ) జ్ఞానేంద్రియములు, (పంచ) కర్మేంద్రియములు, పంచభూతములు, వీటి నన్నింటిని భావన చేయవలెను. సృష్టియొక్క అనులోమ – విలోమక్రమములచే ఒక్కొక్కదానికి వంద హోమములు చేసి పూర్ణాహుతి ఇచ్చి, మూకుడులో సంపుటముగా చేసి కుంభేశునకు నివేదనం చేయాలి.

అధివాస్య యథాన్యాయం భక్తం శిష్యం తు దీక్షయేత్ ।
కరణీం కర్తరీం చాపి రజాంసి ఖటికామపి ॥32॥

అన్యదప్యుపయోగి స్యాత్సర్వం వామగోచరే ।
సంస్థాప్య మూలమంత్రేణ పరామృశ్యాధివాసయేత్ ॥33॥

ఈ విధంగా శాస్త్రానుసారము అధివాసితము చేసి, భక్తుడైన శిష్యునకు దీక్ష నీయవలెను. కరణి, కర్తరి, రజస్సులు, ఖటిక, అలాగే ఇతర ఉపకరణములన్నిటినీ అతని ఎడమప్రక్క దగ్గరగ వుంచుకొని, మూలమంత్రముతో స్పృశించి అధివాసితము చేయాలి.

నమో భూతేభ్యశ్చ బలిః కుశే దేయః స్మరన్హరిమ్ ।
మండపం భూషయిత్వాథ వితానఘటలడ్డుకైః ॥34॥

మండలేఽ థ యజేద్విష్ణుం తతః సంతర్ప్య పావకమ్ ।
ఆహూయ దీక్షయేచ్ఛిష్యాన్బద్ధపద్మాసనస్థితాన్ ॥35॥

హరిని స్మరించుచు 'నమో భూతేభ్యః' అని భూతబలిని కుశములపై వుంచాలి. పిదప వితానము (చందనము) చేత, ఘటముచేత, లడ్డులచేత మండలమును అలంకరించి, మండలముపై విష్ణువును పూజించాలి. పిమ్మట అగ్నిని పూజించి, పద్మాసనములలో కూర్చొన్న శిష్యులను పిలిచి వారికి దీక్షనీయవలెను.

సంప్రోక్ష్య విష్ణుహస్తేన మూర్ధానం స్పృశ్య వై క్రమాత్ ।
ప్రకృత్యాదివికృత్యంతాం సాధిభూతాధిదేవతామ్ ॥36॥

సృష్టిమాధ్యాత్మికీం కృత్వా హృది తాం సంహరేత్క్రమాత్ ।
తన్మాత్రభూతాం సకలాం జీవేన సమతాం గతామ్ ॥37॥

విష్ణువును హస్తముతో ప్రోక్షణము చేసి, శిరస్సును స్పృశించి, క్రమముగా ప్రకృతి మొదలు వికృతుల వరకును గల అధిభూతాదిదైవతములతో కూడిన సృష్టినిగూర్చి మనస్సులో ధ్యానించి, మరల క్రమముగా ఉపసంహరించి, ఆ సృష్టి అంతయు తన్మాత్రలుగా అయినట్టు, జీవునితో సమానమైనట్టు భావన చేయాలి.

తతః సంప్రార్థ్య కుంభేశం సూత్రం సంస్పృత్య దేశికః ।
అగ్నేః సమీపమాగత్య పార్శ్వే తం సన్నివేశ్య తు ॥38॥

మూలమంత్రేణ సృష్టీశమాహుతీనాం శతేన తమ్ ।
ఉదాసీనమథాసాద్య పూర్ణాహుత్యా చ దేశికః ॥39॥

తరువాత గురువు కుంభేశుని ప్రార్థించి, సూత్రమును ప్రోగుచేసి, అగ్ని దగ్గరకు వచ్చి, దానిని అగ్ని పార్శ్వమునందుంచి, సృష్టికి అధిపతి అయిన అగ్నిని మూలమంత్రముతో నూరు ఆహుతులతోను పిమ్మట పూర్ణాహుతితోను పూజించాలి.

శుక్లం రజః సమాదాయ మూలేన శతమంత్రితమ్ ।
సంతాడ్య హృదయం తేన హుమ్ఫట్కారాంతసంయుతైః ॥40॥

వియోగపదసంయుక్తైర్బీజైః పాదాదిభిః క్రమాత్ ।
పృథివ్యాదీని తత్త్వాని విశ్లిష్య జుహుయాత్తతః ॥41॥

మూలమంత్రముతో నూరుసార్లు అభిమంత్రించిన తెల్లని రజస్సుతో హృదయతాడనం చేయాలి. వియోగపద సంయుక్తములును పాదాదీంద్రియ ఘటితములును, బీజయుక్తములును అయిన వాక్యములతో క్రమముగా పృథివ్యాది తత్త్వవిశ్లేషణము చేసి హెూమం చేయాలి.

వహ్నావఖిలతత్త్వానామాలయే వ్యాహృతే హరౌ ।
నీయమానం క్రమాత్సర్వం తత్త్వాధారం స్మరేద్ బుధః ॥42॥

తాడనేన వియోజ్యైవమాదాయాపాద్య సామ్యతామ్ ।
ప్రకృత్యాహృత్య జుహుయాద్యథోక్తే జాతవేదసి ॥43॥

బుధుడైనవాడు సమస్తతత్త్వములకు నిలయమైన వహ్నియందును, వ్యాహృతుడగు హరియందును క్రమముగా అర్చనామార్గం వుంచబడుచున్నట్లు స్మరించాలి. తాడనముచే విడదీసి, గ్రహించి, శమింపచేసి, ప్రకృతిచే స్వీకరించిన పూర్వోక్తమైన అగ్నియందు హెూమం చేయాలి.

గర్భాధానం జాతకర్మ భోగం చైవ లయం తథా ।
కృత్వాష్టౌ తత్ర తత్రైవ తతః శుద్ధం తు హెూమయేత్ ॥44॥

శుద్ధం తత్త్వం సముద్ధృత్య పూర్ణాహుత్యా తు దేశికః ।
సంధయేద్ధి పరే తత్త్వే యావదవ్యాకృతం క్రమాత్ ॥45॥

గర్భాధానమును, జాతకర్మను, భోగమును, లయమును అట్లే ఆ అగ్నియందే ఎనిమిది హెూమములు చేసిన తరువాత శుద్ధహెూమం చేయాలి. గురువు శుద్ధతత్త్వమును గ్రహించి, దానిని అవ్యాకృతము వరకును క్రమముగా పూర్ణాహుతిచే పరతత్త్వమునందు హెూమం చేయాలి.

తత్పరం జ్ఞానయోగేన విలాప్య పరమాత్మని ।
విముక్తబంధనం జీవం పరస్మిన్నవ్యయే పదే ॥46॥

నిర్వృత్తం పరమానందే శుద్ధే బుద్ధే స్మరేద్ బుధః ।
దద్యాత్ పూర్ణాహుతిం పశ్చాదేవం దీక్షా సమాప్యతే ॥47॥

పండితుడు జ్ఞానయోగము చేత ఆ పరమును పరమాత్ముని యందు విలీనముజేసి, బంధముక్తుడైన జీవుడు, శుద్ధము, జ్ఞానస్వరూపము, నిర్వికారము, పరమానందరూపము అగు పరమాత్మయందు ఆనందం పొందుచున్నట్లు భావించాలి. తరువాత పూర్ణాహుతితో దీక్ష పూర్తి అవుతుంది.

ప్రయోగమంత్రాన్ వక్ష్యామి యైర్దీక్షాహోమసంల్లయః ।
ఓం యం భూతాని విశుద్ధం హుం ఫట్
అనేన తాడనం కుర్యాద్ వియోజనమిహ ద్వయమ్ ॥48॥

ఓం యం భూతాన్యాపాతయేఽహమ్ ।
ఆదానం కృత్వా చానేన ప్రకృత్యా యోజనం శ్రుణు ।
ఓం యం భూతాని పుంశ్చాహో
హోమమంత్రం ప్రవక్ష్యామి తతః పూర్ణాహుతేర్మనుమ్ ॥49॥
ఓం భూతాని సంహర స్వాహా
ఓం అం ఓం నమో భగవతే వాసుదేవాయ అం వౌషట్ ।
పూర్ణాహుత్యనంతరం తు తత్త్వే శిష్యం తు సాధయేత్ ॥50॥
ఏవం తత్త్వాని సర్వాణి క్రమాత్ సంశోధయేద్ బుధః ।

దీక్షా – హోమ – విలయములకు ఉపయుక్తములగు ప్రయోగమంత్రములను చెబుతాను. 'ఓం యం భూతాని విశుద్ధం హుం ఫట్', అను మంత్రముచే తాడనమును, వియోజనమును చేయాలి. 'ఓం యం భూతా న్యాపాతయేఽహం' అను మంత్రముచే ఆదానము చేయాలి. ప్రకృతితో యోజనము చేయు మంత్రమును విను. 'ఓం యం భూతాని పుంశ్చాహో', అనునది ప్రయోజనమంత్రము. హోమమంత్రమును, పిమ్మట పూర్ణాహుతిమంత్రమును చెప్పెదను – 'ఓం భూతాని సంహరస్వాహా' 'ఓం అం ఓం నమో భగవతే వాసుదేవాయ అం వౌషట్ ।' అనునది పుర్ణాహుతిమంత్రము. పూర్ణాహుత్యనంతరము తత్త్వమునందు శిష్యుని సాధించాలి. ఈ విధంగా బుధుడు క్రమముగ సర్వతత్త్వ సంశోధనము చేయాలి.

నమోంతేన స్వబీజేన తాడనాదిపురఃసరమ్ ॥51॥

ఓం రాం కర్మేంద్రియాణి, ఓం దేం బుద్ధీంద్రియాణి (చ) ।
యం బీజేన సమానం తు తాడనాదిప్రయోగకమ్ ॥52॥

'నమః' పదమును చివరన కలిగి వున్న ఆయా తత్త్వబీజములతో తాడనాది పూర్వకంగా తత్త్వసంశోధనం చేయాలి. 'ఓం రాం కర్మేంద్రియాణి నమః', ఓం దేం బుద్ధీంద్రియాణి నమః' అని మంత్రము తాడనాది ప్రయోగము 'యం' బీజములో చేసినట్టే చేయాలి.

ఓం సుం తం గంధతన్మాత్రే బింబం యుఙ్క్ష్వ హుం ఫట్ ।
ఓం సం పాహి హాం ఓం స్వం యుఙ్క్ష్వ ప్రకృత్యా ॥53॥

'ఓం సుం తం గంధతన్మత్రే బింబం యుఙ్క్ష్వ హుం ఫట్ ఓం సం పాహి స్వాహా' అనునది గంధతన్మాత్రా నియోజనమంత్రము. 'ఓం స్వం యుఙ్క్ష్వ ప్రకృత్యా' అనునది ప్రకృతి సంయోజన మంత్రము.

ఓం హుం గంధతన్మాత్రే సంహర స్వాహా ।
తతః పూర్ణాహుతిశ్చైవముత్తరేషు ప్రయుజ్యతే ।

ఓం రాం రసతన్మాత్రే । ఓం తేం రూపతన్మాత్రే ।
ఓం వం స్పర్శతన్మాత్రే । ఓం యం శబ్దతన్మాత్రే ।
ఓం భం నమః । ఓం మౌ అహంకారః। ఓం నం బుద్ధౌ ।
ఓం ఓం ఓం ప్రకృతౌ ।
ఏకమూర్తావయం ప్రోక్తో దీక్షాయోగః సమాసతః ।
ఏవమేవ ప్రయోగస్తు నవవ్యూహాదికే స్మృతః ॥54-58

"ఓం హుం గంధతన్మాత్రే సంహర స్వాహా" అనునది సంహారమంత్రం. తరువాత పూర్ణాహుతి చేయాలి. మిగిలినవాటి విషయమున కూడ ఇట్లే చేయాలి. 'ఓం రాం రసతన్మాత్రే, ఓం తేం రూపతన్మాత్రే, ఓం వం స్పర్శతన్మాత్రే, ఓం యం శబ్దతన్మాత్రే, ఓం భం నమః, ఓం మౌ అహంకారః, ఓం నం బుద్ధౌ, ఓం ఓం ఓం ప్రకృతౌ –' అను ఈ యత్తత్ప్రయోగాలలో ఉపయోగించు మంత్రములు. ఇది ఏకమూర్తి విషయమున సంపూర్ణముగ చెప్పబడిన దీక్షా విధానం. నవవ్యూహాదికమునందు గూడా ఇటులనే ప్రయోగించాలి.

దగ్ధ్వా పరస్మిన్ సందధ్యాన్నిర్వాణే ప్రకృతిం నరః ।
(అవికారే సమాదధ్యాదీశ్వరీ ప్రకృతిం నరః ।)
శోధయిత్వాఽథ భూతాని కర్మాంగాని విశోధయేత్ ॥59॥

బుద్ధ్యాఖ్యాథ తన్మాత్రం మనో జ్ఞానమహంకృతిమ్ ।
లింగాత్మానం విశోధ్యాంతే ప్రకృతిం శోధయేత్పునః ॥60॥

నరుడు ప్రకృతిని దహించి దానిని పరమనిర్వాణమునందు చేర్చవలెను. నరుడు ప్రకృతిని అవికారుడగు ఈశ్వరునిలో చేర్చవలెను. తరువాత భూతశుద్ధిచేసి, బుద్ధ్యాఖ్యములగు కర్మాంగములను, తన్మాత్రలను, మనసును, జ్ఞానమును అహంకారమును శోధించాలి. చివరన లింగాత్మశోధనం చేసి మరలా ప్రకృతిశోధనం చేయాలి.

పురుషం ప్రాకృతం శుద్ధమైశ్వరే ధామ్ని సంస్థితమ్ ।
స్వగోచరీకృతాశేషభోగం ముక్తౌ కృతాస్పదమ్ ॥61॥

ధ్యాయన్పూర్ణాహుతిం దద్యాద్దీక్షేయం త్వధికారదా ।

పరిశుద్ధుడు, ఈశ్వరధామమున నున్నవాడు, సమస్తభోగములను గోచరము చేసుకొనినవాడు, ముక్త స్థితిని సంపాదించుకున్నవాడు అయిన ప్రాకృతపురుషుని ధ్యానించుచు పూర్ణాహుతి నీయాలి. ఇది అధికారికి సంబంధించిన దీక్షావిధానము.

అంగైరారాధ్య మంత్రస్య నీత్వా తత్త్వగణం సమమ్ ॥62॥

క్రమాదేవం విశోధ్యాంతే సర్వసిద్ధిసమన్వితమ్ ।
ధ్యాయన్ పూర్ణాహుతిం దద్యాద్దీక్షేయం సాధకే స్మృతా ॥63॥

మంత్రాంగములచే ఆరాధన చేసి, తత్త్వముల సముదాయమును సమముగా నుండునట్లు చేసి, క్రమముగా విశోధముచేసి, అంతమునందు సర్వసిద్ధిసమన్వితుని ధ్యానించుచు పూర్ణాహుతి నీయాలి. ఇది సాధకుడు చేయవలసిన దీక్షావిధానము.

ద్రవ్యస్య వా న సంపత్తిరశక్తిర్వాత్మనో యది ।
ఇష్ట్వా దేవం యథాపూర్వం సర్వోపకరణాన్వితః ॥64॥

సద్యోఽధివాస్య ద్వాదశ్యాం దీక్షయేద్దేశికోత్తమః ।
భక్తో వినీతః శరీరైర్గుణైః సర్వైః సమన్వితః ॥65॥

శిష్యో నాతిధనీ యస్తు స్థండిలేఽభ్యర్చ్య దీక్షయేత్ ।

ద్రవ్యమును సమకూర్చుకొను సామర్థ్యము లేకపోయినను, తాను అశక్తుడయినను, దేశికోత్తముడు పూర్వము చెప్పినట్లు, సర్వోపకరణసహితుడగు దేవుని ఆరాధించి వెంటనే శిష్యునకు ద్వాదశినాడు దీక్షనీయవలెను. భక్తుడు, వినయవంతుడు, సమస్త శారీరకసద్గుణుడు అయిన శిష్యుడు అధిక ధనవంతుడు కానిచో అతనికి స్థండిలాభ్యర్చన చేయించి దీక్షనీయవలెను.

అధ్వానం నిఖిలం దైవం భౌతం వాధ్యాత్మికీకృతమ్ ॥66॥

సృష్టిక్రమేణ శిష్యస్య దేహే ధ్యాత్వా తు దేశికః ।
అష్టాష్టాహుతిభిః పూర్వం క్రమాత్సంతర్ప్య సృష్టిమాన్ ॥67॥
స్వమంత్రైర్వాసుదేవాదీన్ జ్వలనాదీన్ విసర్జయేత్ ।

గురువు సమస్తమైన దైవమార్గమును గాని, ఆధ్యాత్మికముగా భావన చేయబడిన భౌతికమార్గమును గాని, శిష్యుని దేహముపై ధ్యానించి, ముందుగా వాసుదేవాది దేవతలను, అగ్ని మొదలైన వారిని, క్రమముగ వారి వారి మంత్రములతో, ఎనిమిదేసి ఆహుతులతో తృప్తిపరచి విసర్జనం చేయాలి.

హోమేన శోధయేత్ పశ్చాత్ సంహారక్రమయోగతః ॥68॥

యాని సూత్రాణి బద్ధాని ముక్త్వా కర్మాణి దేశికః ।
శిష్యదేహాత్సమాహృత్య క్రమాత్తత్త్వాని శోధయేత్ ॥69॥

తరువాత సంహారక్రమమున హోమముచే శోధనము చేయాలి. శిష్యుని దేహముపై కట్టిన కర్మరూప సూత్రములను విడిపించి, వానిని ఒకచోట పోగుచేసి తత్త్వశోధనం చేయాలి.

అగ్నౌ ప్రాకృతికే విష్ణౌ లయం నీత్వాధిదైవికే ।
శుద్ధం తత్త్వమశుద్ధేన పూర్ణాహుత్యా తు సంధయేత్ ॥70॥

(ఆ కర్మబంధములను) ప్రాకృతి కాగ్నిలోను, ఆధిదైవికమైన విష్ణువులోను లయముచేసి, అశుద్ధములైన తత్త్వములను పూర్ణాహుతిచేసి శుద్ధం చేయాలి.

శిష్యే ప్రకృతిమాపన్నే దగ్ధ్వా ప్రాకృతికాన్ గుణాన్ ।
మోచయేదధికారే వా నియుంజ్యాద్దేశికః శిశూన్ ॥71॥

ప్రాకృతికగుణములను దహించుకొని ప్రకృతిస్థుడైన శిష్యుని గురువు విముక్తుని చేయాలి. లేదా శిశువు (శిష్యు)ను అధికారమునందు నియోగించాలి.

అథాన్యాం శక్తిదీక్షాం వా కుర్యాద్ భావే స్థితో గురుః ।
భక్త్యా సంప్రతిపన్నానాం యతీనాం నిర్ధనస్య చ ॥72॥

సంపూజ్య స్థండిలే విష్ణుం పార్శ్వస్థం స్థాప్య పుత్రకమ్ ।
దేవతాభిముఖః శిష్యస్తిర్యగాస్యః స్వయం స్థితః ॥73॥

లేదా భావస్థితుడైన గురువు మరియొక శక్తి దీక్షనైనా చేయాలి. యతులుగాని, నిర్ధనులుగాని భక్తిపూర్వకముగా తనను ఆశ్రయించినపుడు స్థండిలముపై విష్ణువును పూజించి, శిష్యుని తన ప్రక్కన కూర్చుండబెట్టుకొనవలెను. శిష్యుడు దేవతాభిముఖుడుగా వుండగా, గురువు ముఖమును అడ్డముగా త్రిప్పి కూర్చొనవలెను.

అధ్వానం నిఖిలం ధ్యాత్వా పర్వభిః స్వైర్వికల్పితమ్ ।
శిష్యదేహే తథా దేవమాధిదైవికయాజనమ్ ॥74॥

ధ్యానయోగేన సంచింత్య పూర్వవత్తాడనాదినా ।
క్రమాత్తత్త్వాని సర్వాణి శోధయేత్థ్సండిలే హరౌ ॥75॥

స్వీయపర్వములతో వికల్పితమైన సకలాధ్వమును శిష్యుని దేహముపై ధ్యానించి ఆధిదైవిక పూజచేయాలి. ధ్యానయోగముచే చింతించి, ముందు చెప్పినట్లు తాడనాదికముతో క్రమముగ స్థండిలముపైనున్న హరియందు సకలతత్త్వ సంశోధనము చేయాలి.

తాడనేన వియోజ్యాథ గృహీత్వాత్మని తత్పరః ।
దేవే సంయోజ్య సంశోధ్య గృహీత్వా తత్స్వభావతః ॥76॥

ఆనీయ శుద్ధతత్త్వేన సంధయిత్వా క్రమేణ తు ।
శోధయేద్ధ్యానయోగేన సర్వత్రోత్తానముద్రయా ॥77॥

తరువాత తాడనముచే విడిపించి, తత్పరత్వముతో తనలో గ్రహించి దేవునితో అనుసంధానం చేసి, పరిశోధనం చేసి, దేవతాస్వరూపమును గ్రహించి శుద్ధభావముతో క్రమముగ, ధ్యానయోగం నవలంబించి జ్ఞానముద్రతో శోధించాలి.

శుద్ధేషు సర్వతత్త్వేషు ప్రధానే చేశ్వరే స్థితే ।
దగ్ధ్వా నిర్వాపయేచ్ఛిష్యాన్ పదే చైశే నియోజయేత్ ॥78॥

నినయేత్ సిద్ధిమార్గేణ సాధకం దేశికోత్తమః ।

సర్వతత్త్వములు శుద్ధములయిన తరువాత ప్రధానుడగు పరమేశ్వరుడు మాత్రమే మిగలగా, పాశములను దహించుకొన్న శిష్యులను ఈశ్వరస్థానమున నిలుపవలెను. లేదా గురువు సాధకుని సిద్ధిమార్గమున తీసుకొని పోవాలి.

ఏవమేవాధికారస్థో గృహీ కర్మాణ్యతంద్రితః॥79॥

ఆత్మానం శోధయన్ స్తిష్ఠేద్యావద్రాగక్షయో భవేత్ ।

అధికారం గల గృహస్థుడు కర్మాచరణవిషయమున అలసత్వము లేనివాడై, రాగము తొలగువరకు ఆత్మశోధన చేసుకోవాలి.

క్షీణరాగమథాత్మానం జ్ఞాత్వా సంశుద్ధకిల్బిషః ॥80॥

ఆరోప్య పుత్రే శిష్యే వా హ్యధికారం తు సంయమీ ।
దగ్ధ్వా మాయామయం పాశం ప్రవ్రజ్య స్వాత్మని స్థితః ।
శరీరపాతమాకాంక్షన్నాసీతావ్యక్తలింగవాన్ ॥81॥

తనలోని రాగక్షీణతను తెలుసుకొని, పాపముల నుండి విముక్తుడైన ఆతడు పుత్రునకు గాని, శిష్యునకు గాని, అధికారము అప్పగించి, సంయమియై, మాయామయమగు పాశమును దహింపచేసుకొని, సన్న్యాసము స్వీకరించి, ఆత్మచింతాపరాయణుడై, తన స్థితిని ఇతరులకు వ్యక్తము చేయక శరీరపాతము (మరణము)నకై వేచియుండాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సర్వదీక్షావిధికథనం నామ సప్తవింశోఽధ్యాయః ॥27॥

అగ్నిమహాపురాణంలో సర్వదీక్షావిధి కథనం అనే ఇరువది ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టావింశోऽధ్యాయః – ఇరవై ఎనిమిదవ అధ్యాయం

ఆచార్యాభిషేకవిధానమ్ – ఆచార్యాభిషేకవిధానం

నారద ఉవాచ – నారద మహర్షి చెప్పసాగాడు.

అభిషేకం ప్రవక్ష్యామి యథా కుర్యాత్తు పుత్రకః ।
సిద్ధిభాక్సాధకో యేన రోగీ రోగాత్ప్రముచ్యతే ॥1॥

రాజ్యం రాజా సుతం స్త్రీ చ ప్రాప్నుయాన్మలనాశనమ్ ।

శిష్యుడు ఆచార్యాభిషేకమును ఎట్లు చేయవలెనో చెప్పెదను. దీని మూలముగా సాధకుడు సిద్ధిని పొందును. రోగి రోగవిముక్తుడగును. రాజు రాజ్యమును, స్త్రీ పుత్రుని పాపనాశం పొందెదరు.

మృత్సాకుంభాన్ సురత్నాఢ్యాన్ మధ్యపూర్వాదితో న్యసేత్ ॥2॥

సహస్రావర్తితాన్ కుర్యాదథవా శతవర్తితాన్ ।
మండపే మండలే విష్ణుం ప్రాచ్యైశాన్యోశ్చ పీఠకే ॥3॥

నివేశ్య సంకలీకృత్య పుత్రం సాధకాదికమ్ ।
అభిషేకం సమభ్యర్చ్య కుర్యాద్గీతాదిపూర్వకమ్ ॥4॥

దద్యాచ్చ యోగపీఠాదీం స్త్వనుగ్రాహ్యాస్త్వయా నరాః ।
గురుశ్చ సమయాన్ బ్రూయాద్గురుః శిష్యోऽథ సర్వభాక్ ॥5॥

తూర్పున ప్రారంభించి రత్నములచే నింపిన మట్టి కుండలను మండప మధ్యభాగము నందుంచాలి. వాటిని సహస్రావర్తితములుగా గాని లేదా శతావర్తితములుగా గాని చేయాలి. మండపము నందు తూర్పు – ఈశాన్య దిక్కులందు పీఠముపై విష్ణువును వుంచి, సాధకునికి లేదా శిష్యునకు, సంకలీకరణము చేయాలి. పిమ్మట గీతాదిపూర్వకముగా గురువుకు అభిషేకము చేసి, యోగపీఠాదులను సమర్పించి 'నీచేత నరులు అనుగ్రహించబడుదురు గాక!' అని పలకవలెను. గురువు శిష్యులకు నియమములన్నియూ బోధించాలి. ఈ విధముగా గురురక్షణ పొందిన శిష్యుడు అన్ని లాభాలను సంపాదించగలడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఆచార్యాభిషేకవిధివర్ణనం నామ అష్టావింశోऽధ్యాయః ॥28॥

అగ్నిమహాపురాణంలో ఆచార్యాభిషేకవిధి అనే ఇరువది ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనత్రింశోఽధ్యాయః – ఇరవై తొమ్మిదవ అధ్యాయం

మంత్రసాధనవిధిః సర్వతోభద్రాదిమండలలక్షణాని చ

మంత్రసాధనవిధి మరియు సర్వతో భద్రాది మండల లక్షణాలు

నారద ఉవాచ – నారదమహర్షి చెప్పసాగాడు.

సాధకః సాధయేన్మంత్రం దేవతాయతనాదికే ।
శుద్ధభూమౌ గృహే ప్రార్చ్య మండలే హరిమీశ్వరమ్ ॥1॥

సాధకుడు దేవాలయాదులలో మంత్రసాధన చేయాలి. గృహమున తూర్పుదిక్కున శుద్ధమైన భూమిపై మండలము నేర్పరచి హరిని స్థాపించాలి.

చతురస్రీకృతే క్షేత్రే మండలాదీని వై లిఖేత్ ।
రసబాణాక్షికోష్ఠేషు సర్వతోభద్రమాలిఖేత్ ॥2॥

చతురస్రముగ చేసిన క్షేత్రముమీద మండలాదులను గీయవలెను. రెండువందల ఏబదియారు (256) కోష్టములు గలిగిన (సర్వతోభద్ర) మండలమును గీయవలెను.

షట్త్రింశత్కోష్ఠకైః పద్మం పీఠే పంక్త్యా బహిర్భవేత్ ।
ద్వాభ్యాం తు వీథికా తస్మాత్ ద్వాభ్యాం ద్వారాణి దిక్షు చ ॥3॥

ముప్పది యారు కోష్ఠములతో పద్మమును గీయవలెను. పీఠము పంక్తికి వెలుపలనుండాలి. దాని నుండి రెండింటి చేత వీథియు, రెండింటిచే దిక్కులలో ద్వారములను నిర్మించాలి.

వర్తులం భ్రామయిత్వా తు పద్మక్షేత్రం పురోదితమ్ ।
పద్మార్ధే భ్రామయిత్వా తు భాగం ద్వాదశమం(కం)బహిః ॥4॥

విభజ్య భ్రామయేచ్ఛేషం చతుష్క్షేత్రం తు వర్తులమ్ ।
ప్రథమం కర్ణికాక్షేత్రం కేసరాణాం ద్వితీయకమ్ ॥5॥

వెనుక చెప్పిన పద్మక్షేత్రమును వర్తులముగా త్రిప్పి, పద్మార్ధమునందు ద్వాదశభాగము బయటకు త్రిప్పి, మిగిలిన క్షేత్రమును నాలుగుగా విభజించి వర్తులముగా చేయాలి. మొదటిది కర్ణికాక్షేత్రము. రెండవది కేసరక్షేత్రము.

తృతీయం దలసంధీనాం దలాగ్రాణాం చతుర్థకమ్ ।
ప్రసార్య కోణసూత్రాణి కోణదిఙ్మధ్యమం తతః ॥6॥

నిధాయ కేసరాగ్రే తు దలసంధీంస్తు లాంఛయేత్ ।
పాతయిత్వాథ సూత్రాణి తత్ర పత్రాష్టకం లిఖేత్ ॥7॥

మూడవది దళసంధుల క్షేత్రము. నాలుగవది దళాగ్రముల క్షేత్రము. కోణస్థానముల నుండి, కోణములకు ఎదురుగా నున్న మధ్యభాగం వరకును దారము లాగి, కేసరముల అగ్రములందుంచి దళముల సంధులను గుర్తించిన పిమ్మట దారమును క్రిందకు జార్చి, ఎనిమిది దళముల పద్మమును గీయవలెను.

దలమధ్యాంతరాలం తు మానం మధ్యే నిధాయ తు ।
దలాగ్రం భ్రామయేత్తేన తదగ్రం తదనంతరమ్ ॥8॥

దళముల సంధుల నడుమ ఎంత ఎడము వుండునో, అంత ఎడము నందు అగ్రభాగమున దళాగ్రములను గీయవలెను.

తదంతరాలం తత్పార్శ్వే కృత్వా బాహ్యక్రమేణ చ ।
కేసరౌ తు లిఖేత్ ద్వౌ ద్వౌ దలమధ్యే తతః పునః ॥9॥

తరువాత వాటి మధ్యమానమును వాటి పార్శ్వము నందు వుంచి, బాహ్యక్రమమున ఒక్కొక్క దళముపై రెండేసి కేసరములు గీయవలెను.

పద్మలక్ష్మతత్సామాన్యం తద్ద్విషద్దలముచ్యతే ।
కర్ణికార్ధేన మానేన ప్రాక్సంస్థం భ్రామయేత్క్రమాత్ ॥10॥

తత్పార్శ్వే భ్రమయోగేణ కుండల్యః షడ్భవంతి హి ।
ఏవం ద్వాదశ మత్స్యాః స్యుర్ద్విషట్కదలకం చ తైః ॥11॥

ఇది పద్మముయొక్క సామాన్యలక్షణము. ఇప్పుడు ద్వాదశ దళ(కమల) లక్షణము చెప్పబడుచున్నది. కర్ణిక యొక్క అర్ధమానమున తూర్పు దిక్కువైపు దారము వుంచి, క్రమముగా అన్నివైపులా త్రిప్పాలి. దాని పార్శ్వము నందు చేసిన భ్రమణముచే ఆరు కుండలుల చిహ్నములు, పండ్రెండు మత్స్యముల చిహ్నములు ఏర్పడును. వీటిచే ద్వాదశదళకమలం ఏర్పడుతుంది.

పంచపత్రాది సిద్ధ్యర్థం మత్స్యై కృత్వైవమబ్జకమ్ ।
వ్యోమరేఖాబహిః పీఠం తత్ర కోష్ఠాని మార్జయేత్ ॥12॥

పంచదళాదుల నిర్మాణమునకు కూడా ఇదే విధముగానే మత్స్యచిహ్నములచే కమలం నిర్మించి, ఆకాశరేఖకు బయటనున్న పీఠభాగమునందలి కోష్ఠములను తుడిచివేయాలి.

త్రీణి కోణేషు పాదార్థం ద్విద్వికాన్యపరాణి తు ।
చతుర్దిక్షు విలిప్తాని పత్రకాణి భవన్త్యుత ॥13॥

(పీఠభాగము యొక్క) నాలుగు కోణములలో మూడేసి కోష్ఠములను ఆ పీఠం యొక్క నాలుగు పాదాలుగా కల్పించాలి. నాలుగు దిక్కులందును మిగిలిన రెండేసి జతలను అనగా నాలుగు కోష్ఠకములను తుడిచివేయాలి. అవి పీఠానికి పాదాలుగా ఏర్పడతాయి.

తతః పంక్తిద్వయం దిక్షు వీథ్యర్థం తు విలోపయేత్ ।
ద్వారాణ్యాశాసు కుర్వీత చత్వారి చతసృష్వపి ॥14॥

పీఠము వెలుపల నాలుగు దిక్కులలో వున్న రెండు రెండు పంక్తులను తుడిచివేసి వీధి ఏర్పరచాలి. పిమ్మట నాలుగు దిక్కులందును నాలుగు ద్వారములు ఏర్పరచాలి.

ద్వారాణాం పార్శ్వతః శోభా అష్టౌ కుర్యాద్విచక్షణః ।
తత్పార్శ్వం ఉపశోభాస్తు తావత్యః పరికీర్తితాః ॥15॥

విచక్షణుడైన సాధకుడు ద్వారముల పార్శ్వభాగములందు ఎనిమిది శోభాస్థానములను, వాటి పార్శ్వములందు ఉపశోభాస్థానాలను ఏర్పరచాలి. శోభాస్థానములెన్నియో అన్నియే ఉపశోభాస్థానములుండాలి.

సమీప ఉపశోభానాం కోణాస్తు పరికీర్తితాః ।
చతర్దిక్షు తతో ద్వే ద్వే చింతయేన్మధ్యకోష్ఠకైః ॥16॥

చత్వారి బాహ్యతో మృజ్యాదేకైకం పార్శ్వయోరపి ।
శోభార్థం పార్శ్వయోస్త్రీణి త్రీణి లుంపేద్దలస్య తు ॥17॥

తద్వద్విపర్యయే కుర్యాదుపశోభాం తతః పరమ్ ।
కోణస్యాంతర్బహిస్త్రీణి చింతయేన్నిర్విభేదతః ॥18॥

ఉపశోభాస్థానములకు సమీపమునందున్న స్థానములకు కోణములని పేరు. పిమ్మట నాలుగు దిక్కులందును మధ్యనున్న రెండేసి కోణములను వాటి బాహ్యపంక్తిలోని మధ్యకోష్ఠములను ద్వారనిర్మాణమునకై ఉపయోగించాలి. వాటిని అన్నింటినీ కలిపి తుడిచివేయగా నాలుగు ద్వారములు ఏర్పడును. ద్వారముయొక్క రెండు పార్శ్వములందలి క్షేత్రములకు వెలుపలనున్న పంక్తియందలి ఒక్కొక్క కోష్ఠమును, లోపలి పంక్తి యందలి మూడు మూడు కోష్ఠములను శోభానిర్మాణార్థమై తుడిచివేయాలి. శోభాపార్శ్వభాగము నందు ఇందులకు విపరీతముగా చేయుటవలన, అనగా క్షేత్రమునకు వెలుపలనున్న పంక్తియందలి మూడు మూడు కోష్ఠములను, లోపలనున్న పంక్తియందలి ఒక్కొక్క కోష్ఠమును తుడిచివేయగా ఉపశోభాస్థానము లేర్పడును. పిమ్మట కోణమునకు లోపల వెలుపలనున్న మూడు మూడు కోష్ఠములను తుడిచివేసి ఒక్కటిగా చేసి ధ్యానించాలి.

ఏవం షోడశకోష్ఠం స్యాదేవమన్యత్తు మండలమ్ ।
ద్విషట్కభాగే షడ్వింశత్పదం పద్మ తు వీథికా ॥19॥

ఏకా పంక్తిః పరాభ్యాం తు ద్వారశోభాది పూర్వవత్ ।
ద్వాదశాంగులిభిః పద్మమేకహస్తే తు మండలే ॥20॥

ఈ విధంగా పదునారు కోష్ఠముల మండలము చెప్పబడినది. ఇటులనే ఇతర మండల నిర్మాణములను కూడా చేయవచ్చును. అరువది రెండు కోష్ఠముల మండలమున ముప్పదియారు కోష్ఠముల పద్మము ఏర్పడును.

దీనిలో ఒక వీధి వుండి శోభనార్థము రెండు ద్వారములు ఒక పంక్తి ఏర్పరచాలి. రెండు హస్తముల ప్రమాణముగల మండలమునందు కమలస్థానము ఒక హస్తము వెడల్పు, పొడవులతో వుంటుంది.

ద్విహస్తే హస్తమాత్రం స్యాద్వృద్ధ్యా ద్వారేణ చాచరేత్ ।
అపీఠం చతురస్రం స్యాద్ద్వికరం చక్రపంకజమ్ ॥21॥

పద్మార్థం నవభిః ప్రోక్తం నాభిస్తు తిసృభిః స్మృతా ।
అష్టాభిస్త్వారకాన్ కుర్యాన్నేమి తు చతురంగులైః ॥22॥

ఈ విధంగా ప్రమాణమును పెంచుచు ద్వారాదులతో మండలనిర్మాణం చేయాలి. రెండు హస్తముల ప్రమాణము గల పీఠరహితమగు చతురస్రమండలమునందు చక్రాకారకమలమును నిర్మించాలి. పద్మార్థము తొమ్మిది అంగుళములు వుండును. నాభి మూడు అంగుళములు, ఆకులు ఎనిమిది అంగుళములు, నేమి నాలుగు అంగుళములు వుండునట్లు ఏర్పాటుచేయాలి.

త్రిధా విభజ్య చ క్షేత్రమంతర్ద్వాభ్యామథాంకయేత్ ।
పంచాంతస్త్వారసిద్ధ్యర్థం తేష్వాస్ఫాల్య లిఖేదరాన్ ॥23॥

ఇందీవరదలాకారానథ వా మాతులుంగవత్ ।
పద్మపత్రాయతాన్వాపి లిఖేదిచ్ఛానురూపతః ॥24॥

క్షేత్రమును మూడు భాగములుగా విభజించి, మరల లోపలినుండి ఒక్కొక్క దానిని రెండేసి భాగములు చేయవలెను. లోపలనున్న అయిదు కోష్ఠములను తుడిచివేసి వాటిపై ఆకులు నిర్మించాలి. ఈ ఆకులు వారి వారి ఇష్టానుసారము ఇందీవరదళాకారములోగాని మాతులుంగ ఫలాకారములోగాని, కమలదళాకారములో గాని రూపొందించుకొనవచ్చును.

భ్రామయిత్వా బహిర్నేమావరసంధ్యంతరే స్థితః ।
భ్రామయేదరమూలం తు సంధిమధ్యే వ్యవస్థితః ॥25॥

అరమధ్యే స్థితో మధ్యమరాణాం భ్రామయేత్సమమ్ ।
ఏవం సిధ్యంత్యరాః సమ్యఙ్మాతులుంగనిభాః సమాః ॥26॥

ఆకుల సంధుల మధ్య దారముంచి, దానిని వెలుపలనున్న నేమి వరకు లాగి, నాలుగు వైపుల త్రిప్పవలెను. ఆకుయొక్క సంధియందు దారము నుంచి, దాని మూలభాగమును త్రిప్పవలెను. ఆకు మధ్యస్థానమునందు దారముంచి ఆ మధ్యభాగం నలువైపులకును సమముగా దారము త్రిప్పవలెను. ఈ విధంగా త్రిప్పిన మాతులుంగ ఆకారము గల ఆకులు ఏర్పడును.

విభజ్య సప్తధా క్షేత్రం చతుర్దశకరం సమమ్ ।
ద్విధా కృతే శతం హ్యత్ర షణ్ణవత్యధికాని తు ॥27॥

కోష్ఠాని చతుర్భిస్తైర్మధ్యే భద్రం సమాలిఖేత్ ।
పరితో విసృజేత్ వీథ్యై తథా దిక్షు సమాలిఖేత్ ॥28॥

పదునాలుగు హస్తముల క్షేత్రమును ఏడు భాగములుగా విభజించి, మరల రెండు భాగములుగా విభజించాలి. లేదా తూర్పు నుండి పశ్చిమము వరకును, ఉత్తరం నుండి దక్షిణం వరకును పదునైదేసి సమానరేఖలు గీయవలెను. ఇట్లు చేసిన నూట తొంబదియారు కోష్ఠములు ఏర్పడును. వీటిలో మధ్యనున్న నాలుగు కోష్ఠములచే భద్రమండలము ఏర్పరుచవలెను. దాని నాలుగు వైపుల వీధికొరకు స్థానమును విడిచిపెట్టాలి.

కమలాని పునర్వీథ్యై పరితః పరిమృజ్య తు ।
ద్వే ద్వే మధ్యకోష్ఠే తు గ్రీవార్థం దిక్షు లోపయేత్ ॥29॥
చత్వారి బాహ్యతః పశ్చాత్త్రీణి త్రీణి తు లోపయేత్ ।
గ్రీవాపార్శ్వే బహిస్త్వేకః శోభా సా పరికీర్తితా ॥30॥

మరల అన్ని దిక్కులందును కమలములు గీయవలెను. ఆ కమలముల నాల్గువైపులందును వీధికొరకై ఒక్కొక్క కోష్ఠమును తుడిచివేయాలి. పిమ్మట మధ్యనున్న రెండేసి కోష్ఠములను కంఠభాగము కొరకై తుడిచి వేయవలెను. పిమ్మట వెలుపలనున్న నాలుగేసి కోష్ఠములలో మూడు మూడు కోష్ఠములను తుడిచివేయాలి. వెలుపలనున్న ఒక్కొక్క కోష్ఠమును కంఠస్థాన పార్శ్వమునందు మిగల్చవలెను. దానికి ద్వారశోభయని పేరు.

విసృజ్య బాహ్యకోణేషు సప్తాంతస్త్రీణి మార్జయేత్ ।
మండలం నవనాలం స్యాన్నవవ్యూహం హరిం యజేత్ ॥31॥

వెలుపలనున్న కోణములలో ఏడింటిని మినహాయించి, లోపలనున్న మూడేసి కోష్ఠములను తుడిచివేయాలి. దానికి 'నవనాళము' అని పేరు. దాని తొమ్మిది నాభులందు నవవ్యూహరూపుడైన హరిని పూజించాలి.

పంచవింశతికవ్యూహం మండలం విశ్వరూపగమ్ ।
ద్వాత్రింశద్ధస్తకం క్షేత్రం భక్తం ద్వాత్రింశతా సమమ్ ॥32॥

ఇరువది యైదు వ్యూహముల మండలము విశ్వవ్యాప్తమైనది. ముప్పది రెండు హస్తముల క్షేత్రమును, ముప్పది రెండు భాగములుగా సమముగా విభజించాలి. (అనగా పైనుంచి క్రిందికి ముప్పదిమూడు రేఖలు గీసి, అడ్డముగా కూడా ముప్పదిమూడు రేఖలు గీయవలెను).

ఏవం కృతే చతుర్వింశత్యధికం తు సహస్రకమ్ ।
కోష్ఠకానాం సముద్దిష్టం మధ్యే షోడశకోష్ఠకైః ॥33॥

భద్రకం పరిలిఖ్యాథ పార్శ్వే పంక్తిం విసృజ్య తు ।
తతః షోడశభిః కోష్ఠైర్దిక్షు భద్రాష్టకం లిఖేత్ ॥34॥

ఇట్లు గీచిన ఒక వేయి ఇరువదినాలుగు కోష్ఠములు ఏర్పడును. వాటిలో మధ్యనున్న పదహారు కోష్ఠములతో 'భద్రమండలము'ను ఏర్పరచాలి. మరల నాలుగు వైపులా వున్న ఒక్కొక్క పంక్తిని విడిచిపెట్టాలి. పిమ్మట ఎనిమిది దిక్కులందును పదునారు కోష్ఠములతో ఎనిమిది భద్రమండలములను ఏర్పరచాలి. దీనికి భద్రాష్టకమని పేరు.

తతోఽపి పంక్తిం సమ్మృజ్య తద్వత్షోడశభద్రకమ్ ।
లిఖిత్వా పరితః పంక్తిం విమృజ్యాథ ప్రకల్పయేత్ ॥35॥

ద్వారద్వాదశకం దిక్షు త్రీణి త్రీణి యథాక్రమమ్ ।
షడ్బహిః పరిలుప్యాంతర్మధ్యే చత్వారి పార్శ్వయోః ॥36॥

దాని తరువాత నున్న ఒక పంక్తిని చెరిపివేసి, మరలా వెనుకటి వలె పదునారు భద్రమండలములను ఏర్పరచాలి. పిమ్మట అన్ని ప్రక్కలనున్న ఒక్కొక్క పంక్తిని చెరిపివేసి, ఒక్కొక్క దిక్కున మూడేసి చొప్పున పండ్రెండు ద్వారములు నిర్మించాలి. వెలుపలనున్న ఆరు కోష్టములు తుడిచివేసి మధ్యభాగముయొక్క పార్శ్వభాగమునందలి నాలుగింటిని తుడిచివేయవలెను.

చత్వార్యంతర్బహిర్ద్వే తు శోభార్థం పరిమృజ్య తు ।
ఉపద్వారప్రసిద్ధ్యర్థం త్రీణ్యంతః పంచ బాహ్యతః ॥37॥

మరల శోభానిర్మాణమునకై లోపలవున్న నాలుగు కోష్ఠములను, వెలుపలవున్న రెండు కోష్ఠములను తుడిచివేయాలి. పిమ్మట ఉపద్వారములు ఏర్పడుటకై లోపలవున్న మూడుకోష్ఠములను, వెలుపలవున్న ఐదు కోష్ఠములను తుడిచివేయాలి.

పరిమృజ్య తథా శోభాం పూర్వవత్ పరికల్పయేత్ ।
బహిః కోణేషు సప్తాంతస్త్రీణి కోష్ఠాని మార్జయేత్ ॥38॥

పిమ్మట వెనుక చెప్పిన విధంగా శోభను నిర్మించాలి. కోణములలో వెలుపల వున్న ఏడు కోష్టములను లోపలవున్న మూడు కోష్ఠములను తుడిచివేయాలి.

పంచవింశతికవ్యూహే పరం బ్రహ్మ యజేత్కజే ।
మధ్యే పూర్వాదితః పద్మే వాసుదేవాదయః క్రమాత్ ॥39॥

వారాహం పూజయిత్వా తు పూర్వమధ్యే తతః క్రమాత్ ।
వ్యూహాన్ సంపూజయేత్తావద్యావత్ షడ్వింశగో భవేత్ ॥40॥

ఈ విధంగా ఏర్పడిన పంచవింశతి వ్యూహమండలములోపల నున్న కమలకర్ణికపై పరబ్రహ్మమును పూజించాలి. మరల తూర్పు మొదలయిన దిక్కులలో వున్న కమలములపై క్రమముగా వాసుదేవాదులను పూజించాలి. తరువాత తూర్పుననున్న కమలముపై భగవంతుడగు వరాహమూర్తిని పూజించి క్రమముగా ఇరువది యారు వ్యూహములపూజ సంపన్నమగువరకు దీనిని కొనసాగించాలి.

యథోక్తం వ్యూహమఖిలమేకస్మిన్ మండలే క్రమాత్ ।
యష్టవ్యమితి మంత్రేణ ప్రచేతా మన్యతేఽధ్వరమ్ ॥41॥

సత్యస్తు మూర్తిభేదేన విభక్తం మన్యతేఽచ్యుతమ్ ।
చత్వారింశత్కరం క్షేత్రం హ్యుత్తరం విభజేత్క్రమాత్ ॥42॥

ఒకే మండలముపై అన్ని వ్యూహములపూజను క్రమముగా చేయవలెనని ప్రచేతసుని మతము. కాని సత్యాచార్యుని మతము ప్రకారము మూర్తిభేదమును బట్టి పరమాత్ముని వ్యక్తిత్వమునందు భేదమేర్పడుతుంది గాన విభిన్నమూర్తుల పూజ వేరువేరుగా చేయాలి.

ఏకైకం సప్తధా భూయస్తథైకైకం ద్విధా పునః ।
చతుఃషష్ట్యుత్తరం సప్త శతాన్యేకం సహస్రకమ్ ॥43॥

నలుబది హస్తముల మండలమును అడ్డగీతలు గీసి క్రమముగా విభజించాలి. మొదట ఒక్కొక్కదానికి ఏడేసి భాగములు చేయాలి. మరల ఒక్కొక్క దానిని రెండేసి భాగములు చేయవలెను. ఈ విధంగా ఒక వేయి ఏడువందల అరువది నాలుగు (1764) కోష్ఠకములు ఏర్పడును.

కోష్ఠకానాం సముద్దిష్టం మధ్యే షోడశకోష్ఠకైః ।
పార్శ్వే వీథీం తతశ్చాష్టభద్రాణ్యథ చ వీథికా ॥44॥

షోడశాబ్జాన్యథో వీథీ చతుర్వింశతి పంకజమ్ ।
వీథిపద్మాని ద్వాత్రింశత్ పంక్తివీథీకజాన్యథా ॥45॥

చత్వారింశత్తతో వీథీ శేషపంక్తిత్రయేణ తు ।
ద్వారశోభోపశోభాః స్యుర్దిక్షు మధ్యే విలోప్య చ ॥46॥

ద్విచతుష్షడ్ద్వారసిద్ధ్యై చతుర్దిక్షు విలోపయేత్ ।
పంచత్రీణ్యేకకం బాహ్యే శోభోపద్వారసిద్ధయే ॥47॥

ద్వారాణాం పార్శ్వయోరంతః షట్చత్వారి చ మధ్యతః ।
ద్వే ద్వే లుంపేదేవమేవ షడ్భవన్త్యుపశోభికాః ॥48॥

మధ్యనున్న పదునారు కోష్ఠకములతో కమలమును నిర్మించవలెను. పార్శ్వభాగమున వీథిని నిర్మించాలి. పిమ్మట ఎనిమిది భద్రములు, వీథులు నిర్మించవలెను. పిమ్మట పదునారుదళముల కమలమును వీథిని నిర్మించాలి. పిమ్మట క్రమముగా ఇరువది నాలుగు దళముల కమలమును, వీథిని, ముప్పది రెండుదళముల కమలమును, వీథిని, నలుబది దళముల కమలమును, వీథిని నిర్మించాలి. తరువాత మిగిలిన మూడు పంక్తులచే ద్వారములు, శోభలు, ఉపశోభలు వుండునట్లు నిర్మించాలి. సర్వదిశల మధ్యభాగము నందు ద్వారసిద్ధికొరకు రెండు, నాలుగు, ఆరు కోష్ఠములను తుడిచివేయాలి. దాని బాహ్యభాగమునందు శోభా, ఉపద్వారములు కల్పించుటకు ఐదు కోష్ఠములు, మూడు కోష్ఠములు తుడిచివేయాలి. ద్వారముల పార్శ్వములందు లోపలివైపున క్రమంగా ఆరు కోష్ఠములు, నాలుగు కోష్ఠములు తుడిచివేయాలి. మధ్యనున్న రెండు కోష్ఠములు కూడా తుడిచివేయాలి. దీనితో ఆరు ఉపశోభలు ఏర్పడును.

ఏకస్యాం దిశి సంఖ్యాః స్యుశ్చతస్రః పరిసంఖ్యయా ।
ఏకైకస్యాం దిశి త్రీణి ద్వారాణ్యపి భవన్త్యతః ॥49॥

పంచ పంచ తు కోణేషు పంక్తౌ పంక్తౌ క్రమాత్ సృజేత్ ।
కోష్ఠకాని భవేదేవం సతీష్టం మండలం శుభమ్ ॥50॥

ఒక్కొక్క దిక్కునందు నాలుగేసి శోభలు మూడేసి ద్వారములు ఏర్పడును. కోణములలో ఒక్కొక్క పంక్తిలోను ఐదేసి కోష్టములు విడువవలెను. అవి కోణములగును. ఈ విధంగా చేసిన సుందరమైన మండలము ఏర్పడును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మంత్రసాధన విధిః సర్వతోభద్రాది మండల లక్షణాని చ నామ ఏకోనత్రింశోఽధ్యాయః ॥29॥

అగ్నిమహాపురాణంలో మంత్రసాధనవిధి మరియు సర్వతోభద్రాది మండల లక్షణాలు అనే
ఇరవై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



త్రింశోఽధ్యాయః - ముప్పైయవ అధ్యాయం
సర్వతో భద్రమండలాదివిధికథనమ్ - సర్వతో భద్రమండలాదివిధి కథనం

నారద ఉవాచ - నారదమహర్షి చెప్పసాగాడు.

మధ్యే పద్మే యజేద్బ్రహ్మ సాంగం పూర్వేఽబ్జనాభకమ్ ।
ఆగ్నేయేఽబ్జే చ ప్రకృతిం యామ్యేఽబ్జే పురుషం యజేత్ ॥1॥

పురుషాద్దక్షిణే వహ్నిం నైరృతే వారుణేఽనిలమ్ ।
ఆదిత్యమైందవే పద్మే ఋగ్యజుశ్చైశ పద్మకే ॥2॥

భద్రమండలము మధ్యనున్న కమలమున బ్రహ్మను సాంగముగా పూజించాలి. తూర్పున వున్న కమలమున పద్మనాభుని, ఆగ్నేయమునందున్న కమలమున ప్రకృతిని, దక్షిణమునందున్న కమలమున పురుషుని, పురుషునికి దక్షిణమున అగ్నిదేవతను, నైరృతిదిక్కున నిరుతుని, పశ్చిమదిక్కుననున్న కమలమున వరుణుని, వాయువ్యదిక్కునందున్న కమలమున వాయువును, ఉత్తరదిక్కునందున్న కమలమున ఆదిత్యుని, ఈశాన్యదిక్కునందున్న కమలమున ఋగ్వేదయజుర్వేదములను పూజించాలి.

ఇంద్రాదీంశ్చ ద్వితీయాయాం పద్మే షోడశకే తథా ।
సామాథర్వణమాకాశం వాయుం తేజస్తథా జలమ్ ॥3॥

పృథివీం చ మనశ్చైవ శ్రోత్రం త్వక్చక్షురర్చయేత్ ।
రసనాం చ తథా ఘ్రాణం భూర్భువశ్చైవ షోడశమ్ ॥4॥

పదునారు దళములుగల కమలముయొక్క రెండవ ఆవరణమునందు ఇంద్రాది దిక్పాలకులను, సామవేదమును, అధర్వణవేదమును, ఆకాశమును, వాయువును, తేజస్సును, జలమును, పృథివిని, మనస్సును, శ్రోత్రమును, త్వక్కును, చక్షువును, రసమును, ఘ్రాణమును, భూలోక, భువర్లోకములను, ఈ పదునారింటిని అర్చించాలి.

మహర్జనస్తపః సత్యం తథాగ్నిష్టోమమేవ చ ।
అత్యగ్నిష్టోమకం చోక్థం షోడశీం వాజపేయకమ్ ॥5॥

అతిరాత్రం చ సంపూజ్య తథాప్తోర్యామమర్చయేత్ ।
మనో బుద్ధిమహంకారం శబ్దం స్పర్శం చ రూపకమ్ ॥6॥

రసం గంధం చ పద్మేషు చతుర్వింశతిషు క్రమాత్ ।
జీవం మనో ధియం చాహం ప్రకృతిం శబ్దమాత్రకమ్ ॥7॥

తరువాత తృతీయావరణమునందలి ఇరువదినాలుగు దళములు గల కమలమున క్రమముగ మహర్లోకము, జనలోకము, తపోలోకము, సత్యలోకము, అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, ఉక్థము, వాజపేయము, అతిరాత్రము,

ఆప్తోర్యామము, వ్యష్టిమనస్సు, వ్యష్టిబుద్ధి, వ్యష్ట్యహంకారము శబ్ద-స్పర్శ-రూప-రస-గంధ-జీవములు, సమిష్టిమనస్సు, సమిష్టి బుద్ధి, (మహత్తత్త్వము), సమిష్ట్యహంకారమును, ప్రకృతిని పూజించాలి. వీటి అన్నింటి యొక్క స్వరూపం శబ్దము మాత్రమే. అనగా కేవలం వీటి పేర్లను ఉచ్చరించి, నమస్కరించిన చాలును. మూర్తులను ధ్యానించనవసరం లేదు.

వాసుదేవాదిమూర్తీశ్చ తథా చైవ దశాత్మకమ్ ।
మనఃశ్రోత్రం త్వచం ప్రార్చ్య చక్షుశ్చ రసనం తథా ॥8॥

ఘ్రాణం వాక్పాణిపాదం చ ద్వాత్రింశద్వారిజేష్వమాన్ ।
చతుర్థావరణే పూజ్యాః సాంగాః సపరివారకాః ॥9॥

తరువాత వాసుదేవాది (తొమ్మిది) మూర్తులను, పదివిధములయిన ప్రాణములను, మనో-బుద్ధి- అహంకార- పాయు-ఉపస్థలను, శ్రోత్ర, త్వక్, నేత్ర-రసన-ఘ్రాణ-వాక్ -పాణి- పాదములను ఈ ముప్పది రెండింటిని, ముప్పది రెండు దళముల కమలముయొక్క నాలుగవ ఆవరణమున సాంగముగా సపరివారముతో పూజించాలి.

పాయూపస్థౌ చ సంపూజ్య మాసానాం ద్వాదశాధిపాన్ ।
పురషోత్తమాదిషడ్వింశాన్ బాహ్యావరణకే యజేత్ ।10॥

తరువాత వెలుపలి ఆవరణమునందు పాయు, ఉపస్థలను పూజించి, పండ్రెండు మాసాల అధిపతులను, పురుషోత్తమాది ఇరువది యారు తత్త్వములను పూజించాలి.

చక్రాబ్జే తేషు సంపూజ్యా మాసానాం పతయః క్రమాత్ ।
అష్టౌ ప్రకృతయః షడ్వా పంచ వా చతురోఽపరే ॥11॥

మాసాధిపతుల పూజ చక్రాబ్జములపై క్రమముగా చేయాలి. ఎనిమిది లేదా ఆరు లేదా ఐదు ప్రకృతులను అచటనే పూజించాలి.

రజఃపాతం తతః కుర్యాల్లిఖితే మండలే శ్రుణు ।
కర్ణికా పీతవర్ణా స్యాద్రేఖాః సర్వాః సితాః సమాః ॥12॥

ద్విహస్తేఽంగుష్ఠమాత్రాః స్యుర్హస్తే బాహుసమాః సితాః ।
పద్మం శుక్లేన సంధీంస్తు కృష్ణేన శ్యామతోఽథ వా ॥13॥

కేసరాః రక్తపీతాః స్యుః కోణాన్ రక్తేన పూరయేత్ ।
భూషయేద్యోగపీఠం తు యథేష్టం సార్వవర్ణికైః ॥14॥

పిమ్మట మండలములపై వేరువేరు రంగులు గల చూర్ణమును చల్లవలెను. ఎచట ఏ రంగుల చూర్ణము చెల్లవలయునో చెప్పెదను వినుము. కమలముయొక్క కర్ణికా రంగు పసుపు పచ్చగా వుండాలి. రేఖలన్నియు సమప్రమాణముగలవై తెల్లరంగులో వుండాలి. రెండు హస్తముల మండలముల రేఖలు బొటనవ్రేలంత లావుగా వుండవలెను. ఒక హస్తమండలము నందలి రేఖలు బొటునవ్రేలి లావులో సగము లావు వుండాలి. రేఖలు తెల్లగా

వుండాలి. పద్మములకు తెల్లరంగును, సంధులకు నలుపు లేదా నీలి రంగువేయాలి. కేసరములు ఎరుపు- పసుపు రంగులలో వుండాలి. కోణములందున్న కోష్ఠములను ఎర్రని రంగుగల చూర్ణముతో నింపాలి. ఈ విధంగా యోగపీఠమును యథేష్టముగ అన్ని రంగులతోను అలంకరించాలి.

లతావితానపత్రాద్యైర్వీథికాముపశోభయేత్ ।
పీఠద్వారే తు శుక్లేన శోభా రక్తేన పూరితాః ॥15॥

ఉపశోభాశ్చ నీలేన కోణశంఖాంశ్చ వై సితాన్ ।
భద్రకే పూరణం ప్రోక్తమేవమన్యేషు పూరణమ్ ॥16॥

వీథిని లతలతోను, పత్రాదులతోను అలంకరించాలి. పీఠద్వారమును తెల్లని చూర్ణముతోను, శోభా స్థానములను ఎర్రని చూర్ణముతోను నింపాలి. ఉపశోభాస్థానములను నీలిరంగు చూర్ణముతోను, కోణములందలి శంఖములను తెల్లని చూర్ణముతోను నింపాలి. ఇది భద్రమండలముపై రంగులనుంచు విధానము. ఇతర మండలములను ఇట్లే అలంకరించాలి.

త్రికోణం సితరక్తేన కృష్ణేన చ విభూషయేత్ ।

ద్వికోణం రక్తపీతాభ్యాం నాభిం కృష్ణేన చక్రకే ॥17॥

త్రికోణమండలమును తెలుపు-ఎరుపు-నలుపు రంగులతో అలంకరించాలి. ద్వికోణమును ఎరుపు పసుపు రంగులతో అలంకరించాలి. చక్రకమలమునందలి నాభిస్థానమును నల్లని చూర్ణముతో అలంకరించాలి.

అరకాన్పీతరక్తాభిః శ్యామాన్నేమిస్తు రక్తతః ।
సితశ్యామారుణాః కృష్ణాః పీతా రేఖాస్తు బాహ్యతః ॥18॥

చక్రకమలం యొక్క ఆకులకు పసుపు - ఎరుపు రంగులు, చక్రపు అంచులకు నీలము లేదా ఎరుపురంగులను వేయవలెను. బయటనున్న రేఖలకు తెలుపు, శ్యామము, ఎరుపు, నలుపు, పసుపు రంగులు వేయాలి.

శాలిపిష్టాది శుక్లం స్యాద్రక్తం కౌస్తుంభకాదికమ్ ।
హారిద్రయా చ హారిద్రం కృష్ణం స్యాద్దగ్ధధాన్యతః ॥19॥

వరిపిండివంటి వాటిని తెలుపురంగునకు ఉపయోగించవచ్చును. కుసుంభ చూర్ణాదులు ఎరుపురంగునకును, పసుపును పసుపురంగునకు, మాడ్చిన బియ్యపుపిండిని నల్లని రంగునకు ఉపయోగించవచ్చును.

శమీపత్రాదికైః శ్యామం బీజానాం లక్షజాప్యతః ।
చతుర్లక్షైస్తు మంత్రాణాం విద్యానాం లక్షసాధనమ్ ॥20॥

అయుతం వృద్ధవిద్యానాం స్తోత్రాణాం చ సహస్రకమ్ ।
పూర్వమేవాథ లక్షేణ మంత్రశుద్ధిస్తథాత్మనః ॥21॥

తథాపరేణ లక్షేణ మంత్రః క్షేత్రీకృతో భవేత్ ।
పూర్వసేవాసమో హోమో బీజానాం సంప్రకీర్తితః ॥22॥

శమీపత్రాదులచే శ్యామవర్ణమును చేయవచ్చును. బీజమంత్రములను ఒక లక్ష సార్లు జపించుట చేతను, ఇతరమంత్రములను అక్షర లక్షలు జపించుట చేతను, విద్యలను ఒక లక్షసార్లు జపించుటచేతను, వృద్ధవిద్యలను పదివేలసార్లు జపము చేయుట చేతను, స్తోత్రములను వేయిసార్లు చదువుటచేతను, లేదా అన్ని మంత్రములను మొదట ఒక లక్ష సార్లు జపించుట చేతను, మంత్రశుద్ధి మరియు ఆత్మశుద్ధియు కలుగును. రెండవ పర్యాయము ఒక లక్ష సార్లు జపించుట చేత మంత్రము క్షేత్రీకృతము (సాధకునికి దానిపై నిలకడ ఏర్పడును) అగును. బీజమంత్రజపము మొదట ఎన్ని సార్లు చేయబడునో అన్ని సార్లు హెూమం చేయాలి.

పూర్వసేవా దశాంశేన మంత్రాదీనాం ప్రకీర్తితాః ।
పురశ్చర్యా తు మంత్రేణ మాసికం వ్రతమాచరేత్ ॥23॥

ఇతరమంత్రముల విషయమున హెూమము జపసంఖ్యలో పదవవంతు చేయాలి. మంత్ర పురశ్చరణము చేయ సంకల్పించినపుడు మాసవ్రతములను చేయనారంభించాలి.

భువి న్యసేద్వామపాదం న గృహ్ణీయాత్ప్రతిగ్రహమ్ ।
ఏవం ద్విత్రిగుణేనైవ మధ్యమోత్తమసిద్ధయః ॥24॥

నేల మీద ముందు ఎడమ కాలుంచవలెను. దానము పట్టగూడదు. ఇట్లు రెండురెట్లు మూడు రెట్లు చేసిన మధ్యమ, ఉత్తమశ్రేణికి చెందిన ఫలములు సిద్ధిస్తాయి.

మంత్రధ్యానం ప్రవక్ష్యామి యేన స్యాన్మంత్రజం ఫలమ్ ।
స్థూలం శబ్దమయం రూపం విగ్రహం బాహ్యమిష్యతే ॥25॥

సూక్ష్మం జ్యోతిర్మయం రూపం హార్దం చింతామయం భవేత్ ।
చింతయా రహితం యత్తు తత్పరం పరికీర్తితమ్ ॥26॥

వారాహసింహశక్తీనాం స్థూలం రూపం ప్రధానతః ।
చింతయా రహితం రూపం వాసుదేవస్య కీర్తితమ్ ॥27॥

ఇపుడు మంత్రమువలన ఫలసిద్ధికై ఉపకరించు మంత్రధ్యానమును చెప్పెదను. మంత్రం యొక్క స్థూలరూపము శబ్దము. ఇది మంత్రం యొక్క బాహ్యరూపము. దాని సూక్ష్మరూపము జ్యోతిర్మయము. ఇది హృదయగతమైనది. చింతనాత్మకమైనది. కాని చింతనకు కూడా అతీతమైన మంత్రము పరరూపమైనది,శ్రేష్ఠమైనది. వరాహ, నరసింహ, శక్తి మంత్రములందు స్థూలరూపమునకే ప్రాధాన్యము. వాసుదేవమంత్రం చింతనాతీతమైనదని చెప్పబడినది.

ఇతరేషాం స్మృతం రూపం హార్దం చింతామయం సదా ।

స్థూలం వైరాజమాఖ్యాతం సూక్ష్మం వై లింగితం భవేత్ ॥28॥

చింతయా రహితం రూపమైశ్వరం పరికీర్తితమ్ ।
హృత్పుండరీకనిలయం చైతన్యం జ్యోతిరవ్యయమ్ ॥29॥

బీజం జీవాత్మకం ధ్యాయేత్ కదంబకుసుమాకృతిమ్ ।
కుంభాంతరగతో దీపో నిరుద్ధప్రసవో యథా ॥30॥

సంహతః కేవలస్తిష్ఠేదేవం మంత్రేశ్వరో హృది ।
అనేకసుషిరే కుంభే తావన్మాత్రా గభస్తయః ॥31॥

ప్రసరంతి బహిస్తద్వన్నాడీభిర్బీజరశ్మయః ।
అంత్రావభాసకా దైవీమాత్మీకృత్య తనుం స్థితః ॥32॥

ఇతర దేవతల చింతనాత్మకరూపములను హృదయమునందు సదా స్మరించదగును. విరాట్ స్వరూపము స్థూలరూపము. దాని సూక్ష్మ స్వరూపము చిహ్నముచే తెలియనగును. ఈశ్వరుని రూపము చింతనకు అతీతమైనదని చెప్పబడినది. జ్యోతిః స్వరూపము, అవ్యయము, చిన్మయము, జీవాత్మకము కదంబ కుసుమాకారమునందుండు బీజమంత్రమును హృదయకమలమున ధ్యానించాలి. కుండలో వుంచిన దీపప్రకాశము పైకి ప్రసరింపక నిరుద్ధమై సంహతరూపమున ఒంటరిగా నున్నట్లు మంత్రేశ్వరుడు హృదయమునందు ప్రకాశించుచుండును. అనేక రంధ్రములున్న కుంభములో వుంచిన దీపము అన్ని రంధ్రముల నుండి వెలుగును వెదజల్లునట్లు, జ్యోతిః స్వరూపమైన బీజమంత్రము యొక్క రశ్మలు దేహమున నాడుల ద్వారా ప్రసరించుచు దేవాత్మకదేహముతో ప్రకాశించును.

హృదయాత్ప్రస్థితా నాడ్యో దర్శనేంద్రియగోచరాః ।
ద్వేఽగ్నీషోమాత్మికే తాసాం నాడ్యౌ నాసాగ్రసంస్థితే ॥33॥

సమ్యగుద్ధాతుయోగేన జిత్వా దేహసమీరణమ్ ।
జపధ్యానరతో మంత్రీ మంత్రజం ఫలమశ్నుతే ॥34॥

హృదయము నుండి బయలుదేరిన నాడులు దర్శనేంద్రియమునకు గోచరములగును. వాటిలో అగ్ని సోమాత్మకములగు రెండు నాడులు నాసికాగ్రభాగము నందుండును. మంత్రసాధకుడు ఉద్ధాతయోగముచే శరీర వ్యాపియైన ప్రాణవాయువును చక్కగా జయించి జపధ్యానతత్పరుడై వున్నచో అతనికి మంచి ఫలం సిద్ధించును.

సంశుద్ధభూతతన్మాత్రః సకామో యోగమభ్యసన్ ।
అణిమాదిమవాప్నోతి విరక్తః ప్రవిలంఘ్య చ ॥35॥

చిదాత్మకో భూతమాత్రాన్ ముచ్యతే చేంద్రియగ్రహాత్ ॥36॥

పంచభూతములను, తన్మాత్రలను శుద్ధిచేసుకుని యోగాభ్యాసము చేయు సాధకుడు, కోరికలున్నచో అణిమాది సిద్ధులను పొందుతాడు. వైరాగ్యమతియై సిద్ధులను దాటి, చిన్మయస్వరూపమును పొంది, భూతమాత్రలనుండియు, గ్రహములనుండియు విముక్తుడవుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సర్వతోభద్రమండలాది విధి కథనం నామ త్రింశోఽధ్యాయః ॥30॥

అగ్నిపురాణంలో సర్వతోభద్రమండలాదివిధికథనమనే ముప్పైయవ అధ్యాయం సమాప్తం.

ఏకత్రింశోఽధ్యాయః – ముప్పై ఒకటవ అధ్యాయం

అపామార్జనవిధానమ్ – అపామార్జనవిధానం

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

రక్షాం స్వస్య పరేషాం చ వక్ష్యేఽపామార్జనాహ్వయామ్ ।
యథా విముచ్యతే దుఃఖైః సుఖం చ ప్రాప్నుయాన్నరః ॥1॥

మానవుడు తనను, ఇతరులను దుఃఖము నుండి తొలగించి, సుఖమును పొందుజేయునట్టి మార్జనము లేదా అపామార్జన(శుద్ధీకరణ)మనే విధానాన్ని చెబుతాను.

ఓం నమః పరమార్థాయ పురుషాయ మహాత్మనే ।
అరూపబహురూపాయ వ్యాపినే పరమాత్మనే ॥2॥

నిష్కల్మషాయ శుద్ధాయ ధ్యానయోగరతాయ చ ।
నమస్కృత్య ప్రవక్ష్యామి యత్తత్ సిధ్యతు మే వచః ॥3॥

పరమార్థభూతుడు. పురుషోత్తముడు, మహాత్ముడు, నిరాకారుడు, బహురూపుడు, సర్వవ్యాపకుడు, పరమాత్ముడు, నిష్కల్మషుడు, శుద్ధుడు, ధ్యానగోచరుడు అయిన పరమాత్మకు నమస్కరించి రక్షా విషయమును చెప్పుచున్నాను. నా వాక్కు సత్యమగుగాక!

వరాహాయ నృసింహాయ వామనాయ మహాత్మనే ।
నమస్కృత్య ప్రవక్ష్యామి యత్తత్ సిధ్యతు మే వచః ॥4॥

భగవంతుడైన వరాహమూర్తికి, నరసింహునకు, వామనునకు నమస్కరించి చెబుతున్నాను. నా వాక్కు సిద్ధించుగాక!

త్రివిక్రమాయ రామాయ వైకుంఠాయ నరాయ చ ।
నమస్కృత్య ప్రవక్ష్యామి యత్తత్ సిధ్యతు మే వచః ॥5॥

భగవంతుడైన త్రివిక్రమునకు, శ్రీరామునకు, వైకుంఠునకు, నరునకు నమస్కరించి చెబుతున్నాను. నా వాక్కు సిద్ధించుగాక!

వరాహ నరసింహేశ వామనేశ త్రివిక్రమ ।
హయగ్రీవేశ సర్వేశ హృషీకేశ హరాశుభమ్ ॥6॥

ఓ వరాహస్వామీ! నరసింహస్వామీ! వామన స్వామి! త్రివిక్రమా! హయగ్రీవస్వామి! సర్వేశా! హృషీకేశా! అశుభములను పరిహరించుము.

అపరాజిత చక్రాద్యైశ్చతుర్భిః పరమాయుధైః ।
అఖండితానుభావైస్త్వం సర్వదుష్టహరో భవ ॥7॥

ఓటమి ఎరుగని చక్రమువంటి నాలుగు ఆయుధములచేత అద్భుతమైన లీలలను ప్రదర్శించువాడా! నీవు సమస్త దుష్టుల సంహారకుడవు కమ్ము.

హరాముకస్య దురితం సర్వం చ కుశలం కురు ।
మృత్యుబంధార్తిభయదం దురిష్టస్య చ యత్ఫలమ్ ॥8॥

పలానావాని సర్వపాపములను హరించి అతనికి పూర్తి క్షేమమును కలిగించుము. పాపముల వలన కలుగు మృత్యు, బంధన, రోగ, పీడా భయాదులను తొలగించుము.

పరాభిధ్యానసహితైః ప్రయుక్తం చాభిచారికమ్ ।
గరస్పర్శమహారోగప్రయోగం జరయా జరా ॥9॥

ఇతరుల వినాశమునకు చేయు ఆభిచారిక ప్రయోగములను, విషాన్నపానములను, మహారోగములను, జర్జరితములు చేసి వాటిని నాశనమొనర్చుము.

ఓం నమో వాసుదేవాయ నమః కృష్ణాయ ఖడ్గినే ।
నమః పుష్కరనేత్రాయ కేశవాయాదిచక్రిణే ॥10॥

ఓం భగవంతుడైన వాసుదేవునకు నమస్కారం. ఖడ్గధారియైన కృష్ణునకు నమస్కారం. కమలనేత్రుడు ఆదిచక్రధారియగు కేశవునకు నమస్కారం.

నమః కమలకింజల్కపీతనిర్మలవాససే ।
మహాహయరిపుస్కంధధృష్టచక్రాయ చక్రిణే ॥11॥

పద్మకింజల్కములవలె పసుపురంగు గల నిర్మల వస్త్రములు ధరించినవానికి, ఘోరసంగ్రామములలో శత్రువుల మొండెములను వేరుచేయు చక్రమును ధరించిన చక్రపాణికి నమస్కారం.

దంష్ట్రోద్ధృతక్షితిభృతే త్రయీమూర్తిమతే నమః ।
మహాయజ్ఞవరాహాయ శేషభోగాంకశాయినే ॥12॥

కోరలపై లేవదీయబడిన భూమిని ధరించిన మహాయజ్ఞవరాహమూర్తికి, వేదవిగ్రహునకు, శేషుని పడగల పరుపుపై శయనించువానికి నమస్కారం.

తప్తహాటక కేశాంత జ్వలత్పావకలోచన ।
వజ్రాధికనఖస్పర్శ దివ్యసింహ నమోఽస్తు తే ॥13॥

కాచిన బంగారంవలె ప్రకాశించు కేశాంతములు గలవాడా! మండుతున్న అగ్నివలె ప్రకాశించు నేత్రములవాడా! వజ్రము కన్నా దృఢమైన నఖస్పర్శగలవాడా! దివ్యసింహమూర్తీ! నీకు నమస్సులు.

కాశ్యపాయాతిహ్రస్వాయ ఋగ్యజుస్సామభూషణే ।
తుభ్యం వామనరూపాయాక్రమతే గాం నమో నమః ॥14॥

అతి చిన్నశరీరము గలవాడా! ఋగ్యజుస్సామవేదములచే అలంకరించబడినవాడా! కశ్యపకుమారుడైన వామనుడా! విరాడ్రూపమును ధరించి భూమిని ఆక్రమించిన త్రివిక్రమావతారుడా! నీకు నమస్కారం.

వరాహాశేషదుష్టాని సర్వపాపఫలాని వై ।
మర్ద మర్ద మహాదంష్ట్ర మర్ద మర్ద చ తత్ఫలమ్ ॥15॥

ఓ వరాహమూర్తీ! మహాదంష్ట్రమూర్తీ! సమస్తపాపఫలములుగా వచ్చిన సకల దుష్టరోగములను అణచివేయుము.

నారసింహ కరాలాస్య దంతప్రాంతానలోజ్జ్వల ।
భంజ భంజ నినాదేన దుష్టాన్ పశ్యార్తినాశన ॥16॥

అగ్నివలె ప్రకాశించు వికటమైన ముఖదంతాగ్రములతో భయంకరుడవైన నరసింహమూర్తీ! ఆర్తి నాశనుడవగు నీవు ఆక్రమించు దుష్టులవైపు చూడుము. నీ ఘర్జనచే వారిని నశింపచేయుము.

ఋగ్యజుస్సామగర్భాభిర్వాగ్భిర్వామనరూపధృక్ ।
ప్రశమం సర్వదుఃఖాని నయత్వస్య జనార్దనః ॥17॥

ఓ వామనమూర్తీ! ఋగ్యజుస్సామవేదముల సారార్థములయిన వాక్కులతో ఈ ఆర్తుని సకల దుఃఖములను శమింపచేయుము.

ఏకాహికం ద్వ్యాహికం చ తథా త్రిదివసం జ్వరమ్ ।
చాతుర్థికం తథాత్యుగ్రం తథైవ సతతం జ్వరమ్ ॥18॥

దోషోత్థం సన్నిపాతోత్థం తథైవాగంతుకం జ్వరమ్ ।
శమం నయాశు గోవింద ఛింది ఛింధ్యస్య వేదనామ్ ॥19॥

గోవిందా! త్రిదోషములవలనను, సన్నిపాతాదులవలనను వచ్చునటువంటి, ఆగంతుకమయిన ఏకాహికజ్వరము (రోజు విడిచి రోజు వచ్చునది), ద్వ్యాహిక (రెండు రోజుల కొకసారివచ్చు) జ్వరము, త్ర్యాహిక (మూడురోజులకొకసారివచ్చు) జ్వరమును, అత్యంతభయంకరమగు చాతుర్థిక (నాలుగురోజుల కొకసారివచ్చు) జ్వరమును, అటులనే నిరంతరము వచ్చు జ్వరమును శీఘ్రముగ శమింపచేయుము. దాని వలన కలుగు బాధలను సమూలముగా తొలగించుము.

నేత్రదుఃఖం శిరోదుఃఖం దుఃఖం చోదరసంభవమ్ ।
అనిశ్వాసమతిశ్వాసం పరితాపం సవేపథుమ్ ॥20॥

గుదఘ్రాణాంఘ్రిరోగాంశ్చ కుష్ఠరోగాంస్తథా క్షయమ్ ।
కామలాదీంస్తథా రోగాన్ ప్రమేహాంశ్చాతిదారుణాన్ ॥21॥

భగందరాతిసారాంశ్చ ముఖరోగాంశ్చ వల్గులీమ్ ।
అశ్మరీం మూత్రకృచ్ఛ్రాంశ్చ రోగానన్యాంశ్చ దారుణాన్ ॥22॥

నేత్రరోగము, శిరోరోగము, ఉదరరోగము, శ్వాసావరోధము, అతిశ్వాసరోగము, పరితాపము, వణుకు, గుదరోగము, నాసికారోగము, పాదరోగము, కుష్టురోగము, క్షయరోగము, కామలాది రోగము, అత్యంతదారుణమైన

ప్రమేహము, భగందర, అతిసారముఖ రోగము, వల్గులీరోగము, అశ్మరీరోగము, మూత్రకృచ్ఛ్ర రోగములు, వంటి దారుణమైన భయంకర రోగములను తొలగించుము.

యే వాతప్రభవా రోగా యే చ పిత్తసముద్భవా ।
కఫోద్భవాశ్చ యే కేచిద్యే చాన్యే సన్నిపాతికాః ॥23॥

ఆగంతుకాశ్చ యే రోగా లూతావిస్ఫోటకాదయః ।
తే సర్వే ప్రశమం యాంతు వాసుదేవస్య కీర్తనాత్ ॥24॥

వాత-పిత్త-కఫములవలన కలుగు రోగములు, సన్నిపాతము వలన కలుగు రోగములు, ఆగంతుక రోగములు, లూతాది - స్ఫోటకాది సమస్తరోగములు, వాసుదేవనామ సంకీర్తనమాత్రముననే నశించి పోవుగాక!

విలయం యాంతు తే సర్వే విష్ణోరుచ్చారణేన చ ।
క్షయం గచ్ఛంతు చాశేషాస్తే చక్రాభిహతా హరేః ॥25॥

(పైన పేర్కొన్న) రోగములన్నియు శ్రీమహావిష్ణువుయొక్క నామోచ్చారణచేతనే నశించిపోవుగాక! ఆ రోగములన్నియు హరియొక్క చక్రముచే ఖండించబడి తొలగిపోవుగాక!

అచ్యుతానంత గోవింద నామోచ్చారణ భేషజాత్ ।
నశ్యంతి సకలా రోగాః సత్యం సత్యం వదామ్యహమ్ ॥26॥

'అచ్యుత', 'అనంత' 'గోవింద' అను నామోచ్చారణ ఔషధముచే సకలరోగములు నశించును. నేను చెప్పునది సత్యము.

స్థావరం జంగమం వాపి కృత్రిమం చాపి యద్విషమ్ ।
దంతోద్భవం నఖభవమాకాశప్రభవం విషమ్ ॥27॥

లూతాదిప్రభవం యచ్చ విషమన్యత్తు దుఃఖదమ్ ।
శమం నయతు తత్సర్వం వాసుదేవస్య కీర్తనమ్ ॥28॥

స్థావరము, జంగమము, కృత్రిమము అయిన విషము, దంతములందు పుట్టిన, నఖములందు పుట్టిన, ఆకాశమందు పుట్టిన, సాలెపురుగు మొదలైన కీటకముల నుండి పుట్టిన విషమును, దుఃఖమును కలిగించు ఇతర రకములైన విషములను భగవంతుడైన వాసుదేవుని నామకీర్తనము నశింపజేయుగాక!

గ్రహాన్ ప్రేతగ్రహాంశ్చాపి తథా వై డాకినీగ్రహాన్ ।
వేతాలాంశ్చ పిశాచాంశ్చ గంధర్వాన్ యక్షరాక్షసాన్ ॥29॥

శకునీపూతనాద్యాంశ్చ తథా వైనాయకాన్ గ్రహాన్ ।
ముఖమండీం తథా క్రూరాం రేవతీం వృద్ధరేవతీమ్ ॥30॥

వృద్ధికాఖ్యాన్ గ్రహాంశ్చోగ్రాంస్తథా మాతృగ్రహానపి ।
బాలస్య విష్ణోశ్చరితం హంతు బాలగ్రహానిమాన్ ॥31॥

బాలుడైనవాని (కృష్ణుని) యొక్క – లీలాకీర్తనము గ్రహ, ప్రేతగ్రహ, డాకినీగ్రహ, బేతాళ, పిశాచ, గంధర్వ, యక్ష, రాక్షస, శకుని, పూతనాది దుష్టశక్తులు, వినాయకాదిగ్రహములు, ముఖమండికా, క్రూరరేవతీ, వృద్ధరేవతీ, వృద్ధికాది ఉగ్రగ్రహములు, మాతృగ్రహములు, బాలగ్రహములను నశింపజేయుగాక!

వృద్ధాశ్చ యే గ్రహాః కేచిద్యే చ బాలగ్రహాః క్వచిత్ ।
నరసింహస్య తే దృష్ట్వా దగ్ధా యే చాపి యౌవనే ॥32॥

సటాకరాలవదనో నారసింహో మహాబలః ।
గ్రహానశేషాన్నిఃశేషాన్ కరోతు జగతో హితః ॥33॥

వృద్ధగ్రహములు కొన్ని, బాలగ్రహములు కొన్ని నరసింహుని చూపు తాకిన క్షణముననే భస్మమగుచున్నవి. ఓ నరసింహా! ఓ మహాబలుడా! లోకోపకారకుడా! జూలుతో భయంకరమైన ముఖము కలవాడా! సమస్తమైన బాలగ్రహములను నిశ్శేషమొనర్చుము.

నరసింహ మహాసింహ జ్వాలామాలోజ్జ్వలానన ।
గ్రహానశేషాన్ సర్వేశ ఖాద ఖాదాగ్నిలోచన ॥34॥

ఓ నరసింహా! ఓ మహాసింహా! జ్వాలామాలలతో ప్రకాశించు ముఖము గలవాడా! ఓ అగ్నిలోచనుడా! సర్వేశ్వరుడా! సర్వగ్రహములను భక్షింపుము.

యే రోగా యే మహోత్పాతా యద్విషం యే మహాగ్రహాః ।
యాని చ క్రూరభూతాని గ్రహపీడాశ్చ దారుణాః ॥35॥

శస్త్రక్షతేషు యే దోషా జ్వాలాగర్దభకాదయః ।
తాని సర్వాణి సర్వాత్మా పరమాత్మా జనార్దనః ॥36॥

కించిద్రూపం సమాస్థాయ వాసుదేవాస్య నాశయ ।
క్షిప్త్వా సుదర్శనం చక్రం జ్వాలామాలాతిభీషణమ్ ॥37॥

సర్వదుష్టోపశమనం కురు దేవవరాచ్యుత ।
సుదర్శన మహాజ్వాల ఛ్చింధి ఛ్చింధి మహారవ ॥38॥
సర్వదుష్టాని రక్షాంసి క్షయం యాంతు విభీషణ ।

పరమాత్ముడయిన జనార్దనుడు సర్వాత్మస్వరూపుడు. ఓ వాసుదేవా! ఈ వ్యక్తిలో ఏ రోగములున్నవో, ఏ మహోత్పాతములున్నవో, ఏ విషమున్నదో, ఏ మహాగ్రహములున్నవో, ఏ క్రూరజంతువులున్నవో, దారుణమైన గ్రహపీడలున్నవో? వాటి నన్నిటిని ఏదో ఒక రూపమును ధరించి నశింపజేయుము. శస్త్రములచేత కలుగు జ్వాలాగర్దబకాది దోషములను, దేవశ్రేష్ఠుడైన అచ్యుతుడా! తీవ్రజ్వాలామాలలచేత అతిభయంకరమగు సుదర్శనచక్రమును ప్రయోగించి దుష్ట రోగములన్నిటినీ ఉపశమింపచేయుము. తీవ్రజ్వాలలతో ప్రకాశించుచు, మహాధ్వనిని చేయుచున్న సుదర్శన చక్రమా! సమస్తదుష్టరాక్షసులను సంహరించుము. భయంకరుడగు నిన్ను చూసి రాక్షసులందరు నశింతురుగాక!

ప్రాచ్యాం ప్రతీచ్యాం చ దిశి దక్షిణోత్తరస్తథా ॥39॥
రక్షాం కరోతు సర్వాత్మా నరసింహః స్వగర్జితైః ।
దివి భువ్యంతరిక్షే చ పృష్ఠతః పార్శ్వతోఽగ్రతః ॥40॥
రక్షాం కరోతు భగవాన్ బహురూపీ జనార్దనః ।
యథా విష్ణుర్జగత్సర్వం సదేవాసురమానుషమ్ ॥41॥
తేన సత్యేన దుష్టాని శమమస్య వ్రజంతు వై ।
యథా విష్ణౌ స్మృతే సద్యః సంక్షయం యాంతి పాతకాః ॥42॥

సర్వాత్మకుడగు నరసింహుడు, తన గర్జనముచే పూర్వ, పశ్చిమ, ఉత్తర, దక్షిణదిశలను రక్షించుగాక! అనేక రూపములను ధరించు భగవంతుడైన జనార్దనుడు స్వర్గలోక, భూలోక, అంతరిక్షములను, ముందును, సంపూర్ణముగ రక్షించుగాక! దేవాసురమనుష్యసహితమగు ఈ జగత్తంతయు భగవంతుడగు విష్ణువుయొక్క స్వరూపమే! విష్ణువుయొక్క స్మరణమాత్రముననే పాపములు నశించిపోవునట్లే ఈ సత్యముయొక్క ప్రభావముచే దుష్టరోగములన్నియు శమించుచున్నవి.

సత్యేన తేన సకలం దుష్టమస్య ప్రశామ్యతు ।
యథా యజ్ఞేశ్వరో విష్ణుర్దేవేష్వపి హి గీయతే ॥43॥
సత్యేన తేన సకలం యన్మయోక్తం తథాస్తు తత్ ।
శాంతిరస్తు శివం చాస్తు దుష్టమస్య ప్రశామ్యతు ॥44॥

'విష్ణుస్మరణము తక్షణమే పాపములను తొలగించును' అను సత్యముచే సర్వదుష్ట రోగములన్నియు శాంతించుగాక! "యజ్ఞేశ్వరుడైన విష్ణువు దేవతలచే ప్రశంసించబడుచున్నాడు" అను సత్యము యొక్క ప్రభావముతో నా మాట సత్యమగుగాక! శాంతి కలుగుగాక! మంగళమగుగాక! దుష్టరోగములు ఉపశమించుగాక!

వాసుదేవశరీరోత్థైః కుశైర్నిర్ణాశితం మయా ।
అపమార్జతి గోవిందో నరో నారాయణస్తథా ॥45॥

భగవంతుడైన వాసుదేవుని శరీరము నుండి పుట్టిన కుశములచే నేను ఇతని రోగములను తొలగించితిని, నరుడు నారాయణుడు గోవిందుడును వీనికి అపామార్జనము చేయుగాక!

తథాస్తు సర్వదుఃఖానాం ప్రశమో వచనాద్ధరేః ।
అపమార్జనకం శస్తం సర్వరోగాదివారణమ్ ॥46॥
అహం హరిః కుశా విష్ణుర్హతా రాగా మయా తవ ॥47॥

శ్రీహరి వచనానుసారము సాధకుని సమస్తదుఃఖములు శమించుగాక! అపమార్జకమను ఆయుధము సర్వరోగనివారకము. నేను హరిని, విష్ణువు కుశము, ఈ నామములుచ్చరించుట చేత నీ రోగములన్నియు నాచే సంహరించబడినవి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అపామార్జనవిధానం నామ ఏకత్రింశోఽధ్యాయః ॥31॥

అగ్నిమహాపురాణంలో అపామార్జన విధానమనే ముప్పై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వాత్రింశోऽధ్యాయః – ముప్పై రెండవ అధ్యాయం

నిర్వాణదీక్షాసిద్ధ్యర్థానాం సంస్కారాణాం వర్ణనమ్

నిర్వాణదీక్షలో సిద్ధిని కోరువారల సంస్కారముల వర్ణనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

నిర్వాణాదిషు దీక్షాసు చత్వారింశత్తథాష్ట చ ।
సంస్కారాన్ కారయేద్ధీమాన్ శృణు తాన్ యైః సురో భవేత్ ॥1॥

బుద్ధిమంతుడగు పురుషుడు నిర్వాణాది దీక్షలలో నలుబది ఎనిమిది సంస్కారములను చేసికొనవలెను. వాటిని ఆచరించినవాడు దైవతుల్యుడగును. ఆ సంస్కారములను గూర్చి వినుము.

గర్భాధానం తు యోన్యాం వై తతః పుంసవనం చరేత్ ।
సీమంతోన్నయనం చైవ జాతకర్మ చ నామ చ ॥2॥

అన్నాశనం తతశ్చూడా బ్రహ్మచర్యం వ్రతాని చ ।
చత్వారి వైష్ణవీ పార్థీ భౌతికీ శ్రౌతికీ తథా ॥3॥

గోదానం స్నాతకత్వం చ పాకయజ్ఞాశ్చ సప్త తే ।

మొట్ట మొదటిది గర్భాధానము, తరువాతది పుంసవనము, సీమంతోన్నయనము, జాతకర్మ, నామకరణము, అన్నప్రాశనము, చూడాకర్మ, బ్రహ్మచర్యము ఇవి వ్రతములు. (9) వైష్ణవీ (10) పార్థీ (11) భౌతికీ (12) శ్రౌతకీ (13). గోదానము (14). సమావర్తము(15) పాకయజ్ఞములు. ఇవి ఏడు.

అష్టకా పార్వణశ్రాద్ధం శ్రావణ్యాగ్రాయణీతి చ ॥4॥

చైత్రీ చాశ్వయుజీ సప్త హవిర్యజ్ఞాంశ్చ తాన్ శృణు ।
ఆధానం చాగ్నిహోత్రం చ దర్శో వై పౌర్ణమాసకః ॥5॥

చాతుర్మాస్యం పశుబంధః సౌత్రామణిరథాపరః ।

తర్వాతవి ఏడు పార్వణశ్రాద్ధములు. వీటిని శ్రావణ, ఆగ్రాయణీ, చైత్ర, ఆశ్వయుజమాసాలలో నిర్వహిస్తారు. హవిర్యజ్ఞాలు ఏడు – అవి ఆధానం, అగ్నిహోత్రం, దర్శ, పౌర్ణమాసం, చాతుర్మాస్యం, పశుబంధనం, సౌత్రామణి

సోమస్థాః సప్త శృణు అగ్నిష్టోమః క్రతూత్తమః ॥6॥

అత్యగ్నిష్టోమ ఉక్థ్యశ్చ షోడశీ వాజపేయకః ।
అతిరాత్రాప్తోర్యామశ్చ సహస్రేశా సవా ఇమే ॥7॥

హిరణ్యాంఘ్రిర్హిరణ్యాక్షో హిరణ్యమిత్ర ఇత్యతః ।
హిరణ్యపాణిర్హేమాక్షో హేమాంగో హేమసూత్రకః ॥8॥

హిరణ్యాస్యో హిరణ్యాంగో హేమజిహ్వో హిరణ్యవాన్ ।
అశ్వమేధో హి సర్వేశో గుణాశ్చాష్టాయ తాన్ శ్రుణు ॥9॥

సోమయజ్ఞాలు ఏడు – అవి అగ్నిష్టోమము అందులో ఉత్తమమైనది. అత్యగ్నిష్టోమము, ఉక్థ, షోడశీ, వాజపేయము, అతిరాత్రము, ఆప్తయామము మిగిలినవి. వీటితోపాటు వేలాది యజ్ఞాలున్నాయి. వాటిలో హిరణ్యాంఘ్రి, హిరణ్యాక్ష, హిరణ్యమిత్ర, హిరణ్యపాణి, హేమాక్ష, హేమాంగ, హేమసూత్రక, హిరణ్యాస్య, హిరణ్యాంగ, హేమజిహ్వ, హిరణ్యవాన్ మొదలయినవి ప్రసిద్ధములైనవి. వీటన్నిటిలోనూ అశ్వమేధము యజ్ఞరాజము. ఎనిమిది గుణములను చెప్పెదను వినుము.

దయా చ సర్వభూతేషు క్షాంతిశ్చైవ తథార్జవమ్ ।
శౌచం చైవమనాయాసో మంగలం చాపరో గుణః ॥10॥

అకార్పణ్యం చాస్పృహా చ మూలేన జుహుయాచ్ఛతమ్ ।
సౌరశాక్తేయవిష్ణీశదీక్షాస్వేతే సమాః స్మృతాః ॥11॥

అవి – సమస్తజీవులపట్ల దయ, క్షమ, ఋజుత్వము, శౌచము, అనాయాసము మంగళము, అకార్పణ్యము, అస్పృహ అనునవి ఎనిమిది గుణములు. వీటిని పాటించవలెను. ఇష్టదేవతా మూల మంత్రముతో నూరు ఆహుతులను సమర్పించాలి. సౌర – శాక్తేయ – వైష్ణవ, శైవమతములకు సంబంధించిన దీక్షలన్నింటియందును ఇవి సమానములే.

సంస్కారైః సంస్కృతశ్చైతైర్భుక్తిముక్తిమవాప్నుయాత్ ।
సర్వరోగాదినిర్ముక్తో దేవవద్వర్తతే నరః ॥12॥

ఈ సంస్కారములతో సుసంస్కృతుడైన పురుషుడు భోగములను, మోక్షమును (రెండింటినీ) పొందును. సర్వరోగాదులనుండి విముక్తుడై దేవతాస్వరూపమును పొందును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాసిద్ధ్యర్థానాం సంస్కారాణాం వర్ణనం నామ ద్వాత్రింశోఽధ్యాయః ॥32॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షలో సిద్ధిని కోరువారల సంస్కారముల వర్ణన మనే ముప్పది రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయస్త్రింశోఽధ్యాయః - ముప్పై మూడవ అధ్యాయం
పవిత్రకారోపణవిధికథనమ్ - పవిత్రకారోపణవిధి కథనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

పవిత్రారోపణం వక్ష్యే వర్షపూజాఫలం హరేః ।
ఆషాఢాదౌ కార్తికాంతే ప్రతిపత్ త్యజ్యతే తిథిః ॥1॥

ఇపుడు శ్రీహరి యొక్క పవిత్రారోపణ (యజ్ఞోపవీతధారణ)మును చెప్పెదను. అటులనే సంవత్సరకాలమందు ఒక్కమారు పవిత్రారోపణం చేసినచో సంవత్సరమంతయు శ్రీహరికి పూజ చేసిన ఫలము నిచ్చును. ఆషాఢ శుక్ల ఏకాదశి మొదలు కార్తీకశుక్ల ఏకాదశి వరకు పవిత్రారోపణం చేయవచ్చును. ప్రతిపత్తు (పాడ్యమి) తిథిని వదిలిపెట్టాలి.

శ్రియా గౌర్యా గణేశస్య సరస్వత్యా గుహస్య చ ।
మార్తండమాతృదుర్గాణాం నాగర్షిహరిమన్మథైః ॥2॥

శివస్య బ్రహ్మణస్తద్వత్ ద్వితీయాదితిథిక్రమాత్ ।
యస్య దేవస్య యో భక్తః పవిత్రా తస్య సా తిథిః ॥3॥

ద్వితీయ తిథి లక్ష్మికి, తృతీయ గౌరికి, చతుర్థి గణేశునికి, పంచమి సరస్వతికి, షష్ఠి కుమారస్వామికి, సప్తమి సూర్యునికి, అష్టమి మాతృదేవతలకు, నవమి దుర్గకు, దశమి నాగులకు, ఏకాదశి ఋషులకు, ద్వాదశి విష్ణువునకు, త్రయోదశి మన్మథునకు, చతుర్దశి శివునకు, పౌర్ణమి అమావాస్యలు బ్రహ్మకు సంబంధించినవి. ఏ ఉపాసకుడు ఏ దేవతను ఉపాసించునో అతనికి ఆ దేవతయొక్క తిథి పవిత్రమైనది.

ఆరోహణే తుల్యవిధిః పృథఙ్మంత్రాదికం యది ।
సౌవర్ణం రాజతం తామ్రం నేత్రకార్పాసికాదికమ్ ॥4॥

పవిత్రారోపణవిధి అందరు దేవతలకు సమానమే. మంత్రాదులు మాత్రమే వేరువేరుగా వుండును. పవిత్రకమును తయారుచేయుటకు బంగారు, వెండి, రాగి తీగెలగాని పట్టు లేదా నూలు దారమును గాని ఉపయోగించవచ్చు.

బ్రాహ్మణ్యా కర్తితం సూత్రం తదలాభే తు సంస్కృతమ్ ।
ద్విగుణం త్రిగుణీకృత్య తేన కుర్యాత్పవిత్రకమ్ ॥5॥

బ్రాహ్మణ్యస్త్రీ చేతితో వడికిన నూలు శ్రేష్ఠమైనది. అది లభించనిచో ఏ దారమునైనను తీసుకొని దానిని సంస్కరించి, రెండు పేటలు చేసి, మరలా ప్రతిదానిని మూడు పేటలుగా చేసి, పవిత్రకమును తయారుచేయాలి.

అష్టోత్తరశతాదూర్ధ్వం తదర్ధం చోత్తమాదికమ్ ।
క్రియాలోపవిఘాతార్థం యత్త్వయాభిహితం ప్రభో! ॥6॥

మయా తత్క్రియతే దేవ యథా యత్ర పవిత్రకమ్ ।
అవిఘ్నం తు భవేదేతత్ కురు నాథ తథాఽవ్యయ ॥7॥

నూటఎనిమిది కన్నా ఎక్కువ పోగులతో గాని, లేదా దానిలో సగము సంఖ్యతో గాని నిర్మించిన పవిత్రకము శ్రేష్ఠమైనదిగా పరిగణించబడును. పవిత్రారోపణమునకు ముందు ఇష్టదేవతను గూర్చి ఇట్లు ప్రార్థించవలెను. "ప్రభూ! క్రియాలోపమువలన కలుగు దోషమును తొలగించుటకు నీచే సూచించబడిన విధానమునే నేను అనుసరించుచున్నాను. ఎక్కడ ఏ పవిత్రకము అవసరమో అక్కడ అట్టి పవిత్రకమునే అర్పించగలను. నీ కృపచే ఈ కార్యమునకు విఘ్నములు కలుగకుండునట్లు అనుగ్రహించుము".

ప్రార్థ్య తన్మండలాదౌ తు గాయత్ర్యా బంధయేన్నరః ।
ఓం నమో నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి ॥
తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥8॥

ఏషా ప్రయోజ్యా సర్వత్ర దేవానామనురూపతః ॥9॥

జానూరూనాభిపాదాంతం ప్రతిమాసు పవిత్రకమ్ ।
పాదాంతా వనమాలా స్యాదష్టోత్తరసహస్రతః ॥10॥

ఈ విధంగ ప్రార్థించి, పవిత్రకమును ఇష్టదేవతామండలమునకు ఈ గాయత్రీమంత్రముతో కట్టవలెను. – "ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తన్నో విష్ణుః ప్రచోదయాత్" ఇది ఇష్టదేవత యగు నారాయణుని గాయత్రీమంత్రము. ఈ గాయత్రీమంత్రం ఆయా దేవతలననుసరించి వేరువేరుగా నుండును. ప్రతిమలపై సమర్పించు పవిత్రకము ఆ దేవతయొక్క నాభివరకు గాని, తొడలవరకు గాని, మోకాళ్లవరకు గాని, పాదములవరకు గాని వ్రేలాడునట్లు వుండవలెను. పాదాంతము వరకు వుండు పవిత్రకము వనమాలా అనబడును. దానిని వేయి ఎనిమిది దారపుపోగులతో నిర్మించాలి.

మాలాం తు కల్పసాధ్యాం వా ద్విగుణాం షోడశాంగులాత్ ।
కర్ణికాకేసరైః పత్రైర్మంత్రాద్యం మండలాంతకమ్ ॥11॥

మండలాంగులమాత్రైకచక్రాంగాదౌ పవిత్రకమ్ ।
స్థండిలేఽంగులమానేన ఆత్మనః సప్తవింశతిః ॥12॥

సాధారణమాలను శక్త్యానుసారము పదునారు అంగుళముల కంటే రెట్టింపుతో పెద్దదిగాను, కర్ణికా, కేసర, దళాదులుగల యంత్ర, చక్రాది మండలములపై వుంచు పవిత్రకము పైనుండి క్రిందివరకును కప్పునదిగా వుండవలెను. ఒక చక్రము, ఒక కమలము వున్న మండలముపై, ఆ మండలము ఎన్ని అంగుళములున్నదో అన్ని అంగుళముల పవిత్రకమును అర్పించవలెను. వేదిపై అర్పించు పవిత్రకము తన చేతి అంగుళములతో ఇరువదియేడు అంగుళముల పొడవు వుండాలి.

ఆచార్యాణాం చ సూత్రాణి పితృమాత్రాదికైః స్వకైః ।
నాభ్యంతం ద్వాదశగ్రంథిం తథా గంధపవిత్రకైః ॥13॥

ఆచార్యుని కొరకు, తల్లిదండ్రుల కొరకు, తన కొరకు నిర్మింపబడు పవిత్రకము పండ్రెండు ముడులను గలిగివుండి, గంధపుష్పములచే అలంకరించబడి నాభిప్రదేశము వరకు వ్రేలాడుచుండవలెను.

అంగులాత్కల్పనాదౌ ద్విర్మాలా చాష్టోత్తరం శతమ్ ।
అథవార్కచతుర్వింశషట్త్రింశన్మాలికా ద్విజ ॥14॥

అనామామధ్యమాంగుష్ఠైర్మందాద్యైర్మాలికార్థిభిః ।
కనిష్ఠాదౌ ద్వాదశ వా గ్రంథయః స్యుః పవిత్రకే ॥15॥

వనమాల యందు రెండేసి అంగుళముల దూరము కొకటి చొప్పున నూట ఎనిమిది ముడులు వుండవలెను. లేదా కనిష్ఠ, మధ్యమ, ఉత్తమ పవిత్రకములపై వరుసగా పండ్రెండు, ఇరువదినాలుగు, ముప్పదియారు ముడులు వేయవలెను. మంద, మధ్యమ, ఉత్తమ మాలార్థులగు పురుషులు అనామికా, మధ్యమా, అంగుష్టముల చేతనే పవిత్రమును స్వీకరించవలెను. లేదా కనిష్ఠికాది పవిత్రకము లన్నింటి యందును పండ్రెండేసి ముడులే వుండవలెను. తంతువుల సంఖ్యను బట్టి, పొడవున బట్టి కనిష్ఠికాది నామములు వుపయోగించబడుచున్నవి.

రవేః కుంభహుతాశాదేః సంభవే విష్ణువన్మతమ్ ।
పీఠస్య పీఠమానం స్యాన్మేఖలాంతం చ కుండకే ॥16॥

సూర్యునకు, కలశమునకు, అగ్ని మొదలగు వాటికి గూడా యథాసంభవముగ భగవంతుడగు విష్ణువునకు వలెనే పవిత్రకములను అర్పించుట శ్రేష్ఠము. పీఠము కొరకు, దాని పొడవును బట్టియు, కుండమునకు దాని మేఖలపర్యంతమును పొడవుగల పవిత్రకము వుండాలి.

యథాశక్తి సూత్రగ్రంథిః పరిచారేఽథ వైష్ణవే ।
సూత్రాణి వా సప్తదశ సూత్రేణ త్రివిభక్తకే ॥17॥

విష్ణు పార్షదులకు యథాశక్తి సూత్రగ్రంథులను సమర్పించవలెను. లేదా గ్రంథులు లేకుండా పదనేడు సూత్రములు సమర్పించవలెను. భద్రుడను పార్షదునకు త్రిసూత్రము సమర్పించాలి.

రోచనాగరుకర్పూరహరిద్రాకుంకుమాదిభిః ।
రంజయేచ్చందనాద్యైర్వా స్నానసంధ్యాదికృన్నరః ॥18॥

ఏకాదశ్యాం యాగగృహే భగవంతం హరిం యజేత్ ।
సమస్తపరివారాయ బలిం దద్యాత్సమర్చయేత్ ॥19॥

పవిత్రకమును గోరోచనముతోను, అగరుతోను, కర్పూరముతోను, పసుపుతోను, కుంకుమతోను, చందనముతోను అలంకరించి, స్నాన సంధ్యాదులు చేసిన సాధకుడు ఏకాదశి దినమున పూజాగృహము ప్రవేశించి, భగవంతుడగు శ్రీహరిని అతని సమస్త పరివారమునకు బలిని సమర్పించి అర్చించాలి.

క్షౌం క్షేత్రపాలాయ ద్వారాంతే ద్వారోపరి తథా శ్రియమ్ ।
ధాత్రే దక్షవిధాత్రే చ గంగాం చ యమునాం తథా ॥20॥

శంఖపద్మనిధీ పూజ్య మధ్యే వస్త్రప్రసారణమ్ ।
సారంగాయేతి భూతానాం భూతశుద్ధిం స్థితశ్చరేత్ ॥21॥

ద్వారము యొక్క అంతమునందు "క్షాం క్షేత్రపాలాయ నమః' అని చెప్పి క్షేత్రపాలపూజ చేయాలి. ద్వారము పైభాగమున 'శ్రియై నమః' అని శ్రీదేవిని పూజించవలెను. ద్వారదక్షిణదేశమున 'ధాత్రే నమః' "గంగాయై నమః" అను మంత్రమునుచ్చరించుచూ ధాతను, గంగను పూజించవలెను. ఎడమవైపున 'విధాత్రే నమః' 'యమునాయై నమః' అను మంత్రములుచ్చరించుచూ విధాతను, యమునను పూజించాలి. ఇదే విధముగ ద్వారముల యొక్క కుడిఎడమ ప్రదేశములందు క్రమముగా 'శంఖనిధయే నమః' 'పద్మనిధయే నమః' అని పలుకుచు శంఖపద్మ నిధులను పూజించాలి. పిదప 'సారంగాయ నమః' అని విఘ్నకారకములగు భూతములను పారద్రోలాలి. తరువాత ఆసనముపై కూర్చొని భూతశుద్ధిని చేయాలి.

ఓం హ్రూం హః ఫట్ హ్రూం గంధతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం రసతన్మాత్రం సంహరామి నమః ॥22॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం రూపతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ॥23॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ।
పంచాద్ఘాతైర్గంధతన్మాత్రస్వరూపం భూమిమండలమ్ ॥24॥

చతురస్రం చ పీతం చ కాంచనం వజ్రలాంఛితమ్ ।
ఇంద్రాదిదైవతం పాదయుగ్మమధ్యగతం స్మరేత్ ॥25॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం గంధతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం రసతన్మాత్రం సంహరామి నమః ॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం రూపతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ।

ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ।
పంచాద్ఘాతైర్గంధతన్మాత్ర స్వరూపం భూమిమండలమ్ ।

చతురస్రం చ పీతం చ కాంచనం వజ్రలాంఛితమ్ ।

ఇంద్రాదిదైవతం పాదయుగ్మమధ్యగతం స్మరేత్ । అను అయిదు ఉద్ఘాతవాక్యముల నుచ్చరించుచు గంధతన్మాత్ర స్వరూపమగు భూమండలమును వజ్ర చిహ్నితము, సువర్ణమయము అయిన చతురస్రపీఠమున ఇంద్రాదిదేవతలను తన పాదముల మధ్యభాగమున నున్నట్టు చూచుచు వాటిని భావన చేయాలి.

శుద్ధం చ రసతన్మాత్రం ప్రవిలాప్యాథ సంహరేత్ ।
రసమాత్రం రూపమాత్రే క్రమేణానేన పూజకః ॥26॥

ఈ విధంగా శుద్ధమగు గంధతన్మాత్రను రసతన్మాత్రమున లీనము చేసి ఉపాసకుడు అదే క్రమమున రసతన్మాత్రను రూపతన్మాత్రయందు లీనము చేయాలి.

ఓం హ్రూం హః ఫట్ హ్రూం రసతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం రూపతన్మాత్రం సంహరామి నమః ॥27॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ॥28॥

జానునాభిమధ్యగతం శ్వేతం వై పద్మలాంఛితమ్ ।
శుక్లవర్ణం చార్ధచంద్రే ధ్యాయేద్వరుణదైవతమ్ ॥29॥

చతుర్భిశ్చ తదుద్ఘాతైః శుద్ధం తద్రసమాత్రకమ్ ।
సంహరేద్రసతన్మాత్రం రూపమాత్రే చ యోజయేత్ ॥30॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం రసతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం రూపతన్మాత్రం సంహరామి నమః ।

ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ।

అను నాలుగు ఉద్ఘాత వాక్యములను ఉచ్చరించుచు మోకాళ్ల మొదలు నాభివరకు వున్న శరీరభాగమును శ్వేతకమలముచే చిహ్నితమైనదానిగాను, శుక్లవర్ణమైనదానిని గాను, అర్ధచంద్రాకారము కలదిగాను భావించుచు దీనిపై వరుణదేవతను ధ్యానించాలి. ఈ నాలుగు ఉద్ఘాతవాక్యములను ఉచ్చరించుటచే రసతన్మాత్రము శుద్ధమగును. ఈ రసతన్మాత్రము రూపతన్మాత్రయందు లీనం చేయాలి.

ఓం హ్రూం హః ఫట్ హ్రూం రూపతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ॥ 31

ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ।
ఇతి త్రిభిస్తదుద్ఘాతైస్త్రికోణం వహ్నిమండలమ్ ॥32॥

నాభికంఠమధ్యగతం రక్తం స్వస్తికలాంఛితమ్ ।
ధ్యాత్వానలాధిదైవం తచ్ఛుద్ధం స్పర్శే లయం నయేత్ ॥33॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం రూపతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ॥ 31॥

ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ।

అను మూడు ఉద్ఘాతవాక్యములనుచ్చరించుచు నాభి మొదలు కంఠమువరకు వున్న భాగమునందు త్రికోణాగ్ని మండలమును భావించాలి. అది ఎరుపు రంగుతో స్వస్తికాకారములో నున్నట్లు భావించాలి. అందులో దాని అధిష్ఠానమైన అగ్నిని ధ్యానించాలి. ఇట్లు శుద్ధముచేసిన రూపతన్మాత్రను స్పర్శతన్మాత్రలో లీనం చేయాలి.

ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ।
ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ॥34॥

కంఠనాసామధ్యగతం వృత్తం వై వాయుమండలమ్ ।
ద్విరుద్ఘాతైర్ధూమవర్ణం ధ్యాయేచ్ఛుద్ధేందులాంఛితమ్ ॥35॥

స్పర్శమాత్రం శబ్దమాత్రైః సంహరద్ధ్యానయోగతః ।
"ఓం హ్రూం హః ఫట్ హ్రూం స్పర్శతన్మాత్రం సంహరామి నమః ।

ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః" ।

అను రెండు ఉద్ఘాతవాక్యములను ఉచ్చరించుచు కంఠము మొదలు నాసికవరకు గల మధ్యభాగమును గోళాకార వాయుమండలముగా ధూమ్రవర్ణమున భావన చేయాలి. నిష్కలంక చంద్రునిచే చిహ్నితమైన తన్మాత్రను ధ్యానం చేయాలి. తరువాత స్పర్శతన్మాత్రమును ధ్యానం చేసి శబ్దతన్మాత్ర యందు లీనం చేయాలి.

ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః ॥36॥

ఏకోద్ఘాతేన చాకాశం శుద్ధస్ఫటికసన్నిభమ్ ।
నాసాపుటశిఖాంతస్థమాకాశముపసంహరేత్ ॥37॥

పిమ్మట "ఓం హ్రూం హః ఫట్ హ్రూం శబ్దతన్మాత్రం సంహరామి నమః" అను ఒక ఉద్ఘాతవాక్యమును ఉచ్చరించుచు శుద్ధస్ఫటికమైన ఆకాశమున నాసికనుండి శిఖవరకు వున్న శరీరభాగముపై భావన చేయాలి. ఆ శుద్ధాకాశమును (అహంకారము నందు) ఉపసంహరించాలి.

శోషణాద్యైర్దేహశుద్ధిం కుర్యాదేవం క్రమాతత్తః ।
శుష్కం కలేబరం ధ్యాయేత్ పాదాద్యం చ శిఖాంతకమ్ ॥38॥

యం-బీజేన వం-బీజేన జ్వాలామాలాసమాయుతమ్ ।
దేహం రమిత్యనేనైవ బ్రహ్మరంధ్రాద్ వినిర్గమమ్ ॥39॥

బిందుం ధ్యాత్వా చామృతస్య తేన భస్మకలేవరమ్ ।
సంప్లావయేల్లమిత్యస్మాద్ దేహం సంపాద్య దివ్యకమ్ ॥40

పిమ్మట శోషణాదుల ద్వారా ఈ క్రింది క్రమములో దేహశుద్ధిని చేసుకొనవలెను. పాదము నుండి శిఖవరకు శరీరము ఎండిపోయినట్లు భావన చేయాలి. తరువాత 'యం', 'వం' అను బీజాక్షరమంత్రములతో జ్వాలామాలలతో నున్న (అగ్ని) దేహము భస్మమైనట్లు భావించి, 'రం' అను బీజముతో బ్రహ్మరంధ్రము నుండి అమృతబిందువు వెలువడినట్టు భావించాలి. ఆ అమృతధారచే శరీరమంతయు ముంచెత్తినట్టు, తరువాత 'లం' అను బీజము నుచ్చరించుచు, ఆ అమృతము నుండి దివ్యదేహము ఆవిర్భవించినట్టు భావన చేయాలి.

న్యాసం కృత్వా కరే దేహే మానసం యాగమాచరేత్ ।
విష్ణుం సాంగం హృది పద్మే మానసైః కుసుమాదిభిః ॥41॥

మూలమంత్రేణ దేవేశం ప్రార్చయేద్ భుక్తిముక్తిదమ్ ।
స్వాగతం దేవ! దేవేశ సన్నిధౌ భవ కేశవ ॥42॥

గృహాణ మానసీం పూజాం యథార్థం పరిభావితామ్ ।
ఆధారశక్తిః కూర్మోఽథ పూజ్యోఽనంతో మహీ తతః ॥43॥

ఇట్లు దివ్యదేహభావనచేసి, మానసికమైన అంగన్యాస – కరన్యాసములతో యాగానుష్ఠానం చేయాలి. హృదయకమలముపై అంగ దేవతాసహితమైన మహావిష్ణువును ప్రతిష్ఠింపచేసి మానసిక పుష్పములతోను మూలమంత్రముతోను అర్చించాలి. ఆ భగవంతుడు భోగ, మోక్షముల నిచ్చువాడు. మానసికపూజను అంగీకరించమని భగవంతుని ఇట్లు ప్రార్థించాలి – 'దేవా! దేవాధిదేవా! కేశవా! నీకు స్వాగతము! నా సమీపమున వుండి నేను చేయు మానసికపూజను పరిగ్రహించుము". తరువాత మధ్యభాగము నందు యోగపీఠమున ఆధారశక్తి అయిన కూర్మమును, అనంతుని, పృథివిని పూజించాలి.

మధ్యేఽగ్న్యాదౌ చ ధర్మాద్యా అధర్మాద్యాశ్చ ముఖ్యగాః ।
సత్త్వాదిమధ్యే పద్మం చ మాయావిద్యాఖ్యతత్త్వకే ॥44॥

కాలతత్త్వం చ సూర్యాదిమండలం పక్షిరాజకః ।
మధ్యే తతశ్చ వాయవ్యాదీశాంత గురుపంక్తికా ॥45॥

ఆగ్నేయాది నాలుగు కోణములందు క్రమముగా ధర్మ – జ్ఞాన–వైరాగ్య–ఐశ్వర్యములను పూజించవలెను. తూర్పు మొదలగు ప్రధాన దిక్కులందు అధర్మ, అజ్ఞాన, అవైరాగ్య, అనైశ్వర్యములను, పీఠమధ్యమునందు సత్త్వాది గుణత్రయమును, కమలమును, మాయను, అవిద్యను, కాలతత్త్వమును, సూర్యాది మండలములను, పక్షిరాజైన గరుత్మంతుని పూజించాలి. పీఠముయొక్క వాయవ్యకోణము నుండి ఈశాన్యకోణము వరకు గురుపంక్తిని పూజించాలి.

గణః సరస్వతీ పూజ్యా నారదో నలకూబరః ।
గురుర్గురోః పాదుకా చ పరో గురుశ్చ పాదుకాః ॥46॥

పూర్వసిద్ధాః పరసిద్ధాః కేసరేషు చ శక్తయః ।
లక్ష్మీ సరస్వతీ ప్రీతిః కీర్తిః శాంతిశ్చ కాంతికా ॥47॥

పుష్టిస్తుష్టిర్మహేంద్రాద్యా మధ్యే చావాహితో హరేః ।
ధృతిః శ్రీరతికాంత్యాద్యా మూలేన స్థాప్యతేఽచ్యుతః ॥48॥

ఓం అభిముఖో భవేతి ప్రార్థ్య ప్రాచ్యాం సన్నిహితో భవ ।
విన్యస్యార్ఘ్యాదికం దత్త్వా గంధాద్యైర్మూలతో యజేత్ ॥49॥

తరువాత గణము, సరస్వతీ, నారదుడు, నలకూబరుడు, గురువు, గురుపాదుకలు, పరమగురువుల పాదుకలను పూజించాలి. వీటి పూజయే గురుపంక్తిపూజ అనబడును. పూర్వసిద్ధ, పరసిద్ధశక్తులను కేసరములపై

పూజించాలి. లక్ష్మీ, సరస్వతీ, ప్రీతి, కీర్తి, శాంతి, కాంతి, పుష్టి, తుష్టి, మహేంద్రాది శక్తులను, పూర్వాది దిక్కులలో క్రమముగ పూజించాలి. ఇంద్రాది దిక్పాలకులను కూడా వారి వారి దిక్కులందు పూజించాలి. వీరందరి మధ్య శ్రీహరి విరాజిల్లుచుండును. ధృతి, శ్రీ, రతి, కాంత్యాది వరసిద్ధశక్తుల మూలమంత్రముచే అచ్యుతుని స్థాపించాలి. పూజారంభములో 'ఓం అభిముఖో భవ' ('పూర్వదిక్కున నా సమీపమున ఉండుము) అని భగవంతుని ప్రార్థించాలి. ఈ విధంగా స్థాపించిన తరువాత అర్ఘ్యపాద్యాదులను సమర్పించి, గంధాద్యుపచారముల ద్వారా మూలమంత్రముతో అచ్యుతుని పూజించాలి.

ఓం భీషయ భీషయ హృచ్ఛిరస్త్రాసయ వై నమః ।
మర్దయ మర్దయ శిఖామగ్న్యాదౌ క్రమతోఽస్త్రకమ్ ॥50॥

రక్ష రక్ష ప్రధ్వంసయ కవచాయ నమః ।
హ్రూం ఫట్ అస్త్రాయ నమో మూలబీజేన చాంగకమ్ ॥51॥

పూర్వదక్షాప్యసౌమ్యేషు మూర్త్యావరాణమర్చయేత్ ।
వాసుదేవః సంకర్షణః ప్రద్యుమ్నశ్చానిరుద్ధకః ॥52॥

'ఓం భీషయ భీషయ హృదయాయ నమః' 'ఓం త్రాసయ త్రాసయ శిరసే నమః' 'ఓం మర్దయ మర్దయ శిఖాయై నమః' 'ఓం రక్ష రక్ష నేత్రత్రయాయ నమః', 'ఓం ప్రధ్వంసయ ప్రధ్వంసయ కవచాయ నమః', 'ఓం హూం ఫట్ అస్త్రాయ నమః', అను మంత్రములతో ఆగ్నేయాది విదిశలను క్రమముగా మూలబీజములతో పూజచేయవలెను. తూర్పు, దక్షిణ, పశ్చిమ, ఉత్తర దిక్కులందు మూర్త్యాత్మకములైన వాసుదేవ, సంరక్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధాదులను పూజించాలి.

అగ్న్యాదౌ శ్రీరతిధృతికాంతయో మూర్తయో హరేః ।
శంఖం చక్రం గదాం పద్మమగ్న్యాదౌ పూర్వకాదికమ్ ॥53॥

శార్ఙ్గం చ ముసలం ఖడ్గం వనమాలాం చ తద్బహిః ।
ఇంద్రాద్యాంశ్చ తథానంతం నైర్ఋత్యాం వరుణం తతః ॥54॥

బ్రహ్మేంద్రేశానయోర్మధ్యే అస్త్రావరణకం బహిః ॥55॥

అగ్న్యాది విదిశలందు శ్రీ, రతి, ధృతి, కాంతులను పూజించాలి. వీరు గూడా శ్రీహరి మూర్తులే. అగ్న్యాది కోణములందు క్రమముగ శంక, చక్ర, గదా, పద్మములను పూజించాలి. తూర్పు మొదలయిన దిక్కులందు శార్ఙ్గం, ముసల, ఖడ్గ, వనమాలలను పూజించాలి. వాటి వెలుపల తూర్పు మొదలగు దిక్కులందు క్రమముగ ఇంద్రాదులను అనంతుని, నైఋతిలో వరుణుని, తూర్పు-ఈశాన్యదిక్కులనడుమ బ్రహ్మను పూజించాలి. వీటికి వెలుపల వజ్రము మొదలగు అస్త్రమయ ఆవరణములను పూజించాలి.

ఐరావతస్తతశ్ఛాగో మహిషోఽథ నగేశయః ।
మృగః శశోఽథ వృషభః కూర్మో హంసస్తతో బహిః ।
పృశ్నిగర్భః కుముదాద్యా ద్వారపాలా ద్వయం ద్వయమ్ ॥56॥

పూర్వాద్యుత్తరద్వారాంతం హరిం నత్వా బలిం బహిః ।
విష్ణుపార్షదేభ్యో నమో బలిపీఠే బలిం దదేత్ ॥57॥

వీటికి వెలుపల దిక్పాలకులవాహనములను పూజించాలి. తూర్పు మొదలగు దిక్కులందు క్రమముగ ఐరావతమును, మేకను, దున్నపోతును, వానరుని, మత్స్యమును, మృగమును, చెవులపిల్లిని, వృషభమును, కూర్మమును, హంసను పూజించాలి. దానికి వెలుపల పృశ్నిగర్భుడు, కుముదుడు మొదలగు ద్వారపాలురను పూజించాలి. తరువాత తూర్పు మొదలు ఉత్తరము వరకు అన్ని ద్వారముల యందు ఇద్దరిద్దరు ద్వారపాలకులను పూజించాలి. పిమ్మట శ్రీహరికి నమస్కారము చేసి వెలుపల బలిని సమర్పించాలి. "ఓం విష్ణుపార్షదేభ్యో నమః" అను మంత్రము నుచ్చరించుచు విష్ణుపీఠముపై వారలకు బలిని అర్పించాలి.

విశ్వాయ విష్వక్సేనాత్మనే ఈశానకే యజేత్ ।
దేవస్య దక్షిణే హస్తే రక్షాసూత్రం చ బంధయేత్ ॥58॥

ఈశాన్యదిక్కునందు "ఓం విశ్వాయ విష్వక్సేనాయ నమః' అను మంత్రముతో విష్వక్సేనపూజ చేయాలి. తరువాత దేవుని కుడిచేతికి రక్షాసూత్రమును ఈ క్రింది మంత్రముతో కట్టవలెను.

సంవత్సరకృతార్చాయాః సంపూర్ణఫలదాయినే ।
పవిత్రారోహణాయేదం కౌతుకం ధారయ ఓం నమః ॥59॥

"దేవా! ఒక సంవత్సరం పాటు నిరంతరము జరుగు మీ పూజయొక్క సంపూర్ణఫలమును పొందుటకై జరుపనున్న పవిత్రారోపణ కర్మకొరకు ఈ కౌతుకసూత్రమును ధరింపుము." అని.

ఉపవాసాదినిమయం కుర్యాద్వై దేవసన్నిధౌ ।
ఉపవాసేన నియతో దేవం సంతోషయామ్యహమ్ ॥60॥

కామక్రోధాదయః సర్వే మా మే తిష్ఠంతు సర్వథా ।
అద్యప్రభృతి దేవేశ యావద్ వైశేషికం దినమ్ ॥61॥

తరువాత భగవంతుని సన్నిధిలో ఉపవాసాది నియమములను పాటించుచూ ఇట్లు చెప్పాలి." – నేను నియమపూర్వకముగా ఉపవాసములు చేసి మిమ్ము సంతోషపరచగలను. దేవేశ్వరా! నేటి మొదలు వైశేషిక దినోత్సవము వరకు కామ క్రోధాది దోషములేవియు నన్ను దరిచేరకుండుగాక!" అని.

యజమానో హ్యశక్తశ్చేత్కుర్యాన్నక్తాదికం వ్రతీ ।
హుత్వా విసర్జయేత్ స్తుత్వా శ్రీకరం నిత్యపూజనమ్ ॥62॥

ఓం హ్రీం శ్రీం శ్రీధరాయ త్రైలోక్యమోహనాయ నమః ॥63॥

వ్రతమును స్వీకరించిన యజమానునకు ఉపవాసం చేయలేని పక్షమున నక్తవ్రతమును (రాత్రి మాత్రమే భోజనము చేయుట) ఆచరించాలి. హవనము చేసి, భగవంతుని స్తోత్రం చేసిన పిమ్మట నిత్యపూజ్యుడు శ్రీకరుడూ అయిన భగవంతునికి ఉద్వాసన చెప్పాలి. భగవంతుని పూజకు 'ఓం హ్రీం శ్రీధరాయ త్రైలోక్యమోహనాయ నమః" అనునది మంత్రము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పవిత్రకారోపణవిధికథనం నామ త్రయస్త్రింశోధ్యాయః ॥33॥

అగ్నిమహాపురాణంలో పవిత్రకారోపణవిధికథనమనే ముప్పై మూడవ అధ్యాయం సమాప్తం.

చతుస్త్రింశోఽధ్యాయః – ముప్పై నాలుగవ అధ్యాయం
పవిత్రకారోపణే పూజాహోమాదివిధిః – పవిత్రకారోపణమున పూజాహోమాదివిధి

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

విశేదనేన మంత్రేణ యాగస్థానం చ భూషయేత్ ।
నమో బ్రహ్మణ్యదేవాయ శ్రీధరాయావ్యయాత్మనే ॥1॥

ఋగ్యజుః సామరూపాయ శబ్దదేహాయ విష్ణవే ।
విలిఖ్య మండలం సాయం యాగద్రవ్యాది చాహరేత్ ॥2॥

సాధకుడైనవాడు "నమో బ్రహ్మణ్యదేవాయ శ్రీధరాయావ్యయాత్మనే । ఋగ్యజుస్సామరూపాయ శబ్దదేహాయ విష్ణవే ॥" (పరబ్రహ్మస్వరూపుడు, అవ్యయస్వరూపుడగు శ్రీధరునకు నమస్కారము. ఋగ్యజుస్సామవేదములనే స్వరూపముగా గలిగిన విష్ణువునకు నమస్కారము)అను మంత్రమును పఠించుచు అలంకరించిన యాగమంటపమును ప్రవేశించవలెను. సాయంకాలమున (సర్వతోభద్రాది) మండలమును రచించి అవసరమయిన యాగద్రవ్యములను సమకూర్చుకొనాలి.

ప్రక్షాలితకరాంఘ్రి సన్ విన్యస్యార్ఘ్యకరో నరః ।
అర్ఘ్యాద్భిస్తు శిరః ప్రోక్ష్య ద్వారదేశాదికం తథా ॥3॥

ఆరభేద్ ద్వారయాగం చ తోరణేశాన్ ప్రపూజయేత్ ।
అశ్వత్థోదుంబరవటప్లక్షాః పూర్వాదిగా నగాః ॥4॥

ఋగ్వింద్రశోభనం ప్రాచ్యాం యజుర్యమసుభద్రకమ్ ।
సామాపశ్చ సుధన్వాఖ్యం సోమాధర్వసుహోత్రకమ్ ॥5॥

కాళ్ళు చేతులను కడుగుకొన్నవాడై, యాగద్రవ్యములను ఆయా ప్రదేశములందుంచి, చేతితో అర్ఘ్యమును గ్రహించి తన శిరస్సుపైనను, ద్వారప్రాంతములను ప్రోక్షించి, ద్వారదేవతలను, తోరణదేవతలను పూజించుట కారంభించాలి. తూర్పు మొదలగు నాలుగుదిక్కులలో అశ్వత్థ, ఉదుంబర, వట, ప్లక్షవృక్షముల కొమ్మల నర్చించవలెను. అటులనే తూర్పున ఋగ్వేదమును, ఇంద్రుని, శోభనుని, దక్షిణమున యజుర్వేదమును, యముని, సుభద్రుని, పశ్చిమమున సామవేదమును, వరుణుని, సుధన్వుని, ఉత్తరమున అధర్వవేదమును, సోముని, సుహోత్రుని పూజించాలి.

తోరణాంతాః పతాకాశ్చ కుముదాద్యా ఘటద్వయమ్ ।
ద్వారి ద్వారి స్వనామ్నార్చ్యాః పూర్వే పూర్ణశ్చ పుష్కరః ॥6॥

ఆనందనందనౌ దక్షో వీరసేనః సుషేణకః ।
సంభవప్రభవౌ సౌమ్యే ద్వారపాంశ్చైవ పూజయేత్ ॥7॥

తోరణముల పైభాగమును పతాకములతోను, పద్మములతోను రెండు పూర్ణకలశములతోను అలంకరించవలెను. ఒక్కొక్క ద్వారమువద్దను ఇద్దరిద్దరు ద్వారపాలకులను వారివారి పేర్లతో పూజించాలి. తూర్పున పూర్ణ – పుష్కరులను, దక్షిణమున ఆనంద – నందులను, పశ్చిమమున వీరసేన – సుషేణకులను, ఉత్తరమున సంభవ –ప్రభవులను పూజించాలి.

అస్త్రజప్తపుష్పక్షేపాద్విఘ్నానుత్సార్య సంవిశేత్ ।
భూతశుద్ధిం విధాయాథ విన్యస్య కృతముద్రకః ॥8॥

ఫట్కారాన్తం శిఖాం జప్త్వా సర్షపాన్దిక్షు నిక్షిపేత్ ।
వాసుదేవేన గోమూత్రం సంకర్షణేన గోమయమ్ ॥9॥

ప్రద్యుమ్నేన పయస్తజ్జాద్దధి నారాయణాద్ ఘృతమ్ ।
ఏకద్విత్ర్యాదివారేణ ఘృతాద్వై భాగతోఽధికమ్ ॥10॥
ఘృతపాత్రే తదేకత్ర పంచగవ్యముదాహృతమ్ ।

అస్త్రమంత్రము నుచ్చరించుచు పుష్పములను వెదజల్లుచు, విఘ్నములను పారద్రోలి మండలమున్న మంటపమున ప్రవేశించాలి. తరువాత భూతశుద్ధిని, న్యాసమును చేసి, ముద్రలను పట్టి, శిఖకు 'ఫట్' కారమంత్రము జపించుచు నాలుగు దిక్కులందును ఆవాలు చల్లవలెను. పిమ్మట వాసుదేవ మంత్రముతో గోమూత్రమును, సంర్షణ మంత్రముతో గోమయమును, ప్రద్యుమ్న మంత్రముతో గోదుగ్ధమును, అనిరుద్ధ మంత్రముతో పెరుగును, నారాయణ మంత్రముతో ఘృతమును గ్రహించి, ఒకటి, రెండు, లేదా మూడు రెట్లు ఘృతపుపాలు ఎక్కువగా నుండునట్లు చూడాలి. వీటినన్నిటిని ఒక పాత్రలో వుంచిన అది పంచగవ్యమనబడును.

మండపప్రోక్షణాయైకం చాపరం ప్రాశనాయ చ ॥11॥
స్నానాయ దశకుంభేషు ఇంద్రాద్యాల్లోకపాన్యజేత్ ।
పూజ్యాజ్ఞాం శ్రావయేత్తాంశ్చ స్థాతవ్యం చాజ్ఞయా హరేః ॥12॥

సిద్ధము చేసుకొన్న పంచగవ్యములో ఒక భాగము మండల ప్రోక్షణమునకు, మరియొకటి ప్రసాదమునకు, మరియొకటి స్నానాదులకు వినియోగించాలి. పది కలశములను స్థాపించి, వాటిపై ఇంద్రాది లోకపాలురను పూజించి, "లోకపాలురు అక్కడనే వసించవలెన"ను శ్రీహరి ఆజ్ఞను వారికి వినిపింపచేయాలి.

యాగద్రవ్యాది సంరక్ష్య వికిరాన్ వికిరేత్తతః ।
మూలాష్టశతసంజప్తాన్ కుశకూర్చాన్ హరేచ్చ తాన్ ॥13॥

ఐశాన్యాం దిశి తత్రస్థం స్థాప్య కుంభం చ వర్ధనీమ్ ।
కుంభే సాంగం హరిం ప్రార్చ్య వర్ధన్యామస్త్రమర్చయేత్ ॥14॥

యాగద్రవ్యములను సిద్ధపరుచుకుని (విఘ్ననివారణకై) వికిర ద్రవ్యములను (నాలుగువైపులా) చల్లవలెను. తరువాత మూలమంత్రమును ఎనిమిదివందల సార్లు జపించి కుశనిర్మితములగు కూర్చములను తీసుకొని, వాటిని

ఈశానాది దిక్కులందుంచి వాటిపై కలశములను, వర్ధనిని వుంచాలి. కలశములపై సాంగముగ శ్రీహరిని పూజించి వర్ధనిలో అస్త్రపూజ చేయాలి.

ప్రదక్షిణం యాగగృహం వర్ధనీఛిన్నధారయా ।
సించన్నయేత్తతః కుంభం పూజయేచ్చ స్థిరాసనే ॥15॥

అవిచ్ఛిన్నమగు వర్ధినీధారచే యాగమండపమును ప్రదక్షిణక్రమమున తడుపుచు కలశమును యథాస్థానమున నుంచి దానిని పూజించాలి.

సపంచరత్నవస్త్రాఢ్యే కుంభే గంధాదిభిర్హరిమ్ ।
వర్ధన్యాం హేమగర్భాయాం యజేదస్త్రం చ వామతః ॥16॥

తత్సమీపే వాస్తులక్ష్మీభూవినాయకమర్చయేత్ ।
స్నపనం కల్పయేద్ విష్ణోః సంక్రాంత్యాదౌ తథైవ చ ॥17॥

పంచరత్నములను లోపల ఉంచి, వస్త్రముతో అలంకరించిన కలశమునందు శ్రీహరిని గంధాద్యుపచారములతో పూజించాలి. వర్ధినిలో కూడా బంగారు ముక్కనుంచి, దానిపై అస్త్రపూజ చేసి దాని ఎడమభాగమునకు సమీపమున వాస్తు - లక్ష్మీ-భూ-వినాయకులను అర్చించాలి. అదేవిధముగా సంక్రాంతి వంటి సమయములందు శ్రీమహావిష్ణువునకు స్నపనాభిషేకాదులు ఏర్పాటుచేయాలి.

పూర్ణకుంభానవస్థాప్య నవకోణేషు నిర్వ్రణాన్ ।
పాద్యమర్ఘ్యం చాచమనం పంచగవ్యం చ నిక్షిపేత్ ॥18॥

మండపముయొక్క కోణముల యందు, దిక్కులందు, మండపమధ్యమున మొత్తము తొమ్మిది పూర్ణకుంభములను వుంచి వాటికి అర్ఘ్య - పాద్య - ఆచమన - పంచగవ్యములను సమర్పించాలి.

పూర్వాదికలశేఽగ్న్యాదౌ పంచామృతజలాదికమ్ ।
దధిక్షీరం మధూష్ణోదం పాద్యం స్యాచ్చతురంగకమ్ ॥19॥

పూర్వాది కలశములలో పైన చెప్పిన వస్తువులతో పాటు పంచామృతయుక్తజలమును నింపాలి. పెరుగు-పాలు-తెనె- వేడినీరు వీటిని చతురంగములు లేదా పాద్యంగములు అంటారు.

పద్మశ్యామాకదూర్వాశ్చ విష్ణుపర్ణీ చ పాద్యకమ్ ।
తథాష్టాంగార్ఘ్యమాఖ్యాతం యవగంధఫలాక్షతమ్ ॥20॥

కమలములు, శ్యామాకము, దూర్వాదలములు, విష్ణుక్రాంతోషధి అను నాలుగు వస్తువులతో కూడిన జలము పాద్యమనబడును. పై నాలుగింటికి యవలు, గంధము, ఫలము, అక్షతలు అను నాలుగింటిని కలిపిన అష్టాంగ అర్ఘ్యము అంటారు.

కుశాః సిద్ధార్థపుష్పాణి తిలా ద్రవ్యాణి చాహరేత్ ।
లవంగకక్కోలయుతం దద్యాదాచమనీయకమ్ ॥21॥

కుశలు, సిద్ధార్థకుసుమాలు, తిలలు వంటి ద్రవ్యములకు లవంగ, కక్కోలములతో కూడిన జలమును కలిపిన ఆచమనీయ జలమగును.

స్నపయేన్మూలమంత్రేణ దేవం పంచామృతైరపి ।
శుద్ధోదం మధ్యకుంభేన దేవమూర్ధ్ని వినిక్షిపేత్ ॥22॥

ఇష్టదేవతకు మూలమంత్రమును పఠిస్తూ పంచామృతస్నానము చేయించాలి. మధ్యనున్న కలశము నుండి శుద్ధోదకమును గ్రహించి దేవుని శిరంపై చల్లాలి.

కలశాన్నిఃసృతం తోయం దూర్వాగ్రం సంస్పృశేన్నరః।
శుద్ధోదకేన పాద్యం చ అర్ఘ్యమాచమనం దదేత్ ॥23॥

కలశము నుండి వెలికివచ్చు జలమును కూర్చాగ్రముతో స్పృశించవలెను. పిమ్మట శుద్ధోదకముతో పాద్య, అర్ఘ్య, ఆచమనముల నర్పించాలి.

పరిమృజ్య పటేనాంగం సవస్త్రం మండలం నయేత్ ।
తత్రాభ్యర్చ్యాచరేద్ హోమం కుండాదౌ ప్రాణసంయమీ ॥24॥

వస్త్రముచే దేవతామూర్తుని తుడిచి, వస్త్రధారణము చేసి, మండలము మీదికి తీసుకొని వెళ్లవలెను. అచట పూజాదులు చక్కగా నిర్వహించి ప్రాణాయామ పూర్వకముగా కుండాదులలో హోమం చేయాలి.

ప్రక్షాల్య హస్తౌ రేఖాశ్చ తిస్రః పూర్వాగ్రగామినీః ।
దక్షిణాదుత్తరాంతాశ్చై తిస్రశ్చోత్తరాగ్రగాః ॥25॥

అర్ఘ్యోదకేన సంప్రోక్ష్య యోనిముద్రాం ప్రదర్శయేత్ ।
ధ్యాత్వాత్మరూపం చాగ్నిం తు యోన్యా కుండే క్షిపేన్నరః ॥26॥

చేతులు కడుగుకొని (అగ్నికుండమునకు ముందు) మూడు పూర్వాగ్రరేఖలను దక్షిణమునుండి ఉత్తరము వైపుకు గీయాలి. వాటిపై మరల మూడు ఉత్తరాగ్రరేఖలను (కుడినుంచి ఎడమకు) గీయవలెను. వీటిని అర్ఘ్యోదకముతో సంప్రోక్షణము చేసి యోనిముద్రను ప్రదర్శించాలి. అగ్నిని ఆత్మరూపముగా భావించుచు యోనికుండమున అగ్నిని వుంచాలి.

పాత్రాణ్యాసాదయేత్ పశ్చాద్దర్భస్రుక్స్రువకాదిభిః ।
బాహుమాత్రాః పరిధయ ఇధ్మవ్రశ్చనమేవ చ ॥27॥

ప్రణీతా ప్రోక్షణీపాత్రమాజ్యస్థాలీఘృతాదికమ్ ।
ప్రస్థద్వయం తండులానాం యుగ్మం యుగ్మమధోముఖమ్ ॥28॥

తరువాత దర్భలు, స్రుక్, స్రువాదులతో కూడిన పాత్రలను సమకూర్చుకొనవలెను. బాహుప్రమాణముగల పరిధలు, ఇధ్మవ్రశ్చనము, ప్రణీతా పాత్ర, ప్రోక్షణీ పాత్ర, ఆజ్యస్థలీయము, ఘృతము, రెండు ప్రస్థముల బియ్యమును అధోముఖములుగా కలిగిన స్రుక్, స్రువములను అందుబాటులో నుంచుకోవాలి.

ప్రణీతా ప్రోక్షణీపాత్రే న్యసేత్ప్రాగగ్రగం కుశమ్ ।
అద్భిః పూర్య ప్రణీతాం తు ధ్యాత్వా దేవం ప్రపూజ్య చ ॥29॥

ప్రణీతాం స్థాపయేదగ్నేర్ద్రవ్యాణాం చైవ మధ్యతః ।
ప్రోక్షణీమద్భిః సంపూర్య ప్రార్చ్య దక్షే తు విన్యసేత్ ॥30॥

చరుం చ శ్రపయేదగ్నౌ బ్రహ్మాణం దక్షిణే న్యసేత్ ।
కుశానాస్తీర్య పూర్వాదౌ పరిధీన్ స్థాపయేత్తతః ॥31॥

ప్రణీత, ప్రోక్షణీపాత్రలలో కుశలను పూర్వాభిముఖముగా వుంచుకొనవలెను. ప్రణీతను నీటితో నింపి కుడివైపు వుంచుకొనవలెను. చరువును అగ్నిపై నుంచి ఉడికించవలెను. అగ్నికి దక్షిణమును బ్రహ్మను స్థాపించాలి. తరువాత అగ్నికుండమునకు పూర్వాది నాలుగు దిక్కులందు కుశములను పరిచి పరిధులను తయారు చేయాలి.

వైష్ణవీకరణం కుర్యాద్గర్భాధానాదినా తతః ।
గర్భాధానం పుంసవనం సీమంతోన్నయనం జనిః ॥32॥

నామాదిసమావర్తనాంతం జుహుయాదష్ట చాఽఽహుతీః ।
పూర్ణాహుతిం ప్రతికర్మ స్రుచా స్రువసుయుక్తయా ॥33॥

తరువాత గర్భాధానాది సంస్కారముల ద్వారా వైష్ణవీకరణము చేయాలి. గర్భాధానము, పుంసవనము, సీమంతోన్నయనము, జాతకర్మ, నామకరణము మొదలు సమావర్తనము వరకున్న సంస్కారములకు ఒక్కొక్క కర్మకు ఎనిమిదేసి ఆహుతులను ఇయ్యాలి. స్రువముతో కూడిన స్రుక్కుతో పూర్ణాహుతి నియ్యాలి.

కుండమధ్యే ఋతుమతీం లక్ష్మీం సంచింత్య హోమయేత్ ।
కుండలక్ష్మీః సమాఖ్యాతా ప్రకృతిస్త్రిగుణాత్మికా ॥34॥

సా యోనిః సర్వభూతానాం విద్యామంత్రగణస్య చ ।
విముక్తేః కారణం వహ్నిః పరమాత్మా తు ముక్తిదః ॥35॥

కుండ మధ్యమున ఋతుస్నాతయగు లక్ష్మిని ధ్యానించి హోమం చేయాలి. త్రిగుణాత్మకమగు ప్రకృతి కుండలక్ష్మి అని చెప్పబడినది. ఆమె సకలభూతములకు, సర్వమంత్రములకు, సమస్తవిద్యలకు ఉత్పత్తిస్థానమై యున్నది. పరమాత్మస్వరూపుడగు అగ్నిదేవుడు మోక్షమునకు కారకుడు. ముక్తి దాత.

ప్రాచ్యాం శిరః సమాఖ్యాతం బాహూ కోణే వ్యవస్థితౌ ।
ఈశానాగ్నేయకోణే తు జంఘే వాయవ్యనైరృతే ॥36॥

ఉదరం కుండమిత్యుక్తం యోనిర్యోనిర్విధీయతే ।
గుణత్రయం మేఖలాః స్యుర్ధ్యాత్వైవం సమిధో దశ ॥37॥

పంచాధికాస్తు జుహుయాత్ ప్రణవాన్ ముష్టిముద్రయా ।
పునరాధారౌ జుహుయాత్ వాయ్వగ్న్యంతం తతః శ్రయేత్ ॥38॥

అటువంటి అగ్నిదేవుని శిరస్సు తూర్పు దిక్కునందును, భుజములు ఈశాన–ఆగ్నేయ దిక్కుల వైపునను కాళ్లు వాయువ్య–నైరృతి దిక్కులవైపునను వుండును. (అగ్ని)కుండమే ఉదరము, యోనిస్థానము యోని, మూడు మేఖలలు త్రిగుణములు, ఈ విధముగా ధ్యానించి ముష్టిముద్రతో పదునైదు సమిధలను హోమం చేయాలి. పిదప వాయవ్య దిక్కునుండి ఆగ్నేయదిక్కు వరకును 'ఆధారములు' అనెడి రెండు ఆహుతుల నియ్యాలి.

ఈశాంతం మూలమంత్రేణ ఆజ్యభాగౌ తు హోమయేత్ ।
ఉత్తరే ద్వాదశాంతేన దక్షిణే తేన మధ్యతః ॥39॥

వ్యాహృత్యా పద్మమధ్యస్థం ధ్యాయేత్ వహ్నిం తు సంస్కృతమ్ ।
వైష్ణవం సప్తజిహ్వం చ సూర్యకోటిసమప్రభమ్ ॥40॥

చంద్రవక్త్రం చ సూర్యాక్షం జుహుయాచ్ఛతమష్ట చ ।
తదర్ధం చాష్టమూలేన అంగానాం చ దశాంశతః ॥41॥

ఇదే విధంగా ఆగ్నేయము నుండి ఈశాన్యము వరకు మూలమంత్రముతో ఆజ్యభాగములను ఆహుతి చేయాలి. (ఆజ్యస్థలి నుండి) ఉత్తర, దక్షిణ, మధ్యభాగముల నుండి ఆజ్యమును గ్రహించి ద్వాదశాంతముతో (అనగా మూలమును పంద్రెండు పర్యాయములు జపించి) పద్మమధ్యమునందు ఉపవిష్టుడైన సంస్కార సంపన్నుడయిన అగ్నిదేవుని ధ్యానించాలి. విష్ణుసంబంధము కలిగి, ఏడు నాలుకలతో, కోటిసూర్య సమానకాంతితో, చంద్రునివంటి ముఖము, సూర్యునివంటి నేత్రములు గల అగ్నిదేవునకు, నూట ఎనిమిది ఆహుతులను సమర్పించాలి. లేదా మూలమంత్రముచే అందులో సగము సంఖ్యగల (54) ఆహుతులను, మరి ఎనిమిది ఆహుతులను సమర్పించాలి. అంగములకు పదేసి ఆహుతుల నియ్యాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పవిత్రకారోపణౌ పూజాహోమాదివిధికథనం నామ చతుస్త్రింశోఽధ్యాయః ॥34॥

అగ్నిమహాపురాణంలో పవిత్రకారోపణము పూజాహోమాదివిధి కథనమనే ముప్పై నాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచత్రింశోఽధ్యాయః – ముప్పై అయిదవ అధ్యాయం

పవిత్రాధివాసనవిధిః – పవిత్రాధివాసనవిధి

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

సంపాతాహుతినాసిచ్య పవిత్రాణ్యధివాసయేత్ ।
నృసింహమంత్రజప్తాని గుప్తాన్యస్త్రేణ తాని తు ॥1॥

సంపాతాహుతి చేత పవిత్రలను తడిపి వాటిని అధివాసం చేయాలి. నృసింహమంత్రమునుచ్చరించుచు పవిత్రలను అభిమంత్రించి అస్త్రమంత్రముతో వాటిని సురక్షితం చేయాలి.

వస్త్రసంవేష్టితాన్యేవ పాత్రస్థాన్యభిమంత్రయేత్ ।
బిల్వాద్యద్భిః ప్రోక్షితాని మంత్రేణ చైకధా ద్విధా ॥2॥

వస్త్రములందు చుట్టబడి పాత్రయందుంచిన పవిత్రలను అభిమంత్రించాలి. బిల్వాది సంస్పృష్టములైన జలములతో మంత్రోచ్చారణ పూర్వకముగా ఒకటి, రెండుసార్లు ప్రోక్షించాలి.

కుంభపాత్రే తు సంస్థాప్య రక్షాం విజ్ఞాప్య దేశికః ।
దంతకాష్ఠం చామలకం పూర్వే సంకర్షణేన తు ॥3॥

ప్రద్యుమ్నేన భస్మతిలాన్ దక్షే గోమయమృత్తికామ్ ।
వారుణే చానిరుద్ధేన సౌమ్యే నారాయణేన చ ॥4॥

దర్భోదకం చాథ హృదా అగ్నౌ కుంకుమరోచనమ్ ।
ఐశాన్యాం శిరసా ధూపం శిఖయా నైరృతేఽపృథ ॥5॥

మూలపుష్పాణి దివ్యాని కవచేనాథ వాయవే ।
చందనాంబ్వక్షతదధిదూర్వాశ్చ పుటికాస్థితాః ॥6॥

కుంభపాత్రమునందు పవిత్రలను వుంచి, వాటి రక్షణ నిమిత్తము ఆచార్యుడు కుంభమునకు తూర్పున సంకర్షణ మంత్రముతో దంతకాష్ఠమును, ఉసిరికాయను, దక్షిణమున ప్రద్యుమ్న మంత్రముతో భస్మమును, తిలలను, పశ్చిమమున నారాయణ మంత్రముతో కుశోదకమును వుంచాలి. వరుణదిక్కున అనిరుద్ధ మంత్రముతో గోమయ మృత్తికను, ఆగ్నేయమున హృదయమంత్రముతో కుంకుమమును, గోరోచనమును, ఈశాన్యమున శిరోమంత్రముతో ధూపమును, నైఋతి దిక్కున శిఖామంత్రముతో దివ్యమూలపుష్పములను, వాయువ్యదిక్కున కవచమంత్రముతో చందన – జల –అక్షత– దధి– దూర్వలను వుంచాలి.

గృహం త్రిసూత్రేణాఽవేష్ట్య పునః సిద్ధార్థకాన్ క్షిపేత్ ।
దద్యాత్ పూజాక్రమేణాథ స్వైః స్వైర్గంధపవిత్రకమ్ ॥7॥

మండపముచుట్టూ త్రిసూత్రముతో చుట్టి ఆవాలు చల్లవలెను. పూజ జరిగిన క్రమములోనే ఆయా దేవతలకు, వారి వారి మంత్రములను ఉచ్చరించుచు గంధ పవిత్రములను అర్పించాలి.

మంత్రైర్వై ద్వారపాదిభ్యో విష్ణుం కుంభే త్వనేన చ ।
విష్ణుతేజోద్భవం రమ్యం సర్వపాతకనాశనమ్ ॥8॥

సర్వకామప్రదం దేవ తవాంగే ధారయామ్యహమ్ ।
(సంపూజ్య ధూపదీపాద్యైర్వ్రజేద్ద్వారసమీపతః) ॥9॥

ఈ క్రమమును పాటించుచు కుంభమున మహావిష్ణువును ఉద్దేశించి 'ఓ దేవా! ఇది నీ తేజస్సు నుండియే పుట్టినది. సుందరమైనది. సర్వపాపనాశకము. సమస్త మనోరథములను తీర్చు దీనిని నీకు సమర్పించుచున్నాను' అని పలుకుచు పవిత్రకమును సమర్పించి, ధూపదీపములతో పూజించి ద్వారమువరకు వెళ్ళి రావాలి.

గంధపుష్పాక్షతోపేతం పవిత్రం చాఽఽత్మనోఽర్పయేత్ ।
పవిత్ర వైష్ణవం తేజో మహాపాతకనాశనమ్ ॥10॥

ధర్మకామార్థసిద్ధ్యర్థం స్వకేఽంగే ధారయామ్యహమ్ ।
ఆసనే పరివారాదౌ గురౌ దద్యాత్పవిత్రకమ్ ॥11॥

గంధపుష్పాక్షతలతోనలంకరించిన పవిత్రకమును 'ఇది విష్ణుతేజోరూపమైనది, మహాపాపములను హరించునది, ధర్మార్థకామముల సిద్ధికై నా శరీరముపై ధరించెదను' అని చెప్పుచు తాను కూడా పవిత్రకమును ధరించాలి. ఆసనముపై శ్రీహరి పరివారమునకు, గురువునకు, పవిత్రకమును ఇవ్వవలెను.

గంధాదిభిః సమభ్యర్చ్య గంధపుష్పాక్షతాదిభిః ।
విష్ణుతేజోద్భవేత్యాదిమూలేన హరయేఽర్పయేత్ ॥12॥

గంధపుష్పాదులతో పూజించిన మరియొక పవిత్రకమును 'విష్ణుతేజోద్భవం' అన్న మూలమంత్రమును పఠించుచు, శ్రీహరికి సమర్పించాలి.

వహ్నిస్థాయ తతో దత్త్వా దేవం సంప్రార్థయేత్తతః ।
క్షీరోదధిమాహానాగశయ్యావస్థితవిగ్రహ ॥13॥

ప్రాతస్త్వాం పూజయిష్యామి సన్నిధౌ భవ కేశవ ।
ఇంద్రాదిభ్యస్తతో దత్త్వా విష్ణుపార్షదకే బలిమ్ ॥14॥

తరువాత అగ్నిదేవుని అధిష్ఠాతగా గలిగిన మహావిష్ణువు నిట్లు ప్రార్థించవలెను. "క్షీరసాగరమున శేషశయనమున పవళించు కేశవా! నిన్ను ప్రాతఃకాలమున పూజించుచున్నాను. ఆసనస్థుడవు కమ్ము!" అని. ఆ తరువాత ఇంద్రాది దిక్పాలకులకు, శ్రీవిష్ణు పార్షదులకు బలిని సమర్పించాలి.

తతో దేవాగ్రతః కుంభం వాసోయుగసమన్వితమ్ ।
రోచనాచంద్రకాశ్మీరగంధాద్యుదకసంయుతమ్ ॥15॥

గంధపుష్పాదినాఽఽభ్యర్చ్య మూలమంత్రేణ పూజయేత్ ।
మండపాద్బహిరాగత్య విలిప్తే మండలత్రయే ॥16॥

పంచగవ్యం చరుం దంతకాష్ఠం చైవ క్రమాద్భజేత్ ।
పురాణశ్రవణం స్తోత్రం పఠన్ జాగరణం తథా ॥17॥

తరువాత రోచనా, కర్పూర, కేసర, గంధమిశ్రితమయిన జలముతో నిండి, రెండు వస్త్రములచే అలంకరించబడిన కలశమును దేవుని యెదుట వుంచి, మూలమంత్రమును ఉచ్చరించుచు గంధపుష్పాదుల్తో పూజించాలి. మండపమునుండి వెలుపలకి వచ్చి, తూర్పున అలికిన మండలత్రయముపై వరుసగ పంచగవ్యమును, చరువును, దంతకాష్ఠములను పూజించాలి. రాత్రి వేళలందు పురాణశ్రవణం, స్తోత్రపఠనం వంటి వాటితో జాగరణం చేయాలి.

పరప్రేషకబాలానాం స్త్రీణాం భోగభుజాం తథా ।
సద్యోఽధివాసనం కుర్యాద్వినా గంధపవిత్రకమ్ ॥18॥

పరులకు భృత్యులుగా వుండు బాలురను, స్త్రీలను, భోగిజనులను, గంధపవిత్రకములతో కాకుండా, మిగిలినవాటితో అధివాసము చేయించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పవిత్రాధివాసనవిధిర్నామ పంచత్రింశోఽధ్యాయః ॥35॥

అగ్నిమహాపురాణంలో పవిత్రాధివాసనవిధి అనే ముప్పై అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్త్రింశోఽధ్యాయః - ముప్పై ఆరవ అధ్యాయం

విష్ణుపవిత్రారోపణవిధిః - విష్ణుపవిత్రారోపణవిధి

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

ప్రాతః స్నానాదికం కృత్వా ద్వారపాలాన్ ప్రపూజ్య చ ।
ప్రవిశ్య గుప్తే దేశే చ సమాకృష్యాథ ధారయేత్ ॥1॥

పూర్వాధివాసితం ద్రవ్యం వస్త్రాభరణగంధకమ్ ।
నిరస్య సర్వం నిర్మాల్యం దేవం సంస్నాప్య పూజయేత్ ॥2॥

ప్రాతఃకాలమున స్నానాదికము చేసి, ద్వారపాలురను పూజించి, గుప్త స్థానమునందు ప్రవేశించి, ఇంతకు ముందు అధివాసితము చేసిన పవిత్రకములనుండి ఒకదానిని (ప్రసాదముగా) స్వీకరించి, మిగిలిన వస్త్ర ఆభరణ-గంధాది నిర్మాల్యములన్నిటినీ తొలగించి భగవంతునకు స్నానము చేయించి పూజించాలి.

పంచామృతైః కషాయైశ్చ శుద్ధగంధోదకైస్తతః ।
పూర్వాధివాసితం దద్యాద్ వస్త్రం గంధం చ పుష్పకమ్ ॥3॥

అగ్నౌ హుత్వా నిత్యవచ్చ దేవం సంప్రార్థయేన్నమేత్ ।
సమర్ప్య కర్మ దేవాయ పూజాం నైమిత్తికీం చరేత్ ॥4॥

పంచామృత - కషాయ - శుద్ధోదకములతో భగవంతునికి స్నానమొనరించి, ముందుగా సిద్ధం చేసి వుంచుకొనిన వస్త్ర - గంధ - పుష్పములను సమర్పించాలి. ప్రతినిత్యమూ ఆచరించినట్లు అగ్నిలో హెూమము చేసి, భగవంతుని స్తుతించి నమస్కరించాలి. నిత్యకర్మలను యథావిధిగా నిర్వహించి ఆ తరువాత నైమిత్తిక పూజను ఆచరించాలి.

ద్వారపాలవిష్ణుకుంభవర్ధనీః ప్రార్థయేద్ధరిమ్ ।
అతో దేవేతి మంత్రేణ మూలమంత్రేణ కుంభకే ॥5॥

కృష్ణ కృష్ణ నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ।
పవిత్రీకరణార్థాయ వర్షపూజాఫలప్రదమ్ ॥6॥

పవిత్రకం కురుష్వాద్య యన్మయా దుష్కృతం కృతమ్ ।
శుద్ధో భవామ్యహం దేవ త్వత్ప్రసాదాత్సురేశ్వర ॥7॥

ముందు ద్వారపాల, విష్ణు, కుంభ, వర్ధనులను పూజించవలెను. తరువాత "అతో దేవాః" అను మంత్రముతో గాని, మూలమంత్రముతో గాని కలశమునందున్న హరిని - "ఓ కృష్ణా! కృష్ణా! నీకు నమస్కారము. ఉపాసకుని పవిత్రుని చేయునది, సంవత్సరముపాటు చేయు పూజకు తగిన ఫలము నొసంగునది అయిన ఈ పవిత్రకమును ఇపుడు స్వీకరించుము. తెలియక నాచే చేయబడిన దుష్కర్మల ఫలమును తొలగించి. నన్ను పరమ పవిత్రుని చేయుము. సురేశ్వరా! నీ కృపచే నేను పవిత్రుడనగుదును." అని ప్రార్థించాలి.

పవిత్రం చ హృదాద్యైస్తు ఆత్మానమభిషిచ్య చ ।
విష్ణుకుంభం చ సంప్రోక్ష్య వ్రజేద్దేవసమీపతః ॥8॥

హృదయమంత్రాదులను చదువుతూ తనను స్నానాదులతో పవిత్రునిగా చేసుకొని విష్ణుకుంభమును సంప్రోక్షణము చేసి దేవుని సమీపమునకు వెళ్లాలి.

పవిత్రమాత్మనే దద్యాత్ రక్షాబంధం విసృజ్య చ ।
గృహాణ బ్రహ్మసూత్రం చ యన్మయా కల్పితం ప్రభో ॥9॥

కర్మణాం పూరణార్థాయ యథా దోషో న మే భవేత్ ।
ద్వారపాలాసనగురుముఖ్యాణాం చ పవిత్రకమ్ ॥10॥

దేవుని రక్షాబంధనమును తొలగించి "ప్రభో! నేను నిర్మించిన బ్రహ్మసూత్రమును స్వీకరింపుము. నేను చేయు కర్మల పరిపూర్ణసిద్ధికై నాయందు ఎటువంటి దోషములు కలుగని రీతిగా పవిత్రారోపణకర్మను సంపన్నము చేయుము" అని ప్రార్థించుచు పవిత్రకమును సమర్పించాలి. అటులనే ద్వారపాలురకు, ఆసనమునకు, గురువు ఇతర ప్రముఖులకు పవిత్రకములను సమర్పించాలి.

కనిష్ఠాది చ దేవాయ వనమాలాం చ మూలతః ।
హృదాదివిష్వక్సేనాంతే పవిత్రాణి సమర్పయేత్ ॥11॥

నిష్ఠాది వనమాలా పవిత్రకమును ప్రధానదేవతకు మూలమంత్రముతో సమర్పించాలి. హృదాది మూలమంత్రముతో విష్వక్సేనుని అంతముగా గలిగిన పరివారమంతటికి పవిత్రకముల నర్పించాలి.

వహ్నౌ హుత్వా వహ్నిగేభ్యో విశ్వాదిభ్యః పవిత్రకమ్ ।
ప్రార్చ్య పూర్ణాహుతిం దద్యాత్ ప్రాయశ్చిత్తాయ మూలతః ॥12॥

అష్టోత్తరశతం వాపి పంచోపనిషదైస్తతః ।
మణివిద్రుమమాలాభిర్మందారకుసుమాదిభిః ॥13॥

అగ్నిలో హెూమం చేసి అగ్నిలోనున్న విశ్వాదిదేవతలకు పవిత్రకముల నర్పించాలి. (పూజానంతరము) ప్రాయశ్చిత్తార్థమై మూలమంత్రముతో పూర్ణాహుతి చేయాలి. లేదా అష్టోత్తరశతస్తోత్రముతో గాని లేదా ఐదు ఉపనిషన్మంత్రములతో గాని పూర్ణాహుతి నీయవలెను. అష్టోత్తరశతనామములను లెక్కించుటకు మణిమాలను గాని, విద్రుమమాలను గాని, మందార కుసుమములను గాని ఉపయోగించవచ్చును.

ఇయం సాంవత్సరీ పూజా తవాస్తు గరుడధ్వజ ।
వనమాలా యథా దేవ కౌస్తుభం సతతం హృది ॥14॥

తద్వత్పవిత్ర తంతూంశ్చ పూజాం చ హృదయే వహ ।
కామతోఽకామతో వాపి యత్కృతం నియమార్చనే ॥15॥

విధినా విఘ్నలోపేన పరిపూర్ణం తదస్తు మే ।
ప్రార్థ్య నత్వా క్షమాప్యాథ పవిత్రం మస్తకేఽర్పయేత్ ॥16॥

"ఓ గరుడధ్వజా! (నేను చేసిన) సాంవత్సరికపూజ సఫలమగు గాక! పరమేశ్వరా! నీ యెదపై కౌస్తుభము, వనమాలా ఎల్లకాలము ప్రకాశించునట్లే, ఈ పవిత్రక తంతువులు పూజలును గూడా నీ వక్షఃస్థలమున స్థిరముగా నుండుగాక! నేను చేసిన పూజలో తెలిసో, తెలియకో దొరలిన లోపములను, విధి నిర్వహణలో జరిగిన విఘ్నములను, కర్మలోపములను తొలగించి పూజ సఫలమగునట్లు చేయుము" అని ప్రార్థించి నమస్కరించి క్షమాపణలు కోరి పవిత్రకమును శిరస్సుపై నుంచాలి.

దత్త్వా బలిం దక్షిణాభిర్వైష్ణవం తోషయేద్గురుమ్ ।
విప్రాన్ భోజనవస్త్రాద్యైర్దివసం పక్షమేవ వా ॥17॥

తగిన రీతిగా బలిని సమర్పించి, వైష్ణవాచార్యులను దక్షిణలతో సంతోషపెట్టాలి. ఒక దినము గాని పక్షము రోజులు గాని, బ్రాహ్మణులను వస్త్రభోజనాదులతో సంతృప్తిపరచాలి.

పవిత్రం స్నానకాలే వా అవతార్య సమర్చయేత్ ।
అనివారితమంత్రాద్యం దద్యాద్భుంక్తేఽథ కేవలమ్ ॥18॥

స్నాన సమయమున పవిత్రకమును తీసివేసి పూజించాలి. ఉత్సవదినములందు వచ్చిన వారందరికీ కాదనక అన్నదానము చేసి తాను భుజించాలి.

విసర్జనేఽహ్ని సంపూజ్య పవిత్రాణి విసర్జయేత్ ।
సాంవత్సరీమిమాం పూజాం సంపాద్య విధివన్మమ ॥19॥
వ్రజ పవిత్రకేదానీం విష్ణులోకం విసర్జితః ।
మధ్యే సోమేశయోః ప్రార్చ్య విష్వక్సేనం హి తస్య చ ॥20॥
పవిత్రాణి సమభ్యర్చ్య బ్రాహ్మణాయ సమర్పయేత్ ।
యావంతస్తంతవస్తస్మిన్ పవిత్రే పరికల్పితాః ॥21॥
తావద్యుగసహస్రాణి విష్ణులోకే మహీయతే ।
కులానాం శతముద్ధృత్య దశపూర్వాన్ దశాపరాన్ ॥22॥
విష్ణులోకే తు సంస్థాప్య స్వయం ముక్తిమవాప్నుయాత్ ॥23॥

విసర్జన దినమున పవిత్రకమును పూజించి – "ఓ పవిత్రకమా! యథావిధి నేను చేసిన ఈ వార్షికపూజ సుసంపన్న మగునట్లు చేసితివి. ఇపుడు నిన్ను విసర్జించుచున్నాను. నీవు విష్ణులోకమున కేగుము". అని ప్రార్థించాలి. ఉత్తర ఈశాన్యముల నడుమ విష్వక్సేనుని అతని పవిత్రకములను పూజించి, వాటిని బ్రాహ్మణులకు ఇవ్వవలెను. పవిత్రకములో ఎన్ని తంతువులున్నవో అన్ని వేల సంవత్సరముల కాలము, ఉపాసకుడు విష్ణులోకమున వసించును. పవిత్రారోపణము చేసిన సాధకుడు తన వెనుక నూరుతరాలవారిని వుద్ధరించి, తనకు పూర్వము పది తరముల వారిని తరువాతి పదితరముల వారిని విష్ణులోకమున నుండునట్లు చేసి స్వయంగా తానును ముక్తిని పొందుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే విష్ణుపవిత్రారోపణవిధి నిరూపణం నామ షట్‌త్రింశోఽధ్యాయః ॥36॥

అగ్నిమహాపురాణంలో విష్ణుపవిత్రారోపణవిధి అనే ముప్పై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తత్రింశోऽధ్యాయః - ముప్పై ఏడవ అధ్యాయం
సర్వదేవసాధారణః పవిత్రారోపణవిధిః - సర్వదేవ సాధారణ పవిత్రారోపణవిధి

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

సంక్షేపాత్సర్వదేవానాం పవిత్రారోపణం శ్రుణు ।
పవిత్రం పూర్వలక్ష్మ స్యాత్ స్వరసానలగం త్వయి ॥1॥

ఇపుడు సర్వదేవతాపవిత్రారోపణవిధివిధానమును సంక్షేపముగా చెప్పెదను వినుము. ఇంతకుముందు చెప్పిన లక్షణములు గల పవిత్రకములనే దేవతలకు సమర్పించాలి. (ఈ సమర్పణలో) 'స్వరసము' 'అనలగము' అని రెండు విధానాలున్నాయి.

జగద్యోనే సమాగచ్ఛ పరివారగణైః సహ ।
నిమంత్రయామ్యహం ప్రాతర్దద్యాం తుభ్యం పవిత్రకమ్ ॥2॥

ప్రథమమున ఇష్టదేవతను - "జగత్తుకు కారకుడవైన ఓదేవా! పరివారసహితుడవై ఇచటకు రమ్ము. నేను నిన్ను ఆహ్వానిస్తున్నాను. రేపు ప్రాతఃకాలమున నేను నీకు పవిత్రకమును సమర్పించెదను" అని ప్రార్థించాలి.

జగత్సృజే నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ।
పవిత్రీకరణార్థాయ వర్షపూజాఫలప్రదమ్ ॥3॥

మరునాడు ఉదయము "ఓ జగత్కారణుడా! నీకు నమస్కారము. పవిత్రీకరణమునకై సంవత్సరకాలం చేయు పూజాఫలము నొసగు ఈ పవిత్రకమును స్వీకరించుము" అని పవిత్రకమును సమర్పించాలి.

శివ దేవ నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ।
మణివిద్రుమమాలాభిర్మందారకుసుమాదిభిః ॥4॥

ఇయం సాంవత్సరీ పూజా తవాస్తు వేదవిత్పతే ।
సాంవత్సరీమిమాం పూజాం సంపాద్య విధివన్మమ ॥5॥

వ్రజ పవిత్రకేదానీం స్వర్గలోకం విసర్జితః ।

ఓ వేదవేత్తవైన పరమేశ్వరుడా! నీకు నమస్కారము. ఈ పవిత్రకమును స్వీకరింపుము. మణులతో, పగడములతో మందారకుసుమములతో నీకు చేయు సాంవత్సరికపూజ దీనిచే సుసంపన్నమగు గాక! ఓ పవిత్రకమా! నాచే యథావిధి చేయు పూజను సుసంపన్నము చేసి విడవబడిన నీవు స్వర్గలోకమునకు పొమ్ము". అని ప్రార్థించాలి.

సూర్యదేవ నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ॥6॥

పవిత్రీకరణార్థాయ వర్షపూజా ఫలప్రదమ్ ।

సూర్యదేవా! నీకు నమస్కారము. ఈ పవిత్రకమును స్వీకరించుము. నీకు చేయు సాంవత్సరిక పూజ ఫలప్రదమగుటకు, నిన్ను పవిత్రమొనరించుటకు ఈ పవిత్రకమును స్వీకరించుము.

శివ దేవ నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ॥7॥

పవిత్రీకరణార్థాయ వర్షపూజా ఫలప్రదమ్ ।

ఓ పరమశివుడా! నీకు నమస్కారం. పవిత్రీకరణమునకు, సంవత్సరకాలము నీకు చేయు పూజ ఫలప్రదమగుటకు ఈ పవిత్రకమును స్వీకరింపుము.

గణేశ్వర నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ॥8॥
పవిత్రీకరణార్థాయ వర్షపూజా ఫలప్రదమ్ ।

ఓ గణేశ్వరుడా! నీకు నమస్కారం. పవిత్రీకరణమునకు, సంవత్సరకాలము చేయు ఈ పూజయొక్క ఫలసిద్ధికి ఈ పవిత్రకమును స్వీకరింపుము.

శక్తిదేవ నమస్తుభ్యం గృహ్ణీష్వేదం పవిత్రకమ్ ॥9॥
పవిత్రీకరణార్థాయ వర్షపూజా ఫలప్రదమ్ ।

ఓ శక్తిదేవా! నీకు నమస్కారము. పవిత్రీకరణమునకు, వర్షపూజా ఫలసిద్ధికి ఈ పవిత్రకమును స్వీకరించుము.

నారాయణమయం సూత్రమనిరుద్ధమయం పరమ్ ॥10॥

ధనధాన్యాయురారోగ్యప్రదం సంప్రదదామి తే ।

పావనమైన ఈ పవిత్రకమునందలి దారములు నారాయణమయములు, అనిరుద్ధమయములు. ధన – ధాన్య – ఆయువు – ఆరోగ్యములనిచ్చు ఈ పవిత్రకములను మీకు సమర్పిస్తున్నాను.

కామదేవమయం సూత్రం సంకర్షణమయం వరమ్ ॥11॥
విద్యాసంతతిసౌభాగ్యప్రదం సంప్రదదామి తే ।

ప్రద్యుమ్న, సంకర్షణమయమయిన పరమశ్రేష్ఠమైన ఈ పవిత్రకము కామదేవమయమై విద్యా, సంతతి, సౌభాగ్యసంపదలను కలుగుచేయును. అటువంటి పవిత్రకమును నీకు సమర్పిస్తున్నాను.

వాసుదేవమయం సూత్రం ధర్మార్థకామమోక్షదమ్ ॥12॥

సంసారసాగరోత్తారకారణం ప్రదదామి తే ।

వాసుదేవమయమగు ఈ పవిత్రకము ధర్మ – అర్థ – కామ – మోక్షములను అనుగ్రహించును. సంసారమను సాగరము నుండి తీరమును చేర్చు ఈ పవిత్రకమును నీకు ఇచ్చుచున్నాను.


విశ్వరూపమయం సూత్రం సర్వదం పాపనాశనమ్ ॥13॥

అతీతానాగత కులసముద్ధారం దదామి తే ।
కనిష్ఠాదీని చత్వారి దదిరే మునిభిః క్రమాత్॥14॥

విశ్వరూపమయమగు ఈ సూత్రము సర్వకామములను సఫలము చేయును. సమస్త పాపములను నశింపచేయును. ఇది గడచిన తరముల వారిని, రాబోవు తరములవారిని కూడా ఉద్ధరించును. అటువంటి పవిత్రకమును నీకు ఇచ్చుచున్నాను. కనిష్ఠ, మధ్యమ, ఉత్తమ, పరమోత్తమ మను నాలుగు విధముల పవిత్రకములు మహర్షులచేత క్రమముగా అనుగ్రహించబడినవి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సంక్షేపతః సర్వదేవసాధారణ పవిత్రారోపణ విధిః నామ సప్తత్రింశోఽధ్యాయః॥37॥

అగ్నిమహాపురాణంలో సర్వదేవసాధారణపవిత్రారోపణ విధి అనే ముప్పైయేడవ అధ్యాయం సమాప్తం.



అష్టాత్రింశోऽధ్యాయః - ముప్పై ఎనిమిదవ అధ్యాయం
దేవాలయనిర్మాణఫలాది - దేవాలయనిర్మాణఫలాలు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వాసుదేవాద్యాలయస్య కృతౌ వక్ష్యే ఫలాదికమ్ ।
చికీర్షోర్దేవధామాది సహస్రజనిపాపనుత్ ॥1॥

వాసుదేవాదుల కొరకు నిర్మించు ఆలయముల వలన కలుగు ఫలములు మొదలైనవానిని చెప్పెదను. దేవతలకు ఆలయములను నిర్మించు, ప్రయత్నము వేలాది జన్మములందు చేసుకున్న పాపములను పారద్రోలును.

మనసా సద్మకర్తౄణాం శతజన్మాఘనాశనమ్ ।
యేऽనుమోదంతి కృష్ణస్య క్రియమాణం నరా గృహమ్ ॥2॥

తేऽపి పాపైర్వినిర్ముక్తాః ప్రయాంత్యచ్యుతలోకతామ్ ।
సమతీతం భవిష్యం చ కులానామయుతం నరః ॥3॥

దేవాలయములను నిర్మించవలెనని మనసున చేసిన సంకల్పము వంద జన్మలలో చేసుకున్న పాపములను నశింప చేయుచున్నది. కృష్ణాది దేవతల ఆలయనిర్మాణమునకు ఆమోదము తెలిపిన మానవులు పాపముక్తులై విష్ణులోకమును పొందుచున్నారు. శ్రీమహావిష్ణువునకు ఆలయములు నిర్మించిన మానవుడు భూతకాలమునందలి వేయితరములవారిని, భవిష్యత్తులోని పదివేలతరములవారిని విష్ణులోకమునకు అర్హులను చేయుచున్నాడు.

విష్ణులోకం నయత్యాశు కారయిత్వా హరేర్గృహమ్ ।
వసంతి పితరో హృష్టా విష్ణులోకం హ్యలంకృతాః ॥4॥

విష్ణువునకు ఆలయము నిర్మించినవాని పితరులు నరకమునుండి విముక్తులై దివ్యవస్త్రాభరణములను ధరించి ఆనందముతో విష్ణులోకమున వసించుచున్నారు.

విముక్తా నారకైర్దుఃఖైః కర్తుః కృష్ణస్య మందిరమ్ ।
బ్రహ్మహత్యాది పాపౌఘఘాతకే దేవతాలయమ్ ॥5॥

కృష్ణమందిరమును నిర్మించినారు నరకదుఃఖముల నుండి విముక్తులవుతున్నారు. దేవతలకు ఆలయము నిర్మించినవారు బ్రహ్మహత్యాది పాపములకు దూరమౌతారు.

ఫలం యన్నాప్యతే యజ్ఞైర్ధామ కృత్వా తదాప్యతే ।
దేవాగారే కృతే సర్వతీర్థస్నానఫలం లభేత్ ॥6॥

యజ్ఞములచేత పొందలేని ఫలము దేవాలయనిర్మాణము వలన కలుగును. దేవాలయనిర్మాణము సమస్త తీర్థములందు స్నానముచేయుట వలన కలుగు ఫలమును కలుగజేయును.

దేవాద్యర్థే హతానాం చ రణే యత్తత్ఫలాదికమ్ ।
శాఠ్యేన పాంసునా వాపి కృతం ధామా చ నాకదమ్ ॥7॥

దేవతలకోసం రణభూమిలో ప్రాణములు త్యజించిన వీరునకు లభించు ఫలము దేవాలయనిర్మాణం చేయువానికి లభిస్తుంది. మోసంతో మట్టితో ఆలయ నిర్మాణము చేసిన వాడుకూడా స్వర్గమును పొందుచున్నాడు.

ఏకాయతనకృత్స్వర్గీ త్ర్యగారీ బ్రహ్మలోకభాక్ ।
పంచాగారీ శంభులోకమష్టాగారద్ధరౌ స్థితిః ॥8॥

ఒక దేవతావిగ్రహము గలిగిన (ఏకాయతనమును) దేవాలయమును నిర్మించినవాడు స్వర్గలోకమును, మూడు విగ్రహములు గల (త్ర్యగారం) దేవాలయము నిర్మించినవాడు బ్రహ్మలోకమును, అయిదు విగ్రహములు గల (పంచాగారం) దేవాలయము నిర్మించినవాడు శివలోకమును, ఎనిమిది విగ్రహములు గల (అష్టాగారం) దేవాలయమును నిర్మించినవాడు విష్ణులోకమును పొందుచున్నాడు.

షోడశాలయకారీ తు భుక్తిం ముక్తిమవాప్నుయాత్ ।
కనిష్ఠం మధ్యమం శ్రేష్ఠం కారయిత్వా హరేర్గృహమ్ ॥9॥

స్వర్గం చ వైష్ణవం లోకం మోక్షమాప్నోతి చ క్రమాత్ ।

పదునారు దేవతావిగ్రహముల ఆలయమును (షోడశాలయం) నిర్మించువాడు భుక్తిని ముక్తిని పొందుచున్నాడు. శ్రీహరి దేవాలయములు కనిష్ఠము, మధ్యమము, శ్రేష్ఠము అని మూడు విధాలు. వీటిని నిర్మించిన వారికి వరుసగా స్వర్గము, విష్ణులోకము, మోక్షములు లభించును.

శ్రేష్ఠమాయతనం విష్ణోః కృత్వా యద్ధనవాన్ లభేత్ ॥10॥

కనిష్ఠేనైవ తత్పుణ్యం ప్రాప్నోత్యధనవాన్నరః ।

ధనవంతుడయినవాడు శ్రేష్ఠమైన విష్ణ్వాలయమును నిర్మించి ఎట్టి ఫలమును పొందుచున్నాడో, అట్టి ఫలమునే కనిష్ఠశ్రేణికి చెందిన విష్ణ్వాలయమును నిర్మించిన పేదవాడును పొందుచున్నాడు.

సముత్పాద్యం ధనం కృత్వా స్వల్పేనాపి సురాలయమ్ ॥11॥

కారయిత్వా హరేః పుణ్యం ప్రాప్నోత్యభ్యధికం వరాన్ ।

అల్పమైనను స్వసంపాదనముచే నిర్మించిన దేవాలయము ఆ భక్తునికి అధికమైన పుణ్యమును, అనుగ్రహమును సిద్ధింపచేయును.

లక్షేణాథ సహస్రేణ శతేనార్ధేన వా హరేః ॥12॥

కారయన్ భవనం యాతి యత్రాస్తే గరుడధ్వజః ।

లక్ష లేదా వేయి లేదా వంద లేదా దానియందు సగము ముద్రలను వెచ్చించి విష్ణువుకు ఆలయం నిర్మించినవాడు శ్రీవిష్ణులోకమును చేరుచున్నాడు.

బాల్యే తు క్రీడమానా యే పాంసుభిర్భవనం హరేః ॥13॥

వాసుదేవస్య కుర్వంతి తేఽపి తల్లోకగామినః ।

బాల్యమున ఆటలు ఆడుతు అందులో భాగంగా మట్టితో శ్రీహరిమందిరమును నిర్మించువారును విష్ణులోకమును చేరుదురు.

తీర్థే చాయతనే పుణ్యే సిద్ధక్షేత్రే తథాశ్రమే ॥14॥

కర్తురాయతనం విష్ణోర్యథోక్తాత్త్రిగుణం ఫలమ్ ।

తీర్థములందు, పవిత్రస్థలములందు, సిద్ధక్షేత్రములందు, ఆశ్రమములందు విష్ణ్వాలయముల నిర్మించు వారికి ఇతర ప్రదేశములందు నిర్మించువారి కన్నను మూడురెట్లు అధికఫలం లభిస్తుంది.

బంధూకపుష్పవిన్యాసైః సుధాపంకేన వైష్ణవమ్ ॥15॥

యే విలింపంతి భవనం తే యాంతి భగవత్పురమ్ ।

వైష్ణవాలయమునకు వెల్లవేసిన వారును, దానిపై బంధూకపుష్పముల చిత్రములు గీచినవారును విష్ణులోకమును చేరుదురు.

పతితం పతమానం తు తథార్ధపతితం నరః ॥16॥

సముద్ధృత్య హరేర్ధామ ప్రాప్నోతి ద్విగుణం ఫలమ్ ।

కూలిపోయిన లేదా కూలబోతున్న లేదా సగము కూలిన దేవాలయమును జీర్ణోద్ధరణము చేసినవాడు (దేవాలయమును క్రొత్తగా నిర్మించినవాడు పొందు ఫలముకంటే) రెట్టింపు ఫలమును పొందును.

పతితస్య తు యః కర్తా పతితస్య చ రక్షితా ॥17॥

విష్ణోరాయతనస్యేహ స నరో విష్ణురూపభాక్ ।

కూలిపోయిన విష్ణ్వాలయమును మరల నిర్మించి, రక్షించినవాడు సాక్షాత్ విష్ణుస్వరూపుడే అగును.

ఇష్టకానిచయస్తిష్ఠేద్యావదాయతనం హరేః ॥18॥

సకులస్తస్య వై కర్తా విష్ణులోకే మహీయతే ।
స ఏవ పుణ్యవాన్ పూజ్య ఇహలోకే పరత్ర చ ॥19॥

విష్ణుదేవాలయమును నిర్మించినవాడు తాను నిర్మించిన విష్ణ్వాలయము నందలి ఇటుకలు ఎంతకాలముండునో అంతకాలము తన కులముతో కూడ విష్ణులోకమున విరాజిల్లును. ఈ లోకమునందు, పరలోకమునందును అతడే పుణ్యవంతుడు, పూజ్యుడు.

కృష్ణస్య వాసుదేవస్య యః కారయతి కేతనమ్ ।
జాతః స ఏవ సుకృతీ కులం తేనైవ పాలితమ్ ॥20॥

వాసుదేవుడయిన శ్రీకృష్ణునకు ఆలయము కట్టించినవాడు జన్మించినవారిలో శ్రేష్ఠుడు. అతని వలననే అతని వంశము పాలించబడును.

విష్ణురుద్రార్కదేవ్యాదేర్గృహకర్తా స కీర్తిభాక్ ।
కిం తస్య విత్తనిచయైర్మూఢస్య పరిరక్షిణః ॥21॥

విష్ణువు, రుద్రుడు, సూర్యుడు, దేవి వీరికి ఆలయములు నిర్మించినవాడు మాత్రమే ఈ లోకమున కీర్తిని పొందును. శ్రమతో సంపాదించిన ధనముతో దేవాలయాదులు నిర్మించక, కేవలం ధనమును సంరక్షించు మూఢుని ధనసమూహముతో ప్రయోజనమేమున్నది?

దుఃఖార్జితైర్యః కృష్ణస్య న కారయతి కేతనమ్ ।
నోపభోగ్యం ధనం యస్య పితృవిప్రదివౌకసామ్ ॥22॥

శ్రమించి సంపాదించిన ధనముతో శ్రీకృష్ణునికి దేవాలయమును నిర్మించనివాని సంపద పితరులకు, బ్రాహ్మణులకు, దేవతలకును ఉపయోగపడదు.

నోపభోగాయ బంధూనాం వ్యర్థస్తస్య ధనాగమః ।
యథా ధ్రువో నృణాం మృత్యుర్విత్తనాశస్తథా ధ్రువః ॥23॥

బంధువులకు ఉపయోగపడని వాని సంపద వ్యర్థము. (జన్మించిన) నరులకు మృత్యువెంత సత్యమో, ధననాశనమును అంతే సత్యము.

మూఢస్తత్రానుబధ్నాతి జీవితేఽథ చలే ధనే ।
యదా విత్తం న దానాయ నోపభోగాయ దేహినామ్ ॥24॥

జీవితం పట్లను, చంచలమైన ధనం పట్లను మూఢుడైన మానవుడు మాత్రమే బంధించబడును. మానవుల విత్తము ఇతరుల కిచ్చుటకు, తాను అనుభవించుటకు వుపకరించనిచో దాని వలన ప్రయోజనమేమి?

నాపి కీర్త్యై న ధర్మార్థం తస్య స్వామ్యేఽథ కో గుణః ।
తస్మాద్విత్తం సమాసాద్య దేవాద్వా పౌరుషాదథ ॥25॥

దద్యాత్సమ్యక్ ద్విజాగ్ర్యేభ్యః కీర్తనాని చ కారయేత్ ।
దానేభ్యశ్చాధికం యస్మాత్కీర్తనేభ్యో వరం యతః ॥26॥

కీర్తిసంపాదనకు గాని, ధర్మాచరణమునకు గాని ఉపయోగపడని ధనమునకు స్వామియై యుండి ఏమి ప్రయోజనము? అందువలన అదృష్టమువలన గాని, పురుషప్రయత్నమువలన గాని సంపాదించిన సంపదను ఉత్తమ బ్రాహ్మణులకు దానం చేయాలి. దానము కంటెను, కీర్తనము కంటెను దేవాలయనిర్మాణము శ్రేష్ఠమైనది.

అతశ్చ కారయేద్ధీమాన్ విష్ణ్వాదేర్మందిరాదికమ్ ।
వినివేశ్య హరేర్ధామ భక్తిమద్భిర్నరోత్తమైః ॥27॥

నివేశితం భవేత్కృత్స్నం త్రైలోక్యం స చరాచరమ్ ।
భూతం భవ్యం భవిష్యం చ స్థూలం సూక్ష్మం తథేతరత్ ॥28॥

ఆబ్రహ్మస్తంబపర్యంతం సర్వం విష్ణోః సముద్భవమ్ ।
తస్య దేవాధిదేవస్య సర్వగస్య మహాత్మనః ॥29॥

నివేశ్య భవనం విష్ణోర్న భూయో భువి జాయతే ।
యథా విష్ణోర్ధామ కృతౌ ఫలం తద్వత్ దివౌకసామ్ ॥30॥

అందువలన బుద్ధిమంతుడైన మానవుడు విష్ణ్వాదులకు మందిరములను నిర్మించాలి. భక్తిమంతుడైన నరశ్రేష్ఠుడు దేవాలయములు నిర్మించి అందు భగవంతుని ప్రతిష్ఠించాలి. అతడు ముల్లోకములందలి చరాచరజీవులకు, గతించిన, జరుగుతున్న, జరగబోవు (సంఘటనలకు), స్థూల, సూక్ష్మ, కారణ శరీరములకు, బ్రహ్మ మొదలు స్తంభము వరకు గల సమస్త విశ్వమునకు, కారణుడు సర్వవ్యాపకుడు, మహాత్ముడు, దేవాధి దేవుడు అయిన విష్ణువుకు ఆలయమును నిర్మించినవాడు మరలా ఈ సంసారమునందు జన్మించడు. విష్ణు దేవాలయమును నిర్మించిన వానికి వలెనే ఇతర దేవతలకు ఆలయములను నిర్మించిన వారికిని అదే ఫలముకలుగును.

శివబ్రహ్మార్కవిఘ్నేశచండీలక్ష్మ్యాదికాత్మనామ్ ।
దేవాలయకృతేః పుణ్యం ప్రతిమాకరణేఽధికమ్ ॥31॥

శివ, బ్రహ్మ, సూర్య, గణేశ, చండీ, లక్ష్మీ మొదలైన దేవతలకు దేవాలయములు నిర్మించిన పుణ్యము గలుగును. ఆ దేవాలయమున కవసరమయిన ప్రతిమలను నిర్మించినవారికి మరింత అధికఫలం లభిస్తుంది.

ప్రతిమాస్థాపనే యాగే ఫలస్యాంతో న విద్యతే ।
మృన్మయాద్దారుజే పుణ్యం దారుజాదిష్టకోద్భవే ॥32॥

దేవతా ప్రతిమాప్రతిష్ఠానరూపమగు యజ్ఞము చేయువారికి లభించు ఫలం అనంతము. మట్టితో చేసిన ప్రతిమ కన్నా, దారువుతో చేసిన ప్రతిమ, దారువుతో చేసిన ప్రతిమ కన్నా ఇటుకతో చేసిన ప్రతిమ శ్రేష్ఠమైనది.

ఇష్టకోత్థాచ్ఛైలజే స్యాద్ధేమాదేరధికం ఫలమ్ ।
సప్తజన్మకృతం పాపం ప్రారంభాదేవ నశ్యతి ॥33॥

ఇటుకతో కన్నా రాయితో చేసిన ప్రతిమ, రాయికన్నా సువర్ణాది లోహములతో చేసిన ప్రతిమలు శ్రేష్ఠతమమైన ఫలముల నిచ్చును. దేవాలయనిర్మాణము ఆరంభించినంత మాత్రమునకే ఏడుజన్మలందు చేసిన పాపము నశించును.

దేవాలయస్య స్వర్గీ స్యాన్నరకం న గచ్ఛతి ।
కులానాం శతముద్ధృత్య విష్ణులోకం నయేన్నరః ॥34॥

దేవాలయమును నిర్మించినవాడు స్వర్గమున కధికారియగును. నరకమునకు వెళ్ళడు. అంతే కాదు తన వంశములోని నూరు తరములవారిని విష్ణులోకమునకు తీసుకొనివెళ్ళును.

యమో యమభటానాహ దేవమందిరకారిణః ॥35॥

యమధర్మరాజు దేవాలయముల నిర్మించిన వారిని గురించి తన భటులతో నిట్లు చెప్పెను.

యమ ఉవాచ – యముడు ఇలా చెప్పసాగాడు.

ప్రతిమాపూజాదికృతో నానేయా నరకం నరాః ।
దేవాలయాద్యకర్తార ఆనేయాస్తే విశేషతః ॥36॥

(దేవతా) ప్రతిమలకు (ఆలయములు నిర్మించి) పూజించువారిని మీరు నరకమునకు తీసుకొని రారాదు. దేవాలయాదులను నిర్మించని వారినే ప్రధానముగా తీసుకొని రావాలి.

విచరధ్వం యథాన్యాయం నియోగో మమ పాల్యతామ్ ।
నాజ్ఞాభంగం కరిష్యంతి భవతాం జంతవః క్వచిత్ ॥37॥

మీరు లోకమున సంచరించుచు నా యాజ్ఞను పాలింపుము. ప్రపంచమునందలి ఏ ప్రాణియు మీ యాజ్ఞను ధిక్కరించదు.

కేవలం యే జగత్తాతమ్ అనంతం సముపాశ్రితాః ।
భవద్భిః పరిహర్తవ్యాస్తేషాం నాత్రాస్తి సంస్థితిః ॥38॥

జగత్పిత అయిన అనంతుని (మహావిష్ణువును) ఆశ్రయించి అర్చించువారిని మాత్రమే విడిచిపెట్టాలి. వారికి నరకములో స్థానముండదు.

యత్ర భాగవతా లోకే తచ్చిత్తాస్తత్పరాయణాః ।
పూజయంతి సదా విష్ణుం తే చ త్యాజ్యాః సుదూరతః ॥39॥

ఎక్కడ భాగవతులు విష్ణువుపై మనసును లగ్నముచేసి నిరంతరము పూజించుచున్నారో వారిని దూరమునుండియే వదలిపెట్టాలి.

యస్తిష్ఠన్ ప్రస్వపన్ గచ్ఛన్నుత్తిష్ఠన్ స్ఖలితే స్థితే ।
సంకీర్తయంతి గోవిందం తే చ త్యాజ్యాః సుదూరతః ॥40॥

ఎవడు నిలిచినపుడు, నిదురించునపుడు, నడుచునపుడు, లేచునపుడు, గోవిందుని కీర్తించుచున్నాడో వానిని కూడా విడిచిపెట్టాలి.

నిత్యైర్నైమిత్తికైర్దేవం యే యజంతి జనార్దనమ్ ।
నావలోక్యా భవద్భిస్తే తద్వ్రతా యాంతి తద్గతిమ్ ॥41॥

నిత్యనైమిత్తికకర్మల ద్వారా జనార్దనుని పూజించువారి వైపు కూడా చూడరాదు. అట్టి భగవద్వ్రతులు భగవంతుని చేరుదురు.

యే పుష్పధూపవాసోభిర్భూషణైశ్చాతివల్లభైః ।
అర్చయంతి న తే గ్రాహ్యాః నరాః కృష్ణాలయే గతాః ॥42॥

ఉపలేపనకర్తారః సమ్మార్జనపరాశ్చ యే ।
కృష్ణాలయే పరిత్యాజ్యాస్తేషాం పుత్రాస్తథా కులమ్ ॥43॥

కృష్ణాలయమునకు వెళ్ళి పుష్పములు, ధూపము, వస్త్రములు, ఆభరణములతో భగవంతుని అలంకరించి, అర్చించువారిని, శుభ్రముచేసి ముగ్గులతో అలంకరించువారినే గాక, వారి పుత్రులను, వారి వంశీయులను గూడా వదలిపెట్టాలి.

యేన చాయతనం విష్ణోః కారితం తత్కులోద్భవమ్ ।
పుంసాం శతం నావలోక్యం భవద్భిర్దుష్టచేతసా ॥44॥

విష్ణ్వాలయమును నిర్మించినవాని వంశములో నూరు తరములవరకు మీరు ఎవ్వరినీ దుష్టభావముతో చూడరాదు.

యస్తు దేవాలయం విష్ణోర్దారుశైలమయం తథా ।
కారయేన్మృన్మయం వాఽపి సర్వపాపైః ప్రముచ్యతే ॥45॥

కర్రతోగాని, రాతితో గాని, లేదా మట్టితోగాని విష్ణ్వాలయమును నిర్మించినవాడు సమస్త పాపముల నుండి విముక్తుడగుచున్నాడు.

అహన్యహని యజ్ఞేన యజతో యన్మహాఫలమ్ ।
ప్రాప్నోతి తత్ఫలం విష్ణోర్యః కారయతి కేతనమ్ ॥46॥

ప్రతిదినము యజ్ఞమును చేయువాడు ఎటువంటి ఫలితమును పొందుచున్నాడో అటువంటి ఫలమునే విష్ణ్వాలయము నిర్మించినవాడును పొందుచున్నాడు.

కులానాం శతమాగామి సమతీతం తథా శతమ్ ।
కారయన్ భగవద్ధామ నయత్యచ్యుతలోకతామ్ ॥47॥

విష్ణ్వాలయమును నిర్మించినవాడు తన వంశము నందలి వెనకటి వందతరముల వారిని, రాబోవు వందతరముల వారిని విష్ణులోకమునకు తీసుకుని వెళుచున్నాడు.

సప్తలోకమయో విష్ణుస్తస్య యః కురుతే గృహమ్ ।
తారయత్యక్షయాన్ లోకాన్ అక్షయ్యాన్ ప్రతిపద్యతే ॥48॥

సప్తలోకమయుడయిన విష్ణువునకు ఆలయం కట్టించినవాడు తన వంశమును తరింపజేయును. తన వంశీయులకు అక్షయమైన పుణ్యలోకప్రాప్తిని కలుగచేయును.

ఇష్టకాచయవిన్యాసో యావంత్యబ్దాని తిష్ఠతి ।
తావద్వర్షసహస్రాణి తత్కర్తుర్దివి సంస్థితిః ॥49॥

దేవాలయనిర్మాణమునకు ఉపయోగించిన ఇటుకలు ఎన్ని సంవత్సరములుండునో, అన్ని వేల సంవత్సరములపాటు ఆ దేవాలయనిర్మాత స్వర్గలోకమునందు నివసిస్తాడు.

ప్రతిమాకృద్విష్ణులోకం స్థాపకో లీయతే హరౌ ।
దేవసద్మప్రతికృతిప్రతిష్ఠాకృత్తు గోచరే ॥50॥

భగవత్ప్రతిమను నిర్మించి ఇచ్చువాడు విష్ణులోకమును చేరును. దానిని స్థాపించినవాడు భగవంతునిలో లీనమగును. దేవాలయమును నిర్మించి అందు దేవతాప్రతిష్ఠను చేసినవాడు సర్వదా విష్ణులోకములో నివసిస్తాడు.

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

యమోక్తా న నయంత్యేతం ప్రతిష్ఠాదికృతం హరేః ।
హయగ్రీవః ప్రతిష్ఠాద్యం దేవానాం బ్రహ్మణేఽబ్రవీత్ ॥51॥

యముని ఆజ్ఞననుసరించి (యమదూతలు) విష్ణ్వాలయ నిర్మాణ, (విష్ణు ప్రతిమా) ప్రతిష్ఠాదులను చేసినవారిని యమలోకమునకు తీసుకునివెళ్లరు. దేవాలయప్రతిష్ఠాది విధానమును గురించి హయగ్రీవుడు బ్రహ్మదేవునకు వివరంగా ఉపదేశించాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దేవాలయనిర్మాణఫలాదివర్ణనం నామ అష్టాత్రింశోఽధ్యాయః ॥38॥

అగ్నిమహాపురాణంలో దేవాలయనిర్మాణ ఫలం మొదలైనవి అనే ముప్పై యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనచత్వారింశోఽధ్యాయః - ముప్పై తొమ్మిదవ అధ్యాయం

విష్ణ్వాదిదేవతాప్రతిష్ఠాపనే భూపరిగ్రహవిధానమ్

విష్ణ్వాదిదేవతల ఆలయనిర్మాణమునకు భూపరిగ్రహవిధానం

హయగ్రీవ ఉవాచ - హయగ్రీవుడు చెప్పసాగాడు.

విష్ణ్వాదీనాం ప్రతిష్ఠాది వక్ష్యే బ్రహ్మన్ శృణుష్వ మే ।
ప్రోక్తాని పంచరాత్రాణి సప్తరాత్రాణి వై మయా ॥1॥

బ్రహ్మా! ఇపుడు నేను విష్ణ్వాది దేవతాప్రతిష్ఠాదుల గురించి చెబుతాను. ఈ విషయములను నేను 'పంచరాత్రము లేదా సప్తరాత్రము' అను శాస్త్రమున తెలియచేశాను.

వ్యస్తాని మునిభిర్లోకే పంచవింశతిసంఖ్యయా ।
హయశీర్షం తంత్రమాద్యం తంత్రం త్రైలోక్యమోహనమ్ ॥2॥

వైభవం పౌష్కరం తంత్రం ప్రహ్లాదం గార్గ్యగాలవమ్ ।
నారదీయం చ శ్రీప్రశ్నం శాండిల్యం చేశ్వరం తథా ॥3॥

సత్యోక్తిం శౌనకం తంత్రం వాసిష్ఠం జ్ఞానసాగరమ్ ।
స్వాయంభువం కాపిలం చ తార్క్ష్యం నారాయణీయకమ్ ॥4॥

ఆత్రేయం నారసింహాఖ్యమానందాఖ్యం తథారుణమ్ ।
బౌధాయనం తథాష్టాంగం విశ్వోక్తం తస్య సారతః ॥5॥

వీటినే మహర్షులు హయశీర్ష తంత్రము, త్రైలోక్యమోహన తంత్రము, వైభవ తంత్రము పుష్కర తంత్రము, ప్రహ్లాద తంత్రము, గార్గ్య తంత్రము, గాలవ తంత్రము, నారద తంత్రము, శ్రీప్రశ్న తంత్రము, శాండిల్య తంత్రము, ఈశ్వర తంత్రము, సత్య తంత్రము, శౌనక తంత్రము, వసిష్ఠ తంత్రము, జ్ఞానసాగర తంత్రము స్వయంభు తంత్రము, కపిల తంత్రము, తారక్ష్య (గరుడ) తంత్రము, నారాయణ తంత్రము, ఆత్రేయ తంత్రము, నారసింహ తంత్రము, ఆనంద తంత్రము, అరుణ తంత్రము, బౌధాయన తంత్రము, అష్టాంగ తంత్రము లేదా విశ్వతంత్రము అను ఇరువది యైదు తంత్రములుగా విభజించి సారమును తెలియజేసినారు.

ప్రతిష్ఠాం హి ద్విజః కుర్యాన్మధ్యదేశాదిసంభవః ।
న కచ్ఛదేశసంభూతః కావేరీకౌంకణోద్గతః ॥6॥

కామరూపః కలింగోత్థః కాంచీకాశ్మీరకే స్థితః ।
ఆకాశవాయుతేజాంబుభూరేతాః పంచరాత్రయః ॥7॥

అచైతన్యాస్తమోద్రిక్తాః పంచరాత్రివివర్జితాః ।
బ్రహ్మాహం విష్ణురమల ఇతి విద్యాత్స దేశికః ॥8॥

ఈ తంత్రముల ప్రకారము మధ్యదేశాదులలో జన్మించిన ద్విజుడు దేవతల విగ్రహములను ప్రతిష్ఠ చేయాలి. కచ్ఛదేశమున కావేరీ, కొంకణ, కామరూప, కళింగ, కాంచీ, కాశ్మీర దేశములందు వసించు బ్రాహ్మణులు దేవప్రతిష్ఠాదికములు చేయరాదు. ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, పృథివి అను పంచభూతములే పంచరాత్రములు. చేతనారహితులు, తామసగుణోద్రిక్తులు, పంచరాత్రరహితులు. "నేను బ్రహ్మను, అమలుడైన విష్ణువును" అని తెలుసుకున్నవాడు 'దేశికుడు' అని పిలువబడుచున్నాడు.

సర్వలక్షణహీనోఽపి గురుః స తంత్రపారగః ।
నగరాభిముఖాః స్థాప్యా దేవా న చ పరాఙ్ముఖాః ॥9॥

వేషాదిబాహ్య లక్షణములు లేకున్నను తంత్రములను అధ్యయనము చేసినవాడు 'గురువు'గా పిలువబడినాడు. దేవతావిగ్రహములను నగరమునకు ఎదురుగా వుండునట్లు స్థాపించవలెను. విగ్రహములు నగరమునకు పరాఙ్ముఖులుగా వుండరాదు.

కురుక్షేత్రే గయాదౌ చ నదీనాం తు సమీపతః ।
బ్రహ్మో మధ్యే తు నగరే పూర్వే శక్రస్య శోభనమ్ ॥10॥

దేవాలయనిర్మాణమును కురుక్షేత్ర, గయాది పుణ్యక్షేత్రములందుగాని, నదీ సమీపములందుగాని చేయాలి. నగరమునకు మధ్యభాగమున బ్రహ్మ ఆలయమును తూర్పు దిక్కున ఇంద్రాలయమును, నిర్మించుట మంగళకరము.

అగ్నావగ్నేశ్చ మాతౄణాం భూతానాం చ యమస్య చ ।
దక్షిణే చండికాయాశ్చ పితృదైత్యాదికస్య చ ॥11॥

నైర్‌ఋతే మందిరం కుర్యాద్వరుణాదేశ్చ వారుణే ।
వాయోర్నాగస్య వాయవ్యే సౌమ్యే యక్షగుహస్య చ ॥12॥

చండీశస్య మహేశస్య ఐశే విష్ణోశ్చ సర్వశః ।
పూర్వదేవకులం పీడ్య ప్రాసాదం స్వల్పకం త్వథ ॥13॥

సమం వాప్యధికం వాపి న కర్తవ్యం విజానతా ।
ఉభయోర్ద్విగుణాం సీమాం త్యక్త్వా చోచ్ఛ్రాయసమ్మితమ్ ॥14॥

ప్రాసాదం కారయేదన్యం నోభయం పీడయేద్బుధః ।

అగ్నిదేవునకు, మాతృకలకు ఆగ్నేయ దిక్కునందును, భూతగణములకు, యమధర్మరాజుకు దక్షిణముననను, చండికా పితృదేవతలకు నైఋతి దిక్కునందును, వరుణకు పశ్చిమదిక్కునందును, వాయుదేవుడికి, నాగులకు వాయువ్య దిక్కునందును, యక్షులకు లేదా కుబేరునకు ఉత్తరమునందును, చండేశ మహేశులకు ఈశాన్యము నందును ఆలయములను నిర్మించాలి. విష్ణువునకు అన్ని దిక్కులయందును దేవాలయములు కట్టవచ్చును. బుద్ధిమంతుడయినవాడు ఉన్న దేవాలయమును కుదించి, చిన్న దేవాలయమునుగాని, లేదా సమానమైన దానిని గాని, లేదా విశాలమైనదానిని గాని నిర్మింపరాదు. ఏదైనా ఒక దేవాలయమునకు సమీపమున వేరొక దేవాలయము

నిర్మించునపుడు రెండు దేవాలయముల మొత్తము ఎత్తుకు రెట్టింపు సీమాప్రదేశమును విడిచి, నూతన దేవాలయమును నిర్మించాలి. రెండు దేవాలయములకు ఎటువంటి పీడ కలుగకుండునట్లు చూడాలి.

భూమౌ తు శోధితాయాం తు కుర్యాద్భూమిపరిగ్రహమ్ ।।।15।।

ప్రాకారసీమాపర్యంతం తతో భూతబలిం హరేత్ ।
మాషం హరిద్రాచూర్ణం తు సలాజం దధిసక్తుభిః ।।16।।

భూమిని శోధించిన తరువాతనే దేవాలయమునకు భూమిని గ్రహించవలెను. తరువాత ప్రాకారపు సరిహద్దు వరకు మినుములు, పసుపుపొడి, పేలాలు, పెరుగు, పేలపిండితో చేసిన భూతబలిని ఇయ్యాలి.

అష్టాక్షరేణ సక్తూంశ్చ పాతయిత్వాష్టదిక్షు చ ।
రాక్షసాశ్చ పిశాచాశ్చ యేఽస్మిస్తిష్ఠంతి భూతలే ।।17।।

సర్వే తే వ్యపగచ్ఛంతు స్థానం కుర్యామహం హరేః ।
హలేన దారయిత్వా గాం గౌభిశ్చైవావచారయేత్ ।।18।।

అష్టాక్షరీమంత్రము నుచ్చరించుచూ "ఈ ప్రదేశమున నివసించు రాక్షస పిశాచాదులందరూ ఇచట నుండి తొలగిపోదురుగాక! నేను విష్ణువుకు ఆలయము ఇచ్చట నిర్మించనున్నాను" అని చెప్పుచూ ఎనిమిది దిక్కులా పేలపిండి చల్లాలి. భూమిని నాగలిచే దున్నించి, ఆవులను దానిపై నడిపించాలి.

పరమాణ్వష్టకేనైవ రథరేణుః ప్రకీర్తితః ।
రథరేణ్వష్టకేనైవ త్రసరేణవః ప్రకీర్త్యతే ।।19।।

ఎనిమిది పరమాణువులు ఒక రథరేణువు, ఎనిమిది రథరేణువులు ఒక త్రసరేణువు అని చెప్పబడినది.

తైరష్టభిస్తు బాలాగ్రం లిక్షా తైరష్టభిర్మతా ।
తాభిర్యూకషడ్భిః ఖ్యాతా తాశ్చాష్టౌ యవమధ్యమః ।।20।।

ఎనిమిది త్రసరేణువులు ఒక వాలాగ్రము. ఎనిమిది వాలాగ్రములు ఒక లిక్షా ఎనిమిది లిక్షలు ఒక మూర. ఎనిమిది మూరలు ఒక యవమధ్యము.

యవాష్టకైరంగులం స్యాచ్చతుర్వింశాంగులః కరః ।
చతురంగులసంయుక్తః స్వహస్తః పద్మహస్తకః ।।21।।

ఎనిమిది యవలు ఒక అంగుళము. ఇరువది నాలుగు అంగుళములు ఒక కరము. ఇరువది యెనిమిది అంగుళములు ఒక పద్మహస్తము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే విష్ణ్వాదిదేవతా ప్రతిష్ఠార్థం భూపరిగ్రహవర్ణనం నామ ఏకోనచత్వారింశోఽధ్యాయః।।39।।

అగ్నిమహాపురాణంలో విష్ణ్వాదిదేవతల ఆలయనిర్మాణమునకు భూపరిగ్రహవిధానం అనే ముప్పై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

చత్వారింశోఽధ్యాయః – నలబైయవ అధ్యాయం

వాస్తుమండల దేవతాస్థాపనాపూజార్ఘ్యదానబలిదానాది విధానకథనమ్

వాస్తుమండల – దేవతాస్థాపన – పూజ– అర్ఘ్యదాన – బలిదానాది విధికథనం

హయగ్రీవ ఉవాచ – హయగ్రీవుడు చెప్పసాగాడు.

పూర్వమాసీన్మహద్భూతం సర్వభూతభయంకరమ్ ।
తద్దేవైర్నిహితం భూమౌ స వాస్తుపురుషః స్మృతః ॥1॥

ఒకప్పుడు సమస్త ప్రాణులకు భయంకరమైన ఒక భూతము వుండెడిది. దానిని దేవతలు స్థాపించబడిన భూమిలో పాతిపెట్టారు. దానికే వాస్తుపురుషుడని పేరు.

చతుఃషష్టిపదే క్షేత్రే ఈశం కోణార్ధసంస్థితమ్ ।
ఘృతాక్షతైస్తర్పయేత్తం పర్జన్యం పదగం తతః ॥2॥

ఉత్పలాద్భిర్జయంతం చ ద్విపదస్థం పతాకయా ।
మహేంద్రం చైకకోష్ఠస్థం సర్వరక్తపదే రవిమ్ ॥3॥

వితానేనార్ధపదగం సత్యం పాదే భృశం ఘృతైః ।
వ్యోమ శాకునమాంసేన కోణార్ధపదసంస్థితమ్ ॥4॥

అరువది నాలుగు పదముల క్షేత్రమునందు అర్ధకోణమున వున్న ఈశుని ఘృతాక్షతలచే తృప్తిపరచాలి. ఒక పదము నందున్న పర్జన్యుని కమలజలముచేతను, రెండు పదములలో వున్న జయంతుని ఒక కోష్ఠమునందున్న ఇంద్రుని పతాకము చేతను, రెండు పదములందున్న రవిని ఎర్రని అన్ని పదార్థములచేతను, అర్ధపదమునందున్న సత్యుని వితానము చేతను, ఏకపదముపై నున్న భృశుని ఘృతము చేతను, అర్ధకోణమునందున్న ఆకాశమును శాకునమను ఓషధి జిగురుచేతను (పక్షిమాంసముతోను) సంతృప్తి పరచాలి.

స్రుచా చార్ధపదే వహ్నిం పూషణం లాజయైకతః ।
స్వర్ణేన వితతం ద్విస్థం మంతనేన గృహక్షతమ్ ॥5॥

మాంసౌదనేన ధర్మేశమేకైకస్మిన్ స్థితం ద్వయమ్ ।
గంధర్వం ద్విపదం గంధైర్భృశం శాకునజిహ్వయా ॥6॥

కోణమునందే అర్ధపదమునందున్న అగ్నిని స్రుక్కు చేతను, ఒక పదము నందున్న పూషుని లాజలచేతను, రెండు పదములపై నున్న వితథుని స్వర్ణము చేతను, ఒక పదముపై నున్న గృహాక్షతుని వెన్న చేతను, ఒక పదముపై యున్న యమధర్మరాజును మాంసాన్నము చేతను, రెండు పదములపై నున్న గంధర్వుని గంధము చేతను, ఒకపదముపై నున్న భృశుని శాకువజిహ్వా అను ఓషధిచేత సంతృప్తిపరచాలి.

ఏకస్థమర్ధసంస్థం చ యథా నీలపటైస్తథా ।
పితౄన్ కృశరయార్ధస్థం దంతకాష్ఠైః పదస్థితమ్ ॥7॥

దౌవారికం ద్విసంస్థం చ సుగ్రీవం యావకేన తు ।
పుష్పదంతం కుశస్తంబైః పద్మైర్వరుణమేకతః ॥8॥

అసురం సురయా ద్విస్థం పదేశాయ ఘృతాంభసా ।
యవైః పాపం పదార్ధస్థం రోగమధ్యే చ మండకైః ॥9॥

నాగపుష్పైః పదే నాగం ముఖ్యం భక్ష్యైర్ద్విసంస్థితమ్ ।
ముద్గౌదనేన భల్లాటం పదే సోమం పదే తథా ॥10॥

మధునా పాయసేనాథ శాలూకేన ఋషిం ద్వయే ।
పదేఽదితిం లోపికాభిరర్ధే దితిమథాపరమ్ ॥11॥

పురికాభిస్తతశ్చాపమీశాధః పయసా పదే ।
తతోఽధశ్చాపవత్సం తు దధ్నా చైకపదే స్థితమ్ ॥12॥

ఒక పదము యొక్క అర్ధకోష్ఠముననున్న మృగమును నీలిబట్ట చేతను, మిగిలిన అర్ధకోష్ఠమున నున్న పితృదేవతలను పులగము చేతను, ఒక పదముపై నున్న ద్వారపాలకుని దంతకాష్ఠము చేతను, రెండవ పదముపై నున్న సుగ్రీవుని యవములతో చేసిన పదార్థము చేతను, రెండు పదములపై నున్న పుష్పదంతుని కుశతృణముల చేతను, రెండు పదములపై నున్న వరుణుని పద్మముల చేతను, రెండు పదములపై నున్న అసురుని సురచేతను, ఒక పదముపై నున్న ఆదిశేషుని నేయి కలిపిన నీటి చేతను, అర్ధపదముపై నున్న పాపమును యవాన్నము చేతను, అర్ధపదముపై నున్న రోగమును గంజిచేతను, ఒక పదముపై నున్న నాగమును నాగపుష్పము చేతను, రెండు పదములపై నున్న ముఖ్యుని భక్ష్యపదార్థములచేతను, ఒక పదముపైనున్న భల్లాటుని పెసలు అన్నము చేతను, ఒక పదముపైనున్న సోముని తేనెతో కలిపిన పాయసముచేతను, రెండుపదములపైనున్న ఋషిని శాలూకముచేతను, ఒక పదముపై నున్న అదితిని లోపికలచేతను, అర్ధపదముపై నున్న దితిని పూరికల చేతను తృప్తిపరచాలి. ఈశాన్యదిక్కున అర్ధపదముపై నున్న ఆపుని పాలచేతను, క్రింది అర్ధపదముపై నున్న ఆపవత్సుని దధిచేతను తృప్తిపరచాలి.

లడ్డూకైశ్చ మరీచిం తు పూర్వకోష్ఠచతుష్టయే ।
సావిత్రే రక్తపుష్పాణి బ్రహ్మాధః కోణకోష్ఠకే ॥13॥

తూర్పున నాలుగు కోష్ఠములపై నున్న మరీచిని లడ్డూల చేతను, బ్రహ్మకు క్రింది భాగమునున్న కోణముపై అర్ధపదమునందున్న సావిత్రుని రక్తపుష్పములచే సంతృప్తిపరచాలి.

తదధః కోష్ఠకే దద్యాత్సవిత్రే చ కుశోదకమ్ ।
వివస్వతేఽరుణం దద్యాచ్చందనం చతురంఘ్రిషు ॥14॥

దాని క్రింద అర్ధకోణమునందున్న సవితకు కుశోదకములు ఇవ్వాలి. నాలుగు పదములపై నున్న వివస్వంతునకు రక్తచందనమును ఇవ్వాలి.

రక్షోధః కోణకోష్ఠే తు ఇంద్రాయార్ఘ్యం నిశాన్వితమ్ ।
ఇంద్రజయాయ తస్యాధ్యో ఘృతార్ఘం కోణకోష్ఠకే ॥15॥

నైఋతి దిక్కున ఉన్న కోణమునందలి అర్ధకోష్ఠమునందున్న ఇంద్రునకు పసుపు నీళ్లతో అర్ఘ్యమునీయ వలెను. దాని అర్ధభాగమునందలి కోణకోష్ఠకమున నున్న ఇంద్రజయునకు నేయితో అర్ఘ్యము నీయవలెను.

చతుష్పదే తు దాతవ్యమింద్రాయ గుడపాయసమ్ ।
వాయ్వధః కోణదేశే తు రుద్రాయ పక్వమాంసకమ్ ॥16॥

చతుష్పదమునందలి ఇంద్రునకు బెల్లముతో చేసిన పాయసమును, వాయువ్యదిక్కున అర్ధకోణమునందున్న రుద్రునికి పక్వమాంసము నీయవలెను.

తదధః కోణకోష్ఠే తు యక్షాయార్ధఫలం తథా ।
మహీధరాయ మాంసాన్నం మాషం చ చతురంఘ్రిషు ॥17॥

దాని క్రింది భాగమున అర్ధకోష్ఠమునందున్న యక్షునకు (ద్రాక్షవంటి) ఆర్ద్రఫలమును, చతుష్పదము నందున్న మహీధరునకు మాంసాన్నమును మాషను ఇవ్వాలి.

మధ్యే చతుష్పదే స్థాప్యా బ్రహ్మణే తిలతండులాః ।
చరకీం మాషసర్పిభ్యాం స్కందం కృశరధా స్రజా ॥18॥

మధ్యలో నాలుగు పదములపై నున్న బ్రహ్మకు తిలతండులములను, చరకి మాషములు వెన్నను, స్కందునికి పులగము మరియు కృశరను సమర్పించాలి.

రక్తపత్రైర్విదారీం చ కందర్పం చ పలోదనైః ।
పూతనాం పలపిత్తాభ్యాం మాంసాసృగ్భ్యాం చ జంభకమ్ ॥19॥

విదారికి రక్త కమలములను, కందర్పునికి ఒక పలము అన్నమును, పూతనకు ఫలపిత్తములను, జంభకునికి మాంసరక్తములను ఇవ్వాలి.

పిత్తాసృగస్థిభిః పాపం పిలిపిత్సం స్రజాస్రుజా ।
ఈశాద్యాన్ రక్తమాంసేన అభావాదక్షతైర్యజేత్ ॥20॥

పాపునికి పిత్త, రక్త, అస్థిలను, పిలిపిత్సునికి మాలికలను రక్తమును సమర్పించాలి. ఈశానాది దిక్పాలకులకు రక్తమాంసముల నర్పించాలి. ఆయా వస్తువులు లభించనపుడు అక్షతలను సమర్పించాలి.

రక్షోమాతృగణేభ్యశ్చ పిశాచాదిభ్య ఏవ చ ।
పితృభ్యః క్షేత్రపాలేభ్యో బలీన్ దద్యాత్ప్రకామతః ॥21॥

రాక్షస, మాతృకా గణములకు పిశాచాదులకు, పితృదేవతలకు, క్షేత్రపాలురకు వారికిష్టమైన బలిదానములతో సంతృప్తిపరచాలి.

అహుత్వైతానసంతర్ప్య ప్రాసాదాదీన్న కారయేత్ ।
బ్రహ్మస్థానే హరిం లక్ష్మీం గణం పశ్చాత్సమర్చయేత్ ॥22॥

వాస్తు–హోమ–బలిప్రదానాదులచే ఆయా దేవతలకు తృప్తికలిగించకుండా ప్రాసాదాది నిర్మాణములు చేపట్టరాదు. బ్రహ్మస్థానమున శ్రీహరిని, లక్ష్మిని, గణదేవతలను ముందుగా పూజించాలి.

మహీం నరం వాస్తుమయం వర్ధన్యా సహితం ఘటమ్ ।
బ్రహ్మాణం మధ్యతః కుంభే బ్రహ్మాదీంశ్చ దిగీశ్వరాన్ ॥23॥

పిమ్మట భూమిని, వాస్తుపురుషుని, వర్ధినీ (మూకుడు) యుక్త కలశమును పూజించవలెను. కలశమధ్యమున బ్రహ్మను, దిక్పాలకులను పూజించాలి.

దద్యాత్పూర్ణాహుతిం పశ్చాత్ స్వస్తివాచ్య ప్రణమ్య చ ।
ప్రగృహ్య కర్కరీం సమ్యక్ మండలం తు ప్రదక్షిణమ్ ॥24॥

సూత్రమార్గేణ హే బ్రహ్మంస్తోయధారాం చ భ్రామయేత్ ।
పూర్వవత్తేన మార్గేణ సప్త బీజాని వాపయేత్ ॥25॥

తరువాత స్వస్తివాచనము చేసి, నమస్కరించి పూర్ణాహుతి చేయాలి. ఓ బ్రహ్మదేవా! గృహస్వామి రంధ్రములు గల ఒక జలపాత్రను చేత ధరించి విధిపూర్వకముగా దక్షిణావర్తమండలములు చేయుచు సూత్ర మార్గమున జలధారను అంతటా త్రిప్పవలెను. పిమ్మట వెనుకటివలె అదే మార్గమున ఏడు విత్తములను నాటాలి.

ప్రారంభం తేన మార్గేణ తస్య ఖాతస్య కారయేత్ ।
తతో గర్తం ఖనేన్మధ్యే హస్తమాత్రం ప్రమాణతః ॥26॥

చతురంగులకం చాధశ్చోపలిప్యార్చయేత్తతః ।
ధ్యాత్వా చతుర్భుజం విష్ణుమర్ఘ్యం దద్యాత్తు కుంభతః ॥27॥

అదే మార్గమున వెళ్ళి మండల మధ్యమున ఒక హస్తము వెడల్పు, నాలుగు అంగుళముల లోతుగల గోతిని త్రవ్వవలెను. దానిని అలికి పూజ ప్రారంభించాలి. అన్నిటికన్నను ముందుగా నాలుగు భుజములు గల విష్ణువును ధ్యానించి కలశమునందలి నీటితో అర్ఘ్యప్రదానము చేయాలి.

కర్కర్యా పూరయేచ్ఛుభ్రం శుక్లపుష్పాణి చ న్యసేత్ ।
దక్షిణావర్తకం శ్రేష్ఠం బీజైర్మృద్భిశ్చ పూరయేత్ ॥28॥

తరువాత శుభ్రమైన నీటితో గోతిని నింపి దానిలో తెల్లని పుష్పములను వేయాలి. శ్రేష్ఠమైన ఆ దక్షిణావర్త గర్తమును విత్తనములతోను, మట్టితోను నింపవలెను.

అర్ఘ్యదానం వినిష్పాద్య గోవస్త్రాదీన్ దదేద్గురౌ ।
కాలజ్ఞాయ స్థపతయే వైష్ణవాదిత్యపూజనమ్ ॥29॥

ఈ విధంగా అర్ఘ్యదానమును ముగించి ఆచార్యునికి గోవస్త్రాది దానముల నీయాలి. జ్యోతిష్కుని, స్థపతిని యథోచితముగ సత్కరించి, విష్ణుభక్తులను, ఆదిత్యుని పూజించాలి.

తతస్తు ఖానయేద్యత్నాజ్జలాంతం యావదేవ తు ।
పురుషాధః స్థితిం శల్యం న గృహే దోషదం భవేత్ ॥30॥

తరువాత గోతిని నీరు వచ్చునంతవరకు తవ్వవలెను. మనిషి లోతుకు క్రింద శల్యము (ఎముక)లున్ననూ దేవాలయమునకు దోషము లేదు.

అస్థిశల్యే భిద్యతే వై భిత్తిర్వై గృహిణోఽసుఖమ్ ।
యన్నామశబ్దం శ్రుణుయాత్తత్ర శల్యం తదుద్భవమ్ ॥31॥

భూమిలో ఎముకలున్నచో నిర్మించబడు ఇంటిగోడలు విరిగిపోవును. గృహపతికి సుఖము వుండదు. త్రవ్వునపుడు ఏ జంతువు పేరు వినబడునో ఆ జంతువు శల్యమే అక్కడ వుండునని తెలియాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వాస్తుమండల దేవతాస్థాపనా పూజార్ఘ్యదాన విధాన కథనం నామ చత్వారింశోఽధ్యాయః ॥40॥

అగ్నిమహాపురాణంలో వాస్తుమండల దేవతాస్థాపనపూజ అర్ఘ్యదాన బలిదానాది విధానకథనమనే నలబైయవ అధ్యాయం సమాప్తం.



ఏక చత్వారింశోఽధ్యాయః – నలబై ఒకటవ అధ్యాయం

శిలావిన్యాసవిధానమ్ – శిలావిన్యాస విధానం

హయగ్రీవ ఉవాచ – హయగ్రీవుడు చెప్పసాగాడు.

పాదప్రతిష్ఠాం వక్ష్యామి శిలావిన్యాసలక్షణమ్ ।
అగ్రతో మండపః కార్యః కుండానాం తు చతుష్టయమ్ ॥1॥

శిలాన్యాసరూపమగు పాదప్రతిష్ఠను గూర్చి చెబుతాను. మొదట తాత్కాలికముగ ఒక మండపమును నిర్మించి నాలుగు గోతులు (కుండ) త్రవ్వాలి.

కుంభన్యాసేష్టకాన్యాసో ద్వారస్తంభోచ్ఛ్రయం శుభమ్ ।
పాదోనం పూరయేత్ఖాతం తత్ర వాస్తుం యజేత్సమేమ్ ॥2॥

ఇష్టకాశ్చ సుపక్వాః స్యుర్ద్వాదశాంగుల సమ్మితాః ।
స్వవిస్తారత్రిభాగేణ వైపుల్యేన సమన్వితాః ॥3॥

ఆ గోతులు క్రమముగ కుంభన్యాస, ఇష్టకాన్యాస, ద్వార, స్తంభములకు శుభకరమైన ఆశ్రయములుగా నుండును. గోతులలో మూడు భాగములు కంకర మొదలైన వాటితో నింపి చదును చేసి, దానిపై వాస్తుపూజ చేయవలెను. పునాదిలో వేయు ఇటుకలు పండ్రెండు అంగుళముల పొడవు, పొడవులో మూడవవంతు అనగా నాలుగు అంగుళములు దళసరిగలిగి బాగుగా కాల్చబడినవై వుండాలి.

కరప్రమాణా శ్రేష్ఠా స్యాచ్ఛిలాపృథ శిలామయే ।
నవ కుంభాంస్తామ్రమయాన్ స్థాప్యేదిష్టకాఘటాన్ ॥4॥

అద్భిః పంచకషాయేణ సర్వౌషధిజలేన చ ।
గంధతోయేన చ తథా కుంభైస్తోయసుపూరితైః ॥5॥

హిరణ్యవ్రీహి సంయుక్తైర్గంధచందనచర్చితైః ।
ఆపో హిష్ఠేతి తిసృభిః శం నో దేవీతి చాప్యథ ॥6॥

తరత్సమందీరితి చ పావమానీభిరేవ చ ।
ఉదుత్తమం వరుణమితి కయానశ్చ తథైవ చ ॥7॥

వరుణస్యేతి మంత్రేణ హంసః శుచిషదిత్యపి ।
శ్రీసూక్తేన చ తథా శిలాః సంస్థాప్య సంఘశః ॥8॥

దేవాలయమును రాళ్ళతో నిర్మించదలచినచో, ఇటుకలకు బదులుగా హస్తప్రమాణము గల రాళ్ళను పునాదిలో వేయాలి. దానిపై తొమ్మిది రాగి కలశములనుగాని మట్టి కలశములను గాని వుంచాలి. ఆ కలశములను

జలముతోను, సర్వౌషధులు కలిపిన పంచకషాయముతోను, చందనము కలిపిన నీటితోను నింపవలెను. వాటిని బంగారము, ధాన్యముతోనూ నింపి, గంధాదుల పూసి, ఆ జలపూర్ణకలశము "ఆపో హి ష్ఠామ" ఇత్యాది ఋక్ త్రయమును, "శం నో దేవీ రభీష్టయ' ఇత్యాది మంత్రమును, 'తరత్సమందీ' ఇత్యాది మంత్రమును, పావమాన ఋక్కులను, 'ఉదుత్తమం వరుణ', 'కయాన్', వరుణస్యోత్తంభనమపి' ఇత్యాది మంత్రమును, 'హంసః శుచిషత్', 'శ్రీ'సూక్తమును పఠించుచు, అధిక సంఖ్యాకములగు శిలలను, ఇటుకలను పునాదిలో స్థాపించాలి.

శయ్యాయాం మండపే ప్రాచ్యాం మండలే హరిమర్చయేత్ ।
జుహుయాజ్జనయిత్వాగ్నిం సమిధో ద్వాదశార్ణతః ॥9॥

మండపములో తూర్పునందున్న ఒక శయ్యపై శ్రీమహావిష్ణువును పూజించాలి. అరణిని మథించి రగిల్చిన అగ్నియందు ద్వాదశాక్షర మంత్రం పఠిస్తూ సమిధలతో హోమం చేయాలి.

ఆఘారావాజ్యభాగౌ తు ప్రణవేనైవ కారయేత్ ।
అష్టాహుతీస్తథాష్టార్ణైరాజ్యం వ్యాహృతిభిః క్రమాత్ ॥10॥

లోకేశాయాగ్నయే చైవ సోమాయ చ గ్రహాయ చ ।
పురుషోత్తమాయేతి చ వ్యాహృతీర్జుహుయాత్తతః ॥11॥

ఆఘారము, ఆజ్యభాగము అను ఆహుతులను ప్రణవముతో వేయాలి. పిమ్మట అష్టాక్షరిమంత్రముతో ఎనిమిది ఆహుతులనిచ్చి 'ఓం భూః స్వాహా' 'ఓం భువః స్వాహా' 'ఓం సువః స్వాహా' అను మూడు వ్యాహృతులతో క్రమముగా లోకేశ్వరుడైన అగ్నికి, సోమగ్రహమునకు, శ్రీమహావిష్ణువునకు ఆహుతులు అర్పించాలి.

ప్రాయశ్చిత్తం తతః పూర్ణాం మూర్తి మాంసం ఘృతం తిలాన్ ।
వేదాద్యైర్ద్వాదశాంతేన కుంభేషు చ పృథక్పృథక్ ॥12॥

ప్రాఙ్ముఖస్తు గురుః కుర్యాదష్టదిక్షు విలిప్య చ ।
మధ్యే చైకాం శిలాం కుంభాన్ న్యసేదేతాన్ సురాన్ క్రమాత్ ॥13॥

పద్మం చైవ మహాపద్మం మకరం కచ్ఛపం తథా ।
కుముదం చ తథానందం పద్మం శంఖం చ పద్మినీమ్ ॥14॥

తరువాత ప్రాయశ్చిత్త హోమం చేసి ప్రణవయుక్తమగు ద్వాదశాక్షరమంత్రముతో మినుములు,ఘృతము, తిలలు కలిపి పూర్ణాహుతి చేయాలి. పిమ్మట ఆచార్యుడు పూర్వాభిముఖుడై ఎనిమిది దిక్కులందు స్థాపించిన కలశములపై వేరువేరుగ పద్మాది దేవతలను స్థాపించి పూజించాలి. మధ్యలో కూడా భూమిని అలికి ఒక శిలను, కలశమును స్థాపించాలి. ఈ తొమ్మిది కలశములపై పద్మ, మహాపద్మ, మకర, కచ్ఛప, కుముద, ఆనంద, పద్మ, శంఖములను దేవతలను స్థాపించి పద్మినిని మధ్యనున్న కలశముపై స్థాపించాలి.

కుంభాన్న చాలయేత్తేషు న్యసేదష్టేష్టకాః క్రమాత్ ।
ఈశానాంతాశ్చ పూర్వాదావిష్టికాః ప్రథమం న్యసేత్ ॥15॥

శక్తయో విమలాద్యాస్తు ఇష్టకానాం తు దేవతాః ।
న్యసనీయా యథాయోగం మధ్యే న్యస్యా త్వనుగ్రహా ॥16॥

ఈ కలశములను కదపకూడదు. వాటి సమీపమున ముందు తూర్పు నుండి ప్రారంభించి ఈశాన్యదిక్కు వరకు ఒక్కొక్క ఇటుకను వుంచాలి. వాటిపై వాటి దేవతలైన విమలాది శక్తులను స్థాపించాలి. మధ్య అనుగ్రహ దేవతను స్థాపించాలి.

అవ్యంగే చాక్షతే పూర్ణే మునేరంగిరసః సుతే ।
ఇష్టకే త్వం ప్రయచ్ఛేష్టం ప్రతిష్ఠాం కారయామ్యహమ్ ॥17॥

మంత్రేణానేన విన్యస్య ఇష్టకా దేశికోత్తమః ।
గర్భాధానం తతః కుర్యాన్మధ్యస్థానే సమాహితః ॥18॥

పిమ్మట 'మునిశ్రేష్ఠుడైన అంగిరసుని పుత్రియైన ఓ ఇష్టకాదేవీ! నీ ఏ అవయవము విరగలేదు. వికృతము కాలేదు. నీవు నీ సర్వాంగములతో పూర్ణయైయున్నావు. ఇప్పుడు నిన్ను నేను ప్రతిష్ఠిస్తున్నాను' అని ప్రార్థించి, ఉత్తముడైన ఆచార్యుడు ఇష్టకాస్థాపనము ద్వారా, ఏకాగ్రచిత్తుడై మధ్యప్రదేశమునందు గర్భాధానము చేయాలి.

కుంభోపరిష్టాద్దేవేశం పద్మినీ న్యస్య దేవతామ్ ।
మృత్తికాశ్చైవ పుష్పాణి ధాతవో (తూన్వై) రత్నమేవ చ ॥19॥

లోహాదినిర్మితే చాస్త్రం యజేద్వై గర్భభాజనే ।
ద్వాదశాంగులవిస్తారే చతురంగులకోచ్ఛ్రయే ।
పద్మాకారే తామ్రమయే భాజనే పృథివీం యజేత్ ॥20॥

ఒక కలశముపై శ్రీమహావిష్ణువును, శ్రీమహాలక్ష్మిని స్థాపించి, వారి సమీపమున మట్టి, పుష్పములు, ధాతువులు రత్నములు వుంచాలి. పిమ్మట పండ్రెండు అంగుళముల ఎత్తుగల లోహ నిర్మితమగు గర్భపాత్రలో అస్త్రపూజ చేయాలి. తరువాత పద్మాకారములోనున్న తామ్రపాత్రలో పృథివిని పూజించి ఈవిధంగా ప్రార్థించాలి.

ఏకాంతే సర్వభూతేశే పర్వతాసనమండితే ॥21॥

సముద్రపరివారే త్వం దేవి గర్భం సమాశ్రయ ।
నందే నందయ వాసిష్ఠే వసుభిః ప్రజయా సహ ॥22॥

జయే భార్గవదాయాదే ప్రజానాం విజయావహే ।
పూర్ణేంగిరస (సో) దాయాదే పూర్ణకామం కురుష్వ మామ్ ॥23॥

భద్రే! కాశ్యపదాయాదే కురు భద్రాం మతిం మమ ।
సర్వబీజసమాయుక్తే సర్వరత్నౌషధీవృతే ॥24॥

జయే రుచిరే నందే వాసిష్ఠే రమ్యతామిహ ।
ప్రజాపతిసుతే దేవి చతురస్రే మహీయసి ॥25॥

సుభగే సుప్రభే భద్రే గృహే కాశ్యపి రమ్యతామ్ ।
పూజితే పరమాశ్చర్యే గంధమాల్యైరలంకృతే ॥26॥

భవ భూతికరీ దేవి గృహే భార్గవి రమ్యతామ్ ।
దేశస్వామిపురస్వామిగృహస్వామిపరిగృహే ॥27॥

మనుష్యాదికతుష్ట్యర్థం పశువృద్ధికరీ భవ ।
ఏవముక్త్వా తతః ఖాతం గోమూత్రేణ తు సేచయేత్ ॥28॥

సర్వభూతములకధినాయికవైన ఓ భూదేవీ! పర్వతాసనమున విరాజిల్లుచు, సముద్రములచేత పరివేష్టించబడి ఏకాంతమునందు గర్భధారణమును చేయుము. వసిష్ఠకన్యవైన ఓ నందా! వసువుల తోడను, ప్రజలతోడను కూడియున్న నీవు నన్ను ఆనందింప చేయుము. భార్గవపుత్రియైన ఓ జయా! ప్రజలకు విజయము ననుగ్రహించు దానా! నాకు విజయము నిమ్ము. అంగిరసుని కూతురైన పూర్ణా! నీవు నా కోరికలను తీర్చుము. కశ్యపపుత్రికవైన భద్రా! నీవు నాకు మంగళకరమైన బుద్ధి నిమ్ము. సర్వబీజములతో కూడి సర్వరత్నౌషధులతో సంపన్నమైన సుందరియైన జయాదేవీ! వసిష్ఠ పుత్రిక అయిన నందాదేవీ! ఇచట ఆనందపూర్వకముగ రమించుము. కశ్యపుని కన్యవైన ఓ భద్రా! నీవు ప్రజాపతి పుత్రికవి. నాలుగు దిక్కులందు వ్యాపించినదానవు. చాల గొప్ప దానవు! సుందరివి! మనోహరమైన దానవు! ఈ గృహము నందు రమింపుము. ఓ భార్గవదేవీ! నీవు చాల ఆశ్చర్యమయురాలవు. గంధమాల్యాదులతో అలంకరించబడి పూజించబడుదానవు. మానవులకు ఐశ్వర్యములనిచ్చు ఓ దేవీ! నీవు ఈ గృహమునందు విహరించుము. ఈ దేశాధిపతికి, నగరాధిపతికి, గృహాధిపతికి దీనియందు నివసించు బాలాదులకు, మనుష్యాది ప్రాణులకు ఆనందమును కలిగించుటకై పశుసంపదను వృద్ధి చేయుము." ఈ విధంగా ప్రార్థించి వాస్తుకుండమును గోమూత్రముతో తడపాలి.

కృత్వా నిధాపయేద్గర్భం గర్భాధానం భవేన్నిశి ।
గోవస్త్రాది ప్రదద్యాచ్చ గురవేఽన్యేషు భోజనమ్ ॥29॥

గర్భం న్యస్యేష్టకా న్యస్య తతో గర్భం ప్రపూరయేత్ ।
పీఠబంధమతః కుర్యాత్తతః ప్రాసాదమానతః ॥30॥

ఈ విధి అంతయు పూర్తిచేసి కుండమునందు గర్భమును స్థాపించవలెను. ఆచార్యునకు గోవస్త్రాది దానమును, ఇతరులకు అన్నదానమును చేయాలి. రత్నాదులతోను, ఇటుకలపై (గర్భపాత్రను) వుంచి కుండమును పూడ్చాలి. పిమ్మట దేవాలయం యొక్క ఎత్తు ననుసరించి ప్రధానదేవతకు పీఠమును నిర్మించాలి.

పీఠోత్తమం చోచ్ఛ్రయేణ ప్రాసాదస్యార్ధవిస్తరాత్ ।
పాదహీనం మధ్యమం స్యాత్ కనిష్ఠం చోత్తమార్ధతః ॥31॥

దేవాలయ వైశాల్యములో సగము ఎత్తుగల పీఠము ఉత్తమపీఠమనబడును. దీనికన్నా ఒక పాదము తక్కువగా నున్నది మధ్యమ పీఠమని, ఉత్తమ పీఠము ఎత్తులో సగము ఎత్తువున్న దానిని కనిష్ఠపీఠమని తెలియదగును.

పీఠబంధోపరిష్టాత్తు వాస్తుయాగం పునర్యజేత్ ।
పాదప్రతిష్ఠాకారీ తు నిష్పాపో దివి మోదతే ॥32॥

పీఠబంధము ఏర్పరచిన తరువాత మరలా వాస్తుపూజ చేయాలి. కేవలం పాదప్రతిష్ఠ చేసినవాడు కూడా పాపవిముక్తుడై స్వర్గమున సంతోషము ననుభవించుచున్నాడు.

దేవాగారం కరోమీతి మనసా యస్తు చింతయేత్ ।
తస్య కాయగతం పాపం తదహ్నే హి ప్రణశ్యతి ॥33॥

'దేవాలయ నిర్మాణం చేసెదను' అని మనసున తలచినంత మాత్రముననే అతడి శారీరక పాపములు ఆ దినముననే తొలగిపోవును.

కృతే తు కిం పునస్తస్య ప్రాసాదే విధినైవ తు ।
అష్టేష్టకాసమాయుక్తం యః కుర్యాత్ దేవతాలయమ్ ॥34॥

న తస్య ఫలసంపత్తిర్వక్తుం శక్యేత కేనచిత్ ।
అనేనైవానుమేయం హి ఫలం ప్రాసాదవిస్తరాత్ ॥35॥

ఇక యథాశాస్త్రము దేవాలయ నిర్మాణము చేసినవానిని గురించి చెప్పవలెనా! ఎనిమిది ఇటుకలతో దేవాలయం నిర్మించిన వానికి కలుగు ఫలసంపదను చెప్పశక్యము కాదు. దీనినిబట్టి విశాలమైన దేవాలయం నిర్మించినవానికి కలుగు ఫలమును ఊహించవచ్చును.

గ్రామమధ్యే చ పూర్వస్యాం ప్రత్యగ్ద్వారం ప్రకల్పయేత్ ।
విదిశాసు చ సర్వాసు గ్రామప్రత్యఙ్ముఖం భవేత్ ॥36॥

దక్షిణే చోత్తరే చైవ పశ్చిమే ప్రాఙ్ముఖం భవేత్ ॥37॥

గ్రామమధ్యమునందు గాని, గ్రామమునకు తూర్పుదిక్కునందు గాని దేవాలయమును నిర్మించినచో ద్వారము పశ్చిమమునకు వుండాలి. విదిక్కులయందు నిర్మించినచో దాని ద్వారము గ్రామాభిముఖముగ నుండాలి. గ్రామమునకు దక్షిణ, ఉత్తర, పశ్చిమదిక్కులందు దేవాలయం నిర్మించిన దేవాలయద్వారము తూర్పు నకభిముఖముగా నుండాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సర్వశిలావిన్యాస విధానాదికథనం నామ ఏక చత్వారింశోఽధ్యాయః ॥41॥

అగ్నిమహాపురాణంలో శిలావిన్యాసవిధానమనే నలభై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్విచత్వారింశోఽధ్యాయః - నలబై రెండవ అధ్యాయం
ప్రాసాదలక్షణకథనమ్ - ప్రాసాదలక్షణకథనం

హయగ్రీవ ఉవాచ - హయగ్రీవుడు చెప్పసాగాడు.

ప్రాసాదం సంప్రవక్ష్యామి సర్వసాధారణం శ్రుణు ।
చతురస్రీకృతం క్షేత్రం భజేత్షోడశధా బుధః ॥1॥

ఇపుడు సర్వసాధారణమైన దేవాలయమును గూర్చి చెప్పెదను వినుము. దేవాలయమును నిర్మించదలచిన బుద్ధిమంతుడు, నలుచదరముగానున్న క్షేత్రమును పదునారు భాగములుగా విభజించాలి.

మధ్యే తస్య చతుర్భిస్తు కుర్యాదాయసమన్వితమ్ ।
ద్వాదశైవ తు భాగాంశ్చ భిత్యర్థం పరికల్పయేత్ ॥2॥

వాటిలో మధ్యనున్న నాలుగు భాగములతో ఆయముతో కూడిన గర్భమును నిశ్చయించి, మిగిలిన పండ్రెండు భాగములను గోడల నిమిత్తము ప్రత్యేకించాలి.

జంఘోచ్ఛ్రాయస్తు కర్తవ్యశ్చతుర్భాగేణ చాయతః ।
జంఘాయా ద్విగుణోచ్ఛ్రాయో మంజర్యాః కల్పయేద్బుధః ॥3॥

తుర్యభాగేణ మంజర్యాః కార్యః సమ్యక్ప్రదక్షిణః ।
తన్మాననిగమః కార్య ఉభయోః పార్శ్వయోః సమః ॥4॥

పై పండ్రెండు భాగములలో నాలుగు భాగముల పొడవు ఎంతవుండునో గోడల ఎత్తు అంత వుండాలి. శిఖరము ఎత్తు, గోడల ఎత్తునకు రెట్టింపు వుండాలి. శిఖరము ఎత్తులో నాలుగవవంతు ఎత్తు పరిక్రమము (ప్రదక్షిణము) ఎత్తు వుండవలెను. రెండు పార్శ్వములందున్న ద్వారముల కొలత ఈ కొలతకు సమానముగా వుండాలి.

శిఖరేణ సమం కార్యమగ్రే జగతి విస్తరమ్ ।
ద్విగుణేనాపి కర్తవ్యం యథాశోభానురూపతః ॥5॥

ఆలయము ఎదుట నున్న విస్తారము శిఖరమునకు సమానంగా వుండాలి. అందముగా వుండుటకై దాని విస్తారము శిఖరము కన్నా రెట్టింపు వుండునట్లు చేయవచ్చును.

విస్తారాన్మండపస్యాగ్రే గర్భసూత్రద్వయేన తు ।
దైర్ఘ్యాత్పాదాదికం కుర్యాన్మధ్యస్తంభైర్విభూషితమ్ ॥6॥

ఆలయము ఎదుట నున్న సభామంటపవిస్తారము గర్భసూత్రమునకు రెట్టింపు వుండాలి. దేవాలయ పాదస్తంభముల పొడవు గోడపొడవుతో సమానముగా వుండాలి. వాటికి మధ్య స్థంభములు అమర్చి అందముగా నుండునట్లు చేయాలి.

ప్రాసాదగర్భమానం వా కుర్వీత ముఖమండపమ్ ।
ఏకాశీతిపదైర్వాస్తుం పశ్చాన్మండపమారభేత్ ॥7॥

ముఖమండపప్రమాణము ఆలయగర్భప్రమాణముతో సమానముగా నుండాలి. పిమ్మట ఎనుబది ఒక్క పదముల వాస్తుమండపమును ఆరంభించాలి.

శుకాన్ ప్రాగ్ద్వారవిన్యాసే (పాదాంతఃస్థాన్యజేత్సురాన్) ।
తథా ప్రాకారవిన్యాసే యజేద్ద్వాత్రింశదంతగాన్ ॥8॥

సర్వసాధారణం చైతత్ ప్రసాదస్య చ లక్షణమ్ ।
మానేన ప్రతిమాయా వా ప్రాసాదమపరం శ్రుణు ॥9॥

మొదట ద్వారన్యాసము దగ్గరనున్న పదములలో వుండు దేవతలను పూజించాలి. పిమ్మట ప్రాకార విన్యాసము దగ్గరనున్న దేవతలను, అంతమున పదములందు స్థాపించబడిన ముప్పది ముగ్గురు దేవతలను పూజించాలి. ఇది దేవాలయముయొక్క సర్వసాధారణలక్షణము. ఇప్పుడు ప్రతిమల మానానుసారముగ నిర్మించు ఇతర దేవాలయములను గూర్చి వినుము.

ప్రతిమాయాః ప్రమాణేన కర్తవ్యా పిండికా శుభా ।
గర్భస్తు పిండికార్ధేన గర్భమానాస్తు భిత్తయః ॥10॥

ప్రతిమాప్రమాణము ననుసరించి శుభకరమైన పిండికను నిర్మించాలి. పిండికలోని సగము ప్రమాణముతో గర్భమును, గర్భమానానుసారముగ గోడలను నిర్మించాలి.

భిత్తేరాయామమానేన ఉత్సేధం తు ప్రకల్పయేత్ ।
భిత్త్యుచ్ఛ్రాయాత్తు ద్విగుణం శిఖరం కల్పయేద్బుధః ॥11॥

గోడల ఎత్తు వాటి వెడల్పును బట్టి వుండవలెను. విద్వాంసుడు శిఖరము ఎత్తు, గోడ ఎత్తుకు రెట్టింపు వుంచాలి.

శిఖరస్య తు తుర్యేణ భ్రమణం పరికల్పయేత్ ।
శిఖరస్య చతుర్థేన అగ్రతో ముఖమండపమ్ ॥12॥

శిఖరము ఎత్తులో నాల్గవవంతు ఎత్తు ఆలయమునకు పరిక్రమము ఏర్పరచాలి. ఆలయముయొక్క ముఖమండపము కూడా శిఖరపు ఎత్తులో నాల్గవవంతు వుండాలి.

అష్టమాంశేన గర్భస్య రథకానాం తు నిర్గమః ।
పరిధేర్గుణభాగేన రథకాంస్తత్ర కల్పయేత్ ॥13॥

తత్తృతీయేన వా కుర్యాద్రథకానాం తు నిర్గమః ।
వామత్రయం స్థాపనీయం రథకత్రితయే సదా ॥14॥

గర్భము యొక్క ఎనిమిదవ వంతు ప్రమాణముతో రథకములు బయటకు వచ్చు మార్గమును నిర్మించాలి. పరిధియొక్క మూడవభాగం ననుసరించి రథకములను నిర్మించాలి. లేదా వాటి మూడవ వంతు ప్రమాణమున రథనిర్గమ ద్వారము ఏర్పరచాలి. రథకత్రయములపై ఎప్పుడూ వామత్రయములనుంచాలి.

శిఖరార్థం హి సూత్రాణి చత్వారి వినిపాతయేత్ ।
శుకనాసోర్ధ్వతః సూత్రం తిర్యగ్భూతం నిపాతయేత్ ॥15॥

శిఖరస్యార్ధభాగస్థం సింహం తత్ర తు కారయేత్ ।
శుకనాసాం స్థిరీకృత్య మధ్యసంధౌ విధారయేత్ ॥16॥

శిఖరము కొరకు నాలుగు సూత్రములు జారవిడువాలి. శుకనాసముపై నుండి సూత్రము అడ్డముగా పడవేయాలి. శిఖరముయొక్క అర్థభాగమున (మధ్యన) సింహప్రతిమను నిర్మించాలి. శుకనాసముపై సూత్రమును స్థిరంగా నుంచి, దానిని మధ్య సంధివరకు తీసుకొని వెళ్లాలి.

అపరే చ తథా పార్శ్వే తద్వత్సూత్రం విధారయేత్ ।
తదూర్ధ్వం తు భవేద్వేదీ సకంఠాసనసారకమ్ ॥17॥

స్కంధభగ్నం న కర్తవ్యం వికరాలం తథైవ చ ।
ఊర్ధ్వం తు వేదికామానాత్కలశం పరికల్పయేత్ ॥18॥

రెండవ పార్శ్వమునందు కూడా అదేవిధంగా సూత్రమును కూర్చవలెను. శుకనాసముపై వేదిని నిర్మించి, దానిపై అమలసారమను కంఠమును కలిగిన కలశమును నిర్మింపవలెను. కలశమునకు స్కంధభగ్నము గాని వికరాలముగాని వుండరాదు. వేదికామానము కన్నా కలశమానము ఎక్కువగా నుండాలి.

విస్తారాద్ద్విగుణం ద్వారం కర్తవ్యం తు సుశోభనమ్ ।
ఉదుంబరౌ తదూర్ధ్వం చ న్యసేచ్ఛాఖాం సుమంగలైః ॥19॥

ఆలయద్వారం వెడల్పు ఎంత వుండునో దానికి రెట్టింపు ఎత్తు వుండాలి. ద్వార పైభాగమును సుందరములు, మంగళకరములు అయిన ఉదుంబర కొయ్యలతో అందంగా నిర్మించాలి.

ద్వారస్య తు చతుర్థాంశో కార్యౌ చండప్రచండకౌ ।
విష్వక్సేనో వత్సదండో శాఖార్ధోదుంబరే శ్రియమ్ ॥20॥

దిగ్గజైః స్నాప్యమానాం తాం ఘటైః సాబ్జాం సురూపికామ్ ।
ప్రాసాదస్య చతుర్థాంశైః ప్రాకారస్యోచ్ఛ్రయో భవేత్ ॥21॥

ద్వారముయొక్క నాల్గవ భాగమున చండుడు, ప్రచండుడు, విష్వక్సేనుడు, వత్సదండుడు అను నలుగురు ద్వారపాలకుల మూర్తులను ఏర్పరచవలెను. ఉదుంబరశాఖ సగభాగమున సుందరమగు లక్ష్మీదేవి విగ్రహమును నిర్మింప చేయవలెను. ఆ విగ్రహము చేతిలో కమలములుండి ఏనుగుల చేత ఘటములతో స్నానము చేయించు చున్నట్లు వుండవలెను. ఆలయము ఎత్తులో ప్రాకారపుఎత్తు నాలుగవవంతు వుండాలి.

ప్రాసాదాత్పాదహీనం తు గోపురస్యోచ్ఛ్రయో భవేత్ ।
పంచహస్తస్య దేవస్య ఏకహస్తా తు పీఠికా ॥22॥

గోపురముయొక్క ఎత్తు ప్రాసాదపు ఎత్తుకన్నా ఒక పాదము తక్కువగా వుండాలి. దేవతావిగ్రహము అయిదు హస్తములు విగ్రహమయినచో దాని పీఠిక ఒక హస్తము వుండాలి.

గారుడం మండపం చాగ్రే ఏకం భౌమాదిధామ చ ।
కుర్యాద్ద్విప్రతిమాయామం దిక్షు చాష్టాసు చోపరి ॥23॥

పూర్వే వరాహం దక్షే చ నృసింహం శ్రీధరం జలే ।
ఉత్తరే తు హయగ్రీవమాగ్నేయ్యాం జామదగ్న్యకమ్ ॥24॥

నైర్‌ఋత్యాం రామకం వాయౌ వామనం వాసుదేవకమ్ ।
ఈశే ప్రాసాదరచనా దేయా వస్వర్కకాదిభిః ॥25॥

ద్వారస్య చాష్టమాద్యాంశం త్యక్త్వా వేధో న దోషభాక్ ॥26॥

విష్ణ్వాలయము ఎదుట ఒక గరుడమంటపమును, భౌమాది ధామమును నిర్మించవలెను. (ఆలయ) పైభాగమున ఎనిమిది దిక్కులందు అవతారమూర్తులను నిలుపవలెను. తూర్పున వరాహమూర్తిని, దక్షిణమున నృసింహమూర్తిని, పశ్చిమమున శ్రీధరమూర్తిని, ఉత్తరమున హయగ్రీవమూర్తిని, ఆగ్నేయమున పరశురాముని, నైఋతిదిక్కున శ్రీరాముని, వాయువ్యమున వామనుని, ఈశాన్యమున వాసుదేవుని మూర్తులతో దేవాలయమును అలంకరించాలి. ఆలయనిర్మాణము ఎనిమిది, పండ్రెండు మొదలగు సరిసంఖ్యల స్తంభములతో నిర్మించాలి. ద్వారమునకు అష్టమాద్యంశాలు మినహా వేధచే ఎటువంటి దోషములుండవు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాసాదలక్షణకథనం నామ ద్విచత్వారింశోఽధ్యాయః ॥42॥

అగ్నిమహాపురాణంలో ప్రాసాదలక్షణకథనమనే నలభై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రిచత్వారింశోఽధ్యాయః - నలబై మూడవ అధ్యాయం

ప్రాసాదదేవతాస్థాపన - భూతశాంత్యాది కథనమ్

ప్రాసాదదేవతాస్థాపన - భూతశాంత్యాది కథనం

హయగ్రీవ ఉవాచ - హయగ్రీవుడు చెప్పసాగాడు

ప్రాసాదే దేవతాః స్థాప్యా వక్ష్యే బ్రహ్మన్ శృణుష్వ మే ।
పంచాయతనమధ్యే తు వాసుదేవం నివేశయేత్ ॥1॥

వామనం నృహరిం చాశ్వశీర్షం తద్వచ్చ శూకరమ్ ।
ఆగ్నేయే నైర్ఋతే చైవ వాయవ్యే చేశగోచరే ॥2॥

ఓ బ్రహ్మదేవా! ఆలయములలో స్థాపింపదగిన దేవతలను గూర్చి చెప్పెదను వినుము. పంచాయతన దేవాలయమధ్యనున్న ప్రధానాలయములో వాసుదేవుని స్థాపించాలి. మిగిలిన నాలుగు ఆలయములలో ఆగ్నేయాలయములో వామనుని, నైర్ఋత్యాలయములో నరసింహుని, వాయవ్యాలయములో హయగ్రీవుని, ఈశాన్యాలయములో వరాహమూర్తిని స్థాపించాలి.

అథ నారాయణం మధ్యే హ్యాగ్నేయ్యామంబికాం న్యసేత్ ।
నైర్ఋత్యాం భాస్కరం వాయౌ బ్రహ్మాణం లింగమీశకే ॥3॥

అథవా రుద్రరూపం తు అథవా నవధామసు ।

లేదా మధ్యలో నారాయణుని స్థాపించినచో ఆగ్నేయమున దుర్గాదేవిని, నైరుతిలో సూర్యుని, వాయువ్యమున బ్రహ్మను, ఈశాన్యమున లింగరూపునిగా ఈశ్వరుని స్థాపించాలి. లేదా ఈశాన్యమున రుద్రమూర్తిని లేదా స్థాపించాలి.

వాసుదేవం న్యసేన్మధ్యే పూర్వాదౌ రామరామకాన్ ॥4॥

ఇంద్రాదీన్ లోకపాలాంశ్చ అథవా నవధామసు ।
పంచాయతనకం కుర్యాన్మధ్యే తు పురుషోత్తమమ్ ॥5॥

లక్ష్మీవైశ్రవణౌ పూర్వే దక్షే మాతృగణం న్యసేత్ ।
స్కందం గణేశమీశానం సూర్యాదీన్ పశ్చిమే గ్రహాన్ ॥6॥

ఉత్తరే దశ మత్స్యాదీన్ ఆగ్నేయ్యాం చండికాం తథా ।
నైర్ఋత్యామంబికాం స్థాప్య వాయవ్యే తు సరస్వతీమ్ ॥7॥

పద్మామైశే వాసుదేవం మధ్యే నారాయణం చ వా ।
త్రయోదశాలయే మధ్యే విశ్వరూపం న్యసేద్ధరిమ్ ॥8॥
పూర్వాదౌ కేశవాదీన్వా అన్యధామస్వయం హరిః ।

వాసుదేవుని ఆలయమును మధ్యలో నిర్మించదలచినచో స్థాపించి పూర్వాది దిక్కులలో రామబలరామాదులను గాని, ఇంద్రాది దిక్పాలకులను గాని స్థాపించాలి. తొమ్మిది దేవాలయ సముదాయమును నిర్మించదలచినచో మధ్యనున్న ఆలయమున పురుషోత్తముని స్థాపించి, తూర్పున లక్ష్మీ కుబేరులను, దక్షిణమున మాతృకాగణమును స్కంద, గణేశ, శివులను, పశ్చిమమున సూర్యాది గ్రహములను, ఉత్తరదిక్కున మత్స్యాది అవతారమూర్తులను, ఆగ్నేయమున చండిని, నైఋతిలో అంబికను, వాయువ్యమున సరస్వతిని, ఈశాన్యమున లక్ష్మిని స్థాపించాలి. మధ్యభాగమున వాసుదేవుని లేదా నారాయణుని స్థాపించాలి. పదమూడు దేవాలయ సముదాయమున మధ్యలో విశ్వరూపుడగు మహావిష్ణువును స్థాపించాలి. పూర్వాది దిక్కులలో కేశవాద్యవతారమూర్తులను స్థాపించి నడుమ సాక్షాత్ శ్రీహరిని స్థాపించాలి.

మృణ్మయీ దారుఘటితా లోహజా రత్నజా తథా ॥9॥
శైలజా గంధజా చైవ కౌసుమీ సప్తధా స్మృతా ।

కౌసుమీ గంధజా చైవ మృన్మయీ ప్రతిమా తథా ॥10॥

తత్కాలపూజితాశ్చైతాః సర్వకామఫలప్రదాః ।

భగవత్ప్రతిమలను మట్టి, కొయ్య, లోహము, రత్నములు, శిలలు, చందనము, పుష్పములు వంటి ఏడు ద్రవ్యములతో నిర్మించవచ్చు. కుసుమములు, గంధము, మట్టితో చేసిన ప్రతిమలు తత్కాలపూజలో వుపయోగించాలి. ఇవి సర్వాభీష్టసిద్ధిప్రదములు.

అథ శైలమయీం వక్ష్యే శిలా యత్ర చ గృహ్యతే ॥11॥

పర్వతానామభావే చ గృహ్ణీయాద్భూగతాం శిలామ్ ।
పాండురా హ్యరుణా పీతా కృష్ణా శస్తా తు వర్ణినామ్ ॥12॥

న యదా లభ్యతే సమ్యగ్వర్ణినాం వర్ణతః శిలా ।
వర్ణాద్యాపాదనం తత్ర జుహుయాత్సింహవిద్యయా ॥13॥

తరువాత శిలాప్రతిమలను గురించి చెప్పెదను. శిలలకు పర్వతములు లేని పక్షమున భూమిలో లభించు శిలలను సంగ్రహించవలెను. ప్రతిమలను తెల్లని, ఎర్రని, పచ్చని, నల్లని రంగుశిలలు శ్రేష్ఠమైనవి. తగిన రంగుగల శిల లభించనిచో ఆ లోపమును తీర్చుటకు నారసింహ మంత్రముతో (సింహవిద్య) హోమం చేయవలెను.

శిలాయాం శుక్లరేఖాగ్ర్యా కృష్ణాగ్ర్యా సింహహోమతః ।
కాంస్యఘంటానినాదా స్యాత్పుంల్లింగా విస్ఫులింగకా ॥14॥

తెల్లని లేదా నల్లని చారలు గల నరసింహహోమము చేసిన తరువాత శిలను కొట్టినచో కంచు ఘంటధ్వని వినిపించినా, ఛేదించినపుడు అగ్నికణములు వచ్చినా దానిని పుంశిలగా గుర్తించాలి.

తన్మందలక్షణా స్త్రీ స్యాద్రూపాభావాన్నపుంసకా ।
దృశ్యతే మండలం యస్యాం సగర్భా తాం వివర్జయేత్ ॥15॥

ఈ లక్షణములు తక్కువస్థాయిలో వున్న శిలను స్త్రీశిలగాను, ఈ లక్షణములు బొత్తిగా లేని శిలను నపుంసక శిలగాను గుర్తించాలి. మండలము లేదా గుండ్రని గురుతులున్న శిలను సగర్భశిలగా భావించి దానిని ప్రతిమా నిర్మాణమునకు వర్జించాలి.

ప్రతిమార్థం ధనం దత్త్వా వనయాగం సమాచరేత్ ।
తత్ర ఖాత్వోపలిప్యాథ మండపే తు హరిం యజేత్ ॥16॥

ప్రతిమను నిర్మించుటకు వనమునకు వెళ్ళి, ధనము నిచ్చి వనయాగము ఆరంభించాలి. అచట ఒక కుండమును త్రవ్వి దానిని అలికి, మండపముపై విష్ణువును పూజించాలి.

బలిం దత్త్వా కర్మశస్త్రం టంకాదికమథార్చయేత్ ।
హుత్వాథ శాలితోయేన అస్త్రేణ ప్రోక్షయేచ్ఛిలామ్ ॥17॥

విష్ణువుకు బలిని సమర్పించి ప్రతిమా నిర్మాణమునకుపకరించు టంకాది ఉపకరణములను పూజించాలి. హోమం చేసిన తరువాత బియ్యపునీటితో అస్త్రమంత్రము (అస్త్రాయ ఫట్) నుచ్చరించుచు శిలను ప్రోక్షణము చేయాలి.

రక్షాం కృత్వా నృసింహేన మూలమంత్రేణ పూజయేత్ ।
హుత్వా పూర్ణాహుతిం దద్యాత్తతో భూతబలిం గురుః ॥18॥

నరసింహమూల మంత్రముతో దానిని సంరక్షణముచేసి పూర్ణాహూతిని సమర్పించిన పిమ్మట ఆచార్యుడు భూతబలిప్రదానం చేయుచూ ఇట్లు పలకాలి.

అత్ర యే సంస్థితాః సత్త్వా యాతుధానాశ్చ గుహ్యకాః ।
సిద్ధాదయో వా యే చాన్యే తాన్సంపూజ్య క్షమాపయేత్ ॥19॥

ఆ ప్రాంతమునందు కనులకగుపడకుండా జీవించు ప్రాణులు, రాక్షసులు, యక్షులు, సిద్ధులు వంటి సర్వప్రాణులను పూజించి, ఈ క్రింది విధంగా క్షమను కోరవలెను.

ప్రతిబింబార్థమస్మాకం యాత్రైషా కేశవాజ్ఞయా ।
విష్ణ్వర్థం యద్భవేత్కార్యం యుష్మాకమపి తద్భవేత్ ॥20॥

అనేన బలిదానేన ప్రీతా భవత సర్వథా ।
క్షేమేణ గచ్ఛతాన్యత్ర ముక్త్వా స్థానమిదం త్వరాత్ ॥21॥

కేశవుని ఆజ్ఞచే మేము ప్రతిమల నిర్మాణమునకై ఈ యాత్రను చేపట్టినాము. శ్రీమహావిష్ణువునకై చేయు ఈ కార్యము మీ కార్యము కూడా అగును. ఈ బలిదానముతో సర్వథా సంతృప్తులై వెంటనే ఈ స్థానమును వదలి క్షేమధాయకమైన మరియొక ప్రదేశమునకు వెళ్ళుదురు గాక!" అని.

ఏవం ప్రబోధితా ముక్త్వా యాంతి తృప్తా యథాసుఖమ్ ।
శిల్పిభిశ్చ చరుం ప్రాశ్య స్వప్నమంత్రం జపేన్నిశి ॥22॥

ఇట్లు ప్రార్థించబడినవారు ప్రసన్నులై సంతోషముతో ఆ ప్రాంతమును వదలి వెళ్ళి పోవుదురు. పిమ్మట శిల్పులతో కలసి యజ్ఞచరువును భక్షించి రాత్రిసమయమున స్వప్నమంత్రము నిట్లు జపించాలి.

ఓం నమః సకలలోకాయ విష్ణవే ప్రభవిష్ణవే ।
విశ్వాయ విశ్వరూపాయ స్వప్నాధిపతయే నమః ॥23॥

ఆచక్ష్వ దేవ దేవేశ ప్రసుప్తోఽస్మి తవాంతికమ్ ।
స్వప్నే సర్వాణి కార్యాణి హృదయస్థాని తు యాని మే ॥24॥

ఓం ఓం హ్రూం ఫట్ విష్ణవే స్వాహా ।
శుభే స్వప్నే శుభం సర్వం హ్యశుభే సింహహోమతః ॥25॥

"సమస్తజీవులకు ఆశ్రయమైనవాడు, సర్వవ్యాపకుడు, సర్వస్రష్టయు, విశ్వరూపుడు, విశ్వమయుడు, స్వప్నాధిపతి అయిన శ్రీహరికి నమస్కారము. దేవదేవా! నేను నీ సమీపమున నిద్రించుచున్నాను. స్వప్న సమయమున నా హృదయమునందలి సంకల్పములన్నిటినీ యథార్థము చేయము" అని ప్రార్థించి "ఓం ఓం హ్రూం ఫట్ విష్ణవే స్వాహా" అను మంత్రమును జపించి నిదురించాలి. నిదురలో శుభస్వప్నమువచ్చిన అంతా శుభమే కలుగును అశుభస్వప్నము వచ్చిన నరసింహమంత్రముతో హోమం చేసిన దోష నివారణమగును.

ప్రాతరర్ఘ్యం శిలాయాం తు దత్త్వాస్త్రేణాస్త్రకం యజేత్ ।
కుద్దాలటంకశస్త్రాద్యం మధ్వాజ్యాక్తముఖం చరేత్ ॥26॥

ఉదయమున లేచి అస్త్రమంత్రముతో శిలపై అర్ఘ్యము నీయవలెను. పిమ్మట అస్త్రమంత్రముతో గునపము, టంకము మొదలగు వుపకరణముల ముఖములకు మధ్వాజ్యలను పూయవలెను.

ఆత్మానం చింతయేద్విష్ణుం శిల్పినం విశ్వకర్మిణమ్ ।
శస్త్రం విష్ణ్వాత్మకం దద్యాన్ముఖపృష్ఠాది దర్శయేత్ ॥27॥

ఆచార్యుడు తనను విష్ణువుగాను, శిల్పిని విశ్వకర్మగాను భావించి, విష్ణుమయములయిన శిల్పనిర్మాణ ఉపకరణముల ముందు వెనుకలను ప్రదర్శించాలి.

జితేంద్రియష్టంకహస్తః శిల్పీ తు చతురస్రకామ్ ।
శిలాం కృత్వా పిండీకార్థం కించిన్న్యూనాం తు కల్పయేత్ ॥28॥
రథే స్థాప్య సమానీయ సవస్త్రాం కారువేశ్మని ।
పూజయిత్వాథ ఘటయేత్ ప్రతిమాం స తు కర్మకృత్ ॥29॥

ఇంద్రియనిగ్రహుడైన శిల్పి టంకమును చేతబట్టి, శిలను చతరస్రముగా చేసిన తరువాత పిండికకై మరియొక శిలను అంతకన్నా చిన్నదానిని చేయవలెను. పిమ్మట వస్త్రముచే అలంకరించిన శిలను రథము పైనుంచి శిల్పశాలకు తీసుకొనివచ్చి మరల దానికి పూజ చేయవలెను. తరువాత శిల్పి ఆ ప్రతిమను తయారు చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాసాదదేవతాస్థాపన-భూతశాంత్యాదికథనం నామ త్రిచత్వారింశోఽధ్యాయః ॥43॥

అగ్నిమహాపురాణంలో ప్రాసాదదేవతాస్థాపన - భూతశాంత్యాదికథనమనే నలభై మూడవ అధ్యాయం సమాప్తం.

చతుశ్చత్వారింశో೭ధ్యాయః - నలబై నాలుగవ అధ్యాయం

వాసుదేవాది ప్రతిమానాం లక్షణాని - వాసుదేవాది ప్రతిమాలక్షణములు

హయగ్రీవ ఉవాచ - హయగ్రీవుడు చెప్పసాగాడు.

వాసుదేవాదిప్రతిమాలక్షణం ప్రవదామి తే ।
ప్రాసాదస్యోత్తరే పూర్వముఖీం వా చోత్తరాననమ్ ॥1॥

సంస్థాప్య పూజ్య చ బలిం దత్త్వాథో మధ్యసూత్రకమ్ ।
శిలాం శిల్పీ తు నవధా విభజ్య నవమం శకే ॥2॥

సూర్యభక్తే శిలాయాం తు భాగం స్వాంగులముచ్యతే ।
ద్వ్యంగులం గోలకం నామ్నా కలానేత్రం తదుచ్యతే ॥3॥

ఇపుడు వాసుదేవాది ప్రతిమాలక్షణములను చెప్పెదను వినుము. ఆలయమున పూర్వాభిముఖముగా గాని, ఉత్తరాభిముఖముగా గాని శిలను వుంచి, పూజించి, బలిని సమర్పించి, శిల్పి శిలను మధ్యసూత్రముతో తొమ్మిది భాగములుగా విభజించవలెను. తొమ్మిదవభాగమును గూడా పండ్రెండు భాగములుగా విభజించిన ఒక్కొక్క భాగము (అంగుళము) స్వాంగుళమనబడును. అటువంటి రెండు స్వాంగుళములకు 'గోలకము' లేదా 'కలానేత్ర'ము అని పేరు.

భాగమేకం త్రిధా కృత్వా పార్ష్ణిభాగం ప్రకల్పయేత్ ।
భాగమేకం తథా జానౌ గ్రీవాయాం భాగమేవ చ ॥4॥

(పైన చెప్పిన తొమ్మిది భాగములలో) ఒక భాగమును మూడు భాగములుగా విభజించి దానితో సీలమండలము (పార్ష్ణి) చేయవలెను. మరియొక భాగమును మోకాలు కొరకు, మరియొక భాగము కంఠము కొరకు కేటాయించు కోవాలి.

ముకుటం తాలమాత్రం స్యాత్ తాలమాత్రం తథా ముఖమ్ ।
తాలేనైకేన కంఠం తు తాలేన హృదయం తథా ॥5॥

ముకుటమునకు ఒక జానెడు, ముఖమునకు ఒక జానెడు కంఠమునకు ఒక జానెడు, హృదయమునకై ఒక జానెడు వుంచవలెను.

నాభిమేఢ్రాంతరం తాలం ద్వితాలావూరుకౌ తథా ।
తాలద్వయేన జంఘాం స్యాత్ సూత్రాణి శ్రుణు సాంప్రతమ్ ॥6॥

నాభికిని లింగమునకు మధ్య ఒక జానెడు దూరము, తొడలు రెండు జానలు, కాళ్లకు రెండు జానలు కేటాయించాలి. ఇపుడు సూత్రముల కొలతలను వినుము.

కార్యం సూత్రద్వయం పాదే జంఘామధ్యే తథాపరమ్ ।
జానౌ సూత్రద్వయం కార్యమూరూమధ్యే తథాపరమ్ ॥7॥

మేఢ్రే తథాపరం కార్యం కట్యాం సూత్రం తథాపరమ్ ।
మేఖలాబంధసిద్ధ్యర్థం నాభ్యాం చైవాపరం తథా ॥8॥

హృదయే చ తథా కార్యం కంఠే సూత్రద్వయం తథా ।
లలాటే చాపరం కార్యం మస్తకే చ తథా పరమ్ ॥9॥

పాదములపై రెండు సూత్రములు, కాళ్లపై రెండు సూత్రములు, మోకాళ్లపై రెండు సూత్రములు, రెండు తొడలపై రెండు సూత్రములు, మేఢ్రముపై ఒక సూత్రము, కటిప్రదేశముపై ఒక సూత్రము, మేఖలాబంధ సిద్ధికై నాభిపై మరియొక సూత్రమును ఉపయోగించాలి. అట్లే హృదయమునందు, కంఠమునందు రెండు రెండు సూత్రములను, లలాటముపైనను శిరస్సుపైనను రెండేసి సూత్రములు ఉపయోగించాలి.

ముకుటోపరి కర్తవ్యం సూత్రమేకం విచక్షణైః ।
సూత్రాణ్యూర్ధ్వం ప్రదేయాని సప్తైవ కమలోద్భవ ॥10॥

ఓ బ్రహ్మదేవా! సూక్ష్మమెరిగినవాడు ముకుటమునకై ఒక సూత్రమును, పైభాగమునకు ఏడు సూత్రములను మాత్రమే కేటాయించాలి.

కక్షాత్రికాంతరేణైవ షట్ సూత్రాణి ప్రదాపయేత్ ।
మధ్యసూత్రం తు సంత్యజ్య సూత్రాణ్యేవ నివేదయేత్ ॥11॥

ఆరు సూత్రములను మూడు కక్షల అంతరముచే వుంచవలెను. మధ్యసూత్రమును వదలిపెట్టి కేవలసూత్రములను మాత్రమే ఉపయోగించాలి.

లలాటం నాసికా వక్త్రం కర్తవ్యం చతురంగులమ్ ।
గ్రీవాకర్ణౌ తు కర్తవ్యావాయామాచ్చతురంగులమ్ ॥12॥

లలాట, నాసిక, ముఖముల విస్తారము లేదా వెడల్పు నాలుగంగుళములు వుండాలి. కంఠము మరియు చెవుల విస్తారము కూడా నాలుగంగుళములే వుండాలి.

ద్వ్యంగులే హనుకే కార్యే విస్తారచ్చిబుకం తథా ।
అష్టాంగులం లలాటం తు విస్తారేణ ప్రకీర్తితమ్ ॥13॥

రెండు పక్కల చెక్కిళ్ళు మరియు బుగ్గల వెడల్పు కూడా రెండేసి అంగుళములే వుండాలి. లలాట విస్తారము ఎనిమిది అంగుళములు వుండాలి.

పరేణ ద్వ్యంగులౌ శంకౌ కర్తవ్యావలకాన్వితౌ ।
చతురంగులమాఖ్యాతమంతరం కర్ణనేత్రయోః ॥14॥

రెండుప్రక్కల నున్న ముంగురులతో కూడిన కణతలు రెండంగుళముల వెడల్పు వుండాలి. కళ్ళకు చెవులకు నడుమ నాలుగు అంగుళముల ఎడమ వుండాలి.

ద్వ్యంగులౌ పృథకౌ కర్ణౌ కర్ణాపాంగార్ధపంచమే ।
భ్రూసమేన తు సూత్రేణ కర్ణస్రోతః ప్రకీర్తితమ్ ॥15॥

చెవులు రెండంగుళముల మందముండవలెను. కర్ణవివరములు కనుబొమ్మలకు సమానముగా నున్న సూత్రముతో నుండాలి.

విద్ధం షడంగులం కర్ణమవిద్ధం చతురంగులమ్ ।
చిబుకేన సమం విద్ధమవిద్ధం వా షడంగులమ్ ॥16॥

కుట్టిన (గ్రుచ్చిన) చెవులు ఆరు అంగుళములు, కుట్టనివి ఆరు అంగుళములు వుండాలి. కుట్టిన లేదా కుట్టని చెవులు బుగ్గతో సమానంగా ఆరు అంగుళములు వుండాలి.

గంధపాత్రం తథావర్తం శష్కులీం కల్పయేత్తథా ।
అంగులేనాధరః కార్యస్తస్యార్ధేనోత్తరాధరః ॥17॥

అటులనే గంధపాత్రను, ఆవర్తమును, చెవిరంధ్రమును కూడా నిర్మించవలెను. క్రింది పెదవి ఒక అంగుళము, పైపెదవి అర్ధ అంగుళం వుండాలి.

అర్ధాంగులం తథా నేత్రం వక్త్రం తు చతురంగులమ్ ।
ఆయామేన తు వైపల్యాత్సార్ధమంగలముచ్యతే ॥18॥

కన్నుల వెడల్పు అర అంగుళము, ముఖము నాలుగంగుళముల వెడల్పు, నోరు వెడల్పు ఒకటిన్నర అంగుళం వుండాలి.

నాసావంశసముచ్ఛ్రాయం మూలే త్వేకాంగులం మతమ్ ।
ఉచ్ఛ్రయాద్ద్వ్యంగులం చాగ్రే కరవారోపమా స్మృతా ॥19॥

ముక్కు ఎత్తు ఒక అంగుళము, పొడవు రెండు అంగుళములు ఆకారము కరవీర కుసుమము వలెవుండాలి.

అంతరం చక్షుషోః కార్యం చతురంగులమానతః ।
ద్వ్యంగులం చాక్షికోశం చ ద్వ్యంగులం చాంతరం తయోః ॥20॥

రెండు నేత్రముల నడుమ నాలుగు అంగుళముల అంతర ముండవలెను. రెండు అంగుళములు నేత్రముల పరిధిలోకి రాగా ఇంకను రెండంగుళముల వ్యవధానం వుండును.

తారా నేత్రత్రిభాగేణ దృక్తారా పంచమాంశికా ।
త్ర్యంగులం (లో) నేత్రవిస్తారం ద్రోణీ చార్ధాంగులా మతా ॥21॥

తత్ప్రమాణా భ్రువోర్లేఖా భ్రువౌ చైవ సమే మతే ।
భ్రూమధ్యం ద్వ్యంగులం కార్యం భ్రూదైర్ఘ్య చతురంగులమ్ ॥22॥

షడ్వింశదంగులాయామం మస్తకస్య తు వేష్టనమ్ ।
మూర్తీనాం కేశవాదీనాం ద్వాత్రింశద్వేష్టనం భవేత్ ॥23॥

నేత్రములోని మూడవవంతు నల్లగ్రుడ్డు (తారా), ఐదవవంతు చిన్న నల్లగ్రుడ్డు వుండాలి. నేత్ర విస్తారము రెండు అంగుళములు, ద్రోణి అర అంగుళం వుండాలి. కనుబొమ్మల రేఖల ప్రమాణము కూడా అంతే వుండాలి. రెండు కనుబొమ్మలు ఒకే ప్రమాణమున వుండవలెను. కనుబొమ్మల మధ్య రెండు అంగుళముల విస్తారము, కనుబొమ్మల పొడవు నాలుగు అంగుళములు వుండాలి. మొత్తము శిరసుయొక్క చుట్టుకొలత ఇరువదియారు అంగుళములు వుండాలి. కేశవాదిమూర్తుల శిరసుయొక్క చుట్టుకొలత ముప్పదిరెండు అంగుళములు వుండాలి.

పంచనేత్రా త్వధోగ్రీవా విస్తారాద్వేష్టనం పునః ।
త్రిగుణం తు భవేదూర్ధ్వం విస్తృతాష్టాంగులం పునః ॥24॥

గ్రీవాత్రిగుణమాయామం గ్రీవావక్షోంతరం భవేత్ ।
స్కంధావష్టాంగులౌ కార్యౌ త్రికలావంశకౌ శుభౌ ॥25॥

అధోగ్రీవము గలిగిన మూర్తుల శిరోవేష్టనము పది అంగుళములు ఎక్కువగా వుండవచ్చును. క్రింది నుండి పైకి కంఠ(గ్రీవ)విస్తారము ఎనిమిది అంగుళములు వుండాలి. కంఠమునకును వక్షస్థలమునకు మధ్యనున్న అంతరం కంఠముకన్నా మూడురెట్లు అధికంగా నుండాలి. స్కంధములు ఎనిమిది అంగుళములు అంసలు మూడు అంగుళములు వుండాలి.

సప్తనేత్రౌ స్మృతౌ బాహూ ప్రబాహూ షోడశాంగులౌ ।
త్రికాలౌ విస్తృతౌ బాహూ ప్రబాహూ చాపి తత్సమౌ ॥26॥

బాహువులు మోచేయి వరకు పదునాలుగు అంగుళములు, (ప్రబాహువులు) పదునారు అంగుళములు, బాహువుల వెడల్పు ఆరు అంగుళములు ప్రబాహువుల వెడల్పు కూడా తత్సమానముగా వుండాలి.

బాహుదండోర్ధ్వతో జ్ఞేయః పరిణాహః కలా నవ ।
సప్తదశాంగులో మధ్యే కూర్పరోఽర్ధే చ షోడశ ॥27॥

కర్పూరస్య భవేన్నాహస్త్రిగుణః కమలోద్భవ ।
నాహః ప్రబాహుమధ్యే తు షోడశాంగుల ఉచ్యతే ॥28॥

అగ్రహస్తే పరీణాహో ద్వాదశాంగుల ఉచ్యతే ।
విస్తారేణ కరతలం కీర్తితం తు షడంగులమ్ ॥29॥

దైర్ఘ్యం సప్తాంగులం కార్యం మధ్యా పంచాంగులా మతా ।
తర్జన్యనామికా చైవ తస్మాదర్ధాంగులం వినా ॥30॥

కనిష్ఠాంగుష్ఠకౌ కార్యౌ చతురంగులసమ్మితౌ ।
ద్విపర్వోఽంగుష్ఠకః కార్యః శేషాంగుల్యస్త్రిపర్వికాః ॥31॥

బాహుదండము తిరుగుడుపై నుండి తొమ్మిది కలలు లేదా పదునేడు అంగుళములు వుండాలి. బాహుమధ్యమున కూర్పరం (మోచేయి) వుండును. కూర్పరము తిరుగుడు పదునాలుగు అంగుళములు, ప్రబాహు మధ్యమున దాని విస్తారము పదునారు అంగుళములు, చేతి అగ్రభాగపు విస్తారము పండ్రెండు అంగుళములు, దాని మధ్య అరచేతి విస్తారము ఆరుఅంగుళములు, అరచేతి వెడెల్పు ఏడు అంగుళములు, మధ్యవేలు పొడవు అయిదు అంగుళములు, తర్జనీ, అనామికల పొడవు దానికంటె అర అంగుళము తక్కువగా వుండాలి. కనిష్ఠికా, అంగుష్ఠముల పొడవు నాలుగు అంగుళములు, బొటనవ్రేలికి రెండు కణపులు మిగిలిన వాటికి మూడేసి కణుపులు ఏర్పరచాలి.

సర్వాసాం పర్వణోఽర్ధేన నఖమానం విధీయతే ।
వక్షసో యత్ప్రమాణం తు జఠరం తత్ప్రమాణతః ॥32॥

గోళ్ళ పొడవు ఒక కణుపు పొడవులో సగము వుండాలి. వక్షస్థలమెంత వున్నదో పొట్టయు అంతే వుండాలి.

అంగులైకా భవేన్నాభిర్వేధేన చ ప్రమాణతః ।
తతో మేఢ్రాంతరం కార్యం తాలమాత్రం ప్రమాణతః ॥33॥

నాభి రంధ్రము ఒక అంగుళం వుండాలి. దానికి తగినట్లు లోతు వుండవలెను. నాభినుండి లింగము వరకు జానెడు దూరము వుండాలి.

నాభిమధ్యే పరీణాహో ద్విచత్వారింశదంగులైః ।
అంతరం స్తనయోః కార్యం తాలమాత్రం ప్రమాణతః ॥34॥

ఉదరము తిరుగుడు (చుట్టుకొలత) నలుబది రెండు అంగుళములు, స్తనముల మధ్యభాగం జానెడు ప్రమాణముండాలి.

చూచుకౌ యవమానౌ తు మండలం ద్విపదం భవేత్ ।
చతుష్షష్ట్యంగులం కార్యం వేష్టనం వక్షసః స్ఫుటమ్ ॥35॥

స్తనాగ్రములు యవప్రమాణముతోను, స్తనముల తిరుగుడు రెండు పదములు వుండాలి. వక్షఃస్థలము యొక్క చుట్టుకొలత స్పష్టముగా అరువది నాలుగు అంగుళములు వుండాలి.

చతుర్ముఖం చ తదధో వేష్టనం పరికీర్తితమ్ ।
పరిణాహస్తథా కట్యాశ్చతుష్పంచదశాంగులైః ॥36॥

దానికి క్రింద నాలుగువైపులా వున్నది వేష్టనమని చెప్పబడినది. నడుము యొక్క చుట్టు కొలత ఏబది నాలుగు అంగుళములు వుండాలి.

విస్తారశ్చోరుమూలే తు ప్రోచ్యతే ద్వాదశాంగులైః ।
తస్మాదభ్యధికం మధ్యే తతో నిమ్నతరం క్రమాత్ ॥37॥

ఊరు మూలముల విస్తారము పండ్రెండు అంగుళములు వుండాలి. తరువాత ఊరువుల మధ్యభాగ విస్తారము అధికముగా వుండవలెను. మధ్యభాగము నుండి క్రిందికి విస్తారము క్రమముగా తగ్గవలెను.

విస్తృతాష్టాంగులం జాను త్రిగుణా పరిణాహతః ।
జంఘామధ్యే తు విస్తారః సప్తాంగుల ఉదాహృతః ॥38॥

మోకాళ్ల విస్తారము ఎనిమిది అంగుళములు, వాటి క్రింద పిక్కల విస్తారము మూడు రెట్లు వుండాలి. పిక్కల మధ్యభాగవిస్తారము ఏడు అంగుళములు వుండాలి.

త్రిగుణః పరిధిశ్చాస్య జంఘాగ్రం పంచ విస్తరాత్ ।
త్రిగుణః పరిధిశ్చాస్య పాదౌ తాలప్రమాణకౌ ॥39॥

దాని తిరుగుడు మూడు రెట్లుండవలెను. పిక్కల అగ్రభాగ విస్తారము అయిదు అంగుళములు, దాని తిరుగుడు మూడురెట్లు, పాదములు జానెడేసి పొడుగు వుండాలి.

ఆయామాదుత్థితౌ పాదౌ చతురంగులమేవ చ ।
గుల్ఫాత్పూర్వం తు కర్తవ్యం ప్రమాణాచ్చతురంగులమ్ ॥40॥

పాదముల ఎత్తు నాలుగు అంగుళములు, మరియు మడమల ముందు భాగం కూడా నాలుగు అంగుళములు వుండాలి.

త్రికలం విస్తృతౌ పాదౌ త్ర్యంగులో గుహ్యకః స్మృతః ।
పంచాంగులస్య నాహోఽస్య దీర్ఘా తద్వత్ప్రదేశినీ ॥41॥

అష్టమాష్టాంశమతో న్యూనాః శేషాంగుల్యః క్రమేణ తు ।
సపాదాంగులముత్సేధమంగుష్ఠస్య ప్రకీర్తితమ్ ॥42॥

తదేవ ద్విగుణం కార్యమంగుష్ఠస్య నఖం తథా ।
అర్ధాంగులం తథాన్యాసాం క్రమాన్న్యూనం తు కారయేత్ ॥43॥

పాదముల విస్తారము ఆరు అంగుళములు, గుహ్యకము మూడు అంగళములు. పంజా అయిదు అంగుళములు, పాదముల బొటనవ్రేలు వెడల్పుగా నుండాలి. మిగిలిన వ్రేళ్ళ మధ్యభాగవిస్తారము క్రమముగా మొదటి వ్రేలు ఎనిమిదవభాగము తక్కువగా వుండాలి. బొటనవ్రేలు ఎత్తు ఒకటిన్నర అంగుళం వుండాలి. దీని గోరు ప్రమాణము మిగిలిన వ్రేళ్ళ ప్రమాణముకంటే రెట్టింపు వుండవలెను. రెండవ వ్రేలి గోరు విస్తారము అర అంగుళము, ఇతర వ్రేలిగోళ్ళ విస్తారము కొంచెము కొంచెము తక్కువగా వుంచాలి.

త్ర్యంగులౌ వృషణౌ కార్యౌ మేఢ్రం తు చతురంగులమ్ ।
పరిణాహోఽత్ర కోషాగ్రం కర్తవ్యం చతురంగులమ్ ॥44॥

అండకోశములు రెండును మూడంగుళముల పొడవు, లింగము నాలుగు అంగుళములు వుండాలి. దాని పైభాగము నాలుగు అంగుళములు వుండాలి.

షడుంగులపరిణాహౌ వృషణౌ పరికీర్తితౌ ।
ప్రతిమా భూషణాఢ్యా స్యాదేతదుద్దేశలక్షణమ్ ॥45॥

అండకోశముల చుట్టుకొలత ఆరు అంగుళములు వుండవలెను. దేవతాప్రతిమను సకల ఆభరణములతో అలంకరించాలి. ఇదియే విగ్రహములయొక్క సంక్షిప్త లక్షణము.

అనయైవ దిశా కార్యం లోకే దృష్ట్వా తు లక్షణమ్ ।
దక్షిణే తు కరే చక్రమధస్తాత్ పద్మమేవ చ ॥46॥

వామే శంఖం గదాధస్తాద్వాసుదేవస్య లక్షణాత్ ।
శ్రీపుష్టీ చాపి కర్తవ్యా పద్మవీణాకరాన్వితే ॥47॥

ఇదే విధంగా లోకరీతి ననుసరించి లక్షణములను చేయవచ్చును. పై కుడిచేతిలో చక్రము, క్రింది కుడిచేతిలో పద్మము, పై ఎడమచేతిలో శంఖము, క్రిందిచేతిలో గద వుంచవలెను. ఇవి వాసుదేవుని (కృష్ణుని) లక్షణములు. భగవంతుని సమీపమున పద్మమును ధరించిన లక్ష్మిని, వీణను ధరించిన పుష్టిని వుంచాలి.


ఊరుమాత్రోచ్ఛ్రితాయామే మాలావిద్యాధరౌ తథా ।
ప్రభామండలసంస్థౌ తౌ ప్రభా హస్త్యాదిభూషణా ॥48॥

పద్మాభం పాదపీఠం తు ప్రతిమాస్వేవమాచరేత్ ॥49॥

ఈ విగ్రహముల ఎత్తు భగవత్ప్రతిమ తొడలవరకు మాత్రమే వుండవలెను. ప్రభామండలములందు మాలాధర, విద్యాధర విగ్రహములు కూడా స్థాపించాలి. ప్రభలను ఏనుగు మొదలైన వాటితో అలంకరించవలెను. భగవచ్చరణముల క్రింది పాదపీఠమును పద్మాకారమున నిర్మించాలి. ఈవిధంగా ప్రతిమలను ఈ లక్షణములతో నిర్మింపచేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వాసుదేవాది ప్రతిమాలక్షణం నామ చతుశ్చత్వారింశోఽధ్యాయః ॥44॥

అగ్నిమహాపురాణంలో వాసుదేవాదిప్రతిమాలక్షణమనే నలభై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచచత్వారింశోऽధ్యాయః – నలబై అయిదవ అధ్యాయం

పిండికాది లక్షణమ్ – పిండికాది లక్షణం

హయగ్రీవ ఉవాచ – హయగ్రీవుడు చెప్పసాగాడు.

పిండికాలక్షణం వక్ష్యే దైర్ఘ్యేణ ప్రతిమా సమా ।
ఉచ్ఛ్రాయః ప్రతిమార్ధం తు చతుష్షష్టిపుటాం చ తామ్ ॥1॥

త్యక్త్వా పంక్తిద్వయం చాధస్తదూర్ధ్వం యత్తు కోష్ఠకమ్ ।
సమంతాదుభయోః పార్శ్వే అంతఃస్థం పరిమార్జయేత్ ॥2॥

బ్రహ్మదేవా! ప్రతిమతో సమానమైన పొడవు ప్రతిమలో సగము ఎత్తు కలిగిన పిండిక లక్షణమును చెప్పెదను వినుము. పిండికకు అరువది నాలుగు కోష్ఠములు ఏర్పరచాలి. దానిలో క్రింది రెండు పంక్తులు విడిచి, పైనున్న కోష్ఠము నాలుగు వైపులందు, రెండు పార్శ్వములందు లోపలి నుండి తుడిచివేయాలి.

ఊర్ధ్వం పంక్తిద్వయం త్యక్త్వా అధస్తాద్యత్తు కోష్ఠకమ్ ।
అంతఃసమ్మార్జయేద్యత్నాత్పార్శ్వయోరుభయోః సమమ్ ॥3॥

అట్లే పై రెండు పంక్తులు విడిచి దాని క్రిందనున్న కోష్ఠమును లోపలినుండి తుడిచివేయాలి. ఈ విధంగా చేసిన రెండు పార్శ్వములు సమానములవుతాయి.

తయోర్మధ్యగతౌ తత్ర చతుష్కౌ మార్జయేత్తతః ।
చతుర్ధా భాజయిత్వా తు ఊర్ధ్వం పంక్తిద్వయం బుధః ॥4॥

మేఖలా భాగమాత్రా స్యాత్ ఖాతం తస్యార్ధమానతః ।
భాగం భాగం పరిత్యజ్య పార్శ్వయోరుభయోః సమమ్ ॥5॥

రెండు పార్శ్వముల మధ్యనున్న రెండు చతుష్కములను కూడా తుడిచివేయాలి. పిమ్మట దానిని నాలుగు భాగములుగా విభజించి పై రెండు పంక్తులను మేఖలగా గ్రహించి, దాని ప్రమాణములో సగము అర్ధభాగమున గోతిని త్రవ్వవలెను. రెండు పార్శ్వభాగములందులి ఒక్కొక్క భాగమును సమానముగ వదలిపెట్టాలి.

దత్త్వా చైకం పదం బాహ్యే ప్రణాలం ఖాతం కారయేద్బుధః ।
త్రిభాగేణ చ భాగస్యాగ్రే స్యాత్తోయవినిర్గమః ॥6॥

నానాప్రకారభేదేన భద్రేయం పిండికా శుభా ॥7॥

మూడు భాగములలోని ఒక భాగమున నీరు ముందుకు పోవుటకు మార్గము నేర్పరచాలి. అనేక విధ భేదములు గలిగిన మంగళకరమైన ఈ పిండికను 'భద్రా' అని వ్యవహరిస్తారు.

అష్టతాలా తు కర్తవ్యా దేవో లక్ష్మీస్తథా స్త్రియః ॥7॥

భ్రువౌ యవాధికే కార్యే యవహీనా తు నాసికా ।
గోలకేనాధికం వక్త్రమూర్ధ్వం తిర్యగ్వివర్జితమ్ ॥8॥

లక్ష్మీ మరియు ఇతర స్త్రీదేవతాప్రతిమలు ఎనిమిది జాన(తాల)లు వుండాలి. రెండు కనుబొమ్మలు నాసిక కన్నా ఒక యవ ఎక్కువగా వుండవలెను. ముఖము నిలువుగా, వంకర టింకర లేకుండా, గోలకము కన్నా పెద్దదిగా నుండాలి.

ఆయనే నయనే కార్యే త్రిభాగైర్యవైస్త్రిభిః ।
తదర్ధేన తు వైపుల్యం నేత్రయోః పరికల్పయేత్ ॥9॥

కన్నులు విశాలముగా మూడు పావు యవల ప్రమాణముతో వుండవలెను. వాటి వెడల్పు పై కొలతలో సగము వుండాలి.

కర్ణపాశోకధికః కార్యః సృక్కణీ సమసూత్రతః ।
నమ్రం కలావిహీనం తు కుర్యాద్వంశద్వయం తథా ॥10॥

చెవులు అందముగాను పెదవుల కొనలపై సాగు సూత్రమునకు సమానముగా వుండాలి. రెండు స్కంధములు కొంచెము వంగి ఒక కళ తక్కువగా వుండునట్లు చూడాలి.

గ్రీవా సార్ధకలా కార్యా తద్విస్తారోపశోభితా ।
నేత్రం వినా తు విస్తారౌ ఊరూ జానూ చ పిండికా ।
అంఘ్రిపృష్ఠౌ స్ఫిచౌ కట్యాం యథాయోగం ప్రకల్పయేత్ ॥11॥

గ్రీవము (మెడ) ఒకటిన్నర కళల పొడవు, అంతే వెడల్పు వుండవలెను. ఊరువులు, మోకాళ్ళ చిప్పలు, పిండకా, పాదములు, నితంబము, కటి మొదలైన భాగముల విస్తారము యథాయోగ్యం వుండాలి.

సప్తాంశోనాస్తథాంగుల్యో దీర్ఘవిష్కంభనాహతః ॥12॥

పైన పేర్కొన్న అవయవముల కొలతలలో ఏడవభాగమంత ప్రమాణముతో చేతివ్రేళ్ళు వుండాలి.

నేత్రైకవర్జితాయామా జంఘోరుశ్చ తథా కటిః ।
మధ్యపార్శ్వం చ తద్వృత్తం ఘనం పీనం కుచద్వయమ్ ॥13॥

పిక్కలు, తొడలు, కటి, వీటి పొడవు క్రమముగా పెద్దవిగా బలసి వుండాలి. స్తనములు జానెడు వుండాలి.

తాలమాత్రౌ స్తనౌ కార్యౌ కటిః సార్ధకలాధికా ।
లక్ష్మ శేషం పురావత్స్యాద్దక్షిణే చాంబుజం కరే ॥14॥

వామే బిల్వం స్త్రియౌ పార్శ్వే శుభే చామరహస్తకే ।
దీర్ఘఘోణస్తు గరుడశ్చక్రాంగాద్యానథో వదే ॥15॥

కటిప్రదేశము స్తనముల కన్నా ఒకటిన్నర కళలు పెద్దవిగా వుండాలి. మిగిలిన చిహ్నములన్నియు వెనుకటి వలెనే వుండవలెను. లక్ష్మికి కుడిచేతిలో కమలము, ఎడమచేతిలో బిల్వ ఫలము వుంచవలెను. చామరములు ధరించిన స్త్రీలు ఆమె పార్శ్వములందు నిలిచి యుండాలి. పెద్ద ముక్కుగల గరుత్మంతుడు ఎదుట నిలిచి యుండాలి. ఇపుడు చక్రాంకితములైన సాలగ్రామాది శిలలను గురించి తెలిపెదను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పిండికాది లక్షణం నామ పంచచత్వారింశోఽధ్యాయః ॥45॥

అగ్నిమహాపురాణంలో పిండికాది లక్షణమనే నలభై అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్చత్వారింశోఽధ్యాయః - నలబై ఆరవ అధ్యాయం

శాలగ్రామమూర్తీనాం లక్షణాని - శాలగ్రామమూర్తుల లక్షణములు

హయగ్రీవ ఉవాచ ః- హయగ్రీవుడు చెప్పసాగాడు.

శాలగ్రామాది మూర్తీశ్చ వక్ష్యేహం భుక్తిముక్తిదాః ।
వాసుదేవః సితో ద్వారి శిలాలగ్నద్విచక్రకః ॥1॥

భుక్తి ముక్తులను ప్రసాదించు శాలగ్రామాది మూర్తులను గురించి చెప్పెదను. ద్వారము నందు రెండు చక్రములవంటి చిహ్నములున్న శాలగ్రామమును వాసుదేవమూర్తిగా తెలియాలి.

జ్ఞేయః సంకర్షణో లగ్నద్విచక్రో రక్త ఉత్తమః ।
సూక్ష్మచక్రో బహుచ్ఛిద్రః ప్రద్యుమ్నో నీలదీర్ఘకః ॥2॥

రెండు చక్రములున్న ఎర్రని శాలగ్రామము సంకర్షణమూర్తి. ఇది శ్రేష్ఠమైనది. చిన్న చక్రము, అనేక రంధ్రములున్న నీలవర్ణ శాలగ్రామము ప్రద్యుమ్నమూర్తి.

పీతోఽనిరుద్ధః పద్మాంకో వర్తులో ద్విత్రిరేఖవాన్ ।
కృష్ణో నారాయణో నాభ్యున్నతః సుషిరదీర్ఘవాన్ ॥3॥

కమల చిహ్నము, గోళాకారము, రెండు లేదా మూడు రేఖలను కలిగి, పసుపుపచ్చని రంగులో నుండునది అనిరుద్ధ శాలగ్రామము. నాభియందు ఎత్తును గలిగి, పెద్ద రంధ్రమును గలిగి నలుపు వర్ణములో నున్నది నారాయణ శాలగ్రామము.

పరమేష్ఠీ సాబ్జచక్రః పృష్ఠఛిద్రశ్చ బిందుమాన్ ।
స్థూలచక్రోఽసితో విష్ణుర్మధ్యే రేఖా గదాకృతిః ॥4॥

కమలము మరియు చక్రముల గుర్తులుగలిగి, పృష్టభాగమున రంధ్రమును, బిందువును కలిగివుండునది పరమేష్ఠి శాలగ్రామము. స్థూలమైన చక్రము, మధ్యగదవంటి రేఖవుండి శ్యామవర్ణమున వుండునది విష్ణుశాలగ్రామము.

నృసింహః కపిలః స్థూలచక్రః స్యాత్పంచబిందుకః ।
వరాహః శక్తిలింగః స్యాత్తచ్చక్రౌ విషమౌ స్మృతౌ ॥5॥

స్థూలచక్రమున, ఐదు బిందువులువున్న కపిలవర్ణ శాలగ్రామము నృసింహమూర్తి శాలగ్రామము. శక్తి చిహ్నమును, విషమములయిన రెండు చక్రములను కలిగియున్నది వరాహ శాలగ్రామము.

ఇంద్రనీలనిభః స్థూలస్త్రిరేఖాలాంఛితః శుభః ।
కూర్మస్తథోన్నతః పృష్ఠే వర్తులావర్తకోఽసితః ॥6॥

స్థూలమైన మూడు రేఖలతో ఇంద్రనీలకాంతితో మంగళకరమై ఎత్తైన పృష్ఠముతో గోళాకారములో సుడివున్న శాలగ్రామము కూర్మ శాలగ్రామము.

హయగ్రీవోఽంకుశాకారరేఖో నీలః సబిందుకః ।
వైకుంఠ ఏకచక్రోఽబ్జీ మణిభః పుచ్ఛరేఖకః ॥7॥

అంకుశాకారరేఖలు, బిందువు చిహ్నమును కలిగి, నీలవర్ణము నందుండునది హయగ్రీవ శాలగ్రామము. ఒక చక్రము, ఒక కమలము, పుచ్ఛాకారమైన రేఖలను కలిగి, మణివలె ప్రకాశించునది వైకుంఠ శాలగ్రామము.

మత్స్యో దీర్ఘస్త్రిబిందుః స్యాత్కాచవర్ణస్తు పూరితః ।
శ్రీధరో వనమాలాంకః పంచరేఖస్తు వర్తులః ॥8॥

మూడు బిందువులతో కంచువలె ప్రకాశించు పెద్ద ఆకారముగల శాలగ్రామము మత్స్య శాలగ్రామము. వనమాలా చిహ్నముతో ఐదురేఖలు గలిగి గోలాకారమున వున్నది శ్రీధర శాలగ్రామము.

వామనో వర్తులాశ్చాతిహ్రస్వో నీలః సబిందుకః ।
శ్యామస్త్రివిక్రమో దక్షరేఖో వామేన రిక్తకః ॥9॥

చాల చిన్నదై, గుండ్రనిదై, బిందువును కలిగివుండి, నీలవర్ణములో వుండునది వామన శాలగ్రామము. కుడిప్రక్కరేఖను, ఎడమప్రక్క బిందువును కలిగివుండి శ్యామవర్ణమునందుండునది త్రివిక్రమ శాలగ్రామము.

అనంతో నాగభోగాంగో నైకాభో నైకమూర్తిమాన్ ।
స్థూలో దామోదరో మధ్యచక్రోఽధః సూక్ష్మబిందుకః ॥10॥

పాముపడగ చిహ్నముతో అనేక రంగులలో, అనేకమూర్తులు గలిగినది అనంతశాల గ్రామము. మధ్యభాగం చక్రము, క్రింద సూక్ష్మబిందువును గలిగి స్థూలముగా వుండునది దామోదర శాలగ్రామము.

సుదర్శనస్త్వేకచక్రో లక్ష్మీనారాయణో ద్వయాత్ ।
త్రిచక్రశ్చాచ్యుతో దేవస్త్రిచక్రో వా త్రివిక్రమః ॥11॥

ఒకే చక్రమును కలిగినది సుదర్శనశాలగ్రామము. రెండు చక్రములున్నది లక్ష్మీనారాయణ శాలగ్రామము. మూడు చక్రములున్నది అచ్యుత లేదా త్రివిక్రమ శాలగ్రామము.

జనార్దనశ్చతుశ్చక్రో వాసుదేవశ్చ పంచభిః ।
షట్చక్రశ్చైవ ప్రద్యుమ్నః సంకర్షణశ్చ సప్తభిః ॥12॥

నాలుగు చక్రములున్నది జనార్దనశాలగ్రామము. ఐదు చక్రములున్నది వాసుదేవశాలగ్రామము. ఆరుచక్రములున్నది ప్రద్యుమ్న శాలగ్రామము. ఏడు చక్రములున్నది సంకర్షణ శాలగ్రామము.

దశావతారో దశభిర్దశకేనానిరుద్ధకః ।
ద్వాదశాత్మా ద్వాదశిభిరత ఊర్ధ్వమనంతకః ॥13॥

పది చక్రములున్నది దశావతార శాలగ్రామము. పదకొండు చక్రములున్నది అనిరుద్ధశాలగ్రామము. పండ్రెండు చక్రములున్నది ద్వాదశాత్మశాలగ్రామము. అంతకంటె అధిక చక్రములున్నది అనంతశాలగ్రామము.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే శాలగ్రామాదిమూర్తిలక్షణకథనం నామ షట్చత్వారింశోఽధ్యాయః ॥46॥

అగ్నిమహాపురాణంలో శాలగ్రామాది మూర్తిలక్షణకథనమనే నలభై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తచత్వారింశోఽధ్యాయః - నలభై ఏడవ అధ్యాయం

శాలగ్రామాది పూజాకథనమ్ - శాలగ్రామాది పూజాకథనం

హయగ్రీవ ఉవాచ - హయగ్రీవుడు చెప్పసాగాడు.

శాలగ్రామాదిచక్రాంకపూజాః సిద్ధ్యై వదామి తే ।
త్రివిధా స్యాద్ధరేః పూజా కామ్యాకామ్యోభయాత్మికా ॥1॥

ఇప్పుడు సిద్ధిప్రదమైన చక్రాంకిత శాలగ్రామముల పూజావిధానమును చెప్పుచున్నాను. శ్రీహరిపూజ కామ్యము, అకామ్యము, కామ్యాకామ్యము అని మూడు విధములు.

మీనాదీనాం తు పంచానాం కామ్యార్థా వోభయాత్మికా ।
వరాహస్య నృసింహస్య వామనస్య చ ముక్తయే ॥2॥

మత్స్యాది పంచ(అవతార)మూర్తులపూజ కామ్యము గాని, ఉభయాత్మికము గాని కావచ్చును. వరాహ, నరసింహ, వామన(అవతార)మూర్తుల పూజ ముక్తిని ప్రసాదిస్తుంది.

చక్రాదీనాం త్రయాణాం తు శాలగ్రామార్చనం శృణు ।
ఉత్తమా నిష్కలా పూజా కనిష్ఠా సకలార్చనా ॥3॥

మధ్యమా మూర్తిపూజా స్యాచ్చక్రాబ్జే చతురస్రకే ।
ప్రణవం హృది విన్యస్య షడంగం కరదేహయోః ॥4॥

చక్రాదులను కలిగిన మూడు విధములైన శాలగ్రామపూజను గూర్చి వినుము. వీటిలో నిష్కలాపూజ ఉత్తమమైనది. సకలాపూజ కనిష్ఠమైనది. మూర్తిపూజ మధ్యమము. చతురస్రమండలముపై నున్న కమలమునందు చేయు పూజావిధి ఈ విధంగా వుండును. హృదయము నందు ప్రణవన్యాసాన్ని చేస్తూ షడంగన్యాసం చేయాలి.

కృతముద్రాత్రయశ్చక్రాద్బహిః పూర్వే గురుం యజేత్ ।
ఆప్యే గణం వాయవే చ ధాతారం నైర్ఋతే యజేత్ ॥5॥

విధాతారం చ కర్తారం హర్తారం దక్షసౌమ్యయోః ।
విష్వక్సేనం యజేదీశ ఆగ్నేయే క్షేత్రపాలకమ్ ॥6॥

కరన్యాస అంగన్యాసములు చేసి, మూడు ముద్రలను చూపి, చక్రమునకు వెలుపల ముందు తూర్పున గురువును పూజించాలి. పశ్చిమమున గణమును, వాయువ్యమున ధాతను, నైరృతిలో విధాతను, దక్షిణోత్తరములందు కర్తను, హర్తను వరుసగా పూజించాలి. ఈశాన్యమున విష్వక్సేనుని, ఆగ్నేయములో క్షేత్రపాలుని పూజించాలి.

ఋగాదివేదాన్ ప్రాగాదావాధారానంతకం భువమ్ ।
పీఠం పద్మం చార్కచంద్రబ్రహ్మాఖ్యం మండలత్రయమ్ ॥7॥

ఆసనం ద్వాదశాంతేన తత్ర స్థాప్య శిలాం యజేత్ ।
వ్యస్తేన చ సమస్తేన స్వబీజేన యజేత్క్రమాత్ ॥8॥

ఋగాది (నాలుగు) వేదములను పూర్వాది (నాలుగు) దిక్కులలోను, ఆధారశక్తిని, అనంతుని, పృథివిని, యోగపీఠమును, పద్మమును, సూర్య, చంద్ర బ్రహ్మమండలములను, వహ్నిమంత్రముతో పూజించి, ద్వాదశాక్షరిచే ఆసనముపై శిలాస్థాపనము చేసి పూజించాలి. పిదప మూలమంత్రముచేత మంత్రములోని ఒక భాగముతో గాని పరిపూర్ణమంత్రముచేత గాని క్రమంగా పూజించాలి.

పూర్వాదవథ వేదాద్యైర్గాయత్రీభ్యాం జితాదినా ।
ప్రణవేనార్చయేత్పశ్చాన్ముద్రాస్తిస్రః ప్రదర్శయేత్ ॥9॥

విష్వక్సేనస్య చక్రస్య క్షేత్రపాలస్య దర్శయేత్ ।
శాలగ్రామస్య ప్రథమా పూజాథో నిష్కలోచ్యతే ॥10॥

పిమ్మట వేదమంత్రాదుల చేతనూ, గాయత్రీమంత్రాదుల చేతనూ జితాదుల చేతనూ, ప్రణవము చేతను అర్చనచేసి, విష్వక్సేన – చక్ర – క్షేత్రపాలురముద్రలను ప్రదర్శించాలి. ఇప్పటివరకు శాలగ్రామము యొక్క మొదటి పూజ చెప్పబడినది. నిష్కలాపూజ ఇకపై చెప్పబడును.

పూర్వవత్షోడశారం చ సపద్మం మండలం లిఖేత్ ।
శంఖచక్రగదాఖడ్గైర్గుర్వాద్యం పూర్వవద్యజేత్ ॥11॥

ఇంతకు ముందు వలె పదునారు కమలదళములతో కూడిన మండలమును లిఖించవలెను. దానిపై శంఖ –చక్ర–గద–ఖడ్గములను, గురువు మొదలగువారిని వెనుక చెప్పినట్లు పూజించాలి.

పూర్వే సౌమ్యే ధనుర్బాణాన్ వేద్రాద్యైరాసనం దదేత్ ।
శిలాం న్యసేద్ద్వాదశార్ణైస్తృతీయం పూజనం శృణు ॥12॥

పూర్వోత్తరదిశలయందు వరుసగా ధనుర్బాణములను పూజించాలి. ప్రణవముచే ఆసనము సమర్పించి, ద్వాదశాక్షరీమంత్రముచే శిలాన్యాసము చేయాలి. ఇక మూడవదైన కనిష్ఠ(సఫల)పూజను వినుము.

అష్టారమబ్జం విలిఖేద్గుర్వాద్యం పూర్వవద్ యజేత్ ।
అష్టార్ణేనాసనం దత్త్వా తేనైవ చ శిలాం న్యసేత్ ॥13॥

పూజయేద్దశధా తేన గాయత్రీభ్యాం జితం తతః ॥14॥

అష్టదళకమలముపై వెనుకటివలె గుర్వాది పూజ చేయాలి. పిదప అష్టాక్షరీమంత్రముచే ఆసనము సమర్పించి శిలాన్యాసము చేయాలి. తరువాత అదే అష్టాక్షరీమంత్రమును, గాయత్రీమంత్రమును పదిమారులు జపించుచు విష్ణువును అర్చించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శాలగ్రామాది పూజాకథనం నామ సప్తచత్వారింశోఽధ్యాయః ॥47॥

అగ్నిమహాపురాణంలో శాలగ్రామాది పూజాకథనమనే నలబై ఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టాచత్వారింశోऽధ్యాయః - నలభై ఎనిమిదవ అధ్యాయం

చతుర్వింశతిమూర్తి స్తోత్ర కథనమ్ - ఇరవై నాలుగు మూర్తుల స్తోత్రకథనం

హయగ్రీవ ఉవాచ - హయగ్రీవుడు చెప్పసాగాడు.

ఓంరూపః కేశవః పద్మశంఖచక్రగదాధరః ।
నారాయణః శంఖపద్మగదాచక్రీ ప్రదక్షిణమ్ ॥1॥

ఓంకారరూపుడగు కేశవుడు (1) తన హస్తములతో పద్మమును, శంఖమును, చక్రమును, గదను ధరించును. (క్రింది కుడిచేయి, పైని కుడిచేయి, పైని ఎడమచేయి, క్రింది ఎడమచేయి అనునది ఒకక్రమము. పైని కుడి చేయి, పైని ఎడమచేయి, క్రింది ఎడమచేయి, క్రింది కుడిచేయి అనునది మరియొక క్రమము. అనుసరణ విజ్ఞుల అభిమతానికి చెందినది) (2) నారాయణుడు శంఖము, పద్మము, గదా, చక్రములను ధరించును. అటువంటి నారాయణునకు ప్రదక్షిణాపూర్వకమైన నమస్కారము.

తతో గదా మాధవోऽరిశంఖపద్మీ నమామి తమ్ ।
చక్ర కౌమోదకీపద్మశంఖీ గోవింద ఊర్జితః ॥2॥

(3) మాధవుడు గదా, చక్రము, శంఖము, పద్మములను ధరించును. అటువంటి మాధవుని నమస్కరించుచున్నాను. (4) గోవిందుడు (కౌమోదకీ అను) గదను, పద్మమును, శంఖమును ధరించును. మహాబలశాలియైన గోవిందునకు నమస్కారము.

మోక్షదః శ్రీగదీ పద్మీ శంఖీ విష్ణుశ్చ చక్రధృక్ ।
శంఖచక్రాబ్జ గదినం మధుసూదనమానమే ॥3॥

(5) శ్రీమహావిష్ణువు గదా, పద్మము, శంఖము, చక్రమును ధరించును. మోక్షప్రసాదకుడగు విష్ణువునకు నమస్కారము. (6) మధుసూదనడు శంఖమును, చక్రమును, పద్మమును, గదను ధరించును. మధుసూదనునకు నమస్కరిస్తున్నాను.

భక్త్యా త్రివిక్రమః పద్మగదీ చక్రీ చ శంఖ్యపి ।
శంఖచక్రగదాపద్మీ వామనః పాతు మాం సదా ॥4॥

(7) త్రివిక్రముడు పద్మమును, గదను, చక్రమును, శంఖమును ధరించును. అతనికి భక్తిపూర్వకమైన వందనములు. (8) వామనుడు శంఖమును, చక్రమును, గదను, పద్మమును ధరించును. అటువంటి వామనుడు నన్ను సదా రక్షించుగాక!

గతిదః శ్రీధరః పద్మీ చక్రశార్ఙ్గీ చ శంఖ్యపి ।
హృషీకేశో గదీ చక్రీ పద్మీ శంఖీ చ పాతు నః ॥5॥

(9) శ్రీధరుడు పద్మమును, చక్రమును, శంఖమును, శార్‌ఙ్గధనస్సును ధరించును. అతడు అందరికీ సద్గతి ప్రదాత. (10) హృషీకేశుడు గదను, చక్రమును, పద్మమును, శంఖమును క్రమముగా ధరించును. అటువంటి హృషీకేశుడు మనలను రక్షించుగాక!

క(వ)రదః పద్మనాభస్తు శంఖాబ్జారిగదాధరః ।
దామోదరః పద్మశంఖగదాచక్రీ నమామి తమ్ ॥6॥

(11) పద్మనాభుడు శంఖమును, పద్మమును, చక్రమును, గదను ధరించును. పద్మనాభుడు వరప్రదుడు. (12) దామోదరుడు పద్మమును, శంఖమును, గదను, చక్రమును ధరించియుండును. అటువంటి దామోదరునకు నమస్కారము.

తేన గదీ శంఖచక్రీ వాసుదేవో౽బ్జభృజ్జగతః ।
సంకర్షణో గదీ శంఖీ పద్మీ చక్రీ చ పాతు వః ॥7॥

(13) వాసుదేవుడు గదను, శంఖమును, చక్రమును, పద్మమును ధరించియుండును. అతడు లోకరక్షకుడు. గదను, శంఖమును, పద్మమును చక్రమును ధరించు (14) సంకర్షణుడు మనలను రక్షించుగాక!

గదీ చక్రీ శంఖగదీ ప్రద్యుమ్నః పద్మభృత్ప్రభుః ।
అనిరుద్ధశ్చక్రగదీ శంఖీ పద్మీ చ పాతు నః ॥8॥

గదను, చక్రమును, శంఖమును, గదను తన హస్తములయందు గలిగిన (15) ప్రద్యుమ్నుడు సర్వసమర్థుడు. చక్రమును, గదను, శంఖమును, పద్మములను వరుసగా తన చేతులలో ధరించిన (16) అనిరుద్ధుడు మనలను రక్షించుగాక!

సురేశో౽ర్యబ్జశంఖాఢ్యః శ్రీగదీ పురుషోత్తమః ।
అధోక్షజః పద్మగదీ శంఖచక్రీ చ పాతు వః ॥9॥

సురేశ్వరుడైన (17) పురుషోత్తముడు చక్రమును, పద్మమును, శంఖమును గదను ధరించివున్నాడు. అతీంద్రియ గోచరుడైన (18) అధోక్షజుడు పద్మమును, గదను, శంఖమును, చక్రమును ధరించియున్నాడు. అతడు మనలను రక్షించుగాక!

దేవో నృసింహశ్చక్రాబ్జగదీ శంఖీ నమామి తమ్ ।
అచ్యుతః శ్రీగదీ పద్మీ చక్రీ శంఖీ చ పాతు వః ॥10॥

చక్రమును, పద్మమును, గదను, శంఖమును ధరించిన దేవతామూర్తియగు (19) నరసింహునకు నమస్కారము. గదను, పద్మమును, చక్రమును, శంఖమును ధరించిన (20)అచ్యుతుడు మనలను కాపాడుగాక!

బాలరూపీ శంఖగదీ ఉపేంద్రశ్చక్రపద్మ్యపి ।
జనార్దనః పద్మచక్రీ శంఖధారీ గదాధరః ॥11॥

బాలరూపమును ధరించిన (21)ఉపేంద్రుడు శంఖమును, గదను, చక్రమును, పద్మమును ధరించును. (22) జనార్దనుడు తన హస్తములలో పద్మమును, చక్రమును, శంఖమును, గదను ధరించి యుండును.

శంఖీ పద్మీ చ చక్రీ హరిః కౌమోదకీధరః ।
కృష్ణః శంఖీ గదీ పద్మీ చక్రీ మే భుక్తిముక్తిదః ॥12॥

(23) శ్రీహరి తన హస్తములలో శంఖమును, పద్మమును, చక్రమును, కౌమోదకీ యను గదను ధరించి యుండును. భుక్తిముక్తిప్రదుడైన (24) కృష్ణుడు శంఖమును, గదను, పద్మమును, చక్రమును ధరించియుండును.

ఆదిమూర్తిర్వాసుదేవస్తస్మాత్ సంకర్షణో భవత్ ।
సంకర్షణాచ్చ ప్రద్యుమ్నః ప్రద్యుమ్నాదనిరుద్ధకః ॥13॥

(శ్రీమహవిష్ణుయొక్క మూర్తులలో) మొట్టమొదటి మూర్తి వాసుదేవుడు. వాసుదేవుని నుండి సంకర్షణుడు ఉద్భవించాడు. సంకర్షణుని నుండి ప్రద్యుమ్నుడు, ప్రద్యుమ్నుని నుండి అనిరుద్ధుడు ఆవిర్భవించారు.

కేశవాది ప్రభేదేన ఏకైకః స్యాత్త్రిధా క్రమాత్ ।

వీరిలో ఒక్కొక్కరు కేశవాది మూడు మూడు రూపములను క్రమముగా ధరించారు. (అనగా వాసుదేవుని నుండి కేశవ, నారాయణ, మాధవమూర్తులు, సంకర్షుని నుండి గోవింద, విష్ణు, మధుసూదనమూర్తులు, ప్రద్యుమ్నుని నుండి త్రివిక్రమ, వామన, శ్రీధరమూర్తులు, అనిరుద్ధుని నుండి హృషీకేశ, పద్మనాభ, దామోదరమూర్తులు రూపొందాయి).

ద్వాదశాక్షరకం స్తోత్రం చతుర్వింశతి మూర్తిమత్ ।
యః పఠేచ్ఛృణుయాద్వాపి నిర్మలః సర్వమాప్నుయాత్ ॥15॥

ఇరువది నాలుగు మూర్తులతో కూడిన ఈ ద్వాదశాక్షరస్తోత్రమును చదువువారును, వినువారును నిర్మలురై సంపూర్ణ మనోరథములను పొందగలరు.

(ఇరువది నాలుగు మూర్తుల స్వరూపమును వర్ణించు ఈస్తోత్రములో పండ్రెండు శ్లోకములలోని మొదటి అక్షరములను కలిపి చదివిన 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అను ద్వాదశాక్షరమంత్రము ఏర్పడును. అందులకే ఈ అధ్యాయం 'ద్వాదశాక్షరీ స్తోత్రమని', 'చతుర్వింశతిమూర్తి స్తోత్రమ'ని లోకమున ప్రసిద్ధమై యున్నది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే చతుర్వింశతిమూర్తిస్తోత్రకథనం నామ అష్టచత్వారింశోఽధ్యాయః ॥48॥

అగ్నిమహాపురాణంలో ఇరువది నాలుగు మూర్తుల స్తోత్రకథనమనే నలబై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోనపంచాశత్తమోఽధ్యాయః - నలభై తొమ్మిదవ అధ్యాయం

మత్స్యాదిదశావతారప్రతిమాలక్షణవర్ణనమ్ - మత్స్యాది దశావతారప్రతిమాలక్షణవర్ణనం

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

దశావతారం మత్స్యాదిలక్షణం ప్రవదామి తే ।
మత్స్యాకారస్తు మత్స్యః స్యాత్కూర్మః కూర్మాకృతిర్భవేత్ ॥1॥

ఇపుడు మత్స్యాది దశావతారముల లక్షణాలను చెబుతాను. మత్స్యావతారవిగ్రహము మత్స్యాకారములోను, కూర్మావతారవిగ్రహము కూర్మాకారములోను వుండాలి.

నరాంగో వాథ కర్తవ్యో భూవరాహో గదారిభృత్ ।
దక్షిణే వామకే శంఖం లక్ష్మీర్వా పద్మమేవ వా ॥2॥

భూమిని పైకి లేవనెత్తుచున్న వరాహావతారవిగ్రహమును మనుష్యాకారములో చేయవలెను. అతని కుడి చేతులలో గద, చక్రములను, ఎడమ చేతులలో శంఖమును తొడపై శ్రీలక్ష్మి నడుముచుట్టు చేతిని వేసివున్నట్టు గాని లేదా పద్మమును ధరించినట్టు గాని చూపవచ్చును.

శ్రీర్వామకూర్పరస్థా తు క్ష్మానంతౌ చరణానుగౌ ।
వరాహస్థాపనాద్రాజ్యం భవాబ్ధితరణం భవేత్ ॥3॥

శ్రీలక్ష్మీదేవి వరాహమూర్తి మోచేతిని ఆనుకుని యున్నట్లు, అటులనే భూదేవి, అనంతుడు అతని చరణముల నాశ్రయించి వున్నట్టు వుండవలెను. వరాహమూర్తిని స్థాపించినవాడు రాజ్యమును అనుభవించి భవసాగరమును దాటి మోక్షమును పొందును.

నరసింహో వివృతాస్యో వామోరుధృతదానవః ।
తద్వక్షో దారయన్మాలీ స్ఫురచ్చక్రగదాధరః ॥4॥

నృసింహావతారమూర్తియొక్క ముఖము తెరచివుంచినట్టు వుండవలెను. అతని ఎడమ తొడపై హిరణ్యకశిపు రాక్షసుని అదిమి వుంచి (తనక్రింది రెండు చేతులతో) అతని వక్షఃస్థలమును చీల్చుచున్నట్టు వుండవలెను. మెడలో మాలను ధరించి తన పైరెండు చేతులలో చక్రమును, గదను ధరించి వుండాలి.

ఛత్రీ దండీ వామనః స్యాదథవా స్యాచ్చతుర్భుజః ।
రామః చాపేషు హస్తః స్యాత్ఖడ్గీ పరశునాన్వితః ॥5॥

వామనుని విగ్రహము పొట్టిగా వుండి, ఛత్రముతోను దండముతోను వుండాలి. లేదా నాలుగు చేతులు వున్నట్టుగా కూడా చూపవచ్చును. పరశురాముని విగ్రహము చేతులలో ధనుర్బాణములను, ఖడ్గమును గండ్ర గొడ్డలిని ధరించినట్టు వుండాలి.

రామశ్చాపీ శరీ ఖడ్గీ శంఖీ వా ద్విభుజః స్మృతః ।
గదాలాంగలధారీ చ రామో వాథ చతుర్భుజః ॥6॥

వామార్ధే లాంగలం దద్యాదధః శంఖం సుశోభనమ్ ।
ముసలం దక్షిణార్ధే తు చక్రం చాధః సుశోభనమ్ ॥7॥

రాముని విగ్రహము ధనుర్బాణ – ఖడ్గ – శంఖములతో నుండవలెను. లేదా అతనిని రెండు భుజములు కలవానిగా కూడా చూపవచ్చును. బలరాముడు గదను, నాగలిని ధరించాలి. లేదా నాలుగు చేతులు కలవానిగా కూడా చిత్రించవచ్చును. నాలుగు భుజములున్నచో పై ఎడమ చేతిలో నాగలిని, క్రింది ఎడమచేతిలో అందమైన శంఖమును పై కుడి చేతిలో ముసలమును, క్రింది చేతిలో అందమైన చక్రమును ఏర్పాటు చేయాలి.

శాంతాత్మా లంబకర్ణశ్చ గౌరాంగశ్చాంబరావృతః ।
ఊర్ధ్వం పద్మస్థితో బుద్ధో వరదాభయదాయకః ॥8॥

బుద్ధుని విగ్రహము శాంతస్వరూపమున నుండవలెను. వరద, అభయ ముద్రలు ధరించి వున్నతమైన పద్మాసనముపై కూర్చొని వుండాలి. తెల్లని శరీరవర్ణముతో, పొడవైన చెవులతో, అందమైన పీతవస్త్రమును ధరించి వుండవలెను.

ధనుస్తూర్ణాన్వితః కల్కీ మ్లేచ్ఛోత్సాదకరో ద్విజః ।
అథవాశ్వ స్థితః ఖడ్గీ శంఖచక్రగదాన్వితః ॥9॥

తరువాత కల్కి విగ్రహము ధనుర్బాణములను ధరించి, మ్లేచ్ఛులను సంహరించుచున్నట్లు లేదా అశ్వము పై నెక్కి నాలుగు చేతులలో ఖడ్గ, శంఖ, చక్ర, గదలను ధరించినట్లుగా చిత్రీకరించాలి.

లక్షణం వాసుదేవాది నవకస్య వదామి తే ।
దక్షిణార్ధే గదా వామే వామార్ధే చక్రముత్తమమ్ ॥10॥

బ్రహ్మేశౌ పార్శ్వగౌ నిత్యం వాసుదేవోఽస్తి పూర్వవత్ ।
శంఖీ సవరదౌ వాథ ద్విభుజో వా చతుర్భుజః ॥11॥

ఇపుడు వాసుదేవాది తొమ్మిది మూర్తుల లక్షణములను చెప్పెదను. వాసుదేవునకు పై కుడిచేతిలో గద, పై ఎడమచేతిలో చక్రముండుట ప్రధాన లక్షణము. బ్రహ్మ, రుద్రులు నిరంతరము ప్రక్కన వుండాలి. ఇతర విషయములన్నియు ఇంతకుముందు చెప్పినట్టు వుండాలి. శంఖమును, వరదముద్రను కలిగివుండి, రెండు చేతులతో గాని, నాలుగు భుజములతో గాని వుండునట్లు తయారుచేయాలి.

లాంగలీ ముసలీ రామో గదాపద్మధరః స్మృతః ।
ప్రద్యుమ్నో దక్షిణే చక్రం శంఖం వామే ధనుః కరే ॥12॥

బలరామునకు నాలుగు భుజములు వుండాలి. అందులో కుడి చేతులలో హలము, ముసలములను, ఎడమచేతులలో గదా, పద్మములను ధరించి వుండాలి. ప్రద్యుమ్నుడు కుడి చేతులలో చక్ర, శంఖములను, ఎడమచేతులలో ధనుర్బాణములను ధరించి వుండవలెను.

గదాధన్వావృతః ప్రీత్యా ప్రద్యుమ్నో వా ధనుఃశరీ ।
చతుర్భుజో నిరుద్ధః స్యాత్తథా నారాయణో విభుః ॥13॥

లేదా రెండు భుజములు మాత్రమే వుండి వాటిలో ఒక చేతిలో గదను మరియొక చేతిలో ధనస్సును ధరించి ప్రసన్నముగా వున్నట్టు చిత్రించవచ్చును. లేదా ఒక చేత ధనస్సును మరియొక చేత బాణమును ధరించినట్టు కూడా రూపొందించవచ్చును. అనిరుద్ధుడు నాలుగు భుజములతో వుండవలెను. అటులనే శ్రీమహావిష్ణువు గూడా నాలుగు భుజములతో నుండాలి.

చతుర్ముఖశ్చతుర్బాహుర్బృహజ్జఠరమండలః ।
లంబకూర్చో జటాయుక్తో బ్రహ్మా హంసాగ్రవాహనః ॥14॥

దక్షిణే చాక్షసూత్రం చ స్రుచో వామే తు కుండికాః ।
ఆజ్యస్థాలీ సరస్వతీ సావిత్రీ వామదక్షిణే ॥15॥

బ్రహ్మదేవుడు నాలుగు ముఖములు, నాలుగు బాహువులు, విశాలమైన ఉదరమండలము, పొడవైన గడ్డము, శిరస్సుపై జటలు, హంసవాహనమును కలిగి వుండాలి. కుడిచేతులలో అక్షమాలను, స్రువమును, ఎడమ చేతులలో కుండికను, ఆజ్యస్థలిని కలిగి వుండాలి. అతనికి ఎడమవైపున సరస్వతీ దేవి, కుడివైపున సావిత్రీదేవి ఉపస్థితులై వుండాలి.

విష్ణురష్టభుజస్తార్క్ష్యే కరే ఖడ్గస్తు దక్షిణే ।
గదాధరశ్చ వరదో వామే కార్ముకఖేటకే ॥16॥

చక్రశంఖౌ చతుర్బాహుర్నరసింహశ్చతుర్భుజః ।
శంఖచక్రధరో వాపి విదారితమహాసురః ॥17॥

గరుడవాహనుడైన శ్రీమహావిష్ణువు ఎనిమిది భుజములతో కుడి చేతులలో ఖడ్గ, గద, బాణ, వరద ముద్రలతోను, ఎడమ చేతులలో ధనుస్సు, ఖేటకము, చక్ర, శంఖములను ధరించి వుండవలెను. లేదా అతని విగ్రహము చతుర్బాహువులతో కూడా వుండవచ్చు. నరసింహుడు నాలుగు భుజములును కలిగి వుండి పై రెండు చేతులలో శంఖ, చక్రములును ధరించి, క్రింది రెండు చేతులతో తొడల మీద హిరణ్యకశిపుని వక్షమును చీల్చునట్లుండాలి.

చతుర్బాహుర్వరాహస్తు శేషః పాణితలే ధృతః ।
ధారయన్ బాహునా పృథ్వీం వామనః కమలామధః ॥18॥

పాదలగ్నా ధరా కార్యా యదా లక్ష్మీర్వ్యవస్థితా ।
త్రైలోక్యమోహనస్తార్క్ష్యే హ్యష్టబాహుస్తు దక్షిణే ॥19॥

చక్రం శంఖం చ ముసలమంకుశం పట్టిశం వామకే కరే ।
శంఖశార్ఙ్గగదాపాశాన్ పద్మవీణాసమన్వితే ॥20॥
లక్ష్మీః సరస్వతీ కార్యే విశ్వరూపోऽథ దక్షిణే ।

వరాహమూర్తికి నాలుగు చేతులుండును. ఆదిశేషుని చేతిలో పట్టుకొనియుండును. ఎడమచేయిలో భూదేవిని చుట్టినట్టు వుండాలి. ఎడమవైపున క్రింద లక్ష్మి యుండవలెను. లక్ష్మి వున్నప్పుడు భూదేవి అతని పాదముల చెంతవున్నట్టు చేయాలి. త్రైలోక్యమోహనుడైన శ్రీహరి గరుడారూఢుడై తన ఎనిమిది చేతులలో కుడివైపున చక్రమును, శంఖమును, ముసలమును, అంకుశమును, ఎడమవైపున శంఖ, శార్ఙ్గ, గదా, పాశములను ధరించి యుండును.

వామభాగమున పద్మమును ధరించిన లక్ష్మి ప్రతిమను, కుడిభాగమున వీణను ధరించిన సరస్వతి ప్రతిమను వుంచాలి.

చక్రం ఖడ్గం చ ముసలమంకుశం పట్టిశం క్రమాత్ ॥21॥

ముద్గరం చ తథా పాశం శక్తిశూలం శరం కరే ।
వామే శంఖం చ శార్ఙ్గం చ గదాం పాశం చ తోమరమ్ ॥22॥

లాంగలం పరశుం దండం ఛురికం చర్మ చోత్తమమ్ ।
వింశద్బాహుశ్చతుర్వక్త్రో దక్షిణస్థోఽథ వామకే ॥23॥

త్రినేత్రో వామపార్శ్వేఽపి శయితో జలశాయ్యపి ।
శ్రియా ధృతైకచరణో విమలాద్యాభిరీడితః ॥24॥
నాభిపద్మే చతుర్వక్త్రో హరేః శంకరరకో హరిః ।

విశ్వరూపుని విగ్రహము ఇరువది చేతులతో ప్రకాశించుచుండును. కుడివైపు చేతులలో చక్రమును, ఖడ్గమును, ముసలమును, అంకుశమును, పట్టిశం, ముద్గరమును, పాశమును, శక్తిని, శూలమును బాణమును ధరించి వుండవలెను. ఎడమవైపు చేతులలో శంఖము, శార్ఙ్గము, గద, పాశము, తోమరము, హలము, పరశు, దండము, ఛురికా (బాకు), చర్మలను ధరించి వుండవలెను. కుడివైపున చతుర్ముఖుడగు బ్రహ్మ, ఎడమవైపున త్రినేత్రుడగు శివుడు వుండవలెను. జలశాయి జలములో శయనించి యుండాలి. (ఈమూర్తిని శేషశయ్యపై శయనించి వుండునట్లు చేయాలి.) లక్ష్మీదేవి ఒక పాదము నొత్తుచున్నట్లును, విమల మొదలగు శక్తులు అతనిని (చామరములతో) సేవించుచున్నట్టును. నాభికమలమున బ్రహ్మదేవుడున్నట్టుగాను వుండవలెను.

శూలర్ష్టిధారీ దక్షే చ గదాచక్రధరోఽపరే ।
రుద్రకేశవలక్ష్మాంగో గౌరీ లక్ష్మీ సమన్వితః ॥25॥

హరిహరమూర్తి కుడిచేతులలో శూల, ఋష్టులను, ఎడమ చేతులలో గదా, చక్రములను ధరించి వుండవలెను. శరీరపు కుడిభాగమున శివుని చిహ్నములు, ఎడమభాగమున కేశవుని చిహ్నములు, దక్షిణ పార్శ్వమున పార్వతీదేవి, వామపార్శ్వమున లక్ష్మిదేవి యుండవలెను.

శంఖచక్రగదావేదపాణిశ్చాశ్వశిరా హరిః ।
వామపాదో ధృతః శేషే దక్షిణః కూర్మపృష్ఠగః ॥26॥

అశ్వముఖుడైన హయగ్రీవుడు నాలుగు చేతులలో శంఖ, చక్ర, గదా, వేదములను ధరించి, ఎడమ పాదమును ఆదిశేషునిపై వుంచి, కుడిపాదమును కచ్ఛపము(తాబేలు) వీపుపై నుంచినట్లు వుండాలి.

దత్తాత్రేయో ద్విబాహుః స్యాద్వామోత్సంగే శ్రియా సహ ॥27॥

విష్వక్సేనశ్చక్రగదీ హలశంఖీ హరేర్గణః ॥28॥

దత్తాత్రేయుఁడు రెండు చేతులతో వుండి, వామాంకమున లక్ష్మిని కలిగి యుండవలెను. హరిగణాగ్రమునందుండు విష్వక్సేనుడు నాలుగు చేతులలో చక్ర, గదా, హల, శంఖములను ధరించి యుండాలి.
ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మత్స్యాదిదశావతారప్రతిమాలక్షణవర్ణనం నామ ఏకోనచత్వారింశోఽధ్యాయః ॥49॥
అగ్నిమహాపురాణంలో మత్స్యాది దశావతార ప్రతిమాలక్షణవర్ణనమనే నలబై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

పంచాశత్తమోఽధ్యాయః - యాబయ్యవ అధ్యాయం

చండ్యాది దేవతాప్రతిమాలక్షణాని - చండ్యాదిదేవతాప్రతిమాలక్షణములు

శ్రీభగవానువాచ - భగవంతుడు చెప్పసాగాడు.

చండీ వింశతిబాహుః స్యాద్బిభ్రతీ దక్షిణైః కరైః ।
శూలాసిశక్తిచక్రాణి పాశఖేటాయుధాభయమ్ ॥1॥

డమరుం శక్తికాం వామైర్నాగపాశం చ ఖేటకమ్ ।
కుఠారాంకుశపాశాంశ్చ ఘంటాయుధగదాస్తథా ॥2॥

ఆదర్శముద్గరాన్ హస్తైశ్చండీ వా దశబాహుకా ।
తదధో మహిషశ్ఛిన్నమూర్ధ్నా పాతితమస్తకః ॥3॥

శస్త్రోద్యతకరః క్రుద్ధస్తద్గ్రీవాసంభవః పుమాన్ ।
శూలహస్తో వమద్రక్తో రక్తస్రజ్మూర్ధజేక్షణః ॥4॥

సింహేనాస్వాద్యమానస్తు పాశబద్ధో గలే భృశమ్ ।
యామ్యాంఘ్ర్యాక్రాంతసింహా చ సవ్యాంఘ్రిర్నీచగాసురే ॥5॥

చండీదేవికి ఇరువది చేతులుండవలెను. కుడి చేతులలో శూల, ఖడ్గ, శక్తి, చక్ర, పాశ, ఖేట, ఆయుధ, అభయ, డమరు, శక్తులను, ఎడమ చేతులలో నాగపాశ, ఖేటక, కుఠార, అంకుశ, పాశ, ఘంటా, ఆయుధ, గదా, ఆదర్శ, ముద్గరములను ధరించి వుండవలెను. చండీదేవి ప్రతిమను పది భుజములతోను చేయవచ్చును. ఆమె పాదముల క్రిందిభాగమున ఒకవైపున మహిషముయొక్క మొండెము, మరియొక వైపున మహిషముయొక్క తల వుంచవలెను. శూలమును ధరించిన ఒక పురుషుడు మిక్కిలి కోపముతో శస్త్రమునెత్తి పట్టుకుని, ముఖము నుండి రక్తమును గ్రక్కు చున్నట్లుండవలెను. దేవీ వాహనమైన సింహము వాని రక్తము నాస్వాదించుచున్నట్లు, మహిషాసురుని కంఠమున పాశమొకటి గట్టిగా బిగించి యున్నట్లు వుండాలి. దేవి కుడికాలు సింహముపై నుంచినట్లు, ఎడమ కాలు మహిషాసురునిపై నున్నట్లు ప్రతిమను తయారుచేయాలి.

చండికేయం త్రినేత్రా చ సశస్త్రా రిపుమర్దినీ ।
నవపద్మాత్మికే స్థానే పూజ్యా దుర్గా స్వమూర్తితః ।
ఆదౌ మధ్యే తథేంద్రాద్యా నవతత్త్వాత్మభిః క్రమాత్ ॥6॥

ఈ చండీదేవి మూడు నేత్రములను ఆయుధములను ధరించి శత్రువులను సంహరించుచుండును. ఈ దుర్గాదేవి యొక్క ప్రతిమను నవపద్మము నందుంచి పూజించాలి. ముందు మధ్యనున్న కర్ణికలందు ఇంద్రాది దిక్పాలురను, నవతత్త్వాత్మకములగు శక్తులతో దుర్గాదేవిని పూజించాలి.

అష్టాదశభుజైకా తు దక్షే ముండం చ ఖేటకమ్ ॥7॥

అదర్శం తర్జనీం చాపం ధ్వజం డమరుకం తథా ।
పాశం వామే బిభ్రతీ చ శక్తిముద్గరశూలకమ్ ॥8॥

వజ్రఖడ్గాంకుశశరాంశ్చక్రం దేవీ శలాకయా ।
ఏతైరేవాయుధైర్యుక్తాః శేషాః షోడశబాహుకాః ॥9॥

డమరుం తర్జనీం త్యక్త్వా రుద్రచండాదయో నవ ।
రుద్రచండా ప్రచండా చ చండోగ్రా చండనాయికా ॥10॥

చండా చండవతీ చైవ చండరూపాతిచండికా ।
ఉగ్రచండా చ మధ్యస్థా రోచనాభారుణా సితా ॥11॥

నీలా శుక్లా ధూమ్రికా చ పీతా శ్వేతా చ సింహగా ।
మహిషోత్థః పుమాన్ శస్త్రీ తత్కచగ్రహముష్టికా ॥12॥

దుర్గాదేవికి పదునెనిమిది భుజములుండవలెను. వాటిలో కుడివైపు హస్తములలో ముండ, ఖేటక, ఆదర్శ, తర్జనీ, చాప, ధ్వజ, డమరుక, పాశములను ఎడమవైపు హస్తములలో శక్తి, ముద్గర, శూల, వజ్ర, ఖడ్గ, అంకుశ, బాణ, చక్ర, శలాకలను ధరించి వుండవలెను. పదునారు భుజముల దుర్గాదేవిప్రతిమకు డమరుకము, తర్జనిని వదలి మగిలినవాటిని యథాతథంగా వుంచాలి. దుర్గలు రుద్రచండా, ప్రచండా, చండోగ్రా, చండనాయికా, చండా, చండవతీ, చండరూపా, అతిచండికా అని ఎనిమిది మంది. (వీరిని తూర్పు మొదలు ఎనిమిది దిక్కులందు వరుసగా స్థాపించి పూజించవలెను.) ఉగ్ర చండా అను తొమ్మిదవ దుర్గను మధ్యభాగమున స్థాపించి పూజించాలి. (ఈ ఎనిమిదిమంది దుర్గల దేహకాంతి వరుసగా) గోరోచనా సదృశమగు అరుణముగను, నల్లగను, తెల్లగను, ధూమ్రముగను, పచ్చగను, తెల్లగను వుండును. వీరందరూ సింహవాహనులై వుండవలెను. మహిషాసురుని కంఠము నుండి ఆవిర్భవించిన పురుషుడు శస్త్రధారియై యుండవలెను. అతని జుట్టు తమ చేతులతో పట్టుకున్నట్టుగా ఈ దుర్గలు చిత్రించబడవలెను.

ఆలీఢా నవ దుర్గాః స్యుః స్థాప్యాః పుత్రాదివృద్ధయే ।
తథా గౌరీ చండికాద్యా కుండ్యక్షరరదాగ్నిధృక్ ॥13॥
సైవ రంభా వనే సిద్ధాఽగ్నిహీనా లలితా తథా ।
స్కంధమూర్ధకరా వామే ద్వితీయే ధృతదర్పణా ।
యామ్యే కలాంగులిహస్తా సౌభాగ్యా తత్ర చోర్ధ్వికా ॥14॥

లక్ష్మీర్యామ్యకరాంభోజా వామే శ్రీఫలసంయుతా ॥15॥

ఈ నవదుర్గలు ఆలీఢమను భంగిమలో వుండవలెను. (ఆలీఢమనగా కుడికాలు వెనుకకు తన్నిపట్టి, ఎడమకాలు ముందుకు వంచి నిలబడి వుండుట) ఈ నవదుర్గలను ప్రతిష్ఠించిన పుత్రాభివృద్ధి కలుగును. చండికాది రూపములలో పూజింపబడునది గౌరియే. చేతులలో కుండి, అక్షమాల, గద, అగ్నిని ధరించినచో ఆమెను 'రంభ' అని పిలిచెదరు. వనమునందు ఆమెకు 'సిద్ధా' అని పేరు. పైన చేతులకోసం పేర్కొన్న వస్తువులలో అగ్నిలేని రూపమునకు 'లలిత' అని పేరు. ఆమె స్వరూపము తన ఎడమ (క్రింది) చేతిలో, కంఠముతో నున్న మొండెమును,

మరియొక చేతిలో దర్పణమును ధరించి, క్రింది కుడిచేతిలో ఫలాంజలిని, పై చేతిలో సౌభాగ్యముద్రను పట్టుకొని వుండును. లక్ష్మిదేవికి కుడి చేతిలో కమలము ఎడమ చేతిలో మారేడుపండు వుండాలి.

పుస్తాక్షమాలికా హస్తా వీణాహస్తా సరస్వతీ ।
కుంభాబ్జహస్తా శ్వేతాత్మా మకరే వాపి జాహ్నవీ ॥16॥

సరస్వతి క్రింది రెండు చేతులలో వీణను, పైని రెండు చేతులలో పుస్తకమును, అక్షమాలను కలిగి వుండవలెను. గంగాదేవి తెల్లని దేహకాంతితో మకరారూఢయై ఒక హస్తమున కలశమును, రెండవ హస్తమున కమలమును ధరించాలి.

కూర్మగా యమునా కుంభకరా శ్యామా చ పూజ్యతే ।
స వీణస్తుంబురుః శస్తః శూలీ మాత్రగ్రతో వృషే ॥17॥

యమునాదేవి శ్యామవర్ణములో యుండి రెండు హస్తములందు కలశములను ధరించి తాబేలుపై నిలిచి యుండును. తుంబురుని ప్రతిమ వీణాసహితముగా నుండును. అతని శరీరకాంతి తెల్లగా నుండును. శంకరుడు, శూలమును ధరించి వృషవాహనమునెక్కి మాతృదేవతల విగ్రహము ముందు నడుచునట్లు వుండాలి.

గౌరీ చతుర్ముఖీ బ్రాహ్మీ అక్షమాలాస్రుగన్వితా ।
కుండాక్షపాత్రిణీ వామే హంసగా శాంకరీ స్థితా ॥18॥

శరచాపౌ దక్షిణేఽస్యా వామే చక్రం ధనుర్వృషౌ ।
కౌమారీ శిఖిగా రక్తా శక్తిహస్తా ద్విబాహుకా ॥19॥

(బ్రహ్మపత్ని అయిన) బ్రాహ్మీ నాలుగు ముఖములతో గౌరవర్ణమున ప్రకాశించుచుండును. కుడి చేతులలో అక్షమాల, (స్రుక్కును, ఎడమ చేతులలో కుండమును అక్షపాత్రను ధరించియుండును. ఆమె వాహనము హంస. (శంకరుని భార్య అయిన) శాంకరీ వృషారూఢయై కుడి చేతులలో ధనుర్బాణములను, ఎడమచేతులలో చక్రమును ధనస్సును ధరించివుంచాలి. కౌమారీశక్తి ఎర్రని రంగులో నెమలిపై నెక్కి, రెండు చేతులలోను శక్త్యాయుధములను ధరించి యుండాలి.

శంఖచక్రధరా సవ్యే వామే లక్ష్మీర్గదాబ్జధృక్ ।
దండశంఖారిగదయా వారాహీ మహిషస్థితా ॥20॥

(వైష్ణవీశక్తి అయిన) లక్ష్మి కుడి రెండు చేతులలో శంఖమును, చక్రమును, ఎడమ రెండు చేతులలో గదను, పద్మమును ధరించవలెను. వారాహీశక్తి మహిషవాహనము నెక్కి దండము, శంఖము, చక్రము, గదను ధరించి వుండవలెను.

ఐంద్రీ గజే వజ్రహస్తా సహస్రాక్షీ తు సిద్ధయే ।
చాముండా కోటరాక్షీ స్యాన్నిర్మాంసా తు త్రిలోచనా ॥21॥

నిర్మాంసా అస్థిసారా వా ఊర్ధ్వకేశీ కృశోదరీ ।
ద్వీపచర్మధరా వామే కపాలం పట్టిశం కరే ।
శూలం కర్త్రీ దక్షిణే స్యాచ్ఛవారూఢాస్థిభూషణా ॥22॥

ఐంద్రీశక్తికి వేయి నేత్రములుండును. ఆమె ఏనుగు నెక్కి చేత వజ్రమును ధరించి యుండును. ఈమె సిద్ధి ప్రదాత. చాముండాశక్తియొక్క నేత్రములు చెట్టు తొర్రల వలె లోతుగా వుండును. శరీరము మాంసరహితమై అస్థిపంజరము వలె నుండును. ఈమెకు మూడు నేత్రములుండాలి. మాంసహీనమగు శరీరమునందు అస్థులు మాత్రమే మిగిలివుండును. జుట్టు పైకి లేచి వుండును. సన్నని నడుముతో గజచర్మమును ధరించి ఎడమ చేతులలో కపాలము, పట్టిశము, కుడి చేతులలో శూలమును, ఖడ్గమును ధరించి యుండును. శవమును వాహనముగా గలిగిన ఈమె అస్థికలనే ఆభరణములుగా ధరించును.

వినాయకో నరాకారో బృహత్కుక్షిర్గజాననః ॥23॥

బృహచ్ఛుండో హ్యుపవీతీ ముఖం సప్తకలం భవేత్ ।
విస్తారాద్ దైర్ఘ్యతశ్చైవ శుండం షట్త్రింశదంగులమ్ ॥24॥

కలా ద్వాదశ నాడీ తు గ్రీవా సార్ధకలోచ్ఛ్రితా ।
షట్త్రింశదంగులః కంఠో గుహ్యమధ్యర్ధమంగులమ్ ॥25॥

నాభిరూరూ ద్వాదశం చ జంఘే పాదే తు దక్షిణే ।
స్వదంతం పరశుం వామే లడ్డుకం చోత్పలం శయే ॥26॥

వినాయకుడు నరాకారమున పెద్ద పొట్టను, ఏనుగు ముఖమును, పొడవైన తొండమును, యజ్ఞోపవీతమును ధరించియుండును. మోము ఏడుకళలు వుండాలి. తొండము ముప్పది యారు అంగుళముల పొడవు వుండవలెను. నాడి (కంఠముపైని ఎముక) పండ్రెండు కళలు వుండవలెను. మెడ ఒకటిన్నర కళల ఎత్తు వుండవలెను. కంఠప్రదేశము ముప్పది యారు అంగుళముల విస్తారముండవలెను. గుహ్యప్రదేశము ఒకటిన్నర అంగుళములుండవలెను. నాభి, ఊరువుల విస్తారము పండ్రెండు అంగుళములు, కాళ్లు, పాదముల ప్రమాణము కూడా అంతే వుండవలెను. కుడి చేతులలో తన దంతమును, పరశువును, ఎడమ చేతులలో లడ్డును, నల్లకలువను ధరించి యుండాలి.

సుముఖీ చ బిడాలాక్షీ పార్శ్వే స్కందో మయూరగాః ।
స్వామీ శాఖో విశాఖశ్చ ద్విభుజో బాలరూపధృక్ ॥27॥

దక్షే శక్తిః కుక్కుటేఽథ ఏకవక్త్రోఽథ షణ్ముఖః ।
షడ్భుజో వా ద్వాదశభిర్గ్రామేఽరణ్యే ద్విబాహుకః ॥28॥

శక్తీషుపాశనిస్త్రింశగదాసత్తర్జనీయుతః ।
శక్త్యా దక్షిణహస్తేషు షట్సు వామే కరే తథా ॥29॥

శిఖిపిచ్ఛం ధనుః ఖేటం పతాకాభయకుక్కుటే ।

మయూరవాహనుడైన కుమారస్వామి ఇరువైపులా సుముఖీ, బిడాలాక్షీ అను మాతృకలు, శాఖ – విశాఖలను అనుజులును, బాలరూపమును ధరించగా, అతని కుడిచేతిలో శక్తి, ఎడమచేతిలో కోడి వుండాలి. ఇతనికి ఒకే ముఖముగాని లేదా ఆరు ముఖములుగాని వుంచవచ్చును. గ్రామములోని విగ్రహమునకు ఆరు లేదా పండ్రెండు హస్తములుండవలెను. అరణ్యములందు ప్రతిష్ఠించు విగ్రహమునకు రెండు భుజములు మాత్రమే వుండాలి.

పం(డెండు చేతులతో వి(గహము చేయునపుడు, కుడి ఆరుచేతులలో శక్తి, బాణ, పాశ, ఖడ్గ, గదా, తర్జనీము(ద్రలను ఎడమ వైపున వున్న ఆరు చేతులలో నెమలిపింఛము, ధనుస్సు, ఖేటము, పతాక, అభయము(ద్ర, కుక్కుటములను కలిగి వున్నట్లు చూడాలి.

కపాలకర్తరీశూలపాశభృద్యామ్యసౌమ్యయోః ॥30॥
గజచర్మభృదూర్ధ్వాస్యపాదా స్యాద్రుద్రచర్చికా ।
సైవ చాష్టభుజా దేవీ శిరోడమరుకాన్వితా ॥31॥
తేన సా రుద్రచాముండా నాట్యేశ్వర్యథ నృత్యతీ ।

రుద్రచర్చిక అను శక్తిదేవతయొక్క ప్రతిమ గజచర్మమును ధరించి, ముఖము, ఒక పాదము కొంచెము పైకెత్తినట్లుండవలెను. ఆమె నాలుగు చేతులలో కపాలము, కర్తరి, శూలము, పాశములను క్రమముగ కుడి ఎడమచేతులలో ధరించి వుండవలెను. ఈమెనే ఎనిమిది భుజములుకలిగిన దానిగా కూడా నిర్మించవచ్చును. ముండమాలను దమరుకమును ధరించినపుడు ఆమెయే 'రుద్ర చాముండ' అని పిలువబడును. ఆమె నాట్యము చేయుచున్నందున 'నాట్యేశ్వరి' అనబడినది.

ఇయమేవ మహాలక్ష్మీరుపవిష్టా చతుర్ముఖీ ॥32॥
నృవాజిమహిషేభాంశ్చ ఖాదంతీ చ కరే స్థితాన్ ।

ఈమెయే నాలుగు ముఖములతో ఆసనముపై కూర్చున్నప్పుడు 'మహాలక్ష్మి' అని పిలువబడినది. ఈమె తన చేతులలో నున్న నరులను, గుర్రములను, దున్నలను, ఏనుగులను తినుచున్నట్లు వుండాలి.

దశబాహుస్త్రినేత్రా చ శస్త్రాసిడమరుత్రికమ్ ॥33॥
బిభ్రతీ దక్షిణే హస్తే వామే ఘంటాం చ ఖేటకమ్ ।
ఖట్వాంగం చ త్రిశూలం చ సిద్ధచాముండికాహ్వయా ॥34॥
సిద్ధయోగేశ్వరీ దేవీ సర్వసిద్ధిప్రదాయికా ।
ఏతద్రూపా భవేదన్యా పాశాంకుశయుతారుణా ॥35॥
భైరవీ రూపవిద్యా తు భుజైర్ద్వాదశభిర్యుతా ।
ఏతాః శ్మశానజా రౌద్రా అంబాష్టకమిదం స్మృతమ్ ॥36॥

సిద్ధచాముండ అను శక్తివి(గహము మూడు కన్నులతోను, పదిచేతులతోను వుండవలెను. కుడి చేతులలో శస్త్రమును, ఖడ్గమును మూడు దమరువులను కలిగివుండును. ఎడమ చేతులలో ఘంటా, ఖేటకము, మంచపు కోడు, త్రిశూలము, డాలును ధరించి వుండవలెను. సిద్ధయోగేశ్వరీదేవి సంపూర్ణ సిద్ధిని ప్రసాదించును. ఈదేవి రూపములోనే మరియొక శక్తి కూడా వున్నది. ఆమె శరీరకాంతి ఎర్రగా వుండి పాశాంకుశములను చేతులలో ధరించి యుండును. ఈమెకు 'భైరవీ' అని పేరు. రూపవిద్యా(అను శక్తిప్రతిమకు)దేవికి పం(డెండు భుజము లుండవలెను. ఈ దేవతామూర్తులందరూ శ్మశానములో ఆవిర్భవింతురు. భయంకరముగా నుండు. ఈ ఎనమండుగురు శక్తి దేవతలను 'అంబాష్టకము'లని వ్యవహరింతురు.

క్షమా శివావృతా వృద్ధా ద్విభుజా వివృతాననా ।
దంతురా క్షేమకారీ స్యాత్ భూమౌ జానుకరా స్థితా ॥37॥

క్షమాదేవి చుట్టూ ఆడనక్కలు వుండును. వృద్ధస్త్రీరూపములో వుండు ఈమెకు రెండు చేతులుండి నోరు తెరచుకుని వుండును. పండ్లు ఎత్తుగా వుండును. మోకాళ్ళపై చేతుల నుంచుకొని భూమిపై కూర్చొనివుండును.

యక్షిణ్యః స్తబ్ధదీర్ఘాక్ష్యః శాకిన్యో వక్రదృష్టయః ।

పింగాక్ష్యః స్యుర్మహారమ్యా రూపిణ్యోऽప్సరసః సదా ॥38॥

యక్షిణీస్త్రీలు స్థిరమైన చూపులను కలిగి వుందురు. శాకినీస్త్రీల చూపులు వక్రదృష్టిని కలిగివుండును. అప్సరసస్త్రీలు అత్యంత సౌందర్యవతులుగా వుందురు. వీరి కన్నులు పసుపు పచ్చగా వుండును.

సాక్షమాలాస్త్రిశూలీ చ నందీశో ద్వారపాలకః ।
మహాకాలోऽసిముండీ స్యాచ్ఛూలఖేటకరస్తథా ॥39॥

ద్వారపాలకుడైన నందీశ్వరుడు ఒకచేతిలో అక్షమాలను, రెండవ చేతిలో త్రిశూలమును ధరించివుండును. మహాకాలుడు (కుడి)చేతిలో కత్తిని (ఎడమ) చేతిలో ఖండితమైన శిరస్సును, (పై కుడి) చేతిలో శూలమును (పై ఎడమ)చేతిలో ఖేటమును ధరించి యుండాలి.

కృశో భృంగీ చ నృత్యన్వై కూష్మాండస్థూలఖర్వవాన్ ।
గజగోకర్ణవక్త్రాద్యా వీరభద్రాదయో గణాః ॥40॥

కృశించిన శరీరము గల భృంగీ (విగ్రహము) నృత్య ముద్రలో నుండవలెను. ఈతని శిరస్సు కూష్మాండమువలె వుండవలెను. వీరభద్రుడు మొదలగు గణములకు ఏనుగులు, గోవులవంటి చెవులు, ముఖాలు వుండాలి.

ఘంటాకర్ణోऽష్టదశదోః పాపరోగం విదారయన్ ।
వజ్రాసిదండచక్రేషు ముసలాంకుశముద్గరాన్ ॥41॥

దక్షిణే తర్జనీ ఖేటం శక్తిం ముండం చ పాశకమ్ ।
చాపం ఘంటాం కుఠారం చ ద్వాభ్యాం చైవ త్రిశూలకమ్ ॥42॥

ఘంటామాలాకులో దేవో విస్ఫోటకవిమర్దనః ॥43॥

ఘంటాకర్ణునకు పదునెనిమిది భుజములుండవలెను. అతడు పాపములను రోగములను హరించును. అతడు ఎడమవైపునున్న ఎనిమిది చేతులలో వజ్రము, ఖడ్గము, దండము, చక్రము, బాణము, ముసలము, అంకుశము, ముద్గరములను, కుడివైపునున్న ఎనిమిది చేతులలో తర్జనీముద్రను, ఖేటమును, శక్తినిముండమును, పాశమును, చాపమును, ఘంటను, కుఠారమును ధరించి వుండును. మిగిలిన రెండు చేతులలో త్రిశూలమును పట్టుకొని వుండును. ఘంటామాలలచే అలంకృతుడగు ఘంటాకర్ణుడు విస్ఫోటకములను నివారించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే చండ్యాదిదేవతాప్రతిమాలక్షణనిరూపణం నామ పంచాశత్తమోऽధ్యాయః ॥50॥

అగ్నిమహాపురాణంలో చండ్యాదిదేవతాప్రతిమాలక్షణనిరూపణమనే యాబయ్యవ అధ్యాయం సమాప్తం.

ఏకపంచాశత్తమో஽ధ్యాయః – యాభై ఒకటవ అధ్యాయం

సూర్యాదిగ్రహదేవతాప్రతిమాలక్షణాని – సూర్యాదిగ్రహదేవతాప్రతిమాలక్షణములు

శ్రీభగవానువాచ – శ్రీభగవానుడు చెప్పసాగాడు.

ససప్తాశ్వేసైకచక్రే రథే సూర్యో ద్విపద్మధృక్ ।
మషీభాజనలేఖన్యౌ బిభ్రద్దండీ తు దక్షిణే ॥1॥

వామే తు పింగలే ద్వారి దండభృత్స రవేర్గణః ।
బాలవ్యజనధారిణ్యౌ పార్శ్వే రాజ్ఞీ చ నిష్ప్రభా ॥2॥

సూర్యుడు ఏడు గుర్రములు పూన్చిన, ఒకే చక్రముపై నడుచు రథముపై కూర్చొని రెండు చేతులలో రెండు పద్మములను ధరించి యుండాలి. అతనికి కుడిప్రక్కన దండి (అను సహాయకుడు) సిరాబుడ్డి లేఖినిలను ధరించి నిలబడి యుండాలి. ఎడమ ప్రక్కన పింగళుడు దండమును ధరించి ద్వారమున నిలిచి యుండాలి. పార్శ్వములందు స్త్రీలు విసనకర్రలను ధరించి వుండాలి. (భార్య) రాణి అయిన నిష్ప్రభా దేవి ప్రక్కన వుండాలి.

అథవాశ్వసమారూఢః కార్య ఏకస్తు భాస్కరః ।
వరదా ద్వ్యబ్జినః సర్వే దిక్పాః శస్త్రకరాః క్రమాత్ ॥3॥

లేదా అశ్వముపై కూర్చున్న సూర్యుని ఒక్కనినే ప్రతిమగా కల్పించవచ్చును. సమస్త దిక్పాలకులును వరద ముద్రతో రెండేసి పద్మములను ధరించి సాయుధులై దిక్కుల వరసలో నిలబడి వుండాలి.

ముద్గరశూలచక్రాబ్జభృతోగ్న్యాదివిదిక్స్థితాః ।
సూర్యార్యమాదిరక్షోంతాశ్చతుర్హస్తా ద్విషడ్దలే ॥4॥

పండ్రెండు దళముల పద్మమును నిర్మించి సూర్యుడు అర్యమ మొదలగు ద్వాదశసూర్యులను ఆ పద్మము యొక్క పండ్రెండు దళములపై స్థాపించాలి. ఈ స్థాపనము ఆగ్నేయమూలలో ఆరంభించాలి. ఈ ఆదిత్య గణమున ఒక్కొక్కరికి నాలుగేసి చేతులుండి, ఆ చేతులలో ముద్గర, శూల, చక్ర, పద్మములను ధరించి యుండాలి.

వరుణః సూర్యనామా చ సహస్రాంశుస్తథాపరః ।
ధాతా తపనసంజ్ఞశ్చ సవితా஽థ గభస్తికః ॥5॥

రవిశ్చైవాథ పర్జన్యస్త్వష్టా మిత్రో஽థ విష్ణుకః ।
మేషాదిరాశిసంస్థాశ్చ మార్గాదికార్తికాంతకాః ॥6॥

కృష్ణో రక్తో మనాగ్రక్తః పీతః పాండుకః సితః ।
కపిలః పీతవర్ణశ్చ శుకాభో ధవలస్తథా ॥7॥

ధూమ్రో నీలః క్రమాద్వర్ణాః శక్తయః కేసరాగ్రగాః ।

వరుణుడు, సూర్యుడు, సహస్రాంశువు, ధాతా, తపనుడు, సవితా, గభస్తికుడు, రవి, పర్జన్యుడు, త్వష్టా, మిత్రుడు, విష్ణువు (అనువారు ద్వాదశాదిత్యులు). వీరు మేషాదిరాశులలో క్రమముగా మార్గశీర్షము (వృశ్చిక) మొదలు కార్తికము వరకు (తులవరకు వున్న రాసులలో) గల మాసములలో వుందురు. వీరి శరీరకాంతి క్రమముగ నలుపు, ఎరుపు, కొంచెము ఎరుపు, పసుపు, పాండువర్ణతో, తెలుపు, కపిలము, పీతము, ఆకుపచ్చ, ధవళము, ధూమ్రము, నీలము రంగులలో వుండాలి. వీరి శక్తులు ద్వాదశ దళపద్మముల కేసరాగ్రములందుండును.

ఇడా సుషుమ్నా విశ్వార్చిరిందు సఙ్ఞా ప్రమర్దినీ ॥8॥
ప్రహర్షిణీ మహాకాలీ కపిలా చ ప్రబోధినీ ।
నీలాంబరా వనాంతస్థా అమృతాఖ్యా చ శక్తయః ॥9॥

ఈ శక్తుల పేర్లు వరుసగా ఇడా, సుషుమ్నా, విశ్వార్చి, ఇందు, ప్రమర్దినీ, ప్రహర్షిణీ, మహాకాలీ, కపిలా, ప్రబోధినీ, నీలాంబరా, వనాంతస్థా, అమృతా.

వరుణాదేశ్చ తద్వర్ణా కేసరాగ్రేషు విన్యసేత్ ।
తేజశ్చండో మహావక్త్రో ద్విభుజః పద్మఖడ్గభృత్ ॥10॥

ఈ శక్తుల శరీరకాంతి కూడా వరుణాదుల శరీరకాంతి వలెనే వుండును. ఈ శక్తులను కేసరాగ్ర భాగములందు స్థాపించవలెను. (సూర్యుని) తేజస్సు ప్రచండముగా విస్తృతముగా వుండును. రెండు భుజములుండును. తన రెండు చేతులలో కమలమును, ఖడ్గమును ధరించియుండును.

కుండికాజప్యమాలీందుః కుజః శక్త్యక్షమాలికః ।
బుధశ్చాపాక్షపాణిః స్యాజ్జీవః కుండ్యక్షమాలికః ॥11॥

శుక్రః కుండ్యక్షమాలీ స్యాత్కింకిణీసూత్రవాన్ శనిః ।
అర్ధచంద్రధరో రాహుః కేతుః ఖడ్గీ చ దీపభృత్ ॥12॥

చంద్రుడు చేతులలో కుండికను జపమాలను ధరించవలెను. కుజుడు చేతులలో శక్తిని, అక్షమాలను, బుధుడు ధనస్సును అక్షమాలను, బృహస్పతి కుండికను అక్షమాలను, శుక్రుడు కుండికను అక్షమాలను, శని మువ్వలు కూర్చిన సూత్రమును, రాహువు అర్ధచంద్రుని, కేతువు చేతులలో ఖడ్గమును, దీపమును ధరించి వుండవలెను.

అనంతస్తక్షకః కర్కః పద్మో మహాబ్జః శంఖకః ।
కులికః సూత్రిణః సర్వే ఫణవక్త్రా మహాప్రభా ॥13॥

అనంతుడు, తక్షకుడు, కర్కాటకుడు, పద్మడు, మహాపద్మడు, శంఖకుడు, కులికుడు మొదలగు నాగగణములన్నియు పడగ ఆకారముగల ముఖములతో, మహాతేజోపుంజములతో ప్రకాశించుచుండవలెను.

ఇంద్రీవజ్రీ గజారూఢచ్ఛాగగోఽగ్నిశ్చ శక్తిమాన్ ।
యమో దండీ చ మహిషే నైర్‌ఋతః ఖడ్గవాన్నరే ॥14॥

ఇంద్రుడు వజ్రాయుధమును ధరించి, గజారూఢుడై వుండాలి. అగ్ని శక్తిని చేతబట్టి మేకపై తిరుగాడు చుండవలెను. యముడు దండమును ధరించి మహిషముపై నున్నట్టు చేయాలి. నైఋతుడు మానవవాహనమెక్కి ఖడ్గమును ధరించాలి.

మకరే వరుణః పాశీ వాయుర్వజ్రధరో మృగే ।
గదీ కుబేరో మేషస్థ ఈశానశ్చ జటీ వృషే ॥15॥

వరుణుడు పాశమును చేతబట్టి మకరముపై నుండవలెను. వాయువు వజ్రమును చేతబట్టి లేడిపై కూర్చొని వుండవలెను. కుబేరుడు గదను చేతబట్టి గొఱ్ఱెపై ఆసీనుడు కావలెను. ఈశానుడు జటధారియై వృషభవాహనముపై వుండాలి.

ద్విబాహవే లోకపాలా విశ్వకర్మాక్షసూత్రభృత్ ।
హనుమాన్ వజ్రహస్తః స్యాత్ పద్భ్యాం సంపీడితాసురః ॥16॥

లోకపాలులందరును రెండు చేతులతో నుండవలెను. విశ్వకర్మ చేతిలో అక్షమాల వుండవలెను. హనుమంతుడు తన రెండు పాదములతో ఒక అసురుని అణగద్రొక్కి, చేతిలో వజ్రాయుధమును ధరించి యుండవలెను.

వీణాహస్తాః కిన్నరాః స్యుర్మాలావిద్యాధరాశ్చ ఖే ।
దుర్బలాంగాః పిశాచాః స్యుర్వేతాలా వికృతాననాః ॥17॥

క్షేత్రపాలాః శూలవంతః ప్రేతా మహోదరాః కృశాః ॥18॥

వీణలను చేతబట్టిన కిన్నరులు, మాలలను చేతబట్టిన విద్యాధరులు ఆకాశములో సంచరించుచున్నట్లు వుండవలెను. పిశాచములు బలహీనమైన అస్థిపంజరముల వలెను, బేతాళురు భయంకరమైన ముఖములతోను, క్షేత్రపాలురు శూలములతోను, ప్రేతములు పెద్ద ఉదరములతోను, కృశించిన శరీరములతోను వున్నట్లు తయారుచేయించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సూర్యాదిదేవతాప్రతిమాలక్షణవర్ణనం నామ ఏకపంచాశత్తమోఽధ్యాయః ॥51॥

అగ్నిమహాపురాణంలో సూర్యాదిదేవతాప్రతిమాలక్షణములనే యాబై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్విపంచాశత్తమోఽధ్యాయః - యాభై రెండవ అధ్యాయం

చతుష్షష్టియోగినీప్రతిమాలక్షణాని - చతుష్షష్టియోగినీ ప్రతిమాలక్షణాలు

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

యోగిన్యష్టాష్టకం వక్ష్యే ఇంద్రాదీశాంతతః క్రమాత్ ।
అక్షోభ్యాం రుక్షకర్ణీ చ రాక్షసీ కృపణా క్షయా ॥1॥

పింగాక్షీ చాక్షయా క్షేమా ఇలా నీలాలయా తథా ।
లీలా రక్తా బలాకేశా లాలసా విమలా పునః ॥2॥

హుతాశా చ విశాలాక్షీ హ్రీంకారా వడవాముఖీ ।
మహాక్రూరా క్రోధనా తు భయంకరీ మహానసా ॥3॥

సర్వజ్ఞా సరలా తారా ఋగ్వేదా తు హయాననా ।
సారాఖ్యా రససంగ్రాహీ శబరా తాలజంఘికా ॥4॥

రక్తాక్షీ సుప్రసిద్ధా తు విద్యుజ్జిహ్వా కరంకిణీ ।
మేఘనాదా ప్రచండోగ్రా కాలకర్ణీ వరప్రదా ॥5॥

చండా చండవతీ చైవ ప్రపంచా ప్రలయాంతికా ।
శిశువక్త్రా పిశాచీ పిశితాసవలోలుపా ॥6॥

ధమనీ తపనీ చైవ రాగిణీ వికృతాననా ।
వాయువేగా బృహత్కుక్షిర్వికృతా విశ్వరూపికా ॥7॥

యమజిహ్వా జయంతీ చ దుర్జయా చ జయంతికా ।
బిడాలీ రేవతీ చైవ పూతనా విజయాంతికా ॥8॥

తూర్పు దిక్కునుండి ఈశాన్యమువరకు గల ఎనిమిది దిక్కులలో ఒక్కొక్క అష్టకములోను ఎనిమిది మంది యోగినులను (మొత్తము అరువది నాలుగు యోగినులను) గురించి చెప్పెదను. వారి పేర్లు వరుసగా - అక్షోభ్యా, రుక్షకర్ణీ, రాక్షసీ, కృపణా, క్షయా, పింగాక్షీ, అక్షయా, క్లేమా, ఇలా, నీలాలయా, లీలా, రక్తా, బలాకేశా, లాలసా, విమలా, హుతాశా, విశాలాక్షీ, హ్రీంకారా, వడవాముఖీ, మహాక్రూరా, క్రోధనా, భయంకరీ, మహానసా, సర్వజ్ఞా, సరలా, తారా, ఋగ్వేదా, హయాననా, సారా, రససంగ్రాహీ, శబరా, తాలజంఘికా, రక్తాక్షీ, సుప్రసిద్ధా, విద్యుజ్జిహ్వా, కరంకిణీ, మేఘనాదా, ప్రచండా, ఉగ్రా, కాలకర్ణీ, వరప్రదా, చండా, చండవతీ, ప్రపంచా, ప్రళయాంతికా, శిశు వక్త్రా, పిశాచీ, పిశితాసవ, లోలుపా, ధమనీ, తపనీ, రాగిణీ, వికృతాననా, వాయువేగా, బృహత్కుక్షీ, వికృతా, విశ్వరూపికా, యమజిహ్వా, జయంతీ, దుర్జయా, జయంతికా, బిడాలీ, రేవతీ, పూతనా, విజయాంతికా.

అష్టహస్తాశ్చతుర్హస్తా ఇచ్ఛాస్త్రాః సర్వసిద్ధిదాః ।
భైరవశ్చార్కహస్తః స్యాద్దంతురాస్యో జటేందుభృత్ ॥9॥

ఈ యోగినులు ఎనిమిది లేదా నాలుగు హస్తములతో వుండవచ్చును. వారి ఇచ్ఛానుసారముగ ఆయుధములను ధరించవచ్చును. వీరు ఉపాసకులకు సంపూర్ణ సిద్ధులను ప్రసాదించగలరు. భైరవునకు పండ్రెండు భుజములుండవలెను. మోమున పండ్లు కనిపించునట్లుండవలెను. జటలో చంద్రుని ధరించి యుండాలి.

ఖడ్గాంకుశకుఠారేషు విశ్వాభయభృదేకతః ।
చాపత్రిశూలఖట్వాంగపాశకార్ధవరోద్యతః ॥10॥

ఒకవైపు నున్న చేతులలో ఖడ్గము, అంకుశము, కుఠారము, బాణము, అభయముద్ర, మరియొకవైపునున్న చేతులలో ధనుస్సు, త్రిశూలము, ఖట్వాంగము, పాశము, వరదముద్ర వుండాలి.

గజచర్మధరో ద్వాభ్యాం కృత్తివాసోఽహిభూషితః ।
ప్రేతాసనో మాతృమధ్యే పూజ్యః పంచాననోఽథవా ॥11॥

మిగిలిన రెండు చేతులలో గజచర్మమును, సర్పమును ధరించి వుండవలెను. అతనికి గజచర్మమే వస్త్రము మాతృకల నడుమ ప్రేతముపై కూర్చొని యుండును. పూజ్యుడైన భైరవునకు ఒకముఖము గాని అయిదు ముఖములు గాని వుండవచ్చును.

అవిలోమాగ్నిపర్యంతం దీర్ఘాష్టకైకభేదితమ్ ।
తత్షడంగాని జాత్యంతైరన్వితం చ క్రమాద్యజేత్ ॥12॥

తూర్పునుండి అవిలోమముగా ఆగ్నేయము వరకు అన్ని దిక్కులందును భైరవుని స్థాపించి, బీజమంత్రమును ఎనిమిది దీర్ఘ స్వరములతో ఒక్కొక్క దానిని వేరుచేసి, అనుస్వారయుక్తముచేసి, ఆయా దిక్కునందున్న భైరవునితో కలిపి, అన్నిటికీ చివర 'నమః' పదమును చేర్చి క్రమముగా పూజించవలెను.

(ఉదా: 'ఓం హ్రాం భైరవాయ నమః (ప్రాచ్యామ్), 'ఓం హ్రీం భైరవాయ నమః' (ఐశాన్యామ్),
'ఓం హ్రూం భైరవాయ నమః' (ఉదీచ్యామ్), 'ఓం హ్రేం భైరవాయ నమః' (వాయవ్యామ్),
'ఓం హ్రైం భైరవాయ నమః' (ప్రతీచ్యామ్), 'ఓం హ్రోం భైరవాయ నమః' (నైరృత్యామ్),
'ఓం హ్రౌం భైరవాయ నమః' (అవాచ్యామ్), 'ఓం హః భైరవాయ నమః' (ఆగ్నేయ్యామ్).

మందిరాగ్నిదలారూఢం సువర్ణరసనాన్వితమ్ ।
నాదబింద్విందుసంయుక్తం మాతృనాథాంగదీపితమ్ ॥13॥

ఈవిధంగా మంత్రోచ్ఛారణచేయుచు ఆయా దిక్కులలో భైరవపూజ చేయాలి. వీటిలో ఆరు బీజ మంత్రములతో షడంగన్యాసము చేసి, ఆ యా అంగముల పూజ చేయాలి. భైరవు నిట్లు ధ్యానించ వలెను. "మండలముయొక్క

ఆగ్నేయదళము నందు స్థాపించబడినవాడు, బంగారునాలుక కలిగినవాడు, నాద–బిందు–చంద్రులతో కూడిన వాడును, మాతృకాది ప్రత్యంగములతో ప్రకాశించు బైరవునకు నమస్కారము”అని.

వీరభద్రో వృషారూఢో మాతృగః చ చతుర్భుజః ।
గౌరీ తు ద్విభుజా త్ర్యక్షా శూలినీ దర్పణాన్వితా ॥14॥

వీరభద్రుడు వృషారూఢుడై, మాతృకాగణమునందుండును. అతనికి నాలుగు భుజములు వుండవలెను. గౌరీదేవికి రెండు చేతులు మూడు కన్నులు వుండును. ఒకచేతిలో శూలమును, మరియొక చేతిలో దర్పణమును ధరించియుండాలి.

త్రిశూలకుండికా కుండివరహస్తా చతుర్భుజా ।
అబ్జస్థా లలితా స్కందగణాదర్శశలాకయా ॥15॥

లలితాదేవి కమలముపై కూర్చొని నాలుగు భుజములలో త్రిశూలము, కమండలము, కుండికా, వరదముద్రను కలిగి యుండవలెను. స్కందుని అనుసరించి వుండు మాతృకాగణము చేతులలో దర్పణము, శలాకలు వుండాలి.

చండికాదశహస్తా స్యాత్ఖడ్గశూలారిశక్తిధృక్ ।
దక్షే వామే నాగపాశం చర్మాంకుశకుఠారకమ్ ॥16॥

ధనుః సింహే చ మహిషః శూలేన ప్రహతో౽గ్రతః ॥17॥

చండికకు పది భుజములు వుండవలెను. కుడిభుజములలో బాణ, ఖడ్గ, శూల, చక్ర, శక్తులను ఎడమ భుజములలో నాగపాశ, చర్మ, అంకుశ, కుఠారక ధనుస్సులను ధరించియుండవలెను. సింహము నధిష్ఠించి శూలమును ధరించి యుండును. ఎదుట శూలముచే చంపబడిన మహిషాసురుని శవము వుంయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే చతుష్షష్టియోగినీప్రతిమాలక్షణవర్ణనం నామ ద్విపంచాశత్తమో౽ధ్యాయః ॥52॥

అగ్నిమహాపురాణంలో చతుష్షష్టియోగినీప్రతిమాలక్షణ వర్ణనమనే యాబై రెండవ అధ్యాయం సమాప్తం.

త్రిపంచాశత్తమోఽధ్యాయః - యాభై మూడవ అధ్యాయం

లింగాది లక్షణమ్ - లింగాదిలక్షణం

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

లింగాదిలక్షణం వక్ష్యే కమలోద్భవ తచ్ఛృణు ।
దైర్ఘ్యార్ధ్యం వసుభిర్భక్త్వా త్యక్త్వా భాగత్రయం తతః ॥1॥

విష్కంభం భూతభాగైస్తు చతురస్రం తు కారయేత్ ।
ఆయామమృతుభిర్భక్త్వా ఏకద్విత్రిక్రమాన్న్యసేత్ ॥2॥

బ్రహ్మదేవా! లింగాది లక్షణములను చెప్పెదను వినుము. లింగముయొక్క పొడవులో సగమును ఎనిమిది భాగములు చేసి వాటిలో మూడుభాగములను వదలిపెట్టి, మిగిలిన ఐదు భాగములతో చతురస్రమైన విష్కంభమును చేయవలెను. మరలా పొడవును ఆరుభాగములు చేసి వాటిని ఒకటి రెండు, మూడు అను క్రమమున వేరుగా వుంచాలి.

బ్రహ్మవిష్ణుశివాంశేషు వర్ధమానోఽయముచ్యతే ।
చతురస్రోఽస్య కర్ణార్ధం గుహ్యకోణేషు లాంఛయేత్ ॥3॥

వీటిలో మొదటిది బ్రహ్మదేవుని భాగము. రెండవది విష్ణుభాగము. మూడవది శివుని భాగము. దీనికి 'వర్ధమాన' మని పేరు. చతురస్రమున కోణసూత్రార్థప్రమాణమును గ్రహించి, దానిలోని అన్ని కోణముల మీదను గుర్తులు వుంచాలి.

అష్టాగ్రో వైష్ణవో భాగః సిద్ధత్యేవ న సంశయః ।
షోడశాస్త్రం తతః కుర్యాద్ద్వాత్రింశాస్త్రం తతః పునః ॥4॥

ఇట్లు చేయగా ఎనిమిది కోణముల వైష్ణవభాగము సిద్ధించును. సందేహము లేదు. పిమ్మట పదునారు కోణములతోడను, ముప్పదిరెండు కోణములతోడను కూడిన దానిగా చేయాలి.

చతుష్షష్ట్యస్త్రకం కృత్వా వర్తులం సాధయేత్తతః ।
కర్తయేదథ లింగస్య శిరో వై దేశికోత్తమః ॥5॥

పిమ్మట అరువదినాలుగు కోణములు వుండునట్లు చేసి, ఒక గోళాకారరేఖను గీయవలెను. పిమ్మట శ్రేష్ఠుడైన ఆచార్యుడు లింగముయొక్క శిరోభాగమును ఖండించాలి.

విస్తారమథ లింగస్య అష్టధా సంవిభాజయేత్ ।
భాగార్ధార్ధం తు సంత్యజ్య ఛత్రాకారం శిరో భవేత్ ॥6॥

త్రిషు భాగేషు సదృశ ఆయామో యస్య విస్తరః ।
తద్విభాగసమం లింగం సర్వకామఫలప్రదమ్ ॥7॥

దైర్ఘ్యస్య తు చతుర్థేన విష్కంభం దేవపూజితే ।
సర్వేషామేవ లింగానాం లక్షణం శృణు సాంప్రతమ్ ॥8॥

తరువాత లింగముయొక్క విస్తారమును ఎనిమిది భాగములుగా విభజించవలెను. వాటిలో ఒకభాగముయొక్క నాల్గవ భాగమును విడువగా ఛత్రాకారమగు శిరస్సు ఏర్పడును. మూడు భాగములందును పొడవు వెడల్పులు సమానముగా వుండు లింగము సకల మనోభీష్టములను ఇచ్చును. దేవపూజితలింగమునందు పొడవులోని నాలుగవ భాగముచే విష్కంభము ఏర్పడును. ఇపుడు అన్ని విధములయిన లింగముల లక్షణములను వినుము.

మధ్యసూత్రం సమాసాద్య బ్రహ్మరుద్రాంతికం బుధః ।
షోడశాంగులలింగస్య షడ్భాగైర్భాజితో యథా ॥9॥

తద్వైయమనసూత్రాభ్యాం మానమంతరముచ్యతే ।
యవాష్టముత్తరే కార్యం శేషాణాం యవహానితః ॥10॥

బుద్ధిమంతుడు పదునారు అంగుళముల లింగమునకు మధ్యనున్న బ్రహ్మ రుద్ర భాగములకు సమీపమునందున్న సూత్రమును తీసుకొని దానిని ఆరు భాగములుగా విభజించవలెను. వైయమన సూత్రముల సహాయముతో నిర్ణయించబడిన ఈ పరిమాణమునకు 'అంతరము' అని పేరు. ఉత్తరము నందున్న లింగము ఎనిమిది యవలుండునట్టు జేయవలెను. మిగిలిన లింగములు ఒక్కొక్క యవ తక్కువగా వుండునట్లు చూడాలి.

అర్చాభాగం త్రిధా కృత్వా హ్యూర్ధ్వమేకం పరిత్యజేత్ ।
అష్టధా తద్ద్వయం కృత్వా ఊర్ధ్వం భాగత్రయం త్యజేత్ ॥11॥

పైన చెప్పిన లింగముయొక్క క్రిందిప్రదేశమును మూడు భాగములుగ విభజించి, పైభాగము నొకదానిని విడచివేయాలి. మిగిలిన రెండు భాగములను ఎనిమిది భాగములుగా విభజించి పై మూడు భాగములను విడిచివేయాలి.

ఊర్ధ్వం తు పంచమాద్భాగాద్భ్రామ్యలేఖా ప్రలంబయేత్ ।
భాగమేకం పరిత్యజ్య సంగమం కారయేత్తయోః ॥12॥

ఐదవ భాగముయొక్క పైభాగము నుండి తిరుగుచున్న ఒక దీర్ఘరేఖను గీయవలెను. ఒక భాగమును విడిచి మధ్యయందు ఆ రెండు రేఖలను కలపవలెను.

ఏతత్సాధారణం ప్రోక్తం లింగానాం లక్షణం మయా ।
సర్వసాధారణం వక్ష్యే పిండికాంతం నిబోధ మే ॥13॥

ఇట్లు లింగములయొక్క సాధారణలక్షణము నాచే చెప్పబడినది. ఇపుడు పిండిక యొక్క సర్వసాధారణ లక్షణమును చెప్పెదను తెలుసుకొనుము.

బ్రహ్మభాగప్రవేశం చ జ్ఞాత్వా లింగస్య చోచ్ఛ్రయమ్ ।
న్యసేద్బ్రహ్మశిలాం విద్వాన్ సమ్యక్కర్మశిలోపరి ॥14॥

బ్రహ్మభాగమునందు లింగముయొక్క ఎత్తును తెలుసుకొని, బుద్ధిమంతుడు, శిలాస్థాపనం చేసి, దానిపైన ఉత్తమరీతిచే కర్మసంపాదనము చేయాలి.

తథా సముచ్ఛ్రయం జ్ఞాత్వా పిండికాం ప్రవిభాజయేత్ ।
ద్విభాగముచ్ఛ్రితం పీఠం విస్తారో లింగసమ్మితమ్ ॥15॥

అలాగుననే పిండిక ఎత్తు తెలుసుకొని దానిని విభజించాలి. రెండు భాగముల ఎత్తును పీఠముగా గ్రహించాలి. వెడల్పు లింగముతో సమానముగా వుండవలెను.

త్రిభాగం మధ్యతః ఖాతం కృత్వా పీఠం విభాజయేత్ ।
స్వమానార్ధత్రిభాగేణ బాహుల్యం పరికల్పయేత్ ॥16॥

పీఠమధ్యభాగమున గుంట చేసి దానిని మూడు భాగములుగా విభజించాలి. తన ప్రమాణముయొక్క సగము త్రిభాగముచే 'బాహుళ్యము'ను ఏర్పరచాలి.

బాహుల్యస్య త్రిభాగేణ మేఖలామథ కల్పయేత్ ।
ఖాతం స్యాన్మేఖలాతుల్యం క్రమాన్నిమ్నం తు కారయేత్ ॥17॥

మేఖలాషోడశాంశేన ఖాతం వా తత్ప్రమాణతః ।
ఉచ్ఛ్రాయం తస్య పీఠస్య వికారాంగం తు కారయేత్ ॥18॥

బాహుళ్యముయొక్క మూడవభాగముచే మేఖల నిర్మించి, దానితో సమానముగ గుంటను చేసి, క్రమముగా దానిని పల్లము చేయవలెను. మేఖలయొక్క పదహారవ భాగము ననుసరించి పీఠము ఎత్తు నిర్ణయించాలి. దీనికి 'వికారాంగము' అని పేరు.

భూమౌ ప్రవిష్టమేకం తు భాగేనైకేన పిండికా ।
కంఠం భాగైస్త్రిభిః కార్యం భాగేనైకేన పట్టికా ।
ద్వ్యంశేన చోర్ధ్వపట్టం తు ఏకాంశాః శేషపట్టికాః ॥19॥

శిలయొక్క ఒక భాగము భూమిలోనికి వెళ్ళాలి. ఒకభాగములో పిండిక నిర్మితము కావలెను. మూడు భాగములతో కంఠము, ఒక భాగముతో పట్టిక నిర్మించాలి.

భాగం భాగం ప్రవిష్టం తు యావత్కంఠం తతః పునః ॥20॥

రెండు భాగములపైన పట్టము నిర్మించవలెను. ఒక భాగముచే శేషపట్టికను నిర్మించాలి. కంఠము వరకు ఒక్కొక్క భాగమును ప్రవేశింపచేయాలి.

నిర్గమం భాగమేకం తు యావద్వై శేషపట్టికా ।
ప్రణాలస్య త్రిభాగేణ నిర్గమస్తు త్రిభాగతః ॥21॥

మూలేంగుల్యగ్రవిస్తారమగ్రే త్ర్యంశేన చార్ధతః ।
ఈషన్నిమ్నం తు కుర్వీత ఖాతం తచ్చోత్తరేణ వై ॥22॥

పిండికాసహితం లింగమేతత్సాధారణం స్మృతమ్ ॥23॥

పిమ్మట ఒక భాగముచే నీరుపోవు మార్గము శేషపట్టిక వరకు వుండునట్లు చేయాలి. ప్రణాలము యొక్క మూడవభాగము చేత నీరుపోవు(నిర్గమన)మార్గము ఏర్పడవలెను. మూడవభాగము ఆరంభమున వ్రేలిభాగమంత గుంట వుండి అది మూడవభాగములో సగము విస్తారముండవలెను. ఆ గుంట ఉత్తరము వైపు వుండవలెను. ఇది పిండికాసహితమైన సాధారణ లింగలక్షణము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే లింగాదిలక్షణవర్ణనం నామ త్రిపంచాశత్తమోఽధ్యాయః ॥53॥

అగ్నిమహాపురాణంలో లింగాదిలక్షణవర్ణనమనే యాభై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుష్పంచాశత్తమోఽధ్యాయః – యాభై నాల్గవ అధ్యాయం

లింగమానవ్యక్తావ్యక్తలక్షణాదికథనమ్ – లింగమానముయొక్క వ్యక్తావ్యక్తలక్షణాది కథనం

శ్రీభగవానువాచ – శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

వక్ష్యామ్యన్యప్రకారేణ లింగమానాదికం శృణు ।
వక్ష్యే లవణజం లింగం ఘృతజం బుద్ధివర్ధనమ్ ॥1॥

ఓ బ్రహ్మదేవా! మరో ప్రకారముగా లింగమానాదులను చెప్పబోతున్నాను వినండి! లవణముతోను, ఘృతముతోను చేసిన (శివ) లింగములు బుద్ధిని వృద్ధిచేయును.

భూతయే వస్త్రలింగం తు లింగం తత్కాలికం విదుః ।
పక్వాపక్వం మృణ్మయం స్యాదపక్వాత్పక్వజం పరమ్ ॥2॥

వస్త్రముతో చేసిన లింగము ఐశ్వర్యప్రదాయకము. ఇది తాత్కాలిక లింగము. మట్టితో చేసిన లింగము పక్వము, అపక్వము అని రెండు విధములు. అపక్వలింగము కన్నా పక్వలింగము శ్రేష్ఠమైనది.

తతో దారుమయం పుణ్యం దారుజాచ్ఛైలజం వరమ్ ।
శైలద్వారం తు ముక్తాజం తతో లౌహం సువర్ణజమ్ ॥3॥

దాని కన్ననూ కొయ్యతో చేసిన లింగము పుణ్యప్రదము. దానికన్ననూ శిలతోచేసిన లింగము శ్రేష్ఠము. శిలాలింగము కన్నా ముత్యములతో చేసిన లింగము ఉత్తమము. దాని కన్ననూ సువర్ణలోహముతో చేసిన లింగము ఉత్తమోత్తమము.

రాజతం కీర్తితం తామ్రం పైత్తలం భుక్తిముక్తిదమ్ ।
రత్నజం రసలింగం చ భుక్తిముక్తిప్రదం వరమ్ ॥4॥

వెండి, రాగి, ఇత్తడి, రత్నములు, పాదరసము వీటితో నిర్మించిన లింగములు జీవించి వుండగా సుఖమును, మరణించిన తరువాత మోక్షమును సిద్దింప చేయును.

రసజం రజలోహాదిరత్నగర్భం తు బంధయేత్ ।
మానాది లౌష్టసిద్ధాది స్థాపితేఽథ స్వయంభువి ॥5॥

రసలింగమును రత్నములలోగాని సువర్ణాది లోహములలో గాని బంధించవలెను. సిద్ధాదులచే స్థాపించబడిన లింగములకు మరియు స్వయంభూలింగములకు కొలతలు మొదలయిన వాటిని చూచుట యుక్తము కాదు.

బాణే చ స్వేచ్ఛయా తేషాం పీఠప్రాసాదకల్పనా ।
పూజయేత్సూర్యబింబస్థం దర్పణే ప్రతిబింబితమ్ ॥6॥

పూజ్యో హరస్తు సర్వత్ర లింగే పూర్ణార్చనం భవేత్ ।
హస్తోత్తరోచ్ఛ్రితం శైలం దారుజం తద్వదేవ హి ॥7॥

నర్మదోద్భవములైన బాణలింగవిషయమున కూడా ప్రమాణాదులను పాటించనవసరము లేదు. అట్టి లింగములకు స్వేచ్ఛగా పీఠ, ప్రాసాదాదులను నిర్మించవచ్చును. సూర్యమండలము నందున్న శివలింగమును అద్దములో ప్రతిబింబింప చేసి పూజించాలి. శివుడు అంతటా పూజనీయుడే. కాని శివలింగము నందు చేయు శివపూజ పరిపూర్ణార్చన అగును. శిలతో చేసిన శివలింగము ఎత్తు హస్తము కంటె ఎక్కువ వుండవలెను. కొయ్యతో చేసిన లింగము కూడా అంతే ప్రమాణమున వుండవలెను.

చలమంగులమానేన ద్వారగర్భకరైః స్థిరమ్ ।
అంగులాద్గృహలింగం స్యాద్యావత్పంచదశాంగులమ్ ॥8॥

చలలింగ స్వరూపమును అంగుళమానానుసారముగను, స్థిరలింగస్వరూపమును ద్వార-గర్భ-హస్త మానానుసారముగ నిర్ణయించాలి. గృహములలో పూజింపబడు చలలింగముల ప్రమాణము ఒక అంగుళము మొదలు పదునైదు అంగుళముల వరకు వుండవచ్చును.

ద్వారమానాత్రిసంఖ్యాకం నవధా గర్భమానతః ।
నవధాగర్భమానేన లింగం ధామ్ని చ పూజయేత్ ॥9॥

ద్వారమానమును బట్టి లింగములు కనిష్ఠము, మధ్యమము, జ్యేష్ఠము అని మూడు విధములు. వీటిలో ఒక్కొక్కటి గర్భమానమును బట్టి తొమ్మిదేసి భేదములగును. వీటిని దేవాలయములలో మాత్రమే పూజించాలి.

ఏవం లింగాని షట్త్రింశత్ జ్ఞేయాని జ్యేష్ఠమానతః ।
మధ్యమానేన షట్త్రింశత్ షట్త్రింశదధమేన చ ॥10॥

ఈవిధంగా లింగములు జ్యేష్ఠమానముననుసరించి ముప్పదియారు, మధ్యమానముననుసరించి ముప్పదియారు, అధమ (కనిష్ఠ) మానముననుసరించి ముప్పదియారు లింగములగును.

ఇత్థమైక్యేన లింగానాం శతమష్టోత్తరం భవేత్ ।
ఏకాంగులాది పంచాంతం కనిష్ఠం చలముచ్యతే ॥11॥

షడాదిదశపర్యంతం చలలింగం చ మధ్యమమ్ ।
ఏకాదశాంగులాది స్యాజ్జ్యేష్ఠం పంచదశాంతికమ్ ॥12॥

ఇట్లు అన్నింటినీ కలుపగా నూట ఎనిమిది చలలింగములేర్పడును. ఒక అంగుళముతో మొదలుకొని ఐదు అంగుళముల వరకు గలవి కనిష్ఠలింగములని, ఆరు నుండి పది అంగుళముల వరకు గలిగినవి మధ్యమ లింగములని, పదునొకండు నుండి పదునైదు అంగుళములు గలవి జ్యేష్ఠచలలింగములని చెప్పబడుచున్నవి.

షడంగులం మహారత్నై రత్నైరన్యైర్నవాంగులమ్ ।
రవిభిర్హేమతారోత్థం లింగం శేషైస్త్రిపంచభిః ॥13॥

విలువైన రత్నములతో నిర్మించిన లింగము ఆరు అంగుళములు, సామాన్య రత్నములతో నిర్మించిన లింగము తొమ్మిది అంగుళములు, సువర్ణనిర్మితములు పండ్రెండు అంగుళములు, ఇతర పదార్థములచే నిర్మించబడిన లింగములు పదునైదు అంగుళాలు వుండాలి.

షోడశాంశే చ వేదాంశే యుగం లుప్తోర్ధ్వదేశతః ।
ద్వాత్రింశత్షోడశాంశాశ్చ కోణయోస్తు విలోపయేత్ ॥14॥

చతుర్నివేశనాత్కంఠో వింశతిస్త్రియుగైస్తథా ।
పార్శ్వాభ్యాం విలుప్తాభ్యాం ఘనలింగం భవేద్వరమ్ ॥15॥

ధామ్నో యుగర్తుర్నాగాంశైర్ద్వారమానోనితం క్రమాత్ ।
లింగే ద్వారోచ్ఛ్రయాదర్వాగ్భవేత్పాదోనితం క్రమాత్ ॥16॥

గర్భార్ధేనాధమం లింగం భూతాంశైః స్యాత్త్రిభిర్వరమ్ ।
తయోర్మధ్యే చ సూత్రాణి సప్త సంపాతయేత్సమమ్ ॥17॥

లింగ నిర్మాణమునకు ఉద్దేశించిన శిలను పదునారు భాగములు చేసి పై నాలుగు భాగములలో (ప్రక్కనున్న) రెండు భాగములను తీసివేయాలి. మరల ముప్పదిరెండు భాగములు చేసి దాని రెండు కోణములందుండు పదునారు భాగములను తీసివేయాలి. మరలా దానిలో నాలుగు భాగములు కలుపగా కంఠము ఏర్పడును. (అనగా ఇరువది భాగములు కంఠముగా ఏర్పడును.) రెండు ప్రక్కల వున్న పండ్రెండు భాగములను తీసివేయుటవలన ఘనలింగము ఏర్పడును. దేవాలయపు ఎత్తును పదునారు భాగములుగా విభజించి, నాలుగు, ఆరు, ఎనిమిది భాగముల ఎత్తుచే వరుసగా కనిష్ఠ, మధ్య, జ్యేష్ఠ ద్వారములు ఏర్పరచాలి. ద్వారము ఎత్తులో నాలుగవ వంతు తగ్గించగా అది లింగము యొక్క ఎత్తు అగును. లింగశిలాగర్భము ఎత్తులో సగము ఎత్తుగల శివలింగము కనిష్ఠము. పదునైదు భాగముల ఎత్తు గలది జ్యేష్ఠము. ఈ రెండింటి నడుమ ఏడుచోట్ల సమానముగా సూత్రపాతము చేయాలి.

ఏవం స్యుర్నవసూత్రాణి భూతసూత్రైశ్చ మధ్యమమ్ ।
ద్వ్యంతరో వామభాగశ్చ లింగానాం దీర్ఘతా నవ ॥18॥

ఈవిధంగా తొమ్మిది సూత్రములగును. ఈ తొమ్మిది సూత్రములలో ఐదు సూత్రముల ప్రమాణము గల లింగము మధ్యమము. లింగముల ఎత్తులో రెండేసి భాగముల తేడా వుండును. ఈవిధంగా లింగముల పొడవును బట్టి తొమ్మిది లింగములు నిర్మాణమగును.

హస్తాద్వివర్ధతే హస్తో యావత్స్యుర్నవ పాణయః ।
హీనమధ్యోత్తమం లింగం త్రివిధం త్రివిధాత్మకమ్ ॥19॥

హస్తప్రమాణముచే లింగమును నిర్మించినచో, మొదటి లింగప్రమాణము ఒక హస్తము, రెండవ లింగప్రమాణము మొదటిదాని కన్నా ఒక హస్తము ఎక్కువ వుండవలెను. ఈ విధంగా ఒక్కొక్క హస్తము పెంచుతూ పోయిన చివరికి తొమ్మిది హస్తములతో లింగము ఏర్పడును. పైన చెప్పిన హీన, మధ్యమ, జ్యేష్ఠలింగములలో ఒక్కొక్క దానికి మూడేసి భేదము లేర్పడును.

ఏకైకలింగమధ్యేషు త్రీణి త్రీణి చ పాదశః ।
లింగాని ఘటయేద్ధీమాన్ షట్సు చాష్టోత్తరేషు చ ॥20॥

స్థిరదీర్ఘప్రమాణైస్తు ద్వారగర్భకరాత్మికా ॥
భాగేశం చాప్యమీశం చ దేవేశం తుల్యసంజ్ఞితమ్ ॥21॥

బుద్ధిమంతుడు ఒక్కొక్క లింగమునందు విభాగపూర్వకముగా మూడేసి లింగములను నిర్మింపచేయవచ్చును. ఒక స్థిరలింగమును ద్వారమానము, గర్భమానము, హస్తమానము అను మానముల ననుసరించి నిర్మించవచ్చును. ఈ మూడు మానముల ననుసరించియే (ఆ లింగమునకు) భగేశుడు, జలేశుడు, దేవేశుడు అను మూడు పేర్లు నిర్ణయించబడ్డాయి.

చత్వారి లింగరూపాణి విష్కంభేణ తు లక్షయేత్ ।
దీర్ఘమాయాన్వితం కృత్వా లింగం కుర్యాత్త్రిరూపకమ్ ॥22॥

చతురష్టాష్టవృత్తం చ తత్త్వత్రయగుణాత్మకమ్ ।
లింగానామీప్సితం దైర్ఘ్యం తేన కృత్వాఽఙ్గులాని వై ॥23॥

ధ్వజాద్యాయైః సురైర్భూతైః శిఖిభిర్వా హరేత్కృతీ ।
తన్యంగులాని యచ్ఛేషం లక్షయేచ్చ శుభాశుభమ్ ॥24॥

విష్కంభ (విస్తార)మును బట్టి లింగములను నాలుగు రూపములుగా గుర్తించవచ్చును. దీర్ఘాది ఆయాదుల ననుసరించి లింగమును మూడు రూపములలో నిర్మించవచ్చును. ఈమూడు విధముల లింగముల పొడవు నాలుగు లేదా ఎనిమిది హస్తములుండుట మంచిది. ఇవి వరుసగా త్రిగుణస్వరూపములు. లింగము పొడవు ఎన్ని హస్తములున్నదో, అన్ని హస్తములను అంగుళములలోనికి మార్చి, ఎనిమిది, ఏడు, ఐదు, మూడు సంఖ్యలచే విభజించాలి. విభజించగా వచ్చిన భాగములను బట్టి శుభాశుభములు నిర్ణయించాలి.

ధ్వజాద్యా ధ్వజసింహేభవృషాః శ్రేష్ఠాః పరేశుభా ।
స్వరేషు షడ్జగాంధారపంచమాః శుభదాయకాః ॥25॥

ధ్వజాది ఆయములలో ధ్వజ, సింహ, గజ, వృషభ ఆ యములు శ్రేష్ఠకరమైనవి. మిగిలిన నాలుగు ఆయములు అశుభములు. స్వర సంఖ్య (7) చేత భాగించినపుడు షడ్జ, గాంధార, పంచమములు (శేషము అయినచో) శుభదాయకములు.

భూతేషు చ శుభా భూః స్యాదగ్నిశ్చాహవనీయకః ।
ఉక్తాయామస్య చార్ధాంశే నాగాంశైర్భాజితే క్రమాత్ ॥26॥
రసభూతాంశషష్ఠాంశత్ర్యంశాధికశరైర్భవేత్ ।
ఆద్యానాద్యసురేజ్యార్కతుల్యానాం చతురస్రతా ॥27॥

భూతము (5)ల చేత భాగించినపుడు శేషము పృథివి అయిన శుభము. అగ్ని (3) చేత భాగించినపుడు శేషము ఆహవనీయమైన శుభము. లింగము పొడవును సగము చేసి, దానిని ఎనిమిదిచే భాగించినపుడు శేషము ఏడు వచ్చినచో ఆ లింగము 'ఆద్యము', శేషము అయిదు కన్నా అధికమైనచో 'అనాద్యము' శేషము ఆరు కన్నా అధికమైనచో 'సురేజ్యము', (దేవార్చిత) మూడు అంశములకన్నా శేషము అధికమైనచో 'అర్కతుల్యము' ఈ నాలుగు విధముల లింగములు చతరస్రముగా (నాలుగు కోణములతో) నుండును.

పంచమం వర్ధమానాఖ్యం వ్యాసానాహప్రవృద్ధితః ।
ద్విధా భేదా బహూన్యత్ర వక్ష్యంతే విశ్వకర్మతః ॥28॥

అయిదవది 'వర్ధమాన'మను లింగము. దీనికి వ్యాసము కన్నను అనాహము అధికముగా నుండును. అనాహము వ్యాసముతో సమానముగా వుండుట, వ్యాసము కన్ననూ పెద్దదిగా వుండుట అను దానిని బట్టి, ఈ లింగములలో రెండు భేదములు. విశ్వకర్మశాస్త్రానుసారము ఈ వర్ధమానలింగములనేక విధములు. వాటి వివరములిట్లుండును.

ఆద్యాదీనాం త్రిధా స్థౌల్యాదవధూతం తథాఽష్టధా ।
త్రిధా హస్తాజ్జినాఖ్యం చ యుక్తం సర్వసమేన చ ॥29॥

స్థూలత్వాదులచే ఆద్యాదిలింగములు మూడు విధములు. వాటికి ఒక్కొక్క యవ చొప్పున పెంచగా మొత్తము ఎనిమిది విధముల లింగములు ఏర్పడును. హస్తమానమును బట్టి 'జిన' అను లింగము కూడా మూడు విధములగును. దానిని సర్వసమలింగమున కలపాలి.

పంచవింశతిలింగాని నాద్యే దేవార్చితే తథా ।
పంచసప్తభిరేకత్వాజ్జినైర్భక్తైర్భవంతి హి ॥30॥

'అనాది' దేవార్చిత', లింగములు ఇరువదిఐదు లింగములగుచున్నవి. అవి – ఏక, జిన, భక్త భేదములచేత డెబ్బదియైదు భేదములగును.

చతుర్దశసహస్రాణి చతుర్దశశతాని చ ।
ఏవమష్టాంగులవిస్తారో నవైకకరగర్భతః ॥31॥

అన్నియు కలపగా పదనైదు వేల, నాలుగువందల శివలింగములగును. ఎనిమిది అంగుళముల విస్తారము గల లింగము కూడా ఏకాంగుళమానము, హస్తమానము, గర్భమానము అను మానత్రయము ననుసరించి తొమ్మిది భేదములగును.

తేషాం కోణార్ధకోణాస్తైశ్ఛింద్యాత్కోణాని సూత్రకైః ।
విస్తారం మధ్యతః కృత్వా స్థాప్యం వా మధ్యతస్త్రయమ్ ॥32॥

విభాగాదూర్ధ్వమష్టాస్రో ద్వ్యష్టాస్రః స్యాచ్ఛివాంశకః ।
పాదాజ్జాన్వంతకో బ్రహ్మా నాభ్యంతో విష్ణురిత్యతః ॥33॥

వీటి నన్నింటిని కోణము, అర్ధకోణములందున్న సూత్రములచే వీటి కోణములను విభజించిన, ఒక్కొక్క విభాగము యొక్క విస్తారమును, లింగమధ్యభాగవిస్తారమునకు సమానముగా భావించి మధ్య, ఊర్ధ్వ, అధో భాగములను ఏర్పరచవలెను. మధ్యభాగముపై నున్న అష్టకోణము లేదా షోడశకోణ విభాగము శివుని అంశము. మూలభాగము నుండి జానువు వరకు వుండు లింగముయొక్క అధోభాగము బ్రహ్మయొక్క అంశము. జానువు నుండి నాభివరకు గల లింగముయొక్క మధ్యభాగము విష్ణువుయొక్క అంశము.

మూర్ధాంతో భూతభాగేశో వ్యక్తేఽవ్యక్తే చ తద్వతి ।
పంచలింగవ్యవస్థాయాం శిరో వర్తులముచ్యతే ॥34॥

ఛత్రాభం కుక్కుటాభం వా బాలేందుపురుషాకృతిః ।
ఏకైకస్య చతుర్భేదైః కామభేదాత్ఫలం వదే ॥35॥

మూర్ధాంతభాగము భూతభాగేశ్వరునిది. వ్యక్త-అవ్యక్త లింగము లన్నింటికీ ఇదే పద్ధతి. ఐదులింగముల వ్యవస్థ వున్న శివలింగమునకు శిరోభాగమును గుండ్రముగా చేయాలి. ఈ గోళాకారము ఛత్రమువలె, లేదా కోడిగ్రుడ్డు వలె లేదా నవోదితచంద్రుని వలె వుండవచ్చును. కామ్యభేదమును బట్టి నాలుగు విధములగు ఫలబేధములను చెబుతున్నాను.

లింగమస్తకవిస్తారం వసుభక్తం తు కారయేత్ ।
ఆద్యభాగం చతుర్ధా తు విస్తారోచ్ఛ్రాయతో భజేత్ ॥36॥

చత్వారి తత్ర సూత్రాణి భాగభాగానుపాతనాత్ ।
పుండరీకం తు భాగేన విశాలాఖ్యం విలోపనాత్ ॥37॥

త్రిశాతనాత్తు శ్రీవత్సం శత్రుకృద్వేదలోపనాత్ ।
శిరః సర్వసమం శ్రేష్ఠం కుక్కుటాభం సురాహ్వయే ॥38॥

లింగము యొక్క శిరోవిస్తారము ఎన్ని అంగుళములుండునో ఆ సంఖ్యను ఎనిమిదితో భాగించాలి. అట్లు భాగించి, మొదటి నాలుగు భాగముల విస్తార ఔన్నత్యముల ననుసరించి గ్రహించాలి. అందులో ఒక భాగమును తీసివేసిన 'పుండరీకము' అను లింగము, రెండు భాగములను తీసివేసిన 'విశాలము' అను లింగము, మూడు భాగములను తీసివేసిన 'శ్రీవత్సము' అను లింగము, నాలుగు భాగములను తీసివేసిన 'శత్రుకారకము' అను లింగము ఏర్పడును. అన్నివైపుల నుండి సమముగా నున్న శిరోభాగముగల లింగము శ్రేష్ఠమైనది. 'దేవార్చిత' లింగము యొక్క శిరోభాగము కుక్కుటాండము (కోడిగ్రుడ్డు)వలె గుండ్రముగా వుండును.

చతుర్భాగాత్మకే లింగే త్రపుషం ద్వయలోపనాత్ ।
అనాద్యస్య శిరః ప్రోక్తమర్ధచంద్రం శిరః శృణు ॥39॥

చతుర్భాగాత్మకమైన లింగమునందు పై రెండుభాగములను తొలగించిన 'త్రపుష'మను లింగము ఏర్పడును. ఇది 'అనాద్య' మను లింగముయొక్క శిరస్సుగా చెప్పబడుచున్నది. ఇప్పుడు అర్ధచంద్రాకార (నవోదితచంద్ర) శిరస్సును గూర్చి వినుము.

అంశాత్ప్రాంతే యుగాంశైశ్చ ద్వైకాహన్యాఽమృతాక్షకమ్ ।
పూర్ణబాలేందుకుముదం ద్విత్రివేదక్షయాత్క్రమాత్ ॥40॥

చతుస్త్రిరేఖం వదనం ముఖలింగమతః శృణు ।
పూజభాగః ప్రకర్తవ్యో మూర్త్యగ్నిపదకల్పితః ॥41॥

శివలింగ ప్రాంతభాగపు ఒక అంశమును నాలుగు అంశములుగా జేసి, ఒక అంశమును వదిలినచో దానికి 'అమృతాక్షకము' అని పేరు. రెండవ, మూడవ, నాలుగవ అంశములను తొలగించినచో క్రమముగా వాటిని 'పూర్ణేందు', 'బాలేందు', 'కుముదము' అను పేర్లు గల లింగము లేర్పడును. ఇవి క్రమముగ చతుర్ముఖ, త్రిముఖ, లింగములు. ఆ తరువాత ముఖలింగమును గూర్చి వినుము. ముఖలింగమును మూర్తిపూజ, అగ్నిపూజ, పదపూజ అని మూడు విధములుగా కల్పించుకోవాలి.

అర్కాంశం పూర్వవత్త్యక్త్వా షట్స్థానాని చ వర్తయేత్ ।
శిరోన్నతిః ప్రకర్తవ్యా లలాటం నాసికా తతః ॥42॥

వదనం చిబుకం గ్రీవా యుగభాగైర్భుజాక్షిభిః ।
కరాభ్యాం ముకులీకృత్య ప్రతిమాయాః ప్రమాణతః ॥43॥

ముఖం ప్రతి సమః కార్యో విస్తారాదష్టమాంశతః ।
చతుర్యుగం మయా ప్రోక్తం త్రిముఖం చోచ్యతే శృణు ॥44॥

వెనుకటి వలె ద్వాదశాంశమును విడిచి ఆరుభాగముల ద్వారా ఆరుస్థానములను అభివ్యక్తము చేయాలి. శిరస్సు ఎత్తుగా వుండునట్లును, లలాటము, నాసికా, ముఖ, చిబుక, కంఠములు స్పష్టముగా కనబడునట్లు వుండాలి. నాలుగు అంశములచే రెండు భుజములను, నేత్రములను ఏర్పరచవలెను. ప్రతిమాప్రమాణానుసారము హస్తము ముకుళాకారముగ ఏర్పరచి, విస్తారములోని ఎనిమిదవ అంశముచే నాలుగు ముఖములను ఏర్పరచవలెను. అన్ని ప్రక్కల నుండియు సమముగా నుండాలి ఇంతవరకు చతుర్ముఖలింగమును గూర్చి చెప్పితిని. ఇపుడు త్రిముఖలింగమును గురించి చెప్పెదను వినుము.

కర్ణపాదాధికాస్తస్య లలాటాదీని నిర్దిశేత్ ।
భుజౌ చతుర్భిర్భాగైస్తు కర్తవ్యౌ పశ్చిమోర్జితౌ ॥45॥

విస్తారాదష్టమాంశేన ముఖానాం ప్రతినిర్గమః ।
ఏకవక్త్రం తథా కార్యం పూర్వాస్యం సౌమ్యలోచనమ్ ॥46॥

లలాటనాసికావక్త్రగ్రీవాయాం చ వివర్తయేత్ ।
భుజాచ్చ పంచమాంశేన భుజహీనం వివర్తయేత్ ॥47॥

చతుర్ముఖలింగము కంటె త్రిముఖలింగమునకు చెవులు, పాదములు, అధికము. లలాటాదులను వెనుకటివలెనే ఏర్పరచవలెను. నాలుగు అంశములతో రెండు భుజములను నిర్మించాలి. వాటి వెనుక భాగము దృఢముగా వుండవలెను. విస్తారముయొక్క ఎనిమిదవ అంశమున మూడు ముఖములను స్పష్టముగా కనబడవలెను. (ఏకముఖలింగము) ఏకముఖమును లింగమునకు తూర్పువైపున నిర్మింపవలెను. దాని నేత్రములు సౌమ్యముగా వుండవలెను. దాని లలాట, నాసికా, ముఖ, కంఠములు పైకి ఉబికి వుండవలెను. బాహువిస్తారములో ఐదవ అంశముచే పైన చెప్పిన అవయవముల నిర్మాణము జరుపవలెను. దానిని బాహురహితముగ వుంచవలెను.

విస్తారస్య షడంశేన ముఖైర్నిగమనం హితమ్ ।
సర్వేషాం ముఖలింగానాం త్రపుషం వాఽథ కుక్కుటమ్ ॥48॥

ఇక ఏకముఖలింగవిస్తారములో ఆరవఅంశమునందు ముఖనిర్మాణం హితకర(శ్రేష్ఠ)మని చెప్పబడింది. అన్ని ముఖలింగముల శిరోభాగములు త్రపుషాకారములోగాని కుక్కుటాండాకారములోగాని వుండవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే లింగమానవ్యక్తావ్యక్తలక్షణాదికథనం నామ చతుష్పంచాశత్తమోఽధ్యాయః ॥54॥

అగ్నిమహాపురాణంలో లింగమానంయొక్క వ్యక్తావ్యక్తలక్షణముల కథనం అనే
యాబై నాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచపంచాశత్తమోఽధ్యాయః - యాభై అయిదవ అధ్యాయం

పిండికాలక్షణమ్ - పిండికాలక్షణం

శ్రీభగవానువాచ - శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

అతఃపరం ప్రవక్ష్యామి ప్రతిమానాం తు పిండికామ్ ।
దైర్ఘ్యేణ ప్రతిమా తుల్యా తదర్ధేన తు విస్తృతా ॥1॥

ఉచ్ఛ్రితాऽऽయామతోఽర్ధేన సువిస్తారాऽర్ధభాగతః ।
తృతీయేన తు వా తుల్యాం తత్త్రిభాగేన మేఖలామ్ ॥2॥

బ్రహ్మదేవా! నేను ఇపుడు ప్రతిమల యొక్క పిండిక(పీఠిక)ల లక్షణములను చెప్పెదను. పిండిక పొడవు ప్రతిమ పొడవుతో సమానముగాను, విస్తృతి (వెడల్పు)లో సగముగాను వుండాలి. పిండిక ఎత్తు ప్రతిమ ఎత్తులో సగముండవలెను. లేదా పిండిక యొక్క విస్తారము పొడవులో మూడవవంతు వుండవలెను. దాని మూడవ వంతు మేఖల నిర్మించాలి.

ఖాతం చ తత్ప్రమాణం తు కించిదుత్తరతో నతమ్ ।
విస్తారస్య చతుర్థేన తోయమార్గం తు కారయేత్ ॥3॥

నీరు ప్రవహించుటకై వున్న గర్తము కొలత మేఖల కొలతతో సమానముగా వుండవలెను. ఆ గర్తము ఉత్తరమువైపు కొంచెను పల్లముగా వుండాలి. పిండిక విస్తారములో నాలుగవవంతుతో నీరు బయటకు పోవుటకు నాళమార్గము నిర్మించాలి.

పిండికార్ధేన వా తుల్యం దైర్ఘ్యమీశస్య కీర్తితమ్ ।
ఐశం వా తుల్యదీర్ఘం జ్ఞాత్వా సూత్రం ప్రకల్పయేత్ ॥4॥

మూలభాగమున దాని విస్తారము మూలముతో సమానముగా వుండవలెను. పైకి పోయిన కొలది సగము వుండవలెను. ఈ జలమార్గము పిండికా విస్తారములో మూడవవంతుగాని, సగముగాని వుండవలెను. దాని పొడవు ప్రతిమ పొడవెంతో అంతే వుండవలెను. లేదా ప్రతిమపొడవు పిండికపొడవులో సగముండవలెను. దానిని బాగుగా అర్థము చేసుకొని దానికి సూత్రపాతము చేయాలి.

ఉచ్ఛ్రాయం పూర్వవత్కుర్యాద్భాగషోడశసంఖ్యయా ।
అధః షట్కం ద్విభాగం తు కంఠే కుర్యాత్త్రిభాగకమ్ ॥5॥

శేషాస్త్వేకైకశః కార్యాః ప్రతిష్ఠా నిర్గమస్తథా ।
పట్టికా పిండికా చేయం సామాన్యప్రతిమాసు చ ॥6॥

వెనుక చెప్పినట్లు ప్రతిమ ఎత్తు షోడశభాగ సంఖ్యానుసారముగ చేయవలెను. ఎనిమిదవ భాగము క్రిందనున్న అర్ధాంగముగా చేయవలెను. దీనిపై నున్న మూడు భాగములు గ్రహించి కంఠమును నిర్మించవలెను. మిగిలిన భాగములను ఒక్కొక్క దానిని ప్రతిష్ఠ, నిర్గమము, పట్టిక మొదలగు వాటికై కేటాయించవలెను. ఇది ప్రతిమా పిండికల సామాన్యలక్షణము.

ప్రాసాదద్వారమానేన ప్రతిమాద్వారముచ్యతే ।
గజవ్యాలకసంయుక్తా ప్రభా స్యాత్ప్రతిమాసు చ ॥7॥

పిండికాపి యథాశోభం కర్తవ్యా సతతం హరేః) ॥8॥

సర్వేషామేవ దేవానాం విష్ణూక్తం మానముచ్యతే ।
దేవీనామపి సర్వాసాం లక్ష్మ్యుక్తం మానముచ్యతే ॥9॥

ప్రాసాద, ద్వార దైర్ఘ్యవిస్తారములను బట్టి ప్రతిమాగృహద్వారము వుండవలెను. ప్రతిమల ప్రభలపై ఏనుగులు, సర్పములు, మొదలగు రూపములు చిత్రించవలెను. శ్రీహరియొక్క పిండికలు కూడా శోభాయమానముగా నుండవలెను. ఇతర దేవతాప్రతిమల ప్రమాణము లన్నియు, విష్ణుప్రతిమల ప్రమాణములవలెనే వుండవలెను. దేవీప్రతిమల ప్రమాణములు లక్ష్మీప్రతిమాప్రమాణముల వలె వుండవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పిండికాలక్షణవర్ణనం నామ పంచపంచాశత్తమోఽధ్యాయః ॥55॥

అగ్నిమహాపురాణంలో పిండికాలక్షణమనే యాభై అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్పంచాశత్తమోఽధ్యాయః - యాబై ఆరవ అధ్యాయం
దశదిక్పాలయాగకథనమ్ - దశదిక్పాలయాగకథనం

శ్రీభగవానువాచ - శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

ప్రతిష్ఠాపంచకం వక్ష్యే ప్రతిమాత్మా తు పురుషః ।
ప్రకృతిః పిండికా లక్ష్మీః ప్రతిష్ఠా యోగకస్తయోః ॥1॥

ఇపుడు ఐదు ప్రతిష్ఠాంగములను చెప్పెదను. ప్రతిమ పురుషునకు ప్రతీక. పిండిక ప్రకృతికి ప్రతీక. (లేదా ప్రతిమ నారాయణస్స్వరూపము పిండిక లక్ష్మీస్వరూపము) ఈ రెండింటి యోగము (కలయిక) నే ప్రతిష్ఠ అనబడింది.

ఇచ్ఛాఫలార్థిభిస్తస్మాత్ప్రతిష్ఠా క్రియతే నరైః ।
గర్భసూత్రం తు నిస్సార్య ప్రాసాదస్యాగ్రతో గురుః ॥2॥

అష్టషోడశవింశాంతం మండపం చాధమాదికమ్ ।
స్నానార్థం కలశార్థం చ యాగద్రవ్యార్థమర్ధతః ॥3॥

అందువలననే ఆయా ఫలముల నభిలషించువారిచేత ఆయా దేవతలప్రతిష్ఠ చేయబడుచున్నది. ఆచార్యుడు దేవాలయము ఎదుట గర్భసూత్రము నుంచి ఎనిమిది లేదా పదునారు లేదా ఇరువది హస్తముల మంటపమును నిర్మించాలి. ఎనిమిది హస్తముల మండపము 'అధమము', పదునారు హస్తముల మండపము 'మధ్యమము', ఇరువది హస్తముల మండపము 'ఉత్తమము'. మండపములో సగభాగము దేవతాస్నానమునకు, కలశస్థాపనమునకు, యాగమునకు సంబంధించిన వస్తువుల నుంచుటకు కేటాయించాలి.

త్రిభాగేణార్ధభాగేన వేదిం కుర్యాత్తు శోభనామ్ ।
కలశైర్ఘటికాభిశ్చ వితానాద్యైః విభూషయేత్ ॥4॥

మిగిలిన సగము మంటపములో గాని, లేదా మంటపములోని మూడవ వంతులో సుందరమైన వేదికను నిర్మించాలి. దానిని పెద్ద పెద్ద చిన్న చిన్న కలశములతోను, చాందినీలు మొదలైన వాటితో అలంకరించాలి.

పంచగవ్యేన సంప్రోక్ష్య సర్వద్రవ్యాణి ధారయేత్ ।
అలంకృతో గురుర్విష్ణుం ధ్యాత్వా తం చ ప్రపూజయేత్ ॥5॥

మండపము లోపల పంచగవ్యములు చల్లి, శుద్ధిచేసి, అన్ని ద్రవ్యములను అచట వుంచుకొనవలెను. పిమ్మట ఆచార్యుడు వస్త్రమాల్యాదులచే అలంకృతుడైన విష్ణువును ధ్యానించి పూజించాలి.

అంగులీయప్రభృతిభిర్మూర్తిపాన్ ప్రార్థనాదిభిః ।
కుండే కుండే స్థాపయేచ్చ మూర్తిపాంస్తత్ర పారగాన్ ॥6॥

చతుష్కోణే చార్ధకోణే వర్తులే పద్మసన్నిభే ।
పూర్వాదౌ తోరణార్థం తు పిప్పలోదుంబురౌ వటః ॥7॥

ప్లక్షః సుశోభనం పూర్వం సుభద్రం దక్షతోరణమ్ ।
సుకర్మాణం సుహోత్రం చ ఆప్యే సౌమ్యే సముచ్ఛ్రయమ్ ॥8॥

ఉంగరాది ఆభరణముల నిచ్చి, ప్రార్థించి, మూర్తిపాలకులగు విద్వాంసులను సత్కరించి, వారిని చతురస్రములు, అర్ధచంద్రాకారములు, గోళాకారములు లేదా పద్మాకారములు కలిగిన కుండముల ముందు కూర్చుండబెట్టవలెను. పూర్వాదిదిక్కుల తోరణములకు అశ్వత్థ, ఉదుంబర, వట, ప్లక్ష దారువులను వుపయోగించవలెను. తూర్పు ద్వారమునకు 'సుశోభన' మను పేరు. దక్షిణద్వారము 'సుభద్రము'. పశ్చిమ ద్వారము 'సుకర్మ'. ఉత్తర ద్వారము 'సుహోత్రము'.

పంచహస్తం తు సంస్థాప్య స్యోనా పృథివీతి పూజయేత్ ।
తోరణస్తంభమూలే తు కలశాన్మంగళాన్ కురు ॥9॥

ఆ తోరణస్తంభములన్నియు ఐదు హస్తముల ఎత్తు వుండవలెను. వీటిని 'స్యోనా పృథివీ' అను మంత్రముతో పూజించవలెను. తోరణస్తంభముల మూలభాగములందు మంగళకరములైన కలశములను స్థాపించవలెను.

ప్రదద్యాదుపరిష్టాచ్చ కుర్యాచ్చక్రం సుదర్శనమ్ ।
పంచహస్తప్రమాణస్తు ధ్వజః కార్యో విచక్షణైః ॥10॥

వైపుల్యం చాస్య కుర్వీత షోడశాంగులసమ్మితమ్ ।
సప్తహస్తోచ్ఛ్రితం చాస్య కుర్యాద్దండం సురోత్తమ ॥11॥

అరుణోగ్నిభిశ్చైవ కృష్ణః శుక్లోథ పీతకః ।
రక్తవర్ణస్తథా శ్వేతశ్చైతే వర్ణాః క్రమాద్ధ్వజే ॥12॥

తోరణస్తంభములపైన సుదర్శనచక్రమును చిత్రించవలెను. విజ్ఞులైన ఆచార్యులచేత అయిదు హస్తముల ప్రమాణముగల ధ్వజస్తంభము స్థాపించవలెను. దీని వెడల్పు పదునారు అంగుళములు, ఎత్తు ఏడు హస్తములు వుండవలెను. ఓ సురశ్రేష్ఠా! పూర్వాదిదిశలందు ధ్వజముపై అరుణ, అగ్ని, కృష్ణ, శుక్ల, పీత, రక్త, శ్వేత వర్ణములు వరుసగా వుండవలెను.

కుముదః కుముదాక్షశ్చ పుండరీకోఽథ వామనః ।
శంకుకర్ణః సర్వనేత్రః సుముఖః సుప్రతిష్ఠితః ॥13॥

పూజ్యా కోటిగణైర్యుక్తాః పూర్వాద్యా ధ్వజదేవతాః ।

పూర్వాదిక్కులలో వున్న ధ్వజములపై కుముద, కుముదాక్ష, పుండరీక, వామన, శంకుకర్ణ, సర్వనేత్ర, సుముఖ, సుప్రతిష్ఠిత అను ధ్వజదేవతలను పూజించవలెను. వీరందరూ కోట్ల కొలది సద్గుణములు గల దేవతలు.

జలాఢకసుపూరాస్తు పక్వబింబోపమా ఘటాః ॥14॥

అష్టావింశాధికశతం కాలదండేన వర్జితాః ।
సహిరణ్యా వస్త్రకంఠాః సోదకాస్తోరణాద్బహిః ॥15॥

ఘటాః స్థాప్యాశ్చ పూర్వాదౌ వేదికాయాశ్చ కోణగాః ।
చతురః స్థాపయేత్కుంభానాజిఘ్రేతి సమంతతః ॥16॥

కుంభేష్వావాహ్య శక్రాదీన్ పూర్వాదౌ పూజయేత్క్రమాత్ ।
ఇంద్రావాగచ్ఛ దేవరాజ వజ్రహస్త గజస్థిత ॥17॥

పూర్వద్వారం చ మే రక్ష దేవైః సహ నమోఽస్తు తే ।
త్రాతారమింద్రమంత్రేణ అర్చయిత్వా యజేద్బుధః ॥18॥

దొండపండు వలె ఎర్రగా కాగిన నూట ఇరువది ఎనిమిది ఘటములను నాలుగు శేర్ల నీటితో నింపి 'కాలదండ'మను యోగము లేని సమయమున స్థాపించవలెను. నీటితోనిండిన ఘటములన్నిటికి కంఠభాగము లందు బంగారము వుంచిన వస్త్రములు కట్టి వుంచవలెను. వేదికకు తూర్పు మొదలైన నాలుగు దిక్కులలోను నాలుగు కోణములలోను ఈ ఘటముల స్థాపన చేయవలెను. దిక్కులందలి నాలుగు ఘటములను 'ఆజిఘ్ర కలశమ్' అనుమంత్రము నుచ్చరించుచు స్థాపించవలెను. ఆయా కలశములపై పూర్వాదిదిక్కులందు ఇంద్రాది దిక్పాలకులను ఆవాహనము చేసి క్రమముగా పూజించవలెను. విజ్ఞుడైన ఆచార్యుడు – "ఓ ఇంద్రా! ఐరావతమునెక్కి వజ్రాయుధమును ధరించిన దేవరాజా! నీవు ఇతరదేవతలతోపాటు ఇచటికి వచ్చి తూర్పు ద్వారమును రక్షింపుము. నీకు నమస్కారము" అని ప్రార్థించుచు 'త్రాతారమింద్రమ్' అను మంత్రముతో ఇంద్రుని పూజించాలి.

ఆగచ్ఛాగ్నే శక్తిహస్త! ఛాగస్థ బలసంయుతః ।
రక్షాగ్నేయీ దిశః దేవైస్త్వం సమరుద్భిర్నమోఽస్తు తే ॥19॥

అగ్నిర్మూర్ధేతి మంత్రేణ యజేద్వా అగ్నయే నమః ।
మహిషస్థ యమాగచ్ఛ దండహస్త మహాబల ॥20॥

రక్షస్వ దక్షిణం ద్వారం వైవస్వత నమోఽస్తు తే ।
వైవస్వతం సంగమనమిత్యనేన యజేద్యమమ్ ॥21॥

'మేషమునెక్కి శక్తిని ధరించివున్న బలశాలివైన అగ్నిదేవా! దేవతలతోపాటు వచ్చి ఈ ఆగ్నేయదిక్కును రక్షించుము. నీకు నమస్కారము" అని అగ్నిని ఆవాహనం చేసి 'అగ్ని ర్మూర్ధా' లేదా 'అగ్నయే నమః' అను మంత్రముచే పూజించవలెను. మహిషారూఢుడవై, దండమును ధరించిన బలశాలివైన యమదేవా! నీవు వచ్చి దక్షిణద్వారమును రక్షింపుము. ఓ వైవస్వతుడా! నీకు నమస్కారము" అని ప్రార్థించి యముని ఆవాహనం చేసి 'వైవస్వతం సంగమనమ్' ఇత్యాది మంత్రములచే యముని పూజించాలి.

నైర్ఋతాఽ ఽగచ్ఛ ఖడ్గాఢ్య బలవాహనసంయుత ।
ఇదమర్ఘ్యమిదం పాద్యం రక్ష త్వం నైర్ఋతీం దిశమ్ ॥22॥

ఏష తే నైర్ఋతేత్యాది యజేదర్ఘ్యాదిభిర్నరః ।
మకరారూఢ వరుణ పాశహస్త మహాబల ॥23॥

ఆగచ్ఛ పశ్చిమం ద్వారం రక్ష రక్ష నమోఽస్తు తే ।
ఉరుం హి రాజా వరుణ యజేదర్ఘ్యాదిభిర్గురుః ॥24॥

"మకరము నెక్కి పాశమును హస్తమున ధరించి మహాబలుడవైన వరుణదేవా! రమ్ము పశ్చిమద్వారమును రక్షింపుము. నీకు మా నమస్కారము" అని ప్రార్థించుచు, వరుణుని ఆవాహనము చేసి "ఉరుం హి రాజా వరుణః' అను మంత్రముతో అర్ఘ్యాదులనిచ్చి పూజించాలి.

ఆగచ్ఛ వాయో సబల ధ్వజహస్తసవాహన ।
వాయవ్యం రక్ష దేవైస్త్వం సమరుద్భిర్నమోఽస్తు తే ॥25॥

వాత ఇత్యాదిభిశ్చార్చేదోం నమో వాయవేఽపి వా ।

"మహాబలశాలివైన వాయుదేవా! ధ్వజమును ధరించి వాహనమునెక్కి దేవతలతోను, మరుత్తులతోను వచ్చి వాయువ్యదిక్కును రక్షించుము. నీకు నమస్కారము' అని ప్రార్థించుచు వాయువును ఆవాహనం చేసి 'వాత ఆవాతు' అను మంత్రముచేత గాని లేదా 'ఓం నమో వాయవే' అను మంత్రముచేత గాని వాయుదేవుని పూజించాలి.

ఆగచ్ఛ సోమ సబల గదాహస్త సవాహన ॥26॥

రక్ష త్వముత్తరం ద్వారం సకుబేర నమోఽస్తు తే ।
సోమం రాజానమితి వా యజేత్సోమాయ వై నమః ॥27॥

"బలవాహన సంపన్నుడవై గదను ధరించిన సోమదేవా! నీవు వచ్చి ఉత్తరద్వారమును రక్షించుము. కుబేర సహితుడవగు నీకు నమస్కారము' అని ప్రార్థించుచు సోముని ఆవాహనము చేసి "సోమం రాజానం" అను మంత్రముచే గాని, "సోమాయవైనమః" ఇత్యాది మంత్రముచేగాని సోముని పూజించాలి.

ఆగచ్ఛేశాన సబల శూలహస్త వృషస్థిత ।
యజ్ఞమండపస్యైశానీం దిశం రక్ష నమోఽస్తు తే ॥28॥

ఈశానమస్యేతి యజేదీశానాయ నమోఽపి వా ।

'వృషభము నెక్కి శూలమును ధరించి బలవంతుడవయిన ఈశానుడా! నీవు యజ్ఞమండపము యొక్క ఈశాన్యదిక్కును రక్షింపుము. నీకు నమస్కారము' అని ప్రార్థించి, ఈశానుని ఆవాహనం చేసి 'ఈశానమస్య' అను మంత్రముచే గాని లేదా 'ఈశానాయ నమః' అను మంత్రముచేత గాని ఈశానుని పూజించాలి.

బ్రహ్మన్నాగచ్ఛ హంసస్థ స్రుక్స్రువవ్యగ్రహస్తక ॥29॥

సలోకోర్ధ్వాం దిశం రక్ష యజ్ఞస్యాజ నమోఽస్తు తే ।
హిరణ్యగర్భేతి యజేన్నమస్తే బ్రహ్మణేఽపి వా ॥30॥

'చేతులందు స్రుక్, స్రువములను ధరించినవాడవు, హంసవాహనము నధిరోహించినవాడవు అయిన బ్రహ్మదేవా! రమ్ము! ఊర్ధ్వదిక్కును రక్షింపుము నీకు నమస్కారము' అని ప్రార్థించి, బ్రహ్మను ఆవాహనము చేసి 'హిరణ్యగర్భః' ఇత్యాదిమంత్రము చేతగాని, 'నమస్తే బ్రహ్మణే' అను మంత్రముచే గాని పూజించాలి.


అనంతాగచ్ఛ చక్రాఢ్య కూర్మస్థ హి గణేశ్వర ।

అధో దిశం రక్ష రక్ష అనంతేశ నమోఽస్తు తే ॥31॥
నమోఽస్తు సర్వేతి యజేదనంతాయ నమోఽపి వా ॥32॥

'తాబేలు వీపుపై కూర్చున్నవాడా! నాగగణములకు అధిపతి అయినవాడా! చక్రమును ధరించిన ఓ అనంతుడా! రమ్ము. అధో దిక్కును రక్షింపుము. నీకు నమస్కారము' అని ప్రార్థించుచు అనంతుని ఆవాహనము చేసి, 'నమోఽస్తు సర్వేభ్యః' అను మంత్రముచే గాని, 'అనంతాయ నమః' అను మంత్రముచే గాని అనంతుని పూజించవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దశదిక్పాలయాగకథనం నామ షట్పంచాశత్తమోఽధ్యాయః ॥56॥

అగ్నిమహాపురాణంలో దశదిక్పాలయాగకథనమనే యాభై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తపంచాశత్తమోఽధ్యాయః - యాభై ఏడవ అధ్యాయం

కలశాధివాసవిధికథనమ్ - కలశాధివాసవిధికథనం

శ్రీభగవానువాచ - శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

భూమేః పరిగ్రహం కుర్యాత్ క్షిపేద్వ్రీహీంశ్చ సర్షపాన్ ।
నారసింహేన రక్షోఘ్నాన్ ప్రోక్షయేత్పంచగవ్యతః ॥1॥

(దేవతాప్రతిష్ఠలకై ముందు) భూమిని పరిగ్రహించవలెను. నారసింహమంత్రమును పఠించుచు విఘ్నకారకులైన రాక్షసులను తొలగించుటకు అక్షతలు, ఆవాలు, పంచగవ్యములను ఆ ప్రదేశములందు చల్లాలి.

భూమిం ఘటే తు సంపూజ్య సరత్నే సాంగకం హరిమ్ ।
అస్త్రమంత్రేణ కరకం తత్ర చాష్టశతం యజేత్ ॥2॥

రత్న పూరితమగు కలశమును భూమిపై నుంచి దానిలో అంగదేవతాసమేతుడగు శ్రీహరిని పూజించవలెను. అస్త్రమంత్రముతో నూట ఎనిమిది పాత్రలను పూజించవలెను.

అచ్ఛిన్నధారా సించన్వ్రీహీన్ సంస్కృత్య ధారయేత్ ।
ప్రదక్షిణం పరిభ్రామ్య కలశం వికిరోపరి ॥3॥

అవిచ్ఛిన్నధారతో వేదికను తడిపి ధాన్యము చల్లవలెను. కలశమును ప్రదక్షిణాక్రమమున త్రిప్పి దానికై ఏర్పరచిన పల్లమున వుంచవలెను.

సవస్త్రే కలశే భూయః పూజయేదచ్యుతం శ్రియమ్ ।
యోగే యోగ ఇతి మంత్రేణ న్యసేచ్ఛయ్యాం తు మండలే ॥4॥

కలశమును వస్త్రముతో అలంకరించి దానిపై లక్ష్మీనారాయణులను పూజించవలెను. 'యోగే యోగ' అను మంత్రమును పఠించుచు మండలమున శయ్యను ఏర్పాటు చేయాలి.

కుశోపరి తూలికాం చ శయ్యాయాం దిగ్విదిక్షు చ ।
విద్యాధిపాన్యజేద్విష్ణుం మధుఘాతం త్రివిక్రమమ్ ॥5॥

వామనం దిక్షు వహ్న్యాదౌ శ్రీధరం చ హృషీకేశమ్ ।
పద్మనాభం దామోదరమైశాన్యాం స్నానమండపే ॥6॥

అభ్యర్చ్య పశ్చాదైశాన్యాం చతుష్కుంభే సవేదికే ।
స్నానమండపకే సర్వద్రవ్యాణ్యానీయ నిక్షిపేత్ ॥7॥

స్నానమండపమున కుశముల శయ్యపై పరుపును పరచి దిక్కుల యందు విదిక్కులయందు విద్యాధిపతులను (విష్ణువు యొక్క వివిధ రూపములను) పూజించవలెను. పూర్వాది దిక్కులందు క్రమముగ విష్ణు, మధుసూదన, త్రివిక్రమ, వామనులను, ఆగ్నేయాదివిదిక్కులందు క్రమముగా శ్రీధర, హృషీకేశ, పద్మనాభ, దామోదరులను పూజించవలెను. ఈశాన్యమునందలి స్నానమండపమును పూజించి అక్కడి వేదికపై నాలుగు కలశములలో స్నానమున కుపయోగించు సర్వద్రవ్యములను తెచ్చి అక్కడ వుంచవలెను.

స్నానకుంభేషు కుంభాంస్తాశ్చతుర్దిక్ష్వధివాసయేత్ ।
కలశాః స్థాపనీయాస్తు అభిషేకార్థమాదరాత్ ॥8॥

ఆ కలశములను నాలుగుదిక్కులందును వుంచవలెను. భగవదభిషేకము నిమిత్తమై వుంచిన ఈ కలశములను చాలా గౌరవభావముతో చూడాలి.

వటోదుంబరకాశ్వత్థాంశ్చంపకాశోకశ్రీద్రుమాన్ ।
పలాశార్జునప్లక్షాంస్తు కదంబబకులామ్రజాన్ ॥9॥

పల్లవాంస్తు సమానీయ పూర్వకుంభే వినిక్షిపేత్ ।

తూర్పున వుంచిన కలశముపై వట, ఉదుంబర, అశ్వత్థ, చంపక, అశోక, బిల్వ, పలాశ, అర్జున, ప్లక్ష, కదంబ, వకుల, చూత పల్లవములను వుంచాలి.

పద్మం రోచనాం దూర్వాం దర్భపింజూలమేవ చ ॥10॥

జాతీపుష్పం కుందపుష్పం చందనం రక్తచందనమ్ ।
సిద్ధార్థం తగరం చైవ తండులం దక్షిణే న్యసేత్ ॥11॥

దక్షిణ దిక్కునందున్న కలశములో కమల, రోచనా, దూర్వా, దర్భ, జాతిపుష్ప, కుంద, చందన, రక్తచందన, సిద్ధార్థ, తగర, తండులములను వుంచాలి.

సువర్ణం రజతం చైవ కూలద్వయమృదం తథా ।
నద్యాః సముద్రగామిన్యా విశేషాజ్జాహ్నవీమృదమ్ ॥12॥

గోమయం చ యవాన్శాలీంస్తిలాంశ్చైవ పరే న్యసేత్ ।

పశ్చిమదిక్కునందున్న కలశములో బంగారము, వెండి, సముద్రములోకి ప్రవహించు నది యొక్క రెండు తటములందలి మట్టి విశేషముగ గంగానదీతీరపు మట్టిని, గోమయము, యవలు, వరిబియ్యము, తిలలు వుంచాలి.

విష్ణుపర్ణీ శాలపర్ణీ భృంగరాజం శతావరీమ్ ॥13॥

సహదేవీం వచాం సింహీ బలాం వ్యాఘ్రీం సలక్ష్మణామ్ ।
ఐశాన్యామపరే కుంభే మంగలాని నివేశయేత్ ॥14॥

ఉత్తరదిక్కునందున్న కలశములో విష్ణుపర్ణి, శాలపర్ణి, భృంగరాజము, శతావరి, సహదేవి, వచ, సైంహి, బల, వ్యాఘ్రి, లక్ష్మణ అను ఓషధులను వుంచాలి. ఈశాన్యముందున్న మరియొక కలశములో మాంగలిక వస్తువులను వుంచాలి.

వల్మీకమృత్తికాం సప్తస్థానోత్థామపరే న్యసేత్ ।
జాహ్నవీబాలుకాం తోయం విన్యసేదపరే ఘటే ॥15॥

అగ్నికోణమునందున్న కలశములో, ఏడు స్థానముల నుండి సంగ్రహించిన పుట్ట మట్టిని వుంచవలెను.నైరృతి దిక్కునందున్న కలశములో గంగఇసుకను, గంగాజలమును వుంచాలి.

వరాహవృషనాగేంద్రవిషాణోద్ధృతమృత్తికామ్ ।
మృత్తికాం పద్మమూలస్య కుశస్య త్వపరే న్యసేత్ ॥16॥

వాయువ్యకోణమునందున్న మరియొక కలశములో సూకర, వృషభ, గజముల దంతముల చేత, కొమ్ముల చేత, పెకలించిన మట్టిని, పద్మముయొక్క మూలమునందుండు మట్టిని ఇతర కలశమునందు దర్భలను వుంచాలి.

తీర్థపవిత్రమృద్భిశ్చ యుక్తమప్యపరే న్యసేత్ ।
నాగకేశరపుష్పం చ కాశ్మీరమపరే న్యసేత్ ॥
చందనాగరుకర్పూరైః పూర్యం చైవాపరే న్యసేత్ ॥17॥

వైఢూర్యం విద్రుమం ముక్తాం స్ఫటికం వజ్రమేవ చ ॥18॥

మరొక కలశమునందు పర్వతమృత్తికతో కూడిన జలము నుంచవలెను. మరొక కలశమునందు నాగ కేసరపుష్పకేసరములను వుంచవలెను. మరొక కలశమునందు చందనము, అగరు, కర్పూరము కలిపిన వుదకమును నింపి వైఢూర్య, విద్రుమ, ముక్తా, స్ఫటిక, వజ్రములను వుంచాలి.

ఏతాన్యేకత్ర నిక్షిప్య స్థాపయేద్దేవసత్తమమ్ ।
నదీనదతడాగానాం సలిలైరపరే న్యసేత్ ॥19॥

వీటినన్నిటినీ ఒక ప్రదేశములో వుంచి, దానిపై ఇష్ట దేవతను స్థాపించవలెను. ఇతర కలశములను నదుల కొండల, చెరువుల నీటితో నింపాలి.

ఏకాశీతిపదే చాన్యాన్ మండలే కలశాన్న్యసేత్ ।
గంధోదకాద్యైః సంపూర్ణాన్ శ్రీసూక్తేనాభిమంత్రయేత్ ॥20॥

ఎనభై యొక్క పదముల వాస్తుమండపమునందు ఇతరకలశములను స్థాపించవలెను. ఈ కలశములను గంధోదకములతో నింపి వాటి నన్నిటినీ శ్రీసూక్తముతో అభిమంత్రించాలి.

యవాన్సిద్ధార్థకం గంధం కుశాగ్రం చాక్షతాంస్తథా ।
తిలాన్ ఫలం తథా పుష్పమర్ఘ్యార్థం పూర్వతో న్యసేత్ ॥21॥

ఒక పాత్రలో, అర్ఘ్యము కొరకు ఆవాలు, గంధము, కుశాగ్రములు, అక్షతలు, ఫలములు, పుష్పములతో నింపి తూర్పున వుంచాలి.

పద్మం శ్యామలతాం దూర్వాం విష్ణుక్రాంతాం కుశాంస్తథా ।
పాద్యార్థం దక్షిణే భాగే మధుపర్కం తు పశ్చిమే ॥22॥

కమలములను, శ్యామలతను, దూర్వాదలములను, విష్ణుక్రాంతమును, కుశములను పాద్యము కొరకై దక్షిణమునందు వుంచవలెను. మధుపర్కము పశ్చిమము నందు వుంచాలి.

(కక్కోలకం లవంగం చ తథా జాతీఫలం శుభమ్ ।
ఉత్తరే హ్యాచమనాయ అగ్నౌ దూర్వాక్షతాన్వితమ్ ॥23॥

పాత్రం నీరాజనార్థం చ తథోద్వర్తనమానిలే ।
గంధపిష్టాన్వితం పాత్రమైశాన్యాం కలశే న్యసేత్ ॥24॥

సురమాంసీ చామలకం సహదేవీం నిశాదికమ్ ।
షష్టిదీపాన్న్యసేదష్టౌ న్యసేన్నీరాజనాయ చ ॥25॥

శంఖం చక్రం చ శ్రీవత్సం కులిశం పంకజాదికమ్ ।
హేమాదిపాత్రే కృత్వా తు నానావర్ణాదిపుష్పకమ్ ॥26॥

కక్కోల, లవంగ, జాతీఫలములను ఆచమనమునకై ఉత్తరమున వుంచవలెను. దూర్వాక్షలతో కూడిన ఒక పాత్రను నీరాజనమునకై ఆగ్నేయమునందుంచాలి. ఉద్వర్తనపాత్రను వాయవ్యమునందును, ఈశాన్యమున గంధపిష్టమున్న పాత్రను ఉంచాలి. కలశములో సురామాంసి, ఉసిరికాయ, సహదేవి, పసుపు మొదలైనవాటిని వేయవలెను. నీరాజనమునకు అరువది ఎనిమిది దీపములు వుంచవలెను. శంఖము, చక్రము, శ్రీవత్సము, వజ్రము, కమలము మొదలైన వివిధ వర్ణములు గల పుష్పములను సువర్ణాదిపాత్రలలో సమకూర్చుకోవాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కలశాధివాసవిధికథనం నామ సప్తపంచాశత్తమోఽధ్యాయః ॥57॥

అగ్నిమహాపురాణంలో కలశాధివాసవిధి కథనమనే యాభై ఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టపంచాశత్తమోఽధ్యాయః - యాభై ఎనిమిదవ అధ్యాయం

స్నపనవిధ్యాదికథనమ్ - స్నపనవిధ్యాదికథనం

శ్రీభగవానువాచ - శ్రీ భగవానుడు చెప్ప సాగాడు.

ఐశాన్యాం జనయేత్కుండం గురుర్వహ్నిం చ వైష్ణవమ్ ।
గాయత్ర్యాష్టశతం హుత్వా సంపాతవిధినా ఘటాన్ ॥1॥

ప్రోక్షయేత్కారుశాలాయాం శిల్పిభిర్మూర్తిపైర్వ్రజేత్ ।
తూర్యశబ్దైః కౌతుకం చ బంధయేద్దక్షిణే కరే ॥2॥

విష్ణవే శిపివిష్టేతి ఊర్ణాసూత్రేణ సర్షపైః ।
పట్టవస్త్రేణ కర్తవ్యం దేశికస్యాపి కౌతుకమ్ ॥3॥

ఆచార్యుడు మండపముయొక్క ఈశాన్యదిక్కునందు ఒక హోమకుండమును నిర్మింపచేసి అందులో వైష్ణవాగ్నిని స్థాపించవలెను. గాయత్రీమంత్రముతో నూట ఎనిమిది హోమములు చేసి, సంపాతవిధిచే కలశములను ప్రోక్షించవలెను. విద్వాంసులతోడను, శిల్పులతోడను కలిసి యజమానుడు వాద్యములతో శిల్పశాలకు వెళ్ళవలెను. అచట 'విష్ణవే శిపివిష్టాయ నమః' అను మంత్రమును ఉచ్చరించుచు ఇష్టదేవతాప్రతిమ కుడిచేతికి కౌతుక సూత్రమును కట్టవలెను. ఆ సమయమున ఆచార్యుని చేతికి కూడా ఉన్నిదారము, ఆవాలు, పట్టువస్త్రములతో కౌతుకమును కట్టాలి.

మండలే ప్రతిమాం స్థాప్య సవస్త్రాం పూజితాం స్తువన్ ।
నమస్తేఽర్చే సురేశాని ప్రణీతే విశ్వకర్మణా ॥4॥

ప్రభావితాశేషజగద్ధాత్రి తుభ్యం నమో నమః ।
త్వయి సమ్పూజయామీశే నారాయణమనామయమ్ ॥5॥

రహితా శిల్పిదోషైస్త్వమృద్ధియుక్తా సదా భవ ।
ఏవం విజ్ఞాప్య ప్రతిమాం నయేత్తాం స్నానమండపమ్ ॥6॥

మండలముపై వస్త్రముతో అలంకరించబడిన ప్రతిమను స్థాపించి ఇట్లు స్తుతించవలెను. "విశ్వకర్మ చేత రూపొందించిన దేవేశ్వరివైన ఓ ప్రతిమా! నీకు నమస్కారము. సమస్త జగత్తును ప్రభావితం చేయగల ధాత్రీ! నీకు మరల మరలా నమస్కారము. ఈశ్వరీ! నీపై అనామయుడైన నారాయణుని పూజించుచున్నాను. నీలో శిల్ప సంబంధమైన దోషములేవియు లేకుండు గాక! నా విషయమున నీవు సదా సమృద్ధశాలిగా నుందువు గాక!" అని ప్రార్థించి దానిని స్నానాగారమునకు తీసుకొని వెళ్లాలి.

శిల్పినం తోషయేద్ద్రవ్యైర్గురవే గాం ప్రదాపయేత్ ।
చిత్రం దేవేతి మంత్రేణ నేత్రే చోన్మీలయేత్తతః ॥7॥

ప్రతిమను చెక్కిన శిల్పిని ద్రవ్యముతో సంతోషపరచవలెను. గురువునకు గోదానమీయవలెను. 'చిత్రం దేవ" అను మంత్రమును పఠించుచు ప్రతిమకు నేత్రోన్మీలనము చేయాలి.

అగ్నిర్జ్యోతీతి దృష్టిం చ దద్యాద్వై భద్రపీఠకైః ।
తతః శుక్లాని పుష్పాణి ఘృతం సిద్ధార్థకం తథా ॥8॥

దూర్వాం కుశాగ్రం దేవస్య దద్యాచ్ఛిరసి దేశికః ।
మధువాతేతిమంత్రేణ నేత్రే చాభ్యంజయేద్గురుః ॥9॥

'అగ్నిర్జ్యోతిః' ఇత్యాది మంత్రముచే దృష్టిసంచారము చేయవలెను. ప్రతిమను భద్రపీఠముపై నుంచి ఆచార్యుడు తెల్లని పుష్పములు, నేయి, ఆవాలు, దూర్వలు, కుశలు దేవతశిరస్సుపై నుంచవలెను. 'మధువాతా' ఇత్యాది మంత్రముచే నేత్రము లందు అంజనము ఉంచాలి.

హిరణ్యగర్భమంత్రేణ ఇమం మేతి చ కీర్తయేత్ ।
ఘృతేనాభ్యంజయేత్ పశ్చాత్ పఠన్ ఘృతవతీం పునః ॥10॥

ఆ సమయమున 'హిరణ్యగర్భః' 'ఇమం మే వరుణః' ఇత్యాది మంత్రములు పఠించవలెను. 'ఘృతవతీ' ఇత్యాది ఋక్కును పఠించుచు నేతితో అభ్యంజనము చేయాలి.

మసూరపిష్టేనోద్వర్త్య అతో దేవేతి కీర్తయేత్ ।
క్షాలయేదుష్ణతోయేన సప్త తేఽగ్నేతి దేశికః ॥11॥

ద్రుపదాదివేత్యనులింపేదాపోహిష్ఠేతి సించయేత్ ।
నదీజైస్తీర్థజైః స్నానం పావమానీతి రత్నజైః ॥12॥

సముద్రం గచ్ఛ గచ్ఛేతి తీర్థముత్కలశేన చ ।
శం నో దేవీః స్నాపయేచ్చ గాయత్ర్యాప్యుష్ణవారిణా ॥13॥

పంచమృద్భిర్హిరణ్యేతి స్నాపయేత్పరమేశ్వరమ్ ।

శనగపిండితో నలచి 'అతో దేవాః' అను మంత్రము పఠించవలెను. ఆచార్యుడు 'సప్తతే అగ్నే' ఇత్యాది మంత్రమును పఠించుచు వేడినీటితో ప్రతిమను కడుగవలెను. 'ద్రుపదాదివ' మంత్రముతో అనులేపనము, 'ఆపో హిష్ఠామ' మంత్రముతో అభిషేకము చేయవలెను. అభిషేకానంతరము నదీ, తీర్థ జలములచే స్నానంచేయించి, 'పావమానీ' ఋక్కు పఠించుచు రత్నస్పర్శగల ఉదకముతో స్నానం చేయించవలెను. 'సముద్రం గచ్ఛ' మంత్రమునుచ్చరించుచు, తీర్థ మృత్తికచేత, కలశజలముచేతను స్నానం చేయించవలెను 'శం నో దేవీ' మంత్రమును, గాయత్రీ మంత్రమును పఠించుచు వేడి నీళ్ళతో స్నానం చేయించాలి. 'హిరణ్య వర్ణాః' మంత్రముతో పంచవిధ మృత్తికలతో స్నానం చేయించాలి.

సికతాద్భిరిమంమేతి వల్మీకోద్ఘటనేన చ ॥14॥

తద్విష్ణోరితి ఓషధ్యద్భిర్యాఓషధిమంత్రితః ।
యజ్ఞా యజ్ఞేతి కాషాయైః పంచభిర్గవ్యకైస్తతః ॥15॥

పయః పృథివ్యాం మంత్రేణ యాః ఫలీతి ఫలాంబుభిః ।
విశ్వతశ్చక్షుః సౌమ్యేన పూర్వేణ కలశేన చ ॥16॥

సోమం రాజానమిత్యేవం విష్ణోరరాటం దక్షిణతః ।
హంసః శుచి పశ్చిమేన కుర్యాదుద్వర్తనం హరేః ॥17॥

పిమ్మట 'ఇమం మే గంగే యమునే' అను మంత్రముతో ఇసుక కలిపిన ఉదకముతోను, 'తద్విష్ణోః పరమం పదమ్' మంత్రముతో పుట్టమట్టి కలిపిన జలముతోను, పూర్ణఘటజలముతోను స్నానము చేయించవలెను. 'యా ఓషధీః' మంత్రమును చదువుచు ఓషధిమిశ్ర జలము చేతను, 'యజ్ఞా యజ్ఞా' అను మంత్రముతో ఉసిరి మొదలగు కషాయపదార్థములు కలిపిన జలముతోను, 'పయః పృథివ్యాం' మంత్రముతో పంచగవ్యములతోను, 'యాః ఫలినీః' మంత్రముతో ఫలమిశ్రిత జలముతోను, స్నానము చేయించవలెను. 'విశ్వతశ్చక్షు' మంత్రముతో ఉత్తరదిక్కున నున్న కలశజలముతోను, 'సోమం రాజానం' అను మంత్రముతో తూర్పుదిక్కునున్న కలశజలముతోను, 'విష్ణో రరాట మసి' మంత్రముతో దక్షిణకలశ జలముతోను, 'హంసః శుచి షత్' మంత్రముతో పశ్చిమకలశ జలముతోను, హరికి ఉద్వర్తన స్నానం చేయించాలి.

మూర్ధానామితిమంత్రేణ ధాత్రీమాంస్యుదకేన చ ।
మానస్తోకేతి మంత్రేణ గంధద్వారేతి గంధకైః ॥18॥

ఇదమాపేతి చ ఘటైరేకాశీతిపదస్థితైః ।
ఏహ్యేహి భగవన్విష్ణో లోకానుగ్రహకారక ॥19॥

యజ్ఞభాగం గృహాణేమం వాసుదేవ నమోఽస్తు తే ।
అనేనావాహ్య దేవేశం కుర్యాత్కౌతుకమోచనమ్ ॥20॥

ముంచామి త్వేతి సూక్తేన దేశికస్యాపి మోచయేత్ ।

'మూర్ధానం' మంత్రముతో ఉసిరికాయతో కూడిన జలముతోను, 'మానస్తోక', గంధద్వారామ్' మంత్రముతో గంధమిశ్రిత జలముతోను, 'ఇదమాప' మంత్రముతో ఎనబది యొక్క పదముల వాస్తు మండపమునందుంచిన కలశములతోను స్నానము చేయించవలెను. స్నానానంతరము "సమస్త లోకములను అనుగ్రహించు భగవంతుడవైన ఓ మహావిష్ణూ! రమ్ము! రమ్ము! ఈ యజ్ఞభాగమును స్వీకరించుము. ఓ వాసుదేవా! మీకు నమస్కారము"అని ప్రార్థించుచు దేవేశుని ఆవాహనము చేసి 'ముంచామిత్వా' అను మంత్రమును చదువుచు విష్ణువిగ్రహమునకు కట్టిన కౌతుకసూత్రమును, ఆచార్యుని చేతికి కట్టిన సూత్రమును కూడ విప్పాలి.

హిరణ్మయేన పాద్యం దద్యాదతో దేవేతి చార్ఘకమ్ ॥21॥

మధువాతా మధుపర్కం మయి గృహ్ణామి చాఽఽచామేత్ ।
అక్షన్నమీమదంతేతి కిరేద్దూర్వాక్షతం బుధః ॥22॥

'హిరణ్మయేన' మంత్రముతో పాద్యము 'అతో దేవా' మంత్రముతో అర్ఘ్యము 'మధు వాతాః' మంత్రముతో మధుపర్కము ఇచ్చి, 'మయి గృహ్ణామి' మంత్రముతో ఆచమనము చేయించాలి. పిమ్మట విద్వాంసుడు 'అక్షన్నమీ మదన్త' మంత్రము చదువుచు శ్రీ మహావిష్ణువు అవయవములపై దూర్వలు అక్షతలు చల్లాలి.

కాండాన్నిర్మంథనం కుర్యాద్గంథం గంధవతీతి చ ।
ఉన్నయామీతి మాల్యం చ ఇదం విష్ణుః పవిత్రకమ్ ॥23॥

'కాండాత్' అను మంత్రముతో నిర్మంథనము చేసి 'గంధవతీ' అను మంత్రముతో గంధమును, 'ఉన్నయామి' అను మంత్రముతో పుష్పమాలను, 'ఇదం విష్ణుః' అను మంత్రముతో పవిత్రకమును అర్పించాలి.

బృహస్పతేవస్త్రయుగ్మం వేదాహముత్తరీయకమ్ ।
మహావ్రతేన సకలాన్పుష్పం చౌషధయః క్షిపేత్ ॥24॥

'బృహస్పతే' అను మంత్రముతో వస్త్రద్వయమును, 'వేదాహమేతమ్' అను మంత్రముతో ఉత్తరీయమును, 'మహావ్రతేన' అను మంత్రముతో పుష్పమాలను, ఓషధులను సమర్పించాలి.

ధూపం దద్యాద్ధూరసీతి విభ్రట్సూక్తేన చాంజనమ్ ।
యుంజంతీతి చ తిలకం దీర్ఘాయుష్యేతి మాల్యకమ్ ॥25॥

తరువాత 'ధూరసి' మంత్రముతో ధూపమును, 'విరాట్' సూక్తముతో 'అంజనమును', 'యుంజంతి' అను మంత్రముతో తిలకమును దిద్ది, 'దీర్ఘాయుష్యేతి' మంత్రముతో పుష్పమాలను సమర్పించాలి.

ఇంద్రచ్ఛత్రేతి ఛత్రం తు ఆదర్శం తు విరాజతః ।
చామరం తు వికర్ణేన భూషాం రథంతరేణ చ ॥26॥

'ఇంద్ర ఛత్ర' అను మంత్రముతో ఛత్రమును, 'విరాట్' మంత్రముతో అద్దమును, 'వికర్ణ' మంత్రముతో చామరమును, 'రథంతర' మంత్రముతో అలంకారములను సమర్పించాలి.

వ్యజనం వాయుదేవాద్యైర్ముంచామి త్వేతి పుష్పకమ్ ।
వేదాద్యైః సంస్తుతిం కుర్యాద్ధరేః పురుషసూక్తతః ॥27॥

వాయుదేవతకు సంబంధించిన మంత్రముతో వింజామరను, 'ముంచామి త్వా' అను మంత్రముతో పుష్పములను సమర్పించి, ఓంకారముతో కూడిన పురుషసూక్తముతో శ్రీహరిని స్తుతించాలి.

సర్వమేతత్సమం దద్యాత్ పిండికాదౌ హరాదికే ।
దేవస్యోత్థానసమయే సౌపర్ణం సూక్తముచ్చరేత్ ॥28॥

ఈ వస్తువులన్నింటిని శివుడు మొదలగు దేవతలకును పిండికాదులపై ఈవిధంగానే సమర్పించవలెను. దేవతను ఆసనము నుండి లేపు సమయమున 'సౌపర్ణ' సూక్తమును పఠించాలి.

ఉత్తిష్ఠేతి సముత్థాప్య శయ్యాయాం మండపే నయేత్ ।
శాకునేనైవ సూక్తేన దేవం బ్రహ్మరథాదినా ॥29॥

'ప్రభూ లెమ్ము' అని పలుకుచు శ్రీ మహావిష్ణువును ఎత్తి 'శకున' సూక్తమును పఠించుచు, మండపము నందలి శయ్య మీదకు బ్రహ్మరథముపై గాని, పల్లకి మీద గాని తీసుకొని వెళ్లాలి.

అతో దేవేతి సూక్తేన ప్రతిమాం పిండికాం తథా ।
శ్రీసూక్తేన చ శయ్యాయాం విష్ణోర్న సకలీకృతిః ॥30॥

'అతో దేవాః' అను సూక్తమును, 'శ్రీశ్చ తే లక్ష్మీశ్చ' అను మంత్రమును పఠించుచు ప్రతిమను, పిండికను శయ్యపైకి చేర్చవలెను. తరువాత మహావిష్ణువునకు నిష్కలీకరణక్రియ చేయాలి.

మృగరాజం వృషం నాగం వ్యజనం కలశం తథా ।
వైజయంతీం తథా భేరీం దీపమిత్యష్టమంగలమ్ ॥31॥

సింహము, వృషభము, గజము, వ్యజనము, కలశము, పతాక, భేరి, దీపము – ఈ ఎనిమిది మంగళ సూచక వస్తువులు.

దర్శయేదశ్వసూక్తేన పాదదేశే త్రిపాదితి ।
ఉఖాం పిధానకం పాత్రమంబికాం దీర్ఘికాం దదేత్ ॥32॥

ముసలోలూఖలం దద్యాచ్ఛిలాం సమ్మార్జనీం తథా ।
తథా భోజనభాండాని గృహోపకరణాని చ ॥33॥

శిరోదేశే చ నిద్రాఖ్య వస్త్రరత్నయుతం ఘటమ్ ।
ఖండఖాద్యైః పూరయిత్వా శయనస్య విధిః స్మృతః ॥34॥

వీటి నన్నిటినీ, అశ్వసూక్తము పఠించుచు, భగవంతునకు చూపవలెను. 'త్రిపాత్' మంత్రమును చదువుచు, భగవంతుని పాదముల ముందు, ఉఖ (ఒక విధమైన పాత్ర), దాని మూత, అంబిక (చిన్న బూర్ల మూకుడు) దర్వి, (గరిటె) పాత్ర, రోలు, రోకలి, శిల, చీపురు, భోజన పాత్ర, ఇతర గృహపాత్రలు వుంచవలెను. తలవైపు వస్త్రములు, రత్నములు వుంచిన కలశము వుంచవలెను. కలశమును పటికబెల్లము ముక్కలతో నింపవలెను. దానికి 'నిద్ర' అని పేరు. ఈ విధముగా భగవంతుని శయనవిధి విధానము చెప్పబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే స్నపనవిధ్యాదికథనం నామ అష్టపంచాశత్తమోఽధ్యాయః ॥58॥

అగ్నిమహాపురాణంలో స్నపనవిధ్యాదికథనమనే యాభై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోనషష్టితమోఽధ్యాయః - యాభై తొమ్మిదవ అధ్యాయం
దేవతాధివాసనవిధికథనమ్ - దేవతాధివాసనవిధికథనం

శ్రీభగవానువాచ - శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

హరేః సాన్నిధ్యకరణమధివాసనముచ్యతే ।
సర్వజ్ఞం సర్వగం ధ్యాత్వా ఆత్మానం పురుషోత్తమః ।।1।।

ఓంకారేణ సమాయోజ్య చిచ్ఛక్తిమభిమానినీమ్ ।
నిస్సార్యాత్మైకతాం కృత్వా స్వస్మిన్సర్వగతే విభౌ ।।2।।

శ్రీహరియొక్క సాన్నిధ్యమును సంపాదించు ప్రక్రియకు అధివాసనమని పేరు. (ఆచార్యుడు) తనను సర్వజ్ఞుడు, సర్వవ్యాపి యను భావన చేయుచు ఓంకారవాచ్యుడగు పరమాత్మతో ఏకత్వమును సంపాదించాలి. తరువాత చైతన్యాభిమానియైన జీవుని వేరు చేసి, ఆత్మకును జీవునకును ఏకత్వమును పొందునట్లు చేయాలి. తరువాత ఆత్మరూపుడు సర్వగతుడు అగు పరమేశ్వరునితో దానిని కలిపి వేయాలి.

యోజయేన్మరుతా పృథ్వీం వహ్నిబీజేన దీపయేత్ ।
సంహరేద్వాయునా చాగ్నిం వాయుమాకాశతో నయేత్ ।।3।।

పిమ్మట ప్రాణవాయువు ద్వారా పృథివిని వహ్నిబీజచింతనముతో ఆవిర్భవించిన అగ్నియందు కాల్చివేయవలెను. (పృథివి అగ్నిలో లీనమై నట్టు భావించవలెను) తరువాత అగ్నిని వాయువునందు, వాయువును ఆకాశమునందు లీనము చేయాలి.

అధిభూతాధిదేవైస్తు సాధ్యాత్మ్యై ర్విభవైః సహ ।
తన్మాత్రపాతకాన్ కృత్వా సంహరేత్తత్క్రమాద్బుధః ।।4।।

విజ్ఞుడైనవాడు అధిభూత, అధ్యాత్మ, అధిదైవ విభవములతో సమస్త భూతములను తన్మాత్రలలో విలీనము చేసి, వీటి నన్నిటినీ క్రమముగా ఆకాశము నందు విలీనము చేయాలి.

ఆకాశం మనసాఽఽహృత్య మనోఽహంకారేణ కురు ।
అహంకారం చ మహతి చ చాప్యవ్యాకృతే నయేత్ ।।5।।

ఆకాశమును మనస్సునందు, మనస్సును అహంకారమునందు, అహంకారమును మహత్తత్త్వమునందు మహత్తత్త్వమును అవ్యాకృతప్రకృతియందు లీనము చేయాలి.

అవ్యాకృతం జ్ఞానరూపే వాసుదేవః స ఈరితః ।
సతామవ్యాకృతాం మాయామవష్టంభ్య సిసృక్షయా ।।6।।

సంకర్షణం సశబ్దాత్మా స్పర్శాఖ్యామసృజత్ప్రభుః ।
క్షోభ్య మాయాం స ప్రద్యుమ్నం తేజోరూపం సమాసృజత్ ॥7॥

అవ్యాకృతమును (ప్రకృతిని లేదా మాయను) జ్ఞానరూపుడగు పరమాత్మయందు విలీనం చేయాలి. ఈ పరమాత్ముడే వాసుదేవుడని చెప్పబడుచున్నాడు. జ్ఞానస్వరూపుడైన వాసుదేవుడు సృష్టి చేయవలెనని సంకల్పించి అవ్యాకృతమయిన మాయాశక్తి సహాయముతో 'సం'శబ్ద వాచ్యుడు, స్పర్శ అను పేరుగల సంకర్షణుని ఆవిర్భవింపవలెను. ఆ సంకర్షణుడు మరలా మాయాశక్తితో సంక్షోభము చెంది తేజోరూపుడగు ప్రద్యుమ్నుని సృష్టించాడు.

అనిరుద్ధం రసమాత్రం బ్రహ్మాణం గంధరూపకమ్ ।
అనిరుద్ధః స చ బ్రహ్మా అప ఆదౌ ససర్జ హ ॥8॥

తస్మిన్హిరణ్మయం చాండం సోఽసృజత్పంచభూతవత్ ।
తస్మిన్ సంక్రామితే జీవశక్తిరాత్మోపసంహృతా ॥9॥

ప్రద్యుమ్నుడు రసరూపుడగు అనిరుద్ధుని, అనిరుద్ధుడు గంధస్వరూపుడగు బ్రహ్మను సృష్టించాడు. బ్రహ్మ మొట్ట మొదట జలమును సృజించెను. అందులో పంచభూతములతో కూడిన అండము (బంగారు గుడ్డు)ను సృజించెను. ఆ అండము నందు ఆత్మ లీనము చేయబడి జీవశక్తియొక్క సంచారము ఆరంభమయ్యింది.

ప్రాణో జీవేన సంయుక్తో వృత్తిమానితి శబ్ద్యతే ।
జీవో వ్యాహృతిసంజ్ఞస్తు ప్రాణేష్వాధ్యాత్మికః స్మృతః ॥10॥

జీవశక్తితో ప్రాణము సంయోగ మేర్పడినపుడు 'వృత్తిమాన్' అని పిలువబడును. 'వ్యాహృతి' సమేతుడగు జీవుడు, ప్రాణులలో ఆధ్యాత్మిక పురుషుడని చెప్పబడుచున్నాడు.

ప్రాణైర్యుక్తా తతో బుద్ధిః సంజాతా చాష్టవృత్తికా ।
అహంకారస్తతో జజ్ఞే మనస్తస్మాదజాయత ॥11॥

అర్థాః ప్రజజ్ఞిరే పంచ సంకల్పాదియుతాస్తతః ।
శబ్దః స్పర్శశ్చ రూపం చ రసో గంధ ఇతి స్మృతః ॥12॥

వానినుండి ప్రాణయుక్తమగు బుద్ధి పుట్టినది. దానికి ఎనిమిది వృత్తులు. బుద్ధినుండి అహంకారము, అహంకారమునుండి మనస్సు, మనస్సునుండి శబ్ద, స్పర్శ, రూప, రస, గంధము లనెడు సంకల్పాదులవలన ఐదు విషయములు ఉత్పన్నమయ్యెను.

జ్ఞానశక్తియుతాన్యేతైరారబ్ధానీంద్రియాణి తు ।
త్వక్శ్రోత్రఘ్రాణచక్షూంషి జిహ్వాబుద్ధీంద్రియాణి తు ॥13॥

పాదౌ పాయుస్తథా పాణీ వాగుపస్థశ్చ పంచమః ।
కర్మేంద్రియాణి చైతాని పంచ భూతాన్యతః శృణు ॥14॥

వీటినుండి జ్ఞానశక్తియుక్తములగు త్వక్కు, శ్రోత్ర, ఘ్రాణ, నేత్ర, జిహ్వలను అయిదు బుద్ధీంద్రియములు (జ్ఞానేంద్రియములు) మరియు పాద, పాయు, పాణి, వాక్కు, ఉపస్థలను అయిదు కర్మేంద్రియములు. వాటి నుండి అయిదు భూతములు వచ్చినవి. వాటిని వినుము.

ఆకాశవాయుతేజాంసి సలిలం పృథివీ తథా ।
స్థూలమేభిః శరీరం తు సర్వాధారం ప్రజాయతే ॥15॥

ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, పృథివి ఇవి పంచభూతములు. ఈ పంచభూతముల సమాహారముతో అన్నిటికీ ఆధారమగు స్థూలశరీరము పుట్టినది.

ఏతేషాం వాచకా మంత్రా న్యాసాయోచ్యంత ఉత్తమాః ।
జీవభూతం మకారం తు దేహస్య వ్యాపకం న్యసేత్ ॥16॥

ఈ తత్త్వములకు వాచకములగు ఉత్తమబీజాక్షరమంత్రములను న్యాసమునిమిత్తమై చెప్పుచున్నాను. జీవతత్త్వవాచకమైన 'మ'కారము(మం) శరీరమందంతటా వ్యాపించి యున్నదని భావించవలెను. ఈ అక్షరముతో సకలదేహ వ్యాపకన్యాసం చేయాలి.

ప్రాణతత్త్వం భకారం తు జీవోపాధిగతం న్యసేత్ ।
హృదయస్థం బకారం తు బుద్ధితత్త్వం న్యసేద్బుధః ॥17॥

'భ' కారము (భం) ప్రాణతత్త్వబీజము. ఇది జీవునకు ఉపాధియై యున్నది. అందుచే దీనిని దానియందే న్యాసం చేయాలి. బుద్ధితత్త్వవాచకమగు 'బం' అను బీజమును బుద్ధిమంతుడు హృదయముపై న్యాసం చేయాలి.

ఫకారమపి తత్రైవ హ్యహంకారమయం న్యసేత్ ।
మనస్తత్త్వం పకారం తు న్యసేత్సంకల్పసంభవమ్ ॥18॥

అహంకారరూపమగు ఫకార(ఫం)బీజమును కూడా హృదయము నందే న్యాసం చేయాలి. సంకల్ప కరణభూత మనస్తత్త్వ రూపమగు 'పం' అను బీజాక్షరమును గూడ హృదయమునందే న్యాసం చేయాలి.

శబ్దతన్మాత్రతత్త్వం తు నకారం మస్తకే న్యసేత్ ।
స్పర్శాత్మకం తు ధకారం తు వక్త్రదేశే తు విన్యసేత్ ॥19॥

శబ్దతన్మాత్రతత్త్వవాచకమగు నకారము (నం)ను శిరస్సుపైనను, స్పర్శరూపధకారము (ధం)ను ముఖము నందును న్యాసం చేయాలి.

దకారం రూపతత్త్వం తు దృగ్దేశే వినివేశయేత్ ।
థకారం బస్తిదేశే తు రసతన్మాత్రకం న్యసేత్ ॥20॥

రూపతన్మాత్రతత్త్వమయిన దకారము(దం)ను నేత్రప్రాంతమునను, రసతన్మాత్ర తత్త్వమయిన థకారము (థం)ను బస్తి (మూత్రాశయ) ప్రదేశమునందు న్యాసం చేయాలి.

తకారం గంధతన్మాత్రం జంఘయోర్వినివేశయేత్ ।
ణకారం శ్రోత్రయోర్న్యస్య ఢకారం విన్యసేత్త్వచి ॥21॥

గంధతన్మాత్ర తత్త్వమయిన తకారము (తం)ను పిక్కల యందును, ణ కారము (ణం)ను శ్రోత్రముల యందును, ఢకారము (ఢం)ను త్వక్కుపైనను న్యాసం చేయాలి.

డకారం నేత్రయుగ్మే తు రసనాయాం ఠకారకమ్ ।
టకారం నాసికాయాం తు అకారం వాచి విన్యసేత్ ॥22॥

డకారము (డం)ను రెండు నేత్రములయందును, ఠకారము (ఠం)ను జిహ్వాయందును, ట కారము (టం) ను నాసికయందును, అకారము (అం)ను వాక్కునందును న్యాసం చేయాలి.

ఝకారం కరయోర్న్యస్య పాణితత్త్వం విచక్షణః ।
జకారం పాదయోర్న్యస్య ఛం పాయౌ చముపస్థకే ॥23॥

విజ్ఞుడైనవాడు పాణితత్త్వరూపమగు ఝకారము (ఘం)ను హస్తముల యందు, జకారము (జం)ను పాదములందును, ఛకారము (ఛం)ను పాయువు నందును, చకారము (చం)ను ఉపస్థ యందును న్యాసం చేయాలి.

విన్యసేత్ పృథివీతత్త్వం డకారం పాదయుగ్మకే ।
బస్తౌ ధకారం గం తత్త్వం తైజసం హృది విన్యసేత్ ॥24॥

పృథివీతత్త్వరూపమగు డకారము (డం)ను రెండు పాదములయందును, ఘకారము (ఘం)ను వస్తియందును, తేజస్తత్త్వస్వరూపమగు గకారము (గం)ను హృదయమునందును న్యాసం చేయాలి.

ఖకారం వాయుతత్త్వం తు నాసికాయాం నివేశయేత్ ।
కకారం విన్యసేన్నిత్యం ఖతత్త్వం మస్తకే బుధః ॥25॥

వాయుతత్త్వరూపమగు ఖకారము (ఖం)ను నాసిక యందును, బుద్ధిమంతుడు ఎల్లప్పుడు ఆకాశతత్త్వ స్వరూపమయిన కకారము (కం)ను శిరస్సుపైన న్యాసం చేయాలి.

హృత్పుండరీకే సంన్యస్య యకారం సూర్యదైవతమ్ ।
ద్వాసప్తతిసహస్రాణి హృదయాదభినిఃసృతాః ॥26॥

కలాషోడశసంయుక్తం సకారం తత్ర విన్యసేత్ ।
తన్మధ్యే చింతయేన్మంత్రీ బిందుం వహ్నేస్తు మండలమ్ ॥27॥

హకారం విన్యసేత్ తత్ర ప్రణవేన సురోత్తమ ।

హృదయకమలమునందు సూర్యదేవతకు సంబంధించిన యకారము (యం)ను న్యాసం చేసి, హృదయము నుండి వెలువడు డెబ్బది రెండు వేల నాడులలో షోడశ కలాయుక్తమగు సకారము (సం)ను న్యాసం చేయాలి. దాని మధ్యభాగమునందు బిందుస్వరూపవహ్నిమండలమును భావించవలెను. ఓ సురశ్రేష్ఠా! దానిపై ప్రణవసహితమైన హకారము (ఓం హం)ను న్యాసం చేయాలి.

ఓం ఆం పరమేష్ఠ్యాత్మనే ఆం నమః పురుషాత్మనే ॥28॥

ఓం వాం నమో నిత్యాత్మనే నాం చ విశ్వాత్మనే నమః ।
వం నమః సర్వాత్మనే ఇత్యుక్తాః పంచశక్తయః ॥29॥

స్నానే తు ప్రథమా యోజ్యా ద్వితీయా ఆసనే మతా ।
తృతీయా శయనే తద్వచ్చతుర్థీ యానకర్మణి ॥30॥

అభ్యర్చాయాం పంచమీ స్యాత్ పంచోపనిషదః స్మృతాః ।
క్షకారం విన్యసేన్మధ్యే ధ్యాత్వా మంత్రమయం హరిమ్ ॥31॥

'ఓం ఆం నమః పరమేష్ఠ్యాత్మనే', 'ఓం ఆం నమః పురుషాత్మనే', 'ఓం వాం నమో నిత్యాత్మనే',ఓం నాం నమో విశ్వాత్మనే', 'ఓం వం నమః పరమాత్మనే', అనునవి అయిదు శక్తులు. ప్రథమశక్తిని స్నానమునందును,రెండవ శక్తిని ఆసనకర్మయందు, మూడవ శక్తిని శయనమునందు, నాలుగవ శక్తిని యానకర్మయందు, అయిదవ శక్తిని, అర్చనాకాలమునందు, వినియోగించవలెను. ఈ అయిదు శక్తులు అయిదు వుపనిషత్తులుగా పరిగణించబడినవి గనుక వీటి మధ్యయందు మంత్రమయుడగు హరిని ధ్యానించి క్ష కారము (క్షం)ను న్యాసం చేయాలి.

యా మూర్తిః స్థాప్యతే తస్యాః మూలమంత్రం న్యసేత్తః ।
ఓం నమో భగవతే వాసుదేవాయ మూలకమ్ ॥32॥

తరువాత ఏ దేవతయొక్క విగ్రహము స్థాపించబడుచున్నదో, ఆ మూర్తికి సంబంధించిన మూలమంత్రముతో న్యాసం చేయాలి. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అనునది విష్ణువుయొక్క మూలమంత్రము.

శిరోఘ్రాణలలాటేషు ముఖే కంఠే హృది క్రమాత్ ।
భుజయోర్జంఘయోరంఘ్ర్యోః కేశవం శిరసి న్యసేత్ ॥33॥

నారాయణం న్యసేద్వక్త్రం గ్రీవాయాం మాధవం న్యసేత్ ।
గోవిందం భుజయోర్న్యస్య విష్ణుం చ హృదయే న్యసేత్ ॥34॥

మూలమంత్రముయొక్క ఒక్కొక్క అక్షరమును శిరస్సు, నాసిక, లలాటము, ముఖము, కంఠము, హృదయము, భుజములు, పిక్కలు, పాదములయందు క్రమముగా న్యాసం చేయాలి. పిమ్మట శిరస్సుపై కేశవుని, ముఖముపై నారాయణుని, కంఠముపై మాధవుని, భుజములపై గోవిందుని, హృదయముపై విష్ణువును, న్యాసం చేయాలి.

మధుసూదనకం పృష్ఠే వామనం జఠరే న్యసేత్ ।
కట్యాం త్రివిక్రమం న్యస్య జంఘాయాం శ్రీధరం న్యసేత్ ॥35॥

పృష్ఠభాగమున మధుసూదనుని, జఠరమున వామనుని, కటిపై త్రివిక్రముని, పిక్కలపై శ్రీధరుని న్యాసం చేయాలి.

హృషీకేశం దక్షిణాయాం పద్మనాభం తు గుల్ఫకే ।
దామోదరం పాదయోశ్చ హృదయాదిషడంగకమ్ ॥36॥

దక్షిణభాగమున హృషీకేశుని, చీలమండలముపై పద్మనాభుని, పాదములపై దామోదరుని న్యాసం చేసి, పిమ్మట హృదయాది షడంగన్యాసం చేయాలి.

ఏతత్సాధారణం ప్రోక్తమాదిమూర్తేస్తు సత్తమ ।
అథవా యస్య దేవస్య ప్రారబ్ధం స్థాపనం భవేత్ ॥37॥
తస్యైవ మూలమంత్రేణ సజీవకరణం భవేత్ ।

సత్తముడైన బ్రహ్మదేవా! ఇది ఆదిమూర్తి విషయమున చెప్పిన సాధారణన్యాసము. లేదా ఏ దేవత ప్రతిష్ఠించబడుచున్నదో దాని మూలమంత్రముచేతనే ఆ మూర్తియొక్క సజీవకరణ ప్రక్రియ జరపాలి.

యస్యా మూర్తేస్తు యన్నామ తస్యాద్యం చాక్షరం చ యత్ ॥38॥

తత్స్వరైర్ద్వాదశైర్భేద్య హ్యంగాని పరికల్పయేత్ ।
హృదయాదీని దేవేశ మూలం చ దశమాక్షరమ్ ॥39॥

యథా దేవే తథా దేహే తత్త్వాని వినియోజయేత్ ।
చక్రాబ్జమండలే విష్ణుం యజేద్గంధాదినా తతః ॥40॥

ప్రతిష్ఠించబడు దేవతామూర్తియొక్క పేరులోని మొదటి అక్షరమును గ్రహించి, దానికి పండ్రెండు స్వరములను చేర్చి, అంగకల్పన చేయాలి. దేవేశ్వరా! విగ్రహముపై హృదయాద్యంగన్యాసము, ద్వాదశాక్షరమూలమంత్ర న్యాసము, తత్త్వన్యాసము ఏ విధంగా చేయబడునో, ఆ విధంగానే తన శరీరము మీద కూడ చేసుకొనవలెను. తరువాత చక్రాకారమగు పద్మమండలముపై మహావిష్ణువును గంధాదులచే పూజించాలి.

పూర్వవచ్చాసనం ధ్యాయేత్తన్మాత్రం సపరిచ్ఛదమ్ ।
శుభం చక్రం ద్వాదశారం హ్యుపరిష్టాద్విచింతయేత్ ॥41॥

వెనుకటి వలెనే మహావిష్ణుశరీరమును, వస్త్రాలంకారాదులను, ఆసనమును ధ్యానించాలి. పై భాగమున పండ్రెండు అరల సుదర్శనచక్రమును ధ్యానించాలి.

త్రినాభిచక్రం ద్వినేమి స్వరైస్తచ్చ సమన్వితమ్ ।
పృష్ఠదేశే తతః ప్రాజ్ఞః ప్రకృత్యాదీన్నివేశయేత్ ॥42॥

ఆ చక్రమునకు మూడు నాభులు, రెండు నేములు (చక్రాంతములు), పండ్రెండు స్వరములు ఉండును. తరువాత విద్వాంసుడు పృష్ఠదేశమున ప్రకృత్యాదులను స్థాపించాలి.

పూజయేదారకాగ్రేషు సూర్యం ద్వాదశధా పునః ।
కలాషోడశసంయుక్తం సోమం తత్ర విచింతయేత్ ॥43॥

ఆకుల చివర ప్రదేశములందు పన్నెండుగురు ఆదిత్యులను, పదునారు కళలతో కూడిన చంద్రుని ధ్యానించాలి.

వసనత్రితయం నాభౌ చింతయేద్దేశికోత్తమః ।
పద్మం చ ద్వాదశఫలం పద్మమధ్యే విచింతయేత్ ॥44॥

ఆచార్యశ్రేష్ఠుడు చక్రముయొక్క నాభియందు మూడు వస్త్రములను, పద్మము లోపల పండ్రెండు దళముల పద్మమును ధ్యానించాలి.

తన్మధ్యే పౌరుషీం శక్తిం ధ్యాత్వాభ్యర్చ్య చ దేశికః ।
ప్రతిమాయాం హరిం న్యస్య తత్ర తం పూజయేత్సురాన్ ॥45॥

పద్మముయొక్క మధ్యభాగమున పురుషశక్తిని దేశికుడు ధ్యానించి, అర్చించి, ఆ ప్రతిమపై శ్రీహరిని న్యాసముచేసి, శ్రీహరిని, ఇతర దేవతలను పూజించాలి.

గంధపుష్పాదిభిః సమ్యక్సాంగం సావరణం క్రమాత్ ।
ద్వాదశాక్షరబీజైస్తు కేశవాదీన్సమర్చయేత్ ॥46॥

గంధాద్యుపచారములతో అంగావరణసహితముగా ఇష్టదేవతను పూజించవలెను. ద్వాదశాక్షరమంత్రములోని ఒక్కొక్క అక్షరమును బీజాక్షరముగ చేసి దానితో కేశవాదిభగవద్విగ్రహములను క్రమముగ పూజించాలి.

ద్వాదశారే మండలే తు లోకపాలాదికం క్రమాత్ ।
ప్రతిమామర్చయేత్పశ్చాద్గంధపుష్పాదిభిర్ద్విజః ॥47॥

పౌరుషేణ తు సూక్తేన శ్రియాః సూక్తేన పిండికామ్ ।
జననాదిక్రమాత్పశ్చాజ్జనయేద్వైష్ణవానలమ్ ॥48॥

పండ్రెండు ఆకులు గల మండలము మీద క్రమముగ లోకపాలాదులను పూజించవలెను. తరువాత, ద్విజుడు గంధపుష్పాదులతో పురుషసూక్తమును పఠించుచు పురుషప్రతిమలను, శ్రీసూక్తమును పఠించుచు పిండికలను పూజించవలెను. జననాదిక్రమమున వైష్ణవాగ్నిని ఆవిర్భవింప చేయాలి.

హుత్వాగ్నిం వైష్ణవైర్మంత్రైః కుర్యాచ్ఛాంత్యుదకం బుధః ।
తత్సిక్త్వా ప్రతిమామూర్ధ్ని వహ్నిప్రణయనం చరేత్ ॥49॥

విష్ణుదేవతకు సంబంధించిన మంత్రములతో అగ్నిలో హోమముచేసి, విజ్ఞుడు శాంతిజలములను సిద్ధము చేయవలెను. శాంతిజలమును ప్రతిమయొక్క శిరస్సుపై చల్లి అగ్నిప్రణయనం చేయాలి.

దక్షిణేఽగ్నిం హుతమితి కుండేఽగ్నిం ప్రణయేద్బుధః ।
అగ్నిమగ్నీతి పూర్వే తు కుండేఽగ్నిం ప్రణయేద్బుధః ॥50॥
ఉత్తరే ప్రణయేదగ్నిమగ్నిమగ్నీ హరామహే ।
అగ్నిప్రణయనే మంత్రస్త్వమగ్నే ద్యుభిరుచ్యతే ॥51॥

'అగ్నిం హుతం' అను మంత్రముతో దక్షిణకుండమునందును, 'అగ్ని మగ్నీ' అను మంత్రముతో పూర్వకుండమునందును 'అగ్నిమగ్నిం హవీభిః' అను మంత్రముతో ఉత్తరకుండమునందును అగ్ని ప్రణయనము చేయవలెను. అగ్నిప్రణయనసమయమున 'త్వమగ్నేద్యుభిః' అను మంత్రము పఠించాలి.

పలాశసమిధానాం తు అష్టోత్తరసహస్రకమ్ ।
కుండే కుండే హోమయేచ్చ వ్రీహీన్వేదాదికైస్తథా ॥52॥

ఒక్కొక్క కుండములో ఓంకారోచ్చారణపూర్వకముగ ఒక వేయీ ఎనిమిది ఫలాశ సమిధలను, యవలు మొదలగువాటిని హోమం చేయాలి.

సాజ్యాంస్తిలాన్వ్యాహృతిభిర్మూలమంత్రేణ వై ఘృతమ్ ।
కుర్యాత్తతః శాంతిహోమం మధురత్రితయేన చ ॥53॥

వ్యాహృతి మంత్రముతో ఘృతమిశ్రతిలలను మూలమంత్రముతో ఘృతమును హోమము చేయాలి. తరువాత (నేయి, తేనె, పంచదారలతో తయారు చేసిన) మధురత్రయముతో శాంతిహోమం చేయాలి.

ద్వాదశార్ణైః స్పృశేత్పాదౌ నాభిం హృన్మస్తకం తతః ।
ఘృతం దధి పయో హుత్వా స్పృశేన్మూర్ధన్యథో తతః ॥54॥

స్పృష్ట్వా శిరోనాభిపాదాంశ్చతస్రః స్థాపయేన్నదీః ।
గంగా చ యమునా గోదా క్రమాన్నామ్నా సరస్వతీ ॥55॥

ద్వాదశాక్షరమంత్రముతో పాదములను, నాభిని, హృదయమును, శిరస్సును, స్పృశించవలెను. పిమ్మట, నేయి, పెరుగు, పాలు ఈ పదార్థములతో హోమం చేసి శిరస్సును స్పృశించవలెను. శిరము, నాభి, పాదములను స్పృశించి గంగా, యమునా, గోదావరి, సరస్వతీ నాలుగు నదులను నామములతో క్రమముగా ఆవాహనంచేయాలి.

దేహే తు విష్ణుగాయత్ర్యా గాయత్ర్యా శ్రపయేచ్చరుమ్ ।
హోమయేచ్చ బలిం దద్యాదుత్తరే భోజయేద్ద్విజాన్ ॥56॥

విష్ణుగాయత్రితో తన శరీరమునందే అగ్నిని రగిల్చి, ఆ అగ్నిపై చరువును వండినట్టు భావించవలెను. గాయత్రీమంత్రముతో ఆ చరువును హోమం చేసి, బలిని ఇచ్చి, ఆ తరువాత బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి.

మాసాధిపానాం తుష్ట్యర్థం హేమగాం గురవే దదేత్ ।
దిక్పతిభ్యో బలిం దత్త్వా రాత్రౌ కుర్యాచ్చ జాగరమ్ ॥57॥

బ్రహ్మగీతాదిశబ్దేన సర్వభాగధివాసనాత్ ॥58॥

మాసాధిపతులైన ద్వాదశాదిత్యుల తుష్టికై ఆచార్యునకు బంగారమును, గోవును దక్షిణగా ఇవ్వవలెను. దిక్పాలకులకు బలిని ఇచ్చి, వేదపఠన, కీర్తనాదులతో రాత్రి జాగరణము చేయాలి. ఈ విధంగా అధివాసనము పూర్తి చేసిన వానికి అన్ని ఫలములు లభిస్తుంది,

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దేవతాధివాసనవిధికథనం నామ ఏకోనషష్టితమోఽధ్యాయః ॥59॥

అగ్నిమహాపురాణంలో దేవతాధివాసనవిధి కథనమనే యాభై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

షష్టితమోఽధ్యాయః – అరవయ్యవ అధ్యాయం

వాసుదేవాదిదేవతానాం సామాన్యప్రతిష్ఠావిధిః – వాసుదేవాదిదేవతల సామాన్యప్రతిష్ఠావిధి

శ్రీభగవానువాచ – శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

పిండికాస్థాపనార్థం తు గర్భాగారం తు సప్తధా ।
విభజేద్బ్రహ్మభాగే తు ప్రతిమాం స్థాపయేద్బుధః ॥1॥

పిండికాస్థాపనమునకు విజ్ఞుడైనవాడు దేవాలయములోని గర్భగృహమును ఏడు భాగములుగా విభజించి అందులో బ్రహ్మభాగమునందు ప్రతిమను స్థాపించాలి.

దేవమానుషపైశాచభాగేషు న కదాచన ।
బ్రహ్మభాగం పరిత్యజ్య కించిదాశ్రిత్య చాండజ ॥2॥

దేవమానుషభాగాభ్యాం స్థాప్యా యత్నాత్తు పిండికా ।
నపుంసకశిలాయాం తు రత్నన్యాసం సమాచరేత్ ॥3॥

ప్రతిమను దేవ, మనుష్య, పిశాచ భాగములందు ఎన్నడును స్థాపించకూడదు. బ్రహ్మభాగమునందు కొంతభాగమును విడిచి, దేవభాగ, మనుష్యభాగములలో కొన్ని భాగములు గ్రహించి ఆ భూమిపై ప్రయత్న పూర్వకముగ పిండికను స్థాపించవలెను. నపుంసకశిలపై రత్నన్యాసమును చేయాలి.

నారసింహేన హుత్వాథ రత్నన్యాసం చ తేన వై ।
వ్రీహిరత్నాని ధాతూంశ్చ లోహాన్వై చందనాదికమ్ ॥4॥

పూర్వాదినవగర్తేషు న్యసేన్మధ్యే యథారుచి ।
అథ చేంద్రాదిమంత్రైశ్చ గర్తం గుగ్గులునాఽఽవృతమ్ ॥5॥

రత్నన్యాసవిధిం కృత్వా ప్రతిమామాలభేద్గురుః ।
సశలాకైర్దర్భపుంజైః సహదేవైః సమన్వితైః ॥6॥

సబాహ్యాంతైశ్చ సంస్కృత్య పంచగవ్యేన శోధయేత్ ।
ప్రోక్షయేద్దర్భతోయేన నదీతీర్థోదకేన చ ॥7॥

నృసింహమంత్రముతో హోమం చేసి, ఆ మంత్రముతోనే రత్నన్యాసమును కూడా చేయాలి. వ్రీహులు, రత్నములు, లోహములు మొదలగు పదార్థములను పూర్వాదిదిశలందును, మధ్యభాగమునందు ఏర్పరచిన గర్తములలో (గోతులలో)వారి వారి అభిరుచి ననుసరించి న్యాసం చేయాలి. తరువాత ఇంద్రాది మంత్రములతో పూర్వాదిదిక్కులలోనున్న గుంతలను గుగ్గులముచే కప్పి, రత్నన్యాసవిధిని చేయాలి. తరువాత శలాకలతోను కుశసమూహములచేతను, సహదేవమను ఓషధిచేతను ప్రతిమను లోపల వెలుపల తగు సంస్కారములు చేసి

పంచగవ్యములతో శుద్ధి చేయాలి. పిమ్మట కుశోదకముతోను, నదీజలములతోను, తీర్థోదకములతోను ఆ ప్రతిమను ప్రోక్షించాలి.

హోమార్థే స్థండిలం కుర్యాత్సికతాభిః సమంతతః ।
సార్ధహస్తప్రమాణం తు చతురస్రం సుశోభనమ్ ॥8॥

హోమం కొరకు ఇసుకతో ఒకటిన్నర హస్తముల విస్తారముతో సుందరమయిన చతురస్రవేదికను ఏర్పరచాలి.

అష్టదిక్షు యథాన్యాసం కలశానపి విన్యసేత్ ।
పూర్వాద్యానష్టవర్ణేన అగ్నిమానీయ సంస్కృతమ్ ॥9॥

త్వమగ్నే ద్యుభిరితి చ గాయత్ర్యా సమిధో హువేత్ ।
అష్టార్ణేనాష్టశతకమాజ్యం పూర్ణం ప్రదాపయేత్ ॥10॥

పూర్వాది ఎనిమిది దిక్కులందును, యథాస్థానమున కలశములు వుంచవలెను. వాటికి ఎనిమిది రంగులు వేయవలెను. తరువాత వేదిపై అగ్నిని తీసుకొని వచ్చి, దానిని కుశలతో 'త్యమగ్నే ద్యుభిః' అను మంత్రముతోను, గాయత్రీమంత్రముతోను సమిధలను హోమం చేయవలెను. అష్టాక్షరమంత్రముతో నూట ఎనిమిది ఆజ్యాహుతులు చేసి పూర్ణాహుతి నివ్వవలెను.

శాంత్యుదకం తామ్రపత్రే మూలేన శతమంత్రితమ్ ।
సించేద్దేవస్య తన్మూర్ధ్ని శ్రీశ్చ తే హ్యనయా ఋచా ॥11॥

తరువాత వందపర్యాయములు మూలమంత్రమును జపించి, అభిమంత్రించిన శాంత్యుదకమును మామిడి చిగుళ్ళతో ఇష్టదేవతశిరస్సుపై చల్లవలెను. ఆ సమయమున "శ్రీశ్చ లక్ష్మీశ్చ' ఇత్యాది మంత్రములను పఠించాలి.

బ్రహ్మయానేన చోద్ధృత్య ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే ।
త్వం విష్ణోరితి మంత్రేణ ప్రాసాదాభిముఖం నయేత్ ॥12॥

'ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే' అను మంత్రముతో ప్రతిమను పైకి ఎత్తి, బ్రహ్మ రథముపై నుంచి, 'తద్విష్ణోః' ఇత్యాది మంత్రములు పఠించుచు దేవాలయమువైపు తీసుకుని వెళ్ళవలెను.

శిబికాయాం హరిం స్థాప్య భ్రామయీత పురాదికమ్ ।
గీతవేదాదిశబ్దైశ్చ ప్రాసాదద్వారి ధారయేత్ ॥13॥

అక్కడ శ్రీహరి ప్రతిమను పల్లకీపై నుంచి గీత-వాద్య-వేద మంత్రధ్వనులతో నగరమంతయు ఊరేగించి, దేవాలయద్వారము చెంతకు తీసుకొని రావలెను.

స్త్రీభిర్విప్రైర్మంగలాష్టఘటైః సంస్నాపయేద్ధరిమ్ ।
తతో గంధాదినాఽభ్యర్చ్య మూలమంత్రేణ దేశికః ॥14॥

తరువాత ఆచార్యుడు స్త్రీలచేతను, బ్రాహ్మణుల చేతను, మంగళకరమైన ఎనిమిది కలశముల ఉదకముతో శ్రీహరి ప్రతిమకు స్నానము చేయించి మూలమంత్రోచ్చారణపూర్వకముగ గంధాదులతో పూజించాలి.

అతో దేవేతి వస్త్రాద్యామష్టాంగార్ఘ్యం నివేద్య చ ।
స్థిరో లగ్నే పిండికాయాం దేవస్య త్వేతి ధారయేత్ ॥15॥

'అతో దేవాః' ఇత్యాది మంత్రములను చదువుచు వస్త్రాది అష్టాంగార్ఘ్యము నిచ్చి స్థిరమైన లగ్నమున 'దేవస్య త్వా' ఇత్యాది మంత్రములు చదువుచు ఆ అర్చావిగ్రహమును పిండికపై ప్రతిష్ఠ చేయాలి.

ఓం త్రైలోక్యవిక్రాంతాయ నమస్తేఽస్తు త్రివిక్రమ ।
సంస్థాప్య పిండికాయాం తు స్థిరం కుర్యాద్విచక్షణః ॥16॥

ధ్రువా ద్యౌరితి మంత్రేణ విశ్వతశ్చక్షురిత్యపి ।

'ఓం ముల్లోకముల నాక్రమించిన త్రివిక్రముడా! నీకు నమస్కారము' అని ప్రార్థించుచు ఆచార్యుడు పిండికపై ప్రతిమను 'ధ్రువా ద్యౌః', 'విశ్వతశ్చక్షుః' అను మంత్రముల నుచ్చరించుచు స్థిరస్థాపనం చేయాలి.

పంచగవ్యేన సంస్నాప్య క్షాల్య గంధోదకేన చ ॥17॥
పూజయేత్సకలీకృత్య సాంగం సాధారణం హరిమ్ ।

తరువాత పంచగవ్యములతో స్నానము చేయించి, గంధోదకములతో ప్రతిమాప్రక్షాలనము చేసి సకలీకరణానంతరము శ్రీహరికి సాంగోపాంగముగ సాధారణపూజ చేయాలి.

ధ్యాయేత్థం తత్ర మూర్తిం తు పృథివీ తస్య పీఠికా ॥18॥

కల్పయేద్విగ్రహం తస్య తైజసైః పరమాణుభిః ।
జీవమావాహయిష్యామి పంచవింశతితత్త్వగమ్ ॥19॥

చైతన్యం పరమానందం జాగ్రత్స్వప్నవివర్జితమ్ ।
దేహేంద్రియమనోబుద్ధిప్రాణాహంకారవర్జితమ్ ॥20॥

బ్రహ్మాదిస్తంబపర్యంతం హృదయేషు వ్యవస్థితమ్ ।
హృదయాత్ప్రతిమాబింబే స్థిరో భవ పరమేశ్వర ॥21॥

సజీవం కురు బింబం త్వం సబాహ్యాభ్యంతరస్థితః ।
అంగుష్ఠమాత్రః పురుషో దేహోపాధిషు సంస్థితః ॥22॥

జ్యోతిర్జ్ఞానం పరం బ్రహ్మ ఏకమేవాద్వితీయకమ్ ।
సజీవీకరణం కృత్వా ప్రణవేన నిబోధయేత్ ॥23॥

ఆ తరువాత ఈవిధంగా ధ్యానము చేయవలెను. 'ఆకాశమే శ్రీహరి విగ్రహము, పృథివియే అతని పీఠము, అతనియొక్క ప్రతిమ తైజస పరమాణువులతో ఏర్పడినది. అతనిపై ఇరువది ఐదు తత్త్వములతో కూడుకున్న

జీవాత్మను ఆవహింప చేయుచున్నాను. ఆ జీవుడు చైతన్యస్వరూపుడు, ఆనందమయుడు. జాగ్రత్స్వప్నసుషుప్తి అవస్థాశూన్యుడు. దేహేంద్రియ-మనో-బుద్ధి-ప్రాణ-అహంకార రహితుడు. బ్రహ్మము మొదలు స్తంబము వరకు వ్యాపించి అందరి హృదయములందుండువాడు.పరమేశ్వరా! నీవే ఆ జీవచైతన్యము. నీవు హృదయము నుండి ప్రతిమలో ప్రవేశించి స్థిరముగా నుండుము. ఈ ప్రతిమకు లోపలా వెలుపలా వ్యాప్తిచెందినవాడవై సజీవము చేయుము. నీవు అంగుష్ఠమాత్రపురుషుడవు. దేహమునుపాధిగా కలిగిన వాడవు. జ్యోతిస్వరూపుడవు. జ్ఞానమయుడవు. పరబ్రహ్మవు. రెండవది లేని మొదటి వాడవు" ఇట్లు ధ్యానించుచు ప్రతిమను సజీవముచేసి ప్రణవముతో భగవంతుని మేల్కొలపాలి.

సాన్నిధ్యకరణం నామ హృదయం స్పృశ్య వై జపేత్ ।
సూక్తం తు పౌరుషం ధ్యాయన్నిదం గుహ్యమనుం జపేత్ ॥24॥

తరువాత భగవంతుని హృదయమును స్పృశించి పురుషసూక్తమును జపించుచు 'సాన్నిధ్యకరణము' అను కర్మను చేయవలెను. భగవద్ధ్యానము చేయుచు ఈ రహస్యమంత్రమును ఇట్లు పఠించాలి.

నమస్తేఽస్తు సురేశాయ సంతోషవిభవాత్మనే ।
జ్ఞానవిజ్ఞానరూపాయ బ్రహ్మతేజోఽనుయాయినే ॥25॥

గుణాతిక్రాంతరూపాయ పురుషాయ మహాత్మనే ।
అక్షయాయ పురాణాయ విష్ణో సంనిహితో భవ ॥26॥

యచ్చ తే పరమం తత్త్వం యచ్చ జ్ఞానమయం వపుః ।
తత్సర్వమేకతో నీతమస్మిన్దేహే విబుధ్యతామ్ ॥27॥

"ఓ సకలదేవాధిదేవా! సంతోషవైభవస్వరూపుడా! నీకు నమస్కారము. నీవు జ్ఞానవిజ్ఞానస్వరూపుడవు. బ్రహ్మతేజోమయుడవు. గుణాతీతుడవు. మహాత్ముడైన ఆదిపురుషుడవు. నాశనములేనివాడవు. పురాణపురుషుడవు. ఓ మహావిష్ణు! నీవు ఇచట సన్నిహితుడవు కమ్ము. నీ పరమతత్త్వము, జ్ఞానమయశరీరము అంతయు సమిష్టిగా ఒక చోట కలిసి ఈ అర్చావిగ్రహమునందు ఆవిర్భూతమగు గాక!"

ఆత్మానం సన్నిధీకృత్య బ్రహ్మాదిపరివారకాన్ ।
స్వనామ్నా స్థాపయేదన్యానాయుధాదీన్ సముద్రయా ॥28॥

ఈ విధంగా సాన్నిధ్యకర్మను నిర్వహించి అతని ఎదుట బ్రహ్మాది పరివారదేవతలను వారి వారి పేర్లతో ఆయుధములతో ముద్రలతో స్థాపించాలి.

యాత్రావర్షాదికం దృష్ట్వా జ్ఞేయః సన్నిహితో హరిః ।
నత్వా స్తుత్వా స్తవాద్యైశ్చ జప్త్వా చాష్టాక్షరాదికమ్ ॥29॥

దర్శనమునకై వచ్చు యాత్రికులచేతను, వర్షాదులు కురియుటచేతను, అచట శ్రీహరి సన్నిహితుడై యున్నాడను విషయమును గ్రహించవలెను. ఆచార్యుడు అతనిని నమస్కరించుచు స్తోత్రాదులతో స్తుతించుచు, అష్టాక్షరాది మంత్రములు జపించుచు, భగవంతుని అస్తిత్వమును తెలియచేయాలి.

చండప్రచండౌ ద్వారస్థౌ నిర్గత్యాభ్యర్చయేత్ గురుః ।
అథ మండపమాసాద్య గరుడం స్థాప్య పూజయేత్ ॥30॥

పిమ్మట ఆచార్యుడు దేవాలయమునుండి బయటకు వచ్చి ద్వారమునకిరువైపుల నున్న చండప్రచండులకు పూజ చేయవలెను. తరువాత మండపములోనికి వెళ్ళి గరుత్మంతుని స్థాపించాలి.

దిగీశాన్దిశి దేవాంశ్చ స్థాప్య సంపూజ్య దేశికః ।
విష్వక్సేనం తు సంస్థాప్య శంఖచక్రాది పూజయేత్ ॥31॥

దిక్కులందు దిక్పాలకులయిన ఆయా దేవతలను, విష్వక్సేనుని, శంఖుచక్రాదులను స్థాపించి పూజించాలి.

సర్వపార్షదకేభ్యశ్చ బలిం భూతేభ్య అర్పయేత్ ।
గ్రామవస్త్రసువర్ణాది గురవే దక్షిణాం దదేత్ ॥32॥

ఆ తరువాత సమస్తపార్శ్వదేవతలకు, భూతములకు బలి సమర్పణము చేయవలెను. (యజమానుడు) ఆచార్యునకు గ్రామ, వస్త్ర, సువర్ణాదులను దక్షిణగా ఇవ్వాలి.

యాగోపయోగిద్రవ్యాద్యమాచార్యాయ నరోఽర్పయేత్ ।
ఆచార్యదక్షిణార్ధం తు ఋత్విగ్భ్యో దక్షిణాం దదేత్ ॥33॥

యాగమునందుపయోగించు యాగద్రవ్యములను ఆచార్యునకు ఇవ్వవలెను. ఆచార్యునకిచ్చిన దక్షిణలో సగభాగము ఋత్విక్కులకు దక్షిణగా నీయవలెను.

అన్యేభ్యో దక్షిణాం దద్యాద్భోజయేద్బ్రాహ్మణాంస్తతః ।
అవారితాన్నఫలం దద్యాద్యజమానాయ వై గురుః ॥34॥

ఇతరబ్రాహ్మణులకు దక్షిణ ఇచ్చి భుజింపచేయవలెను. ఈ కార్యమున పాల్గొనదలచిన వారి నెవ్వరిని అడ్డగించరాదు. అందరినీ సంతుష్ట పరచవలెను. తరువాత ఆచార్యుడు యజమానునకు ప్రతిమాస్థాపనఫలము నందచేయవలెను.

విష్ణుం నయేత్ప్రతిష్ఠాతా చాఽఽత్మనా సకలం కులమ్ ।
సర్వేషామేవ దేవానామేష సాధారణో విధిః ॥35॥

మూలమంత్రాః పృథక్తేషాం శేషం కార్యం సమానకమ్ ॥36॥

భగవద్విగ్రహమును ప్రతిష్ఠింపచేసిన పుణ్యాత్మునిచేత అతని కులమంతయు శ్రీమహావిష్ణు సమీపమునకు తీసుకొని పోబడుచున్నది. ఇది సమస్తదేవతలను ప్రతిష్ఠించు క్రమమున అనుసరించు సాధారణవిధి. ఆయా దేవతల మూలమంత్రములు మాత్రము వేరు వేరుగా నుండును. మిగిలిన కార్యములన్నియూ సమానములే.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వాసుదేవాది దేవతాప్రతిష్ఠాసామాన్యవిధికథనం నామ షష్టితమోఽధ్యాయః॥60॥

అగ్నిమహాపురాణంలో వాసుదేవాదిదేవతల సామాన్యప్రతిష్ఠావిధి అనే అరవయ్యవ అధ్యాయం సమాప్తం.

ఏకషష్టితమోఽధ్యాయః – అరవై ఒకటవ అధ్యాయం

అవభృథస్నానద్వారప్రతిష్ఠాధ్వజారోపణాదివిధిః

అవభృథస్నాన – ద్వారప్రతిష్ఠా – ధ్వజారోపణాది విధులు

శ్రీభగవానువాచ – శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

వక్ష్యే చావభృథస్నానం విష్ణోర్నుత్వేతి హోమయేత్ ।
ఏకాశీతిపదే కుంభాన్ సంస్థాప్య స్నాపయేద్ధరిమ్ ॥1॥

ఇపుడు అవభృథస్నానమును గురించి చెప్పెదను. 'విష్ణోర్నుత్వ' అను మంత్రముతో హోమం చేయాలి. ఎనబది ఒక్క (81) పదముల వాస్తుమండపమునందు కలశస్థాపన చేసి, ఆ ఉదకముతో శ్రీహరికి స్నానము చేయించవలెను.

పూజయేద్గంధపుష్పాద్యైర్బలిం దత్త్వా గురుం యజేత్ ।
ద్వారప్రతిష్ఠాం వక్ష్యామి ద్వారాధో హేమ వై దదేత్ ॥2॥

స్నానానంతరము గంధపుష్పాదులతో పూజించి, బలిని సమర్పించి గురువును పూజించాలి. ఇపుడు ద్వారప్రతిష్ఠను గురించి చెప్పెదను. గురువు ద్వారముయొక్క క్రిందిభాగమున బంగారమును వుంచాలి.

అష్టభిః కలశైః స్థాప్య శాఖోదుంబరకౌ గురుః ।
గంధాదిభిః సమభ్యర్చ్య మంత్రైర్వేదాదాదిభిర్గురుః ॥3॥

గురువు ఎనిమిది కలశములను, రెండు ఉదుంబర కొమ్మలను స్థాపించి వాటిని గంధాదులతో, వేదమంత్రములతో అర్చించాలి.

కుండేషు హోమయేద్వహ్నిసమిదాజ్యతిలాదిభిః ।
దత్త్వా శయ్యాదికం చాధో దద్యాధారశక్తికామ్ ॥4॥

కుండములలో స్థాపించబడిన అగ్నిలో సమిధలను, ఆజ్యమును, తిలలను వేసి హోమం చేయాలి. అటులనే క్రింద శయ్యలను ఏర్పాటుచేసి ఆధారశక్తిని స్థాపించవలెను.

శాఖయోర్విన్యసేన్మూలే దేవౌ చండప్రచండకౌ ।
ఊర్ధ్వోదుంబరకే దేవీం లక్ష్మీం సురగణార్చితామ్ ॥5॥

న్యస్యాభ్యర్చ్య యథాన్యాసం శ్రీసూక్తేన చతుర్ముఖమ్ ।
హుత్వా తు శ్రీఫలాదీని ఆచార్యాదేస్తు దక్షిణామ్ ॥6॥

రెండు ఉదుంబర కొయ్యలయొక్క క్రిందిభాగమున చండప్రచండులను దేవతలను స్థాపించవలెను. ఆ కొయ్యల పైభాగమున దేవతలచే అర్చించబడుచున్న లక్ష్మీదేవిని శ్రీసూక్తముతో యథోచితముగా న్యాసాదులతో పూజించాలి. తరువాత బ్రహ్మను పూజించి, ఆచార్యునకు దక్షిణతో పాటు శ్రీఫలాదులను (నారికేళ) సమర్పించాలి.

ప్రతిష్ఠాసిద్ధద్వారస్య త్వాచార్యః స్థాపయేద్ధరిమ్ ।
ప్రాసాదస్య ప్రతిష్ఠాం తు హృత్ప్రతిష్ఠేతి తాం శృణు ॥7॥

ప్రతిష్ఠితమగు ద్వారముపై ఆచార్యుడు శ్రీహరిని స్థాపించవలెను. తరువాత దేవాలయ ప్రతిష్ఠను 'హృత్ప్రతిష్ఠ' అను మంత్రముతో ఆరంభించవలెను. దానిని వినుము.

సమాప్తౌ శుకనాసా యా వేద్యాః ప్రాగ్గర్భమస్తకే ।
సౌవర్ణం రాజతం కుంభమథవా శుక్లనిర్మితమ్ ॥8॥

అష్టరత్నౌషధీధాతు బీజలౌహాన్వితం శుభమ్ ।
సవస్త్రపూరితం చాబ్ధిర్మండలే చాధివాసయేత్ ॥9॥

వేదికకన్నా ముందు (వేదికి తూర్పున) శుకనాసము సమాప్తమగుచోట, గర్భగృహ శిరోభాగమునందు శుక్ల నిర్మితములయిన బంగారు కలశములనుగాని, వెండి కలశములను గాని (తీసుకొని, వాటిలో) ఎనిమిది విధములయిన రత్నములు, ఓషధులు ధాతువులు, బీజములు, సువర్ణాది లోహములను వుంచవలెను. శుభ కారకములయిన ఈ కలశములను నీటితో నింపి వాటి కంఠములను వస్త్రములచే అలంకరించి, మండలముపై అధివాసితము చేయాలి.

సపల్లవం నృసింహేన హుత్వా సంపాతసంచితమ్ ।
నారాయణాఖ్యతత్త్వేన ప్రాణభూతం న్యసేత్తతః ॥10॥

కలశములందు చిగుళ్ళు వేయవలెను. తరువాత నృసింహమంత్రముతో అగ్నియందు ఆజ్యధారపోయుచు హోమము చేసి నారాయణతత్త్వముతో (విగ్రహమునకు) ప్రాణప్రతిష్ఠ చేయాలి.

వైరాజరూపం తం ధ్యాయేత్ప్రాసాదస్య సురేశ్వర ।
తతః పురుషవత్సర్వం ప్రాసాదం చింతయేద్బుధః ॥11॥

సురేశ్వరా! దేవాలయముయొక్క తేజోమయరూపమును ధ్యానించాలి. తరువాత ఆచార్యుడు దేవాలయము నంతటిని పురుషుని సమగ్రరూపముగా భావించవలెను.

అధో దత్త్వా సువర్ణాం తు తత్త్వభూతం ఘటం న్యసేత్ ।
గుర్వాదౌ దక్షిణాం దద్యాద్బ్రాహ్మణాదేశ్చ భోజనమ్ ॥12॥

క్రింద (నేలలో) సువర్ణమును వుంచి దానిపై తత్త్వరూపమైన కలశమును స్థాపించాలి. గురువులయిన పెద్దలకు దక్షిణలతోను, బ్రాహ్మణులను భోజనాదులతోను సంతృప్తి పరచాలి.

తతః పశ్చాద్వేదిబంధం తదూర్ధ్వం కంఠబంధనమ్ ।
కంఠోపరిష్టాత్కర్తవ్యం విమలామలసారకమ్ ॥13॥

తదూర్ధ్వం వృకలం కుర్యాచ్చక్రం చాద్యం సుదర్శనమ్ ।
మూర్తిం శ్రీవాసుదేవస్య గ్రహగుప్తాం నివేదయేత్ ॥14॥

కలశములకు దారముతో వేదిబంధనము, కలశబంధనము చేయాలి. వాటిపై 'విమలామలసార' మను పుష్పమాలను దేవాలయము యొక్క నాలుగు వైపుల అలంకరించాలి. వాటిపైన వృకలము, దానిపైన సుదర్శనచక్రమును చిత్రించవలెను. అచటనే శ్రీవాసుదేవుని యొక్క గ్రహగుప్తిని తెలియచేయాలి.

కలశం వాஉథ కుర్వీత తదూర్ధ్వం చక్రముత్తమమ్ ।
వేద్యాశ్చ పరితః స్థాప్య అష్టౌ విఘ్నేశ్వరాస్త్వజ ॥15॥

చత్వారో వా చతుర్దిక్షు స్థాపనీయా గరుత్మతః ।
ధ్వజారోహం ప్రవక్ష్యామి యేన భూతాది నశ్యతి ॥16॥

లేదా మొదట కలశమును, దానిపై సుదర్శనచక్రమును ఏర్పాటు చేయాలి. వేదికి నలువైపుల ఎనమండుగురు విఘ్నేశ్వరులను స్థాపించాలి. లేదా నాలుగు దిక్కులందు నలుగురు విఘ్నేశ్వరులను స్థాపించవలెను. ఇపుడు భూతాది దుష్టశక్తులను తొలగించుటకు గరుడధ్వజారోహణమును చెప్పెదను.

ప్రసాదబింబద్రవ్యాణాం యావంతః పరమాణవః ।
తావద్వర్షసహస్రాణి తత్కర్తా విష్ణులోకభాక్ ॥17॥

దేవాలయమునందలి బింబమును తయారుచేయు ద్రవ్యమునందెన్ని పరమాణువులున్నవో అన్ని వేల సంవత్సరములు దేవాలయమును నిర్మింపచేసినవాడు విష్ణులోకమునందు వసించుచున్నాడు.

కుంభాండవేదిబింబానాం భ్రమణాద్వాయునాஉనఘ ।
కంఠస్యావేష్టనాజ్జ్ఞేయం ఫలం కోటిగుణం ధ్వజాత్ ॥18॥

ఓ పాపరహితుడా! ప్రతిష్ఠించిన గరుడధ్వజముచే వీయబడిన గాలులు ప్రాసాదకలశమును, వేదిని, బింబమును చుట్టుముట్టినపుడు, ఆ గరుడధ్వజమును ప్రతిష్ఠించిన యజమాని కోటిరెట్ల ఫలమును అధికముగా పొందుచున్నాడు.

పతాకాం ప్రకృతిం విద్ధి దండం పురుషరూపిణామ్ ।
ప్రసాదో వాసుదేవస్య మూర్తిరూపో నిబోధ మే ॥19॥

పతాకమును ప్రకృతిగాను, దండమును పురుషుని గాను (విశ్వమునకు ఆధారము గాను) తెలుసుకొనుము. (దేవాలయ) ప్రాసాదము వాసుదేవుని స్వరూపమే అని తెలియుము.

ధారణాద్ధరణీం విద్ధి ఆకాశం సుషిరాత్మక ।
తేజస్తత్పావకం విద్ధి వాయుం స్పర్శగతం తథా ॥20॥

ప్రాసాదము భగవంతుని ధరించుచున్నది గాన ప్రాసాదమే భూమితత్త్వము. దేవాలయమునందలి శూన్యాకాశమే ఆకాశతత్త్వము, దానిలోని ప్రకాశమే అగ్నితత్త్వము. దానిలోని వాయుస్పర్శయే వాయుతత్త్వము.

పాషాణాదిష్వేవ జలం పార్థివం పృథివీగుణమ్ ।
ప్రతిశబ్దోద్భవం శబ్దం స్పర్శం స్యాత్కర్కశాదికమ్ ॥21॥

శుక్లాదికం భవేద్రూపం రసమాహ్లాదదర్శకమ్ ।
ధూపాదిగంధం గంధం తు వాగ్భేర్యాదిషు సంస్థితా ॥22॥

పాషాణాదులలోని జలము పార్థివజలము. దానిలో పృథివీ గుణమగు గంధముండును. ప్రతిధ్వని రూపమైన శబ్దమే అచటి శబ్దము. (స్పృశించగా తెలియు) కఠినత్వాదులే స్పర్శ. శుక్లాది రంగులే రూపము. ఆహ్లాదమును కలిగించు రసమే రసము. ధూపాది వాసనలే గంధము. భేరి మొదలగు వాయిద్యములలో ప్రకటమగు నాదమే వాక్కు.

శుకనాసాశ్రితా నాసా బాహూ భద్రాత్మకౌ స్మృతౌ ।
శిరస్త్వండం నిగదితం కలశో మూర్ధజాః స్మృతాః ॥23॥

కంఠం కంఠమితి జ్ఞేయం స్కంధో వేదీ నిగద్యతే ।
పాయూపస్థే ప్రణాలే తు త్వక్సుధా పరికీర్తితా ॥24॥

నాసిక (ముక్కు) దేవాలయము యొక్క శుకనాస యందుండును. దాని యొక్క రెండు రథకములే రెండు భుజములు. (శిఖరముపై) అండాకారమున నున్నదే శిరస్సు. కలశములే దాని కేశపాశములు. ప్రాసాద కంఠభాగమే కంఠము. దాని వేదియే స్కంధములు. దాని రెండు నాళికలు గుదోపస్థలు. (దేవాలయమునకు పూసిన) సున్నమే త్వక్కు.

ముఖం ద్వారం భవేదస్య ప్రతిమా జీవ ఉచ్యతే ।
తచ్ఛక్తిం పిండికాం విద్ధి ప్రకృతిం చ తదాకృతిమ్ ॥25॥

నిశ్చలత్వం చ గర్భోఽస్యా అధిష్ఠాతా తు కేశవః ।
ఏవమేష హరిః సాక్షాత్ప్రాసాదత్వేన సంస్థితః ॥26॥

(దేవాలయ)ద్వారమే ముఖము. అందులోని ప్రతిమయే జీవాత్మ. పిండికయే జీవశక్తి. ఆకారమే దాని ప్రకృతి. నిశ్చలత్వమే దాని గర్భము. నారాయణుడే దాని అధిష్ఠాత. ఈ విధంగా మహావిష్ణువే దేవాలయ రూపమున స్థితుడై వున్నాడు.

జంఘాత్వస్య శివో జ్ఞేయః స్కంధే ధాతా వ్యవస్థితః ।
ఊర్ధ్వభాగే స్థితౌ విష్ణురేవం తస్య స్థితస్య హి ॥27॥

అటువంటి దేవాలయము యొక్క పాదములను శివునిగాను, స్కంధమును బ్రహ్మదేవునిగాను, పై భాగమును విష్ణువుగాను తెలియవలెను. ఇలా భగవంతుడు ప్రాసాదరూపమున నున్నాడు.

ప్రాసాదస్య ప్రతిష్ఠాం తు ధ్వజరూపేణ మే శృణు ।
ధ్వజం కృత్వా సురైర్దైత్యా జితాః శస్త్రాదిచిహ్నితమ్ ॥28॥

ప్రాసాదమునకు సంబంధించిన ధ్వజమును ప్రతిష్ఠించు విధానమును తెలిపెదను వినుము. శస్త్రాది చిహ్నములతో అలంకరించబడిన ధ్వజమును ఎగురవేసి దేవతలు రాక్షసులను జయించారు.

అండోర్ధ్వం కలశం న్యస్య తదూర్ధ్వం విన్యసేద్ధ్వజమ్ ।
బింబార్ధమానం దండస్య త్రిభాగేణాథ కారయేత్ ॥29॥

అష్టారం ద్వాదశారం వా మధ్యే మూర్తిమతాఽన్వితమ్ ।
నారసింహేన తార్క్ష్యేణ ధ్వజదండస్తు నిర్వ్రణః ॥30॥

అండముపై కలశము నుంచి, దానిపైన ధ్వజమును స్థాపించాలి. ధ్వజమానము బింబమానములో సగముండవలెను. ధ్వజదండము పొడవులో మూడవ భాగము చక్రము నిర్మించాలి ఆ చక్రమునందు ఎనిమిది లేదా పండ్రెండు ఆకులు వుండాలి. ధ్వజముయొక్క మధ్యభాగమున నరసింహమూర్తిని గాని గరుడమూర్తిని గాని వుంచవలెను. ధ్వజదండమునకు ఎటువంటి రంధ్రాదులు వుండరాదు.

ప్రసాదస్య తు విస్తారో మానం దండస్య కీర్తితమ్ ।
శిఖరార్ధేన వా కుర్యాత్ తృతీయార్ధేన వా పునః ॥31॥

ధ్వజదండముయొక్క పొడవు ప్రాసాదపు వెడల్పుతో సమానముగా వుండాలి. లేదా దాని పొడవు శిఖరముయొక్క పొడవులో సగము లేదా మూడవ వంతు అయివుండవలెను. (లేదా)

ద్వారస్య దైర్ఘ్యాదిగుణం దండం వా పరికల్పయేత్ ।
ధ్వజయష్టిర్దేవగృహే ఐశాన్యాం వాయవేఽథవా ॥32॥

ధ్వజదండము ద్వారము పొడవు కంటె రెట్టింపు పొడవు వుండవలెను. ఆ ధ్వజదండమును దేవాలయమునకు ఈశాన్యమున గాని, వాయువ్యమున గాని స్థాపించాలి.

క్షౌమాద్యైశ్చ ధ్వజం కుర్యాద్విచిత్రం వైకవర్ణకమ్ ।
ఘంటచామరకింకిణ్యా భూషితం పాపనాశనమ్ ॥33॥

ధ్వజమును చిత్ర విచిత్రములయిన రంగులున్న పట్టుగుడ్డలతో అలంకరించాలి. లేదా ఒకే రంగు వుండునట్లును చేయవచ్చును. ఘంట, చామరములు, చిరుగజ్జెలతో అలంకరించిన ధ్వజము సర్వపాప వినాశకమగును.

దండాగ్రాద్ధరణీం యావద్వస్త్రైక్యం విస్తరేణ తు ।
మహాధ్వజః సర్వదః స్యాత్తుర్యాంశాద్ధీనతోఽర్చితః ॥34॥

దండాగ్రమునుండి నేలవరకు వ్రేలాడు వస్త్రమున్న ధ్వజమునకు 'మహాధ్వజము' అని పేరు. అది సంపూర్ణ మనోరథముల నిచ్చును. దానికంటే నాలుగవవంతు చిన్నదైనదానిని పూజించినచో మనోరథములు సిద్ధిస్తుంది.

ధ్వజే చార్ధేన విజ్ఞేయా పతాకా మానవర్జితా ।
విస్తారేణ ధ్వజః కార్యో వింశదంగులసన్నిభః ॥35॥

మహాధ్వజములో సగము ప్రమాణముగల వస్త్రముతో నిర్మించిన దానికి 'పతాక'మని పేరు. లేదా పతాకకు కొలత ఏదియు లేదు. ధ్వజవిస్తారము ఇరువది అంగుళములు వుండాలి.

అధివాసవిధానేన చక్రం దండం ధ్వజం తథా ।
దేవవత్సకలం కృత్వా మండపస్నపనాదికమ్ ॥36॥

నేత్రోన్మీలనకం త్యక్త్వా పూర్వోక్తం సర్వమాచరేత్ ।
అధివాసయేద్ద్వివిధా శయ్యాయాం స్థాప్య దేశికః ॥37॥

చక్ర, దండ, ధ్వజముల అధివాసమును దేవతామూర్తులకు వలె మండపస్నానాదికములతోపాటు సకలము చేయాలి. ఒక్క నేత్రోన్మీలనము తప్ప ఇంతకు ముందు చెప్పిన కార్యములన్నియు చేయాలి. ఆచార్యుడు వీటి నన్నిటినీ శయ్యపైనుంచి అధివాసము చేయాలి.

తతః సహస్రశీర్షేతి సూక్తం చక్రే న్యసేద్బుధః ।
తథా సుదర్శనం మంత్రం మనస్తత్త్వం నివేశయేత్ ॥38॥

మనోరూపేణ తస్యైవ సజీవకరణం స్మృతమ్ ।
అరేషు మూర్తయో న్యస్యాః కేశవాద్యాః సురోత్తమ ॥39॥

తరువాత విద్వాంసుడు 'సహస్ర శీర్షా' ఇత్యాది సూక్తముతో (ధ్వజాంకిత) చక్రముపై న్యాసం చేసి, సుదర్శన మంత్రమును, మనస్తత్త్వమును గూడ న్యాసం చేయాలి. దీనినే మానసికముగా చేసినచో 'సజీవకరణ'మన బడును. చక్రపుటరలయందు క్రమముగా కేశవాదిమూర్తులను న్యాసం చేయాలి.

నాభ్యబ్జప్రతినేమీషు న్యసేత్తత్త్వాని దేశికః ।
నృసింహ విశ్వరూపం వా అబ్జమధ్యే నివేశయేత్ ॥40॥

దేశికుడు నాభికమలమునందలి అరలయందు (ఇరువది అయిదు) తత్త్వములను న్యాసం చేయాలి. కమలముయొక్క మధ్యభాగమున నృసింహుని గాని, విశ్వరూపుని గాని వుంచవలెను.

సకలం విన్యసేద్దండే సూత్రాత్మానం సజీవకమ్ ।
నిష్కలం పరమాత్మానం ధ్వజే ధ్యాయన్న్యసేద్ధరిమ్ ॥41॥

దండముపై జీవసహితుడగు సూత్రాత్మను న్యాసం చేయాలి. ధ్వజముపై నిష్కలుడగు పరమాత్మను ధ్యానము చేయుచు శ్రీహరిని న్యాసం చేయాలి.

తచ్ఛక్తిం వ్యాపినీం ధ్యాయేద్ధ్వజరూపాం బలాబలామ్ ।
మండలే స్థాప్య చాభ్యర్చ్య హోమం కుండేషు కారయేత్ ॥42॥

బలాబల రూపమైన అతని వ్యాపకశక్తిని ధ్వజరూపమున ధ్యానించాలి. మండలముపై ఆ శక్తిని స్థాపించి, పూజించి కుండములలో హోమం చేయాలి.

కలశే స్వర్ణకలశం న్యస్య రత్నాని పంచ చ ।
స్థాపయేచ్చక్రమంత్రేణ స్వర్ణచక్రమధస్తతః ॥43॥

పారదేన తు సంప్లావ్య నేత్రపట్టేన చ్ఛాదయేత్ ।
తతో నివేశయేచ్చక్రం తన్మధ్యే తు హరిం స్మరేత్ ॥44॥

కలశములో బంగారమును, పంచరత్నములను వుంచి దానిపై అస్త్రమంత్రముతో చక్రమును స్థాపించాలి. పిమ్మట సువర్ణచక్రమును క్రిందనున్న పాదరసములో ముంచి నేత్రపట్టముతో కప్పవలెను. తరువాత చక్రమును వుంచి దాని మధ్యన శ్రీహరిని స్మరించాలి.

ఓం క్షౌం నృసింహాయ నమః పూజయేత్స్థాపయేద్ధరిమ్ ।
తతో ధ్వజం గృహీత్వా తు యజమానః సబాంధవః ॥45॥

దధిభక్తయుతే పాత్రే ధ్వజస్యాగ్రం నివేశయేత్ ।
ధ్రువాద్యేన ఫడంతేన ధ్వజం మంత్రేణ పూజయేత్ ॥46॥

'ఓం క్షౌం నృసింహాయ నమః' అను మంత్రముతో హరిని స్థాపించి పూజించాలి. తరువాత యజమానుడు బంధుసమేతుడై ధ్వజమును పట్టుకొని దాని అగ్రభాగమును పెరుగు పాత్రలో ముంచాలి. 'ఓం' తో ఆరంభమై 'ఫట్' తో అంతమగు మంత్రముతో ధ్వజపూజ చేయాలి.

శిరస్యాధాయ తత్పాత్రం నారాయణమనుస్మరన్ ।
ప్రదక్షిణం తు కుర్వీత తూర్యమంగలనిస్స్వనైః ॥47॥

ఆ తరువాత ఆ పెరుగుపాత్రను తలపై నుంచుకుని నారాయణస్మరణము చేయుచు మంగళవాద్యధ్వనులతో ప్రదక్షిణ చేయాలి.

తతో నివేశయేద్దండం మంత్రేణాష్టాక్షరేణ తు ।
ముంచామి త్వేతిసూక్తేన ధ్వజం ముంచేద్విచక్షణః ॥48॥

తరువాత అష్టాక్షరమంత్రముతో ధ్వజదండమును స్థాపించాలి. 'ముంచామి త్వా' మను మంత్రమును పఠించుచు ఆచార్యుడు ధ్వజము నెగురవేయాలి.

పాత్రం ధ్వజం కుంజరాది దద్యాదాచార్యకే ద్విజః ।
ఏష సాధారణం ప్రోక్తో ధ్వజస్యాఽఽరోహణే విధిః ॥49॥

యజమాని ఆచార్యునకు పాత్ర, ధ్వజ, గజాదులను దానం చేయాలి. ఇది ధ్వజారోహణము యొక్క సాధారణవిధి.

యస్య దేవస్య యచ్చిహ్నం తన్మంత్రేణ స్థిరం చరేత్ ।
స్వర్గచ్ఛేద్ధ్వజదానాత్తు భువి రాజా బలీ భవేత్ ॥50॥

ఏ దేవతకు ఏది చిహ్నమో, ఆ చిహ్నమే వున్న ధ్వజమును, ఆ దేవతామంత్రముతో స్థాపించాలి. ధ్వజదానము చేసినవాడు స్వర్గమును పొందుతాడు. ఈ లోకమున అతడు బలవంతుడగు రాజు అవుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అవభృథస్నాన,ద్వారప్రతిష్ఠా,ధ్వజారోహణాదివిధి కథనం నామ ఏకషష్టితమోఽధ్యాయః॥61॥

అగ్నిమహాపురాణంలో అవభృథస్నానం ద్వారప్రతిష్ఠానం ధ్వజారోహణాది విధులు అనే
అరవై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్విషష్టితమోఽధ్యాయః - అరవై రెండవ అధ్యాయం
లక్ష్మ్యాదిదేవతాప్రతిష్ఠాసామాన్యవిధిః - లక్ష్మ్యాదిదేవతాప్రతిష్ఠల సామాన్యవిధి

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

సముదాయేన దేవాదేః ప్రతిష్ఠాం ప్రవదామి తే ।
లక్ష్మ్యాః ప్రతిష్ఠాం ప్రథమం తథా దేవీగణస్య చ ॥1॥

ఇపుడు సామూహికరూపమున దేవతలప్రతిష్ఠలను తెలిపెదను. ముందు శ్రీలక్ష్మీప్రతిష్ఠను, తరువాత దేవీ గణముల ప్రతిష్ఠను తెలిపెదను.

పూర్వవత్సకలం కుర్యాన్మండపస్నపనాదికమ్ ।
భద్రపీఠే శ్రియం న్యస్య స్థాపయేదష్ట వై ఘటాన్ ॥2॥

మండపస్థాపన, స్నానాదులను వెనుకటి అధ్యాయములో చెప్పినట్టు చేయాలి. ముందు భద్రపీఠమున లక్ష్మిని స్థాపించి, ఎనిమిది దిక్కులందు ఎనిమిది కలశములను స్థాపించాలి.

ఘృతేనాభ్యజ్య మూలేన స్నాపయేత్పంచగవ్యకైః ।
హిరణ్యవర్ణాం హరిణీం నేత్రే చోన్మీలయేచ్ఛ్రియాః ॥3॥

(లక్ష్మీ) దేవి ప్రతిమకు ఆజ్యము పూసి, మూలమంత్రమును చదువుచు పంచగవ్యములతో స్నానము చేయించాలి. 'హిరణ్య వర్ణాం హరిణీం' ఇత్యాది మంత్రమును చదువుచు లక్ష్మీదేవియొక్క నేత్రములను తెరువవలెను.

తాం మ ఆవహ ఇత్యేవం ప్రదద్యాన్మధురత్రయమ్ ।
అశ్వపూర్వేతి పూర్వేణ తాం కుంభేనాభిషేచయేత్ ॥4॥

'తాం మ ఆవహ' అను మంత్రముతో దేవికి మధురత్రయము (తేనె, నేయి, పంచదార)ను సమర్పించవలెను. 'అశ్వపూర్వాం' ఇత్యాది మంత్రముతో తూర్పున వున్న కలశముతో స్నానం చేయించాలి.

కాంసోఽస్మితేతి యామ్యేన పశ్చిమేనాభిషేచయేత్ ।
చంద్రాం ప్రభాసాముచ్చార్యాదిత్యవర్ణేతి చోత్తరామ్ ॥5॥

ఉపైతు మేతి చాఽగ్నేయాత్ క్షుత్పిపాసేతి నైరృతాత్ ।
గంధద్వారేతి వాయవ్యాన్మనసః కామమాకూతిమ్ ॥6॥

ఈశానకలశేనైవ శిరః సౌవర్ణకర్దమాత్ ।
ఏకాశీతిఘటైః స్నానం మంత్రేణాపః సృజన్ క్షితమ్ ॥7॥

'కాంసోస్మితామ్' అను మంత్రముతో దక్షిణ కలశజలముతోను, "చంద్రాం ప్రభాం" అను మంత్రముతో పశ్చిమదిక్కునవున్న కలశజలముతోను, 'ఆదిత్య వర్ణాం' అను మంత్రముతో ఉత్తరదిక్కున వున్న కలశజలము తోను, 'ఉపైతు మాం' అను మంత్రముతో ఆగ్నేయకలశజలముతోను, 'క్షుత్పిపాసామలామ్' అను మంత్రముతో నైర్రుతి కలశజలముతోను, 'గంధద్వారాంః', అను మంత్రముతో వాయవ్యకలశజలముతోను, 'మనసః కామమాకూతిమ్' అను మంత్రముతో ఈశాన్యదిక్కునున్న కలశజలముతోను, లక్ష్మీదేవికి అభిషేకము చేయవలెను. 'ఆపః సృజంతు' అను మంత్రము నుచ్చరించుచు శ్రీదేవి ప్రతిమకు ఎనబది యొక్క కలశములతో అభిషేకం చేయాలి.

ఆర్ద్రాం పుష్కరిణీం గంధైరార్ద్రామిత్యాదిపుష్పకైః ।
తాం మ ఆవహ మంత్రేణ ఆనంద ఇతి చాఖిలమ్ ॥8॥

తరువాత 'ఆర్ద్రాం పుష్కరిణీం' ఇత్యాది మంత్రముతో గంధ మర్పించి, 'ఆర్ద్రాం యః కరిణీం' ఇత్యాది మంత్రముతో పుష్పమాలను సమర్పించాలి. తరువాత 'తాం మ ఆవహ జాతవేదః' మంత్రముతోను, 'ఆనంద' అను మంత్రముతోను మిగిలిన ఉపచారాలన్నీ చేయాలి.

శ్రాయంతీ యేన శయ్యాయాం శ్రీసూక్తేన చ సన్నిధిమ్ ।
లక్ష్మీబీజేన చిచ్ఛక్తిం విన్యస్యాభ్యర్చయేత్పునః ॥9॥

'శ్రాయంతీ' అను మంత్రము చదువుచూ శయ్యపై పరుండబెట్టవలెను. శ్రీసూక్తమును పఠించుచు సన్నిధీకరణము చేసి లక్ష్మీ బీజాక్షరముతో చిచ్ఛక్తిని ఆవాహనం చేసి మరల పూజించాలి.

శ్రీసూక్తేన మండపేఽథ కుండేష్వబ్జాని హోమయేత్ ।
కరవీరాణి వా హుత్వా సహస్రం శతమేవ వా ॥10॥

తరువాత శ్రీసూక్తముతో మండపమునందున్న కుండములలో కమలములతో గాని కరవీర పుష్పములతో గాని వెయ్యి లేదా వంద హోమములు చేయాలి.

గృహోపకరణాంతాది శ్రీసూక్తేనైవ చార్పయేత్ ।
తతః ప్రాసాదసంస్కారం సర్వం కృత్వా తు పూర్వవత్ ॥11॥

గృహోపకరణాది సమస్త పూజాసామగ్రి నంతటినీ మొదటి నుండి చివరివరకు శ్రీసూక్తపఠనముతోనే సమర్పించాలి. వెనుకటివలె ప్రాసాదమునకు సంస్కారముచేసి లక్ష్మీదేవికి పిండికా నిర్మాణము చేయాలి.

మాత్రార్థే పిండికాం కృత్వా ప్రతిష్ఠానం తతః శ్రియాః ।
శ్రీసూక్తేన చ సాన్నిధ్యం పూర్వవత్ప్రత్యృచం జపేత్ ॥12॥

తరువాత పిండికపై లక్ష్మిని ప్రతిష్ఠ చేసి శ్రీసూక్తముతో సన్నిధీకరణము చేయుచు వెనుకటివలె శ్రీసూక్తము నందలి ఒక్కొక్క ఋక్కును జపించాలి.

చిచ్ఛక్తిం బోధయిత్వా తు మూలాత్సాన్నిధ్యకం చరేత్ ।
భూస్వర్ణవస్త్రగోఽన్నాది గురవే బ్రహ్మణేఽర్పయేత్ ॥13॥

ఏవం దేవ్యోఽఖిలాః స్థాప్య రాజ్యస్వర్గాదిభాగ్భవేత్ ॥14॥

మూలమంత్రముచే చిచ్ఛక్తిని జాగృత మొనర్చి సన్నిధీకరణము చేయాలి. తరువాత ఆచార్యునకు, బ్రహ్మకు, ఇతర ఋత్విక్కులకు, బ్రాహ్మణులకు భూ, సువర్ణ, వస్త్ర, గోదానాదులు చేయవలెను. ఈ విధంగా అందరి దేవతలను స్థాపించినవాడు, (జీవించివుండగా) రాజ్యసంపదలను (మరణించిన తరువాత) స్వర్గ సంపదలను అనుభవించుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే లక్ష్మ్యాదిదేవతాప్రతిష్ఠాసామాన్యవిధి కథనం నామ ద్విషష్టితమోఽధ్యాయః॥62॥

అగ్నిమహాపురాణంలో లక్ష్మ్యాదిదేవతాప్రతిష్ఠల సామాన్యవిధి అనే అరవై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రిషష్టితమోఽధ్యాయః - అరవై మూడవ అధ్యాయం

విష్ణ్వాదిదేవతాప్రతిష్ఠాసామాన్యవిధిః పుస్తకలేఖనవిధిశ్చ

విష్ణ్వాదిదేవతాప్రతిష్ఠాసామాన్యవిధి మరియు పుస్తకలేఖనవిధి

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

ఏవం తార్క్ష్యస్య చక్రస్య బ్రహ్మణో నృహరేస్తథా ।
ప్రతిష్ఠా విష్ణువత్కార్యా స్వస్వమంత్రేణ తాం శృణు ॥1॥

ఈ విధముగా గరుడ, సుదర్శన, బ్రహ్మ, నృసింహమూర్తుల ప్రతిష్ఠలను కూడా, వారి వారి మంత్రములతో, విష్ణుమూర్తిని ప్రతిష్ఠించిన విధానము ననుసరించియే చేయాలి. ఆ విధానమును వినుము.

సుదర్శన మహాచక్ర శాంత దుష్టభయంకర, ఛింధి ఛింధి ।
భింధి భింధి విదారయ విదారయ పరమంత్రాన్ గ్రస గ్రస ॥
భక్షయ భక్షయ భూతాంస్త్రాసయ త్రాసయ హుంఫట్ సుదర్శనాయ నమః ॥2॥

అభ్యర్చ్య చక్రం చానేన రణే దారయతే రిపూన్ ॥3॥

"సుదర్శన మహాచక్రమా! శాంత స్వరూపమా! దుష్టభయంకరమా! ఛేదించుము, ఛేదించుము ముక్కలు ముక్కలు చేయుము, చీల్చుము చీల్చుము ఇతరుల కుతంత్రములను గ్రహించుము, గ్రసించుము! భక్షించుము, భక్షించుము, భూతములను భయపెట్టుము! హాం ఫట్! సుదర్శనుడా! నీకు నమస్కారము" అను మంత్రముతో చక్రపూజ చేసిన వీరుడు యుద్ధము నందు శత్రువులను చీల్చివేయగలడు.

క్షౌం నరసింహ ఉగ్రరూపం జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల స్వాహా ॥4॥
నరసింహస్య మంత్రోఽయం పాతాలాఖ్యస్య వచ్మి తే ॥5॥

"ఓం క్షౌం నరసింహా! ఉగ్రరూప జ్వల జ్వల ప్రజ్వల స్వాహా" అనునది నరసింహమంత్రము. ఇపుడు పాతాళ (నృసింహ) మంత్రమును నీకు చెప్పెదను.

ఓం క్షౌం నమో భగవతే నరసింహాయ! ప్రదీప్తసూర్యకోటిసహస్రసమతేజసే! వజ్రనఖదంష్ట్రాయుధాయ! స్ఫుటవికటవికీర్ణకేశరసటాప్రక్షుభితమహార్ణవాంభోదుందుభినిర్ఘోషాయ! సర్వమంత్రోత్తారణాయ! ఏహ్యేహి! భగవన్నరసింహ! పురుష! పరాపరబ్రహ్మ సత్యేన స్ఫుర, స్ఫుర! విజృంభ, విజృంభ! ఆక్రమ, ఆక్రమ! గర్జ, గర్జ! ముంచ, ముంచ! సింహనాదం విదారయ, విదారయ! విద్రావయ, విద్రావయాఽవిశాఽవిశ! సర్వమంత్రరూపాణి మంత్రజాతీశ్చ హన, హన! ఛింద, ఛింద! సంక్షిప, సంక్షిప! దర, దర! దారయ, దారయ! స్ఫుట, స్ఫుట! స్ఫోటయ,స్ఫోటయ!జ్వాలామాలాసంఘాతమయ! సర్వతోఽనంత జ్వాలావజ్రాశని చక్రేణాసర్వ పాతాలానుత్సాదయోత్సాదయ! సర్వతోఽనంతజ్వాలావజ్రశరపంజరేణ సర్వపాతాలాన్పరివారయ, పరివారయ!

సర్వపాతాలాసురవాసినాం హృదయాన్యాకర్షయాకర్షయ! శీఘ్రం దహ, దహ! పచ, పచ! మథ, మథ! శోషయ, శోషయ! నికృంతయ, నికృంతయ! తావద్యావన్మే వశమాగతాః పాతాలేభ్యః (ఫడసురేభ్యః ఫణ్మంత్రరూపేభ్యః ఫణ్మంత్రజాతిభ్యః! ఫట్ సంశయన్మాం భగవన్నరసింహరూప విష్ణో సర్వాపద్భ్యః) సర్వమంత్రరూపేభ్యో రక్ష, రక్ష! హుం ఫణ్నమో నమస్తే ।।6।।

"ఓం క్షౌం భగవంతుడైన నృసింహ స్వామికి నమస్కారము. ప్రకాశించుచున్న కోటి సహస్ర సూర్యకాంతితో సమానమయిన తేజస్సు గలవాడా, వజ్రములవంటి గోళ్ళను, కోరలను ఆయుధములుగా గలవాడా! విచ్చుకున్న జూలు చేత క్షోభింపచేయబడిన మహాసముద్రజలముల వలన ఏర్పడిన దుందుభులధ్వని గలవాడా! సమస్త మంత్రములతో తరింపచేయువాడా! భగవంతుడవయిన నరసింహస్వామీ! రమ్ము రమ్ము! పురుషా! పరాపరబ్రహ్మ రూపుడా! సత్యముచే ప్రకాశించుము. ప్రకాశించుము । విజృంభించుము. విజృంభించుము । ఆక్రమించుము ఆక్రమించుము । గర్జించుము, గర్జించుము । వదలుము, వదలుము । సింహనాదము చేయుము । చీల్చుము, చీల్చుము । పారద్రోలుము, పారద్రోలుము । ఆవేశించుము, ఆవేశించుము । సర్వమంత్రరూపములను మంత్ర జాతులను చంపుము, చంపుము । ఛేదించుము, ఛేదించుము । సంక్షేపించుము, సంక్షేపించుము । నడువుము నడువుము । చీల్చుము, చీల్చుము । బ్రద్ధలు కొట్టుము, బ్రద్ధలు కొట్టుము! జ్వాలామాలాసముదాయస్వరూపా । అంతటా వ్యాపించివున్న అనంతమైన జ్వాలల, వజ్రముల, పిడుగుల సముదాయముతో పాతాళములన్నింటిని నశింపచేయుము, నశింపచేయుము! అంతటను వ్యాపించిన, అనంతమైన జ్వాలలతో, వజ్రములతో, శరపంజరములతో అన్నిటినీ చుట్టుముట్టుము. పాతాళమునందు నివసించు అసురుల హృదయములను లాగుము, లాగుము! శీఘ్రముగ కాల్చివేయుము, కాల్చివేయుము । వండుము, వండుము । మథించుము మథించుము! మాడ్చుము, మాడ్చుము । వారందరూ నాకు వశమగువరకు ఖండించుము, ఖండించుము! పాతాళమునకు ఫట్, అసురులకు ఫట్, మంత్రరూపులకు ఫట్, మంత్రజాతులకు ఫట్. భగవంతుడైన నరసింహరూపము నందున్న ఓ విష్ణూ! నన్ను సంధిగ్ధత నుండి, ఆపదల నుండి, సర్వమంత్రరూపములనుండి రక్షింపుము, రక్షింపుము! 'హుం', ఫట్ నీకు నమస్కారము.

నరసింహస్య విద్యేఽయం హరిరూపార్థసిద్ధిదా ।
త్రైలోక్యమోహనైర్మంత్రైః స్థాప్యస్త్రైలోక్యమోహనః ।।7।।

ఇది శ్రీహరి అవతారమైన నృసింహవిద్య। ఇది సర్వార్థములను సిద్ధింప జేయును. త్రైలోక్య మోహనుడయిన గరుడుని ప్రతిష్ఠను త్రైలోక్యమోహనమంత్ర సమూహముతోనే చేయాలి.

గదీ దక్షే శాంతికరో ద్విభుజో వా చతుర్భుజః ।
వామోర్ధ్వే కారయేచ్చక్రం పాంచజన్యమథో హ్యధః ।।8।।

ద్విభుజుడయిన గరుడుని విగ్రహమునకు (ఎడమ చేతిలో) గద, కుడి చేయి అభయముద్రలో నుండ వలెను. అది చతుర్భుజవిగ్రహమయినచో పైకుడిచేతిలో చక్రము, ఎడమచేతిలో పాంచజన్యము వుండాలి.

శ్రీపుష్టిసంయుతం కుర్యాద్బలేన సహ భద్రయా ।
ప్రాసాదే స్థాపయేద్విష్ణుం గృహే వా మండపేఽపి వా ॥9॥

ఈ విష్ణువువిగ్రహము క్రింది భాగమున శ్రీ, పుష్టులనుగాని, బలరామసుభద్రలనుగాని, గృహమునందు గాని, మండపమునందుగాని, విష్ణుప్రాసాదమునగాని స్థాపించాలి.

వామనం చైవ వైకుంఠం హయాస్యమనిరుద్ధకమ్ ।
స్థాపయేజ్జలశయ్యాస్థం మత్స్యాదీంశ్చావతారకాన్ ॥10॥

వీరితో పాటు శ్రీవిష్ణు, వామన, వైకుంఠ, హయగ్రీవ, అనిరుద్ధులను, మత్స్యాది అవతారమూర్తులను జలశయ్యపై స్థాపించాలి.

సంకర్షణం విశ్వరూపం లింగం వై రుద్రమూర్తికమ్ ।
అర్ధనారీశ్వరం తత్ర హరిశంకరమాతృకాః ॥11॥

భైరవం చ తథా సూర్యం గ్రహాంస్తద్వద్వినాయకమ్ ।
గౌరీమింద్రాదిభిః సేవ్యాం చిత్రజాం చ బలాబలమ్ ॥12॥

సంకర్షణుని, విశ్వరూపుని లింగరూపమునగాని, రుద్రమూర్తినిగాని, అర్ధనారీశ్వరుని, హరిహరుని, మాతృగణమును, భైరవుని, సూర్యుని, గ్రహగణమును, వినాయకులను ఇంద్రాదులచే సేవించబడుతున్న గౌరిని, చిత్రజను, బలాబలవిద్యలను ఈ విధంగానే స్థాపించాలి.

పుస్తకానాం ప్రతిష్ఠాం చ వక్ష్యే లేఖనతద్విధిమ్ ।
స్వస్తికే మండలేఽభ్యర్చ్య శరయంత్రాసనే స్థితమ్ ॥13॥

లేఖ్యం చ లిఖితం పుస్తం గురుర్విద్యాం హరిం యజేత్ ।
యజమానో గురుం విద్యాం హరిం లిపికృతం నరమ్ ॥14॥

ప్రాఙ్ముఖః పద్మినీం ధ్యాయేల్లిఖిత్వా శ్లోకపంచకమ్ ।
రౌప్యస్థమధ్యా హైమ్యా చ లేఖన్యా నాగరాక్షరమ్ ॥15॥

ఇపుడు గ్రంథప్రతిష్ఠను దాని లేఖనవిధానమును చెప్పెదను. స్వస్తికమండలముపై శరయంత్రాసనము మీదనున్న వ్రాయదగిన వ్రాసిన పుస్తకమును, విద్యను, శ్రీహరిని పూజించవలెను. తరువాత యజమానుడు గురువును, విద్యను, శ్రీమహావిష్ణువును, లేఖకుని పూజించాలి. తరువాత పూర్వాభిముఖుడై పద్మినిని ధ్యానించి, వెండి సిరాబుడ్డీలో బంగారుకలముతో ఐదు శ్లోకములు దేవనాగరిలిపిలో వ్రాయాలి.

బ్రాహ్మణాన్ భోజయేచ్ఛక్త్యా శక్త్యా దద్యాచ్చ దక్షిణామ్ ।
గురుం విద్యాం ప్రార్చ్య పురాణాది లిఖేన్నరః ॥16॥

తరువాత బ్రాహ్మణులకు యథాశక్తి భోజనము చేయించి దక్షిణ నీయవలెను. ఆచార్యుని, విద్యను, శ్రీమహావిష్ణువును పూజించి లేఖకుడు పురాణాదులను వ్రాయుట ప్రారంభించాలి.

పూర్వవన్మండలాద్యైశ్చ ఐశాన్యాం భద్రపీఠకే ।
దర్పణే పుస్తకం ధృత్వా సేచయేత్పూర్వవద్ఘటైః ॥17॥

వెనుకటివలె మండలాదులపై ఈశాన్యమునందున్న భద్రపీఠికపైన అద్దమునుంచి దానిలో పుస్తక ప్రతిబింబాన్ని గ్రహించి, దానిని మొదట చెప్పినట్లుగానే కలశజలముచే తడపవలెను.

నేత్రోన్మీలకం కృత్వా శయ్యాయాం తు న్యసేన్నరః ।
న్యసేత్తు పౌరుషం సూక్తం వేదాద్యం తత్ర పుస్తకే ॥18॥

తరువాత యజమానుడు నేత్రోన్మీలనము చేసి, ఆ పుస్తకమును శయ్యపై నుంచవలెను. ఆ పుస్తకముపై వేదాదులను, పురుషసూక్తమును న్యాసం చేయాలి.

కృత్వా సజీవీకరణం ప్రార్చ్య హుత్వా చరుం తతః ।
సంప్రార్చ్య దక్షిణాభిస్తు గుర్వాదీన్భోజయేద్ద్విజాన్ ॥19॥

ప్రాణప్రతిష్ఠ పూజ, చరు హెూమములు చేసి పూజించి, ఆచార్యుని దక్షిణాదులతో సత్కరించి బ్రాహ్మణులకు భోజనము నేర్పాటు చేయాలి.

రథేన హస్తినా వాఽపి భ్రామయేత్పుస్తకం నరైః ।
గృహే దేవాలయాదౌ తు పుస్తకం స్థాప్య పూజయేత్ ॥20॥

ఆ పుస్తకమును రథమునందు గాని, ఏనుగుపై గాని వుంచి వీధులలో ఊరేగించి చివరకు గృహము నందు గాని, దేవాలయమునందు గాని స్థాపించి పూజించాలి.

వస్త్రాదివేష్టితం పాఠాదావంతే సమర్చయేత్ ।
జగచ్ఛాంతిం చావధార్య పుస్తకం వాచయేన్నరః ॥21॥

అధ్యాయమేకం కుంభాదిభిర్యజమానాది సేచయేత్ ।
ద్విజాయ పుస్తకం దత్త్వా ఫలస్యాంతో న విద్యతే ॥22॥

వస్త్రముతో భద్రపరిచిన గ్రంథమును పఠన ఆరంభముననను, అంతముననను పూజించాలి. పుస్తకమును చదువువాడు విశ్వశాంతి కలుగవలెనని సంకల్పించి ఒక అధ్యాయమును చదువవలెను. గురువు కలశములోని జలముతో యజమానాదులను సేచనము చేయాలి. బ్రాహ్మణునకు చేయు పుస్తకదానము వలన కలుగు ఫలమునకు అంత ముండదు.

త్రీణ్యాహురతిదానాని గావః పృథ్వీ సరస్వతీ ।
విద్యాదానఫలం దత్త్వా మషోక్తం పత్రసంచయమ్ ।
యావత్తు పత్రసంఖ్యానామక్షరాణాం తథాఽనఘ ॥23॥

తావద్వర్షసహస్రాణి విష్ణులోకే మహీయతే ।
పంచరాత్రం పురాణాని భారతాని దదన్నరః ॥24॥

కులైకవింశముద్ధృత్య పరే తత్త్వే తు లీయతే ॥25॥

గోదానము, భూదానము, విద్యాదానము అను మూడు దానములకు అతిదానములని పేరు. సిరాతో వ్రాసిన తాళపత్రప్రతిని దానము చేసినవాడు విద్యాదానఫలమును పొందును. ఆ పత్రప్రతిలో ఎన్ని అక్షరములు వ్రాయబడివున్నవో అన్ని వేల సంవత్సరములు దానిని దానము చేసినదాత విష్ణులోకములో వసించును. అటులనే పాంచరాత్రము, పురాణములు, మహాభారతములయొక్క వ్రాతప్రతులను దానము చేసినవాడు తన వంశములో ఇరువదియొక్క తరములవారిని ఉద్ధరించి, తాను పరతత్త్వములో లీనమవుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే విష్ణ్వాదిదేవతాప్రతిష్ఠాసామాన్యవిధి కథనం నామ త్రిషష్టితమోఽధ్యాయః ॥63॥

అగ్నిమహాపురాణంలో విష్ణ్వాదిదేవతాప్రతిష్ఠా సామాన్యవిధి మరియు పుస్తకలేఖన విధి అనే అరవై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుష్షష్టితమోऽధ్యాయః - అరవై నాల్గవ అధ్యాయం
కూపవాపీతడాగప్రతిష్ఠావిధిః - కూప - వాపీ - తటాకాదుల ప్రతిష్ఠావిధి

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

కూపవాపీతడాగానాం ప్రతిష్ఠాం వచ్మి తాం శృణు ।
జలరూపేణ హి హరిః సోమో వరుణ ఉత్తమః ॥1॥

బ్రహ్మదేవా! ఇపుడు కూపములు, దిగుడు బావులు, చెరువులను ప్రతిష్ఠించు విధానమును చెప్పెదను. వినుము. శ్రీహరియే జలరూపమున శ్రేష్ఠుడైన సోముడు గాను, వరుణుడు గాను పరిగణించబడినాడు.

అగ్నీష్టోమమయం విశ్వం విష్ణురాపస్తు కారణమ్ ।
హైమం రౌప్యం రత్నజం వా వరుణం కారయేన్నరః ॥2॥

విశ్వమంతయు అగ్నిష్టోమమయము. జలరూపుడైన నారాయణుడు దానికి కారణము. బంగారముతో లేదా వెండితో లేదా రత్నములతో వరుణుని ప్రతిమను చేయించాలి.

ద్విభుజం హంసపృష్ఠస్తం దక్షిణేనాభయప్రదమ్ ।
వామేన నాగపాశం తు నదీనాగాదిసంయుతమ్ ॥3॥

వరుణదేవుని హంసలపై నధిరోహించినట్టు గాను, రెండు భుజములతో నున్నట్టుగాను, అందులో కుడి చేతిలో అభయముద్ర, ఎడమచేతిలో నాగపాశమును ధరించినట్టుగాను, నదులు, సర్పములు అతనిని అనుసరించుచున్నట్టుగాను చిత్రించాలి.

యాగమండపమధ్యే స్యాద్వేదికా కుండమండితా ।
తోరణం వారుణం కుమ్భం న్యసేచ్చ కరకాన్వితమ్ ॥4॥

యాగమండప మధ్యభాగమున కుండముతో కూడిన వేదికను నిర్మించి, దాని తోరణద్వారమున కరక సహితముగా వరుణకలశమును స్థాపించాలి.

భద్రకే చార్ధచంద్రే వా స్వస్తికే ద్వారకుంభకాన్ ।
అగ్న్యాదీనాం చాపి కుండే కృత్వా పూర్ణాం ప్రదాపయేత్ ॥5॥

భద్రకమున(దక్షిణద్వారమున)ను, అర్ధచంద్రమున(పశ్చిమద్వారమున)ను, స్వస్తికమున(ఉత్తర ద్వారమున)ను వరుణకలశములు స్థాపించాలి. కుండమునందు అగ్న్యాధానము చేసి పూర్ణాహుతి ఇవ్వవలెను.

వరుణం స్నానపీఠే తు యే తే శతేతి సంస్పృశేత్ ।
ఘృతేనాభ్యంజయేత్పశ్చాన్మూలమంత్రేణ దేశికః ॥6॥

'యే తే శతం' అను మంత్రముతో స్నానపీఠముపై వరుణుని స్థాపించి మూలమంత్రము నుచ్చరించుచు ఆచార్యుడు వరుణదేవతాప్రతిమకు ఘృతమును పూయవలెను.

శం నో దేవీతి ప్రక్షాల్య శుద్ధవత్యా శివోదకైః ।
అధివాసయేదష్టకుంభాన్ సాముద్రం పూర్వకుంభకే ॥7॥

గాంగమగ్నౌ వర్షతోయం దక్షే రక్షస్తు నైర్ఝరమ్ ।
నదీతోయం పశ్చిమే తు వాయవ్యే తు నదోదకమ్ ॥8॥

ఔద్భిజ్జం చోత్తరే స్థాప్యమైశాన్యాం తీర్థసంభవమ్ ।
అలాభే తు నదీతోయం యాసాం రాజేతి మంత్రయేత్ ॥9॥

దేవం నిర్మార్జ్య నిర్మథ్య దుర్మిత్రియేతి విచక్షణః ।
నేత్రే చోన్మీలయేచ్చిత్రం తచ్చక్షుర్మధురత్రయైః ॥10॥

'శం నో దేవీ' ఇత్యాది మంత్రముతో శుద్ధమైన జలములతో కలశములను ప్రక్షాళనము చేసి, తూర్పున వున్న కలశమును సముద్రోదకముతోను, ఆగ్నేయకలశమును గంగాజలముతోను, దక్షిణకలశమును వర్షపు నీటితోను, నైరృతి కలశమును సెలయేటి నీటితోను, పశ్చిమకలశమును నదీజలముతోను, వాయవ్యకలశమును కొండకాలువ నీటితోను, ఉత్తరకలశమును కాలువనీటితోను, ఈశాన్యకలశమును తీర్థోదకముతోను నింపవలెను. ఈ వివిధ జలములు లభించనిచో నదీజలమునే ఉపయోగించవచ్చును. ఈ కలశములన్నిటినీ 'యాసాం రాజా' ఇత్యాది మంత్రముతో అభిమంత్రించవలెను. విద్వాంసుడైన ఆచార్యుడు 'దుర్మిత్రయా' ఇత్యాది మంత్రముతో వరుణునికి మార్జన నిర్మంథనములు చేయవలెను. 'చిత్రం దేవానాం', 'తచ్చక్షుర్దేవహితమ్', ఇత్యాది మంత్రములతో (తేనె, నేయి, పంచదార అను) మధురత్రయముచే వరుణదేవునకు నేత్రోన్మీలము చేయాలి.

జ్యోతిః సంపూజయేద్ధైమ్యాం గురవే గామథార్పయేత్ ।
సముద్రజ్యేష్ఠేత్యభిషించేద్వరుణం పూర్వకుంభతః ॥11॥

ఆ సువర్ణమయ వరుణప్రతిమను జ్యోతితో పూజించి, ఆచార్యునకు గోదానము ఈయవలెను. తరువాత వరుణునకు 'సముద్రజ్యేష్ఠాః' ఇత్యాది మంత్రముతో పూర్వదిక్కునందున్న కలశజలముచేత అభిషేకము చేయాలి.

సముద్రం గచ్ఛ గాంగేయాత్సోమో ధేన్వితి వర్షకాత్ ।
దేవీరాపో నిర్ఝరాద్భిర్నదాద్భిః పంచనద్యతః ॥12॥

ఉద్భిజ్జాద్భిశ్చోద్భిదేన పావమాన్యాథ తీర్థకైః ।
ఆపో హి ష్ఠా పంచగవ్యాద్ధిరణ్యవర్ణేతి స్వర్ణజాత్ ॥13॥

ఆపో అస్మేతి వర్షోత్థైర్వ్యాహృత్యా కూపసంభవైః ।
వరుణం చ తడాగోత్థైర్వరుణాద్భిస్తు వాగ్యతః ॥14॥

ఆపో దేవీతి గిరిజైరేకాశీతిఘటైస్తతః ।
స్నాపయేద్వరుణస్యేతి త్వం నో వరుణ చార్ఘ్యకమ్ ॥15॥

'సముద్రం గచ్ఛ' ఇత్యాది మంత్రముతో ఆగ్నేయదిక్కు నందలి కలశములోని గంగాజలముతోను, "సోమో ధేను" ఇత్యాది మంత్రముతో దక్షిణకలశము నందలి వర్షజలముతోను, 'దేవీరాపో' ఇత్యాది మంత్రముతో నైరృతి కలశము నందలి నిర్ఝరజలముతోను, 'పంచనద్యః" ఇత్యాది మంత్రముతో పశ్చిమకలశమునందలి నదీజలముతోను 'ఉద్భిద్యః' అను మంత్రముతో ఉత్తరకలశము నందలి ఉద్భిజ్జలముతోను, పావమానీ ఋక్కులతో ఈశాన్యకలశము నందలి తీర్థజలముతోను, 'ఆపోహిష్ఠా' మంత్రముతో పంచగవ్యములతోను, 'హిరణ్యవర్ణాం' ఇత్యాది మంత్రముతో స్వర్ణజలముతోను, 'ఆపో అస్మాన్' అను మంత్రముతో వర్షజలముతోను, వ్యాహృతులతో కూపజలముతోను, 'ఆపో దేవీః' ఇత్యాది మంత్రముతో తటాకజలముతోను తోరణమునందున్న వరుణకలశజలముతోను వరుణునకు స్నానము చేయించాలి. కొండ కాలువల జలముతో నింపిన ఎనబదియొక్క కలశములలోని జలముతో 'వరుణస్యోత్తంభనమసి' ఇత్యాది మంత్రము పఠించుచు వరుణునకు స్నానము చేయించాలి. "త్వం నో వరుణస్య" ఇత్యాది మంత్రముతో అర్ఘ్యప్రదానము చేయాలి.

వ్యాహృత్యా మధుపర్కం తు బృహస్పతేతి వస్త్రకమ్ ।
వరుణేతి పవిత్రం తు ప్రణవేనోత్తరీయకమ్ ॥16॥

వ్యాహృతులను ఉచ్చరించుచు మధుపర్కమును, "బృహస్పతే" ఇత్యాది మంత్రముతో వస్త్రములను, "ఇమం మే వరుణ" ఇత్యాది మంత్రముతో పవిత్రకమును, ప్రణవము నుచ్చరించుచు ఉత్తరీయమును సమర్పించాలి.

యద్వారుణేన పుష్పాది ప్రదద్యాద్వరుణాయ తు ।
చామరం దర్పణం క్షత్రం వ్యజనం వైజయంతికమ్ ॥17॥

వరుణసూక్తమును పఠించుచు పుష్ప, చామర, దర్పణ, ఛత్ర, పతాకములను వరుణునకు సమర్పించాలి.

మూలేనోత్తిష్ఠేత్యుత్థాప్య తాం రాత్రిమధివాసయేత్ ।
వరుణం వేతి సాన్నిధ్యం యద్వారుణ్యేన పూజయేత్ ॥18॥

మూలమంత్రము చదువుచు, 'ఉత్తిష్ఠ' అని పలికి, లేవదీసి, ఆ రాత్రికి అధివాసనము చేయించాలి. 'వరుణం వా' అను మంత్రముతో సన్నిధీకరణము చేసి వరుణసూక్తముతో పూజించాలి.

సజీవీకరణం మూలాత్పునర్గంధాదినా యజేత్ ।
మండలే పూర్వవత్ప్రార్చ్య కుండేషు సమిధాదికమ్ ॥19॥

మూలమంత్రముతో సజీవీకరణము చేసి చందనాదులతో పూజించాలి. మండలమున వెనుక చెప్పిన విధముగ అర్చన చేసి అగ్నికుండమున సమిధలతో హోమం చేయాలి.

వేదాదిమంత్రైర్గంగాద్యాశ్చతస్రో ధేనవో దుహేత్ ।
దిక్ష్వథో వై యవచరుం తతః సంస్థాప్య హోమయేత్ ।
వ్యాహృత్యా వాఽథ గాయత్ర్యా మూలేనాఽమంత్రయేత్తథా ॥20॥

వైదికమంత్రములతో గంగ మొదలగు నాలుగు ధేనువులను పితకవలెను. ఎనిమిది దిక్కులందును యవలతో వండిన చరువును వుంచి హెూమం చేయాలి. చరువును వ్యాహృతులచేతను, గాయత్రిచేతను, లేదా మూలమంత్రముచేతను అభిమంత్రించాలి.

సూర్యాయ ప్రజాపతయే ద్యౌః స్వాహా చాంతకనిగ్రహాయ ॥21॥

తస్యై పృథివ్యై దేహధృత్యై ఇహ స్వధృతయే తతః ।
ఇహ రత్యై చేహ రమత్యా ఉగ్రో భీమశ్చ రౌద్రకః ॥22॥

విష్ణుశ్చ వరుణో ధాతా రాయస్పోషో మహేంద్రకః ।
అగ్నిర్యమో నైర్ఋుతోఽథ వరుణో వాయురేవ చ ॥23॥

కుబేర ఈశోఽనంతోఽథ బ్రహ్మా రాజా జలేశ్వరః ।
తస్మై స్వాహేదం విష్ణుశ్చ తద్విప్రాసేతి హెూమయేత్ ॥24॥

సూర్య, ప్రజాపతి, దివ్, అంతకనిగ్రహ, పృథివీ, దేహధృతి, స్వధృతి, రతి, రమతీ, ఉగ్ర, భీమ, రౌద్ర, విష్ణు, వరుణ, ధాతా, రాయస్పోష, మహేంద్ర, అగ్ని, యమ, నిరృతి, వరుణ, వాయు, కుబేర,ఈశ, అనంత, బ్రహ్మ, వరుణ, నామములను చతుర్థీవిభక్త్యంతముగల పదములుగా చేసి పలుకుచు అంతమున 'స్వాహా' పదమును చేర్చి పలుకుచు, హెూమము చేయాలి. 'ఇదం విష్ణుః', 'తద్విప్రాసః' అను మంత్రములచే ఆహుతులను ఇవ్వవలెను.

సోమో ధేన్వితి షడ్ఘుత్వా ఇమం మేతి చ హెూమయేత్ ।
ఆపో హిష్ఠేతి తిసృభిరిమా రుద్రేతి హెూమయేత్ ॥25॥

'సోమో ధేను' ఇత్యాది మంత్రములతో ఆరు ఆహుతులను ఇచ్చి, 'ఇమం మే వరుణ' అను మంత్రముతో ఒక ఆహుతిని, 'ఆపో హిష్ఠామ మంత్రముతో ముమ్మారు 'ఇమా రుద్రా' ఇత్యాది మంత్రముతో కూడా ఆహుతుల నీయవలెను.

దశదిక్షు బలిం దద్యాద్గంధపుష్పాదినాఽర్చయేత్ ।
ప్రతిమాం తు సముత్థాప్య మండలే విన్యసేద్బుధః ॥26॥

పూజయేద్గంధపుష్పాద్యైర్హేమపుష్పాదిభిః క్రమాత్ ।
జలాశయాంస్తు దిగ్భాగే వితస్తిద్వయసమ్మితాన్ ॥27॥

కృతాఽష్టౌ స్థండిలానజ్జమ్యాన్సైకతాద్వేదికోత్తమః ।
వరుణస్యేతి మంత్రేణ ఆజ్యమష్టశతం తతః ॥28॥

చరుం యవమయం హుత్వా శాంతితోయం సమాహరేత్ ।
సేచయన్మూర్ధ్ని దేవం తు సజీవకరణం చరేత్ ॥29॥

తరువాత పది దిక్కులందును బలి ఇచ్చి, గంధపుష్పములతో పూజించాలి. ప్రతిమను పైకి లేపి మండలముపై స్థాపించి, గంధపుష్పాదులతో, సువర్ణపుష్పాదులతో వరుసగా పూజించాలి. తరువాత శ్రేష్ఠుడైన ఆచార్యుడు ఎనిమిది దిక్కులందును రెండేసి జానల చెరువులను ఇసుకతో ఎనిమిది వేదికలను నిర్మించాలి. 'వరుణస్య' ఇత్యాది మంత్రము చదువుచు, ఘృతముతోను, యవలతోను, చరువుతోను, వేరువేరుగా నూట ఎనిమిది హోమాలు చేయాలి. శాంతిజలమును తెచ్చి దానితో వరుణుని శిరస్సుపై అభిషేకము చేసి సజీవీకరణం చేయాలి.

ధ్యాయేత్తు వరుణం యుక్తం గౌర్యా నదనదీగణైః ।
ఓం వరుణాయ తతో౽భ్యర్చ్య తతః సాన్నిధ్యమాచరేత్ ॥30॥

తన ధర్మపత్నియగు గౌరితో కూడిన వరుణుడు నదీనదములతో పరివేష్టితుడై ఉన్నట్లు ధ్యానముచేయాలి. "ఓం వరుణాయనమః' అను మంత్రముతో పూజించి సాన్నిధ్యకరణం చేయాలి.

ఉత్థాయ నాగపృష్ఠాద్యైర్భ్రామయేత్తైః సమంగలైః ।
ఆపో హి ష్ఠేతి చ క్షిపేత్త్రిమధ్వాక్తే ఘటే జలే ॥31॥

పిమ్మట వరుణదేవుని లేవదీసి మంగళద్రవ్యములతోను, వాయిద్యములతోను ఏనుగుపై నుంచి ఊరేగించాలి. తరువాత వరుణమూర్తిని 'ఆపో హి ష్ఠామ యో భువః' అను మంత్రమును పఠించుచు మధురత్రయ యుక్తమగు కలశసహితుడగు వరుణుని జలాశయమధ్యభాగమునందు సురక్షిత రూపమున స్థాపించాలి.

జలాశయే మధ్యగతం సుగుప్తం వినివేశయేత్ ।
స్నాత్వా ధ్యాయేచ్చ వరుణం సృష్టిం బ్రహ్మాండసంజ్ఞికామ్ ॥32॥

అగ్నిబీజేన సందహ్య తద్భస్మ ప్లావయేన్నరః ।
సర్వమాపోమయం లోకం ధ్యాయేత్తత్ర జలేశ్వరమ్ ॥33॥

తరువాత యజమానుడు స్నానము చేసి వరుణుని ధ్యానించవలెను – బ్రహ్మాండమని పిలువబడిన సృష్టిని అగ్నిబీజము చేత దహించి, దాని భస్మరాశి నీటిపై తేలినట్లు, జగమంతా జలమయమైనట్టు భావన చేసి ఆ జలమునందు జలేశ్వరుడైన వరుణుని ధ్యానించాలి.

తోయమధ్యస్థితం దేవం తతో యూపం నివేశయేత్ ।
చతురస్రమథాష్టాస్రం వర్తులం వా సుకీర్తితమ్ ॥34॥

ఆరాధ్యం దేవతాలింగం దశహస్తం తు కూపకే ।
యూపం యజ్ఞీ(జ్ఞి)యం వృక్షోత్థం మూలే హైమం ఫలం న్యసేత్ ॥35॥

ఈ విధంగా నీటి మధ్యనున్న వరుణదేవుని ధ్యానించి అచట యూపమును స్థాపించాలి. యూపము చతుష్కోణముగ గాని, అష్టకోణముగ గాని, గోలాకారముగ గాని ఉండుట మంచిది. అది పది హస్తముల పొడవు వుండవలెను. దానిని యజ్ఞమునకు వుపయోగించు చెట్టు కర్రతో నిర్మించవలెను. కూపమునకు అట్టి యూపమే అనుకూలమైనది. దాని మూలమును బంగారుఫలకముతో అలంకరించాలి.

వాప్యాం పంచదశకరం పుష్కరిణ్యాం తు వింశకమ్ ।
తడాగే పంచవింశాఖ్యం జలమధ్యే నివేశయేత్ ॥36॥

దిగుడుబావిలో పదునైదు హస్తముల యూపమును, పుష్కరిణిలో ఇరువది హస్తముల యూపమును, తటాకమున ఇరువదియైదు హస్తముల యూపమును నీటిలో స్థాపించాలి.

యాగమండపాంగణే వా యూప బ్రహ్మేతిమంత్రతః ।
స్థాప్య తద్వేష్టయేద్వస్త్రైర్యూపోపరి పతాకికామ్ ॥37॥

యాగమంటపము యొక్క ప్రాంగణమున 'యూప బ్రహ్మ' ఇత్యాది మంత్రముతో యూపమును స్థాపించి దానిని వస్త్రములచే నలంకరించి, యూపపు పైభాగమున పతాకను ఏర్పాటు చేయాలి.

తదభ్యర్చ్య చ గంధాద్యైర్జగచ్ఛాంతిం సమాచరేత్ ।
దక్షిణాం గురవే దద్యాద్భూగోహేమాంబుపాత్రకమ్ ॥38॥

దానిని గంధాదులతో పూజించి, లోకకల్యాణముకొరకై శాంతికర్మ చేయాలి. ఆచార్యునకు భూ, గో, సువర్ణ, జలపాత్ర మొదలగువాటిని దక్షిణగ ఇవ్వవలెను.

ద్విజేభ్యో దక్షిణా దేయా ఆగతాన్భోజయేత్తథా ।
ఆబ్రహ్మస్తంబపర్యంతం యే కేచిత్సలిలార్థినః ॥39॥

తే తృప్తిమాగచ్ఛంతు తడాగస్థేన వారిణా ।
తోయముత్సర్జయేదేవం పంచగవ్యం వినిక్షిపేత్ ॥40॥

ఇతర బ్రాహ్మణులకు కూడా దక్షిణలు ఇచ్చి, వచ్చిన వారందరినీ భోజనాదులతో సంతృప్తులను చేయాలి "బ్రహ్మ మొదలు తృణము లేదా కీటకము వరకు దప్పిక గొన్న వారందరూ ఈ తటాకములో నున్న నీటితో సంతృప్తి పొందుదురు గాక!" అని పలుకుచు జలమును విడిచి, జలాశయములో పంచగవ్యములు వుంచాలి.

ఆపో హిష్ఠేతి తిసృభిః శాంతితోయం ద్విజైః కృతమ్ ।
తీర్థతోయం క్షిపేత్పుణ్యం గోకులం చార్పయేద్ద్విజాన్ ॥41॥

తరువాత 'ఆపోహిష్ఠా' ఇత్యాది మూడు ఋక్కులను పఠించుచు బ్రాహ్మణులు సమకూర్చిన శాంతి జలమును, పవిత్రతీర్థజలమును, గోవృషభాదులను దానం చేయాలి.

అనివారితమన్నాద్యం సర్వజన్యం చ కారయేత్ ।
అశ్వమేధసహస్రాణాం సహస్రం యః సమాచరేత్ ॥42॥

ఏకాహం స్థాపయేత్తోయం తత్పుణ్యమయుతాయుతమ్ ।
విమానే మోదతే స్వర్గే నరకం న స గచ్ఛతి ॥43॥

ఎటువంటి అడ్డులు చెప్పకుండ వచ్చిన వారందరికీ అన్నదానము ఏర్పాటు చేయాలి. ఒక జలాశయమును నిర్మించినవానికి లక్ష అశ్వమేధయాగములు చేసినవాని కన్నా వేయిరెట్లు ఎక్కువగా ఫలము లభిస్తుంది. అతడు స్వర్గము చేరి విమానమునందు ఆనందించును. అతడు నరకమునకు ఎప్పుడూ వెళ్ళడు.

గవాది పిబతే యస్మాత్తస్తాత్కర్తుర్న పాతకమ్ ।
తోయదానాత్సర్వదానఫలం ప్రాప్య దివం వ్రజేత్ ॥44॥

జలాశయమునందు గోవులు మొదలగు పశువులు నీటిని త్రాగి సంతృప్తులగును గనుక దానిని నిర్మించిన యజమాని పాపవినిర్ముక్తుడగును. జలదానము చేసిన మానవుడు సకల దానములు చేసిన కలుగు పుణ్యమును పొంది స్వర్గమునకు వెళ్ళును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కూపవాపీతడాగాది ప్రతిష్ఠాకథనం నామ చతుష్షష్టితమోఽధ్యాయః॥64॥

అగ్నిమహాపురాణంలో కూప-వాపీ- తటాకాది ప్రతిష్ఠా కథనం అనే
అరవై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచ షష్టితమోఽధ్యాయః - అరవై అయిదవ అధ్యాయం

సభాది స్థాపనవిధిః - సభాది స్థాపనవిధి

శ్రీభగవానువాచ - శ్రీ భగవానుడు చెప్పసాగాడు.

సభాదిస్థాపనం వక్ష్యే తథైతేషాం ప్రవర్తనమ్ ।
భూమౌ పరీక్షితాయాం చ వాస్తుయాగం సమాచరేత్ ॥1॥

ఇపుడు (దేవాలయమునకు అనుసంధానమగు) సభానిర్మాణమును గురించి, దాని విధివిధానములను గురించి తెలిపెదను. సభానిర్మాణము చేయదలచినచోట భూపరీక్షను నిర్వహించి (ఆచార్యుడు) వాస్తుయాగమును చేయాలి.

స్వేచ్ఛయా తు సభాం కృత్వా స్వేచ్ఛయా స్థాపయేత్సురాన్ ।
చతుష్పథే చ గ్రామాదౌ న శూన్యే కారయేత్సభామ్ ॥2॥

(యజమాని) ఇచ్ఛానుసారముగ సభానిర్మాణము చేసి వాని కభీష్టమైన దేవతలను ప్రతిష్ఠించాలి. సభా నిర్మాణమును నగరముయొక్క నాలుగు మార్గముల కూడళ్ళయందు గాని, గ్రామమధ్యలో గాని చేయాలి. శూన్యప్రదేశములందు సభలను నిర్మించరాదు.

నిర్మలః కులముద్ధృత్య కర్తా స్వర్గే విమోదతే ।
అనేన విధినా కుర్యాత్సప్తభౌమం హరేర్గృహమ్ ॥3॥

దేవసభానిర్మాణము చేసినవాడు పాపరహితుడై తన వంశమునంతటినీ వుద్ధరించి స్వర్గమున ఆనందము ననుభవించును. 'సప్తభౌమ' మను సభామంటపమును శ్రీహరిప్రాసాదమువలె నిర్మించాలి.

యథా రాజ్ఞాం తథాన్యేషాం పూర్వాద్యాశ్చ ధ్వజాదయః ।
కోణభుజాన్వర్జయిత్వా చతుశ్శాలం తు వర్తయేత్ ॥4॥

త్రిశాలం వా ద్విశాలం వా ఏకశాలమథాపి వా ।
వ్యయాధికం న కుర్వీత వ్యయదోషకరం హి తత్ ॥5॥

ఆయాధికే భవేత్పీడా తస్మాత్కుర్యాత్సమం ద్వయమ్ ।

రాజమందిరమును నిర్మించిన విధముగానే ఇతర దేవతాప్రాసాదుల నిర్మాణము కూడా చేపట్టాలి. ఇంతకు ముందు చెప్పినట్లు పూర్వాది దిక్కులందు ధ్వజముల నెగురవేయవలెను. కోణ భుజములను వదలి చతుశ్శాలలను పెట్టవలెను. మూడు లేదా రెండు లేదా ఒక శాలలుండునట్లు నిర్మించాలి. దాని వెడల్పు (వ్యయము) ఎక్కువగా వుండరాదు. అధికవ్యయము దోషకరము. అటులనే అధిక ఆయము (పొడవు) కూడా యజమానికి అనారోగ్యకరము. అందువలన సభ యొక్క ఆయవ్యయములు సమానముగా వుండాలి.

కరరాశిం సమస్తం తు కుర్యాద్వసుగణం గురుః ॥6॥

సప్తార్చిషా కృతే భాగే గర్గవిద్యావిచక్షణః ।
అష్టధా భాజితే తస్మిన్యసేచ్ఛేషం స వ్యయో మతః ॥7॥

అథవా కరరాశిం తు హన్యాత్సప్తార్చిషా బుధః ।
వసుభిః సంహృతే భాగే ధ్వజాది పరికల్పయేత్ ॥8॥

ధ్వజో ధూమ్రస్తథా సింహః శ్వా వృషస్తు ఖరో గజః ।
ధ్వాంక్షశ్చేతి క్రమేణైవ మాయాష్టకముదాహృతమ్ ॥9॥

పొడవు వెడెల్పులు (ఆయవ్యయములు) ఎన్ని హస్తములుండునో వాటిని ఒకదానితో నొకటి గుణింపగా వచ్చిన సంఖ్యకు 'కరరాశి' అని పేరు. గర్గాచార్యుని జ్యోతిశ్శాస్త్రమున నిపుణుడగు ఆచార్యుడు దానిని ఎనిమిది రెట్లు చేయాలి. దానిని ఏడు చేత భాగించగా వచ్చిన శేషము 'వ్యయము'. కరరాశిని ఏడు చేత గుణించి దానిని మరల ఎనిమిది చేత భాగింపగా వచ్చిన శేషమును బట్టి ధ్వజాది ఆయములను నిర్ణయించాలి. ధ్వజము, ధూమ్రము, సింహము, శ్వానము, వృషభము, ఖరము, గజము, ధ్వాంక్షము అను ఎనిమిది ఆయములు చెప్పబడినవి.

త్రిశాలకత్రయం శస్తం సర్వభేదవివర్జితమ్ ।
యామ్యాం పరగృహోపేతం ద్విశాలం శస్యతే సదా ॥10॥

త్రిశాలాగృహమునకున్న అనేక భేదములలో మొదటి మూడు ప్రశస్తమైనవి. వీటిని ఈశాన్యమునందు నిర్మింపరాదు. దక్షిణదిక్కున అన్య గృహములతో కూడిన ద్విశాలాగృహము సర్వదా శ్రేష్ఠము.

యామ్యే శాలైకశాలం తు ప్రత్యక్శాలమథాపి వా ।
ఏకశాలద్వయం శస్తం శేషాస్త్వన్యే భయావహాః ॥11॥

దక్షిణమున అనేకశాలాగృహము, ఏకశాలాగృహములు కూడా ఉత్తమములే. నైరృతి దిక్కునందు ఏక శాలాగృహము శ్రేష్ఠము. ఏకశాలాగృహములలో మొదటి రెండు భేదములు (ధ్రువము, ధాన్యము అనునవి) ఉత్తమములు. మిగిలినవి (అనగా పంచమ, నవమ, దశమ, ఏకాదశ, త్రయోదశ, చతుర్దశ భేదములు) భయ కారకములు.

చతుశ్శాలం సదా శస్తం సర్వదోషవివర్జితమ్ ।
ఏకం భౌమాది కుర్వీత భవనం సప్తభౌమకమ్ ॥12॥

ద్వారవేధాధిరహితం పురాణేన వివర్జితమ్ ।
దేవగృహం దేవతాయాః ప్రతిష్ఠావిధినా సదా ॥13॥

సంస్థాప్య మనుజానాం చ సముదాయోక్తకర్మణా ।
ప్రాతః సర్వౌషధీస్నానం కృత్వా శుచిరతంద్రితః ॥14॥

మధురైస్తు ద్విజాన్భోజ్య పూర్ణకుంభాదిశోభితమ్ ।
సతోరణం స్వస్తివాచ్యం ద్విజాన్గోపృష్ఠహస్తకః ॥15॥

గృహీ గృహం ప్రవిశేచ్చ దైవజ్ఞాన్ ప్రార్చ్య సంవిశేత్ ।
గృహే పుష్టికరం మంత్రం పఠేచ్చేమం సమాహితః ॥16॥

చతుఃశాలాగృహము సర్వదా ప్రశస్తము, సర్వదోష రహితము. (దేవతలకు) ఒక అంతస్తు మొదలు, ఏడు అంతస్తులు ఉండునట్లు ఏర్పరచాలి. దానికి ద్వార, వేధాదిదోషములు గాని, ప్రాచీనవస్తువులుగాని వుండ రాదు. ఆ దేవతయొక్క గృహమును మానవులకు చెప్పిన కర్మలు, ప్రతిష్ఠా విధానము ననుసరించియే స్థాపించాలి. గృహప్రవేశము చేయనున్న గృహస్థుడు, సోమరితనము లేనివాడై, ఉదయముననే లేచి, సర్వౌషధులు కలిపిన నీటితో స్నానము చేసి, పవిత్రుడై, దైవజ్ఞులైన బ్రాహ్మణులకు నమస్కరించి, వారిచే మధురపదార్థములు భుజింప చేసి, వారిచే స్వస్తివాచకాదులు చేయించుచు గోవు నడుముపై చేతులుంచుకొని పూర్ణకలశాదులతో సుశోభితమగు తోరణములతో అలంకరించిన గృహమును గృహప్రవేశము చేయాలి. పిమ్మట ఏకాగ్రచిత్తుడై గోవు ఎదుట చేతులు జోడించి ఈ పుష్టికారకమంత్రములను ఇట్లు పఠించాలి.

ఓం నందే నందయ వాసిష్ఠే వసుభిః ప్రజయా సహ ।
జయే భార్గవదాయాదే ప్రజానాం విజయావహే ॥17॥

పూర్ణేఽఙ్గిరసదాయాదే పూర్ణకామం కురుష్వ మామ్ ।
భద్రే కశ్యపదాయాదే కురు భద్రాం మతిం మమ ॥18॥

సర్వబీజౌషధీయుక్తే సర్వరత్నౌషధీవృతే ।
రుచిరే నందనే నందే వాసిష్ఠే రమ్యతామిహ ॥19॥

ప్రజాపతిసుతే దేవి చతురస్రే మహీయసి ।
సుభగే సువ్రతే దేవి గృహే కాశ్యపి రమ్యతామ్ ॥20॥

పూజితే పరమాచార్యైర్గంధమాల్యైరలంకృతే ।
భవభూతికరి దేవి గృహే భార్గవ రమ్యతామ్ ॥21॥

అవ్యక్తేఽవ్యాకృతే పూర్ణే మునేరంగిరసః సుతే ।
ఇష్టకే త్వం ప్రయచ్ఛేష్టం ప్రతిష్ఠాం కారయామ్యహమ్ ॥22॥


దేశస్వామి పురస్వామి గృహస్వామి పరిగ్రహే ।
మనుష్యధనహస్త్యశ్వపశువృద్ధికరీ భవ ॥23॥

"ఓం, వసిష్ఠునిచే పాలింపబడిన ఓ నందా! ధన సంతానాదులనిచ్చి నా ఆనందమును వృద్ధిచేయుము. ప్రజలకు విజయమును చేకూర్చు భార్గవనందినియైన జయా! నన్ను ధనసంపదలతో ఆనందింపచేయుము.

అంగిరసుని పుత్రియైన ఓ పూర్ణా! నా మనోరథములను ఈడేర్పుము. నన్ను పరిపూర్ణ కాముని చేయుము. కాశ్యప కుమారి అయిన భద్రా! నా బుద్ధిని కల్యాణమయము చేయుము. అందరికీ ఆనందము నిచ్చు వసిష్ఠనందినియైన నందా! నీవు సమస్తబీజములతో, ఓషధులతో కూడిన సర్వరత్నౌషధిపరిపూర్ణురాలవై ఈ సుందరభవనమున ఆనందముగ వసించుము. కశ్యపప్రజాపతి పుత్రివైన ఓ భద్రా! నీవు సర్వవిధముల సుందరమైనదానవు. మహత్త్వము కల దానవు. సౌభాగ్యశాలినివి. ఉత్తమ వ్రతముల పాలించు దానవు. నా ఇంటిలో ఆనందపూర్వకముగా వసించుము. దేవీ! భార్గవీ! జయా! సర్వశ్రేష్ఠులైన ఆచార్యులచే పూజించబడినదానా! చందన, పుష్పమాలలచే అలంకరించబడినదానా! ప్రాపంచిక ఐశ్వర్యములన్నిటినీ అనుగ్రహించుదానా! నా గృహమున ఆనందపూర్వకముగా వసించుము. అంగిరసముని పుత్రికవైన పూర్ణా! నీవు అవ్యక్తరూపిణివి. ఓ ఇష్టకా దేవీ! నీవు నాకభీష్టములైన వస్తువులనిమ్ము. నీవు నా ఇంటిలో స్థిరవాసినివై వుండుమని కోరుచున్నాను. నీవు దేశప్రభువునూ, గ్రామ, నగరప్రభువులను, గృహప్రభువును అనుగ్రహించుదానవు. నీవు నా గృహమునందు జన, ధన, గజ, అశ్వ, పశు సంపద వృద్ధిపొందునట్లు చేయుము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సభాదిస్థాపనవిధి కథనం నామ పంచషష్టితమోఽధ్యాయః ॥65॥

అగ్నిమహాపురాణంలో సభాదిస్థాపనవిధి అనే అరవై అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్షష్టితమోఽధ్యాయః - అరవై ఆరవ అధ్యాయం

దేవతాసామాన్యప్రతిష్ఠా కథనమ్ - దేవతాసామాన్యప్రతిష్ఠా కథనం

శ్రీభగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

సముదాయప్రతిష్ఠాం చ వక్ష్యే సా వాసుదేవవత్ ।
ఆదిత్యా వసవో రుద్రాః సాధ్యా విశ్వేఽశ్వినౌ తథా ॥1॥

ఋషయశ్చ తథా సర్వే వక్ష్యే తేషాం విశేషకమ్ ।
యస్య దేవస్య యన్నామ తస్యాఽద్యం గృహ్య చాక్షరమ్ ॥2॥

మాత్రాభిర్భేదయిత్వాత్తు దీర్ఘాణ్యంగాని భేదయేత్ ।
ప్రథమం కల్పయేద్బీజం సబిందుం ప్రణవాన్వితమ్ ॥3॥

ఇపుడు దేవతాసముదాయప్రతిష్ఠవిధానమును గురించి చెప్పెదను. దానికి కూడా వాసుదేవప్రతిష్ఠ వలె చేయాలి. ఆదిత్యులు, వసువులు, రుద్రులు, సాధ్యులు, విశ్వేదేవతలు, అశ్వినీదేవతలు, ఋషులు, ఇతర దేవగణములకు దేవసముదాయమని పేరు. వీరి స్థాపనలో నున్న విశేషములను చెప్పెదను. ప్రతిష్ఠించదలచిన ఆయా దేవతల పేర్లలోని మొదటి అక్షరమును గ్రహించి దానికి స్వరములు చేర్చవలెను. దీర్ఘ స్వరములతో కూడిన ఆ బీజాక్షరములతో అంగన్యాసము చేయాలి. ఆ ప్రథమాక్షరమునకు బిందువు చేర్చి, దానిని బీజముగ గ్రహించవలెను. దానికి ముందు ప్రణవమును చేర్చాలి.

సర్వేషాం మూలమంత్రేణ పూజనం స్థాపనం తథా ।
నియమవ్రతకృచ్ఛ్రాణాం మఠసంక్రమవేశ్మనామ్ ॥4॥

మాసోపవాసం ద్వాదశ్యా ఇత్యాది స్థాపనం వదే ।

సమస్తదేవతలను వారి వారి మూలమంత్రములతోడనే పూజించి స్థాపించాలి. ఇవి కాక స్థాపనా విషయమున అవలంబించవలసిన నియమములను, వ్రతములను, మఠ, సేతు, గృహాదులను, మాసోపవాస, ద్వాదశవ్రతాదులను చెప్పెదను.

శిలాం పూర్ణఘటం కాంస్యం సభారం స్థాపయేత్తతః ॥5॥

బ్రహ్మకూర్చం సమాహృత్య శ్రపేద్యవమయం చరుమ్ ।
క్షీరేణ కపిలాయాస్తు తద్విష్ణోరితి సాధకః ॥6॥

ముందుగా శిలా, పూర్ణకుంభము, కాంస్యపాత్రలను సిద్ధము చేసుకోవాలి. తరువాత సాధకుడు బ్రహ్మ కూర్చను గైకొని 'తద్విష్ణోః పరమం పదమ్' అను మంత్రముతో కపిలగోవు పాలతో యవచరువును వండవలెను.

ప్రణవేనాభిఘార్యైవ దర్వ్యా సంఘటయేత్తతః ।
సాధయిత్వాఽవతార్యాథ విష్ణుమభ్యర్చ్య హోమయేత్ ॥7॥

వ్యాహృత్యా చైవ గాయత్ర్యా తద్విప్రాసేతి హోమయేత్ ।
విశ్వతశ్చక్షుర్వేదాద్యైర్భూరగ్నయే తథైవ చ ॥8॥

సూర్యాయ ప్రజాపతయే అంతరిక్షాయ హోమయేత్ ।
ద్యౌః స్వాహా బ్రహ్మణే స్వాహా పృథ్వీ మహారాజకః ॥9॥

తస్మై సోమం చ రాజానమింద్రాద్యైర్హోమమాచరేత్ ।
ఏవం హుత్వా చరోర్భాగాన్ దద్యాద్దిగ్బలిమాదరాత్ ॥10॥

ఓంకారముతో దానిలో నేయిని పోసి, గరిటతో కలపవలెను. పిదప శ్రీవిష్ణుపూజ చేసి హోమం చేయాలి. వ్యాహృత, గాయత్రీ మంత్ర వ్యాహృతులతో, 'తద్విప్రాసో!' ఇత్యాది మంత్రములతో చరుహోమం చేయాలి. 'విశ్వతశ్చక్షుః' ఇత్యాది వైదికమంత్రముతో భూమి, అగ్ని, సూర్య, ప్రజాపతి, అంతరిక్ష, ద్యౌ, బ్రహ్మన్, పృథ్వీ, కుబేర, సోమ శబ్దములను చతుర్థ్యంతములు చేసి, వాటికి చివర 'స్వాహా' చేర్చి, ఆ యా దేవతలనుద్దేశించి ఆహుతులను ఈయవలెను. ఇంద్రాది దేవతలకు సంబంధించిన మంత్రములు చదువుచు, ఆహుతులు ఇవ్వాలి. చరు భాగములను ఈ విధంగా హోమముచేసి ఆదరపూర్వకముగ దిక్‌బలులను సమర్పించాలి.

సమిధోఽష్టశతం హుత్వా పాలాశా(శీ) శ్చాఽజ్యహోమకమ్ ।
కుర్యాత్పురుషసూక్తేన ఇరావతీతిలాష్టకమ్ ॥11॥

హుత్వా తు బ్రహ్మవిష్ణీశదేవానామనుయాయినామ్ ।
గ్రహాణామాహుతీర్హుత్వా లోకేశానామథో పునః ॥12॥

తరువాత నూట ఎనిమిది పలాశసమిధలను హోమం చేసి, పురుషసూక్తముతో ఆజ్యహోమము చేయాలి. 'ఐరావత' అను మంత్రముతో తిలాష్టకహోమము చేసి, బ్రహ్మ, విష్ణు, మహేశుల పార్షదులకు, గ్రహములకు, లోకపాలురకు మరల ఆహుతుల నర్పించాలి.

పర్వతానాం నదీనాం చ సముద్రాణాం తథాహుతీః ।
హుత్వా చ వ్యాహృతీర్దద్యాత్స్రువపూర్ణాహుతిత్రయమ్ ॥13॥

పర్వతములకు, నదులకు, సముద్రములకు కూడా హోమములు చేసి, మహావ్యాహృతులను ఉచ్చరించుచు, స్రువముతో మూడు పూర్ణాహుతులను ఈయాలి.

వౌషడంతేన మంత్రేణ వైష్ణవేన పితామహ ।
పంచగవ్యం చరుం ప్రాశ్య దత్త్వాచార్యాయ దక్షిణామ్ ॥14॥

తిలపాత్రం హోమయుక్తం సవస్త్రం గామలంకృతామ్ ।
ప్రీయతాం భగవాన్విష్ణురిత్యుత్సృజేద్వ్రతం బుధః ॥15॥

పితామహుడా! 'వౌషట్'ను అంతమున కలిగిన వైష్ణవమంత్రములతో పంచగవ్యములను, చరువును ప్రాశనము చేసి, ఆచార్యునకు సువర్ణయుక్తమగు తిలపాత్రను, వస్త్రములు, అలంకరించిన గోవును దక్షిణగా నీయవలెను. 'భగవాన్ విష్ణుః ప్రీయతామ్' అని పలుకుచు విజ్ఞుడు వ్రతవిసర్జనం చేయాలి.

మాసోపవాసాదేరన్యాం ప్రతిష్ఠాం వచ్మి పూర్వతః ।
యజ్ఞేన (నాఽ)తోష్య దేవేశ శ్రపయేద్వైష్ణవం చరుమ్ ॥16॥

తిలతండులనీవారైః శ్యామాకైరథ వా యవైః ।
ఆజ్యేనాఘార్య చోత్తార్య హోమయేన్మూర్తిమంత్రకైః ॥17॥

విష్ణ్వాదీనాం మాసపానాం తదంతే హోమయేత్పునః ।

ఇపుడు మరియొక మాసోపవాసవిధిని చెప్పెదను. ముందుగా యజ్ఞముతో శ్రీహరిని సంతుష్టుని చేయాలి. తిల, తండుల, నీవార, శ్యామాకములతో గాని యవలతో గాని వండిన వైష్ణవచరువును నేతితో కలిపి మూర్తి మంత్రముతో హోమము చేయాలి. తరువాత మాసాధిపతులయిన విష్ణ్వాదిదేవతలనుద్దేశించి మరలా హోమం చేయాలి.

ఓం శ్రీవిష్ణవే స్వాహా ।
ఓం శ్రీవిష్ణవే విభూషణాయ స్వాహా ।
ఓం శ్రీవిష్ణవే శిపివిష్టాయ స్వాహా ।
ఓం నరసింహాయ స్వాహా । ఓం ఓం పురుషోత్తమాయ స్వాహా ॥18॥

ద్వాదశాశ్వత్థసమిధో హోమయేద్ఘృతసంప్లుతాః ।

శ్రీ ఓం శ్రీ విష్ణవేస్వాహా । ఓం విష్ణవే విభూషణాయ స్వాహా । ఓం విష్ణవే శిపివిష్టాయ స్వాహా । ఓం నరసింహాయ స్వాహా । ఓం పురుషోత్తమాయ స్వాహా ।అని మంత్రములను పఠించుచు పండ్రెండు అశ్వత్థ సమిధలను నేతిలో ముంచి హోమం చేయాలి.

విష్ణోరరాటమంత్రేణ తతో ద్వాదశ చాఽఽహుతీః ॥19

ఇదం విష్ణురిరావతీ చరోర్ద్వాదశ చాఽఽహుతీః ।
హుత్వా చాజ్యాహుతీస్తద్వత్తద్విప్రాసేతి హోమయేత్ ॥20॥

శేషహోమం తతః కృత్వా దద్యాత్పూర్ణాహుతిత్రయమ్ ।

'విష్ణోరరాట' అను మంత్రముతో పండ్రెండు హోమములు చేయాలి. అటులనే 'ఇరావతీ' ఇత్యాది మంత్రముతో పండ్రెండు చరుహోమాలు చేయాలి. 'తద్విప్రాసః' ఇత్యాది మంత్రముతో ఘృతహోమములు చేయాలి. అనంతరం శేషహోమము చేసి మూడు పూర్ణాహుతుల నీయవలెను.

యుంజతేత్యనువాకం తు జప్త్వా ప్రాశ్నీత వై చరుమ్ ॥21॥

ప్రణవేన స్వశబ్దాంతే కృత్వా పాత్రే తు పైప్పలే ।
తతో మాసాధిపానాం తు విప్రాన్ద్వాదశ భోజయేత్ ॥22॥

త్రయోదశో గురుస్తత్ర తేభ్యో దద్యాత్ త్రయోదశ ।
కుంభాన్ స్వాద్వంబుసంయుక్తాన్ సచ్ఛత్రోపానహాన్వితాన్ ॥23॥

సువస్త్రహేమమాల్యాఢ్యాన్ వ్రతపూర్త్యై త్రయోదశ ।

'యుంజతే' ఇత్యాద్యనువాకమును చదువుచు, ప్రణవముతో రావి ఆకుల విస్తరిలో వడ్డించుకుని చరువును భక్షించవలెను. తరువాత మాసాధిపతుల నుద్దేశించి పండ్రెండుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టాలి. ఆచార్యుడు వారిలో పదమూడవ వాడుగా వుండాలి. వారికి మధురజల పూర్ణములగు పదమూడు కలశములను, ఉత్తమమైన ఛత్రమును, పాదుకలను, వస్త్రములను, సువర్ణమును, పుష్పమాలలతో దానము చేయాలి. వ్రతపూర్తికి అన్ని వస్తువులు పదముడు చొప్పున దానం చేయాలి.

గావః ప్రీతిం సమాయాంతు ప్రచరంతు ప్రహర్షితాః ॥24॥

ఇతి గోపథముత్సృజ్య యూపం తత్ర నివేశయేత్ ।
దశహస్తం ప్రపారామమఠసంక్రమణాదిషు ॥25॥

'గోవులు ప్రసన్నములగు గాక! అవి సంతోషముతో సంచరించు గాక!' అవి పలుకుచు గోపథమును (గోవులు మేయు ప్రదేశమును) విడిచి పది హస్తముల ఎత్తైన యూపస్తంభమును ప్రప, ఆరామ, మఠ, సంక్రమణములందు పాతాలి.

గృహే చ హోమమేవం తు కృత్వా సర్వం యథావిధి ।
పూర్వోక్తేన విధానేన ప్రవిశేచ్చ గృహం గృహీ ॥26॥

అనివారితమన్నాద్యం సర్వేష్వేతేషు కారయేత్ ।
ద్విజేభ్యో దక్షిణా దేయా యథాశక్తి విచక్షణైః ॥27॥

గృహస్థుడు ఇంటిలో హోమాది కార్యములన్నియు యథాశాస్త్రముగ జరిపి, పూర్వోక్తవిధిననుసరించి గృహములో ప్రవేశించాలి. అందరికీ ఎటువంటి అడ్డంకులు లేకుండా అన్నదానం చేయాలి. బ్రాహ్మణులకు యథాశక్తిగ దక్షిణలు ఈయవలెను.

ఆరామం కారాయేద్యస్తు నందనే సుచిరం వసేత్ ।
మఠప్రదానాత్స్వర్లోకే శక్రలోకే వసేతత్తః ॥28॥

ప్రపాదానాద్వారుణేన సంక్రమేణ వసేద్దివి ।
ఇష్టకాసేతుకారీ చ గోలోకే మార్గకృద్గవామ్ ॥29॥

ఉద్యానమును నిర్మించువాడు చిరకాలము నందనోద్యానమున నివసించును. మఠప్రదానము చేయుటచే స్వర్లోకము ఇంద్రలోకము ప్రాప్తించును. ప్రపా(చలివేంద్రము)దానము చేసినవాడు వరుణలోకము నందును, సేతునిర్మాణము చేసినవాడు దేవలోకమునందు వసించును. ఇటుకలతో సేతునిర్మాణము చేయువాడు స్వర్గమును పొందును. గోపథమును నిర్మించువాడు గోలోకమును పొందును.

నియమవ్రతకృద్విష్ణుః కృచ్ఛ్రకృత్సర్వపాపహా ।
గృహం దత్త్వా వసేత్స్వర్గే యావదాభూతసంప్లవమ్ ॥30॥
సముదాయప్రతిష్ఠేష్టా శివాదీనాం గృహాత్మనామ్ ॥31॥

నియమములను, వ్రతములను ఆచరించువాడు సాక్షాద్విష్ణుస్వరూపుడగును, కృచ్ఛ్రాది వ్రతముల నాచరించువాడు సర్వపాపముక్తుడగును. గృహదానము చేసినవాడు ప్రళయము సంభవించువరకు స్వర్గము నందుండును. గృహస్థుడు శివాదిదేవతల సముదాయప్రతిష్ఠను చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దేవతాసామాన్యప్రతిష్ఠాకథనం నామ షట్షష్టితమోఽధ్యాయః ॥66॥

అగ్నిమహాపురాణంలో దేవతాసామాన్యప్రతిష్ఠా కథనమనే అరవై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తషష్టితమోఽధ్యాయః – అరవై యేడవ అధ్యాయం

జీర్ణోద్ధారవిధిః – పాడుపడిన వాటిని నిలబెట్టుట

శ్రీభగవానువాచ – శ్రీభగవానుడు చెప్పసాగాడు.

జీర్ణోద్ధారవిధిం వక్ష్యే భూషితాం స్నపయేద్గురుః ।
అచలా విన్యసేద్గేహే అతిజీర్ణా పరిత్యజేత్ ॥1॥

ఇపుడు జీర్ణోద్ధారవిధిని చెప్పెదను. ఆచార్యుడు మూర్తిని అలంకరించి స్నానం చేయించాలి. అత్యంతజీర్ణము, అంగవిహీనము, భగ్నము, శిలామాత్రావశిష్టము అయిన ప్రతిమను పరిత్యజించాలి.

వ్యంగాం భగ్నాం చ శైలాఢ్యాం న్యసేదన్యాం చ పూర్వవత్ ।
సంహారవిధినా తత్ర తత్త్వాన్ సంహృత్య దేశికః ॥2॥

అవయవముతో లెనివీ, విరిగినవీ, రాయిగా మిగిలిపోయినవీ అయిన వాటిని విడిచి వాని స్థానమున మరియొక స్థిరమూర్తిని వెనుకటివలె స్థాపించాలి. ఆచార్యుడు భూతశుద్ధిప్రకరణములో చెప్పినట్టు సంహారవిధిచే సకల తత్త్వములను సమకూర్చుకోవాలి.

సహస్రం నారసింహేన హుత్వా తాముద్ధరేద్గురుః ।
దారవీం దాహయేద్వహ్నౌ శైలజాం ప్రక్షిపేజ్జలే ॥3॥

నృసింహమంత్రమును వేయి మార్లు హోమములు చేసి మూర్తిని పెకిలించవలెను. పెకిలించినది దారుమయమూర్తి అయినచో దానిని అగ్నిచే దహించాలి. శిలానిర్మితమూర్తి అయినచో జలములో విడవవలెను.

ధాతుజాం రత్నజాం వాపి అగాధే వా జలేంబుధౌ ।
యానమారోప్య జీర్ణాంగం ఛాద్య వస్త్రాదినా నయేత్ ॥4॥

వాదిత్రైః ప్రక్షిపేత్తోయే గురవే దక్షిణాం దదేత్ ।
యత్ప్రమాణా చ యద్ద్రవ్యా తన్మానాం స్థాపయేద్దినే ॥5॥

ధాతుమయమూర్తిగాని, రత్నమయమూర్తిగాని అయినచో అగాధమైన సముద్రములో పడవేయాలి. జీర్ణప్రతిమను వస్త్రాదులచే కప్పి, వాహనముపై ఎక్కించి, మంగళ వాద్యములతో తీసుకొనివెళ్ళి నీటిలో విడువవలెను తరువాత గురువునకు దక్షిణ నీయవలెను. ఆ దినముననే వెనుకటి ప్రతిమ ఏ ద్రవ్యముతో ఏ ప్రమాణముతో చేయబడినదో, అదే ద్రవ్యముతో అదే ప్రమాణముతో మూర్తిని నిర్మింపచేసి, దానిని స్థాపించాలి.

కూపవాపీతడాగాదేర్జీర్ణోద్ధారే మహాఫలమ్ ॥6॥
ఈ విధంగానే జీర్ణమైన కూపము, వాపీ (దిగుడుబావి) తటాకము (చెరువు) వంటి వాటిని పునరుద్ధరించిన వారు గొప్ప ఫలమును పొందుదురు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే జీర్ణోద్ధారవిధికథనం నామ సప్తషష్టితమోఽధ్యాయః ॥67॥
అగ్నిమహాపురాణంలో పాడుపడినవాటిని నిలబెట్టుట అనే అరవై యేడవ అధ్యాయం సమాప్తం.

అష్టషష్టితమోఽధ్యాయః – అరవై యెనిమిదవ అధ్యాయం
ఉత్సవవిధికథనమ్ – ఉత్సవవిధికథనం

శ్రీభగవానువాచ – శ్రీభగవానుడు చెప్పసాగాడు.

వక్ష్యే విధిం చోత్సవస్య స్థాపితే తు సురే చరేత్ ।
తస్మిన్ దినే చైకరాత్రం త్రిరాత్రం చాష్టరాత్రకమ్ ॥1॥

ఉత్సవేన వినా యస్మాత్స్థాపనం నిష్ఫలం భవేత్ ।
అయనే విషువే చాపి శయనోపవనే గృహే ॥2॥

కారకస్యానుకూలే వా యాత్రాం దేవస్య కారయేత్ ।
మంగలాంకురరోపైస్తు గీతనృత్యాదివాద్యకైః ॥3॥

ఇపుడు ఉత్సవవిధిని చెప్పెదను. ఉత్సవములు లేని దేవతాప్రతిష్ఠాపనము నిష్ఫలము. ప్రతిష్ఠించిన దేవతాప్రతిమకు, ప్రతిష్ఠించిన దినముననే ఏకరాత్రి ఉత్సవము గాని మూడు రాత్రుల ఉత్సవము గాని, ఎనిమిది రాత్రుల ఉత్సవము గాని చేయాలి. ఆయన సమయము (సంవత్సరము నిండిన) నందు గాని, విషువ, సంక్రమణ సమయమునందుగాని, శయనోపవనము నందు గాని, గృహము నందు గాని, లేదా యజమానునకు అనుకూల మైన సమయము నందు గాని, ప్రతిష్ఠించిన దేవతకు మంగళకరములైన అంకురారోపణవిధిని, నృత్య గీత వాద్యముల నేర్పాటు చేసి నగరయాత్ర (ఊరేగింపు) వుత్సవమును చేయాలి.

శరావఘటికాపాలీ స్వాంకురారోహణే హితాః ।
యవాన్ శాలీంస్తిలాన్ ముద్గాన్ గోధూమాన్ సితసర్షపాన్ ॥4॥

కులుత్థమాషనిష్పావాన్ క్షాలయిత్వా తు వాపయేత్ ।
పూర్వాదౌ తు బలిం దద్యాద్భ్రమన్ దీపైః పురం నిశి ॥5॥

ఇంద్రాదేః కుముదాదేశ్చ సర్వభూతేభ్య ఏవ చ ।
అనుగచ్ఛంతి తే తత్ర ప్రతిరూపధరా పునః ॥6॥

పదే పదేఽశ్వమేధస్య ఫలం తేషాం న సంశయః ।

అంకురారోపణమునకు మట్టితో చేసిన మూకుళ్ళు, పిడతలు, చివరలో కొంచెం ఎత్తుగావున్న మట్టి పళ్ళాలు శ్రేష్ఠమైనవి సేకరించాలి. వీటిలో యవ, శాలి, తిల, ముద్గ, గోధుమ, శ్వేతసర్షప (తెల్లఆవాలు), కులుత్థ, మాష, నిష్పావ విత్తులను తడిపి నాటాలి. దీపములతో రాత్రిపూట ఊరేగించుచు ఇంద్రాది దిక్పాలకులకు, కుముదాది దిగ్గజములకు సకలప్రాణులకు పూర్వాది దిక్కులందు బలిప్రదానం చేయాలి. దేవతావిగ్రహమును మోయుచు దేవయాత్రలో పాల్గొనువారందరికీ అడుగడుగునను అశ్వమేధయాగం చేసిన ఫలము లభిస్తుంది.

ఆగత్య దేవతాగారం దేవం విజ్ఞాపయేద్గురుః ॥7॥

తీర్థయాత్రా త్వయా దేవ శ్వః కర్తవ్యా సురోత్తమ ।
తస్యా (దా)రంభమనుజ్ఞాతుమర్హః సర్వజ్ఞ సర్వదా ॥8॥

ఆచార్యుడు మొదటి దినమున దేవాలయమునకు వచ్చి దేవునితో "దేవదేవా! రేపు నీ తీర్థయాత్ర జరుపవలసివున్నది. అందుకు అనుమతి నిచ్చుటకు నీవు సర్వసమర్థుడవై యున్నావు" అని విన్నవించాలి.

దైవమేవం తు విజ్ఞాప్య తతః కర్మ సమారభేత్ ।
ప్రరోహఘటికాఢ్యాం తు వేదికాం భూషితాం వ్రజేత్ ॥9॥

దైవమునకీవిధముగా విన్నవించి ఉత్సవ కార్యక్రమమును ఆరంభించాలి. మొలకెత్తిన అంకురములతో నున్న ఘటములను వేదికపై నలంకరించాలి.

చతుఃస్తంభాం తు తన్మధ్యే స్వాస్తికం ప్రతిమాం న్యసేత్ ।
కామ్యార్థం లేఖ్యచిత్రేషు స్థాప్య తత్రాధివాసయేత్ ॥10॥

నాలుగు స్తంభములను కలిగిన వేదికయొక్క మధ్యభాగమున స్వస్తికమును రచించి దానిపై ప్రతిమనుంచవలెను. తన కోరికను వ్రాసిన చిత్రముల నచట వుంచి వాటిపై అధివాసం చేయాలి.

వైష్ణవైః సహ కుర్వీత ఘృతాభ్యంగం తు మూలతః ।
ఘృతధారాభిషేకం వా సకలాం శర్వరీం బుధః ॥11॥

తరువాత విద్వాంసులైన వైష్ణవులతో కలసి మూలమంత్రముతో ప్రతిమయొక్క అవయవములకు నెయ్యి పూసి, రాత్రి అంతయు నేతిధారతో అభిషేకం చేయాలి.

దర్పణం దర్శ్య నీరాజగీతావాద్యైశ్చ మంగలమ్ ।
బీ(వీ)జనం పూజనం దీపగంధపుష్పాదిభిర్యజేత్ ॥12॥

దేవతకు అద్దమును చూపించి, మంగళకరములైన ఆరతి, గీతావాద్యముల మొదలగు వాటితో మంగళకృత్యములు చేసి, వ్యజనము విసిరి దీప, గంధ, పుష్పాదులతో పూజించాలి.

హరిద్రాముక్తకాశ్మీర శుక్లచూర్ణాది మూర్ధని ।
ప్రతిమాయాశ్చ భక్తానాం సర్వతీర్థఫలం (లే) ధృతే ॥13॥

పసుపు, కర్పూరము, కేసరము, శ్వేతచందన చూర్ణములను దేవపూజయందుపయోగించిన వాటిని భక్తుల శిరస్సులపై చల్లినచో వారికి సమస్తతీర్థాలు సేవించిన ఫలము లభించును.

స్థాపయిత్వా సమభ్యర్చ్య యాత్రాబింబం రథే స్థితమ్ ।
నయేద్గురుర్నదీం నాదైశ్ఛత్రాద్యై రాష్ట్రపాలికామ్ ॥14॥

ఆచార్యుడు యాత్రకొరకై ఏర్పరచిన దేవతామూర్తిని రథముపై వుంచి, పూజించి, ఛత్ర, చామర, శంఖ మంగళనాదములతో పొలిమేర యందలి నదీతటానికి తీసుకొని వెళ్లాలి.

నిమ్నగా (గాం) యోజనాదర్వాక్తత్ర వేదీం తు కారయేత్ ।
వాహనాదవతార్యైనాం తస్యాం వేద్యాం నివేశయేత్ ॥15॥

నదిలో స్నానము చేయించుటకు ముందు అచట వేదికను నిర్మించి, మూర్తిని వాహనము నుండి దింపి, ఆ వేదికపై నుంచాలి.

చరుం చ శ్రపయేత్తత్ర పాయసం హోమయేత్తతః ।
అబ్లింగైర్వైదికైర్మంత్రైస్తీర్థాన్యావహయేత్తతః ॥16॥

ఆపోహిష్ఠోపనిషదైః పూజయేదర్ఘ(ర్ఘ్య) ముఖ్యకైః ।
పునర్దేవం సమాదాయ తోయే కృత్వాఽఘమర్షణమ్ ॥17॥

స్నాయాన్మహాజనైర్విప్రై ర్వేద్యాముత్తార్య తం న్యసేత్ ।
పూజయిత్వా తదహ్నే చ ప్రాసాదం తు నయేత్తతః ॥18॥

పూజయేత్పావకస్థం తు గురుః స్యాద్భుక్తిముక్తికృత్ ॥19॥

అచట చరువు వండి, దానిని హోమం చేసి, పిదప పాయసహోమం చేయాలి. వరుణదేవతా మంత్రముతో సమస్తతీర్థముల జలమును ఆవాహనము చేసి 'అపో హిష్ఠా' ఇత్యాది మంత్రములతో వాటిని అర్ఘ్య ప్రదానము చేసి పూజించాలి. దేవతామూర్తిని తీసుకొని వెళ్ళి, ఉదకము నందు అఘమర్షణము చేసి, బ్రాహ్మణ మహాజనులు మూర్తికి స్నానాదులు కావించవలెను. స్నానానంతరము మూర్తిని వేదికపై వుంచాలి. ఆ దినమున అచట దేవతామూర్తి పూజ చేసి, దేవాలయమునకు తిరిగి తీసుకొని రావలెను. ఆచార్యుడు అగ్ని రూపము నందున్న దేవతకు పూజలు చేయాలి. ఈ ఉత్సవము భక్తులకు భోగప్రదం, మోక్షప్రదం అవుతుంది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఉత్సవవిధికథనం నామ అష్టషష్టితమోఽధ్యాయః ॥68॥

అగ్నిమహాపురాణంలో ఉత్సవవిధికథనమనే అరవై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

నవషష్టితమోఽధ్యాయః - అరవై తొమ్మిదవ అధ్యాయం

స్నపనోత్సవవిస్తారకథనమ్- స్నపనోత్సవ విస్తార వివరణ

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

బ్రహ్మన్ శృణు ప్రవక్ష్యామి స్నపనోత్సవవిస్తరమ్ ।
ప్రాసాదస్యాగ్రతః కుంభాన్ మండపే మండలే న్యసేత్ ॥1॥

ఓ బ్రహ్మదేవా! ఇపుడు స్నపనోత్సవమును సవిస్తరముగా చెప్పెదను. ఆలకించండి. దేవప్రాసాదమున కెదురుగా వుండు మండపము నందలి మండలముపై కలశాలను వుంచాలి.

కుర్యాద్ధ్యానార్చనం హోమం హరేరాదౌ చ కర్మణి ।
సహస్రం వా శతం వాఽపి హోమయేత్పూర్ణయా సహ ॥2॥

ఆరంభమున అన్ని కర్మలకు ముందుగా శ్రీహరిధ్యానము, పూజ, హోమములు చేయవలెను. పూర్ణాహుతితో పాటు వేయి లేక నూట ఎనిమిది హోమాలు చేయాలి.

స్నానద్రవ్యాణ్యథాఽఽహృత్య కలశాంశ్చాపి విన్యసేత్ ।
అధివాస్య పురం సూత్రకంఠాధారయేన్మండితో ఘటాన్ ॥3॥

స్నానద్రవ్యములను సమీకరించుకొని కలశములను వాటి వాటి ప్రదేశములందు వుంచాలి. కలశముల యొక్క కంఠములను దారములచే అలంకరించి మండపము నుండి అధివాసకార్యము నాచరించాలి.

చతురస్రం పురం కృత్వా రుద్రైస్తం ప్రవిభావయేత్ ।
మధ్యే తు నవకం స్థాప్య పార్శ్వపంక్తిం ప్రమార్జయేత్ ॥4॥

పైన పేర్కొన్న మండలము చతురస్రముగా వుండి పదకొండు గదులు కలిగివుండాలి. (పంద్రెండు గదులుగా విభజించి పైనున్న గది యొక్క ప్రక్క రెండు రేఖలను తుడిచి వేసిన పద కొండు గదులు ఏర్పడును) నడుమ నున్న తొమ్మిది గదులను వుంచుకొని ప్రక్క పంక్తులను తుడిచి వేయాలి.

శాలిచూర్ణాదినాఽఽపూర్య పూర్వాదినవకేషు చ ।
కుంభముద్రాం తతో బద్ధ్వా ఘటం తత్రాఽఽనయేద్బుధః ॥5॥

ఈవిధంగా మండలముపై నాలుగు దిక్కులందును తొమ్మిదేసి కోష్ఠములు ఏర్పాటుచేసి వాటిని పూర్వాది క్రమమున బియ్యపు పిండి మొదలైన వాటితో నింపవలెను. విద్వాంసుడు కుంభముద్రతో పూర్వాది దిక్కులందున్న నవకము నందు కలశములను వుంచాలి.

పుండరీకాక్షమంత్రేణ దర్భాంస్తాంస్తు విసర్జయేత్ ।
అద్భిః పూర్ణం సర్వరత్నయుతం మధ్యే న్యసేద్ఘటమ్ ॥6॥

యవవ్రీహితిలాంశ్చైవ నీవారాన్ శ్యామకాన్ క్రమాత్ ।
కులత్థముద్గసిద్ధార్థాన్ ముక్త్వాన్యానష్టదిక్షు చ ॥7॥

పుండరీకాక్షమంత్రముతో కలశములయందు దర్భలను వుంచాలి. సర్వరత్నముల నుంచిన కలశమును నీటితో నింపి దానిని మధ్యభాగము నందుంచవలెను. మిగిలిన ఎనిమిది కలశములను క్రమముగ యవ, వ్రీహి, తిల(నువ్వులు), నీవార, శ్యామాక, కులత్థ, ముద్గ (పెసలు), శ్వేత, సర్షప (ఆవాలు) ధాన్యములతో నింపి పూర్వాది ఎనిమిది దిక్కులందు స్థాపించాలి.

ఐంద్రే తు నవకే మధ్యే ఘృతపూర్ణం ఘటం న్యసేత్ ।
పలాశాశ్వత్థన్యగ్రోధ బిల్వోదుంబరశీ(క్షీ)రిణామ్ ॥8॥

జంబూశమీకపిత్థానాం త్వక్కషాయైర్ఘటాష్టకమ్ ।
ఆగ్నేయనవకే మధ్యే మధుపూర్ణం ఘటం న్యసేత్ ॥9॥

గోశృంగనగగంగాంబుగజేంద్రదర్శనేషు చ ।
తీర్థక్షేత్రే ఖలేష్వష్టౌ మృత్తికాః స్యుర్ఘటాష్టకే ॥10॥

పూర్వదిక్కునందున్న నవకముయొక్క మధ్యభాగమున ఘృతపూర్ణకుంభమునుంచవలెను. మిగిలిన ఎనిమిది కలశములలో పలాశ (మోదుగ). అశ్వత్థ (రావి) వట (మర్రి), బిల్వ (మారేడు), ఉదుంబర (మేడి), ప్లక్ష (జువ్వి), జంబూ (నేరేడు), శమీ (జమ్మి), కపిత్థ (వెలగ) వృక్షముల బెరడునుండి తీసిన రసమును పోయవలెను. ఆగ్నేయమునందున్న నవకము నడుమ మధుపూర్ణఘటమును వుంచాలి. మిగిలిన ఎనిమిది కలశములలో గోశృంగ, పర్వత, గంగాతీర, గజదంత, తీర్థ, క్షేత్ర, ఖల, కళ్ళముల మట్టిని వుంచాలి.

యామ్యే తు నవకే మధ్యే తిలతైలఘటం న్యసేత్ ।
నారంగమథ జంబీరం ఖర్జూరం మృత్తికా (కాం) క్రమాత్ ॥11॥

నారికేలం న్యసేత్పూగం దాడిమం పనసం ఫలమ్ ।

దక్షిణదిక్కునందలి నవక మధ్యమున నువ్వులనూనెతో నింపిన కలశము ఉంచాలి. మిగిలిన కలశములలో నారంగ, జంబీర, నింబ, ఖర్జూర, మృత్తికా, నారికేళ, పూగ, దాడిమ, పనసఫలములను ఉంచాలి.

నైర్ఋతే నవకే మధ్యే క్షీరపూర్ణం ఘటం న్యసేత్ ॥12॥

కుంకుమం నాగపుష్పం చ చంపకం మాలతీం క్రమాత్ ।
మల్లికామథ పున్నాగం కరవీరం మహోత్పలమ్ ॥13॥

నైరృతిదిక్కున నవకము నడుమ క్షీరపూర్ణకుంభమునుంచి మిగిలిన ఎనిమిదింటిలో కుంకుమ, మాలతీ, మల్లికా, పున్నాగ, కరవీర, కమల కుసుమముల నుంచాలి.

పుష్పాణి చాన్యే (న్య) నవకే మధ్యే వై నారికేలకమ్ ।
నాదేయమథ సాముద్రం సారసం కౌప్యమేవ చ ॥14॥

వర్షజం హిమతోయం చ నైర్ఝరం గాంగమేవ చ ।

పశ్చిమదిక్కునందలి నవకమధ్యమున కొబ్బరినీటిలో కలశమునుంచి, మిగిలిన ఎనిమిది కలశములలో నదీ, సముద్ర, సరోవర, కూప, వర్ష, హిమ, నిర్ఝర, గంగా జలములను వుంచాలి.

ఉదకాన్యథ వాయవ్యే నవకే కదలీజలమ్ ॥15॥

సహదేవీం కుమారీం చ సింహీం వ్యాఘ్రీం తథామృతామ్ ।
విష్ణుపర్ణీం శతనిభాం వచాం దివ్యౌషధీర్న్యసేత్ ॥16॥

వాయవ్య దిక్కునందలి నవక మధ్యమున కదళీజలపూరిత కలశమునుంచి, మిగిలిన ఎనిమిది కలశములలో వరుసగా సహదేవీ, కుమారీ, సింహీ, వ్యాఘ్రీ, అమృతా, విష్ణుపర్ణీ, శతనిభా, వచా అను దివ్యౌషధులను వుంచాలి.

పూర్వాదౌ సౌమ్యనవకే మధ్యే దధిఘటం న్యసేత్ ।
పత్రమేలాం త్వచం కుష్ఠం బాలకం చందనద్వయమ్ ॥17॥

లతాం కస్తూరికాం చైవ కృష్ణాగరుమనుక్రమాత్ ।
సిద్ధద్రవ్యాణి పూర్వాదౌ శాంతితోయమథైకతః ॥18॥

చంద్రతారం క్రమాచ్ఛుక్లాం గిరిసారం త్రపుః న్యసేత్ ।
ఘోషసారం తథా సీసం పూర్వాదౌ రత్నమేవ చ ॥19॥

పూర్వదిక్కునందలి సౌమ్యనవక మధ్యమున దధికలశమునుంచి, మిగిలిన కలశములందు, పత్ర, ఏలా, త్వక్, కూట, బాలక, చందనద్వయలతా, కస్తూరీ, కృష్ణాగరు అను సిద్ధద్రవ్యములను క్రమముగా నుంచాలి. ఈశాన్య నవకమధ్యమున శాంతిజలపూర్ణకలశము నుంచాలి. మిగిలిన కలశములలో క్రమముగ చంద్ర, తార, రజత, లోహ, త్రపు, కాంస్య, సీసక, రత్నాలనుంచాలి.

ఘృతేనాభ్యర్చ్య చోద్వర్త్య స్నపయేన్మూలమంత్రతః ।
గంధాద్యైః పూజయేద్వహ్నౌ హుత్వా పూర్ణాహుతిం చరేత్ ॥20॥

ప్రతిమకు ఘృతము పూసి, ఉద్వర్తనముచేసి, మూలమంత్రముతో స్నానము చేయించి, దానిని గంధాదులతో పూజించి, అగ్నిలో హెూమం చేసి పూర్ణాహుతి నీయాలి.

బలిం చ సర్వభూతేభ్యో భోజయేద్దత్తదక్షిణః ।
దేవైశ్చ మునిభిర్భూపైర్దేవం సంస్నాప్య చేశ్వరాః ॥21॥

బభూవుః స్నాపయిత్వేత్థం స్నపనోత్సవకం చరేత్ ।
అష్టోత్తరసహస్రేణ ఘటానాం సర్వభాగ్భవేత్ ॥22॥

దేవతలు, మునులు, అనేకమంది రాజులు, భగవద్విగ్రహమునకు అభిషేకము చేయుట చేత ఈ విధంగా ఐశ్వర్యాదులను పొందిరి. సర్వభూతములకు బలి ప్రదానము చేసి, బ్రాహ్మణులకు దక్షిణా పూర్వకముగా భోజనాదులు చేయించాలి. ఇట్లు స్నానాదులతో స్నపనోత్సవము చేయవలెను. ఒక వేయి ఎనిమిది కలశములతో స్నపనోత్సవము చేసినవాడు అన్ని కామములను పొందగలడు.

యజ్ఞావభృథస్నానే చ పూర్ణసంస్నాపనం కృతమ్ ।
గౌరీలక్ష్మీవివాహాది చోత్సవం స్నానపూర్వకమ్ ॥23॥

యజ్ఞావభృథస్నానము నందు కూడ పూర్ణస్నానసిద్ధి కలుగును. గౌరీ, లక్ష్మీ వివాహాదుల యందును స్నపనోత్సవములను ఆచరించాలి.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే స్నపనోత్సవవిధికథనం నామ నవషష్టితమోఽధ్యాయః ॥69॥

అగ్నిమహాపురాణంలో స్నపనోత్సవవిధికథనమనే అరవై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



సప్తతితమోఽధ్యాయః - డెబ్బైయ్యవ అధ్యాయం

పాదపప్రతిష్ఠావిధిః - చెట్లు నాటే విధానం

శ్రీ భగవానువాచ - శ్రీభగవానుడు చెప్పసాగాడు.

ప్రతిష్ఠాం పాదపానాం చ వక్ష్యేఽహం భుక్తిముక్తిదామ్ ।
సర్వౌషధ్యో(ధ్యు)దకైర్లిప్తాన్ పిష్టాతకవిభూషితాన్ ॥1॥

వృక్షాన్ మాల్యైరలంకృత్య వాసోభిరభివేష్టయేత్ ।
సూచ్యా సౌవర్ణయా కార్యం సర్వేషాం కర్ణవేధనమ్ ॥2॥

హేమశలాకయాఽంజనం వేద్యాం తు ఫలసప్తకమ్ ।
అధివాసయేచ్చ ప్రత్యేకం ఘటాన్బలిం నివేదయేత్ ॥3॥

భుక్తిని ముక్తిని ప్రసాదించు వృక్షప్రతిష్ఠను నేను చెప్పెదను. వృక్షములను సర్వౌషధిజలములచే తడిపి (పూసి) సుగంధచూర్ణము చల్లి, మాలలచే అలంకరించి వస్త్రములచే చుట్టబెట్టాలి. అన్ని వృక్షములకు బంగారు సూదులతో కర్ణభేదనము చేసి, సువర్ణశలాకతో అంజనము పూయాలి. వేదికపై ఏడు ఫలముల నుంచి ఒక్కొక్క వృక్షమునకు ప్రత్యేకముగా అధివాసము చేసి ఇంద్రాది దిక్పాలకుల నుద్దేశించి బలిప్రదానం నివేదించాలి.

ఇంద్రాదేరధివాసేఽథ హోమః కార్యో వనస్పతేః ।
ఋగ్యజుః సామమంత్రైశ్చ వారుణైర్మత్తభైరవైః ॥4॥

వృక్షాధివాససమయమున వృక్షములకు ఋగ్వేదమంత్రములతోగాని, యజుర్వేదమంత్రములతోగాని, సామవేదమంత్రములతోగాని, వరుణదేవతాకమంత్రములతోగాని, మత్తభైరవమంత్రములతోగాని, హోమం చేయాలి.

వృక్షవేదికకుంభైశ్చ స్నపనం ద్విజపుంగవాః ।
తరూణాం యజమానస్య కుర్యుశ్చ యజమానకః ॥5॥

భూషితో దక్షిణాం దద్యాద్గోభూభూషణవస్త్రకమ్ ।
క్షీరేణ భోజనం దద్యాద్యావద్దినచతుష్టయమ్ ॥6॥

బ్రాహ్మణశ్రేష్ఠులు వృక్షవేదికపై నున్న కలశములతో వృక్షయజమానునకు స్నానం చేయించాలి. తనను అలంకరించుకున్న యజమానుడు బ్రాహ్మణులకు గో,భూ, భూషణ, వస్త్రాదులను దక్షిణగా ఇచ్చి నాలుగు రోజులపాటు వారికి క్షీరయుక్తమగు భోజనము పెట్టాలి.

హోమస్తిలాజ్యైః కార్యస్తు పలాశసమిధైస్తథా ।
ఆచార్యే ద్విగుణం దద్యాత్పూర్వవన్మండపాదికమ్ ॥7॥

తిల, ఘృత, పలాశ సమిధలతో హోమము చేయించాలి. ఆచార్యునకు రెట్టింపు దక్షిణను యిచ్చి. మండపాది నిర్మాణములను ఇంతకు ముందు చెప్పిన విధానముననే చేయాలి.


పాపనాశః పరా సిద్ధిర్వృక్షారామప్రతిష్ఠయా ।
స్కందాయేశో యథా ప్రాహ ప్రతిష్ఠాద్యం తథా శృణు ॥8॥

సూర్యేశగణశక్త్యాదేః పరివారస్య వై హరేః ॥9॥

వృక్షోద్యానముల ప్రతిష్ఠచేయుట వలన పాపములు నశించి పరమసిద్ధి కలుగుతుంది. ఇపుడు సూర్య, శివ, గణపతి, శక్తి, శ్రీహరి పరివారముల ప్రతిష్ఠావిధానమును వినుము. దీనిని మహేశ్వరుడు కుమారస్వామికి చెప్పెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పాదప్రతిష్ఠావిధికథనం నామ సప్తతితమోఽధ్యాయః ॥70॥

అగ్నిమహాపురాణంలో చెట్లు నాటే విధానం కథనమనే డెబ్బెయ్యవ అధ్యాయం సమాప్తం..



ఏకసప్తతితమోఽధ్యాయః - డెబ్బై ఒకటవ అధ్యాయం
గణపతిపూజావిధిః - గణపతి పూజావిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

గణపూజాం ప్రవక్ష్యామి నిర్విఘ్నాయాఖిలార్థదమ్ ।
గణాయ స్వాహా హృదయమేకదంష్ట్రాయ వై శిరః ॥1॥

గజకర్ణినే చ శిఖా గజవక్త్రాయ చర్మ చ ।
మహోదరాయ సుదండహస్తాయాక్షి తథాఽస్త్రకమ్ ॥2॥

విఘ్ననివారణమునకై గణపతిపూజను చెప్పెదను. ఇది సకలాభీష్టముల ననుగ్రహించును. 'గణాయ స్వాహా! హృదయాయ నమః । ఏక దంష్ట్రాయ హుం ఫట్ । శిరసే నమః । గజకర్ణినే స్వాహా! శిఖాయై నమః । గజవక్త్రాయ నమః । కవచాయ నమః । మహోదరాయ నమః । సుదండహస్తాయ నమః । నేత్రాభ్యాం నమః । అస్త్రాయ నమః। అను గణపతి మంత్రములతో అంగన్యాసం చేయాలి.

గణో గురుః పాదుకా చ శక్త్యనంతౌ చ ధర్మకః ।
ముఖ్యాస్థిమండలం చాధశ్చోర్ధ్వ (ర్ధ్వం) చ్ఛదనమర్చయేత్ ॥3॥

పద్మకర్ణికబీజం చ జ్వాలినీం నందయార్చయేత్ ।
సూర్యేశా కామరూపా చ ఉదయా కామవర్తినీ ॥4॥

సత్యా చ విఘ్ననాశా చ ఆసనం గంధమృత్తికా ।
వంశో ఘోరం చ దహనం ప్లవో లంబం తథా స్మృతమ్ ॥5॥

ప్రధాన కమలమండలము యొక్క పై దళములందు, క్రింది దళములందు గణ, గురు, గురుపాదుక, శక్తి, అనంత, ధర్మదేవతలను పూజించి, కమలకర్ణికమీద బీజమును, కమలదళములందు జ్వాలినీ, నందా, సూర్యేశా, కామరూపా, ఉదయా, కామవర్తినీ, సత్యా, విఘ్ననాశా, అను పీఠశక్తులను పూజించాలి. పిమ్మట చందన చూర్ణమును ఆసనముగ సమర్పించవలెను. 'యం' శోషకవాయుబీజము, 'రం' అగ్ని బీజము. 'లం' పృథివీబీజము, 'వం' అమృతబీజము అని తెలియాలి.

లంబోదరాయ విద్మహే మహోదరాయ ధీమహి ।
తన్నో దంతిః ప్రచోదయాత్ ॥6॥

గణపతిర్గణాధిపో గణేశో గణనాయకః ।
గణక్రీడో వక్రతుండ ఏకదంష్ట్రో మహోదరః ॥7॥

గజవక్త్రో లంబకుక్షిర్వికటో విఘ్ననాశకః ।
ధూమ్రవర్ణో మహేంద్రాద్యాః పూజ్యా గణపతే స్మృతాః ॥8॥

'లంబోదరాయ విద్మహే, మహోదరాయ ధీమహి, తన్నో దంతిః ప్రచోదయాత్' అనునది గణేశ గాయత్రీ మంత్రము. గణపతి, గణాధిపః, గణేశః, గణనాయకః, గణక్రీడః, వక్రతుండః ఏకదంష్ట్రః, మహోదరః, గజవక్త్రః, లంబోదరః, వికటః, విఘ్ననాశకః,ధూమ్రవర్ణః అనునవి గణపతి నామములు. గణపతి పూజలో మహేంద్రాది దిక్పాలకులను అంగదేవతలుగా పూజించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గణపతిపూజావిధికథనం నామ ఏకసప్తతితమోఽధ్యాయః ॥71॥

అగ్నిమహాపురాణంలో గణపతిపూజావిధికథనమనే డెబ్బై యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్విసప్తతితమోఽధ్యాయః - డెబ్బై రెండవ అధ్యాయం

స్నానాదివిధిః - స్నానాదివిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యామి స్కంద నిత్యాద్యం స్నానం పూజాం ప్రతిష్ఠయా ।
స్నాత్వా శిలాం సముద్ధృత్య మృదమష్టాంగులాం తతః ॥1॥

సర్వాత్మనా సముద్ధృత్య పునస్తేనైవ పూజయేత్ ।
శిరసా పయసస్తీరే నిధాయాస్త్రేణ శోధయేత్ ॥2॥

ఓ స్కంధా ! ఇపుడు నిత్యనైమిత్తికాది స్నానములను గూర్చి, సంధ్యను గూర్చి, ప్రతిష్ఠాసహితమగు పూజను గూర్చి చెప్పెదను. అస్త్రమంత్రముతో ఎనిమిది అంగుళములలోతు గోతిని త్రవ్వి అక్కడి నుండి మృత్తికను (మట్టిని) సేకరించి, దానితో పూజించాలి. 'స్వాహా' మంత్రముతో ఆ మృత్తికను తటముపై నుంచి అస్త్రమంత్రముతో శోధించాలి.

తృణాది శిఖయోద్ధృత్య బ్రహ్మణా విభజేత్త్రిధా ।
ఏకయా నాభిపాదాంతం ప్రక్షాల్య పునరన్యయా ॥3॥

అస్త్రాభిలబ్ధయా లక్ష్మీదీప్తయా సర్వవిగ్రహమ్ ।
నిరుధ్యాక్షాణి పాణిభ్యాం ప్రాణాన్ సంయమ్య వారిణా ॥4॥

నిమజ్యాఽసీత హృద్యస్త్రం స్మరన్ కాలానలప్రభమ్ ।
మలస్నానం విధాయేత్థం సముత్థాయ జలాంతరాత్ ॥5॥

అస్త్రసంధ్యాముపాస్యాథ విధిస్నానం సమాచరేత్ ।

(వషట్) మంత్రముతో దాని నుండి తృణాదికములను తొలగించి, బ్రహ్మ (హుమ్) మంత్రముతో దానిని మూడు భాగములుగా విభజించాలి. మొదటిభాగపు మృత్తికను నీటితో కలిపి నాభి నుండి పాదముల వరకు పూయవలెను. అస్త్రమంత్రముతో అభిమంత్రించిన రెండవ భాగము నందలి ప్రకాశవంతమగు మట్టితో మిగిలిన శరీరమునంతయు పూసి, రెండు చేతులతో చెవులు, ముక్కు మొదలగు ఇంద్రియ రంధ్రములను మూసికొని, ఊపిరి బిగపట్టి, మనస్సులో కాలాగ్నితుల్యమగు తేజోమయాస్త్రమును ధ్యానించుచు నీటిలో మునకలు వేసి స్నానము చేయాలి. దీనికి మలస్నామని పేరు. ఈ స్నానము చేసిన పిదప నీటి నుండి బయటికి వచ్చి సంధ్య చేసిన తరువాత విధిస్నానము నాచరించాలి.

సారస్వతాదితీర్థానామేకమంకుశముద్రయా ॥6॥

హృదాఽఽకృష్య తథాఽఽస్థాప్య పునః సంహారముద్రయా ।
శేషం మృద్భాగమాదాయ ప్రవిశ్యాఽఽనాభి వారిణా ॥7॥

వామపాణితలే కుర్యాద్భాగత్రయముదఙ్ముఖః ।
అంగైర్దక్షిణామేకాద్యం పూర్వమస్త్రేణ సప్తధా ॥8॥

శివేన దశధా సౌమ్యం యజేద్భాగత్రయం క్రమాత్ ।

అంకుశముద్రను పట్టి, హృదయ (నమః) మంత్రముతో సరస్వత్యాది నదుల నుండి ఒక నదిని ఆకర్షించి, దానిని తన సమీపమునందున్న జలాశయములో స్థాపించాలి. తరువాత మూడవభాగపు మృత్తికను తీసుకొని నాభి వరకు జలములో మునిగి ఉత్తరాభిముఖుడై, ఎడమచేతితో దానిని మూడు భాగములు చేయాలి. దక్షిణ భాగము నందున్న మట్టిని అంగన్యాసమంత్రముచే ఒకసారి అభిమంత్రించి, తూర్పున వున్న మృత్తికను 'అస్త్రాయ ఫట్' అని ఏడు మారులు జపించి, అభిమంత్రించి, ఉత్తరభాగము మట్టిని 'ఓం నమః శివాయ' అను మంత్రముతో పదిసార్లు జపించి అభిమంత్రించాలి.

సర్వదిక్షు క్షిపేత్పూర్వం హుంఫడంతగవాణునా ॥9॥

కుర్యాచ్ఛివేన సౌమ్యేన శివతీర్థేన తు క్రమాత్ ।
సర్వాంగమంగజప్తేన మూర్ధాదిచరణావధి ॥10॥

తరువాత మృత్తిక నుండి కొంచెము కొంచెము గ్రహించి 'అస్త్రాయ హుం ఫట్' అనుచు అన్ని దిక్కులందు చిమ్మవలెను. తరువాత 'ఓం నమః శివాయ' అను శివమంత్రమును, 'ఓం సోమాయ స్వాహా' అను సోమ మంత్రమును జపించుచు, నీటిలో తన సర్వాంగములను తడుపుచు దానిని శివతీర్థ స్వరూపము చేయాలి. అంగన్యాస మంత్రములను జపించుచు, దానిని శిరస్సు నుండి పాదముల వరకు శరీరమంతటా పూయాలి.

దక్షిణేన సమాలభ్య పఠన్నంగచతుష్టయమ్ ।
పిధాయ ఖాని సర్వాణి షణ్ముఖీకరణేన చ ॥11॥

శివం స్మరన్నిమజ్జేత హరిం గంగేతి వా స్మరన్ ।
వౌషడంతషడంగేన కే కుర్యాదభిషేచనమ్ ॥12॥

కుంభపాత్రేణ రక్షార్థం పూర్వాదౌ విక్షిపేజ్జలమ్ ।
స్నాత్వా రాజోపచారేణ సుగంధామలకాదిభిః ॥13॥

తరువాత అంగన్యాసమంత్రములు నాల్గింటిని చదువుచు కుడి నుండి ప్రారంభించి హృదయము, శిరస్సు, శిఖ, రెండు భుజములు స్పృశించి, చెవులు - ముక్కు రంధ్రములు మూసికొని సమ్ముఖీకరణముద్రతో శివుని, విష్ణువును, గంగలను స్మరించుచు నీటిలో మునగాలి. ఔషట్‌ను అంతముగా గలిగిన షడంగమంత్రము (ఓం హృదయాయ నమః, శిరసే స్వాహా, శిఖాయై వషట్, కవచాయ హుమ్, నేత్రత్రయాయ వౌషట్,)ను పఠించుచు నీటిలో స్నానము చేయుచు రెండు చేతులను కలిపి కుంభముద్రతో ఆత్మరక్షణార్థం పూర్వాది అష్టదిక్కులకు నీటిని సమర్పించాలి. స్నానము చేసి, గంధమాల్యాదులతో రాజోపచారములు చేయాలి.

స్నాత్వా చోత్తీర్య తత్తీర్థం సంహారిణ్యోపసంహరేత్ ।
అథాతో విధిశుద్ధేన సంహితామంత్రితేన చ ॥14॥

నివృత్త్యాది విశుద్ధేన భస్మనా స్నానమాచరేత్ ।
శిరసః పాదపర్యంతం హుంఫడంతగవాణునా ॥15॥

తేన కృత్వా మలస్నానం విధిస్నానం సమాచరేత్ ।
ఈశతత్పురుషాఘోరగుహ్యకాజాతసంవరైః ॥16॥

క్రమేణోద్వర్తయేన్మూర్ధ్ని వస్త్రహృద్గుహ్యవిగ్రహాన్ ।

స్నానము చేసి నీటి నుండి బయటకి వచ్చి సంహారిణీముద్రతో తీర్థమునుపసంహరించవలెను. తరువాత యథా విధిగ శుద్ధమైన సంహితామంత్రములచే అభిమంత్రించి, నివృత్త్యాదులతో శోధించిన భస్మముతో స్నానం చేయాలి. 'ఓం అస్త్రాయ ఫట్' అను మంత్రము నుచ్చరించుచు, శిరస్సు నుండి పాదముల వరకు భస్మముతో మలస్నానము చేసి, తరువాత యథావిధిగ శుద్ధిస్నానం చేయాలి. ఈశాన, తత్పురుష, అఘోర, గుహ్యక (వామదేవ) సద్యోజాతమంత్రములతో క్రమముగ శిరస్సు, ముఖము, హృదయము, గుహ్యాంగము, శరీరమునందలి ఇతర అవయవములపై ఉద్వర్తనం చేయాలి.

సంధ్యాత్రయే నిశీథే చ వర్షాపూర్వావసానయోః ॥17॥

సుప్త్వా భుక్త్వా పయః పీత్వా కృత్వా చావశ్యకాదికమ్ ।
స్త్రియం నపుంసకం శూద్రం బిడాలశవమూషికమ్ ॥18॥

స్నానమాగ్నేయకం స్పృష్ట్వా శుచ్యంబుచులకం చరేత్ ।
సూర్యాంశువర్షసంపర్కే ప్రాఙ్ముఖేనోర్ధ్వబాహునా ॥19॥

మాహేంద్రం స్నానమైశేన కార్యం సప్తవదాదిభిః ।

మూడు సంధ్యలందు, అర్ధరాత్రియందు, వర్షాకాలమునకు ముందు, తరువాత, నిద్రానంతరము, భోజనానంతరము, జలపానానంతరము, ఇతర ఆవశ్యకములైన కార్యములు చేసిన పిమ్మట స్త్రీని, నపుంసకుని, శూద్రుని, పిల్లిని, శవమును, ఎలుకను స్పృశించిన తరువాతను ఆగ్నేయస్నానము చేసి, చుళుకము నిండ పవిత్రజలము త్రాగవలెను. ఇదియే ఆగ్నేయస్నానము. పైకెత్తి ఈశానమంత్రము నుచ్చరించుచు) సూర్యకిరణములు పడుచున్నప్పుడు పడు వర్షమునందు పూర్వాభిముఖుడై రెండు భుజముల ద్వారా తననుతాను పవిత్రీకరించుకొనవచ్చును.

గోసంఘమధ్యగః కుర్యాత్ఖురోత్ఖాతకరేణుభిః ॥20॥

ఆవులమంద నడుమ ఆవుగిట్టలచే లేపబడిన ధూళితో పులుముకొని చేయు స్నానము మహేంద్రస్నానమనబడును.

పావనం మూలమంత్రేణ స్నానం తద్ధర్మణాఽథవా ।

ఇష్టదేవతా మూలమంత్రము నుచ్చరించుచు లేదా కవచమంత్రము (హుం) జపించుచు చేయు స్నానము పావనస్నానమనబడును.

సద్యోజాతాదిభిర్మంత్రైరంభోభిరభిషేచనమ్ ॥21॥

మంత్రస్నానం భవేదేవం వారుణాగ్నేయయోరపి ।
మనసా మూలమంత్రేణ ప్రాణాయామపురస్సరమ్ ॥22॥

కుర్వీత మానసం స్నానం సర్వత్ర విహితం చ యత్ ।
వైష్ణవాదౌ చ తన్మంత్రైరేవం స్నానాని కారయేత్ ॥23॥

సద్యోజాతాది మంత్రములను వరుణదేవతామంత్రములను, అగ్నిదేవతా మంత్రములనుచ్చరించుచు చేయు స్నానము మంత్రస్నానమనబడును. మనసున ప్రాణాయామ పురస్సరముగా మూలమంత్రము నుచ్చరించుచు చేయు స్నానము మానసికస్నానము. ఈ స్నానము సర్వకర్మలందును విధించబడియున్నది. వైష్ణవ దేవతలకు సంబంధించిన కార్యములలో ఆయా దేవతల మంత్రములతో ఈ స్నానం చేయాలి.

సంధ్యావిధిం ప్రవక్ష్యామి మంత్రైర్భిన్నైః సమం గుహ ।
సంవీక్ష్య త్రిః పిబేదంబు బ్రహ్మతీర్థేన శంకరైః ॥24॥

ఓ కార్తికేయా! తరువాత సంధ్యావిధిని చెప్పెదను. వివిధ మంత్రములతో బ్రహ్మతీర్థ, శంకరతీర్థ (అరచేతిలోని స్థానములు) జలమును ముమ్మారులు బాగుగా చూచి త్రాగవలెను.

స్వధాంతైరాత్మతత్త్వాద్యైస్తతః ఖాని స్పృశేన్ముదా ।
సకలీకరణం కృత్వా ప్రాణాయామేన సంస్థితః ॥25॥

ఆచమనసమయమున ఆత్మతత్త్వ, విద్యాతత్త్వ, శివతత్త్వములకు 'నమః'తో కూడుకున్న 'స్వాహా' శబ్దములను చేర్చి, మంత్రము చదువవలెను. (అనగా ఇచట ఓం ఆత్మ తత్త్వాయ నమః స్వాహా' 'ఓం విద్యాతత్త్వాయ నమః స్వాహా', 'ఓం శివతత్త్వాయ నమః స్వాహా' అను మంత్రములతో ఆచమనము చేయవలెను. తరువాత ముఖము, నాసిక, నేత్రములు, కర్ణములు స్పృశించిచు ప్రాణాయామము చేసి సకలీకరణక్రియను చేసి స్థిరముగ కూర్చొన వలెను.

త్రిః సమావర్తయేన్మంత్రీ మనసా శివసంహితమ్ ।
ఆచమ్య న్యస్య సంధ్యాం చ బ్రాహ్మీం ప్రాతః స్మరేన్నరః ॥26॥

హంసపద్మాసనాం రక్తాం చతుర్వక్త్రాం చతుర్భుజామ్ ।
అంగాక్షమాలినీం దక్షే వామే దండకమండలుమ్ ॥27॥

తరువాత మంత్రసాధకుడు శివసంహితను మనసులోనే ఆవృత్తి చేసి, ఆచమనము, అంగన్యాసములు చేసి ప్రాతఃకాలమున బ్రాహ్మీసంధ్యను స్మరించాలి. ప్రాతఃకాలమున సంధ్యాదేవిని బ్రాహ్మీరూపమున వున్నట్లు ధ్యానించాలి. 'హంసపై పద్మాసనమున కూర్చొని, ఎర్రని శరీరకాంతితో, నాలుగు ముఖములు, నాలుగు చేతులు, కుడి రెండు చేతులలో కమలమును అక్షమాలికను, ఎడమ చేతులలో దండకమండలములను ధరించి యున్నట్లు ధ్యానించాలి.

తార్క్ష్య పద్మాసనాం ధ్యాయేన్మధ్యాహ్నే వైష్ణవీం సితామ్ ।
శంఖచక్రధరాం వామే దక్షిణే సగదాభయామ్ ॥28॥

మధ్యాహ్నకాలమున సంధ్యను వైష్ణవీశక్తిరూపమున ధ్యానించాలి. ఆమె గరుత్మంతుని వీపుపై పద్మాసనములో తెల్లని శరీరకాంతితో ప్రకాశించుచు, వామహస్తములలో శంఖ చక్రములను, దక్షిణహస్తములలో గదా మరియు అభయముద్రను కలిగివుండును.

రౌద్రీం ధ్యాయేద్వృషాబ్జస్థాం త్రేనేత్రాం శశిభూషితామ్ ।
త్రిశూలాక్షధరాం దక్షే వామే సాభయశక్తికామ్ ॥29॥

సాయంకాలమున సంధ్యను రుద్రశక్తిరూపమున ధ్యానించాలి. ఆమె వృషభపీఠముపై పద్మాసనమున కూర్చొని మూడు కన్నులతో శిరస్సుపై అర్ధచంద్రముకుటముతో వెలుగొందుచు కుడి రెండు చేతులలో త్రిశూలమును అక్షరమాలను, ఎడమ చేతులలో అభయముద్రతోను శక్తులతోను ప్రకాశించుచున్నట్లు ధ్యానించాలి.

సాక్షిణ్యః కర్మాణాం సంధ్యా ఆత్మానం తత్ప్రభానుగమ్ ।
చతుర్థీ జ్ఞానినః సంధ్యా నిశీథాదౌ విభావ్యతే ॥30॥

ఈ సంధ్యలు కర్మలకు సాక్షులు. సాధకుడు ఈ శక్తుల కాంతులు తనను అనుసరించి యున్నట్లు భావించాలి. ఇవి గాక నాలుగవ సంధ్య యొకటి యున్నది. అది జ్ఞానులకు మాత్రమే అర్ధరాత్రి ప్రారంభమున బోధాత్మకముగ ప్రకాశించును.

హృద్బిందుబ్రహ్మరంధ్రేషు అరూపా తు పరే స్థితా ।
శివే చైవ పరో యస్తు సా సంధ్యా పరమోచ్యతే ॥31॥

మొదటి మూడు సంధ్యలు క్రమముగ (సాధకుని) హృదయ, బిందు, బ్రహ్మరంధ్రములలో వుండును. నాలుగవ సంధ్యకు రూపముండదు. అది పరమశివునిలో ప్రకాశించుచుండును. అందువలననే ఆమె 'పరాసంధ్యా' అని చెప్పబడినది.

పైత్రం మూలే ప్రదేశిన్యాః కనిష్ఠాయాః ప్రజాపతేః ।
బ్రాహ్మణ మంగుష్ఠమూలస్థం తీర్థం దైవం కరాగ్రతః ॥32॥

సవ్యపాణితలే వహ్నేస్తీర్థం సోమస్య వామతః ।
ఋషీణాం తు సమగ్రేషు అంగులీపర్వసంధిషు ॥33॥

తర్జనీ (చూపుడువ్రేలి) యొక్క మూలము పితృతీర్థము. కనిష్ఠికా (చివరివ్రేలి) యొక్క మూలము ప్రజాపతి తీర్థము. అంగుష్ఠ (బొటనవ్రేలి) మూలము బ్రహ్మతీర్థము. హస్తాగ్రభాగము దేవతాతీర్థము. కుడి అరచేయి అగ్ని తీర్థము. ఎడమ అరచేయి సోమతీర్థము. అంగుళముల అన్ని పర్వములు, అన్నీ సంధులు ఋషితీర్థములుగా భావించాలి.

తతః శివాత్మకైర్మంత్రైః కృత్వా తీర్థం శివాత్మకమ్ ।
మార్జనం సంహితామంత్రైస్తత్తోయేన సమాచరేత్ ॥34॥

సంధ్యాధ్యానానంతరము, శివమంత్రములచే జలాశయమును శివాత్మకముగా భావించి, 'అపోహిష్ఠా' ఇత్యాది మంత్రములతో నీటితో మార్జనము చేసికొనవలెను.

వామపాణిపతత్తోయయోజనం సవ్యపాణినా ।
ఉత్తమాంగే క్రమాన్మంత్రైర్మార్జనం సముదాహృతమ్ ॥35॥

ఎడమచేతిలో తీర్థజలమును పోసికొని కుడిచేతితో మంత్రపఠనపూర్వకముగ శిరస్సుపై ఆ నీటిని చల్లుకొనుటను మార్జనమనబడినది.

నీత్వా తదుపనాసాగ్రం దక్షపాణిపుటస్థితమ్ ।
బోధరూపం శివం తోయం వామమాకృష్య స్తంభయేత్ ॥36॥

తత్పాపం కజ్జలాభాసం పింగయాఽరిచ్య ముష్టినా ।
క్షిపేద్వజ్రశిలాయాం యత్తద్భవేదఘమర్షణమ్ ॥37॥

తరువాత అఘమర్షణము చేయాలి. కుడిచేతిలో శివమయము బోధరూపము అయిన నీటిని పోసుకొని ముక్కుదగ్గరికి తీసుకుని (వామ) ఇడానాడి ద్వారా శ్వాసను పీల్చి లోపల నిలిపి, లోపలినుండి నల్లని పాపపురుషుని పింగళానాడి(దక్షిణా)ద్వారా బయటకు తీసుకొనివచ్చి ఆ జలము నందు స్థాపించాలి. ఆ పాపపురుషునితో కూడిన జలమును ఒక వజ్రమయశిలగా భావించి, దానిని ముష్టితో చంపవలెను. దీనినే అఘమర్షణమందురు.

స్వాహాంతశివమంత్రేణ కుశపుష్పాక్షతాన్వితమ్ ।
శివాయార్ఘ్యాంజలిం దత్త్వా గాయత్రీం శక్తితో యజేత్ ॥38॥

తరువాత కుశ, పుష్ప, అక్షతలతో కూడిన జలముతో అర్ఘ్యాంజిలిని పట్టి స్వాహాంత శివమంత్రము (ఓం నమః శివాయ స్వాహా)తో శివునికి సమర్పించి, యథాశక్తిగా గాయత్రీమంత్రమును జపించాలి.

తర్పణం సంప్రవక్ష్యామి దేవతీర్థేన మంత్రకాత్ ।
తర్పయేద్వై శివాయేతి స్వాహాఽన్యాన్ స్వాహయా యుతాన్ ॥39॥

ఇపుడు తర్పణమును గురించి చెప్పెదను. దేవతలకు వారి నామమంత్రములను ఉచ్చరించుచు, దేవతీర్థము ద్వారా 'ఓం హూం శివాయ స్వాహా' అని చెప్పుచు శివునకు తర్పణము చేయవలెను. ఇతర దేవతలకు కూడా ఈ విధంగానే వారి వారి పేర్లకు 'స్వాహా' శబ్దము చేర్చి తర్పణము నీయవలెను.

హ్రాం హృదయాయ హ్రీం శిరసే హైం కవచాయ ।
అస్త్రాయాష్టౌ దేవగణాన్ హృదాఽదిత్యేభ్య ఏవ చ ॥40॥

హాం (తు) వసుభ్యో రుద్రేభ్యో విశ్వేభ్యశ్చైవ మరుద్భ్యః ।
భృగుభ్యోహ్రామంగిరోభ్య ఋషీన్ కంఠోపవీత్యథ ॥41॥

అత్రయేఽ థ వసిష్ఠాయ నమశ్చాథ పులస్తయే ।
క్రతవే భారద్వాజాయ విశ్వామిత్రాయ వై నమః ॥42॥

న్యాసమునిట్లు చేయాలి – 'ఓం హ్రాం హృదయాయ నమః! ఓం హ్రీం శిరసే స్వాహా! ఓం హూం శిఖాయై వషట్, ఓం హైం కవచాయ హుం, ఓం హౌం నేత్రత్రయాయ ఔషట్' అను వాక్యములనుచ్చరించుచు, క్రమముగ హృదయ, శిర, శిఖా, కవచ, నేత్రములకు అస్త్రన్యాసములు చేయాలి. లేదా పై మంత్రములకు బదులుగా ఎనిమిది మంది దేవతలను శరీరపు వివిధ అవయములపై నుంచి న్యాసము చేయవచ్చును. ఎమిమిది మంది దేవతాగణముల పేర్లకు చివర 'నమః' శబ్దమును చేర్చి తర్పణము చేయాలి. (ఉదా! 'ఓం హాం ఆదిత్యేభ్యో నమః', ఓం హాం వసుభ్యో నమః, ఓం హాం రుద్రేభ్యో నమః, ఓం హాం విశ్వేభ్యో నమః, ఓం హాం మరుద్భ్యో నమః, ఓం హాం భృగుభ్యో నమః, ఓం హాం అంగిరేభ్యో నమః"–) తరువాత యజ్ఞోపవీతమును కంఠమునందు మాలవలె (ఉపవీతి) ధరించి ఋషితర్పణము చేయాలి. "ఓం హాం అత్రయే నమః, ఓం హాం పులస్తయే నమః, ఓం హాం క్రతవే నమః, ఓం హాం భారద్వాజాయ నమః, ఓం హాం విశ్వామిత్రాయ నమః, ఓం హాం ప్రచేతసే నమః, ఓం హాం మరీచయే నమః' అను మంత్రములు పఠించుచు అత్ర్యాది ఋషులకు ఋషితీర్థము ద్వారా తర్పణములు చేయాలి.

ప్రచేతసే మనుష్యాంశ్చ సనకాయ వషట్ తథా ।
హాం సనందాయాథ వషట్ సనాతనాయ వై వషట్ ॥43॥

సనత్కుమారాయ వషట్ కపిలాయ తథా వషట్ ।
పంచశిఖాయ ద్యుభవే సంలగ్నకరమూలతః ॥44॥

తరువాత ఈక్రింది వాక్యములు చదువుచు సనకాది మునులకు రెండేసి అంజలులు ఇచ్చుచు తర్పణము చేయాలి. 'ఓం హాం సనకాయ వషట్! ఓం హాం సనందాయ వషట్! ఓం హాం సనాతనాయ వషట్! ఓం హాం సనత్కుమారాయ వషట్! ఓం హాం కపిలాయ వషట్! ఓం హాం పంచశిఖాయ వషట్! ఓం హాం ఋభవే వషట్"! అను వాక్యములు చదువుచు దగ్గరగా వుంచిన చేతుల కనిష్ఠికాభాగముల నుండి జలాంజలిని ఈయవలెను.

సర్వేభ్యో భూతేభ్యో వషట్ భూతాన్దేవపితౄనథ ।
దశస్కంధోపవీతీ చ కుశమూలాగ్రతస్తిలైః ॥45॥

కవ్యవాహానలాయాథ సోమాయ చ యమాయ చ ।
అర్యమ్ణే చాగ్నిసోమాయ బర్హిషద్భ్యః స్వధాయుతాన్ (తమ్) ॥46॥

'ఓం హాం సర్వేభ్యో భూతేభ్యో వషట్' అను మంత్రముచే వషడ్రూపభూతగణములకు తర్పణం చేయాలి. యజ్ఞోపవీతమును కుడిభుజముపై వుండునట్లు వేసికొని (ప్రాచీనావీతి) రెండుగా మడచిన కుశ మూలాగ్రముల నుండి తిలసహిత జలమును మూడేసి పర్యాయములు పితృదేవతలకు అర్పించి తర్పణం చేయాలి. తర్పణము వదులునపుడు ఈ క్రింది దేవతల పేర్లకు 'స్వధా' పదమును చేర్చి ఇట్లు ఉచ్చరించాలి–('ఓం హాం కవ్యవాహాయ స్వధా, ఓం హాం అనలాయ స్వధా, ఓం హాం సోమాయ స్వధా, ఓం హాం యమాయ స్వధా, ఓం హాం అర్యమ్ణే స్వధా, ఓం హాం అగ్నీసోమాయ స్వధా, ఓం హాం బర్హిషద్భ్యః స్వాహా"–)

ఆజ్యపాయ చ సోమాయ విశేషసురవత్పితౄన్ ।
ఓం హామీశానాయ పిత్రే స్వధా దద్యాత్పితామహే ॥47॥

శాంతప్రపితామహాయ తథా ప్రేతపితౄంస్తథా ।
పితృభ్యః పితామహేభ్యః స్వధాఽథ ప్రపితామహే ॥48॥

వృద్ధప్రపితామహేభ్యో మాతృభ్యశ్చ స్వధా తథా ।
హాం మాతామహేభ్యః స్వధా హ్రీం ప్రమాతామహేభ్యశ్చ ॥49॥

సర్వేభ్యః స్వధా జ్ఞాతిభ్యః సర్వాచార్యేభ్య ఏవ చ ॥50॥

దిశాం దిక్పతిసిద్ధానాం మాతౄణాం గ్రహరక్షసామ్ ॥51॥

ఈ మంత్రములు చదువుచు విశిష్టదేవతలకు వలెనే దివ్య పితృదేవతలకు తర్పణములు ఈయవలెను. 'ఓం హాం ఈశానాయ పిత్రే స్వధా' అని పలుకుచు తండ్రికి, 'ఓం హాం శాంతపితామహాయ స్వధా" అని పితామహునకు, 'ఓం హాం శాంత ప్రపితామహాయ స్వధా' అని ప్రపితామహునకు తర్పణం ఈయవలెను. సమస్త ప్రేత పితృదేవతలకు "ఓం హాం పితృభ్యః స్వధా',! ఓం హాం పితామహేభ్యః, స్వధా! ఓం హాం ప్రపితామహేభ్యః, స్వధా, ఓం హాం వృద్ధప్రితామహేభ్యో స్వధా,! ఓం హాం మాతృభ్యః స్వధా! ఓం హాం మాతామహేభ్యః స్వధా! ఓం హాం మాతామహేభ్యః స్వధా! ఓం హాం ప్రమాతామహేభ్యః స్వధా! ఓం హాం వృద్ధ ప్రమాతామహేభ్యః స్వధా! ఓం హాం సర్వేభ్యః పితృభ్యః స్వధా! ఓం హాం సర్వేభ్యః జ్ఞాతిభ్యః స్వధా! ఓం హాం సర్వాచారేభ్యః స్వధా! ఓం హాం దిగ్భ్యః స్వధా ఓం హాం దిక్పతిభ్యః స్వధా! ఓం హాం సిద్ధేభ్యః స్వధా, ఓం హాం మాతృభ్యః స్వధా! ఓం హాం గ్రహేభ్యః స్వధా! ఓం హాం రక్షోభ్యః స్వధా" అను వాక్యములను పఠించుచు క్రమముగ,పితృ, పితామహ, ప్రపితామహ, వృద్ధ ప్రపితామహ, మాతృ, సర్వజ్ఞాతి, సర్వాచార్య, సర్వదిక్, దిక్పతి, సిద్ధ, మాతృకా, గ్రహ, రాక్షసులకు తర్పణములు ఈయవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే స్నానాదివిధికథనం నామ ద్విసప్తతితమోఽధ్యాయః ॥72॥

అగ్నిమహాపురాణంలో స్నానాదివిధి కథనమనే డెబ్బై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రిసప్తతితమోఽధ్యాయః - డెబ్బై మూడవ అధ్యాయం

సూర్యపూజావిధికథనమ్ - సూర్యపూజావిధికథనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే సూర్యార్చనం స్కంద కరాంగన్యాసపూర్వకమ్ ।
అహం తేజోమయః సూర్య ఇతి ధ్యాత్వార్ఘ్యమర్చయేత్ ॥1॥

ఓ స్కందా! నేనిపుడు కరన్యాస, అంగన్యాస పూర్వకమైన సూర్యుని అర్చనను తెలిపెదను. 'నేను తేజోమయుడయిన సూర్యుడను' అను భావన చేసి అర్ఘ్యపూజనాచరించాలి.

పూరయేద్రక్తవర్ణేన లలాటాకృష్టబిందునా ।
తం సంపూజ్య రవేరంగైః కృత్వా రక్షావగుంఠనమ్ ॥2॥

ఎఱ్ఱటి చందనమును కలిపిన జలమును లలాట సమీపమునకు తీసుకొని వెళ్ళి దానితో అర్ఘ్యపాత్రను నింపవలెను. దానిని గంధాదులతో పూజించి సూర్యుని సర్వాంగములకు రక్షావగుంఠనము చేయాలి.

సంప్రోక్ష్య తజ్జలైర్ద్రవ్యం పూర్వాస్యో భానుమర్చయేత్ ।
ఓం అం హృద్బీజాది సర్వత్ర పూజనం దండిపింగలౌ ॥3॥

ద్వారిదక్షే వామపార్శ్వే ఈశానే అం గణాయ చ ।
అగ్నౌ గురుం పీఠమధ్యే ప్రభూతం చాఽసనం యజేత్ ॥4॥

తరువాత ఆ జలముతో పూజాసామగ్రిని ప్రోక్షించి, పూర్వాభిముఖుడై సూర్యుని పూజ చేయాలి "ఓం, అం, హృదయాయ నమః" ఈ విధముగ స్వరబీజములు మొదట చేర్చి శిరస్సు మొదలగు అన్ని అవయవములపై న్యాసం చేయాలి. పూజాగృహద్వారమున కుడివైపున దండిని, ఎడమవైపున పింగళుని పూజించాలి. ఈశాన్యమున గణదేవతను, ఆగ్నేయమున గురువును, పీఠమధ్యమున కమలాకారాసనమును భావించి పూజించాలి.

అగ్న్యాదౌ విమలం సారమారాధ్యం పరమం సుఖమ్ ।
సితరక్తపీతనీలవర్ణాన్ సింహనిభాన్ యజేత్ ॥5॥

పీఠముయొక్క ఆగ్నేయాది కోణములందు క్రమముగ విమల, సార, ఆరాధ్య, పరమసుఖములను సూర్యకిరణములను తెల్లని, ఎఱ్ఱని, పసుపుపచ్చని, నీలపు వర్ణములతో ప్రకాశించుదానిగా భావించి పూజించాలి.

పద్మమధ్యే రాం చ దీప్తాం రీం సూక్ష్మాం రుం జయాం క్రమాత్ ।
రూం భద్రాం రేం విభూతీశ్చ విమలాం రౌమమోఘయా ॥6॥

రోం రౌం (చ) విద్యుతా శక్తిం పూర్వాద్యాః సర్వతోముఖాః ।
రం మధ్యే అర్కాసనం స్యాత్సూర్యమూర్తిం షడక్షరమ్ ॥7॥

పీఠము పైనున్న కమలదళములో 'రాం దీప్తాయై నమః' అను మంత్రముతో దీప్తాశక్తిని, 'రీం సూక్ష్మాయై నమః', అను మంత్రముతో సూక్ష్మాశక్తిని, 'రూం జయాయై నమః' అను మంత్రముతో జయాశక్తిని, 'రేం భద్రాయై నమః' అను మంత్రముతో భద్రాశక్తిని, 'రైం విభూతయే నమః, అను మంత్రముతో విభూతిశక్తిని, రోం విమలాయై నమః' అను మంత్రముతో విమలాశక్తిని, 'రౌం అమోఘాయై నమః' అను మంత్రముతో విద్యుతాశక్తిని పూర్వాది ఎనిమిది దిక్కులందును పూజించి 'రః సర్వతోముఖాయై నమః' అను మంత్రముతో మధ్యభాగమున అర్కాసనుడైన సూర్యమూర్తిని హెూం, హ్రీం, స, సూర్యాయ' అను షడక్షరమంత్రముతో పూజించవలెను.

ఓం హం ఖం ఖశోల్కాయేతి యజేదావాహ్య భాస్కరమ్ ।
లలాటాకృష్టమంజల్యాం ధ్యాత్వా రక్తం న్యసేద్రవిమ్ ॥8॥

తరువాత 'ఓం హం ఖం ఖశోల్కాయ (నమః) అను మంత్రముతో పీఠముపై భాస్కరుని ఆవాహనం చేసి పూజించాలి. దోసిటిలోని నీటిని నుదుటికి తాకించి ఆ నీటిలో రక్తవర్ణుడైన సూర్యుని ధ్యానించి, అతను తన ఎదుట నున్నట్లు భావించాలి.

హ్రాం హ్రీం సః సూర్యాయ నమో ముద్రయాఽఽవాహనాదికమ్ ।
విధాయ ప్రీతయే బింబముద్రాం గంధాదికం దదేత్ ॥9॥

"హ్రాం హ్రాం సః సూర్యాయనమః' అను మంత్రముతో బింబముద్రను ప్రదర్శించి, ఆవాహనాద్యుపచారములు చేసి అతనిని ప్రసన్నుని చేసుకొనుటకు గంధాదికమును సమర్పించాలి.

పద్మముద్రాం బింబముద్రాం ప్రదర్శ్యాగ్నౌ హృదీరితమ్ ।
ఓం ఆం హృదయాయ నమః అర్కాయ శిరసే తథా ॥10॥

భూర్భువః స్వః సురేశాయ శిఖాయై నైర్ఋతే యజేత్ ।
హుం కవచాయ వాయవ్యే హ్రీం నేత్రాయేతి మధ్యతః ॥11॥

వః అస్త్రాయేతి పూర్వాదౌ తతో ముద్రాః ప్రదర్శయేత్ ।
ధేనుముద్రా హృదాదీని గోవిషాణా చ నేత్రయోః ॥12॥

పద్మముద్రను, బిల్వముద్రను ప్రదర్శించి, ఆగ్నేయము నందు 'ఓం ఆం హృదయాయ నమః' అను మంత్రముతో హృదయమును, నైరృతిదిక్కునందు 'ఓం భూః అర్కాయ శిరసే స్వాహా' అను మంత్రముతో శిరస్సును, వాయవ్యమున 'ఓం భువః సురేశాయ శిఖాయై వషట్' అను మంత్రముతో శిఖను, ఈశాన్యము నందు 'ఓం స్వః కవచాయ హుం' అను మంత్రముతో కవచమును, 'ఓం హ్రీం నేత్రత్రయాయ వౌషట్' అను మంత్రముతో నేత్రత్రయమును, 'ఓం నః అస్త్రాయ ఫట్' అను మంత్రముతో అస్త్రమును పూర్వాది దిక్కులందు పూజించి ఆయా ముద్రలను ప్రదర్శించ వలెను. హృదయము, శిరస్సు, శిఖా, కవచములకు పూర్వాది దిక్కులందు ధేనుముద్రను, నేత్రములకు గోశృంగముద్రను చూపవలెను.

అస్త్రస్య త్రాసినీ యోజ్యా గ్రహాణాం చ నమస్క్రియా ।
సోం సోమం బుం బుధం బృం చ జీవం భం భార్గవం యజేత్ ॥13॥

అస్త్రమునకు త్రాసినీముద్రను చూపవలెను. తరువాత గ్రహములకు నమస్కారముచేసి ఈక్రింది మంత్రములతో ఆయా దిక్కులందు ఆయా దేవతలను పూజించవలెను. 'ఓం సోం సోమాయ నమః' మంత్రముతో తూర్పున చంద్రుని, 'ఓం బుం బుధాయ నమః' అను మంత్రముతో దక్షిణమున బుధుని, 'ఓం బృం బృహస్పతయే నమః' అను మంత్రముతో పశ్చిమమున బృహస్పతిని, 'ఓం భం భార్గవాయ నమః' అను మంత్రముతో ఉత్తరమున శుక్రుని పూజించాలి.

దలే పూర్వాదికేఽగ్న్యాదౌ అం (భం) భౌమం శం శనైశ్చరమ్ ।
రం రాహుం కేం కేతవే చ గంధాద్యైశ్చ ఖశోల్కినా ॥14॥

మూలం జప్త్వాఽర్ఘ్యపాత్రాంబు దత్త్వా సూర్యాయ సంస్తుతిః ।
నత్వా పరాఙ్ముఖం చార్కం క్షమస్వేతి తతో వదేత్ ॥15॥

ఈ విధంగా పూర్వాది దిక్కులలో చంద్రాదిగ్రహములను పూజించి ఆగ్నేయాది విదిక్కులలో, 'ఓం భౌం భౌమాయ నమః' అను మంత్రముతో ఆగ్నేయమున కుజుని, 'ఓం శం శనైశ్చరాయ నమః' అను మంత్రముతో నైరృతిన శనైశ్చరుని, 'ఓం రం రాహవే నమః' అను మంత్రముతో వాయవ్యమున రాహువుని, 'ఓం కేం కేతవే నమః' అను మంత్రముతో ఈశాన్యమునందు కేతువును గంధాద్యుపచారములతో పూజించవలెను. ఖశోల్కి (సూర్యభగవానుని) మూలమంత్రమును జపించి అర్ఘ్యపాత్రము నందలి జలమును సూర్యునకు సమర్పించి, స్తోత్రములతో స్తుతించి, ఎదురుగా నిలబడి నమస్కరించి 'ప్రభో! నా అపరాధములను, లోపములను క్షమించుము' అని ప్రార్థించాలి.

శరాణునా ఫడంతేన సమాహృత్యాణు సంహృతిమ్ ।
హృత్పద్మే శివ సూర్యేతి సంహారిణ్యోపసంహృతిమ్ ॥16॥

యోజయేత్తేజశ్చండాయ రవినిర్మాల్యమర్పయేత్ ।
అభ్యర్చ్యేశజపాద్ధ్యానాద్ధోమాత్సర్వం రవేర్భవేత్ ॥17॥

తరువాత 'అస్త్రాయఫట్' అను మంత్రముతో అణుసంహారసమాహరణము చేసి 'శివసూర్య' అను మంత్రమునుచ్చరించుచు సంహారిణీముద్రతో సూర్యుని ఉపసంహృతమగు తేజస్సును తన హృదయకమలములో వుంచి సూర్యనిర్మాల్యమును అతని పార్షదుడయిన చండునకు సమర్పించాలి. ఈ విధముగ జగదీశ్వరుడగు సూర్యుని పూజ, ధ్యాన, జప, హోమములతో సాధకుడు సర్వాభీష్టములను సిద్ధింప చేసుకొనుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సూర్యపూజావిధికథనం నామ త్రిసప్తతితమోఽధ్యాయః ॥73॥

అగ్నిమహాపురాణంలో సూర్యపూజావిధికథనమనే డెబ్బై మూడవ అధ్యాయం సమాప్తం.

చతుస్సప్తతితమోఽధ్యాయః - డెబ్బై నాల్గవ అధ్యాయం

శివపూజాకథనమ్ - శివపూజాకథనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

శివపూజాం ప్రవక్ష్యామి ఆచమ్య ప్రణవార్ఘ్యవాన్ ।
ద్వారమస్త్రాంబునా ప్రోక్ష్య హోమాదిద్వారపాన్ యజేత్ ॥1॥

ఇపుడు శివపూజావిధానమును చెప్పెదను. ఆచమనం చేసి, ప్రణవము నుచ్చరించుచు అర్ఘ్యము నీయవలెను. పూజామంటపద్వారమును అస్త్రమంత్రము నుచ్చరించుచు నీటితో తడిపి హాం బీజముతో నంది మొదలగు హోమం చేసి ప్రారంభమున ద్వారపాలకులను పూజించాలి.

గణం సరస్వతీం లక్ష్మీమూర్ధ్వోదుంబరకే యజేత్ ।
నందిగంగే దక్షశాఖా స్థితే వామగతే యజేత్ ॥2॥

మహాకాలం చ యమునాం దివ్యదృష్టినిపాతి(త)తః ।
ఉత్సార్య దివ్యాన్విఘ్నాంశ్చ పుష్పక్షేపాంతరిక్షగాన్ ॥3॥

దక్షపార్ష్ణిత్రిభిర్ఘాతైర్భూమిష్ఠాన్యాగమందిరమ్ ।
దేహలీం లంఘయేద్వామశాఖామాశ్రిత్య వై విశేత్ ॥4॥

ద్వారముపై ఉదుంబరకొమ్మనుంచి లేదా వుంచినట్టు భావించి దానిపై భాగమున గణపతి, సరస్వతీ, లక్ష్మీదేవులను పూజించాలి. దక్షిణ భాగమున నందిని, గంగను, వామభాగమున మహాకాలుని, యమునను పూజించవలెను. దివ్యదృష్టిని ప్రసరింపచేసి దివ్యమైన విఘ్నములను తొలగించుకోవాలి. పుష్పములను పైకి విసిరి 'ఆకాశమున సంచరించు విఘ్నములన్నియూ తొలగిపోయినవని భావించాలి. కుడి మడమతో మూడు పర్యాయములు భూమిపై కొట్టి, భూతలము నందున్న విఘ్నములు తొలగినట్టు భావించాలి. తరువాత యజ్ఞ మండపముయొక్క గడపకు ఎడమ ప్రక్కనున్న కొమ్మను పట్టుకొని లోపలికి ప్రవేశించాలి.

ప్రవిశ్య దక్షపాదేన విన్యస్యాస్త్రముదుంబరే ।
ఓం హ్రీం వాస్త్వధిపతయే బ్రహ్మణే మధ్యతో యజేత్ ॥5॥

యాగమంటపమును ప్రవేశించి ఉదుంబరకొమ్మపై అస్త్రన్యాసం చేసి మంటపమధ్యమున భూమిపై 'ఓం హాం వాస్త్వధిపతయే బ్రహ్మణే నమః' అను మంత్రముతో వాస్తుదేవతాపూజ చేయాలి.

నిరీక్షణాదిభిః శస్త్రైః శుద్ధానాదాయ గడ్డుకాన్ ।
లబ్ధానుజ్ఞః శివాన్మౌనీ గంగాదికమనువ్రజేత్ ॥6॥

నిరీక్షణాదిశస్త్రములతో శుద్ధము చేయబడిన గడ్డుకములను గ్రహించి, సాధకుడు శివునాజ్ఞ లభించినట్లు భావించి, మౌనంగా గంగానదీ తీరమునకు వెళ్ళాలి.

పవిత్రాంగః ప్రజప్తేన వస్త్రపూతేన వారిణా ।
పూరయేదంబుధౌ తాంస్తాన్ గాయత్ర్యా హృదయేన వా ॥7॥

అక్కడ స్నానముతో శరీరమును పవిత్రీకరించుకుని, గాయత్రీ మంత్రజపము చేయుచు వస్త్రముతో వడగట్టిన జలముతో జలాశయమునందు హృదయమంత్రమును గాని గాయత్రీమంత్రముతో గాని పఠించుచు ఆ గడ్డుకములను నింపాలి.

గంధకాక్షతపుష్పాదిసర్వద్రవ్యసముచ్చయమ్ ।
సన్నిధీకృత్య పూజార్థం భూతశుద్ధ్యాది కారయేత్ ॥8॥

పూజకవసరమైన గంధ, అక్షత, పుష్పాది సమస్తవస్తువులను సమీకరించుకుని భూతశుద్ధాదికర్మలు చేయాలి.

దేవదక్షే తతో న్యస్య సౌమ్యాస్యశ్చ శరీరతః ।
సంహారముద్రయాఽఽదాయ మూర్ధ్ని మంత్రేణ ధారయేత్ ॥9॥

ఉత్తరాభిముఖుడై, ఆరాధ్యదేవతకు కుడివైపు శరీరాంగములపై మాతృకాన్యాసము చేసి సంహారముద్రతో అర్ఘ్యము కొరకై ఉదకము గ్రహించి మంత్రోచ్చారణపూర్వకముగ శిరస్సుపై ధరించాలి.

భోగ్యకర్మోపభోగార్థే పాణికచ్ఛపికాఖ్యయా ।
హృదంబుజే నిజాత్మానం ద్వాదశాంతపదేఽథ వా ॥10॥

శోధయేత్పంచభూతాని సంచిత్య సుషిరం తనౌ ।
చరణాంగుష్ఠయోర్వ్యగ్మాన్ సుషిరాంతాన్ బహిః స్మరేత్ ॥11॥

భోగ్యములగు కర్మల ఉపభోగమునకు కూర్మముద్రను ప్రదర్శించి, ద్వాదశదళహృదయపద్మమున తన ఆత్మను ధ్యానించాలి. లేదా తన శరీరమునందలి పంచభూతములను ధ్యానించి కాలివేలి నుండి శిరసు వరకు లోపలా వెలుపలా వ్యాపించివున్న చైతన్యమును ఈ క్రిందివిధముగ స్మరించాలి.

శక్తిం హృద్వ్యాపినీం పశ్చాద్ధకారే పావకప్రభే ।
రంధ్రమధ్యే స్థితిం కృత్వా ప్రాణరోధం హి చింతకః ॥12॥

నివేశయేద్రేచకాంతే ఫడంతేనాథ తేన చ ।
హృత్కంఠతాలుభ్రూమధ్య బ్రహ్మరంధ్రే విభిద్య చ ॥13॥

గ్రంథీన్నిర్భిద్య హుంకారం మూర్ధ్ని విన్యస్య జీవనమ్ ।
సంపుటం హృదయేనాథ పూరకాహితచేతనమ్ ॥14॥

హూం శిఖోపరి విన్యస్య శుద్ధం బింద్వాత్మకం స్మరేత్ ।
కృత్వాథ కుంభకం శంభావేకోద్ఘాతేన యోజయేత్ ॥15॥

సాధకుడు అంతటా వ్యాపించివున్న అగ్నిసమానమైన కుండలినీశక్తిని మూలాధారము నుండి లేపి హృదయ రంధ్రమున చేర్చి కుంభకప్రాణాయామము చేసి మరలా రేచకమును చేసిన తరువాత 'హుం ఫట్' అను ఫడంత

మంత్రమునుచ్చరించుచు క్రమముగ ఉత్తరోత్తర హృదయ, కంఠ, తాలు, భ్రూమధ్య, బ్రహ్మరంధ్రగ్రంథులను ఛేదించుకుని వచ్చిన హుంకారము (హుంకారరూపజీవుని)ను బ్రహ్మరంధ్రమున స్థాపించాలి. హృదయము నందున్న 'హూం' బీజముతో సంపుటీకరించిన జీవునిలో పూరకప్రాణాయామము ద్వారా చైతన్యము జాగృతము చేయబడవలెను. శిఖకు పైభాగమున 'హుం'ను న్యాసము చేసి, శుద్ధబిందురూప జీవుని భావించాలి. తరువాత కుంభకము చేసి ఏకమాత్రచైతన్యరూపుడగు జీవుని శివునిలో ఐక్యం చేయాలి.

రేచకేన బీజవృత్త్యా శివే లీలోఽథ శోధయేత్ ।
ప్రతిలోమం స్వదేహే తు బింద్వంతం తత్ర బిందుకమ్ ॥16॥

లయం నీత్వా మహీవాతౌ జలవహ్నీ పరస్పరమ్ ।
ద్వౌ ద్వౌ సాధ్యౌ తథాఽఽకాశమవిరోధేన తచ్ఛృణు ॥17॥

ఇట్లు శివునిలో లీనుడైన సాధకుడు (జీవుడు) సబీజరేచక ప్రాణాయామముతో శరీరమునందలి భూతముల శోధనము చేయాలి. తన శరీరమునందు విలోమక్రమమున పాదము నుండి బిందువు వరకు వున్న అన్ని తత్త్వములను చింతన చేయాలి. బిందురూపజీవుని బింద్వంతము నందు లీనము చేసి పృథివీవాయువులను నీరు నిప్పులను (పరస్పర విరుద్ధములయిన రెండు రెండు భూతములను) ఒక దానితో ఒకటి విలీనం చేయాలి. ఆకాశమునకు మిగిలిన ఏ భూతముతోను విరోధము వుండదు. ఈ భూతశుద్ధికి (సృష్టికి) సంబంధించిన వివరములను వినుము.

పార్థివం మండలం పీతం కఠినం వజ్రలాంఛితమ్ ।
హౌమిత్యాత్మీయబీజేన తన్నివృత్తికలామయమ్ ॥18॥

మండలాకారము నందున్న పృథివి (సువర్ణమువలె) పసుపు రంగులో వుండి వజ్ర సదృశమైన గట్టిదనముతో నుండును. ఇది 'హౌం' అను బీజాక్షరముతోపాటు 'నివృత్తి' అను కళను కలిగి వుండును.

పాదాదారభ్య మూర్ధాంతం విచింత్య చతురస్రకమ్ ।
ఉద్ఘాతపంచకేనైవ వాయుభూతం విచింతయేత్ ॥19॥

పాదములనుండి శిరస్సు వరకు గల శరీరమును చతురస్రకముగా భావించి, అయిదు సార్లు ఉద్ఘాత (ప్రాణాయామ)మును చేసి వాయుతత్త్వమును చింతన చేయాలి.

అర్ధచంద్రం ద్రవం సౌమ్యం శుభ్రమంభోజలాంఛితమ్ ।
హ్రీమత్యనేన బీజేన ప్రతిష్ఠారూపతాం గతమ్ ॥20॥

జలస్వరూపము అర్ధచంద్రాకారముగను, ద్రవరూపముగను వుండి స్వచ్ఛమైన పద్మమును లాంఛనముగా గలిగి లోకమున 'హ్రీం' అను బీజాక్షరము చేత ప్రసిద్ధి పొందియున్నది.

సంయుక్తం రామమంత్రేణ పురుషాంతమకారణమ్ ।
అర్ఘ్యం చతుర్భిరుద్ఘాతైర్వహ్నిభూతం విశోధయేత్ ॥21॥

ఆగ్నేయం మండలం త్ర్యస్రం రక్తం స్వస్తికలాంఛితమ్ ।
హూమిత్యనేన బీజేన విద్యారూపం విభావయేత్ ॥22॥

ఘోరాణుత్రిభిరుద్ఘాతైర్జలభూతం విశోధయేత్ ।
షడస్రం మండలం వాయోర్బిందుభిః షడ్భిరంకితమ్ ॥23॥

కృష్ణం హెూమితి బీజేన జాతం శాంతికలామయమ్ ।
సంచింత్యోద్ఘాతయుగ్మేన పృథ్వీభూతం విశోధయేత్ ॥24॥

పురుషాంతము, అకారణము అయిన రామమంత్రముతో కలిసిన అగ్నితత్త్వమును నాలుగు ప్రాణాయామములు చేసి శోధించాలి. ఆగ్నేయమండలము ముక్కోణమును కలిగి వుండి, ఎర్రని వర్ణములో స్వస్తికలాంఛనమును కలిగివుండును. అది 'హూం' అను బీజాక్షరముతో అభివ్యక్తమై జ్ఞాన(విద్యా)రూపమున ప్రకాశించుచుండును. దీని మంత్రము అఘోరమంత్రము. ఇది మూడు గుణములతో కూడిన జలభూతము. ఈ విధంగా అగ్నితత్త్వమును శోధించాలి. వాయుతత్త్వము షట్కోణాకారములో వుండి ఆరు బిందువులతో చిహ్నితమై వుండును. నల్లని రంగును కలిగి 'హెూం' అను బీజముతో అభివ్యక్తము చేయబడి 'శాంతికళ'తో కూడి రెండుగుణములతో కూడిన పృథివీ భూతముతో కూడిన వాయుతత్త్వమును శోధించాలి.

నమో బిందుమయం వృత్తం బిందుశక్తివిభూషితమ్ ।
వ్యోమాకారం సువృత్తం చ శుద్ధస్ఫటికనిర్మలమ్ ॥25॥

హౌంకారేణ ఫడంతేన శాంత్యతీతకలామయమ్ ।
సంచింత్యోద్ఘాతయుగ్మేన పృథ్వీభూతం విశోధయేత్ ॥26॥

ఆకాశము వ్యోమాకారము. బిందుశక్తి సమన్వితము. వృత్తాకారములో వుండును. శరీరమున భ్రూమధ్యము మొదలు బ్రహ్మరంధ్రము వరకు ఆకాశస్థానము శుద్ధస్ఫటికకాంతితో ప్రకాశించును. 'హౌం ఫట్' అను బీజాక్షరమును కలిగి ఫడంతముతో ఉచ్చరించబడి 'శాంత్యతీత' కళను కలిగివుండును. ఇటువంటి ఆకాశభూతమును ఉద్ఘాతద్వయము చేసి శోధించాలి.

ఆప్యాయేత్తతః సర్వం మూలేనామృతవర్షిణా ।
ఆధారాఖ్యా(ఖ్య)మనంతం చ ధర్మజ్ఞానాదిపంకజమ్ ॥27॥

తరువాత అమృతవర్షిణి మూలమంత్రముతో పరిపుష్టము చేయాలి. ఆధార, అనంత, ధర్మ, జ్ఞానమను నాలుగు శక్తులను నాలుగు దిక్కులందు భావించి పూజించాలి.

హృదాఽసనమిదం ధ్యాత్వా మూర్తిమావాహయేత్తతః ।
సృష్ట్వా శివమయం తస్యామాత్మానం ద్వాదశాంతతః ॥28॥

తన హృదయమునే ఆసనమను భావనచేసి ధ్యానముతో శివమూర్తిని ఆవాహనం చేయాలి. శివమయమైన ఆ ఆసనమును పంద్రెండు దళముల తామరపూవుగా భావించాలి.

అథ తాం శక్తిమంత్రేణ వౌషడంతేన సర్వతః ।
దివ్యామృతేన సంప్లావ్య కుర్వీత సకలీకృతమ్ ॥29॥

తరువాత ఆ శివమూర్తినివౌషడంతమంత్రముచే దివ్యామృతమునందు లీనమయినదిగా భావించి సకలీకరణము చేయాలి.

హృదయాదికరాంతేషు కనిష్ఠాద్యంగులీషు చ ।
హృదాదిమంత్రవిన్యాసః సకలీకరణం మతమ్ ॥30॥

అభీష్టదేవతకు ఆయామంత్రముతో హృదయము నుండి హస్తముల వరకు, కనిష్ఠికాది వ్రేళ్ళయందు చేయు హృదయన్యాసము, కరన్యాసము, అంగన్యాసములను సకలీకరణము అనబడినది.

అస్త్రేణ(ణాఽ ఽ)రక్ష్య ప్రాకారం తనుత్రేణాథ తద్బహిః ।
శక్తిజాలమధశ్చోర్ధ్వం మహాముద్రాం ప్రదర్శయేత్ ॥31॥

హుం ఫట్ అను అస్త్రమంత్రముతో తనకు రక్షగా లోపలా వెలుపలా, క్రిందా పైనా (అన్ని వైపులా) ఒక ప్రాకారమును భావనచేసి, శక్తిజాలమును విస్తరింపజేయుటకు మహాముద్రను ప్రదర్శించాలి.

ఆపాదమస్తకం యావద్భావపుష్పైః శివం హృది ।
పద్మే యజేత్పూరకేణ ఆకృష్టామృతసద్భృతైః ॥32॥

శివమంత్రైర్నాభికుండే తర్పయేత శివానలమ్ ।
లలాటే బిందురూపం చ చింతయేచ్ఛుభవిగ్రహమ్ ॥33॥

హృదయకమలమునందున్న శివుని ఆపాదమస్తకము, భావపుష్పములతో, పూరక ప్రాణాయామముతో పూజించవలెను. శివమంత్రముల నుచ్చరించుచు నాభికుండమునందు శివరూపాగ్నిని రగిల్చి దానిని సంతృప్తుని చేయవలెను. లలాటమున శివుని బిందురూపమైన మంగళమయవిగ్రహమును భావించుకోవాలి.

ఏకం స్వర్ణాదిపాత్రాణాం పాత్రమస్త్రాంబుశోధితమ్ ।
బిందుప్రసూతపీయూషరూపతోయాక్షతాదినా ॥34॥

స్వర్ణాది పాత్రలలో నేదో ఒకదానిని అర్ఘ్య నిమిత్తము తీసుకొని, దానిని అస్త్రమంత్రము నుచ్చరించుచు శుభ్రము చేయవలెను. తరువాత బిందురూపమైన శివుని నుండి అమృతము ఆవిర్భవించినట్లు భావించి, ఆ పాత్రలను అక్షతాదులతో నింపాలి.

హృదాపూర్య షడంగేన పూజయిత్వాఽభిమంత్రయేత్ ।
సంరక్ష్య హేతిమంత్రేణ కవచేనావగుంఠయేత్ ॥35॥

దానికి షడంగపూజ చేసి దేవతామూలమంత్రముతో అభిమంత్రించవలెను. 'హేతి' (అను రక్ష) మంత్రముతో దానిని రక్ష చేసి కవచబీజ(హుమ్)ముచే దానిని కప్పవలెను.

రచయిత్వార్ఘ్యమష్టాంగం సేచయేద్ధేనుముద్రయా ।
అభిషించేదథాత్మానం మూర్ధ్ని తత్తోయబిందునా ॥36॥

ఈ విధంగా అష్టాంగార్ఘ్యమును తయారుచేసి ధేనుముద్ర ప్రదర్శించి అమృతీకరణముచేసి ఆ జలమును తమ తమ శిరస్సులపై చల్లుకోవాలి.

తత్రస్థం యాగసంభారం ప్రోక్షయేస్త్రవారిణా ।
ఆభిమంత్ర్య హృదా పిండైస్తనుత్రాణేన వేష్టయేత్ ॥37॥

అటులనే పూజాసామగ్రిపైనను అస్త్రమంత్రము నుచ్చరించుచు నీటిని చల్లవలెను. హృదయమంత్రంతో అభిమంత్రించి 'హుమ్' బీజాక్షరముచే దానిని అచ్ఛాదనము చేయాలి.

దర్శయిత్వామృతాం ముద్రాం దత్త్వా నిజాసనే ।
విధాయ తిలకం మూర్ధ్ని పుష్పం మూలేన యోజయేత్ ॥38॥

అమృత(ధేను)ముద్రను ప్రదర్శించి, తన ఆసనముపై పుష్పము నుంచి, లలాటముపై తిలకమును ధరించి, దేవతకు మూలమంత్రంతో పుష్పములను అర్పించాలి.

స్నానే దేవార్చనే హోమే భోజనే యాగయోగయోః ।
ఆవశ్యకే జపే ధీరః సదా వాచంయమో భవేత్ ॥39॥

సాధకుడు స్నానము, దేవతాపూజ, హోమము, భోజనము, యజ్ఞానుష్ఠానము, యోగము, సాధన ఆవశ్యకములైన జపసమయములందు మౌనముగా వుండాలి.

నాదాంతోచ్చారణాన్మంత్రం శోధయిత్వా సుసంస్కృతామ్ ।
పూజామభ్యర్చ్య గాయత్ర్యా సామాన్యార్ఘ్యముపాహరేత్ ॥40॥

మంత్రమును నాదోచ్చారణ(ఓంకార)మును చేయుట ద్వారా పవిత్రీకరించాలి. తరువాతనే పూజ నారంభించాలి. (మూల)గాయత్రీమంత్రముతో సామానార్ఘ్యమును దేవతకు సమర్పించాలి.

బ్రహ్మపంచకమావర్త్య మాల్యమాదాయ లింగతః ।
ఐశాన్యాం దిశి చండాయ హృదయేన నివేదయేత్ ॥41॥

(పంచగవ్యములు, కుశోదకములతో చేసిన) బ్రహ్మపంచకమును సిద్ధము చేసుకొని, సాధకుడు శివలింగముపై నున్న పుష్పనిర్మాల్యమును తీసుకొని ఈశాన్యమునందున్న చండునకు హృదయమంత్రముతో సమర్పించాలి.

ప్రక్షాల్య పిండికాలింగే అస్త్రతోయే తతో హృదా ।
అర్ఘ్యపాత్రాంబునా సించేదితి లింగవిశోధనమ్ ॥42॥

బ్రహ్మపంచకముతో పిండికాశివలింగమునకు స్నానము చేయించి, హృదయమంత్రమునుచ్చరించుచు అర్ఘ్యపాత్రము నందలి జలముతో శివలింగమునకు శోధన చేయాలి. ఇది లింగశోధనవిధానము.

ఆత్మద్రవ్యమంత్రలింగశుద్ధౌ సర్వాన్సురాన్యజేత్ ।
వాయవ్యే గణపతయే హాం గురుభ్యోఽర్చయేచ్ఛివే ॥43॥

ఆధారశక్తిమంకురనిభాం కూర్మశిలాస్థితామ్ ।
యజేద్బ్రహ్మశిలారూఢం శివస్యానంతమాసనమ్ ॥44॥

ఇట్లు ఆత్మశుద్ధి, ద్రవ్యశుద్ధి, మంత్రశుద్ధి, లింగశుద్ధులు చేసిన పిదప సమస్త దేవతలను పూజించాలి. వాయవ్యమున గణపతిని, ఈశాన్యమున (హాం) గురువులను పూజించవలెను. కూర్మశిలపై అంకురరూపమున నున్న ఆధారశక్తిని, బ్రహ్మశిల నధిరోహించిన శివుని ఆసనమైన అనంతుని పూజించాలి.

విచిత్రకేసరి ప్రఖ్యానన్యోన్యం పృష్ఠదర్శినః ।
కృతత్రేతాదిరూపేణ శివస్యాఽఽసనపాదుకామ్ ॥45॥

శివుని సింహాసనముగా వుండు మంచమునకు నాలుగు కోళ్ళు వుండును. అవి సింహాకారములో విచిత్రముగా వుండును. అవి మండలాకారమున ఒక దాని పృష్టమును మరియొకటి చూచుచున్నట్లు వుండును. ఇవి కృత, త్రేతా, ద్వాపర, కలియుగములకు ప్రతీకలు. వీటిని వరుసగా పూజించాలి.

ధర్మం జ్ఞానం చ వైరాగ్యమైశ్వర్యం చాగ్నిదిఙ్ముఖాన్ ।
కర్పూరకుంకమస్వర్ణకజ్జలాభాన్యజేత్క్రమాత్ ॥46॥

కర్పూర, కుంకుమ, సువర్ణ, కజ్జల (కాటక) కాంతులతో ప్రకాశించు ధర్మ, జ్ఞాన, వైరాగ్య, ఐశ్వర్యములను ఆగ్నేయాది నాలుగు విదిక్కులలో క్రమముగ పూజించాలి.

పద్మం చ కర్ణికామధ్యే పూర్వాదౌ మధ్యతో నవ ।
వరదాభయహస్తాశ్చ శక్తయో ధృతచామరాః ॥47॥

వామా జ్యేష్ఠా చ రౌద్రీ చ కాలీ కలవికారిణీ ।
బలవికార (రి) ణీ పూజ్యా బలప్రమథినీ క్రమాత్ ॥48॥

హాం సర్వభూతదమనీ కేసరాగ్రే మనోన్మనీ ।
క్షిత్యాదిశుద్ధవిద్యాం తు తత్త్వవ్యాపకమాసనమ్ ॥49॥

ఆసనముపై నున్న అష్టదళపద్మముయొక్క ఎనిమిది దళములందు పూర్వాది ఎనిమిది దిక్కులను నడుమ నున్న కర్ణికతో కలిపి మొత్తం తొమ్మిది దళములందు, వామా, జ్యేష్ఠా, రౌద్రీ, కాళీ, కలవికారిణీ, బలవికారిణీ, బలప్రమథినీ, సర్వభూతదమనీ, అను ఎనిమిది శక్తులను వరుసగా పూజించాలి. ప్రకాశించు శివుని స్థాపించవలెను. కర్ణికా మధ్యభాగమున మనోన్మనీ అను శక్తిని పూజించవలెను. ఈ తొమ్మిది మంది శక్తుల క్రింది చేతులలో వరదాభయముద్రలను కలిగి వుండి, పై రెండు చేతులలో చామరములను ధరించి వుండాలి. తరువాత పృథివ్యాద్యష్టమూర్తులను, విశుద్ధ విద్యాదేహములను భావించుచు పూజించాలి. తరువాత శుద్ధవిద్యను, తత్త్వ వ్యాపకమైన ఆసనమును పూజించాలి.

న్యసేత్సింహాసనే దేవం శుక్లం పంచముఖం విభుమ్ ।
దశబాహుం చ ఖండేందుం దధానం దక్షిణైః కరైః ॥50॥

శక్త్యృష్టిశూలఖట్వాంగవరదం వామకైః కరైః ।
డమరుం బీజపూరం చ నీలాబ్జం సూత్రముత్పలమ్ ॥51॥

ఆ సింహాసనముపై తెల్లని వర్ణముగలవాడు, సర్వవ్యాపకుడు, అయిదు ముఖములతో శిరస్సుపై చంద్ర కళను ధరించి, పది చేతులను గలిగిన మహాదేవుని ప్రతిష్ఠించవలెను. కుడివైపు నున్న అయిదు చేతులలో శక్తి, ఋష్టి, శూల, ఖట్వాంగములను ఆయుధములను, వరదముద్రను పట్టివుండాలి. ఎడమవైపు నున్న అయిదు చేతులలో డమరుకము, బీజపూరకము, నీలాబ్జము, అక్షసూత్రము, ఉత్పలములను ధరించివుండాలి.

ద్వాత్రింశల్లక్షణోపేతాం శైవీం మూర్తిం తు మధ్యతః ।
హాం హం హాం శివమూర్తయే స్వప్రకాశం శివం స్మరన్ ॥52॥

ఆ శివునిమూర్తి ముప్పదిరెండు లక్షణములతో ప్రకాశించుచున్నదిగా భావించి, శివస్మరణ చేయుచు 'ఓం హాం హాం హాం శివమూర్తయే నమః' అను మంత్రము నుచ్చరించుచు నమస్కరించవలెను.

బ్రహ్మాదికారణత్యాగమంత్రం నీత్వా శివాస్పదమ్ ।
తతో లలాటమధ్యస్థం స్ఫురత్తారాప్రతిప్రభమ్ ॥53॥

షడంగేన సమాకీర్ణం బిందురూపం పరం శివమ్ ।
పుష్పాంజలిగతం ధ్యాత్వా లక్ష్య మూర్తౌ నివేశయేత్ ॥54॥

బ్రహ్మాది కారణత్యాగపూర్వకముగ మంత్రమును శివునియందు ప్రతిష్ఠ చేయవలెను. లలాట మధ్యభాగమున చంద్రునివలె ప్రకాశించు బిందురూప పరమశివుడు హృదయాది షడంగసంయుక్తుడై పుష్పాంజలిలోనికి దిగి వచ్చినట్టు భావన చేసి అతనిని ప్రతిష్ఠించనున్న మూర్తియందు ప్రవేశింపచేయాలి.

ఓం హాం హౌం శివాయ నమః ఆవాహన్యా హృదా తతః ।
ఆవాహ్య (హ్యా) స్థాప్య స్థాపన్యా సన్నిధాయాంతికం శివమ్ ॥55॥

నిరోధయేన్నిష్ఠురయా కాలకాంత్యా ఫడంతతః ।
విఘ్నానుత్సార్య ముష్టాథ లింగముద్రాం నమస్కృతిమ్ ॥56॥

హృదాఽవగుంఠయేత్పశ్చాదావాహః సంముఖో తతః ।
నివేశనం స్థాపనం స్యాత్సన్నిధానం తవాస్మి భోః ॥57॥

తరువాత ఆవాహనీముద్రతో 'ఓం హాం హౌం శివాయ నమః' అను మంత్రము నుచ్చరించుచు, మూర్తిపై శివుని ఆవాహనము చేయాలి. స్థాపనీముద్రతో, సన్నిధాపనీముద్రతో సన్నిహితుని చేసి, సన్నిరోధినీముద్రతో మూర్తిని కదలకుండునట్లుగా చేయాలి. "నిష్ఠురాయై కాలకాంత్యాయై ఫట్" అను మంత్రము నుచ్చరించుచు ఖడ్గముద్రతో

భయపెట్టుచు విఘ్నములను పారద్రోలవలెను. తరువాత లింగముద్రను చూపి నమస్కారము చేయవలెను. హృదయమంత్రముతో అవగుంఠనము చేయాలి. ఇష్టదేవతను తన కభిముఖముగ నున్నట్టు చేయుటయే ఆవాహనము. దేవతను అర్చావిగ్రహముపై కూర్చుండబెట్టుట స్థాపనము. 'ప్రభూ! నేను నీవాడను' అని పలుకుచు, భగవంతునితో సాన్నిహిత్యమును ఏర్పరుచుకొనుట సన్నిధాపనము.

ఆకర్మకాండపర్యంతం సన్నిధేయోఽపరిక్షయః ।
స్వభక్తేశ్చ ప్రకాశో యస్తద్భవేదవగుంఠనమ్ ॥58॥

శివస్థాపనమునకు సంబంధించిన కర్మకాండ అంతయు సమాప్తి నొందువరకు భగవత్సాన్నిధ్యము వుండునట్లు చూచుట నిరోధము. భక్తులు కానివారికి శివతత్త్వము తెలియకుండునట్లు చేయుట అవగుంఠనము.

సకలీకరణం కృత్వా మంత్రైః షడ్భిరథైకతామ్ ।
అంగానామంగినా సార్ధం విదధ్యాదమృతే కృతమ్ ॥59॥

చిచ్ఛక్తిహృదయం శంభోః శివ ఐశ్వర్యమష్టధా ।
శిఖా వశిత్వం చాభేద్యం తేజః కవచమైశ్వరమ్ ॥60॥

ప్రతాపో దుస్సహశ్చాస్త్రమంతరాయాపహారకమ్ ।
నమః స్వధా చ స్వాహా చ వౌషట్ చేతి యథాక్రమమ్ ॥61॥

హృత్పురఃసరముచ్చార్య పాద్యాదీని నివేదయేత్ ।
పాద్యం పాదాంబుజద్వంద్వే వక్త్రే స్వాచమనీయకమ్ ॥62॥

అర్ఘ్యం శిరసి దేవస్య దూర్వాపుష్పాక్షతాని చ ।
ఏవం సంస్కృత్య సంస్కారైర్దశభిః పరమేశ్వరమ్ ॥63॥

తరువాత 'హృదయాయ నమః' అను ఆరు మంత్రములతో ఆరు అవయవములకు న్యాసము చేయుట సకలీకరణ మనబడును. ఆయా అంగములను అంగితో పాటు మంత్రీకరణమొనర్చుటను అమృతీకరణ మనబడును. (ఆ అంగములీక్రింది విధముగా నుండును). శివుని యొక్క చిచ్ఛక్తియే అతని హృదయము. శివుని యొక్క ఎనిమిది విధములైన ఐశ్వర్యమే శిరస్సు, వశిత్వముఅతని శిఖా. అభేద్యమైన అతని తేజస్సే అతని కవచము. దుస్సహమైన అతని ప్రతాపమే సమస్త విఘ్నములను తొలగించు అతని అస్త్రము. వీటికి వరుసగా 'నమః, స్వధా, స్వాహా, వౌషట్' అను పదములను చేర్చి వుచ్చరించుచు పాద్యాదులను నివేదించవలెను. ఆరాధ్యదేవత యొక్క చరణారవిందముల యందు పాద్యమును, ముఖారవిందమున ఆచమనమును, అర్ఘ్యము. దూర్వాది పుష్పములను, అక్షతలను శిరస్సుపై వుంచుట. అను పదివిధములయిన సంస్కారములతో పరమేశ్వరుని పూజించాలి.

యజేత్పంచోపచారేణ విధినా కుసుమాదిభిః ।
అభ్యుక్ష్యోద్వర్త్య నిర్మృజ్య రాజికాలవణాదిభిః ॥64॥
అర్ఘోదబిందుపుష్పాద్యైర్గడ్డూకైః స్నాపయేచ్ఛనైః ।

ఈవిధముగా పరమేశ్వరుని పూజించి గంధపుష్పాది పంచోపచారములతో యధావిధిగ పూజించాలి. మొదట దేవతావిగ్రహమునకు ఉదకముచే అభిషేకము చేసి, రాజికాలవణాలతో ఉద్వర్తన మార్జనములు చేయాలి. తరువాత అర్ఘ్య జలబిందువులతో, పుష్పములు మొదలగు వాటితో మెల్ల మెల్లగా అర్చించాలి.

పయోదధిఘృతక్షౌద్రశర్కరాద్యైరనుక్రమాత్ ॥65॥

ఈశాదిమంత్రితైర్భుక్త్యై ముక్త్యై తేషాం విపర్యయః ।
తోయధూపాంతరైః సర్వైర్మూలేన స్నాపయేచ్ఛివమ్ ।
విరూక్ష్య యవచూర్ణేన యథేష్టం శీతలైర్జలైః ॥66॥

స్వశక్త్యా గంధతోయేన సంస్నాప్య శుచివాససా ॥67॥

నిర్మాజ్యార్ఘ్యం ప్రదద్యాచ్చ నోపరి భ్రామయేత్కరమ్ ।
న శూన్యమస్తకం లింగం పుష్పైః కుర్యాత్తతో దదేత్ ॥68॥

పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదారలతో వరుసగ (లేదా కలిపి) ఈశాది మంత్రములతో చేయు అభిషేకము సాధకులకు భుక్తిని, ముక్తిని కలుగ చేయును. వీటితోపాటు జలధూపములు కలిపి మూలమంత్రముతో శివునకు అభిషేకం చేయాలి. తరువాత యవపిండితో, జిడ్డు పోవునట్టు చేసి చల్లని నీటితో స్నానము చేయించాలి. తరువాత యథాశక్తి గంధోదకముతో స్నానము చేయించి శుభ్రమైన వస్త్రముతో విగ్రహమును బాగుగా తుడవవలెను. తరువాత అర్ఘ్యమును సమర్పించాలి. విగ్రహము యొక్క శిరస్సుకు పైభాగమున చేతిని కదల్చరాదు. శిరస్సును శూన్యముగా వుంచరాదు. పుష్పములతో అలంకరించాలి.

చందనాద్యైః సమాలభ్య పుష్పైః ప్రార్చ్య శివాణునా ।
ధూపభాజనమస్త్రేణ ప్రోక్ష్యాభ్యర్చ్య శివాణునా ॥69॥

అస్త్రేణ పూజితాం ఘంటాం చాదాయ గుగ్గులం దహేత్ ।
దద్యాదాచమనం పశ్చాత్సుధాభం హృదయాణునా ॥70॥

తరువాత చందనాద్యనులేపనములతో ఇతర ఉపచారములు సమర్పించి, శివమంత్రము నుచ్చరించుచు పుష్పములు సమర్పించి, ధూపమును చూపుచు, అస్త్రమంత్రముతో అర్చించుచు, ఘంటానాదము చేయుచు, గుగ్గల ధూపమును వేసి అమృతమధురమగు జలముతో ఆచమనము చేసి హృదయమంత్రముతో నమస్కరించాలి.

ఆరాత్రికం సముత్తార్య తథైవాఽఽచమయేత్పునః ।
ప్రణమ్యాదాయ దేవాజ్ఞాం భోగాంగాని ప్రపూజయేత్ ॥71॥

ఆ తరువాత ఆ రాత్రికముతో హారతినిచ్చి, ఆచమనమును సమర్పించి, నమస్కరించి, భగవంతుని అనుమతితో భోగాంగములను పూజించాలి.

హృదగ్నౌ చంద్రభం చైశే శివం చామీకరప్రభమ్ ।
శిఖాం రక్తాం చ నైర్ఋత్యే (తే) కృష్ణం చర్మ చ వాయవే ॥72॥

శివునకు ఆగ్నేయమున చంద్రకాంతి గలిగిన హృదయమును, ఈశాన్యమున సువర్ణకాంతి గల శిరస్సును, నైరృతియందు ఎఱ్ఱని శిఖను, వాయవ్యమున నల్లనిరంగు గల కవచమును పూజించాలి.

చతుర్వక్త్రం చతుర్బాహుం దలస్థాన్పూజయేదిమాన్ ।
దంష్ట్రాకరాలమప్యస్త్రం పూర్వాదౌ వజ్రసన్నిభమ్ ॥73॥

పద్మదళములందు చతుర్ముఖుడగు బ్రహ్మను, చతుర్బాహువైన విష్ణువును ఇతరదేవతలను ఉన్నట్టు భావన చేసి వారందరినీ పూజించాలి. పూర్వాది దిక్కులందు కోరలతో భయంకరములగు వజ్రతుల్యాద్యస్త్రములను పూజించాలి.

మూలే హౌం శివాయ నమః ఓం హూం హీం హౌం శిరశ్చ ।
హ్రూం శిఖా హైం వర్మ చాస్త్రం పరివారయుతాయ చ ॥74॥

శివాయ దద్యాత్పాదం చ ఆచామం చార్ఘ్యమేవ చ ।
గంధం పుష్పం ధూపదీపం నైవేద్యాచమనీయకమ్ ॥75॥

కరోద్వర్తానతాంబూలం ముఖవాసం చ దర్పణమ్ ।
శిరస్యారోప్య దేవస్య దూర్వాక్షతపవిత్రకమ్ ॥76॥

మూలమష్టశతం జప్త్వా హృదయేనాభిమంత్రితమ్ ।
చర్మణా వేష్టితం ఖడ్గరక్షితం కుశపుష్పకైః ॥77॥

అక్షతైర్ముద్రయా యుక్తం శివముద్భవసంజ్ఞయా ।
గుహ్యాతిగుహ్యగుప్త్యర్థం గృహాణాస్మత్కృతం జపమ్ ॥78॥

సిద్ధిర్భవతి మే యేన త్వత్ప్రసాదాత్త్వయి స్థితే ।

ఆతరువాత 'ఓం హౌం శివాయ నమః' అను మూలమంత్రము నుచ్చరించుచు, 'ఓం హాం హృదయాయ నమః', అను మంత్రముతో హృదయమునకు 'ఓం హం శిరసే స్వాహా' అను మంత్రములతో శిరస్సుకు, 'హూం శిఖాయై వషట్' అను మంత్రముతో శిఖకు 'హైం కవచాయ హుం' అను మంత్రముతో కవచమును, "హః అస్త్రాయ ఫట్" అను మంత్రముతో అస్త్రమును పూజించాలి. అటులనే పరివారసమేతుడగు ఈశ్వరునకు పాద్య, ఆచమన, అర్ఘ్య, గంధ, పుష్ప, దీప, ధూప, నైవేద్య, ఆచమనీయ, కరోద్వర్తన, తాంబూల, ముఖవాస, దర్పణములను సమర్పించాలి. తరువాత ఆ దేవదేవుని శిరస్సుపై పవిత్రములైన అక్షతల నుంచి, మూలమంత్రమును నూటఎనిమిది మారులు జపించి, హృదయముతో అభిమంత్రితమగు కవచముచే చుట్టబడిన అస్త్రముతో రక్షించబడిన అక్షత, కుశ, పుష్పములను సమర్పించి, ఉద్భవముద్రతో కూడిన ముద్రను ప్రదర్శించి, పరమేశ్వరుని, "ప్రభూ! గుహ్యాతిగుహ్యమగు రహస్యజ్ఞానమును, గుహ్యముగా నుంచుటకు మాచే చేసిన జపమును స్వీకరించుము. నీవు నీవై వుండ, నీ అనుగ్రహముచే నాకు సిద్ధి లభించుగాక" అని ప్రార్థించాలి.

భోగీ శ్లోకం పఠిత్వా తు దక్షహస్తేన శంభవే ॥79॥

మూలాణునాఽ ఽర్ఘ్యతోయేన వరహస్తే నివేదయేత్ ।
యత్కించత్కర్మహే దేవ సదా సుకృతదుష్కృతమ్ ॥80॥

తన్మే శివపదస్థస్య హూం క్షః క్షేపయ శంకర ।
శివో దాతా శివో భోక్తా శివః సర్వమిదం జగత్ ॥81॥

శివో జయతి సర్వత్ర యః శివః సోఽహమేవ చ ।
శ్లోకద్వయమధీత్యైవం జపం దేవాయ చార్పయేత్ ॥82॥

ప్రాపంచిక సుఖములందనురక్తుడైన సాధకుడు కుడి చేతిలో అర్ఘ్యోదకమును గ్రహించి దానిని భగవంతుని కుడి చేతిపై (వరముద్రతో కూడిన హస్తమునందు) విడుచుచు, శ్లోకమును పఠించుచు, ఇట్లు ప్రార్థించాలి.

'ఓ మహాదేవా! కల్యాణస్వరూపడవగు నిన్ను శరణు జొచ్చినాను. నేను తెలిసీ తెలియక చేసిన శుభా శుభకర్మలనన్నిటినీ తొలగింపుము. ఓం శంకరా! శివుడే దాత. శివుడే భోక్త. శివుడే ఈ సకలప్రపంచమంతటా వున్నాడు. ఆ శివునకు జయమగుగాక! అటువంటి శివుడనే నేను' ఈ రెండు శ్లోకముల చదువుచు చేసిన జపమును శివునకే సమర్పించాలి.

శివాంగానాం దశాంశం చ దత్త్వార్ఘ్యం స్తుతిమాచరేత్ ।
ప్రదక్షిణీకృత్య నమేచ్చాష్టాంగం చాష్టమూర్తయే ॥83॥

నత్వా ధ్యానాదిభిశ్చైవ యజేచ్చిత్రేఽనలాదిషు ॥84॥

పూర్వము చేసిన శివమంత్రజపములో దశాంశము మరలా జపించి, అర్ఘ్యము నిచ్చి భగవంతుని స్తుతించాలి. తరువాత అష్టమూర్తియగు శివునకు ప్రదక్షిణముచేసి సాష్టాంగ ప్రణామము చేయాలి. నమస్కరించి, శివ ధ్యానముచేయవలెను, శివునిపూజను చిత్రములయందుగాని, అగ్న్యాదులందు గాని చేయవచ్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శివపూజాదివిధికథనం నామ చతుస్సప్తతితమోఽధ్యాయః ॥74॥

అగ్నిమహాపురాణంలో శివపూజావిధికథనమనే డెబ్బై నాల్గవ అధ్యాయం సమాప్తం.

పంచ సప్తతితమోఽధ్యాయః – డెబ్బై అయిదవ అధ్యాయం

శివపూజాంగహోమవిధిః – శివపూజాంగహోమవిధి

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

అర్ఘపాత్రకరో యాయాదగ్న్యాగారం సుసంవృతః ।
యాగోపకరణం సర్వం దివ్యం దృష్ట్వా చ కల్పయేత్ ॥1॥

ఆచార్యుడు సుసంవృతుడై అర్ఘ్యపాత్రను చేతబట్టి అగ్నిశాలలోనికి ప్రవేశించి దివ్యములైన యజ్ఞమున కవసరమయిన సమస్త ఉపకరణములను దివ్యదృష్టిచే సమకూర్చుకొనవలెను.

ఉదఙ్ముఖం కుండమీక్షేత్ప్రోక్షణం తాడనం కుశైః ।
విదధ్యాదస్త్రమంత్రేణ వర్మణాఽభ్యుక్షణం మతమ్ ॥2॥

ఉత్తరాభిముఖుడై అగ్నికుండమును చూచి కుశలతో ప్రోక్షించి అస్త్రమంత్రము (ఫట్)తో తాడనము (మార్జనము) చేయవలెను. కవచమంత్రము (హుం)తో అభ్యుక్షణము చేయాలి.

ఖడ్గేన ఖాతముద్ధారం పూరణం సమతామపి ।
కుర్వీత వర్మణా సేకం కుట్టనం తు శరాణునా ॥3॥

పనిముట్టుతో నేలపై గోతిని త్రవ్వటం (భూకుట్టన), మట్టిని పైకి వేయటం, మళ్ళీదానిని సమంగా చేయటం వంటి కర్మలను కవచమంత్రమును అస్త్రమంత్రము నుచ్చరించుచు పూర్తి చేయాలి.

సమ్మార్జనం సమాలేపం కలారూపప్రకల్పనమ్ ।
త్రిసూత్రీపరిధానం చ వర్మణాఽభ్యర్చనం సదా ॥4॥

అలాగే సమ్మార్జన, సమాలేపన, కలారూపప్రకల్పన, త్రిసూత్రపరిధానము వంటి కర్మలను కూడా కవచమంత్రము నుచ్చరించుచు చేయాలి.

రేఖాత్రయముదక్కుర్యాదేకాం పూర్వాననామధః ।
కుశేన చ శివాస్త్రేణ యద్వా తాసాం విపర్యయః ॥5॥

కుండమునకు ఉత్తరమున మూడు రేఖలు గీయవలెను. ఓ రేఖను పూర్వాభిముఖముగా సాగి క్రిందికి వచ్చునట్టు గీయవలెను. ఆ రేఖలను కుశతో గాని శివాస్త్రము (త్రిశూలము)తో గాని గీయవలెను. లేదా ఆ రేఖలు పై చెప్పినదానికి విరుద్ధముగా నైనను చేయవచ్చును.

వజ్రీకరణమంత్రేణ హృదా దర్భైశ్చతుష్పథమ్ ।
అక్షపాత్రం తనుత్రేణాం విన్యసేద్విష్టరం హృదా ॥6॥

వజ్రీకరణమంత్రమును, హృన్మంత్రమును ఉచ్చరించుచు దర్భలతో నేలపై చతుష్పథమండలమును గీచి, కవచమంత్రముతో అక్షపాత్రను పట్టుకొని, హృదయమంత్రముతో దానిని మండలముపై నుంచి విష్టరమును కల్పించాలి.

హృదా వాగీశ్వరీం తత్ర ఈశమావాహ్య పూజయేత్ ।
వహ్నిం సదాశ్రయానీతం శుద్ధపాత్రోపరి స్థితమ్ ॥7॥

క్రవ్యాదాంశం పరిత్యజ్య వీక్షణాదివిశోధితమ్ ।
ఔదార్యం చైందవం మౌనమేకీకృత్యానలత్రయమ్ ॥8॥

ఓం హూం వహ్నిచైతన్యాయ వహ్నిబీజేన విన్యసేత్ ।
సంహితామంత్రితం వహ్నిం ధేనుముద్రామృతీకృతమ్ ॥9॥

రక్షితం హేతిమంత్రేణ కవచేనావగుంఠితమ్ ।
పూజితం త్రిః పరిభ్రామ్య కుండస్యోర్ధ్వం ప్రదక్షిణమ్ ॥10॥

శివబీజమితి ధ్యాత్వా వాగీశాగర్భగోచరే ।
వాగీశ్వరేణ దేవేన క్షిప్యమాణం విభావయేత్ ॥11॥

భూమిష్ఠజానుకో మంత్రీ హృదాऽऽత్మసమ్ముఖం క్షిపేత్ ।

హృదయమంత్రముతో వాగీశ్వరిని, ఈశుని ఆవాహనము చేసి పూజించవలెను. తరువాత సదాశ్రయము నుండి పరిశుద్ధమైనపాత్రలో తెచ్చిన అగ్నిని 'క్రవ్యాదమగ్నిం ప్రహిణోమి దురాట్' అను మంత్రము పఠించుచు క్రవ్యాదంశమైన అగ్నికణములను తొలగించి, వీక్షణములతో ఔదార్య, ఐందన, భౌత అను మూడగ్నులను ఒక్కటి చేసి 'ఓం హూం వహ్ని చైతన్యాయ నమః' అని మంత్రమునుచ్చరించి, వహ్నిబీజము (రం)ను స్థాపించాలి. సంహితామంత్రముతో అభిమంత్రితము, ధేనుముద్రాప్రదర్శనముతో అమృతీకరణముతో సంస్కరించబడి, అస్త్రమంత్రముతో సురక్షితము చేయబడి, కవచమంత్రముతో అవకుంఠితమై చక్కగా పూజించబడిన అగ్నికుండము చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి, "ఇది శివబీజము" అని ధ్యానములో భావించి వాగీశ్వరదేవునిచే వాగీశగర్భమున గోచరించినదిగా భావించబడిన అగ్నిని ధ్యానించి, ఆచార్యుడు మోకాళ్ళను భూమిపై ఆనించి నమస్కారపూర్వకముగా ఆ అగ్నిని తన ఎదుటనున్న కుండమునందు స్థాపించాలి.

తతోऽన్తః స్థితబీజస్య నాభిదేశే సమూహనమ్ ॥12॥

సంభృతిం పరిధానస్య సౌచాచమనం హృదా ।
గర్భాగ్నేః పూజనం కృత్వా తద్రక్షార్థం శరాణునా ॥13॥

బధ్నీయాద్గర్భజం దేవ్యాః కంకణం పాణిపల్లవే ।
గర్భాధానాయ సంపూజ్య సద్యోజాతేన పావకమ్ ॥14॥

తతో హృదయమంత్రేణ జుహుయాదాహుతిత్రయమ్ ।

తరువాత ఏ కుండమునందు బీజరూపాగ్నిధ్యానము చేయబడినదో దాని నాభిదేశము నందు కుశలచే పరిసంవహనము చేయాలి. పరిధానసంభారము, శౌచమాచమనము, నమస్కారము చేసి హృదయమంత్రముతో గర్భాగ్నిని పూజించి, ఆ గర్భజాగ్ని రక్షణమునకై అస్త్రమంత్రముతో వాగీశ్వరీదేవి పాణిపల్లవమునకు రక్షాకంకణమును కట్టినట్టు భావించాలి. సద్యోజాతమంత్రముతో గర్భాధానము కొరకై అగ్నిపూజ చేసి హృదయమంత్రముతో మూడు ఆహుతుల నీయవలెను.

పుంసవనాయ వామేన తృతీయే మాసి పూజయేత్ ॥15॥

ఆహుతిత్రితయం దద్యాచ్ఛిరసాఽంబుకణాన్వితమ్ ।

మూడవమాసమున జరుగు పుంసవనసంస్కారమును భావన చేసి, దాని సిద్ధికై వామదేవమంత్రముతో అగ్నిని పూజించి 'శిరసే స్వాహా' అని పలుకుచు మూడు ఆహుతులను సమర్పించి అగ్నిపై జలబిందువులను చల్లాలి.

సీమంతోన్నయనం షష్ఠే మాసి సంపూజ్య రూపిణా ॥16॥

జుహుయాదాహుతీస్తిస్రః శిఖయా శిఖయైవ తు ।
వక్త్రాంగకల్పనాం కుర్యాద్వక్త్రోద్ఘాటననిష్కృతీ ॥17॥

ఆరవమాసమున జరుగు సీమంతోన్నయనసంస్కారమును భావనచేసి తత్సిద్ధికై అఘోరమంత్రముతో అగ్నిని పూజించి, 'శిఖాయై వషట్' అని ఉచ్చరించుచు మూడు హోమములు చేసి, ముఖాద్యంగకల్పనము చేసి ముఖోద్ఘాటనమును చేయాలి.

జాతకర్మనృకర్మభ్యాం దశమే మాసి పూర్వవత్ ।
వహ్నిం సంధుక్ష్య దర్భాద్యైః స్నానం గర్భమలాపహమ్ ॥18॥

సువర్ణబంధనం దేవ్యా కృతం ధ్యాత్వా హృదార్చయేత్ ।
సద్యః సూతకనాశాయ ప్రోక్షయేదస్త్రవారిణా ॥19॥

పదవమాసమున జరుగు జాతకర్మ, నరకర్మలను భావించుచు, తత్పురుషమంత్రముతో దర్భాదులతో అగ్నిని పూజించి జ్వలింపచేసి గర్భమలములను తొలగించుటకు స్నానము చేయించి, దేవీహస్తమునకు సువర్ణబంధనము చేసినట్లు భావించి, హృదయమంత్రముతో పూజించాలి. వెంటనే సూతకనాశనమునకు అస్త్రమంత్రముతో అభిమంత్రించిన జలముతో అభిషేకము చేయాలి.

కుండం తు బహిరస్త్రేణ తాడయేద్వర్మణోత్ క్షిపేత్ ।
అస్త్రేణోత్తరపూర్వాగ్రాన్ మేఖలాసు బహిః కుశాన్ ॥20॥

ఆస్థాప్య స్థాపయేత్తేషు హృదా పరిధివిస్తరమ్ ।

కుండమును బయటనుండి అస్త్రమంత్రము నుచ్చరించుచు కుశలతో మార్జనము చేసి, 'హుం' అని పలుకుచు నీటితో తడపవలెను. కుండము వెలుపల నున్న మేఖలలపై అస్త్రమంత్రముతో ఉత్తర దక్షిణ దిక్కులందు

పూర్వాగ్రముగాను పూర్వ పశ్చిమములందు ఉత్తరాగ్రముగాను కుశలను పరచవలెను. వాటిపై హృదయమంత్రముతో పరిధివిష్ఠరమును స్థాపించాలి.

వక్త్రాణామస్త్రమంత్రేణ తతో నాలాపనుత్తయే ॥21॥

సమిధః పంచ హోతవ్యాః ప్రాంతే మూలే ఘృతాప్లుతాః ।
బ్రహ్మాణం శంకరం విష్ణుమనంతం చ హృదార్చయేత్ ॥22॥

తరువాత సద్యోజాతాది ముఖపంచకమునకు సంబంధించిన మంత్రములను, అస్త్రమంత్రమును పఠించుచు నాలచ్ఛేదనమునకై అయిదు సమిధల మూలములను ఘృతము నందు ముంచి హోమం చేయాలి. తరువాత బ్రహ్మ విష్ణు, మహేశ, అనంతులను హృదయమంత్రముచే పూజించాలి.

దూర్వాక్షతైశ్చ పర్జన్యం పరిధిస్థానను క్రమాత్ ।
ఇంద్రాదీశానపర్జన్యాన్విష్టరస్థానను క్రమాత్ ॥23॥

అగ్నేరభిముఖీభూతాన్ నిజదిక్షు హృదార్చయేత్ ।
నివార్య విఘ్నసంఘాతబాలకం పాలయిష్యథ ॥24॥

శైవీమాజ్ఞామిమాం తేషాం శ్రావయేత్తదనంతరమ్ ।

కుండమునకు నలువైపులా పరిచిన ఎనిమిది ఆసనములపై పూర్వాది దిక్కులందు వరుసగ ఇంద్రాది దిక్పాలకులను ఆవాహనము చేసి, వారందరు అగ్నికభిముఖులుగానున్నట్టు భావనచేసి, వారినామములకు 'నమః' పదమును చేర్చుచు పూజించాలి. "ఓ దేవతలారా! మీరందరూ విఘ్నములు తొలగించి ఈ అగ్నిబాలకుని సంరక్షించుదురు గాక!" అను శివుని ఆజ్ఞను వారికి వినిపింపచేయాలి.

గృహీత్వా సుక్రువావూర్ధ్వవదనాధోముఖౌ క్రమాత్ ॥25॥

ప్రతాప్యాగ్నౌ త్రిధా దర్భమూలమధ్యాగ్రకైః స్పృశేత్ ।
కుశస్పృష్టప్రదేశేషు ఆయుర్విద్యాశివాత్మకమ్ ॥26॥

క్రమాత్తత్త్వత్రయం న్యస్య హాం హీం హూం సంరవైః క్రమాత్ ।
స్రుచి శక్తిం స్రువే శంభుం విన్యస్య హృదయాణునా ॥27॥

త్రిసూత్రీవేష్టితగ్రీవౌ పూజితౌ కుసుమాదిభిః ।
కుశానాముపరిష్టాత్తౌ స్థాపయిత్వా స్వదక్షిణే ॥28॥

తరువాత స్రుక్ స్రువములను ఊర్ధ్వముఖములు గాను, అధోముఖములు గాను పట్టుకొని వరుసగ మూడు సార్లు అగ్నిపై వేడిచేయాలి. కుశముల మూల, మధ్య, అగ్రభాగములతో వాటిని స్పృశించవలెను. అట్లు కుశములతో తాకిన ప్రదేశములందు వరుసగ ఆయుస్తత్త్వమును, విద్యాతత్త్వమును, శివతత్త్వములను న్యాసము చేసి, 'హాం, హీం, హూం' అను మంత్రములను వరుసగా నుచ్చరించాలి. (ఓం హాం ఆయుర్ తత్త్వాయ నమః, ఓం హీం విద్యాతత్త్వాయ నమః, ఓం హూం శివతత్త్వాయ నమః అనునవి న్యాసమంత్రములు). తరువాత 'శక్త్యై

నమః' 'శివాయ నమః', అను మంత్రములతో స్రుక్కు, స్రువములపై శివశక్తిని న్యాసము చేసి, మూడు పేటల రక్షా సూత్రమును వాటి కంఠభాగములందు అలంకరించాలి. వాటిని పుష్పములతో పూజించి కుడివైపున వున్న కుశములపై వుంచాలి.

గవ్యమాజ్యం సమాదాయ వీక్షణాదివిశోధితమ్ ।
స్వకాం బ్రహ్మమయీం మూర్తిం సంచింత్యాదాయ తద్ఘృతమ్ ॥29॥

కుండస్యోర్ధ్వం హృదావర్త్య భ్రామయిత్వాఽగ్నిగోచరే ।
పునర్విష్ణుమయీం ధ్యాత్వా ఘృతమీశానమగోచరే ॥30॥

ధృత్వాదాయ కుశాగ్రేణ స్వాహాంతం శిరసాఽణునా ।
జుహుయాద్విష్ణవే బిందుం రుద్రరూపమనంతరమ్ ॥31॥

భావయన్నిజమాత్మానం నాభౌ ధృత్వా ప్లవేత్తతః ।

గోఘృతమును చూపులతో పవిత్రీకరించి, 'తాను బ్రహ్మస్వరూపుడ'నని భావన చేయుచు, ఘృతపాత్రను హృదయమంత్రముతో అగ్నికుండముపై ఆగ్నేయదిక్కున త్రిప్పి, మరల 'నేను విష్ణు స్వరూపుడ'నని భావన చేయుచు, ఘృతమును హృదయమంత్రముతో అగ్నికుండపు ఈశాన్య దిక్కునందుంచి, కుశల మొదళ్ళను ఘృతమునందు ముంచి 'శిరసే స్వాహా' 'విష్ణవే స్వాహా' అను మంత్రములతో ఘృతబిందువులతో విష్ణువునకు హోమం చేయాలి. తరువాత 'నేను రుద్రరూపుడ'నని భావన చేయుచు ఘృతమును కుండముయొక్క నాభిభాగము నందు ఆప్లావనము చేయాలి.

ప్రాదేశమాత్రదర్భాభ్యామంగుష్ఠానామికాగ్రకైః ॥32॥

ఘృతాభ్యాం సమ్ముఖం వహ్నేరస్త్రేణాఽఽప్లవమాచరేత్ ।
హృదాఽఽత్మసమ్ముఖం తద్వత్కుర్యాత్సంప్లవనం తతః ॥33॥

హృదాలబ్ధదగ్ధదర్భం శస్త్రక్షేపాత్పవిత్రయేత్ ।
దీప్తేనాపరదర్భేణ నీరాజ్యాన్యేన దీపయేత్ ॥34॥

ప్రాదేశప్రమాణము గల రెండు కుశలను (బొటనవ్రేలు చాపి వుంచినపుడు చేతి బొటన వ్రేలు నుండి చూపుడు వేలి చివరి వరకు వున్న దూరము ప్రాదేశము) అంగుష్ఠ, అనామికవేళ్ళకొనలతో పట్టుకొని, అస్త్ర మంత్రమునుచ్చరించుచు, నేతిని అగ్నియొక్క సమీపమునకు కదపవలెను. హృదయమంత్రము నుచ్చరించుచు, చేతిలోని దర్భను కాల్చి, దానిని శస్త్రమంత్రముతో పవిత్ర మొనరించాలి'. మండించిన మరియొక దర్భతో హారతి నీయాలి.

అస్త్రమంత్రేణ నిర్దగ్ధం వహ్నౌ దర్భం పునః క్షిపేత్ ।
క్షిప్త్వా ఘృతే కృతగ్రంథికుశం ప్రాదేశసమ్మితమ్ ॥35॥

పక్షద్వయమిడాదీనాం త్రయం చాజ్యేవిభావయేత్ ।
క్రమాద్భాగత్రయాదాజ్యం స్రువేణాదాయ హోమయేత్ ॥36॥

స్వేత్యగ్నౌ హో ఘృతే భాగం శేషమాజ్యం క్షిపేత్క్రమాత్ ।
ఓం హామగ్నయే స్వాహా । ఓం హాం సోమాయ స్వాహా ।
ఓం హామగ్నీషోమాభ్యాం స్వాహా ॥37॥

ఉద్ఘాటనాయ నేత్రాణామగ్నేర్నేత్రత్రయే ముఖే ॥38॥

స్రువేణ ఘృతపూర్ణేన చతుర్థీమాహుతియజేత్ ।
ఓం హామగ్నయే స్విష్టకృతే స్వాహా ॥39॥

మండించిన మరియొక దర్భను అస్త్రమంత్రము నుచ్చరించుచు అగ్నిలో పడవేయాలి. తరువాత ముడివేసిన ప్రాదేశప్రమాణము గల కుశను చేతపట్టు కొని ఘృతములో రెండు పక్షములు, ఇడాది మూడు నాడులు వున్నట్టు భావన చేయాలి. ఇడాది మూడు భాగముల నుండి క్రమముగా స్రువముతో నేతిని తీసుకొని హెూమం చేయాలి. హెూమము చేయగా మిగిలిన ఘృతమును, వేరొక పాత్రలో వుంచవలెను. ఇడా భాగము నుండి ఆజ్యము గ్రహించి 'ఓం హాం అగ్నయే స్వాహా' అను మంత్రము నుచ్చరించుచు హెూమం చేసి హుతశేషమును వేరు పాత్రలో వుంచవలెను. పింగలాభాగము నుండి ఆజ్యము గ్రహించి 'ఓం హాం సోమాయ స్వాహా' అని వుచ్చరించుచు హెూమం చేసి హుతశేషమును ఒక పాత్రలో వుంచవలెను. సుషుమ్నానాడీ భాగము నుండి ఆజ్యమును గ్రహించి 'ఓం హాం అగ్నీషోమాభ్యాం స్వాహా' అని వుచ్చరించుచు స్రువముతో హెూమము చేసి హుతశేషమును వేరు పాత్రలో వుంచుకొనవలెను. బాలకుడైన అగ్నియొక్క ముఖమునందు మూడు కన్నులను ఉద్ఘాటనము చేయుటకు, ఘృతపూర్ణమగు స్రువముతో 'ఓం హాం అగ్నయే స్విష్టకృతే స్వాహా' అను మంత్రమును చదువుచు నాలుగవ ఆహుతిని ఇవ్వాలి.

అభిమంత్ర్య షడంగేన బోధయేద్ధేనుముద్రయా ।
అవగుంఠ్య తనుత్రేణ రక్షేదాజ్యం శరాణునా ॥40॥

హృదయాది ఆరు అంగమంత్రముల నుచ్చరించుచు ఆజ్యమును అభిమంత్రించి ధేనుముద్రతో మేల్కొల్పవలెను. కవచమంత్రముతో ఆజ్యమును అవకుంఠనము చేసి శరమంత్రముతో దానిని రక్షించాలి.

హృదాజ్యబిందువిక్షేపాత్కుర్యాభ్యుక్ష్య శోధనమ్ ।
వక్త్రాభిఘారసంధానం వక్త్రైకీకరణం తథా ॥41॥

ఓం హాం సద్యోజాతాయ స్వాహా । ఓం హాం వామదేవాయ స్వాహా ।
ఓం హామఘోరాయ స్వాహా । ఓం హాం తత్పురుషాయ స్వాహా ।
ఓం హామీశానాయ స్వాహా ॥42॥

ఇత్యేకైకఘృతాహుత్యా కుర్యాద్వక్త్రాభిఘారకమ్ ॥43॥

హృదయమంత్రముతో ఆజ్యబిందువును పైకెత్తి పట్టుకుని అభ్యుక్షశోధనము చేయాలి. అటులనే అగ్నిదేవుని అయిదు ముఖములను ఏకీకరణము చేయుటకు, – 'ఓం హాం సద్యోజాతాయ స్వాహా', 'ఓం హాం వామదేవాయ స్వాహా', 'ఓం హామఘోరాయ' స్వాహా', ఓం హాం తత్పురుషాయ స్వాహా', 'ఓం హామీశానాయ స్వాహా' అని ఒక్కొక్క

మంత్రము నుచ్చరించుచు ఒక్కొక్క ముఖమునకు ఒక్కొక్క ఆజ్యాహుతినిచ్చి, ఆ ముఖములను అభిఘారము చేసిన ఆజ్యముతో ప్లావితము చేయాలి. ఇది ముఖాభిఘారక హోమము.

ఓం హాం సద్యోజాతవామదేవాభ్యాం స్వాహా ।
ఓం హాం వామదేవాఘోరాభ్యాం స్వాహా ।
ఓం హామఘోరతత్పురుషాభ్యాం స్వాహా ।
ఓం హాం తత్పురుషేశానాభ్యాం స్వాహా ॥44॥

ఇతివక్త్రానుసంధానం మంత్రైరేభిః క్రమాచ్చరేత్ ।

తరువాత 'ఓం హాం సద్యోజాతవామదేవాభ్యాం స్వాహా, ఓం హ్రాం వామదేవాఘోరాభ్యాం స్వాహా', ఓం హామఘోరతత్పురుషాభ్యాం స్వాహా, 'ఓం హాం తత్పురుషేశానాభ్యాం స్వాహా' అను మంత్రములతో క్రమముగా అగ్నియొక్క ముఖములను సంధానం చేయాలి.

అగ్నితో గతయా వాయుం నిర్ఋుతాదిశివాంతయా ।
వక్త్రాణామేకతాం కుర్యాత్స్రువేణ ఘృతధారయా ॥45॥

ఓం హాం సద్యోజాతవామదేవాఘోరతత్పురుషేశానేభ్యః స్వాహా ॥46॥

ఇతీష్టవక్త్రే వక్త్రాణామంతర్భావస్తదాకృతిః ।
ఈశేన వహ్నిమభ్యర్చ్య దత్త్వాస్త్రేణాహుతిత్రయమ్ ॥47॥

ఆగ్నేయము నుండి వాయవ్యమునకును, నైర్‌ృతి నుండి ఈశానమునకు పై మంత్రములను చదువుచు అవిచ్ఛిన్నాజ్యధారతో స్రువముతో హోమం చేయాలి. చివరన 'ఓం హాం సద్యోజాతవామదేవా ఘోరతత్పురుషేశానేభ్యః స్వాహా' అను మంత్రముతో అన్ని ముఖములను ఏకీకరణము చేయగా, అన్ని ముఖములు కలిసి పోయి, ఒకే ఆకారమును ధరించును.కుండమునందు ఈశాన్య దిక్కున అగ్నిని పూజించి, అస్త్రమంత్రముతో మూడు ఆహుతులను ఈయవలెను.

కుర్యాత్సర్వాత్మనా నామ శివాగ్నిస్త్వం హుతాశన ।
హృదార్చితౌ విసృజ్యాగ్నౌ పితరౌ విధిపూరణీమ్ ॥48॥

మూలేన వౌషడంతేన దద్యాత్పూర్ణాం యథావిధి ।

ఆహుతులనిచ్చి, ఓ అగ్నిదేవా! నీవు అన్ని విధములా మంగళప్రదుడవు అందువలన నీవు శివుడవు" అని అగ్నిదేవునకు నామకరణము చేసి అన్నివిధములా అతడు సర్వవ్యాపకుడని భావించాలి. తరువాత మాతాపితరులను (వాగీశ్వర, వాగీశ్వరులను) నమస్కారపూర్వకముగ హృదయమంత్రముతో అర్చించి, విధిపూర్వకముగ చివరిదగు పూర్ణాహుతిని 'ఔషట్'తో అంతమగు మూలమంత్రము నుచ్చరిస్తూ సమర్పించాలి.

తతో హృదంబుజే సాంగం సాసనం భాసురం పరమ్ ॥49॥

యజేత్పూర్వవదావాహ్య ప్రార్థ్యాజ్ఞాం తర్పయేచ్ఛివమ్ ।

తరువాత హృదయకమలమున అంగసహితుడు, సేనాసమేతుడు, పరమతేజస్సంపన్నుడు అయిన శివుని ఆవాహనముచేసి, వెనుకటి వలె పూజించి, శివుని ఆజ్ఞతో సంతృప్తుని చేయాలి.

యాగాగ్నిశివయోః కృత్వా నాడీసంధానమాత్మనా ॥50॥

శక్త్యా మూలాణునా హోమం కుర్యాదంగైర్దశాంశతః ।
ఘృతస్య కార్షికో హోమః క్షీరస్య మధునస్తథా ॥51॥

శుక్తిమాత్రాఽఽహుతిర్దధ్నః ప్రసృతిః పాయసస్య తు ।

యాజ్ఞాగ్నికి, పరమశివునకు తనతో నాడీసంధానముచేసి శక్త్యనుసారముగ మూలమంత్రముతో అంగ సహితముగ దశాంశహోమం చేయాలి. ఒక్కొక్క కర్షకప్రమాణముగల ఘృత, క్షీర, మధువులను, శుక్తి ప్రమాణము గల పెరుగును, చారెడు పాయసమును హోమం చేయాలి.

యథావత్సర్వభక్షాణాం లాజానాం ముష్టిసమ్మితమ్ ॥52॥

ఖండత్రయం తు మూలానాం ఫలానాం తు ప్రమాణతః ।
గ్రాసార్ధమాత్రమన్నానాం సూక్ష్మాణి పంచ హోమయేత్ ॥53॥

లాజలు, సర్వభక్ష్యములను పిడికిలి ప్రమాణము గ్రహించి హోమం చేయాలి. మూలముల మూడు ముక్కలు ఒక ఆహుతి గాను, ఫలములను వాటి ప్రమాణముతోను, అన్నమును గ్రాసప్రమాణములో సగము తోను, సూక్ష్మములయిన ఈ అయిదింటితో హోమం చేయాలి.

ఇక్షోరాపర్వికం మానం లతానామంగులద్వయమ్ ।
పుష్పం పత్రం స్వమానేన సమిధా తు దశాంగులమ్ ॥54॥

చంద్రచందనకాశ్మీరకస్తూరీయక్షకర్దమాన్ ।
కలాయసమ్మితానేతాన్ గుగ్గులం బదరాస్థివత్ ॥55॥

కందానామష్టమం భాగం జుహుయాద్విధివత్పరమ్ ।
హోమం నివర్తయేదేవం బ్రహ్మబీజపదైస్తతః ॥56॥

ఒక కణుపు ప్రమాణముగల చెరుకును, రెండేసి అంగుళముల పొడవున లతలు, పుష్పములను, ఆకులను వాటి వాటి ప్రమాణములతోను, పది అంగుళముల పొడవున్న సమిధలు, కర్పూరము, చందనము, కేసరము, కస్తూరి, యక్షకర్దమములు, కలాయ(శనగగింజంత)ప్రమాణముతోను, గుగ్గుళము రేగుగింజంత ప్రమాణముతోను, కందములు ఎనిమిదవ వంతు ప్రమాణముగల వీటిని ఒక్కో ఆహుతిగా నీయవలెను. ఈ విధంగా ఆలోచించి, ప్రణవమును బీజాక్షరములను యథావసరము వుపయోగించుచు హోమమును సుసంపన్నము చేయాలి.

ఘృతేన స్రుచి పూర్ణాయాం నిధాయాధోముఖం స్రువమ్ ।
స్రుగగ్రే పుష్పమారోప్య పశ్చాద్వామేన పాణినా ॥57॥

పునః సవ్యేన తౌ ధృత్వా శంఖసన్నిభముద్రయా ।
సముద్గతోర్ధ్వకాయశ్చ సమపాదః సముత్థితః ॥58॥

నాభౌ తన్మూలమాధాయ స్రుగగ్రవ్యగ్రలోచనః ।
బ్రహ్మాదికారణత్యాగాద్వినిసృత్య సుషుమ్నయా ॥59॥

వామస్తనాంతమానీయ తయోర్మూలమతంద్రితః ।
మూలమంత్రమవిస్పష్టం వౌషడంతం సముచ్చరేత్ ॥60॥

తదగ్నౌ జుహుయాదాజ్యం యవసమ్మితధారయా ।

తరువాత ఘృతముతో నిండిన స్రుక్కుపై స్రువమును అధోముఖముగ వుంచి, స్రుక్కుకు చివర పుష్పములనుంచాలి. ముందు ఎడమ, తరువాత కుడిచేతితో, తరువాత రెండు చేతులతోను ఆ రెండింటిని శంఖముద్రతో పట్టుకొనవలెను. శరీర పైభాగమును ఊర్ధ్వముగ చేసి (లేచి నిలబడి) పాదములు సమముగా వుంచి, స్రుక్కుస్రువముల మూలములను నాభికి ఆనించి, దృష్టిని స్థిరముగ నిల్పి, బ్రహ్మాదికారణ త్యాగపూర్వకముగా, సుషుమ్నానాడి మార్గమున బయటికి వచ్చి, స్రుక్కు స్రువముల మూలభాగములను నాభి నుండి పైకి లేపి, ఎడమ స్తనము వైపు తీసుకొని వచ్చి ఏకాగ్రతతో మూలమంత్రమును మెల్లగా ఉచ్చరించుచు ఘృతమును యవవలె సన్ననైన ధారతో హోమం చేయాలి.

ఆచామం చందనం దత్త్వా తాంబూలప్రభృతీనపి ॥61॥

భక్త్యా తద్భూతిమావంద్య విదధ్యాత్ప్రణతిం పరామ్ ।
తతో వహ్నిం సమభ్యర్చ్య ఫడంతాస్త్రేణ సంవరాన్ ॥62॥

సంహారముద్రయాఽఽహృత్య క్షమస్వేత్యభిధాయ చ ।
భాసురాన్ పరిధీంస్తాంశ్చ పూరకేణ హృదాఽఽణునా ॥63॥

శ్రద్ధయా పరమాఽత్మీయే స్థాపయేద్ధృదయాంబుజే ।

తరువాత ఆచమన, చందన, తాంబూలాదులు సమర్పించి, భక్తిభావముతో శివుని ఐశ్వర్యమునకు సాష్టాంగ వందనం చేసి, మరలా అగ్నిపూజ చేసి, 'ఓం అస్త్రాయ ఫట్', అని ఉచ్చరించుచు, సంహారముద్ర ప్రదర్శించి, 'భగవంతుడా! నన్ను క్షమించుము' అని ఇష్టదేవతను ప్రార్థించి, హృదయమంత్రముతో పూరకప్రాణాయామముతో శ్రద్ధగా తేజోవంతములయిన సంధులను తన హృదయకమలమునందు నిలుపాలి.

సర్వప్రాకాగ్రమాదాయ కృత్వా మండలకద్వయమ్ ॥64॥

అంతర్బహిర్బలిం దద్యాదాగ్నేయ్యాం కుండసన్నిధౌ ।

వండిన పదార్థములలోని అగ్రభాగమును తీసి, కుండమునకు సమీపమునందలి అగ్నికోణమునందు రెండు మండలములు చేసి ఒకదానిలో అంతర్బలిని, రెండవ దానితో బహిర్బలిని ఇవ్వాలి.

ఓం హాం రుద్రేభ్యః స్వాహా పూర్వే మాతృభ్యో దక్షిణే తథా ॥65॥

వరుణే హాం గణేభ్యశ్చ స్వాహా తేభ్యస్త్వయం బలిః ॥
ఉత్తరే హాం చ యక్షేభ్యః ఈశానే హాం గ్రహైః సహ ॥66॥

అగ్నౌ హామసురేభ్యశ్చ రక్షోభ్యో నైరృతే బలిః ।
వాయవ్యే హాం చ నాగేభ్యో నక్షత్రేభ్యశ్చ మధ్యతః ॥67॥

హాం రాశిభ్యః స్వాహా వహ్నౌ విశ్వేభ్యో నైరృతే తథా ।
వారుణ్యాం క్షేత్రపాలాయ అంతర్బలిరుదాహృతః ॥68॥

ప్రథమ మండలమునందు పూర్వదిక్కున, 'ఓం హాం రుద్రేభ్యః స్వాహా' అను మంత్రముతో రుద్రులకు, దక్షిణమున 'ఓం హాం మాతృభ్యః స్వాహా' మంత్రముతో మాతృకలకు, పశ్చిమమున 'ఓం హాం గణేభ్యః స్వాహా, తేభ్యోఽయం బలిరస్తు' అను మంత్రముతో గణములకు, ఉత్తరమున 'ఓం హాం యక్షేభ్యః స్వాహా, తేభ్యోఽయం బలిరస్తు' అను మంత్రముతో యక్షులకు, ఈశాన్యము నందు 'ఓం హాం గ్రహేభ్యః స్వాహా' అను మంత్రముతో గ్రహములకు, ఆగ్నేయమున 'ఓం హాం అసురేభ్యః స్వాహా' అని రాక్షసులకు, వాయవ్యమునందు 'ఓం హాం నాగేభ్యః స్వాహా' అని నాగులకు, మండలమధ్యభాగమున 'ఓం హాం నక్షత్రేభ్యః స్వాహా' అని నక్షత్రములకు బలిప్రదానం చేయాలి. మరలా 'ఓం హాం రాశిభ్యః స్వాహా' అను మంత్రముతో ఆగ్నేయము నందు రాశులకు, 'ఓం హాం విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా' అను మంత్రముతో నైరృతి యందు విశ్వదేవతలకు, 'ఓం హాం క్షేత్రపాలాయ స్వాహా' అని పశ్చిమమున క్షేత్రపాలునకు అంతర్బలి ప్రదానం చేయాలి.

ద్వితీయే మండలే బాహ్యే ఇంద్రాయాగ్నేర్యమాయ చ ।
నైరృతాయ జలేశాయ వాయవే ధనరక్షిణే ॥69॥

ఈశానాయ చ పూర్వాదావీశానే బ్రహ్మణే నమః ।
నైరృతే విష్ణవే స్వాహా వాయసాదేర్బలిర్బహిః ॥70॥

బలిద్వయగతాన్ మంత్రాన్ సంహరేన్ముద్రయాఽఽత్మని ॥71॥

తరువాత రెండవ బాహ్యమండలము నందు, పూర్వాది దిక్కులందు వరుసగ ఇంద్ర, అగ్ని, యమ, నిరృతి, వరుణ, వాయు, కుబేర, ఈశానులకు బలిసమర్పణం చేయాలి. తరువాత ఈశాన్యము నందు 'ఓం బ్రహ్మణే నమః' అని బ్రహ్మకు, నైరృతి యందు 'ఓం విష్ణవే స్వాహా' అని విష్ణువుకు బలి యివ్వవలెను. మండలము వెలుపల కాకాదులకు కూడా బలిని వేయాలి. ఈ రెండు విధములయిన బలులను సమర్పించుటకుపయోగించిన మంత్రములను సంహారముద్రతో తనలోనికి లీనము చేసుకోవాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శివపూజాంగహోమవిధి నిరూపణం నామ పంచసప్తతితమోఽధ్యాయః ॥75॥

అగ్నిమహాపురాణంలో శివపూజాంగహోమవిధి నిరూపణమనే డెబ్బై అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్ సప్తతితమోఽధ్యాయః - డెబ్బై ఆరవ అధ్యాయం

చండపూజా - చండపూజ

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

తతః శివాంతికం గత్వా పూజాహోమాదికం మమ ।
గృహాణ భగవన్ పుణ్యఫలమిత్యభిధాయ చ ॥1॥

అర్ఘ్యోదకేన దేవాయ ముద్రయోద్భవసంజ్ఞయా ।
హృద్బీజపూర్వమూలేన స్థిరచిత్తో నివేదయేత్ ॥2॥

స్కందా! ఆచార్యుడు హోమానంతరం శివుని లింగము చెంతకు వెళ్ళి 'పరమేశ్వరా! నాచే చేయబడిన హోమపూజాదుల వలన కలిగిన పుణ్యమును గ్రహింపుము' అని విన్నవించి, స్థిరమనస్కుడై ఉద్భవముద్రను చూపి, అర్ఘ్యజలముతో 'నమః' శబ్దమును కలిపిన మూలమంత్రమును (ఓం నమఃశ్శివాయ) చదువుచు ఇష్టదేవతకు అర్ఘ్యము సమర్పించాలి.

తతః పూర్వవదభ్యర్చ్య స్తుత్వా స్తోత్రైః ప్రణమ్య చ ।
అర్ఘ్యం పరాఙ్ముఖం దత్త్వా క్షమస్వేత్యభిధాయ చ ॥3॥

నారాచముద్రయాఽస్త్రేణ ఫడంతేనాఽఽత్మసంచయమ్ ।
సంహృత్య దివ్యయా లింగం మూర్తిమంత్రేణ యోజయేత్ ॥4॥

తరువాత వెనుకటి వలె పూజించి, స్తోత్రముతో స్తుతించి, నమస్కరించి, పరాఙ్ముఖుడై అర్ఘ్యమునిచ్చి, 'ప్రభో! నా అపరాధములను క్షమించుము' అని ఫడంతమయిన అస్త్రమంత్రముతో తనలోనికి ఉపసంహారము చేసుకొని శివలింగమును మూర్తిమంత్రముతో అభిమంత్రించి సంయోజనం చేయాలి.

స్థండిలే త్వర్చితే దేవే మంత్రసంహారమాత్మని ।
నియోజ్య విధినోక్తేన నమో మధ్యతశ్చండపూజనమ్ ॥5॥

ఓం చండేశానాయ నమో మధ్యతశ్చండమూర్తయే ।
ఓం ధూలిచండేశ్వరాయ హూం ఫట్ స్వాహా తమాహ్వయేత్ ॥6॥

ఇసుకవేదికపై ఇష్టదేవతాపూజ చేసి మంత్రములను తనలో విలీనము చేసుకొని, యథావిధిగ చండుని పూజ చేయాలి. 'ఓం చండేశాయ నమః, ఓం మధ్యతః చండమూర్తయే', 'ఓం ధూలి చండేశ్వరాయ హుం ఫట్ స్వాహా' అని మంత్రములు చదువుచు విగ్రహముపై చండేశ్వరుని ఆవాహనం చేయాలి.

చండహృదయాయ హూం ఫడోం చండశిరసే తథా ।
ఓం చండశిఖాయై హూం ఫట్ చండాయుష్కవచాయ చ ॥7॥

చండాస్త్రాయ తథా హూం ఫట్ చండం రుద్రాగ్నిజం స్మరేత్ ।
శూలటంకధరం కృష్ణం సాక్షసూత్రకమండులమ్ ॥8॥

శూలమును, టంకను, అక్షసూత్రమును, కమండలములను నాలుగు చేతులలో ధరించి నల్లని వర్ణమున ప్రకాశించు చండుని 'ఓం చండ శిరసే హూం ఫట్' అని శిరస్సును, 'ఓం చండశిఖాయై హూం ఫట్' అని శిరస్సును, 'ఓం చండాయుష్కవచాయ హూం ఫట్' అని కవచమును, 'ఓం చండాస్త్రాయ హూం ఫట్' అని అస్త్రమును పూజించుట ద్వారా అంగపూజను చేసి రుద్రాగ్నినుండి జన్మించిన చండుని స్మరించాలి.

టంకాకారేఽర్ధచంద్రే వా చతుర్వక్త్రం ప్రపూజయేత్ ।
యథాశక్తి జపం కూర్యాదంగానాం తు దశాంశతః ॥9॥

గోభూహిరణ్యవస్త్రాదిమణిహేమాదిభూషణమ్ ।
విహాయ శేషనిర్మాల్యం చండేశాయ నివేదయేత్ ॥10॥

లేదా టంకారమున గాని, అర్ధచంద్రాకారమునగాని వున్న బ్రహ్మను పూజించవలెను. యథాశక్తి జపములను, అంగపూజలో దశాంశము జపం చేయాలి. భగవంతునకు సమర్పించిన గో, భూ, సువర్ణ, వస్త్ర, రత్నములు వంటి వాటిని తప్ప మిగిలిన నిర్మాల్యము నంతటినీ చండేశునకు సమర్పించాలి.

లేహ్యచోష్యాద్యన్నవరం తాంబూలం స్రగ్విలేపనమ్ ।
నిర్మాల్యం భోజనం తుభ్యం ప్రదత్తం తు శివాజ్ఞయా ॥11॥

సర్వమేతత్క్రియాకాండం మయా చండ తవాజ్ఞయా ।
న్యూనాధికం కృతం మోహాత్పరిపూర్ణం సదాస్తు మే ॥12॥

"ఓ చండేశ్వరా! శివుని ఆజ్ఞచే లేహ్య, చోష్యాది భోజ్యపదార్థములు, తాంబూలము, పుష్పములు, అను లేపనములు మొదలగు శివనిర్మాల్యములను నీకు సమర్పించుచున్నాను. పూజకు సంబంధించిన కర్మకాండనంతటినీ నీ ఆనతితో నిర్వర్తించినాను. అజ్ఞానముచే, మోహముచే జరిగిన న్యూన, అధికత్వాది దోషములను పరిహరించి ఈపూజ పరిపూర్ణమగునట్లు దీవించెదవు గాక!"

ఇతి విజ్ఞాప్య దేవేశం దత్త్వార్ఘ్యం తస్య సంస్మరన్ ।
సంహారమూర్తిమంత్రేణ శనైః సంహారముద్రయా ॥13॥

పూరకాన్వితమూలేన మంత్రానాత్మని యోజయేత్ ।
నిర్మాల్యాపనయస్థానం లింపేద్గోమయవారిణా ॥14॥

ప్రోక్ష్యార్ఘ్యాది విసృజ్యాథ ఆచాంతోఽన్యత్సమాచరేత్ ॥15॥

అని విన్నవించి దేవేశుని స్మరించుచు అర్ఘ్యము నిచ్చి సంహారమూర్తిమంత్రమునుచ్చరించుచు, సంహార ముద్రను ప్రదర్శించి పూజాసమయమున ప్రయోగించిన మంత్రములన్నిటినీ తనలో లీనం చేసుకోవాలి. నిర్మాల్యమును పడవేసిన ప్రదేశమున గోమయజలముతో (పేడనీటితో) అలికి, అర్ఘ్యాదులను ప్రోక్షణము చేసి, దేవతా విసర్జనము చేసిన తరువాత ఆచమనం చేసి మిగిలిన కార్యములను ముగించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయ చండపూజాకథననం నామ షట్సప్తతితమోఽధ్యాయః ॥76॥

అగ్నిమహాపురాణంలో చండపూజాకథనమనే డెబ్బై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తసప్తతితమోఽధ్యాయః - డెబ్బై ఏడవ అధ్యాయం

కపిలాపూజనాదివిధిః - కపిల పూజనాదివిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

కపిలాపూజనం వక్ష్యే ఏభిర్మంత్రైర్యజేచ్చ గామ్ ।
ఓం కపిలే నందే నమః కపిలే భద్రికే నమః ॥1॥

కపిలే సుశీలే నమః కపిలే సురభిప్రజ్ఞే ।
ఓం కపిలే సుమనసే భుక్తిముక్తిప్రదే నమః ॥2॥

ఇపుడు కపిలా(గో)పూజను చెప్పెదను. ఆ గోపూజలో ఈ క్రింది మంత్రములనుపయోగించాలి. ఆనందదాయినివైన ఓ కపిలా! నీకు నమస్కారము! మంగళప్రదాత్రివయిన కపిలే నీకు నమస్కారము! చక్కన నడవడిక గల కపిలా నీకు నమస్కారము! దివ్యజ్ఞానస్వరూపిణివయిన కపిలా నీకు నమస్కారము! సుమనస్వినీ కపిలా! నీకు నమస్కారము! ఇహలోక సుఖమును పరలోక ఆనందమును ప్రసాదించు కపిలా నీకు నమస్కారము!

సౌరభేయి జగన్మాతర్దేవానామమృతప్రదే ।
గృహాణ వరదే గ్రాసమీప్సితార్థం చ దేహి మే ॥3॥

జగన్మాతవైన సౌరభేయీ! దేవతలకు అమృతము నిచ్చినదానా! (కోరిన) వరములిచ్చుదానా! ఈ గ్రాసమును స్వీకరించి మా మనోవాంఛితములను తీర్చుము!

వందితాఽసి వశిష్ఠేన విశ్వామిత్రేణ ధీమతా ।
కపిలే హర మే పాపం యన్మయా దుష్కృతం కృతమ్ ॥4॥

బ్రహ్మర్షి అయిన వశిష్ఠుని చేతను, బుద్ధిశాలి అయిన విశ్వామిత్రుని చేతను నమస్కరించబడినదానవు. ఓ కపిలా! నేను చేసిన దుష్కర్మల వలన కలిగిన పాపములను పరిహరించుము.

గావో మమాగ్రతో నిత్యం గావః పృష్ఠతః ఏవ చ ।
గావో మే హృదయే చాపి గవాం మధ్యే వసామ్యహమ్ ॥5॥

ప్రతినిత్యము నాకు ముందు వెనుకా గోవులు వుండుగాక! గోవులు నా హృదయమునందుండు గాక! అటులనే నేనును గోవుల నడుమనే జీవించెదను గాక!

దత్తం గృహాణ మే గ్రాసం జప్త్వాఽస్యాం నిర్మలః శివః ।
ప్రార్చ్య విద్యాపుస్తకాని గురుపాదౌ నమేన్నరః ॥6॥

"నేను సమర్పించుచున్న ఈ గ్రాసమును స్వీకరింపుము" అని గోమాతను ప్రార్థించువాడు మలరహితుడైన శివస్వరూపుడగును. అటువంటివాడు ప్రాతఃకాలమున ప్రతినిత్యము గోపూజానంతరము పుస్తకములకు పూజచేసి గురుచరణములకు నమస్కరించాలి.

యజేత్స్నాత్వా తు మధ్యాహ్నే అష్టపుష్పికయా స్వయమ్ ।
పీఠమూర్తిశివాంగానాం పూజా స్యాదష్టపుష్పికా ॥7॥

మధ్యాహ్నకాలమున స్నానంచేసి అష్టపుష్పికా విధానంతో శివపూజ చేయాలి. పూజాపీఠముపై శివమూర్తిని స్థాపించి అతని (ఎనిమిది) అంగములకు పూలతో చేయుపూజ 'అష్టపుష్పికాపూజ'.

మధ్యాహ్నే భోజనాగారే సులిప్తే పాకమానయేత్ ।
తతో మృత్యుంజయేనైవ వౌషడంతేన సప్తధా ॥8॥

జప్తైః సదర్భశంఖస్థైః సించేత్తం వారిబిందుభిః ।
సర్వపాపాగ్రముధృత్య శివాయ వినివేదయేత్ ॥9॥

మధ్యాహ్నమున చక్కగా అలికిన భోజనగృహములోనికి వండిన భోజనపదార్థములను తీసుకొనివచ్చి, 'వౌషట్'ను అంతమున చేర్చిన 'మృత్యుంజయమంత్రము' (త్ర్యంబకం యజామహే)ను ఏడు పర్యాయములు జపించి కుశలతోపాటు శంఖము నందుంచిన నీటిబిందువులను అన్నముపై చల్లి, అన్ని పదార్థముల అగ్రభాగములను శివునకు నివేదన చేయాలి.

అథార్థం చుల్లికాహోమే విధానాయోపకల్పయేత్ ।
విశోధ్య విధినా చుల్లీం తద్వహ్నిం పూరకాహుతిమ్ ॥10॥

అన్నములోని సగభాగమును ఛుల్లికాహోమమునకై తీసి వుంచవలెను. యథావిధి పొయ్యిని, అగ్నిని శుద్ధీకరణం చేసి పూరకప్రాణాయామంతో హోమం చేయాలి.

హుత్వా నాభ్యగ్నినా చైకం తతో రేచకవాయునా ।
వహ్నిబీజం సమాదాయ కాదిస్థానగతిక్రమాత్ ॥11॥

శివాగ్నిస్త్వమితి ధ్యాత్వా చుల్లికాగ్నౌ నివేశయేత్ ।
ఓం హామగ్నయే (చ) నమో వై హాం సోమాయ వై నమః ॥12॥

సూర్యాయ బృహస్పతయే ప్రజానాం పతయే నమః ।
సర్వేభ్యశ్చైవ దేవేభ్యః సర్వవిశ్వేభ్య ఏవ చ ॥13॥

హోమగ్నయే స్విష్టకృతే పూర్వాదావర్చయేదిమాన్ ।
స్వాహాంతమాహుతిం దత్వా క్షమయిత్వా విసర్జయేత్ ॥14॥

జఠరాగ్ని నుద్దేశించి ఒక ఆహుతినిచ్చి, రేచకప్రాణాయామముతో నిశ్వాసముతో నాభిపై అగ్నిబీజము (రం)ను గ్రహించి, క్రమముగ కకారాద్యక్షరముల ఉచ్చారణస్థానములగు కంఠాదుల ద్వారా వెలుపలికి తీసుకొని వచ్చి "నీవు శివస్వరూపుడగు అగ్నివి' అని భావించుచు, దానిని ఛుల్లిక(పొయ్యి)లో వున్న అగ్నితో కలిపినట్టు భావించాలి. తరువాత పొయ్యికి పూర్వాది ఎనిమిదిదిక్కులందు 'ఓం హాం అగ్నయే నమః', 'ఓం హాం సోమాయ

నమః', 'ఓం హాం సూర్యాయ నమః', 'ఓం హాం బృహస్పతయే నమః', 'ఓం హాం ప్రజాపతయే నమః', 'ఓం హాం సర్వేభ్యో దేవేభ్యో నమః', ఓం సర్వవిశ్వేభ్యో నమః', 'ఓం హాం అగ్నయే స్విష్టకృతే నమః', అను ఎనిమిది మంత్రములతో ఆయా దేవతలను పూజించాలి. ఆ తరువాత ఈ మంత్రములకు చివర 'స్వాహా' పదమును చేర్చి, ఒక్కొక్క ఆహుతి నిచ్చి, అపరాధములను క్షమింపుడని ప్రార్థించి అందరినీ విసర్జన చేయాలి.

చుల్ల్యా దక్షిణబాహౌ చ యజేద్ధర్మాయ వై నమః ।
వామబాహావధర్మాయ కాంజికాదికభాండకే ॥15॥

రసపరివర్తమానాయ వరుణాయ జలాశ్రయే ।
విఘ్నరాజే గృహద్వారే ప్రేషణ్యాం సుభగే నమః ॥16॥

ఓం రౌద్రికే గిరికే చ నభశ్చోలూఖలే యజేత్ ।
బలిప్రియాయాయుధాయ నమస్తే ముసలే యజేత్ ॥17॥

పొయ్యికి కుడివైపున 'ధర్మాయనమః' అను మంత్రముతో ధర్మమును, ఎడమవైపున 'అధర్మాయ నమః' అను మంత్రముతో అధర్మమును పూజించాలి. గంజి మొదలగువాటిని పోయుట కుపయోగించు పాత్రలందు, జలమునుంచు ఘటాదులందు 'ఓం రసపరివర్తమానాయ వరుణాయ నమః' అను మంత్రముతో వరుణుని, వంట ఇంటి ద్వారమున 'విఘ్నరాజాయ నమః' అని విఘ్నేశ్వరుని, తిరుగలిపై 'సుభగాయై నమః' అని సుభగను, రోలు యందు 'ఓం రౌద్రికే గిరికే నమః' అను మంత్రముతో రౌద్రికా, గిరికలను, రోకటియందు 'బల ప్రియాయుధాయ నమః' అను మంత్రముతో ముసలమును పూజించాలి.

సమార్జన్యాం దేవతోక్తే కామాయ శయనీయకే ।
మధ్యస్తంబే చ స్కందాయ దత్త్వా వాస్తుబలిం తతః ॥18॥

భుంజీత పాత్రే సౌవర్ణే పద్మిన్యాదిదలాదికే ।
ఆచార్యః సాధకః పుత్రః సమయీ మౌనమాస్థితః ॥19॥

చీపురుపైన ముందు చెప్పిన రౌద్రికా గిరికలను, శయ్యపై కామదేవుని, మధ్యనున్న స్తంభముపై స్కందుని పూజించి, వ్రతపాలనచేయు సాధకుడు, అతని కుమారుడు, పురోహితుడు వాస్తుదేవతకు బలిని సమర్పించి, మౌనమును పాటించుచు బంగారుపాత్రలో గాని లేదా తామరాకులో గాని భోజనము చేయవలెను.

వటాశ్వత్థార్కవాతారిసర్జభల్లాతకాంస్త్యజేత్ ।
ఆపోశా(శ)నం పురాఽఽదాయ ప్రాణాద్యైః ప్రణవాన్వితైః ॥20॥

స్వాహాంతే చాఽఽహుతీః పంచ దత్త్వాఽఽదీప్యోదరానలమ్ ।

మట్టి, రావి, జిల్లేడు, వాతారి, సర్జ, భల్లాతక ఆకులలో భోజనము చేయరాదు. ముందు ఆచమనము చేసి 'ప్రాణ' మొదలగు పదములకు ముందు 'ఓం' కారమును, చివర 'స్వాహా' అను పదమును చేర్చి, అన్నము అయిదు ఆహుతులను తీసికొని జాఠరాగ్నిని ఉద్దీపనం చేసి, ఆ తరువాత భోజనం చేయాలి.

నాగః కూర్మో౽థ కృకరో దేవదత్తో ధనంజయః ॥21॥

ఏతేభ్యః ఉపవాయుభ్యః స్వాహో౽౽పోశా(శ) నవారిణా ।
భక్తా(క్ష్యా)దికం నివేద్యాథ పిబేచ్ఛేషోదకం నరః ॥22॥

అమృతోపస్తరణమసి ప్రాణాహుతీస్తతో దదేత్ ।
ప్రాణాయ స్వాహో౽పానాయ సమానాయ తతస్తథా ॥23॥

ఉదానాయ చ వ్యానాయ భుక్త్వా చుల్లకమాచరేత్ ।
అమృతాపిధానమసీతి శరీరే౽న్నాదనాయ చ ॥24॥

నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ అనునవి అయిదు ఉపవాయువులు. 'ఏతేభ్యో ఉపవాయుభ్యః స్వాహా' అను మంత్రముతో ఆచమనం చేసి, అన్నాదులను నివేదనము చేసి, చివర మరల ఆచమనం చేసి, 'ఓం అమృతోపస్తరణమసి స్వాహా', అని చెప్పి, "ఓం ప్రాణాయ స్వాహా", ఓం అపానాయ స్వాహా', 'ఓం వ్యానాయ స్వాహా', 'ఓం ఉదానాయ స్వాహా', 'ఓం సమానాయ స్వాహా', అను మంత్రములతో పంచప్రాణములకును పంచాహుతుల నీయవలెను. తరువాత భోజనము ముగించి, చులకము నీటితో ఆచమనము చేసి, 'ఓం అమృతాపిధానమసి స్వాహా' అని చెప్పవలెను. ఈ ఆచమనము శరీరము లోపలనున్న అన్నజీర్ణమున కుపయోగపడును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కపిలాపూజనాదివిధికథనం నామ సప్తసప్తతితమో౽ధ్యాయః ॥77॥

అగ్నిమహాపురాణంలో కపిలపూజాదివిధి కథనమనే డెబ్బై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్ట సప్తతితమోఽధ్యాయః – డెబ్బై ఎనిమిదవ అధ్యాయం
పవిత్రాధివాసనవిధికథనమ్ – పవిత్రాధివాసనవిధికథనం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

పవిత్రారోహణం వక్ష్యే క్రియార్చాదిషు పూరణమ్ ।
నిత్యం తన్నిత్యముద్దిష్టం నైమిత్తికమథాపరమ్ ॥1॥

ఇపుడు చేయవలసిన అర్చనాక్రియాకలాపములలో (చోటు చేసుకొను) లోపములను తొలగించు పవిత్రారోహణవిధిని చెబుతాను. నిత్యార్చనలో చేయు 'పవిత్రారోహణము' నకు నిత్యమని, ఒక ప్రత్యేక నిమిత్తమును పురస్కరించుకొని చేయు పవిత్రారోహణమునకు నైమిత్తికమని పేర్లు.

ఆషాఢాదిచతుర్దశ్యామథ శ్రావణభాద్రయోః ।
సితాసితాసు కర్తవ్యం చతుర్దశ్యష్టమీషు తత్ ॥2॥

ఆషాఢమాసంలోని మొదటి చతుర్దశినాడు, శ్రావణ భాద్రపదమాసములలోని రెండు పక్షముల చతుర్దశులలోను, అష్టమితిథులలోను పవిత్రారోహణకర్మ చేయాలి.

కుర్యాద్వా కార్తికీం యావత్తిథౌ ప్రతిపదాదికే ।
వహ్నిబ్రహ్మాంబికేభాస్యనాగస్కందార్కశూలినామ్ ॥3॥

దుర్గాయమేంద్రగోవింద స్మరశంభుసుధాభుజామ్ ।
సౌవర్ణం రాజతం తామ్రం కృతాదిషు యథాక్రమమ్ ॥4॥

కలౌ కార్పాసజం వాఽపి పట్టపద్మాదిసూత్రకమ్ ।

లేదా ఆషాఢమాసపూర్ణమి నుండి కార్తికమాసపూర్ణమి వరకు, ప్రతిపత్తు మొదలగు తిథులందు విభిన్న దేవతలకొరకు పవిత్రారోహణకర్మ చేయాలి. – ప్రతిపత్తునందు అగ్నికి, ద్వితీయమందు బ్రహ్మకు, తృతీయయందు పార్వతికి, చతుర్థియందు గణేశునికి, పంచమినాడు అనంతునకు, షష్ఠినాడు స్కందునకు, సప్తమినాడు సూర్యునకు, అష్టమినాడు శివునకు, నవమినాడు దుర్గకు, దశమినాడు యమునకు, ఏకాదశినాడు ఇంద్రునకు, ద్వాదశినాడు గోవిందునకు, త్రయోదశినాడు అమృతాహారులగు దేవతలకు పవిత్రారోహణం చేయాలి. కృత, త్రేతా, ద్వాపరయుగములందు వరుసగా బంగారు, వెండి, రాగితో చేసిన పవిత్రకములు (యజ్ఞోపవీతములు) వాడాలి. కలియుగమునందు పత్తి లేదా తామరపట్టలు మొదలగు వాటిచే చేసిన పవిత్రకములను ఉపయోగించాలి.

ప్రణవశ్చంద్రమా వహ్నిర్బ్రహ్మా నాగో గుహో హరిః ॥5॥

సర్వేశః సర్వదేవాః స్యుః క్రమేణ నవతంతుషు ।
అష్టోత్తరశతాద్య(ధ్య)ర్ధం తదర్ధం చోత్తమాదికమ్ ॥6॥

ఏకాశీత్యాథవా సూత్రైస్త్రింశతాஉ ష్యష్టయుక్తయా ।
పంచాశతా వా కర్తవ్యం తుల్యగ్రంథ్యంతరాలకమ్ ॥7॥

పవిత్రకము నందలి తొమ్మిది పోగులకు వరుసగా ఓంకారము, చంద్రుడు, అగ్ని, బ్రహ్మ, నాగము, స్కందుడు, శ్రీహరి, సర్వేశుడు, సకల దేవతలు అధిష్ఠాన దేవతలు. నూట ఎనిమిది పోగులతో నిర్మించిన పవిత్రకము ఉత్తమశ్రేణికి, ఏబది నాలుగు పోగులున్నది మధ్యమ శ్రేణికి, ఇరువది యేడు పోగులున్నది అధమ శ్రేణికి చెందిన పవిత్రకములు. లేదా ఎనబది వొక్క పోగులు, ఏబది పోగులు, ముప్పది ఎనిమిది పోగులుండి గ్రంథుల (ముడుల) మధ్యనున్న వ్యవధానము సమముగా వుండు పవిత్రకములను తయారు చేసుకొనవచ్చును.

ద్వాదశాంగులమానాని వ్యాసాదష్టాంగులాని చ ।
లింగవిస్తారమానాని చతురంగగులికాని వా ॥8॥

పవిత్రకముల విస్తారము (పొడవు) పంద్రెండు అంగుళములు గాని, ఎనిమిది అంగుళములు గాని, నాలుగు అంగుళములు గాని ఉండవలెను. శివలింగమునకై నిర్మించు పవిత్రకము ఆ లింగమంతప్రమాణము కలదై వుండాలి.

తథైవ పిండికాస్పర్శం చతుర్థం సార్వదైవతమ్ ।
గంగావతారకం కార్యం ప్రజాతేన సుధౌతకమ్ ॥9॥

గ్రంథిం కుర్యాచ్చ వామేన అఘోరేణాథ శోధయేత్ ।
రంజయేత్పురుషేణైవ రక్తచందనకుంకుభిః ॥10॥

కస్తూరీరోచనాచంద్రైర్హరిద్రాగైరికాదిభిః ।
గ్రంథయో దశ కర్తవ్యా అథవా తంతుసంఖ్యయా ॥11॥

ఇతర దేవతామూర్తులందరికీ ఉపయోగించు నాలుగవ విధమైన పవిత్రకము ఆ దేవతామూర్తితో గాని, దాని పిండికతో గాని సమానముగా వుండాలి. దీనికి 'గంగావతారకము' అని పేరు. దీనిని సద్యోజాతమంత్రముతో బాగుగా శుభ్రము చేసి, వాసుదేవమంత్రముతో గ్రంథివేసి, అఘోరమంత్రముతో రక్తచందనము, కుంకుమలు పూయవలెను. లేదా కస్తూరి, గోరోచనము, కర్పూరము, పసుపు, గైరికము మొదలగువాటిని కలిపి చేసిన రంగుపూసి, పది గ్రంథులు గాని, ఎన్ని పోగులున్నవో అన్ని గ్రంథులు గాని వేయవచ్చును.

అంతరం వా యథాశోభమేకద్విచతురంగులమ్ ।
ప్రకృతిః పౌరుషీ వీరా చతుర్థీ త్వపరాజితా ॥12॥

జయాஉన్యా విజయా షష్ఠీ అజితా చ సదా శివా ।
మనోన్మనీ సర్వముఖీ గ్రంథయోஉభ్యధికాః శుభాః ॥13॥

ఒక గ్రంథి నుండి మరియొక గ్రంథికి మధ్య, ఒకటి లేదా రెండు లేదా మూడు అంగుళముల దూరముండి, అవి అందముగా వుండునట్టు చూడాలి. ప్రకృతి, పౌరుషీ, వీర, అపరాజిత, జయ, విజయ, అజిత, సదాశివా,

మనోన్మనీ, సర్వతోముఖీ అనువారు పది గ్రంథుల అధిష్ఠానదేవతలు. పది కంటే ఎక్కువ గ్రంథులున్న అది మరింత శుభదాయకము.

కార్యా వా చంద్రవహ్న్యర్కపవిత్రం శివవద్ధృది ।
ఏకైకం నిజమూర్తౌ వా పుస్తకే గురుకే గణే ॥14॥

పవిత్రకము చంద్రమండల, అగ్నిమండల, సూర్యమండలములతో కూడివున్నట్లు భావన చేయుచు దానిని సాక్షాత్తు శివాత్మకముగా భావించి హృదయమునందు ధరించాలి. శివరూపునిగా భావించిన తనకు, పుస్తకమునకు, గురుగణమునకు ఒక్కొక్క పవిత్రకమును సమర్పించాలి.

స్యాదేకైకం తథా ద్వారదిక్పాలకలశాదిషు ।
హస్తాదినవహస్తానాం లింగానాం స్యాత్పవిత్రకమ్ ॥15॥

ద్వారపాల, దిక్పాల, కలశాదులపై కూడా ఒక్కొక్క పవిత్రకమునుంచవలెను. శివలింగములకు సమర్పించు పవిత్రకముల పొడవు ఒక హస్తము మొదలు తొమ్మిది హస్తముల వరకు వుండవచ్చును.

అష్టావింశతితో వృద్ధం దశభిర్దశభిః క్రమాత్ ।
ద్వ్యంగులాభ్యంతరాస్తత్ర క్రమాదేకాంగులాంతరాః ।
గ్రంథయో మానమప్యేషాం లింగవిస్తారసమ్మితమ్ ॥16॥

ఒక హస్తము పొడవుగల పవిత్రకమునకు ఇరువది గ్రంథులు వుండవలెను. ఆపై క్రమముగ ఒక్కొక్క హస్తమునకు పదేసి గ్రంథులు పెంచాలి. ఈవిధముగ తొమ్మిది హస్తముల పవిత్రకమునకు నూట ఓనిమిది గ్రంథులుండును. గ్రంథుల మధ్య దూరము ఒకటి లేదా రెండేసి అంగుళములుండును. వీటి పొడవుకూడ లింగ విస్తారమును బట్టి వుండును.

సప్తమ్యాం వా త్రయోదశ్యాం కృతనిత్యక్రియః శుచిః ॥17॥

భూషయేత్పుష్పవస్త్రాద్యైః సాయాహ్నే యాగమందిరమ్ ।
కృత్వా నైమిత్తికీం సంధ్యాం విశేషేణ చ తర్పణమ్ ॥18॥

పరిగృహీతే భూభాగే పవిత్రే సూర్యమర్చయేత్ ।

ఉపాసకుడు సప్తమీతిథినాడు గాని, త్రయోదశీతిథినాడు గాని శుచిర్భూతుడై నిత్యకర్మాదులు ముగించుకుని, సాయంకాలమున పుష్పవస్త్రాదులతో యాగమందిరమును అలంకరించాలి. నైమిత్తికసంధ్యోపాసన చేసి, విశేషతర్పణములు వదలి, తరువాత పూజకోసం నిర్ణయించబడిన పవిత్రస్థలమునందు సూర్యుని పూజించాలి.

ఆచమ్య సకలీకృత్య ప్రణవార్ఘ్యకరో గురుః ॥19॥

ద్వారాణ్యస్త్రేణ సంప్రోక్ష్య పూర్వాదిక్రమతోఽర్చయేత్ ।
హాం శాంతికలాద్వారాయ తథా విద్యాకలాత్మనే ॥20॥

నివృత్తికలాద్వారాయ ప్రతిష్ఠాఖ్యకలాత్మనే ।
తచ్ఛాఖయోః ప్రతిద్వారం ద్వౌ ద్వౌ ద్వారాధిపౌ యజేత్ ॥21॥

నందినే మహాకాలాయ భృంగిణేఽథ గణాయ చ ।
వృషభాయ చ స్కందాయ దేవ్యై చండాయ చ క్రమాత్ ॥22॥

ఆచార్యుడు, ఆచమనము సకలీకరణమును ముగించి, ప్రణవోచ్చారణపూర్వకముగ అర్ఘ్యపాత్రను చేతిలో పట్టుకొని, అస్త్రమంత్రమునుచ్చరించుచు పూర్వాదిదిక్కులందున్న ద్వారములను సంప్రోక్షించి, 'హాం శాంతికళాద్వారాయ నమః' 'హాం విద్యాకళాద్వారాయ నమః', అను మంత్రముతో క్రమముగా పూర్వాది దిగ్ద్వారములను పూజించవలెను. ప్రతిద్వారమునకు కుడి ఎడమల ప్రక్కనున్న ఇద్దరిద్దరు ద్వారపాలకులను పూజించాలి. తూర్పు ద్వారమున నందిని, మహాకాలులను, దక్షిణ ద్వారమున భృంగిని గణములను, పశ్చిమమున వృషభస్కందులను ఉత్తరమున దేవీచండులను పూజించాలి.

నిత్యం చ ద్వారపాలాదీన్ ప్రవిశ్య ద్వారి పశ్చిమే ।
ఇష్ట్వా వాస్తు భూతశుద్ధిం విశేషార్ఘ్యకరః శివః ॥23॥

ప్రోక్షణాద్యం విధాయాథ యజ్ఞసంస్కారకృన్నరః ।
మంత్రయోద్దర్భదూర్వాద్యైః పుష్పాద్యైశ్చ హృదాదిభిః ॥24॥

నిత్య(పవిత్రారోహణ)పూజ తరువాత పశ్చిమద్వారము నుండి యాగశాలలోనికి ప్రవేశించి, వాస్తుదేవతా పూజను భూతశుద్ధిని చేసి, విశేషార్ఘ్యము చేతబట్టి, తనను శివస్వరూపునిగా భావించుచు, పూజాసామగ్రిని ప్రోక్షణము చేసి యజ్ఞభూమికి నమస్కరించాలి. తరువాత కుశలు, దూర్వలు, పుష్పములు మొదలగు వాటిని హృదాది మంత్రములతో అభిమంత్రించాలి.

శివహస్తం విధాయేత్థం స్వశిరస్యధిరోపయేత్ ।
శివోఽహమాదిః సర్వజ్ఞో మమ యజ్ఞప్రధానతా ॥25॥

అత్యర్థం భావయేద్దేవం జ్ఞానఖడ్గకరో గురుః ।
నైరృతీం దిశమాసాద్య ప్రక్షిపేదుదగాననః ॥26॥

అర్ఘ్యాంబు పంచగవ్యం చ సమంతాన్ముఖమండపే ।

ఈ విధంగా ఆచార్యుడు శివహస్తనిధానము చేసి, దానిని తన శిరస్సుపై నుంచుకొని 'నేనే శివుడను, సర్వమూలమయినవాడను, సర్వజ్ఞుడను, నాకే యజ్ఞప్రక్రియలో ప్రాధాన్యము' అని భావించుచు, శివధ్యానము చేయుచు, జ్ఞానమనెడి ఖడ్గమును చేతబట్టి, నైరృతి దిక్కువైపు వెళ్ళి, ఉత్తరాభిముఖుడై, అర్ఘ్యజలమును సమర్పించి, యజ్ఞమండపము యొక్క నలువైపులా పంచగవ్యములు చల్లాలి.

చతుష్పథాంతసంస్కారైర్వీక్షణాద్యైః సుసంస్కృతైః ॥27॥

విక్షిప్య వికిరాంస్తత్ర కుశకూర్చోపసంహరేత్ ।
తానీశదిశి వర్ధన్యామాసనాయోపకల్పయేత్ ॥28॥

చతుష్పథాంతములందు చేయు వీక్షణాది సంస్కారములను నిర్వహించి, అచట వెదజల్లబడిన తెల్ల ఆవాలు వంటి వాటిని దర్భలతో చేసిన కూర్చ(చీపురు)తో ఉపసంహరించాలి. వాటితో ఈశాన్యమునందు వర్ధినీ కలశము నుంచుటకు అవసరమైన ఆసనమును సమకూర్చాలి.

నైర్ఋతే వాస్తుగీర్వాణా(న్) ద్వారే లక్ష్మీం ప్రపూజయేత్ ।
పశ్చిమాభిముఖం కుంభం సర్వధాన్యోపరి స్థితమ్ ॥29॥

ప్రణవేన వృషారూఢం సింహస్థాం వర్ధనీం తతః ।
కుంభే సాంగం శివం దేవం వర్ధన్యామస్త్రమర్చయేత్ ॥30॥

తరువాత నైర్ఋతిదిక్కులో వాస్తుదేవతలను, ద్వారమునందు లక్ష్మిని పూజించి, పశ్చిమాభిముఖమగు కలశమును సప్తధాన్యములపై నుంచి ప్రణవము నుచ్చరించుచు కలశముపై వృషారూఢుడైన శివుని సాంగముగా పూజించి, వర్ధనిపై సింహారూఢయైన శక్తిని పూజించాలి.

దిక్షు శక్రాదిదిక్పాలాన్విష్ణుబ్రహ్మశివాదికాన్ ।
వర్ధనీం సమ్యగాదాయ ఘటపృష్ఠానుగామినీమ్ ॥31॥

శివాజ్ఞాం శ్రావయేన్మంత్రీ పూర్వాదీశానగోచరమ్ ।
అవిచ్ఛిన్నపయోధారాం మూలమంత్రముదీరయేత్ ॥32॥

పూర్వాది దిక్కులందు ఇంద్రాది దిక్పాలకులను, మండపమధ్యభాగమున బ్రహ్మ విష్ణు శివాదులను, కలశము యొక్క వెనుకభాగమున నున్న వరిరనిని చక్కగా హస్తమునందు గ్రహించి, మంత్రజ్ఞుడగు గురువు శివుని ఆజ్ఞను వినిపించాలి. ప్రదక్షిణక్రమమున తూర్పునుండి ఈశాన్యము వరకు అవిచ్ఛిన్నజలధారను విడుచుచు మూలమంత్రమునుచ్చరించాలి.

సమంతాద్భ్రామయేదేనాం రక్షార్థం శస్త్రరూపిణీమ్ ।
పూర్వం కలశమారోప్య శస్త్రార్థం తస్య వామతః ।
సమగ్రాసనకే కుంభే యజేద్దేవం స్థిరాసనే ॥33॥

వర్ధన్యాం ప్రణవస్థాయామాయుధం తదను ద్వయోః ॥34॥

భగలింగసమాయోగం విదధ్యాల్లింగముద్రయా ।
కుంభే నివేద్య బోధాంసి మూలమంత్రజపం తథా ॥35॥

యజ్ఞమండపరక్షణమునకై శస్త్రరూపమగు వర్ధనిని నాలుగు వైపులా త్రిప్పవలెను. ముందుగ కలశమును స్థాపించి దాని వామభాగమున వర్ధనిని స్థాపించాలి. ఉత్తమము, స్థిరమగు ఆసనముపై శివుని, ప్రణవముపై నున్న

వర్ధనిపై శివుని ఆయుధములను, ఆ తరువాత ఆ రెండింటినీ కలిపి లింగముద్రచే భగలింగసంయోగమును కల్పించాలి. కలశముపై బోధ(జ్ఞాన)రూపమగు ఖడ్గమును సమర్పించి మూలమంత్రజపము చేయాలి.

తద్దశాంశేన వర్ధన్యాం రక్షాం విజ్ఞాపయేదపి ।
గణేశం వాయవేఽభ్యర్చ్య హరం పంచామృతాదిభిః ॥36॥

స్నాపయేత్పూర్వవత్ప్రార్చ్య కుండే చ శివపావకమ్ ।
విధివచ్చరుం కృత్వా సంపాతాహుతిశోధితమ్ ॥37॥

దేవాగ్న్యాత్మవిభేదేన దర్వ్యా తం విభజేత్త్రిధా ।
దత్త్వా భాగౌ శివాగ్నిభ్యాం సంరక్షేద్భాగమాత్మని ॥38॥

ఆ జపములో దశాంశహోమం చేసి వర్ధనిలో రక్షను ఘోషించాలి. వాయువ్యమున గణేశపూజ చేసి, పంచామృతాదులతో శివునకు స్నానము చేయించి, సంపాతాహుతి విధానముతో శోధించి, తరువాత శివుడు, అగ్ని, ఆత్మ ముగ్గురికి చిన్న గరిటతో ఆ చరువును మూడు భాగములు చేసి శివాగ్నికుండములో సమర్పించి, తన భాగమును సురక్షితముగ వుంచుకొనవలెను.

నరేణ వర్మణా దేయం పూర్వతో దంతధావనమ్ ।
భస్మఘోరశిఖాభ్యాం వా దక్షిణే పశ్చిమే మృదమ్ ॥39॥

సద్యోజాతేన చ హృదా చోత్తరే వాఽఽమలీఫలమ్ ।
జలం వామేన శిరసా ఈశే గంధాన్వితం జలమ్ ।
పంచగవ్యం పలాశాదిపుటకం వై సమంతతః ॥40॥

తత్పురుషమంత్రమునకు 'హుం' చేర్చి ఉచ్చరిస్తూ, తూర్పున ఇష్టదేవతకు దంతధావనము సమర్పించాలి. అఘోరమంత్రమునకు 'వషట్' చేర్చి ఉచ్చరించుచు దక్షిణ పశ్చిమదిక్కులలో భస్మమును, సద్యోజాత మంత్రమునకు హృదాదిమంత్రమును చేర్చి ఉసిరికాయను, వామదేవమంత్రమునకు 'స్వాహా' చేర్చి జలమును నివేదించాలి. ఈశానమంత్రముతో ఈశాన్యదిక్కున సుగంధజలమును పంచగవ్యమును సమర్పించాలి. పలాశములు మొదలగువాటి దొన్నెలను అన్ని దిక్కులందు ఉంచాలి.

ఐశాన్యాం కుసుమం దద్యాదాగ్నేయ్యాం దిశి రోచనామ్ ॥41॥

అగరుం నిర్‌ఋతాశాయాం వాయవ్యాం చ చతుస్సమమ్ ।
హోమద్రవ్యాణి సర్వాణి సద్యోజాతైః కుశైః సహ ॥42॥

దండాక్షసూత్రకౌపీనభిక్షాపాత్రాణి రూపిణే ।
కజ్జలం కుంకుమం తైలం శలాకాం కేశశోధినీమ్ ।
తాంబూలం దర్పణం దద్యాదుత్తరే రోచనామపి ॥43॥

ఈశాన్యమున పుష్పములు, ఆగ్నేయమున గోరోచనము, నైరృతియందు అగరు, వాయవ్యమున చతుఃసమము (రెండు భాగములు కస్తూరి, నాలుగు భాగములు చందనము, మూడు భాగములు కుంకుమము, మూడు భాగములు కర్పూరమును కలిపి చేసిన సుగంధద్రవ్యమునకు చతుఃసమము అనిపేరు)ను సమర్పించాలి. లేతాకులతో పాటు సమస్తహోమద్రవ్యములను, దండము, అక్షసూత్రము, కౌపీనము, భిక్షాపాత్రము, కాటుక, కుంకుమ, సుగంధతైలము, శలాకము, కేశములను శుద్ధముచేయు దువ్వెన, తాంబూలము, అద్దము, గోరోచనము వంటి ద్రవ్యములను ఉత్తరమున సమర్పించాలి.

ఆసనం పాదుకే పాత్రం యోగపట్టాతపత్రకమ్ ॥44॥

ఐశాన్యామీశమంత్రేణ దద్యాదీశానుష్టయే ।
పూర్వస్యాం చరుం సాజ్యం దద్యాద్గంధాదికం నరే ॥45॥

ఆసనము, పాదుకలు, పాత్రలు, యోగపట్టము, ఛత్రములను ఈశాన్యమునందు ఈశానమంత్రమును పఠించుచు శివానుగ్రహమునకై సమర్పించాలి. తూర్పున ఆజ్యసహితమగు చరువును గంధాదులను సమర్పించాలి.

పవిత్రాణి సమాదాయ ప్రోక్షితాన్యర్ఘ్యవారిణా ।
సంహితామంత్రపూతాని నీత్వా పావకసన్నిధిమ్ ॥46॥

అర్ఘ్యజలముచే ప్రక్షాళితములై సంహితామంత్రముతో శోధింపబడిన పవిత్రకములను తీసుకొని అగ్ని సమీపమునకు వెళ్ళవలెను.

కృష్ణాజినాదినాఽఽచ్ఛాద్య స్మరన్ సంవత్సరాత్మకమ్ ।
సాక్షిణం సర్వకృత్యానాం గోప్తారం శివమవ్యయమ్ ॥47॥

స్వేతి హేతి ప్రయోగేణ మంత్రసహితయా పునః ।
శోధయేచ్చ పవిత్రాణి వారాణామేకవింశతిమ్ ॥48॥

కృష్ణమృగచర్మాదులచే వాటిని కప్పి వుంచి, సర్వకర్మలకు సాక్షిస్వరూపుడు, సంరక్షకుడు, అవ్యయ స్వరూపుడును అగు శివుడు అందులో వున్నట్టు భావన చేయాలి. 'స్వాహా' అను అక్షరములను ప్రయోగించుచు, మంత్రసంహితలు పఠించుచు, ఇరువదియొక్క పర్యాయములు ఆ పవిత్రకములను శోధించాలి.

గృహాది వేష్టయేత్సూత్రైర్గంధాద్యం రవయే దదేత్ ।
పూజితాయ సమాచమ్య కృతన్యాసః కృతార్ఘ్యకః ॥49॥

నంద్యాదిభ్యోఽథ గంధాఖ్యం వాస్తోశ్చాథ ప్రవిశ్య చ ।
శస్త్రేభ్యో లోకపాలేభ్యః స్వనామ్నా శివకుంభకే ।
వర్ధన్యై విఘ్నరాజాయ గురవే హ్యాత్మనే యజేత్ ॥50॥

గృహాదులను సూత్రములతో చుట్టి, సూర్యునకు గంధపుష్పాదులు సమర్పించి, ఆచమనపూర్వకముగ అర్ఘ్యప్రదానము చేయాలి. న్యాసము చేసి నంది మొదలగు ద్వారపాలకులకు, వాస్తుదేవతలకు గంధాదులు

సమర్పించాలి. యజ్ఞమండపమును ప్రవేశించి శివకలశముపైనను, నాలుగు దిక్కులందు ఇంద్రాది లోకపాలకులను, వారి శస్త్రములను నామమంత్రములతో పూజించవలెను. తరువాత వర్ధనిని విఘ్నేశ్వరుని, గురువును, తనను పూజించాలి.

అథ సర్వౌషధీలిప్తం ధూపితం పుష్పదూర్వయా ॥51॥

ఆమంత్ర్య చ పవిత్రం తద్విధాయాంజలిమధ్యగమ్ ।
ఓం సమస్తవిధిచ్ఛిద్రపూరణే చ విధిం ప్రతి ॥52॥

ప్రభావాన్మంత్రయామి త్వాం త్వదిచ్ఛావాప్తికారికామ్ ।
తత్సిద్ధిమనుజానీహి యజతశ్చిదచిత్పతే ॥53॥

సర్వథా సర్వదా శంభో నమస్తేఽస్తు ప్రసీద మే ।
ఆమంత్రితోఽసి దేవేశ సహ దేవ్యా గణేశ్వరైః ॥54॥

మంత్రేశైర్లోకపాలైశ్చ సహితః పరిచారకైః ।
నిమంత్రయామ్యహం తుభ్యం ప్రభాతే తు పవిత్రకమ్ ॥55॥

నియమం చ కరిష్యామి పరమేశ తవాజ్ఞయా ।
ఇత్యేవం దేవమామంత్ర్య రేచకేనామృతీకృతమ్ ॥56॥

శివాంతం మూలముచ్చార్య తచ్ఛివాయ నివేదయేత్ ।
జపం స్తోత్రం ప్రణామం చ కృత్వా శంభుం క్షమాపయేత్ ॥57॥

సర్వౌషధులతో తడపబడినవి, ధూపదూషితమయినవి, పుష్పదూర్వాదులచే పూజింపబడినవి అయిన పవిత్రకములను అంజలితో పట్టుకొని ఈవిధంగా ప్రార్థించాలి. "సర్వకారణభూతుడవగు పరమేశ్వరా! నీ పూజలో జరిగిన లోపములను తొలగించుటకై నిన్ను ప్రార్థించుచున్నాను. సకల మనోరథములను సఫలము చేయు సిద్ధిని ప్రసాదించమని కోరుతున్నాను. నిన్ను ఆరాధించు నాకు అట్టి సిద్ధిని ప్రసాదించుము. చైతన్య ప్రభూ! సదా సర్వథా శంభో నిన్ను నమస్కరింతును. అనుగ్రహించుము. దేవేశ! పార్వతీదేవితోడను, గణేశ్వరునితోడను నిన్ను ఆహ్వానించుచున్నాను. మంత్రాధిపతులతోను, లోకపాలకులతోను, సేవకులతోను కూడిన నిన్ను ఆహ్వానించు చున్నాను. నీ ఆజ్ఞానుసారము రేపటి ప్రాతఃకాలమున పవిత్రారోహణము చేసి దానికి సంబంధించిన నియమములను పాటింతును"– అని ప్రార్థించి శివుని ఆవాహనము చేసి, రేచకప్రాణాయామముతో అమృతీకరణక్రియను పూర్తి చేసి, మూలమంత్రమును జపించి, దానిని శివునకు సమర్పించాలి. జప, స్తోత్ర ప్రణామాదులు చేసి జరిగిన లోపములను క్షమించమని శివుని వేడుకొనవలెను.

హుత్వా చరోస్తృతీయాంశం తద్ద(తం ద)దీత శివాగ్నయే ।
దిగ్వాసిభ్యో దిగీశేభ్యో భూతమాత్రగణైః సహ ॥58॥

రుద్రేభ్యః క్షేత్రపాదిభ్యో నమః స్వాహా బలిస్త్వయమ్ ।
దిగ్గజాద్యైశ్చ పూర్వాదౌ క్షేత్రాయ చాగ్నయే బలిః ॥59॥

సమాచమ్య విధిచ్ఛిద్రపూరకం హోమమాచరేత్ ।
పూర్ణాం వ్యాహృతిహోమం చ కృత్వా రుంధీత పావకమ్ ॥60॥

తత ఓమాగ్నయే స్వాహా స్వాహా సోమాయ చైవ హి ।
ఓమగ్నీషోమాభ్యాం స్వాహాఽగ్నయే స్విష్టకృతే తథా ।
ఇత్యాహుతిచతుష్కం తు దత్వా కుర్యాత్తు యోజనామ్ ॥61॥

తరువాత చరువులోని మూడవ భాగమును హోమం చేయాలి. దానిని శివస్వరూపుడగు అగ్నికి, దిక్కులలో నివసించువారికి, దిక్పాలకులకు, మాతృగణములకు, భూతగణములకు, ఏకాదశరుద్రులకు, క్షేత్రపాలురకు, వారివారి నామమంత్రములకు 'నమః, స్వాహా' పదములను చేర్చి ఆహుతి రూపమున సమర్పించాలి. తరువాత ఆయా దేవతల చతుర్థ్యంతనామములకు 'అయం బలిః' అను పదములు చేర్చి బలిని సమర్పించాలి. పూర్వాది దిక్కులందు దిగ్గజాదులకు, దిక్పాలకులకు, క్షేత్రపాలునికి, అగ్నిదేవతకు బలిసమర్పణ చేయవలెను. తరువాత పూర్ణాహుతి, వ్యాహృతిహోమములు చేసి అగ్నిదేవునికి 'ఓం అగ్నయే స్వాహా', 'ఓం సోమాయ స్వాహా', 'ఓం అగ్నీషోమాభ్యాం స్వాహా', 'ఓం అగ్నయే స్విష్టకృతే స్వాహా', అను నాలుగు మంత్రములతో నాలుగు ఆహుతుల నిచ్చి అగ్నిదేవుని అవరుద్ధుని చేయాలి. ఆ తరువాత పనులను ఏర్పాటు చేసుకొనవలెను.

వహ్నికుండార్చితం దేవం మండలాభ్యర్చితే శివే ॥62॥

నాడీసంధానరూపేణ విధినా యోజయేత్తతః ।
వంశాదిపాత్రే విన్యస్య అస్త్రం చ హృదయం తతః ॥63॥

అగ్నికుండములో పూజింపబడిన ఆరాధ్యదేవతయగు శివుని పూజామండపమున పూజించి కలశస్థశివునిలో నాడీసంధానవిధితో ఐక్యము చేయవలెను. 'ఫట్', 'నమః' అను పదముల నుపయోగించి అస్త్రన్యాసము, హృదయ న్యాసములను చేసి పవిత్రకములన్నిటినీ వెదురుబుట్టలో వుంచి, (శాంతికళాత్మనే నమః, విద్యాకళాత్మనే నమః, నివృత్తికళాత్మనేనమః, ప్రతిష్ఠాకళాత్మనే నమః, శాంత్యతీతకళాత్మనే నమః అను) కళామంత్రములతో వాటిని అభిమంత్రించాలి.

షడంగం బ్రహ్మమూలైర్వా హృద్వర్మాస్త్రం చ యోజయేత్ ॥64॥

విధాయ సూత్రైః సంవేష్ట్య పూజయిత్వాఽంగసంభవైః ।
రక్షార్థం జగదీశాయ భక్తినమ్రః సమర్పయేత్ ॥65॥

తరువాత ప్రణవమంత్రముతో గాని, మూలమంత్రముతో గాని, షడంగన్యాసము చేసి, 'నమః', 'హుం', 'ఫట్' ఉచ్చరించుచు పవిత్రకములపై క్రమముగ హృదయ, కవచ, అస్త్రములను సంధింపచేసి, వాటి నన్నింటిని

సూత్రములతో చుట్టబెట్టవలెను. తరువాత అంగమంత్రములతో వాటిని పూజించి, భక్తినమ్రుడై, రక్షణకోసము శివునకు వాటిని సమర్పించాలి.

పూజితే పుష్పధూపాద్యైర్దత్త్వా సిద్ధాంతపుస్తకే ।
గురోః పాదాంతికం గత్వా భక్త్యా దద్యాత్పవిత్రకమ్ ॥66॥

పుష్ప, ధూప, దీపాదులతో పూజించబడిన సిద్ధాంతగ్రంథముపై పవిత్రకమును సమర్పించి, గురుచరణ సన్నిధి చేరి ఆయనకు భక్తిపూర్వకముగా పవిత్రకములను సమర్పించాలి.

నిర్గత్య బహిరాచమ్య గోమయే మండలత్రయే ।
పంచగవ్యం చరుం దంతధావనం చ క్రమాద్యజేత్ ॥67॥

అచట నుండి వెలుపలికి వచ్చి, ఆచమనంచేసి, గోమయముతో అలికిన మండలత్రయముపై, వరుసగ పంచగవ్యమును, చరువును, దంతధావనమును పూజించాలి.

స్వాచాంతో మంత్రసన్నద్ధః కృతసంగీతజాగరః ।
స్వపేదంతః స్మరన్నీశం బుభుక్షుర్దర్భసంస్తరే ॥68॥

అనేనైవ ప్రకారేణ ముముక్షురపి సంవిశేత్ ।
కేవలం భస్మశయ్యాయాం సోపవాసః సమాహితః ॥69॥

తరువాత ఆచమనం చేసి, మంత్రములచే ఆవృతుడై రక్షణను కల్పించుకున్న సాధకుడు, రాత్రియంతయు సంగీతముతో జాగరణము చేయాలి. జాగరణ చేయలేని వాడు అర్ధరాత్రి దాటిన తరువాత శివుని స్మరించుచు, కుశాసనముపై నిదురించాలి. మోక్షేచ్ఛ గలవాడు ఈవిధంగా జాగారము చేసి ఉపవాసపూర్వకముగ ఏకాగ్రచిత్తుడై భస్మశయ్యపై నిదురించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పవిత్రాధివాసనవిధికథనం నామ అష్టసప్తతితమోఽధ్యాయః ॥78॥

అగ్నిమహాపురాణంలో పవిత్రాధివాసన విధికథనమనే డెబ్బై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనాశీతిసప్తతితమోఽధ్యాయః – డెబ్బై తొమ్మిదవ అధ్యాయం

పవిత్రారోహణవిధిః – పవిత్రారోహణవిధి

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

అథ ప్రాతః సముత్థాయ కృతస్నానః సమాహితః ।
కృతసంధ్యార్చనో మంత్రీ ప్రవిశ్య మఖమండలమ్ ॥1॥

సమాదాయ పవిత్రాణి అవిసర్జితదేవతః ।
ఐశాన్యాం భాజనే శుద్ధే స్థాపయేత్కృతమండలే ॥2॥

ఉపాసకుడు ప్రాతఃకాలముననే లేచి, స్నానమాచరించి, ప్రశాంతచిత్తుడై, సంధ్యావందనమాచరించి, యజ్ఞమండపము ప్రవేశించి, దేవతావిసర్జనము చేయని పవిత్రములను శుద్ధమగు పాత్రలోవుంచి, ఆ పాత్రను మండలముపై ఈశాన్య దిక్కునందుంచాలి.

తతో విసర్జ్య దేవేశం నిర్మాల్యమపనీయ చ ।
పూర్వవద్భూతలే శుద్ధే కృత్వాఽఽహ్నికమథద్వయమ్ ॥3॥

తరువాత దేవేశుడగు శివుని విసర్జించి, నిర్మాల్యమును తొలగించి, వెనుకటి వలె పరిశుద్ధమగు నేలమీద రెండుసార్లు ఆహ్నిక కృత్యములు చేయాలి.

ఆదిత్యద్వారదిక్పాలకుంభేశానౌ శివేఽనలే ।
నైమిత్తికీం సవిస్తారాం కుర్యాత్పూజాం విశేషతః ॥4॥

శివాగ్నిలో సూర్యునకు, ద్వారపాలకులకు, దిక్పాలకులకు, కలశమునకు, ఈశ్వరునకు విశేషరూపమున సవిస్తరముగా నైమిత్తికపూజను చేయాలి.

మంత్రాణాం తర్పణం ప్రాయశ్చిత్తహోమం శరాణునా ।
అష్టోత్తరశతం కృత్వా దద్యాత్పూర్ణాహుతిం శనైః ॥5॥

అస్త్రమంత్రముతో మంత్రతర్పణమును, నూట ఎనిమిది పర్యాయములు ప్రాయశ్చిత్తహోమములు చేసి మెల్లగా పూర్ణాహుతిని సమర్పించాలి.

పవిత్రం భానవే దత్త్వా సమాచమ్య దదీత చ ।
ద్వారపాలాదిదిక్పాలకుంభవర్ధనికాదిషు ॥6॥

తరువాత సూర్యునకు పవిత్రకమును సమర్పించి, ఆచమనం చేసి, ద్వారపాలాదులకు, దిక్పాలకులకు, కుంభవర్ధినీ మొదలగు వారికి పవిత్రకములను సమర్పించాలి.

సన్నిధానే తతః శంభోరుపవిశ్య నిజాసనే ।
పవిత్రమాత్మనే దద్యాద్గణాయ గురువహ్నయే ॥7॥

శివుని సమీపమున తన ఆసనముపై కూర్చొని, తనకు, గణమునకు, గురువునకు, అగ్నికి పవిత్రకములను ఇవ్వవలెను.

ఓం కాలాత్మనా త్వయా దేవ యద్దిష్టం మామకే విధౌ ।
కృతం క్లిష్టం సముత్సృష్టం కృతం గుప్తం చ యత్కృతమ్ ॥8॥

తదస్తు క్లిష్టమక్లిష్టం కృతం క్లిష్టమసంస్కృతమ్ ।
సర్వాత్మనాஉమునా శంభో పవిత్రేణ త్వదిచ్ఛయా ॥9॥

ఓం పూరయ మఖవ్రతం నియమేశ్వరాయ స్వాహా ॥10॥

శివుని ఇట్లు ప్రార్థించాలి. "కాలస్వరూపుడవైన ఓ పరమశివా! నీచే ఆదేశించబడిన కార్యమును నిర్వహించుటలో ఏవైన లోపములు చేసివున్నచో, చేయదగిన దానిని చేయకున్నచో, వివరింపదగిన దానిని దాచి వుంచినచో, తెలిసీ తెలియక చేసిన సంస్కారశూన్యములగు కర్మలన్నియు ఈ పవిత్రారోహణకార్యముచే పరిపూర్ణమగు గాక! శంభూ! ఈ పవిత్రకముచే పూర్తిగా ప్రసన్నుడవై నా వాంఛను పరిపూర్ణము చేయుము' అని ప్రార్థించి 'ఓం పూరయ పూరయ మఖవ్రతం నియమేశ్వరాయ స్వాహా' అను మంత్రమును పఠించాలి.

ఆత్మతత్త్వే ప్రకృత్యంతే పాలితే పద్మయోనినా ।
మూలం లయాంతముచ్చార్య పవిత్రేణార్చయేచ్ఛివమ్ ॥11॥

ఆత్మతత్త్వమునుండి ప్రకృతితో అంతమగు సృష్టికి కారణమైన బ్రహ్మకు 'ఓం నమః శివాయ' అను మూలమంత్రము నుచ్చరించుచు పవిత్రకమును సమర్పించాలి.

విద్యాతత్త్వే చ విద్యాంతే విష్ణుకారణపాలితే ।
ఈశ్వరాంతం సముచ్చార్య పవిత్రమధిరోపయేత్ ॥12॥

స్థితికారకుడైన మహావిష్ణువునకు శివాంతమగు మూలమంత్రమును నుచ్చరించుచు పవిత్రకమును సమర్పించాలి.

శివాంతే శివతత్త్వే చ రుద్రకారణపాలితే ।
శివాంతం మంత్రముచ్చార్య తస్మై దేయం పవిత్రకమ్ ॥13॥

'రుద్రకారణపాలిత శివతత్త్వేశ్వరాయ ఓం నమః శివాయ' అను మంత్రమును పఠించుచు, రుద్రునకు పవిత్రకమును సమర్పించాలి.

సర్వకారణపాలేషు శివముచ్చార్య సువ్రత ।
మూలం లయాంతముచ్చార్య దద్యాద్గంగావతారకమ్ ॥14॥

సువ్రతుడైన ఉపాసకుడు 'సర్వకారణపాలాయ శివాయ ఓం నమః శివాయ' అను మంత్రము నుచ్చరించుచు, శివునకు 'గంగావతార'మను పవిత్రకమును సమర్పించాలి.

ఆత్మవిద్యాశివైః ప్రోక్తం ముముక్షూణాం పవిత్రకమ్ ।
వినిర్దిష్టం బుభుక్షూణాం శివతత్త్వాత్మభిః క్రమాత్ ॥15॥

స్వాహాంతం వా నమోంతం వా మంత్రమేషాముదీరయేత్ ॥16॥

ముముక్షువులగువారికి ఆత్మతత్త్వము, విద్యాతత్త్వము, శివతత్త్వముల క్రమమున మంత్రోచ్చారణము చేయుచు పవిత్రకములను సమర్పించాలి. బుభుక్షువు (భోగేచ్ఛకలవారికి) శివతత్త్వము, విద్యాతత్త్వము, ఆత్మతత్త్వము అను క్రమమున మంత్రోచ్చారణపూర్వకముగ పవిత్రకములను సమర్పించాలి. ముముక్షువులు స్వాహాంతమంత్రములను, భోగేచ్ఛకలవారు నమోంతమంత్రములనుచ్చరించాలి.

ఓం హామాత్మతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।
ఓం హాం విద్యాతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।
ఓం హౌం శివతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।
ఓం హౌం సర్వతత్త్వాధిపతయే శివాయ స్వాహా ॥17॥

"ఓం హాం ఆత్మతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।
ఓం హాం విద్యాతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।
ఓం హౌం శివతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।
ఓం హౌం సర్వతత్త్వాధిపతయే శివాయ స్వాహా ।"
(ఇవి 'స్వాహా' మంత్రములు ('స్వాహా'కు బదులుగా 'నమః'ను చేర్చిన నమోంతమంత్రములగును.)

నత్వా గంగావతారం తు ప్రార్థయేత్తం కృతాంజలిః ।
త్వం గతిః సర్వభూతానాం సంస్థితిస్త్వం చరాచరే ॥18॥

అంతశ్చారేణ భూతానాం ద్రష్టా త్వం పరమేశ్వర ।
కర్మణా మనసా వాచా త్వత్తో నాన్యా గతిర్మమ ॥19॥

మంత్రహీనం క్రియాహీనం ద్రవ్యహీనం చ యత్కృతమ్ ।
జపహోమార్చనైర్హీనం కృతం నిత్యం మయా తవ ॥20॥

గంగావతారమను పవిత్రమును సమర్పించిన పిదప నమస్కరించి శివునిట్లు ప్రార్థించవలెను -

"ఓ పరమేశ్వరా! సమస్తప్రాణులకు నీవే దిక్కు. చరాచరప్రపంచమునకు నీవే ఆశ్రయమైనవాడవు. విశ్వాంతరాళములో సంచరించు సమస్తభూతములకు సాక్షీభూతుడవు. మనోవాక్కాయ కర్మలందు నీవు దప్ప నాకు వేరొక దిక్కు లేదు. ప్రతినిత్యము నేను చేయు నీ జప, హోమ, అర్చనలలో దొరలిన మంత్రలోపము, క్రియా

లోపము, ద్రవ్యలోపములను, చేయవలసిన దానిని చేయకపోయినను, వాక్యలోపములను కర్మలోపములను, ఇతర అన్ని లోపములను మన్నించి, నేను చేసిన కర్మలను పరిపూర్ణము చేయుము".

సుపూతస్త్వం పరేశాన పవిత్రం పాపనాశనమ్ ॥21॥

త్వయా పవిత్రితం సర్వం జరత్స్థావరజంగమమ్ ।
ఖండితం యన్మయా దేవ వ్రతం వైకల్యయోగతః ।
ఏకీభవతు తత్సర్వం తవాఽఽజ్ఞాసూత్రగుంఫితమ్ ॥22॥

"పరమేశ్వరా! నీవు పరమపవిత్రుడవు! నీకు సమర్పించిన పవిత్రకము సమస్తపాపములను నశింపచేయును! స్థావరజంగమాత్మకమైన ఈ జగత్తంతయు నీచే పావనము చేయబడినది. వ్యాకులత్వముచేత గాని, అంగవైకల్యముచేత గాని నాచే ఏ వ్రతము ఖండితము చేయబడినదో అది నీయాజ్ఞ అనెడి సూత్రము చేత కట్టబడి అఖండమగు గాక"!

జపం నివేద్య దేవస్య భక్త్యా స్తోత్రం విధాయ చ ॥23॥

నత్వా తు గురుణాఽఽదిష్టం గృహ్ణీయాన్నియమం నరః ।
చతుర్మాసం త్రిమాసం వా త్ర్యహమేకాహమేవ చ ॥24॥

ప్రణమ్య క్షమయిత్వేశం గత్వా కుండాంతికం వ్రతీ ।
పావకస్థే శివేఽప్యేవం పవిత్రాణాం చతుష్టయమ్ ॥25॥

సమారోప్య సమభ్యర్చ్య పుష్పధూపాక్షతాదిభిః ।
అంతర్బలిం పవిత్రం చ రుద్రాదిభ్యో నివేదయేత్ ॥26॥

ఇట్లు ఉపాసకుడు భక్తి పూర్వకముగా భగవంతుని స్తుతించి, నమస్కరించి, గురువు ఆదేశించిన రీతిన నాలుగు మాసములు లేదా మూడు మాసములు, మూడు రోజులు గాని, ఒక్కరోజు గాని వ్రతనియమములు శ్రద్ధగా పాటించవలెను. శివునికి నమస్కరించి, లోపములను క్షమించమని ప్రార్థించి, కుండము చెంతకు వెళ్ళ అగ్ని యందున్న శివునకు నాలుగు పవిత్రకములు సమర్పించి, పుష్ప, ధూప, అక్షతాదులతో పూజించవలెను. రుద్రాదులకు అంతర్బలిని, పవిత్రకములను సమర్పించాలి.

ప్రవిశ్యాంతః శివం స్తుత్వా సప్రమాణం క్షమాపయేత్ ।
ప్రాయశ్చిత్తకృతం హోమం కృత్వా హుత్వా చ పాయసమ్ ॥27॥

శనైః పూర్ణాహుతిం దత్త్వా వహ్నిస్థం విసృజేచ్ఛివమ్ ।
హోమం వ్యాహృతిభిః కృత్వా రున్ధ్యాన్నిష్ఠురయాఽఽనలమ్ ॥28॥

అగ్న్యాదిభ్యస్తతో దద్యాదాహుతీనాం చతుష్టయమ్ ।
దిక్పతిభ్యస్తతో దద్యాత్సపవిత్రం బహిర్బలిమ్ ॥29॥

సిద్ధాంతపుస్తకే దద్యాత్సప్రమాణం పవిత్రకమ్ ॥30॥

పూజామంటపములోనికి ప్రవేశించి, శివుని స్తుతించి, క్షమాపణలను కోరి, ప్రాయశ్చిత్తహోమములను నిర్వహించి, పాయసమును ఆహుతిగా నిచ్చి మెల్లగా పూర్ణాహుతిని సమర్పించి అగ్నియందలి శివుని విసర్జించవలెను. వ్యాహృతి హోమములు చేసి నిష్ఠురతో అగ్నినిరోధము చేసి, అగ్న్యాదులకు నాలుగు ఆహుతులను సమర్పించిన తరువాత దిక్పాలకులకు బాహ్యబలిని, పవిత్రకములను సమర్పించాలి. సిద్ధాంతపుస్తకమునకు సప్రమాణమయిన పవిత్రకమును సమర్పించాలి.

ఓం హాం భూః స్వాహా ఓం హాం భువః స్వాహా ।
ఓం హాం స్వః స్వాహా ఓం హాం భూర్భువః స్వః స్వాహా ॥31॥

హోమం వ్యాహృతిభిః కృత్వా దత్త్వాహుతిచతుష్టయమ్ ॥32॥

ఓం హాం అగ్నీషోమాభ్యాం స్వాహా । ఓం హామగ్నయే ।
ఓం హామగ్నయే స్విష్టకృతే స్వాహా ॥33॥

'ఓం హాం భూః స్వాహా! ఓం హాం భువః స్వాహా । ఓం హాం స్వః స్వాహా । ఓం హాం భూర్భువః స్వః స్వాహా' అను మంత్రములతో నాలుగు వ్యాహృతలను,'ఓం హాం హాం అగ్నీషోమాభ్యాం స్వాహా! ఓం హాం అగ్నయే స్వాహా! ఓం హాం అగ్నయే స్విష్టకృతే స్వాహా' అను మంత్రములతో అగ్నికి నాలుగు హోమములు సమర్పించాలి.

గురుం శివమివాభ్యర్చ్య వస్త్రభూషాదివిస్తరైః ।
సమగ్రం సఫలం తస్య క్రియాకాండాది వార్షికమ్ ॥34॥

యస్య తుష్టో గురుః సమ్యగిత్యాహ పరమేశ్వరః ।
ఇత్థం గురోః సమారోప్య హృదాలంబి పవిత్రకమ్ ॥35॥

శివస్వరూపుడయిన గురువును శివుని వలెనే వివిధములైన వస్త్రభూషణాదులతో పూజించాలి. ఎవని క్రియాకాండ నిర్వహణవిషయమున గురువు పూర్తిగా సంతృప్తుడై యున్నాడో, అతని కర్మలన్నియు సఫలములగునని పరమేశ్వర వచనము. ఈ విధంగా గురువును పూజించి ఆయనకు హృదయముపై వ్రేలాడెడు పవిత్రకమును సమర్పించాలి.

ద్విజాదీన్భోజయిత్వా తు భక్త్యా వస్త్రాదికం దదేత్ ।
దానేనానేన దేవేశః ప్రీయతాం మే సదాశివః ॥36॥

తరువాత బ్రాహ్మణాదులను భుజింప చేసి భక్తిపూర్వకముగా వారికి వస్త్రదానము చేసి 'దేవేశుడైన సదాశివుడు నేను చేసిన దానాదులతో సంతసించు గాక!' అని ప్రార్థించాలి.

భక్త్యా స్నానాదికం ప్రాతః కృత్వా శంభోః సమాహరేత్ ।
పవిత్రాణ్యష్టపుష్పైస్తం పూజయిత్వా విసర్జయేత్ ॥37॥

మరుసటి ప్రాతఃకాలమున స్నానాదికములు ముగించి భక్తిపూర్వకముగ శివుని విగ్రహము (లింగము) నుండి పవిత్రకములను ప్రోగుచేసి, శివునకు అష్టపుష్పపూజ చేసి అతనిని విసర్జించాలి.

నిత్యం నైమిత్తికం కృత్వా విస్తరేణ యథా పురా ।
పవిత్రాణి సమారోప్య ప్రణమ్యాగ్నౌ శివం యజేత్ ॥38॥

తరువాత వెనుకటివలెనే సవిస్తరముగ నిత్య మరియు నైమిత్తిక పూజలు చేసి పవిత్రకములు సమర్పించి, నమస్కరించి, అగ్నియందు శివుని పూజించాలి.

ప్రాయశ్చిత్తం తతోఽస్త్రేణ హుత్వా పూర్ణాహుతిం యజేత్ ।
భుక్తికామః శివాయాథ కుర్యాత్కర్మసమర్పణమ్ ॥39॥

త్వత్ప్రసాదేన కర్మేదం మమాస్తు ఫలసాధకమ్ ।
ముక్తికామస్తు కర్మేదం మాస్తు మే నాథ బంధకమ్ ॥40॥

అస్త్రమంత్రముతో ప్రాయశ్చిత్తహోమం చేసి పూర్ణాహుతిని సమర్పించాలి. ప్రాపంచిక సుఖేచ్ఛ గలిగిన వాడు తను చేసిన కర్మలు నన్నిటినీ శివునికి సమర్పించి, 'ప్రభో! నీ అనుగ్రహము చేత నేను చేసిన కర్మల వలన నాకు మనోవాంఛిత ఫలములు లభించు గాక!' అని ప్రార్థించవలెను. మోక్షేచ్ఛ కలవాడు 'ఓ నాథా! నేను చేసిన కర్మ బంధహేతువుకాకుండు గాక!' అని ప్రార్థించవలెను. తరువాత అగ్నిలో వుండు శివునకు నాడీయోగముచే అంతరాత్మలోని శివునితో ఐక్యమును కల్పించాలి.

వహ్నిస్థం నాడీయోగేన శివం సంయోజయేచ్ఛివే ।
హృది న్యస్యాణుసంఘాతం పావకం చ విసర్జయేత్ ॥41॥

సమాచమ్య ప్రవిశ్యాంతః కుంభానుగతసంవరాన్ ।
శివం సంయోజ్య సాక్షేపం క్షమస్వేతి విసర్జయేత్ ॥42॥

విసృజ్య లోకపాలాదీనాదాయేశాత్పవిత్రకమ్ ।
సతి చండేశ్వరే పూజాం కృత్వా దత్త్వా పవిత్రకమ్ ॥43॥

తన్నిర్మల్యాదికం తస్మై సపవిత్రం సమర్పయేత్ ।
అథవా స్థండిలే చండం విధినా పూర్వవద్యజేత్ ॥44॥


యత్కించిద్వార్షికం కర్మ కృతం న్యూనాధికం మయా ।
తదస్తు పరిపూర్ణం మే చండనాథ తవాజ్ఞయా ॥45॥

ఇతి విజ్ఞాప్య దేవేశం నత్వా స్తుత్వా విసర్జయేత్ ।
త్యక్తనిర్మాల్యకః శుద్ధః స్నాపయిత్వా శివం యజేత్ ।
పంచయోజనసంస్థోఽపి పవిత్రం గురుసన్నిధౌ ॥46॥

తరువాత అణుసముదాయమును హృదయముగ న్యసించి అగ్నిని విసర్జించి, ఆచమనం చేసి, పూజా మండపమును ప్రవేశించి, కలశములోని నీటిని నలుమూలలా చల్లుచూ శివునితో సంయుక్తమగునట్లు చేసి, 'ప్రభూ! నా లోపములను క్షమించుము'. అని ప్రార్థించి విసర్జించవలెను. తరువాత లోకపాలాదులను విసర్జించి, శివుని విగ్రహము నుండి పవిత్రకములను తీసి, చండేశ్వరపూజానంతరము వాటిని శివనిర్మాల్యాదులతో పాటు సమర్పించాలి. లేదా వేదిక మీద వెనుకటి వలె చండేశ్వరుని పూజించి చండనాథా! నీవు చెప్పినట్టు నేను చేసిన వార్షిక కర్మయందు న్యూనత్వరూపదోషము గాని, అధికత్వరూపదోషముగాని ఉన్నచో దానిని తొలగించి, నేనుజేసిన పూజ సాంగోపాంగముగ సంపూర్ణమగునట్లు చేయుము" అని ప్రార్థించవలెను. తరువాత చండేశ్వరుని స్తుతించి, నమస్కరించి, విసర్జించాలి. నిర్మాల్యమును తొలగించిన పిమ్మట శుద్ధుడై, శివునికి స్నానము చేయించి పూజించాలి. గురువు అయిదు యోజనముల దూరమున నున్నను ఆయన వద్దకెళ్లి పవిత్రారోహణ కర్మ చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పవిత్రారోహణవిధికథనం నామ ఏకోనాశీతితమోఽధ్యాయః ॥79॥

అగ్నిమహాపురాణంలో పవిత్రారోహణవిధి కథనమనే డెబ్బై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



అశీతితమోఽధ్యాయః - ఎనబయ్యవ అధ్యాయం

దమనకారోహణవిధిః - దమనకారోహణవిధి

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే దమనకారోహవిధిం పూర్వవదాచరేత్ ।
హరకోపాత్పురా జాతో భైరవో దమితాః సురాః ॥1॥

ఇపుడు దమనకారోహణవిధిని చెప్పెదను. కార్యము లన్నిటినీ వెనుకటివలె చేయాలి. శివుని కోపము నుండి జన్మించిన భైరవుడు దేవతలను పీడించసాగాడు.

తేనాథ శప్తో విటపో భవేతి త్రిపురారిణా ।
ప్రసన్నేనేరితం చేదం పూజయిష్యంతి యే నరాః ।
పరిపూర్ణం ఫలం తేషామన్యథా న భవిష్యతి ॥2॥

దీనిని చూచి కోపించిన శివుడు 'అతనిని చెట్టువు కమ్మని శపించాడు. (భైరవుడు క్షమాపణలు కోరగా) ప్రసన్నుడైన శివుడు (చెట్టుగానున్న) నిన్ను పూజించు నరులు మాత్రమే పరిపూర్ణఫలములను పొందుదురు. ఇంతకన్న వారికి వేరు మార్గము లేదు అని వరమిచ్చాడు.

సప్తమ్యాం వా త్రయోదశ్యాం దమనం సంహితాణుభిః ॥3॥

సంపూజ్య బోధయేద్వృక్షం భవవాక్యేన మంత్రవిత్ ।
హరప్రసాదసంభూత త్వమత్ర సన్నిధో భవ ॥4॥

శివకాయం సముద్దిశ్య నేతవ్యోఽసి శివాజ్ఞయా ।
గృహేప్యామంత్రణం కుర్యాత్సాయాహ్నే చాధివాసనమ్ ॥5॥

అందువలన సప్తమితిథిన గాని, త్రయోదశి తిథినాడు గాని, మంత్రవేత్త అయిన ఆచార్యుడు సంహితా మంత్రములతో దమనకవృక్షమును పూజించి, 'ఓ దమనక వృక్షమా! శివప్రసాదముచే ఆవిర్భవించిన నీవు ఇచ్చట సుఖాసీనుడవు కమ్ము! శివుని ఆజ్ఞ ననుసరించి నిన్ను శివకార్యార్థమై తీసుకొని వెళ్ళవలసి వున్నది'. అని ఆ వృక్షమును ఇంటికి తీసుకొనివచ్చి, సాయంకాలమున అధివాసనము నిర్వహించాలి.

యథావిధి సమభ్యర్చ్య సూర్యశంకరపావకాన్ ।
దేవస్య పశ్చిమే మూలం దద్యాత్తస్య మృదాయుతమ్ ॥6॥

యదావిధిగ సూర్య, శివ, అగ్నిదేవతలను పూజించి, ఇష్టదేవతకు (లింగమునకు)పశ్చిమమున దమనక వృక్షపుమొక్కను మట్టితో కలిపి నాటవలెను.

వామేన శిరసా వా౽థ నాలం ధాత్రీం తథోత్తరే ।
దక్షిణే భగ్నపత్రం చ ప్రాచ్యాం పుష్పం చ ధావనమ్ ॥7॥

శిరోమంత్రముతో ఆ వృక్షనాళములను వుత్తరదిక్కునందుంచవలెను. రాలిపోయిన దాని ఆకులను దక్షిణదిక్కునందు, పుష్పములను తూర్పు దిక్కునందు వుంచాలి.

పుటికాస్థం ఫలం మూలమథైశాన్యాం యజేచ్ఛివమ్ ।
పంచాంగమంజలౌ కృత్వా ఆమంత్ర్య శిరసి న్యసేత్ ॥8॥

ఆమంత్రితో౽సి దేవేశ ప్రాతఃకాలే మయా ప్రభో ।
కర్తవ్యస్తపసో లాభః పూర్ణం సర్వం తవాజ్ఞయా ॥9॥

ఈశాన్యమున ఒక దొన్నెలో దాని ఫలమూలములను ఉంచి శివుని పూజించాలి. ఆ వృక్షమునకు సంబంధించిన వ్రేళ్ళు, కాడలు, పత్రములు, పువ్వులు, ఫలములు అను పంచాంగములను దోసిలు బట్టి ఆమంత్రణము చేయుచు, శిరస్సుపై వుంచుకొని 'దేవేశ్వరా! నిన్ను ప్రాతఃకాలమున ఆహ్వానించుచున్నాను. నాచేత చేయబడు తపస్సునకు తగిన ఫలము నీ యాజ్ఞచే పొందెదను గాక! చేయు కార్యము సర్వము సాఫల్యమగుగాక!' అని ప్రార్థించాలి.

మూలేన శేషం పాత్రస్థం పిధాయాథ పవిత్రకమ్ ।
ప్రాతః స్నాత్వా జగన్నాథం గంధపుష్పాదిభిర్యజేత్ ॥10॥

తరువాత పాత్రలో వుంచిన మిగిలిన పవిత్రకములను మూలమంత్రముతో ఆచ్ఛాదించి ప్రాతఃకాలము స్నానానంతరం గంధపుష్పాదులతో శివుని పూజించాలి.

నిత్యం నైమిత్తికం కృత్వా దమనైః పూజయేత్తతః ।
శేషమంజలిమాదాయ ఆత్మవిద్యాశివాత్మభిః ॥11॥

మూలాద్యైరీశ్వరాంతైశ్చ చతుర్థాంజలినా తతః ॥12॥

హౌం మహేశ్వరాయ మఖం పూరయ శూలపాణయే నమః ॥13॥

ఇట్లు నిత్యనైమిత్తక కర్మలను నిర్వహించి, దమనకమును పూజించి, దమనపత్రములతో శివుని పూజించాలి. దాని పత్రములను దోసిటిలో పట్టుకుని ఆత్మవిద్యా స్వరూపులయిన ఆచార్యుల చేత 'మూల'మును ఆదిలో కలిగిన (మూలమంత్రము) మంత్రముల చేతగాని, 'ఈశ్వర' పదమును అంతము కలిగిన మంత్రములతో గాని శివుని పూజించాలి. శివుని పూజించి, నాలుగవ అంజలితో దమనకమును' 'ఓం హౌం మహేశ్వరాయ మఖం పూరయ పూరయ శూలపాణయే నమః' అని పలుకుచు దానిని శివునకు అర్పించాలి.

శివం వహ్నిం చ సంపూజ్య గురుం ప్రార్చ్యాథ బోధయేత్ ।
భగవన్నతిరిక్తం వా హీనం వా యన్మయా కృతమ్ ॥14॥

సర్వం తదస్తు సంపూర్ణం యచ్చ దామనకం మమ ।
సకలం చైత్రమాసోత్థం ఫలం ప్రాప్య దివం వ్రజేత్ ॥15॥

ఈ విధముగ శివుని, అగ్నిని, పూజించి గురువుకు విశేష పూజ చేసి 'పూజ్యుడా! నేను దమనకముతో చేసిన పూజలో ఏవైనా ఎక్కువ తక్కువలు వున్నచో అవి నీ కృపచే పరిపూర్ణములగు గాక'! అని ప్రార్థించాలి. ఈవిధంగా దమనకారోహణకర్మ చేసినవాడు చైత్రమాసమునందు సంపూర్ణఫలమును పొంది అంతమున స్వర్గమును చేరుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దమనకారోహణవిధి కథనం నామ అశీతితమోఽధ్యాయః ॥80॥

అగ్నిమహాపురాణంలో దమనకారోహణవిధి కథనమనే ఎనబయ్యవ అధ్యాయం సమాప్తం.



ఏకాశీతితమో౽ధ్యాయః – ఎనబై ఒకటవ అధ్యాయం

సమయదీక్షావిధిః – సమయదీక్షావిధి

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు .

వక్ష్యామి భోగమోక్షార్థం దీక్షాం పాపక్షయంకరీమ్ ।
మలమాయాదిపాశానాం విశ్లేషః క్రియతే యయా ॥1॥

ప్రాపంచిక సుఖాలను, పరలోక ఆనందాలను పొందడానికి, సర్వపాపాలను పరిహరింప చేసుకోవటానికి మల – మాయాది బంధాలను తొలగించే దీక్షాప్రక్రియను గురించి ఇపుడు చెబుతాను.

జ్ఞానం చ జన్యతే శిష్యే సా దీక్షా భుక్తిముక్తిదా ।
విజ్ఞాతకలనామైకో ద్వితీయః ప్రలయాకలః ॥2॥

తృతీయః సకలః శాస్త్రే౽నుగ్రాహ్యస్త్రివిధో మతః ।

శిష్యునిలో జ్ఞానాన్ని కలిగించేది దీక్ష. ఇది భుక్తిని, ముక్తిని రెంటినీ కలుగజేస్తుంది. శిష్యులు మూడు విధాలు. మొదటివాడు విజ్ఞానకలుడు, రెండవవాడు ప్రలయాకలుడు, మూడవవాడు సకలుడు. ఈ విధంగా అనుగ్రహీతలు మూడు విధాలుగా పేర్కొనబడినారు.

తత్రాద్యో మలమాత్రేణ ముక్తో౽న్యో మలకర్మభిః ॥3॥

కలాదిభూమిపర్యంతం స్తంభైస్తు సకలో మతః ।

వీరిలో మొదటివాడయిన విజ్ఞానకలుడు మలరూపమగు పాశముల చేత మాత్రమే బంధించబడినవాడు (మూలమున 'ముక్తాః' అని యున్నది. అది 'యుక్తాః' అయివుండవచ్చును) రెండవవాడయిన ప్రలయాకలుడు మలముల చేతను, కర్మలచేతను బంధించబడినవాడు. కళలు మొదలు భూమి పర్యంతమున్న సకలతత్త్వ సమూహముచే బంధించబడినవాడు సకలుడు అనబడినాడు. ఈ పాశములనుండి ముక్తిని పొందుటకు జీవుడు ఆచార్యునినుండి దీక్షను గ్రహించవలెను.

నిరాధారా౽థ సాధారా దీక్షా౽పి ద్వివిధా మతా ॥4॥

నిరాధారా ద్వయోస్తేషాం సాధారా సకలస్య తు ।
ఆధారనిరపేక్షేణ క్రియతే శంభుచర్యయా ॥5॥

తీవ్రశక్తినిపాతేన నిరాధారేతి సా స్మృతా ।
ఆచార్యమూర్తిమాస్థాయ మాయాతీవ్రాదిభేదయా ॥6॥

శక్త్యా యాం కురుతే శంభుః సా సాధికరణోచ్యతే ।

దీక్ష, నిరాధారా – సాధారా అని రెండు విధములు. పైన పేర్కొన్న మొదటి యిద్దరికీ (విజ్ఞానాకలుడు, ప్రలయాకలుడు) నిరాధార దీక్ష విధించబడినది. సకలాజీవులకు సాధారదీక్ష విహితమైనది. ఎటువంటి ఆచార్యుని అపేక్ష లేకుండగనే శివానుగ్రహముతో ఏర్పడిన తీవ్రశక్తిపాతము ననుసరించి ఇవ్వబడిన దీక్ష నిరాధారాదీక్ష అనబడినది. శివుడు ఆచార్యుని శరీరమునందుండి శిష్యునిలోని శక్తియొక్క మంద, తీవ్రస్థితులను బట్టి ఇచ్చు దీక్ష సాధారదీక్ష అనబడినది.

ఇయం చతుర్విధా ప్రోక్తా సబీజా బీజవర్జితా ॥7॥
సాధికారాఽనధికారా యథా తదభిధీయతే ।

ఈ దీక్ష (సాధారదీక్ష) మరలా సబీజా, నిర్బీజా, సాధికారా, అనధికారా అని నాలుగు విధములుగా చెప్పబడినది. వాటి స్వరూపమిట్లు చెప్పబడింది.

సమయాచార సంయుక్తా సబీజా జాయతే నృణామ్ ॥8॥

నిర్బీజా త్వసమర్థానాం సమయాచారవర్జితా ।
నిత్యే నైమిత్తికే కామ్యే యతః స్యాదధికారితా ॥9॥

సాధికారా భవేద్దీక్షా సాధకాచార్యయోరతః ।
నిర్బీజా దీక్షితానాం తు తథా సమయపుత్రయోః ॥10॥

నిత్యమాత్రాధికారత్వాద్దీక్షా నిరధికారికా ।

సమర్థులకు ఇచ్చు సమయాచారయుక్తమయిన దీక్ష. 'సబీజా దీక్ష' అసమరుల్థకిచ్చు సమయాచార రహితమైన దీక్ష 'నిర్బీజదీక్ష'. నిత్యనైమిత్తిక, కామ్యకర్మలందు సాధకునకు, ఆచార్యునకు అధికారము కలుగజేయు దీక్ష 'సాధికార దీక్ష' అగును. నిర్బీజదీక్షా దీక్షితులకు, సమయాచార దీక్షను స్వీకరించు సాధారణశిష్యులకు, పుత్రుకులను పేరు గల శిష్యులకు నిత్యకర్మలందు మాత్రమే అధికారము. అటువంటివారి కిచ్చు దీక్ష 'నిరధికారదీక్ష' అనబడినది.

ద్వివిధేయం ద్విరూపా హి ప్రత్యేకముపజాయతే ॥11

ఏకా క్రియావతీ తత్ర కుండమండలపూర్వికా ।
మనోవ్యాపారమాత్రేణ యా సా జ్ఞానవతీ మతా ॥12॥

ఈ రెండు (సాధికారా, నిరధికారా) దీక్షలు, ఒక్కొక్కటి మరలా రెండు రెండు విధములగుచున్నవి. మొదటిదయిన 'క్రియావతీ దీక్ష' (అగ్ని) కుండ, (యంత్ర) మండలాది పూజాప్రక్రియల ననుసరించి ఇచ్చునది. (వీటి ప్రస్తావన లేకుండా) కేవలము మనోవ్యాపారమాత్రముతో ఇచ్చు దీక్ష 'జ్ఞానవతీదీక్ష' అనబడినది.

ఇత్థం లబ్ధాధికారేణ దీక్షాఽఽచార్యేణ సాధ్యతే ।
స్కంద దీక్షాం గురుః కుర్యాత్కృత్వా నిత్యక్రియాం తతః ॥13॥

ఓ స్కందా! ఈ విధముగా అధికారము కలిగిన ఆచార్యుడు (లేదా గురువు) మాత్రమే దీక్షనీయవలెను. గురువు తన నిత్యకర్మలననుష్ఠించిన తరువాత దీక్షాకార్యక్రమమును చేపట్టవలెను.

ప్రణవార్ఘ్యం కరాంభోజః కృతద్వారాధిపార్చనః ।
విఘ్నానుత్సార్య దేహల్యాం న్యస్యాస్త్రం స్వాసనే స్థితః ॥14॥

గురువు ప్రణవము నుచ్చరించుచు అర్ఘ్యజలమును చేతబూని ద్వారపాలకులను పూజించి, విఘ్నములను తొలగించి ద్వారగుమ్మముపై అస్త్రన్యాసం చేసి, తన ఆసనము నలంకరించాలి .

కుర్వీత భూతసంశుద్ధిం మంత్రయోగం యథోదితమ్ ।
తిలతండులసిద్ధార్థకుశదూర్వాక్షతోదకమ్ ।
సయవక్షీరనీరం చ విశేషార్ఘ్యమిదం తతః ॥15॥

శాస్త్రోక్తవిధానమున మంత్రపఠనముతో భూతశుద్ధిని చేసి, నువ్వులు, బియ్యము, ఆవాలు, కుశలు, దూర్వాంకురములు (గడ్డిచిగుళ్లు), యవలు, పాలు, నీరు వంటి పదార్థములతో విశేషార్ఘ్యమును సిద్ధము చేసుకోవాలి.

తదంబునా ద్రవ్యశుద్ధిం తిలకం స్వాసనాత్మనోః ॥16॥
పూజనం మంత్రశుద్ధిం చ పంచగవ్యం చ పూర్వవత్ ।

ఆ అర్ఘ్యజలముతో సమస్తపూజాద్రవ్యములను శుద్ధిచేసి, తిలకమును దిద్దుకొని, వెనుకటివలె తనకు ఆసనమునకు, పూజ, మంత్రశోధన, పంచగవ్య ప్రాశనాదికములను నిర్వహించాలి .

లాజచందనసిద్ధార్థభస్మదూర్వాక్షతం కుశాన్ ॥17॥

వికిరాన్ శుద్ధజాంస్తాన్ స సధూపానస్త్రమంత్రితాన్ ।
శస్త్రాంబుప్రోక్షితానేతాన్ కవచేనావగుంఠితాన్ ॥18॥

నానాప్రహరణాకారాన్విఘ్నౌఘవినివారకాన్ ।
దర్భాణాం తాలమానేన కృత్వా షట్త్రింశతాదలైః ॥19॥

సప్తజప్తం శివాస్త్రేణ వేణీం బోధాసిముత్తమమ్ ।
శివమాత్మని విన్యస్య సృష్ట్యాధారమభీప్సితమ్ ॥20॥
నిష్కలం చ శివం న్యస్య శివోఽహమితి భావయేత్ ।

పేలాలు, చందనము, ఆవాలు, భస్మము, దూర్వలు, అక్షతలు, అను వికిరద్రవ్యము (చల్లుటకుపయోగించు ద్రవ్యము)లను, శుద్ధపేలాలను గ్రహించి, అస్త్రమంత్రముతో ఏడు పర్యాయములు అభిమంత్రించి, అస్త్రమంత్రాభిమంత్రితజలముతో ప్రోక్షించి, కవచమంత్రముతో అవకుంఠన మొనరించి, అనేకవిధముల విఘ్నములను కలిగించు దుష్ట శక్తులను తొలగించు సామర్థ్యమును కలిగి యున్నదని భావన చేయాలి. తరువాత ప్రాదేశమాత్రము పొడవైన ముప్పది యారు కుశదళములతో వేణీరూపమును, బోధమయమగు ఉత్తమఖడ్గమును భావనారూపమున నిర్మించి, దానిని శివమంత్రమును ఏడు మార్లు పఠిస్తూ, అభిమంత్రించాలి. తన ఆత్మలో శివుని స్మరించుచు సృష్టికి ఆధారమయినవాడు, అభీప్సితుడు, నిష్కలుడు అయిన శివుని తనలో న్యాసం చేసుకొని 'నేనే శివుడ'ను భావించాలి.

ఉష్ణీశం శిరసి న్యస్య అలంకుర్యాత్స్వదేహకమ్ ॥21॥

గంధమండనకం స్వీయే విదధ్యాద్దక్షిణే కరే ।
విధినాఽత్రార్చయేదీశమిత్థం స్యాచ్ఛివహస్తకమ్ ॥22॥

శిరస్సుపై తెల్లని శిరస్త్రాణమును ధరించి తన శరీరమును అలంకరించుకోవాలి. తరువాత ఆచార్యుడు తన కుడిచేతిలో సుగంధద్రవ్యములతో గాని, కుంకుమతో గాని మండలమును నిర్మించి, దానిపై శివుని పూజించవలెను. దీనినే శివహస్తకమందురు.

విన్యస్య శివమంత్రేణ భాస్వరం నిజమస్తకే ।
శివాదభిన్నమాత్మానం కర్తారం భావయేద్యథా ॥23॥

ప్రకాశించు శివహస్తమును తన తలపై నుంచుకొని, శివమంత్రము నుచ్చరించుచు తనను శివస్వరూపునిగాను, సకలకారణకర్తగాను భావించుకోవాలి.

మండలే కర్మణా సాక్షీ కలశే యజ్ఞరక్షకః ।
హోమాధికరణం వహ్నౌ శిష్యే పాశవిమోచకః ॥24॥

స్వాత్మన్యగృహీతేతి షడాధారో య ఈశ్వరః ।
సోఽహమేవేతి కుర్వీత భావం స్థిరతరం పునః ॥25॥

ఇట్లు భావించుకొన్న గురువు యజ్ఞమండపము నందు కర్మసాక్షిగాను, కలశముపై యజ్ఞరక్షకునిగాను, అగ్నిలో హోమాధిష్ఠాతగాను, శిష్యుని అజ్ఞానమను బంధమోచకునిగాను, అంతరాత్మయందు అనుగ్రహకర్తగాను, ఆరు చక్రములకు ఆధారమైన ఈశ్వరునిగాను భావించుచు తానే పరమశివుడను సుస్థిరమైన భావనను కలిగి వుండాలి.

జ్ఞానఖడ్గకరః స్థిత్వా నైర్ఋత్యా(త్య)భిముఖో నరః ।
సార్ఘ్యాంబుపంచగవ్యాభ్యాం ప్రోక్షయేద్యాగమండపమ్ ॥26॥

చతుష్పథాంతసంస్కారైః సంస్కుర్యాదీక్షణాదిభిః ।
విక్షిప్య వికిరాంస్తత్ర కుశకూర్చోపసంహరేత్ ॥27॥

తానీశదిశి వర్ధన్యామాసనాయోపకల్పయేత్ ।
నైర్ఋతే వాస్తుగీర్వాణాన్ ద్వారే లక్ష్మీం ప్రపూజయేత్ ॥28॥

తరువాత ఆచార్యుడు జ్ఞానరూపఖడ్గమును చేత ధరించి, యజ్ఞమండపము యొక్క నైరృతిదిక్కున ఉత్తరాభిముఖుడై నిలచి జలము మరియు పంచగవ్యములతో అర్ఘ్యమునిచ్చి, యజ్ఞమండపమును ప్రోక్షణం చేయాలి. ఈక్షణాదు(చూపు)లతో చతుష్పథాంతసంస్కారములను చేయాలి. యజ్ఞమండపమున చల్లవలసిన వస్తువులను చల్లి, వాటిని దర్భముష్టితో ప్రోగుచేసి ఈశానకోణమునందలి వర్ధనిపై ఆసనములను ఏర్పరచవలెను. నైరృతి దిక్కునందు వాస్తుదేవతలను, పశ్చిమద్వారమున లక్ష్మిని పూజించాలి.

ఆజ్యై రత్నైః పూరయంతీం హృదా మండపరూపిణీమ్ ।
సాంబువస్త్రే సరలే చ ధాన్యస్థే పశ్చిమాననే ॥29॥

ఐశే కుంభే యజేచ్ఛంభుం శక్తిం కుంభస్య దక్షిణే ।
పశ్చిమస్యాం (మాయాం)తు సింహస్థాం వర్ధనీం ఖడ్గరూపిణీమ్ ॥30॥

దిక్షు శక్రాదిదిక్పాలాన్విష్ణుంతాన్ ప్రణవాసనాన్ ।
వాహనాయుధసంయుక్తాన్ హృదాఽభ్యర్చ్య స్వనామభిః ॥31॥

లక్ష్మిని మండపరూపమునందున్నదాని గాను, మండపమును రత్నాది ఆజ్యములతో నింపుచున్నదాని గాను, భావించుచు, హృదయ(నమః)మంత్రముతో పూజించాలి. ఈశాన్యమున సప్తధాన్యములపై స్థాపించబడి, వస్త్ర వేష్టితము, పంచరత్నయుక్తము, పశ్చిమాభిముఖముగనున్న జలపూర్ణకలశముపై శంకరుని పూజించాలి. ఆ కలశమునకు దక్షణమున శక్తిని, పశ్చిమమున ఖడ్గరూపిణియై సింహముపై కూర్చున్న వర్ధనిని పూజించవలెను. పూర్వాది దిక్కులందు ఇంద్రాది దిక్పాలకులను పూజించి, చివరన విష్ణువును, ప్రణవాసనములపై తమతమ వాహన, ఆయుధములతో కూర్చున్న దేవతలను పూజించి, వారి వారి పేర్లకు చివర 'నమః' పదమును చేర్చి పూజించాలి.

ప్రథమం తాన్సమాదాయ కుంభస్యాగ్రాభిగామినీమ్ ।
అవిచ్ఛిన్నపయోధారాం భ్రామయిత్వా ప్రదక్షిణమ్ ॥32॥

ముందు వర్ధనిని చేతబట్టి కలశమునకు ఎదురుగా తీసుకొని వెళ్ళి, ప్రదక్షిణ క్రమమున, దాని నాలుగు వైపులా త్రిప్పి, దాని నుండి అవిచ్ఛిన్నముగా జలధార పడునట్టు ఏర్పరచాలి.

శివాజ్ఞాం లోకపాలానాం శ్రావయేన్మూలముచ్చరన్ ।
సంరక్షత యథాయోగం కుంభం ధృత్వాఽథ తాం ధరేత్ ।
తతః శిరాసనే కుంభే సాంగం సంపూజ్య శంకరమ్ ॥33॥

విన్యస్య శోధ్యమధ్వానం వర్ధన్యామస్త్రమర్చయేత్ ॥34॥

మూలమంత్రము నుచ్చరించుచు లోకపాలురకు శివాజ్ఞనిట్లు వినిపించాలి – "ఓ లోకపాలకులారా! మీరందరూ యథాశక్తిగ యజ్ఞమును రక్షింపుడు". ఒక కలశమును క్రింద వుంచి దానిపై వర్ధనిని స్థాపించాలి. తరువాత సుస్థిరమైన ఆసనముపైనుంచిన కలశముపై శివునకు సాంగపూజ చేయాలి. పిమ్మట కలాది షడధ్వన్యాసం చేసి, శోధనము చేసి వర్ధనిని ఈ క్రింది అస్త్రమంత్రముతో అర్చించాలి.

"ఓం హః అస్త్రాసనాయ హూం ఫట్ । ఓం ఓమస్త్రమూర్తయే నమః ।
ఓం హూం ఫట్ పాశుపతాస్త్రాయ నమః । ఓం ఓం హృదయాయ హూం ఫట్ నమః ।
ఓం శ్రీం శిరసే హూం ఫట్ నమః । ఓం యం శిఖాయై హూం ఫట్ నమః ।
ఓం గూం కవచాయ ఫట్ నమః । ఓం ఫట్ అస్త్రాయ హ్రూం ఫట్ నమః ।

చతుర్వక్త్రం సదంష్ట్రం చ స్మరేదస్త్రం సశక్తికమ్ ।
సముద్గరుత్రిశూలాసిం సూర్యకోటిసమప్రభమ్ ॥36॥

"ఓం హః అస్త్రాసనాయ హూం ఫట్ । ఓం ఓమస్త్రమూర్తయే నమః । ఓం హూం ఫట్ పాశుపతాస్త్రాయ నమః । ఓం ఓం హృదయాయ హూం ఫట్ నమః । ఓం శ్రీం శిరసే హూం ఫట్ నమః । ఓం యం శిఖాయై హూం ఫట్ నమః । ఓం గూం కవచాయ ఫట్ నమః । ఓం ఫట్ అస్త్రాయ హ్రూం ఫట్ నమః । ఇది అస్త్ర మంత్రము. తరువాత వర్ధనిపై నుండు (పాశుపత)అస్త్రమంత్రస్వరూపమును "కోరలతో కూడిన నాలుగు ముఖములు గలిగి, హస్తములయందు శక్తి, ముద్గర, ఖడ్గ, త్రిశూలములను ధరించి, కోటి సూర్యులకాంతితో సమానమైన కాంతికలిగిన దానిగా భావించాలి.

భగలింగసమాయోగం విదధ్యాల్లింగముద్రయా ।
అంగుష్ఠేన స్పృశేత్కుంభం హృదా ముష్ట్యాఽస్త్రవర్ధనీమ్ ॥37॥

తరువాత భగలింగ సమాయోగమును లింగముద్రతో ప్రదర్శించాలి. హృదయమంత్రమును ఉచ్చరించుచు అంగుష్ఠముతో కలశమును తాకి ముష్ఠితో ఖడ్గరూపమును ధరించిన వర్ధనిని స్పృశించాలి.

భుక్తయే ముక్తయే త్వాదౌ ముష్టినా వర్ధనీం స్పృశేత్ ।
కుంభస్య ముఖరక్షార్థం జ్ఞానఖడ్గం సమర్పయేత్ ॥38॥

ముందుగా ముష్ఠితో వర్ధనిని స్పృశించిన ఇహలోకభోగము, పరలోకమోక్షము రెండూ లభించును. కలశము యొక్క ముఖరక్షణకు జ్ఞానఖడ్గమును సమర్పించాలి.

శస్త్రం చ మూలమంత్రస్య శతకుంభే నివేశయేత్ ।
తద్దశాంశేన వర్ధన్యాం రక్షాం విజ్ఞాపయేత్తతః ॥39॥

యథేదం కృత యత్నేన భగవన్మఖమందిరమ్ ।
రక్షణీయం జగన్నాథ సర్వాధ్వరధర త్వయా ॥40॥

మూలమంత్రమును నూట ఎనిమిది పర్యాయములు జపించి, ఆ జపమును కూడా కలశమునకు సమర్పించాలి. దానిలోని పదవ వంతు జపమును వర్ధనికి సమర్పించవలెను. ఆ తరువాత భగవంతుని 'సకలయజ్ఞధారకుడవు, భగవంతుడవు అయిన ఓ జగన్నాథ! ఈ యజ్ఞమందిరము నీచే ప్రయత్న పూర్వకముగ రక్షించదగియున్నది' అని ప్రార్థించాలి.

ప్రణవస్థం చతుర్బాహుం వాయవ్యే గణమర్చయేత్ ।
స్థండిలే శివమభ్యర్చ్య సార్ఘ్యః కుండం వ్రజేన్నరః ॥41॥

ప్రణవాసనమునందు నాలుగు భుజములతో ఉపస్థితుడైన గణేశుని వాయవ్యదిక్కునందు పూజించాలి. తరువాత వేదిపై శివుని పూజించి, ఆచార్యుడు అర్ఘ్యమును చేత గ్రహించి యజ్ఞకుండము వద్దకు వెళ్ళవలెను.

నివిష్టో మంత్రతుష్ట్యర్థం అర్ఘ్యగంధఘృతాదికమ్ ।
వామే సవ్యే తు విన్యస్య సమిద్దర్భతిలాదికమ్ ॥42॥

కుండవహ్నిస్రుగాజ్యాది ప్రాగ్వత్సంస్కృత్య భావయేత్ ।
ముఖ్యతామూర్ధ్వవక్త్రస్య హృది వహ్నౌ శివం యజేత్ ॥43॥

అచట ఆసనముపై కూర్చొని మంత్రదేవతను సంతృప్తిపరుచుటకు ఎడమవైపున అర్ఘ్య, గంధ, ఘృతాదులను, కుడివైపున సమిధలు, దర్భలు, తిలలు మొదలగువాటిని వుంచి, వెనుకటి వలె కుండమును, అగ్నిని, ఘృతమును సృక్కులను సంస్కరించి, హృదయమున ఊర్ధ్వముఖాగ్ని ప్రాధాన్యమును భావించుచు అగ్నియందు శివుని పూజించాలి.

స్వమూర్తౌ శివకుంభే చ స్థండిలే త్వగ్నిశిష్యయోః ।
సృష్టిన్యాసేన విన్యస్య(స్యా) శోధ్యాధ్వానం యథావిధి ॥44॥

కుండమానం ముఖం ధ్యాత్వా హృదాహుతిభిరీప్సితమ్ ।
బీజాని సప్తజిహ్వానామగ్నేర్హోమాయ భణ్యతే ॥45॥

ఆచార్యుడు ఆ తరువాత తన శరీరమునందు, శివకలశమునందు, మండలమునందు, అగ్నియందు, శిష్యుని దేహమునందు సృష్టిన్యాసక్రమముగ న్యాసకర్మను నిర్వహించి, యథావిధిగ అధ్వశోధనము చేసి, అగ్ని కుండము యొక్క పొడవు వెడల్పులను బట్టి అగ్నిదేవుని ముఖముయొక్క పొడవు వెడల్పులను భావన చేయుచు, 'అగ్నిజిహ్వా' నామమంత్రముల చివర 'నమః' పదమును చేర్చి పలుకుచు, అభీష్ట వస్తువులను హోమం చేసి అగ్నిదేవుని సంతుష్టుని చేయాలి. అగ్నిజిహ్వలు ఏడింటికి ఏడు బీజములున్నవి. హోమకార్యము నందు వాటి వినియోగమునకై వాటి స్వరూపము చెప్పబడుచున్నది.

విరేఫావంతిమౌ వర్ణౌ రేఫషష్ఠస్వరాన్వితౌ ।
ఇందుబిందుశిఖాయుక్తౌ జిహ్వాబీజాద్యనుక్రమాత్ ॥46॥

చివరి వర్గము నందలి (రేఫము తప్ప) ఏడు అక్షరములకు (య,ల,వ,శ,ష,స,హ) రేఫమును, ఆరవ స్వరాక్షర (ఊ)మును చేర్చిన ఏర్పడు అక్షరములకు (ర్యూ, ర్లూ, ర్వూ, ర్శూ, ర్షూ, ర్సూ, ర్హూ) ఇందు, బిందు, శిఖలను చేర్చిన ఏర్పడు పదములే అగ్నిదేవతయొక్క ఏడు జిహ్వలకు ఏడు బీజమంత్రములు క్రమముగా ఏర్పడును.

హిరణ్యా కనకా రక్తా కృష్ణా తదనుసుప్రభా ।
అతిరిక్తా బహురూపా రుద్రేంద్రాగ్న్యాప్యాదిఙ్ముఖాః ॥47॥

హిరణ్య, కనక, రక్త, కృష్ణ, సుప్రభ, అతిరిక్త, బహురూప అనునవి అగ్నిజిహ్వల పేర్లు. వీటి ముఖములు వరుసగ ఈశాన్య, పూర్వ, ఆగ్నేయ, నైరృతి, పశ్చిమ, వాయవ్య, మధ్యదిక్కులందు వుండును.

క్షీరాదిమధురైర్హోమం కుర్యాచ్ఛాంతికపౌష్టికే ।
అభిచారే తు పిణ్యాకసక్తుకంచుకకాంజికైః ॥48॥

లవణైరాజికాతక్రకటుతైలైశ్చ కంటకైః ।
సమిద్భిరపి వక్రాభిః క్రుద్ధో భాష్యాణునా యజేత్ ॥49॥

శాంతిక, పౌష్టికకర్మలలో క్షీరాది మధురపదార్థములతో హోమం చేయాలి. అభిచారకర్మలలో ఆవాల తెలిక పిండి, సక్తువులు, యవలగంజి, వుప్పు, రాజికలు, కటు తైలములు, ముళ్ళు, వంకరటింకరగా నున్న సమిధలను వుపయోగించి క్రోధపూర్వకముగా భాష్యమంత్రములతో హోమం చేయాలి.

కలంబకలికాహోమాద్యక్షిణీ సిద్ధ్యతి ధ్రువమ్ ।
బంధూకకింశుకాదీని వశ్యాకర్షాయ హోమయేత్ ॥50॥

కదంబపు మొగ్గలతో హోమం చేసిన తప్పక యక్షిణి సిద్ధించును. వశీకరణ, ఆకర్షణ (సిద్ధుల)కై బంధూక, కింశుక పుష్పములను హోమం చేయాలి.

బిల్వం రాజ్యాయ లక్ష్మ్యర్థం పాటలాంశ్చంపకానపి ।
పద్మాని చక్రవర్తిత్వే భక్ష్యభోజ్యాని సంపదే ॥51॥

దూర్వా వ్యాధివినాశాయ సర్వసత్త్వవశీకృతే ।
ప్రియంగుపాటలీపుష్పం చూతపత్రం జ్వరాంతకమ్ ॥52॥

రాజ్యలాభమునకు బిల్వఫలములను, ధనప్రాప్తికి పాటల, చంపక పుష్పములను, చక్రవర్తిత్వమునకు పద్మములను, సంపదకొరకు భక్ష్యభోజ్యపదార్థములను, వ్యాధినాశనమునకు దూర్వలను, సర్వప్రాణుల వశీకరణమునకు ప్రియంగు, పాటలీపుష్పాలను, జ్వరనివారణకు మామిడి ఆకులను హోమము నందు వేయాలి.

మృత్యుంజయో మృత్యుజిత్స్యాత్ వృద్ధిః స్యాత్తిలహోమతః ।
రుద్రశాంతిః సర్వశాంత్యా అథ ప్రస్తుతముచ్యతే ॥53॥

మృత్యుంజయమంత్రముతో హోమము చేయువాడు మృత్యువును జయించును. నువ్వులతో హోమము చేయువాడు అభివృద్ధిని పొందును. రుద్రశాంతిహోమము సమస్తదోషములను పరిహరించును. ప్రస్తుతము హోమము నాచరించు విధానము వివరించెదను.

ఆహుత్యష్టశతైర్మూలమంగాని తు దశాంశతః ।
సంతర్పయేత్ మూలేన దద్యాత్పూర్ణా యథా పురా ॥54॥

ప్రధానదేవతకు (ఆ దేవతకు సంబంధించిన) మూలమంత్రముతో నూట ఎనిమిది ఆహుతులను, యాగాంగములకు ఆ ఆహుతులందు పది శాతమును సమర్పించాలి. ఈ హోమమును మూలమంత్రము తోనే చేయాలి. తరువాత వెనుకటివలె పూర్ణాహుతి నీయవలెను.

తథా శిష్యప్రవేశాయ ప్రతిశిష్యం శతం జపేత్ ।
దుర్నిమిత్తాపసారాయ సునిమిత్తకృతే తథా ॥55॥

శతద్వయం చ హోతవ్యం మూలమంత్రేణ పూర్వవత్ ।
మూలాద్యష్టాస్త్రమంత్రాణాం స్వాహాంతైస్తర్పణం సకృత్ ॥56॥

శిఖాసంపుటితైర్బీజైర్హ్రాంఫడంతైశ్చ దీపనమ్ ।
ఓం హౌం శివాయ స్వాహా ఇత్యాదిమంత్రైశ్చ తర్పణమ్ ॥57॥

శిష్యులకు దీక్షాప్రవేశము నిచ్చుటకు ఒక్కొక్క శిష్యుని కుద్దేశించి వందసార్లు జపం చేయాలి. దుష్ట శక్తుల నివారణకు, లోకకల్యాణ సిద్ధులసంపాదనకు వెనుకటి వలెనే మూలమంత్రములతో రెండు వందల ఆహుతులను సమర్పించాలి. మొదట చెప్పిన అస్త్రమంత్రములకు ముందు మూలమంత్రమును, చివరన 'స్వాహా' అను పదమును చేర్చి ఉచ్చరించుచు ఒక్కొక్క తర్పణమును వదలవలెను. మూలమంత్రము నందలి బీజాక్షరములను శిఖామంత్రము(వషట్)తో సంపుటితము చేసి, చివర 'హూం ఫట్' చేర్చి జపము చేసినచో మంత్రదీపనము అగును. 'ఓం హౌం శివాయ స్వాహా' ఇత్యాది మంత్రముతో తర్పణము నీయవలెను.

ఓం హ్రూం హ్రౌం హ్రీం శివాయ హ్రూం ఫడిత్యాది (చ) దీపనమ్
తతః శివాంభసా స్థాలీం క్షాలితాం వర్మగుంఠితామ్ ॥58॥

చందనాదిసమాలబ్ధాం బధ్నీయాత్కటకం గలే ।
వర్మాస్త్రజప్తసద్దర్భపత్రాభ్యాం చరుసిద్ధయే ॥59॥

'ఓం హ్రూం హ్రౌం హ్రీం శివాయ హ్రూం ఫట్' అనునది దీపనమంత్రము. తరువాత శివమంత్రాభి మంత్రితమగు నీటితో కడిగి, కవచమంత్రముతో ఆచ్ఛాదించి, చందనాదులచే అలంకరించిన కలశముయొక్క కంఠమునకు 'హూం ఫట్' మంత్రముతో అభిమంత్రించిన ఉత్తమకుశ సూత్రమును కట్టవలెను. దీనితో చరుసిద్ధి యగును.

ధర్మాద్యైరాసనే దత్తే సార్ధేందుకృతమండలే ।
న్యస్తాయాం మూర్తిభూతాయాం భావపుష్పైః శివం యజేత్ ॥60॥

ధర్మము మొదలయిన నాలుగు పాదములుగల ఆసనము నందు అర్ధచంద్రాకారపు మండలమును రచించి, దానిపై నుంచిన కలశమును ఆరాధ్యమూర్తి అయిన శివునిగా భావించి అతనిని భావపుష్పములతో పూజించాలి.

వస్త్రబద్ధముఖాయాం వా స్థాల్యాం పుష్పైర్బహిర్భవైః ।
ఛుల్ల్యాం పశ్చిమవక్త్రాయాం శుద్ధాయాం వీక్షణాదిభిః ॥61॥

న్యస్తాహంకారబీజాయాం న్యస్తాయాం కుండదక్షిణే ।
ధర్మాధర్మశరీరాయాం జప్తాయాం మానుషాత్మనా ॥62॥

స్థాలీమారోపయేదస్త్రజప్తాం గవ్యాంబుమార్జితామ్ ।

లేదా ఆ కలశకంఠమును వస్త్రముచే అలంకరించి దానిని శివునిగా భావించి (బాహ్యాము నందలి) ప్రాపంచిక పుష్పములతో పూజించాలి. పశ్చిమాభిముఖముగా ఉంచిన పరిశుద్ధమైన పొయ్యిపై చూపులతో అహంకార బీజమును న్యాసం చేయాలి. తరువాత దానిని కుండమునకు కుడివైపున వుంచి ' ఈ పొయ్యిశరీరము ధర్మాధర్మమయమైనది' అని భావన చేయవలెను. దాని శుద్ధికై అస్త్రమంత్రమును జపించుచు స్పృశించాలి. తరువాత అస్త్రమంత్రము (ఫట్) చే అభిమంత్రించిన గోఘృతముచే మార్జితమైన పాత్రను పొయ్యిపై వుంచాలి.

గవ్యం పయోఽస్త్రసంశుద్ధం ప్రాసాదశతమంత్రితమ్ ॥63॥
తండులాన్ శ్యామకాదీనాం నిక్షిపేత్తత్ర తద్యథా ।

అస్త్రమంత్రముచే శుద్ధముచేసిన గోక్షీరమును ప్రాసాదమంత్రము (హౌం) చే వంద సార్లు అభిమంత్రించి ఆ పాత్రలో పోసి, ఆ పాలలో శ్యామకాది తండులములను వుంచాలి.

ఏకశిష్యవిధానాయ తేషాం ప్రసృతిపంచకమ్ ॥63॥

ప్రసృతిం ప్రసృతిం పశ్చాద్వర్ధయేద్ద్వ్యాదిషు క్రమాత్ ।
కుర్యాచ్చానలమంత్రేణ విధానం కవచాణునా ॥65॥

శివాగ్నౌ మూలమంత్రేణ పూర్వాస్యశ్చరుకం యజేత్ ।

ఒక శిష్యుని దీక్షావిధికి ఐదు చేరలు బియ్యము(ప్రసృతి) పోయవలెను. ఇద్దరు లేదా ముగ్గురు లేదా ఎక్కువమంది శిష్యులున్నచో వారి సంఖ్యని బట్టి ఐదేసి చేరలు పెంచుతూ పోవాలి. అస్త్రమంత్రముతో నిప్పును ముట్టించి, కవచమంత్రముతో పాత్రపై మూతపెట్టవలెను. పూర్వాభిముఖుడై శివాగ్నిలో మూలమంత్రోచ్చారణ పూర్వకముగ చరువును వండవలెను.

సుస్విన్నే తత్ర తచ్చుల్యాం స్రువమాపూర్య సర్పిషా ॥66॥

స్వాహాంతైః సంహితామంత్రైః దత్త్వా తప్తాభిధారణామ్ ।

పొయ్యిపై బాగుగా ఉడికినతండులమును స్రువము నిండుగా తీసుకొని, స్వాహాంతసంహితామంత్రములతో పొయ్యిలో తప్తాభిధారణము అను హోమం చేయాలి.

సంస్థాప్య మండలే స్థాలీం సద్దర్భేఽస్త్రాణునాకృతే ॥67॥

ప్రణవేన పిధాయాస్యాం తద్దేహలేపనం హృదా ।
సుశీతలో భవత్యేవం ప్రాప్య శీతాభిధారణమ్ ॥68॥

చరుపాత్ర(స్థాలి)ను మండలముపై నుంచి అస్త్రమంత్రముతో దానిపై కుశలను వుంచాలి. ప్రణవముతో పొయ్యిపై గీసి, హృదయమంత్రముతో అలికి, వెనుకటివలె శీతాభిధారణమను హోమం చేయాలి. ఇట్లు పొయ్యి చల్లబడును.

విదధ్యాత్సంహితామంత్రైః శిష్యం ప్రతి సకృత్సకృత్ ।
ధర్మాద్యాసనకే హుత్వా కుండమండలపశ్చిమే ॥69॥

సంహితామంత్రములకు చివర 'ఔషట్' చేర్చి పఠించిన శీతాభిధారణమనబడును. శీతాభిధారణముతో కుండమండపమునకు పశ్చిమమున దర్భాద్యాసనముపై ఒక్కొక్క శిష్యునకు సంహితామంత్రములతో వేరు వేరు హోమములు చేయాలి.

సంపాతం చ స్రుచా హుత్వా శుద్ధిం సంహితయాఽఽచరేత్ ॥
చరుకం సకృదాలభ్య తయైవ వషడంతయా ॥70॥

ధేనుముద్రామృతీభూతం స్థండిలే శాంతికం నయేత్ ।

స్రుక్కుతో సంపాతహోమము చేసి సంహితామంత్రములతో శుద్ధి చేయవలెను. 'వషట్'ను చివర చేర్చిన సంహితామంత్రముతో ఒక పర్యాయము చరువును గ్రహించి, ధేనుముద్రతో అమృతీకరణము చేయాలి. ఆ తరువాత అమృతీకరణము చేసిన చరువుతో శాంతిహోమమును చేయాలి.

సాజ్యభాగం స్వశిష్యాణాం భాగో దేవాయ వహ్నయే ॥71॥

కుర్యాత్తు లోకపాలాదేః సమధ్వాజ్యమిదం త్రయమ్ ।
నమోఽంతేన హృదా దద్యాత్తేనైవాచమనీయకమ్ ॥72॥

తరువాత ఆచార్యుడు శిష్యులకొరకు, అగ్నిదేవతకొరకు, లోకపాలాదులకు ఘృతసహితములగు ఆజ్యభాగములను మూడు సమభాగములుగా ఏర్పరచాలి. ఆ భాగములను ఆయా దేవతలపేర్లకు చివర 'నమః' పదమును చేర్చి హృదయమంత్రముతోడనే వారికి ఆచమనీయమును సమర్పించాలి.

సాజ్యం మంత్రశతం హుత్వా దద్యాత్పూర్ణాం యథావిధి ।
మండలం కుండతః పూర్వే మధ్యే వా శంభుకుంభయోః ॥73॥

రుద్రమాతృగణాదీనాం నిర్వర్త్యాంతర్బలిం హృదా ।
శివమధ్యేఽథ లబ్ధాజ్ఞో విధాయైకత్వభావనామ్ ॥74॥

మూలమంత్రముతో నూట ఎనిమిది మారులు ఆజ్యముతో యథావిధి హోమము చేసి, పూర్ణాహుతి నీయవలెను. మండలములోపలి కుండమునకు తూర్పున గాని, శివ- కుండముల నడుమనగాని హృదయమంత్రముతో రుద్ర, మాతృకాగణాదులకు అంతర్బలిసమర్పణం చేయాలి. శివుని ఆశ్రయించి, అతని ఆజ్ఞతో ఈక్రింది విధముగ ఏకత్వభావనను చేయాలి.

సర్వజ్ఞతాదియుక్తోఽహం సమంతాచ్ఛ్రేపరిస్థితః ।
మమాంశో యోజనాస్థానమధిష్ఠాతాఽహమధ్వరే ॥75॥

శివోఽహమిత్యహంకారీ నిష్క్రామేద్యాగమండపాత్ ।

"సర్వజ్ఞత్వాది గుణములతో కూడినవాడును, సర్వత్రా వ్యాపించివున్నవాడును అగు శివుడను నేనే. ఈ యజ్ఞస్థానము నా అంశము. నేనే యజ్ఞాధిష్ఠాతను", ఈ విధముగ అహంకార పూర్వకంగా అనగా శివాభేదదృష్టితో ఆచార్యుడు యజ్ఞమండపము నుండి వెలుపలికి రావలెను.

న్యస్తపూర్వాగ్రసందర్భే శస్త్రాణుకృతమండలే ॥76॥

ప్రణవాసనకే శిష్యం శుక్లవస్త్రోత్తరీయకమ్ ।
స్నాతం చోదఙ్ముఖం ముక్త్యై పూర్వవక్త్రం తు భుక్తయే ॥77॥

అస్త్రమంత్రముచే (ఫట్) నిర్మించిన మండలముపై తూర్పునకు కుశముల అగ్రభాగములు వుండునట్లు కప్పి, దానిపై ప్రణవమయమగు ఆసనమును భావనచేయుచు, స్నానముచేసి, శ్వేతవస్త్రమును ఉత్తరీయముగా గలిగిన శిష్యుని కూర్చుండబెట్టవలెను. అతడు ముక్తికాముకుడైన ఉత్తరాభిముఖుడు గాను, భుక్తికాముకుడైనచో పూర్వాభిముఖుడుగాను కూర్చొనవలెను.

ఊర్ధ్వకాయం సమారోప్య పూర్వాస్యం ప్రవిలోకయేత్ ।
చరణాదిశిఖాం యావన్ముక్తౌ భుక్తౌ విలోమతః ।
చక్షుషా సప్రసాదేన శైవం ధామ వివృణ్వతా ॥78॥

అస్త్రోదకేన సంప్రోక్ష్య మంత్రాంబుస్నానసిద్ధయే ॥79॥

భస్మస్నానాయ విఘ్నానాం శాంతయే పాపభిత్తయే ।
సృష్టిసంహారయోగేన (ణ) తాడయేదస్త్రభస్మనా ॥80॥

ఆచార్యుడు శిష్యుని దగ్గర పూర్వాభిముఖుడై కూర్చుండవలెను. శిష్యుడు మోక్షకాముకుడైనచో అతని పాదముల నుండి శిఖ వరకును, భుక్తికాముకుడైనచో శిఖ నుండి పాదముల వరకును ప్రసన్నము, శివతేజోమయము అయిన దృష్టిని ప్రసరింపచేయాలి. అస్త్రమంత్రముచే అభిమంత్రించిన జలముతో శిష్యుని ప్రోక్షించి, మంత్రోదక స్నానమును నిర్వహించవలెను. విఘ్నశాంతికి, పాపనాశనమునకు తరువాత భస్మస్నానము చేయించాలి. సృష్టి సంహారయోగముచే తాడనము చేయాలి. అనగా శిష్యుని శరీరముపై పైనుంచి క్రిందికి, క్రిందనుండి పైకి భస్మమును చల్లవలెను. (ఇదియే భస్మస్నానము).

పునరస్త్రాంబునా ప్రోక్ష్య సకలీకరణాయ తమ్ ।
నాభేరూర్ధ్వం కుశాగ్రేణ మార్జనీయాస్త్రముచ్చరన్ ॥81॥

తరువాత సకలీకరణమునకై వెనుకటివలెనే అస్త్రజలముతో శిష్యుని ప్రోక్షించి, అస్త్రమంత్రోచ్చారణ పూర్వకముగ కుశాగ్రములతో నాభిప్రదేశము నుండి పైభాగమును మార్జనము చేయాలి.

త్రిధా లభేత తన్మూలైరఘమర్షాయ నాభ్యధః ।
ద్వైవిధ్యాయ చ పాశానామాలభేత శరాణునా ॥82॥

హృదయమంత్రము జపించుచు కుశమూలములతో నాభినుండి క్రిందిభాగమును ముమ్మారులు అఘ మర్షణమునకై స్పృశించాలి. సమస్తపాపసంహారమునకై అస్త్రమంత్రముతో మరలా ఆ కుశలతోడనే పూర్వము చెప్పినటుల మార్జనస్పర్శలు చేయాలి.

తచ్ఛరీరే శివం సాంగం సాసనం విన్యసేత్తతః ।
పుష్పాదిపూజితస్యాస్య నేత్రే నేత్రేణ వా హృదా ॥83॥

బద్ధ్వా మంత్రితవస్త్రేణ సితేన సదృశేన చ ।
ప్రదక్షిణక్రమాదేనం ప్రవేశ్య శివదక్షిణమ్ ॥84॥

సవస్త్రమాసనం దద్యాద్యథావర్ణం నివేదయేత్ ।
సంహారముద్రయాఽఽత్మానం మూర్త్యా తస్య హృదంబుజే ॥85॥

నిరుధ్య శోధితే కాయే న్యాసం కృత్వా తమర్చయేత్ ।

అతని శరీరముపై ఆసనసహితుడైన సాంగశివుని న్యాసము చేసి, పుష్పాదులతో పూజించాలి. తరువాత నేత్రమంత్రము (వౌషట్)ను గాని, హృదయమంత్రము(నమః)ను గాని ఉచ్చరించుచు, తెల్లనివస్త్రముతో నేత్రములు కట్టవలెను. ప్రదక్షిణక్రమమున అతనిని శివుని వద్దకు తీసుకొని వెళ్ళి శివునికి కుడివైపున కూర్చొనబెట్టవలెను. సంహారముద్రతో తనను శివాభిన్నునిగ చేసి, హృదయపద్మమున నిరోధించి, న్యాసము చేసి, అతనిని పూజించాలి.

పూర్వాననస్య శిష్యస్య మూలమంత్రేణ మస్తకే ॥86॥

శివహస్తం ప్రదాతవ్యం రుద్రేశపదదాయకమ్ ।
శివసేవాగ్రహోపాయం దత్తహస్తం శివాణునా ॥87॥

శివే ప్రక్షేపయేత్పుష్పమపనీయార్చకాంతరమ్ ।
తత్పాత్రస్థానమంత్రాఢ్యం శివదేవగణానుగమ్ ।
విప్రాదీనాం క్రమాన్నామ కుర్యాద్వా స్వేచ్ఛయా గురుః ॥88॥

పూర్వాభిముఖుడుగా కూర్చుని వున్న శిష్యుని శిరసుపై మూలమంత్రముతో శివహస్తము నుంచవలెను. అట్లుంచుట రుద్రేశపదమును కలుగజేయును. తరువాత శిష్యుని హస్తమునందు శివమంత్రపురస్సరముగా శివసేవాప్రాప్తికి ఉపాయముగా ఒక పుష్పము నుంచాలి. దానిని శివునిపై నుంచవలెను. అతని నేత్రములకు కట్టిన వస్త్రమును మరియొక ఆచార్యుడు తొలగించి అతని కొరకు శివదేవగణాంకితమైన స్థాన, మంత్ర, నామాదికములను ఊహించాలి. లేదా బ్రాహ్మణాది వర్ణములకు, వరుసగ ఆచార్యుడు తన ఇష్టము వచ్చిన పేరు పెట్టవచ్చును.

ప్రణతిం కుంభవర్ధన్యోః కారయిత్వాఽనలాంతికే ॥89॥

సదక్షిణాసనే తద్వత్సౌమ్యాస్యముపవేశయేత్ ।
శిష్యదేహవినిష్క్రాంతాం సుషుమ్నామివ చింతయేత్ ॥90॥

శిష్యుని చేత శివకలశమునకు, వర్ధనికి నమస్కరింపచేసి ఆచార్యుడు అగ్నిసమీపమున తనకు కుడి ప్రక్కనున్న ఆసనముపై వెనుకటివలె ఉత్తరాభిముఖముగ కూర్చుండబెట్టి 'అతని శరీరము నుండి సుషుమ్నానాడి వెలుపలికి వచ్చి నా శరీరములో విలీనమైనది' అని భావన చేయాలి.

నిజవిగ్రహలీనాం చ దర్భమూలేన మంత్రితమ్ ।
దర్భాగ్రం దక్షిణే తస్య విధాయ కరపల్లవే ॥91॥

తన్మూలమాత్మజంఘాయామగ్రం చేతి శిఖిధ్వజ ।
శిష్యస్య హృదయం గత్వా రేచకేన శివాణునా ॥92॥

పూరకేణ సమాగత్య స్వకీయం హృదయాంతరమ్ ।
శివాగ్నినా పునః కృత్వా నాడీసంధానమీదృశమ్ ॥93॥


హృదా తత్సన్నిధానార్థం జుహుయాదాహుతిత్రయమ్ ।
శివహస్తస్థిరత్వార్థం శతం మూలేన హోమయేత్ ॥94॥

ఇత్థం సమయదీక్షాయాం భవేద్యోగ్యో భవార్చనే ॥95॥

తరువాత మూలమంత్రముచే అభిమంత్రించిన దర్భను గ్రహించి, దాని అగ్రభాగమును శిష్యుని హస్తము నందు, మూలభాగమును తన కాలిపైనను, (లేదా అగ్రభాగమును తన కాలిపైనను, మూలభాగమును శిష్యుని హస్తమునందును) ఉంచవలెను. శివమంత్రముతో రేచక ప్రాణాయామము చేసి, శిష్యుని హృదయములోనికి ప్రవేశించు చున్నట్లు భావించాలి. మరలా అదే మంత్రముతో పూరకప్రాణాయామము చేసి తిరిగి తన హృదయాకాశమును చేరినట్లు భావించాలి. శివాగ్నిచే మరలా ఈ విధమగు నాడీసంధానము చేసి, తత్సన్నిధానమునకై హృదయ మంత్రముతో మూడు హోమములు చేయాలి. శివహస్త స్థిరత్వమునకు మూలమంత్రముతో నూరు హోమములు చేయాలి. ఈ విధముగ శిష్యుడు శివార్చనకు అవసరమైన సమయదీక్షా సంస్కారమునకు యోగ్యుడగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సమయదీక్షావిధికథనం నామ ఏకాశీతితమోఽధ్యాయః ॥81॥

అగ్నిమహాపురాణంలో సమయదీక్షావిధి కథనమనే ఎనబై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వ్యశీతితమోఽధ్యాయః - ఎనబై రెండవ అధ్యాయం
సంస్కారదీక్షావిధిః - సంస్కారదీక్షావిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే సంస్కారదీక్షాయా విధానం శృణు షణ్ముఖ ।
ఆవాహయేన్మహేశస్య వహ్నిస్థస్య శివౌ హృది ॥1॥

ఓ షణ్ముఖుడా! ఇపుడు సంస్కారదీక్షా విధానమును చెప్పెదను. వినుము. అగ్నియందున్న (అర్ధనారీశ్వర రూపమును) శివపార్వతులను తన హృదయమునందు ఆవాహనం చేసుకోవాలి.

సంశ్లిష్టౌ తౌ సమభ్యర్చ్య సంతర్ప్య హృదయాణునా ।
తయోః సన్నిధయే దద్యాత్తేనైవాహుతిపంచకమ్ ॥2॥

ఒకే శరీరము నందు కలిసివున్న వారిరువురిని పూజించి హృదయమంత్రముతో అర్చించాలి. వారి సాన్నిధ్యమును ప్రార్థించుచు అదే హృదయమంత్రముతో అయిదు హెూమములు చేయాలి.

కుసుమేనాస్త్రలిప్తేన తాడయేత్తం హృదా శిశుమ్ ।
ప్రస్ఫురత్తారకాకారం చైతన్యం తత్ర భావయేత్ ॥3॥

అస్త్రమంత్రముతో అభిమంత్రించిన పుష్పముతో శిష్యుని హృదయమును తాడనం చేయాలి. అతని హృదయములో నక్షత్రాకారమున ప్రకాశించుచున్న చైతన్య(జీవ)శక్తిని భావించాలి.

ప్రవిశ్య తత్ర హుంకారముక్తం రేచకయోగతః ।
సంహారిణ్యా తదాహృష్య పూరకేణ హృది న్యసేత్ ॥4॥

హుంకారముతో కూడిన రేచకప్రాణాయామముతో శిష్యుని హృదయమునందు ప్రవేశించినట్లు భావన చేసి, సంహారిణీముద్రతో ఆ జీవశక్తిని అచట నుండి లాగికొని, పూరకప్రాణాయామముతో తన హృదయమున స్థాపించుకోవాలి.

తతో వాగీశ్వరీం యోనౌ ముద్రయోద్భవసంజ్ఞయా ।
హృత్సంపుటితమంత్రేణ రేచకేన వినిక్షిపేత్ ॥5॥

ఉద్భవముద్రను చూపుచు హృత్సంపుటితమగు ఆత్మముద్రను ఉచ్చరించుచు, రేచక ప్రాణాయామముతో దానిని వాగీశ్వరీదేవి యోని యందుంచినట్లు భావన చేయాలి.

ఓం హాం హాం హామాత్మనే నమః ॥6॥

'ఓం హాం హాం హామాత్మనే నమః' అనునది ఆత్మమంత్రము.

జాజ్జ్వల్యమానే నిర్ధూమే జుహుయాదిష్టసిద్ధయే ।
అప్రవృద్ధే సధూమే తు హోమో వహ్నౌ న సిద్ధ్యతి ॥7॥

బాగుగా జ్వలించుచున్న, ధూమరహితమైన అగ్నిలో అభీష్ఠసిద్ధికొరకు హోమం చేయాలి. ధూమయుక్తమై ప్రజ్వలించని అగ్నిలో చేయు హోమము ఫలమును సిద్ధింపచేయదు.

స్నిగ్ధః ప్రదక్షిణావర్తః సుగంధిః శస్యతేఽనలః ।
విపరీతః స్ఫులింగీ చ భూమిస్పృక్ న ప్రశస్యతే ॥8॥

(కుండము నుండి వెలువడు) అగ్నిజ్వాలలు గంభీరముగా, దక్షిణావర్తమై పైకి ప్రసరించి, సుగంధము వెలువరించినచో అది శ్రేష్ఠము. తద్విరుద్ధముగ అగ్నిజ్వాల భూమిని స్పృశించుచు నిప్పురవ్వలు వివిధ దిక్కులకు వెదజల్లిన అది శ్రేష్ఠము కాదు.

ఇత్యేవమాదిభిశ్చిహ్నైర్హుత్వా శిష్యస్య కల్మషమ్ ।
పాపభక్షణహోమేన దహేద్వాతం భవాత్మనా ॥9॥

ఇటువంటి లక్షణములతో శ్రేష్ఠమైన అగ్నియందు శిష్యుని పాపక్షయమునకు హోమం చేయాలి. లేదా పాపభక్షణహోమములతో ఇతని పాపములను భస్మము చేయవలెను.

ద్విజత్వాపాదనార్థాయ తథా రుద్రాంశభావనే ।
ఆహారబీజసంశుద్ధౌ గర్భాధానాయ సంస్థితౌ ॥10॥

సీమంతే జన్మతో నామకరణాయ చ హోమయేత్ ।
శతాని పంచమూలేన వౌషడాదిదశాంశతః ॥11॥

శిష్యునిలో క్రొత్తగా ద్విజత్వమును సిద్ధింపచేయుటకు, రుద్రాంశభావన కలుగుటకు, ఆహారబీజశుద్ధికి, గర్భాధానమునకు, గర్భస్థితికి, సీమంతోన్నయనమునకు, జాతకర్మ, నామకరణాది సంస్కారములకు వేరువేరుగా 'వౌషట్'ను అంతమున కలిగిన మూలమంత్రముతో ఐదేసి వందల ఆహుతులను సమర్పించాలి. చూడాకర్మాదుల కొరకు దశాంశహోమములు చేయాలి.

శిథిలీభూతబంధస్య శక్తావుత్కర్షణం చ యత్ ।
ఆత్మనో రుద్రపుత్రత్వే గర్భాధానం తదుచ్యతే ॥12॥

ఈ విధంగా బంధవిచ్ఛేదమైన జీవాత్ముని శక్తియొక్క ఉత్కర్షయే తాను రుద్రపుత్రునిగా అవతరించుటకు నిమిత్తమైన క్రియయే 'గర్భాధాన' మనబడుచున్నది.

స్వాతంత్ర్యాత్మగుణవ్యక్తిరిహ పుంసవనం మతమ్ ।
మాయాత్మనోర్వివేకేన జ్ఞానం సీమంతవర్ధనమ్ ॥13॥

వానిలో ఆత్మగుణములు స్వతంత్రముగా అభివ్యక్తమగుటయే 'పుంసవన'మనబడినది. మాయ వేరు, ఆత్మవేరను విచక్షణజ్ఞానము కలుగుటయే 'సీమంతోన్నయనము'.

శివాదితత్త్వశుద్ధేస్తు స్వీకారో జననం మతమ్ ।
బోధనం యచ్ఛివత్వేన శివత్వార్హస్య నో మతమ్ ॥14॥

శివాది శుద్ధతత్త్వజ్ఞాన స్వీకారమే 'జననము'. 'నేను శివుడను' అను జ్ఞానము ఉదయించుటయే శివత్వ యోగ్యుడైన శిష్యునకు 'నామకరణము'.

సంహారముద్రయాఽఽత్మానం స్ఫురద్వహ్నికణోపమమ్ ।
విదధీత సమాదాయ నిజే హృదయపంకజే ॥15॥

కాంతిని వెదజల్లు నిప్పుకణమువలె ప్రకాశించు జీవాత్మను, సంహారముద్రతో వెలికి తీసి ఆచార్యుడు తన హృదయకమలము నందు స్థాపించుకోవాలి.

తతః కుంభకయోగేన మూలమంత్రముదీరయేత్ ।
కుర్యాత్సమరసీభావం తదా చ శివయోర్హృది ॥16॥

తరువాత ఆచార్యుడు కుంభకయోగముతో మూలమంత్రమునుచ్చరించుచు తన హృదయమునందు తనకు, శివశక్తులకు సామరస్యభావనను సంపాదించవలెను.

బ్రహ్మాదికారణాత్యాగక్రమాద్రేచకయోగతః ।
నీత్వా శివాంతమాత్మానమాదాయోద్భవముద్రయా ॥17॥

హృత్సంపుటితమంత్రేణ రేచకేన విధానవిత్ ।
శిష్యస్య హృదయాంభోజకర్ణికాయాం వినిక్షిపేత్ ॥18॥

రేచక ప్రాణాయామముతో బ్రహ్మాదికారణములను పూజించుచు, జీవాత్మను శివుని చెంతకు తీసుకొనిపోయి మరల ఉద్భవముచే వెనుకకు తీసుకొనివచ్చి, మంత్రవేత్తయగు ఆచార్యుడు రేచకప్రాణాయామముతో హృత్సంపుటమంత్రముతో శిష్యుని హృదయాంబోజ కర్ణికలో మరల ప్రతిష్ఠించాలి.

పూజాం శివస్య వహ్నేశ్చ గురుః కుర్యాత్తదోచితామ్ ।
ప్రణతిం చాఽఽత్మనే శిష్యం సమయాన్ శ్రావయేత్తథా ॥19॥

ప్రతిష్ఠించిన శివుని, అగ్నిని తత్కాలోచితముగా పూజించి, శిష్యుని చేత తనకు నమస్కారము చేయించుకుని, అతనికి సమయాచారోపదేశమును చేయవలెను.

దేవం న నిందేచ్ఛాస్త్రాణి నిర్మాల్యాది న లంఘయేత్ ।
శివాగ్నిగురుపూజా చ కర్తవ్యా జీవితావధి ॥20॥

అట్లు దీక్షను పొందిన శిష్యుడు పరమాత్ముడైన శివునిగాని, అతనిని గురించి తెలియజేయు శాస్త్రమునుగాని ఎప్పుడూ నిందించరాదు. శివనిర్మాల్యాదులను దాటరాదు. జీవితాంతము శివపూజ, అగ్నిపూజ, గురుపూజలను తప్పక చేయుచుండవలెను.

బాలబాలిశవృద్ధస్త్రీభోగభుగ్వ్యాధితాత్మనామ్ ।
యథాశక్తి దదీతార్థం సమర్థస్య సమగ్రకాన్ ॥21॥

బాలకులకు, అమాయకులకు, వృద్ధులకు, స్త్రీలకు, అన్నార్తులకు, రోగులకు, యథాశక్తి ధనము దానం చేయాలి. చేయగలిగిన సమర్థులు సమస్తమును దానము చేయవచ్చును.

వ్రతాంగాని జటాభస్మదండకౌపీనసంయమాన్ ।
ఈశానాద్యైర్హృదాద్యైర్వా పరిజప్య యథాక్రమాత్ ॥22॥

స్వాహాంతసంహితామంత్రైః పాత్రేష్వారోప్య పూర్వవత్ ।
సంపాతాభిహుతం హుత్వా స్థండిలేశాయ దర్శయేత్ ।23॥

జటా, భస్మ, దండ, కౌపీనములను వ్రతాంగములను ఈశానాది పేరులతో లేదా వాటి ఆరంభమున 'నమః' పదమును చేర్చిన నామమంత్రములతో అభిమంత్రించి, 'స్వాహా' పదమును చివరగా గలిగిన సంహితామంత్రములను పఠించుచు పాత్రయందుంచి, వెనుకటివలె సంపాతాభిహుతాది సంస్కారములు చేసి స్థండిలీశుడగు శివుని ముందుంచవలెను.

రక్షణాయ ఘటాధస్తాదారోప్య క్షణమాత్రకమ్ ।
శివాదాజ్ఞాం సమాదాయ దదీత వ్రతినే గురుః ॥24॥

ఏవం సమయదీక్షాయాం విశిష్టాయాం విశేషతః ।
వహ్నిహోమాగమజ్ఞానయోగ్యః సంజాయతే శిశుః ॥25॥

అది కదలకుండా వుండుటకు ఒక క్షణకాలము పాటు కలశమును క్రింద వుంచి, శివుని ఆజ్ఞను పొందిన తరువాత దానిని శిష్యునకీయవలెను. ఈవిధముగా ఇటువంటి విశిష్టమగు సమయదీక్షను పొందిన శిష్యుడు అగ్నిహోమము మరియు ఆగమజ్ఞానమును ప్రవచనము చేయసమర్థుడగుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సంస్కారదీక్షావిధికథనం నామ ద్వ్యశీతితమోఽధ్యాయః ॥82॥

అగ్నిమహాపురాణంలో సంస్కారదీక్షావిధి కథనమనే ఎనబై రెండవ అధ్యాయం సమాప్తం.

త్ర్యశీతితమోఽధ్యాయః - ఎనబై మూడవ అధ్యాయం
నిర్వాణదీక్షాయామధివాసనవిధిః - నిర్వాణదీక్షలో అధివాసనవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు పలికాడు.

అథ నిర్వాణదీక్షాయాం కుర్యాన్మూలాదిదీపనమ్ ।
పాశబంధనశక్త్యర్థం తాడనాదికృతేన వా ॥1॥

తరువాత నిర్వాణదీక్షయందు పాశబంధనశక్తికి, తాడనాదులకు మూలమంత్రాదుల దీపనము చేయాలి.

ఏకైకయా తదాహుత్యా ప్రత్యేకం తత్త్రయేణ వా ।
బీజగర్భశిఖార్థం తు హూంఫడంతధ్రువాదినా ॥2॥

ఒక్కొక్కదానికి ఒక్కొక్క హోమము లేదా మూడేసి హోమములు చేసి మంత్రదీపనం చేయాలి. మొదట ప్రణవమును, మధ్య బీజ-గర్భ-శిఖాబంధ స్వరూపములగు మూడు 'హూం' లను ఉచ్చరించాలి. దీని వలన మూలమంత్రదీపనమగును.

ఓం హ్రూం హ్రౌం హ్రౌం హ్రూం ఫడితి మూలమంత్రస్య దీపనమ్ ।
ఓం హ్రూం హ్రౌం హ్రౌం హ్రూం ఫడితి హృదయ ఏవం శిరోముఖే ॥3॥

'ఓం హ్రూం హ్రౌం హ్రౌం హ్రూం ఫట్' అనునది మూలమంత్రముయొక్క దీపనమంత్రము. 'ఓం హ్రూం హ్రౌం హ్రౌం హ్రూం ఫట్ హృదయాయ నమః' అనునది హృదయదీపనమంత్రము. 'ఓం హ్రూం హ్రౌం హ్రౌం హ్రూం ఫట్ శిరసే స్వాహా' ఇత్యాదులచే శిరస్సు, ముఖము మొదలగు అంగముల దీపనము కూడ చేయవచ్చును.

ప్రత్యేకం దీపనం కుర్యాత్సర్వస్మిన్ క్రూరకర్మణి ।
శాంతికే పౌష్టికే చాస్య వషడంతాదినాఽణునా ॥4॥

క్రూరకర్మములన్నిటియందును మూలమంత్రాదిదీపనము ఈ విధగంగానే చేయవలెను. శాంతి-పుష్టి-వశీకరణ కర్మలయందు మొదట ప్రణవము, అంతమున 'వషట్' చేర్చి ఒక్కొక్కదానిని ఆ మంత్రము చేతనే దీపనం చేయాలి.

వషడ్వౌషట్సమోపేతైః సర్వకామ్యోపరి స్థితైః ।
హవనం సంవరైః కుర్యాత్సర్వత్రాఽఽప్యాయనాదిషు ॥5॥

ఆప్యాయనాది కర్మలన్నింటియందును 'వషట్, వౌషట్' లతోపాటు, సమస్త కామ్యకర్మలపైనున్న సవర మంత్రములతో హోమం చేయాలి.

తతః స్వసవ్యభాగస్థం మండలే శుద్ధవిగ్రహమ్ ।
శిష్యం సంపూజ్య తత్సూత్రం సుషుమ్నేతి విభావితమ్ ॥6॥

మూలేన తచ్ఛిఖాబంధం పాదాంగుష్ఠాంతమానయేత్ ।
సంహారేణ ముముక్షోస్తు బధ్నీయాచ్ఛిష్యకాయకే ॥7॥

తరువాత తన ఎడమప్రక్కనున్న మండలముపై ప్రకాశించుచున్న పరిశుద్ధశరీరవంతుడగు శిష్యుని పూజించి, ఒక ఉత్తమసూత్రమును సుషుమ్నానాడిగా భావన చేసి, మూలమంత్రముతో దానిని శాఖాబంధము వరకు తీసుకొనిపోయి అట నుండి కాళ్ళ బొటనవ్రేళ్ళవరకు తీసికొని పోవలెను. తరువాత సంహారక్రమమున దానిని మరల ముముక్షువగు శిష్యుని శిఖవద్దకు తీసుకొనిపోయి అచటనే కట్టవలెను.

పుంసస్తు దక్షిణే భాగే వామే నార్యా నియోజయేత్ ।
శక్తిం చ శక్తిమంత్రేణ పూజితాం తస్య మస్తకే ॥8॥

సంహారముద్రయాఽఽదాయ సూత్రం తేనైవ యోజయేత్ ।
నాడీం త్వాదాయ మూలేన సూత్రే న్యస్య హృదార్చయేత్ ॥9॥

శిష్యుడు పురుషుడయిన కుడిప్రక్కను, స్త్రీ అయిన ఎడమ ప్రక్కను సూత్రము కట్టవలెను. శిష్యుని శిరస్సుపై శక్తిని శక్తిమంత్రముచే పూజించి, ఆ శక్తిని సంహారముద్రతో తీసుకొనివచ్చి ఆ సూత్రమునందు ఆ మంత్రముతోనే కలపవలెను. సుషుమ్నానాడిని గ్రహించి, దానిని మూలమంత్రముతో ఆ సూత్రముపై న్యాసము చేసి, హృదయమంత్రముతో పూజించాలి.

అవకుంఠ్య తు రుద్రేణ హృదయేనాహుతిత్రయమ్ ।
ప్రదద్యాత్సన్నిధానార్థం శక్తావప్యేవమేవ హి ॥10॥

కవచమంత్రముచే ఆచ్ఛాదించి, హృదయమంత్రముతో మూడు హోమములు చేయాలి. ఈ హోమములు నాడీ సంవిధానము కొరకు చేయబడినవి. శక్తి సంవిధానముకొరకు కూడ ఈ విధంగానే హోమం చేయాలి.

ఓం హాం పదాధ్వనే నమః ॥11॥

ఓం హాం వర్ణాధ్వనే నమో హాం భవనాధ్వనే నమః ।
ఓం హాం కలాధ్వనే నమః (శోధ్యాధ్వానం హి సూత్రకే ॥12॥

న్యస్యాస్త్రవారిణా శిష్యం ప్రోక్ష్యాస్త్రమంత్రితేన చ ।
పుష్పేణ హృది సంతాడ్య శిష్యదేహే ప్రవిశ్య చ) ॥13॥

గురుశ్చ తత్ర హూంకారయుక్తం రేచకయోగతః ।
చైతన్యం హంసబీజస్థం విశ్లిష్యేదాయుధాణునా ॥14॥

'ఓం హాం తత్త్వాధ్వనే నమః', 'ఓం హాం పదాధ్వనే నమః', 'ఓం హాం వర్ణాధ్వనే నమః', 'ఓం హాం మంత్రాధ్వనే నమః', 'ఓం హాం కలాధ్వనే నమః' 'ఓం హాం భవనాధ్వనే నమః'. అను వర్ణమంత్రములచే సూత్రముపై ఆరు అధ్వల న్యాసము చేసి అస్త్రమంత్రముచే అభిమంత్రించి ఉదకముతో శిష్యుని ప్రోక్షించవలెను. అస్త్రమంత్రమును జపించుచు పుష్పముతో శిష్యుని హృదయమును కొట్టవలెను. తరువాత హుంకారయుక్తరేచక ప్రాణాయామముతో

శిష్యుని శరీరమునందు ప్రవేశించి, హంసబీజముతో జీవచైతన్యమును, అస్త్రమంత్రమును జపించుచు అచట నుండి తొలిగించవలెను.

ఓం హౌం హూం ఫట్ ॥15॥

ఆచ్ఛిద్య శక్తిసూత్రేణ హాం హం స్వాహేతి చాణునా ।
సంహారముద్రయా సూత్రే నాడీభూతే నియోజయేత్ ॥16॥

తరువాత 'ఓం హౌం హూం ఫట్' అను శక్తిసూత్రముచేత, 'హాం హాం స్వాహా' అను మంత్రముచేత సంహారముద్రతో నాడియైన ఆ సూత్రమునందు విడదీసిన జీవచైతన్యమును నియమించాలి.

ఓం హాం హం హామాత్మనే నమః ॥17॥

వ్యాపకం భావయేదేనం తనుత్రేణావగుంఠయేత్ ।
ఆహుతిత్రితయం దద్యాద్ధృదా సన్నిధిహేతవే ॥18॥

'ఓం హాం హం హామాత్మనే నమః' అను మంత్రము జపించుచు, జీవాత్మ వ్యాపకమని భావన చేయవలెను. తరువాత కవచమంత్రముచే దానిని ఆచ్ఛాదించి, దాని సాన్నిధ్యమును కోరుచు హృదయమంత్రముతో మూడు హోమములు చేయాలి.

విద్యాదేహం చ విన్యస్య శాంత్యతీతావలోకనమ్ ।
తస్యామితరతత్త్వాద్యం మంత్రభూతం విచింతయేత్ ॥19॥

ఓం హాం హౌం శాంత్యతీతకలాపాశాయ ।
నమ ఇత్యనేనావలోకయేత్ ॥20॥

తరువాత విద్యాదేహన్యాసం చేసి దానిలో శాంత్యతీతకలను చూడవలెను. ఇతర తత్త్వములతో కూడిన ఆత్మ ఆ కలయందు అంతర్గతముగా నున్నట్టు భావన చేయాలి. 'ఓం హాం హౌం శాంత్యతీతకలాపాశాయ నమః' అను మంత్రముచే ఆ శాంత్యతీతకలను దర్శించాలి.

ద్వే తత్త్వే మంత్రమప్యేకం పదం వర్ణాశ్చ షోడశ ।
తథాఽష్టౌ భువనాన్యస్యాం బీజనాడీక(ఖ)థద్వయమ్ ॥21॥

విషయం చ గుణం చైకం కారణం చ సదాశివమ్ ।
సితాయాం శాంత్యతీయామంతర్భావ్యం ప్రపీడయేత్ ॥22॥

రెండు తత్త్వములు – ఒక మంత్రము – ఒక పదము – పదనారు వర్ణములు – ఎనిమిది భువనములు – – కథ(ఖ) మొదలైన బీజములు, నాడులు, రెండు కలలు –విషయములు, గుణములు, ఏకమాత్రకారణభూతుడైన సదాశివుడు– వీటన్నిటినీ శ్వేతవర్ణయగు శాంత్యతీతకలలో అంతర్భూతము చేయవలెను.

ఓం హౌం శాంత్యతీతకలాపాశాయ హూం ఫట్ ॥23॥

సంహారముద్రయాఽఽదాయ విదధ్యాత్సూత్రమస్తకే ।
పూజయేదాహుతీస్తిస్రో దద్యాత్సన్నిధిహేతవే ॥24॥

తరువాత 'ఓం హౌం శాంత్యతీతకలాపాశాయ హూం ఫట్' అను మంత్రముతో ప్రతాడనము చేయాలి. కలాపాశమును సంహారముద్రతో తీసుకొని, సూత్రమును శిరస్సుపైనుంచి పూజించవలెను. దాని సాన్నిధ్యము కొరకు వెనుకటివలె మూడు హోమములు చేయాలి. 'హూం' అనునది శాంత్యతీతకలాబీజము.

తత్త్వే ద్వే అక్షరే ద్వే చ బీజనాడీకథ(ఖ)ద్వయమ్ ।
గుణౌ మంత్రౌ తథాబ్జస్థమేకం కారణమీశ్వరమ్ ॥25॥
పదాని భానుసంఖ్యాని భువనాని చ సప్త చ ।
ఏకం చ విషయం శాంతౌ కృష్ణాయామచ్యుతం స్మరేత్ ॥26॥

రెండు తత్త్వములు,రెండు అక్షరములు, బీజములు, నాడి, క, ఖ అను అక్షరములు, రెండు గుణములు, రెండు మంత్రములు, కమలమునందున్న ఏకమాత్రకారణుడైన ఈశ్వరుడు, పండ్రెండు పదములు, ఏడులోకములు, ఒక విషయము – వీటినన్నింటినీ కృష్ణవర్ణయగు శాంతికళలో భావన చేయాలి.

తాడయిత్వా సమాదాయ ముఖసూత్రే నియోజయేత్ ।
జుహుయాన్నిజబీజేన సాన్నిధ్యాయాహుతిత్రయమ్ ॥27॥

వెనుకటివలెనే తాడనము చేసి సూత్రముఖభాగమున వీటినన్నిటినీ కూర్చవలెను. సాన్నిధ్యము కొరకు శాంతికలాబీజమంత్రముతో (హూం హూం) మూడు హోమములు చేయవలెను.

విద్యాయాం సప్తతత్త్వాని పాదానామేకవింశతిమ్ ।
షడ్వర్ణాన్ శంబరం చైకం లోకానాం పంచవింశతిమ్ ॥28॥
గుణానాం త్రయమేకం చ విషయం రుద్రకారణమ్ ।
అంతర్భావ్యాతిరిక్తాయాం బీజనాడీకథ(ఖ)ద్వయమ్ ॥29॥

ఏడు తత్త్వములు, ఇరువది యొక్క పదములు, ఆరు వర్ణములు, ఒక శంబరము, ఇరువది యైదు లోకములు, మూడు గుణములు, ఒక్క విషయము, రుద్రరూపకారణతత్త్వము, బీజము, నాడులు, క, ఖ అక్షరములు – వీటినన్నిటినీ మిక్కిలి ఎర్రని రంగుగల విద్యాకళలో అంతర్భూతములు చేసి, ఆవాహన సంయోజన పూర్వకముగ వెనుక చెప్పిన సూత్రమును హృదయభాగమున స్థాపించి, తన మంత్రముచే పూజించి, వీటి అన్నింటి సాన్నిధ్యము కొరకు వెనుకటి వలెనే మూడు ఆహుతులీయవలెను. ఆహుతి చేయు బీజమంత్రము 'హూం హూం హూం'.

తాన్యాదాయ విదధ్యాచ్చ పదం షష్టిం ద్వ్యధికవింశతిమ్ ।
లోకానాం చ కలానాం చ షష్టిం గుణచతుష్టయమ్ ॥30॥
మంత్రాణాం త్రయమేకం చ విషయం కారణం హరిమ్ ।
అంతర్భావ్య ప్రతిష్ఠాయాం శుక్లాయాం తాడనాదికమ్ ॥31॥

అరువది పదములు, ఇరువది రెండు లోకములు, అరువది కళలు, నాలుగు గుణములు, మూడు మంత్రములు, ఒక విషయము, కారణరూపుడగు శ్రీహరి వీటినన్నింటిని శుక్లవర్ణమగు ప్రతిష్ఠాకళలో అంతర్భాతములు చేసి తాడనాదికము చేయాలి.

విధాయ నాభిసూత్రస్థాం సన్నిధాయాఽఽహుతీర్యజేత్ ।

మరల వీటినన్నిటినీ సూత్రనాభిభాగమున సంయోజనము చేసి, సాన్నిధ్యకరణమునకై 'హూం హూం హూం హూం' అను మంత్రముచే మూడు హోమములు చేయాలి.

హ్రీం భువనానాం శతం సాగ్రం పదానామష్టవింశతిమ్ ॥32॥

బీజనాడీసమీరాణాం ద్వయోరింద్రియయోరపి ।
వర్ణం తత్త్వం చ విషయమేకైకం గుణపంచకమ్ ॥33॥

హేతుం బ్రహ్మాండమంతస్థం శంబరాణాం చతుష్టయమ్ ।
నివృత్తౌ పీతవర్ణాయామంతర్భావ్య ప్రతాడయేత్ ॥34॥

నూట ఎనిమిది భువనములు, ఇరువది ఎనిమిది పదములు, బీజములు, రెండు నాడులు, రెండు సమీరములు, రెండు ఇంద్రియములు, ఒక వర్ణము, ఒక తత్త్వము, ఒక విషయము, ఐదు గుణములు, కారణరూపమును బ్రహ్మాండమునకు నాలుగు శంబరములు, వీటినన్నిటినీ పీతవర్ణమగు నివృత్తికలలో అంతర్భూతములు చేసి తాడనం చేయాలి.

ఆదౌ యత్తత్త్వభాగాంతే సూత్రే విన్యస్య పూజయేత్ ।
జుహుయాదాహుతీస్తిస్రః సన్నిధానాయ పావకే ॥35॥

వీటిని గ్రహించి సూత్రచరమభాగమునందు స్థాపించి, పూజించి, వీటి సాన్నిధ్యముకొరకై, 'హూం హూం హూం హూం' అను బీజమంత్రముతో మూడు హోమములు చేయాలి.

ఇత్యాదాయ కలాసూత్రే యోజయేచ్ఛిష్యవిగ్రహాత్ ।
సబీజాయాం తు దీక్షాయాం సమయాచారయాగతః ॥36॥

దేహారంభకరక్షార్థం మంత్రసిద్ధిఫలాదపి ।
ఇష్టాపూర్తాదిధర్మార్థం వ్యతిరిక్తప్రబంధకమ్ ॥37॥

చైతన్యబోధకం సూక్ష్మం కలానామాంతరే న్యసేత్ ।
అమునైవ క్రమేణాథ కుర్యాత్తర్పణదీపనే ॥38॥

ఆహుతిభిః స్వమంత్రేణ తిసృభిః తిసృభిస్తథా ॥39॥

ఈ విధంగా సూత్రమునందున్న ఐదు కళలను తీసి శిష్యుని శరీరమునందుంచవలెను. సబీజదీక్షయందు సమయాచారయాగం కంటెను, దౌహారంభ రక్షణ కంటెను, మంత్రసిద్ధిఫలముకంటెను, ఇష్టాపూర్తాది ధర్మము

కంటెను, భిన్నమైన చైతన్యబోధకసూక్ష్మప్రబంధకమును కళలలో భావన చేయాలి. వాటి వాటి మంత్రములతో మూడేసి హోమములు చేసి తర్పణదీపనములు చేయాలి.

ఓం హౌం శాంత్యతీతకలాపాశాయ స్వాహేత్యాదితర్పణమ్ ।
ఓం హాం హం హాం శాంత్యతీతకలాపాశాయ హూం ఫడిత్యాదిదీపనమ్ ॥40॥

"ఓం హౌం శాంత్యతీత కలాపాశాయ స్వాహా" ఇత్యాది మంత్రములతో తర్పణములను, 'ఓం హాం హం హాం శాంత్యతీత కలాపాశాయ హూం ఫట్' ఇత్యాది మంత్రములతో దీపనము చేయాలి.

తత్సూత్రం వ్యాప్తిబోధాయ కలాస్థానేషు పంచసు ।
సంగృహ్య కుంకుమాద్యేన తత్ర సాంగం శివం యజేత్ ॥41॥

సూత్రమును వ్యాప్తిబోధకొరకు సురక్షాపూర్వకముగ ఐదు కలాస్థానములపై నుంచి, దానిపై కుంకుమాదులచే అంగదేవతాసమేతుడైన శివుని పూజించాలి.

హూం ఫడంతైః కలామంత్రైర్భిత్త్వా పాశాననుక్రమాత్ ।
నమోంతైశ్చ ప్రవిశ్యాంతః కుర్యాద్గ్రహణబంధనే ॥42॥

కలామంత్రముల చివర 'హుం ఫట్' అను పదములు చేర్చి ఉచ్చరించుచు పాశభేదనము చేసి, నమస్కారాంత కలామంత్రములతో వాటిలోనికి ప్రవేశించి కలాగ్రహణబంధనములు చేయాలి.

ఓం హూం హాం హౌం హాం హూం ఫట్ శాంత్యతీతకలాం గృహ్ణామి బధ్నామి
చేత్యాదిభిర్మంత్రైః కలానాం గ్రహణబంధనాదిప్రయోగః ॥43॥

'ఓం హూం హాం హౌం హాం హూం ఫట్ శాంత్యతీతకలాం గృహ్ణామి బధ్నామి' ఇత్యాది మంత్రములు గ్రహణబంధనములందు వినియోగించాలి.

పాశాదీనాం చ స్వీకారో గ్రహణం బంధనం పునః ।
పురుషం ప్రతి నిశ్శేషవ్యాపారప్రతిపత్తయే ॥44॥

ఒక్కొక్క కలావిషయమును తప్పక పాశాదివశీకరణమును, గ్రహణమును, బంధనమును, పురుషుని విషయమున సకలవ్యాపారనిషేధమును చేయాలి.

ఉపవేశ్యాథ తత్సూత్రం శిష్యస్కంధే నివేశయేత్ ।
విస్మృతాఘప్రమోషాయ శతం మూలేన హోమయేత్ ॥45॥

శిష్యుని కూర్చుండబెట్టి, సూత్రమును వాని భుజమునుండి చేతిలోవుంచి జ్ఞాతాజ్ఞాతపాపపరిహారార్థమై నూరు పర్యాయములు మూలమంత్రముతో హోమం చేయాలి.

శరావసంపుటే పుంసః స్త్రియాశ్చ ప్రణితోదరే ।
హృదస్త్రసంపుటం సూత్రం విధాయాభ్యర్చయేద్బుధా ॥46॥

పురుషుని సూత్రమును అస్త్రమంత్రసంపుటమునందు, స్త్రీ సూత్రమును ప్రణవసంపుటమునందు వుంచి హృదయమంత్రముతో సంపుటిత మొనర్చి, ఆ మంత్రముతోనే దాని పూజ చేయాలి.

సూత్రం శివేన సాంగేన కృత్వా సంపాతశోధితమ్ ।
నిదధ్యాత్కలశస్యాథో రక్షాం విజ్ఞాపయేదితి ॥47॥

సాంగ(దేవతా) సహితుడైన శివునకు సూత్రమును సంపాతశోధనము చేసి దానిని కలశము క్రింద నుంచి, దాని రక్షణకొరకు ఇష్టదేవతాప్రార్థన చేయాలి.

శిష్యం పుష్పం కరే దత్త్వా సంపూజ్య కలశాదికమ్ ।
ప్రణమయ్య బహిర్యాయాద్యాగమందిరమధ్యతః ॥48॥

శిష్యుని చేతులకు పుష్పములనిచ్చి, వాటితో కలశమునకు పూజాప్రణామాదులు సలిపిన తర్వాత యాగశాలనుండి బయటకు రావలెను.

మండలత్రితయం కృత్వా ముముక్షూనుత్తరాననాన్ ।
భుక్తయే పూర్వవక్త్రాంశ్చ శిష్యాంస్తత్ర నివేశయేత్ ॥49॥

అచ్చట మూడు మండలములుచేసి, ముక్తికాములగు శిష్యులను ఉత్తరాభిముఖము గాను, భోగకాములగు శిష్యులను పుర్వాభిముఖులు గాను కూర్చుండబెట్టవలెను.

ప్రథమే పంచగవ్యస్య ప్రాశయేచ్చులుకత్రయమ్ ।
పాణినా కుశయుక్తేన అర్చితానంతరాంతరమ్ ॥50॥

వారిచే ముందుగా కుశయుక్తమగు చేతిలో మూడు చులుకములు పంచగవ్యము ప్రాశనము చేయించాలి. మధ్య ఆచమనం చేయరాదు.

చరుం తతస్తృతీయే తు గ్రాసత్రితయ సమ్మితమ్ ।
అష్టగ్రాసప్రమాణం వా దశనస్పర్శవర్జితమ్ ॥51॥

పాలాశపుటకే ముక్త్యై భుక్త్యై పిప్పలపత్రకే ।
హృదా సంభోజనం దత్త్వా పూతైరాచామయేజ్జలైః ॥52॥

తరువాత ఒక్కొక్క శిష్యునకి మూడు లేదా ఎనిమిది గ్రాసముల చరువు నీయవలెను. ముక్తికాముకులకు పలాశపత్రముల దొన్నెలందును, భుక్తికాములకు రావియాకుల దొన్నెలందును చరువు నీయవలెను. వారు దానిని దంతస్పర్శ కలగకుండా భక్షించాలి. గురువు చేతులు కడుగుకొని పవిత్రజలముతో శిష్యులచే ఆచమనం చేయించాలి.

దంతకాష్ఠం హృదా కృత్వా ప్రక్షిపేచ్ఛోభనే శుభమ్ ।
న్యూనాదిదోషమోషాయ మూలేనాష్టోత్తరం శతమ్ ॥53॥

విధాయ స్థండిలేశాయ సర్వకర్మసమర్పణమ్ ।
పూజావిసర్జనం చాస్య చండేశస్య చ పూజనమ్ ॥54॥

హృదయమంత్రముతో దంతధావనముచేసి ఆ కాష్ఠమును పారవేయవలెను. దాని ముఖము శుభకరమైన దిక్కు వైపున పడినచో శుభఫలము కలుగును. న్యూనాది దోషపరిహారార్థమై మూలమంత్రముతో నూట ఎనిమిది పర్యాయములు హోమము చేయాలి. కర్మనంతను స్థండిలేశ్వరునకు సమర్పించాలి. తరువాత శివుని పూజించి, విసర్జించి చండేశుని పూజించాలి.

నిర్మాల్యమపనీయాథ శేషమగ్నౌ యజేచ్చరోః ।
కలశం లోకపాలాంశ్చ పూజయిత్వా విసృజ్య చ ॥55॥

విసృజేద్గణమగ్నిం చ రక్షితం యది బాహ్యతః ।
బాహ్యతో లోకపాలానాం దత్త్వా సంక్షేపతో బలిమ్ ॥56॥
భస్మనా శుద్ధతోయైర్వా స్నాత్వా యాగాలయం విశేత్ ।

నిర్మాల్యమును తొలగించి, మిగిలిన చరువును అగ్నిలో హోమం చేయాలి. కలశమునకు, లోకపాలకులకు పూజావిసర్జనములు చేసి (ఒకవేళ) గణములను, అగ్నిని బాహ్యమునందుంచినచో వాటిని గూడా విసర్జించవలెను. మండలము వెలుపల లోకపాలకులకు సంక్షిప్తముగ బలి సమర్పించి, భస్మశుద్ధజలముతో స్నానం చేసి యాగమండలమున ప్రవేశించాలి.

గృహస్థాన్ దర్భశయ్యాయాం పూర్వశీర్షాన్ సురక్షితాన్ ॥57॥
హృదా సద్భస్మశయ్యాయాం యతీందక్షిణమస్తకాన్ ।

శిఖాబద్ధశిఖానస్త్రసప్తమాణవకాన్వితాన్ ॥58॥
విజ్ఞాయ స్నాపయేచ్ఛిష్యాంస్తతో యాయాత్పునర్బహిః ॥59॥

గృహస్థులైన శిష్యులను అస్త్రమంత్రముచే రక్షించి, కుశశయ్యలపై నిదురింపచేయాలి. వీరు తలలు తూర్పువైపు నుంచవలెను. విరక్తులైన శిష్యులను హృదయమంత్రముచే రక్షించి, భస్మశయ్యపై దక్షిణశిరస్కులుగా పరుండ బెట్టవలెను. శిష్యులందరును అస్త్రమంత్రముచే రక్షితులై, శిఖామంత్రముచే తమ తమ శిఖలను బంధించుకొనవలెను. తరువాత గురువు శిష్యులకు స్వప్న మానవుని గురించి వివరించి మండలమునుండి వెలుపలకు రావలెను.

ఓం హిలి హిలి శూలపాణయే స్వాహా ॥60॥
పంచగవ్యం చరుం ప్రాశ్య గృహీత్వా దంతధావనమ్ ।
సమాచమ్య శివం ధ్యాత్వా శయ్యామాస్థాయ పావనీమ్ ॥61॥

దీక్షాగతం క్రియాకాండం సంస్మరన్ సంవిశేద్గురుః ।
ఇతి సంక్షేపతః ప్రోక్తో విధిర్దీక్షాధివాసనే ॥62॥

తరువాత "ఓం హిలి హిలి శూలపాణయే స్వాహా" అను మంత్రముతో పంచగవ్య చరువుల ప్రాశనము చేసి, దంతధావనానంతరము ఆచమనం చేయాలి. శివుని ధ్యానించుచు దీక్షకు సంబంధించిన కర్మకాండను స్మరించుచు, పవిత్రశయనముపై శయనించవలెను. ఈ విధంగా దీక్షాధివాసనవిధి సంక్షిప్తముగ చెప్పబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాయామధివాసనవిధి కథనం నామ త్ర్యశీతితమోఽధ్యాయః ॥83॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షలో అధివాసనవిధి కథనమనే ఎనబై మూడవ అధ్యాయం సమాప్తం.

చతురశీతితమోऽధ్యాయః – ఎనబై నాల్గవ అధ్యాయం

నిర్వాణదీక్షాయాం నివృత్తికలాశోధనమ్ – నిర్వాణదీక్షలో నివృత్తికలాశోధనం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

అథ ప్రాతః సముత్థాయ కృతస్నానాదికో గురుః ।
దధ్యార్ద్రమాంసమద్యాదేః ప్రశస్తోऽభ్యవహారితా ॥1॥

గురువు ప్రాతఃకాలమున లేచి, స్నానాదులు ముగించి, రాత్రి ఎటువంటి స్వప్నములు చూచితిరని శిష్యులను అడగవలెను. పెరుగు, పచ్చిమాంసము, మద్యము మొదలగువాటిని భుజించినట్లు గాని, చూచినట్లు గాని స్వప్నము వచ్చిన శ్రేష్ఠము శుభసూచకము.

గజాశ్వారోహణం స్వప్నే శుభం శుక్లాంశుకాదికమ్ ।
తైలాభ్యంగాదికం హీనం హోమోऽఘోరేణ శాంతయే ॥2॥

అట్లే ఏనుగు, గుఱ్ఱము నెక్కుట, శ్వేత వస్త్రాదులను చూచుట కూడ శుభకరమే. తైలము (శరీరమునకు)పూసి కొనునట్లు స్వప్నము వచ్చిన అశుభము. అశుభశాంతికి అఘోరమంత్రముతో హోమం చేయాలి.

నిత్యకర్మద్వయం కృత్వా ప్రవిశ్య మఖమండపమ్ ।
స్వాచాంతో నిత్యవత్కర్మ కుర్యాన్నైమిత్తికే విధౌ ॥3॥

ప్రాతఃకాల, మధ్యాహ్నకాలములందు చేయు రెండు నిత్యకర్మలను పూర్తిచేసుకొని యజ్ఞమంటపమును ప్రవేశించి యథాశాస్త్రము ఆచమనం చేసి, నైమిత్తికకర్మ కూడ నిత్యవిధివలెనే చేయాలి.

తతః సంశోధ్య చాత్మానం శివహస్తం తథాऽऽత్మని ।
విన్యస్య కుంభగం ప్రార్చ్య ఇంద్రాదీనామనుక్రమాత్ ॥4॥

అధ్వశుద్ధిచేసుకొని, తనపై హస్తమునుంచుకొని ఆత్మశుద్ధిని చేసుకొనవలెను. తరువాత కలశముపైనున్న శివుని పూజించి క్రమముగ ఇంద్రాది దిక్పాలకులపూజ చేయాలి.

మండలే స్థండిలే వాऽపి ప్రకుర్వీత శివార్చనమ్ ।
తర్పణం పూజనం వహ్నేః పూర్ణాంతం మంత్రతర్పణమ్ ॥5॥

మండలమునందుగాని, వేదికయందుగాని శివుని పూజించవలెను. తరువాత అగ్నిదేవతకు పూజ, తర్పణముల నిచ్చి, పూర్ణాహుతి వరకు హోమములు, మంత్రతర్పణములు చేయాలి.

దుస్స్వప్నదోషమోషాయ శస్త్రేణాష్టాధికం శతమ్ ।
హుత్వా హూం సంపుటేనైవ విదధ్యాన్మంత్రదీపనమ్ ॥6॥

దుఃస్వప్నదోష నివారణమునకు 'హూం'తో సంపుటితము చేసిన అస్త్ర (హూం ఫట్ హూం) మంత్రముతో నూట ఎనిమిది హోమములు చేసి మంత్రదీపనం చేయాలి.

అంతర్బలివిధానం చ మధ్యే స్థండిలకుంభయోః ।
కృత్వా శిష్యప్రవేశాయ లబ్ధానుజ్ఞో బహిర్వ్రజేత్ ॥7॥

వేదీ – కలశముల మధ్య అంతర్బలి చేసి, శిష్యుల ప్రవేశార్థము ఇష్టదేవతానుజ్ఞను పొంది గురువు మంటపమునుండి వెలుపలికి వెళ్ళవలెను.

కుర్యాత్సమయవత్తత్ర మండలారోపణాదికమ్ ।
సంపాతహోమం తన్నాడీరూపదర్భకరానుగమ్ ॥8॥

అచట, సమయదీక్షలోవలె మండలారోపణాదికము చేసి సంపాతహోమము, సుషుమ్నానాడీ రూపకమగు కుశమును శిష్యుని హస్తమునందుంచుట వంటి కార్యములను పూర్తి చేయాలి.

తత్సన్నిధానాయ తిస్రో హుత్వా మూలాణునాఽఽహుతీః ।
కుంభస్థం శివమభ్యర్చ్య పాశసూత్రమపాహరేత్ ॥9॥

నివృత్తికలాసాన్నిధ్యమునకై మూలమంత్రముచే మూడు ఆహుతులనిచ్చి, కుంభముపైన్ను శివుని పూజించి కలాపాశమయమగు సూత్రమును సమర్పించాలి.

స్వదక్షిణోర్ధ్వకాయస్య శిష్యస్యాభ్యర్చితస్య చ ।
తచ్ఛిఖాయాం నిబధ్నీయాత్పాదాంగుష్ఠావలంబితమ్ ॥10॥

తరువాత పూజింపబడిన శిష్యుని ఊర్ధ్వదేహము యొక్క కుడివైపున, వాని శిఖకు ఆ సూత్రమును కట్టి, అది కాలి బొటనవ్రేలివరకు వ్రేలాడునట్లు వుంచవలెను.

తం నివేశ్య నివృత్తేస్తు వ్యాప్తిమాలోక్య చేతసా ।
జ్ఞేయాని భువనాన్యస్యాం శతమష్టాధికం తతః ॥11॥

ఆ విధముగ ఆ పాశమును ఉంచి, దానిలో నివృత్తికలావ్యాప్తి జరిగినట్లు భావన చేయాలి. దాని యందు నూట ఎనిమిది భువనములను దర్శించాలి.

కపాలోఽజశ్చ బుద్ధశ్చ వజ్రదేహః ప్రమర్దనః ।
విభూతిరవ్యయః శాస్తా పినాకీ త్రిదశాధిపః ॥12॥

కపాల – అజ – అహిర్బుద్ధ – వజ్రదేహ – ప్రమర్దన – విభూతి – అవ్యయ – శాస్తా – పినాకీ – త్రిదశాధిపతి అను పదిమంది రుద్రులు తూర్పు దిక్కునందు వుంటారు.

అగ్నీ రుద్రో హుతాశీ చ పింగలః ఖాదకో హరః ।
జ్వలనో దహనో బభ్రుర్భస్మాంతకక్షపాంతకౌ ॥13॥

అగ్ని-రుద్ర-హతాశీ - పింగల - ఖాదక - హర - జ్వలనదహన- బభ్రు- భస్మాంతక - క్షపాంతకులను పదిమంది రుద్రులు ఆగ్నేయమున వుంటారు.

యామ్యమృత్యుహరో ధాతా విధాతా కార్యరంజకః ।
కాలో ధర్మోఽ పృధర్మశ్చ సంయోక్తా చ వియోజకః ॥14॥

యామ్య - మృత్యుహర - ధాతృ-విధాతృ-కార్యరంజక-కాల-ధర్మ- అధర్మ-సంయోక్తృ-వియోజకులు అను పదిమంది రుద్రులు దక్షిణమున వుంటారు.

నైర్ఋతో మారణో హంతా క్రూరదృష్టిర్భయానకః ।
ఊర్ధ్వాంశకో విరూపాక్షో ధూమ్రలోహితదంష్ట్రవాన్ ॥15॥

నైరృత్య - మారణ - హంతృ - క్రూరదృష్టి -భయానక - ఊర్ధాంశక - విరూపాక్ష - ధూమ్ర - లోహిత - దంష్ట్రులను పదిమంది రుద్రులు నైరృతి దిక్కున వుంటారు.

బలశ్చాతిబలశ్చైవ పాశహస్తో మహాబలః ।
శ్వేతశ్చ జయభద్రశ్చ దీర్ఘబాహుర్జలాంతకః ॥16॥
వడవాస్యశ్చ భీమశ్చ దశైతే వారుణాః స్మృతాః ।

బల - అతిబల - పాశహస్త - మహాబల - శ్వేత - జయభద్ర - దీర్ఘబాహు- జలాంతక - వడవాస్య - భీమ అను పదిమంది రుద్రులు పశ్చిమ దిక్కున వుంటారు.

దీర్ఘో లఘుర్వాయువేగః సూక్ష్మస్తీక్ష్ణః క్షమాంతకః ॥17॥
పంచాంతకః పంచశిఖః కపర్దీ మేఘవాహనః ।

దీర్ఘ-లఘు-వాయువేగ-సూక్ష్మ-తీక్ష్ణ-క్షమాంతక - పంచాంతక - పంచశిఖ - కపర్దీ - మేఘవాహన అను పదిమంది రుద్రులు వాయవ్యదిక్కున వుంటారు.

జటాముకుటధారీ చ నానారత్నధరస్తథా ॥18॥
నిధీశో రూపవాన్ ధన్యః సౌమ్యదేహః ప్రసాదకృత్ ।
ప్రకాశోఽ పృథ లక్ష్మీవాన్ కామరూపో దశోత్తరే ॥19॥

జటాముకుటధారి - నానారత్నధర -నిధీశ-రూపవాన్-ధన్య-సౌమ్యదేహ-ప్రసాదకృత్-ప్రకామ-లక్ష్మీవత్-కామరూపులను పదిమంది రుద్రులు ఉత్తరదిక్కున వుంటారు.

విద్యాధరో జ్ఞానధరః సర్వజ్ఞో వేదపారగః ।
మాతృవృత్తశ్చ పింగాక్షో భూతపాలో బలిప్రియః ॥20॥
సర్వవిద్యావిధాతా చ సుఖదుఃఖహరో దశ ।

విద్యాధర - జ్ఞానధర - సర్వజ్ఞ - వేదపారగ - మాతృవృత్త-పింగాక్ష-భూతపాల- బలిప్రియ- సర్వవిద్యావిధాతా- సుఖదుఃఖహరులను పదిమంది రుద్రులు ఈశాన్యమునందు వుంటారు.

అనంతః పాలకో ధీరః పాతాలాధిపతిస్తథా ॥21॥
వృషో వృషధరో వీర్యో గ్రసనః సర్వతోముఖః ।
లోహితశ్చైవ విజ్ఞేయా దశరుద్రాః ఫణిస్థితాః ॥22॥

అనంత–పాలక–ధీర–పాతాలాధిపతి–వృష–వృషధర–వీర–గ్రసన–సర్వతోముఖ–లోహితులను పదిమంది రుద్రులు క్రింది దిక్కునందు పాతాళలోకమున వుంటారు.

శంభువిభుర్గణాధ్యక్షస్త్ర్యక్షస్త్రిదశవందితః ।
సంవాహశ్చ వివాహశ్చ లాభో లిప్సుర్విచక్షణః ॥23॥

శంభు–విభు–గణాధ్యక్ష–త్ర్యక్ష–త్రిదశవందిత–సంవాహ– వివాహ– లాభ– లిప్సు – విచక్షణులనును పదిమంది రుద్రులు ఊర్ధ్వదిక్కునందు వుంటారు.

అత్తా కుహకకాలాగ్నిరుద్రో హాటక ఏవ చ ।
కూష్మాండశ్చైవ సత్యశ్చ బ్రహ్మా విష్ణుశ్చ సప్తమః ॥24॥

రుద్రశ్చాష్టావిమే రుద్రాః కటాహాభ్యంతరే స్థితాః ।
ఏతేషామేవ నామాని భువనానామపి స్మరేత్ ॥25॥

కుహక– కాలాగ్నిరుద్ర–హాటక–కూష్మాండ–సత్య–బ్రహ్మా– విష్ణు–రుద్రులను ఎనమండుగురు రుద్రులు బ్రహ్మాండకటాహము మధ్యన వుంటారు. ఈ రుద్రుల పేర్లను బట్టియే నూట ఎనిమిది భువనముల పేర్లు ఏర్పడినవను విషయము తెలియవలెను.

భవోద్భవః సర్వభూతః సర్వభూతసుఖప్రదః ।
సర్వసాన్నిధ్యకృద్బ్రహ్మవిష్ణురుద్రశరార్చితః ॥26॥

సంస్తుతపూర్వస్థిత, ఓం సాక్షిన్, ఓం రుద్రాంతక,
ఓం పతంగ, ఓం శబ్ద, ఓం సూక్ష్మ,
ఓం శివ సర్వ సర్వద సర్వసాన్నిధ్యకర బ్రహ్మవిష్ణురుద్రకర,
ఓం నమఃశివాయ, ఓం నమో నమః ॥27॥

అష్టావింశతిపాదాని వ్యోమవ్యాపిమనోగుహ ।

(సద్భావేశ్వర – మహాతేజ – యోగాధిపతే – ముంచ ముంచ – ప్రమథ ప్రమథ – శర్వ శర్వ – భవ భవ–) భవోద్భవ – సర్వభూత సుఖప్రద – సర్వసాన్నిధ్యకృత్– బ్రహ్మవిష్ణు రుద్రశరార్చిత (అసంస్తు తా సంస్తుత – పూర్వస్థిత – సాక్షిన్ సాక్షిన్ – (తురు తురు– పతంగ పతంగ – పింగ పింగ – జ్ఞాన జ్ఞాన – శబ్ద శబ్ద – సూక్ష్మ సూక్ష్మ) – శివ – సర్వసర్వద – ఓం నమో నమః, ఓం నమః శివాయ – నమో నమః) ఇవి ఇరువది ఎనిమిది పదములు. స్కందా! వ్యాపకమైన ఆకాశము మనస్సు.

(పైన బ్రాకెట్లలోని పదములు హిందీ అనువాదపాఠాన్ని అనుసరించి ఇవ్వబడినవని డా॥ పుల్లెల రామచంద్రుడు గారి తెలుగు అనువాదములో చెప్పబడింది)

సద్యోహృదస్త్రనేత్రాణి మంత్రవర్ణాష్టకో మతః ॥28॥

బీజకారో మకారశ్చ నాడ్యావిడాపింగలాహ్వయే ।
ప్రాణాపానావుభౌ వాయూ ఘ్రాణోపస్థౌ తథేంద్రియే ॥29॥

గంధస్తు విషయః ప్రోక్తో గంధాదిగుణపంచకే ।
పార్థివం మండలం పీతం వజ్రాంకం చతురస్రకమ్ ॥30॥

'ఓం నమో వౌషట్' - ఇది అభీష్టమంత్రవర్ణము. అకార ల కారములు (అం లం) బీజములు. ఇళా పింగళ అనునవి రెండు నాడులు. ప్రాణము అపానము అనునవి రెండు వాయువులు. ఘ్రాణము, ఉపస్థ అనునవి రెండు ఇంద్రియములు. గంధము విషయము. గంధాది అయిదు గుణములు పృథివీ తత్త్వమునకు సంబంధించినవి. పీతవర్ణము. దీని మండలాకారము చతురస్రము. నాలుగు వైపులా వజ్రముచే చిహ్నితమైనవి.

విస్తారో యోజనానాం తు కోటిరస్య శతాహతా ।
అత్రైవాంతర్గతా జ్ఞేయా యోనయోఽపి చతుర్దశ ॥31॥

ఈ పార్థివమండలముయొక్క విస్తృతి నూరుకోట్ల యోజనములు. పదునాలుగు యోనులు గూడా దీనియందే అంతర్గతములై యున్నవి.

ప్రథమా సోమదేవానామశ్వాద్యా దేవయోనయః ।
మృగః పక్షీ చ పశవశ్చతుర్ధా తు సరీసృపాః ॥32॥

స్థావరం పంచమం సర్వం యోనిః షష్ఠీ అమానుషీ ।
పైశాచం రాక్షసం యాక్షం గాంధర్వం చైంద్రమేవ చ ॥33॥

సౌమ్యం ప్రాణేశ్వరం బ్రాహ్మమష్టమం పరికీర్తితమ్ ।
అష్టానాం పార్థివం తత్త్వమధికారాస్పదం మతమ్ ॥34॥

మొదటి ఆరును మృగాదియోనులు, తరువాత ఎనిమిది దేవయోనులు. మొదటిది మృగయోని. రెండవది పక్షియోని. మూడవది పశుయోని. నాలుగవది సర్పాదియోని. ఐదవది స్థావరయోని. ఆరవది మనుష్యయోని. పిశాచ - రాక్షస - యక్ష - గంధర్వ - ఇంద్ర - సోమ - ప్రజాపతి - బ్రహ్మలు ఎనిమిది దేవయోనులు. ఈ ఎనిమిది దేవయోనులకు పార్థివతత్త్వముపై అధికారమున్నదని చెప్పబడినది.

లయస్తు ప్రకృతౌ బుద్ధౌ భోగే బ్రహ్మే చ కారణమ్ ।
తతో జాగ్రదవస్థానైః సమస్తైర్భువనాదిభిః ॥35॥

నివృత్తిం గర్భితాం ధ్యాత్వా స్వమంత్రేణ నియోజ్య చ ॥36॥

లయము ప్రకృతియందు, భోగము బుద్ధి యందును అగును. ఆదికారణమయిన బ్రహ్మ నుండి జాగ్రదవస్థ వరకు సమస్తభావనగర్భితమైన నివృత్తికలను ధ్యానం చేసి, ఆ యా మంత్రములచే వినియోగం చేయాలి.

ఓం హాం హ్రూం హాం నివృత్తికలాపాశాయ హూం ఫట్ । తత ఓం హాం హాం నివృత్తికలాపాశాయ స్వాహేత్యనేనాంకుశముద్రయా పూరకేణాఽఽకృష్య, ఓం హ్రూం హ్రాం హ్రూం నివృత్తికలాపాశాయ హ్రూం ఫడిత్యనేన సంహారముద్రయా కుంభకేనాధః స్థానాదాదాయ, ఓం ఓం హ్రూం హాం నివృత్తికలాపాశాయ నమ ఇత్యనేనోద్భవముద్రయా రేచకేన కుంభే సంస్థాప్య, ఓం హాం నివృత్తికలాపాశాయ నమ ఇత్యనేనార్ఘ్యం దత్త్వా సంపూజ్య విముఖేనైవ స్వాహాంతేనైవ సన్నిధానాయాఽఽహుతిత్రయం సంతర్పణాహుతిత్రయం చ దత్త్వా, ఓం హాం బ్రహ్మణే నమ ఇతి బ్రహ్మాణమావాహ్య సంపూజ్య చ స్వాహాంతే సంతర్ప్య ॥37॥

'ఓం హాం హ్రూం హాం నివృత్తికకలాపాశాయ హూం ఫట్ స్వాహా' అనునది నివృత్తికలామంత్రము. తరువాత 'ఓం హాం హాం నివృత్తికలాపాశాయ హూం ఫట్ స్వాహా' అను మంత్రముచే అంకుశముద్రను ప్రదర్శించి, పూరక ప్రాణాయామముతో ఆ కళను ఆకర్షించాలి. తరువాత 'ఓం హ్రూం హ్రాం హ్రూం నివృత్తికలాపాశాయ హ్రూం ఫట్ స్వాహా' అను మంత్రముచే సంహారముద్రను ప్రదర్శించి, కుంభకప్రాణాయామముతో దానిని నాభిక్రింద భాగమునకు తీసుకొనిపోయి, 'ఓం ఓం హ్రూం హాం నివృత్తికలాపాశాయ నమః' అను మంత్రముచే ఉద్భవముద్రను ప్రదర్శించి, రేచకప్రాణాయామములతో దానిని ఏదైనా ఒక కుండముపై నుంచి, 'ఓం హాం నివృత్తికలాపాశాయ నమః' అను మంత్రముతో అర్ఘ్యప్రదానపూర్వకముగ పూజించి, దాని చివర 'స్వాహా' చేర్చి తర్పణము చేసి సన్నిధానము కొరకు మూడు మూడు హెూమములు తర్పణములు చేయాలి. తరువాత 'ఓం హాం బ్రహ్మణే నమః' అను మంత్రముచే బ్రహ్మను ఆవాహన చేసి, పూజించి, చివర 'స్వాహా' చేర్చి మూడు హెూమములతో బ్రహ్మను సంతృప్తుని చేయాలి.

బ్రహ్మంస్తవాధికారేఽస్మిన్ ముముక్షుం దీక్షయామ్యహమ్ ।
భాగ్యం త్వయాఽనుకూలేన విధిం విజ్ఞాపయేదితి ॥38॥

అనంతరము 'ఓ బ్రహ్మదేవా! ఈ ముముక్షువునకు, నీ అధికారమున దీక్ష ఇచ్చుచున్నాను. ఇతనికి మీరు సర్వదా అనుకూలురుగా నుందురుగాక!' అని ప్రార్థించాలి.

ఆవాహయేత్తతో దేవీం రక్తాం వాగీశ్వరీం హృదా ।
ఇచ్ఛాజ్ఞానక్రియారూపాం షడ్విధాం హ్యేకకారణమ్ ॥39॥

పూజయేత్తర్పయేద్దేవీం ప్రకారేణామునా తతః ।
వాగీశ్వరీం వినిశ్శేషయోనివిక్షోభకారణమ్ ॥40॥

హృత్సంపుటార్థబీజాది హూం ఫడంతశరాణునా ।
తాడయేద్ధృదయే తస్య ప్రవిశేత్య విధానవిత్ ॥41॥

తరువాత రక్తవర్ణయగు వాగీశ్వరిని హృదయమంత్రముతో తన మనస్సులోనే ఆవాహనం చేసుకొనవలెను. ఆ దేవి ఇచ్ఛా-జ్ఞాన-క్రియారూపిణి. ఆరు అధ్వలకు ఏకైక కారణమైనట్టిది. పూర్వోక్తప్రకారము వాగీశ్వరికి పూజా తర్పణములు చేయాలి. సమస్తయోనులను విక్షోభము చేయువాడు, హృదయములో నుండువాడును అగు

వాగీశ్వరదేవుని గూడా పూజించి తర్పణం చేయాలి. ఆదియందు బీజముతోడను, అంతమందు అస్త్రమంత్రము తోడను, శిష్యుని హృదయమును తాడనము చేసి, అతనిలో ప్రవేశించినట్టు భావన చేయాలి.

తతః శిష్యస్య చైతన్యం హృది వహ్నికణోపమమ్ ।
నివృత్తిస్థం యుతం పాశైర్జ్యేష్ఠయా విభజేద్యథా ॥42॥

హృదయమునందు నివృత్తికలలోపల నున్న, అగ్నికణసదృశముగ పాశబద్ధమైన శిష్యజీవచైతన్యమును జ్యేష్ఠతో విడదీయాలి.

ఓం హాం హూం హః హూం ఫట్ ॥43॥

ఓం హాం స్వాహేత్యనేనాథ పూరకేణాంకుశముద్రయా ।
తదాకృష్య స్వమంత్రేణ గృహీత్వాఽఽత్మని యోజయేత్ ॥44॥

ఓం హాం హ్రూం హాం ఆత్మనే నమః ॥45॥

'ఓం హాం హూం హః హూం ఫట్' అనునది విధానమంత్రము. 'ఓం హాం స్వాహా' అను మంత్రముచే పూరకప్రాణాయామము చేసి అంకుశముద్ర ప్రదర్శించి జీవచైతన్యమును హృదయమునందు ఆకర్షించి, ఆత్మ మంత్రముచే పట్టుకొని దానిని తన ఆత్మలో చేర్చాలి. 'ఓం హాం హ్రూం హాం ఆత్మనే నమః' అనునది ఆత్మ మంత్రము.

పిత్రోర్విభావ్య సంయోగం చైతన్యే రేచకేన తత్ ।
బ్రహ్మాదికారణత్యాగక్రమాన్నీత్వా శివాస్పదమ్ ॥46॥

గర్భాధానార్థమాదాయ యుగపత్సర్వయోనిషు ।
క్షిపేద్వాగీశ్వరీయోనౌ వామయోద్భవముద్రయా ॥47॥

మాతాపితరుల సంయోగమును భావన చేయుచు, రేచకప్రాణాయామముతో బ్రహ్మాదికారణములను క్రమముగ త్యజించుచు, జీవచైతన్యమును శివరూపాధిష్ఠానమునందు చేర్చి, గర్భాధానముకొరకు దానిని గ్రహించి ఒకే సమయమున అన్ని యోనులందు వామా–ఉద్భవముద్రలతో వాగీశ్వరయోనియందు వుంచాలి.

ఓం హాం హాం హాం ఆత్మనే నమః ॥48॥
పూజయేదప్యనేనైవ తర్పయేదపి పంచధా ।
అన్యయోనిషు సర్వాసు దేహశుద్ధిం హృదాఽఽచరేత్ ॥49॥

తరువాత 'ఓం హాం హాం హాం ఆత్మనే నమః' అను మంత్రముతో పూజించి, ఐదు పర్యాయములు తర్పణం చేయాలి. అన్ని యోనులందును, ఈ జీవచైతన్యమునకు హృదయమంత్రముతో దేహసాధన చేయాలి.

నాత్ర పుంసవనం స్త్ర్యాదిశరీరస్యాపి సంభవాత్ ।
సీమంతోన్నయనం వాఽపి దైవాన్యంగాని దేహవత్ ॥50॥

స్త్రీ శరీరాదులు కూడ పుట్టుటకవకాశమున్నందున పుంసవనసంస్కారము చేయనవసరములేదు. దైవ వశముచేత అంధాది శరీరోత్పత్తి కూడ సంభావ్యముగాన సీమంతోన్నయనము కూడా అనావశ్యకము.

శిరసా జన్మ కుర్వీత యుగపత్సర్వదేహినామ్ ।
తథైవ భావయేదేషామధికారం శివాణునా ॥51॥

శిరోమంత్రము (స్వాహా) చే ఒకే సమమయమున సకల జీవులు జనించినట్టు చేయవలెను. ఇదే విధంగా శివమంత్రముతో కూడా భావన చేయాలి.

భోగం కవచమంత్రేణ శస్త్రేణ విషయాత్మనా ।
మోహరూపమభేద్యం చ లయసంజ్ఞం విభావయేత్ ॥52॥

కవచమంత్రముతో భోగమును, అస్త్రమంత్రముతో విషయమునందు, ఆత్మయందు, మోహరూపమగు లయము అను అభేదమును భావన చేయాలి.

శివేన స్రోతసాం శుద్ధిం హృదా తత్త్వవిశోధనమ్ ।
పంచ పంచాహుతీర్దద్యాద్గర్భాధానాదిషు క్రమాత్ ॥53॥

తరువాత శివమంత్రముతో స్రోతశ్శుద్ధిని, హృదయమంత్రముతో తత్త్వశోధనమును చేసి గర్భాధానాది సంస్కారముల నిమిత్తమై వరుసగ ఐదేసి హోమములు చేయాలి.

మాయయా మలకర్మాదిపాశబంధనివృత్తయే ।
నిష్కృత్యైవ హృదా పశ్చాద్యజేత శతమాహుతీః ॥54॥

మాయాజనిత – మలజనిత – కర్మజనితాది పాశబంధములను తొలగించుకొనుటకు హృదయమంత్రముతో శుద్ధి చేసి, అగ్నిలో నూరు హోమములు చేయాలి.

మలశక్తినిరోధేన పాశానాం చ వియోజనమ్ ।
స్వాహాంతాయుధమంత్రేణ పంచ పంచాహుతీర్యజేత్ ॥55॥

మలశక్తిని నిరోధించుటకు, పాశమును తొలగించుకొనుటకు స్వాహాంతమగు అస్త్రమంత్రముతో ఐదేసి హోమములు చేయాలి.

మాయాద్యంతస్య పాశస్య సప్తవారాస్త్రజప్తయా ।
కర్తర్యా ఛేదనం కుర్యాత్కల్పశస్త్రేణ తద్యథా ॥56॥

ఓం హూం నివృత్తికలాపాశాయ హూం ఫట్ ॥57॥

'ఓం హూం నివృత్తికలాపాశాయ హూం ఫట్' అను మంత్రము నుచ్చరించుచు, అస్త్రమంత్రజపోపాధి మంత్రతమగు ఖడ్గమను కలాశస్త్రముతో అంతఃకరణములోని మాయాది పాశములను ఏడు పర్యాయములు ఛేదించవలెను.

బంధకత్వం చ నిర్వర్త్య హస్తాభ్యాం చ శరాణునా ।
విసృజ్య వర్తులీకృత్య ఘృతపూర్ణే స్రువే ధరేత్ ॥58॥

బంధించకుండ వుండుటకు పాశమును అస్త్రమంత్రముతో రెండు చేతులతో నలిపి, గోలాకారము చేసి, నేతితో నింపిన స్రువములో పడవేయాలి.

దహేదనుకలాస్త్రేణ కేవలాస్త్రేణ భస్మసాత్ ।
కుర్యాత్పంచాహుతీర్దత్త్వా పాశాంకుశనివృత్తయే ॥59॥

కలామయమగు అస్త్రము చేతగాని, దేవతామంత్రముల చేతగాని దానిని కాల్చి, భస్మం చేయాలి. తరువాత పాశాంకుశములు తొలగిపోవుటకు అయిదు ఆహుతలను హోమం చేయాలి.

ఓం హః అస్త్రాయ హూం ఫట్ ॥60॥
ప్రాయశ్చిత్తం తతః కుర్యాదస్త్రాహుతిభిరష్టభిః ।
అథాౖ ౖవాహ్య విధాతారం పూజయేత్తర్పయేత్తథా ॥61॥

'ఓం హః అస్త్రాయ హూం ఫట్' అనునది హోమమంత్రము. అస్త్రమంత్రముతో ఎనిమిది హోమములు చేసి ప్రాయశ్చిత్తము చేయాలి. తరువాత విధాతను ఆవాహన చేసి పూజాతర్పణములను సమర్పించాలి.

తతః ఓం హాం శబ్దస్పర్శశుద్ధబ్రహ్మన్ గృహాణ
స్వాహేత్యాహుతిత్రయేణాధికారమస్య సమర్పయేత్ ॥62॥

'ఓం హాం శబ్దస్పర్శశుద్ధబ్రహ్మన్ గృహాణ స్వాహా' అను మంత్రముతో మూడు హోమములు చేసి శిష్యునకు అధికారము సమర్పించాలి.

దగ్ధనిశ్శేషపాపస్య బ్రహ్మన్నస్య పశోస్త్వయా ।
బంధాయ న పునః స్థేయం శివాజ్ఞాం శ్రావయేదితి ॥63॥

తతో విసృజ్య ధాతారం నాద్యా దక్షిణయా శనైః ।
సంహారముద్రయాౖ ౖత్మానం కుంభకేన నిజాణునా ॥64॥

రాహుయుక్తైకదేశేన చంద్రబింబేన సన్నిభమ్ ।
ఆదాయ యోజయేత్సూత్రే రేచకేనోద్భవాఖ్యయా ॥65॥

బ్రహ్మకు శివుని ఆజ్ఞనిట్లు తెలియచేయవలెను - 'ఓ బ్రహ్మా! ఈ బాలుని పాశములన్నియు దగ్ధములైనవి. మరల ఇతనిని బంధములలో పడవేయుటకు నీవు ఇచట వుండరాదు' - అని చెప్పి బ్రహ్మను పంపివేసి, సంహార ముద్రను ప్రదర్శించి కుంభకప్రాణాయామముతో రాహుయుక్తచంద్రైకదేశమువలెనున్న ఆత్మను, ఆత్మమంత్రము నుచ్చరించుచు కుడినాడి ద్వారా మెల్లమెల్లగా తీసుకొనిపోయి, రేచకప్రాణాయామముచేసి ఉద్భవముద్ర ప్రదర్శించి వెనుకటివలె సూత్రమునందు చేర్చవలెను.

పూజయిత్వాఽర్ఘ్యపాత్రస్థతోయబిందుసుధోపమమ్ ।
ఆప్యాయనాయ శిష్యస్య గురుః శిరసి విన్యసేత్ ॥66॥


దానిని మరల పూజించి గురువు అర్ఘ్యపాత్రలోనున్న అమృతోపమ జలబిందువులను గ్రహించి శిష్యుని పుష్టి, తృప్తుల కొరకు అతని తలపై నుంచాలి.

విసృజ్య పితరౌ దద్యాద్వౌషడంతశివాణునా ।
పూరణాయ విధిః పూర్ణా నివృత్తిరితి శోధితా ॥67॥

తరువాత మాతాపితరుల విసర్జనముచేసి ఔషడంతమగు అస్త్రమంత్రముతో విధిపూర్తి కొరకు పూర్ణాహుతి నీయవలెను. ఇట్లు చేయుట వలన నివృత్తికళ శుద్ధమగును. 'ఓం హూం హాం అముకస్య ఆత్మనో నివృత్తికలా శుద్ధిరస్తు స్వాహా ఫట్ వౌషట్' అనునది పూర్ణాహుతిమంత్రము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాయాం నివృత్తికలాశోధనం
నామ చతురశీతితమోఽధ్యాయః ॥84॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షలో నివృత్తికలాశోధనమనే
ఎనబై నాల్గవ అధ్యాయం సమాప్తం



పంచాశీతితమోఽధ్యాయః - ఎనభై అయిదవ అధ్యాయం
ప్రతిష్ఠాకలాసంశోధనవిధిః - ప్రతిష్ఠాకలాసంశోధనవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

తత్త్వయోరథసంధానం కుర్యాచ్ఛుద్ధవిశుద్ధయోః ।
హ్రస్వదీర్ఘప్రయోగేణ నాదనాదాంతసంగినా ॥1॥

(నాదము) శాంతము, నాదాంతకము అను హ్రస్వదీర్ఘముల ప్రయోగముతో శుద్ధ-అశుద్ధకళల సంధానము చేయవలెను.

ఓం హాం హ్రూం హామ్ ॥2॥

అప్తేజో వాయురాకాశం తన్మాత్రేంద్రిబుద్ధయః ।
గుణత్రయమహంకారశ్చతుర్వింశః పుమానితి ॥3॥

ప్రతిష్ఠాయాం నివిష్టాని తత్త్వాన్యేతాని భావయేత్ ।
పంచవింశతిసంఖ్యాని ఖాదియాంతాక్షరాణి చ ॥4॥

'ఓం హాం హ్రూం హాం' అనునది సంధానమంత్రము. ప్రతిష్ఠాకళలో జల-తేజో-వాయు-ఆకాశ-పంచతన్మాత్ర- దశేంద్రియ- బుద్ధి - గుణత్రయ - అహంకార - పురుష - అను ఇరువది అయిదు తత్త్వములను 'ఖ' మొదలు 'య' వరకును గల ఇరువది అయిదు అక్షరములతో భావన చేయాలి.

పంచాశదధికా షష్టిర్భువనైస్తుల్యసంజ్ఞితాః ।
తావంత ఏవ రూపాశ్చ విజ్ఞేయాస్తత్ర తద్యథా ॥5॥

అమరేశః ప్రభావశ్చ నైమిషః పుష్కరోఽపి చ ।
తథా పాదిశ్చ దండిశ్చ భావభూతిరథాష్టమః ॥6॥

నకులీశో హరిశ్చంద్రః శ్రీశైలో దశమః స్మృతః ।
అన్వీశోఽభ్రాతికేశశ్చ మహాకాలోఽథ మధ్యమః ॥7॥

కేదారో భైరవశ్చైవ ద్వితీయాష్టకమీరితమ్ ।

ప్రతిష్ఠాకళలో ఏబది ఆరు భువనములున్నవి. వాటిలో అవే పేర్లను గలిగిన రుద్రులు ఉన్నారు. వారిపేర్లు- అమరేశ - ప్రభావ - నైమిష -పుష్కర - పాది - దండి - భావభూతి - లనకులీశలు (మొదటి ఎనిమిది మంది), హరిశ్చంద్ర - శ్రీశైల - అన్వీశ - అభ్రాతికేశ - మహాకాల - మధ్యమ - కేదార - భైరవులు (ద్వితీయాష్టకము).

తతో గయా కురుక్షేత్రఖలానాదికనాదికే ॥8॥

విమలశ్చాట్టహాసశ్చ మాహేంద్రో భీమ ఏవ చ ।
వస్త్రాపదం రుద్రకోటిరవియు(ము)క్తో మహాబలః ॥9॥

గోకర్ణో భద్రకర్ణశ్చ స్వర్ణాక్షః స్థాణురేవ చ ।

గయా – కురుక్షేత్ర – ఖలయు – అనాదిక – విమల – అట్టహాస – మహేంద్ర – భీమ (తృతీయాష్టకము) వస్త్రాపద – రుద్రకోటి – అవియు ముక్త – మహాబల – గోకర్ణ – భద్రకర్ణ – స్వర్ణాక్ష – స్థాణు (చతుర్థాష్టకము).

అజేశశ్చైవ సర్వజ్ఞో భాస్వరః సూదనాంతరః ॥10॥

సుబాహుర్బహురూపీ చ విశాలో జటిలస్తథా ।
రౌద్రోఽథ పింగలాక్షశ్చ కాలదంష్ట్రీ భవేత్తతః ॥11॥

విదురశ్చైవ ఘోరశ్చ ప్రాజాపత్యో హుతాశనః ।
కామరూపీ తథా కాలః కర్ణోఽప్యథ భయానకః ॥12॥

మతంగః పింగలశ్చైవ హరో వై ధాతృసంజ్ఞకః ।
శంకుకర్ణో విధానశ్చ శ్రీకంఠశ్చంద్రశూలినా ॥
సహైతేన చ పర్యంతాః కథ్యంతేఽథ పదాన్యపి ॥13॥

అజేశ – సర్వజ్ఞ – భాస్వర – సూదన – సుబాహు – బహురూపీ – విశాల – జటిల – (అయిదవ అష్టకము), పింగలాక్ష – కాలదంష్ట్రి – విదుర – ఘోర – ప్రాజాపత్య – హుతాశన – కామరూపి – కాలకర్ణ – (ఆరవ అష్టకము), భయానక – మతంగ – పింగల – హరః – ధాతృ – శంకుకర్ణ – విధాన – శ్రీకంఠ – చంద్రశూలీ (ఏడవ అష్టకము) ఈ ఏబది ఆరుగురు రుద్రులు ఏబదియారు భువనములలో వ్యాపించియున్నారు. ఇపుడు ముప్పదిరెండు పదములు చెప్పబడుతున్నవి.

వ్యాపిన్, ఓం రూప, ఓం ప్రమథ, ఓం తేజః, ఓం జ్యోతిః, ఓం పురుష, ఓం అగ్నే, ఓం ధూమ, ఓం భస్మన్, ఓం అనాది, ఓం నానా, ఓం ధూ ధూ, ఓం భూః, ఓం భువః, ఓం స్వః, అనిధన నిధనోద్భవ, శివ, శర్వ, పరమాత్మన్, మహేశ్వర, మహాదేవ, సద్భావేశ్వర, మహాతేజః, భోగాధిపతే, ముంచ, ప్రమథ, సర్వసర్వేతి ద్వాత్రింశత్పదాని ॥14॥

ఓం వ్యాపిన్ – ఓం రూప– ఓం ప్రనథ – ఓం తేజః – ఓం జ్యోతిః – ఓం పురుష – ఓం అగ్నే – ఓం ధూమ – ఓం భస్మన్ – ఓం అనాది – ఓం నానా – ఓం ధూధూ – ఓం భూః – ఓం భువః – ఓం స్వః – అనిధన – నిధనోద్భవ – శివ – శర్వ – పరమాత్మన్ – మహేశ్వర – మహాదేవ – సద్భావ – ఈశ్వర – మహాతేజః – యో(భో)గాధిపతే – ముంచ – ప్రమథ – సర్వసర్వ – అనునవి ముప్పదిరెండు పదములు.

బీజభావే త్రయో మంత్రా వామదేవః శివః శిఖా ।
గాంధారీ చ సుషుమ్నా చ నాడ్యౌ ద్వౌ మారుతౌ తథా ॥15॥

సమానోదాననామానౌ రసనా పాయురింద్రియే ।
రసస్తు విషయో రూపశబ్దస్పర్శరసా గుణాః ॥16॥

మండలం వర్తులం తచ్చ పుండరీకాంకితం సితమ్ ।
స్వప్నావస్థా ప్రతిష్ఠాయాం కారణం గరుడధ్వజమ్ ॥17॥

ప్రతిష్ఠాంతర్గతం సర్వం సంచింత్య భువనాదికమ్ ।
సూత్రం దేహేఽథ మంత్రేణ ప్రవిశ్యైనాం వియోజయేత్ ॥18॥

రెండు బీజములు. వాసుదేవ-శిరస్-శిఖా అను మూడు మంత్రములు. గాంధారీ - సుషుమ్నా రెండు నాడులు, సమాన - ఉదానము అను రెండు ప్రాణవాయువులు, రసనా - పాయువు రెండు ఇంద్రియములు. రసము అను విషయము, రూప-శబ్ద-స్పర్శ-రసములు నాలుగు గుణములు. కమలాంకితమైన అర్ధచంద్రాకార శ్వేతమండలము, స్వప్నావస్థా, ప్రతిష్ఠాకారణభూతుడు గరుడధ్వజుడు (విష్ణువు). ఈ విధంగా భువనాది సకల తత్త్వములను ప్రతిష్ఠలోపల భావనచేసి ప్రతిష్ఠాకలామంత్రముతో శిష్యుని శరీరమున ప్రవేశించునట్లు భావన చేసి అతనిని ఆ కలాపాశము నుండి విముక్తుని చేయాలి.

ఓం హాం ఖీం హాం ప్రతిష్ఠాకలాపాశాయ, ఓం ఫట్ । స్వాహాంతేనానేనైవ పూరకేణాంకుశముద్రయా సమాకర్షేత్ । తతః ఓం హాం హ్రూం హ్రాం హ్రూం ప్రతిష్ఠాకలాపాశాయ హ్రాం ఫడిత్యనేన సంహారముద్రయా కుంభకేన హృదయాదధో నాభిసూత్రాదాదాయ, ఓం హాం హ్రూం హాం హాం ప్రతిష్ఠాకలాపాశాయ నమ ఇత్యనేనోద్భవముద్రయా రేచకేన కుంభే సమారోపయేత్ । ఓం హాం హ్రీం ప్రతిష్ఠాకలాపాశాయ నమ ఇత్యనేనార్చయిత్వా సంపూజ్య స్వాహాంతేనాఽఽహుతీనాం త్రయేణ సన్నిధాయ తతః ఓం హాం విష్ణవే నమ ఇతి విష్ణుమావాహ్య సంపూజ్య సంతర్ప్య ॥19॥

విష్ణో తవాధికారేఽస్మిన్ ముముక్షుం దీక్షయామ్యహమ్ ।
భావ్యం త్వయాఽనుకూలేన విష్ణుం విజ్ఞాపయేదితి ॥20॥

'ఓం హాం ఖీం హాం ప్రతిష్ఠాకాలాపాశాయ హుం ఫట్ స్వాహా' అను మంత్రముతో పూరకప్రాణాయామము చేసి - అంకుశముద్రతో కలాపాశాకర్షణము చేయాలి. తరువాత 'ఓం హాం హ్రూం హ్రాం హ్రూం ప్రతిష్ఠాకలాపాశాయ హ్రాం ఫట్' అను మంత్రముతో సంహారముద్రా - కుంభకప్రాణాయామములతో హృదయమునుండి క్రిందకు నాడీసూత్రమును తీసుకువెళ్ళి, 'ఓం హాం హ్రూం హాం హాం ప్రతిష్ఠాకలాపాశాయ నమః' అను మంత్రముతో ఉద్భవముద్రా-రేచక ప్రాణాయామములతో కుంభమునందు సమారోపణము చేయాలి. 'ఓం హాం హ్రీం ప్రతిష్ఠాకలాపాశాయ నమః' అను మంత్రముతో అర్ఘ్యమిచ్చి, పూజించి స్వాహాంతమంత్రముతో మూడు హెూమములు చేసి సంతర్పణముతో సన్నిధాపనము చేయాలి. 'ఓం హాం విష్ణవే నమః' అను మంత్రముతో విష్ణువును అవాహన చేసి, పూజాతర్పణములు చేసి "ఓం విష్ణూ! నీ అధికారమునందు ముముక్షువగు శిష్యునకు దీక్ష నిచ్చుచున్నాను. నీవు అనుకూలుడవగుదువుగాక! అని ప్రార్థించాలి.

తతో వాగీశ్వరీం దేవీం వాగీశమపి పూర్వవత్ ।
ఆవాహ్యాభ్యర్చ్య సంతర్ప్య శిష్యం వక్షసి తాడయేత్ ॥21॥

ఓం హాం హాం హం ఫట్ ।
ప్రవిశేదప్యనేనైవ చైతన్యం విభజేతతః ॥22॥

శస్త్రేణ పాశసంయుక్తం జ్యేష్ఠయాఽఽంకుశముద్రయా ॥23॥

తరువాత వాగీశ్వరీ –నాగీశ్వరులను వెనుకటివలెనే అవాహనచేసి, ఆర్చించి, తర్పణమిచ్చి శిష్యుని వక్షమున తాడనము చేయాలి. 'ఓం హాం హాం హం ఫట్' అనునది తాడనమంత్రము. ఈ మంత్రముతోనే శిష్యుని హృదయమున ప్రవేశించి పాశబద్ధమగు అతని చైతన్యమును అస్త్రమంత్రముతోను – జ్యేష్ఠాంకుశముద్రలతోను పాశ విముక్తుని చేయాలి.

ఓం హాం హం హూం హ్రూం ఫట్ ॥24॥

స్వాహాంతేన హృదాఽఽకృష్య తేనైవ పుటితాత్మనా ।
గృహీత్వా తం నమోఽఽంతేన నిజాత్మని నియోజయేత్ ॥25॥

ఓం హాం హం హూమాత్మనే నమః ॥26॥

అది ఎట్లనగా – 'ఓం హాం హం హూం హ్రూం ఫట్' అను మంత్రమునకు 'స్వాహా' చేర్చి తత్సంపుటితమైన మంత్రముతో జీవచైతన్యము నాకర్షించి, 'ఓం హాం హం హూం ఆత్మనే నమః' అను నామాంతమగు ఆత్మ మంత్రముతో తన ఆత్మతో కలుపవలెను.

పూర్వవత్పితృసంయోగం భావయిత్వోద్భవాఖ్యయా ।
వామయా తదనేనైవ దేవీగర్భే వినిక్షిపేత్ ॥27॥

తరువాత ఆ జీవచైతన్యమును పితృసంయుక్తమని భావన చేసి దానిని వామా – ఉద్భవముద్రలతో దేవీగర్భమునందు స్థాపించాలి.

ఓం హాం హం హామాత్మనే నమః ॥28॥

దేహోత్పత్తౌ హృదా హ్యేవం శిరసా జన్మనా తథా ।
శిఖయా వాఽధికారాయ భోగాయ కవచాణునా ॥29॥

తత్త్వశుద్ధౌ హృదా హ్యేవం గర్భాధానాయ పూర్వవత్ ।
శిరసా పాశశైథిల్యే నిష్కృత్యైవం శతం జపేత్ ॥30॥

ఆ సమయమున 'ఓం హాం హాం హాత్మనే నమః' అను మంత్రము పఠించవలెను. దేహోత్పత్తి కొరకు హృదయమంత్రముతో అయిదు హోమములు, జీవాత్మస్థితి కొరకు శిరోమంత్రముతో అయిదు హోమములు చేయాలి. అధికారప్రాప్తికి శిఖామంత్రముతోను, భోగసిద్ధికి కవచమంత్రముతోను, తత్త్వశుద్ధికి

హృదయమంత్రముతోను, ఐదేసి హోమములు చేయాలి. తరువాత వెనుకటివలె గర్భాధానాది సంస్కారములు చేసి, పాశశైథిల్య ప్రాయశ్చిత్తములకై శిరోమంత్రముతో నూరు హోమములు చేయాలి.

ఏవం పాశవియోగేఽపి తతః శస్త్రాత్మజప్తయా ।
ఛింద్యాదస్త్రేణ కర్తర్యా కలా బీజవతా యథా ॥31॥

ఓం హ్రీం ప్రతిష్ఠాకలాపాశాయ హః ఫట్ ॥32॥

ఈ విధంగా పాశములు తొలగిన తరువాత అస్త్రమంత్రమును ఏడు పర్యాయములు జపించి, 'ఓం హ్రీం ప్రతిష్ఠాకలాపాశాయ హః ఫట్' అను కలాబీజయుక్తమగు అస్త్రమంత్రరూపఖడ్గముతో కలాపాశమును ఛేదించాలి.

విసృజ్య వర్తులీకృత్య పాశమస్త్రేణ పూర్వవత్ ।
ఘృతపూర్ణే స్రువే దత్వా కలాస్త్రేణైవ హోమయేత్ ॥33॥

పాశశస్త్రముతో ఆ పాశమును నలిపి, వర్తులాకారము చేసి, వెనుకటివలె ఘృతపూర్ణమగు స్రువమునందుంచి, కలాశస్త్రముతో హోమం చేయాలి.

అస్త్రేణ జుహుయాత్పంచ పాశాంకుశనివృత్తయే ।
ప్రాయశ్చిత్తనిషేధార్థం దద్యాదష్టాహుతీస్తతః ॥34॥

ఓం హః అస్త్రాయ హ్రూం ఫట్ ॥35॥

తరువాత పాశాంకుశనివృత్తికొరకు అస్త్రమంత్రముతో ఐదు హోమములు చేసి, ప్రాయశ్చిత్తమునకై మరల ఎనిమిది హోమములు చేయాలి. 'ఓం హః అస్త్రాయ హ్రూం ఫట్' అనునది హోమమునకుపయోగించు అస్త్రమంత్రము.

హృదాఽఽవాహ్య హృషీకేశం కృత్వా పూజనతర్పణే ।
పూర్వోక్తవిధినా కుర్యాదధికారసమర్పణమ్ ॥36॥

ఓం హాం రసశుల్కాం గృహాణ స్వాహా ॥37॥

హృదయమంత్రముచే విష్ణువును ఆవాహనం చేసి పూజనము, తర్పణము చేసిన తరువాత 'ఓం హాం విష్ణో రసం శుల్కం గృహాణ స్వాహా' అను మంత్రముతో అధికార సమర్పణం చేయాలి.

నిశ్శేషదగ్ధపాశస్య పశోరస్య హరే త్వయా ।
న స్థేయం బంధకత్వేన శివాజ్ఞాం శ్రావయేదితి ॥38॥

'ఓ విష్ణూ! ఈ పశువుయొక్క పాశములు పూర్తిగ దగ్ధమైనవి. ఇక నీవు వీనికి బంధన కారకుడవు కాకూడదు' అను శివాజ్ఞను వినిపింపచేయాలి.

తతో విసృజ్య గోవిందం విద్యాత్మానం నియోజ్య చ ।
రాహుముక్తార్ధదృశ్యేన చంద్రబింబేన సన్నిభమ్ ॥39॥

సంహారముద్రయా స్వస్థం విధాయోద్భవముద్రయా ।
సూత్రే సంయోజ్య విన్యస్య తోయబిందుం యథా పురా ॥40॥

విసృజ్య పితరౌ వహ్నేః పూజితౌ కుసుమాదిభిః ।
దద్యాత్పూర్ణాం విధానేన ప్రతిష్ఠాఽపి విశోధితా ॥41॥

తరువాత రౌద్రీనాడితో విష్ణువును విసర్జించి, రాహుముక్తమైన అర్ధభాగముగల చంద్రబింబముతో సమానమైన ఆత్మను విముక్తము చేయాలి. సంహారముద్రతో, ఆత్మను తన నుండి వేరు చేసి ఉద్భవముతో సూత్రముతో కలుపవలెను. తరువాత వెనుకటివలె జలబిందు సదృశమగు ఆత్మను శిష్యుని శిరస్సుపై వుంచవలెను. దీనివలన అతనికి ఆప్యాయనము కలుగును. తరువాత పుష్పాదులతో అగ్నియొక్క మాతాపితరులను పూజించి, విసర్జనము చేసి, విధిపూర్తికొరకు యథాశాస్త్రము పూర్ణాహుతినీయవలెను. ఇట్లు చేసిన ప్రతిష్ఠాకళశోభితమగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాయాం ప్రతిష్ఠాకలాసంశోధనవిధికథనం నామ పంచాశీతితమోఽధ్యాయః ॥85॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షలో ప్రతిష్ఠాకలాసంశోధనవిధి కథనమనే
ఎనబై అయిదవ అధ్యాయం సమాప్తం.



షడశీతితమో஽ధ్యాయః - ఎనబై ఆరవ అధ్యాయం

విద్యాసంశోధనవిధిః - విద్యాసంశోధనవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

సంధానమథ విద్యాయాః ప్రాచీనకలయా సహ ।
కుర్వీత పూర్వవత్కృత్వా తత్త్వం వర్ణయ తద్యథా ॥1॥

పూర్వమందున్న కళాప్రతిష్ఠతో విద్యాకలాసంధానము చేసి వెనుకటివలె దాని తత్త్వవర్ణాదుల చింతనము చేయాలి.

ఓం హౌం క్ష్మీమితి సంధానమ్ ॥2॥

'ఓం హౌం క్ష్మీమ్' అనునది సంధానమంత్రం.

రాగశ్చ శుద్ధవిద్యా చ నియతిః కలయా సహ ।
కాలో మాయా తథా஽విద్యా తత్త్వానామితి సప్తకమ్ ॥3॥

రలవాః శషసా వర్ణాః షడ్విద్యాయాం ప్రకీర్తితాః ।
పదాని ప్రణవాదీని ఏకవింశతి సంఖ్యయా ॥4॥

రాగ-శుద్ధవిద్యా-నియతి-కలా-కాల-మాయా-అవిద్య అను ఏడు తత్త్వములు ర-ల-వ-శ-ష-స అను ఆరు వర్ణముల ద్వారా అభివ్యక్తములు. ఇవి విద్యాకలాంతర్గతములు. ప్రణవముతో మొదలగు ఇరువది యొక్క పదములు కూడ తదంతర్గతములే.

ఓం నమః శివాయ సర్వప్రభవే శివాయేశానమూర్ధాయ తత్పురుషవక్త్రాయాఘోరహృదయాయ వామదేవగుహ్యాయ సద్యోజాతమూర్తయే ఓం నమో నమో గుహ్యాతిగుహ్యాయ గోప్త్రే஽నిధనాయ సర్వాధిపాయ జ్యోతిరూపాయ పరమేశ్వరాయ భావేన ఓం వ్యోమ ॥5॥

'ఓం నమః శివాయ సర్వప్రభవే శివాయ ఈశానమూర్ధ్నే తత్పురుషవక్త్రాయ అఘోరహృదయాయ వామదేవ గుహ్యాయ సద్యోజాతమూర్తయే ఓం నమో నమో గుహ్యాతిగుహ్యాయ గోప్త్రే అనిధనాయ సర్వాధిపాయ జ్యోతిరూపాయ పరమేశ్వరాయ అచేతన వ్యోమన్' ఇవి ఇరువది యొక్క పదములు.

ఓం రుద్రాణాం భువనానాం చ స్వరూపప్రమథ కథ్యతే ।
ప్రథమో వామదేవః స్యాత్తతః సర్వభవోద్భవః ॥6॥

వజ్రదేహః ప్రభుర్ధాతా క్రమవిక్రమసుప్రభాః ।
వటుః ప్రశాంతనామా చ పరమాక్షరసంజ్ఞకః ॥7॥

శివశ్చ సశివో బభ్రురక్షయః శంభురేవ చ ।
అదృష్టరూపనామానౌ తథా஽న్యో రూపవర్ధనః ॥8॥

మనోన్మనో మహావీర్యశ్చిత్రాంగస్తదనంతరమ్ ।
కల్యాణ ఇతి విజ్ఞేయాః పంచవింశతిసంఖ్యయా ॥9॥

ఇప్పుడు రుద్రుల స్వరూపము, భువనముల స్వరూపము చెప్పబడును. ప్రథమ?-వామదేవ- సర్వభవోద్భవ (సర్వదేవోద్భవ) - వజ్రదేహ-ప్రభు-ధాతృ-క్రమ-విక్రమ-సుప్రభ-వటు-ప్రశాంతనామన్-పరమాక్షర-శివ-సశివ-బభ్రు-అక్షయ-శంభు-అదృష్టరూప-రూపవర్ధన-మనోన్మన-మహావీర్య-చిత్రాంగ-కల్యాణ-అను ఇరువది యైదు భువనములు రుద్రుల పేరుననే పిలువబడుచున్నవి.

మంత్రౌ ఘోరామరౌ బీజే నాడ్యౌ ద్వే తత్ర తే యథా ।
పూషాచ హస్తిజిహ్వా చ వ్యాననాగౌ ప్రభంజనౌ ॥10॥

విషయో రూపమేవైకమింద్రియే పాదచక్షుషీ ।
శబ్దః స్పర్శశ్చ రూపం చ త్రయ ఏతే గుణాః స్మృతాః ॥11॥

అవస్థాஉత్ర సుషుప్తిశ్చ రుద్రో దేవస్తు కారణమ్ ।
విద్యామధ్యగతం సర్వం భావయేద్భువనాదికమ్ ॥12॥

విద్యాకళలో అఘోరమంత్రము మ,ర,అను బీజములు. పూషా, హస్తిజిహ్వా అనునవి నాడులు. వ్యాన, నాగములు ప్రాణవాయువులు. రూపమొక్కటే విషయము. పాద, నేత్రములు ఇంద్రియములు. శబ్ద, స్పర్శ, రూపము మూడు గుణములు. సుషుప్తి అవస్థ. కారణము రుద్రదేవుడు. భువనాది సమస్తవస్తువులు విద్యాంతర్గతములని భావన చేయాలి.

తాడనం ఛేదనం తత్ర ప్రవేశం చాపి యోజనమ్ ।
ఆకృష్య గ్రహణం కుర్యాద్విద్యయా హృత్ప్రదేశతః ॥13॥

ఆత్మన్యారోప్య సంగృహ్య కలాం కుండే నివేశయేత్ ।
వామయా యోజయేద్యోనౌ గృహీత్వా ద్వాదశాంతతః ॥14॥

కుర్వీత దేహసంపత్తిం జన్మాధికారమేవ చ ।
భోగం లయం తథా స్రోతః శుద్ధిస్తత్త్వవిశోధనమ్ ॥15॥

నిశ్శేషమలకర్మాదిపాశబంధనివృత్తయే ।
నిష్కృత్యైవ విధానేన యజేత శతమాహుతీః ॥16॥

('ఓం హూం హైం హోం' అనునది సంధానమంత్రము. రక్తవర్ణము. స్వస్తిక చిహ్నాంకితము అగు త్రికోణాకార మండలమును భావన చేయాలి.) శిష్యునివక్షమున తాడనము, కలాపాశచ్ఛేదనము, శిష్యహృదయప్రవేశము, వాని జీవచైతన్యమును పాశవిముక్తము చేయుట, అతని హృదయప్రదేశము నుండి జీవచైతన్యముల ఆకర్షణ, గ్రహణములను చేయవలెను. జీవచైతన్యమును తన ఆత్మయందు ఆరోపించుకొనుట, కళాపాశసంగ్రహణము, దానిని కుండము నందు స్థాపించుట ఇవి అన్నియు వెనుకటివలె చేయాలి. కారణరూపుడగు రుద్రదేవునకు ఆవాహన పూజాదులు చేసి శిష్యుని బంధించవలదని అతనిని ప్రార్థించాలి. మాతాపిత్రాదుల ఆవాహనము చేసి

శిష్యుని హృదయముపై తాడనము చేయాలి. పూర్వోక్తవిధ్యనుసారముగ అస్త్రమంత్రముతో హృదయమునందు ప్రవేశించి, జీవచైతన్యమును కలాపాశవిముక్తము చేయాలి. మరల దానిని ఆకర్షించి గ్రహించి తన ఆత్మలో చేర్చుకోవాలి. వామా–ఉద్భవముద్రలతో దానిని వాగీశ్వరీదేవి గర్భమందు స్థాపించినట్లు భావన చేయాలి. తరువాత దేహసంపాదనము చేసి జన్మ–అధికార–భోగ–లయ–స్రోతశ్శుద్ధుల కొరకు, సకల మలకర్మాది నిర్మూలనం కొరకు, పాశబంధ నివృత్తి కొరకు, నిష్కృతి కొరకు, స్వాహాంతాస్త్రమంత్రముతో నూరు హోమములు చేయాలి.

అస్త్రేణ పాశశైథిల్యం మలశక్తిం తిరోహితమ్ ।
ఛేదనం మర్దనం తేషాం వర్తులీకరణం తథా ॥17॥

దాహం తదక్షరాభావం ప్రాయశ్చిత్తమథోదితమ్ ।

తరువాత అస్త్రమంత్రముతో పాశబంధశిథిలీకరణము, మలశక్తి తిరోధానము, కలాపాశచ్ఛేదనము, మర్దనము, వర్తులీకరణము, దాహము, అంకురాభావసంపాదనము, ప్రాయశ్చిత్తకర్మ ఇవన్నియు వెనుకటివలె చేయాలి.

రుద్రాణ్యావాహనం పూజా రూపగంధసమర్పణమ్ ॥18॥

ఓం హ్రీం రూపగంధౌ శుల్కం రుద్ర గృహాణ స్వాహా ॥19॥

సంశ్రావ్య శాంభవీమాజ్ఞాం రుద్రం విసృజ్య కారణమ్ ।
విధాయాఽఽత్మని చైతన్యం పాశసూత్రే నివేశయేత్ ॥20॥

తరువాత రుద్రుని ఆవాహనము చేసి, పూజించి, 'ఓం హ్రీం రూపగంధౌ శుల్కం రుద్ర గృహాణ స్వాహా' అను మంత్రముతో రూపగంధములను సమర్పించి, పరమేశ్వరుని ఆజ్ఞ వినిపించి కారణరూపుడైన రుద్రుని విసర్జించాలి. జీవచైతన్యమును తన ఆత్మలోనుంచి వేరుచేసి పాశసూత్రమునందు చేర్చాలి.

బిందుం శిరసి విన్యస్య విసృజేత్పితరౌ తతః ।
దద్యాత్పూర్ణాం విధానేన సమస్తవిధిపూరణీమ్ ॥21॥

జలబిందుస్వరూపమగు ఆ చైతన్యమును శిష్యుని శిరసుపై నుంచి మాతాపితరులను విసర్జించవలెను. సకలవిధి పరిపూర్తికై పూర్ణాహుతిని చేయాలి.

పూర్వోక్తవిధినా కార్యం విద్యాయాం తాడనాదికమ్ ।
స్వబీజం తు విశేషః స్యాదితి విద్యా విశోధితా ॥22॥

విద్యలో తాడనాది క్రియలన్నియు పూర్వోక్తవిధానానుసారమే చేయాలి. ఈ విద్యలో తాడనాదికము, తరువాత స్వబీజములనుపయోగించుట అనునది ఇక్కడి విశేషము. ఇదియే విద్యాకలాశోధనము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాయాం విద్యాసంశోధన విధిః నామ షడశీతితమోఽధ్యాయః ॥86॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షలో విద్యాసంశోధనవిధి అనే ఎనబై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తాశీతితమోఽధ్యాయః – ఎనబై యేడవ అధ్యాయం

శాంతిశోధనమ్ – శాంతిశోధనం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

సందధ్యాదధునా విద్యాం శాంత్యా సార్ధం యథావిధి ।
శాంతౌ తత్త్వద్వయం లీనం భావేశ్వరసదాశివౌ ॥1॥

పూర్వోక్తవిధానమున విద్యాకళను శాంతికళతో విధిపూర్వకముగ సంధానం చేయాలి. (అందుకు 'ఓం హాం హూం హాం అనునది సంధానమంత్రము). శాంతికళలో ఈశ్వరుడు, సదాశివుడు అను రెండు తత్త్వములున్నవి.

హకారశ్చ క్షకారశ్చ ద్వౌ వర్ణౌ పరికీర్తితౌ ।
రుద్రాః సమాననామానో భువనైః సహ తద్యథా ॥2॥

ప్రభవః సమయః క్షుద్రో విమలః శివ ఇత్యపి ।
ఘనౌ నిరంజనాకారౌ శ్వశురౌ దీప్తకారణౌ ॥3॥

త్రిదశేశ్వరనామా చ త్రిదశః కాలసంజ్ఞకః ।
సూక్ష్మాంబుజేశ్వరశ్చేతి రుద్రాః శాంతౌ ప్రతిష్ఠితాః ॥4॥

దీని వర్ణములు హకార క్షకారములు. భువనములలో సమాన నామధేయములు గల రుద్రులు వీరు. ప్రభవ – సమయ–క్షుద్ర–విమల– శివ–ఘన–నిరంజన– శ్వశుర–దీప్తకారణ – త్రిదశేశ్వర–త్రిదశ–కాల–సూక్ష్మ–అంబుజేశ్వర– అను పదునాలుగురు రుద్రులు శాంతికళలో సుప్రతిష్ఠితులు.

వ్యోమవ్యాపినే వ్యోమవ్యాప్యరూపాయ సర్వవ్యాపినే శివాయానంతాయానాథాయానాశ్రితాయ ధ్రువాయ శాశ్వతాయ యోగపీఠసంస్థితాయ నిత్యయోగినే ధ్యానాహారాయేతి ద్వాదశ పదాని ॥5॥

వ్యోమవ్యాపినే, వ్యోమవ్యాప్యరూపాయ, సర్వవ్యాపినే, శివాయ, అనంతాయ, అనాథాయ, అనాశ్రితాయ, ధ్రువాయ, శాశ్వతాయ, యోగపీఠసంస్థితాయ, నిత్యయోగినే, ధ్యానాహారాయ అనునవి పంద్రెండు పదములు

పురుషః కవచౌ మంత్రౌ బీజే బిందూపకారకౌ ॥6॥

అలంబుషాయసానాడ్యౌ వాయూ కృకరకూర్మకౌ ॥7॥

ఇంద్రియే త్వక్కరావస్యాః స్పర్శస్తు విషయో మతః ।
గుణౌ స్పర్శనినాదౌ ద్వావేకః కారణమీశ్వరః ॥8॥

పురుష కవచములు రెండు మంత్రములు. బిందు జకారములు రెండు బీజములు. అలంబుష, యశ, అనునవి రెండు నాడులు. కృకర, కూర్మములు అనే రెండు ప్రాణవాయువులు. త్వక్కు, హస్తములు రెండు ఇంద్రియములు. స్పర్శ విషయము. స్పర్శ, శబ్దములు రెండు గుణములు, ఈశ్వరుడు ఏకైక కారణము.

తుర్యావస్థేతి శాంతిస్థం సంభావ్య భువనాదికమ్ ।
విదధ్యాత్తాడనం భేదం ప్రవేశం చ వియోజనమ్ ॥9॥

దీని అవస్థ తురీయావస్థ. ఈ విధంగా భువనాది సకలతత్త్వములు శాంతికళలో ఉన్నట్టు భావన చేసి, వెనుకటివలె తాడన-భేదన-హృదయప్రవేశ-చైతన్యవియోజన-ఆకర్షణ-గ్రహణములను చేయవలెను.

ఆకృష్య గ్రహణం కుర్యాచ్ఛాంతేర్వదనసూత్రతః ।
ఆత్మన్యారోప్య సంగృహ్య కలాం కుండే నివేశయేత్ ॥10॥

తరువాత శాంతిముఖ సూత్రముచే చైతన్యమును తనలో ఆరోపించుకుని, కలను గ్రహించి కుండమునందుంచాలి.

ఈశ తవాధికారేఽస్మిన్ ముముక్షుం దీక్షయామ్యహమ్ ।
భావ్యం త్వయాఽనుకూలేన కుర్యాద్విజ్ఞాపనామితి ॥11॥

తరువాత ఈశ్వరుని 'ఓ పరమేశ్వరా! నేను ఈ ముముక్షువునకు ఈ అధికారమునందు దీక్ష ఇచ్చుచున్నాను. ఈతనికి అనుకూలుడుగా నుండుము' అని ప్రార్థించాలి.

ఆవాహనాదికం పిత్రోః శిష్యస్య తాడనాదికమ్ ।
విధాయాదాయ చైతన్యం విధినాఽఽత్మని యోజయేత్ ॥12॥

మాతాపితరుల ఆవాహనాదికము, శిష్యతాడనాదికము చేసి, చైతన్యమును గ్రహించి ఆత్మతో యోజనం చేయాలి.

పూర్వవత్పితృసంయోగం భావయిత్వోద్భవాఖ్యయా ।
హృత్సంపుటాత్మబీజేన దేవీగర్భే నియోజయేత్ ॥13॥

వెనుకటివలె మాతాపితృసంయోగ భావనచేసి, హృదయమంత్ర సంపుటితమగు ఆత్మబీజమునుచ్చరించుచు ఉద్భవనాడితో ఆ చైతన్యమును దేవీగర్భమునందుంచాలి.

దేహోత్పత్తౌ హృదా పంచ శిరసా జన్మహేతవే ।
శిఖయా వాఽధికారాయ భోగాయ కవచాణునా ॥14॥

లయాయ శస్త్రమంత్రేణ స్రోతః శుద్ధౌ శివేన చ ।
తత్త్వశుద్ధౌ హృదా హ్యేవం గర్భాధానాది పూర్వవత్ ॥15॥

దేహోత్పత్తికి హృదయమంత్రముతోను, జన్మకై శిరోమంత్రముతోను, అధికారసిద్ధికి శిఖామంత్రముతోను, భోగమునకు కవచమంత్రముతోను, లయకై శస్త్రమంత్రముతోను, స్రోతశ్శుద్ధికి శివమంత్రముతోను, తత్త్వశోధనమునకు హృదయమంత్రముతోను ఐదేసి హోమములు చేయవలెను. గర్భాధానాది సంస్కారములును వెనుకటివలె చేయాలి.

వర్మణా పాశశైథిల్యం నిష్కృత్యైవం శతం జపేత్ ।
మలశక్తితిరోధానే శస్త్రేణాహుతిపంచకమ్ ॥16॥

పాశశైథిల్యమునకు, నిష్కృతికొరకు కవచమంత్రమును నూరుసార్లు జపించాలి. మలశక్తి తిరోధానమునకు శస్త్రమంత్రముతో ఐదు హెూమములు చేయాలి.

ఏవం పాశవియోగేఽపి తతః సప్తాస్త్రజప్తయా ।
ఛింద్యాదస్త్రేణ కర్తర్యా పాశాన్ బీజవతా యథా ॥17॥

ఓం హౌం శాంతికలాపాశాయ హః హూం ఫట్ ॥18॥

పాశవియోగమునకు గూడా ఐదు హెూమములు చేయవలెను. తరువాత అస్త్రమంత్రమును ఏడు మార్లు జపించి, బీజయుక్తాస్త్రమంత్రరూప (ఓం హౌం శాంతికలాపాశాయ నమః హం హూం ఫట్) ఖడ్గముతో పాశమును ఛేదించాలి.

విసృజ్య వర్తులీకృత్య పాశానమస్త్రేణ పూర్వవత్ ।
ఘృతపూర్ణే స్రువే దత్వా కలాస్త్రేణైవ హెూమయేత్ ॥19॥

వెనుకటివలె అస్త్రమంత్రముతో పాశవిమర్దన, వర్తులీకరణములను చేసి నేతితో నింపిన స్రువములో వుంచి, కలాస్త్రమంత్రముతో దానిని హెూమము చేయాలి.

అస్త్రేణ జుహుయాత్పంచ పాశాంకురనివృత్తయే ।
ప్రాయశ్చిత్తనిషేధాయ దద్యాదష్టాహుతీరథ ॥20॥

పాశాంకురనివృత్తికి అస్త్రమంత్రముతో ఐదు ఆహుతులిచ్చి ప్రాయశ్చిత్త నివారణమునకు ఎనిమిది హెూమములు చేయాలి.

ఓం హః అస్త్రాయ హూం ఫట్ ॥21॥

'ఓం హః అస్త్రాయ హూం ఫట్' అనునది మంత్రము.

హృదేశ్వరం సమావాహ్య కృత్వా పూజనతర్పణే ।
విదధీత విధానేన తస్మై శుల్కసమర్పణమ్ ॥22॥

హృదయమంత్రముతో ఈశ్వరుని అవాహనముచేసి పూజా తర్పణాద్యనంతరము 'ఓం హాం ఈశ్వర బుద్ధ్యహంకారౌ శుల్కం గృహాణ స్వాహా' అను మంత్రముతో యథాశాస్త్రము శుల్కమును సమర్పించాలి.

ఓం హామీశ్వర బుద్ధ్యహంకారౌ శుల్కం గృహాణ స్వాహా ॥23॥
నిశ్శేషదగ్ధపాశస్య పశోరస్యేశ్వర! త్వయా ।
న స్థేయం బంధకత్వేన శివాజ్ఞాం శ్రావయేదితి ॥24॥

తరువాత ఈశ్వరునకు 'ఈశ్వరా! ఈ పశువుయొక్క పాశములన్నియు దగ్ధమైనవి. ఇక నీవు వీనికి బంధనములు కలిగించరాదు' అని శివాజ్ఞను వినిపించాలి.

విసృజేదీశ్వరం దేవం రౌద్రాత్మానం నియోజయేత్ ।
ఈశశ్చంద్రమివాఽఽత్మానం విధినాఽఽత్మని యోజయేత్ ॥25॥

తరువాత ఈశ్వరుని విసర్జించి ఆత్మలో రౌద్రీశక్తిని చేర్చాలి. ఈశ్వరుడు తన శిరసుపై చంద్రునకాశ్రయ మిచ్చినట్టు శిష్యుని జీవాత్మను గురువు తన ఆత్మతో యోజనము చేసుకొనవలెను.

సూత్రే సంయోజయేదేనం శుద్ధయోద్భవముద్రయా ।
దద్యాన్మూలేన శిష్యస్య శిరస్యమృతబిందుకమ్ ॥26॥

విసృజ్య పితరౌ వహ్నేః పూజితౌ కుసుమాదిభిః ।
దద్యాత్పూర్ణాం విధానజ్ఞో నిశ్శేషవిధిపూరణీమ్ ॥27॥

అస్యామపి విధాతవ్యం పూర్వవత్తాడనాదికమ్ ।
స్వబీజం తు విశేషః స్యాచ్ఛుద్ధిః శాంతేరపీడితా ॥28॥

తరువాత దానిని శుద్ధా-ఉద్భవముద్రతో సూత్రమునందు జేర్చి అమరబిందుస్వరూపమగు ఆ చైతన్య సూత్రమును, మూలమంత్రముతో శిష్యుని శిరస్సు పై నుంచవలెను. అగ్నిని, పితరులను పుష్పాదులతో పూజించి, విసర్జనము చేసి సమస్తవిధానసంపూర్తికి పూర్ణాహుతి నీయవలెను. తాడనాదికము యథాపూర్వముగా చేయాలి. ఈ కళకు సంబంధించిన బీజముపయోగించుట ఒక్కటే విశేషము. ఇదే శాంతికళాశుద్ధి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాయాం శాంతిశోధనం నామ సప్తాశీతితమోఽధ్యాయః ॥87॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షలో శాంతిశోధనమనే ఎనభై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాశీతితమోఽధ్యాయః - ఎనబై యెనిమిదవ అధ్యాయం

నిర్వాణదీక్షాకథనమ్ - నిర్వాణదీక్షాకథనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

సంధానం శాంత్యతీతాయాః శాంత్యా సార్ధం విశుద్ధయా ।
కుర్వీత పూర్వవత్తత్ర తత్త్వవర్ణాది తద్యథా ॥1॥

విశుద్ధశాంతికళతో శాంత్యతీతకళను సంధానము చేయవలెను. దానియందు కూడా వెనుకటివలె తత్త్వ వర్ణాదిభావనలు చేయాలి. అది ఎట్లనగా -

ఓం హ్రీం క్షౌం హౌం హామితి సంధానాని ॥2॥

ఉభౌ శక్తిశివౌ తత్త్వే భువనాష్టకసిద్ధికమ్ ।
దీపకం రోచికం చైవ మోచకం చోర్ధ్వగామి చ ॥3॥

వ్యోమరూపమనాథం చ స్యాదనాశ్రితమష్టకమ్ ।

సంధాన సమయమున 'ఓం హ్రీం క్షౌం హౌం హాం' అను మంత్రమునుచ్చరించవలెను. శాంత్యతీతకళలో శివ - శక్తులు రెండు తత్త్వములు. ఇంధక-దీపక-రోచక-మోచక-ఊర్ధ్వగామి- వ్యోమరూప-అనాథ-అనాశ్రిత మనునవి ఎనిమది భువనములు.

ఓంకారపదమీశానే మంత్రో వర్ణాశ్చ షోడశ ॥4॥

అకారాదివిసర్గాంతా బీజేన దేహకారకౌ ।
కుహూశ్చ శంఖినీ నాడ్యౌ దేవదత్తధనంజయౌ ॥5॥

మారుతౌ స్పర్శనం శ్రోత్రమింద్రియే విషయో నభః ।
శబ్దో గుణోఽస్యావస్థా తు తుర్యాతీతా తు పంచమీ ॥6॥

హేతుః సదాశివో దేవ ఇతి తత్త్వాదిసంచయమ్ ।
సంచింత్య శాంత్యతీతాఖ్యం విదధ్యాత్తాడనాదికమ్ ॥7॥

ఓంకారం పదం, ఈశానం మంత్రం. అకారము మొదలు విసర్గ వరకు గల పదునారు అక్షరములు. నాద-హకారములు బీజములు. కుహూ, శంఖినీ రెండు నాడులు. దేవదత్త, ధనంజయములు రెండు ప్రాణవాయువులు. వాక్కు, శ్రోత్రములు రెండు ఇంద్రియములు. ఆకాశము విషయము. శబ్దము గుణము. ఐదవదయిన తురీయాతీతావస్థ అవస్థ. ఏకైక కారణము సదాశివుడు. శాంత్యతీతకళలో ఈ తత్త్వాదులన్నియు వున్నవని భావనచేసి తాడనాదికము చేయాలి.

కలాపాశం సమాతాడ్య ఫడంతేన విభిద్య చ ।
ప్రవిశ్యాంతర్నమోఽంతేన ఫడంతేన వియోజయేత్ ॥8॥

ఫడంతమగు మంత్రముతో కలాపాశతాడనము, బోధనము చేసి, నమస్కారాంత మంత్రముతో శిష్యుని అంతఃకరణమునందు ప్రవేశించాలి. తరువాత ఫడంతమంత్రముతో జీవచైతన్యమును పాశవిముక్తము చేయాలి.

శిఖాహృత్సంపుటీభూత స్వాహాంతం సృణిముద్రయా ।
పూరకేణ సమాకృష్య పాశం మస్తకసూత్రతః ॥9॥

కుంభకేన సమాదాయ రేచకేనోద్భవాఖ్యయా ।
హృత్సంపుటనమోంతేన వహ్నింకుండే నివేశయేత్ ॥10॥

'వషట్', 'నమః' అను మంత్రములతో సంపుటితమైన స్వాహాంతమంత్రము నుచ్చరించి, అంకుశముద్ర చూపుతూ, పూరకప్రాణాయామముతో పాశమును మస్తకసూత్రముతో ఆకర్షించి, దానిని కుంభకప్రాణాయామముతో గ్రహించి, రేచక ప్రాణాయామము, ఉద్భవముద్రలతో హృదయమంత్రసంపుటితము చేసి, నమస్కారాంతమంత్రముతో దానిని అగ్నికుండములో స్థాపించాలి.

అస్యాః పూజాదికం సర్వం నివృత్తేరివ సాధయేత్ ।
సదాశివం సమావాహ్య పూజయిత్వా ప్రతర్ప్య చ ॥11॥

సదాఽఽఖ్యాతేఽధికారేఽస్మిన్ ముముక్షుం దీక్షయామ్యహమ్ ।
భావ్యం త్వయాఽనుకూలేన భక్త్యా విజ్ఞాపయేదితి ॥12॥

దాని పూజాదికమునంతటిని నివృత్తికళకు చేసినట్టే చేయాలి. సదాశివుని ఆవాహన - పూజన- తర్పణములు చేసి భక్తిపూర్వకముగ "భగవంతుడా! ఈ ముముక్షువునకు సత్పురుషులు చెప్పిన నీ అధికారమున దీక్ష ఇచ్చుచున్నాను. నీవు సర్వదా ఈతనికి అనుకూలుడవుగా వుందువుగాక!' అని విజ్ఞాపన చేయాలి.

పిత్రోరావాహనం పూజాం కృత్వా తర్పణసన్నిధీ ।
హృత్సంపుటాత్మబీజేన శిష్యం వక్షసి తాడయేత్ ॥13॥

ఓం హాం హూం హం ఫట్ ॥14॥

మాతాపితరుల ఆవాహన - పూజన - తర్పణ - సంవిధానములు చేసి, హృదయసంపుటితమగు ఆత్మబీజముతో శిష్యుని వక్షఃస్థలమున 'ఓం హాం హూం హం ఫట్' అను మంత్రముతో తాడనం చేయాలి.

ప్రవిశ్య చాప్యనేనైవ చైతన్యం విభజేత్తతః ।
శస్త్రేణ పాశసంయుక్తం జ్యేష్ఠయాఽంకుశముద్రయా ॥15॥

ఓం హాం హః హూం ఫట్ ॥16॥

స్వాహాంతేన తదాకృష్య తేనైవ పుటితాత్మనా ।
గృహీత్వా తం నమోఽంతేన నిజాత్మని నియోజయేత్ ॥17॥

ఓం హాం హం హీం ఆత్మనే నమః ॥18॥

ఆ మంత్రముతోనే శిష్యుని హృదయమున ప్రవేశించి, అస్త్రమంత్రముతో పాశము నుండి చైతన్యమును విముక్తము చేయాలి. జ్యేష్ఠాంకుశముద్రతో సంపుటితమైన చైతన్యము నాకర్షించి, గ్రహించి, నమోంతమంత్రముతో ఆత్మయందు కూర్చవలెను. 'ఓం హాం హః హూం ఫట్' అనునది ఆకర్షణమంత్రము. 'ఓం హాం హం హీం ఆత్మనే నమః' అనునది ఆత్మ నియోజనమంత్రము.

పూర్వవత్పితృసంయోగం భావయిత్వోద్భవాఖ్యయా ।
వామయా తదనేనైవ దేవ్యా గర్భే నియోజయేత్ ॥19॥

వామా ఉద్భవముద్రతో వెనుకటివలె మాతాపితృసంయోగ భావన చేసి, ఆ మంత్రముతోనే జీవచైతన్యమును దేవీగర్భమునందుంచాలి.

గర్భాధానాదికం సర్వం పూర్వోక్తవిధినాచరేత్ ।
మూలేన పాశశైథిల్యే నిష్కృత్యైవ శతం జపేత్ ॥20॥

తరువాత పూర్వోక్తవిధానముననుసరించి గర్భాధానాది సంస్కారములన్నియు చేయవలెను. పాశబంధశైథిల్యమునకు ప్రాయశ్చిత్తముగ మూలమంత్రమును నూరుసార్లు జపించాలి.

న(మ)లశక్తితిరోధానే పాశానాం చ వియోజనే ।
పంచ పంచాఽఽహుతీర్దద్యాదాయుధేన యథా పురా ॥21॥

న(మ)లశక్తితిరోధానమునకు, పాశవియోజనమునకు అస్త్రమంత్రముతో ఐదేసి హోమములు చేయాలి.

పాశానాయుధమంత్రేణ సప్తవారాభిజప్తయా ।
ఛింద్యాదస్త్రేణ కర్తర్యా కలాబీజయుజా యథా ॥22॥

కళకు సంబంధించిన బీజముతో కూడిన ఆయుధమంత్రముతో ఏడు పర్యయములు అభిమంత్రించిన ఖడ్గరూపమగు అస్త్రముతో పాశములను ఛేదించాలి.

ఓం హాం శాంత్యతీతకలాపాశాయ హః, హూం ఫట్ ॥23॥

విసృజ్య వర్తులీకృత్య పాశానస్త్రేణ పూర్వవత్ ।
ఘృతపూర్ణే స్రువే దత్త్వా కలాస్త్రేణైవ హోమయేత్ ॥24॥

'ఓం హాం శాంత్యతీతకలాపాశాయ హః హూం ఫట్' అనునది మంత్రము. పాశములను వెనుకటివలె అస్త్ర మంత్రముతో నలిపి వర్తులాకారము చేసి నేతితో నింపిన స్రువములోనుంచి కలాస్త్రమంత్రముతో హోమం చేయాలి.

అస్త్రేణ జుహుయాత్పంచ పాశాంకుశ(ర)నివృత్తయే ।
ప్రాయశ్చిత్తనిషేధార్థం దద్యాదష్టాహుతీస్తతః ॥25॥

సదాశివం హృదావాహ్య కృత్వా పూజనతర్పణే ।
పూర్వోక్తవిధినా కుర్యాదధికారసమర్పణమ్ ॥26॥

ఓం హాం సదాశివ మనోబిందుం శుల్కం గృహాణ స్వాహా ॥27॥

నిశ్శేషదగ్ధపాశస్య పశోరస్య సదాశివ ।
బంధాయ న త్వయా స్థేయం శివాజ్ఞాం శ్రావయేదితి ॥28॥

పాశాంకురనివృత్తికి అయిదు హోమములు, ప్రాయశ్చిత్తనిషేధమునకు ఎనిమిది హోమములను చేసి, హృదయమంత్రముతో సదాశివుని ఆవాహన, పుజా తర్పణములు చేసి, వెనుక చెప్పినట్టు అధికార సమర్పణం చేయాలి. అందుకు 'ఓం హాం సదాశివ మనోబిందుం శుల్కం గృహాణ స్వాహా" అనునది మంత్రము. తరువాత సదాశివునకు 'సదాశివా! ఈ పశువునందలి పాశములన్నియు దగ్ధమైనవి. కావున ఇతనికి బంధనము కలిగించుటకై నీవిచట వుండరాదు' అని శివునాజ్ఞను వినిపించాలి.

మూలేన జుహుయాత్పూర్ణాం విసృజేత్తు సదాశివమ్ ।
తతో విశుద్ధమాత్మానం శరచ్చంద్రమివోదితమ్ ॥29॥

సంహారముద్రయా రౌద్ర్యా సంయోజ్య గురురాత్మని ।
కుర్వీత శిష్యదేహస్థముద్ధృత్యోద్భవముద్రయా ॥30॥

దద్యాదాప్యాయనాయాస్య మస్తకేఽర్ఘ్యాంబుబిందుకమ్ ।
క్షమయిత్వా మహాభక్త్యా పితరౌ విసృజేత్తథా ॥31॥

ఖేదితౌ శిష్యదీక్షాయై యన్మయా పితరౌ యువామ్ ।
కారుణ్యాన్మోక్షయిత్వా తద్వ్రజ త్వం స్థానమాత్మనః ॥32॥

మూలమంత్రముతో పూర్ణాహుతి నిచ్చి సదాశివుని విసర్జించాలి. శరత్కాలచంద్రసదృశము, విశుద్ధము అయిన (శిష్యుని) జీవాత్మను రౌద్రీసంహారముద్రతో తనలో సంయోజితము చేసుకొనవలెను. శిష్యుని శరీరములో నున్న జీవాత్మను ఉద్భవముద్రతో ఉద్ధరించి, దాని పోషణమునకు శిష్యుని తలపై అర్ఘ్య జలబిందువులు చల్లాలి. తరువాత పరమ భక్తిభావముతో క్షమాపణలు చెప్పి, "శిష్యునకు దీక్ష నిచ్చుటకు మిమ్ముల నిరువురిని కష్టపెట్టితిని. అందువలన నన్ను క్షమించి మీ ఇరువురును తమ తమ స్థానములకు వెళ్ళుదురుగాక!" అని విన్నవించి మాతా పితరులను విసర్జనము చేయాలి.

శిఖామంత్రితకర్తర్యా బోధశక్తిస్వరూపిణీమ్ ।
శిఖాం ఛింద్యాచ్ఛివాస్త్రేణ శిష్యస్య చతురంగులామ్ ॥33॥

ఓం క్లీం శిఖాయై హూం ఫట్, ఓం అస్త్రాయ హూం ఫట్ ॥34॥

అస్త్రమంత్రముతో అభిమంత్రించిన కర్తరితో, 'ఓం క్లీం శిఖాయై హూం ఫట్', 'ఓం అస్త్రాయ హూం ఫట్' అను ఛేదనమంత్రములతో శిఖాస్త్రముతో బోధనశక్తిస్వరూపిణియగు శిష్యుని నాలుగు అంగుళముల శిఖను కత్తరించాలి.

స్రుచి తాం ఘృతపూర్ణాయాం గోవింగోలకమధ్యగామ్ ।
సంవిధాయాస్త్రమంత్రేణ హూంఫడంతేన హోమయేత్ ॥35॥

ఓం హౌం హః అస్త్రాయ హూం ఫట్ ॥36॥

దానిని ఘృతపూర్ణమగు స్రువమునందుంచి 'ఓం హౌం హః అస్త్రాయ హూం ఫట్' అను హూం ఫడడంతత అస్త్రమంత్రముతో అగ్నిలో హోమం చేయాలి.

ప్రక్షాల్య స్రుక్ స్రువౌ శిష్యం సంస్నాప్యాచమ్య చ స్వయమ్ ।
యోజనికాస్థమాత్మానం శస్త్రమంత్రేణ తాడయేత్ ॥37॥

తరువాత స్రుక్ స్రువములు కడిగి, శిష్యునకు స్నానము చేయించి, తాను ఆచమనం చేసి, యోజనాస్థానము నందు అస్త్రమంత్రముతో తనను తాను తాడనం చేసుకొనవలెను.

వియోజ్యాకృష్య సంపూజ్యం పూర్వవద్ద్వాదశాంశతః ।
ఆత్మీయహృదయాంభోజకర్ణికాయాం నివేశయేత్ ॥38॥

తరువాత వియోజన-ఆకర్షణ - సంగ్రహణములు చేసి వెనుకటి వలె ద్వాదశాంతము (లలాట పైభాగము) నుండి జీవచైతన్యమును తీసుకొని తన హృదయకమలకర్ణికామధ్యము నందుంచుకొనవలెను.

పూరితం స్రువమాజ్యేన విహితాధోముఖస్రుచా ।
నిత్యోక్తవిధినాஉஉదాయ శంఖసన్నిభముద్రయా ॥39॥

ప్రసారితశిరోగ్రీవో నాదోచ్చారానుసారతః ।
సమదృష్టిః స్థిరశ్శాంతః పరభావసమన్వితః ॥40॥

కుంభమండలవహ్నిభ్యః శిష్యాదపి నిజాత్మనః ।
గృహీత్వా షడ్విధాధ్వానం స్రుగగ్రే ప్రాణనాడికమ్ ॥41॥

సంచింత్య బిందువద్ధ్యాత్వా క్రమశః సప్తధా యథా ।

స్రుక్కును నేతితో నింపి, దానిపై స్రువమును అధోముఖముగానుంచి, శంఖ తుల్యముద్రతో, నిత్యోక్తవిధి ప్రకారము హస్తమునందు గ్రహించాలి. తరువాత నాదోచ్చారణానుసారము శిరస్సును, కంఠమును చాపి దృష్టిని సమభావములో నిలిపి, స్థిర-శాంత-పరభావ సంపన్నుడై, కలశ-మండల-అగ్ని, శిష్యుల నుండి, తన నుండి,ఆరు

విధములగు అధ్వలను గ్రహించి, స్రుక్కు యొక్క అగ్రభాగమునందు, ప్రాణమయ నాడిలోపలినుండి దానిని భావనచేయాలి. ఈ విధముగ భావించి క్రమముగ ఏడు విధములగు విషువులను ధ్యానించాలి.

ప్రథమం ప్రాణసంయోగస్వరూపమపరం తతః ॥42॥

హృదయాదిక్రమోచ్చారవిసృష్టం మంత్రసంజ్ఞకమ్ ।
సుషుమ్నానుగతం నాదస్వరూపం తు తృతీయకమ్ ॥43॥

సప్తమే కారణత్యాగాత్ప్రశాంతవిస్వరం లయః ।
శక్తినాదోర్ధ్వసంచారస్తచ్ఛక్తివిస్వరం మతమ్ ॥44॥

ప్రాణస్య నిఖిలస్యాపి శక్తిప్రమేయవర్జితమ్ ।
తత్కాలవిస్వరం షష్ఠం శక్త్యతీతం చ సప్తకమ్ ॥45॥

తదేతద్యోజనస్థానం విస్వరం తత్త్వసంజ్ఞకమ్ ।

మొదటిది ప్రాణసంయోగస్వరూపము. రెండవది హృదయాదిక్రమముగ ఉచ్చరించబడిన మంత్రము. మూడవది సుషుమ్నానుగత నాదస్వరూపము. నాడీసంబద్ధమగు నాదము శక్తిలో లీనమగుటకు ప్రశాంతవిస్వరమని పేరు. శక్తిలో లీనమైన నాదము పునరుజ్జీవితమై పైకి సంచారము చేసి సమతలో లయమయినచో అది శక్తి యను విస్వరము. సంపూర్ణనాదము శక్తిసీమను లంఘించి ఉన్మనిలో లీనమయినచో అది కాలవిస్వరము. ఆరవది శక్త్యతీతము. ఏడవ విస్వరం 'తత్త్వ' సంజ్ఞకము. ఇదియే యోజనస్థానం.

పూరకం కుంభకం కృత్వా వ్యాదాయ వదనం మనాక్ ॥46॥

శనైరుదీరయన్మూలం కృత్వా శిష్యాత్మనో లయమ్ ।
హకారే తడిదాకారే షడధ్వప్రాణరూపిణి ॥47॥

పూరకము కుంభకము చేసి, ముఖము కొంచెము తెరచి, మెల్ల మెల్లగా మూలమంత్రము నుచ్చరించుచు శిష్యాత్మలయ భావన చేయాలి. దాని క్రమము ఇది. షడధ్వప్రాణరూపమును విద్యుత్సదృశమునగు హకారమునందు చింతన చేయాలి.

ఉకారం పరతో నాభేర్వితస్తిం వ్యాప్య సంస్థితమ్ ।
తతః పరమకారస్తు హృదయాచ్చతురంగులమ్ ॥48॥

అది నాభికిపైన జానెడు దూరమునందుండును. దానిపైన హృదయమునుండి నాలుగు అంగుళముల దూరము నందు 'అకారము'ను చింతన చేయాలి.

ఓంకారవాచకం విష్ణోస్తతోఽష్టాంగులకంటకమ్ ।
చతురంగులతాలస్థం మకారం రుద్రవాచకమ్ ॥49॥

దానిపైన ఎనిమిది అంగుళముల దూరమున విష్ణువాచకమగు 'ఉకారము', దానిపైన నాలుగు అంగుళదూరమున తాలుస్థానమున రుద్రవాచకమైన 'మకారము' వుండును.

తద్వల్లలాటమధ్యస్థం బిందుమీశ్వరవాచకమ్ ।
నాదం సదాశివం దేవం బ్రహ్మరంధ్రావసానకమ్ ।।50।।

లలాటమధ్యమున ఈశ్వరవాచకమగు బిందువు వుండును. లలాటముపైన బ్రహ్మరంధ్రము వరకును నాదమయుడగు సదాశివుడుండును.

శక్తిం చ బ్రహ్మరంధ్రస్థాం త్యజన్నిత్యమనుక్రమాత్ ।
దివ్యం పిపీలికాస్పర్శం తస్మిన్నేవానుభూయ చ ।।51।।

ద్వాదశాంతే పరే తత్త్వే పరమానందలక్షణే ।
భావశూన్యే మనోతీతే శివే నిత్యగుణోదయే ।।52।।

విలీయమానమేతస్మిన్ శిష్యాత్మానం విభావయేత్ ।

శక్తి కూడ అచటనే వుండును. ఈ తత్త్వములనన్నిటినీ క్రమముగ చింతన చేయుచు, శక్తితత్త్వమును కూడా త్యజించాలి. అచట దివ్యపిపీలికాస్పర్శానుభవమును పొంది, లలాటముపైన పరమతత్త్వము, పరమానంద స్వరూపము, భావశూన్యము, మనోతీతము, శివము, నిత్యము, గుణోదయ శాలియగు శివతత్త్వమునందు శిష్యాత్మ విలీనమైనట్లు భావన చేయాలి.

విముంచన్ సర్పిషో ధారాం జ్వాలాంతేఽపి పరే శివే ।।53।।

యోజనికాస్థిరత్వాయ వౌషడంతశివాణునా ।
దత్త్వా పూర్ణాం విధానేన గుణాపాదనమాచరేత్ ।।54।।

పరమశివుని యందు యోనిస్థిరత్వము కొరకు 'ఓం నమః శివాయ వౌషట్' అను మంత్రము నుచ్చరించుచు అగ్నిజ్వాలలో ఘృతధార విడుచుచుండవలెను. తరువాత విధిపూర్వకముగ పూర్ణాహుతి నిచ్చి గుణాపాదనము చేయాలి.

ఓం హాం ఆత్మనే సర్వజ్ఞో భవ స్వాహా । ఓం హాం ఆత్మనే పరితృప్తో భవ స్వాహా । ఓం హ్రూ ఆత్మనేఽనాదిబోధో భవ స్వాహా । ఓం హౌం ఆత్మనే స్వతంత్రో భవ స్వాహా । ఓం హౌమాత్మన్నలుప్తశక్తిర్భవ స్వాహా । ఓం హః, ఆత్మనేఽనంతశక్తిర్భవ స్వాహా ।।55।।

అందుకు 'ఓం హాం ఆత్మనే సర్వజ్ఞో భవ స్వాహా!, ఓం హాం ఆత్మనే పరితృప్తో భవ స్వాహా, ఓం హ్రూం ఆత్మనే అనాదిబోధో భవ స్వాహా ।ఓం హౌం ఆత్మన స్వతంత్రో భవ స్వాహా । ఓం హౌం ఆత్మనే అలుప్తశక్తిర్భవ స్వాహా! ఓం హః ఆత్మనే అనంతశక్తిర్భవ స్వాహా!" ఇత్యాది మంత్రములను పఠించుచు అగ్నిలో హెూమం చేయాలి.

ఇత్థం షడ్గుణాత్మానం గృహీత్వా పరమాక్షరాత్ ।
విధినా భావనోపేతః శిష్యదేహే నియోజయేత్ ।।56।।

ఈ విధంగా షడ్గుణసంపన్నమగు ఆత్మను పరమశివుని నుండి గ్రహించి, యథావిధిగా శిష్యుని శరీరము నందు సమకూర్చినట్టు భావన చేయాలి.

తీవ్రాణుశక్తిసంపాతజనితశ్రమశాంతయే ।
శిష్యమూర్ధని విన్యస్యేదర్ఘ్యాదమృతబిందుకమ్ ॥57॥

అత్యంతతీవ్రము, మందము అయిన శక్తిపాతముచే కలిగిన శ్రమ శమించుటకు శిష్యుని శిరసుపై న్యాసపూర్వకముగ అర్ఘ్యోదకబిందువులను చల్లవలెను.

ప్రణమయ్యేశకుంభాదీన్ శివాద్దక్షిణమండలే ।
సౌమ్యవక్త్రం వ్యవస్థాప్య శిష్యం దక్షిణమాత్మనః ॥58॥

ఈశానకలశాదిరూపములలో పూజింపబడిన శివస్వరూపకలశమునకు నమస్కారము చేసి, దక్షిణ-మండలమునందు, తనకు కుడిప్రక్కన ఉత్తరాభిముఖునిగా శిష్యుని కూర్చుండబెట్టి దేవేశుడైన ఈశ్వరునిట్లు ప్రార్థించాలి.

త్వయైవానుగృహీతోఽయం మూర్తిమాస్థాయ మామకీమ్ ।
దేవే వహ్నౌ గురౌ తస్మాద్భక్తిం చాప్యస్య వర్ధయ ॥59॥

'ప్రభూ! నా శరీరమునందుండి నీవే ఈ జీవుని అనుగ్రహించినావు. అందుచే దేవా! ఇతనికి దేవతా - అగ్ని-గురువులందు భక్తిని అధికము చేయుము' అని.

ఇతి విజ్ఞాప్య దేవేశం ప్రణమ్య చ గురుః స్వయమ్ ।
శ్రేయస్తవాస్త్వితి బ్రూయాదాశిషం శిష్యమాదరాత్ ॥60॥

తతః పరమయా భక్త్యా దత్త్వా దేవేఽష్టపుష్పికామ్ ।
పుత్రకం శివకుంభేన సంస్నాప్య విసృజేన్మఖమ్ ॥61॥

ఇట్లు ప్రార్థించి శివునకు నమస్కరించిన తరువాత, గురువు శిష్యునకు ఆదరపూర్వకముగా 'నీకు శుభమగు గాక!' అని ఆశీర్వదించాలి. పిమ్మట శివునకు భక్తితో ఎనిమిది పుష్పములు సమర్పించి శివకలశములోని ఉదకముతో శిష్యునకు స్నానము చేయించి యజ్ఞసమాప్తి చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నిర్వాణదీక్షాకథనం నామాష్టాశీతితమోఽధ్యాయః ॥88॥

అగ్నిమహాపురాణంలో నిర్వాణదీక్షాకథనమనే ఎనబై యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనసవతితమోఽధ్యాయః - ఎనబై తొమ్మిదవ అధ్యాయం

ఏకతత్త్వదీక్షావిధిః - ఏకతత్త్వదీక్షావిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

అథైకతాత్త్వికీ దీక్షా లఘుత్వాదుపదిశ్యతే ।
సూత్రబంధాది కుర్వీత యథాయోగం నిజాత్మనా ॥1॥

ఇపుడు చిన్నదయిన ఏకతాత్త్వికదీక్షను గూర్చి చెబుతాను. సమయానుగుణముగా యథోచితరీతిన స్వీయమంత్రముతో సూత్రబంధాదికములు నిర్వహించాలి.

కాలాగ్న్యాది శివాంతాని తత్త్వాని పరిభావయేత్
సమతత్త్వే సమగ్రాణి సూత్రే మణిగణానివ ॥2॥

తరువాత కాలము, అగ్నితో మొదలుకొని శివునితో అంతమగు సమస్తతత్త్వములను చింతనచేయాలి. సూత్రములో మణులను గ్రుచ్చినట్లు, అన్ని తత్త్వములు శివతత్త్వములో గ్రుచ్చబడియున్నవి.

ఆవాహ్య శివతత్త్వాది గర్భాధానాది పూర్వవత్ ।
మూలేన కిం తు కుర్వీత సర్వశుల్కసమర్పణమ్ ॥3॥

శివతత్త్వాద్యావాహనము చేసి, వెనుకటివలె గర్భాధానాదిసంస్కారములు చేయాలి. కాని సర్వశుల్కసమర్పణమును మాత్రము మూలమంత్రముతో చేయాలి.

ప్రదదీత తతః పూర్ణాం తత్త్వవ్రతోపగర్భితామ్ ।
ఏకయైవ యయా శిష్యో నిర్వాణమధిగచ్ఛతి ॥4॥

తరువాత తత్త్వసమూహగర్భితమైన పూర్ణాహుతిని ఈయవలెను. ఆ ఒక్క ఆహుతి చేతనే శిష్యుడు నిర్వాణము పొందగలడు.

యోజనాయై శివే చాన్యాం స్థిరత్వాపాదనాయ చ ।
దత్త్వా పూర్ణాం ప్రకుర్వీత శివకుంభాభిషేచనమ్ ॥5॥

శివుని యందు నియోజనము, స్థిరత్వాపాదానము చేయుటకు రెండవ పూర్ణాహుతిని కూడా చేయాలి.తరువాత శివకలశజలముతో శిష్యునకు స్నానము చేయించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఏకతత్త్వదీక్షావిధి కథనం నామైకోనసవతితమోఽధ్యాయః ॥89॥

అగ్నిమహాపురాణంలో ఏకతత్త్వదీక్షావిధి కథనమనే ఎనబై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

నవతితమోऽధ్యాయః - తొంబయ్యవ అధ్యాయం

అభిషేకాదివిధికథనమ్ - అభిషేకాదివిధికథనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

శివమభ్యర్చ్యాభిషేకం కుర్యాచ్ఛిష్యాదికే శ్రియే ।
కుంభానీశాదికాష్ఠాసు క్రమశో నవ విన్యసేత్ ॥1॥

శివపూజానంతరము గురువు శ్రీ (సన్మంగళ) ప్రాప్తికి శిష్యాదులకు స్నానము చేయించాలి. ఈశాన్యాది దిక్కులందు ఎనిమిది కలశములను, మధ్యనొక కలశమును స్థాపించాలి.

తేషు క్షారోదం క్షీరోదం దధ్యుదం ఘృతసాగరమ్ ।
ఇక్షుకాదంబరీస్వాదుమస్త్వాదానష్ట సాగరాన్ ॥2॥

నివేశయేద్యథాసంఖ్యమష్టౌ విద్యేశ్వరానథ ।
ఏకం శిఖండినం రుద్రం శ్రీకంఠం తు ద్వితీయకమ్ ॥3॥

త్రిమూర్తిమేకరుద్రాక్షమేకనేత్రం శివోత్తమమ్ ।
సప్తమం సూక్ష్మనామానం అనంతం రుద్రమష్టమమ్ ॥4॥

మధ్యే శివం సముద్రం చ శివమంత్రం చ విన్యసేత్ ।

ఎనిమిది కలశములలో వరుసగ క్షారోదకము - క్షీరోదకము - దధ్యోదకము - ఘృతోదకము - ఇక్షురసోదకము - సురోదకము - స్వాదూదకము - గర్భోదకము - సముద్రోదకములను ఆవాహనం చేసి, క్రమముగ శిఖండి-శ్రీకంఠ-త్రిమూర్తి-ఏకరుద్ర-ఏకనేత్ర-శివోత్తమ-సూక్ష్మ-అనంతరుద్రులు అను ఎనిమిది మంది విద్యేశ్వరులను స్థాపించాలి. మధ్యనున్న కలశములో శివుని, సముద్రమును, శివమంత్రమును స్థాపించాలి.

యాగాలయాన్దిగీశస్య రచితే స్నానమండపే ॥5॥

కుర్యాత్కరద్వయాయామాం వేదీమష్టాంగులోచ్ఛ్రితామ్ ।

యాగమండపమున ఈశానదిక్కున స్వామికొరకు ఏర్పరచిన స్నానమండపమునందు రెండు బెత్తుల పొడవు, ఎనిమిది అంగుళముల ఎత్తుగల ఒక వేదిని నిర్మించాలి.

శ్రీపర్ణ్యాద్యాసనే తత్ర విన్యస్యానంతమాసనమ్ ॥6॥

శిష్యం నివేశ్య పూర్వస్యాం సకలీకృత్య పూజయేత్ ।

దానిపై కమలాద్యాసనములు కప్పి, దానిపై ఆసన స్వరూపుడైన అనంతుని న్యాసము చేసి, శిష్యుని పూర్వాభి ముఖముగ కూర్చుండబెట్టి సకలీకరణపూర్వకముగ పూజ చేయాలి.

కాంజికౌదనమృద్భస్మదూర్వాగోమయగోలకైః ॥7॥

సిద్ధార్థదధితోయైశ్చ కుర్యాన్నిర్మంథనం తతః ।
క్షారోదానుక్రమేణాథ హృదా విద్యేశశంబరైః ॥8॥

కలశైః స్నాపయేచ్ఛిష్యం సుధాధారణయాఽన్వితమ్ ।

అతని శరీరమునకు గంజి, అన్నము, మట్టి, భస్మము, దూర్వలు, గోమయగోళములు, ఆవాలు, పెరుగు, ఉదకము వ్రాసి, క్షారోదకాది క్రమమున, నమస్కార సహితములగు విద్యేశ్వరనామ మంత్రములతో, కలశజలములతో శిష్యునకు స్నానం చేయించాలి. శిష్యుడు మనస్సులో తాను అమృతముతో స్నానం చేయించబడుచున్నట్టు భావన చేయాలి.

పరిధాప్య సితే వస్త్రే నివేశ్య శివదక్షిణే ॥9॥

పూర్వోదితాసనే శిష్యం పునః పూర్వవదర్చయేత్ ।

తరువాత అతనికి రెండు శ్వేతవస్త్రములు కట్టించి శివుని కుడివైపున కూర్చుండబెట్టవలెను. పైన చెప్పిన ఆసనమునందు శిష్యునకు వెనుకటివలె మరల పూజ చేయాలి.

ఉష్ణీషం యోగపట్టం చ ముకుటం కర్తరీం ఘటీమ్ ॥10॥

అక్షమాలాం పుస్తకాది శివికాద్యధికారకమ్ ।

అతనికి తలపాగా, కిరీటము, యోగపట్టిక, కర్తరి, చిన్నపాత్ర, అక్షమాల, పుస్తకము, పల్లకి మొదలగునవి ఇచ్చి, అధికారమును ఇవ్వవలెను.

దీక్షావ్యాఖ్యాప్రతిష్ఠాద్యం జ్ఞాత్వాఽద్యప్రభృతి త్వయా ॥11॥

సుపరీక్ష్య విధాతవ్యమాజ్ఞాం సంశ్రావయేదితి ।

"నేటి నుండి నీవు బాగుగ తెలుసుకొని, పరీక్షించి ఎవరికైనను దీక్షా–వ్యాఖ్యా–ప్రతిష్ఠాదులను ఉపదేశించవలెను" అను ఆజ్ఞను వినిపింపచేయాలి.

అభివాద్య తతః శిష్యం ప్రణిపత్య మహేశ్వరమ్ ॥12॥

విఘ్నజ్వాలాపనోదార్థం కుర్యాద్విజ్ఞాపనాం యథా ।
అభిషేకార్థమాదిష్టస్త్వయాఽహం గురుమూర్తినా ॥13॥

సంహితాపారగః సోఽయమభిషిక్తో మయా శివ ।
తృప్తయే మంత్రచక్రస్య పంచపంచాఽఽహుతీర్యజేత్ ॥14॥

శిష్యుని అభివాదమును స్వీకరించి, పరమేశ్వరునకు ప్రణామము చేసి, విఘ్నసమూహ నివారణార్థము – 'పరమేశ్వరా! నీవు గురుస్వరూపుడవు. ఈ శిష్యునకు అభిషేకము చేయుటకు నాకు ఆజ్ఞనిచ్చితివి. తదనుసారము

నేను అభిషేకము చేసితిని. ఇతడు సంహితాపారంగతుడైనాడు' అని నివేదించాలి. మంత్రచక్ర తృప్తికొరకు ఐదేసి ఆహుతులనిచ్చి మరల పూర్ణాహుతి చేయాలి.

దద్యాత్పూర్ణాం తతః శిష్యం స్థాపయేన్నిజదక్షిణే ।
శిష్యదక్షిణపాణిస్థా అంగుష్ఠాద్యంగులీః క్రమాత్ ॥15॥

లాంఛయేదుపబద్ధాయ దగ్ధదర్భాగ్రశంబరైః ।
కుసుమాని కరే దత్త్వా ప్రణామం కారయేదముమ్ ॥16॥

కుంభేఽనలే శివే స్వస్మింస్తతస్తత్కృత్యమావిశేత్ ।
అనుగ్రాహ్యాస్త్వయా శిష్యాః శాస్త్రేణ సుపరీక్షితాః ॥17॥

భూపవన్మానవాదీనామభిషేకాదభీప్సితమ్ ।
ఓం శ్రాం శ్రౌం పశుం హూం ఫడిత్యస్త్రరాజాభిషేకతః ॥18॥

తరువాత శిష్యుని తన కుడివైపున కూర్చుండబెట్టుకొని అతని కుడిచేతి బొటనవ్రేలు మొదలు అన్ని వేళ్ళకు దర్భాగ్రములు కాల్చిన మసి పూయవలెను. అతని చేతిలో పుష్పములుంచి కలశ-అగ్ని-శివులకు నమస్కరింప చేయాలి. "నీవు శాస్త్రానుసారం బాగుగా పరీక్షించి శిష్యులను అనుగ్రహించవలెను" అని అతనికి ఉపదేశించాలి. మానవులకు అభిషేకము, రాజాభిషేకము వలె చేయుటచే అభీష్టసిద్ధి కలుగును. 'ఓం శ్రాం శ్రౌం పశుం హూం ఫట్' అనునది అస్త్రరాజమైన పాశుపతమంత్రము. దీనితో అస్త్ర రాజమును పూజించి అభిషేకం చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అభిషేకాదివిధి కథనం నామ నవతితమోఽధ్యాయః ॥90॥

అగ్నిమహాపురాణంలో అభిషేకాదివిధి కథనమనే తొంబయ్యవ అధ్యాయం సమాప్తం.



ఏకనవతితమోఽధ్యాయః - తొంబై ఒకటవ అధ్యాయం

అభిషిక్తేన కర్తవ్యస్య తత్తద్దేవతాపూజనస్యవిధిః

అభిషిక్తుడు చేయవలసిన ఆ యా దేవతాపూజావిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పాడు.

అభిషిక్తః శివం విష్ణుం పూజయేద్భాస్కరాదికాన్ ।
శంఖభేర్యాదినిర్ఘోషైః స్నాపయేత్పంచగవ్యకైః ॥1॥

యో దేవాన్ దేవలోకం స యాతి స్వం కులముద్ధరన్ ।

అభిషేకానంతరం దీక్షితుడు శివ-విష్ణు-సూర్యాదిదేవతలను పూజించాలి. శంఖ-భేర్యాది వాద్యధ్వనులతో దేవతలకు పంచగవ్యములతో స్నానాదులు చేయించువాడు తన కులమునంతటినీ ఉద్ధరించినవాడై తాను దేవలోకమునకు వెళతాడు.

వర్షకోటిసహస్రైస్తు యత్పాపం సముపార్జితమ్ ॥2॥

ఘృతాభ్యంగేన దేవానాం భస్మీభవతి పావకే ।
ఆఢకేన ఘృతాద్యైశ్చ దేవాన్స్నాప్య సురో భవేత్ ॥3॥

దేవతల శరీరమునకు ఆజ్యాభ్యంగనము చేయువాడు వేయికోట్ల సంవత్సరములందు చేసిన పాపములను భస్మము చేసుకుంటాడు. ఒక ఆఢకము (అడ్డెడు) ఘృతముతో దేవతలకు స్నానమొనరించినవాడు దేవుడే అవుతాడు.

చందనేనానులిప్యాథ గంధాద్యైః పూజయేత్తథా ।
అల్పాయాసేన స్తుతిభిః స్తుతా దేవాస్తు సర్వదా ॥4॥

అతీతానాగతజ్ఞానమంత్రధీభుక్తిముక్తిదాః ।

చందనాదులు పూసి, గంధాదులతో దేవపూజ చేయువానికిని అదే ఫలము లభించును. ప్రయత్నపూర్వకముగ కొంచెము శ్రమతో స్తోత్రాదులతో చేయు పూజ భూతభవిష్యజ్ఞానమును, మంత్రజ్ఞానమును, భోగమోక్షములను ప్రసాదించును.

గృహీత్వా ప్రశ్నసూక్ష్మార్ణే హృతే ద్వాభ్యాం శుభాశుభమ్ ॥5॥

త్రిభిర్జీవో మూలధాతుశ్చతుర్భిర్బ్రాహ్మణాదిభిః ।
పంచాదౌ భూతతత్త్వాది శేషే చైవం జయాదికమ్ ॥6॥

ఎవరైనా మంత్రమునకు సంబంధించిన శుభాశుభఫలములను గురించి ప్రశ్నించినచో, ఆ ప్రశ్న వాక్యములో నున్న అక్షరములు లెక్కించి, రెండుచే భాగించగా ఒకటి శేషించినచో శుభము, శూన్యము గాని, రెండు గాని శేషించినచో అశుభము. మూడుచే భాగించినచో జీవుని మూలధాతురూపవిషయము తెలియును. ఒకటి శేషించిన

వాతజీవుడు, రెండు శేషించిన పిత్తజీవుడు, మూడు శేషించిన కఫజీవుడు అయి వుండును. నాలుగుతో భాగించినచో బ్రాహ్మణాది వర్ణబుద్ధి కలుగును. అయిదుతో భాగించినచో భూతతత్త్వాదిజ్ఞానము కలుగును. ఈ విధంగానే జయాపజయాదిజ్ఞానము గూడా కలుగును.

ఏకత్రికాతిత్రికాంతే పదే ద్విపమకాంతకే ।
అశుభం మధ్యమం మధ్యేష్వింద్రస్త్రిషు నృపః శుభః ॥7॥

సంఖ్యావృందే జీవితాబ్దం యమోఽబ్దదశహా ధ్రువమ్ ।

మంత్ర పదాంతమునందు ఒక త్రికము(మూడు బీజాక్షరములు)న్నను, అధిక బీజాక్షరములున్నను, ప, మ, క లు వున్నను, వీటిలో మొదటిది అశుభము. మధ్యలో నున్నది మధ్యమము. చివరిది శుభము. చివర సంఖ్యా సమూహమున్నచో అది జీవనకాలము పది సంవత్సరములు అని సూచించును. దశ సంఖ్య వున్నచో పది సంవత్సరముల తరువాత ఆ మంత్రసాధకుడు తప్పక మరణించును.

సూర్యేభాస్యేశదుర్గాశ్రీవిష్ణుమంత్రైర్లిఖేత్కజే ॥8॥

కఠిన్యా జప్తయా స్పృష్టే గోమూత్రాకృతిరేఖయా ।
ఆరభ్యైకం త్రికం యావత్త్రిచతుష్కావసానకమ్ ॥9॥

మరుద్వ్యోమమరుద్బీజైశ్చతుఃషష్టిపదే తథా ।
అక్షాణాం పాతనాత్ స్పర్శాద్విషమాదౌ శుభాదికమ్ ॥10॥

సూర్య–గణపతి–శివ–దుర్గా–లక్ష్మీ–విష్ణుమంత్రముల అక్షరములతో, అంగుష్ఠస్పృష్టమైన కమలపత్రము మీద, గోమూత్రాకారరేఖపై, ఒక త్రికము (మూడక్షరములు)తో ప్రారంభించి, పండ్రెండు త్రికముల వరకును వ్రాయాలి. అరువదినాలుగు కోష్ఠముల మండలము చేసి, దానిపై యం, హం, యం అను బీజాక్షరముల త్రికములను మొదటి కోష్ఠమునుండి ఎనిమిదవ కోష్ఠము వరకు వ్రాయాలి. ఈ స్థానములపై పాచికలు వేయుటచేత గాని, స్పృశించుటచేత గాని శుభాశుభజ్ఞానమును తెలుసుకొనవచ్చును.

ఏకత్రికాదిమారభ్య అంతే చాష్టత్రికం తథా ।
ధ్వజాద్యాయాః సమాహీనా విషమాః శోభనాదిదాః ॥11॥

ఆపల్లవితైః కాద్యైః షోడశస్వరపూర్వగైః ।
ఆద్యైస్తైః సస్వరైః కాద్యైస్త్రిపురానామ మంత్రకాః ॥12॥

పాచిక లేదా స్పర్శ విషమసంఖ్యలపై పడిన శుభము, సమసంఖ్యలపై పడిన అశుభము. 'యం హం హం' అను మూడ బీజాక్షరముల ఎనిమిది త్రికములు, ధ్వజాదులగు ఎనిమిది ఆయమములకు ప్రతీకలు. వీటిలో సమమైనవి అశుభములు. విషమములు శుభప్రదములు. 'క' మొదలగు అక్షరములను పదునారు స్వరములతోడను, అట్లే పదునారు స్వరములను కాద్యక్షరములతో చేర్చి, వాటికి 'ఆం' 'ఈం' అను పల్లవములను కూర్చవలెను. పల్లవయుక్తములైన సస్వరకాద్యక్షరములను ఆది యందుంచి, వాటితో త్రిపురామంత్రమును వేరు వేరుగ చేర్చాలి.

హాం బీజాః ప్రణవాద్యాః స్యుర్నమోంతా యత్ర పూజనే ।
మంత్రా వింశతిసాహస్రాః శతం షష్ట్యాధికం తతః ॥13॥

వీటికి (ఈ మంత్రమునకు) మొదట 'హ్రీం', చివర 'నమః' చేర్చవలెను. ఈ విధంగా పూజా వినియుక్తములగు ఈ మంత్రముల ప్రస్తారముచే ఇరువదివేల నూట అరువది మంత్రము లేర్పడును.

అం హ్రీం మంత్రాః సరస్వత్యాశ్చాండికాయాస్తథైవ చ ।
తథా గౌర్యాశ్చ దుర్గాయా అం శ్రీమంత్రాః శ్రియస్తథా ॥14॥

తథా క్షౌం మంత్రాః సూర్యస్య అం హౌం మంత్రాః శివస్య చ ।
అంగమంత్రా గణేశస్య అం మంత్రాశ్చ తథా హరేః ॥15॥

సరస్వతీ-చండీ-గౌరీ-దుర్గామంత్రములకు 'అం, హ్రీం' అనునవి బీజమంత్రములు. శ్రీదేవీమంత్రమునకు 'అం, శ్రీం' అనునవి బీజములు, సూర్యమంత్రమునకు 'అం క్షౌం' లు, శివమంత్రమునకు 'అం, హూం' లు, గణేశ మంత్రములకు 'అం, గం', లు, విష్ణుమంత్రములకు 'అం, హాం' అనునవి బీజాక్షరములు.

శతార్ధైకాధికైః కాద్యైస్తథా షోడశభిః స్వరైః ।
కాద్యైస్తైః సస్వరైరాద్యైః కాంతైర్మంత్రాస్తథాఽఖిలాః ॥16॥

కాదివ్యంజనములు ఆకారాది షోడశస్వరములు కలిపి మొత్తము ఏబదియొక్క అక్షరములగును.


రవీశదేవీవిష్ణూనాం ఖాబ్ధీదేవేంద్రవర్తనాత్ ।
శతత్రయం షష్ట్యాధికం ప్రత్యేకం మండలం క్రమాత్ ॥17॥

అభిషిక్తో జపేద్ధ్యాయేచ్ఛిష్యాదీన్ దీక్షయేద్గురుః ॥18॥

ఈ విధంగా సస్వరములగు కాద్యక్షరములను ఆదియందును, సస్వర క్షాది కాంతాక్షరములను అంతమునందుంచినచో సంపూర్ణమంత్రములేర్పడును. మొత్తము మండలముల సంఖ్య 1440 కాగా, సూర్య-శివ-దేవీ-దుర్గా-విష్ణువుల మండలములు మూడు వందల అరువది అగును. అభిషిక్తుడైన గురువు, ఈ అన్ని మంత్రముల జపము, దేవతల ధ్యానము చేసి, శిష్యునకు, పుత్రునకు దీక్షనీయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయేఽభిషిక్తేన కర్తవ్యస్య తత్తద్దేవతాపూజనస్య
విధికథనం నామ ఏక నవతితమోఽధ్యాయః ॥91॥

అగ్నిమహాపురాణంలో అభిషిక్తుడు చేయవలసిన ఆ యా దేవతాపూజావిధి అనే
తొంబై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వినవతితమోఽధ్యాయః – తొంబై రెండవ అధ్యాయం

ప్రతిష్ఠాంగశిలాన్యాసవిధిః – ప్రతిష్ఠాంగ శిలాన్యాసవిధి

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

ప్రతిష్ఠాం సంప్రవక్ష్యామి క్రమాత్సంక్షేపతో గుహ ।
పీఠం శక్తిం శివో లింగం తద్యోగః సా శివాణుభిః ॥1॥

స్కందా! ఇపుడు సంక్షేపముగా ప్రతిష్ఠాక్రమమును చెబుతాను. పీఠము శక్తి, లింగము శివుడు. ఈ రెండింటి యోగము శివసంబంధమంత్రములతో చేయాలి.

ప్రతిష్ఠాయాః పంచభేదాస్తేషాం రూపం వదామి తే ।
యత్ర బ్రహ్మశిలాయోగః సా ప్రతిష్ఠా విశేషతః ॥2॥

ప్రతిష్ఠయొక్క అయిదు భేదములను చెబుతాను. బ్రహ్మశిలాయోగమున్నపుడు విశేషరూపమున చేయు స్థాపనము 'ప్రతిష్ఠా' (1)అనబడుతుంది.

స్థాపనం తు యథాయోగం పీఠ ఏవ నివేశనమ్ ।
ప్రతిష్ఠా భిన్నపీఠస్య స్థితస్థాపనముచ్యతే ॥3॥

పీఠముపైననే వీలునుబట్టి అర్చావిగ్రహమును స్థాపించిన అది 'స్థాపనము' (2). భిన్నపీఠముపై చేయు స్థాపనమునకు 'స్థిరస్థాపన' (3) మని పేరు.

ఉత్థాపనం చ సా ప్రోక్తా లింగోద్ధారపురఃసరా ।
యస్యాం తు లింగమారోప్య సంస్కారః క్రియతే బుధైః ॥4॥

ఆస్థాపనం తదుద్దిష్టం ద్విధా విష్ణ్వాదికస్య చ ।
ఆసు సర్వాసు చైతన్యం నియుంజీత పరం శివమ్ ॥5॥

ఆధారపూర్వకముగ చేయు లింగస్థాపనము 'ఉత్థాపనము'(4). లింగమును స్థాపించిన తరువాత దానికి విద్వాంసులచేత సంస్కారములు చేసినచో అది 'ఆస్థాపనము' (5). ఇవి శివప్రతిష్ఠకు సంబంధించిన ఐదు భేదములు. విష్ణువు మొదలైన దేవతల ప్రతిష్ఠ 'ఆస్థాపనం', 'ఉత్థాపనం' అని రెండు విధములు. ఈ అన్ని ప్రతిష్ఠలందును చైతన్యస్వరూపుడగు పరమశివుని నియోజనము చేయాలి.

యదాధారాదిభేదేన ప్రాసాదేష్వపి పంచధా ।
పరీక్షామథ మేదిన్యాః కుర్యాత్ప్రాసాదకామ్యయా ॥6॥

ఆధారాది భేదములచేత ప్రాసాద(దేవాలయ)ములలో కూడ అయిదు విధములగు ప్రతిష్ఠ చెప్పబడినది. ప్రాసాదములను నిర్మించదలచినవాడు ముందు భూపరీక్ష చేయాలి.

శుక్లాఽఽజ్యగంధా రక్తా చ రక్తగంధా సుగంధినీ ।
పీతా కృష్ణా సురాగంధా విప్రాదీనాం మహీ క్రమాత్ ॥7॥

మట్టి యొక్క రంగు తెల్లగావుండి, ఘృతసుగంధముగల భూమి (బ్రాహ్మణులకు), రంగు ఎర్రగా వుండి రక్తగంధముగల మట్టి (క్షత్రియులకు), పచ్చని రంగుతో సుగంధముగల మట్టి (వైశ్యులకు), నల్లని రంగుతో సురాగంధము గల మట్టి శూద్రులకు శ్రేష్ఠములు.

పూర్వేశోత్తరసర్వత్ర పూర్వా చైషాం విశిష్యతే ।
ఆఖాతే హాస్తికే యస్యాః పూర్ణే మృదధికా భవేత్ ॥8॥

ఉత్తమాం తాం మహీం విద్యాత్తోయాద్యైర్వా సముక్షితామ్ ।
అస్థ్యంగారాదిభిర్దుష్టామత్యంతం శోధయేద్గురుః॥9॥

నగరగ్రామదుర్గార్థం గృహప్రాసాదకారణమ్ ।
ఖననైర్గోకులావాసైః కర్షణైర్వా ముహుర్ముహుః ॥10॥

తూర్పు, ఈశాన్యము లేదా అన్ని దిక్కులు పల్లముగా వుండి, మధ్య ఎత్తుగా నున్న భూమి ప్రశస్తమైనది. ఒక చేతిలోతు భూమిని త్రవ్వి తీసిన మట్టితో మరలా ఆ గోతిని పూడ్చినపుడు భూమట్టము కన్నా మట్టి ఎక్కువుగా మిగిలినచో ఆ భూమి ఉత్తమమైనది. లేదా జలాదులతోకూడా భూమిని పరీక్షించవచ్చును. ఎముకలు, బొగ్గులు వంటి పదార్థములచేత దూషితమైన భూమిట ఆవులు మొదలగు జంతువులను ఆ ప్రదేశమున కట్టివేయుట వలనను, భూమిని పలుమార్లు దున్నుట వలనను భూమి శుద్ధమగును. గురువు అయినవాడు భూమిని చక్కగా పరీక్షించాలి. నగర-గ్రామ-దుర్గ-గృహముల నిర్మాణమునకును భూమిని ఈ విధంగా మరల మరల శోధన చేయాలి.

మండపే ద్వారపూజాదిమంత్రతృప్త్యవసానకమ్ ।
కర్మ నిర్వర్త్యాఘోరాస్త్రం సహస్రం విధినా యజేత్ ॥11॥

ద్వారపూజ మొదలు మంత్రతర్పణపర్యంతము సంపూర్ణకర్మను మండపమునందు చేసి, విధిపూర్వకముగ ఘోరాస్త్రసహస్రయాగమును చేయాలి.

సమీకృత్యోపలిప్తాయాం భూమౌ సంశోధయేద్దిశః ।
స్వర్ణదధ్యక్షతై రేఖాః ప్రకుర్వీత ప్రదక్షిణమ్ ॥12॥

నేలను సమముచేసి అలికిన నేలపై దిక్ శోధనము చేయవలెను. సువర్ణ - అక్షత-దధులతో ప్రదక్షిణ క్రమమున రేఖలు గీయవలెను.

మధ్యాదీశానకోష్ఠస్థే పూర్ణకుంభే శివం యజేత్ ।
వాస్తుమభ్యర్చ్య తత్తోయైః సించేత్కుద్దాలకాదికమ్ ॥13॥

మధ్యభాగమునుండి ఈశానకోష్ఠమునందున్న, జలపూర్ణకలశమునందు శివుని పూజించాలి. తరువాత వాస్తుపూజ చేసి ఆ కలశజలముతో గునపము మొదలయిన ఉపకరణములను తడపవలెను.

భూమిం సంసిచ్య సంస్నాప్య కుద్దాలాద్యం ప్రపూజయేత్ ॥14॥

అన్యం వస్త్రయుగచ్ఛన్నం కుంభం స్కంధే ద్విజన్మనః ।
నిధాయ గీతవాద్యాదిబ్రహ్మఘోషసమాకులమ్ ॥15॥

పూజాం కుంభే సమాహృత్య ప్రాప్తే లగ్నేఽగ్నికోష్ఠకే ।
కుద్దాలేనాభిషిక్తేన మధ్వక్తేన తు ఖానయేత్ ॥16॥

నైర్‌ఋత్యాం క్షేపయేన్మృత్స్నాం ఖాతే కుంభజలం క్షిపేత్ ।

బాహ్యే రక్షోగణానిష్ట్వా విధినా దిగ్బలిం క్షిపేత్ ।

మండపము వెలుపల విధిపూర్వకముగ రాక్షసగ్రహాదులను పూజించి దిక్కులందు బలుల నీయవలెను. నిర్మాణమునకు నిర్దేశించిన భూమిని నీటితో తడసి, గునపము మొదలయిన వాటిని పూజించాలి. కలశమును పూజించి లగ్నము వచ్చిన తరువాత అగ్నికోణమునందు మధులిప్తమగు గునపముతో భూమిని త్రవ్వి మట్టిని నైరృతిదిక్కునందు వేయాలి. త్రవ్విన గోతిలో కలశములోని నీటిని పోయాలి. మండలం వెలుపల సంరక్షక గణానికి హెూమం చేసి దిక్కులలో బలిని సమర్పించాలి.

పురస్య పూర్వసీమాంతం నయేద్యావదభీప్సితమ్ ॥17॥

అథ తత్రక్షణం స్థిత్వా భ్రామయత్పరితః పురమ్ ।
సించన్సీమాంతచిహ్నాని యావదీశానగోచరమ్ ॥18॥

అర్ఘ్యదానమిదం ప్రోక్తం తత్ర కుంభపరిభ్రమాత్ ।
ఇత్థం పరిగ్రహం భూమేః కుర్వీత తదనంతరమ్ ॥19॥

రెండు వస్త్రములతో అలంకరించిన కుంభమును బ్రాహ్మణుడు తన భుజములపై నుంచుకొని గీతా–వాద్య–మంత్ర పఠనాదులతో నగరపు తూర్పు సరిహద్దు వరకు లేదా ఎంతవరకు ఇష్టమో అంతదూరము వెళ్ళి, అచట క్షణకాలము ఆగి, అచట నుండి నగరము నాల్గుదిక్కులందును ప్రదక్షిణక్రమమున తిరుగుచు, ఈశాన్యము వరకు ఆ కలశమును త్రిప్పవలెను. ఆ పనితో పాటు సీమంత చిహ్నములను తడుపుచుండాలి. ఇట్లు రుద్రకలశమును నగరము నాల్గువైపులా త్రిప్పి భూపరిగ్రహము చేయాలి. దీనికి అర్ఘ్యదానక్రియ అని పేరు.

కర్కరాంతం జలాంతం వా శల్యదోషజిఘాంసయా ।
ఖానయేద్భూకుమారీం చేద్విధినా శల్యముద్ధరేత్ ॥20॥

తరువాత శల్యదోషనివారణార్థము రాళ్ళు లేదా నీరు కనబడు వరకు భూమిని త్రవ్వవలెను. ఎముకలు మొదలయినవి కనబడినచో వాటిని పూర్తిగా తొలగించాలి.

అకచటతపయశహాన్మానవశ్చేత్ప్రశ్నాక్షరాణి తు ।
అగ్నేర్ధ్వజాదిపతితాః స్వస్థానే శల్యమాఖ్యాంతి ॥21॥

కర్తుశ్చాంగవికారేణ జానీయాత్తత్ప్రమాణతః ।
పశ్వాదీనాం ప్రవేశేన కీర్తనైర్విరుతైర్ద్విశః ॥22॥

లగ్నసమయమున ఎవరైనా ప్రశ్నించిన అతని నోటినుండి అ క చ ట త ప య శ హ అను వర్గములకు చెందిన అక్షరములు బయల్వెడలినచో, ఆ దిక్కులందు శల్యములుండునని సూచింపబడినది. అటులనే పక్షులు మొదలగునవి వాలినచో అచట శల్యములున్నవని సూచింపబడుచున్నది. నిర్మాణకర్తకు ఏ అంగమునందు వికారమున్నదో తత్సంబంధమగు శల్యమచట వున్నదని నిశ్చయించవలెను. పశ్వాదుల ప్రవేశము, వాటి అరుపులు, పక్షిరవములు మొదలగువాటిని బట్టి శల్యములున్న దిక్కు సూచింపదగును.

మాతృకామష్టవర్గాఢ్యాం ఫలకే భువి వా లిఖేత్ ।
శల్యజ్ఞానం వర్గవశాత్పూర్వాదీశాంతతః క్రమాత్ ॥23॥

ఒక పట్టికపై గాని, భూమిమీద గాని, అకారాద్యష్టవర్గయుక్తమగు మాతృకావర్ణములను వ్రాయాలి. వర్గానుసారము క్రమముగ తూర్పు నుండి ఈశాన్యము వరకు వున్న దిక్కులందు శల్యములున్నట్లు తెలియవచ్చును.

అవర్గే చైవ లోహం తు కవర్గేఽంగారమగ్నితః ।
చవర్గే భస్మ దక్షే స్యాట్టవర్గేఽస్థి చ నైరుతే ॥24॥

తవర్గే చేష్టకా చాప్యే కపాలం చ పవర్గకే ।
యవర్గే శవకీటాది శవర్గే లోహమాదిశేత్ ॥25॥

హవర్గే రజతం తద్వదవర్గాచ్చానర్థకరానపి ।

అవర్గమైనచో తూర్పున ఇనుము వుండును. కవర్గమైనచో ఆగ్నేయమున బొగ్గు వుండును. చవర్గమైనచో దక్షిణమున భస్మము, టవర్గమైనచో నైర్రుతియందు ఎముకలు, తవర్గమైనచో పశ్చిమమున ఇటుకలు, పవర్గమైనచో వాయవ్యమున పెంకులు, యవర్గమైనచో ఉత్తరమున శవములు, కీటకములు మొదలగునవి, సవర్గమైనచో ఈశాన్యమునందు ఇనుము, హవర్గమైనచో వెండి, క్షవర్గయుక్తదిగ్భాగమున ఆ దిక్కునందే అనర్థకరములగు వస్తువులుండును.

ప్రోక్ష్యాశ్మభిః కరాపూరైరష్టాంగులమృదంతరైః ॥26॥

పాదోనం ఖాతమాపూర్య సజలైర్ముద్గరాహతైః ।
లిప్తాం సమప్లవాం తత్ర కారయిత్వా భువం గురుః ॥27॥

సామాన్యార్ఘ్యకరో యాయాన్మండపం వక్ష్యమాణకమ్ ।
తోరణద్వాః పతీనిష్ట్వా ప్రత్యగ్ద్వారేణ సంవిశేత్ ॥28॥

ఒక్కొక్క హస్తముపొడవుగల తొమ్మిది శిలాఖండము(రాళ్ళు)లను ప్రోక్షించి, వాటిని ఎనిమిదేసి అంగుళముల లోపల మట్టిలో పాతవలెను. పైన నీరుపోసి సుత్తితో కొట్టవలెను. ఆ రాళ్ళు మూడు వంతుల లోతు నేలలో దిగిన పిమ్మట, గొయ్యి పూడ్చి, అలికి, అచట భూమిని చదును చేయాలి. గురువు సామాన్యార్ఘ్యమును చేత ధరించి చెప్పబోవు మండపమువైపు వెళ్ళాలి. మండపద్వారమున ద్వారపాలకపూజచేసి, పశ్చిమద్వారము నుండి లోనికి ప్రవేశించాలి.

కుర్యాత్తత్రాఽఽత్మశుద్ధ్యాదికుండమండపసంస్కృతిమ్ ।
కలశం వర్ధనీశక్తం లోకపాలశివార్చనమ్ ॥29॥

అచట ఆత్మశుద్ధికై కుండమండపాదిసంస్కారములు చేయాలి. వర్ధన్యాది కలశములు స్థాపించి లోకపాలులను, శివుని పూజించాలి.

అగ్నేర్జ్వలనపూజాది సర్వం పూర్వవదాచరేత్ ।
యజమానాన్వితో యాయాచ్ఛిలానాం స్నానమండపమ్ ॥30॥

అగ్నిజ్వలనపూజనాదులన్నియు వెనుకటివలెనే చేయాలి. తరువాత గురువు యజమానునితో కలిసి శిలల స్నానమండపమునకు వెళ్ళాలి.

శిలాః ప్రాసాదలింగస్య పాదా ధర్మాదిసంజ్ఞకాః ।
అష్టాంగులోచ్ఛ్రితాః శస్తాశ్చతుస్రాః కరాయతాః ॥31॥

ధర్మాదిసంజ్ఞితములగు నాలుగు ప్రాసాదలింగశిలలున్నవి. వాటి ఎత్తు ఎనిమిదంగుళములున్నచో మంచిది. చతురస్రముగ ఒక హస్తము పొడవుండునట్టు ప్రస్తరశిలలను సిద్ధపరచుకొవాలి.

పాషాణానాం శిలాః కార్యా ఇష్టకానాం తదర్ధతః ।
ప్రాసాదేఽశ్మశిలాః శైల ఇష్టకా ఇష్టకామయే ॥32॥

ఇటుకల ప్రమాణము శిలాప్రమాణములో సగముండవలెను. ప్రాసాదమునకు శిలలను లేదా ఇటుకలను ఉపయోగించాలి.

అంకితా నవవజ్రాద్యైః పంకజాః పంకజాన్వితాః ।
నందా భద్రా జయా రిక్తా పూర్ణాఖ్యా పంచమీ మతా ॥33

తొమ్మిదిశిలలను లేదా ఇటుకలను వజ్రాదిచిహ్నములతో, చిహ్నితములు చేయాలి. లేదా అయిదు శిలలను కమలచిహ్నములతో చిహ్నితము చేయాలి. ఆలయనిర్మాణమును ఈ అంకితశిలలతోనే ప్రారంభించాలి. నంద–భద్ర–జయ–రిక్త–పూర్ణ అనునవి పై అయిదు శిలలు పేర్లు.

ఆసాం పద్మో మహాపద్మః శంఖోఽథ మకరస్తథా ।
సముద్రశ్చేతి పంచామీ నిధికుంభాః క్రమాదధః ॥34॥

పద్మము-మహాపద్మము-శంఖము-మకరము-సముద్రము అనునవి అయిదు నిధికుంభములు.

నందా భద్రా జయా పూర్ణా అజితా చాపరాజితా ।
విజయా మంగలాఖ్యా చ ధరణీ నవమీ శిలా ॥35॥

నంద-భద్ర-జయ-పూర్ణ-అజిత-అపరాజిత-విజయ-మంగళ-ధరణీ అనునవి తొమ్మిది శిలల పేర్లు.

సుభద్రశ్చ విభద్రశ్చ సునందః పుష్పనందకః ।
జయోఽథ విజయశ్చైవ కుంభః పూర్ణ(ర్వ)స్తథోత్తరః ॥36॥

నవానాం తు యథాసంఖ్యం నిధికుంభారి అమీ నవ ।

సుభద్ర-విభద్ర- సునంద -పుష్పనంద-జయ-విజయ-కుంభ-పూర్వ-ఉత్తరములు. ఇవి తొమ్మిది నిధికలశముల పేర్లు.

ఆసనం ప్రథమం దత్త్వాఽఽ తాడ్యోల్లిఖ్య శరాణునా ॥37॥
సర్వాసామవిశేషేణ తనుత్రేణావగుంఠనమ్ ।

వీటికి ముందు ఆసనములు సమర్పించి, తాడనలేఖనాదులు చేసిన పిదప, ఈ శిలలన్నిటినీ సామాన్య రూపమున కవచమంత్రముచే ఆచ్ఛాదనము చేయాలి.

మృద్భిర్గోమయగోమూత్రకషాయైర్గంధవారిణా ॥38॥

అస్త్రేణ హుమ్ఫడంతే మలస్నానం సమాచరేత్ ।

అస్త్రమంత్రము చివర 'హూం ఫట్' చేర్చి, దానిని ఉచ్చరించుచు, మట్టి-గోమయము-గోమూత్రము - కషాయములు గంధయుక్తజలములతో మలస్నానము చేయించాలి.

విధినా పంచగవ్యేన స్నానం పంచామృతేన చ ॥39॥

గంధతోయాంతరం కుర్యాన్నిజనామాంకితాణునా ।
ఫలరత్నసువర్ణానాం గోశృంగసలిలైస్తతః ॥40॥

చందనేన సమాలభ్య వస్త్రైరాచ్ఛాదయేచ్ఛిలామ్ ।
స్వర్ణోత్థమాసనం దత్త్వా నీత్వా యోగం ప్రదక్షిణమ్ ॥41॥

శయ్యాయాం కుశాతల్పే వా హృదయేన నివేశయేత్ ।
సంపూజ్య న్యస్య బుద్ధ్యాదిధరాంతం తత్త్వసంచయమ్ ॥42॥

త్రిఖండవ్యాపకం తత్త్వత్రయం చానుక్రమాన్న్యసేత్ ।

తరువాత పంచగవ్య-పంచామృతములతోను, గంధోదకముతోను స్నానము చేయించిన తరువాత స్వీయ నామాంకిత మంత్రముతో శిలను ఫల-రత్న-సువర్ణ-గోశృంగజలములతో స్నానింపజేసి, చందనముపూసి,

వస్త్రములతో ఆచ్ఛాదించాలి. దానికి స్వర్ణోత్థమగు ఆసనమునిచ్చి, పరిక్రమణమార్గమున యాగమండపమునకు తీసుకొనిపోయి హృదయమంత్రముతో శయ్యపై గాని, కుశాస్తరణముపై గాని పరుండబెట్టవలెను. అచట పూజించి బుద్ధి నుండి పృథివివరకు ఉన్న తత్త్వములను న్యాసము చేసి త్రిఖండవ్యాపక తత్త్వత్రయమును ఆ శిలలపై క్రమమున న్యాసము చేయాలి.

బుద్ధ్యాదౌ చిత్తపర్యంతే చింతాతన్మాత్రకావధౌ ॥43॥

తన్మాత్రాదౌ ధరాంతే చ శివవిద్యాత్మనాం స్థితిః ।
తత్త్వాని నిజమంత్రేణ తత్త్వేశాంశ్చ హృదాఽర్చయేత్ ॥44॥

స్థానేషు పుష్పమాలాదిచిహ్నితేషు యథాక్రమమ్ ।

బుద్ధి నుండి చిత్తము వరకు, చిత్తములోపల మాతృకల వరకు, తన్మాత్రలు మొదలు పృథివి వరకు, శివతత్త్వ - విద్యాతత్త్వ-ఆత్మతత్త్వములున్నవి. పుష్పమాలాది చిహ్నితస్థానములపై క్రమముగ మూడు తత్త్వములను తదీయమంత్రములతోను, తత్త్వేశులను హృదయమంత్రముతోను పూజించాలి.

ఓం హూం శివతత్త్వాయ నమః ।
ఓం హూం శివతత్త్వాధిపతయే రుద్రాయ నమః ।
ఓం హాం విద్యాతత్త్వాయ నమః ।
ఓం హాం విద్యాతత్త్వాధిపాయ విష్ణవే నమః ।

ఓం హామాత్మతత్త్వాయ నమః ॥
ఓం హామాత్మతత్త్వాధిపతయే బ్రహ్మణే నమః ॥45,46॥

'ఓం హూం శివతత్త్వాయ నమః', 'ఓం హూం శివతత్త్వాధిపతయే రుద్రాయ నమః', 'ఓం హాం విద్యాతత్త్వాయ నమః', ఓం హాం విద్యాతత్త్వాధిపాయ విష్ణవే నమః', 'ఓం హాం ఆత్మతత్త్వాయ నమః', 'ఓం హాం ఆత్మతత్త్వాధి పతయే బ్రహ్మణే నమః', అనునవి పూజోపయుక్తమంత్రములు.

క్షమాగ్నియజమానార్కాంజలవాతేందుఖాని చ ।
ప్రతితత్త్వం న్యసేదష్టౌ మూర్తీః ప్రతిశిలాం శిలామ్ ॥47॥

ప్రతితత్త్వమునందు, ప్రతిశిలయందును భూ-అగ్ని-యజమాన-సూర్య-జల-వాయు-చంద్ర-ఆకారములు అను ఎనిమిది మూర్తులను న్యాసం చేయాలి.

స(శ)ర్వం పశుపతిం చోగ్రం రుద్రం భవమథేశ్వరమ్ ।
మహాదేవం చ భీమం చ మూర్తీశాంశ్చ యథాక్రమాత్ ॥48॥

తరువాత క్రమముగ శర్వ-పశుపతి - ఉగ్ర-రుద్ర-భవ-ఈశాన-మహాదేవ-భీమమూర్తులను న్యాసం చేయాలి.

ఓం ధరామూర్తయే నమః । ఓం ధరాధిపతయే నమః ॥49॥

ఇత్యాదిమంత్రాల్లోకపాలాన్యథాసంఖ్యం నిజాణుభిః ।
వినస్య పూజయేత్కుంభాం తత్ మంత్రైర్యా నిజణుభిః ॥
ఇంద్రాదీనాం తు బీజాని వక్ష్యమాణక్రమేణ తు ॥50॥

లూం రూం శూం పూం వూం యూం మూం హూం క్షూమితి ॥51॥

ఉక్తో నవశిలాపక్షః శిలా పంచపదా తథా ।
ప్రతితత్త్వం న్యసేన్మూర్తీః సృష్ట్యా పంచ ధరాదికాః ॥52॥

'ఓం ధరామూర్తయే నమః, ఓం ధరాధిపతయే శర్వాయ నమః' ఇత్యాదులు మూర్తి, మూర్తీశ్వరుల మంత్రములు. తరువాత లోకపాలులను, వారి వారి మంత్రములతో న్యాసం చేయాలి. 'ల్రూం, రూం, య్రూం, వ్రూం, శ్రూం, ఘ్రూం, స్రూం, హ్రూం, క్ష్రూం అనునవి ఇంద్రాదిలోకపాలుర బీజములు. ఇవి నవశిలాపక్షమున చెప్పబడినవి. పంచశిలాపక్షమున ప్రత్యేక తత్త్వమయశిలను స్పృశించి వాటిపై క్రమముగ పృథివ్యాదిమూర్తుల న్యాసం చేయాలి.

బ్రహ్మా విష్ణుస్తథా రుద్రః ఈశ్వరశ్చ సదాశివః ।
ఏతే చ పంచమూర్తీశా యష్టవ్యాస్తాసు పూర్వవత్ ॥53॥

బ్రహ్మ-విష్ణు-రుద్ర-ఈశ్వర-సదాశివులు అయిదుగురు మూర్తీశులు. ఈ అయిదింటిని పైన చెప్పిన ఐదు మూర్తులందు వెనుకటి వలె పూజించాలి.

ఓం పృథ్వీమూర్తయే నమః । ఓం పృథ్వీమూర్త్యధిపతయే బ్రహ్మణే నమః ।
ఇత్యాది మంత్రాః ॥54॥

'ఓం పృథివీ మూర్తయే నమః', ఓం పృథివీ మూర్త్యధిపతయే బ్రహ్మణే నమః', ఇత్యాదులు పూజోపయుక్త మంత్రములు.

సంపూజ్య కలశాన్ పంచ క్రమేణ నిజనామభిః ।
నిరుంధీత విధానేన న్యాసో మధ్యశిలాక్రమాత్ ॥55॥

కుర్యాత్ప్రాకారమంత్రేణ భూతిదర్భైస్తిలైస్తతః ।
కుండేషు ధారికాం శక్తిం విన్యస్యాభ్యర్చ్య తర్పయేత్ ।
తత్త్వతత్త్వాధిపాన్మూర్తిమూర్తీశాంశ్చ ఘృతాదిభిః ॥56॥

అయిదు కలశములను వాటి నామమంత్రములతో పూజించి స్థాపించాలి. మధ్యశిలాక్రమమున యథావిధిగా న్యాసము చేసి, విభూతి-కుశ-తిలలతో అస్త్రమంత్రముతో ప్రాకారం ఏర్పరచాలి. కుండములందు ఆధారశక్తి న్యాస, పూజాదులు చేసి, తత్త్వ-తత్త్వాధిప-మూర్తి-మూర్తీశ్వరులకు ఘృతాదులతో తర్పణం చేయాలి.

తతో బ్రహ్మాంశశుద్ధ్యర్థం మూలాంగం బ్రహ్మభిః క్రమాత్ ॥57॥

కృత్వా శతాదిపూర్ణాంతం ప్రోక్ష్య శాంతిజలైః శిలాః ।
పూజయేచ్చ కుశైః స్పృష్ట్వా ప్రతితత్త్వమనుక్రమాత్ ॥58॥

సాన్నిధ్యమథ సంధానం కృత్వా శుద్ధం పునర్న్యసేత్ ।
ఏవం భాగత్రయే కర్మ గత్వా గత్వా సమాచరేత్ ॥59॥

తరువాత బ్రహ్మాత్మశుద్ధికొరకు మూలాంగమయిన బ్రహ్మమంత్రముతో క్రమముగ నూరు నూరు హోమములు పూర్ణాహుతి వరకు చేయాలి. హోమములు చేసిన తరువాత శాంతిజలముతో శిలలను ప్రోక్షించి పూజించాలి. కుశలతో స్పృశించి ప్రత్యేకతత్త్వమునందు సాంనిధ్యసంధానములు చేసి తరువాత శుద్ధన్యాసము చేయాలి. ఈ విధంగ క్రమముగ మూడు భాగములందు కర్మలు చేయాలి.

ఓం, ఆమ్, ఈమ్, ఆత్మతత్త్వవిద్యాతత్త్వాభ్యాం నమ ఇతి ॥60॥

సంస్పృశేద్దర్భమూలాద్యైర్బ్రహ్మాంగాదిత్రయం క్రమాత్ ।
కుర్యాత్తత్త్వానుసంధానం హ్రస్వదీర్ఘప్రయోగతః ॥61॥

ఓం హామ్, ఓం విద్యాతత్త్వశివతత్త్వాభ్యాం నమః ॥62॥

'ఓం ఆం ఈం ఆత్మతత్త్వవిద్యాతత్త్వాభ్యాం నమః' అనునది మంత్రము. కుశమూలాదులతో క్రమముగ ముగ్గురు తత్త్వేశాదులను స్పృశించి హ్రస్వదీర్ఘ ప్రయోగపూర్వకముగ తత్త్వానుసంధానం చేయాలి. అందుకు మంత్రము. 'ఓం హాం ఓం విద్యాతత్త్వశివతత్త్వాభ్యాం నమః''.

ఘృతేన మధునా పూర్ణాస్తామ్రకుంభాన్సరత్నకాన్ ।
పంచగవ్యార్ఘ్యసంసిక్తాల్లోకపాలాధిదైవతాన్ ॥63॥

పూజయిత్వా నిజైర్మంత్రైః సన్నిధౌ హోమమాచరేత్ ।
శిలానామథ సర్వాసాం సంస్మరేదధిదేవతాః ॥64॥

తరువాత ఘృతమధుపూర్ణములు, అగ్రమున పంచగవ్యాభిషిక్తములు, పంచలోకపాలకులను దేవతలుగా కలిగిన పంచకలశములను, వాటి మంత్రములచే పూజించి, వాటి సమీపమున హోమం చేయాలి. తరువాత సకల శిలాధిదేవతల ధ్యానం చేయాలి.

విద్యారూపాః కృతస్నానాం హేమవర్ణాః శిలాంబరాః ।
న్యూనాదిదోషమోషార్థం వాస్తుభూమేశ్చ శుద్ధయే ।
యజేదస్త్రేణ మూర్ధాంతమాహుతీనాం శతం శతమ్ ॥65॥

ఈ శిలాధిదేవతలు విద్యాస్వరూపులు. స్నానము పూర్తిచేసుకొనినవారు, వారి శరీరకాంతి బంగారము వలె దేదీప్యమానముగా వుండును. ఉజ్జ్వలములగు వస్త్రములు ధరించి అలంకృతులైయుందురు. న్యూనతాది దోషపరిహారమునకు,వాస్తుభూమిశుద్ధికి అస్త్రమంత్రముతో పూర్ణాహుతి వరకు నూరు నూరు హోమములు చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రతిష్ఠాంగశిలాన్యాసవిధికథనం నామ ద్వినవతితమోஉధ్యాయః ॥92॥

అగ్నిమహాపురాణంలో ప్రతిష్ఠాంగమైన శిలాన్యాసవిధి కథనమనే తొంబై రెండవ అధ్యాయం సమాప్తం.

త్రినవతితమోऽధ్యాయః - తొంబై మూడవ అధ్యాయం

వాస్తుపూజాదివిధిః - వాస్తుపూజాదివిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

తతః ప్రాసాదమాసూత్ర్య వర్తయేద్వాస్తుమండపమ్ ।
కుర్యాత్కోష్ఠచతుః షష్టిం క్షేత్రే వేదాస్రకే సమే ॥1॥

స్కందా! తరువాత ప్రాసాదమును ఆసూత్రించి వాస్తుమండలరచన చేసి, సమతల క్షేత్రమున చతురస్రమైన అరువది నాలుగు కోష్ఠములు నిర్మించాలి.

కోణేషు విన్యసేద్వంశౌ రజ్జవోऽష్టౌ వికోణగాః ।
ద్విపదాః షట్పదాస్తాస్తు వాస్తుం తత్రార్చయేద్యథా ॥2॥

కోణములందు రెండు వంశముల (వెదురుకర్రలు) విన్యాసం చేయాలి. వికోణములకు పోవునట్లుగా ఎనిమిది రజ్జువులను గుర్తించవలెను. అవి ద్విపద-షట్పదస్థానముల రూపమున విభజించబడి వుండాలి. వాటిపై వాస్తుదేవతా పూజ చేయాలి.

ఆకుంచితకరం వాస్తుముత్తానమసురాకృతిమ్ ।
స్మరేత్పూజాసు కుడ్యాదినివేశే త్వధరాననమ్ ॥3॥

ఆకుంచితకరుడు (ముడుచుకున్నచేతులుగల) అగు వాస్తుపురుషుడు వెల్లగితల పండుకొనియుండును. ఆకారము అసురసదృశముగ నుండును. పూజాసమయమున అతనిని ఆ విధంగానే స్మరించాలి. కాని గోడమొదలైనవాటికి పునాదివేయునపుడు అతడు అధోముఖుడై పండుకొనియున్నట్లు ధ్యానం చేయాలి.

జానునీ కూర్పరౌ సక్థి దిశి వాతహుతాశయోః ।
పైత్ర్యాం పాదపుటౌ రౌద్ర్యాం శిరోऽస్య హృదయేంజలిః ॥4॥

అతని మోకాళ్ళు, మోచేతులు, తొడలు వాయవ్య, ఆగ్నేయ దిక్కులవైపున వుండాలి. ఒకదానితో ఒకటి కలసియున్న పాదములు నైర్రుతి దిక్కువైపున వుండును. శిరస్సు ఈశాన్యదిక్కువైపు నుండును. చేతులు దోసిలిగా ఏర్పడి వక్షఃస్థలముపై నుండును.

అస్య దేహే సమారూఢా దేవతాః పూజితాః శుభాః ।
అష్టౌ కోణాధిపాస్తత్ర కోణార్ధేష్వష్టసు స్థితాః ॥5॥

ఆ వాస్తుపురుషుని శరీరము నాశ్రయించియున్న దేవతలను పూజించుట శుభకరము. ఎనిమిదిమంది దేవతలు కోణాధిపతులు, వారు ఎనిమిది కోణార్ధములందు వుందురు.

షట్పదాస్తు మరీచ్యాద్యా దిక్షు పూర్వాదిషు క్రమాత్ ।
మధ్యే చతుష్పదో బ్రహ్మా శేషాస్తు పదికాః స్మృతాః ॥6॥

వరుసగ పూర్వాది దిక్కులందున్న మరీచ్యాది దేవతలు ఆరేసి పదములకధిపతులు. వారి మధ్యనున్న బ్రహ్మ నాలుగు పదముల కధిపతి. మిగిలిన దేవతలు ఒక్కొక్క పదమున కధిపతులు.

సమస్తనాడీసంయోగే మహామర్మానుజం హ(ఫ)లమ్ ।
త్రిశూలం స్వస్తికం వజ్రం మహాస్వస్తికసంపుటౌ ॥7॥

త్రికటం మణిబంధం చ సువిశుద్ధం పదం తథా ।
ఇతి ద్వాదశ మర్మాణి వాస్తోర్భిత్త్యాదిషు త్యజేత్ ॥8॥

సమస్తనాడీసంయోగమునందు మహామర్మము-కమలము-ఫలము-త్రిశూలము-స్వస్తికము-వజ్రము-మహాస్వస్తికము- సంపుటము-త్రికటము-మణిబంధము-సువిశుద్ధము-పదము అనునవి పండ్రెండు మర్మస్థానములు. వాస్తుభిత్త్యాదులందు వీటినన్నిటినీ పూజించాలి.

సాజ్యమక్షతమీశాయ పర్జన్యాయాంబుజోదకమ్ ।
దదీతాథ జయంతాయ పతాకాం కుంకుమోజ్జ్వలామ్ ॥9॥

రత్నవారి మహేంద్రాయ రవౌ ధూమ్రం వితానకమ్ ।
సత్యాయ ఘృతగోధూమమాజ్యభక్తం భృశాయ చ ॥10॥

విమాంసమంతరిక్షాయ శకుంతేభ్యశ్చ పూర్వవత్ ।

రుద్రునకు ఘృతాక్షతలు, పర్జన్యునకు కమలజలములు, జయంతునకు కుంకుమరంజితమగు పతాకము, మహేంద్రునకు రత్నమిశ్రితోదకము, సూర్యునకు ధూమ్రవర్ణమగు చాందనీ, సత్యదేవతకు ఘృతయుక్తగోధుమలు, భృశునకు ముద్గాన్నము, అంతరిక్షునకు పక్షిమాంసము లేదా సక్తువులు సమర్పించాలి. వీరు తూర్పు దిక్కునకు చెందిన ఎనిమిది మంది దేవతలు.

మధుక్షీరాజ్యసంపూర్ణం ప్రదద్యాద్వహ్నయే శ్రు(స్రు)చమ్ ॥11॥

లాజాన్పూర్ణే సువర్ణాంబు వితథాయ నివేదయేత్ ।
దద్యాద్గృహక్షతే క్షౌద్రం యమరాజే పలౌదనమ్ ॥12॥

గంధం గంధర్వనాథాయ జిహ్వాం భృంగాయ పక్షిణః ।
మృగాయ యవపర్ణాని యామ్యామిత్యష్ట దేవతాః ॥13॥

అగ్నికి మధువు, పాలు, నేయి నింపిన సుక్కు సమర్పించాలి. పూషకు పేలాలు, వితథునకు సువర్ణ మిశ్రజలము, గృహక్షతునకు మధువు, యమునకు మాంసోదనము, గంధర్వనాథునకు గంధము, భృంగరాజుకు పక్షిజిహ్వ, మృగమునకు యవపర్ణములు సమర్పించాలి. ఈ ఎనమండుగురు దేవతలను దక్షిణమున పూజించాలి.

పిత్రే తిలోదకం క్షీరం వృక్షజం దంతధావనమ్ ।
దౌవారికాయ దేవాయ ప్రదద్యాద్ధేనుముద్రయా ॥14॥

సుగ్రీవాయ దిశేత్పుగాన్పుష్పదంతాయ దర్భకమ్ ।
రక్తం ప్రచేతసే పద్మమసురాయ సురాసవమ్ ॥15॥

ఘృతం గుడౌదనం శేషే రోగాయ ఘృతమండకాన్ ।
లాజాన్వా పశ్చిమాశాయాం దేవాష్టకమితీరితమ్ ॥16॥

పితృదేవతలకు తిలోదకము సమర్పించాలి. దౌవారిక దేవతకు క్షీరవృక్షదంతధావన కాష్ఠమును, ధేనుముద్రాప్రదర్శనపూర్వకముగా సమర్పించాలి. సుగ్రీవునకు పుష్పములు, పుష్పదంతునకు కుశలు, వరుణునకు ఎర్రని కమలములు, అసురునకు సురాసవములు, శేషునకు నేతితో కలిపిన అన్నము, రోగునకు ఘృతమిశ్ర మండికములు గాని లేదా లాజలను గాని సమర్పించాలి. వీరు పశ్చిమదిగ్దేవతలు.

మారుతాయ ధ్వజం పీతం నాగాయ నాగకేసరమ్ ।
ముఖ్యే భక్ష్యాణి భల్లాటే ముద్గసూపం సుసంస్కృతమ్ ॥17॥

సోమాయ పాయసం సాజ్యం శాలూకమూషయే దిశేత్ ।
లోపీమదితయే దిత్యై పురీమిత్యుత్తరాష్టకమ్ ॥18॥

మారుతునకు పచ్చనిరంగు గల ధ్వజము, నాగదేవతకు నాగకేసరము, ముఖ్యునకు భక్ష్యపదార్థము, భల్లాటునకు ముద్గసూపము, సోమునకు ఘృతమిశ్రపాయసము, చరకునకు శాలూకము, అదితికి లోపి, దితికి పూరీ సమర్పించాలి. ఈ ఎనమండుగురు ఉత్తర దిగ్దేవతలు.

మోదకాన్ బ్రహ్మణః ప్రాచ్యాం షట్పదాయ మరీచయే ।
సవిత్రే రక్తపుష్పాణి బ్రహ్మాధః కోణకోష్ఠకే ॥19॥

తదధః కోష్ఠకే దద్యాత్సావిత్ర్యై చ కుశోదకమ్ ।
దక్షిణే చందనం రక్తం షట్పదాయ వివస్వతే ॥20॥

హరిద్రౌదనమింద్రాయ రక్షోధః కోణకోష్ఠకే ।
ఇంద్రజయాయ మిశ్రాన్నమింద్రాధస్తాన్నివేదయేత్ ॥21॥

వారుణ్యాం షట్పదాసీనే మిత్రే సగుడమోదనమ్ ।
రుద్రాయ ఘృతసిద్ధాన్నం వాయుకోణాధరే పదే ॥22॥

తదధో రుద్రదాసాయ మాంసం మార్గమథోత్తరే ।
దదీత మాషనైవేద్యం షట్పదస్థే ధరాధరే ॥23॥

ఆపాయ శివకోణాధస్తద్వత్సాయ చ తత్తలే ।
క్రమాద్దద్యాద్దధి క్షీరం పూజయిత్వా విధానతః ॥24॥

చతుష్పదే నివిష్టాయ బ్రహ్మణే మధ్యదేశతః ।
పంచగవ్యాక్షతోపేతం చరుం సాజ్యం నివేదయేత్ ॥25॥

మధ్యనున్న బ్రహ్మకు, పూర్వదిక్కునందు ఆరుపదముల ఉపభోక్తయగు మరీచికి మోదకములు సమర్పించాలి. బ్రహ్మకు క్రింద ఆగ్నేయకోష్ఠమునందున్న సవితకు ఎర్రటి పుష్పములు, సవితక్రింద ఆగ్నేయ కోష్ఠమునందున్న సావిత్రికి కుశోదకములు సమర్పించాలి. బ్రహ్మకు దక్షిణమున ఆరు పదముల అధిష్ఠాత యగు వివస్వంతునకు రక్తచందనము, బ్రహ్మకు నైరృతిదిక్కున క్రింది కోష్ఠమునందున్న ఇంద్రునకు పసుపు అన్నము, ఇంద్రునికి క్రింద నైరృతి కోణమునందున్న ఇంద్రజునకు మిశ్రాన్నము, బ్రహ్మకు పశ్చిమమున ఆరుపదములందున్న మిత్రునకు గుడమిశ్రాన్నము, వాయవ్యకోణము క్రింద పదమునందున్న రుద్రునకు ఘృతపక్వాన్నము, రుద్రునికి క్రింది కోష్ఠమునందున్న రుద్రదాసునకు ఆర్ద్రమాంసము, ఉత్తరమునందున్న ఆరు పదములకు అధిపతియగు పృథ్వీధరునకు మినుములతో చేసిన నైవేద్యము, ఈశాన్యమునందు క్రింది పదమునందలి ఆపుని, దానికింకనూ క్రిందనున్న ఆపవత్సుని యథావిధిగ పూజించి పెరుగు, పాయసము సమర్పించాలి. మధ్యభాగమున నాలుగు పదములలో నున్న బ్రహ్మకు పంచగవ్యములు, అక్షతలు, ఘృతసహితమగు చరువు సమర్పించాలి.

ఈశాదివాయుపర్యంతకోణేష్వథ యథాక్రమమ్ ।
వాస్తుబాహ్యే చరక్యాద్యాశ్చతస్రః పూజయేద్యథా ॥26॥

తరువాత ఈశాన్యము మొదలు వాయవ్యదిక్కువరకు, నాలుగు విదిశలలో నున్న చరకి మొదలగు నలుగురు మాతృకలను వాస్తుబాహ్యభాగమున పూజించాలి.

చరక్యై సఘృతం మాంసం విదార్యై దధిపంకజమ్ ।
పూతనాయై పలం పిత్తం రుధిరం చ నివేదయేత్ ॥27॥

చరకికి సఘృతమాంసము, విదారికి పెరుగు, కమలములు, పూతనకు మాంసము, పిత్తము, రక్తములను సమర్పించాలి.

అస్థీని పాపరాక్షస్యై రక్తపిత్తపలాని చ ।
తతో మాషౌదనం ప్రాచ్యాం స్కందాయ వినివేదయేత్ ॥28॥

అర్యమ్ణే దక్షిణాశాయాం పూపాన్ కృసరయా యుతామ్ ।
జంభకాయ చ వారుణ్యామామిషం రుధిరాన్వితమ్ ॥29॥

పాపరాక్షసికి ఎముకలు, రక్తము, పిత్తము, మాంసముములు సమర్పించవలెను. తరువాత తూర్పున స్కందునకు మాషౌదనము, దక్షిణమున అర్యమకు కిచడి, పుష్పములు పశ్చిమదిక్కునందు జంభకునకు రక్తమాంసములను సమర్పించాలి.

ఉదీచ్యాం పిలిపిచ్ఛాయ రక్తాన్నం కుసుమాని చ ।
యజేద్వా సకలం వాస్తుం కుశదధ్యక్షతైర్జలైః ॥30।

ఉత్తర దిక్కున పిలిపిచ్చకు రక్తవర్ణాన్నము, పుష్పములు సమర్పించవలెను.లేదా సకల వాస్తుమండపమును కుశ–దధ్యక్షత– జలములతో పూజించాలి.

గృహే చ నగరాదౌ చ ఏకాశీతిపదైర్యజేత్ ।
త్రిపదాః రజ్జవః కార్యాః షట్పదాశ్చ వికోణకే ॥31॥

ఈశాద్యాః పాదికాస్తస్మిన్నాగాద్యాశ్చ ద్వికోష్ఠగాః ।
షట్పదస్థా మరీచా(చ్యా)ద్యా బ్రహ్మా నవపదః స్మృతః ॥32॥

గృహ, నగరాదులలో ఎనబది ఒక పదములతో కూడిన వాస్తుమండలమును పూజించాలి. ఈ వాస్తు మండలమునందు త్రిపద, షట్పద రజ్జువులను వెనుకటివలె నిర్మించవలెను. దానియందు ఈశాదిదేవతలు పాదికులని చెప్పబడుదురు. 'ఆప' మొదలగునవి రెండేసి పదములపై నుండును. మరీచాది దేవతలు ఆరు పదములందు, బ్రహ్మ తొమ్మిది పదములందు వుందురు.

నగరగ్రామఖేటాదౌ వాస్తుః శతపదోఽపి వా ।
వంశద్వయం కోణగతం దుర్జయం దుర్ధరం సదా ॥33॥

నగర–గ్రామ–ఖేటాదులందు శతపదవాస్తువిధానము చెప్పబడినది. వాటిలో రెండు వంశములు కోణగతములు. అవి సర్వదా దుర్జయములు, దుర్ధరములని చెప్పబడినవి.

యథా దేవాలయే న్యాసస్తథా శతపదే హితః ।
గ్రహాః స్కందాదయస్తత్ర విజ్ఞేయాశ్చైవ షట్పదాః ॥34॥

శతపదవాస్తుమండలమునందు గూడ దేవాలయమునందువలెనే న్యాసముండును. అందు స్కందాదులు షట్ పదాధిష్ఠాతలు.

చరక్యాద్యా భూతపదా రజ్జువంశాది పూర్వవత్ ।
దేశసంస్థాపనే వాస్తు చతుస్త్రింశచ్ఛతం భవేత్ ॥35॥

చరకి మొదలగువారు ఐదేసి పదములను అధిష్ఠించి యుందురు. రజ్జు వంశాదులను వెనుకటివలె చేయవలెను. దేశ–రాష్ట్ర–స్థాపనకొరకు వాస్తుమండలమున మూడు వేల నాలుగు వందల పదములుండును.

చతుఃషష్టిపదో బ్రహ్మా మరీచ్యాద్యాశ్చ దేవతాః ।
చతుష్పంచాశత్పదికా ఆపాద్యష్టౌ రసాగ్నిభిః ॥36॥

మధ్యలో నుండు బ్రహ్మ అరువది నాలుగు పదములకు అధిపతి. మరీచి మొదలగు దేవతల అధికారమున ఏబది నాలుగు చొప్పున పదములుండును. ఆప మొదలగు ఎనిమిది మంది దేవతలకు ముప్పదియారు చొప్పున స్థానములుండును.

ఈశానాద్యా నవపదాః స్కందాద్యా శతికాః స్మృతాః ।
చరక్యాద్యాస్తద్వదేవ రజ్జువంశాది పూర్వవత్ ॥37॥

ఈశానుడు మొదలగువారు తొమ్మిదేసి పదములకు, స్కందాదులు వందేసి పదములకు అధిపతులు. చరకి మొదలగువారి పదములు కూడా తదనుసారముగానే వుండును. రజ్జువంశాది కల్పన వెనుకటివలెనే చేయాలి.

జ్ఞేయో వింశసహస్రైస్తు వాస్తుమండలగః పదైః ।
న్యాసో నవగుణస్తత్ర కర్తవ్యో దేశవాస్తువత్ ॥38॥

వాస్తుదేవపూజ ఇరువదివేల పదముల వాస్తుమండలము మీద కూడ చేయవచ్చును. దానియందు దేశవాస్తువునందువలె తొమ్మిది రెట్లు న్యాసం చేయాలి.

పంచవింశత్పదా(దో) వాస్తుర్వైతాలాఖ్యశ్చితౌ స్మృతః ।
అన్యో నవపదో వాస్తుః షోడశాంఘ్రిస్తథాఽపరః ॥39॥

చితాస్థాపనసమయమున ఇరువదియైదు పదముల వాస్తుమండలము విధించబడినది. దానికి 'వైతాల'మని పేరు. తొమ్మిది పదములు లేదా పదునారు పదముల మండలములు గూడా వుండవచ్చును.

షడస్రత్ర్యస్ర వృత్తాదేర్మధ్యే స్యాచ్చతురస్రకమ్ ।
ఖాతే వాస్తుసమం పృష్ఠే న్యాసే బ్రహ్మశిలాత్మకే ॥40॥

శావాకస్య నివేశే చ మూర్తిసంస్థాపనే తథా ।
పాయసేన తు నైవేద్యం సర్వేషాం వా ప్రదాపయేత్ ॥41॥

షట్కోణ-త్రికోణ-వృత్తాది మధ్యమున చతురస్రవాస్తుమండలము గూడా విహితమై యున్నది. ఈ వాస్తు పునాదులు మొదలగువాటికై త్రవ్వు గోతులకు ఉపయోగపడును. బ్రహ్మశిలాత్మక పృష్ఠన్యాసమునందును, శావాకని వేశమునందును, మూర్తిస్థాపనమునందును కూడా వాస్తువు ఉపయోగపడును. వాస్తుమండలము నందుండు సమస్త దేవతలకు క్షీరాన్నము, నైవేద్యము చేయాలి.

ఉక్తానుక్తే తు వై వాస్తుః పంచహస్తప్రమాణతః ।
గృహప్రాసాదమానేన వాస్తుః శ్రేష్ఠస్తు సర్వదా ॥42॥

ఉక్తానుక్తములగు సకల కార్యములందును, సాధారణముగా ఐదు హస్తముల వెడల్పు, పొడవుగల వాస్తు మండలమును నిర్మించవలెను. గృహప్రాసాదమానానుసారముగ నిర్మించిన వాస్తుమండలమే సర్వదా శ్రేష్ఠమని చెప్పబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వాస్తుపూజాదికథనం నామ త్రినవతితమోఽధ్యాయః ॥93॥

అగ్నిమహాపురాణంలో వాస్తుపూజాదివిధి అను తొంబై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్నవతితమోఽధ్యాయః - తొంబై నాల్గవ అధ్యాయం

శిలావిన్యాసవిధిః - శిలావిన్యాసవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

ఈశాదిషు చరక్యాద్యాః పూర్వవత్పూజయేద్బహిః ।
ఆహుతిత్రితయం దద్యాత్ప్రతిదేవమనుక్రమాత్ ॥1॥

స్కందా! వాస్తుమండలమునకు వెలుపల, ఈశాన్యదిక్కునందు వెనుకటివలె చ్యకి మొదలగు దేవతలను పూజించాలి. ఒక్కొక్క దేవతకు మూడేసి హోమములు క్రమముగ చేయాలి.

దత్త్వా భూతబలిం లగ్నే శిలాన్యాసమనుక్రమాత్ ।
మధ్యసూత్రే న్యసేచ్ఛక్తిం కుంభం జాన్వంతముత్తమమ్ ॥2॥

నిర్ణయించబడిన లగ్నమునందు భూతబలి ఇచ్చి శిలాన్యాసమునారంభించాలి. ఖాతమధ్యభాగమున ఆధారశక్తిని న్యాసం చేయాలి. అచట అనంతుని మంత్రముచే నభిమంత్రించిన ఉత్తమకలశమును స్థాపించాలి.

నకారారూఢమూలేన కుంభేఽస్మిన్ధారయేచ్ఛిలామ్ ।
కుంభానష్టౌ సుభద్రాదీన్ దిక్షు పూర్వాదిషు క్రమాత్ ॥3॥

'నం పృథివ్యై నమః' అను మంత్రముతో కలశముపై పృథివీస్వరూపమగు శిలను వుంచాలి. దానికి పూర్వాది దిక్కులందు క్రమముగ సుభద్రము మొదలగు ఎనిమిది కలశములను స్థాపించాలి.

లోకపాలాణుభిర్న్యస్య శ్వభ్రేషు న్యస్తశక్తిషు ।
శిలాస్తేష్వథ నందాద్యాః క్రమేణ వినివేశయేత్ ॥4॥

మొదట వాటికోసం గోతులు త్రవ్వి, వాటిలో ఆధారశక్తి న్యాసము చేసిన తరువాత ఇంద్రాది లోకపాలుల మంత్రములతో కలశములను స్థాపించి ఆ తరువాత కలశములపై నందాది శిలలను వుంచాలి.

శంబరైర్మూర్తినాథానాం యథా స్యుర్భిత్తిమధ్యతః ।
తాసు ధర్మాదికానష్టౌ కోణాత్కోణం విభాగశః ॥5॥

ఆ శిలలు తత్త్వమూర్త్యధిదేవతావస్త్రములతో కూడి యుండాలి. గోడలపై మూర్తులను, అస్త్రాదుల చిహ్నములనుంచినట్లు, శిలలకు దిగ్విదిక్కులను చక్కగా విభజించి, ధర్మాది దేవతాష్టకమును స్థాపించవలెను.

సుభద్రాదిషు నందాద్యాశ్చతస్రోఽగ్న్యాదికోణగాః ।
అజితాద్యాశ్చ పూర్వాదిజయాదిష్వథ విన్యసేత్ ॥6॥

సుభద్ర మొదలగు నాలుగు కలశములపై నందాది శిలాచతుష్టయమును నాలుగు కోణములందు స్థాపించాలి. తరువాత జయాదికలశచతుష్టయముపై అజితాది శిలాచతుష్టయమును పూర్వాది దిక్చతుష్టయమున స్థాపించాలి.

బ్రహ్మాణం చోపరి న్యస్య వ్యాపకం చ మహేశ్వరమ్ ।
చింతయేదేష చాఽఽత్మానం వ్యోమప్రాసాదమధ్యగమ్ ॥7॥

వాటి అన్నింటిపైనను బ్రహ్మను, వ్యాపకుడగు మహేశ్వరుని స్థాపించి, ఆకాశ మందిరమధ్యమునగల ఆత్మను భావించాలి.

బలిం దత్త్వా జపేదస్త్రం విఘ్నదోషనివారణమ్ ।
శిలాపంచకపక్షేఽపి మనాగుద్దిశ్యతే యథా ॥8॥

ఈ అన్నింటికిని బలి సమర్పించి, విఘ్నదోషనివారణమునకు అస్త్రమంత్రమును జపించవలెను. పంచ శిలాపక్షమున గూడా ఇదే విధంగా అస్త్రమంత్రమునుపయోగించాలి.

మధ్యే పూర్ణశిలాన్యాసః సుభద్రకలశేఽర్ధతః ।
పద్మాదిషు చ నందాద్యాః కోణేష్వగ్న్యాదిషు క్రమాత్ ॥9॥

మధ్యాభావే చతస్రోఽపి మాతృవద్భావసంమతాః ।

మధ్యభాగమున సుభద్ర కలశముపై పూర్ణయను శిలను స్థాపించి, ఆగ్నేయాది దిక్కులందు క్రమముగ పద్మాది కలశములపై నందాది శిలలను స్థాపించాలి. మధ్యశిలలేని పక్షమున నాలుగు శిలలనే మాతృభావముతో పూజించాలి.

ఓం పూర్ణే త్వం మహావిద్యే సర్వసందేహలక్షణే ॥10॥

సర్వ(ర్వం) సంపూర్ణమేవాత్ర కురుష్వాంగిరసః సుతే ।

ఈ శిలలనైదింటిని ఈ విధంగా ప్రార్థించాలి – 'ఓం మహావిద్యాస్వరూపిణివైన ఓ పూర్ణా! నీవు అంగిరోఋషి పుత్రికవు. నీవు సందోహస్వరూపిణివి. ఈ ప్రతిష్ఠాకర్మయందు అంతయు చక్కగా పూర్ణమగునట్లు చేయుము.

ఓం నందే త్వం నందినీ పుంసాం త్వామత్ర స్థాపయామ్యహమ్ ॥11॥

ప్రాసాదే తిష్ఠ సంతృప్తా యావచ్చంద్రార్కతారకమ్ ।
ఆయుః కామం శ్రియం నందే దేహి వాశిష్ఠి దేహినామ్ ॥12॥

అస్మిన్రక్షా సదా కార్యా ప్రాసాదే యత్నతస్త్వయా ।

'ఓం నందా! నీవు సమస్త పురుషులను ఆనందింపచేయుదానవు. నిన్ను ఇచట స్థాపించుచున్నాను. అకాశమునందు సూర్యచంద్ర నక్షత్రాదులు ప్రకాశించుచున్నంతకాలము నీవు పూర్తిగా సంతృప్తురాలవై ఈ ప్రాసాదమున స్థిరముగా నుండుము. వసిష్ఠనందినివైన ఓ నందా! నీవు ప్రాణులకు ఆయువును, సంపూర్ణమనోరథములను సంపదను ప్రసాదించుము. నీవీ ప్రాసాదము నందు స్థిరముగా వుండి ప్రయత్నపూర్వకముగా దీనిని రక్షించుము.

ఓం భద్రే త్వం సర్వదా భద్రం లోకానాం కురు కాశ్యపి ॥13॥

ఆయుర్దా కామదా దేవి శ్రీప్రదా చ సదా భవ ।

ఓ భద్రా! కశ్యపనందినివైన నీవు సమస్తలోకమును సర్వాదా కల్యాణము చేయుము. దేవీ! నీవు సర్వదా మాకు ఆయుష్షును, కోరికలను, సంపదలను అనుగ్రహించుచుండుము.

ఓం జయేఽత్ర సర్వదా దేవి శ్రీదాఽఽయుర్దా సదా భవ ॥14॥

ఓం జయేఽత్ర సర్వదా దేవి తిష్ఠ త్వం స్థాపితా మమ ।
నిత్యం జయాయ భూత్యై చ స్వామినో భవ భార్గవి ॥15॥

ఓ జయా! దేవీ! నీవు నిరంతరము మాకు లక్ష్మిని, ఆయువును ఇచ్చుచుండుము. భృగుపుత్రియైన జయా! ఇచట స్థాపితురాలవై ఇచటనే వుండి, ఈ గృహస్వామినైన నాకు నిత్యము విజయైశ్వర్యాదుల నిమ్ము.

ఓం రిక్తేఽతిరిక్తదోషఘ్నే సిద్ధిముక్తిప్రదే శుభే ।
సర్వదా సర్వదేశస్థే తిష్ఠాస్మిన్నీశరూపిణి ॥16॥

ఓ రిక్తా! నీవు అతిరిక్తదోషములను నశింపజేయుదానవు. సిద్ధిమోక్షదాయినివి అగుము. ఓ మంగళదాయినీ! సంపూర్ణ దేశకాలములందు నివశించుదాన! ఈశరూపిణివై నీవు సర్వదా ఈ ప్రాసాదమున వుండుము.

గగనాయతనం ధ్యాత్వా తత్ర తత్త్వత్రయం న్యసేత్ ।
ప్రాయశ్చిత్తం తతో హుత్వా విధినా విసృజేన్మఖమ్ ॥17॥

ఈ విధంగా ప్రార్థించి ఆకాశరూపమగు గృహమును ధ్యానించి, దానియందు మూడు తత్త్వములను న్యాసము చేయాలి. యథావిధిగ ప్రాయశ్చిత్త హెూమం చేసి యజ్ఞసమాప్తి చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శిలావిన్యాసవిధికథనం నామ చతుర్నవతితమోఽధ్యాయః ॥94॥

అగ్నిమహాపురాణంలో శిలావిన్యాసవిధి కథనమనే తొంబై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచనవతితమోఽధ్యాయః - తొంబై అయిదవ అధ్యాయం

ప్రతిష్ఠాకాలసామగ్ర్యాదివిధిః - ప్రతిష్ఠాకాలసామగ్ర్యాదివిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే లింగప్రతిష్ఠాం చ ప్రాసాదే భుక్తిముక్తిదామ్ ।
తాం చరేత్సర్వదా ముక్తౌ భుక్తౌ దేవదినే సతి ॥1॥

ఇపుడు భుక్తి ముక్తి ప్రదాయకమగు దేవాలయమునందు చేయు లింగస్థాపనవిధానమును చెప్పెదను. ముక్తికొరకు చేయు లింగప్రతిష్ఠ ఎపుడైనను చేయవచ్చును. భోగసిద్ధికై చేయు లింగప్రతిష్ఠ ఉత్తరాయణము నందు చేయాలి.

వినా చైత్రేణ మాఘాదౌ ప్రతిష్ఠామాసపంచకే ।
గురుశుక్రోదయే కార్యా ప్రథమే కరణత్రయే ॥2॥

మాఘాది మాసపంచకములో, చైత్రమును విడిచి, గురుశుక్రులు ఉదయించినపుడు మొదటి మూడు కరణములందు దేవతాప్రతిష్ఠ చేయాలి.

శుక్లపక్షే విశేషేణ కృష్ణేఽప్యాపంచమం దినమ్ ।
చతుర్థీం నవమీం షష్ఠీం వర్జయిత్వా చతుర్దశీమ్ ॥3॥

శోభనాస్తిథయః శేషాః క్రూరవారవివర్జితాః ।

రెండు పక్షములందును పంచమి వరకు వున్న తిథులు ప్రతిష్ఠకు శుభకరమైనవి. చతుర్థి- నవమి-షష్ఠి-చతుర్దశి విడిచి మిగిలిన తిథులు, క్రూరమైన వారములు కానిచో ఉత్తమమైనవి.

శతభిషా ధనిష్ఠాఽఽర్ద్రా అనురాధోత్తరాత్రయమ్ ॥4॥

రోహిణీ శ్రవణశ్చేతి స్థిరారంభే మహోదయాః ।

శతభిష-ధనిష్ఠా-ఆర్ద్రా-అనూరాధా- ఉత్తరాత్రయం - రోహిణీ, శ్రవణ నక్షత్రములు స్థిరప్రతిష్ఠా ప్రారంభమునకు ఉత్తమములు.

లగ్నం చ కుంభసింహాలితులాస్త్రీవృషధన్వినామ్ ॥5॥

శస్తో జీవో నవర్క్షేషు సప్తస్థానేషు సర్వదా ।

కుంభ-సింహ-వృశ్చిక-కన్యా-వృషభలగ్నములు శ్రేష్ఠములు. గురుడు నవమ-సప్తమస్థానములందున్న శుభదాయకము.

బుధః షడష్టదిక్సప్తతుర్యేషు విసర్తుం సితః ॥6॥

సప్తర్తుత్రిదశాదిస్థః శశాంకో బలదః సదా ।

బుధుడు షష్ఠ-అష్టమ-దశమి - సప్త-చతుర్థ స్థానములందున్నచో శుభము. షష్ఠము తప్ప పై స్థానములలో శుక్రుడున్న శుభము. తృతీయ-సప్తమ-షష్ఠ-దశమ స్థానములందు చంద్రుడు సర్వదా బలదాయకుడు.

రవిర్దశత్రిషట్‌సంస్థో రాహుస్త్రిదశషడ్గతః ॥7॥

షట్‌త్రిస్థానగతాః శస్తా మందాంగారకకేతవః ।
శుభాః క్రూరాశ్చ పాపాశ్చ సర్వ ఏకాదశస్థితాః ॥8॥

సూర్యుడు దశమ-తృతీయ-షష్ఠములందున్నచో శుభఫలమునిచ్చును. తృతీయ-షష్ఠ-సప్తములందు రాహువు శుభకారకుడు. శని-కుజ కేతువులు షష్ఠ-తృతీయ స్థానములందున్న శుభము. క్రూర, పాపగ్రహములు. ఏకాదశములోనున్నచో శుభకరములు.

ఏషాం దృష్టిర్మనౌ పూర్ణా త్వార్ధికీ గ్రహభూతయోః ।
పాదికీ రామదిక్‌స్థానే చతురష్టౌ పాదవర్జితా ॥9॥

పాదన్యూనచతుర్నాడీభోగః స్యాన్మీనమేషయోః ।
వృషకుంభౌ చ భుంజాతే చతస్రః పాదవర్జితాః ॥10॥

మకారో మిథునం పంచ చాపాలిహరికర్కటాః ।
పాదోనాః షట్‌తులాకన్యే ఘటికాః సార్ధపంచ చ ॥11॥

సమస్త గ్రహముల దృష్టి సప్తమమున పూర్ణముగా నుండును. పంచమ-నవమ స్థానములందు అర్ధదృష్టి, తృతీయ-దశమ దృష్టి పాదదృష్టి. అష్టమస్థానము నందలి దృష్టి ప్రతిపాదదృష్టి. మీన మేష, వృష, కుంభరాశుల భోగము మూడు ముప్పావు ఘడియలు. మకర మిథునముల భోగము ఐదు ఘడియలు. ధనుస్సు-వృశ్చికము-సింహము-కర్కటకముల భోగము ఆరునాడులు. తులా కన్యారాశుల భోగము అయిదన్నర నాడులు.

కేసరీవృషభః కుంభః స్థిరాః స్యుః సిద్ధిదాయకాః ।
చరా ధనుస్తులామేషా ద్విస్వభావాస్తృతీయకాః ॥12॥

స్థిరలగ్నములైన సింహ, వృషభ, కుంభములు సిద్ధిదాయకములు. ధనుస్సు-తులా-మేషములు చరరాశులు. మూడవ సంఖ్యగల (మిథున కన్యలు) రాశులు ఉభయ స్వభావులు.

కర్కటో మకరోఽలిశ్చ ప్రవ్రజ్యాకార్యనాశకాః ।
శుభః శుభగ్రహైర్దృష్టః శస్తో లగ్నః శుభాశ్రితః ॥13॥

గురుశుక్రబుధైర్యుక్తో లగ్నో దద్యాద్బలాయుషీ ।
రాజ్యం శౌర్యం బలం పుత్రాన్యశో ధర్మాదికం బహు ॥14॥

కర్కట-మకర-వృశ్చికములు సంన్యాసమునకు అనర్హములు. శుభగ్రహదృష్టిగల లగ్నము శుభము. శుభగ్రహమున్న లగ్నము శ్రేష్ఠము. లగ్నమునందు గురు-శుక్ర-బుధులున్నచో ధన-జయ-రాజ్య-శౌర్య-బల-పుత్ర-యశో-ధర్మాదులను అధికముగా నిచ్చును.

ప్రథమః సప్తమస్తుర్యో దశమః కేంద్ర ఉచ్యతే ।
గురుశుక్రబుధాస్తత్ర సర్వసిద్ధిప్రదాయకాః ॥15॥

ప్రథమ-చతుర్థ-సప్తమ-దశమములకు కేంద్రస్థానములనిపేరు. కేంద్రస్థానములందున్న గురు-శుక్ర-బుధులు సంపూర్ణ శుభఫలముల నిత్తురు.

త్ర్యేకాదశచతుర్థస్థా లగ్నాత్పాపగ్రహాః శుభాః ।
అతోఽన్యేఽమీ చ కర్మార్థం యోజ్యాస్తిథ్యాదయో బుధైః ॥16॥

తృతీయ-ఏకాదశ-చతుర్థస్థానములందు పాపగ్రహములున్నచో శుభఫలము నిత్తురు. అందువలన వీటిని ఇతర శుభగ్రహములను, ఇతర శుభతిథులను ప్రతిష్ఠాకర్మ విషయమున విద్వాంసులు వినియోగించుకొనవచ్చును.

ధామ్నః పంచగుణాం భూమిం త్యక్త్వా వా ధామసంమితామ్ ।
హస్తాద్ద్వాదశసోపానాత్కుర్యాన్మండపమగ్రతః ॥17॥

ఆలయము ఎదుట ఆలయముకంటె పదిరెట్లు లేదా దానితో సమానమైన లేదా మెట్టు నుండి పదిహస్తముల దూరము భూమిని విడిచి మండపనిర్మాణం చేయాలి.

చతురస్రం చతుర్ద్వారం స్నానార్థం తు తదర్ధతః ।
ఏకాస్యం చతురాస్యం వా రౌద్ర్యాం ప్రాచ్యుత్తరేఽథ వా ॥18॥

మండపము చతురస్రమై నాలుగు ద్వారములు కలగి, దానిలో సగము భూమిలో స్నానమంటపమునకు వదిలి నిర్మించాలి. దానికి ఒకటి లేదా నాలుగు ద్వారము లుండాలి. స్నానమంటపము ఈశాన్యమున గాని, తూర్పున గాని, ఉత్తరమున గాని వుండాలి.

హాస్తికో దశహస్తో వై మండపోఽర్కకరోఽథ వా ।
ద్విహస్తోత్తరయా వృద్ధ్యా శేషం స్యాన్మండపాష్టకమ్ ॥19॥

మొదటి మండపప్రమాణము ఎనిమిది హస్తములు, పది హస్తములు, లేదా పండ్రెండు హస్తములుండాలి. మిగలిన ఎనిమిది మంటపములు రెండేసి హస్తములు పెంచి నిర్మించాలి.

వేదీ చతుష్కరా మధ్యే కోణస్తంభేన సంయుతా ।
వేదీ పాదాంతరం త్యక్త్వా కుండాని నవపంచ వా ॥20॥

మధ్య మండలమునందు నాలుగు హస్తముల వేదిని నిర్మించాలి. దాని నాలుగు కోణములందును నాలుగు స్తంభములుండాలి. వేది పాదముల మధ్యస్థ(ల)మును విడిచి కుండములను నిర్మించాలి. ఇవి తొమ్మిది లేదా ఐదు వుండాలి.

ఏకం వా శివకాష్ఠాయాం ప్రాచ్యాం వా తద్గురోః పరమ్ ।
ముష్టిమాత్రం శతార్ధే స్యాచ్ఛతే చారత్నిమాత్రకమ్ ॥21॥

హస్తం సహస్రహోమే స్యాన్నియుతే తు ద్విహస్తికమ్ ।
లక్షే చతుష్కరం కుండం కోటిహోమేఽష్టహస్తకమ్ ॥22॥

ఈశాన్యము నందు గాని, తూర్పునందు గాని ఒకే కుండమును నిర్మించాలి. అది గురుస్థానము. ఏబది హోమములు చేయు కుండప్రమాణము పిడికిలి అంత వుండాలి. నూరు హోమములైనచో జానెడు, వేయి హోమములు చేయవలసివున్నచో ఒక హస్తము, పదివేల హోమములైనచో రెట్టింపు వుండాలి. లక్షహోమములకు నాలుగు హస్తములు, ఒకకోటి హోమములకు ఎనిమిది హస్తములు వుండాలి.

భగాభమగ్నౌ ఖండేందు దక్షే త్ర్యస్రం చ నైరుతే ।
షడస్రం వాయవే పద్మం సౌమ్యే చాష్టాస్రకం శివే ॥23॥

కుండమును ఆగ్నేయమునందు భగాకారముగను, దక్షిణమున అర్ధచంద్రాకారముగను, నైరృతి యందు త్రికోణాకారముగను, వాయవ్యమున షట్కోణముగను, ఉత్తరమున కమలాకారముగను, ఈశాన్యమున అష్టకోణముగను నిర్మించాలి.

తిర్యక్పాతసమం ఖాతమూర్ధ్వం మేఖలయా సహ ।
తద్బహిర్మేఖలాస్తిస్రో వేదవహ్నియమాంగులైః ॥24॥

కుండము అన్నివైపులా సమముగను, పల్లముగను ఉండాలి. పైన మేఖలలు నిర్మించాలి. బయట వరుసగ నాలుగు, మూడు, రెండు అంగుళముల వెడల్పుగల మేఖలలు నిర్మించాలి.

అంగులైః షడ్భిరేకా వా కుండాకారాస్తు మేఖలాః ।
తాసాముపరి యోనిః స్యాన్మధ్యేఽశ్వత్థదలాకృతిః ॥25॥

మేఖలలు కుండాకారముతో సమానాకారములై వుండాలి. వాటిపై మధ్యభాగమున రావియాకు ఆకారముగల యోని యుండాలి.

ఉచ్ఛ్రాయేణాంగులం తస్మాద్విస్తారేణాంగులాష్టకమ్ ।
దైర్ఘ్యం కుండార్ధమానేన కుండకంఠసమోఽధరః ॥26॥

దాని ఎత్తు ఒక అంగుళము, వెడల్పు ఎనిమిది అంగుళములు వుండాలి. పొడవు కుండార్ధముతో సమానముగా వుండాలి. యోని మధ్యభాగము కుండకంఠమువలె నుండవలెను.

పూర్వాగ్నియామ్యకుండానాం యోనిః స్యాదుత్తరాననా ।
పూర్వాననా తు శేషాణామైశాన్యేఽన్యతరా తయోః ॥27॥

పూర్వ-ఆగ్నేయ-దక్షిణములందు కుండముల యోని ఉత్తరాభిముఖముగ నుండవలెను. ఇతర దిక్కులందున్న కుండముల యోని పూర్వాభిముఖముగ నుండవలెను. ఈశాన్యకుండయోని ఉత్తరాభిముఖముగా గాని, పూర్వాభిముఖముగా గాని వుండవలెను.

కుండానాం యశ్చతుర్వింశో భాగః సోఽంగుల ఇత్యతః ।
ప్లక్షోదుంబరకాశ్వత్థవటజాస్తోరణాః క్రమాత్ ॥28॥

కుండములో ఇరువది నాలుగువ భాగము అంగుళము. తదనుసారము విభజించి మేఖలా-కంఠ-నాభులను నిర్ణయించాలి. మండపపు పూర్వాదిదిక్కులందుండు ద్వారములు వరుసగ ప్లక్ష-ఉదుంబర-అశ్వత్థ- వటదారువులతో నిర్మింపచేయాలి.

శాంతిభూతిబలారోగ్యపూర్వాద్యా నామతః క్రమాత్ ।
పంచషట్సప్తహస్తాని హస్తఖాతస్థితాని చ ॥29॥

తదర్ధవిస్తారణి స్యుర్యుతాన్యామ్రదలాదిభిః ।

పూర్వాది దిక్కులందుండు ద్వారముల పేర్లు వరుసగ - శాంతి, భూతి, బల, ఆరోగ్యములు. ద్వారముల ఎత్తు ఐదు, ఆరు లేదా ఏడు హస్తములుండాలి. వాటిని హస్తములోతు త్రవ్విన గోతులలో పూడ్చవలెను. వాటి విస్తారము ఎత్తులో సగముండాలి. వాటిని మామిడి ఆకులతో అలంకరించాలి.

ఇంద్రాయుధోపమా రక్తా కృష్ణా ధూమ్రా శశిప్రభా ॥30॥

శుకాభా హేమవర్ణా చ పతాకా స్ఫాటికోపమా ।

మండప పూర్వాది దిక్కులందు వరుసగా ఇంద్రాయుధమువలె అనేక వర్ణములు గల పతాకమును, రక్త-కృష్ణ- ధూసర-శ్వేత-హరిత-సువర్ణవర్ణ-స్ఫటికవర్ణపతాకలను ఎగురవేయాలి.

పూర్వాదితోఽబ్జజే రక్తా నీలాఽనంతస్య నైరుతే ॥31॥

ఈశాన్యమునందు, పూర్వమధ్యమునందు బ్రహ్మకై రక్తవర్ణ పతాకమును, నైరృతి-పశ్చిమ మధ్యభాగమునందు అనంతునికి నీలవర్ణపతాకమును ఎగురవేయాలి.

పంచహస్తాస్తదర్ధాశ్చ ధ్వజా దీర్ఘాశ్చ విస్తరాః ।
హస్తప్రదేశితా దండా ధ్వజానాం పంచహస్తకాః ॥32॥

ధ్వజపతాకలు ఐదు హస్తముల పొడవు, దానిలో సగము వెడల్పు వుండాలి. ధ్వజదండము ఎత్తు అయిదు హస్తములుండాలి. దండములావు రెండు చేతులతో పట్టు కొనుటకు వీలగునట్లు వుండాలి.

వల్మీకాద్దంతిదంతాగ్రాత్తథా వృషభశృంగతః ।
పద్మఖండాద్వరాహాచ్చ గోష్ఠాదపి చతుష్పథాత్ ॥33॥

మృత్తికా ద్వాదశ గ్రాహ్యా వైకుంఠేఽష్టౌ పినాకినీ ।

పర్వతశిఖరము-రాజద్వారము - నదీతీరము - అశ్వశాల హస్తిశాలల యందలి మట్టిని - పుట్టమట్టిని - ఏనుగు దంతములతో పెకలించిన మట్టిని, ఎద్దుకొమ్ములతో పెకలించిన మట్టిని, వరాహము పెకలించిన

మట్టిని, తామరవేళ్ళమట్టిని, ఆవులమందయందలి మట్టిని, చతుష్పథమునందలి మట్టిని మొత్తము పం్రెండు విధముల మట్టిని సం్రగహించవలెను. విష్ణుస్థాపనమునకు పం్రెండు విధముల మట్టిని, శివస్థాపనమునకు ఎనిమిది విధములైన మట్టిని ఉపయోగించాలి.

న్యగ్రోధోదుంబరాశ్వత్థచూతజంబూత్వగుద్భవమ్ ॥34॥

కషాయపంచకం గ్రాహ్యమార్తవం చ ఫలాష్టకమ్ ।

న్యగ్రోధ–ఉదుంబర–అశ్వత్థ–చూత–జంబూవృక్షముల బెరడు నుండి తీసిన ఐదు కషాయములు, ఎనిమిది విధములైన ఋతుఫలములను సం్రగహించాలి.

తీర్థాంభాంసి సుగంధీని తథా సర్వౌషధీజలమ్ ॥35॥

శస్తం పుష్పఫలం వక్ష్యే రత్నగోశృంగవారి చ ।
స్నానాయాపహరేత్పంచ పంచగవ్యామృతం తథా ॥36॥

తీర్థజలము, సుగంధజలము, సర్వౌషధిజలము, సస్యపుష్పమి్రశిత జలము, స్వర్ణమి్రశితజలము, రత్నమి్రశిత జలము, గోశృంగస్పర్శయుక్తజలములను, పంచగవ్యమును, పంచామృతమును వీటినన్నిటిని దేవతాస్నానమునకై సిద్ధము చేసుకొనవలెను.

పిష్టనిర్మితవస్త్రాది ద్రవ్యం నిర్మజ్జనాయ చ ।
సహస్రసుషిరం కుంభం మండలాయ చ రోచనా ॥37॥

విఘ్నము కలిగించువారిని భయపెట్టుటకు పిండితో లేదా వస్త్రముతో చేసిన వజ్రాద్యాయుధములను సిద్ధము చేసుకోవలెను. సహస్ర ఛిద్రములున్న కలశమును, మంగళార్థమై గోరోచనమును సిద్ధము చేసుకొనవలెను.

శతమోషధిమూలానాం విజయా లక్ష్మణా బలా ।
గుడూచ్యతిబలా పాఠా సహదేవా శతావరీ ॥38॥

ఋద్ధిః సువర్చలా వృద్ధిః స్నానే ప్రోక్తా పృథక్పృథక్ ।

స్నానార్థం వంద విధములైన ఓషధుల మూలములు, విజయా–లక్ష్మణా–బలా–గుడూచీ–అతిబలా–పాఠా–సహదేవా – శతావరీ– ఋద్ధిః–సువర్చలా – వృద్ధులను వేరువేరుగా సిద్ధము చేసుకొనవలెను.

రక్షాయై తిలదర్భాద్యం భస్మస్నానం తు కేవలమ్ ॥39॥

యవగోధూమబిల్వానాం చూర్ణాని చ విచక్షణః ।
విలేపనం సకర్పూరం స్నానార్థం కుంభగండకాన్ ॥40॥

రక్షకొరకు తిలకుశాదులు, భస్మస్నానమునకు భస్మము, యవ, గోధుమల పిండి, బిల్వ చూర్ణము, విలేపనము, కర్పూరము, కలశము, చెంబు సిద్ధము చేసుకొనవలెను.

ఖట్వాం చ తూలికాయుగ్మం సోపధానం సవస్త్రకమ్ ।
కుర్యాద్విత్తానుసారేణ శయనే లక్ష్యకల్పనే ॥41॥

మంచము, రెండు పరుపులు, తలగడ, దుప్పటి మొదలైన ఇతర వస్త్రములు తమ తమ శక్త్యానుసారము సేకరించి, చక్కగా అలంకరించిన శయనాగారము నందుంచుకొనవలెను.

ఘృతక్షౌద్రయుతం పాత్రం కుర్యాత్స్వర్ణశలాకికామ్ ।
వర్ధనీం శివకుంభే చ లోకపాలఘటానపి ॥42॥

ఘృత-మధుపూర్ణపాత్రములు, బంగారు సూది, వర్ధనీ, శివకుంభము, లోకపాలఘటములు సిద్ధము చేసుకొనవలెను.

ఏకం నిద్రాకృతే కుంభం శాంత్యర్థం కుండసంఖ్యయా ।
ద్వారపాలాదిధర్మాదిప్రశాంతాదిఘటానపి ॥43॥

వాస్తులక్ష్మీగణేశానాం కలశానపరానపి ।

నిద్ర కొరకు ఒక కలశము, కుండములు ఎన్ని వున్న అన్ని శాంతి కలశములు, ద్వారపాలాది - ధర్మాది - ప్రశాంతాదులకై కలశములు, వాస్తుదేవ-లక్ష్మీ-గణేశులకు వేరు వేరు కలశలు సమకూర్చుకొనవలెను.

ధాన్యపుంజకృతాధారాన్సవస్త్రాన్ స్రగ్విభూషితాన్ ॥44॥

సహిరణ్యాన్సమాలబ్ధాన్ గంధపానీయపూరితాన్ ।
పూర్ణపాత్రఫలాధారాన్పల్లవాఢ్యాన్సలక్షణాన్ ॥45॥

వస్త్రైరాచ్ఛాదయేత్కుంభానాహరేద్గౌరసర్షపాన్ ।
వికిరార్థం తథా లాజాన్ జ్ఞానఖడ్గం చ పూర్వవత్ ॥46॥

కలశల క్రింద ఆధారముగా నుండుట కవసరమైన ధాన్యమును (వుంచుకొనవలెను), అన్ని కలశలను వస్త్ర పుష్పాదులతో అలంకరించవలెను. వీటిలోపల సువర్ణముంచి, సుగంధజలముతో నింపాలి. అన్ని కలశల మీద పూర్ణపాత్రలు, ఫలములు, ముఖభాగములందు పంచపల్లవముల నుంచవలెను. ఆ కలశలు ఉత్తమలక్షణసంపన్నములై యుండాలి. కలశములను వస్త్రములచే ఆచ్ఛాదించాలి. నలుమూలల చల్లుటకు తెల్ల ఆవాలు, పేలాలు సిద్ధము చేసుకొనవలెను. వెనకచెప్పినట్టు జ్ఞానఖడ్గము నుంచుకొనవలెను.

సమిధశ్చ చరుస్థాలీం దర్వీం చ తామ్రనిర్మితామ్ ।
ఘృతక్షౌద్రాన్వితం పాత్రం పాదాభ్యంగకృతే తథా ॥47॥

విష్టరాంస్త్రి(స్త్రిం)శతా దర్భదలైర్బాహుప్రమాణకాన్ ।
చతురశ్చతురస్తద్వత్పాలాశాన్పరిధీనపి ॥48॥

సమిధలు-చరుపాత్ర-రాగిగరిటె-పాదాభ్యంగమునకు ఘృత, మధువులున్న పాత్రలను, ముప్పది కుశదళములతో బాహుప్రమాణమున నాలుగు ఆసనములను, పలాశ నిర్మితములగు నాలుగు పరిధులను సమకూర్చుకొనవలెను.

తిలపాత్రం హవిష్పాత్రమర్ఘపాత్రం పవిత్రకమ్ ।
పలవింశతిమానాని ఘంటాధూపప్రదానకమ్ ॥49॥

స్రుక్స్రువౌ పిటకం పీఠం వ్యజనం శుష్కమింధనమ్ ।
పుష్పం పత్రం గుగ్గులం చ ఘృతైర్దీపాంశ్చ ధూపకమ్ ॥50॥

అక్షతాని త్రిసూత్రీం చ గవ్యమాజ్యం యవాంస్తిలాన్ ।
కుశాః శాంత్యై త్రిమధురం సమిధో దశపర్వికాః ॥51॥

బాహుమాత్రం స్రువం హస్తమర్కాదిగ్రహశాంతయే ।
సమిధోఽర్కపలాశోత్థాః ఖదిరామార్గపిప్పలాః ॥52॥

ఉదుంబరశమీదూర్వాః కుశోత్థాః శతమష్ట చ ।
తదభావే యవతిలా గృహోపకరణం తథా ॥53॥

తిలపాత్ర-హవిష్యపాత్ర-అర్ఘ్యపాత్ర-పవిత్రకములను సిద్ధముచేసుకొనవలెను. వీటి ప్రమాణము ఇరువదేసి పలములు. ఘంటా - ధూపపాత్ర-స్రుక్కు-స్రువము-పిటకము-పీఠము-వ్యజనము-ఎండిన సమిధలు - పుష్పములు - పత్రములు - గుగ్గులు - నేతిదీపములు - ధూపము - అక్షతలు - మూడు పోగుల దారము - గోఘృతము - యవలు - తిలలు - కుశలు - శాంతికర్మకై త్రివిధమధురపదార్థములు - పది పర్వముల సమిధలు - ఒక హస్తముపొడవున్న స్రువము - సూర్యాది గ్రహశాంతికి అర్క-పలాశ-ఖాదిర-అపామార్గ-అశ్వత్థ- ఉదుంబర- శమీవృక్షసమిధలు - దూర్వలు - కుశలు - సిద్ధము చేసుకొనవలెను. అర్కాదిసమిధలు నూట ఎనిమిది చొప్పున వుండవలెను. అవి లభించని వాటి స్థానమున యవలు, తిలలు హోమం చేయాలి. ఇంకను గృహోపకరణములను కూడా సిద్ధము చేసుకొనవలెను.

స్థాలీదర్వీపిధానాది దేవాదిభ్యోఽంశుకద్వయమ్ ।
ముద్రాముకుటవాసాంసి హారకుండలకంకణాన్ ॥54॥

గిన్నెలు-గరిటె-మూతలు మొదలగునవి, దేవాదులకు వస్త్రద్వయము, ఆచార్యపూజకు ముద్రా-ముకుట-వస్త్ర-హార-కుండల-కంకణాదులను సిద్ధము చేసుకొనవలెను.

కుర్యాదాచార్యపూజార్థం విత్తశాఠ్యం వివర్జయేత్ ।
తత్పాదపాదహీనా చ మూర్తిభృదస్త్రజాపినామ్ ॥55॥

ఆచార్యునకు చేయు ఈ పూజలో ధనవ్యయవిషయమున లుబ్ధత్వము చూపరాదు. మూర్తిధారణము, అస్త్రమంత్రాది జపము చేయు బ్రాహ్మణలకు ఆచార్యునకిచ్చిన దానిలో నాల్గవవంతు తగ్గించి దక్షిణగా ఇవ్వాలి.

పూజా స్యాజ్జాపిభిస్తుల్యా విప్రదైవజ్ఞశిల్పినామ్ ।
వజ్రార్కశాంతౌ నీలాతినీలముక్తాఫలాని చ ॥56॥

పుష్పపద్మాదిరాగం చ వైదూ(దూ)ర్యం రత్నమష్టమమ్ ।
ఉశీరమాధవక్రాంతా రక్తచందనకాగురు ॥57॥

శ్రీఖండం సారికం కుష్ఠం శంఖినీ హ్యోషధీగణః ।
హేమతామ్రమయో రంగం రాజతం చ సకాంస్యకమ్ ॥58॥

సీసకం చేతి లోహాని హరితాలం మనఃశిలా ।
గైరికం హేమమాక్షీకం పారదో వహ్నిగౌరికమ్ ॥59॥

గంధకాభ్రమిత్యష్టౌ ధాతవో వ్రీహయస్తథా ।
గోధూమాన్సతిలాన్మాషాన్ముద్గానప్యాహరేద్యవాన్ ॥60॥

నీవారాన్ శ్యామకానేవం వ్రీడయోఽప్యష్ట కీర్తితాః ॥61॥

సామాన్య బ్రాహ్మణులకు, జ్యోతిష్కులకు, శిల్పులకు, జపకర్తల కిచ్చినట్లుగనే (దక్షిణలు) ఇవ్వాలి. వజ్రము- సూర్యకాంతిమణి- నీలమణి - అతినీలమణి - ముత్యము - పుష్పరాగము - పద్మరాగము - వైదూర్యము వీటిని సంగ్రహించుకోవాలి. వట్టివేరు - విష్ణుక్రాంత- రక్తచందనము - అగురువు - శ్రీఖండము - శాంబ - కుష్టము - శంఖినీ ఈ ఓషధులను సంగ్రహించాలి. బంగారము-రాగి-ఇనుము- రంగము - రజతము - కంచు-సీసము అను లోహములను, హరితాలము - మనఃశిలా- గైరికము - హేమమాక్షీకము - పాదరసము - వహ్నిగైరికము - గంధకము - అభ్రకము- అను ఎనిమిది ధాతువులను సమకూర్చుకొనవలెను. ఈ విధంగానే వరి - గోధుమలు - తిలలు - పెసలు- మినుములు - యవలు - నీవారములు - శ్యావాకములు అను ఎనిమిది విధములగు ధాన్యములను సమకూర్చుకొనవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రతిష్ఠాకాల సామగ్ర్యాదివిధికథనం నామ
పంచనవతితమోఽధ్యాయః ॥95॥

అగ్నిమహాపురాణంలో ప్రతిష్ఠాకాల సామగ్ర్యాదివిధి కథనమనే తొంబై అయిదవ అధ్యాయం సమాప్తం.



షణ్ణవతితమోऽధ్యాయః - తొంబై ఆరవ అధ్యాయం

ప్రతిష్ఠాయామధివాసనవిధిః - ప్రతిష్ఠాయామధివాసనవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

స్నాత్వా నిత్యద్వయం కృత్వా ప్రణవార్ఘకరో గురుః ।
సహాయైర్మూర్తిపైర్విప్రైః సహ గచ్ఛేన్మఖాలయమ్ ॥ 1॥

ఆచార్యుడు (పురోహితుడు) స్నానమాచరించి, ప్రాతఃకాల, మధ్యాహ్నకాల కృత్యములు నెరవేర్చుకొని మూర్తి రక్షకులగు బ్రాహ్మణులతో కలిసి యజ్ఞమండపము చేరుకొనవలెను.

శాంత్యాదితోరణాస్తత్ర పూర్వవత్పూజయేత్క్రమాత్ ।
ప్రదక్షిణక్రమాదేషాం శాఖాయాం ద్వారపాలకాన్ ॥2॥

వెనుకటివలె క్రమముగా శాంత్యాదిద్వారపూజ చేసి, ద్వారముల రెండు శాఖలందును ప్రదక్షిణ క్రమమున ద్వారపాలపూజ చేయాలి.

ప్రాచి నందిమహాకాలౌ యామ్యే భృంగివినాయకౌ ।
వారుణే వృషభస్కందౌ దేవీచండౌ తథోత్తరౌ ॥3॥

పూర్వదిక్ ద్వారపాలురైన నందీ-మహాకాలులను, దక్షిణమున భృంగి-వినాయకులను, పశ్చిమమున వృషభ-స్కందులను, ఉత్తరమున దేవీ-చండులను పూజించాలి.

తచ్ఛాఖామూలదేశస్థౌ ప్రశాంతశిశిరౌ ఘటౌ ।
పర్జన్యాశోకనామానౌ భూతసంజీవనామృతౌ ॥4॥

ధనశ్రీ ప్రదౌ ద్వౌ ద్వౌ పూజయేదనుపూర్వశః ।
స్వనామభిశ్చతుర్థ్యంతైః ప్రణవాదినమోంతకైః ॥5॥

ద్వారశాఖామూలములందు రెండేసి కలశములను పూర్వాది క్రమమున పూజించాలి. వాటి పేర్లు - తూర్పున ప్రశాంత - శిశిరములు. దక్షిణమున పర్జన్య-అశోకములు. పశ్చిమమున భూతసంజీవనీ - అమృతములు. ఉత్తరమున ధనద-శ్రీప్రదములు. ఈ రెండేసి కలశములను క్రమముగా పూజించువిధానము చెప్పబడుచున్నది. వీటి పేర్ల ఆరంభమున ఓంకారమును, అంతమున 'నమః' పదములను చేర్చి నడుమ నామము యొక్క చతర్థ్యంతరూపమునుంచవలెను. ఇవే దాని పూజామంత్రములు. (ఉదా ॥ 'ఓం ప్రశాంత శిశిరాభ్యాం నమః'.

లోకగ్రహావసుద్వాస్థ స్రవంతీనాం ద్వయం ద్వయమ్ ।
భానుత్రయం యుగం వేదో లక్ష్మీర్గణపతిస్తథా ॥6॥

ఇతి దేవా మఖాగారే తిష్ఠంతి ప్రతితోరణమ్ ।
విఘ్నసంఘాపనోదాయ క్రతోః సంరక్షణాయ చ ॥7॥

యజ్ఞమండపమునందలి ప్రత్యేక (ఒక్కొక్క) ద్వారతోరణమునందు రెండు లోకములు, రెండు గ్రహములు, ఇద్దరు వసువులు, ఇద్దరు ద్వారపాలురు, రెండు నదులు, ముగ్గురు సూర్యులు, ఒక యుగము, ఒక వేదము, లక్ష్మి, గణేశుడు వుందురు. విఘ్నములను తొలగించి, యజ్ఞమును రక్షించుట వీరి కర్తవ్యము.

వజ్రం శక్తిం తథా దండం ఖడ్గం పాశం ధ్వజం గదామ్ ।
త్రిశూలం చక్రమంభోజం పతాకాంశ్చార్చయేత్క్రమాత్ ॥8॥

పూర్వాది పది దిక్కుల యందు వజ్ర-శక్తి-దండ-ఖడ్గ-పాశ-ధ్వజ-గదా-త్రిశూల-చక్ర- కమలములను పూజించి, ఒక్కొక్క దిక్కునందును దిక్పాలకపతాకాపూజ చేయాలి.

ఓం హ్రూం ఫట్ నమః । ఓం హ్రూం ఫట్, హస్తే శక్తయే హ్రూం ఫట్, నమ ఇత్యాదిమంత్రైః॥9॥

కుముదః కుముదాక్షశ్చ పుండరీకోఽథ వామనః ।
శంకుకర్ణః సర్వనేత్రః సుముఖః సుప్రతిష్ఠితః ॥
ధ్వజాష్టదేవతాః పూజ్యాః పూర్వాదౌ భూతకోటిభిః ॥10॥

'ఓం హూం ఫట్ నమః, ఓం హ్రూం ఫట్ హస్తే శక్తయే హ్రూం ఫట్ నమః' ఇత్యాది మంత్రములతో కుముద-కుముదాక్ష- పుండరీక- వామన-శంకుకర్ణ-సర్వనేత్ర-సుముఖ-సుప్రతిష్ఠతులను ఎనమండుగురు ధ్వజదేవతలను కోటి కోటి భూతములతో పూర్వాది దిక్కులందు క్రమముగ పూజించాలి.

ఓం కౌం కుముదాయ నమ ఇత్యాదిమంత్రైః ॥11॥

హేతుకం త్రిపురఘ్నం చ శక్త్యాఖ్యం యమజిహ్వకమ్ ।
కాలం కరాలినం షష్ఠమేకాంఘ్రిం భీమమష్టకమ్ ॥12॥

తథైవ పూజయేద్దిక్షు క్షేత్రపాలాననుక్రమాత్ ।
బలిభిః కుసుమైర్ధూపైః సంతుష్టాన్పరిభావయేత్ ॥13॥

'ఓం కౌం కుముదాయ నమః' ఇత్యాది మంత్రములతో హేతుక-త్రిపురఘ్న-శక్తి-యమజిహ్వా-కాల-కరాలీ-ఏకాంఘ్రి-భీములను ఎనమండుగురు క్షేత్రపాలులను పూర్వాది దిక్కులందు బలి-పుష్ప-ధూపాదులతో పూజించి సంతుష్టులను చేయాలి.

కంబలాస్తృణేషు వర్ణేషు వంశస్థూణాస్వనుక్రమాత్ ।
పంచ క్షిత్యాదితత్త్వాని సద్యోజాతాదిభిర్యజేత్ ॥14॥

తరువాత ఉత్తమతృణములపైన లేదా వెదురుస్తంభములపైన పృథివ్యాది అయిదు తత్త్వములను స్థాపించి సద్యోజాతాది మంత్రపంచకముతో వాటిని పూజించాలి.

సదాశివపదవ్యాపి మండపం ధామ శాంకరమ్ ।
పతాకాశక్తిసంయుక్తం తత్త్వదృష్ట్యాఽవలోకయేత్ ॥15॥

పతాకతో, శక్తితో కూడి సదాశివపదవ్యాపి అయిన మండపము శంకురుని వాసస్థానమని తాత్త్వికదృష్టితో చూడాలి.

దివ్యాంతరిక్షభూయిష్టవిఘ్నానుత్సార్య పూర్వవత్ ।
ప్రవిశేత్పశ్చిమద్వారా శేషద్వారాణి దర్శయేత్ ॥16॥

వెనుకటివలె ద్యులోక–అంతరిక్షలోక–భూలోకములలో నున్న విఘ్నములను తొలగించి పశ్చిమ ద్వారమున ప్రవేశించి ఇతర ద్వారముల దర్శనం చేయాలి.

ప్రదక్షిణక్రమాద్గత్వా నివిష్టో వేదదక్షిణే ।
ఉత్తరాభిముఖః కుర్యాద్ భూతశుద్ధిం యథా పురా ॥17॥

ప్రదక్షిణ క్రమమున మండపములోనికి ప్రవేశించి, వేదికి దక్షిణ భాగమున, ఉత్తరాభిముఖముగా కూర్చుని, వెనుకటి వలె భూతశుద్ధి చేయాలి.

అంతర్యాగం విశేషార్ఘ్యం మంత్రద్రవ్యాదిశోధనమ్ ।
కుర్వీత స్వాత్మనః పూజాం పంచగవ్యాది పూర్వవత్ ॥18

అంతర్యాగము–విశేషార్ఘ్యము–మంత్రద్రవ్యాది శోధనము – స్వాత్మపూజనము – పంచగవ్యాదికము, వెనుకటివలె చేయాలి.

సాధారం కలశం తస్మిన్విన్యసేత్తదనంతరమ్ ।
విశేషాచ్చ శివం ధ్యాయేత్తత్త్వత్రయమనుక్రమాత్ ॥19॥

లలాటస్కంధపాదాంతం శివవిద్యాత్మకం పరమ్ ।
రుద్రనారాయణబ్రహ్మదైవతం నిజసంచరైః ॥20॥

అచట ఆధారశక్తి ప్రతిష్ఠాపూర్వకముగ కలశస్థాపనము చేయాలి. విశేషించి శివధ్యానమును, తరువాత మూడుతత్త్వముల చింతనము చేసి, లలాటమున శివతత్త్వమును, స్కంధదేశమున విద్యాతత్త్వమును, పాదాంత భాగమునందు ఆత్మతత్త్వమును భావన చేయవలెను. శివతత్త్వమునకు రుద్రుడు, విద్యాతత్త్వమునకు నారాయణుడు, ఆత్మతత్త్వమునకు బ్రహ్మయు దేవతలు. వీరిని వారి వారి నామమంత్రములతో పూజించాలి.

ఓం హాం హామ్ ॥21॥
మూర్తీస్తదీశ్వరాంస్తత్ర పూర్వవద్వినివేశయేత్ ।
తద్వ్యాపకం శివం సాంగం శివహస్తం చ మూర్ధని ॥22॥

వరుసగ ఈ తత్త్వముల ఆదిబీజములు 'ఓం హాం హాం' (ఓం ఈం ఆం) అనునవి. మూర్తులను, మూర్తీశ్వరులను వెనుకటివలె స్థాపించి, వాటి మీద సర్వవ్యాపకుడైన శివుని సాంగపూజ చేసి, శిరసుపై శివహస్తమునుంచాలి.

బ్రహ్మరంధ్రప్రవిష్టేన తేజసా బాహ్యమంతరమ్ ।
తమః పటలమాధూయ ప్రద్యోతితదిగంతరమ్ ॥23॥

ఆత్మానం మూర్తిపైః సార్ధం స్రగ్వస్త్రముకుటాకుసుమాదిభిః ।
భూషయిత్వా శివోఽస్మీతి ధ్యాత్వా బోధాసిముద్ధరేత్ ॥24॥

బ్రహ్మరంధ్రమునుండి ప్రవేశించిన తేజస్సుచే తన లోపల, వెలుపల వున్న అంధకారరాశి నష్టమైనట్లు భావన చేసి ఆత్మస్వరూపమే సమస్తదిఙ్మండలమును ప్రకాశింపచేయుచున్నదను భావన చేయవలెను. మూర్తి పాలకులతోపాటు తనను కూడ వస్త్రమకుటాదులతో అలంకరించుకుని 'నేనే శివుడను' అని చింతించుచు జ్ఞానఖడ్గమును ఎత్తవలెను.

చతుష్పదాంతసంస్కారైః సంస్కుర్యాన్మఖమండపమ్ ।
విక్షిప్య వికిరాదీని కుశకూర్చే(ర్చ్యై)పసంహరేత్ ॥25॥

చతుష్పదాంత సంస్కారములతో యజ్ఞమండప సంస్కారముచేసి, చల్లవలసిన వస్తువులు నలుమూలలా చల్లి, కుశకుంచితో వాటి నన్నిటినీ ప్రోగుచేయాలి.

ఆసనీకృత్య వర్ధన్యా వాస్త్వాదీన్పూర్వవద్యజేత్ ।
శివకుంభాస్త్రవర్ధన్యౌ పూజయేచ్చ స్థిరాసనే ॥26॥

వాటిని ఆసనము నందుంచి, వర్ధనీజలములతో వెనుకటివలె వాస్త్వాదిపూజ చేయాలి. శివకుంభాస్త్రమును, వర్ధినిని, సుస్థిరాసనమును కూడ పూజించాలి.

స్వదిక్షుకలశారూఢాన్లోకపాలాననుక్రమాత్ ।
వాహాయుధాదిసంయుక్తాన్పూజయేద్విధినా యథా ॥27॥

వారి వారి కలశములపైనున్న ఇంద్రాది దిక్పాలకులను క్రమముగ ఆయుధ పరివారాది సహితముగ పూజించాలి.

ఐరావతగజారూఢం స్వర్ణవర్ణం కిరీటినమ్ ।
సహస్రనయనం శక్రం వజ్రపాణిం విభావయేత్ ॥28॥

తూర్పున ఐరావతము నెక్కి, శిరముపై కిరీటమును, హస్తమున వజ్రాయుధమును ధరించిన సహస్రాక్షుడైన ఇంద్రుని ధ్యానించాలి.

సప్తార్చిషం చ బిభ్రాణామక్షమాలాం కమండలుమ్ ।
జ్వాలామాలాకులం రక్తం శక్తిహస్తమజాసనమ్ ॥29॥

ఆగ్నేయమున జ్వాలామయములగు ఏడుజిహ్వలు కలిగి అక్షమాలాకమండలములను ధరించి, అజారూఢుడై, జ్వాలాపరివృతుడయిన ఎఱ్ఱని అగ్నిదేవుని ధ్యానించాలి.

మహిషస్థం దండహస్తం యమం కాలానలం స్మరేత్ ।
రక్తనేత్రం ఖరారూఢం ఖడ్గహస్తం చ నైరుతమ్ ॥30॥

దక్షిణమున మహిషారూఢుడు, దండధారి, కాలాగ్నివలె ప్రకాశించు యముని ధ్యానించాలి. నైరృతి యందు ఖరారూఢుడై ఖడ్గము ధరించి, ఎఱ్ఱని నేత్రములు గల నైరృతిని ధ్యానించాలి.

వరుణం మకరే శ్వేతం నాగపాశధరం స్మరేత్ ।
వాయుం చ హరిణే నీలం కుబేరం మేషసంస్థితమ్ ॥31॥

త్రిశూలినం వృషే చేశం కూర్మేఽనంతం తు చక్రిణమ్ ।
బ్రహ్మాణం హంసగం ధ్యాయేచ్చతుర్వక్త్రం చతుర్భుజమ్ ॥32॥

పశ్చిమమున మకరారూఢుడు, శ్వేతవర్ణుడు, నాగపాశధారి అగు వరుణుని, వాయవ్యమున హరిణమునెక్కి నీలవర్ణుడైన వాయువును, ఉత్తరమున గొర్రెనధిరోహించిన కుబేరుని, ఈశాన్యమున త్రిశూలధారి, వృషభారూఢుడు అగు ఈశానుని, నైరృతి పశ్చిమముల నడుమ కచ్ఛపారూఢుడు, చక్రధారియైన అనంతుని ఈశాన్య పూర్వదిఙ్మధ్యములందు నాలుగు ముఖములు, నాలుగు భుజములు కలిగి హంసవాహనుడైన బ్రహ్మను ధ్యానించాలి.

స్తంభమూలేషు కుంభేషు వేద్యాం ధర్మాదికాన్యజేత్ ।
దిక్షు కుంభేష్వనంతాదీన్ పూజయన్త్యపి కేచన ॥33॥

స్తంభమూలములందు, కలశములందు, వేదియందు వుండు ధర్మాదులను పూజించాలి. కొందరు అన్ని దిక్కులందున్న కలశములపై అనంతాదులను పూజింతురు.

శివాజ్ఞాం శ్రావయేత్కుంభం భ్రామయేదాత్మపృష్ఠగమ్ ।
పూర్వవత్స్థాపయేదాదౌ కుంభం తదనువర్ధనీమ్ ॥34॥

తరువాత శివాజ్ఞను వినిపించి, కలశములను తన పృష్ఠభాగమువరకు త్రిప్పవలెను.తరువాత ముందుగ కలశములను, తరువాత వర్ధనిని, వాటి స్థానములందుంచాలి.

శివం స్థిరాసనం కుంభే శస్త్రార్థం చ ధ్రువాసనమ్ ।
పూజయిత్వా యథాపూర్వం స్పృశేదుద్భవముద్రయా ॥35॥

కలశమునందు స్థిరాసనము పైనున్న శివుని శస్త్రమునిమిత్తమై ధ్రువాసనమును వెనుకటివలె పూజించి, ఉద్భవముద్రతో స్పృశించాలి.

నిజయాగం జగన్నాథ రక్ష భక్తానుకంపయా ।
ఏభిః సంశ్రావ్య రక్షార్థం కుంభే ఖడ్గం నివేశయేత్ ॥36॥

అపుడు 'జగన్నాథా! నీ భక్తులపై కృపతో ఈ నీ యజ్ఞమును రక్షింపుము' అని ప్రార్థించి యాగరక్షణార్థమై కలశమునందు ఖడ్గస్థాపన చేయాలి.

దీక్షాస్థాపనయోః కుంభే స్థండిలే మండలేఽథవా ।
మండలేఽభ్యర్చ్య దేవేశం వ్రజేద్వై కుండసన్నిధౌ ॥37॥

దీక్షా మరియు స్థాపనసమయములందు, కలశమందు గాని, వేదికపై గాని, మండలముపై గాని శివుని పూజించాలి. మండలము నందు దేవేశ్వరుడగు శివుని పూజించి, కుండము దగ్గరకు వెళ్ళవలెను.

కుండనాభిం పురస్కృత్య నివిష్టా మూర్తిధారిణః ।
గురోరాదేశతః కుర్యుర్నిజకుండేషు సంస్కృతిమ్ ॥38॥

కుండనాభి ముందు కూర్చున్న మూర్తిధారులగు పురుషులు గురువాజ్ఞననుసరించి తమ తమ కుండములను సంస్కరించుకొనవలెను.

జపేయుర్జాపినోఽసంఖ్యం మంత్రమన్యే తు సంహితామ్ ।
పఠేయుర్బ్రాహ్మణాః శాంతిం స్వశాఖావేదపారగాః ॥39॥

జపము చేయు బ్రాహ్మణులు, సంఖ్యారహితముగ జపం చేయాలి. ఇతరులు సంహితాపాఠము చదువవలెను. వేదపారంగతులగు బ్రాహ్మణులు తమ తమ శాఖలననుసరించి శాంతిపాఠము పఠించాలి.

శ్రీసూక్తం పావమానీశ్చ మైత్రకం చ వృషాకపిమ్ ।
ఋగ్వేదీ పూర్వదిగ్భాగే సర్వమేతత్సముచ్చరేత్ ॥40॥

ఋగ్వేదులగు బ్రాహ్మణులు తూర్పున శ్రీసూక్త-పావనీ ఋక్-మైత్రయబ్రాహ్మణ-వృషాకపి మంత్రములను పఠించవలెను.

దేవవ్రతం తు భారుండం జ్యేష్ఠసామ రథంతరమ్ ।
పురుషం గీతిమేతాని సామవేదీ తు దక్షిణే ॥41॥

సామవేదవేత్తలు దక్షిణమున దేవవ్రత-భారుండ- జ్యేష్ఠసామ- రథంతరసామ- పురుషగీత గానం చేయాలి.

రుద్రం పురుషసూక్తం చ శ్లోకాధ్యాయం విశేషతః ।
బ్రాహ్మణం చ యజుర్వేదీ పశ్చిమాయాం సముచ్చరేత్ ॥42॥

యజుర్వేదులు పశ్చిమమున రుద్రసూక్త-పురుషసూక్త-శ్లోకాధ్యాయములను ప్రధానముగ బ్రాహ్మణముల నుండి పఠించాలి.

నీలరుద్రం తథాఽథర్వీ సూక్ష్మాసూక్ష్మం తథైవ చ ।
ఉత్తరేఽథర్వశీర్షం చ తత్పరస్తు సముద్ధరేత్ ॥43॥

అథర్వణవేదులు ఉత్తరమున నీలరుద్ర-సూక్ష్మాసూక్ష్మ-అథర్వశీర్షములను శ్రద్ధతో పఠించాలి.

ఆచార్యశ్చాగ్నిముత్పాద్య ప్రతికుండం ప్రదాపయేత్ ।
వహ్నేః పూర్వాదికాన్ భాగాన్పూర్వకుండాదితః క్రమాత్ ॥44॥

ధూపదీపచరూణాం చ దదీతాగ్నిం సముద్ధరేత్ ।
పూర్వవచ్ఛివమభ్యర్చ్య శివాగ్నౌ మంత్రతర్పణమ్ ॥45॥

ఆచార్యుడు అగ్నిని పుట్టించి, అన్ని కుండములందును స్థాపింపచేయాలి. అగ్నికి పూర్వాది భాగములందు పూర్వకుండాది క్రమమున ధూప-దీప-చరువుల కొరకు అగ్న్యుద్ధారము చేయాలి. ముందు చెప్పిన విధముగ పరమేశ్వరుని పూజించి శివాగ్నియందు మంత్రతర్పణం చేయాలి.

దేశకాలాదిసంపత్తౌ దుర్నిమిత్తప్రశాంతయే ।
హోమం కృత్వా తు మంత్రజ్ఞః పూర్ణాం దత్త్వా శుభావహామ్ ॥46॥

పూర్వవచ్చరుకం కృత్వా ప్రతికుండం నివేదయేత్ ।
యజమానాలంకృతాస్తు వ్రజేయుః స్నానమండపమ్ ॥47॥

భద్రపీఠే నిధాయేశం తాడయిత్వాఽవగుంఠయేత్ ।

దేశ–కాలాది సంపన్నత్వము కొరకు, దుర్నిమిత్తశాంతికొరకు, మంత్రజ్ఞుడగు ఆచార్యుడు హోమం చేసి, మంగళకరమగు పూర్ణాహుతినిచ్చి, వెనుకటివలె చరువును వండి, దానిని ఒక్కొక్క కుండమునందును నివేదన చేయాలి. యజమానిచే వస్త్రభూషణాదులతో సత్కరింపబడిన మూర్తిపాలకులగు బ్రాహ్మణులు స్నానమండపమునకు వెళ్ళి శివప్రతిమను భద్రపీఠముపై స్థాపించి తాడన–అవకుంఠన ప్రక్రియను చేయాలి.

స్నాపయేత్పూజయిత్వా తు మృదా కాషాయవారిణా ॥48॥

గోమూత్రైర్గోమయేనాపి వారిణా చాంతరాఽంతరా ।

పూర్వవేదికపై పూజచేసి, మట్టి, కషాయజలము,గోమయము, గోమూత్రము, వీటితోను, మధ్య మధ్య జలముతోను, భగవత్ప్రతిమకు స్నానము చేయించాలి.

భస్మనా గంధతోయేన షడంతాస్త్రేణ వారిణా ॥49॥

దేశికౌ మూర్తిపైః సార్ధం కృత్వా కారణశోధనమ్ ।
ధర్మజప్తేన సంఛాద్య పీతవర్ణేన వాససా ॥50॥

సంపూజ్య సితపుష్పైశ్చ నయేదుత్తరవేదికామ్ ।

తరువాత భస్మముతోను, సుగంధజలముతోను స్నానము చేయించాలి. తరువాత ఆచార్యుడు 'అస్త్రాయ ఫట్' అను మంత్రముతో అభిమంత్రించిన జలముతో మూర్తిపాలురతో పాటు తన హస్తములను కూడ కడిగికొని కవచమంత్రాభిమంత్రితమగు పీతాంబరముతో మూర్తిని ఆచ్ఛాదించి శ్వేతపుష్పములతో పూజించాలి. తరువాత దానిని ఉత్తరవేదిమీదకు తీసుకొనివెళ్ళవలెను.

తత్ర దత్తాసనాయాం చ శయ్యాయాం సన్నివేశ్య చ ॥51॥

కుంకుమాలిప్తసూత్రేణ విభజ్య గురురాలిఖేత్ ।
శలాకయా సువర్ణస్య అక్షిణీ శస్త్రకర్మణా ॥52॥

అచట ఆసనముపై నున్న శయ్యపై పరుండబెట్టి, కుంకుమరంగు పూసిన దారముతో అంగవిభజనము చేసి, ఆచార్యుడు సువర్ణశలాకతో ప్రతిమయొక్క నేత్రములను గుర్తించాలి. ఈ పని శస్త్రక్రియ ద్వారా జరుగవలెను.

అంజయేల్లక్ష్మకృత్పశ్చాత్ శాస్త్రదృష్టేన కర్మణా ।
కృతకర్మా చ శస్త్రేణ లక్ష్మీ (క్ష్మీం?) శిల్పీ సముత్క్షిపేత్ ॥53॥

ముందు గురువు నేత్రచిహ్నమును అంజనాంకితము చేసిన తరువాత మూర్తినిర్మాణము చేసిన శిల్పి శస్త్రముతో ఆ నేత్రచిహ్నస్థానమును చెక్కవలెను.

త్ర్యంశాదర్ధోஉథ పాదార్ధాదర్ధాయా అర్ధతోஉథ వా ।
సర్వకామప్రసిద్ధ్యర్థం శుభం లక్ష్మావతారణమ్ ॥54॥

ఆ మూర్తియందు, మూడు అంశములకంటే తక్కువుగా కాని, నాలుగవ వంతు గాని, అర్ధభాగము గాని, సంపూర్ణకామసిద్ధికొరకు శుభచిహ్నములను వుంచవలెను.

లింగదీర్ఘవికారాంశే త్రిభక్తే భాగవర్ణనాత్ ।
విస్తారో లక్ష్మదేహస్య భవేల్లింగస్య సర్వతః ॥55॥

శివలింగము పొడవును మూడుచే భాగించి, ఒక భాగము విడువగా ఎంత ప్రమాణము వచ్చునో అదే లింగము యొక్క లక్ష్మదేహమునకు అన్నివైపులనుండి విస్తారము కావలెను.

యవస్య నవభక్తస్య భాగైరష్టాభిరావృతా ।
హాస్తికే లక్ష్మరేఖా చ గాంభీర్యాద్విస్తరాదపి ॥56॥

హస్తప్రమాణమగు శిలపై గీయు లక్ష్మరేఖల లోతు, వెడల్పులు యవయొక్క తొమ్మది భాగములలో ఒక దానిని విడిచి ఎనిమిది గ్రహించినంత వుండవలెను.

ఏవమష్టాంశవృద్ధ్యా తు లింగే సార్ధకరాదికే ।
భవేదష్టయవా పృథ్వీ గంభీరాஉత్ర చ హాస్తికే ॥57॥

అదేవిధముగ ఒకటిన్నరలేదా రెండు హస్తముల ప్రమాణము గల శివలింగము మొదలుకొని తొమ్మిది హస్తముల ప్రమాణముగల లింగమువరకు క్రమముగ ఎనిమిదవవంతు పెంచుచు చిహ్నరేఖలు గీయవలెను.

శాంభవేషు చ లింగేషు పాదవృద్ధేషు సర్వతః ।

లక్ష్మదేహస్య విష్కంభో భవేద్వై యవవర్ధనాత్ ॥58॥

ఈ విధముగ తొమ్మిది హస్తముల లింగమునందు ఎనిమిది యవలలోతు వెడల్పులు గల చిహ్నరేఖలుండ వలెను. పరస్పరాంతముతో ఉత్తరోత్తరము పాదవృద్ధిగల శివలింగమున లక్ష్మదేహవిస్తారము ఒక్కొక్క యవ పెరుగుతూ పోవలెను.

గంభీరత్వపృథుత్వాభ్యాం రేఖాஉపి త్ర్యంశవృద్ధితః ।
సర్వేషు చ భవేత్సూక్ష్మం లింగమస్తకమస్తకమ్ ॥59॥

లోతు-వెడల్పుల పెరుగుట ననుసరించి, రేఖ మూడవ వంతు పెరుగుచుండును. అన్ని శివలింగములందును దాని పైభాగమే దాని సూక్ష్మశిరము.

లక్ష్మక్షేత్రేஉష్టధా భక్తే మూర్ధ్ని భాగద్వయే శుభే ।
షడ్భాగపరివర్తేన ముక్త్వా భాగద్వయం త్వధః ॥60॥

రేఖాత్రయేణ సంబద్ధం కారయేత్పృష్ఠదేశగమ్ ।

చిహ్నక్షేత్రమును ఎనిమిది భాగములు చేసి, రెండు భాగములు శిరస్సు నందుండునట్లు చేయవలెను. మిగిలిన ఆరుభాగములలో క్రింద రెండు భాగములను విడిచి మధ్యలో మిగిలిన భాగములో మూడు రేఖలు గీచి వాటిని పృష్ఠదేశమునకు తీసుకొని వెళ్ళి విడువవలెను.

రత్నజే లక్షణోద్ధారో యవౌ హేమసముద్భవే ।।61।।

రత్నజము, సువర్ణసముద్భవముయిన లింగమునకు లక్షణోద్ధారములు అవసరము. భూమినుండి స్వయముగా ఆవిర్భవించిన లింగములకు గాని, నర్మదాది నదులందుద్భవించిన లింగములకు గాని లక్ష్మోద్ధారమపేక్షితము కాదు.

స్వరూపలక్షణం తేషాం ప్రభా రత్నేషు నిర్మలా ।
నయనోన్మీలనం వక్త్రే సాన్నిధ్యాయ చ లక్ష్మ తత్ ।।62।।

రత్నమయ లింగములందలి రత్నములలోవున్న నిర్మలకాంతియే వాటి స్వరూపమునకు లక్షణము. ముఖ భాగమునందు నేత్రోన్మీలనము (మాత్రము) అవశ్యము. అందువలననే ఈ చిహ్నము కల్పించబడుచున్నది.

లక్ష్మణోద్ధారరేఖాం చ ఘృతేన మధునా యథా ।
మృత్యుంజయేన సంపూజ్య శిల్పిదోషనివృత్తయే ।।63।।

అర్చయేచ్చ తతో లింగం స్నాపయిత్వా మృదాదిభిః ।
శిల్పినం తోషయిత్వా తు దద్యాద్గాం గురవే తతః ।।64।।

లక్ష్మణోద్ధారరేఖను మృత్యుంజయమంత్రముతోను, ఘృతమధువులతోను పూజించి, శిల్పి దోషపరిహారార్థము మృత్తికాది స్నానము చేయించి, లింగమును పూజించి, దానమానాదులతో శిల్పిని సంతోషపరిచి గురువునకు గోదానము చేయాలి.

లింగం ధూపాదిభిః ప్రార్చ్య గాయేయుర్భర్తృగాః స్త్రియః ।
సవ్యేన చాపసవ్యేన సూత్రేణాథ కుశేన వా ।।65।।

స్పృష్ట్వా చ రోచనం దత్త్వా కుర్యుర్నిర్మంథనాదికమ్ ।
గుడలవణధాన్యాకదానేన విసృజేచ్చ తాః ।।66।।

సౌభాగ్యవతులగు స్త్రీలు ధూపదీపాదులతో లింగమునకు విశేషపూజలు చేసి మంగళగీతములను గానం చేయాలి. సవ్యాసవ్యభావముతో కుశలతో గాని, సూత్రముతో గాని, స్పర్శపూర్వకముగ గోరోచనము సమర్పించాలి. తరువాత యజమాని, బెల్లము, ఉప్పు, ధాన్యాకము(కొత్తిమీర) మొదలగునవి ఇచ్చి ఆ స్త్రీలను పంపివేయాలి.

గురుమూర్తిధరైః సార్ధం హృదా వా ప్రణవేన వా ।
మృత్స్నాగోమయగోమూత్రభస్మాభిః సలిలాంతరమ్ ।।67।।

తరువాత గురువు మూర్తిరక్షకులగు బ్రాహ్మణులతో కలసి 'నమః' లేదా ప్రణవమంత్రముతో మట్టి, గోమయము, గోమూత్రము, భస్మము వీటితో వేరు వేరుగా స్నానము చేయించాలి. ఒక్కొక్క దానితో స్నానము చేయించిన తరువాత మధ్యలో జలముతో స్నానము చేయించాలి.

స్నాపయేత్పంచగవ్యేన పంచామృతపురఃసరమ్ ।
విరూక్షణం కషాయైశ్చ సర్వౌషధిజలేన వా ॥68॥

శుభ్రపుష్పఫలస్వర్ణరత్నశృంగయవోదకైః ।
తథా ధారాసహస్రేణ దివ్యౌషధిజలేన చ ॥69॥

తీర్థోదకేన గాంగేన చందనేన చ వారిణా ।
క్షీరార్ణవాదిభిః కుంభైః శివకుంభజలేన చ ॥70॥

తరువాత పంచగవ్యము, పంచామృతము,రూక్షత్వమును తొలగించు కషాయద్రవ్యములు, సర్వౌషధి మిశ్రజలము, శ్వేతపుష్పములు, ఫలములు, సువర్ణము, రత్నములు, శృంగము, యవలు కలిపిన జలములు, సహస్రధార, దివ్యౌషధియుక్తజలము, తీర్థజలము, గంగాజలము, చందనమిశ్రజలము, క్షీరసాగరాది జలము, కలశజలము, శివకలశజలము - వీటిచే స్నానం చేయించాలి.

విరూక్షణం విలేపం చ సుగంధైశ్చందనాదిభిః ।
సంపూజ్య బ్రహ్మభిః పుష్పైర్వర్మణా రక్తచీవరైః ॥71॥

రూక్షణమును తొలగించు విలేపనములు, ఉత్తమ గంధచందనములతో పూజించిన తరువాత బ్రహ్మమంత్రముతో పుష్పములను, కవచమంత్రముతో రక్తవస్త్రములను సమర్పించాలి.

రక్తరూపేణ నీరాజ్య రక్షాతిలకపూర్వకమ్ ।
గీతౌఘైర్జలదుగ్ధైశ్చ కుశాద్యైరర్ఘ్యసూచితైః ॥72॥

ద్రవ్యైః స్తుత్యాదిభిస్తుష్టమర్చయేత్పురుషాణునా ।

అనేక విధములగు హారతులిచ్చి, రక్షాతిలకపూర్వకముగ గీతావాద్యాదులతోను, క్షీరజలకుశ అర్ఘ్యములవంటి వివిధ ద్రవ్యములతోను, జయజయధ్వనులతోను, స్తుత్యాదులతోను, పరమేశ్వరుని సంతుష్టునిచేసి, పురుషసూక్త మంత్రముతో పూజచేయవలెను.

సమాచమ్య హృదా దేవం బ్రూయాదుత్తీయతాం ప్రభో ॥73॥

దేవం బ్రహ్మరథేనైవ క్షిప్రం ద్రవ్యాణి తం నయేత్ ।
మండపే పశ్చిమద్వారే శయ్యాయాం వినివేశయేత్ ॥74॥

శక్త్యాదిమూర్తిపర్యంతే విన్యసేదాసనే శుభే ।

హృదయమంత్రముతో ఆచమనము చేసి, 'ఓ! ప్రభూ! లెమ్ము' అని ఇష్టదేవతతో చెప్పవలెను.తరువాత ఇష్ట దేవతను బ్రహ్మరథముపై కూర్చుండబెట్టి నాలుగు దిక్కులందు త్రిప్పి, వివిధ ద్రవ్యములను వెదజల్లుచు,

పశ్చిమ ద్వారమునకు తీసుకొని పోయి అచట దేవతను శయ్యపై కూర్చుండబెట్టవలెను. ఆసనమును ఆద్యంతము శక్తిభావన చేసి సుఖాసనముపై కూర్చుండబెట్టవలెను.

పశ్చిమే పిండికాం తస్య న్యసేద్బ్రహ్మశిలాం తథా ॥75॥

శస్త్రమస్త్రశతాలబ్ధనిద్రాకుంభం ధ్రువాసనమ్ ।
ప్రకల్ప్య శివకోణే చ దత్త్వాఽర్ఘ్యం హృదయేన తు ॥76॥
ఉత్థాప్యోక్తాసనే లింగం శిరసా పూర్వమస్తకమ్ ।
సమారోప్య న్యసేత్తస్మిన్స్పృష్ట్వా ధర్మాదివందనమ్ ॥77॥

దద్యాద్ధూపం చ సంపూజ్య తథా వాసాంసి వర్మణా ।
గృహోపకృతినైవేద్యం హృదా దద్యాత్స్వశక్తితః ॥78॥

పశ్చిమాభిముఖమైన ప్రాసాదమునందు పశ్చిమమువైపున పిండికను స్థాపించి, దానిపై బ్రహ్మశిలనుంచ వలెను. శివకోణము నందు నూరు అస్త్రమంత్రములతో అభిమంత్రించిన నిద్రాకలశమున, శివాసనము కల్పించి, హృదయమంత్రముతో అర్ఘ్యమిచ్చి, తూర్పుకు శిరసు వుండునట్లు వుంచవలెను. తరువాత చందన ధూపాదులు సమర్పించి దేవతకు కవచమంత్రముతో వస్త్రము సమర్పించి, గృహోపకరణాదులర్పించి, శక్త్యనుసారము నమస్కారపూర్వకముగ నైవేద్యము నివేదించాలి.

ఘృతక్షౌద్రయుతం పాత్రమభ్యంగాయ పదాంతికే ।
దేశికశ్చ స్థితస్తత్ర షట్త్రింశత్తత్త్వసంచయమ్ ॥79॥

శక్త్యాదిభూమిపర్యంతం సుతత్త్వాధిపసంయుతమ్ ।
విన్యస్య మూర్తిమూర్తీశాన్పూర్వాదిక్రమతో యథా ॥80॥

(మాయాపదేశశక్త్యంతం తుర్యా (ర్యాం) శాష్టాంశవర్తులమ్ ।
తత్రాఽత్మతత్త్వవిద్యాఖ్యం శివం సృష్టిక్రమేణ తు) ॥81॥

ఏకశః ప్రతిభాగేషు బ్రహ్మవిష్ణుహరాధిపాన్ ।
విన్యస్య మూర్తిమూర్తీశాన్ పూర్వాదిక్రమతో యథా ॥82॥

అభ్యంగము కొరకు ఘృతమధుయుక్తమగు పాత్రను దేవతాపాదసమీపమున వుంచవలెను. ఆచార్యుడు శక్తి మొదలు భూమి వరకున్న ముప్పదియారు తత్త్వములను, తదధిపతి సహితముగ స్థాపించి, వాటిని పుష్పమాలలతో మూడు భాగములుగ విభజించాలి. (మాయ మొదలు శక్తి పర్యంత భాగములు – మొదటిది చతుష్కోణము. రెండవది అష్టకోణము. మూడవది వర్తులాకారము. సృష్టి క్రమానుసారము ఈ భాగములకు బ్రహ్మ–విష్ణు–శివులు అధిపతులు) పూర్వాది క్రమమున మూర్తులను, మూర్తీశ్వరులను న్యాసం చేయాలి.

క్ష్మావహ్నియజమానార్కజలవాయునిశాకరాన్ ।
ఆకాశమూర్తిరూపాంస్తాన్న్యసేత్తదధినాయకాన్ ॥83॥

స (శ) ర్వం పశుపతిం చోగ్రం రుద్రం భవమథేశ్వరమ్ ।
మహాదేవం చ భీమం చ మంత్రాస్తద్వాచకా ఇమే ॥84॥

లవశషచయసాశ్చ హకారశ్చ త్రిమాత్రికాః ।
ప్రణవో హృదయాణుర్వా మూలమంత్రోఽథ వా క్వచిత్ ॥85॥

నేల-నిప్పు-యజమానుడు-సూర్యుడు-నీరు-గాలి-చంద్రుడు-ఆకాశము. ఈ ఎనిమది మూర్తిరూపములు. వీరి న్యాసము చేసిన తరువాత అధిపతుల న్యాసము చేయవలెను. శర్వ-ఉగ్ర-రుద్ర-భవ-ఈశ్వర-మహాదేవ-భీమ-వీరు అధిపతులు. లం-రం-శం-ఖం-చం-పం-సం-హం అనునవి వీరి మంత్రములు. త్రిమాత్రిక ప్రణవము గాని, హృదయమంత్రము గాని, మూలమంత్రములు గాని వీరి పూజకై వినియోగించాలి.

పంచకుండాత్మకే యాగే మూర్తీః పంచాథ వా న్యసేత్ ।
పృథివీజలతేజాంసి వాయుమాకాశమేవ చ ॥86॥

లేదా పంచకుండాత్మకయాగమునందు పృథివీ-జల-తేజో-వాయు-ఆకాశములనెడు పంచమూర్తుల న్యాసం చేయాలి.

క్రమాత్తదధిపాన్పంచ బ్రహ్మాణం ధరణీధరమ్ ।
రుద్రమీశం సదాఖ్యం చ సృష్టిన్యాయేన మంత్రవిత్ ॥87॥

తరువాత మంత్రజ్ఞుడు బ్రహ్మ-శేషుడు-రుద్రుడు-ఈశుడు-సదాశివుడు-అనువారిని సృష్టిక్రమమున న్యాసం చేయాలి.

ముముక్షోర్వా నివృత్తాద్యా అజాతాద్యాస్తదీశ్వరాః ।
త్రితత్త్వం వాఽథ సర్వత్ర న్యసేద్వ్యాప్త్యాత్మకారణమ్ ॥88॥

యజమానుడు ముముక్షువైనచో పంచమూర్తులకు బదులు నివృత్త్యాది పంచకళలను, అజాతుడు మొదలగు తదధిపతులను న్యాసం చేయాలి. లేదా సర్వత్ర వ్యాప్తరూపమగు కారణాత్మక త్రితత్త్వన్యాసం చేయాలి.

శుద్ధే చాత్మని విద్యేశా అశుద్ధే లోకనాయకాః ।
ద్రష్టవ్యా మూర్తిపాశ్చైవ భోగినో మంత్రనాయకాః ॥89॥

శుద్ధాధ్వయందు విద్యేశ్వరులను, అశుద్ధాధ్వయందు లోకనాయకులను మూర్తిపతులుగా చూడాలి. భోగులు (సర్పములు) కూడా మంత్రేశ్వరులే.

పంచవింశత్తథైవాష్ట పంచ త్రీణి యథాక్రమమ్ ।
ఏషాం తత్త్వం తదీశానామింద్రాదీనాం తతో యథా ॥90॥

క్రమముగ ఇరువది అయిదు, ఎనిమిది, అయిదు, త్రిమూర్తి రూపములు చెప్పబడినవి. ఇవే వీటి తత్త్వములు. ఆ తత్త్వాధిపతుల మంత్రములు దిగ్దర్శనవిధిగా తెలుపబడుచున్నవి.

ఓం హాం శక్తితత్త్వాయ నమ ఇత్యాది ।
ఓం హాం శక్తితత్త్వాధిపాయ నమ ఇత్యాది ।
ఓం హాం క్ష్మామూర్తయే నమః ।
ఓం హాం క్ష్మామూర్త్యధిపాయ శివాయ నమ ఇత్యాది ।
ఓం హాం పృథివీమూర్తయే నమః ।
ఓం హాం పృథివీమూర్త్యధిపాయ బ్రహ్మణే నమ ఇత్యాది ।
ఓం హాం శివతత్త్వాధిపాయ రుద్రాయ నమ ఇత్యాది ॥91॥

'ఓం హాం శక్తితత్త్వాయ నమః'– ఇత్యాదులు. 'ఓం హాం శక్తితత్త్వాధిపాయ నమః', ఇత్యాదులు. 'ఓం హాం క్ష్మామూర్తయే నమః', 'ఓం హాం క్ష్మామూర్త్యధిపాయ శివాయ నమః' ఇత్యాదులు. ఓం హాం పృథివీమూర్తయే నమః', ఓం హాం పృథివీమూర్త్యధిపాయ బ్రహ్మణే నమః', ఇత్యాదులు. 'ఓం హాం శివతత్త్వాధిపాయ రుద్రాయ నమః' ఇత్యాదులు.

నాభికన్దాత్సముచ్చార్య ఘంటానాదవిసర్పణమ్ ।
బ్రహ్మాదికారణత్యాగాద్ద్వాదశాంతసమాశ్రితమ్ ॥92॥

మంత్రం చ మనసాఽభిన్నం ప్రాప్తానందరసోపమమ్ ।
ద్వాదశాంతాత్సమానీయ నిష్కలం వ్యాపకం శివమ్ ॥93॥

అష్ట(ష్టా)త్రింశత్కలోపేతం సహస్రకిరణోజ్జ్వలమ్ ।
సర్వశక్తిమయం సాంగం ధ్యాత్వా లింగే నివేశయేత్ ॥94॥

జీవన్యాసౌ భవదేవం లింగే సర్వార్థసాధకః ।

నాభికమలము నుండి ఉచ్చరింపబడుచు ఘంటానాదమువలె నలువైపులా వ్యాపించుచున్న, బ్రహ్మాది కారణత్యాగ పూర్వకముగ ద్వాదశాంతస్థానమును పొందిన మనస్సుకంటే అభిన్నమగు మంత్రమయుడు, నిష్కళుడు, ముప్పది యెనిమిది కళలతో కూడుకున్నవాడు, సహస్ర కిరణములతో ప్రకాశించువాడు, సర్వశక్తిమంతుడు, సాంగుడు, సర్వవ్యాపకుడు అయిన శివుని ధ్యానించుచు, ఆ దేవుని ద్వాదశాంతము నుండి తీసికొనివచ్చి శివలింగముపై స్థాపించాలి. శివలింగముపై చేయు జీవన్యాసము సకల పురుషార్థసాధకముగ నుండాలి.

పిండికాదిషు తు న్యాసః ప్రోచ్యతే సాంప్రతం యథా ॥95॥

పిండికాం చ కృతస్నానాం విలిప్తాం చందనాదిభిః ।
సద్వస్త్రైశ్చ సమాచ్ఛాద్య రంధ్రే చ భగలక్షణే ।96॥

పంచరత్నాదిసంయుక్తాం లింగస్యోత్తరతః స్థితామ్ ।
లింగవత్కృతవిన్యాసాం విధివత్సంప్రపూజయేత్ ॥97॥

ఇపుడు పిండికాది న్యాసవిధానము చెప్పబడుచున్నది. పిండికకు స్నానము చేయించి, చందనాదులు పూసి, సుందర వస్త్రములు కప్పి, దాని భగస్వరూపమగు ఛిద్రమునందు పంచరత్నాదులువేసి, లింగమునకు ఉత్తరమున వుంచాలి. లింగమునందువలె దానియందు కూడ న్యాసము చేసి యథావిధిగ పూజించాలి.

కృతస్నానాదికాం తత్ర లింగమూలే శిలాం న్యసేత్ ।
కృతస్నానాదిసంస్కారం శక్త్యంతం వృషభం తథా ॥98॥

స్నానాది పూజాకార్యక్రమములు పూర్తిచేసి లింగమూలభాగమున శివుని న్యాసం చేయాలి. తరువాత శక్త్యంతవృషభమునకు కూడా స్నానాది సంస్కారములు చేసి స్థాపన చేయాలి.

ప్రణవపూర్వం హుం పూం హ్రీం మధ్యాదన్యతమేన చ ।
క్రియాశక్తియుతాం పిండీం శిలామాధారరూపిణీమ్ ॥99॥

మొదట ప్రణవమునుంచి తరువాత 'హుం పూం హ్రీం' బీజాక్షరములలో ఒకదానిని మధ్య నుంచి ఉచ్చరించుచు క్రియాశక్తి సహితమగు ఆధారరూపశిల(పిండిక)ను పూజించాలి.

భస్మదర్భతిలైః కుర్యాత్ప్రాకారత్రితయం తతః ।
రక్షాయై లోకపాలాంశ్చ సాయుధాన్యోజయేద్బహిః ॥100॥

భస్మ–కుశ–తిలలతో మూడు ప్రాకారములు నిర్మించి, రక్షణార్థమై బయట ఆయుధములతో కూడిన లోకపాలులను నిలిపి పూజించాలి.

ఓం హ్రూం హ్రం క్రియాశక్తయే నమః ।
ఓం హ్రూం హ్రాం హః, మహాగౌరీ (రి) రుద్రదయితే స్వాహేతి చ పిండికాయామ్।
ఓం హాం ఆధారశక్తయే నమః ।
ఓం హాం వృషభాయ నమః ॥101॥

'ఓం హ్రూం హ్రం క్రియాశక్తయే నమః', 'ఓం హ్రూం హ్రాం హః మహాగౌరీ రుద్రదయితే స్వాహా' అనునవి పూజామంత్రములు. 'ఓం హాం ఆధారశక్తయే నమః', 'ఓం హాం వృషభాయ నమః' అను మంత్రములతో పిండికను పూజించాలి.

ధారికాదీప్తిమత్యుగ్రా జ్యోత్స్నా చైతా బలోత్కటాః ।
తథా ధాత్రీ విధాత్రీ చ న్యసేద్వా పంచనాయికాః ॥102॥

వామా జ్యేష్ఠా క్రియా జ్ఞానా వేధా త్రిస్రోఽథ వా న్యసేత్ ।

ధారికా–దీప్తా–అత్యుగ్రా–జ్యోత్స్నా–బలోత్కటా–ధాత్రీ–విధాత్రీ వీరిని పిండికపై న్యాసం చేయాలి. లేదా వామా–జ్యేష్ఠా–క్రియా–జ్ఞానా–వేదా అను అయిదుగురు నాయికలను న్యాసం చేయాలి.

క్రియా జ్ఞానా తథేచ్ఛా చ పూర్వవచ్ఛాంతిమూర్తిషు ॥103॥

తమీ మోహా క్షమీ నిష్ఠా మృత్యుర్మాయాభవజ్వరాః ।
పంచ చాథ మహామోహా ఘోరా రాత్రిభయాజ్వరాః ॥104॥

లేదా క్రియా–జ్ఞాన–ఇచ్ఛా అనుముగ్గురినే న్యాసం చేయాలి. వెనుకటి వలెనే శాంతి మూర్తులలో తమీ–మోహా–క్షమీ(క్షుదా), నిష్ఠా (నిద్రా), మృత్యు– మాయా–భవ–జ్వరా అను భయములను న్యాసం చేయాలి లేదా తమా – మోహా – ఘోరా – రతి – భయజ్వరా (అపజ్వరా) అను అయిదుగురిని న్యాసం చేయాలి.

తిస్రోఽథ వా క్రియా జ్ఞానా తథా బాధాధినాయికా ।
ఆత్మాదిత్రిషు తత్త్వేషు తీవ్రమూర్తిషు విన్యసేత్ ॥105॥

లేదా క్రియా–జ్ఞానా–ఇచ్ఛా అను ముగ్గురు బాధాధినాయికలను తీవ్రమూర్తులగు ఆత్మతత్త్వత్రయముపై న్యాసం చేయాలి.

అత్రాపి పిండికా బ్రహ్మశిలాదిషు యథావిధి ।
గౌర్యాదిసంవరైరేవ పూర్వవత్సర్వమాచరేత్ ॥106॥

అచట కూడా పిండికా–బ్రహ్మశిలాదులపై, వెనుకటివలె గౌర్యాదిమంత్రములతో సకల కార్యములు యథావిధిగ చేయాలి.

ఏవం విధాయ విన్యాసం గత్వా కుండాంతికం తతః ।
కుండమధ్యే మహేశానం మేఖలాసు మహేశ్వరమ్ ॥107॥

క్రియాశక్తిం తథాఽన్యాసు నాదమోష్ఠే చ విన్యసేత్ ।

ఇట్లు న్యాసకర్మ చేసి, కుండము దగ్గరకు వెళ్ళి, దాని లోపల మహేశుని, మేఖలయందు మహేశ్వరుని నాభియందు క్రియాశక్తిని న్యాసం చేయాలి.

ఘటం స్థండిలవహ్నీశైర్నాడీసంధానకం తతః ॥108॥

పద్మతంతుసమాం శక్తిముద్వాతేన సముద్యతామ్ ।
విశన్తీ (న్తీం) సూర్యమార్గేణ నిఃసరన్తీ సముద్గతామ్ ॥109॥

ఏవం సర్వత్ర సంధేయం మూర్తిపైశ్చ పరస్పరమ్ ॥110॥

కలశ–వేది–అగ్ని–శివులతో నాడీసంధానకర్మ చేయాలి. తామరతూడులోని దారము వలె అతిసూక్ష్మమైన శక్తి ఊర్ధ్వగతమగు వాయువు సహాయముతో పైకి లేచి సూర్య(శూన్య)మార్గమున శివునిలో ప్రవేశించును. ఆ ఊర్ధ్వగతశక్తి అచటనుండి బయలుదేరి శూన్యమార్గమున తనలో ప్రవేశించుచున్నట్లు భావన చేయాలి. ఈ విధముగానే మూర్తిపాలుల సంధానము కూడా చేయాలి.

సంపూజ్య ధారికాం శక్తిం కుండే సంతర్ప్య చ క్రమాత్ ।
తత్త్వతత్త్వేశ్వరాన్మూర్తిమూర్తీశాంశ్చ ఘృతాదిభిః ॥111॥

సంపూజ్య తర్పయిత్వా తు సన్నిధౌ సంహితాణుభిః ।
శతం సహస్రమర్ధం వా పూర్ణయా సహ హోమయేత్ ॥112॥

కుండము నందు ఆధారశక్తిని పూజించి, తర్పణము చేసిన తరువాత తత్త్వ-తత్త్వేశ్వర-మూర్తి-మూర్తీశ్వరులను ఘృతాదులతో పూజించి తర్పణము చేయవలెను. తరువాత వారికి సంహితామంత్రములతో నూరు గాని, వేయి గాని, ఐదువందలు గాని హోమములు చేసి పూర్ణాహుతినీయవలెను.

తత్త్వతత్త్వేశ్వరాన్మూర్తి మూర్తీశాంశ్చ కరేణుకాన్ ।
తథా సంతర్ప్య సాన్నిధ్యే జుహుయుర్మూర్తిపా అపి ॥113॥

ఈ విధంగా తత్త్వ-తత్త్వేశ్వరులకు, మూర్తి-మూర్తీశ్వరులకు ఒండొరుల సాన్నిధ్యమున తర్పణములు చేసిన తరువాత మూర్తిపాలకులకు కూడా హోమములు చేయాలి.

తతో బ్రహ్మభిరంగైశ్చ ద్రవ్యకాలానురోధతః ।
సంతర్ప్య శాంతికుంభాయ ప్రేక్షితే కుశమూలతః ॥114॥

లింగమూలం చ సంస్పృశ్య జపేయుర్హోమసంఖ్యయా ।
సన్నిధానం హృదా కుర్యుర్వర్మణా చావగుంఠనమ్ ॥115॥

తరువాత ద్రవ్యకాలానుసారము వేదములతోను, అంగములతోను తర్పణముచేసి శాంతికలశజలముతో ప్రోక్షించిన కుశమూలములతో లింగమూలభాగమును స్పృశించి, ఎన్ని హోమములో అన్నిసార్లు జపము చేసి, హృదయమంత్రముతో సంనిధాపనమును, కవచమంత్రముతో ఆచ్ఛాదనమును చేయాలి.

ఏవం సంశోధ్య బ్రహ్మాదివిష్ణ్వంతాదివిశుద్ధయే ।
విధాయ పూర్వవత్సర్వం హోమసంఖ్యాజపాదికమ్ ॥116॥

ఈ విధంగా సంశోధనము చేసి లింగోర్ధ్వభాగమున బ్రహ్మను,మూలభాగమున విష్ణువును పూజించి, శుద్ధినిమిత్తమై వెనుకటి అన్ని కార్యములు పూర్తిచేసి, హోమసంఖ్యానుసారము జపాదులు చేయాలి.

కుశమధ్యాగ్రయోగేన (ణ) లింగమధ్యాగ్రకం స్పృశేత్ ।
యథా యథా చ సంధానం తదిదానీమిహోచ్యతే ॥117॥

కుశమధ్యభాగముచే లింగమధ్యభాగమును, కుశాగ్రభాగముచే లింగాగ్రభాగమును స్పృశించవలెను. ఏ మంత్రముతో ఏ విధంగా సంధానము చేయవలెనో చెప్పబడుచున్నది.

ఓం హాం హం, ఓమ్, ఓమ్, ఓమ్, ఎమ్, ఓం భూం
భూం బాహ్యామూర్తయే నమః । ఓం హాం వామ్, అమ్, ఓమ్,
అం షామ్ ఓం భూం భూం వాం వహ్నిమూర్తయే నమః ॥118॥

'ఓం హాం హం ఓం ఓం ఓం ఏం ఓం భూం భూం బాహ్యామూర్తయే నమః', 'ఓం హాం వామ్ ఆమ్ ఓం ఆమ్ షామ్ ఓం భూం భూం వాం వహ్నిమూర్తయే నమః'

ఏవం చ యజమానాదిమూర్తిభిరభిసంధేయమ్ ।
పంచమూర్త్యాత్మకేఽప్యేవం సంధానం హృదయాదిభిః ॥119॥

మూలేన స్వీయబీజైర్వా జ్ఞేయం తత్త్వత్రయాత్మకే ।

ఇదే విధంగానే యజమానాది మూర్త్యభిసంధానము కూడ చేయాలి. పంచమూర్త్యాత్మకుడైన శివుని సంధానకర్మ కూడా హృదయాదిమంత్రములతో ఈ విధంగానే చేయాలి. త్రితత్త్వాత్మకస్వరూపము నందు సంధానకర్మ మూలమంత్రముతో గాని, స్వస్వ బీజమంత్రములతో గాని చేయవలెనని గ్రహించవలెను.

శిలాపిండీ వృషేష్వేవం పూర్ణాభిన్నం సుసంవరైః ॥120॥

భాగాభాగవిశుద్ధ్యర్థం హోమం కుర్యాచ్ఛతాదికమ్ ।
న్యూనాదిదోషమోక్షాయ శివేనాష్టాధికం శతమ్ ॥121॥

హుత్వాఽథ యత్కృతం కర్మ శివశ్రోతే నివేదయేత్ ।

శిలా–పిండికా–వృషభములకు కూడా సంధానము ఈ విధంగానే చేయాలి. ఒక్కొక్క భాగము శుద్ధి కొరకు దాని మంత్రములతో శతాది హోమములు చేయాలి. న్యూనతాది దోషపరిహారార్థం శివమంత్రముతో నూట ఎనిమిది హోమములు చేసి, చేసిన కర్మను గూర్చి శివునకు చెవిలో ఈ క్రింది విధంగా నివేదించాలి.

ఏతత్సమన్వితం త్వచ్ఛక్త్యా చ మయా ప్రభో ॥122॥

ఓం నమో భగవతే రుద్రాయ రుద్ర నమోఽస్తు తే ।
విధిపూర్ణమపూర్ణం వా స్వశక్త్యాఽఽపూర్య గృహ్యతామ్ ॥123॥

'ప్రభూ! నేనీకార్యమును నీ శక్తిచేతనే చేయగలిగితిని. భగవంతుడగు రుద్రునకు నమస్కారము. రుద్రదేవా! నీకు నమస్కారము. కర్మ విధిపూర్వకమయిననూ, కాకపోయినను, నీవు నీ శక్తిచేతనే దీనిని పరిపూర్ణము చేసి గ్రహించుము' అని.

ఓం హ్రీం శాంకరి పూరయ స్వాహా, ఇతి పిణ్డికాయామ్ ॥124॥

అథ లింగే న్యసేత్ జ్ఞానీ క్రియాఖ్యం పీఠవిగ్రహే ।
ఆధారరూపిణీం శక్తిం న్యసేద్బ్రహ్మశిలోపరి ॥125॥

'ఓం హ్రీం శాంకరి పూరయ స్వాహా' అని చెప్పి పిండికపై న్యాసం చేయాలి. తరువాత జ్ఞానియగు పురుషుడు లింగమున క్రియాశక్తిని, పీఠవిగ్రహమయిన బ్రహ్మశిలపైన ఆధారరూపిణియగు శక్తిని న్యాసం చేయాలి.

నిబధ్య సప్తరాత్రం వా పంచరాత్రం త్రిరాత్రకమ్ ।
ఏకరాత్రమథో వాఽపి యద్వా సద్యోఽధివాసనమ్ ॥126॥

వినాఽధివాసనం యాగః కృతోఽపి న ఫలప్రదః ।

ఏడు రాత్రులు లేదా అయిదు రాత్రులు లేదా మూడు రాత్రులు దానిని నిరోధించి వెంటనే అధివాసనం చేయించాలి. అధివాసనము లేకుండా చేసిన యాగము ఫలదాయకము కాదు. అధివాసనము తప్పక చేయాలి.

స్వమంత్రైః ప్రత్యహం దేయమాహుతీనాం శతం శతమ్ ॥127॥

శివకుంభాదిపూజాం చ దిగ్బలిం చ నివేదయేత్ ।
గుర్వాదిసహితో వాసో రాత్రౌ నియమపూర్వకమ్ ।
అధివాసః స వసతేరధేర్భావే ఘ ఈరితః ॥128॥

అధివాసనకాలమున ప్రతినిత్యము దేవతలకు వారి వారి మంత్రములతో వందేసి హోమములు చేసి, శివకలశాదులకు పూజ చేసి, దిక్కులందు బలిసమర్పణ చేయాలి. గుర్వాది పూజ్యులతో నియమపూర్వకముగా ఒక రాత్రిని గడుపుట అధివాసనము. అధిపూర్వక వస్ ధాతువునకు భావార్థమున ఘఙ్ ప్రత్యయము చేర్చుట వలన 'అధివాస' శబ్దము నిష్పన్నమగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రతిష్ఠాయామధివాసనవిధికథనం నామ షణ్ణవతితమోఽధ్యాయః ॥96॥

అగ్నిమహాపురాణంలో ప్రతిష్ఠాకార్యమున అధివాసనవిధి కథనమనే తొంబై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తనవతితమోఽధ్యాయః - తొంబై ఏడవ అధ్యాయం

శివప్రతిష్ఠావిధిః - శివప్రతిష్ఠావిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

ప్రాతర్నిత్యవిధిం కృత్వా ద్వారపాలప్రపూజనమ్ ।
ప్రవిశ్య ప్రాగ్విధానేన దేహశుద్ధ్యాదిమాచరేత్ ॥1॥

స్కందా! ప్రాతఃకాలమున నిత్యకర్మలు ముగించుకుని ద్వారదేవతలను పూజించి మండపము ప్రవేశించి పూర్వోక్తవిధానమున దేహశుద్ధ్యాదులు చేసుకొనవలెను.

దిక్పతీంశ్చ సమభ్యర్చ్య శివకుంభం చ వర్ధనీమ్ ।
అష్టముష్టికయా లింగం వహ్నిం సంతర్ప్య చ క్రమాత్ ॥2॥

దిక్పాలకులను, శివకలశమును, వర్ధనిని పూజించి, అష్టముష్టికతో శివలింగమును పూజించి క్రమముగ హెూమంచేసి అగ్నిదేవుని సంతృప్తిపరచాలి.

శివాజ్ఞాతస్తతో గచ్ఛేత్ప్రాసాదం శస్త్రముచ్చరన్ ।
తద్గతాన్ ప్రక్షిపేద్విఘ్నాన్హుమ్ఫడంతశరాణునా ॥3॥

శివాజ్ఞననుసరించి 'అస్త్రాయఫట్' అని ఉచ్చరించుచు మందిరము ప్రవేశించి 'అస్త్రాయ హూం ఫట్' అని ఉచ్ఛరించుచు విఘ్నములను తొలగించాలి.

తన్మధ్యే స్థాపయేల్లింగం వేధదోషవిశంకయా ।
తస్మాన్మధ్యం పరిత్యజ్య యవార్ధేన యవేన వా ॥4॥

కించిదీశానమాశ్రిత్య శిలామధ్యే నివేశయేత్ ।

వేధదోషశంకకు అవకాశము నీయకుండా సరిగ్గా మండపమధ్యమున శివలింగస్థాపన చేయరాదు. మధ్యభాగమును విడిచి ఒక యవ లేదా అర్ధయవ ఈశాన్యమువైపు జరిగివున్నట్టు ఆధారశిలపై స్థాపించాలి.

మూలేన తామనంతాఖ్యం సర్వాధారస్వరూపిణీమ్ ॥5॥

సర్వగాం సృష్టియోగేన విన్యసేదచలాం శిలామ్ ।
అథవాఽనేన మంత్రేణ శివస్యాసనరూపిణీమ్ ॥6॥

ఓం నమో వ్యాపినీ భగవతి స్థిరేఽచలే ధ్రువే ।
హ్రీం లం హ్రీం స్వాహా ॥7॥

త్వయా శివాజ్ఞయా శక్తే స్థాతవ్యమిహ సంతతమ్ ।
ఇత్యుక్త్వా స సమభ్యర్చ్య నిరుధ్యాద్రోధముద్రయా ॥8॥

మూలమంత్రము నుచ్చరించుచు అనంతనామధారిణి, సర్వాధారస్వరూపిణి, సర్వవ్యాపినియగు శిలను సృష్టియోగముతో స్థిరముగా స్థాపించాలి. లేదా 'ఓం నమో వ్యాపిని భగవతి స్థిరేఽచలే ధ్రువే హ్రీం లం హ్రీం స్వాహా' అను మంత్రముతో శివాసనస్వరూపమగు ఆ శిలను పూజించాలి. పూజచేయుటకు ముందు 'ఆధారశక్తి స్వరూపిణియగు ఓ శిలా! శివుని ఆజ్ఞానుసారము నీవు ఇచ్చట ఎల్లపుడు స్థిరముగా నుండుము' అని ప్రార్థించవలెను. పూజానంతరము అవరోధినీ ముద్రతో శిలను స్థిరముగా స్థాపించాలి.

వజ్రాదీని చ రత్నాని తథోశీరాదికౌషధీః ।
లోహాన్హేమాదికాంస్యాంతాన్హరితాలాదికాంస్తథా ॥9॥

ధాన్యప్రభృతిసస్యాంశ్చ పూర్వముక్తాననుక్రమాత్ ।
ప్రభారాగత్వదేహత్వవీర్యశక్తిమయానిమాన్ ॥10॥

భావయన్నేకచిత్తస్తు లోకపాలేశసంవరైః ।
పూర్వాదిషు చ గర్తేషు న్యసేదేకైకశః క్రమాత్ ॥11॥

వజ్రాది రత్నములు, వట్టివేళ్ళు మొదలైన ఓషధులు, సువర్ణాది లోహములు, కాంస్యాది ధాతువులు, హరితాళాదులు, ధాన్యాది సస్యములు, వెనుక చెప్పిన ఇతర వస్తువులను క్రమముగా ఒకచోట చేర్చి వీటిని ప్రభా-ఆరోగ్య-దేహ-వీర్య-శక్తి రూపములని భావన చేయాలి. ఏకాగ్రచిత్తముతో భావించి లోకపాలకులకు, శివునకు సంబంధించిన మంత్రములతో ఈ వస్తువులను ఒక్కొక్కటిగ పూర్వాది కుండములందు వేయవలెను.

హేమజం తారజం కూర్మం వృషం వా ద్వారసమ్ముఖమ్ ।
సరిత్తటమృదా యుక్తం పర్వతాగ్రమృదాఽథ వా ॥12॥

ప్రక్షిపేన్మధ్యగర్తాదౌ యద్వా మేరుం సువర్ణజమ్ ।
మధూకాక్షతసంయుక్తమంజనేన సమన్వితమ్ ॥13॥

పృథివీం రాజతీం యద్వా యద్వా హేమసముద్భవామ్ ।
సర్వబీజసువర్ణాభ్యాం సమాయుక్తాం వినిక్షిపేత్ ॥14॥

స్వర్ణజం రాజతం వాఽపి సర్వలోహసముద్భవమ్ ।
సువర్ణం కృశరాయుక్తం పద్మనాలం తతో న్యసేత్ ॥15॥

బంగారముతో లేదా రాగితో చేసిన తాబేలును గాని, వృషభమును గాని ద్వారమునకెదురుగా వుంచి, నదీతీరము నందలి మట్టితో గాని, పర్వతశిఖరమునందలి మట్టితో గాని, మధ్యనున్న గర్తమును నింపాలి. లేదా సువర్ణనిర్మితమగు మేరువును, మధూకాక్షతలను అంజనములతో కలిపి ఆ కుండమున వేయాలి. లేదా బంగారముతో గాని, వెండితో గాని చేసిన పృథివిని, సకల బీజములతో నిండిన కుండను సువర్ణమును మధ్యనున్న కుండములో వేయాలి. లేదా బంగారము, వెండి లేదా ఇతర లోహములను కలిపి చేసిన సువర్ణమయకేసరములుగల పద్మమును గాని, అనంత (నాగ) మూర్తిని గాని అచట వేయాలి.

దేవదేవస్య శక్త్యాదిమూర్తిపర్యంతమాసనమ్ ।
ప్రకల్ప్య పాయసేనాథ లిప్త్వా గుగ్గులునాఽథ వా ।
శ్వభ్రమాచ్ఛాద్య వస్త్రేణ తనుత్రేణాస్త్రరక్షితమ్ ॥16॥

శక్తి మొదలు మూర్తి వరకు గల తత్త్వములను దేవాధిదేవునకు ఆసనముగా ఏర్పరచి, దానిపై పాయసము, గుగ్గులు పూసి, వస్త్రముతో గర్తను కప్పి అస్త్రమంత్రములతో దానికి రక్షణ కల్పించాలి.

దిక్పతిభ్యో బలిం దత్త్వా సమాచాంతోఽథ దేశికః ॥17॥

శివేన వా శిలాశ్వభ్రసంగదోషనివృత్తయే ।
శస్త్రేణ వా శతం సమ్యగ్జుహుయాత్పూర్ణయా సహ ॥18॥

ఆచార్యుడు దిక్పాలకులకు బలియిచ్చి, ఆచమనము చేసి, శిలాగర్తసంగదోషనివృత్తికి శివమంత్రముతో గాని, అస్త్రమంత్రముతో గాని విధిపూర్వకముగ నూరు హోమములు చేసి, పూర్ణాహుతినీయవలెను.

ఏకైకాహుతిదానేన సంతర్ప్య వాస్తుదేవతాః ।
సముత్థాప్య హృదా దేవమాసనం మంగలాదిభిః ॥19॥

వాస్తుదేవతల కొరకు ఒక్కొక్క హోమము చేసి, సంతృప్తి పరచి, హృదయమంత్రముతో దేవుని లేపి మంగళవాద్య – మంగళపఠనాదులతో తీసికొనిరావలెను.

గురుర్దేవాగ్రతో గచ్ఛేన్మూర్తిపైశ్చ దిశి స్థితైః ।
చతుర్భిః సహ కర్తా చ దేవయానస్య పృష్ఠతః ॥20॥

గురువు దేవునకు ముందు నడుచుచుండగా, యజమానుడు నాలుగుదిక్కులందున్న మూర్తిపాలులతో దేవుని వాహనమునకు వెనుక నడవవలెను.

ప్రాసాదాది పరిభ్రమ్య భద్రాఖ్యద్వారసంముఖమ్ ।
లింగం సంస్థాప్య దత్త్వాఽర్ఘ్య ప్రాసాదం సన్నివేశయేత్ ॥21॥

దేవాలయమునకు నాలుగువైపులా త్రిప్పి, శివలింగమునకు భద్రద్వారము ఎదుట స్నానము చేయించి, అర్ఘ్యమిచ్చి, లోనికి తీసుకుని వెళ్ళవలెను.

ద్వారేణ ద్వారబంధేన ద్వారదేశేన తచ్ఛిలా ।
ద్వారబంధే శిఖాశూన్యే తదర్ధేనాథ తద్వృతే (?) ॥22॥

వర్జయన్ద్వారసంస్పర్శం ద్వారేణైవ మహేశ్వరమ్ ।
దేవగృహసమారంభే కోణేనాపి ప్రవేశయేత్ ॥23॥

తెరచిన ద్వారముగుండా గాని, ద్వారమునకై నిర్ణయించిన స్థానము ద్వారా గాని దేవుని దేవాలయములోనికి తీసుకొనివెళ్ళవలెను. ఇది ఏదియు లేనిచో ద్వారమును బంధించు శిలమీదుగా గాని, శూన్యమార్గమునుండి గాని,

లేదా ఆ శిలపైనుండి గాని, ఆలయములోనికి తీసుకొనివెళ్ళవలెను. మహేశ్వరుని ద్వారము నుండియే లోనికి తీసుకొనివెళ్ళవలెను. కాని ద్వారస్పర్శ కలుగకుండ తీసుకొని వెళ్ళవలెను. దేవాలయప్రారంభము జరుగుచున్నప్పుడు మాత్రము ఏ మూలనుండి యైనను శివలింగమును లోనికి తీసుకొని వెళ్ళవచ్చును.

అయమేవ విధిర్జ్ఞేయోఽ వ్యక్తలింగేఽ పి సర్వతః ।
గృహే ప్రవేశనం ద్వారే లోకైరపి సమీరితా(త)మ్ ॥24॥

స్థూలశివలింగమును లోనికి తీసుకుని వెళ్ళునపుడు ఇదియే విధానము. గృహములో ప్రవేశించుటకు ద్వారమే మార్గమను విషయము సాధారణ మానవులకు కూడా తెలియును.

అపద్వారప్రవేశేన విదుర్గోత్రక్షయం గృహమ్ ।
అథ పీఠే చ సంస్థాప్య లింగం ద్వారస్య సమ్ముఖమ్ ॥25॥

తూర్యమంగలనిర్ఘోషైర్దూర్వాక్షతసమన్వితమ్ ।
సముత్తిష్ఠ హృదేత్యుక్త్వా మహాపాశుపతం పఠేత్ ॥26॥

ద్వారము లేని గృహమునందు ప్రవేశించినచో గోత్రనాశనమగునవి శాస్త్రము. శివలింగమును ద్వారము ఎదుట వుంచి నానావిధములగు వాద్యములతో, మంగళధ్వనులతో, దూర్వాక్షతాదులు సమర్పించి 'లముత్తిష్ఠ నమః' అని అనుచు మహాపాశుపతమంత్రమును పఠించాలి.

అపనీయ ఘటం శ్వభ్రాద్దేశికో మూర్తిపైః సహ ।
మంత్రం సంధారయిత్వా తు విలిప్తం కంకుమాదిభిః ॥27॥

శక్తిశక్తిమతోరైక్యం ధ్యాత్వా చైవ తు రక్షితమ్ ।
(లయాంతం మూలముచ్చార్య స్పృష్ట్వా శ్వభ్రే నివేశయేత్॥28॥

ఆచార్యుడు గర్తమునందుంచిన ఘటమును వెలుపలకు తీసి, మూర్తిపాలకులతో కూడ దానిని యంత్రమునందు స్థాపించి, దానిపై కుంకుమాదిలేపముచేసి, శక్తి-శక్తిమంతుల ఏకత్వమును భావించుచు, లయాంతమూలమంత్రము నుచ్చరించుచు ఆలంబన లక్షితమగు ఆ ఘటమును స్పర్శపూర్వకముగ గర్తమునందు స్థాపించాలి.

అంశేన బ్రహ్మభాగస్య యద్వా అంశద్వయేన చ ।
అర్ధేన వాఽ ష్టమాంశేన సర్వస్యాథ ప్రవేశనమ్ ॥29॥

బ్రహ్మభాగమునందలి ఒక అంశమును గాని, రెండు అంశములను గాని, సగభాగమును గాని, ఎనిమిదవ అంశము గాని, లేదా బ్రహ్మభాగమునంతటిని గాని గర్తములోనుండునట్లు స్థాపించాలి.

పిధాయ సీసకం నాభిర్దీర్ఘాభిః సుసమాహితః ।
శ్వభ్రం వాలుకయాఽఽ పూర్య బ్రూయాత్ స్థిరీభవేతి చ ॥ 30॥

నాభిపర్యంతము దీర్ఘలతోపాటు సీసమును కప్పి, ఏకాగ్రచిత్తుడై, క్రింది గర్తమును ఇసుకతో పూడ్చి 'దేవా! నీవు సుస్థిరముగా నుండుము' అని ప్రార్థించాలి.

తతో లింగే స్థిరీభూతే ధ్యాత్వా సకలరూపిణీమ్ ।
మూలముచ్చార్య శక్త్యంతం స్పృష్ట్వా చ నిష్కలం న్యసేత్ ॥31॥

ఈ విధముగ లింగము సుస్థిరమైన తరువాత రూపవంతుడగు పరమేశ్వరుని ధ్యానము చేసి, శక్త్యంతమూల మంత్రమునుచ్చరించుచు, శివలింగమును స్పృశించి, దానిపై నిష్కలీకరణన్యాసమును చేయాలి.

స్థాప్యమానం యదా లింగే యామీం దిశమథాఽఽశ్రయేత్ ।
తత్తద్దిగీశమంత్రేణ పూర్ణాంతం దక్షిణాన్వితమ్ ॥32॥

శివలింగప్రతిష్ఠలో ఆ యా దిక్కులలో ఆయా దిక్పాలకుల మంత్రముల నుచ్చరించుచు పూర్ణాహుతి పర్యంతము హోమములు చేసి దక్షిణలీయవలెను.

సవ్యస్థానే చ వక్త్రే చ చలితే స్ఫుటితేఽథ వా।
జుహుయాన్మూలమంత్రేణ బహురూపేణ వా శతమ్ ॥33॥

శివలింగము నుండి శబ్దము వచ్చినా, దాని ముఖభాగము కదిలినా, లేదా బ్రద్దలయినా, మూలమంత్రముతో గాని లేదా బహురూపమంత్రములతోగాని నూరు హోమములు చేయాలి.

కిం చాన్యేష్వపి దోషేషు శివశాంతిం సమాశ్రయేత్ ।
ఉక్తన్యాసవిధిం లింగే కుర్యాదేవం న దోషభాక్ ॥34॥

ఇట్టి ఇతర దోషములేవైనను ఎదురైనచో, శాస్త్రోక్తప్రకారము శాంతి చేయాలి. ఇట్లు శివలింగ న్యాసము చేసినచో, కర్తకు (లేదా యజమానునికి) ఎటువంటి దోషము అంటదు.

పీఠబంధమతః కృత్వా లక్షణస్యాంశలక్షణమ్ ।
గౌరీమంత్రం లయం నీత్వా సృష్ట్వా పిండీం చ విన్యసేత్ ॥35॥

తరువాత లక్షణస్వర్శరూపమగు పీఠబంధము చేసి గౌరీమంత్రముతో దానిని లయముచేసి, పిండికపై సృష్టిన్యాసం చేయాలి.

సంపూర్య పార్శ్వసంధిం చ బాలుకావజ్రలేపతః ।
తతో మూర్తిధరైః సార్ధం గురుః శాంతిపటోర్ధ్వతః ॥36॥

సంస్నాప్య కలశైరన్యైస్తద్వత్పంచామృతాదిభిః ।
విలిప్య చందనాద్యైశ్చ సంపూజ్య జగదీశ్వరమ్ ॥37॥

ఉమామహేశమంత్రాభ్యాం తౌ స్పృశేల్లింగముద్రయా ।

లింగము ప్రక్కలందున్న గర్తమునందలి ఛిద్రమును ఇసుకతోను, వజ్రలేపముతోను పూడ్చవలెను. తరువాత గురువు మూర్తిపాలకసమేతుడై శాంతికలశమునందలి సగము జలముతో శివలింగమునకు స్నానము చేయించి, ఇతర కలశముల జలముతోను, పంచామృతముతోను స్నానము చేయించి, చందనాదులు పూసి, జగదీశ్వరుని పూజించి, ఉమామహేశ్వరమంత్రము పఠించుచు, లింగముద్రతో వారిరువురిని స్పృశించాలి.

తతస్త్రితత్త్వవిన్యాసం షడధ్వాదిపురఃసరమ్ ॥38॥

కృత్వా మూర్తి తదీశానామంగానాం బ్రహ్మణామథ ।
జ్ఞానలింగే క్రియాపీఠే విన్యస్య స్నాపయేత్తతః ॥39॥

షడధ్వన్యాసపూర్వకముగ త్రితత్త్వన్యాసము చేసి, మూర్తిన్యాస-దిక్పాలన్యాస-అంగన్యాస-బ్రహ్మన్యాస-పూర్వకముగా లింగమున జ్ఞానశక్తిని, పీఠమున క్రియాశక్తిని న్యాసము చేసి తరువాత స్నానం చేయించాలి.

గంధైర్విలిప్య సంధూప్య వ్యాపిత్వేన శివే న్యసేత్ ।
స్రగ్ధూపదీపనైవేద్యైర్హృదయేన ఫలాని చ ॥40॥

గంధముపూసి, ధూపము సమర్పించి, వ్యాపకధూపమున పరమశివుని న్యాసము చేసి, హృదయమంత్రముతో పుష్పమాలా-ధూప-దీప-నైవేద్యఫలములను సమర్పించాలి.

వినివేద్య యథాశక్తి సమాచమ్య మహేశ్వరమ్ ।
దత్త్వాఽర్ఘ్యం చ జపం కృత్వా నివేద్య వరదే కరే ॥41॥

చంద్రార్కతారకం యావన్మంత్రేణ శైవమూర్తిపైః ।
స్వేచ్ఛయైవ త్వయా నాథ స్థాతవ్యమిహ మందిరే ॥42॥

తరువాత ఆచమన పూర్వకముగ యథాశక్తి విశేషార్ఘ్యమిచ్చి, మంత్రము జపించి, పరమేశ్వరుని వరదాయక హస్తమున ఆ జపము నర్పించి, "దేవా! సూర్యచంద్రనక్షత్రములున్నంతవరకు నీవు, నీ మూర్తీశ్వరులు, మూర్తి పాలకులతోను కలసి స్వేచ్ఛానుసారముగ ఈ ఆలయమున సర్వదా నివసింపుము" అని ప్రార్థించాలి.

ప్రణమ్యైవం బహిర్గత్వా హృదా వా ప్రణవేన వా ।
సంస్థాప్య వృషభం పశ్చాత్పూర్వవద్బలిమాచరేత్ ॥43॥

తరువాత ప్రణామముచేసి, బయటకు వెళ్ళి, హృదయమంత్రముతో గాని, ప్రణవముతోగాని, వృషభస్థాపనము చేసి, బలి నివేదనం చేయాలి.

న్యూనాదిదోషమోక్షాయ తతో మృత్యుజితా శతమ్ ।
శివేన సశివో హుత్వా శాంత్యర్థం పాయసేన చ ॥44॥

తరువాత న్యూనత్వాది దోషపరిహారమునకు మృత్యుంజయమంత్రముతో, సమిధలతో నూరు హోమములు చేయాలి. శాంతి కొరకు పాయసముతో హోమం చేయాలి.

జ్ఞానాజ్ఞానకృతం యచ్చ తత్పూరయ మహావిభో ।
హిరణ్యపశుభూమ్యాదిగీతవాద్యాదిహేతవే ॥

అంబికేశాయ తద్భాక్త్యా శక్త్యా సర్వం నివేదయేత్ ॥
దానం మహోత్సవం పశ్చాత్కుర్యాద్దినచతుష్టయమ్ ॥46॥

త్రిసంధ్యం త్రిదినం మంత్రీ హోమయేన్మూర్తిపైః సహ ।
చతుర్థేఽహని పూర్ణాం చ చరుకం బహురూపిణా ॥47॥

తరువాత "ఓ మహాదేవా! తెలిసి గాని, తెలియక గాని, చేసిన కర్మలందేవైన లోపములున్నచో నీవు వాటిని పూరించుము అని ప్రార్థించి, యథాశక్తి సువర్ణ-పశు-భూమ్యాది సంపదలను సమర్పించి, గీతవాద్యాది మంగళవాద్యములతో సర్వకారణభూతుడు, అంబికానాథుడు అయిన శివుని భక్తితో అర్చించాలి. తరువాతి నాలుగు దినములలో మొదటి మూడు రోజులు అవిచ్ఛిన్నముగ దానములు ఉత్సవములు నిర్వహించి, చివరి దినమున మంత్రజ్ఞుడైన గురువు మూర్తిపాలకులతో కలిసి హోమములు చేసి నాల్గవదినమున పూర్ణాహుతినిచ్చి, బహురూప మంత్రములతో చరునివేదనం చేయాలి.

నివేద్య సర్వకుండేషు సంపాతహుతిశోధితమ్ ।
దినచతుష్టయం యావన్న నిర్మాల్యం తదూర్ధ్వతః ॥48॥

నిర్మాల్యాపనయం కృత్వా స్నాపయిత్వా తు పూజయేత్ ।
పూజా సామాన్యలింగేషు కార్యా సాధారణాణుభిః ॥49॥

అన్ని కుండములనుండియు, సంపాతాహుతిచే శోధితమైన చరువును అర్పించాలి. నాలుగు దినముల తరువాత నిర్మాల్యమును తొలగించి, స్నానము చేయించి, పూజించాలి. సాధారణ లింగములకు సాధారణ మంత్రముతో పూజచేయాలి.

విహాయ లింగచైతన్యం కుర్యాత్ స్థాణువిసర్జనమ్ ।
అసాధారణలింగేషు క్షమస్వేతి విసర్జనమ్ ॥50॥

లింగచైతన్యమును విడిచి స్థాణువిసర్జనం చేయాలి. అసాధారణ లింగముల విషయమున 'క్షమస్వ' ఇత్యాదికములు చెప్పి విసర్జనం చేయాలి.

ఆవాహనమభివ్యక్తిర్విసర్గః శక్తిరూపతా ।
ప్రతిష్ఠాంతే క్వచిత్ప్రోక్తం స్థిరాద్యాహుతిసప్తకమ్ ॥51॥

ఆవాహనము, అభివ్యక్తి, విసర్గము, శక్తి, రూపతా అను అయిదు విషయములు ప్రధానమైనవి. ప్రతిష్ఠాంతమున స్థిరత్వాదిగుణసిద్ధికి ఏడు హోమములు చేయు పద్ధతి గూడా వున్నది.

స్థిరస్తథాఽప్రమేయశ్చానాదిబోధస్తథైవ చ ।
నిత్యోఽథ సర్వగశ్చైవావినాశీ దృష్ట ఏవ చ ॥52॥

ఏతే గుణా మహేశస్య సన్నిధానాయ కీర్తితాః ।

శివుడు స్థిరుడు, అప్రమేయుడు, అనాదిబోధస్వరూపుడు, నిత్యుడు, సర్వవ్యాపకుడు, నాశరహితుడు, ఆత్మతృప్తుడు. ఈ గుణములన్నియు మహేశ్వరసాన్నిధ్య నిరూపణమునకు చెప్పబడినవి.

ఓం నమః శివాయ స్థిరో భవేత్యాహుతీనాం క్రమః ॥53॥

ఏవమేతచ్చ సంపాద్య విధాయ శివకుంభవత్ ।
కుంభద్వయం చ తన్మధ్యాదేకకుంభాంభసా భవమ్ ॥54॥

సంస్నాప్య తద్వితీయం చ కర్తృస్నానాయ ధారయేత్ ।
దత్త్వా బలిం సమాచమ్య బహిర్గచ్ఛేచ్ఛివాజ్ఞయా ॥55॥

'ఓం నమః శివాయ స్థిరో భవ నమః స్వాహా' ఇత్యాదికము ఆహుతిక్రమము. తరువాత శివకలశముల వంటి రెండు వేరు కలశములను సిద్ధము చేసుకొని, ఒక కలశజలముతో శివునకు స్నానముచేయించి, రెండవ కలశజలమును యజమాని స్నానమునకు వుంచవలెను. బలియిచ్చి, ఆచమనము చేసి, శివానుజ్ఞను పొంది బయటకు రావలెను.

జగతీ బాహ్యతశ్చండమైశాన్యాం దిశి మందిరే ।
ధామగర్భప్రమాణే చ సుపీఠే కల్పితాసనే ॥56॥

పూర్వవన్న్యాసహోమాది విధాయ ధ్యానపూర్వకమ్ ।
సంస్థాప్య విధివత్తత్ర బ్రహ్మాంగైః పూజయేత్తతః ॥57॥

మండపమునకు వెలుపల ఈశాన్యమున చండునకు ధామగర్భప్రమాణమంతటి ఉత్తమపీఠముపై ఆసనము కల్పించి స్థాపించి వెనుకటివలె న్యాసహోమాదులు చేయాలి. ధ్యానపూర్వకముగ సద్యోజాతాదుల స్థాపన చేసి, అచట బ్రహ్మాంగములతో యథావిధిగ పూజించాలి.

అంగాని పూర్వముక్తాని బ్రహ్మాణి త్వణునా యథా ॥58॥

బ్రహ్మాంగములు ఇంతకు ముందు చెప్పబడినవి. మంత్రములతో పూజచేయు విధానమును ఆలకించుము.

ఏ (ఓం) వం సద్యోజాతాయ హూం ఫట్ నమః ।
ఓం విం వామదేవాయ హ్రూం ఫట్ నమః ।
ఓం వుమ్, అఘోరాయ హ్రూం ఫట్ నమః ।
ఓం ఏవం (ఏవమ్, ఓం) చేం (వేం) తత్పురుషాయ
వోమీశానాయ చ హ్రూం ఫట్ నమః ॥59॥

'ఓం వం సద్యోజాతాయ హూం ఫట్ నమః, ఓం విం వామదేవాయ హ్రూం ఫట్ నమః, ఓం వుమ్ అఘోరాయ హ్రూం ఫట్ నమః, ఓం (ఏవం) వేం తత్పురుషాయ హ్రూం ఫట్ నమః, ఓం ఈశానాయ హ్రూం ఫట్ నమః, అనునవి మంత్రములు.

జపం నివేద్య సంతర్ప్య విజ్ఞాప్య నతిపూర్వకమ్ ।
దేవః సన్నిహితో యావత్తావత్త్వం సన్నిధో భవ ॥60॥

న్యూనాధికం చ యత్కించిత్కృతమజ్ఞానతో మయా ।
త్వత్ప్రసాదేన చండేశ తత్సర్వం పరిపూరయ ॥61॥

ఈ విధంగా జపము, తర్పణము చేసి, స్తుతిపూర్వకముగా – "ఓం చండేశా! శివుడు వున్నంతవరకు నీవు ఇచటనే వుండుము. అజ్ఞానవశమున నేను చేసిన దోషకర్మలన్నియు నీ కృపచే పరిపూర్ణములగు గాక! ఆ లోపములను నీవే పూరించుము" అని ప్రార్థించాలి.

బాణలింగే బాణరోహే సిద్ధలింగే స్వయంభువి ।
ప్రతిమాసు చ సర్వాసు న చండోఽధికృతో భవేత్ ॥62॥

బాణలింగము, లోహలింగము, సిద్ధలింగము, స్వయంభూలింగము, ఇతర అన్ని ప్రతిమలకు సంబంధించిన నిర్మాల్యవిషయమున చండేశ్వరునకు అధికారము లేదు.

అద్వైతభావనాయుక్తే స్థండిలేశవిధావపి ।
అభ్యర్చ్య చండం ససుతం యజమానం హి భార్యయా ॥63॥

పూర్వస్థాపితకుంభేన స్నాపయేత్స్నాపకః స్వయమ్ ।

అద్వైతభావనాయుక్తుడగు యజమాని విషయమున, స్థండిలేశవిధివిషయమునను చండేశుని కధికారము లేదు. చండేశుని పూజించి, స్నానము చేయించు గురువే పత్నీపుత్రసమేతుడై యజమానునకు పూర్వము సిద్ధము చేసుకొన్న కలశజలముతో స్వయముగా స్నానం చేయించాలి.

స్థాపకం యజమానోఽపి సంపూజ్య చ మహేశవత్ ॥64॥

విత్తశాఠ్యం వినా దద్యాద్భూహిరణ్యాదిదక్షిణామ్ ।

యజమానుడు గూడా స్నానము చేయించిన గురువును మహేశ్వరునివలె పూజించి, ధనలోభము చేయక భూ–సువర్ణాది దక్షిణలతో సత్కరించాలి.

మూర్తిపాన్విధివత్పశ్చాజ్జాపకాన్బ్రాహ్మణాంస్తథా ॥65॥

దైవజ్ఞం శిల్పినం ప్రార్చ్య దీనానాథాది భోజయేత్ ।

తరువాత మూర్తిపాలకులు, జపకర్తలు, జ్యోతిష్కులు అయిన బ్రాహ్మణులను, శిల్పులను, యథావిధిగా పూజించి, దీనానాథాదులను భుజింపచేయాలి.

యదత్ర సమ్ముఖీభావే ఖేదితో భగవన్మయా ॥66॥
క్షమస్వ నాథ తత్సర్వం కారుణ్యాంబునిధే మమ ।
ఇతి విజ్ఞప్తియుక్తాయ యజమానాయ సద్గురుః ॥67॥

ప్రతిష్ఠాపుణ్యసద్భావం స్ఫురత్తారకసప్రభమ్ ।
కుశపుష్పాక్షతోపేతం స్వకరేణ సమర్పయేత్ ॥68॥

తరువాత యజమానుడు గురువును "పూజనీయుడా! సమ్ముఖీకరణమునకై మీకు కష్టము కలిగించినందుకు క్షమింపుము. నీవు కరుణాసాగరుడవు. అందువలన సకలాపరాధములను క్షమింపుము" అని ప్రార్థించాలి. ఇట్లు ప్రార్థించు యజమానుని గురువుకు కుశ-పుష్ప-అక్షతలతో నక్షత్రమువలె ప్రకాశించు ప్రతిష్ఠాజన్యసత్తకు తన చేతులమీదుగా సమర్పించాలి.

తతః పాశుపతం జప్త్వా ప్రణమ్య పరమేశ్వరమ్ ।
తతోఽపి బలిభిర్భూతాన్సన్నిధాయ నిబోధయేత్ ॥69॥

స్థాతవ్యం భవతా తావద్యావత్సన్నిహితో హరః ।
(గురుర్వస్త్రాదిసంయుక్తం గృహ్ణీయాద్యాగమండపమ్ ।
సర్వోపకరణం శిల్పీ తథా స్నాపనమండపమ్) ॥70॥

తరువాత పాశుపతమంత్రజపము చేసి, పరమేశ్వరునకు నమస్కరించిన తరువాత భూతగణములన్నిటికీ బలిసమర్పణ చేసి, వాటిని దగ్గరకు తీసుకొని - "పరమేశ్వరుడు ఇచట వున్నంత కాలము మీరిచటనే ఉండాలి." అని ప్రార్థించాలి. వస్త్రాదియుక్తమగు యాగమండపమును గురువు తీసుకొనవలెను. ఉపకరణసహితమగు స్నాపనమండపమును శిల్పి తీసుకొనవలెను.

అన్యే దేవాదయః స్థాప్యా మంత్రైరాగమసంభవైః ॥71॥

ఆదివర్ణస్య భేదాద్వా సుతత్త్వవ్యాప్తిభావితాః ।

ఆగమోక్తమంత్రములతో అన్యదేవతాస్థాపన చేయాలి. ఆ దేవతలు సూర్యుని వివిధ వర్ణములవలె గాని లేదా వారి వారి తైజస తత్త్వములతో వ్యాప్తులైయున్నారని గాని భావన చేయాలి.

సాధ్యప్రముఖదేవాశ్చ సరిదోషధయస్తథా ॥72॥

క్షేత్రపాః కిన్నరాద్యాశ్చ పృథివీతత్త్వమాశ్రితాః ॥
స్థానం సరస్వతీ లక్ష్మీనదీనామంభసి క్వచిత్ ॥73॥

సాధ్యాదిప్రధానదేవతలు, నదులు, ఓషధులు, క్షేత్రపాలురు, కిన్నెరలు మొదలగువారు పృథివీ తత్త్వాశ్రితులు. సరస్వతీ - లక్ష్మీనదుల స్థానము జలమునందని కొంతమంది మతము.

భువనాధిపతీనాం చ స్థానం యత్ర వ్యవస్థితిః ।
అండవృద్ధిప్రధానాంతం త్రితత్త్వం బ్రహ్మణః పదమ్ ॥74॥

భువనాధిపతులకు వారున్నదే వారి స్థానము. అహంకారము, బుద్ధి, ప్రకృతి అను మూడు తత్త్వములు బ్రహ్మాస్థానము.

తన్మాత్రాదిప్రధానాంతం పదమేతత్త్రికం హరేః ।
నాట్యేశగణమాతౄణాం యక్షేశశరజన్మనామ్ ॥75॥

అండజాః శుద్ధవిద్యాంతం పదం గణపతేస్తథా ।
మాయాంశదేశశక్త్యంతం శివాశివోరోచిషామ్ ॥76॥

తన్మాత్రలు మొదలు ప్రధానము వరకు వున్న మూడు తత్త్వములు విష్ణుస్థానములు. అండజాది శుద్ధ విద్యాతత్త్వములు నాట్యేశ (శివ) - గణమాతృకా-యక్షరాజ-కార్తికేయ-గణేశుల స్థానములు. మాయాంశదేశము మొదలు శక్తి పర్యంతము వున్న తత్త్వములు శివాశివులకు, ఉగ్రతేజశ్శాలియగు సూర్యునకు స్థానములు.

పదమీశ్వరపర్యంతం వ్యక్తార్చాసు చ కీర్తితమ్ ।
కూర్మాద్యం కీర్తితం యచ్చ యచ్చ రత్నాదిపంచకమ్ ॥77॥

ప్రక్షిపేత్పీఠగర్తాయాం పంచబ్రహ్మశిలాం వినా ।

వ్యక్తప్రతిమలకు పదము ఈశ్వర పర్యంతమని చెప్పబడినది. స్థాపన సామగ్రిలోని కూర్మాదులను, రత్నాది పంచవస్తువులను, దేవపీఠముక్రింద నున్న గర్తములో వేయవలెను. పంచ బ్రహ్మశిలను మాత్రము వేయరాదు.

షడ్భిర్విభాజితే గర్తే త్యక్త్వా భాగం చ పృష్ఠతః ॥78॥

స్థాపనం పంచమాంశే చ యది వా వసుభాజితే ।
స్థాపనం సప్తమే భాగే ప్రతిమాసు సుఖావహమ్ ॥79॥

ఆలయగర్భమును ఆరుభాగములుగా విభజించి, ఆరవభాగమును విడిచి, అయిదవ భాగమున దేవతా ప్రతిష్ఠ చేయాలి. లేదా ఆలయగర్భమును ఎనిమిది భాగములు చేసి ఏడవ భాగమున విగ్రహప్రతిష్ఠ చేయుట శుభావహము.

ధారణాభిర్విశుద్ధిః స్యాత్స్థాపనే లేపచిత్రయోః ।
స్నానాది మానసం తత్ర శిలారత్నాదివేశనమ్ ॥80॥

చిత్రమయవిగ్రహములను స్థాపించునపుడు ధారణద్వారా పంచభూతశుద్ధి గలుగును. స్నానాదికము జలముతో గాక మానసికముగా చేయాలి. విగ్రహములను శిలా - రత్నాది భవనములందు వుంచవలెను.

నేత్రోద్ఘాటనమంత్రేష్టమాసనాదిప్రకల్పనమ్ ।
పూజా నిరంబుభిః పుష్పైర్యథా చిత్రం న దుష్యతి ॥81॥

నేత్రోన్మీలన-మంత్రపఠన-ఆసనాదులను కల్పన చేయుట మంచిది. చిత్రములు చెడిపోకుండుటకై పూజ జలరహితపుష్పములతో చేయాలి.

విధిస్తు చలలింగేషు సంప్రత్యేవ నిగద్యతే ।
పంచభిర్వా త్రిభిర్వాఽపి పృథక్కుర్యాద్విభాజితే ॥82॥

భాగత్రయేణ భాగాంశో భవేద్భాగద్వయేన వా ।
స్వపీఠేష్వపి తద్వత్స్యాల్లింగేషు తత్త్వభేదతః ॥83॥

ఇపుడు చలలింగస్థాపనా విధానము చెప్పబడుచున్నది. గర్భస్థానమును మూడు లేదా అయిదు భాగములు చేసి, ఒక భాగము విడిచి, మూడవ భాగమునందు గాని రెండవభాగమునందు గాని లింగమును స్థాపించాలి. వాటి పీఠముల కల్పన కూడ ఆ విధంగానే చేయాలి. లింగముల తత్త్వభేదమును బట్టి పూజా ప్రక్రియలో భేదముండును.

సృష్టిమంత్రేణ సంస్కారో విధివత్స్ఫాటికాదిషు ।
కిం చ బ్రహ్మశిలారత్నప్రభూతేశ్చానివేదనమ్ ॥84॥

స్ఫటికాదిలింగముల సంస్కారము సృష్టిమంత్రముచే చేయాలి. బ్రహ్మశిలా-రత్నాదుల నివేదనము ఆవశ్యకము కాదు.

యోజనం పిండికాయాశ్చ మనసా పరికల్పయేత్ ।
స్వయంభూబాణలింగాదౌ సంస్కృతౌ నియమో న హి ॥85॥

స్నాపనం సంహితామంత్రైర్న్యాసం హోమం చ కారయేత్ ।
నదీసముద్రరోహాణాం స్థాపనం పూర్వవన్మతమ్ ॥86॥

పిండికాయోజనము గూడా మానసికముగా చేయాలి. స్వయం భూలింగ-బాణలింగాదుల సంస్కారము లందు నియమములేదు. సంహితామంత్రములతో వీటికి స్నానం చేయించాలి. వాటి న్యాసహోమాదులు వైదికవిధిచేతనే చేయవలెను. నదీ-సముద్రాద్యుద్గతలింగముల స్థాపన వెనకటివలె చేయవలెను.

ఐహికం మృణ్మయం లింగం పిష్టికాది చ తత్క్షణాత్ ।
కృత్వా సంపూజయేచ్ఛుద్ధం వీక్షణాదివిధానతః ॥87॥

ఇహలోకమున మృత్తికా-పిష్టాదులతో చేసిన శివలింగము తాత్కాలికము. పూజకాలమునందు మాత్రమే లింగనిర్మాణము చేసి, వీక్షణాదులతో దానికి శుద్ధి చేయాలి.

సమాదాయ తతో మంత్రానాత్మానం సన్నిధాయ చ ।
తజ్జలే ప్రక్షిపేల్లింగం వత్సరాత్కామదం భవేత్ ॥88॥

పూజానంతరము మంత్రోచ్చారణచేయుచు తనతో స్థాపించుకొని, లింగమును నీటిలో వేయవలెను. ఒక సంవత్సరముపాటు ఈ విధంగా చేయు లింగపూజ మనోవాంఛితఫలము నిచ్చును.

విష్ణ్వాదిస్థాపనం చైవ పృథఙ్మంత్రైః సమాచరేత్ ॥89॥

విష్ణ్వాది దేవతాస్థాపనోపయుక్తములగు మంత్రములు వేరుగా నుండును. ఆ మంత్రములతోడనే ఆ దేవతల స్థాపన చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శివప్రతిష్ఠావిధికథనం నామ సప్తనవితతమోఽధ్యాయః ॥97॥

అగ్నిమహాపురాణంలో శివప్రతిష్ఠావిధి కథనమనే తొంబై ఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టనవతితమోஉధ్యాయః - తొంబై ఎనిమిదవ అధ్యాయం

గౌరీప్రతిష్ఠావిధిః - గౌరీప్రతిష్ఠావిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే గౌరీప్రతిష్ఠాం చ పూజయా సహితాం శృణు ।
మండపాద్యం పురో యచ్చ సంస్థాప్య చాధిరోపయేత్ ॥1॥

శయ్యాయాం తాంశ్చ విన్యస్య మంత్రాన్మూర్త్యాదికాన్ గుహ ।
ఆత్మవిద్యాశివాంతం చ కుర్యాదీశనివేశనమ్ ॥2॥

స్కందా! పూజాసహితముగ గౌరీప్రతిష్ఠావిధిని చెబుతాను విను. వెనుక చెప్పినట్టు మండపాది నిర్మాణముచేసి దేవీస్థాపనము, శయ్యాధివాసనము చేయవలెను. ముందుచెప్పిన మంత్ర-మూర్త్యాదుల న్యాసము చేసి ఆత్మతత్త్వ - విద్యాతత్త్వ-శివతత్త్వములను పరమేశ్వరునియందు స్థాపించాలి.

శక్తిం పరాం తతో న్యస్య హుత్వా జప్త్వా చ పూర్వవత్ ।
సంధ్యా చ తథా పిండీం క్రియాశక్తిస్వరూపిణీమ్ ॥3॥

తరువాత పరాశక్తిన్యాసము, హోమజపాదులను వెనకటివలె చేసి క్రియాశక్తిరూపిణియగు పిండికను సంధానం చేయాలి.

సదేశవ్యాపికాం ధ్యాత్వా న్యస్తరత్నాదికాం తథా ।
ఏవం సంస్థాప్య తాం పశ్చాద్దేవీం తస్యాం నియోజయేత్ ॥4॥

సర్వవ్యాపినియగు పిండిని ధ్యానించి, అచట రత్నాదిన్యాసము చేయవలెను. ఇట్లు పిండిస్థాపన చేసి దానిపై దేవీస్థాపన చేయాలి.

పరశక్తిస్వరూపాం తాం స్వాణునా శక్తియోగతః ।
తతో న్యసేత్ క్రియాశక్తిం పీఠే జ్ఞానం చ విగ్రహే ॥5॥

దేవీమంత్రములతోడనే సృష్టిన్యాసపూర్వకముగ దేవీస్థాపన చేయాలి. తరువాత పీఠముపై క్రియాశక్తిని, విగ్రహమునందు జ్ఞానశక్తిని స్థాపించాలి.

తతోஉపి వ్యాపినీం శక్తిం సమావాహ్య నియోజయేత్ ।
అంబికాం శివనామ్నీం చ సమాలభ్య ప్రపూజయేత్ ॥6॥

తరువాత సర్వవ్యాపిని అయిన శక్తిని ఆవాహనముచేసి దేవీప్రతిమపై ఆ శక్తిని చేర్చాలి. 'శివా' అను పేరుగల అంబికాదేవిని స్పృశించి పూజించాలి.

ఓమ్ ఆధారశక్తయే నమః ॥ ఓం కూర్మాయ నమః ।
ఓం స్కందాయ చ తథా నమః । ఓం హ్రీం నారాయణాయ నమః ।
ఓమ్ ఐశ్వర్యాయ నమః । ఓమ్ అధచ్ఛదనాయ నమః ॥7॥

ఓమ్ పద్మాసనాయ నమోఽథ సంపూజ్యాః కేశవాంస్తథా ॥8॥

ఓం హ్రీం కర్ణికాయై నమః । ఓం క్షం పుష్కరాక్షేభ్య ఇహార్చయేత్
ఓం హాం పుష్ట్యై హ్రీం చ జ్ఞానాయై హ్రూం క్రియాయై తతో నమః ॥10॥

పూజామంత్రము లీ విధముగ నుండును - 'ఓం ఆధారశక్తయే నమః, ఓం కూర్మాయ నమః, ఓం స్కందాయ నమః, ఓం హ్రీం నారాయణాయ నమః, ఓం ఐశ్వర్యాయ నమః, ఓం అధచ్ఛదనాయ నమః, ఓం పద్మాసనాయ నమః' అని. తరువాత 'ఓం హ్రీం కర్ణికాయై నమః, ఓం క్షం పుష్కరాక్షేభ్యో నమః' మంత్రములతో కేసరములను కర్ణికా - కమలాక్షములను పూజించవలెను. 'ఓం హాం పుష్ట్యై నమః, ఓం హ్రీం జ్ఞానాయై నమః, ఓం హ్రూం క్రియాయై నమః', అను మంత్రములతో పుష్టి-జ్ఞాన-క్రియా శక్తులను పూజించాలి.

ఓం నాలాయ నమః । ఓం రుం ధర్మాయ నమః ।
రుం జ్ఞానాయ వై నమః । ఓం వైరాగ్యాయ నమః ।
ఓం వై అధర్మాయ నమః । ఓం రుం అజ్ఞానాయ వై నమః ।
ఓమ్, అవైరాగ్యాయ వై నమః ।
ఓమ్, అనైశ్వర్యాయ నమః । హ్రూం వాచే హ్రూం చ రాగిణ్యై హ్రూం జ్వాలిన్యై తతో నమః।
ఓం హ్రౌం శమాయై చ నమో హ్రూం జ్యేష్ఠాయై తతో నమః ।
ఓం హ్రౌం రౌం క్రౌం నవశక్త్యై గౌం చ గౌర్యాసనాయ చ ।

గౌం గౌరీమూర్తయే నమో గౌర్యా మూలమథోచ్యతే ॥11-13॥

ఓం హ్రీం సః, మహాగౌరి రుద్రదయితే స్వాహా గౌర్యై నమః ॥14॥

ఓం గాం హ్రూం హ్రీం శివో గూం స్యాచ్ఛిఖాయై కవచాయ చ ।
గోం నేత్రాయ చ గోమ్, అస్త్రాయ ఓం గోం విజ్ఞానశక్తయే ॥15॥

'ఓం నాలాయ నమః, ఓం రుం ధర్మాయ నమః, ఓం రుం జ్ఞానాయ నమః, ఓం వైరాగ్యాయ నమః, ఓం వై అధర్మాయ నమః, ఓం రుం అజ్ఞానాయ నమః, ఓం అవైరాగ్యాయ నమః, ఓం అనైశ్వర్యాయ నమః', అను మంత్రములతో నాలాదులను పూజించాలి.

'ఓం హ్రూం వాచే నమః! ఓం హ్రూం రాగిణ్యై నమః! ఓం హ్రూం జ్వాలిన్యై నమః! ఓం హ్రౌం శమాయై నమః! ఓం హ్రూం జ్యేష్ఠాయై నమః! ఓం హ్రౌం రౌం క్రౌం నవశక్త్యై నమః!' అను మంత్రములతో వాగాది శక్తులను పూజించవలెను. 'ఓం హ్రీం గౌర్యాసనాయ నమః, ఓం గౌం గౌరీమూర్తయే నమః, అనునది గౌరీమూలమంత్రము 'ఓం హ్రీం సౌః, మహాగౌరి రుద్రదయితే స్వాహా! ఓం గౌర్యై నమః! ఓం గాం హృదయాయ

నమః! ఓం గం శిరసే స్వాహా, ఓం గూం శిఖాయై వషట్, ఓం గైం కవచాయ హూమ్, నేత్ర త్రయాయ వైషట్, ఓం, గం అస్త్రాయ ఫట్, ఓం గౌం విజ్ఞానశక్తయే నమః'– ఈ మంత్రములతో శిఖాదులను పూజించాలి.

ఓం గూం క్రియాశక్తయే నమః పూర్వాదౌ శక్రాదికాన్ ।
ఓం సుం సుభగాయై నమో హ్రీం బీజలలితా తతః ॥16॥

ఓం హ్రీం కామిన్యై చ నమ ఓం హ్రూం స్యాత్కామశాలినీ ।
మంత్రైర్గౌరీం ప్రతిష్ఠ్యాప్య ప్రార్చ్య జప్త్వాஉథ సర్వభాక్ ॥17॥

'ఓం గూం క్రియశక్తయే నమః', అను మంత్రముతో క్రియాశక్తిని పూజించవలెను. పూర్వాది దిక్కులందు ఇంద్రాదులను పూజించవలెను. ఈ మంత్రములు వెనుక చెప్పబడినవవి. 'ఓం సుం సుభగాయై నమః' అను మంత్రముతో సుభగను 'ఓం హ్రీం బీజలలితాయై నమః' అను మంత్రముతో లలితను పూజించాలి. 'ఓం హ్రీం కామిన్యై నమః', 'ఓం హ్రూం కామశాలిన్యై నమః', అనుమంత్రములతో గౌరీప్రతిష్ఠా – పూజా – జపములు చేయుటచే ఉపాసుకుడు సమస్తమును పొందగలుగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గౌరీప్రతిష్ఠావిధికథనం నామాష్టనవతితమోஉధ్యాయః ॥98॥

అగ్నిమహాపురాణంలో గౌరీప్రతిష్ఠావిధికథనమనే తొంబై యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



నవనవతితమోఽధ్యాయః - తొంబై తొమ్మిదవ అధ్యాయం

సూర్యప్రతిష్ఠానవిధిః - సూర్యప్రతిష్ఠానవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే సూర్యప్రతిష్ఠాం చ పూర్వవన్మండపాదికమ్ ।
స్నానాదికం చ సంపాద్య పూర్వోక్తవిధినా తతః ॥1॥

విద్యామాసనశయ్యాయాం సాంగం విన్యస్య భాస్కరమ్ ।
త్రితత్త్వం విన్యసేత్తత్ర సస్వరం ఖాదిపంచకమ్ ॥2॥

ఇపుడు సూర్యప్రతిష్ఠావిధానమును చెప్పెదను. వెనుకటి వలె మండపనిర్మాణము, స్నానాదికములు చేసి, ఇంతకముందు చెప్పిన విధమున విద్యను, సాంగసూర్యదేవతను ఆసనశయ్యపై న్యాసము చేసి, త్రితత్త్వములను, ఈశ్వరుని, ఆకాశాదిపంచభూతములను న్యాసం చేయాలి.

శుద్ధ్యాది పూర్వవత్కృత్వా పిండీం సంశోధ్య పూర్వవత్ ।
సదేశపదపర్యంతం విన్యస్య తత్త్వపంచకమ్ ॥3॥

శక్త్యా చ సర్వతోముఖ్యా సంస్థాప్య విధివత్తతః ।
స్వాణునా విధివత్సూర్యం శక్త్యంతం స్థాపయేద్గురుః ॥4॥

స్వామ్యంతమథ వాఽఽదిత్యం పాదాంతం నామ ధారయేత్ ।
సూర్యమంత్రాస్తు పూర్వోక్తా ద్రష్టవ్యాః స్థాపనేఽపి చ ॥5॥

పూర్వము వలె శుద్ధ్యాదికముచేసి, పిండికాశోధనము చేయాలి. సదేశపదము వరకును తత్త్వపంచక న్యాసము చేయాలి. సర్వతోముఖీశక్తితో పాటు యథావిధిగ స్థాపనము చేసి, గురువు సూర్యమంత్రమును జపించుచు, శక్త్యంతసూర్యుని స్థాపించాలి. సూర్యదేవతపేరుకు చివర 'స్వామి' అని గాని, 'పాద' అని గాని వుంచాలి. స్థాపనకు ఇంతకుముందు చెప్పిన సూర్యమంత్రములనే ఉపయోగించాలి.

ఇత్యాది ఆగ్నేయే మహాపురాణే సూర్యప్రతిష్ఠాపనవిధికథనం నామ నవనవతితమోఽధ్యాయః ॥99॥

అగ్నిమహాపురాణంలో సూర్యప్రతిష్ఠాపనవిధికథనమనే తొంబై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

శతతమోఽధ్యాయః – నూరవ అధ్యాయం

ద్వారప్రతిష్ఠాపనవిధిః – ద్వారప్రతిష్ఠాపనవిధి

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

ద్వారాశ్రితప్రతిష్ఠాయా వక్ష్యామి విధిమప్యథ ।
ద్వారాంగాణి కషాయాద్యైః సంస్కృత్య శయనే న్యసేత్ ॥1॥

ఇపుడు ద్వారమునకు సంబంధించిన ప్రతిష్ఠావిధిని చెప్పెదను. ద్వారాంగభూతములగు ఉపకరణములను కషాయజలాదులతో సంస్కరించి శయ్యపై నుంచాలి.

మూలమధ్యాగ్రభాగేషు త్రయమాత్మాదిసేశ్వరమ్ ।
విన్యస్య సన్నివేస్యాథ హుత్వా జప్త్వాఽత్ర రూపతః ॥2॥

ద్వారాదథో యజేద్వాస్తుం తత్రైవానంతమంత్రతః ।
రత్నాది పంచకం న్యస్య శాంతిహోమం విధాయ చ ॥3॥

ద్వారముయొక్క మూల–మధ్య–అగ్రభాగములందు ఆత్మ–విద్యా–శివతత్త్వములను న్యాసంచేసి సంరోధనీ ముద్రతో వాటిని నిరోధించాలి. తరువాత తగిన హోమజపములుచేసి, ద్వారముయొక్క క్రింది భాగమున అనంతదేవతామంత్రముతో వాస్తుదేవతాపూజను చేయాలి. అచటనే రత్నాదిపంచకములుంచి శాంతిహోమము చేయాలి.

యవసిద్ధార్థకాక్రాంతా ఋద్ధివృద్ధిమహాతిలాః ।
గోమృత్సర్షపరాగేంద్రమోహనీలక్ష్మణామృతాః ॥4॥

రోచనారుగ్వచో దూర్వా ప్రాసాదాధశ్చ పోటలీమ్ ।
ప్రకృత్యోదుంబరే బద్ధ్వా రక్షార్థం ప్రణవేన తు ॥5॥

తరువాత యవలు – ఆవాలు – ఆక్రాంతా – ఋద్ధి – వృద్ధులను ఓషధులు, తెల్ల ఆవాలు – మహాతిలలు – గోపీచందనము –దరదము – నాగేంద్రము – మోహినీ – లక్ష్మణ –అమృత – గోరోచనము – ఆరగ్వదము, దూర్వలు, వీటిని దేవాలయపునాదుల క్రింద వేయాలి. అటులనే వీటిని పొట్లము కట్టి ద్వారరక్షణకై ప్రణవముచ్చరించుచు ద్వారపైభాగమున కట్టవలెను.

ద్వారముత్తరతః కించిదాశ్రితం సన్నివేశయేత్ ।
ఆత్మతత్త్వమథో న్యస్య విద్యాతత్త్వం చ శాఖయోః ॥6॥

శివమాకాశదేశే చ వ్యాపకం సర్వమండలే ।
తతో మహేశనాథం చ విన్యసేన్మూలమంత్రతః ॥7॥

ద్వారము కొంచెము ఉత్తరమువైపు నిలుపవలెను. ద్వారమునకు అధోభాగమున ఆత్మతత్త్వమును, రెండు పార్శ్వములందు విద్యాతత్త్వమును, ఆకాశదేశమునందు, సర్వవ్యాపకమైన శివతత్త్వమును న్యాసము చేయాలి. తరువాత మూలమంత్రముతో మహేశనాథుని న్యాసం చేయాలి.

ద్వారాశ్రితాంశ్చ తల్పాదీన్ కృతయుక్తైః స్వనామభిః ।
జుహుయాచ్ఛతమర్ధం వా ద్విగుణం శక్తితోఽథ వా ॥8॥

ద్వారము నాశ్రయించియుండు నంది మొదలగు ద్వారపాలకుల కొరకు, వారి నామములకు 'నమః' చేర్చి నూరు లేదా ఏబది హెూమములు చేయాలి. శక్తియున్నచో రెట్టింపు హెూమములు చేయాలి.

న్యూనాదిదోషమోక్షార్థం హేతితో జుహుయాచ్ఛతమ్ ।
దిగ్బలిం పూర్వవద్దత్త్వా ప్రదద్యాద్దక్షిణాదికమ్ ॥9॥

న్యూనాతిరిక్తతాదోషపరిహారమునకు అస్త్రమంత్రముతో నూరు హెూమములు చేయాలి. తరువాత ముందు చెప్పినవిధముగ దిక్కులందు బలులిచ్చి, దక్షిణాది ప్రదానము చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ద్వారప్రతిష్ఠాపనవిధికథనం నామ శతతమోఽధ్యాయః ॥100॥

అగ్నిమహాపురాణంలో ద్వారప్రతిష్ఠాపనవిధికథనమనే నూరవ అధ్యాయం సమాప్తం.



ఏకాధికశతతమోऽధ్యాయః - నూట ఒకటవ అధ్యాయం

ప్రాసాదప్రతిష్ఠాపనమ్ - ప్రాసాదప్రతిష్ఠాపనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

ప్రాసాదస్థాపనం వక్ష్యే తచ్చైతన్యసుయోగతః ।
శుకనాశాసమాప్తౌ తు పూర్వవేద్యాశ్చ మధ్యతః ॥1॥

ఆధారశక్తితః పద్మే విన్యస్తే ప్రణవేన చ ।

నేను ఇపుడు ప్రాసాద(దేవాలయ)ప్రతిష్ఠాపనవిధిని చెబుతాను. దాని యొక్క చైతన్యసంబంధమును చెబుతాను. దేవాలయముయొక్క శుకనాసము సమాప్తియగు చోట పూర్వవేదికి మధ్యభాగము నందు ఆధారశక్తిని భావించి ప్రణవమంత్రముతో కమలమును న్యాసం చేయాలి.

స్వర్ణాద్యేకతమోద్భూతం పంచగవ్యేన సంయుతమ్ ॥2॥

మధుక్షీరయుతం కుంభం న్యస్తరత్నాదిపంచకమ్ ।
సవస్త్రం గంధలిప్తం చ గంధవత్పుష్పధూపితమ్ ॥3॥

చూతాదిపల్లవానాం చ కృతీ కృత్యం చ విన్యసేత్ ।
పూరకేణ సమాదాయ సకలీకృతవిగ్రహః ॥4॥

దానిపైన సువర్ణాదులలో ఏదైన ఒక ధాతువుతో చేయబడి, పంచగవ్యములతోను, మధువు, పాలు, రత్నములు మొదలగు అయిదు వస్తువులతో నింపబడిన కలశమును వస్త్రముతోను, చూతాది పల్లవములతోను గంధపుష్పాదులతోను అలంకరించి హృదయమంత్రముతో హృదయకమలమున భావన చేయుచు స్థాపించాలి.

సర్వాత్మాభిన్నమాత్మానం స్వాణునా స్వాంతమారుతః ।
ఆజ్ఞాయా బోధయేచ్ఛంభౌ రేచకేన తతో గురుః ॥5॥

తరువాత గురువు పూరకప్రాణాయామముతో శ్వాసను లోనికి గ్రహించి శరీరముతో సకలీకరణక్రియను చేయాలి. స్వమంత్రముతో కుంభకప్రాణాయామము ద్వారా ప్రాణవాయువును లోపల అవరుద్ధము చేయాలి. ఈశ్వరుని అనుమతితో సర్వాత్మాభిన్నమైన జీవచైతన్యమును జాగృతము చేయాలి.

ద్వాదశాంతాత్సమాదాయ స్ఫురవహ్నికణోపమమ్ ।
నిక్షిపేత్ కుంభగర్భే చ న్యస్తతంత్రాతివాహికమ్ ॥6॥

విగ్రహం తద్గుణానాం చ బోధకం చ కలాదికమ్ ।
క్షాంతం వాగీశ్వరం తత్తు త్రాతం తత్ర నివేశయేత్ ॥7॥

రేచక ప్రాణాయామముతో ప్రజ్జ్వలించుచున్న అగ్నికణమువలెనున్న జీవచైతన్యమును ద్వాదశాంశస్థానము నుండి గ్రహించి, కలశములో స్థాపించి, దాని యందు అతివాహికశరీరన్యాసము చేసి, దాని గుణములను బోధించు కాలాదికమును, ఈశ్వరసహితములగు పృథ్వీపర్యంతతత్త్వసముదాయమును దానియందు నివేశింపజేయాలి.

దశనాడీర్దశ ప్రాణానింద్రియాణి త్రయోదశ ।
తదధిపాంశ్చ సంయోజ్య ప్రణవాద్యైః స్వనామభిః ॥8॥

స్వకార్యకారణత్వేన మాయాకాశనియామికాః ।
విద్యేశాన్ప్రేరకాన్శంభుం వ్యాపినం చ సుసంవరైః ॥9॥

పది నాడులను, పది ఇంద్రియములను, పదమూడు మంది వాటి అధిపతులను ప్రణవముతో వారి వారి పేర్లతో సంయోజనము చేసి, తమ తమ కార్యములను చేయించు మాయాపాశ నియామికలు ప్రేరకులు అగు విద్యేశ్వరులను, సర్వవ్యాపియగు శివుని తమ మంత్రములతో న్యాసము చేసి పూజించాలి.

అంగాని చ వినిక్షిప్య నిరుంధ్యాద్రోధముద్రయా ।
సువర్ణాద్యుద్భవం యద్వా పురుషం పురుషానుగమ్ ॥10॥

పంచగవ్యకషాయాద్యైః పూర్వవత్సంస్కృతం తతః ।
శయ్యాయాం కుంభమారోప్య ధ్యాత్వా రుద్రముమాపతిమ్ ।
తస్మింశ్చ శివమంత్రేణ వ్యాపకత్వేన విన్యసేత్ ॥11॥

సకల అంగముల న్యాసము చేసి, అవరోధముద్రతో వాటినన్నిటినీ నిరోధించాలి. లేదా సువర్ణాది ధాతువులతో ఒక మానవాకృతిని నిర్మించి, దానిని పంచగవ్యములతోను, కషాయద్రవ్యములతోను శుద్ధి చేసి (సంస్కరించి) శయ్యపై కూర్చుండబెట్టి ఉమాపతియైన రుద్రుని ధ్యానించుచు, శివమంత్రముతో ఆ పురుషుని శరీరమునందు వ్యాపకరూపమున శివుని న్యాసం చేయాలి.

సన్నిధానాయ హోమం చ ప్రోక్షణం స్పర్శనం జపమ్ ॥12॥

సాన్నిధ్యబోధనం సర్వం భాగత్రయవిభాగతః ।
విధాయైవం ప్రకృత్యంతే కుంభే తం వినివేశయేత్ ॥13॥

శివసాన్నిధ్యము కొరకై, హోమ, ప్రోక్షణ, స్పర్శ, జపములను చేయవలెను. సాన్నిధ్యమును సంపాదనము చేయు సమస్తకార్యములను మూడు విధములుగా విభజించి వాటిని కార్యరూపమున పెట్టవలెను. ఈ విధముగ ప్రకృతి పర్యంతము న్యాసవిధానమును పూర్తిచేసి ఆ పురుషుని కలశములో స్థాపించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాసాదప్రతిష్ఠాపనవర్ణనం నామైకాధికశతతమోఽధ్యాయః ॥101॥

అగ్నిమహాపురాణంలో ప్రాసాదప్రతిష్ఠావర్ణనమనే నూట ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వ్యధికశతతమోఽధ్యాయః - నూట రెండవ అధ్యాయం

ధ్వజారోపణమ్ - ధ్వజారోపణం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

చూలకే ధ్వజదండే చ ధ్వజే దేవకులే తథా ।
ప్రతిష్ఠా చ యథోద్దిష్టా తథా స్కంద వదామితే ॥1॥

ఓ స్కందా! దేవాలయము నందు శిఖరమును, ధ్వజదండమును, ధ్వజమును ప్రతిష్ఠచేయు విధానమును నీకు చెప్పెదను వినుము.

(కూ)కభాగార్ధప్రవేశాద్వా యద్వా సర్వార్థవేశనాత్ ।
ఐష్టకే దారుజః శూలః శైలజే ధామ్ని శైలజః ॥2॥

శిఖరముయొక్క సగభాగమునందు శూలమును ప్రవేశపెట్టిగాని, లేదా శూలముయొక్క సగభాగమును శిఖరము నందు ప్రవేశపెట్టిగాని ప్రతిష్ఠ చేయాలి. దేవాలయమును ఇటుకలతో నిర్మించినచో శూలమునకు దారువును వుపయోగించవలెను. ఆలయము శిలానిర్మితమైనచో శూలము కూడా శిలానిర్మితము కావలెను.

వైష్ణవాదౌ చ చక్రాఢ్యః కుంభః స్యాన్మూర్తిమానతః ।
స చ త్రిశూలయుక్తస్తు అగ్రచూలాభిధో మతః ॥3॥

వైష్ణవదేవాలయములందు కలశమును చక్రసంయుక్తము చేయాలి. ఆ కలశము (దేవాలయమునందలి) దేవతామూర్తి ప్రమాణమును అనుసరించి వుండాలి. కలశము త్రిశూలయుక్తమైనచో దానికి 'అగ్రచూలము' అనిపేరు.

ఈశశూలః సమాఖ్యాతో మూర్ధ్ని లింగసమన్వితః ।
బీజపూరకయుక్తో వా శివశాస్త్రేషు తద్విధః ॥4॥

శిరోభాగమున శివలింగమున్నచో దానికి 'ఈశశూలము' అని పేరు. శిరోభాగము (ఒకవేళ) బీజపూరక మైనను దానికి కూడా ఇదియే పేరు అని శైవశాస్త్రములలో చెప్పబడినది.

చిత్రో ధ్వజశ్చ జంఘాతో యథా జంఘార్ధతో భవేత్ ।
భవేద్వా దండమానస్తు యది వా తద్యదృచ్ఛయా ॥5॥

జంఘావేదితో సమానమైన ఎత్తు గాని, లేదా జంఘావేదిలో సగము ఎత్తు గలిగిన ధ్వజముచే 'చిత్రధ్వజ' మనబడును. లేదా ధ్వజము (యజమానియొక్క) మానదండము ననుసరించి గాని, లేదా ఆచార్యుని ఇచ్ఛను అనుసరించి గాని వుండవచ్చును.

మహాధ్వజః సమాఖ్యాతో యస్తు పీఠస్య వేష్టకః ।
శక్రైర్గ్రహైః రసైర్వాఽపి హస్తైర్దండస్తు సమ్మితః ॥6॥

పీఠమును అధివేష్టించి వున్న ధ్వజము 'మహాధ్వజము'. ఆ ధ్వజముయొక్క పొడవు పదునాలుగు హస్తములు గాని, తొమ్మిది హస్తములు గాని, ఆరు హస్తములు గాని వుండవచ్చును.

ఉత్తమాదిక్రమేణైవ విజ్ఞేయః సురభిస్తతః ।
వంశజః శాలజాదిర్వా స దండః సర్వకామదః ॥7॥

వీటిలో ముందు ముందున్నవి ఉత్తమధ్వజములుగా విజ్ఞులు తెలియవలెను. వెదురుతో గాని, సాలవృక్ష దారువుతో గాని చేసిన ధ్వజదండములు సకల కామపూరకములు.

అయమారోప్యమాణస్తు భంగమాయాతి వై యది ।
రాజ్ఞోఽనిష్టం విజానీయాద్యజమానస్య వా తథా ॥8॥

ధ్వజారోహణసమయమున ధ్వజము విరిగిపోయిన (రాజ్యమునేలు) రాజునకు గాని, (దేవాలయమును నిర్మించిన) యజమానునకు గాని హాని కలుగునని తెలుసుకొనవలెను.

మంత్రేణ బహురూపేణ పూర్వవచ్ఛాంతిమాచరేత్ ।
ద్వారపాలాదిపూజాం చ మంత్రాణాం తర్పణం తథా ॥9॥

విధాయ చూలకం దండం స్నాపయేదస్త్రమంత్రతః ।
అనేనైవోక్తమంత్రేణ ధ్వజం సంప్రోక్ష్య దేశికః ॥10॥

మృత్కషాయాదిభిః స్నానం ప్రాసాదం కారయేత్తతః ।
విలిప్య రసమాచ్ఛాద్య శయ్యాయాం న్యస్య పూర్వవత్ ॥11॥

చూలకే లింగవన్న్యాసో న చ జ్ఞానం న చ క్రియా ।
విశేషార్థా చతుర్థీ చ న చ కుండస్య కల్పనా ॥12॥

(అటువంటి సందర్భములలో) వివిధ మంత్రములతో వెనుక చెప్పిన విధమున శాంతిని చేయాలి. ద్వారపాలురపూజ, మంత్రతర్పణములను చేసి, ధ్వజమును, దాని దండమును అస్త్రమంత్రముతో స్నానము చేయించాలి. గురువు అయినవాడు అదే మంత్రముతో ధ్వజప్రోక్షణము చేసి, మట్టి-కషాయోదకము మొదలగు వాటితో దేవాలయమును కూడా స్నానము చేయించాలి. ధ్వజము పైభాగమున గంధాదులు పూసి, వస్త్రముతో ఆచ్ఛాదించి, మరల వెనుకటివలె శయ్యపై నుంచి లింగమునకు వలె న్యాసం చేయాలి. కాని దానికి జ్ఞానశక్తి, క్రియాశక్తుల న్యాసము చేయరాదు. విశేషార్థ బోధకమగు చతుర్థీ (ప్రయోగములు) గాని, కుంభ, కుండాదుల ఏర్పాటు గాని అవసరము లేదు.

దండే తథాఽర్థతత్త్వం చ విద్యాతత్త్వం ద్వితీయకమ్ ।
సద్యోజాతాదివక్త్రాణి శివతత్త్వం పునర్ధ్వజే ॥13॥

నిష్కలం చ శివం తత్ర న్యస్యాంగాని ప్రపూజయేత్ ।

ధ్వజదండముపై అర్థతత్త్వమును విద్యాతత్త్వమును, సద్యోజాతాది పంచవక్త్రములను న్యాసం చేయాలి. తరువాత ధ్వజముపై శివతత్త్వమును, నిష్కలశివుని న్యాసము చేసి, అతని హృదయాద్యంగపూజను ఆచరించాలి.

చూలకే చ తతో మంత్రీ సాన్నిధ్యే సంహితాణుభిః ॥14॥

హోమయేత్ప్రతిభాగం చ ధ్వజే తైస్తు షడంతకైః ।
అన్యథాఽపి కృతం యచ్చ ధ్వజసంస్కరణం క్వచిత్ ॥15॥

అస్త్రయాగవిధావేవం తత్సర్వముపదర్శితమ్ ।

తరువాత ధ్వజమునందు, ధ్వజాగ్రభాగమునందును సాన్నిధ్యము కొరకు షడంత సంహితామంత్రములతో ధ్వజముయొక్క ప్రతిభాగము నందును హోమం చేయాలి. ఒకవేళ మరియొక విధముగ సంస్కారములు చేసినను అస్త్రయాగము తప్పక చేయాలి. ఇది పండితుల మతమని నిరూపించబడినది.

ప్రాసాదే కారితస్థానే స్రగ్వస్త్రాదివిభూషితే ॥16॥

జంఘావేదీ తదూర్ధ్వే తు త్రితత్త్వాది నివేశ్య చ ।
హోమాదికం విధాయాథ శివం సంపూజ్య పూర్వవత్ ॥17॥

సర్వతత్త్వమయం ధ్యాత్వా శివం చ వ్యాపకం న్యసేత్ ।

ప్రాసాదమును శుభ్రము చేసి పుష్పమాలావస్త్రములతో అలంకరించి, జంఘావేదిపై త్రితత్త్వాదులను న్యాసము చేసి, హోమాదులను వ్రేల్చి, వెనుకటి వలె శివుని పూజించి, సర్వతత్త్వమయమగు శివుని యొక్క సర్వవ్యాపకత్వమును ధ్యానించాలి.

అనంతం కాలరుద్రం చ విభావ్య చ పదాంబుజే ॥18॥

కూష్మాండహాటకౌ పీఠే పాతాలనరకైః సహ ।
భువనైర్లోకపాలైశ్చ ధ్యాత్వా రుద్రాదిభిర్వృతమ్ ॥19॥

బ్రహ్మాండకమిదం ధ్యాత్వా జంఘాయాం చ విభావయేత్ ।

శివుని చరణములందు అనంతుని, కాలరుద్రుని, పీఠమునందు కూష్మాండ, హాటక, పాతాళ, నరకములను భావన చేయాలి. అటులనే భువనముల చేతను, లోకపాలుల చేతను, శతరుద్రాదుల చేతను పరివేష్టితమగు ఈ బ్రహ్మాండమును ధ్యానించి, జంఘావేదిపై స్థాపించాలి.

వారితేజోఽనిలవ్యోమపంచాష్టకసమన్వితమ్ ॥20॥

సర్వావరణసంజ్ఞం చ బుద్ధియోన్యష్టకాన్వితమ్ ।
యోగాష్టకసమాయుక్తం నాశవిధి గుణత్రయమ్ ॥21॥

పటస్థం పురుషం సింహం వామం చ పరిభావయేత్ ।
మంజరీ వేదికాయాం చ విద్యాదికచతుష్టయమ్ ॥22॥

జంఘావేదిపై పృథివీ, జల, తేజో, వాయు, ఆకాశరూపములైన పంచాష్టకములను, సర్వావరణ సంజ్ఞకములను, బుద్ధి, యోన్యష్టకమును, యోగాష్టకమును, ప్రళయమును త్రిగుణములను, తటస్థపురుషుని, వామసింహమును భావించాలి. మంజరీవేదికపై విద్యాదితత్త్వచతుష్టయమును భావన చేయాలి.

కంఠే మాయాం సరుద్రాం చ విద్యాశ్చామలసారకే ।
కలశే చేశ్వరం బిందుం విద్యేశ్వరసమన్వితమ్ ॥23॥

జటాజూటం చ తం విద్యాచ్ఛూలం చంద్రార్ధరూపకమ్ ।
శక్తిత్రయం చ తత్రైవ దండే నాదం విభావ్య చ ॥24॥

ధ్వజే చ కుండలీశక్తిమితి ధామ్ని విభావయేత్ ।
జగత్యాం వాఽథ సంధాయ లింగం పిండికయాఽథ వా ॥25॥

(శివుని యొక్క) కంఠమున మాయారుద్రులను, అమలసారమను విద్యను, కలశమున బిందు, విద్యేశ్వరులతో కూడుకున్న ఈశ్వరుని, చంద్రార్ధస్వరూపమగు త్రిశూలమును, జటాజూటమును, శక్తిత్రయమును, దండమునందు నాదమును, ధ్వజమునందు కుండలీశక్తిని భావన చేయవలెను. ఈ విధముగా ఆలయము యొక్క వివిధ అవయవములపై విభిన్నతత్త్వములను భావన చేయవలెను. జగతితో ప్రాసాదసంధానమును, పిండికతో లింగసంధానమును భావనచేసి మిగిలిన విధానమునంతటిని వెనుకటి వలె చేయవలెను.

సముత్థాప్య సుమంత్రైశ్చ విన్యస్తే శక్తిపంకజే ।
న్యస్తరత్నాదికే తత్ర స్వాధారే వినివేశయేత్ ॥26॥

(తరువాత గురువు) మంగళవాద్యములతోను, వేదమంత్రములతోను ధ్వజస్తంభమును పైకి ఎత్తి, రత్నాదులతో నింపిన శక్తిపంకజమను స్వాధారగర్తమున ధ్వజస్తంభమును ప్రవేశపెట్టి స్థాపించాలి.

యజమానో ధ్వజే లగ్నే బంధుమిత్రాదిభిః సహ ।
ధామ ప్రదక్షిణీకృత్య లభతే ఫలమీహితమ్ ॥27॥

దేవాలయశిఖరముపై ధ్వజారోపణకార్యక్రమము ముగిసిన తరువాత యజమానుడు బంధుమిత్రాదులతో దేవాలయప్రదక్షిణము చేసిన సకలాభీష్టఫలమును పొందును.

గురుః పాశుపతం ధ్యాయన్ స్థిరమంత్రాధిపైర్యుతమ్ ।
అధిపాన్ శస్త్రయుక్తాంశ్చ రక్షణాయ నిబోధయేత్ ॥28॥

గురువు పాశుపతమంత్రమును జపించుచు, శస్త్రయుక్తులగు అధిపతుల నందరినీ దేవాలయ రక్షణమునకై ప్రార్థించాలి.

ఊనాదిదోషశాంత్యర్థ్యం హుత్వా దత్వా చ దిగ్బలిమ్ ।
గురవే దక్షిణాం దద్యాద్యజమానో దివం వ్రజేత్ ॥29॥

న్యూనాదిదోషపరిహారమునకై హోమములు చేసి, దానములనిచ్చి, దిక్కులందు బలులను సమర్పించి గురువులకు యజమానుడు దక్షిణలను సమర్పించాలి. అట్లు చేసిన యజమానుడు స్వర్గమును చేరనున్నాడు.

ప్రతిమాలింగవేదీనాం యావంతః పరమాణవః ।
తావద్యుగసహస్రాణి కర్తుర్భోగభుజః ఫలమ్ ॥30॥

దేవాలయనిర్మాణమునకు కారకుడైన యజమానుడు, దేవాలయము నందలి, ప్రతిమా, లింగ, వేదులలో ఎన్ని పరమాణువులుండునో అన్ని వేల యుగములపాటు దివ్యలోకమున ఉత్తమభోగములను ఫలముగ అనుభవించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ధ్వజారోహణ కథనం నామ ద్వ్యధికశతతమోఽధ్యాయః ॥102॥

అగ్నిమహాపురాణంలో ధ్వజారోపణా విధికథనమనే నూట రెండవ అధ్యాయం సమాప్తం



త్ర్యధికశతతమోఽధ్యాయః - నూట మూడవ అధ్యాయం

జీర్ణోద్ధారవిధిః - జీర్ణోద్ధారవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

జీర్ణాదీనాం చ లింగానాముద్ధారం విధినా వదే ।
లక్ష్మోజ్ఝితం చ భగ్నం చ స్థూలం వజ్రహతం తథా ॥1॥

సంపుటం సంపుటితం వ్యంగం లింగమిత్యేవమాదికమ్ ।
ఇత్యాదిదుష్టలింగానాం త్యాజ్యా పిండీ తథా వృషః ॥2॥

స్కందా! జీర్ణము(శిథిలము)లయిన లింగములయొక్క ఉద్ధారక్రమవిధానమును గురించి చెప్పెదను. (జీర్ణలింగములనగా) చిహ్నములు అరిగిపోయినవి, చీలిపోయినవి, మాలిన్యాదులతో స్థూలమైనవి, వజ్ర (పిడుగు పాటుకు గురి అయినవి) హతమైనవి, సంపుటితములైనవి, విరిగినవి, వికారము నొందినవి (అంగభంగములైనవి) మొదలైనవి. ఇటువంటి దోషము లేర్పడిన లింగములయొక్క పీఠికలను, వృషభము(నందు)లను వెంటనే త్యజించాలి.

చాలితం చలితం నిమ్నమత్యర్థం విషమస్థితమ్ ।
దిఙ్మూఢం పాతితం లింగం మధ్యస్థం పతితం తథా ॥3॥

ఏవం విధం చ సంస్థాప్య నిర్వ్రణం చ భవేద్యది ।
నాదేయేన ప్రవాహేణ తదపాక్రియతే యది ॥4॥

తతోఽన్యత్రాపి సంస్థాప్య విధిదృష్టేన కర్మణా ।
సుస్థితం చాస్థితం వాఽపి శివలింగం చ చాలయేత్ ॥5॥

శివలింగము ఇతరులచేత కదిలించబడినను, స్వయముగా అదియే చలించినను, చాల క్రిందికి జారిపోయినను, విషమస్థానమునందున్నను, దిఙ్మోహమున్నను, ఏకారణము చేతనైనను క్రింద పడవేసినను, పడినను, మధ్యస్థముగా నున్నను (దాని స్థానమున) అంగ భంగములు లేనట్టి, అవయవదోషము లేనట్టి మరి యొక లింగమును మరల స్థాపించవలెను. నదీప్రవాహముచే కొట్టుకొని పోయిన శివలింగమును కూడా శాస్త్ర విధిననుసరించి మరల స్థాపన చేయవచ్చును. సుదృఢముగానున్న శివలింగమును దాని స్థానము నుండి కదల్చ కూడదు.

శతేన స్థాపనం కుర్యాత్సహస్రేణ తు చాలనమ్ ।
పూజాదిభిశ్చ సంయుక్తం జీర్ణాద్యమపి సుస్థితమ్ ॥6॥

యామ్యే మండపమీశే చ ప్రత్యగ్ద్వారైకతోరణమ్ ।
విధాయ ద్వారపూజాది స్థండిలే మంత్రపూజనమ్ ॥7॥

దిగ్బలం చ బహిర్గత్వా సమాచమ్య స్వయం గురుః ।
బ్రాహ్మణాన్ భోజయిత్వా తు శంభుం విజ్ఞాపయేత్తతః ॥8॥

అస్థిరమైన శివలింగమును కదిలించిన శాంతినిమిత్తము వేయి ఆహుతులతో హోమం చేయాలి. పునఃప్రతిష్ఠకై వేయి హోమములను చేయాలి. జీర్ణతాదిదోషయుక్తమైన శివలింగమునకు నిత్యపూజాదులు జరుగుచుండినచో దానిని కదల్చకూడదు. జీర్ణోద్ధారకార్యక్రమునకు దేవాలయము నందు దక్షిణదిక్కునగాని, ఈశాన్య దిక్కునందు గాని ఒక మండపమును ఏర్పరచి, పశ్చిమదిక్కున తోరణముతో కూడిన ద్వారమును ఏర్పరచాలి. ద్వారపూజ ముగిసిన తరువాత వేదికపై శివునకు మంత్రపూజ చేయాలి. మంత్రములతో పూజాతర్పణాదుల అనంతరం వెనుకటివలె వాస్తుపూజ చేయవలెను. తరువాత గురువు బయటకు వెళ్ళి దిక్కులకు భూతబలి సమర్పణము చేసి, ఆచమనము చేసి, బ్రాహ్మణులను భోజనముతో సంతృప్తులను చేసి, పరమశివునికి ఇట్లు విన్నవించుకొనవలెను.

దుష్టం లింగమిదం శంభో శాంతిరుద్ధరణస్య చేత్ ।
రుచిస్తవాస్తి విధినా అధితిష్ఠ చ మాం శివా ॥9॥

'శంభో! ఈ లింగము దోషయుక్తమైనది. దీనిని ఉద్ధరించిన శాంతి కలుగునని నీవే చెప్పివున్నావు. అందుచే యథావిధిగా ఈ కార్యము చేయబడుచున్నది. శివా! నీవు నాలో వుండి ఈ కార్యమును సుసంపన్నము చేయుము'.

ఏవం విజ్ఞాప్య దేవేశం శాంతిహోమం సమాచరేత్ ।
మధ్వాజ్యక్షీరదూర్వాభిర్మూలేనాష్టాధికం శతమ్ ॥10॥

తతో లింగం చ సంస్థాప్య పూజయేత్స్థండిలే తథా ।
ఓం వ్యాపకేశ్వరాయేతి తత్త్వేనాత్యంతవాదినా ॥11॥

ఓం వ్యాపకేశ్వరాయ హృదయాయ నమః ।
ఓం వ్యాపకేశ్వరాయ శిరసే నమః ఇత్యాద్యంగమంత్రాః ॥12॥

తతస్తత్రాశ్రితం తత్త్వం శ్రావయేదస్త్రమంత్రతః ।
సత్త్వః కోఽపీహ యః కశ్చిల్లింగమాశ్రిత్య తిష్ఠతి ॥13॥

లింగం త్యక్త్వా శివాజ్ఞాభిర్యత్రేష్టం తత్ర గచ్ఛతు ।
విద్యావిద్యేశ్వరైర్యుక్తః శంభురత్ర భవిష్యతి ॥14॥

దేవేశునితో ఈ విధముగా విన్నవించి, మధుఘృతమిశ్రమమగు పాయసముతోను, దూర్వలతోను, మూలమంత్రమునుచ్చరించుచు, నూటఎనిమిది ఆహుతులను హోమమున వేయవలెను. అటులనే శాంతి హోమమును కూడా పూర్తిచేయాలి. తరువాత వేదికపైని లింగమునకు అభిషేకము చేసి, 'ఓం వ్యాపకేశ్వరాయ శివాయ నమః' అను మంత్రమునుచ్చరించుచు పూజ చేయవలెను. 'ఓం వ్యాపకేశ్వరాయ హృదయాయ నమః' 'ఓం వ్యాపకేశ్వరాయ శిరసే నమః' అను అంగమంత్రములతో అంగన్యాసముచేసి, అస్త్రమంత్రమునుచ్చరించుచు

శివలింగమును ఆశ్రయించియున్న భూతముతో ఇట్లు చెప్పవలెను – "ఏదైనా భూతము ఈ శివలింగమును ఆశ్రయించి వున్నచో, అది శివాజ్ఞననుసరించి లింగమును విడచి, తనకు ఇష్టమున్న చోటుకు పోవలెను. విద్యా, విద్యేశ్వరులతో భగవంతుడైన శివుడు ఇచట నివసింపనున్నాడు". అని.

సహస్రం ప్రతిభాగే (గం) చ తతః పాశుపతాణునా ।
హుత్వా శాంత్యంబునా ప్రోక్ష్య స్పృష్ట్వా కుశైర్జపేత్తతః ॥15॥

పాశుపతమంత్రముతో ఒక్కొక్క భాగమునకు వేయి ఆహుతుల చొప్పున హెూమములు చేసి, శాంతి జలముతో ప్రోక్షణము చేసి, కుశలతో స్పృసించి, పై మంత్రజపం చేయాలి.

దత్త్వార్ఘం (ర్ఘ్యం)చ విలోమేన తత్త్వతత్త్వాధిపాంస్తతః ।
అష్టమూర్తీశ్వరాల్లింగపిండికాసంస్థితాన్ గురుః ॥16॥

విసృజ్య స్వర్ణపాశేన వృషస్కంధస్థయా తథా ।
రజ్జ్వా బద్ధ్వా తయా నీత్వా శివమంత్రం గృణంజనైః ॥17॥

తజ్జలే నిక్షిపేన్మంత్రీ పుష్ట్యర్థం జుహుయాచ్ఛతమ్ ।
తృప్తయే దిక్పతీనాం చ వాస్తుశుద్ధ్యై శతం శతమ్ ॥18॥

తరువాత గురువు, విలోమక్రమమున అర్ఘ్యము నిచ్చి, శివలింగము పైనను, పిండికయందును వున్న తత్త్వములను, తత్త్వాధిపతులను, ఎనిమిది మంది మూర్తీశ్వరులను స్వర్ణపాశమునుండి విసర్జింప చేసి, వృషభము యొక్క భుజముపైనున్న స్వర్ణమయమైన రజ్జువుచే పట్టుకొని పోయి, అక్కడ సమకూడిన జనసముదాయముతో శివనామసంకీర్తనము చేయించుచు, వృషభమును నీటిలో నిమజ్జనము చేయాలి. మంత్రజ్ఞుడైన ఆచార్యుడు పుష్టికోసం వంద హెూమములను చేయాలి. దిక్పాలకుల తృప్తికొరకు, వాస్తుశుద్ధికొరకు నూరు నూరు హెూమములు చేయాలి.

రక్షాం విధాయ తద్ధామ్ని మహాపాశుపతాస్త్రతః ।
లింగమన్యత్తతస్తత్ర విధివత్స్థాపయేద్గురుః ॥19॥

తరువాత మహాపాశుపతమంత్రముతో దేవాలయమునందు రక్షణను ఏర్పాటు చేసి, గురువు అచట విధి పూర్వకముగ మరియొక లింగమును స్థాపించాలి.

అసురైర్మునిభిర్గోత్రైస్తంత్రవిద్భిః ప్రతిష్ఠితమ్ ।
జీర్ణం వాఽప్యథ వా భగ్నం విధినాఽపి న చాలయేత్ ॥20॥

అసురులు, సప్త గోత్రములకు చెందిన మునులు, దేవతలు, తత్త్వవేత్తలు ప్రతిష్ఠించిన లింగములు జీర్ణమైనను, భగ్నమైనను, యథావిధిగ కూడ కదల్చరాదు.

ఏష ఏవ విధిః కార్యో జీర్ణధామసముద్ధృతౌ ।
ఖడ్గే మంత్రగణం న్యస్య కారయేన్మందిరాంతరమ్ ॥21॥


జీర్ణమైన దేవాలయముయొక్క ఉద్ధారమునందును ఈ విధివిధానమునే అనుసరించాలి. మంత్ర గణములను ఖడ్గమునందు న్యాసం చేసి, మరియొక ఆలయమును నిర్మించాలి.

సంకోచే మరణం ప్రోక్తం విస్తారే తు ధనక్షయః ।
తద్ద్రవ్యం శ్రేష్ఠద్రవ్యం వా తత్కార్యం తత్ప్రమాణకమ్ ॥22॥

క్రొత్త ఆలయమును మునుపటిదాని కన్నను చిన్నది చేసినచో కర్త మరణించును. పెద్దది చేసిన ధనహాని కలుగును. వెనుకటి ఆలయము నందలి వస్తువులతో గాని లేదా మంచివైన ఇతర వస్తువులతో గాని, అదే స్థానమున పూర్వదేవాలయము ఎంత వుండెడిదో, అదే ప్రమాణములతో ఆలయమును నిర్మించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే జీర్ణోద్ధారవిధికథనం నామ త్ర్యధికశతతమోఽధ్యాయః ॥103॥

అగ్నిమహాపురాణంలో జీర్ణోద్ధారవిధికథనమనే నూట మూడవ అధ్యాయం సమాప్తం.



చతురధికశతతమోఽధ్యాయః – నూట నాలుగవ అధ్యాయం

ప్రాసాదలక్షణమ్ – ప్రాసాదలక్షణం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యే ప్రాసాదసామాన్యలక్షణం తే శిఖిధ్వజ ।
చతుర్భాగీకృతే క్షేత్రే భిత్తేర్భాగేన విస్తరాత్ ॥1॥

ఓ మయూరధ్వజుడా! ఇపుడు ప్రాసాదపు సామాన్యలక్షణమును చెప్పెదను. ఒక చతురస్ర క్షేత్రమును నాలుగు భాగములు చేసి అందులో ఒక భాగము గోడల విస్తృతికి కేటాయించాలి.

అద్రిభాగేన (ణ) గర్భః స్యాత్ పిండికా పాదవిస్తరాత్ ।
పంచభాగీకృతే చాపి మధ్యభాగే తు పిండికా ॥2॥

మధ్యభాగము గర్భగృహమునకు, ఒక భాగము పిండికకు కేటాయించాలి. ఐదు భాగములుగా విభజించిన మధ్యభాగమున పిండిక వుండాలి.

సుషిరం భాగవిస్తీర్ణం భిత్తయో భాగవిస్తరాత్ ।
భాగౌ ద్వౌ మధ్యమే గర్భే జ్యేష్ఠే భాగద్వయేన తు ॥3॥

త్రిభిస్తు కలశీ (కన్యాసో) గర్భః శేష(షో)భిత్తిరితి క్వచిత్ ।
షోఢా భక్తేఽథ వా క్షేత్రే భిత్తిర్భాగైకవిస్తరాత్ ॥4॥

గర్భో భాగేన విస్తీర్ణో భాగద్వయేన పిండికా ।
విస్తారాద్విగుణో వాఽపి సపాదద్విగుణోఽపి వా ॥5॥

ఒక భాగము జాగా ఖాళీగా వుంచాలి. ఒక భాగము గోడలకై కేటాయించాలి. మధ్యభాగము నందు రెండు భాగములు వుండాలి. జ్యేష్ఠగర్భమునందు కూడా రెండు భాగములుండాలి. కాని మూడు భాగములలో కనిష్ఠగర్భము, మిగిలిన ఎనిమిదవ భాగము గోడలకు వుంచవలెనను పద్ధతి కూడా కలదు. క్షేత్రమును ఆరు భాగములుగ విభజించినపుడు ఒక భాగవిస్తారము గర్భమునకు, రెండు భాగములు పిండికకు వినియోగించాలి. గోడల ఎత్తు వెడల్పు కంటే రెట్టింపు గాని, రెండుంపావు రెట్లు అధికముగాని వుండవలెను.

అర్ధార్ధద్విగుణో వాఽపి త్రిగుణః క్వచిదుచ్ఛ్రయః ।
జగతీ విస్తరార్ధేన త్రిభాగేన(ణ) క్వచిద్భవేత్ ॥6॥

నేమిః పాదేన విస్తీర్ణా ప్రాసాదస్య సమంతతః ।
పరిధిస్త్ర్యంశకో మధ్యే రథకాంస్తత్ర కారయేత్ ॥7॥

గోడల ఎత్తు రెండున్నర రెట్లు గాని, మూడు రెట్లు గాని వుండు పద్ధతి కూడా వున్నది. కొన్నిచోట్ల ప్రాసాదపు చుట్టుగోడలు సగము లేదా మూడు వంతుల వైశాల్యము గల జగతి, నాలుగవ వంతు విస్తారము గల నేమి వుండవచ్చును. మధ్యయందు మూడవ వంతు పరిధి వుండవలెను. అచట రథమును నిర్మించాలి.

చాముండభైరవం తేషు నాట్యేశం చ నివేశయేత్ ।
ప్రాసాదార్ధేన దేవానామష్టౌ వా చతురోఽపి వా ॥8॥

రథముపై చాముండభైరవుని, నాట్యేశుని స్థాపించాలి. ప్రాసాదముయొక్క సగము విస్తారములో నాల్గు వైపులందును దేవతల కొరకు ఎనిమిది లేదా నాలుగు పరిక్రమములను ఏర్పరచాలి.

ప్రదక్షిణావహాః కు (హాన్కు) ర్యాత్ప్రాసాదాదిషు వానరాః ।
ఆదిత్యాః పూర్వవత్స్థాప్యాః స్కందోఽగ్నిర్వాయుగోచరే ॥9॥

ఏవం యమాదయో న్యస్యాః స్వస్యాం దిశి స్థితాః ।
చతుర్ధా శిఖరం కృత్వా శుకనాసా ద్విభాగికాః ॥10॥

తృతీయే వేదికా త్వగ్నే సకంఠోఽమలసారకాః(కః) ।

దేవాలయములందు భక్తుల కనుకూలముగా ఎనిమిది లేదా నాలుగు పరిక్రమములు ప్రదక్షిణకు (ఎడమ నుండి కుడివైపు) అనుకూలముగా నుండవలెను. పూర్వదిక్కున ఆదిత్యులను, వాయవ్యమున స్కందుని-అగ్నిని, అలాగే ఆ యా దిక్కులందు యమాది అధిష్ఠానదేవతలను ప్రతిష్ఠించాలి. శిఖరమును నాలుగు భాగములు చేయగా క్రింది రెండు భాగములకు 'శుకనాసిక' అని పేరు. మూడవభాగము వేదిప్రతిష్ఠ. దాని ముందుభాగమునకు 'అమల సారమ'ని పేరు. దీనిని కంఠభాగముగా పరిగణింతురు.

వైరాజః పుష్పకశ్చాన్యః కైలాసో మణికస్తథా ॥11॥

త్రివిష్టపం చ పంచైవ మేరుమూర్ధని సంస్థితః ।

మేరుశిఖరముపై వైరాజము, పుష్పకము, కైలాసము, మణికము, త్రివిష్టపము అను అయిదు ప్రాసాదములు మాత్రమే వుండాలి.

చతురస్రస్తు తత్రాద్యో ద్వితీయోఽపి తదాయతః ।

వృత్తో వృత్తాయతశ్చాన్యో హ్యష్టాస్రశ్చాపి పంచమః ।
ఏకైకో నవధా భేదైశ్చత్వారింశచ్చ పంచ చ ॥13॥

వీటిలో మొదటిదయిన వైరాజము చతురస్రముగను, రెండవది(పుష్పకము) చతురస్రాయతముగను, మూడవది (కైలాసము) వృత్తాకారముగను, నాలుగవదయిన మణికము వృత్తాయతముగను, త్రివిష్టపము అష్టకోణాకారముగను వుండవలెను. వీటిలో ఒక్కొక్క దానికి తొమ్మిదేసి భేదములుండుట చేత మొత్తము నలువది యైదు భేదములగుచున్నవి.

ప్రాసాదః ప్రథమో మేరుర్ద్వితీయో మందరస్తథా ।
విమానం చ తథా భద్రః సర్వతోభద్ర ఏవ చ ॥14॥

చరుకో నందకో నందిర్వర్ధమానస్తథాఽపరః ।
శ్రీవత్సశ్చేతి వైరాజాన్వవాఽయే చ సముత్థితాః ॥15॥

వైరాజవిభాగమునకు చెందిన ప్రాసాదములు మేరువు, మందరము, విమానము, భద్రము, సర్వతోభద్రము, చరుకము, నందకము, నంది, వర్ధమానము, శ్రీవత్సము అని తొమ్మిది విధములు.

వలభీ గృహరాజశ్చ శాలాగృహం చ మందిరమ్ ।
విశాలశ్చమసో బ్రహ్మమందిరం భువనం తథా ॥16॥
ప్రభవః శిబికావేశ్మ నవైతే పుష్పకోద్భవాః ।

వలభీ, గృహరాజము, శాలాగృహము, మందిరము, విశాలశ్చమసము, బ్రహ్మమందిరము, భువనము, ప్రభవము, శిబికావేశ్మ అను తొమ్మిది ప్రాసాదములు పుష్పకకులమునకు సంబంధించినవి.

వలయో దుందుభిః పద్మో మహాపద్మక ఏవ చ ॥17॥

వర్ధనీ వాన్య ఉష్ణీషః శంఖశ్చ కలశస్తథాః ।
ఖవృక్షశ్చ తథాఽప్యేతే వృత్తాః కైలాససంభవాః ॥18॥

వలయము, దుందుభి, పద్మము, మహాపద్మము, వర్ధనీ, ఉష్ణీషము, శంఖము, కలశము, ఖవృక్షము అను తొమ్మిది వృత్తాకారప్రాసాదములు కైలాసమను వర్గమునకు చెందినవి.

గజోఽథ వృషభో హంసో గరుత్మానృక్షనాయకః ।
భూషణో భూధరాశ్చాన్యః శ్రీజయః పృథివీధరాః ॥19॥

వృత్తాయతాత్సముద్భూతా నవైతే మణికాహ్వయాత్ ।

గజము, వృషభము, హంస, గరుత్మంతము, ఋక్షనాయకము, భూషణము, భూధరము, శ్రీజయము, పృథ్వీధరము అను తొమ్మిది ప్రాసాదములు 'మణికా' అని పిలువబడు వృత్తాయతవిభాగమునకు సంబంధించినవి.

వజ్రం చక్రం తథా చాన్యత్స్వస్తికం వజ్రస్వస్తికమ్ ॥20॥

చిత్రం స్వస్తికఖడ్గం చ గదా శ్రీకంఠ ఏవ చ ।
విజయో నామతశ్చైతే త్రివిష్టపసముద్భవాః ॥21॥

వజ్రము, చక్రము, స్వస్తికము, వజ్రస్వస్తికము, చిత్రము, స్వస్తికఖడ్గము, గద, శ్రీకంఠము, విజయము అను తొమ్మిది ప్రాసాదములు, త్రివిష్టపము అను తెగకు సంబంధించినవి.

నగరాణామిమాం సంజ్ఞా లాటాదీనామిమాస్తథా ।
గ్రీవార్ధేనోన్నతం చూలం పృథులం స్వత్రిభాగతః ॥22॥

లాటాది పేర్లు నగరములకు కూడా వినియోగించదగినవి. చూలమను ప్రాసాదము శిఖర కంఠ ప్రమాణములో సగము మాత్రమే వుండవలెను. దాని లావు శిఖరముయొక్క కంఠప్రమాణములో మూడవ వంతు వుండాలి.

దశధా వేదికాం కృత్వా పంచభిః స్కంద విస్తరః ।
త్రిభిః కంఠం తు కర్తవ్యం చతుర్భిస్తు ప్రచండకమ్ ॥23॥

వేదికను పది భాగములు చేసి, అందులో అయిదు భాగములతో స్కంద(భుజ) విస్తారమును, మూడు భాగములతో కంఠమును, నాలుగు భాగములతో దాని అండమును నిర్మించాలి.

దిక్షు ద్వారాణి కార్యాణి న విదిక్షు కదాచన ।
పిండికా కోణవిస్తీర్ణా మధ్యమాంతా హ్యుదాహృతా ॥24॥

ద్వారము పూర్వాదిదిక్కులందు ఉంచవలెను. విదిశ(మూల)లందు ఎప్పుడునూ వుంచరాదు. పిండికా విస్తారము కోణము వరకు వెళ్ళవలెను. మధ్యభాగమునకు దగ్గర అది సమాప్తము కావలెను.

క్వచిత్పంచమభాగేన మహతాం గర్భపాదతః ।
ఉచ్ఛ్రాయో ద్విగుణస్తేషామన్యథా వా నిగద్యతే ॥25॥

షష్ట్యాధికాత్సమారభ్య అంగులానాం శతాదిహ ।
ఉత్తమాన్యపి చత్వారి ద్వారాణి దశహానితః ॥26॥

కొన్నింట ద్వారముల ఎత్తు గర్భముయొక్క నాలుగవ భాగము కంటె గాని, ఐదవభాగము కంటె గాని రెట్టింపు వుండునట్లు చూడవలెను. లేదా మరొక విధముగా కూడ చేయవచ్చును. నూట అరవై అంగుళముల ఎత్తు నుండి పదేసి అంగుళములు తగ్గించుచు నిర్మించిన నాలుగు ద్వారములు ఉత్తమములని చెప్పబడినవి.

త్రీణ్యేవ మధ్యమాని స్యుస్త్రీణ్యేవ కన్యసాన్యధః ।
ఉచ్ఛ్రయార్ధేన విస్తారో హ్యుచ్ఛ్రాయో హ్యధికస్త్రిధా ॥27॥

చతుర్భిరష్టభిర్వాఽపి దశభిర్వాఽంగులైః శుభః ।
ఉచ్ఛ్రాయాత్పాదవిస్తీర్ణాః శాఖాస్తద్వదుదుంబరౌ(రే) ॥28॥

క్రమముగా పది అంగళముల (నూట ఇరువది, నూట పది, నూరు) తక్కువ ఎత్తు గలిగిన ద్వారములు గల ప్రాసాదములు మధ్యమములు. తొంబది, ఎనుబది, డెబ్బది అంగుళముల ఎత్తు ద్వారములు గల ప్రాసాదములు కనిష్ఠములు. ద్వారము వెడల్పు పొడువులో సగము వుండాలి. ఎత్తు విషయమున పైన చెప్పిన దాని కన్నా మూడు, నాలుగు, ఎనిమిది లేదా పది అంగుళములు వున్ననూ శుభప్రదమే. ద్వారముల విస్తారము ఎత్తులో నాలుగవ వంతు వుండవలెను. ద్వారశాఖల (ప్రక్క కమ్ములు) వెడల్పు (లేదా మొత్తము అన్ని కమ్ముల వెడల్పు) ద్వారము వెడల్పులో నాలుగవ వంతు వుండవలెను.

విస్తారార్ధేన బాహుల్యం సర్వేషామేవ కీర్తితమ్ ।
త్రి పంచ సప్త నవభిః శాఖాభిర్ద్వారమిష్టదమ్ ॥29॥

మూడు, ఐదు, ఏడు లేదా తొమ్మిది శాఖలతో నిర్మించిన ద్వారములు అభీష్టఫలప్రదములుగా పేర్కొనబడినవి.

అధః శాఖాచతుర్థాంశే ప్రతీహారౌ నివేశయేత్ ।
మిథునైః పాదవర్ణాభిః శాఖాశేషం విభూషయేత్ ॥30॥

క్రిందిశాఖ యొక్క నాల్గవభాగముపై ద్వారపాలులను స్థాపించవలెను. మిగిలిన శాఖలను స్త్రీ పురుష మిథునములతో అలంకరించాలి.

స్తంభవిద్ధే భృత్యతా స్యాద్వృక్షవిద్ధే త్వభూతితా ।
కూపవిద్ధే భయం ద్వారే క్షేత్రవిద్ధే ధనక్షయః ॥31॥

ద్వారమునకు ఎదురుగా స్తంభము వచ్చినచో స్తంభవేధ అను దోషము. దాని వలన గృహస్వామి దాసుడగును. వృక్షముచే వేధ అయినచో ఐశ్వర్యనాశనము. కూపవేధ వలన భయము, క్షేత్రవేధ వలన ధనహాని కలుగును.

ప్రాసాదగృహశాలాదిమార్గవిద్ధేషు బంధనమ్ ।
సభావిద్ధేన దారిద్ర్యం వర్ణవిద్ధే నిరాకృతిః ॥32॥

ఉలూఖలేన దారిద్ర్యం శిలావిద్ధేన శత్రుతా ।
ఛాయావిద్ధేన దారిద్ర్యం వేధదోషో న జాయతే ॥33॥

ఛేదాదుత్పాటనాద్వాఽపి తథా ప్రాకారలక్షణాత్ ।
సీమాయా ద్విగుణత్యాగాద్వేధదోషో న జాయతే ॥34॥

ప్రాసాద - గృహ - శాలాదుల మార్గములలో ద్వారవేధ వున్నచో బంధనము, సభవలన వేధ కలిగినచో దారిద్ర్యము, వర్ణవేధచే తిరస్కారము, ఉలూఖలవేధచే దారిద్ర్యము, శిలావేధచే శతృత్వము, ఛాయావేధచే నిర్ధనత ప్రాప్తించును. వీటినన్నింటినీ ఖండించినను, పెకలించినను వేధదోషము వుండదు. వీటి మధ్య ప్రాకారము కట్టించినను దోషముండదు. ఈ వస్తువులు సరిహద్దు నుండి రెట్టింపు దూరమునందు వున్నను వేధదోషము వుండదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాసాదలక్షణకథనం నామ చతురధికశతతమోఽధ్యాయః ॥104॥

అగ్నిమహాపురాణంలో ప్రాసాదలక్షణకథనమనే నూట నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచాధికశతతమోఽధ్యాయః - నూట అయిదవ అధ్యాయం

గృహాదివాస్తుకథనమ్ - గృహాదివాస్తుకథనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

నగరగ్రామదుర్గాదౌ గృహప్రాసాదవృద్ధయే ।
ఏకాశీతిపదైర్వాస్తుం పూజయేత్సిద్ధయే ధ్రువమ్ ॥1॥

నగరము, గ్రామము, దుర్గము, గృహము, దేవాలయము ఉత్తరోత్తరాభివృద్ధినొందడానికి ఎనభై యొక్క పదముల (గదుల) మండలమును నిర్మించి, దానిపై తప్పక వాస్తుదేవతాపురుషుని పూజించాలి.

ప్రాగాస్యా దశధా నాడ్యస్తాసాం నామాని చ బ్రువే ।
శాంతా యశోవతీ కాంతా విశాలా ప్రాణవాహినీ ॥2॥

సతీ వసుమతీ నందా సుభద్రాఽథ మనోరమా ।
ఉత్తరాస్యా దశాన్యాశ్చైకాశీత్యంఘ్రికారికా ॥3॥

హరిణీ సుప్రభా లక్ష్మీర్విభూతిర్విమలా ప్రియా ।
జయా జ్వాలా విశోకా చ స్మృతాస్తాః సూత్రపాతతః ॥4॥

పూర్వాభిముఖంగా పది నాడులను (రేఖలను) గీయవలెను. శాంతా, యశోవతీ, కాంతా, విశాలా, ప్రాణవాహినీ, సతీ, వసుమతీ, నందా, సుభద్రా, మనోరమా అనునవి వాటి నామాలు. వాటిపై ఉత్తరాభిముఖంగా హరిణీ, సుప్రభా, లక్ష్మీ, విభూతి, విమలా, ప్రియా, జయా, జ్వాలా, విశోకా (9 పేర్లే వున్నవి) అను పది రేఖలను గీచినచో ఎనబదియొక్క గదుల మండలము ఏర్పడును.

ఈశాద్యష్టాష్టకం దిక్షు యజేదీశం ధనం జయమ్ ।
శక్రమర్కం తథా సత్యం భృత్యం వ్యోమ చ పూర్వతః ॥5॥

ఈశ, ధన, జయ, శక్ర, అర్క, సత్య, భృత్య, వ్యోమ అను ఎనిమిది మంది దేవతలను వాస్తుమండలము యొక్క పూర్వదిక్కున పూజించాలి.

హవ్యవాహం చ పూషాణం వితథం భౌమమేవ చ ।
కృతాంతమథ గంధర్వం భృశం మృగం చ దక్షిణే ॥6॥

అగ్ని, పూషన్, వితథ, భౌమ, కృతాంత, గంధర్వ, భృంగ (భృశం?), మృగ అను దేవతాష్టకమును దక్షిణ దిక్కున వున్న గదులందు పూజించాలి.

పితరం ద్వారపాలం చ సుగ్రీవం పుష్పదంతకమ్ ।
వరణం దైత్యశేషౌ చ యక్ష్మాణం పశ్చిమే సదా ॥7॥

పితృ, ద్వారపాల, సుగ్రీవ, పుష్పదంత, వరుణ, దైత్య, శేష, యక్ష్ములను దేవతాష్టకమును పశ్చిమ పదములందు పూజించాలి.

రోగాహిముఖ్యో భల్లాటః సౌభాగ్యమదితిర్దితిః ।
నవాంతః పదగో బ్రహ్మా పూజ్యోఽర్ధే చ షడంఘ్రిగాః ॥8॥

రోగ, అహి, ముఖ్య, భల్లాట, సౌభాగ్యం (శైల), అదితి, దితి అను దేవతాష్టకమును ఉత్తర దిక్కునందలి పదములపై పూజించాలి. వాస్తుమండలముయొక్క మధ్యనున్న తొమ్మిది గదులలో బ్రహ్మను, (మండలము వెలుపలి నుండి) రెండవవరుసలో ఆరేసి గదులలో (మొత్తము ఇరువది నాలుగు) అధికారము గల దేవతలను పూజించాలి.

బ్రహ్మేశాంతరకోటస్థ మాయాఖ్యం తు పదద్వయే ।
తదధశ్చాపవత్సాఖ్యం కేంద్రాంతరేషు షట్పదే ॥9॥

మరీచికాఽగ్నిమధ్యే తు సవితా ద్విపదస్థితః ।
సావిత్రీ తదధో ద్వ్యంశే వివస్వాన్షట్పదే త్వధః ॥10॥

బ్రహ్మకు, ఈశునకు నడుమనున్న కోష్టము(గదు)లందు మాయ అను దేవతను, క్రింది కోష్ఠములందు అపవత్సుని పూజించాలి. దాని తరువాత నున్న ఆరు కోష్ఠములందు మరీచిని, మరీచికి అగ్నికి మధ్యనున్న (రెండు) కోష్ఠములందు సవితను, వాటికి క్రిందనుండు ఆరు పదములందు సావిత్రిని, దానికి క్రిందనుండు ఆరు పదములందు వివస్వంతుని పూజించాలి.

పితృబ్రహ్మాంతరే విష్ణుమిందుమింద్రం త్వధో జయమ్ ।
వరుణబ్రహ్మణోర్మధ్యే మిత్రాఖ్యం షట్పదే యజేత్ ॥11॥

పితృదేవతలకు బ్రహ్మకు మధ్యనున్న గదులలో విష్ణువును, చంద్రుని, ఇంద్రుని, జయుని పూజించాలి. వరుణునకు బ్రహ్మకు నడుమనున్న ఆరు గడులలో మిత్రదేవతను పూజించాలి.

రోగబ్రహ్మాంతరే నిత్యం విష్ణుం(ద్విషం)చ రుద్రదాసకమ్ ।
తదధో ద్వ్యంఘ్రిగం యక్ష్మ షట్సౌమ్యేషు ధరాధరమ్ ॥12॥

రోగమునకు బ్రహ్మకును మడుమనున్న రెండు గదులలో (విష్ణువును రుద్రుని) రుద్రదాసుని, దానికి క్రింద నున్న రెండు గడులలో యక్ష్మను పూజించాలి. దానికి క్రిందనున్న ఆరు గడులలో ధరాధరుని పూజించాలి.

చరకీం స్కందవికటం విదారీం పూతనాం క్రమాత్ ।
జంభం పాపం పిలిపిచ్ఛం యజేదీశాదిబాహ్యతః ॥13॥

మండలము యొక్క వెలుపలివైపున ఈశానాది కోణములందు క్రమముగా చరకీ, స్కంద, వికట, విదారీ, పూతనా, జంభ, పాప, పిలిపిచ్ఛలను (బాలగ్రహములను) పూజించాలి.

ఏకాశీతిపదం వేశ్మ మండపశ్చ శతాంఘ్రికః ।
పూర్వవద్దేవతాః పూజ్యా బ్రహ్మా తు షోడశాంశకే ॥14॥

ఇప్పటివరకు ఎనబదియొక్క గడులు గలిగిన వాస్తుమండలము చెప్పబడినది. ఇదేవిధముగా నూరు గడులు గలిగిన వాస్తుమండలమును నిర్మించాలి. దీని యందును ఇంతకు ముందు చెప్పిన విధముగా పూర్వాది దిక్కులందు ఆయా దేవతలను పూజించాలి. ఇందులో నడుమనున్న పదునారు గడులలో బ్రహ్మను పూజించవలెను.

మరీచిశ్చ వివశ్వాంశ్చ మిత్రం పృథ్వీధరస్తథా ।
దశకోష్ఠస్థితా దిక్షు త్వన్యే చేశాదికోణగాః ॥15॥

మరీచి, వివస్వాన్, మిత్ర, పృథ్వీధరులను మండలముయొక్క ఈశాన్యాది నాలుగు మూలలందున్న పది గడులలో పూజించాలి.

దైత్యమాతా తథేశాగ్నీః మృగాఖ్యౌ పితరౌ తథా ।
పాపయక్ష్మానిలౌ దేవాః సర్వే సార్ధాంఘ్రి(శ)కే స్థితాః ॥16॥

ఒకటిన్నర గడులలో దితి, ఈశ, అగ్ని, మృగ (పూషన్), పితృ, పాపయక్ష్మ, అనిల దేవతలను పూజించాలి. వీరు అందరూ ఒకటిన్నర పదములపై నుందురు.

య(ప)త్యాద్యోకః ప్రవక్ష్యామి సంక్షేపేణ క్రమాద్గుహ ।
సదిగ్వింశత్కరైర్దైర్ఘ్యాదష్టావింశతివిస్తరాత్ ॥17॥

ఓ గుహుడా! యజ్ఞాదులకు అవసరమయిన మండపముల యొక్క కొలతలను సంక్షిప్తంగా చెబుతాను. ఈ మండపము ముప్పది హస్తముల పొడవు, ఇరువది ఎనిమిది హస్తముల వెడల్పు వుండవలెను.

శివాశ్రయః శివాఖ్యశ్చ రుద్రహీనః సదోభయోః ।
రుద్రద్విగుణితానాహాః పృథుష్టోభిర్వినా త్రిభిః ॥18॥

స్యాద్గృహద్విగుణం దైర్ఘ్యాత్తిథిభిశ్చైవ విస్తరాత్ ।
సావిత్ర్యః సాలయః కుద్యా అన్యేషాం పృథక్త్రింశాంశతః ॥19॥

కుద్యపృథూపజంఘోచ్చాత్కుద్యం తు త్రిగుణోచ్ఛ్రయమ్ ।
కుద్యసూత్రసమా పృథ్వీ వీథీభేదాదనేకధా ॥20॥

ఈ మండపమునకు శివాశ్ర మని పేరు. ఈ కొలతలలో పదకొండు (రుద్ర) అడుగులను తగ్గించిన ఏర్పడు మండపము పందొమ్మిది హస్తముల పొడవు, పదునేడు హస్తముల వెడల్పును గలిగి 'శివ' మను పేరుతో పిలువబడును. ఇవి రెండును శుభదాయకములే. ఇరువది రెండు హస్తముల పొడవు, పదునైదు హస్తముల వెడల్పు వున్న మండపమునకు 'సావిత్ర' మని పేరు. ఇతర మండపముల విస్తారము అంశికముగ నుండును. గోడ ఎత్తు దాని లావైన ఉపజంఘ ఎత్తుకు మూడు రెట్లు వుండవలెను. గోడ కొరకు ఏ సూత్రమానములు నిర్ణయించబడి వున్నవో, దాని ఎదుటనున్న భూమి కూడా అదే మానముతోనే వుండవలెను. అది వీథీభేదముచే ప్రాసాదములు అనేక విధములుగా వుండును.

భద్రే తుల్యం చ వీథీభిర్ద్వారవీథీ వినాఽగ్రస్తః ।
శ్రీజయం పృష్ఠతో హీనం భద్రోఽయం పార్శ్వయోర్వినా ॥21॥

'భద్ర' మనుపేరు గల ప్రాసాదమునకు ద్వారవీథి, ఎదురుగానున్న వీథులకు సమానముగా వుండును. శ్రీజయ మనుప్రాసాదమునకు ద్వారవీథిలో పృష్ఠభాగముండదు. వీథిపార్శ్వము తగ్గిన ద్వారవీథి కలిగిన ప్రాసాదమునకు 'భద్ర'మను పేరు.

గర్భపృథుసమా వీథీ తదర్థార్ధేన వా క్వచిత్ ।
వీథ్యర్ధేనోపవీథ్యాద్యమేకద్విత్రిపురాన్వితమ్ ॥22॥

వీథివిస్తారము గర్భవిస్తారము వలె నుండవలెను. కొన్నిచోట్ల దాని సగము తోను, లేదా నాల్గవ వంతుకు సమానముగా నుండవలెను. ఉపవీథులను వీథిలో సగము ప్రమాణముందునట్లు నిర్మించాలి. వీటికి ఒకటి లేదా రెండు లేదా మూడు పురములు ఉండవలెను.

సామాన్యాన్యగృహం వక్ష్యే సర్వేషాం సర్వకామదమ్ ।
ఏకద్విత్రిచతుశ్శాలామష్టశాలం యథాక్రమమ్ ॥23॥

ఇపుడు సామాన్యమైన లేదా సాధారణగృహములను గూర్చి చెబుతాను. చెప్పబోవు అన్ని గృహములు ఫలప్రదములే. కోరికలన్నిటినీ నెరవేర్చును. ఈ గృహములలో వరుసగా ఒకటి, రెండు, మూడు, నాలుగు లేదా ఎనిమిది శాలలు (గదులు) వుండవలెను.

ఏకం యామ్యే చ సౌమాస్యం ద్వే చేత్పశ్చాత్పురోముఖమ్ ।
చతుశ్శాలం తు సామ్ముఖ్యాత్తయోరింద్రేంద్రముక్తయోః ॥24॥

శివాస్యమంబుపాస్యేష(?) ఇంద్రాస్యే యమసూర్యకమ్ ।
ప్రాక్సౌమ్యస్థే చ దండాఖ్యం ప్రాగ్యామ్యే వాతసంజ్ఞకమ్ ॥25॥

వీటిలో ఏకశాలాగృహములో శాల (గది) దక్షిణ భాగమున, ద్వారము ఉత్తరము వైపున వుండాలి. రెండు శాలలు గలిగిన గృహమున, శాలలను పశ్చిమము నందును తూర్పు నందును నిర్మించాలి. వీటి ద్వారములు ఎదురెదురుగా ఉండవలెను. నాలుగు శాలలగృహమునకు నాలుగు ద్వారములు, నాలుగు అరుగులు వుండును గనుక అది సర్వతోముఖమనబడినది. అది గృహస్వామికి శుభకరమైనది. పశ్చిమము వైపు రెండు శాలలుండు ద్విశాలాగృహమునకు 'యమసూర్యకము' అని పేరు. తూర్పు, ఉత్తరముల వైపు శాలలున్న ద్విశాలాగృహమునకు 'దండ'మని పేరు. తూర్పు దక్షిణములవైపు శాలలున్న గృహమునకు 'వాత'మని పేరు.

ఆప్యేందౌ గృహవల్యాఖ్యం త్రిశూలం తద్వినార్థికృత్ ।
పూర్వశాలావిహీనం స్యాత్సుక్షేత్రం వృద్ధిదాయకమ్ ॥26॥

పశ్చిమ, పశ్చిమోత్తర భాగములందు శాలలుండు గృహమునకు 'గృహబలి' అని పేరు. తూర్పుభాగమున శాలలేని గృహమునకు 'త్రిశాల' అని పేరు. ఇది గృహకర్తకు సంపదలను కలుగచేయును. తూర్పుభాగమున శాలలేని గృహము 'సుక్షేత్ర'మని పిలవబడి, అభివృద్ధిని కలుగజేయును.

యామ్యే హీనం భవేచ్చులీ త్రిశాలం విత్తకృత్పరమ్ ।
పక్షఘ్నం జలహీనౌకః సుతఘ్నం బహుశత్రుకృత్ ॥27॥

దక్షిణము తప్ప ఇతర దిక్కులలో శాలలున్నది 'విశాల' అనబడును. అది కులక్షయకారకము, భయదాయకము.పశ్చిమ భాగమున ఎటువంటి శాలలు లేని గృహము 'పక్షఘ్న'ము. ఈ గృహము బహుశత్రుకారకము. సంతతి నాశనము.

ఇంద్రాదిక్రమతో వచ్మి ధ్వజాద్యష్టౌ గృహాణ్యహమ్ ।
ప్రక్షాలానుస్రగావాసమగ్నౌ తస్య మహానసమ్ ॥28॥

యామ్యే రసక్రియా శయ్యా ధనుః శస్త్రాణి రక్షసి ।
ధనభుక్త్యంబుపేశాఖ్యే సమ్యగంధౌ(?) చ మారుతే ॥29॥

సౌమ్యే ధనపశూ కుర్యాదీశే దీక్షావరాలయమ్ ।

ఇపుడు వరుసగా తూర్పునుండి ఆరంభించి ధ్వజాది ఆయములు గలిగిన ఎనిమిది గృహములను గురించి చెబుతాను. స్నాన(ప్రక్షాళన)గృహ, అనుగ్రహశాలలు (గదులు) తూర్పునను, వంటగది ఆగ్నేయముననను, శయ్యా రాసక్రియాశాల దక్షిణముననను, ధనుస్సు మొదలైన శస్త్రములనుంచు శాల నైరృతి యందు, ధనరత్నాదుల కోశాగారమును పశ్చిమముననను, అన్నగృహము వాయువ్యమునందును, పశుధనశాలను ఉత్తరముననను, దీక్షా గృహమును ఈశాన్యమునందు నిర్మించాలి.

స్వామిహస్తమితం వేశ్మ విస్తారాయామి పిండికమ్ ।
త్రిగుణం హస్తసంయుక్తం కృత్వాఽష్టాంశైర్హృతం తథా ।
తచ్ఛేషోఽయం స్థితస్తేన వాయసాంతం ధ్వజాదికమ్ ॥31॥

గృహస్వామి హస్తమునాధారము చేసుకొని గృహమానములు నిర్ణయించవలెను. గృహస్వామి హస్తముతో కొలవబడిన గృహపిండికయొక్క పొడవు, వెడల్పులను (హస్తమానమును) మూడుచే గుణించి, ఎనిమిదిచే భాగించవలెను. అట్లు భాగించగా వచ్చిన శేషమును బట్టి 'ధ్వజ'మను ఆయము నుండి 'కాక'మను ఆయములు ఏర్పడును.

త్రయః పక్షాగ్నివేదేషు రసర్షివసుతో భవేత్ ।
సర్వనాశకరం వేశ్మ మధ్యే చాంతే చ సంస్థితమ్ ॥32॥

రెండు, మూడు, నాలుగు, ఆరు, ఏడు, ఎనిమిది (ఈ సంఖ్యలు) శేషించిన దానిని బట్టి శుభాశుభ ఫలములు ఏర్పడును. గృహాయము మధ్యమము (అయిదు) కాని, అంతము (కాకము) కాని అయినచో అది సర్వనాశకరమగును.

తస్మాచ్చ నవమే భాగే శుభకృన్నిలయో మతః ।
తన్మధ్యే మండపః శస్తః సమో వా ద్విగుణాయతః ॥33॥

అందువలన ఎనిమిది భాగములను విడిచి, తొమ్మిదవ భాగమున నిర్మించిన గృహము శుభదాయకము. ఈ తొమ్మిదవ భాగమునందు నిర్మించు మండపము ప్రశస్తమైనది. దాని పొడవు వెడల్పులు సమముగా వుండవలెను. లేదా పొడవు కంటే వెడల్పు రెట్టింపు వుండవలెను.

ప్రత్యగాప్యే చేందుయమే హట్ట ఏవ గృహావలీ ।
ఏకైకభువనాఖ్యాని దిక్ష్వాష్టాక సంఖ్యయా ॥34॥

ఈశాద్యదితికాంతాని ఫలాన్యేషాం యథాక్రమమ్ ।

తూర్పు, దక్షిణ, పశ్చిమదిక్కులలో గదులను వరుసగా బజారునందు వలె నిర్మించవలెను. ఒక్కొక్క ఇంటికి ఎనిమిది దిక్కులలో ఎనిమిది ద్వారములు వుండవచ్చును. ఒక్కొక్క ద్వారమునకు ఈశునితో ఆరంభించి అదితి వరకు ఎనిమిది మంది అధిష్ఠానదేవతలు వుందురు. ద్వారసంఖ్యను, తదధిష్ఠానదేవతను బట్టి ఈ క్రింది ఫలములు నిర్ణయించబడును.

భయం నారీచలత్వం చ జయో వృద్ధిః ప్రతాపకః ॥35॥

ధర్మః కలిశ్చ నైస్వ్యంచ ప్రాగ్ద్వారేష్వష్టసు ధ్రువమ్ ।

పూర్వదిక్కు అభిముఖముగానున్న ఎనిమిది ద్వారములకు భయము, స్త్రీ చాపల్యము, జయము, వృద్ధి, ప్రతాపము, ధర్మము, కలహము, నిర్ధనత అనునవి తప్పక జరుగు ఫలములు.

దాహోఽసుఖం సుహృన్నాశో ధననాశో మృతిర్ధనమ్ ॥36॥

శిల్పిత్వం తనయః స్యాచ్చ యామ్యద్వారఫలాష్టకమ్ ।

దక్షిణ దిక్కునందుండు ఎనిమిది ద్వారములకు దాహము, దుఃఖము, సుహృన్నాశము, ధననాశము, మృత్యువు, ధనము, శిల్పజ్ఞానము, పుత్రసంప్రాప్తి అనునవి ఫలములు.

ఆయుఃప్రావ్రాజ్యసస్యాని ధనశాంత్యర్థసంక్షయః ॥37॥

శోషం భోగం చాపత్యం చ జలద్వారఫలాని చ ।

పశ్చిమ దిక్కునున్న ఎనిమిది ద్వారములకు ఆయుస్సు, సన్యాసము, సస్యము, ధనము, శాంతి, అర్థనాశము, శోషణము, భోగము, సంతానప్రాప్తి అను ఎనిమిది ఫలములు.

రోగో మదార్తిముఖ్యత్వం చార్థాయుః కృశతా మతిః ॥38॥

మానశ్చ ద్వారతః పూర్వ ఉత్తరస్యాం దిశి క్రమాత్ ॥39॥

ఉత్తరాభిముఖములైన ఎనిమిది ద్వారములకు రోగము, మదము, ఆర్తి, ముఖ్యత్వము, అర్థము, ఆయువు, కృశత్వము, మానములు – అనునవి ఫలములు.

ఇత్యాది ఆగ్నేయే మహాపురాణే గృహాదివాస్తుకథనం నామ చతురధికశతతమోఽధ్యాయః ॥105॥

అగ్నిమహాపురాణంలో గృహాదివాస్తు కథనమనే నూట అయిదవ అధ్యాయం సమాప్తం.

షడధికశతతమో౽ధ్యాయః – నూట ఆరవ అధ్యాయం

నగరాదివాస్తుకథనమ్ – నగరాదివాస్తుకథనం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

నగరాదికవాస్తుం చ వక్ష్యే రాజ్యాభివృద్ధయే ।
యోజనం యోజనార్ధం వా తదర్ధం స్థానమాశ్రయేత్ ॥1॥

రాజ్యాభివృద్ధికై ఇపుడు నగరవాస్తును గురించి చెబుతాను. నగరనిర్మాణమునకు యోజనము. (ఎనిమిది మైళ్ళు) లేదా అర్ధయోజనము లేదా దానికి సగము విస్తీర్ణము గల భూమిని సేకరించాలి.

అభ్యర్చ్య వాస్తునగరం ప్రాకారాఢ్యం తు కారయేత్ ।
ఈశాది త్రింశత్పదకే పూర్వద్వారం చ సూర్యకే ॥2॥

గంధర్వాభ్యాం దక్షిణే స్యాద్వారుణ్యే పశ్చిమే తథా ।
సౌమ్యద్వారం సౌమ్యపదే కార్యా హట్టాస్తు విస్తరాః ॥3॥

నిర్దేశించిన నగరవాస్తుపురుషమండలమును పూజించి, ఆ ప్రదేశము చుట్టూ ప్రాకారమును నిర్మించవలెను. ఈశాది ముప్పది పదము (గడు)లందు సూర్యునకెదురుగా తూర్పు ద్వారమును, గంధర్వ పదములు ముప్పదింట దక్షిణ ద్వారమును, వారుణి పదములు ముప్పదింట పశ్చిమ ద్వారమును, సోముని పదములు ముప్పదింట ఉత్తర ద్వారమును నిర్మించవలెను. నగరమున వీధులు వెడల్పుగా వుంచాలి.

యేనేభాది సుఖం గచ్ఛేత్కుర్యాద్ద్వారం తు షట్కరమ్ ।
ఛిన్నకర్ణం విభిన్నం చ చంద్రార్ధాభం పురం న హి ॥4॥

నగరద్వారము ఆరు హస్తముల వెడల్పును గలిగి, ఏనుగువంటి జంతువులు సుఖముగా ప్రవేశించుటకు అనుకూలముగా ద్వారములను నిర్మించాలి. నగరమునకు ఛిన్నకర్ణము, విభిన్నము, అర్ధచంద్రము అను దోషములుండరాదు.

వజ్రసూచీముఖం నేష్టం సకృద్ద్విత్రిసమాగమమ్ ।
చాపాభం వజ్రనాగాభం పురారంభే హి శాంతికృత్ ॥5॥

'వజ్రసూచీముఖ' నగరము హితకరము కాదు. నగరపు ముందుభాగము ధనుస్సు ఆకారమునందుండి ఒకటి, రెండు లేదు మూడు ద్వారములను కలిగివుండు, 'వజ్రనాగాభ'మను నగరము శాంతిదాయకము.

ప్రార్చ్య విష్ణుహరార్కాదీన్నత్వా దద్యాద్బలిం బలీ ।
ఆగ్నేయే స్వర్ణకర్మారాన్పురస్య వినివేశయేత్ ॥6॥

దక్షిణే నృత్యవృత్తీనాం వేశ్యాస్త్రీణాం గృహాణి చ ।
నటానాం చక్రికాదీనాం కైవర్తాదేశ్చ నైర్‌ఋతే ॥7॥

నగరనిర్మాణమునకు ముందు విష్ణువును, హరుని, సూర్యుని పూజించి దిగ్దేవతలకు బలిప్రదానము చేయాలి. నగరముయొక్క ఆగ్నేయభాగమున స్వర్ణకారుల, దక్షిణమున నృత్యోపజీవులగు వారాంగనల, నైరృతియందు నట, కుంభకార, కైవర్తాదుల నివాసములు వుండాలి.

రథానామాయుధానాం చ కృపాణానాం చ వారుణే ।
శౌండికాః కర్మాధికృతా వాయవ్యే పరికర్మిణః ॥8॥

పశ్చిమమున రథకార, ఆయుధకార, ఖడ్గకారుల ఆవాసములు, వాయవ్యమున మధ్యవిక్రేతలు, పనివారల గృహములు వుండాలి.

బ్రాహ్మణా యతయః సిద్ధాః పుణ్యవంతశ్చ చోత్తరే ।
ఫలాద్యాతివిక్రయిణ ఈశానే చ వణిగ్జనాః ॥9॥

ఉత్తరదిక్కున బ్రాహ్మణుల, యతుల, సిద్ధపురుషుల, పుణ్యపురుషుల ఆవాసములు, ఈశాన్యమున పండ్లను విక్రయించు వ్యాపారులు నివసించాలి.

పూర్వతశ్చ బలాధ్యక్షా ఆగ్నేయే వివిధం బలమ్ ।
స్త్రీణామాదేశినో దక్షే కాండారాన్నైర్‌ఋతే న్యసేత్ ॥10॥

సేనాధ్యక్షుడు నగరము యొక్క తూర్పు భాగమునందు, వివిధ సైన్యములు ఆగ్నేయమునందుండవలెను. స్త్రీలకు రక్షణ కలిగించు అధికారులు లేదా వివిధ కళలను బోధించు ఆచార్యులు దక్షిణమునందు, ధనుర్ధారులైన సైనికులు నైరృతియందును వుండాలి.

పశ్చిమే చ మహామాత్యాన్ కోషపాలాంశ్చ కారుకాన్ ।
ఉత్తరే దండనాథాంశ్చ నాయకద్విజసంకులాన్ ॥11

పశ్చిమమున మహామంత్రి, కోశాధికారుల, కార్మికుల మరి ఉత్తరమున దండనాయకుల నాయకద్విజుల వాసస్థానములుండవలెను.

పూర్వతః క్షత్రియాన్దక్షే వైశ్యాన్ శూద్రాంశ్చ పశ్చిమే ।
దిక్షు వైద్యాన్వాజినశ్చ బలాని చ చతుర్దిశమ్ ॥12॥

నగరమునకు తూర్పున క్షత్రియులను, దక్షిణమున వైశ్యులను, పశ్చిమమున శూద్రాదులను, విభిన్న దిశలయందు వైద్యులను నాలుగు దిక్కులందు అశ్వములను, సైన్యమును వుంచాలి.

పూర్వేణ చరలింగ్యాదీన్ శ్మశానాదీని దక్షిణే ।
పశ్చిమే గోధనాద్యం చ కృషికర్తృస్తథోత్తరే ॥13॥

తూర్పున గూఢచారులు, దక్షిణమున స్మశానాదులు, పశ్చిమమున గోసంపద, ఉత్తరమున వ్యవసాయదారులు వుండునట్లు చూడాలి.

న్యసేన్మ్లేచ్ఛాంశ్చ కోణేషు గ్రామాదిషు తథా స్థితిమ్ ।
శ్రియం వైశ్రవణం ద్వారి తౌ పశ్యతాం శ్రియమ్ ॥14॥

మ్లేచ్ఛులకు కోణభాగములందు గాని లేదా గ్రామములలోను నివసింపజేయాలి. పూర్వద్వారమునందు లక్ష్మీకుబేరులను స్థాపించవలెను. వారిని దర్శించుకొనువారికి సంపదలు సిద్ధించును.

దేవాదీనాం పశ్చిమతః పూర్వాస్యాని గృహాణి హి ।
పూర్వతః పశ్చిమాస్యాని దక్షిణే చోత్తరాననామ్(?) ॥15॥

పశ్చిమమున నిర్మించు దేవాలయము పూర్వాభిముఖముగాను, తూర్పున నిర్మించు దానిని పశ్చిమాభిముఖముగాను, దక్షిణమున నిర్మించు దేవాలయము ఉత్తరాభిముఖముగాను నిర్మించాలి.

నాకేశవిష్ణ్వాదిధామాని రక్షార్థం నగరస్య చ ।
నిర్దైవతం తు నగరగ్రామదుర్గగృహాదికమ్ ॥16॥

భుజ్యతే తత్పిశాచాద్యై రోగాద్యైః పరిభూయతే ।
నగరాది సదైవం హి జయదం భుక్తిముక్తిదమ్ ॥17॥

నగరసంరక్షణమునకై విష్ణ్వాదిదేవతామందిరములను నిర్మించాలి. దేవతామందిరాలు లేని నగర, గ్రామ, దుర్గ, గృహములు పిశాచాదుల చేత అనుభవించబడతాయి. రోగాదుల చేత పీడించబడతాయి. దైవ మందిరాలతో నిర్మించబడిన నగరాలు జయప్రదమై భుక్తి ముక్తుల్ని ప్రసాదిస్తాయి.

పూర్వాయాం (ర్వస్యాం) శ్రీగృహం ప్రోక్తమాగ్నేయ్యాం వై మహానసమ్ ।
శయనం దక్షిణాస్యాం తు నైర్ఋత్యామాయుధాశ్రయమ్ ॥18॥

భోజనం పశ్చిమాయాం తు వాయవ్యాం ధాన్యసంగ్రహః ।
ఉత్తరే ద్రవ్యసంస్థానమైశాన్యాం దేవతాగృహమ్ ॥19॥

వాస్తుభూమికి (రాజమందిరానికి) తూర్పున 'శ్రీగృహ' మను సౌందర్య మందిరము, ఆగ్నేయమున పాకశాల, దక్షిణమున శయనగృహము, నైర్ఋతిలో ఆయుధాగారము, పశ్చిమమున భోజనగృహము, ఉత్తరమున ధనాగారము, ఈశాన్యమున దేవతాగృహము వుండునట్టు నిర్మించాలి.

చతుశ్శాలం త్రిశాలం వా ద్విశాలం చైకశాలకమ్ ।
చతుశ్శాలగృహాణాం తు శాలాలిందకభేదతః ॥20॥

శతద్వయం తు జాయంతే పంచాశత్పంచ తేష్వపి ।
త్రిశాలాని తు చత్వారి ద్విశాలాని తు పంచధా ॥21॥

ఏకశాలాని చత్వారి ఏకాలిందాని వచ్మి చ ।

నగరము నందు చతుఃశాలలు, త్రిశాలలు, ద్విశాలలు, ఏకశాలలు (వరసగా నాలుగు, మూడు, రెండు, ఒక గదితో కూడుకున్న) వుండవలెను. లేదా ముంగిళ్ళను ఆధారం చేసుకుని చతుశ్శాలాగృహాలు రెండు వందలా యాభై ఐదు భేదాలవుతాయి. త్రిశాలలు నాలుగు భేదాలు, ద్విశాలలు అయిదు భేదాలు, ఏకశాలలు నాలుగు రకాలు వుంటాయి. ఇపుడు అలింద (ముంగిలి) తో నుండు గృహములను గురించి చెబుతాను.

అష్టావింశదలిందాని గృహాణి నగరాణి చ ॥22॥

చతుర్భిః సప్తభిశ్చైవ పంచపంచాశదేవ తు ।
షడలిందాని వింశైవ అష్టాభిర్వింశ ఏవ హి ॥23॥

అష్టాలిందం భవేదేవం నగరాదౌ గృహాణి హి ॥24॥

గృహవాస్తునందు, నగరవాస్తునందు, ఇరువది ఎనిమిది అలిందములుంటాయి. నాలుగు అలిందముల తోడను, ఏడు అలిందములతోడను మొత్తము ఏబదియైదు భేదములు ఏర్పడతాయి. ఆరు అలిందములతో ఇరువది భేదములు, ఎనిమిది అలిందములతో ఇరువది భేదములు ఏర్పడతాయి. ఈ విధంగా నగరములు గృహములు కూడా ఎనిమిది అలిందములతో నిర్మించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నగరాదివాస్తుకథనం నామ షడధికశతతమోఽధ్యాయః ॥106॥

అగ్నిమహాపురాణంలో నగరాదివాస్తుకథనమనే నూట ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తాధికశతతమోఽధ్యాయః – నూట ఏడవ అధ్యాయం

స్వాయంభువసర్గకథనమ్ – స్వాయంభువసర్గకథనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వక్ష్యే భువనకోశం చ పథ్వీద్వీపాదిలక్షణమ్ ।
అగ్నీధ్రశ్చాగ్నిబాహుశ్చ వపుష్మాన్ ద్యుతిమాంస్తథా ॥1॥

మేధా మేధాతిథిర్భవ్యః సవనః పుత్ర ఏవ చ ।
జ్యోతిష్మాన్ దశమస్తేషాం సత్యనామా సుతోఽభవత్ ॥2॥

ఇపుడు నేను భువనకోశము, పృథివీ, ద్వీపములు మొదలగు వాటిని గురించి చెబుతాను. ప్రియవ్రతుడను రాజుకు అగ్నీధ్ర, అగ్నిబాహు, వపుష్మాన్, ద్యుతిమాన్, మేధా, మేధాతిథి, భవ్య, సవన అనే కుమారులు వుండేవారు. జ్యోతిష్మాన్ అను కుమారుడు పదవవాడు. అతనికి 'సత్య' అను పేరు గల కుమారుడు జన్మించాడు.

ప్రియవ్రతసుతాః ఖ్యాతాః సప్తద్వీపాన్ దదౌ పితా ।
జంబూద్వీపమథాగ్నీధ్రే ప్లక్షం మేధాతిథేర్దదౌ ॥3॥

వపుష్మతే శాల్మలం చ జ్యోతిష్మతే కుశాహ్వయమ్ ।
క్రౌంచద్వీపం ద్యుతిమతే శాకం భవ్యాయ దత్తవాన్ ॥4॥

పుష్కరం సవనాయాదాదగ్నీధ్రోఽదాత్సుతే శతమ్ ।
జంబూద్వీపం పితా లక్షం నాభేర్దత్తం హిమాహ్వయమ్ ॥5॥

ప్రియపుత్రుని కుమారులందరూ జగత్ప్రసిద్ధులయినవారే. తండ్రి అయిన ప్రియవ్రతుడు వారికి సప్త ద్వీపాలను ఇచ్చివేశాడు. అగ్నీధ్రునకు జంబూదీపాన్ని, మేధాతిథికి ప్లక్షద్వీపాన్ని, వపుష్మంతునికి శాల్మలీద్వీపాన్ని జ్యోతిష్మంతునికి కుశద్వీపాన్ని, ద్యుతిమంతునికి క్రౌంచద్వీపాన్ని, భవ్యునికి శాకద్వీపాన్ని, సవనునకు పుష్కర ద్వీపాన్ని ఇచ్చాడు. అగ్నీధ్రుడు శతయోజనములు విస్తీర్ణముగల జంబూద్వీపాన్ని విభజించి తన కుమారులను వారసులను చేశాడు. జంబూద్వీపాన్ని లక్షునికి, హిమవర్షమును నాభి అను కుమారునికిచ్చాడు.

హేమకూటం కింపురుషే హరివర్షాయ నైషధమ్ ।
ఇలావృతే మేరుమధ్యం రమ్యే నీలాచలాశ్రితమ్ ॥6॥

హిరణ్వతే శ్వేతవర్షం కురూంస్తు కురవే దదౌ ।
భద్రాశ్వాయ చ భద్రాశ్వం కేతుమాలాయ పశ్చిమమ్ ॥7॥

కింపురుషునకు హేమకూటప్రదేశాన్ని, హరివర్షునకు నైషధదేశాన్ని, ఇలావృతునికి మేరుమధ్యదేశాన్ని, రమ్యునకు నీలాచలాన్ని కలిగిన దేశాన్ని, హిరణ్యవంతునికి శ్వేతదేశాన్ని, కురువుకు కురుదేశాన్ని, భద్రాశ్వునకు భద్రాశ్వదేశాన్ని, కేతుమాలునికి మేరుపర్వతానికి పశ్చిమాన వున్న దేశాన్ని ఇచ్చివేశాడు.

మేరోః ప్రియవ్రతః పుత్రానభిషిచ్య యయౌ వనమ్ ।
శాలగ్రామే తపస్తప్త్వా యయౌ విష్ణ్వాలయం నృపః ॥8॥

ఈ విధంగా తన పుత్రులను ఆయా దేశాలకు అధిపతులుగ చేసి ప్రియవ్రతుడు వానప్రస్థాశ్రమాన్ని అనుసరించి సాలగ్రామక్షేత్రంలో తపస్సు చేసి విష్ణులోకం చేరుకున్నాడు.

యాని కింపురుషాద్యాని హ్యష్ట వర్షాణి సత్తమ ।
తేషాం స్వాభావికీ సిద్ధిః సుఖప్రాయా హ్యయత్నతః ॥9॥

జరామృత్యుభయం నాస్తి ధర్మాధర్మౌ యుగాదికమ్ ।
నాధమం మధ్యమం తుల్యం హిమాద్దేశాత్తు నాభితః ॥10॥

కింపురుషాది ఎనిమిది దేశములందు సుఖము అధికము. అప్రయత్నముగనే భోగములన్నియు లభించును. అచటి సిద్ధులు కలుగుట స్వాభావికము. సామాన్యజనులకు జరామృత్యుభయము వుండదు. ధర్మాధర్మముల సంశయముండదు. ప్రజలలో ఉత్తమ, మధ్యమ, అధములన్న వ్యత్యాసములుండవు. హిమవర్షాధిపతియగు నాభికి మేరుదేవి యందు ఋషభదేవుడు పుత్రుడుగా జన్మించాడు.

ఋషభో మేరుదేవ్యాం చ ఋషభాద్భరతోऽభవత్ ।
ఋషభో దత్తశ్రీః పుత్రే శాలగ్రామే హరిం గతః ॥11॥

ఋషభుని కుమారుడు భరతుడు. ఋషభదేవుడు భరతునికి రాజ్యలక్ష్మి నిచ్చి, సాలగ్రామక్షేత్రంలో శ్రీహరిని చేరుకున్నాడు.

భరతాద్భారతం వర్షం భరతాత్సుమతిస్త్వభూత్ ।
భరతో దత్తలక్ష్మీకః శాలగ్రామే హరిం గతః ॥12॥

ఈ భరతుని పేరుననే ఈ దేశానికి భారతవర్షమన్న పేరు స్థిరపడింది. భరతునికి సుమతి అను కుమారుడు కలిగాడు. అతనికి రాజ్యభారమప్పగించి భరతుడు సాలగ్రామక్షేత్రంలో శ్రీహరిని ఆశ్రయించాడు.

స యోగీ యోగప్రస్థానే వక్ష్యే తచ్చరితం పునః ।
సుమతేస్తేజసస్తస్మాదింద్రద్యుమ్నో వ్యజాయత ॥13॥

యోగమార్గాన్ని అనుసరించిన ఆ యోగియొక్క చరిత్రను యోగప్రస్థానములో చెబుతాను. తరువాత సుమతి యొక్క తేజస్సు చేత అతనికి ఇంద్రద్యుమ్నుడు పుట్టాడు.

పరమేష్ఠీ తతస్తస్మాత్ప్రతీహారస్తదన్వయః ।
ప్రతీహారాత్ప్రతీహర్తా ప్రతిహర్తుర్భువస్తతః ॥14॥

ఉద్గీతోऽథ చ ప్రస్తారో విభుః ప్రస్తారతః సుతః ।
పృథుశ్చైవ తతో నక్తో నక్తస్యాపి గయః సుతః ॥15॥

నరో గయస్య తనయస్తత్పుత్రోఽభూద్విరాట్ తతః ।
తస్య పుత్రో మహావీర్యో ధీమాంస్తస్మాదజాయత ॥16॥

మహాంతస్తత్సుతశ్చాభూన్మనస్యస్తస్య చాత్మజః ।
త్వష్టా త్వష్టుశ్చ విరజా రజ(జా)స్తస్యాప్యభూత్సుతః ॥17॥

ఇంద్రద్యుమ్నునికి పరమేష్ఠీ, పరమేష్ఠికి ప్రతీహారుడు, ప్రతీహారునికి ప్రతిహర్తా, ప్రతిహర్తకు భవుడు, భవునకు ఉద్గీతుడు, ఉద్గీతునకు ప్రస్తారుడు, అతనికి విభుడు, విభునికి పృథుడు, పృథునికి నక్తుడు, నక్తునకు గయుడు, గయునకు నరుడు, నరునకు విరాట్టు, విరాట్టుకు మహావీర్యుడు, మహావీర్యునికి ధీమంతుడు, ధీమంతునికి మహాంతుడు, మహాంతుకు మనువు, మనువుకు త్వష్టా, త్వష్టకు విరజుడు, విరజునికి రజుడు జన్మించారు.

సత్యజిద్రజసస్తస్య జజ్ఞే పుత్రశతం మునే ।
విశ్వజ్యోతిః ప్రధానాస్తే భారతం తైర్వివర్ధితమ్ ॥18॥

కృతత్రేతాదిసర్గేణ సర్గః స్వాయంభువః స్మృతః ॥19॥

ఓ మునీ! రజుని పుత్రుడైన సత్యజిత్తుకు నూరుగురు పుత్రులు కలిగారు. వారిలో విశ్వజిత్తు ముఖ్యుడు. అతని చేత భారత వర్షము అభివృద్ధి చెందింది. కృత, త్రేతాది క్రమమున ఇది స్వాయంభువమనువంశముగా చెప్పబడింది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే స్వాయంభువసర్గకథనం నామ సప్తాధికశతతమోఽధ్యాయః ॥107॥

అగ్నిమహాపురాణంలో స్వాయంభువసర్గ కథనమనే నూట ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాధికశతతమోఽధ్యాయః - నూట ఎనిమిదవ అధ్యాయం

భువనకోశకథనమ్ - భువనకోశకథనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

జంబూప్లక్షాహ్వయౌ ద్వీపౌ శాల్మలిశ్చాపరో మహాన్ ।
కుశః క్రౌంచస్తథా శాకః పుష్కరశ్చేతి సప్తమః ॥1॥

ఏతే ద్వీపాః సముద్రైస్తు సప్త సప్తభిరావృతాః ।
లవణేక్షుసురాసర్పిర్దధిదుగ్ధజలైః సమమ్ ॥2॥

జంబూ - ప్లక్ష - శాల్మలి - కుశ - క్రౌంచ - శాక - పుష్కరములనునవి ఏడు ద్వీపములు. ఇవి లవణ (ఉప్పు), ఇక్షు (చెరుకురసము), సురా (మద్యము), సర్పి (నేయి), దధి (పెరుగు), దుగ్ధ (పాలు), మధురములను ఏడు సముద్రజలముల చేత చుట్టబడియున్నవి.

జంబూద్వీపో ద్వీపమధ్యే తన్మధ్యే మేరురుచ్ఛ్రితః ।
చతురశీతిసాహస్రో భూయిష్ఠః షోడశాద్రిరాట్ ॥3॥

అన్ని ద్వీపములకు నడుమ జంబూద్వీపమున్నది. దీని మధ్యన ఎత్తైన మేరు పర్వతమున్నది. దీని విస్తారము ఎనబది నాలుగు వేల యోజనములు. ఇది పదహారు పర్వతములకు రాజు వంటిది.

ద్వాత్రింశన్మూర్ధ్ని విస్తారాత్ షోడశాధః సహస్రవాన్ ।
భూయస్తస్యాస్య శైలోఽసౌ కర్ణికాకారసంస్థితః ॥4॥

ఈ పర్వతముయొక్క నేలపైని విస్తారము ముప్పది రెండు వేల యోజనములు. భూమిలోపల పదునారు వేల యోజనముల విస్తృతిని కలిగివున్నది. ఈ పర్వతము పృథివీరూపకమలమునకు కర్ణిక వంటిది.

హిమవాన్హేమకూటశ్చ నిషధశ్చాస్య దక్షిణే ।
నీలః శ్వేతశ్చ శృంగీ చ ఉత్తరే వర్షపర్వతాః ॥5॥

దీనికి దక్షిణ దిక్కున హిమవత్, హేమకూట, నిషధ అను పర్వతములు, ఉత్తరదిక్కున నీల, శ్వేత, శృంగీ అను పర్వతములు వున్నవి.

లక్షప్రమాణౌ ద్వౌ మధ్యే దశహీనాస్తథాఽపరే ।
సహస్రద్వితయోచ్ఛ్రాయాస్తావద్విస్తారిణశ్చ తే ॥6॥

మధ్యనున్న రెండు పర్వతములు ఒక్కొక్కటి లక్ష యోజనముల విస్తృతిని కలిగి వున్నవి. ఇతర పర్వతములు ఈ పర్వతముల కన్నా పదేసి యోజనముల తక్కువ విస్తృతిని కలిగి వున్నవి. అవి అన్నియు రెండేసి వేల యోజనములు ఉన్నతములు. అవి అంతియే వెడల్పును కలిగివుంటాయి.

భారతం ప్రథమం వర్షం తతః కింపురుషం స్మృతమ్ ।
హరివర్షం తథైవాన్యన్మేరోర్దక్షిణతో ద్విజ ॥7॥

ఓ ద్విజశ్రేష్ఠుడా! మేరు పర్వతమునకు దక్షిణ దిక్కునున్న వర్ష(దేశ)ములలో భారతవర్షము మొట్టమొదటిది. రెండవది కింపురుషవర్షము. మూడవది హరివర్షము.

రమ్యకం చోత్తరే వర్షం తథైవాన్యద్ధిరణ్మయమ్ ।
ఉత్తరాః కురవశ్చైవ యథా వై భారతం తథా ॥8॥

అటులనే ఈ పర్వతమునకు, ఉత్తరమువైపున రమ్యకము, హిరణ్మయము, ఉత్తరకురువర్షము అను దేశములున్నవి. ఇవి భారతవర్షముతో సమానమైనవి.

నవసాహస్రమేకైకమేతేషాం మునిసత్తమ ।
ఇలావృత్తం చ తన్మధ్యే సౌవర్ణో మేరురుచ్ఛ్రితః ॥9॥

మేరోశ్చతుర్దిశం తత్ర నవసాహస్రవిస్తృతమ్ ।
ఇలావృతం మహాభాగ చత్వారశ్చాత్ర పర్వతాః ।
విష్కంభా రచితా మేరోర్యోజనాయుతవిస్తృతాః ॥10॥

ఓ మునిసత్తమా! వీటిలో ఒక్కొక్క దేశము యొక్క విస్తారము తొమ్మిది వేల యోజనములు. వీటి నడుమన ఇలావృతవర్ష(దేశ)మున్నది. దాని యందు మేరుపర్వతమున్నది ఈ పర్వతము నాలుగు బంగారు శిఖరములతో ప్రకాశించుచున్నది. ఇలావృతవర్షము సుమేరుపర్వతమునకు నలువైపులా తొమ్మిదివేల యోజనముల వరకు వ్యాపించి యున్నది. దీనికి నాలుగు వైపులా నాలుగు పర్వతములున్నవి. ఇవి సుమేరుపర్వతమును నిలబెట్టుటకు ఈశ్వరుడు ఏర్పరచిన ఆధారస్థంభములవలె నున్నవి.

పూర్వేణ మందరో నామ దక్షిణే గంధమాదనః ।
విపులః పశ్చిమే పార్శ్వే సుపార్శ్వశ్చోత్తరే స్మృతః ॥11॥

వీటిలో మందరాచలము తూర్పునను, గంధమాదనము దక్షిణమునను, విపులము పశ్చిమపార్శ్వమునను సుపార్శ్వము ఉత్తరమునందును ఉన్నవి.

కదంబస్తేషు జంబూశ్చ పిప్పలో వట ఏవ చ ॥12॥

ఏకాదశశతాయామాః పాదపాః గిరికేతవః ।
జంబూద్వీపేతి సంజ్ఞా స్యాత్ ఫలం జంబ్వా గజోపమమ్ ॥13॥

జంబూనదీ రసేనాస్యాస్త్విదం జాంబూనదం పరమ్ ।

ఈ పర్వతములపైనున్న పదకొండేసి యోజనముల విస్తారమునందు కదంబ, జంబూ, అశ్వత్థ, వట వృక్షముల సమూహములు గిరికేతనములవలె, ధ్వజస్థంభములవలె ప్రకాశించుచున్నవి. వీటిలోని జంబూఫలముల

వల్లనే ద్వీపమునకు 'జంబూ ద్వీప'మను పేరు వచ్చినది. దీని ఫలములు ఏనుగులవలె నుండును. వీటి రసము జంబూనదిగా ప్రవహించుచున్నది. దీని నుండియే చాల ఉత్తమమయిన జాంబూనదము (బంగారము) ఉత్పన్నమయినది.

భద్రాశ్వః పూర్వతో మేరోః కేతుమాలస్తు పశ్చిమే ॥14॥

వనం చైత్రరథం పూర్వే దక్షిణే గంధమాదనః ।
వైభ్రాజం పశ్చిమే సౌమ్యే నందనం చ సరాంస్యథ ॥15॥

మేరువునకు తూర్పున భద్రాశ్వము, పశ్చిమమున కేతుమాల వర్షములున్నవి. మేరువునకు తూర్పు చైత్ర రథవనము, దక్షిణమున గంధమాదనవనము, పశ్చిమమున వైభ్రాజనము, ఉత్తరమున నందనవనములు ఉన్నవి.

అరుణోదం మహాభద్రం శీతోదం మానసం తథా ।
సితాంభశ్చక్రముంజాద్యాః పూర్వతః కేసరాచలాః ॥16॥

అటులనే దీనికి పూర్వాదిదిక్కులందు వరుసగా అరుణోదము, మహాభద్రము, సీతోదము, మానసము అనే (నాలుగు) సరస్సులున్నాయి. మేరువుయొక్క తూర్పుదిక్కునందు సితాంభస్సు, చక్రముంజము మొదలయిన పర్వతములు భూపద్మకర్ణికకు కేసరములవలె నున్నాయి.

దక్షిణేఽద్రేస్త్రికూటాద్యాః శిఖివాసముఖా జలే ।
శంఖకూటాదయః సౌమ్యే మేరౌ చ బ్రహ్మణః పురీ ॥17॥

(ఆ సరస్సులకు) దక్షిణదిక్కున త్రికూటాది గిరులు, పశ్చిమమున శిఖివాసాది గిరులు, ఉత్తరదిక్కున శంఖకూటాది గిరులున్నవి. ఇటువంటి మేరుపర్వతపు పైభాగము బ్రహ్మదేవుని ఆవాసస్థానము.

చతుర్దశ సహస్రాణి యోజనానాం చ దిక్షు చ ।
ఇంద్రాదిలోకపాలానాం సమంతాద్బ్రహ్మణః పురః ॥18॥

ఈ బ్రహ్మపురము పదునాలుగువేల యోజనముల విస్తారము కలిగి దానికి నాలుగు దిక్కులా ఇంద్రాది దిక్పాలకుల నగరములున్నవి.

విష్ణుపాదాత్ ప్లావయిత్వా చంద్రం స్వర్గాత్పతత్యపి ।
పూర్వేణ శీతా భద్రాశ్వాచ్ఛైలాద్గతాఽర్ణవమ్ ॥19॥

ఈ బ్రహ్మపురము నుండియే విష్ణుపాదోద్భవ అయిన గంగానది చంద్రమండలమును తడపుచు స్వర్గము నుండి క్రిందికి ప్రవహించుచు, శీతానది పేరుతో తూర్పుదిక్కున భద్రాశ్వపర్వతము నుండి వెలువడి ఒక పర్వతము నుండి మరియొక పర్వతమును దాటుచూ సముద్రమును చేరుచున్నది.

తథైవాలకనందాఽపి దక్షిణేనైవ భారతమ్ ।
ప్రయాతి సాగరం కృత్వా సప్తభేదాఽథ పశ్చిమమ్ ॥20॥

అబ్ధిం చ చక్షుః సౌమ్యాஉబ్ధిం భద్రోత్తరకురూనపి ।
ఆనీలనిషధా యామౌ మాల్యవద్గంధమాదనౌ ॥21॥

తయోర్మధ్యగతో మేరుః కర్ణికాకారసంస్థితః ।
భారతాః కేతుమాలాశ్చ భద్రాశ్వాః కురవస్తథా ॥22॥

పత్రాణి లోకపద్మస్య మర్యాదాశైలబాహ్యతః ।

అటులనే అలకనందా (నది పేరున), భారతవర్షము నందు దక్షిణము వైపున ఏడు పాయలుగా విడువడి, అబ్ధి, చక్షు, సౌమ్య, భద్ర, ఉత్తరకురు, ప్రదేశములను దాటుచూ పశ్చిమసముద్రమునందు కలియుచున్నది. తరువాత మేరుపర్వతము ఉత్తరమున మాల్యవంత, గంధమాదన పర్వతముల నుండి దక్షిణమున నీలాచల, నిషధ పర్వతములవరకు విస్తరించి వున్నది. ఇది ఈ రెండు పర్వతములనడుమ కర్ణికాకారమున ప్రకాశించుచున్నది. మర్యాదాపర్వతమునకు వెలుపలనున్న భారత, కేతుమాలా, భద్రాశ్వ, ఉత్తర కురువర్షములు లోకపద్మమునకు పత్రములు లేదా దళములు.

జఠరో దేవకూటశ్చ మర్యాదాపర్వతావుభౌ ॥23॥

తౌ దక్షిణోత్తరాయామావానీలనిషధాయతౌ ।
గంధమాదనకైలాసౌ పూర్వపశ్చాయతావుభౌ ॥24॥

మేరుపర్వతమునకు జఠర, దేవకూటములు రెండూ మర్యాదా (ఎల్లలుగానుండు) పర్వతములు. ఈ పర్వతములు దక్షిణ ఉత్తర దిక్కులకు వ్యాపించి, నీల, నిషాధపర్వతములను కలుపుచున్నవి. అదే విధముగా గంధమాదన కైలాసపర్వతములు తూర్పు పడమరలకు విస్తరించిన రెండు పర్వతములు.

అశీతియోజనాయామావర్ణవాంతర్వ్యవస్థితౌ ।
నిషధః పారియాత్రశ్చ మర్యాదాపర్వతావుభౌ ॥25॥

మేరోః పశ్చిమదిగ్భాగే యథా పూర్వే తథా స్థితౌ ।

ఎనుబదివేల యోజనముల దూరము విస్తరించిన ఈ రెండు మర్యాదాపర్వతములు నిషధపరిమాత్రా ప్రదేశములను కలుపుతూ తూర్పు పడమర సముద్రములలోనికి చొచ్చుకొని పోయివున్నవి.

త్రిశృంగో రుధిరశ్చైవ ఉత్తరౌ వర్షపర్వతౌ ॥26॥

పూర్వపశ్చాయతావేతావర్ణవాంతర్వ్యవస్థితౌ ।
జాఠరాద్యాశ్చ మర్యాదాశైలామేరోశ్చతుర్దిశమ్ ॥27॥

ఉత్తరమువైపున త్రిశృంగ, రుధిర వర్షపర్వతములు పూర్వ-పశ్చిమసముద్రములలోనికి చొచ్చుకొనిపోయి వున్నవి. ఈ విధంగా జఠరాది మర్యాదాపర్వతములు మేరుపర్వతమునకు నాలుగువైపులా ప్రకాశించుచున్నవి.

కేశరాదిషు యాః శ్రేణ్యస్తాసు సంతి పురాణి హి ।
లక్ష్మీవిష్ణ్వగ్నిసూర్యాదిదేవానాం మునిసత్తమ ॥28॥

మునిసత్తమా! ఆ కేసరపర్వతముల మధ్యనున్న శ్రేణులలో లక్ష్మీ, విష్ణు, అగ్ని, సూర్యాదిదేవతల నగరములున్నవి.

భౌమానాం స్వర్గధర్మాణాం న పాపాస్తత్ర యాంతి చ ।
భద్రాశ్వేఽస్తి హయగ్రీవో వరాహః కేతుమాలకే ॥29॥

భారతే కూర్మరూపీ చ మత్స్యరూపః కురుష్వపి ।
విశ్వరూపేణ సర్వత్ర పూజ్యతే భగవాన్హరిః ॥30॥

ఇవి భూలోకసంబద్ధములే అయినను స్వర్గముతో సమానమైనవి. 'పాపాత్ములు అక్కడికి వెళ్ళజాలరు. పూజ్యుడైన శ్రీహరి భద్రాశ్వవర్షమున హయగ్రీవరూపమునను, కేతుమాలవర్షమున వరాహరూపమునను, భారతవర్షమున కూర్మరూపమునను, ఉత్తరకురువర్షమున మత్స్యరూపమునను, అన్నిచోట్లా విశ్వరూపమునను పూజించబడుచున్నాడు.

కిం పురుషాద్యష్టసు క్షుద్భీతిశోకాదికం న చ ।
చతుర్వింశతిసాహస్రం ప్రజా జీవన్త్యనామయాః ॥31॥


కృతాదికల్పనా నాస్తి భౌమాన్యంభాంసి నాంబుదాః ।
సర్వేష్వేతేషు వర్షేషు సప్త సప్త కులాచలాః ॥32॥

నద్యశ్చ శతశస్తేభ్యస్తీర్థభూతాః ప్రజజ్ఞిరే ।
భారతే యాని తీర్థాని తాని తీర్థాని వచ్మి తే ॥33॥

కింపురుషాది ఎనిమిది వర్షములందు ఆకలిదప్పులు, భయశోకాదులు వుండవు. ఇక్కడి ప్రజలు ఇరువది నాలుగు వేల సంవత్సరములపాటు రోగశోకాదులు లేకుండా జీవిస్తారు. అచట కృతాది యుగకల్పన వుండదు. భూమిపై నీరు సమృద్ధిగా లభించును. అయితే ఆ నీరు మేఘముల నుండి కురిసినవి కాదు. ఈ అన్ని వర్షములందును ఏడేసి కులపర్వతములున్నవి. వాటి యందు వందల కొలది తీర్థరూపములగు నదులు ప్రవహిస్తున్నాయి. ఇపుడు భారతవర్షమునందున్న తీర్థములను గూర్చి చెబుతాను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే భువనకోశకథనం నామ అష్టాధికశతతమోఽధ్యాయః ॥108॥

అగ్నిమహాపురాణంలో భువనకోశకథనమనే నూట ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



నవాధికశతతమోఽధ్యాయః - నూట తొమ్మిదవ అధ్యాయం

తీర్థమాహాత్మ్యమ్ - తీర్థమాహాత్మ్యం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు

మాహాత్మ్యం సర్వతీర్థానాం వక్ష్యే యద్భుక్తిముక్తిదమ్ ।
యస్య హస్తౌ చ పాదౌ చ మనశ్చైవ సుసంయతమ్ ॥1॥

విద్యా తపశ్చ కీర్తిశ్చ స తీర్థఫలమశ్నుతే ।

భుక్తి, ముక్తిప్రదాలయిన సమస్త తీర్థముల మాహాత్మ్యాన్ని ఇపుడు చెబుతాను. చేతులను, కాళ్ళను, మనస్సును వశమునందుంచుకున్నవాడు, విద్యను, తపస్సును, కీర్తిని కలిగివున్నవాడు మాత్రమే తీర్థములవలన సిద్ధించే ఫలమును పూర్తిగ పొందగలుగుతాడు.

ప్రతిగ్రహాదుపావృత్తో లఘ్వాహారో జితేంద్రియః ॥2॥

నిష్పాపస్తీర్థయాత్రీ తు సర్వయజ్ఞఫలం లభేత్ ।

దాన స్వీకారాన్ని వదలిపెట్టినవాడు, మితాహారాన్ని స్వీకరించేవాడు, ఇంద్రియాలను జయించినవాడు, పాప రహితుడు అయిన తీర్థయాత్రికుడు సకల యజ్ఞఫలాలను పొందగలుగుతాడు.

అనుపోష్య త్రిరాత్రాణి తీర్థాన్యభిగమ్య చ ॥3॥

అదత్త్వా కాంచనం గాశ్చ దరిద్రో నామ జాయతే ।
తీర్థాభిగమనే తత్స్యాద్యద్యజ్ఞేనాప్యతే ఫలమ్ ॥4॥

మూడురాత్రులు ఉపవాసము చేయలేనివాడు, బంగారాన్ని, గోవులని దానము (చేయగలిగి కూడా) చేయనివాడు, తీర్థాలు సేవించినా (మరుజన్మలో) దరిద్రునిగా జన్మిస్తాడు. తీర్థయాత్రలు చేసినవాడు యజ్ఞాలు చేయడం వలన కలిగే ఫలితాలను పొందుతాడు.

పుష్కరం పరమం తీర్థం సాన్నిధ్యం హి త్రిసంధ్యకమ్ ।
దశకోటిసహస్రాణి తీర్థానాం విప్ర పుష్కరే ॥5॥

బ్రహ్మా సహ సురైరాస్తే మునయః సర్వమిచ్ఛవః ।
దేవాః ప్రాప్తాః సిద్ధిమత్ర స్నాతాః పితృసురార్చకాః ॥6॥

అశ్వమేధఫలం ప్రాప్య బ్రహ్మలోకం ప్రయాంతి తే ।
కార్తిక్యామన్నదానాచ్చ నిర్మలో బ్రహ్మలోకభాక్ ॥7॥

(తీర్థాలలో) పుష్కరతీర్థం పరమ శ్రేష్ఠమైనది. ఇందులో మూడు సంధ్యలు నిరంతరం సన్నివేశమై వుంటాయి. పుష్కరతీర్థంలో పది కోట్ల తీర్థాలుంటాయి. బ్రహ్మదేవుడు దేవతలతో పాటు ఇందులో వసించాడు. మునులు తమ

సమస్త కోరికలను ఇందులో తీర్చుకున్నారు. ఇందులోనే దేవతలు తమ సిద్ధులను సంపాదించుకున్నారు. పుష్కర తీర్థంలో స్నానము చేసి పితరులను, దేవతలను అర్చించినవారు అశ్వమేధయాగం చేసినవారు పొందే ఫలాన్ని పొంది (మరణానంతరం) బ్రహ్మలోకాన్ని చేరుకుంటారు. కార్తికపూర్ణిమనాడు పుష్కరములో అన్నదానము చేసిన వాడు నిర్మలుడై బ్రహ్మలోకవాసుడవుతాడు.

పుష్కరే దుష్కరం గంతుం పుష్కరే దుష్కరం తపః ।
దుష్కరం పుష్కరే దానం వస్తుం చైవ సుదుష్కరమ్ ॥8॥

పుష్కరానికి వెళ్ళడమే కష్టం. పుష్కరంలో తపస్సు చేయడం ఇంకా కష్టం. పుష్కరంలో దానం చేయడం అతికష్టం. పుష్కరంలో వాసం చేయటం మరీ మరీ కష్టం.

తత్ర వాసాజ్జపాచ్ఛ్రాద్ధాత్కులానాం శతముద్ధరేత్ ।
జంబూమార్గం చ తత్రైవ తీర్థం తండులికాశ్రమమ్ ॥9॥

పుష్కరంలో వాసం చేసేవాడు, పుష్కరంలో జప, శ్రాద్ధాదులను నిర్వహించేవాడు, తన వంశము నందలి వంద తరాలను ఉద్ధరించినవాడవుతాడు. పుష్కరము నందే జంబూమార్గము, తండులికాశ్రమము అనే రెండు తీర్థాలు ఉన్నాయి.

కణ్వాశ్రమం కోటితీర్థం నర్మదా చార్బుదం పరమ్ ।
తీర్థం చర్మణ్వతీ సింధుః సోమనాథః ప్రభాసకమ్ ॥10॥

సరస్వత్యబ్ధిసంగశ్చ సాగరం తీర్థముత్తమమ్ ।
పిండారకం ద్వారకా చ గోమతీ సర్వసిద్ధిదా ॥11॥

భూమితీర్థం బ్రహ్మతుంగం తీర్థం పంచనదం పరమ్ ।
భీమతీర్థం గిరీంద్రశ్చ దేవికా పాపనాశినీ ॥12॥

అందులోనే కణ్వాశ్రమము, కోటితీర్థము, నర్మదా, అర్బుదం అనే ఉత్తమతీర్థాలు. చర్మణ్వతి, సింధువు, సోమనాథము, ప్రభాసకము, సరస్వతీ సాగరసంగమము, ఉత్తమతీర్థమైన సాగరము, పిండారకము, ద్వారకా, గోమతీ వంటి శ్రేష్ఠమైన క్షేత్రాలు, సర్వసిద్ధిప్రదాయకాలయిన భూమితీర్థము, బ్రహ్మతుంగతీర్థము, (సట్లజ్ మొదలయిన) ఐదు నదులు, భీమతీర్థము, గిరీంద్ర(హిమాలయ)తీర్థము, పాపనాశిని అయిన దేవికాతీర్థము వంటి అనేక తీర్థాలు వున్నాయి.

తీర్థం వినశనం పుణ్యం నాగోద్భేదమఘార్దనమ్ ।
తీర్థం కుమారకోటిశ్చ సర్వదానీరితాని చ ॥13॥

పవిత్రమైన వినశనతీర్థము, నాగోద్భేదము, అఘార్దనము, కుమారకోటి వంటి తీర్థాలు సకలసిద్ధి ప్రసాదకాలు.

కురుక్షేత్రే గమిష్యామి కురుక్షేత్రే వసామ్యహమ్ ।
య ఏవం సతతం బ్రూయాత్సోஉమలః ప్రాప్నుయాద్దివమ్ ॥14॥

'నేను కురుక్షేత్రానికి వెళతాను. కురుక్షేత్రంలో నివసిస్తాను' అని నిరంతరం చెప్పేవాడు పాపరహితుడై దేవలోకం వెళతాడు.

తత్ర విష్ణ్వాదయో దేవాస్తత్ర వాసాద్ధరిం వ్రజేత్ ।
సరస్వత్యాం సన్నిహిత్యాం స్నానకృద్బ్రహ్మలోకభాక్ ॥15॥

ఆ దేవలోకంలో విష్ణువు మొదలయిన దేవతలు వుంటారు. దేవలోకవాసం వల్ల హరిని చేరవచ్చు. (కురుక్షేత్రానికి) సమీపమందున్న సరస్వతీనదిలో స్నానమాచరించినవాడు బ్రహ్మలోకవాసానికి అర్హుడవుతాడు.

పాంశవోஉపి కురుక్షేత్రే నయంతి పరమాం గతిమ్ ।
ధర్మతీర్థం సువర్ణాఖ్యం గంగాద్వారమనుత్తమమ్ ॥16॥

తీర్థం కనఖలం పుణ్యం భద్రకర్ణహ్రదం తథా ।
గంగాసరస్వతీ సంగం బ్రహ్మావర్తమఘార్దనమ్ ॥17॥

కురుక్షేత్రమునందలి ధూళి కూడా ఉత్తమగతులను కలుగచేస్తుంది. ధర్మతీర్థము, సువర్ణతీర్థము, శ్రేష్ఠమైన గంగా(హరి)ద్వారము, పవిత్రమైన కనఖలము, భద్రకర్ణమనే సరస్సులు, గంగా సరస్వతీ నదుల సంగమస్థానము, బ్రహ్మావర్తము ఇత్యాది తీర్థాలు పాపనాశనమొనరించే పుణ్యస్థలాలు.

భృగుతుంగం చ కుబ్జాభ్రం గంగోద్భేదమఘాంతకమ్ ।
వారాణసీ వరం తీర్థమవిముక్తమనుత్తమమ్ ॥18॥

కపాలమోచనం తీర్థం తీర్థరాజం ప్రయాగకమ్ ।
గోమతీగంగయోః సంగం గంగా సర్వత్ర నాకదా ॥19॥

భృగుతుంగము, కుబ్జాభ్రము, గంగోద్భేదములు వంటి తీర్థములు కూడ పాపవినాశకాలే. వారాణసీ పరమపవిత్రమైన తీర్థము. దీనినే అవిముక్త క్షేత్రమని కూడా అంటారు. ఇందులో కపాలమోచనతీర్థం శ్రేష్ఠమైనది. ప్రయాగతీర్థమునకు తీర్థరాజమని ప్రసిద్ధి. గంగా – గోమతీ నదుల సంగమము ఒక పావనతీర్థము. గంగానది వున్న ప్రతిచోటూ స్వర్గప్రదాయకమే.

తీర్థం రాజగృహం పుణ్యం శాలగ్రామమఘాంతకమ్ ।
వటేశం వామనం తీర్థం కాలికాసంగముత్తమమ్ ॥20॥

రాజగృహము పవిత్రతీర్థము. శాలగ్రామతీర్థము పాపనాశిని. వటేశతీర్థము, వామనతీర్థము, కాలికాసంగమ తీర్థము కూడ పరమశ్రేష్ఠమైనవి.

లౌహిత్యం కరతోయాఖ్యం శోణం చాథర్షభం పరమ్ ।
శ్రీపర్వతం కొల్లగిరిః సహ్యాద్రిర్మలయో గిరిః ॥21॥

గోదావరీ తుంగభద్రా కావేరీ వరదా నదీ ।
తాపీ పయోష్ణీ రేవా చ దండకారణ్యముత్తమమ్ ॥22॥

లౌహిత్యతీర్థము, కరతోయానది, శోణభద్రము, ఋషభతీర్థము వుత్తమ తీర్థాలు. శ్రీపర్వతము, కోలాచలము, సహ్యాద్రి, మలయపర్వతములు పావనమైన పర్వతాలు. గోదావరీ, తుంగభద్రా, కావేరీ నదులు వరప్రదాయకాలు. తాపీ, పయోష్ణీ, రేవా (నర్మద), దండకారణ్యము కూడా ఉత్తమతీర్థములే.

కాలంజరం ముంజవటం తీర్థం సూర్పారకం పరమ్ ।
మందాకినీ చిత్రకూటం శృంగవేరపురం పరమ్ ॥23॥

అవంతీ పరమం తీర్థమయోధ్యా పాపనాశినీ ।
నైమిషం పరమం తీర్థం భుక్తిముక్తిప్రదాయకమ్ ॥24॥

కాలంజరము, ముంజవటం, సూరార్పకం, మందాకినీ, చిత్రకూటం, శృంగబేరపురం, అవంతీ ఉత్తమమైన తీర్థాలు. అయోధ్యా సకల పాపములను హరిస్తుంది. నైమిశారణ్యము పరమపవిత్రతీర్థము. ఈ తీర్థాలు, క్షేత్రాలు భుక్తి, ముక్తి ప్రదాయకాలు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే తీర్థమాహాత్మ్యవర్ణనం నామ నవాధికశతతమోఽధ్యాయః ॥109॥

అగ్నిమహాపురాణంలో తీర్థమాహాత్మ్యవర్ణనమనే నూట తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



దశాధికశతతమోఽధ్యాయః – నూట పదవ అధ్యాయం

గంగా మాహాత్మ్యమ్ – గంగా మాహాత్మ్యం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

గంగామాహాత్మ్యమాఖ్యాస్యే సేవ్యా సా భుక్తిముక్తిదా ।
యేషాం మధ్యే యాతి గంగా తే దేశాః పావనా వరాః ॥1॥

సేవించిన వారికి భుక్తి, ముక్తుల్ని ప్రసాదించే గంగా మాహాత్మ్యాన్ని ఇపుడు చెబుతాను. గంగ ప్రవహించే ప్రదేశాలన్నీ పవిత్రమైనవి, శ్రేష్ఠమైనవి.

గతిర్గంగా తు భూతానాం గతిమన్వేషతాం సదా ।
గంగా తారయతే చోభౌ వంశౌ నిత్యం హి సేవితా ॥2॥

జీవరాసులన్నిటికీ ఉత్తమగతులని ప్రసాదించేది గంగానది. ఉత్తమగతిని అన్వేషించేవారికి గంగ ఒక్కటే సర్వోత్తమ గతి. గంగను అనునిత్యం సేవించేవారియొక్క మాతృ, పితృ వంశాలు రెండూ ఉద్ధరించబడతాయి.

చాంద్రాయణసహస్రాచ్చ గంగాంభః పానముత్తమమ్ ।
గంగాం మాసం తు సంసేవ్య సర్వయజ్ఞఫలం లభేత్ ॥3॥

వేయి చాంద్రాయణవ్రతాలను చేయడం కన్నా గంగాజలపానము శ్రేష్ఠమైనది. ఒక నెల రోజుల పాటు గంగను సేవించినవానికి సమస్త యజ్ఞాలను చేసిన ఫలం లభిస్తుంది.

సకలాఘహరీ దేవీ స్వర్గలోకప్రదాయినీ ।
యావదస్థి చ గంగాయాం తావత్స్వర్గే స తిష్ఠతి ॥4॥

సమస్త పాపాలను హరించే గంగాదేవి (తన భక్తులకు) స్వర్గాన్ని ప్రసాదిస్తుంది. (మరణించిన వాని) అస్థికలు గంగలో వున్నంతకాలం అతడు స్వర్గలోకంలో వుంటాడు.

అంధాదయస్తు తాం సేవ్య దేవైర్గచ్ఛంతి తుల్యతామ్ ।
గంగాతీర్థసముద్భూతమృద్ధారీ సోఽఘహాఽర్కవత్ ॥5॥

గంగను సేవించిన అంధాదులు (గ్రుడ్డివారు) దేవతలతో సమానులవుతారు. గంగాతీర్థమునందలి మట్టిని (శరీరముపై) ధరించినవాడు సమస్త పాపాలను నశింపచేసుకుంటాడు.

దర్శనాత్స్పర్శనాత్పానాత్తథా గంగేతికీర్తనాత్ ।
పునాతి పుణ్యపురుషాన్ శతశోఽథ సహస్రశః ॥6॥

గంగను దర్శించినవాడు, స్పర్శించినవాడు, పానము చేసినవాడు, 'గంగా' అన్న నామకీర్తనం చేసినవాడు, తన వంశమునందలి వంద, వేలాది తరాలవారిని పవిత్రులను చేస్తాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గంగామాహాత్మ్యవర్ణనం నామ దశాధికశతతమోఽధ్యాయః ॥110॥

అగ్నిమహాపురాణంలో గంగామాహాత్మ్యవర్ణనమనే నూట పదవ అధ్యాయం సమాప్తం.

ఏకాదశాధికశతతమోఽధ్యాయః - నూట పదకొండవ అధ్యాయం

ప్రయాగ మాహాత్మ్యమ్ - ప్రయాగ మాహాత్మ్యం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వక్ష్యే ప్రయాగమాహాత్మ్యం భుక్తిముక్తిప్రదం పరమ్ ।
ప్రయాగే బ్రహ్మవిష్ణ్వాద్యా దేవా మునివరాః స్థితా ॥1॥

ప్రయాగతీర్థమాహాత్మ్యాన్ని చెబుతాను (ఆలకించండి). శ్రేష్ఠమైన ఈ తీర్థము భుక్తిని ముక్తిని కలుగ చేస్తుంది. ప్రయాగలో బ్రహ్మదేవుడు, మహావిష్ణువువంటి దేవతలు, మునిశ్రేష్ఠులు నివసిస్తున్నారు.

సరితః సాగరాః సిద్ధాః గంధర్వాప్సరసస్తథా ।
తత్ర త్రీణ్యగ్నికుండాని తేషాం మధ్యే తు జాహ్నవీ ॥2॥

వేగేన సమతిక్రాంతా సర్వతీర్థపురస్కృతా ।
తపనస్య సుతా తత్ర త్రిషు లోకేషు విశ్రుతా ॥3॥

నదులు, సముద్రాలు, సిద్ధులు, గంధర్వులు, అప్సరసలు ప్రయాగలో నివసిస్తూ వుంటారు. ఇందులోమూడు అగ్నికుండాలు వున్నాయి. గంగ సర్వతీర్థాలను వెంటబెట్టుకొని ఈ మూడు కుండాల నడుమ నుండి మహావేగంతో ప్రవహిస్తూ వుంటుంది. ముల్లోకాలలో ప్రసిద్ధిచెందిన సూర్యుని కుమార్తె యమున కూడా ఇచటనే వున్నది.

గంగాయమునయోర్మధ్యం పృథివ్యా జఘనం స్మృతమ్ ।
ప్రయాగం జఘనస్యాంతరుపస్థమృషయో విదుః ॥4॥

గంగా - యమునా నదుల సంగమప్రదేశము భూదేవతయొక్క జఘనమని, ప్రయాగతీర్థము జఘన మధ్యమున వున్న ఉపస్థ అని ఋషులు చెబుతారు.

ప్రయాగం సుప్రతిష్ఠానం కంబలాశ్వతరావుభౌ ।
తీర్థం భోగవతీ చైవ వేదీ ప్రోక్తా ప్రజాపతేః ॥5॥

ప్రతిష్ఠాన సహితమైన ప్రయాగ, కంబలము, అశ్వతరము, భోగవతీ తీర్థములు బ్రహ్మదేవుని యజ్ఞవేదికలుగా చెప్పబడినాయి.

తత్ర వేదాశ్చ యజ్ఞాశ్చ మూర్తమంతః ప్రయాగకే ।
స్తవనాదస్య తీర్థస్య నామసంకీర్తనాదపి ॥6॥

మృత్తికాలంభనాద్వాఽపి సర్వపాపైః ప్రముచ్యతే ।
ప్రయాగే సంగమే దానం శ్రాద్ధం జప్యాది చాక్షయమ్ ॥7॥

ప్రయాగలో వేదాలు, యజ్ఞాలు మూర్తిరూపాలలో సంచరిస్తూ వుంటాయి. ఈ తీర్థాన్ని స్తుతించటం చేత, నామసంకీర్తనం చేయటం చేత, అక్కడి మట్టిని తాకుటచేత సమస్త పాపాలను పోగొట్టుకొన్నవారవుతారు.

ప్రయాగలోను, గంగా - యమునల సంగమస్థానంలోను చేసిన దాన, శ్రాద్ధ, జపాదులు అక్షయఫలాలను కలుగచేస్తాయి.

న వేదవచనాద్విప్ర న లోకవచనాదపి ।
మతిరుత్క్రమణీయాంతే ప్రయాగే మరణం ప్రతి ॥8॥

ప్రయాగలో మరణించాలని కోరుకొన్నవాని నిర్ణయాన్ని వేదవచనాలు (పెద్దల సందేశాలు) గాని, లోకుల (బంధువుల బోధనలు) మాటలు గాని అడ్డగించజాలవు.

దశతీర్థసహస్రాణి షష్టికోట్యస్తథాఽపరాః ।
తేషాం సాన్నిధ్యమత్రైవ ప్రయాగం పరమం తతః ॥9॥

అరువది కోట్ల పదివేల తీర్థాలు ఈ ప్రయాగతీర్థంలో అంతర్లీనమై వున్నాయి. అందుకే ప్రయాగ పరమ శ్రేష్ఠమైనదిగా పరిగణించబడుతున్నది.

వాసుకేర్భోగవత్యత్ర హంసప్రపతనం పరమ్ ।
గవాం కోటిప్రదానాద్యత్త్ర్యహం స్నానస్య తత్ఫలమ్ ॥10॥

ఇచటనే వాసుకియొక్క భోగవతీతీర్థము, హంసప్రపతన తీర్థమనే పవిత్రతీర్థాలు వున్నాయి. వీటిలో స్నానము చేస్తే కోటి గోవులను దానము చేయడం వల్ల కలిగే ఫలం లభిస్తుంది.

ప్రయాగే మాఘమాసే తు ఏవమాహుర్మనీషిణః ।
సర్వత్ర సులభా గంగా త్రిషు స్థానేషు దుర్లభా ॥11॥

గంగాద్వారే ప్రయాగే చ గంగాసాగరసంగమే ।
అత్ర దానాద్దివం యాంతి రాజేంద్రో జాయతేఽత్ర చ ॥12॥

"గంగ అన్నిచోట్లా సులభంగా లభిస్తుంది. కాని మాఘమాసంలోను, గంగపుట్టిన గంగాద్వారంలోను, సముద్రంలో సంగమించే గంగాసాగర సంగమంలోను ఈ మూడు చోట్లా సులభంగా లభించదు" అని పండితులు చెబుతారు. ఈ ప్రదేశాలలో దానం చేసినవారు స్వర్గలోకం వెళతారు. తరువాతి జన్మలో చక్రవర్తులవుతారు.

వటమూలే సంగమాదౌ మృతో విష్ణుపురీం వ్రజేత్ ।
ఉర్వశీపులినం రమ్యం తీర్థం సంధ్యావటస్తథా ॥13॥

కోటితీర్థం చాశ్వమేధం గంగాయమునముత్తమమ్ ।
మానసం రజసా హీనం తీర్థం వాసరకం పరమ్ ॥14॥

వటవృక్షము క్రింద, నదులు సముద్రంలో కలిసే సంగమస్థానాల్లోను మరణించినవారు విష్ణులోకాన్ని చేరుకుంటారు. ప్రయాగలో అతిసుందరమైన ఉర్వశీనదీతటాలు, సంధ్యావటము, కోటితీర్థము, దశాశ్వమేధ ఘట్టము, గంగాయమునాసంగమస్థానము, రజోహీనమయిన మానసతీర్థము, వాసరకతీర్థము ఇవి తీర్థాలలో అత్యంత వుత్తమమైనవి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రయాగమాహాత్మ్యవర్ణనం నామ ఏకాదశాధికశతతమోఽధ్యాయః ॥111॥

అగ్నిమహాపురాణంలో ప్రయాగమాహాత్మ్యవర్ణనమనే నూట పదకొండవ అధ్యాయం సమాప్తం.

ద్వాదశాధికశతతమోఽధ్యాయః – నూట పండ్రెండవ అధ్యాయం

వారాణసీ మాహాత్మ్యమ్ – వారాణసీ మాహాత్మ్యం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వారాణసీ పరం తీర్థం గౌర్యై ప్రాహ మహేశ్వరః ।
భుక్తిముక్తిప్రదం పుణ్యం వసతాం గృణతాం హరిమ్ ॥1॥

వారాణసీ సర్వోత్తమమయిన తీర్థమని, ఆ తీర్థములో నివసించుచు, శ్రీహరి నామ స్మరణము చేయువారు జీవించి వుండగా భుక్తిని, మరణించిన తరువాత ముక్తిని పొందుతారని పరమేశ్వరుడు గౌరీ దేవికి తెలియజేశాడు.

రుద్ర ఉవాచ – రుద్రుడు చెప్పాడు.

గౌరి! క్షేత్రం న ముక్తం వై అవిముక్తం తతః పరమ్ ।
జప్తం క్షేత్రం హుతం దత్తమవిముక్తే కిలాక్షయమ్ ॥2॥
అశ్మనా చరణౌ హత్వా వసేత్కాశీం న హి త్యజేత్ ।

గౌరీ! ఈ క్షేత్రమును నేనెన్నడునూ వదలిపెట్టను. కావుననే ఇది అవిముక్తక్షేత్రమని పిలవబడుచున్నది. ఈ క్షేత్రమునందు చేయు జపము, తపము, హోమము, దానములు అక్షయమైన ఫలములను కలుగచేయును. రాయితో రెండు కాళ్ళను విరగగొట్టుకొనియైనను కాశీని విడువకుండ పడివుండవలెను గాని, వదలిపెట్టరాదు.

హరిశ్చంద్రం పరం గుహ్యం గుహ్యమామ్రాతకేశ్వరమ్ ॥3॥

జప్యేశ్వరం పరం గుహ్యం గుహ్యం శ్రీపర్వతం తథా ।
మహాలయం పరం గుహ్యం భూమిచండేశ్వరం తథా ॥4॥

కేదారం పరమం గుహ్యమష్టౌ సంత్యవిముక్తకే ।
గుహ్యానాం పరమం గుహ్యమవిముక్తం పరం మమ ॥5॥

ద్వియోజనం తు పూర్వం స్యాద్యోజనార్ధం తదన్యథా ।
వరణా చ నదీనాసీ మధ్యే వారాణసీ తయోః ॥6॥

ఇక్కడి హరిశ్చంద్ర (ఘాట్), ఆమ్రాతకేశ్వర, జప్యేశ్వర, శ్రీపర్వత, మహాలయ, భృగు, చండేశ్వర, కేదార అను ఎనిమిది తీర్థములు అవిముక్తక్షేత్రమున పరమగోపనీయములైన తీర్థములు. నా అవిముక్తక్షేత్రము గోపనీయములలో కెల్లా గోపనీయమైనది. అది తూర్పున రెండు యోజనముల పొడవు అర్ధయోజనము వెడల్పును కలిగియున్నది. వరణా, అసీ అను రెండు నదుల మధ్య నున్నది గనుక ఇది 'వారాణసి' అని పిలువబడింది.

అత్ర స్నానం జపో హోమో మరణం దేవపూజనమ్ ।
శ్రాద్ధం దానం నివాసశ్చ యద్యత్స్యాద్భుక్తిముక్తిదమ్ ॥7॥

ఇక్కడ చేయు స్నానము, జపము, హోమము, మరణము, దేవతార్చన, శ్రాద్ధకర్మ, దానము, నివాసము ఇత్యాదులన్నీ భుక్తిని, ముక్తిని రెండింటినీ కలుగచేస్తాయి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వారాణసీమాహాత్మ్య కథనం నామ ద్వాదశాధికశతతమోఽధ్యాయః ॥112॥

అగ్నిమహాపురాణంలో వారాణసీమాహాత్మ్యకథనమనే నూట పంద్రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోదశాధికశతతమోఽధ్యాయః - నూట పదమూడవ అధ్యాయం

నర్మదా మాహాత్మ్యమ్ - నర్మదా మాహాత్మ్యం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

నర్మదాదికమాహాత్మ్యం వక్ష్యేఽహం నర్మదాం పరామ్ ।
సద్యః పునాతి గాంగేయం దర్శనాద్వారి నార్మదమ్ ॥1॥

అత్యుత్తమమయిన ఆనందాన్ని కలిగించే నర్మదానది మాహాత్మ్యమును చెబుతాను. గంగాజలము త్రాగిన మరుక్షణమే పావనులను చేస్తుంది. అయితే నర్మదాజలము దర్శనమాత్రము చేతనే పావనులను చేస్తుంది.

విస్తరాద్యోజనశతం యోజనద్వయమాయతమ్ ।
షష్టితీర్థసహస్రాణి షష్టికోట్యస్తథాఽపరాః ॥2॥

పర్వతస్య సమంతాత్తు తిష్ఠంత్యమరకంటకే ।
కావేరీసంగమం పుణ్యం శ్రీపర్వతమతః శృణు ॥3॥

నర్మదాతీర్థము వందయోజనాల పొడవు, రెండు యోజనాల వెడల్పు వున్నది. అమరకంటకమనే పర్వతమునకు నలువైపుల ఆరువది కోట్ల అరువేల తీర్థములున్నాయి. అలాగే కావేరీసంగమతీర్థము చాల పవిత్రమైనది. తరువాత శ్రీపర్వతమాహాత్మ్యాన్ని (చెబుతాను) విను.

గౌరీ శ్రీరూపిణీ తేపే తపస్తామబ్రవీద్ధరిః ।
అవాప్స్యసి త్వమధ్యాత్మ నామ్నా శ్రీపర్వతస్తవ ॥4॥

సమంతాద్యోజనశతం మహాపుణ్యం భవిష్యతి ।
అత్ర దానం తతో జప్యం శ్రాద్ధం సర్వమథాక్షయమ్ ॥5॥

(ఒకప్పుడు) గౌరీదేవి శ్రీదేవిరూపమును ధరించి తీవ్రమైన తపస్సు చేసింది. ప్రసన్నుడైన శ్రీహరి ఆమెతో ఇలా అన్నాడు. 'దేవీ! నీకు ఈ శ్రీపర్వతముపై అధ్యాత్మజ్ఞానము సంప్రాప్తమవుతుంది. ఈ పర్వతము నలువైపులా నాలుగువేల యోజనాల విస్తీర్ణప్రదేశం పవిత్రముగా పరిగణించబడుతుంది. ఇచట చేసిన దానము, జపము, శ్రాద్ధ కర్మలు అక్షయమయిన ఫలితాలను ప్రసాదిస్తాయి.

మరణం శివలోకాయ సర్వదం తీర్థముత్తమమ్ ।
హరోఽత్ర క్రీడతే దేవ్యా హిరణ్యకశిపుస్తథా ॥6॥

తపస్తప్త్వా బలీ చాభూన్మునయః సిద్ధిమాప్నువన్ ॥7॥

ఇచట మరణించిన వారికి శివలోకప్రాప్తి కలుగుతుంది. ఎల్ల కోరికలను తీర్చే అత్యుత్తమమైన పర్వతమిది. ఈ పర్వతముపై శివుడు పార్వతితో నిరంతరం క్రీడిస్తూ వుంటాడు. హిరణ్య కశివుడు ఇచ్చోటనే తపస్సు చేసి గొప్ప బలవంతుడయ్యాడు. మునులు గూడ తపస్సు చేసి సిద్ధిని పొందారు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నర్మదామాహాత్మ్య వర్ణనం నామ త్రయోదశాధికశతతమోఽధ్యాయః ॥113॥

అగ్నిమహాపురాణంలో నర్మదామాహాత్మ్యవర్ణనమనే నూట పదమూడవ అధ్యాయం సమాప్తం.

చతుర్దశాధికశతతమోఽధ్యాయః – నూట పదునాల్గవ అధ్యాయం

గయా మాహాత్మ్యమ్ – గయా మాహాత్మ్యం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

గయామాహాత్మ్యమాఖ్యాస్యే గయా తీర్థోత్తమోత్తమమ్ ।
గయాసురస్తపస్తేపే తత్తపస్తాపిభిః సురైః ॥1॥

ఉక్తః క్షీరాబ్ధిగో విష్ణుః పాలయాస్మాన్ గయాసురాత్ ।
తథేత్యుక్త్వా హరిర్దైత్యం వరం బ్రూహీతి చాబ్రవీత్ ॥2॥

తీర్థములలో వుత్తమమైన గయాతీర్థమును గురించి చెబుతాను. (ఒకప్పుడు) గయుడనే రాక్షసుడు తీవ్రమైన తపస్సు చేశాడు. ఆ తపస్సుచే పీడితులయిన దేవతలు క్షీరసాగరశయనుడైన విష్ణువును చేరి గయాసురుని నుండి కాపాడమని వేడుకొన్నారు. అందుకంగీకరించిన చెప్పిన విష్ణువు రాక్షసుని చెంతకు వెళ్ళి వరం కోరుకోమన్నాడు.

దైత్యోఽబ్రవీత్పవిత్రోఽహం భవేయం సర్వతీర్థతః ।
తథేత్యుక్త్వా గతో విష్ణుర్దైత్యం దృష్ట్వా నరా హరిమ్ ॥3॥

గతాః శూన్యా మహీ స్వర్గే దేవా బ్రహ్మాదయః సురాః ।
గతా ఊచుర్హరిం దేవ శూన్యా భూస్త్రిదివం హరే ॥4॥

దైత్యస్య దర్శనాదేవ బ్రహ్మాణం చాబ్రవీద్ధరిః ।
యాగార్థం దైత్యదేహం త్వం ప్రార్థయ త్రిదశైః సహ ॥5॥

'నేను సర్వతీర్థాలకన్నను శ్రేష్ఠమై పవిత్రుడను అగుదును గాక!' అని అడిగాడు. అలాగే నని వరమిచ్చి విష్ణువు వెళ్ళిపోయాడు. (వరం కారణంగా మానవులందరు ఆ దైత్యుని దర్శనం చేసుకొని హరిని చేరుకోసాగారు. (దానితో) భూలోకమంతా శూన్యమైపోయింది. అపుడు బ్రహ్మాదిదేవతలు విష్ణువు చెంతకు వెళ్ళి భూలోకము స్వర్లోకము రెండూ శూన్యమైనాయి. ఆ దైత్యుని దర్శించినంతనే నరులందరూ నీ లోకమును చేరుచున్నారు' అని చెప్పారు. అపుడు విష్ణువు దేవతలతో పాటు నీవు గయుని వద్దకు వెళ్ళి యాగము చేయుటకై తన శరీరమును ఇమ్మని కోరుమని బ్రహ్మకు చెప్పాడు.

తచ్ఛ్రుత్వా ససురో బ్రహ్మా గయాసురమథాబ్రవీత్ ।
అతిథిః ప్రార్థయామి త్వాం దేహం యాగాయ పావనమ్ ॥6॥

గయాసురస్తథేత్యుక్త్వాఽపతత్తస్య శిరస్యథ ।
యాగం చకార చలితే దేహే పూర్ణాహుతిం విభుః ॥7॥

పునర్బ్రహ్మాఽబ్రవీద్విష్ణుం పూర్ణాకాలేఽసురోఽచలత్ ।
విష్ణుర్ధర్మమథాహూయ ప్రాహ దేవమయీం శిలామ్ ॥8॥

ధారయస్వ సురాః సర్వే తస్యాముపరి సంతు తే ।
గదాధరో మదీయాఽథ మూర్తిః స్థాస్యతి సాఽమరైః ॥9॥

ధర్మః శిలాం దేవమయీం తచ్ఛ్రుత్వాఽధారయత్పరామ్ ।

ఆ మాటలు విని దేవతాసమేతుడైన బ్రహ్మ గయాసురుని వద్ద కెళ్ళి, 'నేను నీ అతిథిని పవిత్రమైన నీ శరీరమును యజ్ఞముకొరకై కోరుచున్నాను'. అని అడుగగా గయుడు 'తథాఽస్తు' అని పలికి నేలపై పడుకున్నాడు. బ్రహ్మ అతని తలపై యజ్ఞం చేయసాగాడు. పూర్ణాహుతి నివ్వడానికి ఉద్యమించగా (గయుని) శరీరం కంపించసాగింది. మరలా బ్రహ్మ విష్ణువునడగగా విష్ణువు ధర్మదేవతను పిలిచి 'నీవు అసురుని శరీరముపై శిలారూపమున వుండుము. దేవతలందరు దానిపై కూర్చుందురు గాక! వారితో పాటు నా గదాధర మూర్తి కూడా శిలపైనుండగలదని చెప్పాడు. దానితో ధర్మదేవత దేవతామయమయిన శిలను ఆ అసురుని దేహముపై వుంచాడు.

యా ధర్మాద్ధర్మవత్యాం చ జాతా ధర్మవ్రతా సుతా ॥10॥

మరీచిర్బ్రహ్మణః పుత్రస్తాముద్వాహ తపోన్వితామ్ ।
యథా హరిః శ్రియా రేమే గౌర్యా శంభుస్తథా తయా ॥11॥

(ధర్మశిల కథ ఆరంభము)

ధర్మదేవతకు ధర్మవతి యను భార్యయందు ధర్మవ్రత అను కుమార్తె జన్మించింది. తపస్సంపన్నురాలయిన ధర్మవ్రతను బ్రహ్మపుత్రుడైన మరీచిమహర్షి పరిణయమాడాడు. మహావిష్ణువు లక్ష్మీదేవితో వలె, పరమశివుడు పార్వతితో వలె మరీచి ధర్మవ్రతతో సుఖంగా వుండేవాడు.

కుశపుష్పాద్యరణ్యాచ్చ ఆనీయాతిశ్రమాన్వితః ।
భుక్త్వా ధర్మవ్రతా ప్రాహ పాదసంవాహనం కురు ॥12॥

ఒకనాడు అడవి నుంచి కుశపుష్పాదుల సేకరణతో బాగా అలసిపోయాడు. భోజనానంతరం ధర్మవ్రతను తన పాదముల నొత్తమని ఆజ్ఞాపించాడు.

విశ్రాంతస్య మునేః పాదౌ తథేత్యుక్త్వా ప్రియాఽకరోత్ ।
ఏతస్మిన్నంతరే బ్రహ్మా మునౌ సుప్తే సమాగతః ॥13॥

ఆమె సరే అని అలసివున్న మహర్షి పాదాలను ఒత్తసాగింది. ఆ మహర్షి నిదురపోగా అదే సమయమున (అతని తండ్రి అయిన) బ్రహ్మదేవుడు (అక్కడికి) వచ్చాడు.

ధర్మవ్రతాఽచింతయచ్చ కిం బ్రహ్మాణం సమర్చయే ।
పాదసంవాహనం కుర్వే బ్రహ్మా పూజ్యో గురోర్గురుః ॥14॥

ధర్మవ్రత 'నేను బ్రహ్మదేవుని సత్కారము చేయవలెనా? భర్తయొక్క పాదసేవను చేయవలెనా? బ్రహ్మదేవుడు గురువునకు (భర్తకు) గురువు పూజ్యుడు'.

విచింత్య పూజయామాస బ్రహ్మాణం చార్ఘ్యణాదిభిః ।
మరీచిస్తామపశ్యన్ స శశాపోక్తివ్యతిక్రమాత్ ॥15॥

శిలా భవిష్యసి క్రోధాద్ధర్మవ్రతాఽబ్రవీచ్చ తమ్ ।

అని ఆలోచించి (భర్త పాదములను వదలి) బ్రహ్మదేవుని అర్ఘ్యపాద్యాలతో పూజించసాగింది. (మేల్కొన్న) మరీచిమహర్షి (ధర్మవ్రత) తన ఆజ్ఞను ఉల్లంఘించినందుకు 'శిలవు కమ్మని' కోపంతో శపించాడు. అది విని ధర్మవ్రత అతనితో ఇట్లన్నది.

పాదాభ్యంగం పరిత్యజ్య త్వద్గురుః పూజితో మయా ॥16॥

అదోషాఽహం యతస్త్వం హి శాపం ప్రాప్స్యసి శంకరాత్ ।
ధర్మవ్రతా పృథక్శాపం ధారయిత్వాఽగ్నిమధ్యగాత్ ॥17॥

తపశ్చచార వర్షాణాం సహస్రాణ్యయుతాని చ ।
తతో విష్ణ్వాదయో దేవా వరం బ్రూహీతి చాబ్రువన్ ।
ధర్మవ్రతాఽబ్రవీద్దేవాన్ శాపం నిర్వర్తయంతు మే ॥18॥

'(మునీ!) నీ చరణసేవ మాని, నీకు (కూడా) పూజ్యుడైన నీ తండ్రిని పూజించితిని. నేను నిర్దోషను. నన్ను శపించినందువలన మీరును శంకరునిచే శపించబడుదురు' అని పలికి ధర్మవ్రత శాపమును దూరముగా నుంచి, అగ్నిలో ప్రవేశించి వేలకొలది సంవత్సరాలు తపస్సు చేయసాగింది. ఆమె తపస్సుకు సంతసించిన విష్ణ్వాది దేవతలు వరము కోరుకొమ్మని అడిగారు. ఆమె వారితో తన భర్త ఇచ్చిన శాపమును నివారించమని కోరింది.

దేవా ఊచుః – దేవతలిలా చెప్పసాగారు.

దత్తో మరీచినా శాపో భవిష్యతి న చాన్యథా ।
శిలా పవిత్రా దేవాంఘ్రిలక్షితా త్వం భవిష్యసి ॥19॥

దేవవ్రతా దేవశిలా సర్వదేవాదిరూపిణీ ।
సర్వదేవమయీ పుణ్యా నిశ్చలా(నైశ్చల్యా)యాసురస్య హి ॥20॥

మరీచిమహర్షిచే ఇవ్వబడిన శాపము వ్యర్థము కాదు. నీవు దేవతల పాదాంకితమైన పవిత్రశిలవు అవుతావు. గయాసురుని శరీరమును స్థిరముగా వుంచుటకు ఉపయోగపడినపుడు నీవు 'దేవవ్రతా! దేవశిలా! సర్వదేవాది రూపిణీ! సర్వదేవమయీ!' అను పేర్లతో పిలువబడుతావు.

దేవవ్రతోవాచ – దేవవ్రత ఇలా అడిగింది.

యది తుష్టాః స్థ మే సర్వే మయి తిష్ఠంతు సర్వదా ।
బ్రహ్మా విష్ణుశ్చ రుద్రాద్యా గౌరీ లక్ష్మీముఖాః సురాః ॥21॥

'దేవతలారా! బ్రహ్మ, విష్ణువు, రుద్రాదిదేవతలు, లక్ష్మీ, గౌర్యాది దేవతలందరు నా యందే వసించునట్లు నన్ననుగ్రహించుడు అని.

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

దేవవ్రతా వచః శ్రుత్వా తథేత్యుక్త్వా దివం గతాః ।
సా ధర్మేణాసురస్యాస్య ధృతా దేవమయీ శిలా ॥22॥

దేవవ్రత మాటలు విని ఆ దేవతలందరూ అలాగుననే అని (ఆశీర్వదించి) స్వర్గానికి వెళ్ళిపోయారు. ఆ దేవమయీ శిలనే ధర్మదేవత గయాసురుని శరీరముపై నుంచింది.

సశిలశ్చలితో దైత్యః స్థితా రుద్రాదయస్తతః ।
సదేవశ్చలితో దైత్యస్తతో దేవైః ప్రసాదితః ॥23॥

క్షీరాబ్ధిగో హరిః ప్రాదాత్స్వమూర్తిం శ్రీగదాధరమ్ ।
గచ్ఛంతు భోః స్వయం యాస్యే మూర్త్యా వై దేవగమ్యయా ॥24॥

స్థితో గదాధరో దేవో వ్యక్తావ్యక్తో భయాత్మకః ।
నిశ్చలా(నైశ్చలా)ర్థం స్వయం దేవః స్థిత ఆదిగదాధరః ॥25॥

గయాసురుడు ఆ శిలతో పాటు కదలనారంభించాడు. అది చూచి రుద్రాదిదేవతలు సైతం ఆ శిలపై కూర్చున్నారు. దేవతలు కూర్చున్నా గయుడు కదలసాగాడు. అపుడు దేవతల ప్రార్థనకు ప్రసన్నుడైన క్షీరాబ్ధిశయనుడైన హరి శ్రీగదారూపముననున్న తన మూర్తిని వారికిచ్చి 'దేవతలారా మీరు వెళ్ళండి. నేను వ్యక్త, అవ్యక్త, ఉభయ రూపములో గదాధరుడనై వచ్చెదను' అని గయుడు కదలకుండగ వుంచుటకై ఆదిగదాధరరూపమున స్వయముగా అక్కడ వెలిశాడు.

గదో నామాసురో రౌద్రః స హతో విష్ణునా పురా ।
తదస్థినిర్మితా చాద్యా గదా యా విశ్వకర్మణా ॥26॥

పూర్వము గదుడను భయంకరమైన రాక్షసుడు వుండేవాడు. వాడు విష్ణువుచేత సంహరించబడినాడు. గదాసురుని అస్థికలతో విశ్వకర్మ గద ఆయుధాన్ని నిర్మించాడు.

ఆద్యయా గదయా హేతిప్రముఖా రాక్షసా హతాః ।
గదాధరేణ దేవేన తస్మాదాదిగదాధరః ॥27॥

ఆ ఆదిగదతోనే హేతి మొదలగు రాక్షసులు చంపబడినారు. ఆ గదని ధరించుటచేత విష్ణువు ఆది గదాధరుడైనాడు.

దేవమయ్యాం శిలాయాం చ స్థితే చాఽఽదిగదాధరే ।
గయాసురే నిశ్చలేఽథ బ్రహ్మా పూర్ణాహుతిం దదౌ ॥28॥

అటువంటి గదాధరుడు గయాసురుని పై కూర్చొనగానే అతడు నిశ్చలుడైనాడు. అపుడు బ్రహ్మాదేవుడు పూర్ణాహుతిని ఇచ్చాడు.

గయాసురోఽబ్రవీద్దేవాన్ కిమర్థం వంచితో హ్యహమ్ ।
విష్ణోర్వచనమాత్రేణ కిం న స్యాం నిశ్చలో హ్యహమ్ ॥29॥

ఆక్రాంతో యద్యహం దేవా దాతుమర్హథ మే వరమ్ ॥30॥

గయాసురుడు దేవతలతో నన్నెందుకు ఇలా వంచించినారు. విష్ణువు ఒక్కమాట చెప్పి వుండిన నేను కదలకుండ వుందును గదా! దేవతలారా! మీరు నన్ను శిలాదులతో అణచివేసినందున మీరు నాకు వరమీయవలెనని అడిగాడు.

దేవా ఊచుః– దేవతలు ఇలా చెప్పారు.

తీర్థస్య కరణే యత్త్వమస్మాభిర్నిశ్చలీకృతః ।
విష్ణోః శంభోర్బ్రహ్మణశ్చ క్షేత్రం తవ భవిష్యతి ॥31॥

ఈ తీర్థమును నిర్మించుటకు నీ శరీరము స్థిరముగా నుండునట్లు చేయబడినదిగాన, ఈ క్షేత్రము బ్రహ్మ, విష్ణు, మహేశులకు వాసస్థానమగును.

ప్రసిద్ధం సర్వతీర్థేభ్యః పిత్రాదేర్బ్రహ్మలోకదమ్ ।
ఇత్యుక్త్వా తే స్థితా దేవా దేవ్యస్తీర్థాదయః స్థితాః ॥32॥

'ఈ తీర్థము అన్ని తీర్థముల కంటే అధికముగా ప్రసిద్ధిని చెందును. పితృదేవతలకు అచ్చటనే బ్రహ్మలోకము లభించును' అని దేవతలందరు అచటనే నివసించసాగారు. దేవతాస్త్రీలు కూడా అచటనే నివాసమేర్పరుచుకొన్నారు.

యాగం కృత్వా దదౌ బ్రహ్మ ఋత్విగ్భ్యో దక్షిణాస్తదా ।
పంచక్రోశం గయాక్షేత్రం పంచాశత్పంచ చార్పయేత్ ॥33॥

బ్రహ్మదేవుడు యజ్ఞమును ముగించి ఋత్విజులకు దక్షిణగా ఐదు క్రోసుల దూరము విస్తరించిన గయా క్షేత్రమును యేబదియైదు గ్రామములను సమర్పించాడు.

గ్రామాన్ స్వర్ణగిరీన్ కృత్వా నదీర్దుగ్ధమధుస్రవాః ।
సరోవరాణి దధ్యాజ్యైర్బహూనన్నాదిపర్వతాన్ ॥34॥

కామధేనుం కల్పతరుం స్వర్ణరూప్యగృహాణి చ ।
న యాచయంతు విప్రేంద్రా అల్పానుక్త్వా దదౌ ప్రభుః ॥35॥

అటులనే అనేకమైన బంగారు పర్వతములను, పాలు తేనె ప్రవహించు నదులను, దధిమధువులతో నిండిన సరోవరాలను, అన్నాది పర్వతాలను, కామధేనువును, కల్పతరువును, బంగారు గృహములను ఇచ్చుచూ విప్రులారా! మీరు ఇకనుండి నా కంటె తక్కువవారిని యాచించరాదని చెప్పారు.

ధర్మయాగే ప్రలోభస్తు ప్రతిగృహ్య ధనాదికమ్ ।
స్థితా యదా గయాయాం తే శప్తాస్తే బ్రహ్మణా తదా ॥36॥

తరువాత ధర్ముడు చేసిన యజ్ఞములో లోభులై అతనినుండి ధనాదులను దానముగా గ్రహించిన, గయలో నివసించు బ్రాహ్మణులను బ్రహ్మదేవుడు ఇలా శపించాడు.

విద్యావివర్జితా యూయం తృష్ణాయుక్తా భవిష్యథ ।
దుగ్ధాదివర్జితా నద్యః శైలాః పాషాణరూపిణః ॥37॥

'మీరు విద్యావిహీనులై లుబ్ధులగుదురు గాక! ఈ నదులలో ఇక క్షీరాదులుండవు. ఈ పర్వతాలు శిలామయములగు గాక!' అని

బ్రహ్మాణం బ్రాహ్మణాశ్చోచుర్నష్టం శాపేన చాఖిలమ్ ।
జీవనాయ ప్రసాదం నః కురు విప్రాంశ్చ సోఽబ్రవీత్ ॥38॥

అపుడు బ్రాహ్మణులు మీ శాపముచే సర్వమూ నష్టమై పోయినది. మాకు జీవికకు ఏదైనా మార్గమును చూపుడని బ్రహ్మ ఇలా అన్నాడు.

తీర్థోపజీవికా యూయం సచాంద్రార్కం భవిష్యథ ।
తే యుష్మాన్ పూజయిష్యంతి గయాయామాగతా నరాః ॥39॥

'ఇకపై మీ జీవిక సూర్యచంద్రులున్నంతవరకు ఈ తీర్థము వలననే జరుగును. గయకు వచ్చిన మానవులందరు మిమ్ములను పూజించెదరు'.

హవ్యకవ్యైర్ధనైః శ్రాద్ధైస్తేషాం కులశతం వ్రజేత్ ।
నరకాత్స్వర్గలోకాయ స్వర్గలోకాత్పరాం గతిమ్ ॥40॥

హవ్య, కవ్య, ధన, శ్రాద్ధములతో మిమ్ము సత్కరించువారి వంశములలోనివారు నూరు తరముల వరకు స్వర్గమునకు వెళ్ళెదరు. స్వర్గమునందున్నవారు ముక్తిని పొందుదురు.

గయోఽపి చాకరోద్యాగం బహ్వన్నం బహుదక్షిణమ్ ।
గయాపురీ తేన నామ్నా పాండవా ఈజిరే హరిమ్ ॥41॥

గయ మహారాజు కూడా బహ్వన్నములు దక్షిణలు, గల యాగాలను చేశాడు. అందువలననే ఆ నగరమునకు అతని పేరు పెట్టబడింది. పాండవులు కూడా గయలో శ్రీహరిని పూజించారు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గయామాహాత్మ్యవర్ణనం నామ చతుర్దశాధికశతతమోఽధ్యాయః ॥114॥

అగ్నిమహాపురాణంలో గయామాహాత్మ్య వర్ణనమనే నూట పదునాలుగవ అధ్యాయం సమాప్తం.

పంచదశాధికశతతమోఽధ్యాయః – నూట పదునైదవ అధ్యాయం

గయా యాత్రావిధిః – గయా యాత్రావిధి

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

ఉద్యతశ్చేద్గయాం యాతుం శ్రాద్ధం కృత్వా విధానతః ।
విధాయ కార్పటీవేశం(షం) గ్రామస్యాపి ప్రదక్షిణమ్ ॥1॥

కృత్వా ప్రతిదినం గచ్ఛేత్సంయతశ్చాప్రతిగ్రహీ ।
గృహాచ్చలితమాత్రస్య గయాయా గమనం ప్రతి ॥2॥

స్వర్గారోహణసోపానం పితౄణాం తు పదే పదే ।

గయకు వెళ్ళదలుచుకున్నవాడు విధిపూర్వకముగా శ్రాద్ధము చేసి, తీర్థయాత్రికుని వేషము ధరించి, స్వగ్రామప్రదక్షిణం చేసి, ఇంద్రియనిగ్రహమును కలిగి, ఇతరుల నుండి దానములు గ్రహించక, ప్రతినిత్యము ప్రయాణమును కొనసాగించాలి. గయాప్రయాణమునకు ఇంటినుండి బయలుదేరగనే పితృదేవతలకు అడుగడుగునను స్వర్గసోపానములు ఏర్పరచినట్టగును.

బ్రహ్మజ్ఞానేన కిం కార్యం గోగృహే మరణేన కిమ్ ॥3॥
కిం కురుక్షేత్రవాసేన యదా పుత్రో గయాం వ్రజేత్ ।

కుమారుడు గయకు బయలుదేరుతున్నాడను ఆనందముకన్నను, బ్రహ్మజ్ఞానప్రాప్తి, గోగృహమరణము, కురుక్షేత్రవాసము గొప్పవి కావు.

గయాం ప్రాప్తం సుతం దృష్ట్వా పితౄణాముత్సవో భవేత్ ॥4॥
పద్భ్యామపి జలం స్పృష్ట్వా అస్మభ్యం కిం న దాస్యతి ।

పుత్రుడు గయకు చేరగనే పితరులు ఉత్సవము చేసుకుంటారు. వారు 'అతడు పాదాలతోనైనా జలస్పర్శ చేసి తర్పణము వదలడా' అని అనుకుంటారు.

బ్రహ్మజ్ఞానం గయాశ్రాద్ధం గోగృహే మరణం తథా ॥5॥

వాసః పుంసాం కురుక్షేత్రే ముక్తిరేషా చతుర్విధా ।

బ్రహ్మజ్ఞానము, గయలో చేసిన శ్రాద్ధము, గోశాలలో మరణము, కురుక్షేత్రనివాసము – ఇవి నాలుగు మానవునికి ముక్తి మార్గాలు.

కాంక్షంతి పితరః పుత్రం నరకాద్భయభీరవః ॥6॥
గయాం యాస్యతి యః పుత్రః స నస్త్రాతా భవిష్యతి ।
ముండనం చోపవాసశ్చ సర్వతీర్థేష్వయం విధిః ॥7॥

నరకభయము వలన పితరులు పుత్రుడు కావాలని కోరుకుంటారు. పుత్రుడు గలవాళ్ళు గయకు వెళ్ళి కుమారుడు మనలను ఉద్ధరిస్తాడని, కాపాడుతాడని భావిస్తారు. ముండనము, ఉపవాసము అన్నవి సర్వతీర్థాలలోను ఆచరించవలసిన సామాన్యవిధులు.

న కాలాది గయాతీర్థే దద్యాత్పిండాంశ్చ నిత్యశః ।
పక్షత్రయనివాసీ చ పునాత్యాసప్తమం కులమ్ ॥8॥

గయాతీర్థములో పిండదానము చేయుటకు కాలనియమము లేదు. ప్రతినిత్యము చేయవచ్చును. అచట మూడుపక్షములు నివసించినవాడు తనకు చెందిన ఏడుతరముల పితరులను ఉద్ధరించినవాడౌతాడు.

అష్టకాసు చ వృద్ధౌ చ గయాయాం మృతవాసరే ।
అత్ర మాతుః పృథక్ శ్రాద్ధమన్యత్ర పతినా సహ ॥9॥

అష్టకాతిథులందు, అభ్యుదయకర్మలందు, మరణించిన వాసరమందు గయలో తల్లికొరకై ప్రత్యేక శ్రాద్ధము చేయవచ్చును. ఇతర తీర్థములలో స్త్రీశ్రాద్ధమును ఆమె భర్తతో కలిపి మాత్రమే చేయాలి.

పిత్రాది నవదైవత్యం తథా ద్వాదశదైవతమ్ ।
ప్రథమే దివసే స్నాయాత్తీర్థే హ్యుత్తరమానసే ॥10॥

ఇచట పిత్రాది క్రమమున నవదేవతాకముగ (తండ్రితో ఆరంభించి తొమ్మిది తరములవారికి) గాని, ద్వాదశ (పండ్రెండు తరములవారికి) దేవతాకముగ గాని శ్రాద్ధము చేయవచ్చును. మొదటి రోజున ఉత్తరమానసతీర్థము నందు స్నానము చేయాలి.

ఉత్తరే మానసే పుణ్య ఆయురారోగ్యవృద్ధయే ।
సర్వాఘౌఘవిఘాతాయ స్నానం కుర్యాద్విముక్తయే ॥11॥

పరమపవిత్రమైన ఉత్తరమానసతీర్థమందు చేసిన స్నానము ఆయురారోగ్యములను పెంచి, సర్వపాపవినాశనము కలిగించడం ద్వారా మోక్షమును ప్రసాదించును.

సంతర్ప్య దేవపిత్రాదీన్ శ్రాద్ధకృత్పిండదో భవేత్ ।
దివ్యాంతరిక్షభౌమస్థా(భూమిష్ఠా)న్దేవాన్ సంతర్పయామ్యహమ్ ॥12॥

శ్రాద్ధమును చేయువాడు, దేవపిత్రాదులకు తర్పణమును ఇచ్చునపుడు 'నేను స్వర్గ–అంతరిక్ష–భూలోకమునందున్న దేవతలనందరిని సంతృప్తిపరచుచున్నాను' అను భావనచేయుచు పిండప్రదానము చేయాలి.

దివ్యాంతరిక్షభౌమాది పితృమాత్రాది తర్పయేత్ ।
పితా పితామహశ్చైవ తథైవ ప్రపితామహః ॥13॥

మాతా పితామహీ చైవ తథైవ ప్రపితామహీ ।
మాతామహః ప్రమాతామహో వృద్ధప్రమాతామహః ॥14॥

తేభ్యోఽన్యేభ్య ఇమాన్పిండానుద్ధారాయ దదామ్యహమ్ ।

స్వర్గలోకము, అంతరిక్షలోకము, భూలోకమునందున్న తల్లిదండ్రులకు తర్పణములు ఇవ్వవలెను. పిత, (తండ్రి), పితామహ (తాత), మాతా(తల్లి), పితామహి (అవ్వ), ప్రపితామహి (జేజెమ్మ) మాతామహ (తల్లి తండ్రి), ప్రమాతామహ (తల్లికి తాత), వృద్ధమాతామహు (తల్లికి ముత్తాత)లను, ఇంకను ఇతరులను ఉద్ధరించుటకై నేను ఈ పిండప్రదానము చేయుచున్నాను.

ఓం నమః సూర్యదేవాయ సోమ భౌమజ్ఞరూపిణే ॥15॥

జీవ శుక్రశనైశ్చారి రాహుకేతుస్వరూపిణే ।
ఉత్తరే మానసే స్నాత ఉద్ధరేత్సకలం కులమ్ ॥16॥

'సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శని స్వరూపుడైన సూర్యదేవతకు నమస్కారము' అని చెప్పవలెను. ఉత్తరమానసతీర్థమునందు స్నానము చేసినవాడు తన సమస్తకులమును ఉద్ధరించినవాడవుతాడు.

సూర్యం నత్వా వ్రజేన్మౌనీ నరో దక్షిణమానసమ్ ।
దక్షిణే మానసే స్నానం కరోమి పితృతృప్తయే ॥17॥

గయాయామాగతః స్వర్గం యాంతు మే పితరోఽఖిలాః ।
శ్రాద్ధం పిండం తతః కృత్వా సూర్యం నత్వా వదేదిదమ్ ॥18॥

దక్షిణ మానసతీర్థమునకు వెళ్ళినవాడు, సూర్యునకు నమస్కరించి మౌనముగా 'పితరుల సంతృప్తికై నేను దక్షిణమానసతీర్థము నందు స్నానము చేయుచున్నాను. నా పూర్వకులజులందరు స్వర్గలోకమునకు వెళ్ళుదురు గాక! అను ఉద్దేశ్యముతో గయకు వచ్చివున్నాను' అని భావన చేయుచు శ్రాద్ధపిండమును ప్రదానముచేసి సూర్యునకు నమస్కరించి ఇట్లు చెప్పవలెను.

ఓం నమో భానవే భర్త్రే భవాయ భవ మే విభో ।
ముక్తిభుక్తిప్రదః సర్వపితౄణాం భవ భావితః ॥19॥

'సమస్త ప్రాణులను పోషించు సూర్యునకు నమస్కారము. ప్రభూ! నీవు నాకు అభ్యుదయమును ఇచ్చు వాడవు. నన్ను కాపాడుము. నీవు నా పూర్వీకులందరికీ భుక్తి ముక్తులను ప్రసాదించుము.

కవ్యవాహోఽనలః సోమో యమశ్చైవార్యమా తథా ।
అగ్నిష్వాత్తా బర్హిషద ఆజ్యపాః పితృదేవతాః ॥20॥

ఆగచ్ఛంతు మహాభాగా యుష్మాభీ రక్షితాస్త్విహ ।
మదీయాః పితరో యే చ మాతృమాతామహాదయః ॥21॥

తేషాం పిండప్రదాతాఽహమాగతోఽస్మి గయామిమామ్ ।

'కవ్యవాట్, అనల, సోమ, యమ, ఆర్యమన్, అగ్నిష్వాత్త, బర్హిషద, ఆజ్యపులు వంటి పితృదేవతలందరూ ఇచటికి వచ్చెదరు గాక! మీ రక్షణయందున్న నా పితృ–మాతృ–పితామహాదులందరకు పిండప్రదానము చేయుటకు వచ్చినాడను' అని ప్రార్థించాలి.

ఉదీచ్యాం ముండపృష్ఠస్య దేవర్షిగణపూజితమ్ ॥22॥

నామ్నా కనఖలం తీర్థం త్రిషు లోకేషు విశ్రుతమ్ ।
సిద్ధానాం ప్రీతిజననైః పాపానాం చ భయంకరైః ॥23॥

లేలిహానైర్మహానాగైః రక్ష్యతే చైవ నిత్యశః ।
తత్ర స్నాత్వా దివం యాంతి క్రీడంతే(ంతి) భువి మానవాః ॥24॥

ముండపృష్ఠమునకు ఉత్తరదిక్కులో దేవతాఋషిసమూహముల చేత పూజించబడుచు, ముల్లోకములందు ప్రసిద్ధిచెందిన 'కనఖల'మను పేరు గల తీర్థమున్నది. సిద్ధపురుషులకు ఆనందదాయకము, పాపాత్ములకు భయంకరము అగు ఈ తీర్థము కదులుచున్న నాలుకలు గల మహాసర్పములతో అనునిత్యము రక్షింపబడుచున్నది. అక్కడ స్నానము చేసిన మానవులు భూమిపై సుఖముగా జీవించి, మరణించిన తరువాత స్వర్గలోకమునకు చేరుదురు.

ఫల్గుతీర్థం తతో గచ్ఛేన్మహానద్యాం స్థితం పరమ్ ।
నాగాజ్జనార్దనాత్కూపాద్వటాచ్చోత్తరమానసాత్ ॥25

అటు తరువాత మహానదిపైనున్న ఉత్తమక్షేత్రమగు ఫల్గుతీర్థమునకు వెళ్ళవలెను. ఇది నాగ, జనార్దన, కూప, వట, ఉత్తరమానసతీర్థముల కన్నను శ్రేష్ఠమైనది.

ఏతద్గయాశిరః ప్రోక్తం ఫల్గుతీర్థం తదుచ్యతే ।
ముండపృష్ఠం నగాద్యైశ్చ సారాత్సారమథాంతరమ్ ॥26॥

ఈ ఫల్గుతీర్థమే 'గయాశిర' తీర్థమని పిలువబడుచున్నది. ఇది ముండపృష్ఠ మరియు నగాది తీర్థములకన్నను పరమపవిత్రమైనది.

యస్మిన్ఫలతి శ్రీగౌర్వా కామధేనుర్జలం మహీ ।
దృష్టిరమ్యాదికం యస్మాత్ఫల్గుతీర్థం న ఫల్గువత్ ॥27॥

ఈ తీర్థము లక్ష్మి, కామధేను, జలము, పృథ్వులను సిద్ధింపచేయును. ఇది దృష్టిరమణీయములగు అనేక వస్తువులను ఫలింపచేయుచున్నందున ఫల్గుతీర్థమనబడినది. ఇది సామాన్యమైనది గాదు.

ఫల్గుతీర్థే నరః స్నాత్వా దృష్ట్వా దేవం గదాధరమ్ ।
ఏతేన కిం న పర్యాప్తం నృణాం సుకృతకారిణామ్ ॥28॥

ఫల్గుతీర్థమునందు స్నానము చేసి, గదాధరుదర్శనము చేసుకొన్న పుణ్యశాలి అయిన మానవునకు పొందరాని దేమున్నది?

పృథివ్యాం యాని తీర్థాని ఆసముద్రాత్సరాంసి చ ।
ఫల్గుతీర్థం గమిష్యంతి వారమేకం దినే దినే ॥29॥

భూతలమున సముద్రపర్యంతమున్న సర్వతీర్థములు, సమస్త సరోవరములు దినమునకొకసారి ఫల్గు తీర్థమునకు వచ్చుచుండును.

ఫల్గుతీర్థే తీర్థరాజే కరోతి స్నానమాదృతః ।
పితౄణాం బ్రహ్మలోకాప్త్యా ఆత్మనో భుక్తిముక్తయే ॥30॥

తీర్థరాజమైన ఫల్గుతీర్థమున ఆదరముతో స్నానమాచరించినవాని పితరులు బ్రహ్మలోకమును పొందుచున్నారు. అతడేమో భుక్తిని ముక్తిని కూడా పొందుచున్నాడు.

స్నాత్వా శ్రాద్ధీ పిండదోఽథ నమేద్దేవం పితామహమ్ ।
కలౌ మాహేశ్వరా లోకా అత్ర దేవో గదాధరః ॥31॥

పిండప్రదానము చేయదలచిన శ్రాద్ధకర్త, స్నానానంతరము బ్రహ్మకు నమస్కరించి ఇట్లు ప్రార్థించవలెను. "కలియుగమున అందరూ మహేశ్వరోపాసకులే. కాని గయ యందు మాత్రము గదాధరుడే భగవంతుడు".

పితామహో లింగరూపీ తం నమామి మహేశ్వరమ్ ।
గదాధరం బలం కామమనిరుద్ధం నరాయణమ్ ॥32॥

బ్రహ్మవిష్ణునృసింహాఖ్యం వరాహాదీన్నమామ్యహమ్ ।
తతో గదాధరం దృష్ట్వా కులానాం శతముద్ధరేత్ ॥33॥

"ఇచట బ్రహ్మదేవుడు లింగరూపముననున్నాడు. అతనికి నమస్కారము". అటులనే పరమేశ్వరునకు, గదాధరునకు, బలరామునకు, ప్రద్యుమ్నునకు, అనిరుద్ధునకు, నారాయణునకు, బ్రహ్మకు, విష్ణువుకు, నృసింహునకు, వరాహాది మూర్తులకు నమస్కరించుచున్నాను. ఇక్కడ గదాధరుని దర్శనము చేసుకొనినవాడు తన పూర్వీకులైన వందతరములవారిని వుద్ధరించుచున్నాడు.

ధర్మారణ్యం ద్వితీయేఽహ్ని మతంగస్యాశ్రమే వరే ।
మతంగవాప్యాం సంస్నాప్య శ్రాద్ధకృత్పిండదో భవేత్ ॥34॥

ఆ తరువాత రెండవరోజున ధర్మారణ్యమునందలి మతంగమహర్షి ఆశ్రమమును దర్శించాలి. ఆశ్రమము నందలి మతంగవాపిలో స్నానము చేసి శ్రాద్ధకర్త పిండప్రదానము చేయాలి.

మతంగేశం సుసిద్ధేశం నత్వా చేదముదీరయేత్ ।
ప్రమాణం దేవతాః సంతు లోకపాలాశ్చ సాక్షిణః ॥35॥

మయాగత్య మతంగేఽస్మిన్ పితౄణాం నిష్కృతిః కృతా ।

అచటి మతంగేశ్వర, సుసిద్ధేశ్వరులకు నమస్కరించి ఇట్లు ప్రార్థించాలి – "నేను ఈ మతంగతీర్థమున పితృదేవతలకు నిష్కృతిని చేసితిని. దీనికి సమస్తదేవతలు ప్రమాణముగానుందురు గాక! లోకపాలురు సాక్షులుగా వుందురుగాక!

స్నానతర్పణశ్రాద్ధాది బ్రాహ్మతీర్థేఽథ కూపకే ॥36॥

తత్కూపయూపయోర్మధ్యే శ్రాద్ధం కులశతోద్ధతౌ ।
మహాబోధితరుం నత్వా ధర్మవాన్ స్వర్గలోకభాక్ ॥37॥

తరువాత బ్రాహ్మతీర్థమనుకూపమునందు స్నాన, తర్పణ, శ్రాద్ధాదులు నిర్వహించాలి. ఈ కూపమునకు, యూపమునకు నడుమ చేసిన శ్రాద్ధము నూరు తరముల వారిని వుద్ధరించును. తరువాత మహాబోధివృక్షమునకు నమస్కారము చేసిన ధర్మాత్ముడు స్వర్గలోకమునకు వెళ్ళుచున్నాడు.

తృతీయే బ్రహ్మసరసి స్నానం కుర్యాద్యతవ్రతః ।
స్నానం బ్రహ్మసరస్తీర్థే కరోమి బ్రహ్మభూతయే ॥38॥

తర్పణం శ్రాద్ధకృత్పిండం ప్రదద్యాత్తు ప్రసేచనమ్ ।
కుర్యాచ్చ వాజపేయార్థీ బ్రహ్మయూపప్రదక్షిణమ్ ॥39॥

మూడవ రోజున వ్రతధారి బ్రహ్మసరోవరతీర్థమున స్నానమాచరించవలెను. "పితరుల బ్రహ్మలోకప్రాప్తికై, బ్రహ్మసరోవరతీర్థమును స్నానము చేయుచున్నాను", అని పలుకుచు బ్రహ్మర్షి సమూహముచే సేవించబడుతున్న తీర్థములో స్నానము చేసి, తర్పణములు వదలి, పిండప్రదానం చేయాలి. వాజపేయ యాగమును చేయదలచినవాడు ఆ వృక్షమును నీటితో సేవించి బ్రహ్మ స్థాపించిన యూపమునకు ప్రదక్షిణము చేయాలి.

ఏకో మునిః కుంభకుశాగ్రహస్త ఆమ్రస్య మూలే సలిలం దదాతి ।
ఆమ్రాశ్చ సిక్తాః పితరశ్చ తృప్తా ఏకా క్రియా దుర్వ్యర్థకరీ ప్రసిద్ధా ॥40॥

ఒక ముని జలకుంభమును, కుశాగ్రములను చేత ధరించి మామిడిచెట్టు మొదలులో నీరు పోయుచున్నాడు. మామిడిచెట్టుకు నీళ్ళు అందాయి. పితృదేవతలు సంతృప్తులయ్యారు. ఒకే పని రెండు ప్రయోజనాలను సాధించింది.

బ్రహ్మాణం చ నమస్కృత్య కులానాం శతముద్ధరేత్ ।
ఫల్గుతీర్థే చతుర్థేఽహ్ని స్నాత్వా దేవాదితర్పణమ్ ॥41॥

ఇట్లు బ్రహ్మదేవునకు నమస్కరించి వంద తరములవారిని వుద్ధరించాలి. నాలుగవ దినమున ఫల్గు తీర్థమున స్నానము చేసి దేవతాదితర్పణం చేయాలి.

కృత్వా శ్రాద్ధం సపిండం చ గయాశిరసి కారయేత్ ।
పంచక్రోశం గయాక్షేత్రం క్రోశమేకం గయాశిరః ॥42॥

తత్ర పిండప్రదానేన కులానాం శతముద్ధరేత్ ।

గయాక్షేత్రము అయిదు క్రోసుల క్షేత్రము. దానిలో ఒక క్రోసుభాగము 'గయాశీర్షము' అని పిలువబడినది. అక్కడ పిండప్రదానము చేసినవాడు తన వందతరముల పూర్వీకులను ఉద్ధరించుచున్నాడు.

ముండపృష్ఠే పదం న్యస్తం మహాదేవేన ధీమతా ॥43॥

ముండపృష్ఠే శిరః సాక్షాద్గయాశిర ఉదాహృతమ్ ।
సాక్షాద్గయాశిరస్తత్ర ఫల్గుతీర్థాశ్రమం కృతమ్ ॥44॥

ధీమంతుడైన మహాదేవుడు ముండపృష్ఠముపై తన పాదము నుంచినాడు. గయాసురుని శిరస్సు సరిగ్గా ఆ ముండపృష్ఠముపైననే యున్నది. అందుకే దానికి 'గయా శిరస్సు' అని పేరు. గయాశీర్షము వున్న ప్రదేశమునందే ఫల్గుతీర్థమున్నది.

అమృతం తత్ర వహతి పితౄణాం దత్తమక్షయమ్ ।
స్నాత్వా దశాశ్వమేధే తు దృష్ట్వా దేవం పితామహమ్ ॥45॥

రుద్రపాదం నరః స్పృష్ట్వా నేహ భూయోఽభిజాయతే ।

ఆ తీర్థములో అమృతధార ప్రవహించుచుండును. పితరులనుద్దేశించి అచట చేయు దానము అక్షయ ఫలము నిచ్చును. దశాశ్వమేధతీర్థమున స్నానము చేసి, బ్రహ్మదేవుని దర్శనము చేసుకొని, రుద్రపాదదర్శనము చేసినవానికి మరలా ఈ లోకమున జన్మము వుండదు.

శమీపత్రప్రమాణేన పిండం దత్త్వా గయాశిరే ॥46॥
నరకస్థా దివం యాంతి స్వర్గస్థా మోక్షమాప్నుయుః ।

గయాశీర్షమున శమీపత్రప్రమాణముగల పిండమును ప్రదానము చేసినచో నరకమునందున్న అతని పితరులు స్వర్గలోకమునకు, స్వర్గలోకమునందున్న పితృదేవతలు మోక్షమునకు వెళ్ళుచున్నారు.

పాయసేనాథ పిష్టేన సక్తునా చరుణా తథా ॥47॥

పిండదానం తండులైశ్చ గోధూమైస్తిలమిశ్రితైః ।
పిండం దత్త్వా రుద్రపతే కులానాం శతముద్ధరేత్ ॥48॥

పాలు, పిండి, చరువు, బియ్యముతో ఇచట పిండమును చేయవలెను. లేదా తిల మిశ్రమములగు గోధుమలతో లేదా తండులములతో చేయు పిండమును రుద్రపదమున ప్రదానముచేయువాడు వందతరములవారిని పునీతులను చేయుచున్నాడు.

తథా విష్ణుపదే శ్రాద్ధపిండదోహ్యృణముక్తికృత్ ।
పిత్రాదీనాం శతకులం స్వాత్మానం తారయేన్నరః ॥49॥

అటులనే విష్ణుపదమున పిండప్రదానము చేయువాడు పితృఋణ విముక్తుడై, తండ్రి మొదలు నూరు తరముల వారిని, తనను తరింపచేసుకొనుచున్నాడు.

తథా బ్రహ్మపదే శ్రాద్ధీ బ్రహ్మలోకం నయేత్పితౄన్ ।

దక్షిణాగ్నిపదే తద్వద్గార్హపత్యపదే తథా ॥50॥

పదే చాఽహవనీయస్య శ్రాద్ధీ యజ్ఞఫలం లభేత్ ।

బ్రహ్మపదమున శ్రాద్ధము చేసినవాడు పితరులను బ్రహ్మలోకమునకు పంపుచున్నాడు. దక్షిణాగ్ని, గార్హపత్య, ఆహనీయాగ్ని పదములందు శ్రాద్ధముచేసినవాడు యజ్ఞము చేసిన ఫలమును పొందుచున్నాడు.

ఆవసథ్యస్య చంద్రస్య సూర్యస్య చ గణస్య చ ॥51॥

అగస్త్యకార్తికేయస్య శ్రాద్ధీ తారయతే కులమ్ ।

అవసథ్యాగ్ని, చంద్ర, సూర్య, గణేశ, అగస్త్య, కార్తికేయుల స్థానములందు శ్రాద్ధము చేసినవాడు తన కులమునంతటినీ ఉద్ధరించు వాడగుచున్నాడు.

ఆదిత్యస్య రథం నత్వా కర్ణాదిత్యం నమేన్నరః ॥52॥

కనకేశపదం నత్వా గయా కేదారకం నమేత్ ।
సర్వపాపవినిర్ముక్తః పితౄన్ బ్రహ్మపురం నయేత్ ॥53॥

ఆదిత్యు(సూర్యు)ని రథమునకు, కర్ణాదిత్యునకు శిరసు వంచి నమస్కరించాలి. కనకేశ్వరుని పదమునకు నమస్కరించి, గయా కేదార తీర్థములకు నమస్కరించాలి. అట్లు చేసినవాడు సమస్తపాపముల నుండి విముక్తుడై తన పితృదేవతలను బ్రహ్మలోకమునకు చేర్చుచున్నాడు.

విశాలోఽపి గయాశీర్షే పిండదోఽభూచ్చ పుత్రవాన్ ।
విశాలాయాం విశాలోఽభూద్రాజపుత్రోఽబ్రవీద్ద్విజాన్ ॥54॥

గయాశీర్షతీర్థమున పిండప్రదానము చేసిన విశాలుడను (రాజు) పుత్రవంతుడయ్యాడు. విశాలనగరమున విశాలుడను రాజకుమారుడు బ్రాహ్మణులనిట్లు ప్రశ్నించాడు.

కథం పుత్రాదయః సర్వే ద్విజా ఊచుర్విశాలకమ్ ।
గయాయాం పిండదానేన తవ సర్వం భవిష్యతి ॥55॥

నాకెట్లు పుత్రాదులు కలిగెదరని అడిగిన విశాలునకు గయలో పిండదానము చేసిన సర్వము సిద్ధించునని బ్రాహ్మణులు పలికారు.

విశాలోఽపి గయాశీర్షే పితృపిండాన్ దదౌ తతః ।
దృష్ట్వాఽఽకాశే సితం రక్తం పురుషాంస్తాంశ్చ పృష్టవాన్ ॥56॥

కే యూయం తేషు చైవైకః సితాం ప్రోచే విశాలకమ్ ।
అహం సితస్తే జనక ఇంద్రలోకం గతః శుభాత్ ॥57॥

వారి ఆదేశము ననుసరించి విశాలుడు గయాశీర్షమున తన పితరులకు పిండప్రదానము చేసెను. అపుడు అతనికి ఆకాశమున తెలుపు, ఎరుపుగా నున్న పురుషులు కనబడ్డారు. 'మీరెవరని' అతడు వారిని అడుగగా వారిలో తెల్లని పురుషుడు ఇట్లు పలికెను – 'నేను సితుడను (తెల్లనివాడను) నీ తండ్రిని. నీవు చేసిన పుణ్యకర్మల ఫలితముగానే ఇంద్రలోకమునకు వెళ్ళితిని అని.

మమ రక్తః పితా పుత్ర కృష్ణశ్చైవ పితామహః ।
అబ్రవీన్నరకం ప్రాప్తాస్త్వయా ముక్తీకృతా వయమ్ ॥58॥

'ఎర్రగా వున్నవాడు నా తండ్రి, నల్లగా వున్నవాడు నా పితామహుడు. వీరు నరకములో పడియుండిరి. నీవు మమ్ములనందరినీ ముక్తులను చేసితివి'.

పిండదానాద్బ్రహ్మలోకం వ్రజామ ఇతి తే గతాః ।
విశాలః ప్రాప్తపుత్రాదీ రాజ్యం కృత్వా హరిం యయౌ ॥59॥

నీవు పిండప్రదానము చేయుటవలన మేము బ్రహ్మలోకమునకు వెళ్ళుచున్నాము. అని వారు వెళ్ళిపోయిరి. విశాలుడును పుత్ర పౌత్రాదులను పొంది, రాజ్యపాలనము చేసి మరణానంతరము విష్ణులోకమును పొందాడు.

ప్రేతరాజః స్వముక్త్యై చ వణిజం చేదమబ్రవీత్ ।
ప్రేతైః సర్వైః సహాఽత్రస్సన్ సుకృతం భుజ్యతే ఫలమ్ ॥60॥

శ్రవణద్వాదశీయోగే కుంభః సాన్నశ్చ సోదకః ।
దత్తః పురా స మధ్యాహ్నే జీవనాయోపతిష్ఠితే ॥61॥

ఒక ప్రేతరాజు ఇతర అనేక ప్రేతములతో కష్టములననుభవించుచు తన ముక్తికై పరితపించుచు, ఒక రోజు తన కథను వినదలచిన ఒక వర్తకునితో ఇలా చెప్పాడు. మేము చేసిన ఒకే పుణ్యఫలముననుభవించు చున్నాము. ఒకమారు శ్రావణమాస ద్వాదశీయోగమునందు మేము కుంభములతో అన్న జల దానములను చేసితిమి. అదే పుణ్యము ప్రతిదినము మధ్యాహ్నసమయమున మమ్ములను జీవింపచేయుటకై వచ్చుచున్నది.

ధనం గృహీత్వా మే గచ్ఛ గయాయాం పిండదో భవ ।
వణిగ్ధనం గృహీత్వా తు గయాయాం పిండదోఽభవత్ ॥62॥

నీవు మా నుండి ధనమును తీసుకొని వెళ్ళి మా నిమిత్తమై గయలో పిండ దానము చేయుము అని చెప్పగా ఆ వర్తకుడు వారిపైకముతో గయలో పిండప్రదానము చేశాడు.

ప్రేతరాజ సహ ప్రేతైః ముక్తో నీతో హరేః పురమ్ ।
గయాశీర్షే పిండదానాదాత్మానం స్వపితౄంస్తథా ॥63॥

తత్ఫలితముగా ప్రేతరాజు, ఇతర ప్రేతములతో పాటు ముక్తిని పొంది విష్ణులోకమును పొందాడు. గయా శీర్షతీర్థమున పిండప్రదానము చేసినవాడు తనను, తన పితృదేవతలను తరింపచేయును.

పితృవంశే మృతా యే చ మాతృవంశే తథైవ చ ।
గురుశ్వశురబంధూనాం యే చాన్యే బాంధవా మృతాః ॥64॥

యే మే కులే లుప్తపిండాః పుత్రదారవివర్జితాః ।
క్రియాలోపగతా యే చ జాత్యంధాః పంగవస్తథా ॥65॥

విరూపా ఆమగర్భా యే జ్ఞాతాజ్ఞాతాః కులే మమ ।
తేషాం పిండో మయా దత్తో హ్యక్షయ్యముపతిష్ఠతామ్ ॥66॥

అచట పిండప్రదానము చేయునపుడు ఇట్లు చెప్పవలెను.

"మరణించిన నా మాతృ, పితృవంశములకు చెందినవారును, గురువులకు, తోబుట్టువులకు, బంధువులకు చెందినవారును, తదితర బంధువులును, నా కులమునందు భార్యాపుత్రులు లేనందువలన శ్రాద్ధకర్మలకు నోచుకోనివారును, పుట్టుక నుండియు గ్రుడ్డివారును, కుంటివారును, వికృతరూపము గలవారును, గర్భస్రావముచే మరణించినవారును, ఈ విధంగా నా కులమునకు సంబంధించి జ్ఞాతాజ్ఞాతులగు పితరులందరు నేను చేయు ఈ పిండప్రదానంవలన శాశ్వతమైన తృప్తిని పొందుదురు గాక!" అని.

యే కేచిత్ప్రేతరూపేణ తిష్ఠంతి పితరో మమ ।
తే సర్వే తృప్తిమాయాంతు పిండదానేన సర్వదా ॥67॥

"ప్రేతరూపమున ఇంకనూ ఎదురుచూచుచున్న నా పితరులు అందరు ఈ పిండ ప్రదానముతో సర్వదా సంతృప్తులగుదురు గాక!" అని

పిండో దేయస్తు సర్వేభ్యః సర్వైర్వై కులతారకైః ।
ఆత్మనస్తు తథా దేయో హ్యక్షయ్యం లోకమిచ్ఛతా ॥68॥

తమ తమ వంశములను తరింపచేయదలచిన వారందరును తమ పితరులనుద్దేశించి పిండప్రదానము చేయవలెను. అలాగుననే నాశరహితమగు అక్షయఫలమును కోరువాడు తనకు తాను తప్పక పిండప్రదానము చేయాలి.

పంచమేఽహ్ని గదాలోలే స్నాయాన్మంత్రేణ బుద్ధిమాన్ ।
గదాప్రక్షాలనే తీర్థే గదాలోలేఽతిపావనే ॥69॥

స్నానం కరోమి సంసారగదశాంత్యై జనార్దన ।
నమోఽక్షయవటాయైవ అక్షయ్యస్వర్గదాయినే ॥70॥

పిత్రాదీనామక్షయాయ సర్వపాపక్షయాయ చ ।
శ్రాద్ధం వటతలే కుర్యాద్బ్రాహ్మణానాం చ భోజనమ్ ॥71॥

అయిదవ రోజున బుద్ధిమంతుడయినవాడు 'గదాలోలము' అను తీర్థమునందు స్నానము చేయాలి. ఆ సమయమున, 'జనార్దనా! నీవు గదాప్రక్షాళనము చేసిన అత్యంతపావనమగు ఈ గదాలోప తీర్థమునందు సంసారమను రోగనివృత్తికై స్నానము చేయుచున్నాను' అను అర్థమునిచ్చు మంత్రమును చదువుచు స్నానము చేయవలెను. అక్షయమైన స్వర్గమునిచ్చు అక్షయవట(వృక్ష)మునకు నమస్కారము పితృ, పితామహాదులకు అక్షయప్రదము, సర్వపాపవినాశకమగు అక్షయవటమునకు నమస్కారము' అని పఠించుచు అక్షయ వటము క్రింద శ్రాద్ధము చేసి బ్రాహ్మణులకు భోజనము పెట్టాలి.

ఏకస్మిన్ భోజితే విప్రే కోటిర్భవతి భోజితా ।
కింపునర్బహుభిర్భుక్తైః పితౄణాం దత్తమక్షయమ్ ॥72॥

అచట ఒక్క బ్రాహ్మణుని భుజింపచేసిన కోటి బ్రాహ్మణులకు భోజనము పెట్టిన ఫలము లభించును. ఇక అనేక బ్రాహ్మణులకు భోజనము పెట్టిన ఇక చెప్పవలెనా? పితరుల నుద్దేశించి ఏమి చేసినను అది అక్షయ ఫలముల నిచ్చును.

గయాయామన్నదాతా యః పితరస్తేన పుత్రిణః ।
వటం వటేశ్వరం నత్వా పూజయేత్ప్రపితామహమ్ ॥73॥


గయలో అన్నదానము చేసిన పుత్రుడు వుండిననే తమకు పుత్రుడున్నట్టు పితరులు భావింతురు. గనుక (ప్రతివాడు) వట(వృక్ష)మునకు, వటేశ్వరునకు నమస్కరించి ప్రపితామహులను పూజించాలి.

అక్షయ్యాన్ లభతే లోకాన్ కులానాం శతముద్ధరేత్ ।
క్రమతోఽక్రమతో వాఽపి గయాయాత్రా మహాఫలా ॥74॥

ఇట్లు చేయువాడు తనను తాను వుద్ధరించుకొనుటయేగాక, నూరు తరములవారిని కూడా వుద్ధరించుచున్నాడు. సక్రమముగనైనను, అక్రమముగనైనను గయాయాత్ర గొప్పఫలముల నిచ్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గయాయాత్రావిధివర్ణనం నామ పంచదశాధికశతతమోఽధ్యాయః ॥115॥

అగ్నిమహాపురాణంలో గయాయాత్రావిధివర్ణనమనే నూట పదునైదవ అధ్యాయం సమాప్తం.



షోడశాధికశతతమోऽధ్యాయః – నూట పదునారవ అధ్యాయం

గయాయాత్రావిధిః – గయాయాత్రావిధి

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

గాయత్ర్యైవ మహానద్యాం స్నాతః సంధ్యాం సమాచరేత్ ।
గాయత్ర్యాం అగ్రతః ప్రాతః శ్రాద్ధం పిండమథాక్షయమ్ ॥1॥

గాయత్రీమంత్రము తోడనే మహానదిలో స్నానము చేసి సంధ్యావందనమాచరించాలి. ప్రాతఃకాలము నందు ముందు గాయత్రీ పురస్సరముగా చేయు శ్రాద్ధము, పిండప్రదానము అక్షయ ఫలమును కలుగజేయును.

మధ్యాహ్నే చోద్యతి స్నాత్వా గీతావాద్యైర్హ్యుపాస్య చ ।
సావిత్రీం పురతః సంధ్యాం పిండదానం చ తత్తటే ॥2॥

సూర్యోదయసమయమునందు, మధ్యాహ్నసమయమునందును స్నానము చేసి గీతావాద్యాదులతో సావిత్రీ ఉపాసనచేసి, తత్సముఖముననే సంధ్యావందనమాచరించి నదీతటమున పిండప్రదానం చేయాలి.

అగస్త్యస్య పదే కుర్యాద్యోనిద్వారం ప్రవిశ్య చ ।
నిర్గతో న పునర్యోనిం ప్రవిశేన్ముచ్యతే భవాత్ ॥3॥

తరువాత అగస్త్యపదమున పిండప్రదానం చేసి, యోనిద్వారమున ప్రవేశించి వెలుపలకు రావలెను. ఇట్లు చేసినవాడు, ఈ భవలోకము నుండి విముక్తుడై మరల మాతృయోనియందు ప్రవేశించడు (పునర్జన్మముండదు).

బలిం కాకశిలాయాం చ కుమారం చ నమేత్తతః ।
స్వర్గద్వార్యాం సోమకుండే వాయుతీర్థేऽథ పిండదః ॥4॥

తరువాత కాకశిలపై బలిని ఇచ్చి కార్తికేయునకు నమస్కరించాలి. ఆపై స్వర్గద్వారమునందు, సోమకుండమునందు, వాయుతీర్థమునందు పిండప్రదానము చేయాలి.

భవేదాకాశగంగాయాం కపిలాయాం చ పిండదః ।
కపిలేశశివం నత్వా రుక్మికుండే చ పిండదః ॥5॥

ఆకాశగంగా, కపిలాతటమునందు పిండప్రదానము చేయాలి. అక్కడ కపిలేశ్వరుడగు శివునకు నమస్కరించి రుక్మికుండమున పిండప్రదానము చేయాలి.

కోటితీర్థే చ కోటీశం నత్వాऽమోఘపదే నరః ।
గదాలోలే వానరకే గోప్రచారే చ పిండదః ॥6॥

తరువాత శ్రాద్ధకర్త కోటితీర్థమునందలి కోటీశుని నమస్కరించి అమోఘపద, గదాలోల, వానరక, గోప్రచార తీర్థములందు పిండప్రదానం చేయాలి.

నత్వా గావం వైతరణ్యామేకవింశకులోద్ధృతిః ।
శ్రాద్ధపిండప్రదాతా స్యాత్క్రౌంచపాదే చ పిండదః ॥7॥

వైతరణియందు గోవుకు నమస్కారము చేసి పిండప్రదానము చేసినవాడు తనవారి ఇరువదియొక్క తరములను ఉద్ధరించును. వైతరణీతీరమున శ్రాద్ధపిండదానములు చేసిన తరువాత క్రౌంచపాదమున పిండప్రదానము చేయాలి.

తృతీయాయాం విశాలాయాం నిశ్చరాయాం చ పిండదః ।
ఋణమోక్షే పాపమోక్షే భస్మకుండేఽథ భస్మనా ॥8॥

స్నానకృన్ముచ్యతే పాపాన్నమేద్దేవం జనార్దనమ్ ।
ఏష పిండో మయా దత్తస్తవ హస్తే జనార్దన ॥9॥

పరలోకగతే మహ్యమక్షయ్యముపతిష్ఠతామ్ ।

తృతీయా తిథినాడు విశాలా, నిశ్చరా, ఋణమోక్ష, పాపమోక్షతీర్థములందు పిండప్రదానం చేయాలి. భస్మకుండమున భస్మస్నానము చేసినవాడు పాపవిముక్తుడవుతాడు. అచ్చట జనార్దనునకు నమస్కరించి ఇట్లు ప్రార్థించాలి – 'జనార్దనా! నా చేత నీకు సమర్పించినటువంటి ఈ పిండము నాకు పరలోకమున అక్షయరూపఫలమును ప్రసాదించు గాక!' అని.

గయాయాం పితృరూపేణ స్వయమేవ జనార్దనః ॥10॥

తం దృష్ట్వా పుండరీకాక్షం ముచ్యతే వై ఋణత్రయాత్ ।
మార్కండేయేశ్వరం నత్వా నమేద్గృధ్రేశ్వరం నరః ॥11॥

గయలో సాక్షాత్ జనార్దనుడే పితృదేవతారూపమున విరాజిల్లుచున్నాడు. ఆ పుండరీకాక్షుని దర్శించిన వాడు ఋణత్రయవిముక్తుడగును. ఆ తరువాత మార్కండేయేశ్వరునకు, గృధ్రేశ్వరునకు నమస్కారము చేయాలి.

మూలక్షేత్రే మహేశస్య ధారాయాం పిండదో భవేత్ ।
గృధ్రకూటే గృధ్రవటే ధౌతపాదే చ పిండదః ॥12॥

మహేశుని మూలక్షేత్రమైన ధారలో పిండప్రదానము చేయాలి. గృధ్రకూట, గృధ్రవట, ధౌతపాద తీర్థములందు కూడా పిండప్రదానం చేయాలి.

పుష్కరిణ్యాం కర్దమాలే రామతీర్థే చ పిండదః ।
ప్రభాసేశం నమేత్ప్రేతశిలాయాం పిండదో భవేత్ ॥13॥

పుష్కరిణి, కర్దమాల, రామతీర్థములలో పిండదానము చేసి, ప్రభాసేశ్వరునకు నమస్కరించి ప్రేతశిలపై పిండప్రదానము చేయాలి.

దివ్యాంతరిక్షభూమిస్థాః పితరో బాంధవాదయః ।
ప్రేతాదిరూపా ముక్తాః స్యుః పిండైర్దత్తైర్మయాఽఖిలాః ॥14॥

"దివ్యలోక, అంతరిక్షలోక, భూలోకములందు ప్రేతరూపమున వున్న నా పితరులు, ఇతర బంధువులు, అందరూ నాచే ఇవ్వబడిన పిండప్రదానముతో ముక్తిని పొందుదురు గాక!" అని చెప్పుచు పిండప్రదానము చేయాలి.

స్థానత్రయే ప్రేతశిలా గయాశిరసి పావనీ ।
ప్రభాసే ప్రేతకుండే చ పిండదస్తారయేత్కులమ్ ॥15॥

గయాశీర్షము, ప్రభాసతీర్థము, ప్రేతకుండము అను మూడు స్థానములందు ప్రేతశిల అత్యంత పావనమైనది. ఇచట పిండప్రదానము చేయువాడు తన కులమునంతటిని వుద్ధరించినవాడగును.

వసిష్ఠేశం నమస్కృత్య తదగ్రే పిండదో భవేత్ ।
గయానాభౌ సుషుమ్నాయాం మహాకోష్ఠ్యాం చ పిండదః ॥16॥

వసిష్ఠేశ్వరునకు నమస్కరించి అతని ఎదుట పిండప్రదానము చేయాలి. గయానాభి, సుషుమ్నా మహాకోష్ఠులందు కూడా పిండప్రదానము చేయాలి.

గదాధరాగ్రతో ముండపృష్ఠే దేవ్యాశ్చ సన్నిధౌ ।
ముండపృష్ఠం నమేదాదౌ క్షేత్రపాలాదిసంయుతమ్ ॥17॥

గదాధరుని ఎదుట, ముండపృష్ఠమునందు, దేవీసాన్నిధ్యమునందును పిండప్రదానము చేయాలి. క్షేత్రపాలాదులతో కూడివున్న ముండపృష్ఠమునకు ముందుగా నమస్కరించాలి.

పూజయిత్వా భయం న స్యాద్విషరోగాదినాశనమ్ ।

ఇక్కడ పూజలు చేసినవారికి భయము నశించును. విషరోగాది దుఃఖములు దూరమగును.

బ్రహ్మాణం చ నమస్కృత్య బ్రహ్మలోకం నయేత్కులమ్ ॥18॥

బ్రహ్మదేవునకు నమస్కరించిన (శ్రాద్ధకర్త) తన కులమునంతటినీ బ్రహ్మలోకమును చేర్చుచున్నాడు.

సుభద్రాం బలభద్రం చ ప్రపూజ్య పురుషోత్తమమ్ ।
సర్వకామసమాయుక్తః కులముద్ధృత్య నాకభాక్ ॥19॥

పురుషోత్తముని, సుభద్రా బలరాములను పూజించినవాడు సకల కామములను పొంది, కులమును వుద్ధరించి, మరణానంతరము స్వర్గమును పొందును.

హృషీకేశం నమస్కృత్య తదగ్రే పిండదో భవేత్ ।
మాధవం పూజయిత్వా చ దేవో వైమానికో భవేత్ ॥20॥

హృషీకేశునకు నమస్కరించి అతని ఎదుట పిండప్రదానము చేయాలి. మాధవుని పూజించినవాడు దేవతగా ఎదిగి విమానమున సంచరించును.

మహాలక్ష్మీం ప్రార్చ్య గౌరీం మంగలాం చ సరస్వతీమ్ ।
పితౄనుద్ధృత్య స్వర్గస్థో భుక్తభోగోఽత్ర శాస్త్రధీః ॥21॥

మంగళకారకులైన మహాలక్ష్మీ, గౌరీ, సరస్వతులను పూజించినవాడు పితృదేవతలను వుద్ధరించి తాను కూడా స్వర్గమును చేరి, అచ్చటి సుఖములననుభవించి, తిరిగి ఈ లోకమున జన్మించి శాస్త్రవిచారము చేయు పండితుడగును.

ద్వాదశాదిత్యమభ్యర్చ్య వహ్నిం రేవంతమింద్రకమ్ ।
రోగాదిముక్తః స్వర్గీ స్యాచ్ఛ్రీకపర్దివినాయకమ్ ॥22॥

ప్రపూజ్య కార్తికేయం చ నిర్విఘ్నః సిద్ధిమాప్నుయాత్ ।
సోమనాథం చ కాలేశం కేదారం ప్రపితామహమ్ ॥23॥

సిద్ధేశ్వరం చ రుద్రేశం రామేశం బ్రహ్మకేశ్వరమ్ ।
అష్టలింగాని గుహ్యాని పూజయిత్వా తు సర్వభాక్ ॥24॥

ద్వాదశాదిత్యులను, అగ్నిని, రేవంతుని, ఇంద్రుని పూజించినవాడు రోగాదులను తొలగించుకొని స్వర్గలోకము పొందుతాడు. శ్రీ కపర్దివినాయకుని, కార్తికేయుని పూజించినవానికి విఘ్నరహితమైన సిద్ధి లభిస్తుంది. సోమనాథ, కాళేశ్వర, కేదార, ప్రపితామహ, సిద్ధేశ్వర, రుద్రేశ, రామేశ, బ్రహ్మకేశ్వరులను ఎనిమిది గుప్తలింగములను పూజించిన వాడు సమస్త సౌభాగ్యమును పొందుచున్నాడు.

నారాయణం వరాహం చ నారసింహం నమేచ్ఛ్రియే ।
బ్రహ్మవిష్ణుమహేశాఖ్యం త్రిపురఘ్నమశేషదమ్ ॥25॥

సంపదను కోరువాడు నారాయణుని, వరాహుని, నారసింహుని నమస్కరించాలి. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడను త్రిపురాంతకునకు చేయు నమస్కారము అశేషమైన సంపదలనిచ్చును.

సీతారామం చ గరుడం వామనం సంప్రపూజ్య చ ।
సర్వకామానవాప్నోతి బ్రహ్మలోకం నయేత్పితౄన్ ॥26॥

సీతారాములను, గరుడుని, వామనుని పూజించు సాధకుడు జీవించి వుండగా అన్ని కోరికలను పొంది (మరణానంతరము) తన పితరులను బ్రహ్మలోకమును చేర్చుచున్నాడు.

దేవైః సార్ధం సంప్రపూజ్య దేవమాదిగదాధరమ్ ।
ఋణత్రయవినిర్ముక్తస్తారయేత్సకలం కులమ్ ॥27॥

దేవతాసహితుడైన ఆదిగదాధరుని పూజించినవాడు ఋణత్రయవిముక్తుడై తన కులమునంతటినీ తరింప చేయును.

దేవరూపా శిలా పుణ్యా తస్మాద్దేవమయీ శిలా ।
గయాయాం న హి తత్స్థానం యత్ర తీర్థం న విద్యతే ॥28॥

ప్రేతశిల దేవతారూపమైనదగుటచే అది పరమపవిత్రమైనది. గయలో ఆ శిల దేవమయి. అటువంటి శిలకు సమానమైన తీర్థమెచ్చటను వుండదు.

యన్నామ్నా పాతయేత్పిండం తం నయేద్బ్రహ్మ శాశ్వతమ్ ।
ఫల్గ్వీశం ఫల్గుచండీం చ ప్రణమ్యాంగారకేశ్వరమ్ ॥29॥

మతంగస్య పదే శ్రాద్ధీ భరతాశ్రమకే భవేత్ ।

ఇచ్చట ఎవరిపేర పిండప్రదానము చేసిననూ అది అతనిని శాశ్వతమైన బ్రహ్మస్థానమును చేర్చును. ఫల్గ్వీశుని, ఫల్గుచండిని, అంగారకేశ్వరులను నమస్కరించి మతంగముని భరతాశ్రమమునందు పిండప్రదానము చేయాలి.

హంసతీర్థే కోటితీర్థే యత్ర పాండుశిలానదః ॥30॥

తత్ర స్యాదగ్నిధారాయాం మధుశ్రవసి పిండదః ।

అదేవిధముగ హంసతీర్థ, కోటితీర్థములందును చేయవలెను. పాండుశిలానదములున్న స్థానమునందు, అగ్నిధారా, మధుశ్రవా తీర్థములందును పిండప్రదానము చేయాలి.

ఇంద్రేశం కిలికిలేశం నమేద్వృద్ధివినాయకమ్ ॥31॥

పిండదో ధేనుకారణ్యే పదే ధేనోర్నమేచ్చ గామ్ ।
సర్వాన్ పితౄన్ తారయేచ్చ సరస్వత్యాం చ పిండదః ॥32॥

పిదప ఇంద్రేశుని, కిలికిలేశుని, వృద్ధివినాయకుని నమస్కరించి ధేనుకారణ్యమున పిండప్రదానము చేసి ధేనుపదమునందు గోవుకు నమస్కారము చేయాలి. తరువాత సరస్వతీతీర్థమున పిండప్రదానము జేసినవాడు తన పితృదేవతలనందరినీ తరింపచేసినవాడవుతాడు.

సంధ్యాముపాస్య సాయాహ్నే నమేద్దేవీం సరస్వతీమ్ ।
త్రిసంధ్యాకృద్భవేద్విప్రో వేదవేదాంగపారగః ॥33॥

సరస్వతీ తీర్థమున సాయంకాలము సంధ్యోపాసనచేసి సరస్వతీదేవికి నమస్కరించాలి. ఈ తీర్థమున మూడు సంధ్యలలోను సంధ్యావందనము చేసిన బ్రాహ్మణుడు వేదవేదాంగముల పారంగతుడవుతాడు.

గయాం ప్రదక్షిణీకృత్య గయావిప్రాన్ ప్రపూజ్య చ ।
అన్నదానాదికం సర్వం కృతం తత్రాక్షయం భవేత్ ॥34॥

గయాతీర్థమును ప్రదక్షిణము చేసి అక్కడవున్న బ్రాహ్మణులను పూజించి అక్కడ అన్నదానము చేసిన అక్షయమైన ఫలము నిచ్చును.

స్తుత్వా సంప్రార్థయేదేవమాదిదేవం గదాధరమ్ ।
గదాధరం గయావాసం పిత్రాదీనాం గతిప్రదమ్ ॥35॥

ధర్మార్థం కామమోక్షార్థం యోగదం ప్రణమామ్యహమ్ ।
దేహేంద్రియమనోబుద్ధిప్రాణాహంకార వర్జితమ్ ॥36॥

నిత్యశుద్ధబుద్ధముక్తసత్యం బ్రహ్మ నమామ్యహమ్ ।
ఆనందమద్వయం దేవం దేవదానవవందితమ్ ॥37॥

దేవదేవీవృందయుక్తం సర్వదా ప్రణమామ్యహమ్ ।
కలికల్మషకాలార్తిదమనం వనమాలినమ్ ॥38॥

పాలితాఖిలలోకేశం కులోద్ధరణమానసమ్ ।
వ్యక్తావ్యక్తవిభక్తాత్మాఽ విభక్తాత్మానమాత్మని ॥39॥

స్థితం స్థిరతరం సారం వందే ఘోరాఘమర్దనమ్ ।
ఆగతోఽస్మి గయాం దేవ పితృకార్యే గదాధర ॥40॥

త్వం మే సాక్షీ భవాద్యేహ అనృణోఽహమృణత్రయాత్ ।
సాక్షిణః సంతు మే దేవా బ్రహ్మేశానందయస్తథా ॥41॥

మయా గయాం సమాసాద్య పితౄణాం నిష్కృతిః కృతా ।
గయామాహాత్మ్యపఠనాచ్ఛ్రాద్ధాదౌ బ్రహ్మలోకభాక్ ॥42॥
పితౄణామక్షయం శ్రాద్ధమక్ష్యం బ్రహ్మలోకదమ్ ॥43॥

ఆదిదేవుడైన గదాధరుని స్తుతించుచు ఇట్లు ప్రార్థించాలి. – "ఆదిదేవుడు, గదాధారి, గయానివాసి, పితృదేవతలకు సద్గతినిచ్చువాడు, యోగదాత అయిన గదాధరుని ధర్మార్థకామమోక్షములకై నేను నమస్కరించుచున్నాను. అతడు దేహ–ఇంద్రియ–మనో–బుద్ధి–ప్రాణ–అహంకారశూన్యుడు, నిత్య–శుద్ధ–బుద్ధ–ముక్త–సత్యస్వభావుడు, బ్రహ్మ స్వరూపుడు అతనికి నమస్కరించుచున్నాను. అతడు ఆనందరూపుడు, అద్వయుడు, దేవదానవులచేత పూజించబడువాడు, దేవీ – దేవతా సమూహముచేత నిరంతరపరివృతుడు అయిన అతనికి నమస్కారము. అతడు కలికల్మషములను, కలిపీడను తొలగించువాడు. వనమాలను ధరించినవాడు. సమస్తలోకములను రక్షించి కాపాడు లోకేశుడు. సమస్తమానవకులోద్ధరణమునే లక్ష్యముగా గలిగినవాడు. తన స్వరూపమును వ్యక్తావ్యక్తరూపములగు అన్ని వస్తువులయందును విభజించియున్నను అతడు యథార్థమునకు అవిభక్తస్వరూపుడు, అత్యంత స్థిరుడు, సారభూతుడు, భయంకరమగు పాపములను తొలగించువాడు అయిన అతని చరణములకు నమస్కరించుచున్నాను. ఓ గదాధరా! నేను నా పితరులకు శ్రాద్ధము నొసగుటకై గయకు వచ్చినాను. నీవే ఈ విషయమున సాక్షిగా నుండుము. ఇపుడు ఇక్కడ ఋణత్రయవిముక్తుడనైనాను. బ్రహ్మరుద్రాది దేవతలందరు నాకు సాక్షులుగా వుందురు గాక! నేను గయకు వచ్చి పితృదేవతలకు నిష్కృతిని కలిగించితిని. శ్రాద్ధాది సమయములందు గయామాహాత్మ్యమును పఠించినందువల్ల బ్రహ్మలోకప్రాప్తిని పొందితిని. గయలో చేసిన శ్రాద్ధము అక్షయఫలమిచ్చును. బ్రహ్మలోక ప్రాప్తిని కలుగ చేయును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గయాయాత్రావిధివర్ణనం నామ షోడశాధికశతతమోఽధ్యాయః ॥116॥

అగ్నిమహాపురాణంలో గయాయాత్రావిధికథనమనే నూట పదునారవ అధ్యాయం సమాప్తం.

సప్తదశాధికశతతమోఽధ్యాయః - నూటపదునేడవ అధ్యాయం

శ్రాద్ధకల్పః - శ్రాద్ధకల్పం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

కాత్యాయనో మునీనాహ యథా శ్రాద్ధం తథా వదే ।
గయాదౌ శ్రాద్ధం కుర్వీత సంక్రాంత్యాదౌ విశేషతః ॥1॥

కాత్యాయనమహర్షి మునులకు వివరించిన శ్రాద్ధకల్పమును చెప్పెదను వినుము. గయాదితీర్థములలో విశేషించి సంక్రాంత్యాది సమయములందు శ్రాద్ధం చేయాలి.

కాలే చాపరపక్షే చ చతుర్థ్యామూర్ధ్వమేవ వా ।
సంపాద్య చ పదర్క్షే చ పూర్వేద్యుశ్చ నిమంత్రయేత్ ॥2॥

అపరాహ్ణకాలమందు, కృష్ణ పక్షమున, చతుర్థీ తిథియందు శ్రాద్ధమునకు అవసరమైన సామగ్రిని అంతకు ముందే సిద్ధము చేసుకొని ఉత్తమనక్షత్రమునందు శ్రాద్ధం చేయాలి. శ్రాద్ధదినమునకు ఒక దినము ముందుగానే బ్రాహ్మణులను నిమంత్రణము చేసుకొనవలెను.

యతీన్ గృహస్థసాధూన్వా స్నాతకాన్ శ్రోత్రియాన్ద్విజాన్ ।
అనవద్యాన్ కర్మనిష్ఠాన్ శిష్టానాచారసంయుతాన్ ॥3॥

యతులు, గృహస్థులు, సాధువులు, స్నాతకులు, శ్రోత్రియులు, ద్విజులు, అనవద్యులు, స్వకర్మనిరతులు, శిష్యులు, సదాచారసంపన్నులు అయిన బ్రాహ్మణులను నియమించుకోవాలి.

వర్జయేచ్ఛ్విత్రికుష్ఠాదీన్న గృహ్ణీయాన్నిమంత్రితాన్ ।
స్నాతాన్ శుచీంస్తథాచాంతాన్ ప్రాఙ్ముఖాన్ దేవకర్మణి ॥4॥

బొల్లి కలవారిని, కుష్ఠ్యాదిరోగములు గలవారిని నిమంత్రించరాదు. నిమంత్రితులగు బ్రాహ్మణులను స్నానాచమానాదుల అనంతరము దేవకర్మకై పూర్వాభిముఖముగా కూర్చుండబెట్టాలి.

ఉపవేశయేత్త్రీన్ పిత్ర్యానేకైకముభయత్ర వా ।
ఏవం మాతామహాదేశ్చ శాకైరపి చ కారయేత్ ॥5॥

దేవశ్రాద్ధ, పితృశ్రాద్ధములందు ముగ్గురేసి బ్రాహ్మణులను కాని, ఒక్కొక్కరిని గాని కూర్చొనబెట్టాలి. మాతామహాది శ్రాద్ధమునందు కూడా ఇట్లే చేయాలి. శ్రాద్ధకర్మ శాకాదులతో జరుపవలెను.

తదహ్ని బ్రహ్మచారీ స్యాదకోపోఽత్వరితో మృదుః ।
సత్యోఽప్రమత్తోఽనధ్వన్యో హ్యస్వాధ్యాయశ్చ వాగ్యతః ॥6॥

శ్రాద్ధదినమున బ్రహ్మచర్యమవలంబించి క్రోధరహితుడుగా వుండాలి. ఆ రోజున చాలదూరము ప్రయాణము చేయరాదు. స్వాధ్యాయాధ్యయనము చేయరాదు.

సర్వాంశ్చ పంక్తిమూర్ధన్యాన్ పృచ్ఛేత్ప్రశ్నే తథాఽఽసనే ।
దర్భానాస్తీర్య ద్విగుణాన్ పిత్ర్యే దైవాదికం చరేత్ ॥7॥

ప్రతికర్మ విషయముననూ, పంక్తిపావనులగు బ్రాహ్మణులను అడుగుచుండవలెను. ఆసనములపై దర్భలను పరచవలెను. పితృకర్మలందు కుశలు రెండుగా మడిచి వేయాలి. మొదట దేవకర్మ చేసి తరువాత పితృకర్మ చేయాలి.

విశ్వాన్ దేవానావాహయిష్యే పృచ్ఛేదావాహయేతి చ ।
విశ్వే దేవాస ఆవాహ్య వికీర్యాథ యవాన్ క్షిపేత్ ॥8॥

దేవకర్మ యందున్న బ్రాహ్మణులను 'నేను విశ్వేదేవులను ఆవాహన చేసెదను' అని అడుగగా వారు 'ఆవాహన చేయుము' అని అనుజ్ఞ నీయవలెను. పిదప 'విశ్వేశాం దేవానాం ఇత్యాది మంత్రములతో విశ్వేదేవతలను ఆవాహనచేసి ఆసనముపై యవలను చల్లాలి.

విశ్వేదేవాః శృణుతేమం పితౄనావాహయిష్యతి ।
పృచ్ఛేదావాహయేత్యుక్త ఉశంతస్త్వా సమాహ్వయేత్ ॥9॥

తరువాత 'విశ్వేదేవాః శృణుతేమం' ఇత్యాది మంత్రమును జపించాలి. 'నేనిపుడు పితృదేవతలను ఆవాహన చేసెదను' అని కర్మ నియుక్తులగు బ్రాహ్మణులను అడగాలి. 'ఆవాహన చేయుము' అని వారు అనుజ్ఞ ఇచ్చిన తరువాత 'ఉశంతస్త్వా' ఇత్యాది మంత్రము చదువుచు ఆవాహనచేయాలి.

తిలాన్వికీర్యాథ జపేదాపస్త్విత్యాది పాత్రకే ।
సపవిత్రే నిషించేద్వా శం నో దేవీరితి (హృ) చా ॥10॥

తిలలను చల్లి, 'ఆయాంతు' ఇత్యాది మంత్రమును జపించుచు పవిత్రక సహితమగు అర్ఘ్యపాత్రలోనికి 'శం నో దేవీ' ఇత్యాది మంత్రముతో ఉదకము పోయవలెను.

యవోఽసీతి యవాన్దత్త్వా పిత్రే సర్వత్ర వై తిలాన్ ।
తిలోఽసి సోమదైవత్యో గోసవే దేవనిర్మితః ॥11॥

ప్రత్నవద్భిః ప్రత్నః స్వధయా పితౄ(నిమా)ల్లోకాన్ ప్రీణయా హి నః స్వధేతి ।
శ్రీశ్చతేతి దదేత్పుష్పం పాత్రే హైమేఽథ రాజతే ॥12॥

ఔదుంబరే వా ఖడ్గే వా పూర్ణపాత్రే ప్రదక్షిణమ్ ।
దేవానామపసవ్యం తు పితౄణాం స్వయమాచరేత్ ।
ఏకైకస్య ఏకైకేన సపవిత్రకరేషు చ ॥13॥

తరువాత 'యవోఽసి' ఇత్యాది మంత్రముతో యవలు ఇవ్వవలెను. పితరుల విషయమున సర్వత్ర తిలలు వుపయోగించాలి. పితృదేవతల అర్ఘ్యపాత్రమునందు 'శం నో దేవీ' ఇత్యాది మంత్రముతో ఉదకమును పోసి – "తిలోఽసి సోమదైవత్యో గోసవే దేవనిర్మితః । ప్రత్నవద్భిః ప్రత్నః స్వధయా పితౄన్ లోకాన్ ప్రీణా హి నః స్వధా' అను మంత్రమును చదువుచు తిలలు వేయాలి. తరువాత 'శ్రీశ్చతే' ఇత్యాది మంత్రముతో అర్ఘ్యపాత్రమునందు పుష్పములు వుంచాలి. అర్ఘ్యపాత్రము సువర్ణమయముగాని, రజతమయము గాని, ఉదుంబరమయముగాని, ఖడ్గమయముగాని, పర్ణమయముగాని అయివుండవలెను. దేవతలకు అపసవ్యము (ఎడమ)గను, పితృదేవత కార్యములకు సవ్యము (కుడి)గను శ్రాద్ధసామగ్రిని వుంచుకొనవలెను. ఒక్కొక్కరికి ఒక్కొక్క అర్ఘ్యపాత్రను వినియోగించుట మంచిది. పితృదేవతలకు చేతిలో ముందుగా పవిత్రము నుంచిన తరువాతనే అర్ఘ్యమీయాలి.

యా దివ్యా ఆపః పయసా సంబభూవుర్యా అంతరిక్ష్య ఉత పార్థివీర్యాః ।
హిరణ్యవర్ణా యజ్ఞియాస్తాన ఆపః శగ్ం స్యోనా భవంతు ॥14॥

విశ్వేదేవా ఏవ వోఽర్ఘ్యః స్వాహా చ పితరేష తే ।
స్వధైవం పితామహాదేః సంస్రవాన్ ప్రథమే చరేత్ ॥15॥

"ఓం యా దివ్యా" అను మంత్రము చదువుచు 'విశ్వేదేవా ఏష వోఽర్ఘ్యః స్వాహా' అని చెప్పి, విశ్వేదేవతలకు అర్ఘ్యమిచ్చి పాత్రలను కుడివైపున వుంచాలి. పితరులకు, పితామహాదులకును 'స్వధా' అని చివర చెప్పుచు ఇదే విధముగ అర్ఘ్యము నీయాలి. అర్ఘ్యావశేషమునంతటిని మొదటి పాత్రలో వుంచాలి.

పితృభ్యః స్థానమసీతి న్యుబ్జం పాత్రం కరోత్యధః ।
అత్ర గంధపుష్పధూపదీపాచ్ఛాదనదానకమ్ ॥16॥

మూడు పాత్రలను 'పితృభ్యః స్థానమసి' అను మంత్రమును చదువుచు పిత్రాసనమునకు వామభాగమున బోర్లించవలెను. తరువాత దేవతలను పితరులను గంధ, పుష్ప, ధూప, దీప, వస్త్రాదులతో పూజించాలి.

ఘృతాక్తమన్నముద్ధృత్య పృచ్ఛత్యగ్నౌ కరిష్యతి ।
కురుష్వేత్యభ్యనుజ్ఞాతో జుహుయాత్సాగ్నికోఽనలే ॥17॥

తరువాత పాత్రనుండి ఘృతయుక్తమగు అన్నమును తీసి 'నేనీ అన్నమును అగ్నిలో హోమము చేసెదను' అని బ్రాహ్మణులను అడిగి 'చేయుము' అనివారు అనుజ్ఞ ఇచ్చిన తరువాత అగ్నిలో హోమం చేయాలి.

అనగ్నికః పితృహస్తే సపవిత్రే తు మంత్రతః ।
అగ్నయే కవ్యవాహనాయ స్వాహేతి ప్రథమాఽఽహుతిః ॥18॥

సాగ్నియైనవాడు పవిత్రయుక్తమగు పితృహస్తమునందు మంత్రముతో హోమం చేయాలి. 'అగ్నయే కవ్యవాహనాయ స్వాహా' అని మొదటి ఆహుతిని వేయాలి.

సోమాయ పితృమతేఽథ యమాయాంగిరసేఽపరే ।
హుతశేషం చాన్నం పాత్రే దత్త్వా పాత్రే సమాలభేత్ ॥19॥

'ఓం పృథివీ తే పాత్రం ద్యౌరపిధానం
బ్రాహ్మణస్య ముఖేఽమృతేఽమృతం జుహోమి స్వాహేతి ।
జప్త్వేదం విష్ణురిత్యన్నే ద్విజాంగుష్ఠం నివేశయత్ ॥20॥

'సోమాయ పితృమతే స్వాహా' అని రెండవ ఆహుతిని వేయవలెను అని (ఒక మతము). యముని, అంగిరసుని ఉద్దేశించి ఆహుతుల నీయవలెనని మరి కొందరిమతము. హోమము చేయగా మిగిలిన అన్నమును వరుసగ దేవతా, పితృపాత్రములందు వడ్డించి, పాత్రను హస్తముతో కప్పివుంచి 'ఓం పృథివీ తే' అను మంత్రమును జపించుచు, 'ఇదం విష్ణుర్విచక్రమే' ఇత్యాది మంత్రముతో బ్రాహ్మణుని అంగుష్ఠముతో ఆ అన్నమును స్పృశింపచేయాలి.

అపహతేతి తిలాన్వికీర్యాన్నం ప్రదాపయేత్ ।
జుషధ్వమితి చోక్త్వాఽథ గాయత్ర్యాది తతో జపేత్ ॥21॥

'అపహతా అసురా' ఇత్యాది మంత్రముతో పితృపాత్రమున తిలలు చల్లి సంకల్పపూర్వకముగా అన్నమును అర్పించాలి. తరువాత 'జుషధ్వమ్' ఇత్యాది మంత్రమునుచ్చరించి తరువాత గాయత్ర్యాది మంత్రములను జపించాలి.

దేవతాభ్యః పితృభ్యశ్చ మహాయోగిభ్య ఏవ చ ।
నమః స్వాహాయై స్వధాయై నిత్యమేవ నమో నమః ॥22॥

తరువాత 'దేవతాభ్యః పితృభ్యశ్చ మహాయోగిభ్య ఏవ చ । నమః స్వాహాయై స్వధాయై నిత్యమేవ నమో నమః ॥ అను మంత్రమును పఠించాలి.

తృప్తాన్ జ్ఞాత్వాఽన్నం వికిరేదపో దద్యాత్సకృత్సకృత్ ।
గాయత్రీం పూర్వవజ్జప్త్వా మధువాతేతి వై జపేత్ ॥23॥

పితృదేవతలు తృప్తిచెందిన విషయము తెలిసికొని, పాత్రమునందలి అన్నమును చల్లాలి. వారికి కొంచెము కొంచెము జలమును ఈయాలి. పూర్వమువలె గాయత్రీమంత్రమును జపించి 'మధువాతా' ఇత్యాది ఋక్కును జపించాలి.

తృప్తాః స్థ ఇతి సంపృచ్ఛేత్తృప్తాః స్మ ఇతి వై వదేత్ ।
శేషమన్నమనుజ్ఞాప్య సర్వమన్నమథైకతః ॥24॥

ఉద్ధృత్యోచ్ఛిష్టపార్శ్వే తు కృత్వా చైవావనేజనమ్ ।
దద్యాత్కుశేషు త్రీన్ పిండానాచాంతేషు పరే జగుః ॥25॥

తరువాత 'మీరు తృప్తి చెందినారా?' అని బ్రాహ్మణులను అడుగవలెను. 'మేము తృప్తులమయితిమి' అని వారు సమాధానము చెప్పాలి. బ్రాహ్మణుల అనుమతితో శేషాన్నమును కలిపి పిండము చేయుటకు పాత్ర నుండి బయటకు తీసి, పితృ ఉచ్ఛిష్టాన్నసమీపమున అవనేజనము చేసి, కుశలపై సంకల్పపూర్వకముగ మూడు పిండములను

ప్రదానము చేయాలి. బ్రాహ్మణులు చేతులు కడుగుకొని ఆచమనం చేసిన తరువాత పిండ ప్రదానము చేయవలెనని కొందరి మతము.

ఆచాంతేషూదకం పుష్పాణ్యక్షతాని ప్రదాపయేత్ ।
అక్షయ్యోదకమేవాథ ఆశిషః ప్రార్థయేన్నరః ॥26॥

అఘోరాః పితరః సంతు గోత్రం నో వర్ధతాం సదా ।
దాతారో నోఽభివర్ధంతాం వేదాః సంతతిరేవ చ ॥27॥

శ్రద్ధా చ నో మా వ్యగమద్బహు దేయం చ నోఽస్త్వితి ।
అన్నం చ నో బహు భవేదతిథీంశ్చ లభేమహి ॥28॥

యాచితారశ్చ నః సంతు మా చ యాచిష్మ కంచన ।

ఆచమనానంతరము ఉదకము, పుష్పములు, అక్షతలు సమర్పించాలి. తరువాత అక్షయ్యోదకము నిచ్చి ఆశీర్వాదమును కోరుచు, "నా పితృదేవతలు సౌమ్యులుగా వుందురుగాక! మా గోత్రము సదా వర్ధిల్లుగాక! దాతలు మరింత వృద్ధిని పొందుదురుగాక! వేదాధ్యయనము నిరంతరము కొనసాగుగాక! సంతానము అభివృద్ధి చెందుగాక! మాలో శ్రద్ధ లోపించకుండుగాక! దానం చేయుటకు మావద్ద వివిధ సామగ్రి ఉండుగాక! మా వద్ద అన్నము అధికముగా వుండుగాక! మా యింటికి అతిథులు వచ్చుచుందురుగాక! యాచకులు మా వద్దకు వచ్చి యాచింతురుగాక! మేము మాత్రము ఎవ్వరినీ యాచించకుందుము గాక!" అని ప్రార్థించాలి.

స్వధా వాచనీయాన్ కుశానాస్తీర్య సపవిత్రకాన్ ॥29॥

స్వధాం వాచయిష్యే పృచ్ఛేదనుజ్ఞాతశ్చ వాచ్యతామ్ ।
పితృభ్యః పితామహేభ్యః ప్రపితామహముఖ్యకే ॥30॥

స్వధోచ్యతామస్తు స్వధా ఉచ్యమానస్తథైవ చ ।
ఆపో నిషించేదుత్తానం పాత్రం కృత్వాఽథ దక్షిణామ్ ॥31॥

యథాశక్తి ప్రదద్యాచ్చ దైవే పిత్రేఽథ వాచయేత్ ।

స్వధావాచన నిమిత్తము పిండములపై పవిత్రక సహితమగు కుశములు కప్పి, 'నేను స్వధావాచనము చేయించెదను' అని బ్రాహ్మణులను అడిగి, 'స్వధావాచనము చేయుము' అని వారి అనుజ్ఞ పొంది 'బ్రాహ్మణులారా! మీరు మా పితృ-పితామహ-ప్రపితామహుల కొరకు స్వధావాచనము చేయుడు' అని చెప్పాలి. అపుడు బ్రాహ్మణులు 'అస్తు స్వధా' అని అందురు. తరువాత కుశలపై పాలతో కలిపిన జలమును దక్షిణాగ్రధారగా పోసి, అర్ఘ్యపాత్రను ఉత్థానము చేసి దేవశ్రాద్ధ, పితృశ్రాద్ధ ప్రతిష్ఠార్థమై యథాశక్తిగా సువర్ణ, రజత దక్షిణలను ఇవ్వాలి.

విశ్వేదేవాః ప్రీయంతాం చ వాజే వాజే విసర్జయేత్ ॥32॥

"విశ్వేదేవాః ప్రీయంతామ్' ఇత్యాది మంత్రముతో దేవతా విసర్జనచేసి 'వాజే వాజే' ఇత్యాది మంత్రముతో పిత్రాదులను విసర్జించాలి.

ఆ మా వాజస్యేత్యనువ్రజ్య కృత్వా విప్రాన్ ప్రదక్షిణమ్ ।
గృహే విశేదమావాస్యాం మాసి మాసి చరేత్తథా ॥33॥

'ఆ మా వాజస్య' అను మంత్రము పఠించుచు బ్రాహ్మణులను అనుసరించి నడచి, ప్రదక్షిణము చేసి ఇంటిలోనికి వెళ్ళాలి. ప్రతి అమావాస్యయందును ఈ విధంగా పార్వణశ్రాద్ధము చేయాలి.

ఏకోద్దిష్టం ప్రవక్ష్యామి శ్రాద్ధం పూర్వవదాచరేత్ ।
ఏకం పవిత్రమేకార్ఘమేకం పిండం ప్రదాపయేత్ ॥34॥

ఇపుడు ఏకోద్దిష్టశ్రాద్ధమును గురించి చెప్పెదను. ఈ శ్రాద్ధమును మునుపటి దానివలెనే చేయాలి. (భేదమేమనగా) దీనిలో ఒకే పవిత్రము, ఒకే అర్ఘ్యము, ఒకే పిండమును మాత్రమే ఇవ్వాలి.

నావాహనాగ్నౌ కరణం విశ్వేదేవా న చాత్ర హి ।
తృప్తిప్రశ్నే స్వదితమితి వదేత్సుస్వదితం ద్విజః ॥35॥

దీనిలో ఆవాహనము, అగ్నౌ కరణము, విశ్వేదేవపూజనము వుండవు. తృప్తిని గురించి ప్రశ్నించినపుడు 'స్వదితమ్' అని ప్రశ్నించాలి. బ్రాహ్మణుడు 'సుస్వదితమ్' అని సమాధానము చెప్పాలి.

ఉపతిష్ఠతామిత్యక్షయ్యే విసర్గే చాభిరమ్యతామ్ ।
అభిరతాః స్మ ఇత్యపరే శేషం పూర్వవదాచరేత్ ॥36॥

'ఉపతిష్ఠతామ్' అని చెప్పి తర్పణము చేయాలి. అక్షయ్యోదకమును కూడా ఇవ్వాలి. విసర్జనసమయమున 'అభిరమ్యతామ్' అని పలుకాలి. దానికి బ్రాహ్మణులు 'అభిరతాః స్మః' అని సమాధానము నీయవలెను. మిగిలిన దంతయు మునుపటి వలెనే ఆచరించాలి.

సపిండీకరణం వక్ష్యే అబ్దాంతే మధ్యతోఽపి వా ।
పితౄణాం త్రీణి పాత్రాణి ఏకం ప్రేతస్య పాత్రకమ్ ॥37॥

ఇపుడు సపిండీకరణమును గూర్చి చెప్పెదను. దీనిని సంవత్సరము చివరనగాని, మధ్యనగానీ చేయవచ్చును. దీనిలో పితరులకు మూడు పాత్రలను, ప్రేతకు వేరుగా ఒక పాత్రను వుంచాలి.

సపవిత్రాణి చత్వారి తిలపుష్పయుతాని చ ।
గంధోదకేన యుక్తాని పూరయిత్వాఽభిషించతి ॥38॥

నాలుగు అర్ఘ్యపాత్రలను పవిత్రకములు, తిలలు, పుష్పములు, చందనము, జలములతో నింపాలి. వాటి నుండియే అర్ఘ్యము నిచ్చుచుండవలెను.

ప్రేతపాత్రం పితృపాత్రే యే సమ(మా) నా ఇతిద్వయాత్ ।
పూర్వవత్ పిండదానాది ప్రేతానాం పితృతా భవేత్ ॥39॥

'తే సమానాః' ఇత్యాది మంత్రద్వయముతో ప్రేతార్ఘ్యపాత్రను క్రమముగా పితృ, పితామహ, ప్రపితామహ పాత్రలతో కలపాలి. ముందు చేసిన విధంగానే పిండదానాదులు చేసి ప్రేత పిండమును పితరుల పిండములతో కలపవలెను. ఇట్లు చేయుటవలన ప్రేతకు పితృత్వము ప్రాప్తించును.

అథాభ్యుదయికం శ్రాద్ధం వక్ష్యే సర్వం తు పూర్వవత్ ।
జపేత్పితృమంత్రవర్జం పూర్వాహ్ణే తత్ప్రదిక్షణమ్ ॥40॥

తరువాత అభ్యుదయిక శ్రాద్ధమును చెప్పెదను. దీని విధియంతయు వెనకటిదాని వలెనే చేయాలి. దీని యందు పితృదేవతామంత్రమును తప్ప ఇతర మంత్రముల జపము చేయాలి. పూర్వాహ్నమున దానికి ప్రదక్షిణం చేయాలి.

ఉపచారా ఋజుకుశాస్తిలార్థైశ్చ యవైరిహ ।
తృప్తిప్రశ్నస్తు సంపన్నం సుసంపన్నం వదేద్ద్విజః ॥41॥

కోమలములైన కుశలను వుపయోగించాలి. తిలలకు బదులు యవలు ఉపయోగించాలి. పితరుల తృప్తిని గురించి బ్రాహ్మణులను ప్రశ్నించునపుడు 'సంపన్నం' అని ప్రశ్నించవలెను. వారు 'సుసంపన్నమ్' అని సమాధానమీయాలి.

దధ్యక్షతబదరాద్యాః పిండా నాందీముఖాన్ పితౄన్ ।
ఆవాహయిష్యే పృచ్ఛేచ్చ ప్రీయతామితి చాక్షయే ॥42॥

దీనిలో పెరుగు, అక్షతలు, బదరీఫలములు మొదలగు వాటితో చేసిన పిండమును ప్రదానం చేయాలి. ఆవాహనసమయమున 'నేను నాందీముఖులను పేరు గల పితృదేవతలను ఆవాహన చేసెదను'. అని ప్రశ్నించాలి. అక్షయతృప్తి విషయమున 'ప్రీయతామ్' అనవలెను.

నాందీముఖాశ్చ పితరో వాచయిష్యేఽథ పృచ్ఛతి ।
నాందీముఖాన్ పితృగణాన్ ప్రీయంతామిత్యథో వదేత్ ॥43॥

'నేను నాందీముఖ పితృదేవతల తృప్తివాచనము చేయించెదను' అని అడుగగా, 'నాందీముఖాః పితరః ప్రీయంతామ్' అని బ్రాహ్మణులు అనుజ్ఞ ఇవ్వాలి.

నాందీముఖాశ్చ పితరస్తత్పితా ప్రపితామహః ।

మాతామహః ప్రమాతామహో వృద్ధప్రమాతృకామహః ॥44॥
స్వధాకారాన్న యుఞ్జీత యుగ్మాన్ విప్రాంశ్చ భోజయేత్ ।

పితృ, పితామహ, ప్రపితామహ, మాతామహ, ప్రమాతామహ, వృద్ధప్రమాతామహులను నాందీముఖులు అంటారు. పితృదేవతల అభ్యుదయకశ్రాద్ధమునందు 'స్వధా' కారమును ఉపయోగించరాదు. ఇద్దరు బ్రాహ్మణులను భోజనముతో సంతృప్తులను చేయాలి.

తృప్తిం వక్ష్యే పితృణాం చ గ్రామ్యైరోషధిభిస్తథా ॥45॥

మాసం తృప్తిస్తథాஉరణ్యైః కందమూలఫలాదిభిః ।
మత్స్యైర్మాసద్వయం మార్గైస్త్రయం వై శాకునేన చ ॥46॥

చతురో రౌరవేణాథ పంచ షట్ఛాగలేన తు ।
కూర్మేణ సప్త చాష్టౌ చ వారాహేణ నవైవ తు ॥47॥

మేషమాంసేన దశ చ మాహిషైః పార్షతైః శివైః ।
సంవత్సరం తు గవ్యేన పయసా పాయసేన వా ॥48॥

ఇపుడు నేను పితృదేవతల తృప్తిని గురించి చెప్పెదను. గ్రామ్యాన్నము చేతను, అరణ్యములందలి కందమూల ఫలాదుల చేతను ఒక మాసము తృప్తి నొందుదురు. మత్స్యములతో రెండు మాసములు, మృగమాంసముతో మూడు మాసములు, పక్షిమాంసముతో నాలుగు నెలలు, రురు మృగమాంసముతో అయిదు మాసములు, మేకమాంసముతో ఆరుమాసములు, కూర్మమాంసముతో ఏడు మాసములు, వరాహమాంసముతో ఎనిమిది మాసములు, మేషమాంసముతో తొమ్మిది మాసములు మహిష, పార్ష, శృగాలమాంసములతో పది మాసములు, గోక్షీరపాయసములతో ఒక సంవత్సర కాలము తృప్తి నొందుదురు.

వార్ధ్రీణసస్య మాంసేన తృప్తిర్ద్వాదశ వార్షికీ ।
ఖడ్గమాంసం కాలశాకం లోహితచ్ఛాగలో మధు ॥49॥

మహాశల్కాశ్చ వర్షాసు మఘాశ్రాద్ధమథాక్షయమ్ ।

వార్ధ్రీణస మాంసముతో పంద్రెండు సంవత్సరముల పాటు తృప్తి నొందుదురు. ఖడ్గమృగ మాంసము, కాలశాకము, లోహితచ్ఛాగలము, మధువు, మహాశల్కము, వర్షాకాలమున నఘాశ్రాద్ధము ఇవి అక్షయతృప్తిని కలుగజేయును.

మంత్రాధ్యాయ్యగ్నిహోత్రీ చ శాఖాధ్యాయీ షడంగవిత్ ॥50॥

త్రిణాచికేతస్త్రిమధుర్ధర్మద్రోణస్య పాఠకః ।
త్రిషు(సు)పర్ణజ్యేష్ఠసామజ్ఞానీ స్యుః పంక్తిపావనాః ॥51॥

వేదమంత్రపఠనము చేయువాడు, అగ్నిహోత్రి, శాఖాధ్యయనము చేయువాడు, షడంగవేత్త, త్రిణాచికేతుడు, త్రిమధువు, ధర్మద్రోణము పఠించువాడు, త్రిసుపర్ణ, బృహత్సామములు తెలిసినవాడు – ఇట్టి బ్రాహ్మణులు పంక్తి పావనులు

కామ్యానాం కల్పమాఖ్యాస్యే ప్రతిపత్సు ధనం బహు ।
స్త్రియః పరా ద్వితీయాయాం చతుర్థ్యాం ధర్మకామదః ॥52॥

పంచమ్యాం పుత్రకామస్తు షష్ఠ్యాం చ శ్రైష్ఠ్యభాగపి ।
కృషిభాగీ చ సప్తమ్యామష్టమ్యామర్థలాభకః ॥53॥

నవమ్యాం చైకశఫా దశమ్యాం గోగణో భవేత్ ।
ఏకాదశ్యాం పరీవారో ద్వాదశ్యాం ధనధాన్యకమ్ ॥54॥

జ్ఞాతిశ్రైష్ఠ్యం త్రయోదశ్యాం చతుర్దశ్యాం చ శస్త్రతః ।
మృతానాం శ్రాద్ధసర్వాప్తమమావాస్యాం సమీరితమ్ ॥55॥

ఇపుడు కామ్యశ్రాద్ధకల్పమును గూర్చి చెప్పెదను. ప్రతిపత్తునందు శ్రాద్ధము చేసిన అధికముగా ధనము లభించును. ద్వితీయయందు చేసిన ఉత్తమ స్త్రీలాభము, చతుర్థియందు చేసిన ధర్మకామములు, పంచమియందు చేసిన పుత్రుడు, షష్ఠియందు చేసిన శ్రేష్ఠత్వము, సప్తమినాడు చేసిన వ్యవసాయములో లాభము, అష్టమినాడు చేసిన ధనలాభము, నవమినాడు చేసిన అశ్వలాభము, దశమినాడు చేసిన గోసముదాయలాభము, ఏకాదశినాడు చేసిన పరివారలాభము, ద్వాదశినాడు చేసిన ధన, ధాన్యవృద్ధి, త్రయోదశినాడు చేసిన స్వీయజాతిశ్రేష్ఠత్వము సిద్ధించును. చతుర్దశినాడు శస్త్రములచే మృతులయినవారికి మాత్రమే శ్రాద్ధము పెట్టాలి. అమావాస్యనాడు చేసిన శ్రాద్ధము సమస్తవిధములయిన శుభములను శ్రాద్ధకర్తకు కలుగచేయును.

సప్తవ్యాధా దశారణ్యే మృగాః కాలంజరే గిరౌ ।
చక్రవాకాః శరద్వీపే హంసాః సరసి మానసే ॥56॥

తేఽపి జాతాః కురుక్షేత్రే బ్రాహ్మణా వేదపారగాః ।
ప్రస్థితా దూరమధ్వానం యూయం తేభ్యోఽవసీదత్ ॥57॥

శ్రాద్ధాదౌ పఠితే శ్రాద్ధం పూర్ణం స్యాద్బ్రహ్మలోకదమ్ ।

శ్రాద్ధకర్మచేయువారు శ్రాద్ధాదులందు ఈ క్రింది రెండు శ్లోకములను పఠించిన శ్రాద్ధము పరిపూర్ణమై, శ్రాద్ధకర్తకు బ్రహ్మలోకప్రాప్తి కలుగును – "దశారణ్యమున సప్తవ్యాధులుగాను, కాలంజరగిరిపై మృగములుగాను, శరద్వీపమున చక్రవాకములుగాను, మానససరోవరమున హంసలు గాను, కురుక్షేత్రమునందు వేదపారంగతులైన బ్రాహ్మణులుగాను జన్మములు పొందినారు. వారు చాల దూరము పయనించినారు. వారిని మీరు దాటుదురు గాక!" అని.

శ్రాద్ధం కుర్యాచ్చ పుత్రాదిః పితుర్జీవతి తత్పితుః ॥58॥

తత్పితుస్తత్పితుః కుర్యాజ్జీవతి ప్రపితామహే ।
పితుః పితామహస్యాథ పరస్య ప్రపితామహాత్ ॥59॥

ఏవం మాత్రాదికస్యాపి తథా మాతామహాదికే ।
శ్రాద్ధకల్పం పఠేద్యస్తు స లభేచ్ఛ్రాద్ధకృత్ఫలమ్ ॥60॥

తండ్రి జీవించి వుండగా పుత్రాదులు తమ పితామహునికి, పితామహుని తండ్రికి, అతని తండ్రికిని శ్రాద్ధము పెట్టవచ్చును. ప్రపితామహుడు జీవించి వుండగా పితృ, పితామహ, వృద్ధప్రపితామహులకు శ్రాద్ధము

పెట్టవచ్చును. మాతృ, మాతామహాదుల శ్రాద్ధమునందు కూడా ఇటులనే చేయవచ్చును. ఈ శ్రాద్ధకల్పమును పఠించిన వానికి, శ్రాద్ధము చేసిన ఫలము లభించును.

తీర్థే యుగాదౌ మన్వాదౌ శ్రాద్ధం దత్తమథాక్షయమ్ ।
అశ్వయుక్ శుక్లనవమీ ద్వాదశీ కార్తికే తథా ॥61॥

తృతీయా చైవ మాఘస్య తథా భాద్రపదస్య చ ।
ఫాల్గునస్యాప్యమావాస్యా పౌషస్యైకాదశీ తథా ॥62॥

ఆషాఢస్యాపి దశమీ మాఘమాసస్య సప్తమీ ।
శ్రావణే చాష్టమీ కృష్ణా తథాషాఢే చ పూర్ణిమా ॥63॥

కార్తికీ ఫాల్గునీ తద్వజ్జ్యేష్ఠే పంచదశీ సితా ।
స్వాయంభువాద్యా మనవస్తేషామాద్యాః కిలాక్షయః ॥64॥

ఉత్తమ తీర్థములందు, యుగాది, మన్వాదితిథులందును చేసిన శ్రాద్ధము అక్షయఫలము నిచ్చును. ఆశ్వయుజ శుక్లనవమి, కార్తిక ద్వాదశి, మాఘ, భాద్రపద తృతీయలు, ఫాల్గుణ అమావాస్య, పుష్య శుక్లైకాదశి, ఆషాఢ దశమి, మాఘ సప్తమి, శ్రావణ కృష్ణాష్టమి, ఆషాఢ, కార్తిక, ఫాల్గుణ జ్యేష్ఠ పూర్ణిమలు – ఈ తిథులు స్వాయంభువాది మనువులకు సంబంధించినవి. వీటి ఆదిభాగములందు చేసిన శ్రాద్ధములు అక్షయఫలముల నిచ్చును.

గయా ప్రయాగో గంగా చ కురుక్షేత్రం చ నర్మదా ।
శ్రీపర్వతః ప్రభాసశ్చ శాలగ్రామో వారణాసీ ॥65॥

గోదావరీ తేషు శ్రాద్ధం శ్రీపురుషోత్తమాదిషు ॥66॥

గయా, ప్రయాగ, గంగా, కురుక్షేత్ర, నర్మదా, శ్రీపర్వత, ప్రభాస, శాలగ్రామ, వారాణసీ, గోదావరీ, శ్రీపురుషోత్తమ (పూరీ) క్షేత్రాదులలో చేసిన శ్రాద్ధము సర్వశ్రేష్ఠమైనది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శ్రాద్ధకల్పవర్ణనం నామ సప్తదశాధికశతతమోఽధ్యాయః ॥117॥

అగ్నిమహాపురాణంలో శ్రాద్ధకల్పవర్ణనమనే నూటపదునేడవ అధ్యాయం సమాప్తం.



అష్టాదశాధికశతతమోఽధ్యాయః - నూట పదునెనిమిదవ అధ్యాయం

భారతవర్షవర్ణనమ్ - భారతవర్షవర్ణనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

ఉత్తరం యత్సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణమ్ ।
వర్షం తద్భారతం నామ నవసాహస్రవిస్తృతమ్ ॥1॥

సముద్రమునకు ఉత్తరదిక్కున, హిమాలయమునకు దక్షిణదిక్కున, వున్న వర్షమే (దేశమే) భారతవర్షము. ఇది తొమ్మిదివేల యోజనముల విస్తారమును కలిగియున్నది.

కర్మభూమిరియం స్వర్గమపవర్గం చ గచ్ఛతామ్ ।
మహేంద్రో మలయః సహ్యః శుక్తిమాన్ హే(హి)మపర్వతః ॥2॥

వింధ్యశ్చ పారియాత్రశ్చ సప్తాత్ర కులపర్వతాః ।

స్వర్గాపవర్గములను పొందుగోరువారికిది కర్మభూమి. ఇందులో మహేంద్ర, మలయ, సహ్య, శుక్తిమత్, హిమాలయ, వింధ్య, పారియాత్ర అను ఏడు కులపర్వతములున్నవి.

ఇంద్రద్వీపః కసేరుశ్చ తామ్రవర్ణో గభస్తిమాన్ ॥3॥

నాగద్వీపస్తథా సౌమ్యో గాంధర్వస్త్వథ వారుణః ।
అయం తు నవమస్తేషాం ద్వీపః సాగరసంవృతః ॥4॥

ఇంద్రద్వీప, కసేరు, తామ్రవర్ణ, గభస్తిమత్, నాగద్వీప, సౌమ్య, గాంధర్వ, వారుణములనునవి ఎనిమిది ద్వీపములు. సముద్రముచే చుట్టబడివున్న భారతవర్షము తొమ్మిదవ ద్వీపము.

యోజనానాం సహస్రాణి ద్వీపోఽయం దక్షిణోత్తరాత్ ।
నవ భేదా భారతస్య మధ్యభేదేఽథ పూర్వతః ॥5॥

కిరాతా యవనాశ్చాపి బ్రాహ్మణాద్యాశ్చ మధ్యతః ।

భారతద్వీపము ఉత్తరమునుండి దక్షిణమునకు వేలకొలది యోజనముల పొడవును కలిగివున్నది. భారతము నందు తొమ్మిది భాగములున్నవి. భారతము మధ్యనున్నది. దీనికి తూర్పున కిరాతులు, పశ్చిమమున యవనులు, మధ్యభాగమున బ్రాహ్మణాది వర్ణములవారు వుందురు.

వేదస్మృతిముఖా నద్యః పారియాత్రోద్భవాస్తథా ॥6॥

వింధ్యాచ్చ నర్మదాద్యాః స్యుః సహ్యాత్తాపీ పయోష్ణికా ।
గోదావరీ భీమరథీ కృష్ణావేణ్యాదికాస్తథా ॥7॥

మలయాత్కృతమాలాద్యాస్త్రిసామాద్యా మహేంద్రజాః ।
కుమారాద్యాః శుక్తిమతో హిమాద్రేశ్చంద్రభాగకా ।
పశ్చిమే కురుపాంచాలమధ్యదేశాదయః స్థితాః ॥8॥

వేద, స్మృత్యాది నదులు పారియాత్రమునుండి, నర్మదాదులు వింధ్యాచలమునుండి, తాపీ, పయోష్ణీ, గోదావరీ, భీమరథీ, కృష్ణవేణీ మొదలగు నదులు సహ్యాద్రినుండి, కృతమాలాదులు మలయాద్రినుండి, త్రిసామాదులు మహేంద్రపర్వతము నుండి, కుమార్యాది నదులు శుక్తిమత్పర్వతమునుండి, చంద్రభాగాదులు హిమాలయము నుండి ఆవిర్భవించి ప్రవహించుచున్నవి. భారతమునకు పశ్చిమమున కురు, పాంచాల, మధ్యదేశాదులు వున్నవి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే భారతవర్షవర్ణనం నామ అష్టాదశాధికశతతమోఽధ్యాయః ॥118॥

అగ్నిమహాపురాణంలో భారతవర్షవర్ణనమనే నూటపదునెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనవింశత్యధికశతతమోఽధ్యాయః – నూటపంతొమ్మిదవ అధ్యాయం

మహాద్వీపవర్ణనమ్ – మహాద్వీపవర్ణనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

లక్షయోజన విస్తారం జంబూద్వీపం సమావృతమ్ ।
లక్షయోజనమానేన క్షీరోదేన సమంతతః ॥1॥

జంబూద్వీపము లక్షయోజనముల విస్తారము కలది. అది ఒక లక్ష యోజనముల విస్తారముగల క్షీర సముద్రముచేత పరివేష్టితమై యున్నది.

సంవేష్ట్య క్షీరముదధిం ప్లక్షద్వీపస్తథా స్థితః ।
సప్తమేధాతిథేః పుత్రాః ప్లక్షద్వీపేశ్వరాస్తథా ॥2॥

ఆ క్షీరసముద్రమును చుట్టుకొని ప్లక్షద్వీపమున్నది. మేధాతిథియొక్క ఏడుగురు కుమారులు ఈ ప్లక్ష ద్వీపమునకు అధిపతులు.

స్యాచ్ఛాంతభయః శిశిరః సుఖోదయ ఇతఃపరః ।
ఆనందశ్చ శివః క్షేమో ధ్రువస్తన్నామ వర్షకమ్ ॥3॥

శాంతభయ, శిశిర, సుఖోదయ, ఆనంద, శివ, క్షేమ, ధ్రువులను పేరు కల ఆ ఏడుగురి పేర్లతో ఏడు దేశము (వర్షము)లున్నవి.

మర్యాదాశైలో గోమేధశ్చంద్రో నారదదుందుభీ ।
సోమకః సుమనాః శైలో వైభ్రాజాస్తజ్జనాః శుభాః ॥4॥

గోమేధ, చంద్ర, నారద, దుందుభీ, సోమక, సుమనస్, శైలములను పర్వతములు ఆ దేశములకు ఎల్లలను నిర్ణయించు మర్యాదాపర్వతములు. అచట వైభ్రాజులను అందమైన ప్రజలు నివసింతురు.

నద్యః ప్రధానాః సప్తాత్ర ప్లక్షాకాంతికేషు చ ।
జీవనం పంచసాహస్రం ధర్మో వర్ణాశ్రమాత్మకః ॥5॥

ఈ ద్వీపమునందు ఏడు ప్రధాననదులున్నవి. ఈ ప్లక్షద్వీపమున నివసించువారి ఆయుర్దాయము అయిదు వేల సంవత్సరములు. అచ్చట వర్ణాశ్రమధర్మము పాటించబడుచుండును.

ఆర్యకాః కురవశ్చైవ వివింశా భావినశ్చ తే ।
విప్రాద్యాస్తైశ్చ సోమోఽర్చ్యో ద్విలక్షశ్చైవ ప్లక్షకః ॥6॥

ఆర్య–కురు–వివింశ–భావి అనునవి అచట వసించు బ్రాహ్మణాదుల పేర్లు. అచటి వారి ఆరాధ్యదైవము చంద్రుడు. ప్లక్షద్వీపవిస్తారము రెండు లక్షల యోజనములు.

మానేనేక్షురసోదేన వృతో ద్విగుణశాల్మలః ।
వపుష్మతః సప్తపుత్రాః శాల్మలేశాస్తథాஉభవన్ ॥7॥

శ్వేతోஉథ హరితశ్చైవ జీమూతో లోహితః క్రమాత్ ।
వైద్యుతో మానసశ్చైవ సుప్రభో నామ వర్షకః ॥8॥

అంతయే ప్రమాణము గల ఇక్షురససముద్రము ఈ ద్వీపమును చుట్టివున్నది. దీనికి తరువాత ప్లక్షద్వీపమునకు రెట్టింపు ప్రమాణము గలది శాల్మలీద్వీపము. వపుష్మంతుని ఏడుగురు కుమారులు ఈ ద్వీపమునకు అధిపతులు. వారి పేర్లు వరుసగ శ్వేత, హరిత, జీమూత, లోహిత, వైద్యుత, మానస, సుప్రభలు. వీరి పేర్లతో ఏడు దేశములు ఏర్పడినవి.

ద్విగుణో ద్విగుణేనైవ సురోదేన సమావృతః ।
కుముదశ్చానలశ్చైవ తృతీయస్తు బలాహకః ॥9॥

ద్రోణః కంకోஉథ మహిషః కకుద్మాన్ సప్త నిమ్నగాః ।
కపిలాశ్చారుణాః పీతాః కృష్ణాః స్యుర్బ్రాహ్మణాదయః ॥10॥
వాయురూపం యజంతిస్మ సురోదేనాయమావృతః ।

రెట్టింపయిన ప్రమాణముతో సురోద అను సముద్రము శాల్మలీద్వీపమును చుట్టియున్నది. కుముద, అనల, బలాహక, ద్రోణ, కంక, మహిష, కకుద్మ అనునవి ఈ ద్వీపమునందలి మర్యాదాపర్వతములు. ఈ పర్వతముల నుండి ఏడు నదులు ప్రవహించుచున్నవి. కపిల, అరుణ, పీత, కృష్ణలను వర్ణముల బ్రాహ్మణాదులు అందు వసింతురు. వారు వాయుదేవతారాధకులు.

జ్యోతిష్మతః కుశేశాః స్యురుద్భిదో వేణుమాన్ సుతః ॥11॥

ద్వైరథీ లంబనీ ధైర్యః కపిలశ్చ ప్రభాకరః ।
విప్రాద్యా దమిముఖ్యాస్తు బ్రహ్మరూపం యజంతి తే ॥12॥

విద్రుమో హేమశైలశ్చ ద్యుతిమాన్ పుష్పవాంస్తథా ।
కుశేశయో హరిః శైలో వర్షార్థం మందరాచలః ॥13॥

జ్యోతిష్మంతుని కుమారులయిన ఉద్భిత్, వేణుమాన్, ద్వైరథీ, లంబనీ, ధైర్య, కపిల, ప్రభాకర అను వారలు తరువాతిదయిన కుశద్వీపమునకు అధిపతులు. దధి మొదలగు బ్రాహ్మణవర్ణములవారు ఇచట బ్రహ్మదేవతారాధకులు. విద్రుమ, హేమశైల, ద్యుతిమత్, పుష్పవత్, కుశేశయ, హరి, మందరాచలములనునవి ఇక్కడి మర్యాదాపర్వతములు.

వేష్టితోஉయం ఘృతోదేన క్రౌంచద్వీపేన సోஉప్యథ ।
క్రౌంచేశ్వరా ద్యుతిమతః పుత్రాస్తన్నామవర్షకాః ॥14॥

కుశలో మనోనుగశ్శ్రేష్ఠః ప్రధానోஉథాంధకారకః ।
మునిశ్చ దుందుభిః సప్త సప్త శైలాశ్చ నిమ్నగాః ॥15॥

క్రౌంచశ్చ వామనశ్చైవ తృతీయశ్చాంధకారకః ।
దేవావృత్పుండరీకశ్చ దుందుభిర్ద్విగుణో మిథః ॥16॥

ద్వీపా ద్వీపేషు యే శైలా యథా ద్వీపాని తే తథా ।
పుష్కరః పుష్కలః ధన్యాః తిథ్యాం విప్రాదయో హరిమ్ ॥17॥

యజంతి క్రౌంచద్వీపస్తు దధిమండోదకావృతః ।

తరువాత ద్వీపముతో కుశసమానవైశాల్యము గల ఘృతసముద్రముచే చుట్టబడినది క్రౌంచద్వీపము. ద్యుతిమంతుని కుమారులు ఈ ద్వీపమునకు అధిపతులు. వారి పేర్లతోడనే అచటి దేశములు వ్యవహరించ బడుచున్నవి. కుశలుడు, మనోనుగుడు, ఉష్ణుడు, ప్రధానుడు, అంధకారకుడు, ముని, దుందుభి అను ఏడుగురు ద్యుతిమంతుని పుత్రులు. ఆ ద్వీపమున ఏడు మర్యాదాపర్వతములు, ఏడు నదులు ఉన్నవి. క్రౌంచ, వామన, అంధకార, రత్నశైల, దేవావృత, పుండరీక, దుందుభులు అనునవి ఏడు మర్యాదాపర్వతములు. పూర్వ పూర్వ ద్వీపముల కంటె ఉత్తరోత్తరద్వీపములు రెట్టింపు ప్రమాణమును కలిగివుండును. క్రౌంచద్వీపమున పుష్కర, పుష్కల, ధన్య, తీర్థలను బ్రాహ్మణవర్ణముల వారు శ్రీమహావిష్ణువును ఆరాధించుచుందురు. క్రౌంచద్వీపము దధిమందోదకముచే చుట్టబడి వున్నది).

సంవృతః శాకద్వీపేన భవ్యాచ్ఛాకేశ్వరాః సుతాః ॥18॥

జలదశ్చ కుమారశ్చ సుకుమారో మణీచకః ।
కుశోత్తరథో (రోఽథ) మోదాకీ ద్రుమస్తన్నామవర్షకాః ॥19॥

ఉదయాఖ్యో జలధరో రైవతః శ్యామకోద్రకౌ ।
ఆంబికేయస్తథా రమ్యః కేశరీ సప్త నిమ్నగాః ॥20॥

మగా మగధమానస్యామందగాశ్చ ద్విజాతయః ।
యజంతి సూర్యరూపం తు శాకః క్షీరాబ్ధినాఽఽవృతః ॥21॥

దధిసముద్రము శాకద్వీపమును పరివేష్టించి వున్నది. అక్కడి రాజైన భవ్యునకు జలద, కుమార, సుకుమార, మణీచక, కుశోత్తర, మోదాకీ, ద్రుమలను ఏడుగురు కుమారులు. వారే శాకద్వీపమునకు అధిపతులు. ఇచటి దేశములును వారి పేర్లతోనే ప్రసిద్ధమైనవి. ఉదయ, జలధర, రైవత, శ్యామ, కోద్రక, అంబికేయ, కేసరి అనునవి ఏడు కులపర్వతములు. అక్కడ ఏడు నదులున్నవి. అక్కడ మగ, మగధ, మానస్య, మందగులను బ్రాహ్మణ వర్ణముల వారు గలరు. వారు సూర్యుని ఉపాసింతురు. ఈ శాకద్వీపము చుట్టూ క్షీరసాగరమున్నది.

పుష్కరేణాఽఽవృతః సోఽపి ద్వౌ పుత్రౌ సవనస్య చ ।
మహావీతో ధాతకిశ్చ వర్షే ద్వే నామచిహ్నితే ॥22॥

ఏకోఽద్రిర్మానసాఖ్యోఽత్ర మధ్యతో వలయాకృతిః ।
యోజనానాం సహస్రాణి విస్తారోచ్ఛ్రాయతః సమః ॥23॥

జీవనం దశసాహస్రం సురైర్బ్రహ్మాఽత్ర పూజ్యతే ।
స్వాదూదకేనోదధినా వేష్టితో ద్వీపమానతః ॥24॥

క్షీరసాగరమును ఆవరించి వున్నది పుష్కరద్వీపము. అచటి ప్రభువగు సవనునకు మహావీతుడు, ధాతకి అను ఇద్దరు పుత్రులు. అచటి రెండు దేశములు వారి పేర్లతోనే ప్రసిద్ధి చెందినవి. మానసమను ఒకే పర్వతము దేశ మధ్యమున వలయాకారముగా నున్నది. దాని విస్తారము కొన్ని వేల యోజనములు. దాని ఎత్తు విస్తృతితో సమానముగ నుండును. ఆ దేశమునందలి జనుల ఆయుర్దాయము పదివేల సంవత్సరములు. అచటి వాసులు బ్రహ్మదేవుని పూజింతురు. పుష్కరద్వీపము చుట్టూ మధురజలసముద్రమున్నది. దాని విస్తారము ద్వీపవిస్తారముతో సమానము.

ఊనాతిరిక్తతా చాపాం సముద్రేషు న జాయతే ।
ఉదయాస్తమనోష్విందోః పక్షయోః శుక్లకృష్ణయోః ॥25॥

దశోత్తరాణి పంచైవ అంగులానాం శతాని వై ।
అపాం వృద్ధిక్షయౌ దృష్టౌ సాముద్రీణాం మహామునే ॥26॥

అచ్చట సముద్రజలము పెరుగుట గాని తరుగుట గాని వుండదు. చంద్రోదయాస్తమానములందు, శుక్ల కృష్ణపక్షములందును, సముద్రజలము కేవలము అయిదువేల పది అంగుళముల ఎత్తు పెరుగుట తరుగుట కనబడును. ఓ మహామునీ!


స్వాదూదకాత్తు ద్విగుణా భూర్హైమీ జంతువర్జితా ।
లోకాలోకస్తతః శైలో యోజనాయుతవిస్తృతః ॥27॥

లోకాలోకస్తు తమసాఽవృతోఽథాండకటాహతః ।
భూమిః సాఽండకటాహేన పంచాశత్కోటివిస్తరా ॥28॥

తీయని నీరు గల ఈ సముద్రము నలువైపులా రెట్టింపు ప్రమాణము గల బంగారుమయమైన భూమిని కలిగివున్నది. కాని అచట ప్రాణులేవీ వుండవు. దాని తరువాత లోకాలోకపర్వతమున్నది. దాని వైశాల్యము పదివేల యోజనములు. లోకాలోకపర్వతము ఒక వైపున అంధకారావృతమై యుండును. ఆ అంధకారము అండ కటాహముచే ఆవృతమై వుండును. అండ కటాహ సహితమగు మొత్తము భూమి వైశాల్యము ఏబదికోట్ల యోజనములు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మహాద్వీపాదివర్ణనం నామ ఏకోనవింశత్యధికశతతమోఽధ్యాయః ॥119॥

అగ్నిమహాపురాణంలో మహాద్వీపవర్ణనమనే నూట పందొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



వింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరువదవ అధ్యాయం

భువనకోశవర్ణనమ్ – భువనకోశవర్ణనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

విస్తారస్తు స్మృతో భూమేః సహస్రాణి చ సప్తతిః ।
ఉచ్ఛ్రాయో దశసాహస్రం పాతాలం చైకమేకమ్ ॥1॥

భూమియొక్క విస్తారము డెబ్బదివేల యోజనములని చెప్పబడినది. ఎత్తు (ఉచ్ఛ్రాయము) పదివేల యోజనములు. భూమి క్రిందిభాగముననున్న ఒక్కొక్క పాతాళలోకములు పదేసి వేల యోజనముల విస్తారమును గలిగియున్నవి.

అతలం వితలం చైవ నితలం చ గభస్తిమత్ ।
మహాఖ్యం సుతలం చాగ్ర్యం పాతాలం చాపి సప్తమమ్ ॥2॥

అతల, వితల, నితల, గభస్తిమన్, మహాగ్ర్య, సుతల, అగ్ర్య అనునవి ఏడు పాతాళలోకములు.

కృష్ణపీతారుణాః శుక్లశర్కరాః శైలకాంచనాః ।
భూమయస్తేషు రమ్యేషు సంతి దైత్యాదయః సుఖమ్ ॥3॥

ఈ పాతాళముల భూములు క్రమముగా నలుపు, పసుపు, ఎరుపు, తెలుపు రంగులలో వుండి, ఇచ్చుటి(శర్కర) ఇసుక, శిల, బంగారుమయముగా వుండు అందమైన భూములలో దైత్యాదులు సుఖముగా వసింతురు.

పాతాలానామధశ్చాఽఽస్తే శేషో విష్ణుశ్చ తామసః ।
గుణానన్త్యాస్తు చానంతః శిరసా ధారయన్మహీమ్ ॥4॥

భువోఽధో నరకా నైకే న పతేత్తత్ర వైష్ణవః ।

ఈ పాతాళముల క్రింద శ్రీమహావిష్ణువుయొక్క తామసగుణ ప్రధానుడైన శేషుడు వున్నాడు. అతని గుణములు అనంతములయినందున అతనిని అనంతుడు అన్నారు. అతడు తన తలపై భూమిని ధరిస్తున్నాడు. భూమికి క్రింద అనేక నరకములున్నవి. విష్ణుభక్తులు నరకమునకు వెళ్ళరు.

రవిణా భాసితా పృథ్వీ యావత్తావన్నభో మతమ్ ॥5॥

సూర్యునిచే ప్రకాశింపచేయబడు భూమి ఎంత విస్తృతమైనదో నభోలోకము (ఆకాశము) కూడా అంతే విస్తృతమైనది.

భూమేర్యోజనలక్షం తు వసిష్ఠ రవిమండలమ్ ।
రవేర్లక్షణే చంద్రశ్చ లక్షాన్నాక్షత్రమిందుతః ॥6॥

ఓ వసిష్ఠ మహర్షీ! సూర్యుడు పృథివి నుండి ఒక లక్ష యోజనముల దూరమునందున్నాడు. సూర్యునకు లక్ష యోజనముల దూరమున చంద్రుడు వున్నాడు. చంద్రునకు లక్ష యోజనముల దూరమున నక్షత్రమండలమున్నది.

ద్విలక్షాద్బాద్బుధశ్చాఽఽ స్తే బుధాచ్ఛుక్రో ద్విలక్షతః ।
ద్విలక్షేణ కుజః శుక్రాద్బౌమాద్ద్విలక్షతో గురుః ॥7॥

నక్షత్రమండలమునకు రెండు లక్షల యోజనముల దూరమున బుధుడు, అచటికి రెండు లక్షల యోజనముల దూరమున శుక్రుడు, శుక్రునకు రెండు లక్షల యోజనముల దూరమున కుజుడు, కుజునకు రెండు లక్షల యోజనముల దూరమున గురుడు వున్నాడు.

గురోర్ద్విలక్షతః సౌరిర్లక్షాత్సప్తర్షయః శనేః ।
లక్షాద్ధ్రువో హ్యృషిభ్యస్తు త్రైలోక్యం చోచ్ఛ్రయేణ చ ॥8॥

గురునికి రెండు లక్షల యోజనముల దూరమున శని, శనికి లక్షయోజనముల దూరమున సప్తర్షి మండలము వున్నది. దానికి లక్షయోజనముల దూరమున ధ్రువుడు వున్నాడు. ఇదియే ముల్లోకముల ఎత్తు.

ధ్రువాత్కోట్యా మహర్లోకో యత్ర తే కల్పవాసినః ।
జనో ద్వికోటితస్తస్మాద్యత్రాఽఽ సన్సనకాదయః ॥9॥

ధ్రువునకు కోటి యోజనముల దూరమున మహర్లోకమున్నది. కల్పాంతవాసులగు భృగ్వాదులు ఆ లోకమున వుందురు. మహర్లోకము నుండి రెండు కోట్ల యోజనముల దూరమున జనలోకమున్నది. సనకాది సిద్ధపురుషులు అచట నివసింతురు.

జనాత్తపశ్చాష్టకోట్యా వైరాజా యత్ర దేవతాః ।
షణ్ణవత్యా తు కోటీనాం తపసః సత్యలోకతః ॥ 10॥

జనలోకమునుండి ఎనిమిది కోట్ల యోజనముల దూరమున తపోలోకమున్నది. అచట వైరాజులు అను దేవతలు నివసించుచుందురు. తపోలోకమునుండి తొంబది యారు కోట్ల యోజనముల దూరమున సత్యలోకమున్నది.

అపునర్మారకా యత్ర బ్రహ్మలోకో హి స స్మృతః ।

మృత్యురహితులగు పుణ్యాత్ములు, దేవతలు, ఋషులు వుండు ఈ లోకమునకు బ్రహ్మలోకమని పేరు.

పాదగమ్యస్తు భూర్లోకో భువః సూర్యాంతరః స్మృతః ॥11॥

పాదములతో నడచివెళ్ళగలిగినది భూలోకము. భూలోకము – సూర్యమండలముల నడుమనున్న లోకము భువర్లోకము.

స్వర్గలోకో ధ్రువాంతస్తు నియుతాని చతుర్దశ ।
ఏతదండకటాహేన వృతో బ్రహ్మాండ విస్తరః ॥12॥

సూర్యలోకము నుండి ధ్రువలోకము వరకు ఉన్నది స్వర్గలోకము. దాని విస్తారము పదునాలుగు లక్షల యోజనములు. అండకటాహముచే చుట్టబడివున్న విస్తృతబ్రహ్మాండము ఇదియే.

వారివహ్న్యనిలాకాశైస్తతో భూతాదినా బహిః ।
వృతం దశగుణైరణ్డం భూతాదిర్మహతా తథా ॥13॥

ఈ బ్రహ్మాండమును క్రమముగ జల, అగ్ని, వాయు, ఆకాశ రూపములగు ఆవరణములు బయట ఆవరించి వున్నవి. వీటి అన్నింటిపైన అహంకారావరణమున్నది. ఈ జలాద్యావరణములు ఉత్తరోత్తరము పది రెట్లు చొప్పున వుండును. అహంకార రూపావరణమును మహత్తత్త్వ రూపావరణము చుట్టియున్నది.

దశోత్తరాణి శేషాణి ఏకైకస్మాన్మహామునే ।
మహాంతం చ సమావృత్య ప్రధానం సమవస్థితమ్ ॥14॥

ఓ మహామునీ! ఈ ఆవరణములన్నియు ఒక దానికంటె ఒకటి క్రమముగ పదిరెట్లు పెద్దవి. ఈ మహత్తత్త్వమును ఆవరించి ప్రధానతత్త్వమున్నది.

అనంతస్య న తస్యాంతః సంఖ్యానం నాపి విద్యతే ।
హేతుభూతమశేషస్య ప్రకృతిః సా పరా మునే ॥15॥

ప్రధానతత్త్వమునకెన్నడూ అంతము లేదు కాన అది అనంతము. అందుకే దానికి సంఖ్య గాని ప్రమాణము గాని లేదు. ఓ మునీ! అందుకే అది అశేషమైన జగత్తుకు కారణము. దానికే దానికి పరాప్రకృతి అని పేరు.

అసంఖ్యాతాని చాండాని తత్ర జాతాని చేదృశమ్ ।
దారుణ్యగ్నిర్యథా తైలం తిలే తద్వత్పుమానితి ॥16॥

ప్రధానే చ స్థితో వ్యాపీ చేతనాత్మాఽఽత్మవేదనః ।
ప్రధానం చ పుమాంశ్చైవ సర్వభూతాత్మభూతయా ॥17॥

అటువంటి పరాప్రకృతినుండి అసంఖ్యాకములయిన బ్రహ్మాండములు పుట్టినవి. కాష్ఠమునందు అగ్ని, తిలలలో తైలము వున్నట్టుగానే ప్రధానము నందు స్వయంప్రకాశచేతనాత్మకుడగు సర్వవ్యాపకుడైన పురుషుడున్నాడు. ప్రధానము, పురుషుడు అను వ్యవహరించబడు చైతన్యము సర్వభూతములకు ఆత్మయై యున్నది.

విష్ణుశక్త్యా మహాప్రజ్ఞ వృతౌ సంశ్రయధార్మిణౌ ।
తయోః సైవ పృథగ్భావే కారణం సంశ్రయస్య చ ॥18॥

మహాప్రాజ్ఞుడా! పరస్పర సంయుక్తులైన ప్రకృతి పురుషులు విష్ణుశక్తిచే ఆవరించబడివున్నారు. ప్రకృతి పురుషుల సంయోగమునకు వియోగమునకు కారణము ఆ విష్ణుశక్తియే.

క్షోభకారణభూతశ్చ సర్వకాలే మహామునే ।
యథా శైత్యం జలే వాతో బిభర్తి కణికాగతమ్ ॥19॥

జగచ్ఛక్తిస్తథా విష్ణోః ప్రధానప్రతిపాదికామ్ ।
విష్ణుశక్తిం సమాసాద్య దేవాద్యాః సంభవంతి హి ॥20॥

స చ విష్ణుః స్వయం బ్రహ్మ యతః సర్వమిదం జగత్ ।

మహామునీ! సృష్టిసమయమున వాటియందు క్షోభ కలుగుటకు హేతువు అదియే. జలసంపర్కముచే ఎట్లు జలకణములందున్న శీతలత్వమును వాయువు ధరించుచున్నదో అటులనే ప్రకృతిపురుషమయ జగత్తును మహావిష్ణు శక్తి ధరించుచున్నది. విష్ణుశక్తి ఆశ్రయము వలననే దేవతాదులు ప్రకటమగుచున్నారు. ఆ విష్ణువే సకల జగత్తుకు కారణమైన స్వయంబ్రహ్మము.

యోజనానాం సహస్రాణి భాస్కరస్య రథో నవ ॥21॥

ఈశాదండస్తథైవాస్య ద్విగుణో మునిసత్తమ ।
సార్ధకోటిస్తథా సప్త నియుతాన్యధికాని వై ॥22॥

యోజనానాం తు తస్యాక్షస్తత్ర చక్రం ప్రతిష్ఠితమ్ ।
త్రినాభిమతిపంచారం (1) షణ్నేమి ద్వ్యయనాత్మకమ్ ॥23॥

మునిశ్రేష్ఠా! సూర్యుని రథముయొక్క విస్తారము తొమ్మిదివేల యోజనములు. దాని ఈశా దండము దానికి రెండింతలుండును. దాని ఇరుసు ఒకటిన్నర కోట్ల ఏడు లక్షల యోజనముల పొడవు కలిగియున్నది. దానికి చక్రము తగిలించబడియున్నది. దానికి (పూర్వాహ్ణ, మధ్యాహ్న, అపరాహ్ణములను) మూడు నాభులు (సంవత్సర, పరివత్సర, ఇడావత్సర, అనువత్సర, వత్సర అను) అయిదు అరలు (ఆకులు), ఆరు (ఋతువులను) నేములు (ఉత్తర దక్షిణ అను) రెండు అయనములు వున్నవి. (ఇదియే దాని శరీరము).

సంవత్సరమయం కృత్స్నం కాలచక్రం ప్రతిష్ఠితమ్ ।
చత్వారింశత్సహస్రాణి ద్వితీయాక్షో వివస్వతః ॥24॥

ఈ సంవత్సరమయ రథచక్రమున కాలచక్రమంతయు ప్రతిష్ఠితమై యున్నది. మహామతీ! సూర్యుని రథము యొక్క ధురము (అక్షము) నలుబదియైదువేల యోజనముల పొడవైనది.

పంచాన్యాని తు సార్ధాని స్యందనస్య మహామతే ।
అక్షప్రమాణముభయోః ప్రమాణం తద్యుగార్ధయోః ॥25॥
హ్రస్వోఽక్షస్తద్యుగార్ధం చ ధ్రువాధారం రథస్య వై ।

దాని కాడి(యుగము)లో సగభాగం రెండు ధురల పరిమాణమునకు సమానముగ నుండును. ఆ రథము యొక్క చిన్న ధురము, దాని యుగార్ధము ధ్రువాధారముపై నున్నవి.

హయాశ్చ సప్త చ్ఛందాంసి గాయత్ర్యాదీని సువ్రత ॥26॥

ఉత్తమవ్రతపాలకుడా! గాయత్ర్యాది చందః సప్తకము సూర్యుని ఏడు గుర్రములు.

ఉదయాస్తమనం జ్ఞేయం దర్శనాదర్శనం రవేః ।
యావన్మాత్రప్రదేశే తు వసిష్ఠావస్థితో ధ్రువః ॥27॥

స్వయమాయాతి తావత్తు భూమేరాభూతసంప్లవమ్ ।
ఊర్ధ్వోత్తరమృషిభ్యస్తు ధ్రువో యత్ర వ్యవస్థితః ॥28॥

సూర్యుడు కనబడుట ఉదయము, కనబడకుండుట అస్తమయము. వసిష్ఠమహర్షీ! పృథివి మొదలు ధ్రువుని వరకును వున్న ప్రదేశము ప్రళయకాలమునందు నశించిపోవును. సప్తర్షిమండలమున కుత్తరముయొక్క పైభాగమునందున్నది ధ్రువుడున్న ప్రదేశము.

ఏతద్ విష్ణుపదం దివ్యం తృతీయం వ్యోమ్ని భాస్వరమ్ ।
నిర్ధూతదోషపంకానాం (ణాం) యతీనాం స్థానముత్తమమ్ ॥29॥

ఇదియే విరాడ్రూపుడగు శ్రీమహావిష్ణువుయొక్క మూడవ పదము. అది అంతటా వ్యాపించిన తేజో మండలము. ఇది పాపపంకిలమును పూర్తిగా పోగొట్టుకొన్న యతీశ్వరుల నివాసస్థానము.

తతో గంగా ప్రభవతి స్మరణాత్పాపనాశినీ ।
దివి రూపం హరేర్జ్ఞేయం శింశుమారాకృతి ప్రభోః ॥30॥

ఆ విష్ణుపదము నుండియే గంగ ఆవిర్భవించినది. ఆ గంగను స్మరించినంత మాత్రముననే పాపములు నశించును. ఆకాశమునందు శింశుమారాకృతిలో వున్న నక్షత్రసముదాయమే విష్ణుస్వరూపమై యున్నది.

స్థితః పుచ్ఛే ధ్రువస్తత్ర భ్రమం భ్రామయతి గ్రహాన్ ।
(స రథో౽ధిష్ఠితో దేవైరాదిత్యైర్ఋషిభిర్వరైః ॥31॥

గంధర్వైరప్సరోభిశ్చ గ్రామణీసర్పరాక్షసైః ।
హిమోష్ణవారివర్షాణాం కారణం భగవాన్ రవిః ॥32॥

దాని పుచ్ఛ(తోక)భాగమే ధ్రువుని స్థానము. ధ్రువుడు తాను తిరుగుచు (సూర్యచంద్రాది) గ్రహములను త్రిప్పుచున్నాడు. (సూర్యునిరథమును దేవతలు, ఆదిత్యులు, శ్రేష్ఠులైన ఋషులు, గంధర్వులు, అప్సరసలు, యక్షులు, సర్పములు, రాక్షసులు అధిష్ఠించివుందురు). భగవంతుడైన సూర్యుడే చలి, ఎండ, వర్షము మొదలగు వాటికి కారణము.

ఋగ్వేదాదిమయో విష్ణుః స శుభా౽శుభకారణమ్ ।
రథస్త్రిచక్రః సోమస్య కుందాభాస్తస్య వాజినః ॥33॥

వామదక్షిణయోక్తా దశ యుతేన చరత్యసౌ ।
త్రయస్త్రింశత్సహస్రాణి త్రయస్త్రింశచ్ఛతాని చ ॥34॥

త్రయస్త్రింశత్తథా దేవాః పిబంతి క్షణదాకరమ్ ।
ఏకాం కలాం చ పితర ఏకామారశ్మిసంస్థితాః ॥35॥

ఋగ్యజుస్సామవేదాత్మకుడగు శ్రీమహావిష్ణువే ఈ సూర్యుడు. ఇతడే శుభాశుభములను ఇచ్చువాడు. మూడు చక్రములు గల చంద్రుని రథమునకు కుడి ఎడమవైపుల కుందకుసుమమువలె తెల్లగా వుండు పది గుఱ్ఱములు

కట్టబడి వుండును. ముప్పది మూడు వేల ముప్పది మూడు వందల ముప్పది ముగ్గురు(36,333) దేవతలు చంద్రుని అమృతమయ కళలను పానము చేయుచుందురు. అమావాస్యనాడు పితృదేవతలు 'అమా' అను కళను ఆశ్రయించి చంద్రుని (మిగిలిన రెండు కళలలో) ఒక అమృతకళను త్రాగుదురు.

వాయ్వగ్నిద్రవ్యసంభూతో రథశ్చంద్రసుతస్య చ ।
అష్టాభిస్తురగైర్యుక్తో బుధస్తేన చరత్యపి ॥36॥

చంద్రుని కుమారుడైన బుధుని రథము వాయువు, అగ్నిమయ పదార్థములచేత నిర్మించబడినది. దానికి ఎనిమిది గుఱ్ఱములుండును. ఆ రథముపై బుధుడు సంచరించును.

శుక్రస్యాపి రథోఽష్టాశ్వో భౌమస్యాపి రథస్తథా ।
బృహస్పతే రథోఽష్టాశ్వః శనేశ్చాష్టాశ్వకో రథః ॥37॥

స్వర్భానోశ్చ రథోఽష్టాశ్వః కేతోశ్చాష్టాశ్వకో రథః ।

శుక్రుని, కుజుని, గురుని, శని, రాహు, కేతువుల యొక్క రథములకు కూడా ఎనిమిదేసి గుఱ్ఱములుండును.

యదద్య వైష్ణవః కాయస్తతో విప్ర వసుంధరా ॥38॥

పద్మాకారా సముద్భూతా పర్వతాద్యాది సంయుతా ।
జ్యోతిర్భువననద్యద్రిసముద్రవనకం హరిః ॥39॥

విప్రుడా! శ్రీమహావిష్ణు స్వరూపమగు జలము నుండి పర్వత సముద్రాదులతో కూడి భూమి పద్మాకారములో ఉత్పన్నమైనది. గ్రహ, నక్షత్ర, త్రిలోక, నదీ, పర్వత, సముద్ర, వనాదులన్నీ విష్ణుస్వరూపములే.

యదస్తి నాస్తి తద్విష్ణుర్విష్ణుజ్ఞానవిజృంభితమ్ ।
న విజ్ఞానమృతే కించిత్‌జ్ఞానం విష్ణుః పర పదమ్ ॥40॥

విజ్ఞానవిజృంభితమైన విశ్వమంతయు విష్ణుమయమే. విజ్ఞానము కంటె అతిరిక్తమగు వస్తువు ఏదియును లేదు. శ్రీమహావిష్ణువు జ్ఞానస్వరూపుడు. అతడే పరమపదము.

తత్ కుర్యాద్యేన విష్ణుః స్యాత్సత్యం జ్ఞానమనంతకమ్ ।
పఠేద్భువనకోశం హి యః సోఽవాప్తసుఖాత్మభాక్ ॥41॥

జ్యోతిః శాస్త్రాదివిద్యాశ్చ శుభాఽశుభాధిపో హరిః ॥42॥

ఏ చిత్తశుద్ధి ద్వారా సత్య, జ్ఞాన, అనంత స్వరూపుడయిన విష్ణువు తెలియబడుచున్నాడో, అటువంటి విశుద్ధ జ్ఞానమును పొందాలి. ఈ భువనకోశమును పఠించువాడు పరమాత్మపదమును పొందుచున్నాడు. జ్యోతిశ్శాస్త్రాది విద్యలకు శుభాశుభములకును శ్రీమహావిష్ణువే అధిపతి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే భువనకోశవర్ణనం నామ వింశత్యధికశతతమోఽధ్యాయః ॥120॥

అగ్నిమహాపురాణంలో భువన కోశవర్ణనమనే నూట ఇరువదవ అధ్యాయం సమాప్తం.

ఏకవింశత్యధికశతతమోऽధ్యాయః - నూట ఇరవై ఒకటవ అధ్యాయం

జ్యోతిశ్శాస్త్రకథనమ్ - జ్యోతిశ్శాస్త్రకథనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

జ్యోతిశ్శాస్త్రం ప్రవక్ష్యామి శుభాశుభవివేకదమ్ ।
చాతుర్లక్షస్య సారం యత్తద్జ్ఞాత్వా సర్వవిద్భవేత్ ॥1॥

శుభాశుభ వివేకజ్ఞానాన్ని తెలియ చేసేది, మానవుని సర్వజ్ఞునిగ తీర్చిదిద్దేది, నాలుగు లక్షల శ్లోకసారభూతము అయిన ఈ జ్యోతిశ్శాస్త్ర సారాంశాన్ని సంక్షిప్తంగా చెబుతాను.

షట్కాష్టకే వివాహో న చ ద్విర్ద్వాదశే స్త్రియాః ।
న త్రికోణే హ్యథ ప్రీతిః శేషే చ సమసప్తకే ॥2॥

ద్విద్వాదశే త్రికోణే చ మైత్రీ క్షేత్రపయోర్యది ।
భవేదేకాధిపత్యం చ తారాప్రీతిరథాపి వా ॥3॥

తథాऽపి కార్యః సంయోగో న తు షట్కాష్టకే పునః ।

కన్యయొక్క జన్మరాశి నుండి వరుని రాశి సంఖ్య ఆరు - ఎనిమిది గాని, తొమ్మిది - అయిదు గాని, రెండు - పంద్రెండు గాని, అయినచో వారి వివాహము శుభప్రదము కాదు. మిగిలిన పది-నాలుగు, పదకొండు - మూడు, సమసప్తకము అయినచో శుభప్రదము. వధూవరుల రాశ్యధిపతులు పరస్పరమిత్రులయినా రెండు రాశుల అధిపతి ఒక్కడే అయినా, ఇరువురి జన్మనక్షత్రములకు మైత్రి వున్నా, పంచమ - నవమ, ద్విర్ద్వాదశ దోషములు చూడకనే వివాహము చేయవచ్చును. షష్టాష్టకమున్నప్పుడు మాత్రము ఎన్నడూ వివాహము చేయరాదు.

జీవే భృగౌ చాస్తమితే మ్రియతే చ పుమాన్స్త్రియాః ॥4॥

గురుక్షేత్రగతే సూర్యే సూర్యక్షేత్రగతే గురౌ ।
వివాహం న ప్రశంసంతి కన్యా వైధవ్యకృద్భవేత్ ॥5॥

గురు, శుక్రులు అస్తంగతులై వుండగా వివాహము చేసిన వరుడు మరణించును. గురు క్షేత్రమున సూర్యుడు, సూర్యక్షేత్రమున గురువు వున్నచో వివాహము మంచిది కాదు. కన్యకు వైధవ్యము కలుగును.

అతిచారే త్రిపక్షం స్యాద్వక్రే మాసచతుష్టయమ్ ।
వ్రతోద్వాహౌ న కుర్వీత గురోర్వక్రా(ర్వాక్యా)తిచారయోః ॥6॥

బృహస్పతి వక్రమయినా, అతిచారవంతుడయినా వివాహోపనయములు చేయరాదు. తప్పనిసరి అయినప్పుడు అతిచార సమయమున పక్షత్రయమును, వక్రమైనపుడు నాలుగు మాసములను విడిచి ఉపనయనాది వ్రతములు చేయాలి.

చైత్రే పౌషే న రిక్తాసు హరౌ సుప్తే కుజే రవౌ ।
చంద్రక్షయే చాశుభం స్యాత్సంధ్యాకాలః శుభావహః ॥7॥

చైత్ర-పుష్య మాసములలోను, రిక్తతిథులలోను, శ్రీమహావిష్ణువు నిదురించునప్పుడు, మంగళ - రవి వారములలోను, చంద్రుడు క్షీణించివున్నప్పుడు వివాహము శుభకరము కాదు. సంధ్యాకాలము శుభము.

రోహిణీ చోత్తరా మూలం స్వాతీ హస్తోఽథ రేవతీ ।
తులే చ మిథునే శస్తో వివాహః పరికీర్తితః ॥8॥

రోహిణి, ఉత్తరాత్రయ, మూల, స్వాతీ, హస్త, రేవతి నక్షత్రములందు, తుల తప్ప మిగిలిన ద్విస్వభావ రాశులందు, స్థిరరాశులందు చేయు వివాహము శుభప్రదము.

వివాహే కర్ణవేధే చ వ్రతే పుంసవనే తథా ।
ప్రాశనే చాద్యచూడాయాం విద్ధర్క్షం చ విసర్జయేత్ ॥9॥

వివాహ - కర్ణవేధ - ఉపనయన - పుంసవనసంస్కారములందు, అన్నప్రాశన - చూడాకర్మలందు విద్ధ నక్షత్రమును పరిత్యజించాలి.

శ్రవణే మూలపుష్యే చ సూర్యమంగలజీవకే ।
కుంభే సింహే చ మిథునే కర్మ పుంసవనం స్మృతమ్ ॥10॥

శ్రవణ - మూల - పుష్యమినక్షత్రములందు, రవి - మంగళ - బృహస్పతివారములందు, సింహ-కుంభ - మిథునలగ్నములందు పుంసవనసంస్కారం చేయాలి.

హస్తే మూలే మృగే పౌష్ణే బుధే శుక్రే చ నిష్కృతిః ।
అర్కేందుజీవభృగుజే మూలే తాంబూలభక్షణమ్ ॥11॥

హస్త - మూల - మృగశిర - రేవతీ నక్షత్రములందు, బుధ - శుక్ర వారములందు పిల్లలను ఇల్లు కదుపుట మంచిది. తొలిసారి తాంబూలభక్షణము చేయుటకు రవి-సోమ-గురు - శుక్రవారములు, మూల నక్షత్రము ఉత్తమమయినవి.

అన్నస్య ప్రాశనం శుక్రే జీవే మృగే చ మీనకే ।
హస్తాది పంచకే పుష్యే కృత్తిమాది త్రయే తథా ॥12॥

శుక్ర-గురువారములందు, మకర - మీన లగ్నములందు, హస్తాది నక్షత్రపంచకమునందు, పుష్యమి నందు, కృత్తికాదినక్షత్రత్రయమునందు అన్నప్రాశనము చేయాలి.

అశ్విన్యామథ రేవత్యాం నవాన్నఫలభక్షణమ్ ।
పుష్యో హస్తస్తథా జ్యేష్ఠా రోహిణీ శ్రవణాశ్వినౌ ॥13॥

అశ్వినీ - రేవతీ - పుష్య - జ్యేష్ఠా - హస్త - రోహిణీ - శ్రవణనక్షత్రములందు నూతనాన్నఫలభక్షణము శ్రేష్ఠము.

స్వాతిసౌమ్యే చ భైషజ్యం కుర్యాదన్యత్ర వర్జయేత్ ।
పూర్వాత్రయం మఘా యామ్యం పావనం శ్రవణత్రయమ్ ॥14॥

స్వాతీ - మృగశిరానక్షత్రములందు ఔషధసేవనము చేయవలెను. పూర్వాత్రయము (పూర్వఫల్గుణి, పూర్వాభాద్రపదం, పూర్వాషాఢ) నందు ఔషధసేవనము పరిహరించాలి.

భౌమాదిత్య శనేర్వారే స్నాతవ్యం రోగముక్తితః ।

మఘా - భరణి - స్వాతి - శ్రవణ - ధనిష్ఠ - శతభిషలందు, రవి - శని - మంగళవారములందు రోగవిముక్తుడు స్నానం చేయాలి.

పార్థివే చాష్ట హ్రీంకారం మధ్యే నామ చ దిక్షు చ ॥15॥

హ్రీం పుటం పార్థివే దిక్షు హ్రీం విదిక్షు లిఖేద్వసూన్ ।
గోరోచనాకుంకుమేన భూర్జే వస్త్రే గలే ధృతమ్ ॥16॥

శత్రవో వశ్యమాయాంతి మంత్రేణానేన నిశ్చితమ్ ।

మట్టితో చేసిన చతురస్రపట్టము మీద ఎనిమిది దిక్కులందు ఎనిమిది 'హ్రీం'లు రాసి, మధ్య తన పేరు వ్రాయాలి. లేదా మట్టితో చేసిన పట్టముపై గాని, భూర్జపత్రముపై గాని ఎనిమిది దిక్కులందును 'హ్రీం' రాసి, దాని మధ్యన తన పేరును గోరోచనాకుంకుమలతో రాయవలెను. ఇట్టి యంత్రమును వస్త్రమున చుట్టి కంఠము నందు ధరించినచో తప్పక శత్రువులు వశమవుతారు.

శ్రీం హ్రీం సంపుటం నామ శ్రీం హ్రీం (చ) పత్రాష్టకే క్రమాత్ ॥17॥

గోరోచనాకుంకుమేన భూర్జేఽథ సుభగావృతే ।
గోమధ్యవాగమః పత్రే హరిద్రాయా రసేన చ ॥18॥

శిలాపట్టేఽరీన్ స్తంభయతి భూమావధోముఖీ కృతమ్ ।

ఈ విధంగానే 'శ్రీం', 'హ్రీం' లతో సంపుటితమయిన పేరును గోరోచనముతోను, కుంకుమతోను ఎనిమిది భూర్జపత్రములపై రాసి భూమిలో పాతిపెట్టినచో విదేశములకు వెళ్ళిన వ్యక్తి శీఘ్రముగ తిరిగివచ్చును. ఆ యంత్రమునే పసుపురసముతో శిలాపట్టముపై రాసి, క్రిందికి ముఖముండునట్లు భూమిలో వుంచినచో శత్రుస్థంభనమగును.

ఓం హూం సః సంపుటం నామ ఓం హూం సః పత్రాష్టకే క్రమాత్ ॥19॥

గోరోచనా కుంకుమేన భూర్జే మృత్యునివారణమ్ ।
ఏకపంచనవ ప్రీత్యై ద్విషడ్ ద్వాదశ యోగకాః ॥20॥

త్రిసప్తైకాదశే లాభో వేదాష్టద్వాదశే రిపుః ।

'ఓం', 'హూం', 'సః' మంత్రములతో సంపుటితమైన పేరును గోరోచనాకుంకుమలతో ఎనిమిది భూర్జ పత్రములపై రాసి వుంచినచో మృత్యునివారణ కలుగును. ఈ మంత్రమును ఒకమారు, ఏడు మార్లు, తొమ్మిది

మార్లు రాసినచో పరస్పరప్రేమ కలుగును. రెండు మార్లు, ఆరు మార్లు లేదా పండ్రెండు మార్లు రాసినచో విడిపోయిన వారు కలుసుకుందురు. మూడు, ఏడు, లేదా పదకొండుసారులు రాసినచో లాభము కలుగును. నాలుగు, ఎనిమిది, పండ్రెండుసార్లు రాసినచో పరస్పరశత్రుత్వము కలుగును.

తనుర్ధనం చ సహజః సుహృత్సుతౌ రిపుస్తథా ॥21॥

జాయానిధనధర్మౌ చ కర్మాఽఽయవ్యయకం క్రమాత్ ।
స్ఫుటం మేషాదిలగ్నేషు నవతారాబలం వదేత్ ॥22॥

జన్మ సంపద్విపత్క్షేమం ప్రత్యరిః సాధకః క్రమాత్ ।
నిధనం మిత్రపరమమిత్రం తారాబలం విదుః ॥23॥

మేషాది లగ్నములవలన తను - ధన - సహజ - సుహృత్ - సుత - రిపు - జాయా - నిధన - ధర్మ - కర్మ - ఆయ - వ్యయభావములు ఏర్పడును. ఇపుడు నవతారాబలము చెప్పబడును. జన్మ - సంపత్ - విపత్ - క్షేమ - ప్రత్యరి - సాధక - మైత్ర - అతిమైత్రములు అని తారాబలాలు తొమ్మిది విధాలు.

వారే జ్ఞగురుశుక్రాణాం సూర్యాచంద్రమసో స్తథా ।
మాఘాదిమాసషట్కే తు క్షౌరమాద్యం ప్రశస్యతే ॥24॥

కర్ణవేధో బుధే జీవే పుష్యే శ్రవణచిత్రయోః ।
పంచమేఽబ్దే చాధ్యయనం షష్ఠీప్రతిపదం త్యజేత్ ॥25॥

రిక్తాం పంచదశీం భౌమం ప్రార్చ్య వాణీం హరిం శ్రియమ్ ।
మాఘాదిమాసషట్కే తు మేఖలాబంధనం శుభమ్ ॥26॥

బుధ - గురు - శుక్ర - రవి - సోమవారములందు, మాఘాది మాసషట్కమునందు బాలకునికి ప్రథమ క్షౌరకర్మ చేయుట మంచిది. కర్ణవేధ సంస్కారానికి బుధ - గురు వారములు, పుష్య - శ్రవణ - చిత్రా నక్షత్రములు మంచివి. ఐదవ సంవత్సరము నందు ప్రతిపత్తు - షష్ఠీ - రిక్త తిథి - పూర్ణిమలను, మంగళవారమును విడచి ఇతర తిథివారములందు విష్ణువును, లక్ష్మిని పూజించి అక్షరారంభం చేయాలి. మాఘము నుండి ఆరు మాసముల వరకు మేఖలాబంధన (మొలత్రాడు కట్టుట) సంస్కారమునకు శుభకరము.

చూడాకరణమాద్యం చ శ్రవణాదౌ న శస్యతే ।
అస్తం యాతే గురౌ శుక్రే క్షీణే చ శశలాంఛనే ॥27॥

ఉపనీతస్య విప్రస్య మృత్యుం జాడ్యం వినిర్దిశేత్ ।
క్షౌరర్క్షే శుభవారే చ సమావర్తనమిష్యతే ॥28॥

శ్రవణాది ఆరు మాసములు చూడాకరణాది సంస్కారములకు మంచివి కావు. గురు-శుక్రులు అస్తంగతులైనపుడు, చంద్రుడు క్షీణుడైనపుడు ఉపనయనసంస్కారము చేసినచో బాలుడు జడబుద్ధి అగును. లేదా మరణించును. క్షౌరమునకు చెప్పిన నక్షత్రములందు, శుభగ్రహవారములందు సమావర్తనసంస్కారము చేయుట మంచిది.

శుభక్షేత్రే విలగ్నేషు శుభయుక్తేక్షితేషు చ ।
అశ్వినీమఘాచిత్రాసు స్వాతీయామ్యోత్తరాసు చ ॥29॥

పునర్వసౌ చ పుష్యే చ ధనుర్వేదః ప్రశస్యతే ।

లగ్నము శుభగ్రహరాశి అయినా, శుభగ్రహము లగ్నమునందున్నా, లేదా లగ్నమును చూచుచున్ననూ అశ్వినీ - మఘా - స్వాతీ - భరణీ - ఉత్తరాత్రయ - పునర్వసు - పుష్యనక్షత్రములందునూ ధనుర్వేదమును ప్రారంభించాలి.

భరణ్యార్ద్రా మఘాఽశ్లేషా వహ్నిభగర్క్షయోస్తథా ॥30॥

జిజీవిషుర్న కుర్వీత వస్త్రప్రావరణం నరః ।
గురౌ శుక్రే బుధే వస్త్రం వివాహాదౌ న భాదికమ్ ॥31॥

భరణి - ఆర్ద్ర - మఘ - ఆశ్లేష - కృత్తిక - పుబ్బ నక్షత్రములందు జీవింపగోరు వాడెవ్వడూ నూతన వస్త్రధారణము చేయరాదు. బుధ - గురు - శుక్ర వారములందు వస్త్రధారణము చేయవలెను. వివాహాది మంగళ కార్యములందు వస్త్రధారణ విషయమున నక్షత్రాది విచారము చేయపనిలేదు.

రేవత్యశ్విధనిష్ఠాసు హస్తాదిషు చ పంచసు ।
శంఖవిద్రుమరత్నానాం పరిధానం ప్రశస్యతే ॥32॥

రేవతి - అశ్వినీ - ధనిష్ఠా నక్షత్రములందు, హస్తాది నక్షత్రపంచకమునందు శంఖ - విద్రుమ - రత్నములను ధరించాలి.

యామ్యసార్పధనిష్ఠాసు త్రిషు పూర్వేషు వారుణే (చానలే) ।
క్రీతం హానికరం ద్రవ్యం విక్రీతం హానికృద్భవేత్ ॥33॥

భరణీ - ఆశ్లేషా - ధనిష్ఠా - పూర్వాత్రయ - కృత్తికా నక్షత్రములందు వస్తువులను కొన్నను, అమ్మినను హాని కలుగును.

అశ్వినీస్వాతిచిత్రాసు రేవత్యాం వారుణే హరౌ ।
క్రీతం లాభకరం ద్రవ్యం విక్రీతం హానికృద్భవేత్ ॥34॥

అశ్విని - స్వాతి - చిత్రా - రేవతీ - శతభిషా - శ్రవణ నక్షత్రములందు (వస్తువులను) కొనుట లాభదాయకము, అమ్మట అశుభకరము.

భరణీ త్రీణి పూర్వాణి ఆర్ద్రాఽశ్లేషామఘానిలాః ।
వహ్నిజ్యేష్ఠావిశాఖాసు స్వామినో నోపతిష్ఠతి ॥35॥

ద్రవ్యం దత్తం ప్రయుక్తం వా యత్ర నిక్షిప్యతే ధనమ్ ।

భరణీ-పూర్వాత్రయ-ఆర్ద్రా-ఆశ్లేషా-మఘా-స్వాతీ-కృత్తికా-విశాఖా నక్షత్రములందు స్వామి సేవా ప్రారంభము చేయరాదు. ఈ నక్షత్రములందు ఇతరులకు ద్రవ్యమిచ్చుట గాని, తాకట్టుపెట్టుట గాని చేయరాదు.

ఉత్తరాశ్రవణే శాక్రే కుర్యాద్రాజాభిషేచనమ్ ॥36॥

చైత్రం జ్యేష్ఠం తథా భాద్రమాశ్వినం పౌషమేవ చ ।
మాఘం చైవ పరిత్యజ్య శేషమాసే గృహం శుభమ్ ॥37॥

ఉత్తరాత్రయ - శ్రవణ - జ్యేష్ఠా నక్షత్రములందు రాజ్యాభిషేకము చేయవలెను. చైత్ర-జ్యేష్ఠ - భాద్రపద - అశ్విని - పౌష - మాఘ మాసములు తప్ప ఇతరమాసములు గృహారంభమునకు మంచివి.

అశ్వినీ రోహిణీ మూలముత్తరాత్రయమైందవమ్ ।
స్వాతీ హస్తోఽనురాధా చ గృహారంభే ప్రశస్యతే ॥38॥

ఆదిత్యభౌమవర్జం చ వాపీప్రాసాదకే తథా ।

అశ్వినీ - రోహిణీ - మూల - ఉత్తరాత్రయ - మృగశీర్ష - స్వాతి - హస్త - అనురాధా నక్షత్రములు, రవి - మంగళవారములు తప్ప ఇతర వారములు గృహ - తటాక - వాపీ - ప్రాసాదారంభములకు శుభప్రదములు.

సింహరాశిగతే జీవే గుర్వాదిత్యే మలిమ్లుచే ॥39॥
బాలే వృద్ధేఽస్తగే శుక్రే గృహకర్మ వివర్జయేత్ ।

గురుడు సింహరాశిలో వున్నప్పుడు, గుర్వాదిత్యము నందు (అనగా గురుడు సింహము నందు, సూర్యుడు ధనుర్మీనములందు వున్నపుడు), అధికమాసమునందు, శుక్రుడు బాలుడుగా గాని, వృద్ధుడుగా గాని, అస్తంగతుడుగా గాని వున్నపుడు గృహమునకు సంబంధించిన ఏ కార్యములు చేయరాదు.

అగ్నిదాహో భయం రోగో రాజపీడా ధనక్షతిః ॥40॥
సంగ్రహే తృణకాష్ఠానాం కృతే శ్రవణపంచకే ।

శ్రవణాది నక్షత్రపంచకము నందు తృణకాష్ఠసంచయము చేసిన అగ్నిదాహము, భయము, రోగము, రాజపీడ, ధననాశనము కలుగును.

గృహప్రవేశనం కుర్యాద్ధనిష్ఠోత్తరవారుణే ॥41॥

నౌకాయా ఘటనే ద్విత్రిపంచసప్తత్రయోదశీ ।
నృపదర్శే ధనిష్ఠాసు హస్తపౌష్ణాశ్వినీషు చ ॥42॥

ధనిష్ఠ - ఉత్తరాత్రయము - శతభిష ఈ నక్షత్రములందు గృహప్రవేశము చేయవలెను. ద్వితీయా - తృతీయా - పంచమీ - సప్తమీ - త్రయోదశీ తిథులు నౌకానిర్మాణమునకు మంచివి. ధనిష్ఠా - హస్త - రేవతీ - అశ్వినీ నక్షత్రములందు రాజదర్శనం చేయాలి.

పూర్వాత్రయం ధనిష్ఠాఽఽర్ద్రా వహ్నిః సౌమ్యవిశాఖయోః ।
ఆశ్లేషా చాశ్వినీ చైవ యాత్రాసిద్ధిస్తు సంపదా ॥43॥

పూర్వాత్రయ - ధనిష్ఠా - ఆర్ద్రా - కృత్తికా - మృగశీర్ష - విశాఖా - ఆశ్లేషా - అశ్వినీ నక్షత్రములందు చేయు యుద్ధయాత్ర సంపదను కలుగచేయును. సిద్ధిదాయకమగును.

త్రిషూత్తరేషు రోహిణ్యాం సినీవాలీ చతుర్దశీ ।
శ్రవణా చైవ హస్తా చ చిత్రా చైవాష్టమీ తథా ॥44॥

గోషు యాత్రాం న కుర్వీత ప్రవేశం నైవ కారయేత్ ।

అష్టమి – అమావాస్యా – చతుర్దశులందు, ఉత్తరాత్రయమునందు రోహిణీ – శ్రవణ – హస్త – చిత్ర నక్షత్రములందు పశువులను గోశాల నుండి అమ్ముటకు వెలుపలికి తీసుకొని రాకూడదు. కొన్నవాటిని లోనికి తోలుకొనిపోరాదు.

అనిలోత్తరరోహిణ్యాం మృగమూలపునర్వసౌ ॥45॥
పుష్యశ్రవణహస్తేషు కృషికర్మసమాచరేత్ ।

స్వాతి – ఉత్తరాత్రయ – రోహిణీ – మృగశీర్ష – మూల – పునర్వసు – పుష్య – హస్త – శ్రవణ నక్షత్రములందు సాధారణ వ్యవసాయారంభం చేయాలి.

పునర్వసూత్తరాస్వాతీభాగమూలేంద్రవారుణే ॥46॥

గురోః శుక్రస్య వారే వా వారే చ సోమభాస్వతోః ।
వృషలగ్నే చ కర్తవ్యం కన్యాయాం మిథునే తథా ।
ద్విపంచదశమీ సప్త తృతీయా చ త్రయోదశీ ॥47॥

పునర్వసు – ఉత్తరాత్రయ – స్వాతి – పుబ్బ – మూల – జ్యేష్ఠా – శతభిష నక్షత్రములందు, రవి – సోమ – గురు – శుక్ర వారములందు, వృషభ – మిథున – కన్యా లగ్నములందు, ద్వితీయా – పంచమీ – దశమీ – సప్తమీ – తృతీయా – త్రయోదశులందు దున్నుట మొదలగు వ్యవసాయపు పనులు చేయాలి.

రేవతీ రోహిణీంద్రాగ్నిహస్తమైత్రోత్తరేషు చ ॥48॥

మందారవర్జం బీజాని వాపయేత్సంపదర్థ్యపి ।
రేవతీ హస్తమూలేషు శ్రవణే భగమైత్రయోః ॥49॥

పితృదైవే తథా సౌమ్యే ధాన్యచ్ఛేదం మృగోదయే ।

రేవతీ – రోహిణీ – జ్యేష్ఠా – కృత్తికా – హస్త – అనూరాధా – ఉత్తరాత్రయములందు, శని – మంగళవారములు తప్ప ఇతర వారములందు విత్తనములు చల్లినచో సకలసంపదలు లభించును. సస్యచ్ఛేదము (పంట కోత)నకు రేవతీ – హస్త – మూల – శ్రవణ – పూర్వ ఫల్గునీ – మఘా – మృగశీర్ష నక్షత్రములు, మకర లగ్నము మంచివి.

హస్తచిత్రాదితిస్వాతీ రేవత్యాం శ్రవణత్రయే ॥50॥

స్థిరే లగ్నే గురోర్వారేఽథ వా భార్గవసౌమ్యయోః ।
యామ్యాదితిమఘాజ్యేష్ఠాసూత్తరేషు ప్రవేశయేత్ ॥51॥

హస్త – చిత్ర – పునర్వసు – స్వాతీ – రేవతీ – శ్రవణాది త్రయములందు ధాన్యము తీసి, స్థిరలగ్నము నందు, బుధ – గురు – శుక్రవారములందు, భరణీ – పునర్వసు – మఘా – జ్యేష్ఠా – ఉత్తరాత్రయమునందు ధాన్యమును గోతాములలో నింపాలి.

ఓం ధనదాయ సర్వధనేశాయ దేహి మే ధనం స్వాహా ।
ఓం నవే హర్షే ఇలాదేవి లోకసంవర్ధిని కామరూపిణి దేహి మే ధనం స్వాహా ॥52॥

పత్రస్థం లిఖితం ధాన్యరాశిస్థం ధాన్యవర్ధనమ్ ।
త్రిపూర్వాసు విశిఖాయాం ధనిష్ఠావారుణేఽపి చ ॥53॥

ఏతేషు షట్సు విజ్ఞేయం ధాన్యనిష్క్రమణం బుధైః ।

"ఓం ధనదాయ సర్వధనేశాయ దేహి మే ధనం స్వాహా", "ఓం నవే వర్షే ఇలాదేవి లోకసంవర్ధిని కామ రూపిణి దేహి ధనం స్వాహా" అను మంత్రమును పత్రముపై రాసి ధాన్యరాశిపై వుంచినచో ధాన్యాభివృద్ధి కలుగును. పూర్వాత్రయ – విశాఖా – ధనిష్ఠా – శతభిష అను ఈ ఆరు నక్షత్రము లందు ధాన్యమును బయటకు తీయవలెను.

దేవతారామవాప్యాది ప్రతిష్ఠోదఙ్ముఖే రవౌ ॥54॥

మిథునస్థే రవౌ దర్శాద్యది స్యాద్ద్వాదశీ తిథిః ।
సదా తత్రైవ కర్తవ్యం శయనం చక్రపాణినః ॥55॥

సింహతౌలిగతే చార్కే దర్శాద్యద్ద్వాదశీద్వయమ్ ।
ఆదావింద్రసముత్థానం ప్రబోధశ్చ హరేః క్రమాత్ ॥56॥

సూర్యుడు ఉత్తరాయణము నందున్నప్పుడు దేవతా – ఆరామ – తటాక – వాపీ (బావి) మొదలగు వాని ప్రతిష్ఠ చేయాలి. సూర్యుడు మిథునరాశిలో నున్నప్పుడు, అమావాస్య తరువాత వచ్చు ద్వాదశులలో వరుసగ శ్రీ మహావిష్ణు పరివర్తనోత్సవము, జాగరణోత్సవములు జరుపాలి.

తథా కన్యాగతే భానౌ దుర్గోత్థానే తథాఽష్టమీ ।
త్రిపాదేషు చ ఋక్షేషు యదా భద్రా తిథిర్భవేత్ ॥57॥

భౌమాదిత్యశనైశ్చారీ విజ్ఞేయం తత్త్రిపుష్కరమ్ ।
సర్వకర్మణ్యుపాదేయా విశుద్ధిశ్చంద్రతారయోః ॥58॥

సూర్యుడు కన్యారాశిలో వుండగా, అమావాస్యానంతరము వచ్చు అష్టమినాడు దుర్గాజాగరణము, త్రిపాద నక్షత్రములందు భద్రా – ద్వితీయా – సప్తమీ – ద్వాదశులు వచ్చినపుడు రవి – శని – మంగళవారములయినచో అది త్రిపుష్కరయోగము. ప్రతికార్యమునకు చంద్ర, తారాబలము చూడాలి.

జన్మాశ్రితస్త్రిషష్ఠశ్చ సప్తమీ దశమస్తథా ।
ఏకాదశః శశీ యేషాం తేషామేవ శుభం వదేత్ ॥59॥

చంద్రుడు జన్మరాశియందు గాని, తృతీయ - షష్ఠ - సప్తమ - దశమ - ఏకాదశస్థానములందు గాని వున్నచో శుభుడు.

శుక్లపక్షే ద్వితీయశ్చ పంచమో నవమః శుభః ।
మిత్రాతిమిత్రసాధకసంపత్ క్షేమాదితారకాః ॥60॥

శుక్లపక్షమునందు ద్వితీయ - పంచమ - నవమ తిథులందున్న చంద్రుడు శుభుడు. మిత్ర - అతిమిత్ర - సాధక - సంపత్ - క్షేమాది తారలు శుభకరములు.

జన్మనా మృత్యుమాప్నోతి విపదా ధనసంక్షయమ్ ।
ప్రత్యరౌ మరణం విద్యాన్నిధనే యాతి పంచతామ్ ॥61॥

జన్మతార యందు మృత్యువు, విపత్తారయందు ధననాశము, ప్రత్యరి - మృత్యు తారల యందు మరణము కలుగును.

కృష్ణాష్టమీ దినాదూర్ధ్వం యావచ్ఛుక్లాష్టమీ దినమ్ ।
తావత్కాలం శశీ క్షీణః పూర్ణస్తత్రోపరి స్మృతః ॥62॥

వృషే చ మిథునే భానౌ జీవే చంద్రేంద్రదైవతే ।
పౌర్ణమాసీగురోర్వారే మహాజ్యేష్ఠీ ప్రకీర్తితా ॥63॥

ఐంద్రే గురుః శశీ చైవ ప్రాజాపత్యే రవిస్తథా ।
పూర్ణిమా జ్యేష్ఠమాసస్య మహాజ్యైష్ఠీ ప్రకీర్తితా ॥64॥

కృష్ణపక్ష అష్టమి మొదలు శుక్లపక్ష అష్టమి వరకును క్షీణచంద్రుడు, తరువాత పూర్ణచంద్రుడు, సూర్యుడు వృషభ - మిథున రాశులందుండి, గురుడు, మృగశిరా లేదా జేష్ఠా నక్షత్రమునందు ఉండి, గురువారము, పూర్ణిమా తిథియు అయినచో అది మహాజ్యేష్ఠ అనబడును. జ్యేష్ఠలో గురుచంద్రులు, రోహిణిలో సూర్యుడు వుండగా జ్యేష్ఠమాస పూర్ణిమ అయినచో ఆ పూర్ణిమ మహాజ్యేష్ఠ అవుతుంది.

స్వాత్యంతరే యంత్రనిష్ఠే శుక్రస్యోత్థాపయేద్ధ్వజమ్ ।
హ్యృక్షపాదే చాశ్విన్యాం సప్తాహాంతే విసర్జయేత్ ॥65॥

స్వాతి రాకుండగనే యంత్రముపై ఇంద్రుని పూజ చేసి, ఇంద్రధ్వజారోహణము చేయవలెను. శ్రవణము నందుగాని, అశ్వినియందు గాని, వారాంతకమునందు గాని (ఇంద్రధ్వజ) విసర్జన చేయాలి.

సర్వం హేమసమం దానం సర్వే బ్రహ్మసమా ద్విజాః ।
సర్వం గంగాసమం తోయం రాహుగ్రస్తే దివాకరే ॥66॥

సూర్యుడు రాహుగ్రస్తుడైన సమయమున చేసిన సకలదానము సువర్ణదానములే. బ్రాహ్మణులందరు బ్రహ్మ సదృశులు. సకలజలములు గంగాజలసమానములు.

ధ్వాంక్షీ మహోదరీ ఘోరా మందా మందాకినీ తిలా ।
రాక్షసీ చ క్రమేణార్కాత్సంక్రాంతిర్నామభిః స్మృతా ॥67॥

రవివారము నుండి శనివారము వరకు జరుగు రవి సంక్రాంతులకు వరుసగా ధ్వాంక్షీ - మహోదరీ - మందా - ఘోర - మందాకినీ- తిలా - రాక్షసీ అని పేర్లు.

బాలవే కౌలవే నాగే తైతిలే కరణే యది ।
ఉత్తిష్ఠన్ సంక్రమత్యర్కస్తదా లోకః సుఖీ భవేత్ ॥68॥

గరే బవే వణిగ్విష్టౌ కింస్తుఘ్నే శకునౌ వ్రజేత్ ।
రాజ్ఞో దోషేణ లోకోఽయం పీడ్యతే సంపదా సమమ్ ॥69॥

సూర్యసంక్రమణము కౌలవ - శకుని - కింస్తుఘ్న కరణములందయినచో ప్రజలు సుఖవంతులగుదురు. గర-బవ-వణిక్ - విష్టి - బాలవకరణములందైనచో ప్రజలు రాజదోషములచే పీడితులై, సంపదను మాత్రము కలిగివుందురు.

చతుష్పాద్విష్టివాణిజ్యే శయితః సంక్రమేద్రవిః ।
దుర్భిక్షం రాజసంగ్రామో దంపత్యోః సంశయో భవేత్ ॥70॥

చతుష్పాత్ - విష్టి - వాణిజ్యకరణములందైనచో దేశమునందు దుర్భిక్షము, రాజయుద్ధములు కలుగును. భార్యాభర్తల నడుమ సంశయము లేర్పడును.

ఆధానే జన్మనక్షత్రే వ్యాధౌ క్లేశాధికం భవేత్ ।
కృత్తికాయాం నవదినం త్రిరాత్రం రోహిణీషు చ ॥
మృగశిరం పంచరాత్రమార్ద్రాసు ప్రాణనాశనమ్ ॥71॥

రోగప్రారంభము జన్మనక్షత్రమునందు గాని, ఆధానమునందు (జన్మనక్షత్రము నుండి పందొమ్మిదవ నక్షత్రము నందు) గాని అయినచో అధిక క్లేశదాయకము. కృత్తికా నక్షత్రమునందైనచో తొమ్మిది దినముల వరకు రోహిణి యందైనచో మూడు రాత్రుల వరకు, మృగశిర యందైనచో అయిదు రాత్రుల వరకు రోగము వుండును. ఆర్ద్ర యందైనచో ప్రాణనాశనము.

పునర్వసౌ చ పుష్యే చ సప్తరాత్రం విధీయతే ।
నవరాత్రం తథాఽశ్లేషా శ్మశానాంతం మఘాసు చ ॥72॥

పునర్వసు - పుష్య నక్షత్రములందైనచో ఏడు రాత్రులు, ఆశ్లేషయందైన తొమ్మిది రాత్రులు రోగముండును. మఖయందైన ప్రాణనాశనము.

ద్వౌ మాసౌ పూర్వఫాల్గున్యాముత్తరాసు త్రిపంచకమ్ ।
హస్తే తు దృశ్యతే చిత్రాస్వర్ధమాసం తు పీడనమ్ ॥73॥

మాసద్వయం తథా స్వాతి విశాఖా వింశతిర్దినమ్ ।
మైత్రే చైవ దశాహాని జ్యేష్ఠాస్వేవార్ధమాసకమ్ ॥74॥

పూర్వఫల్గుణి యందు వచ్చిన రోగము తొమ్మిది మాసములు, ఉత్తరఫల్గుణి యందు వచ్చినది మూడు దినములు, చిత్త యందు వచ్చినది పదిహేను దినములు, స్వాతిరోగము ఒక మాసము, విశాఖ యందు ఇరువది దినములు, అనురాధా రోగము పది దివసములు, జ్యేష్ఠారోగము పదునైదు దినములు వుండును.

మూలే న జాయతే మోక్షః పూర్వాషాఢా త్రిపంచకమ్ ।
ఉత్తరా దినవింశత్యా ద్వౌ మాసౌ శ్రవణేన చ ॥75॥

ధనిష్ఠా చార్ధమాసం చ వారుణే చ దశాహకమ్ ।
న చ భాద్రపదే మోక్ష ఉత్తరాసు త్రిపంచకమ్ ॥76॥

మూలానక్షత్రమున ఆరంభమైన రోగము విడువదు. పూర్వాషాఢారోగము ఐదు దినములు, ఉత్తరాషాఢారోగము ఇరువది దినములు, శ్రవణ రోగము రెండు మాసములు, ధనిష్ఠా రోగము పదునైదు దినములు, శతభిష రోగము పది దినములు వుండును. పూర్వాభాద్ర రోగము విడువదు. ఉత్తరాభాద్రా రోగము ఎనిమిది లేదా పదిహేను రోజులు వుండును.

రేవతీ దశరాత్రం చ అహోరాత్రం తథాఽశ్వినీ ।
భరణ్యాం ప్రాణహానిః స్యాద్గాయత్రీ హోమతః శుభమ్ ॥77॥

పంచధాన్యతిలాజ్యాద్యైర్ధేనుదానం ద్విజే శమమ్ ।

రేవతీ రోగము పది రాత్రులు, అశ్వినీ రోగము ఒక రాత్రి ఒక పగలు మాత్రము వుండును. భరణీ రోగము ప్రాణనాశనము. పంచ ధాన్యములు, తిలలు, ఘృతము మొదలగు హోమద్రవ్యములతో హోమము చేసినచో రోగము తొలగి శుభఫలప్రాప్తి కలుగును. పాలు ఇచ్చు గోవును బ్రాహ్మణులకు దానము చేసిన రోగశాంతి కలుగును.

దశా సూర్యస్య షష్టాబ్దా ఇందోః పంచదశైవ తు ॥78॥

అష్టౌ వర్షాణి భౌమస్య దశసప్త తథా బుధే ।
దశాబ్దాని దశా పంగోరూనవింశద్గురోర్దశా ।
రాహోర్ద్వాదశవర్షాణి భర్గావస్యైకవింశతిః ॥79॥

(అష్టోత్తరీదశాపద్ధతిలో) సూర్యదశ ఆరు సంవత్సరములు, చంద్రదశ పదునైదు సంవత్సరములు, కుజ దశ ఎనిమిది సంవత్సరములు, బుధ దశ పదునేడు సంవత్సరములు, శనిదశ పది సంవత్సరములు, బృహస్పతి దశ పందొమ్మిది, రాహుదశ పండ్రెండు, శుక్రదశ ఇరువదియొక్క సంవత్సరములు వుండును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే జ్యోతిశ్శాస్త్రకథనం నామ ఏకవింశత్యధికశతతమోఽధ్యాయః ॥121॥

అగ్నిమహాపురాణంలో జ్యోతిశ్శాస్త్ర కథనం అనే నూట ఇరువది యొకటవ అధ్యాయం సమాప్తం.

ద్వావింశత్యధికశతతమోऽధ్యాయః - నూట ఇరవై రెండవ అధ్యాయం

కాలగణనమ్ - కాలగణనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్ప సాగాడు.

కాలః సమాగణో వక్ష్యే గణితం కాలబుద్ధయే ।
కాలః సమాగణోऽర్కఘ్నో మాసైశ్చైత్రాదిభిర్యుతః ॥1॥

ద్విఘ్నో ద్విష్ఠః సవేదః స్యాత్పంచాంగాష్టయుతో గణః ।
త్రిష్ఠో మధ్యో వసుగణః పునర్వేదగణశ్చ సః ॥2॥

మహామునీ! ఇపుడు సంవత్సరసముదాయరూపమగు కాలమును గురించి చెబుతాను. కాలమును గురించి తెలుసుకొనుటకు గణితమును చెబుతాను.(బ్రహ్మాదికాలము నుండి గాని, సృష్ట్యారంభకాలము నుండి గాని, లేదా నిర్ణీతమైన శకప్రారంభము నుండి గాని) వర్ష సముదాయమును పండ్రెండుచే గుణించాలి. దానితో గడిచిన చైత్రాది మాసముల సంఖ్యను చేర్చాలి. దానిని రెండుచే గుణించి రెండు స్థానములందు వుంచుకొనాలి. ప్రథమస్థానముకు నాలుగు కలపాలి. ద్వితీయస్థానముకు ఎనిమిది వందల అరువది అయిదు (865) కలపవలెను. ఈ విధముగ ఏర్పడిన రెండు అంకములకు సుగుణములని పేరు. దానిని మూడు స్థానములందుంచ వలెను. వాటిలో మధ్యనున్న దానిని ఎనిమిదిచే గుణించి మరల నాలుగుచే గుణించాలి.

అష్టరంధ్రాగ్నిహీనః స్యాదధః సైకరసాష్టకైః ।
మధ్యో హీనః షష్టిహతో లబ్ధయుక్తస్తథోపరి ॥3॥

ఈ విధంగా మధ్యనున్న దానిని సంస్కారము చేసి గోమూత్రికాక్రమమున ఉంచబడిన మూడింటిని యథాస్థానముగ కూడవలెను. మొదటి దానిని ఊర్ధ్వమని, రెండవ స్థానముననున్న దానిని మధ్యమని, తృతీయ స్థానమున ఉన్నదానిని అధః అను పేర్లతో వ్యవహరించవలెను. అధోంకము నుండి 388, మధ్యాంకము నుండి 87 తీసి వేయాలి. తరువాత దానిని 60 చే విభజించి శేషమును వేరుగా వుంచుకొనాలి తరువాత లబ్ధమును తరువాతి అంకముతో కలిపి 60 తో భాగించాలి.

న్యూనః సప్తకృతో వారస్తదధస్తిథినాడయః ।
సగుణో ద్విగుణశ్చోర్ధ్వం త్రిభిరూనో గుణః పునః ॥4॥

అధః స్వరామసంయుక్తో రసార్కాష్టపలైర్యుతః ।
అష్టావింశచ్ఛేషపిండిస్తిథినాడ్యా అధః స్థితః ॥5॥

గుణస్త్రిసృభిరూనోऽర్ధం ద్వాభ్యాం చ గుణయేత్పునః ।
మధ్యే రుద్రగణః కార్యో హ్యధః సైకో నవాగ్నిభిః ॥6॥

ప్రథమ స్థానాంకమును ఏడుచే భాగించగా శేషించిన సంఖ్యను అనుసరించి రవ్యాదివారములు వచ్చును. మిగిలిన స్థానముల అంకములు తిథిధ్రువలగును. 'సగుణ'ము ను రెండుచే గుణించి, దాని నుండి మూడు తీసి వేసి, దాని క్రింద సగుణము రాసి దానికి 30 కలుపాలి. తరువాత 6, 12, 8 అంకములను మూడు స్థానములందును కలుపాలి. మరల 60 చే భాగించి ప్రథమస్థానమును 28 చే భాగించి శేషమును వ్రాయాలి. దాని క్రింద పూర్వానీత తిథిధ్రువను వ్రాయవలెను. అన్నింటిని కలుపగా ధ్రువ ఏర్పడును. మరల ఆ సగుణమునే చేయాలి. దానిలో మూడు తీసివేసి రెండు చే గుణించాలి. మధ్యను పదకొండుచే గుణించి, క్రింద ఒకటి కలుపాలి. ద్వితీయ స్థానము నందు 39 చే భాగించి, లబ్ధమును ప్రథమస్థానమున తగ్గించాలి.

లబ్ధహీనో భవేన్మధ్యో ద్వావింశతివివర్జితః ।
షష్టిశేషే ఋణం జ్ఞేయం లబ్ధమూర్ధం (ర్ధ్వం) వినిక్షిపేత్ ॥7॥

సప్తవింశతిశేషస్తు ధ్రువో నక్షత్రయోగయోః ।

దానికే మధ్య అని పేరు. మధ్య యందు 22 తీసివేయవలెను. దానిని 60 చే భాగించగా వచ్చిన శేషము ఋణము అనబడును. లబ్ధిని ఊర్ధ్వమునందు అనగా నక్షత్రధ్రువయందు కలుపవలెను. 27 చే భాగించగా వచ్చు శేషము నక్షత్రయోగముల ధ్రువ అగును.

మాసి మాసి క్షిపేద్వారం ద్వాత్రింశద్ఘటికాస్తిథౌ ॥8॥

ద్వే పిండే ద్వే నక్షత్రే నాద్య ఏకాదశ హ్యృణే ।
వారస్థానే తిథిం దద్యాత్సప్తభిర్భాగమాహరేత్ ॥9॥

శేషవారాశ్చ సూర్యాద్యా ఘటికాసు చ పాతయేత్ ।
పిండికేషు తిథిం దద్యాద్ధరేచ్చైవ చతుర్దశ ॥10॥

(ఇప్పుడు తిథి నక్షత్రముల మాసికధ్రువ చెప్పబడుచున్నది). (2-32-00) ఇది తిథిధ్రువ. (2.11.00) ఇది నక్షత్రధ్రువ. ఈ ధ్రువమును ప్రతిమాసము నందును జోడించి, వారస్థానమున ఏడుచే భాగించి, శేషమును వారమునందు తిథియొక్క దండఫలముగా గ్రహించాలి. నక్షత్రము కొరకు 27 చే భాగించి, అశ్విని నుండి శేష సంఖ్యగల నక్షత్రముయొక్క దండాదిగా గ్రహించాలి.

ఋణం ధనం ధనమృణం క్రమాత్‌జ్ఞేయం చతుర్దశీ ।
ప్రథమే త్రయోదశే పంచ ద్వితీయద్వాదశే దశ ॥11॥

పంచదశ తృతీయే చ తథా చైకాదశే స్మృతమ్ ।
చతుర్థే దశమే చైవ భవేదేకోనవింశతిః ॥12॥

పంచమే నవమే చైవ ద్వావింశతిరుదాహృతాః ।
షష్ఠాష్టమే త్వఖండాః స్యుశ్చతుర్వింశతిరేవ చ ॥13॥

సప్తమే పంచ వింశః స్యాత్ఖండశః పిండకాద్భవేత్ ।

(పైన చెప్పిన విధంగా తిథ్యాదిమానము మధ్యమానముననుసరించి నిర్ణయించబడినది. దానిని స్పష్టము చేయుటకు ఈ క్రింది సంస్కారమును చెప్పబడుచున్నది) చతుర్దశ్యాది తిథులందు చెప్పిన ఘటికలను క్రమముగా ఋణ, ధనములుగా చేసికొనాలి. చతుర్దశి యందు శూన్యఘటిని, త్రయోదశీ – ప్రతిపత్తులందు ఐదు ఘటికలను క్రమముగా ఋణము గాను, ధనముగాను చేయాలి. ద్వాదశీ – ద్వితీయలందు పది ఘటికలు ఋణధనములుగా చేయాలి. తృతీయైకాదశులందు 15 ఘటికలు, చతుర్థీ – దశము లందు 19 ఘటికలు, పంచమీ – నవములందు 22 ఘటికలు, షష్ఠీ – అష్టములందు 24 ఘటికలు, సప్తమి యందు 25 ఘటికలు ధన–ఋణ సంస్కారము చేయాలి. ఈ అంశాత్మక ఫలమును చతుర్దశ్యాది తిథి నందు పిండము చేయాలి.

కర్కటాదౌ హరేద్రాశిమృతువేదత్రయైః క్రమాత్ ॥14॥

తులాదౌ ప్రాతిలోమ్యేన త్రయో వేదరసాః క్రమాత్ ।
మకరాదౌ దీయతే (ంతే) చ రసవేదత్రయః క్రమాత్ ।
మేషాదౌ ప్రాతిలోమ్యేన త్రయో వేదరసాః క్రమాత్ ।
ఖేషవః ఖయుగా మైత్రం మేషాదౌ వికలా ధనమ్ ॥16॥

కర్కటే ప్రాతిలోమ్యం స్యాదృణమేతత్తులాదికే ।
చతుర్గుణా తిథిర్జ్ఞేయా వికలాశ్చేహ సర్వదా ॥17॥

కర్కటకాది రాశిత్రయమునందు 6,4,3, తులాది రాశిత్రయమునందు 3,4,6, సంస్కారము చేయుటకై 'ఖండ' ఏర్పడును. మేషాది రాశిత్రయమునందు 50,40,12 లను ధనము చేయాలి. కర్కటకాది రాశిత్రయము నందు 12, 40, 50 లు ధనము చేయవలెను. తులాదిరాశిషట్కమునందు వీటితో ఋణసంస్కారము చేయవలెను. చతుర్గణితమగు తిథియందు వికలాత్మకఫలసంస్కారము చేయాలి.

హన్యాల్లిప్తా గతాగామిపిండసంఖ్యాఫలాంతరైః ।
షష్ట్యాల ఉప్తం ప్రథమోచ్చార్యే హానౌ దేయం ధనే ధనమ్ ॥18॥

'గత', 'ఏష్య' ఖండల అంతరముచే కలను గుణించాలి. 60చే భాగించాలి. లబ్ధము ప్రథమోచ్చారము నందు ఋణ ఫలమైనచో, దానిని ధనము చేయాలి. ధనమైనచో ధనముగనే వుంచాలి.

ద్వితీయోచ్చరితే వర్గే వైపరీత్యమితి స్థితిః ।
తిథిర్ద్విగుణితా కార్యా షడ్భాగపరివర్జితా ॥19॥

ద్వితీయోచ్చారిత వర్గమున్నపుడు విపరీతము చేయాలి. తిథిని రెట్టించి, దాని ఆరవభాగమును దాని నుంచి తీసివేయాలి.

రవికర్మవిపరీతా తిథినాడీ సమాయుతా ।
ఋణే శుద్ధే తు నాద్యః స్యుర్ఋణం శుధ్యేత నో యదా ॥20॥

సషష్టికం ప్రదేయం తత్షష్ట్యాధిక్యే చ తత్త్యజేత్ ।
నక్షత్రం తిథిమిశ్రం స్యాచ్చతుర్భిర్గుణితా తిథిః ॥21॥

తిథిస్త్రిభాగం సంయుక్తా ఋణేన చ తథాన్వితా ।
తిథిరత్ర చితా కార్యా తద్వేదాద్యోగశోధనమ్ ॥22॥

రవిచంద్రౌ సమౌ కృత్వా యోగో భవతి నిశ్చలః ।
ఏకోనా తిథిర్ద్విగుణా సప్తభిన్నాకృతిర్ద్విధా ॥23॥

తిథిశ్చ ద్విగుణైకోనా కృతాంగైః కరణం నిశి ।
కృష్ణచతుర్దశ్యంతే శకునిః పర్వణీహ చతుష్పదమ్ ।
ప్రథమే తిథ్యర్ధతో హి కింస్తుఘ్నం ప్రతిపన్ముఖే ॥24॥

సూర్యసంస్కారమునకు విపరీతముగ తిథిదండమును కలపవలెను. ఋణఫలమును తగ్గించగా తిథిదండాది మానము ఏర్పడును. ఋణఫలము తీసివేయ వీలుకానిచో దానికి 60 సంఖ్యను కలిపి సంస్కారము చేయాలి. ఫలమే 60 కంటే అధికమైనచో దానిలో నుండి 60 తీసివేసి మిగిలిన దాని సంస్కారము చేయాలి. దానితో తిథితో పాటు నక్షత్రమానము కూడా ఏర్పడును. చతుర్గుణితమగు తిథియందు తిథిత్రిభాగమును కలిపి దానికి ఋణఫలము కూడ కలపాలి. తష్టితము చేసిన యోగమానము వచ్చును. తిథిమానము స్పష్టమే. లేదా సూర్య చంద్రయోగము చేసి కూడ యోగమానము సాధించవచ్చును. తిథి సంఖ్య నుండి ఒకటి తీసివేసి, దానిని రెట్టించి, మరల ఒకటి తీసి వేయగా చరాదికరణములు ఏర్పడును. కృష్ణపక్ష చతుర్దశి పరార్ధము నుండి శకుని, చతుష్పదము, కింస్తుఘ్నము, నాగము అను నాలుగు స్థిర కరణములు వచ్చును. శుక్లపక్ష ప్రతిపత్పూర్వార్ధమున కింస్తుఘ్న కరణము వుండును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కాలగణనం నామ ద్వావింశత్యధికశతతమోఽధ్యాయః ॥122॥

అగ్నిమహాపురాణంలో కాలగణనమనే నూట ఇరువది రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోవింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ఇరవై మూడవ అధ్యాయం

యుద్ధజయార్ణవీయనానాయోగాభిధానమ్ - యుద్ధజయార్ణవమునందలి వివిధయోగములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్ప సాగాడు.

వక్ష్యే జయశుభాద్యర్థం సారం యుద్ధజయార్ణవే ।
అ ఇ ఉ ఎ ఒ స్వరాః స్యుః క్రమాన్నందాదికా తిథిః ॥1॥

ఇపుడు యుద్ధజయార్ణవ ప్రకరణమునందు, విజయాది శుభకార్యసిద్ధికి అవసరమయిన ప్రధాన విషయములను చెబుతాను. అ ఇ ఉ ఎ ఓ - అనునవి అయిదు స్వరములు. వీటి క్రమమును అనుసరించి నందా, భద్రా, జయా, రిక్తా, పూర్ణా అను తిథులు ఏర్పడును.

కాదిహాంతా భౌమరవీ జ్ఞసోమౌ గురుభార్గవౌ ।
శనిర్దక్షిణనాడ్యాం తు భౌమార్కశనయః పరే ॥2॥

రవార్ణవః ఖరసైర్గుణ్యో రుద్రైర్భాగం సమాహరేత్ ।
రసాహతం తు తత్కృత్వా పూర్వభాగేన భాజయేత్ ॥3॥

వహ్నిభిశ్చాఽఽహతం కృత్వా రూపం తత్రైవ నిక్షిపేత్ ।
స్పందనం నాడ్యాః పలాని సప్రాణస్పందనం పునః ॥4॥

'క' మొదలు 'హ' వరకు గల వర్ణములకు, వెనుక చెప్పిన స్వరములకు క్రమముగ సూర్య-మంగళులు, బుధ-చంద్రులు, బృహస్పతి-శుక్రులు, శని-మంగళులు అధిపతులు. 40 ని 60 చే గుణించాలి. దానిని పదకొండుచే భాగించాలి. లబ్ధమును ఆరుచే గుణించి, దాని ఫలమును పదకొండుచే భాగించవలెను. లబ్ధమును మూడు చే గుణించి, దాని పలమునకు ఒకటి కలుపగా అన్ని పర్యాయములు నాడీస్ఫురణమును బట్టి ఫలము ఏర్పడును. దాని తరువాత కూడ రాత్రింబగళ్ళు నాడీస్ఫురణము అగుచుండును. (ఉదా: 40-60 = 240. 2400 = 11 - 219. ఈ లబ్ధము స్వల్పాంతరముచే ఏర్పడినది. దీనిని 6 చే గుణించగా 219 x 6 = 1314. దీనిని మరల 11 చే భాగించగా (1314 / 11 = 19). శేషము గా మిగిలిన 5 ను విడిచివేయాలి. లబ్ధమైన 119 ని 3చే గుణించగా గుణఫలము 357. దీనికి 1 టి కలుపగా 358. కొంచెము అంతరముచే దీనిని 360గా గ్రహించాలి. అనగా చేతి నాడి 360 సారులు కొట్టుకొనుట పలమగును. దానిని గుర్తించు పద్ధతి ముందు ముందు చెప్పబడును. ఈ విధంగా నాడీస్ఫురణము రాత్రింబగళ్ళు జరుగుచునే వుండును.)

అనేనైవ తు మానేన ఉదయంతి దినే దినే ।
స్ఫురణైస్త్రిభిరుచ్ఛ్వాస ఉచ్ఛ్వాసైస్తు పలం స్మృతమ్ ॥5॥

ఈ మానము ననుసరించియే అకారాది స్వరములు ఉదయించుచుండును. మూడు స్ఫురణములచే ఒక ఉచ్ఛ్వాసము, ఆరు ఉచ్ఛ్వాసములు ఒక పలము.

షష్టిభిశ్చాపలైర్లిప్తా లిప్తాషష్టిస్త్వహర్నిశమ్ ।
పంచమార్ధోదయే బాలకుమారయువవృద్ధకాః ॥6॥

మృత్యుర్యేనోదయస్తేన చాస్తమేకాదశాంశకైః ।
కులాగమే భవేద్భంగః సమృత్యుః పంచమోఽపి వా ॥7॥

60 పలములు ఒక లిప్త. (అనగా ఒక దండము లేదా ఘడియ). 60 దండములు ఒక అహోరాత్రము. అ, ఇ, ఉ ఏ, ఓ లకు వరుసగ బాల-కుమార-యువ-వృద్ధ - మృత్యువు అను పేర్లు. వీటిలో ఏదైన ఒక స్వరము ఉదయించిన పిదప మరల దాని ఉదయము ఐదవఖండముపై అగును. ఉదయమునకు ఎంత సమయము పట్టునో, అస్తమునకు కూడా అంత సమయమే పట్టును. వీటి ఉదయాస్తకాలముల మానము 60 దండముల ఏకాదశాంశమునకు సమానము. ఒక స్వరము ఉదయించిన తరువాత రెండవ స్వరము 5 దండముల 27 పలముల తరువాత అగును. ఈ విధముగ 5 స్వరముల ఉదయాస్తమానములు తెలియవలెను. మృత్యు స్వరోదయ సమయమున యుద్ధము చేసినచో పరాజయముతో పాటు మృత్యువు కూడ కలుగును.

స్వరోదయచక్రము

శనిచక్రే చార్ధమాసం గ్రహాణాముదయః క్రమాత్ ।
త్రిభాగైః పంచదశభిః శనిభాగస్తు మృత్యుదః ॥8॥

శని చక్రమునందు 15 దినములందు క్రమముగ గ్రహోదయము జరుగుచుండును. ఈ పంచదశ విభాగానుసారము శనిభాగమునందు యుద్ధము మృత్యుదాయకము.

శని చక్రము

దశకోటి సహస్రాణి అర్బుదం న్యర్బుదం హరేత్ ।
త్రయోదశ చ లక్షాణి ప్రమాణం కూర్మరూపిణః ।
మఘాదౌ కృత్తికాద్యంతస్తద్దేశాంతః శనిస్థితౌ ॥9॥

దశకోటి సహస్రత్రయోదశలక్షలకు దాని దశమాంశము కలపగా ఎంత సంఖ్య వచ్చునో, అన్ని యోజనముల ప్రమాణము గల కూర్మరూప శనిబింబపృష్ఠమునకు క్షేత్రఫలమేర్పడును. మఘా ప్రథమచరణము నుండి కృత్తిక ఆది నుండి అంతము వరకు శని నివాసము తన స్థానము నందుండును. ఈ సమయమునందు యుద్ధము చేయుట మంచిది కాదు.

కూర్మ చక్రము.

రాహుచక్రే చ సప్తోర్ధ్వమధః సప్త చ సంలిఖేత్ ।
వాయ్వగ్న్యోశ్చైవ నైరృత్యే పూర్ణిమాగ్నేయభాగతః ॥10॥

అమావస్యాం వాయవే చ రాహుర్ద్వి తిథిరూపకః ।
రకారం దక్షభాగే తు హకారం వాయవే లిఖేత్ ॥11॥

ప్రతిపదాదౌ కకారాదీన్ సకారం నైర్ఋతే పునః ।
రాహోర్ముఖే తు భంగః స్యాదితి రాహురుదాహృతః ॥12॥

రాహుచక్రము కొరకు ఏడు నిలువు గీతలు, ఏడు అడ్డ గీతలు గీయవలెను. దానిపై వాయవ్యము నుండి నైరృతి మీదుగా అగ్నికోణమువరకును, శుక్లపక్ష ప్రతిపత్తు మొదలు పూర్ణిమ వరకు వున్న తిథులను వ్రాయాలి. ఆగ్నేయము నుండి ఈశాన్యము మీదుగా వాయువ్యము వరకును కృష్ణపక్ష ప్రతిపత్తు మొదలు అమావాస్య వరకు తిథులు వ్రాయాలి. ఈ విధంగ తిథిరూప రాహున్యాసమేర్పడును. దక్షిణమున 'రా' ను, 'హు' ను వాయవ్యమునను వ్రాయాలి. ప్రతిపదాది తిథులతో కకారాద్యక్షరములు కూడ వ్రాయవలెను. నైరృతి యందు సకారము వ్రాయాలి. ఈ విధంగా రాహుచక్రమేర్పడును. రాహు ముఖమునందు యాత్ర చేసినచో యాత్రాభంగమగును.

విష్టిరగ్నౌ పౌర్ణమాస్యాం కరారీంద్రే తృతీయకమ్ ।
ఘోరా యామ్యాం తు సప్తమ్యాం దశమ్యాం రౌద్రసౌమ్యగా ॥13॥

చతుర్దశ్యాం తు వాయవ్యే చతుర్థ్యాం వరుణాశ్రయే ।
శుక్లాష్టమ్యాం దక్షిణే చ ఏకాదశ్యాం భృశం త్యజేత్ ॥14॥

పౌర్ణమియందు భద్రయొక్క పేరు విష్టి. అది ఆగ్నేయము నందుండును. తృతీయనాడు భద్ర పేరు 'కరారి'. అది తూర్పున వుండును. సప్తమినాడు భద్ర పేరు 'ఘోర'. అది దక్షిణమున వుండును. సప్తమీ – దశముల యందు భద్ర క్రమముగ ఈశాన్య – ఉత్తరములందుండును. చతుర్దశినాడు వాయువ్యము నందు, చతుర్థి యందు పశ్చిమము నందును, శుక్లాష్టమ్యేకాదశులందు దక్షిణమునందుండును. దీనిని అన్ని శుభకార్యములందును పరిత్యజించాలి.

రౌద్రశ్చైవ తథా శ్వేతో మైత్రః సారభటస్తథా ।
సావిత్రో విరోచనశ్చ జయదేవోఽభిజిత్తథా ॥15॥

రావణో విజయశ్చైవ నందీ వరుణ ఏవ చ ।
యమ సౌమ్యో భవశ్చాంతే దశపంచ ముహూర్తకాః ॥16॥

రౌద్ర – శ్వేత – మైత్ర – సారభట – సావిత్ర – విరోచన – జయదేవ– అభిజిత్ – రావణ – విజయ – నందీ – వరుణ – యమ – సౌమ్య – భవ అనునవి పదిహేను ముహూర్తములు.

రౌద్రే రౌద్రాణి కుర్వీత శ్వేతే స్నానాదికం చరేత్ ।
మైత్రే కన్యావివాహాది శుభం సారభటే చరేత్ ॥17॥

సావిత్రే స్థాపనాద్యం వా విరోచనే నృపక్రియా ।
జయదేవే జయం కుర్యాద్రావణే రణకర్మ చ ॥18॥

విజయే కృషివాణిజ్యం పటబంధం చ నందిని ।
వరుణే చ తడాగాది నాశకర్మ యమే చరేత్ ॥19॥

సౌమ్యే సౌమ్యాది కుర్వీత భవేల్లగ్నమహర్దివా ।
యోగా నామ్నా విరుద్ధాః స్యుర్యోగా నామ్నైవ శోభనాః ॥20॥

రౌద్రముహూర్తమునందు భయానకములగు కార్యములు చేయాలి. స్నానాదికార్యములు శ్వేత ముహూర్తము నందు చేయాలి. కన్యా వివాహమునకు మైత్రముహూర్తము శుభకరము. సారభట ముహూర్తమున శుభకార్యములను, సావిత్ర ముహూర్తమున దేవతాస్థాపనములను, విరోచనముహూర్తమున రాజకీయకార్యములను, జయదేవ ముహూర్తమున విజయమునకు సంబంధించిన కార్యములను, రావణముహూర్తమున సంగ్రామములను, విజయముహూర్తమునందు కృషి వ్యాపారములను, నందీముహూర్తమున షట్కర్మలను, వరుణముహూర్తమున తడాగాది నిర్మాణములను, యమముహూర్తమున వినాశకరకార్యములను,సౌమ్యముహూర్తమున సౌమ్య కార్యములను చేయాలి. భవముహూర్తమున అహోరాత్రములు శుభలగ్నమే. అందుచేత దాని యందు శుభ కార్యములన్నియు చేయాలి. ఈవిధంగా ఈ పదునైదు ముహూర్తముల శుభాశుభహేతుత్వము వాటి పేర్లను బట్టి వుండును.

రాహురింద్రాత్సమీరం చ వాయోర్దక్షం యమాచ్ఛివమ్ ।
శివాదాప్యం జలాదగ్నిరగ్నేః సౌమ్యం తతస్త్రయమ్ ॥21॥

తతశ్చ సంక్రమం హంతి చతస్రో ఘటికా భ్రమన్ ॥22॥

రాహువు తూర్పు నుండి వాయవ్యము వరకును, వాయవ్యము నుండి దక్షిణము వరకు, దక్షిణము నుండి ఈశాన్యము వరకు, ఈశాన్యము నుండి పశ్చిమము వరకు, పశ్చిమము నుండి ఆగ్నేయము వరకు, ఆగ్నేయము నుండి ఉత్తరము వరకు మూడేసి దిక్కుల చొప్పున నాలుగు ఘడియలలో భ్రమణము చేయును.

చండీంద్రాణీ వారాహీ చ ముశలీ గిరికర్ణికా ।
బలా చాతిబలా క్షీరీ మల్లికాజాతియూథికాః ॥23॥

యథాలాభం ధారయేత్తాః శ్వేతార్కశ్చ శతావరీ ।
గుడూచీ వాగురీ దివ్యా ఓషధ్యో ధారితా జయే ॥24॥

చండీ - ఇంద్రాణీ - వారాహీ - ముశలీ - గిరికర్ణికా - బలా - అతిబలా - క్షీరీ - మల్లికా - జాతీ - యూథికా - శ్వేతార్క - శతావరీ - గుడూచీ - వాగురీ అను పేర్లు గలిగిన దివ్యౌషధులను యథా ప్రాప్తముగ ధరించిన యుద్ధమునందు విజయము చేకూరును.

ఓం నమో భైరవాయ ఖడ్గపరశుహస్తాయ
ఓం హ్రూం విఘ్నవినాశాయ ఓం హ్రూం ఫట్ ॥25॥

అనేనైవ తు మంత్రేణ శిఖాబంధాదికృజ్జయే ।

"ఓం నమో భైరవాయ ఖడ్గపరశుహస్తాయ!", "ఓం హ్రూం విఘ్నవినాశాయ ఓం హ్రూం ఫట్" అను మంత్రముతో శిఖను బంధించి యుద్ధము చేసినచో విజయము లభించును.

తిలకం చాంజనం చైవ ధూపలేపనమేవ చ ॥26॥
స్నానపానాని తైలాని యోగధూలిమతః శృణు ।

ఇపుడు (యుద్ధమున విజయము నిచ్చు) తిలక – అంజన – ధూప– ఉపలేప – స్నాన – పాన – తైల – యోగచూర్ణాదులను గురించి చెబుతాను వినుము.

సుభగా మనశ్శిలా తాలం లాక్షారససమన్వితమ్ ॥27॥

తరుణీక్షీరసంయుక్తో లలాటే తిలకో వశే ।
విష్ణుక్రాంతా చ సర్పాక్షీ సహదేవీ చ రోచనా ॥28॥

అజాదుగ్ధేన సంపిష్టం తిలకో వశ్యకారకః ।
ప్రియంగుకుంకుమం కుష్ఠం మోహినీ తగరం ఘృతమ్ ॥29॥

తిలకో వశ్యకృచ్చైవ రోచనా రక్తచందనమ్ ।
నిశా మనశ్శిలా తాలం ప్రియంగుః సర్షపాస్తథా ॥30॥

మోహినీ హరితా కాంతా సహదేవీ శిఖా తథా ।
మాతులంగరసైః పిష్టం లలాటే తిలకే వశే ॥31॥

సేంద్రాః సురా వశం యాంతి కిం పునః క్షుద్రమానుషాః ।

సుభగా – మనఃశిలా – తాళములను లాక్షారసమునందు కలిపి, స్త్రీ చనుబాలతో రంగరించి లలాటమున తిలకముగా ధరించినచో శత్రువు వశుడగును. విష్ణుక్రాంతా – సర్పాక్షీ – సహదేవీ – రోచనలను మేకపాలతో నూరి తిలకముగ ధరించినచో శత్రువులు లొంగిపోవుదురు. ప్రియంగు – కుంకుమ – కుష్ఠ – మోహినీ – తగర – ఘృతములు కలిపి తిలకము ధరించినచో అది వశ్యకరము. రోచనా – రక్తచందన – నిశా (పసుపు) – మనఃశిలా – తాల – ప్రియంగు – సర్షప – మోహినీ – దూర్వా – విష్ణుక్రాంతా – సహదేవ – శిఖా అను ఓషధులను మాతులుంగ రసమునందు నూరి లలాటమునందు ధరించిన తిలకము వశకరము. దానిని ధరించినచో ఇంద్రునితో పాటు దేవతలు కూడా వశమగుదురు. ఇక క్షుద్రులగు మానవుల విషయము చెప్పవలెనా!

మంజిష్ఠా చందనం రక్తం కటుకందా విలాసినీ ॥32॥

పునర్నవాసమాయుక్తో లేపోఽయం భాస్కరో వశే ।
చందనం నాగపుష్పం చ మంజిష్ఠా తగరం వచా ॥33॥

లోధ్రం ప్రియంగురజనీ మాసీతైలం వశంకరమ్ ॥34॥

మంజిష్ఠా – రక్తచందన – కటుకందా – విలాసినీ – పునర్నవలను కలిపి లేపము చేసినచో సూర్యుడు కూడా వశమగును. మలయచందన – నాగపుష్ప – మంజిష్ఠా – తగర – వచా – లోధ్ర – ప్రియంగు – రజనీ – జటా మాలసులను కలిపి తయారుచేసిన తైలము వశంకరము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవీయ నానాయోగాభిధానం నామ
త్రయోవింశత్యధికశతతమోఽధ్యాయః ॥123॥

అగ్నిమహాపురాణంలో యుద్ధజయార్ణవమునందలి వివిధయోగములు అనే
నూట ఇరవై మూడవ అధ్యాయం సమాప్తం.

చతుర్వింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ఇరవై నాల్గవ అధ్యాయం

యుద్ధజయార్ణవీయ జ్యోతిశ్శాస్త్రసారః - యుద్ధజయార్ణవమునందలి జ్యోతిశ్శాస్త్రసారం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

జ్యోతిశ్శాస్త్రాదిసారం చ వక్ష్యే యుద్ధజయార్ణవే ।
వేలామంత్రౌషధాద్యం చ యథోమామీశ్వరోఽబ్రవీత్ ॥1॥

పరమశివుడు పార్వతికి చెప్పిన ప్రకారము నేను ఇపుడు యుద్ధజయార్ణవప్రకరణ సారమయిన సమయము, మంత్రము, ఔషధములు మొదలైన వాటిని గురించి చెబుతాను.

దేవ్యువాచ - దేవి ఇలా ప్రశ్నించింది.

దేవైర్జితా దానవాశ్చ యేనోపాయేన తద్వద ।
శుభాశుభవివేకాద్యం జ్ఞానం యుద్ధజయార్ణవమ్ ॥2॥

దేవా! దేవతలు అసురులపై విజయము నెట్లు సాధించిరి. అటులనే యుద్ధజయార్ణవమునందు చెప్పబడిన శుభాశుభ వివేకాదిజ్ఞానమును కూడా తెలియజేయాలి.

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

మూలదేవేచ్ఛయా జాతా శక్తిః పంచదశాక్షరా ।
చరాచరం తతో జాతం యామారాధ్యాఖిలార్థవిత్ ॥3॥

పరమాత్ముని ఇచ్ఛప్రకారము పదునైదు అక్షరముల శక్తియొకటి ఆవిర్భవించింది. దాని నుండి చరాచర జీవజాలమంతా సృజించబడింది. ఆ శక్తిని ఆరాధించుటచేత మానవుడు అన్ని విషయములను తెలుసుకొనగలుగుచున్నాడు.

మంత్రపీఠం ప్రవక్ష్యామి పంచమంత్రసముద్భవమ్ ।
తే మంత్రాః సర్వమంత్రాణాం జీవితే మరణే స్థితాః ॥4॥

ఇపుడు ఐదు మంత్రములతో ఏర్పడిన మంత్రపీఠమును చెబుతాను. ఆ మంత్రములు ఇతర అన్ని మంత్రములకు ప్రాణప్రదముల వంటివి.

ఋగ్యజుః సామాథర్వాఖ్యదేవమంత్రాః క్రమేణ తే ।
సద్యోజాతాదయో మంత్రాః బ్రహ్మా విష్ణుశ్చ రుద్రకః ॥5॥

ఈశః సప్తశిఖా దేవాః శక్రాద్యాః పంచ చ స్వరాః ।
అ ఇ ఉ ఏ ఓ కలాశ్చ మూలం బ్రహ్మేతి కీర్తితమ్ ॥6॥

ఋగ్యజుస్సామాథర్వవేదమంత్రములు ప్రథమ మంత్రములు. సద్యోజాతమంత్రములు ద్వితీయ మంత్రములు. బ్రహ్మ, విష్ణు, రుద్రులు తృతీయమంత్రస్వరూపులు. ఈశ్వరుడు, సప్తశిఖలు గల అగ్ని, ఇంద్రాది దేవతలు – చతుర్థమంత్రస్వరూపులు. అ, ఇ, ఉ, ఏ, ఓ అను అయిదు స్వరములు పంచమమంత్రస్వరూపులు. ఈ స్వరములకే మూలబ్రహ్మ అని పేరు.

కాష్ఠమధ్యే యథా వహ్నిరప్రవృద్ధో న దృశ్యతే ।
విద్యమానా తథా దేహే శివశక్తిర్న దృశ్యతే ॥7॥

కొయ్యలోని అగ్ని మండనిదే ఎలా కనబడదో, అలాగుననే శరీరమునందున్న శివశక్తి వెలుపలికి కనిపించదు.

ఆదౌ శక్తిః సముత్పన్నా ఓంకారస్వరభూషితా ।
తతో బిందుర్మహాదేవి ఏకారేణ వ్యవస్థితః ॥8॥

పార్వతీ! ఓంకారస్వర విభూషిత అయిన శక్తి మొదట ఆవిర్భవించింది. తరువాత బిందువు 'ఏ'కారరూపమున పరిణతమైనది.

జాతో నాద ఉకారస్తు నదతే హృది సంస్థితః ।
అర్ధచంద్ర ఇకారస్తు మోక్షమార్గస్య బోధకః ॥9॥

అకారోఽవ్యక్త ఉత్పన్నో భోగమోక్షప్రదః పరః ।
అకార ఐశ్వరే భూమిర్నివృత్తిశ్చ కలా స్మృతా ॥10॥

పిదప ఓంకారమునందు శబ్దమావిర్భవించింది. దాని నుండి ఉకార మావిర్భవించింది. ఈ ఉకారము హృదయములో నాదము (శబ్దము) చేయుచుండును. అర్ధచంద్రుని నుండి మోక్షమార్గ ప్రదర్శకమగు ఇకారము ఆవిర్భవించింది. తరువాత భోగమోక్షముల నిచ్చు అవ్యక్త 'ఆ'కారము ఆవిర్భవించింది. ఆ ఆకారము స్వరశక్తి మత్తు. ప్రకృతి, నివృత్తి బోధకము.అది 'కలా' అను శబ్దముతోను పిలువబడింది.

గంధో న బీజః ప్రాణాఖ్య ఇడా శక్తిః స్థిరా స్మృతా ।
ఇకారశ్చ ప్రతిష్ఠాఖ్యో రసోపాలశ్చ పింగలా ॥11॥

ఆకారము ప్రాణ (శ్వాస) రూపమున శరీరమునందు స్థిరముగా నుండును. దీనికే 'ఇడ' ఇని పేరు, ఇ కారము 'ప్రతిష్ఠ' అను పేరుతో రసరూపమును, పాలకస్వరూపమునను వుండును. దీనికే 'పింగల' అని పేరు.

క్రూరా శక్తిరీబీజః స్యాద్ధబీజోఽగ్నిరూపవాన్ ।
విద్యాసమానా గాంధారీ శక్తిశ్చ దహనీ స్మృతా ॥12॥

'ఈ' అను స్వరమును క్రూరశక్తియందును, హరబీజము (ఉకారము) శరీరములో అగ్నిరూపమున వుండును. ఇదియే సమానబోధికవిద్య. దీనిని 'గాంధారి' అందురు. దీనిలో దహనాత్మకశక్తి వుండును.

ఏ శాంతిర్వాయుర్స్పర్శో యశ్చోదానశ్చలా క్రియా ।
ఓంకారః శాంత్యతీతాఖ్యః ఖశబ్దయూథపాలినః ॥13॥

'ఏ' కారము శరీరములో జలరూపమున ఉన్నది. దీనిలో శాంతిక్రియయున్నది. 'ఓ' కారము శరీరములో వాయురూపమున నుండును. ఇది (పాన-అపాన-సమాన-వ్యాన-ఉదానాది అయిదు స్వరూపములను పొంది), స్పర్శ గుణమును గలిగి, చలనశీలమై యుండును. పంచస్వరముల సమ్మిలిత సూక్ష్మరూపమగు 'ఓం'కారము' 'శాంత్యతీత'మను పేరుతో బోధితమై శబ్దగుణకమగు ఆకాశరూపమున నున్నది.

పంచ వర్గాః స్వరా జాతాః కుజజ్ఞగురుభార్గవాః ।
శనిః క్రమాదకారాద్యాః కకారాద్యాస్త్వధః స్థితాః ॥14॥

ఈ విధముగ ఏర్పడిన ఐదుస్వరములకు క్రమముగా కుజ-బుధ-గురు-శుక్ర-శనులు (అధిపతులు). కకారాది వర్ణములు ఈ స్వరములకు క్రింద నుండును.

ఏతన్మూలమతః సర్వం జ్ఞాయతే సచరాచరమ్ ।
విద్యాపీఠం ప్రవక్ష్యామి ప్రణవః శివ ఈరితః ॥15॥

ఇవియే ప్రపంచమూలకారణములు. వీటి వలన అన్ని చరాచరపదార్థముల జ్ఞానము కలుగును. ఇపుడు విద్యాపీఠస్వరూపమును చెప్పెదను. దీనియందు ఓంకారము శివస్వరూపముగ చెప్పబడినది.

ఉమా సోమః స్వయం శక్తిర్వామా జ్యేష్ఠా చ రౌద్ర్యపి ।
బ్రహ్మా విష్ణుః క్రమాద్రుద్రో గుణాః సర్గాదయస్త్రయః ।
రత్ననాడీత్రయం చైవ స్థూలః సూక్ష్మః పరోఽపరః ॥16॥
చింతయేచ్ఛ్వేతవర్ణం తం ముంచమానం పరామృతమ్ ॥17॥

ఉమ సాక్షాత్తు సోమ(అమృత)రూపిణి. ఈమెనే వామా - జ్యేష్ఠా - రౌద్ర అను నామములతో కూడా వ్యవహరిస్తారు. బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులే వరుసగ మూడు గుణములు. వీరే సృష్టి - స్థితి - సంహారకారణ భూతులు. శరీరము లోపల మూడు రత్ననాడులు ఉన్నవి. వీటికి స్థూల - సూక్ష్మ - పరలని పేరు. ఇవి శ్వేత వర్ణములు. వీటి నుండి నిరంతరం అమృతము స్రవించుచుండును.

ప్లావ్యమానం యథాఽఽత్మానం చింతయేత్తం దివానిశమ్ ।
అజరత్వం భవేద్దేవి శివత్వముపగచ్ఛతి ॥18॥

ఆ అమృతమునందు ఆత్మ ఎల్లప్పుడూ తడపబడుచున్నట్టు దివారాత్రములు ధ్యానించవలెను. దేవీ! అటువంటి సాధకుని శరీరము అజరమై (ముసలితనము లేనిదై) శివసాయుజ్యమును పొందును.

అంగుష్ఠాదౌ న్యసేదంగాన్నేత్రమధ్యేఽథ దేహకే ।
మృత్యుంజయం తతః ప్రార్చ్య రణాదౌ విజయీ భవేత్ ॥19॥

మొదట అంగుష్ఠాదులందు, నేత్రములందు, దేహమునందు అంగన్యాసము చేసి, తరువాత మృత్యుంజయార్చన చేసినవాడు యుద్ధాదులందు విజయవంతుడగును.

శూన్యో నిరాలయః శబ్దః స్పర్శస్తిర్యజ్నతం స్పృశేత్ ।
రూపస్యోర్ధ్వగతిః ప్రోక్తా జలస్యాధః సమాశ్రితా ॥20॥

ఆకాశము శూన్యము, నిరాధారము, శబ్దగుణకము. వాయువునందు స్పర్శగుణమున్నది. అది అడ్డముగా ప్రసరించుచు స్పృశించును. రూపము (అగ్ని) ఊర్ధ్వగతి కలది. జలము అధోగతి కలది.

సర్వస్థానవినిర్ముక్తో గంధో మధ్యే చ మూలకమ్ ।

నాభిమూలే స్థితం కందం శివరూపం తు మండితమ్ ।
శక్తివ్యూహేన సోమోఽర్కో హరిస్తత్ర వ్యవస్థితః ॥21॥

దశవాయుసమోపేతం పంచతన్మాత్రమండితమ్ ॥22॥

కాలానలసమాకారం ప్రస్ఫురంతం శివాత్మకమ్ ।
తజ్జీవం జీవలోకస్య స్థావరస్య చరస్య చ ।
తస్మిన్నష్టే మృతం మన్యే మంత్రపీఠేఽనిలాత్మకమ్ ॥23॥

గంధగుణము గల పృథివి అన్ని స్థానములను విడిచి, మధ్యయందుండి, అన్నిటికీ ఆధారముగా నుండును. శివుడు నాభిమూలము నందు కంద(దుంప)రూపమున వుండును. శక్తిసముదాయముతో పాటు సూర్య–చంద్ర – విష్ణువులు పంచతన్మాత్రలతో దశప్రాణులు అచ్చటనే వుండును. ఆ శివమూర్తి కాలాగ్నివలె దేదీప్యమానమై సర్వదా ప్రకాశించుచుండును. అతడే చరాచర జీవలోకమునకు ప్రాణభూతుడు. ఆ మంత్రపీఠము నష్టమైనపుడు వాయురూపుడగు జీవుడు నశించినట్లు తెలుసుకోవాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవీయ జ్యోతిశ్శాస్త్రసారవర్ణనం నామ చతుర్వింశత్యధికశతతమోఽధ్యాయః ॥124॥

అగ్నిమహాపురాణంలో యుద్ధజయార్ణవమునందలి జ్యోతిశ్శాస్త్రసారమనే
నూట ఇరవై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచవింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ఇరవై అయిదవ అధ్యాయం

యుద్ధజయార్ణవీయ నానాచక్రాణి - యుద్ధజయార్ణవమునందలి వివిధ చక్రములు

ఈశ్వర ఉవాచ - పరమేశ్వరుడు చెప్పసాగాడు.

ఓం హ్రీం కర్ణమోటని బహురూపే బహుదంష్ట్రే హూం ఫట్, ఓం హః ।
ఓం గ్రస గ్రస కృంత కృంత చ్ఛక చ్ఛక హూం (హ్రూం) ఫట్ నమః ॥1॥

పఠ్యమానో హ్యయం మంత్రః క్రుద్ధః సంరక్తలోచనః ।
మారణే పాతనే వాఽపి మోహనోచ్చాటనే భవేత్ ।
కర్ణమోటీ మహావిద్యా సర్వవర్ణేషు రక్షికా ॥2॥
ఇతి నానావిద్యా (ద్యాః)

"ఓం హ్రీం కర్ణమోటని బహురూపే బహుదంష్ట్రే హూం (హ్రూం) ఫట్, ఓం హః, ఓం గ్రస గ్రస కృంత కృంత చ్ఛక చ్ఛక హూం (హ్రూం) ఫట్ నమః" ఇది కర్ణమోటీ మహావిద్య. ఇది అన్ని వర్ణములకు రక్షణనిచ్చును. ఈ మంత్రమును చదివినంత మాత్రమున మనుష్యుడు క్రోధావిష్టుడగును. అతని కన్నులు ఎర్రబడును. ఈ మంత్రము మారణ - పాతన - మోహన - ఉచ్చాటనములందు ఉపయోగపడును. ఇటువంటివి అనేక విద్యలున్నవి.

పంచోదయం ప్రవక్ష్యామి స్వరోదయసమాశ్రితమ్ ।
నాభిహృదంతరం యావత్తావచ్చరతి మారుతః ॥3॥

ఇప్పుడు స్వరోదయముతో పాటు అయిదు విధములయిన వాయుస్థానములను వాటి ప్రయోజనములను చెప్పెదను. హృదయము నుండి నాభివరకు జరగు వాయు సంచారమునకు **మారుత** చక్రమని పేరు.

ఉచ్చాటయేద్రణాదౌ తు కర్ణాక్షిణి ప్రభేదయేత్ ।
కరోతి సాధకః క్రుద్ధో జపహోమపరాయణః ॥4॥

హృదయాత్పాయుకం కంఠం జ్వరదాహారిమారణే ।
కంఠోద్భవో రసో వాయుః శాంతికం పౌష్టికం రసమ్ ॥5॥

జప, హోమాదులు చేయు సాధకుడు కోపోద్రిక్తుడై సంగ్రామాది కార్యములందు ఉచ్చాటనాది క్రియలను చేపట్టును. కర్ణములనుండి నేత్రముల వరకు వున్న వాయువు ప్రభేదనకార్యములను, హృదయమునుండి గుదము వరకు వున్న వాయువు జ్వరదాహములను, శత్రుమారణమును చేయును. ఈ వాయువు పేరు వాయు చక్రము. హృదయము నుండి కంఠము వరకు ఉన్న వాయువునకు రసమని పేరు. దీనికి **రస** చక్రమని పేరు. దీనితో శాంతి ప్రయోగము చేయవచ్చును. దాని గుణము పౌష్టికరసతుల్యము.

దివ్యం స్తంభం సమాకర్షం గంధో నాసాంతికో భ్రువః ।
గంధలీనం మనః కృత్వా స్తంభయేన్నాత్ర సంశయః ॥6॥

స్తంభనం కీలనాద్యం చ కరోత్యేవ హి సాధకః ।
చండఘంటా కరాలీ చ సుముఖీ దుర్ముఖీ తథా ॥7॥

రేవతీ ప్రథమా ఘోరా వాయుచక్రే తు తా యజేత్ ।
ఉచ్చాటకారికా దేవ్యః స్థితాస్తేజసి సంస్థితాః ॥8॥

కనుబొమ్మల నుండి నాసికాంతము వరకు గల వాయువునకు దివ్యమనిపేరు దీనికి **తేజ**శ్చక్ర మని పేరు. దీని గుణము గంధము. దీనిచే స్తంభన - ఆకర్షణములు చేయబడును. సాధకుడు మనసును నాసికాగ్రమునందు స్థిరము చేసి, నిస్సందేహముగ స్తంభన - కీలనాదులను చేయవచ్చును. పై చెప్పిన వాయుచక్రము నందు చండ ఘంటా - కరాలీ - సుముఖీ - దుర్ముఖీ - రేవతీ - ప్రథమా - ఘోరా అను శక్తులను అర్చించాలి. ఉచ్చాటనము చేయు శక్తులు తేజశ్చక్రము నందు వుందురు.

సౌమ్యా చ భీషణీ దేవీ జయా చ విజయా తథా ।
అజితా చాపరాజితా మహాకోటీ చ రౌద్రయా ॥9॥

శుష్కకాయా ప్రాణహరా రసచక్రే స్థితా అమూః ।

సౌమ్య - భీషణీ - దేవీ - జయా - విజయా - అజితా - అపరాజితా - మహాకోటీ - మహారౌద్రీ - శుష్కకాయా - ప్రాణహరా అను పదకొండుగురు శక్తులు రసచక్రము నందుందురు.

విరూపాక్షీ పరా దివ్యాస్తథా చాఽకాశమాతరః ॥10॥

సంహారీ జాతహారీ చ దంష్ట్రాలా శుష్కరేవతీ ।
పిపీలికా పుష్టిహరా మహాపుష్టిప్రవర్ధనా ॥11॥

భద్రకాలీ సుభద్రా చ భద్రభీమా సుభద్రికా ।
స్థిరా చ నిష్ఠురా దివ్యా నిష్కంపా గదినీ తథా ॥12॥

ద్వాత్రింశన్మాతరశ్చక్రే అష్టాష్టక్రమశః స్థితాః ।

విరూపాక్షీ - పరా - దివ్యలు - పదకొండుగురు ఆకాశమాతృకలు - సంహారీ - జాతహారీ - దంష్ట్రాలా - శుష్క రేవతీ - పిపీలికా - పుష్టిహరా - మహాపుష్టి - ప్రవర్ధనా - భద్రకాళీ - సుభద్రా - భద్ర - భీమా - సుభద్రికా - స్థిరా - నిష్ఠురా - దివ్యా - నిష్కంపా - గదినీ - అను ముప్పది ఇద్దరు మాతృకలు మారుత, వాయు, రస, దివ్య అను నాలుగు చక్రములందు (ఒక్కొక్క దాని యందు ఎనుమందుగురు చొప్పున) వుందురు.

ఏక ఏవ రవిశ్చంద్ర ఏకశ్చైకైకశక్తికా ॥13॥

భూతభేదేన తీర్థాని యథా తోయం మహీతలే ।
ప్రాణా ఏకో మండలైశ్చ భిద్యతే భూతపంజరే ॥14॥

సూర్యుడు ఒక్కడే. చంద్రుడు ఒక్కడే. వారి శక్తులు కూడా భూతభేదమును బట్టి ఒక్కొక్కటియే. భూమిపై నున్న నదీజలములకు స్థానభేదమును బట్టి తీర్థనామములు వేరు వేరుగా వున్నట్లే, శరీరమను అస్థిపంజరములో

నున్న ప్రాణము ఒక్కటే అయినా మండలములను, ప్రదేశములను బట్టి (వాయువు) వేరువేరు పేర్లతో పిలువ బడును.

వామదక్షిణయోగేన దశధా సంప్రవర్తతే ।
బిందుముండవిచిత్రం చ తత్త్వవస్త్రేణ వేష్టితమ్ ॥15॥

బ్రహ్మాండేన కపాలేన పిబేత్తు పరమామృతమ్ ।

వామ, దక్షిణాంగముల యోగముచే అదే వాయువు పది విధములైనట్లు, వాయువు తత్త్వరూపమగు వస్త్రముచే అలంకరించబడి, విచిత్రబిందు రూపమగు బ్రహ్మాండమను కపాలముతో అమృతము ఆస్వాదించబడుచున్నది.

పంచవర్గబలాద్యుద్ధే జయో భవతి తచ్ఛృణు ॥16॥

యుద్ధమునందు పంచవర్గబలముతో జయము కలుగు విధానము తెలిపెదను వినుము.

అఆకచటతపయా శ ఆద్యో వర్గ ఈరితః ।
ఇఈఖఛఠథఫరాః ష వర్గశ్చ ద్వితీయకః ॥17॥

అ, ఆ, క, చ, ట, త, ప, య, శ లు ప్రథమ వర్గము. ఇ, ఈ, ఖ, ఛ, ఠ, థ, ఫ, ర, షలు ద్వితీయ వర్గము.

ఉఊగజడదబలాః స వర్గశ్చ తృతీయకః ।
ఎఐఘఝఢధభవా హ వర్గశ్చ చతుర్థకః ॥18॥

ఓ ఔ అం అః ఙఞణనా మ వర్గః పంచమో భవేత్ ।
వర్ణాశ్చాభ్యుదయే నృణాం చత్వారింశచ్చ పంచ చ ॥19॥

ఉ, ఊ, గ, జ, డ, ద,బ, ల, సలు తృతీయ వర్గము. ఏ, ఐ, ఘ, ఝ, ఢ, ధ, భ, వ, హ లు చతుర్ధ వర్గము. ఓ, ఔ, అం, అః, ఙ,ఞ, ణ, న, మ లు పంచమవర్గము. ఈ అయిదు వర్గములందలి నలుబది అయిదు అక్షరములు మానవులకు అభ్యుదయమును కలుగచేయును.

బాలః కుమారో యువా స్యాద్వృద్ధో మృత్యుశ్చ నామతః ।
ఆత్మపీడాశోషకః స్యాదుదాసీనశ్చ కాలకః ॥20॥

వీటికి వరుసగ బాల–కుమార – యువా – వృద్ధ – మృత్యువులని పేరు. కాలము ఆత్మపీడనము – శోషకము – ఉదాసీనము అని మూడు విధములు.

కృత్తికా ప్రతిపద్భౌమ ఆత్మనో లాభదః స్మృతః ।
షష్ఠీ భౌమో మఘా పీడా ఆర్ద్రా చైకాదశీ కుజః ॥21॥

మృత్యుర్మఘా ద్వితీయో జ్ఞో లాభశ్చార్ద్రా చ సప్తమీ ।
బుధేऽహానిర్భరణీజ్ఞః శ్రవణం కాల ఈదృశః ॥22॥

మంగళవారమునందు ప్రతిపత్తు, కృత్తిక వచ్చినచో అది లాభదాయకము. మంగళవారమున షష్ఠీ – మఘా నక్షత్రము వచ్చినచో అవి పీడాకరములు. మంగళవారమున ఏకాదశీ, ఆర్ద్రా నక్షత్రము వచ్చినచో అవి మృత్యుదాయకములు. బుధవారమున ద్వితీయా – మఘాయోగము, సప్తమీ – ఆర్ద్రానక్షత్రయోగము లాభదాయకము. బుధవారము నాడు భరణీ నక్షత్రయోగము హానికరము. బుధవారము నాడు శ్రవణ నక్షత్రయోగము 'కాలయోగము'.

జీవో లాభాయ చ భవేత్తృతీయా పూర్వఫల్గునీ ।
జీవోఽష్టమీ ధనిష్ఠార్ద్రా జీవోఽశ్లేషా త్రయోదశీ ॥23॥

మృత్యౌ శుక్రశ్చతుర్థీ స్యాత్ పూర్వభాద్రపదా శ్రియే ।
పూర్వాషాఢా చ నవమీ శుక్రః పీడాకరో భవేత్ ॥24॥

భరణీ భూతజా శుక్రో యమదండో హి హానికృత్ ।
కృత్తికా పంచమీ మందో లాభాయ తిథిరీరితా ॥25॥

ఆ(అ)శ్లేషా దశమీ మందో యోగః పీడాకరో భవేత్ ।
మఘా శనిః పూర్ణిమా చ యోగో మృత్యుకరః స్మృతః ॥26॥
ఇతి తిథియోగః (గాః)

బృహస్పతివారమున తృతీయా – పూర్వ ఫల్గునీ యోగము లాభకరము. బృహస్పతివారమున అష్టమీ తిథి. ధనిష్ఠానక్షత్రయోగము, అష్టమీ – ఆర్ద్రా యోగము, త్రయోదశీ – ఆశ్లేషాయోగము మృత్యుకారకములు. శుక్రవారమున చతుర్థీ తిథి – పూర్వాభాద్ర (నక్షత్ర) యోగము లక్ష్మీ వృద్ధికరము. శుక్రవారమున నవమీ – పూర్వాషాఢా యోగము దుఃఖప్రదము. ద్వితీయా – భరణీ నక్షత్రయోగము యమదండము వలె హానికరము. శనివారమున పంచమీ – కృత్తికాయోగము లాభకరము, దశమీ – ఆశ్లేషాయోగము పీడాకరము, పూర్ణిమా – మఘా యోగము మృత్యు ప్రదము. ఇవి తిథియోగములు.

పూర్వోత్తరాగ్నినైర్ఋత్యదక్షిణానిలచంద్రమాః ।
బ్రహ్మాద్యాః స్యుర్దృష్టయః స్యుః ప్రతిపన్నవమీముఖాః ॥27॥

రాశిభిః సహితా దృష్టా గృహాద్యాః సిద్ధయే స్మృతాః ।
మేషాద్యాశ్చతురః కుంభా జయః పూర్ణేఽన్యథా మృతిః ॥28॥

పూర్వ – ఉత్తర – ఆగ్నేయ – నైరృతి – దక్షిణ – వాయవ్య – పశ్చిమ – ఈశాన్యములు పరస్పరము చూసుకొనును. ప్రతిపత్తు, నవమి మొదలగు తిథులలో మేషాదిరాశులతో రవ్యాదివారములను కలపాలి. ఈ యోగము కార్యసిద్ధికరము. ఉదాహరణమునకు తూర్పు, ప్రతిపత్తు, మేషలగ్నము, రవివారము – ఈ యోగమున పూర్వదిశయందు యుద్ధాది కార్యములు సిద్ధించును. మేషాది రాశులు నాలుగు, కుంభము – ఈ లగ్నములు సంపూర్ణ విజయము నిచ్చును. ఇతర రాశులు మృత్యుకారకములు.

సూర్యాది రిక్తా పూర్ణా చ క్రమాదేవం ప్రదాపయేత్ ।
రణే సూర్యే ఫలం నాస్తి సోమో భంగః ప్రశామ్యతి ॥29॥

సూర్యాదిగ్రహములకు రిక్తా పూర్ణాదితిథులను వెనుక దిక్కుల విషయమున చెప్పినట్లు న్యాసం చేయాలి. సూర్య సంబంధముచే యుద్ధమునందు ఉత్తమ ఫలమేదియు లభించదు. సోమ సంబంధము సంధిని కలిగించును.

కుజేన కలహం విద్యాద్బుధః కామాయ వై గురుః ।
జయాయ మనసే శుక్రో మందే భంగో రణే భవేత్ ॥30॥

కుజ సంబంధముచే కలహమగును. బుధ సంబంధమున యుద్ధము చేయుటచే అభీష్టసాధనములు చేకూరును. గురు సంబంధముచే విజయలాభము కలుగును. శుక్ర సంబంధముచే అభీష్టసిద్ధి కలుగును. శని సంబంధముచే పరాజయము కలుగును.

దేయాని పింగలాచక్రే సూర్యగాని (ణి) చ భాని హి ।
ముఖే నేత్రే లలాటేఽథ శిరోహస్తోరుపాదకే ॥31॥

పాదే మృతిస్త్ర్యక్ష్యే స్యాత్త్రీణి పక్షేఽర్థనాశనమ్ ।
ముఖస్థే చ భవేత్పీడా శిరఃస్థే కార్యనాశనమ్ ॥32॥
కుక్షిస్థిథే ఫలం స్యాచ్చ రాహుచక్రం వదామ్యహమ్ ।

పింగలాచక్రము

ఒక పక్షి ఆకారము గీచి, దాని ముఖ – నేత్ర – లలాట – శీర్ష – హస్త – కుక్షి – చరణ – పక్షములందు సూర్య నక్షత్రము మొదలు మూడేసి నక్షత్రములు వ్రాయవలెను. పాదమునందున్న మూడు నక్షత్రములలో యుద్ధము చేసినచో మృత్యువగును. రెక్కలపై నున్న మూడు నక్షత్రములలో ధననాశము. ముఖమునందలి మూడు నక్షత్రములందు పీడ కలుగును. శిరస్సునందున్న మూడు నక్షత్రములందు కార్యనాశనము. కుక్షి యందలి మూడు నక్షత్రములందు యుద్ధము చేసినచో ఉత్తమఫలము లభించును. ఇపుడు రాహుచక్రాన్ని గురించి చెబుతాను.

ఇంద్రాచ్చ నైరృతం గచ్ఛేన్నైరృతాత్సోమమేవ చ ॥33॥

సోమోద్ధుతాశనం వహ్నేరాప్యమాప్యాచ్ఛివాలయమ్ ।
రుద్రాద్యమం యమాద్వాయుం వాయోశ్చంద్రం వ్రజేత్పునః ॥34॥

భుంక్తే చతస్రో నాద్యస్తు రాహుః పృష్ఠే జయో రణే ।
అగ్రతో మృత్యుమాప్నోతి తిథిరాహుం వదామి తే ॥35॥

రాహుచక్రము

తూర్పు నుండి నైరృతి వరకు, నైరృతి నుండి ఉత్తరము వరకు, ఉత్తరము నుండి ఆగ్నేయము వరకు, ఆగ్నేయము నుండి పశ్చిమము వరకు, పశ్చిమము నుండి ఈశాన్యము వరకు, ఈశాన్యము నుండి దక్షిణము వరకు, దక్షిణము నుండి వాయవ్యము వరకు, వాయవ్యము నుండి ఉత్తరము వరకు నాలుగేసి దండముల వరకు రాహుభ్రమణము ఉండును. రాహువును పృష్ఠమునందుంచుకొని యుద్ధము చేయుట జయప్రదము. రాహువు ఎదురుగా వుండగా యుద్ధము చేసినచో మృత్యువు. ఇపుడు తిథి రాహువిషయమును గురించి చెబుతాను.

ఆగ్నేయాది శివాంతం చ పూర్ణిమామాదితః ప్రియే ।
పూర్వే కృష్ణాష్టమీం యావద్రాహుదృష్టాం జయో భవేత్ ॥36॥

పున్నమి తరువాత వచ్చు కృష్ణ ప్రతిపత్తు మొదలు ఆగ్నేయము నుండి ఈశాన్యము వరకు అనగా కృష్ణ అష్టమి వరకు రాహువు పూర్వాది దిక్కున ఉండును. అపుడు యుద్ధము చేయుటచే జయము కలుగును.

ఐశాన్యాగ్నేయనైర్‌ఋత్యవాయవ్యే ఫణిరాహుకః ।
మేషాద్యా దిశి పూర్వాదౌ యత్రాదితోఽగ్రతో మృతిః ॥37॥

ఈశాన్యము నుండి ఆగ్నేయము వరకు, నైరృతి నుండి వాయువ్యము వరకు రాహుభ్రమణముండును. మేషాది రాశులను పూర్వాది దిక్కులందుంచాలి. ఇట్లు వుంచగా, మేష – సింహ – ధనూరాశులు తూర్పునను, వృషభ – కన్యా – మకరరాశులు దక్షిణమునందునను, మిథున – తులా – కుంభములు పశ్చిమము నందునను, కర్కటక – వృశ్చిక – మీనములు ఉత్తరము నందునను వుండును. సూర్యరాశిని బట్టి సూర్యని దిక్కు తెలుసుకొని, సూర్యుడు సమ్ముఖుడై వున్నపుడు యుద్ధము చేయుట మృత్యుకారకము.

తృతీయా కృష్ణపక్షే తు సప్తమీ దశమీ తథా ।
చతుర్దశీ తథా శుక్లే చతుర్థ్యేకాదశీ తిథిః ॥38॥

పంచదశీ విష్టయః స్యుః పూర్ణిమాగ్నేయవాయవే ।

కృష్ణపక్షమునందు తృతీయా – సప్తమీ – దశమీ – చతుర్దశీ తిథులు భద్ర తిథులు. శుక్ల పక్షమునందు చతుర్థీ – ఏకాదశీ – అష్టమీ – పూర్ణిమలు భద్రతిథులు. ఆగ్నేయము నుండి వాయవ్యము వరకు భద్రానివాసము.

అకచటతపయశా వర్గాః సూర్యాదయో గ్రహాః ॥39॥

గృధ్రోలూకశ్యేనకాశ్చ పింగలః కౌశికః క్రమాత్ ।
సారసశ్చ మయూరశ్చ గోరంకుః పక్షిణః స్మృతాః ॥40॥

అ,క,చ,ట,త,ప,య,శ ఇవి ఎనిమిది వర్గములు, వీటికి వరుసగా సూర్య–చంద్ర – కుజ – బుధ – గురు – శుక్ర – శని – రాహువులు అధిపతులు. ఈ వర్గములకు క్రమముగ గృధ్ర – ఉలూక – శ్యేన – పింగళ – కౌశిక – సారస – మయూర – గోరంక అనునవి పక్షులు.

ఆదౌ సాధ్యో హుతో మంత్ర ఉచ్చాటే పల్లవః స్మృతః ।
వశ్యే జ్వరే తథాఽఽకర్షే ప్రయోగః సిద్ధికారకః ॥41॥

మొదట హోమములు చేసి మంత్రసిద్ధి చేసుకొనవలెను. ఉచ్చాటనమున మంత్రప్రయోగము పల్లవ రూపమున చేయాలి. వశ్య – జ్వర – ఆకర్షణములందు పల్లవ ప్రయోగం సిద్ధికరము.

శాంతౌ ప్రీతౌ నమస్కారో వౌషట్పుష్టౌ వశాదిషు ।
హుం మృత్యౌ ప్రీతిసన్నాశే విద్వేషోచ్చాటనే చ ఫట్ ॥42॥

వషట్సుతే చ దీప్త్యాదౌ మంత్రాణాం జాతయశ్చ షట్ ।

శాంతి, మోహనప్రయోగములందు 'నమః' అని చెప్పుట మంచిది. పుష్టి – వశీకరణ ప్రయోగములందు వౌషట్, మారణ – ప్రీతివినాశన ప్రయోగములందు 'హుం', విద్వేషణ, ఉచ్చాటనము లందు 'ఫట్', పుత్రాది ప్రాప్తి, దీప్త్యాది ప్రయోగములందు 'వషట్'ను ప్రయోగించాలి. ఈ విధంగా మంత్రములలో ఆరు జాతులేర్పడినవి.

ఓషధీః సంప్రవక్ష్యామి మహారక్షావిధాయినీః ॥43॥

మహాకాలీ తథా చండీ వారాహీ చేశ్వరీ తథా ।
సుదర్శనా తథేంద్రాణీ గాత్రస్థా రక్షయంతి తమ్ ॥44॥

ఇపుడు అన్నివిధముల రక్షణను కలిగించు ఓషధులను గురించి చెబుతాను. మహాకాళీ – చండీ – వారాహీ – ఈశ్వరీ – సుదర్శనా – ఇంద్రాణీ – ఈ ఓషధులను శరీరముపై ధరించుట చేత ధారకునకు రక్షణ కలుగును.

బలా చాతిబలా భీరుర్ముసలీ సహదేవ్యపి ।
జాతీ చ మల్లికా యూథీ గారుడీ భృంగరాజకః ॥45॥

చక్రరూపా మహౌషధ్యో ధారితా విజయాదిదాః ।
గ్రహణే చ మహాదేవీ ఉద్ధృతాః శుభదాయికాః ॥46॥

బలా – అతిబలా – భీరు – ముసలీ – సహదేవీ – జాతీ – మల్లికా – యూథీ – గారుడీ – భృంగరాజ – చక్రరూపా – అను మహౌషధులను ధరించుట చేత యుద్ధమునందు విజయము కలుగును.మహాదేవీ! ఈ ఓషధులను గ్రహణసమయమున వెలికితీయుట శుభదాయకము.

మృదా చ కుంజరం కృత్వా సర్వలక్షణలక్షితమ్ ।
తస్య పాదతలే కృత్వా స్తంభయేచ్ఛత్రుమాత్మనః ॥47॥

నాసాగ్రే చైకవృక్షే చ వజ్రాహతప్రదేశకే ।
వల్మీకముదమాహృత్య మాతరౌ యోజయేత్తతః ॥48॥

ఓం నమో మహాభైరవాయ వికృతదంష్ట్రోగ్రరూపాయ ।
పింగలాక్షాయ త్రిశూలఖడ్గధరాయ వౌషట్ ॥49॥

పూజయేత్కర్దమాం దేవీం స్తంభయేచ్ఛస్త్రజాలకమ్ ।

మట్టితో సర్వాంగసుందరమైన ఏనుగు నొక దానిని చేసి దాని పాదము క్రింద తన శత్రువు యొక్క మూర్తి నుంచి స్తంభనప్రయోగము చేయాలి. లేదా ఒకే వృక్షమున్న ఒక పర్వతోపరిభాగమునందు ఆ చెట్టు క్రింద గాని, పిడుగుపడిన చోటున గాని, పుట్టమట్టితో చేసిన ఒక స్త్రీ మూర్తి బొమ్మను వుంచి "ఓం నమో మహా భైరవాయ వికృతదంష్ట్రోగ్రరూపాయ పింగలాక్షాయ త్రిశూలఖడ్గధరాయ వౌషట్" అను మంత్రముతో ఆ మృణ్మయదేవీ మూర్తికి పూజ చేసి, శత్రువు వద్ద నున్న శస్త్రసమూహమును స్తంభింపచేయాలి.

అగ్నికార్యం ప్రవక్ష్యామి రణాదౌ జయవర్ధనమ్ ॥50॥

శ్మశానే నిశి కాష్ఠాగ్నౌ నగ్నో ముక్తశిఖో నరః ।
దక్షిణస్యాస్తు జుహుయాన్నృమాంసం రుధిరం విషమ్ ।
తుషాస్థిఖండమిశ్రం తు శత్రునామ్నా శతాష్టకమ్ ॥51॥

ఓం నమో భగవతి కౌమారి లల లల లాలయ లాలయ ఘంటాదేవి ।
అముకం మారయ మారయ సహసా నమోఽస్తు తే భగవతి విద్యే స్వాహా ॥52॥

అనయా విద్యయా హోమాంధత్వం జాయతే రిపోః ॥53॥

ఇపుడు యుద్ధమున విజయమును చేకూర్చు అగ్నికార్యమును గురించి చెబుతాను. రాత్రి శ్మశానమునకు వెళ్ళి, నగ్నుడై శిఖ విరబోసుకొని దక్షిణాభిముఖముగ కూర్చుని జ్వలించుచున్న చితిలో మనుష్యమాంసరక్తములను, విషమును, ఊక ఎముకలు కలిపి, శత్రువు పేరు నుచ్చరించుచు – "ఓం నమో భగవతీ కౌమారి లల లల లాలయ లాలయ ఘంటా దేవి, అముకం మారయ మారయ సహసా నమోఽస్తు తే భగవతి విద్యే స్వాహా" అను మంత్రముతో ఎనిమిది వందల సారులు హోమం చేయాలి. అట్లుచేసిన శత్రువు బద్ధుడై పోవును. (గ్రుడ్డివాడగును).

ఓం వజ్రకాయ వజ్రతుండ కపిల పింగల కరాలవదనోర్ధ్వకేశ మహాబల రక్తముఖ తడిజ్జిహ్వా మహారౌద్ర దంష్ట్రోత్కట కహ కరాలిన్ మహాదృఢప్రహార లంకేశ్వర సేతుబంధ శైలప్రవాహ గగనచర, ఏహ్యేహి భగవన్మహాబలపరాక్రమ భైరవో జ్ఞాపయతి, ఏహ్యేహి మహారౌద్ర దీర్ఘలాంగూలేన అముకం వేష్టయ వేష్టయ జంభయ జంభయ ఖన ఖన వైతే హూం ఫట్ ॥54॥

అష్ట (ష్టా) త్రింశచ్ఛతం దేవి హనుమాన్సర్వకర్మకృత్ ।
పఠే(ద్ధ)నుమత్సందేశాద్భంగమాయాంతి శత్రవః ॥55॥

దేవీ! "ఓం వజ్రకాయ వజ్రతుండ కపిల పింగళ కరాల వదనోర్ధ్వకేశ మహాబల రక్తముఖ తడిజ్జిహ్వా మహా రౌద్ర దంష్ట్రోత్కట కహ కరాలిన్ మహాదృఢప్రహార లంకేశ్వర సేతుబంధ శైలప్రవాహ గగన చర, ఏహ్యేహి భగవన్ మహాబలపరాక్రమ భైరవో జ్ఞాపయతి, ఏహ్యేహి మహారౌద్ర దీర్ఘ లాంగూలేన, అముకం వేష్టయ, వేష్టయ జంభయ జంభయ, ఖన ఖన వైతే హ్రూం ఫట్" అను మంత్రమును మూడు వేల ఎనిమిది వందల పర్యాయములు జపము చేయగా హనుమంతుడు అన్ని కార్యములను నెరవేర్చును. వస్త్రముపై వ్రాసిన హనుమన్మూర్తిని చూపినంతనే శత్రువులు నశిస్తారు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవీయ నానాచక్రప్రతిపాదనం నామ
పంచవింశత్యధికశతతమోఽధ్యాయః ॥125॥

అగ్నిమహాపురాణంలో యుద్ధజయార్ణవమున వివిధచక్రములు అనే
నూట ఇరవై అయిదవ అధ్యాయం సమాప్తం.

షడ్వింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ఇరవై ఆరవ అధ్యాయం
నక్షత్రనిర్ణయః - నక్షత్రనిర్ణయం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వక్ష్యామ్యృక్షాత్మకం పిండం శుభాశుభవివృద్ధయే ।
యస్మిన్నృక్షే భవేత్సూర్యస్తదాదౌ త్రీణి మూర్ధని ॥1॥

ఏకం ముఖే ద్వయం నేత్రే హస్తపాదౌ చతష్టయమ్ ।
హృది పంచ సుతే జానౌ ఆయుర్వృద్ధిం విచింతయేత్ ॥2॥

ప్రాణుల శుభాశుభఫలజ్ఞానము కొరకు నాక్షత్రికపిండమును గురించి చెబుతాను. శుభాశుభ ఫలములను తెలుసుకొనదలచిన మనుష్యుని బొమ్మ గీసి, సూర్యుడున్న నక్షత్రము మొదలు మూడు నక్షత్రములు వాని శిరస్సుపైన ఒకటి ముఖము పైన, రెండు నేత్రముల మీద, నాలుగు చేతులు, కాళ్ళ మీద, ఐదు హృదయము నందు, ఐదు మోకాళ్ళమీదను వ్రాసి, వాని ఆయుర్వృద్ధి విచారం చేయాలి.

శిరఃస్థే తు భవేద్రాజ్యం పిండతో వక్త్రయోగతః ।
నేత్రయోః కాంతిసౌభాగ్యం హృదయే ద్రవ్యసంగ్రహః ॥3॥

హస్తే ధృతం తస్కరత్వం గతాసురధ్వగః పదే ।

శిరస్సుపై నున్న నక్షత్రమున యుద్ధము చేసినచో రాజ్యము లభించును. ముఖమునందలి నక్షత్రమున సుఖము, నేత్రము నందలి నక్షత్రమున సుందర సౌభాగ్యము, హృదయము నందలి నక్షత్రమున ద్రవ్య సంగ్రహము, హస్తము నందలి నక్షత్రములందు చౌర్యము, పాదమునందలి నక్షత్రములందు మార్గమందే మృత్యువు లభించునని తెలియాలి.

కుంభాష్టకే భాని లిఖ్య సూర్యకుంభస్తు రిక్తకః ॥4॥

అశుభః సూర్యకుంభః స్యాచ్ఛుభః పూర్వాదిసంస్థితః ।

ఎనిమిది కుంభములను పూర్వాది ఎనిమిది దిక్కులందుంచాలి. ఒక్కొక్క కుంభము నందు మూడేసి నక్షత్రముల చొప్పున ఎనిమిది కుంభములందు ఇరువదినాలుగు నక్షత్రముల నుంచిన, (మూడు) నక్షత్రములు మిగిలిపోవును. వీటికి 'సూర్యకుంభములు' అని పేరు. సూర్యకుంభము అశుభము. పూర్వాది దిక్కులందున్న కుంభముల మీది నక్షత్రములు శుభకారకములు.

ఫణిరాహుం ప్రవక్ష్యామి జయాజయవివేకదమ్ ॥5॥

అష్టావింశల్లిఖేద్బిందూన్ పునర్భాజ్యాస్త్రిభిస్త్రిభిః ।
అథ ఋక్షాణి చత్వారి రేఖాస్తత్రైవ దాపయేత్ ॥6॥

ఇపుడు యుద్ధమునందు జయపరాజయముల వివేకమునిచ్చు సర్పాకార రాహుచక్రమును గురించి చెబుతాను. ముందుగా ఇరువది ఎనిమిది చుక్కలు పెటాలి. వాటిని మూడు మూడుగా విభజించిన ఎనిమిది భాగము లగును. వాటిపై ఇరువది నాలుగు నక్షత్రములు గుర్తించగా నాలుగు నక్షత్రములు మిగిలిపోవును. వాటిపై రేఖ గీయవలెను. అపుడు సర్పాకార చక్రమేర్పడును.

యస్మిన్నృక్షే స్థితో రాహుస్తదృక్షం ఫణిమూర్ధని ।
తదాది విన్యసేద్భాని సప్తవింశత్క్రమేణ తు ॥7॥

వక్త్రే సప్తగత ఋక్షే మ్రియతే సర్వ ఆహవే ।
స్కంధే భంగం విజానీయాత్సప్తభేషు చ మధ్యతః ॥8॥

ఉదరస్థేన పూజా చ జయశ్చైవాఽఽ మనస్తథా ।
కటిదేశే స్థితే యోధ ఆహవే హరతే పరాన్ ॥9॥

పుచ్ఛస్థితేన కీర్తిః స్యాద్రాహుదృష్టే చ భే మృతిః ।

రాహువు వున్న నక్షత్రమును పాము పడగపై వ్రాయాలి. ఆ నక్షత్రముతోనే ప్రారంభించి క్రమముగా ఇరువది యేడు నక్షత్రములు వ్రాయాలి. ముఖము నందున్న ఏడు నక్షత్రములలో యుద్ధం చేసినచో, యుద్ధము నందు మరణము కలుగును. స్కంధము నందలి ఏడు నక్షత్రములందు యుద్ధము చేసిన పరాజయము కలుగును. పొట్ట మీద నున్న ఏడు నక్షత్రములలో సమ్మానము, విజయము లభించును. కటియందలి నక్షత్రములందు శత్రు హరణము జరుగును. పుచ్ఛము నందలి నక్షత్రములందు యుద్ధము చేసిన కీర్తి కలుగును. రాహుదృష్టనక్షత్రము నందు మృత్యువు కలుగును.

పునరన్యం ప్రవక్ష్యామి రవిరాహుబలం తవ ॥10॥

రవి శుక్రో బుధశ్చైవ సోమః సౌరిర్గురుస్తథా ।
లోహితః సైంహికశ్చైవ ఏతే యామార్ధభాగినః ॥11॥

ఇపుడు సూర్యుడు మొదలు రాహువు వరకు గల గ్రహముల బలమును వివరించెదను. రవివారము నందు మొదటిది మొదలు ఎనిమిదవ అర్ధప్రహరములకు వరుసగా సూర్య – శుక్ర – బుధ – సోమ – శని – గురు – కుజ – రాహువులు అధిపతులు.

సౌరిం రవిం చ రాహుం చ కృత్వా యత్నేన పృష్ఠతః ।
స జయేత్సైన్యసంఘాతం ద్యూతమధ్వానమాహవమ్ ॥12॥

శని – సూర్య – రాహువులను ప్రయత్నపూర్వకముగ పృష్ఠగతులగునట్లు చేసికొని యుద్ధము చేయువాడు సైన్య సముదాయముపై విజయము సాధించును. ద్యూత – మార్గ – యుద్ధములందు జయము పొందును.

రోహిణీ చోత్తరాస్త్రిస్రో మృగః పంచ స్థిరాణి హి ।
అశ్వినీ రేవతీ స్వాతీ ధనిష్ఠా శతతారకా ॥13॥

క్షిప్రాణి పంచ భాన్యేవ యాత్రార్థీ చైవ యోజయేత్ ।

రోహిణీ - ఉత్తరాత్రయము - మృగశిర ఈ అయిదు స్థిరనక్షత్రములు. అశ్వినీ - రేవతీ - స్వాతీ - ధనిష్ఠ - శతభిష ఈ అయిదు క్షిప్రనక్షత్రములు. యాత్రార్థీ ఈ నక్షత్రములందు యాత్ర చేయాలి.

అనూరాధా హస్తమూలం మృగః పుష్యం పునర్వసుః ॥14॥

సర్వకార్యేషు చైతాని జ్యేష్ఠా చిత్రా విశాఖయా ।
పూర్వాస్త్రిస్రోఽగ్నిర్భరణీ మఘార్ద్రాశ్లేషా దారుణాః ॥15॥

అనూరాధ - హస్త - మూల - మృగశిర - పుష్య - పునర్వసు నక్షత్రములు అన్ని కార్యములకు మంచివి. జ్యేష్ఠా - చిత్త - విశాఖా - పూర్వాత్రయము, - కృత్తికా - భరణి - మఖ - ఆర్ద్ర - ఆశ్లేష 'దారుణ'నక్షత్రములు.

స్థావరేషు స్థిరం హ్యృక్షం యాత్రాయాం క్షిప్రముత్తమమ్ ।
సౌభాగ్యార్థే మృదూన్యేవ ఉగ్రేషూగ్రం తు కారయేత్ ॥16॥

దారుణే దారుణం కుర్యాద్వృక్ష్యే చాధోముఖాదికమ్ ।

స్థిరకార్యములు స్థిరనక్షత్రములందు చేయాలి. క్షిప్రనక్షత్రములందు యాత్రలు చేయాలి. సౌభాగ్య కర్మలను మృదునక్షత్రములందు చేయాలి, ఉగ్రకార్యములను ఉగ్రనక్షత్రములందు చేయాలి. దారుణ నక్షత్రములు భయంకర కార్యములకు ఉపయోగించును.

కృత్తికా భరణ్యాశ్లేషా విశాఖా పితృనైర్‌ఋతమ్ ॥17॥

పూర్వాత్రయమధోవక్త్రం కర్మ చాధోముఖం చరేత్ ।

కృత్తికా - భరణి - ఆశ్లేష - విశాఖ - మఘ - మూల - పూర్వాత్రయము అధోముఖనక్షత్రములు. వీటిలో అధోముఖకర్మలు చేయాలి.

ఏషు కూపతడాగాది విద్యాకర్మ భిషక్క్రియా ॥18॥

స్థాపనం నౌకాకూపాది విధానం ఖననం తథా ।

కూపము - తటాకము - విద్యాకర్మ - చికిత్స - స్థాపనము, నౌకానిర్మాణము, కూపవిధానము, గొయ్యి త్రవ్వుట మొదలగు పనులు ఈ అధోముఖ నక్షత్రములందు చేయాలి.

రేవతీ చాశ్వినీ చిత్రా హస్తః స్వాతీ పునర్వసుః ॥19॥

అనురాధా మృగో జ్యేష్ఠా నవ వై పార్శ్వతోముఖాః ।
ఏషు రాజ్యాభిషేకం చ పట్టబంధం గజాశ్వయోః ॥20॥

ఆరామగృహప్రాసాదం ప్రాకారం క్షేత్రతోరణమ్ ।
ధ్వజచిహ్నపతాకాశ్చ సర్వానేతాంశ్చ కారయేత్ ॥21॥

రేవతీ - అశ్వినీ - చిత్త - హస్త - స్వాతి - పునర్వసు - అనురాధ - మృగశిర - జ్యేష్ఠ తిర్యఙ్ముఖ నక్షత్రములు. వీటి యందు రాజ్యాభిషేకము, గజాశ్వములకు పట్టబంధనము, తోట వేయుట, గృహ, ప్రాసాద నిర్మాణము, ప్రాకారనిర్మాణము, క్షేత్రము, తోరణ - ధ్వజ - పతాకాది స్థాపనములు చేయాలి.

ద్వాదశీ సూర్యదగ్ధా తు చంద్రేణైకాదశీ తథా ।
భౌమేన దశమీ దగ్ధా తృతీయా వై బుధేన చ ॥22॥

షష్ఠీ చ గురుణా దగ్ధా ద్వితీయా భృగుణా తథా ।
సప్తమీ సూర్యపుత్రేణ త్రిపుష్కరమథో వదే ॥23॥

రవివారమున ద్వాదశి, సోమవారమున ఏకాదశి, మంగళవారమున దశమి, బుధవారమున తృతీయ, గురువారమున షష్ఠి, శుక్రవారమున ద్వితీయ, శనివారమున సప్తమి దగ్ధయోగములు. తరువాత త్రిపుష్కరములను గురించి చెబుతాను.

ద్వితీయా ద్వాదశీ చైవ సప్తమీ వై తృతీయయా ।
రవిర్భౌమస్తథా సౌరిః షడేతాస్తు త్రిపుష్కరాః ॥24॥

ద్వితీయా - ద్వాదశి - సప్తమి తిథులు, రవి - మంగళ - శనివారములు - ఈ ఆరు త్రిపుష్కరాలు.

విశాఖా కృత్తికా చైవ ఉత్తరే ద్వే పునర్వసుః ।
పూర్వాభాద్రపదా చైవ షడేతే తు త్రిపుష్కరాః ॥25॥

విశాఖా - కృత్తికా - ఉత్తర ద్వయ - పునర్వసు - పూర్వాభాద్రలు కూడా (ఈ ఆరును) త్రిపుష్కరములు. అనగా పైన చెప్పిన వారములు, తిథులు, నక్షత్రములు కలిపినచో 'త్రిపుష్కరయోగము' అనబడును.

లాభో హానిర్జయో వృద్ధిః పుత్రజన్మ తథైవ చ ।
నష్టం భ్రష్టం వినష్టం వా తత్సర్వం త్రిగుణం భవేత్ ॥26॥

ఈ యోగమునందు లాభము, హాని, విజయము, వృద్ధి, పుత్రజన్మ, వస్తునాశము ఇవి అన్నియు త్రిగుణములగును.

అశ్వినీ భరణీ చైవ అశ్లేషా పుష్యమేవ చ ।
స్వాతిశ్చైవ విశాఖా చ శ్రవణం సప్తమం పునః ॥27॥

ఏతాని దృఢచక్షూంషి పశ్యంతి చ దిశో దశ ।
యాత్రాసు దూరగస్యాపి ఆగమః పుణ్యగోచరే ॥28॥

అశ్విని - భరణి - ఆశ్లేష - పుష్యమి - స్వాతి - విశాఖ - శ్రవణము, పునర్వసు (ఈ ఏడును) దృఢ నేత్రములు కలిగినవి. ఇవి అన్ని దిక్కులను చూడగలవు. యాత్రకు వెళ్ళిన మనుష్యుని పునరాగమమును, స్థితి గతులను తెలుసుకొనవచ్చును.

ఆషాఢే రేవతీ చిత్రా కేకరాణి పునర్వసుః ।
ఏషు పంచసు ఋక్షేషు నిర్గతస్యాగమో భవేత్ ॥29॥

రెండు ఆషాఢలు - రేవతి - చిత్త - పునర్వసు - ఇవి 'కేకర' నక్షత్రములు. ఈ అయిదు నక్షత్రములలో పోయిన వస్తువు దొరుకును.

కృత్తికా రోహిణీ సౌమ్యం ఫల్గునీ చ మఘా తథా ।
మూలం జ్యేష్ఠానురాధా చ ధనిష్ఠా శతతారకాః ॥30॥

పూర్వభాద్రపదా చైవ చిపిటాని చ తాని హి ।
అధ్వానం వ్రజమానస్య పునరేవాగమో భవేత్ ॥31॥

కృత్తిక-రోహిణీ-(మృగశిర)-పూర్వా ఫల్గునీ-మఘ-మూల-జ్యేష్ఠా-అనూరాధ-ధనిష్ఠ-శతభిష- పూర్వా భాద్ర-ఇది చిపిటాక్షములు. వీటిలో పోయిన వస్తువు లభించుట, యాత్రకు వెళ్ళినవాడు తిరిగి వచ్చుట జరుగును.

హస్త ఉత్తరభాద్రశ్చ ఆర్ద్రాఽఽషాఢా తథైవ చ ।
నష్టార్థాశ్చైవ దృశ్యంతే సంగ్రామో నైవ విద్యతే ॥32॥

హస్త - ఉత్తరాభాద్ర - ఆర్ద్ర - పూర్వాషాఢ - ఇవి అంధ నక్షత్రములు. వీటిలో పోయిన వస్తువు శీఘ్రముగనే లభించును. యుద్ధము చేయనవసరముండదు.

పునర్వక్ష్యామి గండాంతమృక్షమధ్యే యథాస్థితమ్ ।
రేవత్యంతే (తం) చతుష్కం తు అశ్విన్యాది చతుష్టయమ్ ॥33॥

ఇపుడు నక్షత్రముల గండాంతరమును చెబుతాను. రేవతి చివరి నాలుగు దండములు గండములు. అశ్విని ప్రారంభమునందలి నాలుగు దండములు గండాంతరములు.

ఉభయోర్యామమాత్రం తు వర్జయేత్తత్ప్రయత్నతః ।
ఆశ్లేషాంతే మఘాదౌ తు ఘటికానాం చతుష్టయమ్ ॥34॥

ద్వితీయం గండమాఖ్యాతం తృతీయం భైరవి శృణు ।
జ్యేష్ఠాభమూలయోర్మధ్య ఉగ్రరూపం తు యామకమ్ ॥35॥

న కుర్యాచ్ఛుభకర్మాణి యదీచ్ఛేదాత్మజీవితమ్ ।
దారకే జాతకాలే చ మ్రియేతే పితృమాతరౌ ॥36॥

ఈ నక్షత్రములలో ఒక జాము సమయమును శుభకార్యములందు ప్రయత్నపూర్వకముగ త్యజించాలి. ఆశ్లేష చివర, మఘ ప్రారంభమున నాలుగేసి దండములు రెండవ గండాంతరములు. భైరవీ! ఇపుడు మూడవ గండాంతరమును వినుము. జ్యేష్ఠా - మూలల నడుమనున్న ఒక జాము చాలా భయంకరమైనది. జీవించదలచిన వాడు ఈ సమయమున ఏ శుభకార్యమును చేపట్టరాదు. ఈ సమయమున శిశువు పుట్టినచో తల్లిదండ్రులు మరణింతురు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నక్షత్రనిర్ణయప్రతిపాదనం నామ షడ్వింశత్యధికశతతమోఽధ్యాయః ॥126॥

అగ్నిమహాపురాణంలో నక్షత్రనిర్ణయము అనే నూటఇరవై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తవింశత్యధికశతతమోऽధ్యాయః – నూట ఇరవై యేడవ అధ్యాయం

నానాబలాని – నానావిధ బలములు

ఈశ్వర ఉవాచ – పరమేశ్వరుడు చెప్పసాగాడు.

విష్కంభే ఘటికాస్తిస్రః శూలే పంచ వివర్జయేత్ ।
షట్‌షడ్గండేऽతిగండే చ నవ వ్యాఘాతవజ్రయోః ॥1॥

చేయదలుచుకున్న అన్ని కార్యములందును విష్కంభయోగమున మూడు ఘడియలు, శూలయోగమున ఐదు ఘడియలు, గండ – అతిగండయోగములందు ఆరు ఘడియలు, వ్యాఘాత – వజ్ర యోగములందు తొమ్మిది ఘడియలు త్యాజ్యములు.

పరిఘే చ వ్యతీపాతే ఉభయోరపి తద్దినమ్ ।
వైధృతే (తౌ) తద్దినం చైవ యాత్రా యుద్ధాదికం త్యజేత్ ॥2॥

పరిఘ – వ్యతీపాత – వైధృతయోగములందు దినమంతయు త్యాజ్యమే. ఈ యోగములందు యాత్రా యుద్ధాదికములు చేయరాదు.

గ్రహైః శుభాశుభం వక్ష్యే దేవి మేషాదిరాశితః ।
చంద్రశుక్రౌ చ జన్మస్థౌ వర్జితౌ శుభదాయకౌ ॥3॥

దేవీ! నేనిపుడు మేషాదిరాశుల ఫలములను, గ్రహముల ద్వారా కలుగు ఫలములను చెప్పెదను. జన్మరాశి యందు చంద్ర – శుక్రులు వర్జితులే అయినను శుభప్రదులు.

ద్వితీయో మంగలోऽర్కః సౌరిశ్చైవ తు సైంహికః ।
ద్రవ్యనాశమలాభం చ ఆహవే భంగమాదిశేత్ ॥4॥

జన్మరాశి నుండి, లగ్నము నుండి రెండవ స్థానమున సూర్యుడు గాని, శని గాని, రాహువు గాని, కుజుడు గాని ఉన్నచో ప్రాప్తద్రవ్యము నశించును. అప్రాప్తము లభించదు. యుద్ధమున పరాజయము కలుగును.

సోమో బుధో భృగుర్జీవో ద్వితీయస్థాః శుభావహాః ।
తృతీయస్థో యదా భానుః శనిర్భౌమో భృగుస్తథా ॥5॥

బుధశ్చైవేందు రాహుశ్చ సర్వే తే ఫలదా గ్రహాః ।
బుధశుక్రౌ చతుర్థౌ చ శేషాశ్చైవ భయావహాః ॥6॥

చంద్ర – బుధ – గురు – శుక్రులు ద్వితీయమందున్నచో శుభప్రదులు. మూడవ ఇంటిలోనున్న రవి – శని – కుజ – శుక్ర – బుధ – చంద్ర – రాహువులు శుభప్రదులు. నాలుగవ ఇంటిలో బుధ – శుక్రులున్నచో ఫలప్రదులు. ఇతరులు భయప్రదులు.

పంచమస్థో యదా జీవః శుక్రః సౌమ్యశ్చ చంద్రమాః ।
దదేత చేప్సితం లాభం షష్ఠే స్థానే శుభో రవిః ॥7॥

చంద్రః సౌరిర్మంగలశ్చ గ్రహో దేవి స్వరాశితః ।
బుధశ్చ శుభదః షష్ఠే త్యజేత్వష్ఠం గురుం భృగుమ్ ॥8॥

పంచమము నందున్న గురు - శుక్ర - బుధ - చంద్రులు అభీష్టఫలదాతలు. దేవీ! తన రాశి నుండి ఆరవ భావమున (ఇంట) రవి - చంద్ర - శని - కుజ - బుధులున్నచో శుభఫలముల నిత్తురు. కాని శుక్ర - గురులు శుభప్రదులు కారు.

సప్తమోఽర్కః శనిర్భౌమో రాహుర్హాన్యై సుఖాయ చ ।
జీవో భృగుశ్చ సౌమ్యశ్చ జ్ఞశుక్రౌ చాష్టమౌ శుభౌ ॥9॥

శేషా గ్రహాస్తథా హాన్యై జ్ఞభృగూ నవమౌ శుభౌ ।
శేషా హాన్యై చ లాభాయ దశమౌ భృగుభాస్కరౌ ॥10॥

శనిర్భౌమశ్చ రాహుశ్చ చంద్రః సౌమ్యః శుభావహః ।
శుభాశ్చైకాదశే సర్వే వర్జయేద్దశమం గురుమ్ ।
బుధశుక్రౌ ద్వాదశస్థౌ శేషాన్ ద్వాదశగాంస్త్యజేత్ ॥11॥
అహోరాత్రే ద్వాదశ స్యూ రాశయస్తాన్ వదామ్యహమ్ ॥12॥

సప్తమ భావము (ఇంటి) యందు రవి - శుక్ర - శని - కుజ - రాహువులున్నచో హాని కలుగును. బుధ - గురు - శుక్రులున్నచో సుఖము కలుగును. అష్టమము నందలి బుధ - శుక్రులు శుభులు. ఇతరులు హానికరులు. నవమ భావమునందున్న బుధ - శుక్రులు శుభులు. ఇతరులు అశుభులు. దశమ భావము నందలి శుక్ర - సూర్యులు లాభకరులు. శని - కుజ - రాహు - చంద్ర - బుధులు శుభకారకులు. పదకొండవ భావమునందున్న ఏ గ్రహమైనను శుభము నిచ్చును. దశమస్థానమునందు బుధ - శుక్రులు శుభులు. ఇతర గ్రహములు అశుభులు. ఒక దినమునందు పండ్రెండు రాసులు తిరిగివచ్చుచుండును. ఇపుడు వాటి ఫలితాలను చెబుతాను.

మీనో మేషోఽథ మిథునం చతస్రో నాడయో వృషః ।
షట్కర్మసింహకన్యాశ్చ తులాపంచ చ వృశ్చికః ॥13॥

ధనుర్నక్రో ఘటశ్చైవ సూర్యగో రాశిరాద్యకః ।
చరస్థిర ద్విస్వభావా మేషాద్యాః స్యుర్యథాక్రమమ్ ॥14॥

మీన - మేష - మిథునములకు ఒక్కొక్క దానికి భోగకాలము నాలుగు దండములు. వృషభ - కర్కట - సింహ కన్యలకు ఆరేసి దండములు. తులా - వృశ్చిక - ధను - ర్మకర - కుంభములకు ఐదేసి దండముల కాలము. సూర్యుదున్న రాశి ఉదయరాశి. ఆ రాశి నుండి ఇతర రాశుల భోగ కాలము ప్రారంభమగును. మేషాది రాశులకు క్రమముగ చర - స్థిర - ద్విస్వభావములని పేరు.

కులీరో మకరశ్చైవ తులామేషాదయశ్చరాః ।
చరకార్యం జయం కామమాచరేచ్చ శుభాశుభమ్ ॥15॥

మేష - కర్కట - తులా - మకరము - ఈ నాలుగు చరరాశులు. వీటి యందు అస్థిరములైన శుభాశుభ కార్యములు జేయాలి.

స్థిరో వృషో హరిః కుంభో వృశ్చికః స్థిరకార్యకే ।
శీఘ్రః సమాగమో నాస్తి రోగార్తో నైవ ముచ్యతే ॥16॥

వృషభ - సింహ - వృశ్చిక - కుంభములు స్థిరరాశులు. వీటిలో స్థిరకార్యములు జేయాలి. ఈ లగ్నములో బయటకు వెళ్ళిన వ్యక్తితో శీఘ్ర సమాగమము జరుగదు. రోగి తొందరగ రోగవిముక్తుడు కాదు.

మిథునం కన్యకా మీనో ధనుశ్చ ద్విస్వభావకః ।
ద్విస్వభావాః శుభాశ్చైతే సర్వకార్యేషు నిత్యశః ॥17॥

యాత్రా వాణిజ్య సంగ్రామే వివాహే రాజదర్శనే ।
వృద్ధిం జయం తథా లాభం యుద్ధే జయమవాప్నుయాత్ ॥18॥

మిథున - కన్యా - ధనుః - మీనములు ద్విస్వభావరాశులు. ఈ రాశులు అన్ని కార్యములకును శుభప్రదములు. వీటి యందు యాత్ర, వ్యాపారము, సంగ్రామము, వివాహము, రాజదర్శనము, వృద్ధికరము, జయలాభకరములు. యుద్ధము జయప్రదము.

అశ్వినీ వింశత్తారాశ్చ తురగస్యాకృతిర్యథా ।
యదత్ర కురుతే వృష్టిమేకరాత్రం ప్రవర్షతి ।
యమభే తు యదా వృష్టిః పక్షమేకం తు వర్షతి ॥19॥

అశ్వినీనక్షత్రమునందు ఇరువది తారలు వుండును. దాని ఆకారము గుర్రము వలె నుండును. ఈ నక్షత్రము నందు వర్షము ఆరంభమైనచో ఒక రాత్రి అంతా గొప్ప వర్షము కురియును. భరణియందు వర్షము ప్రారంభమైనచో పదునైదు దినములు అవిచ్ఛిన్నముగా కురియును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నానాబలవర్ణనం నామ సప్తవింశత్యధికశతతమోఽధ్యాయః ॥127॥

అగ్నిమహాపురాణంలో నానావిధబలములు అనే నూట ఇరవై యేడవ అధ్యాయం సమాప్తం.



అష్టావింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవై యెనిమిదవ అధ్యాయం

కోటచక్రమ్ – కోటచక్రం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

కోటచక్రం ప్రవక్ష్యామి చతురస్రం పురం లిఖేత్ ।
చతురస్రం పునర్మధ్యే తన్మధ్యే చతురస్రకమ్ ॥1॥

ఇపుడు కోటచక్రమును గురించి చెబుతాను. మొదట చతుర్భుజము గీచి, దాని లోపల రెండవ చతుర్భుజమును, దాని లోపల మూడవ చతుర్భుజమును, దాని లోపల నాలుగవ చతుర్భుజమును గీయవలెను. ఇట్లు గీయగా కోటచక్రమేర్పడును.

నాడీత్రితయచిహ్నాఢ్యం మేషాద్యాః పూర్వదిఙ్ముఖాః ।
కృత్తికా పూర్వభాగే తు అశ్లేషాఽఽగ్నేయగోచరే ॥2॥

భరణీ దక్షిణే దేయా విశాఖాం నైరృతే న్యసేత్ ।
అనురాధాం పశ్చిమే చ శ్రవణం వాయుగోచరే ॥3॥

ధనిష్ఠాం చోత్తరే న్యస్య ఐశాన్యాం రేవతీం తథా ।
బాహ్యనాడ్యాం స్థితాన్యేవ అష్టౌ హ్యృక్షాణి యత్నతః ॥4॥

దీనిలోపల ఏర్పడు మూడు రేఖలకు ప్రథమ నాడి, మధ్య నాడి, అంతర్నాడి అని పేర్లు. కోటచక్రము పైన పూర్వాది దిశలు వ్రాసి, రాశులు కూడ వ్రాయాలి. తూర్పున కృత్తిక, ఆగ్నేయమున ఆశ్లేష, దక్షిణమున మఘ, నైరృతి యందు విశాఖ, పశ్చిమమున అనురాధ, వాయువ్యమున శ్రవణము, ఉత్తరమున ధనిష్ఠ, ఈశాన్యమున భరణి నక్షత్రములు వ్రాయవలెను. ఈ విధంగా ప్రథమనాడియందు ఎనిమిది చక్రములగును.

రోహిణీ పుష్యఫల్గున్యః స్వాతీ జ్యేష్ఠా క్రమేణ తు ।
అభిజిచ్ఛతతారా తు అశ్వినీ మధ్యనాడికా ॥5॥

ఇట్లే పూర్వాది దిశలక్రమమున మధ్యనాడి యందు రోహిణీ – పుష్యమి – పూర్వ ఫల్గునీ – స్వాతి – జ్యేష్ఠ – అభిజిత్తు – శతభిష – అశ్వినీ నక్షత్రములు వ్రాయాలి.

కోటమధ్యే తు యా నాడీ కథయామి ప్రయత్నతః ।
మృగశ్చాభ్యంతరే పూర్వం తస్యాఽఽగ్నేయే పునర్వసుః ॥6॥

ఉత్తరా ఫల్గునీ యామ్యే చిత్రానైరృతసంస్థితా ।
మూలం తు పశ్చిమే న్యస్యోత్తరాషాఢాం తు వాయవ్యే ॥7॥

పూర్వాభాద్రపదా సౌమ్యే రేవతీ చేశ గోచరే ।
కోటస్యాభ్యంతరే నాడీ హ్యృక్షాష్టకసమన్వితా ॥8॥

అంతర్నాడి యందు పూర్వాదిదిశాక్రమమున మృగశిర - పునర్వసు - ఉత్తర - చిత్త - మూల - ఉత్తరాషాడ - పూర్వాభాద్ర - రేవతీ నక్షత్రములు వ్రాయాలి. ఈ విధంగా అంతర్నాడియందు కూడా ఎనిమిది నక్షత్రములు వుండును.

ఆర్ద్రాహస్తస్తథాఽఽషాఢా చతుష్కం చోత్తరాత్రికమ్ ।
మధ్యేస్తంభచతుష్కం తు దద్యాత్కోటస్య కోటరే ॥9॥

ఆర్ద్ర - హస్త - పూర్వాషాఢ - ఉత్తరాభాద్ర - ఈ నాలుగు నక్షత్రములు కోటచక్రమునకు మధ్యస్తంభములగును.

ఏవం దుర్గస్య విన్యాసం బాహ్యే స్థానం దిశాధిపాత్ ।
ఆగంతుకో యథా యోద్ధా ఋక్షవాన్ స్యాత్ఫలాన్వితః ॥10॥

ఈ విధంగా చక్రము వ్రాయగా బాహ్యస్థానము దిక్పాలకుల స్థానమగును. ఆగంతకుడైన యోధుడు ఏ దిక్కునందు, ఏ నక్షత్రము నందు, ఏ దిక్కు నుండి కోటలోనికి ప్రవేశించినను అతడు విజయమును పొందును.

కోటమధ్యే గ్రహాః సౌమ్యా యదా ఋక్షాన్వితాః పునః ।
జయం మధ్యే స్థితానాం తు భంగమాగామినో విదుః ॥11॥

కోటమధ్యనున్న నక్షత్రములందు శుభగ్రహములు వచ్చినపుడు యుద్ధముచేసిన, మధ్యనున్నవానికి విజయము, ఆక్రమణ చేసినవానికి పరాజయము కలుగును.

ప్రవేశభే ప్రవేష్టవ్యం నిర్గమభే చ నిర్గమేత్ ।
భృగుః సౌమ్యస్తథా భౌమ ఋక్షాంతం సకలం యదా ॥12

తదా భంగం విజానీయాజ్జయమాగంతుకస్య చ ।
ప్రవేశర్క్షచతుష్కే తు సంగ్రాం చారభేద్యదా ॥
తదా సిధ్యతి తద్దుర్గం న కుర్యాత్తత్ర విస్మయమ్ ॥13॥

ప్రవేశించవలసిన నక్షత్రము నందు ప్రవేశించాలి. బయటకు వచ్చు నక్షత్రము నందు బయటికి రావలెను. శుక్ర - కుజ - బుధులు నక్షత్రాంతము నందున్నప్పుడు యుద్ధారంభము చేసినచో ఆక్రమణకర్త పరాజితుడగును. ప్రవేశ నక్షత్రములు నాల్గింటియందు యుద్ధము ప్రారంభమయినచో దుర్గము వశమగును. ఆశ్చర్యపడవలసిన పని లేదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కోటచక్రవర్ణనం నామ అష్టావింశత్యధికశతతమోఽధ్యాయః ॥128॥

అగ్నిమహాపురాణంలో కోటచక్రమనే నూట ఇరువది యెనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోన త్రింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ఇరవై తొమ్మిదవ అధ్యాయం

అర్ఘకాండమ్ - అర్ఘకాండం

ఈశ్వర ఉవాచ - పరమేశ్వరుడు చెప్పసాగాడు.

అర్ఘమానం ప్రవక్ష్యామి ఉల్కాపాతోఽథ భూశ్చలా ।
నిర్ఘాతో గ్రహణం వేశో దిశాం దాహో భవేద్యదా ॥1॥

లక్షయేన్మాసి మాస్యేవం యద్యేతే స్యుశ్చ చైత్రకే ।
అలంకారాది సంగృహ్య షడ్భిర్మాసైశ్చతుర్గుణమ్ ॥2॥

వస్తువుల అల్పత్వాధికత్వములకు సంబంధించిన మూల్యములను గురించి చెబుతాను. భూతలముపై ఉల్కాపాతము, భూకంపము, వజ్రపాతము, చంద్ర - సూర్యగ్రహణములు, దిక్కులందు అధికముగ వేడి కలిగినపుడు ఈ విషయమును, ప్రత్యేక మాసములను పరిశీలించాలి. పైన చెప్పిన (ఉపద్రవ) లక్షణములలో ఏదైన లక్షణము చైత్రము నందు కనిపించినచో అలంకార (వెండి, బంగారము మొదలయిన) సామగ్రిని సంగ్రహించుకోవాలి. ఆరు మాసముల తరువాత అవి నాలుగు రెట్ల అధికమూల్యమునకు అమ్ముడుపోవును.

వైశాఖే చాష్టమే మాసి షడ్గుణం సర్వసంగ్రహమ్ ।
జ్యేష్ఠే మాసి తథాఽఽషాఢే యవగోధూమధాన్యకైః ॥3॥

వైశాఖమునందైనచో వస్త్ర - ధాన్య - సువర్ణ ఘృతాదులను సంగ్రహించుకొనాలి. ఎనిమిదవ మాసమున అది ఆరు రెట్ల మూల్యమునకు అమ్ముడుపోవును. జ్యేష్ఠాషాఢములందైనచో యవలు, గోధుమలు ధాన్యము సంగ్రహించాలి.

శ్రావణే ఘృతతైలాద్యైరాశ్వినే వస్త్రధాన్యకైః ।
కార్తికే ధాన్యకైః క్రీతైర్మాసే స్యాన్మార్గశీర్షకే ॥4॥

పుష్యే కుంకుమగంధాద్యైర్లాభో ధాన్యైశ్చ మాఘకే ।
గంధాద్యైః ఫాల్గునే క్రీతైరర్ఘకాండముదాహృతమ్ ॥5॥

శ్రావణమునందు ఘృత-తైలాది రసపదార్థములను సంగ్రహించవలెను. ఆశ్వయుజమాసమునందు వస్త్రములు ధాన్యము సంగ్రహించాలి. కార్తికమునందు అన్ని విధముల ఆహారధాన్యములను కొని వుంచు కొనవలెను. మార్గశిర - పుష్య మాసములలో కుంకుమ వలనను, సుగంధద్రవ్యముల వలనను లాభము కలుగును. ఫాల్గుణమున సుగంధపదార్థముల వలన లాభము కలుగును. లాభము వచ్చు అవధి ఆరు నుండి ఎనిమిది మాసములని గ్రహించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయేఽర్ఘకాండప్రతిపాదనం నామ ఏకోనత్రింశత్యధికశతతమోఽధ్యాయః ॥129॥

అగ్నిమహాపురాణంలో అర్ఘకాండం ప్రతిపాదనమనే నూట ఇరువది తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

త్రింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ముప్పైయ్యవ అధ్యాయం

మండలాదికథనమ్ - మండలకథనం

ఈశ్వర ఉవాచ - పరమేశ్వరుడు చెప్పసాగాడు.

మండలాని ప్రవక్ష్యామి చతుర్ధా విజయాయ హి ।
కృత్తికా చ మఘా పుష్యం పూర్వా చైవ తు ఫల్గునీ ॥1॥

విశాఖాభరణీ చైవ పూర్వభాద్రపదా తథా ।
ఆగ్నేయమండలం భద్రే తస్య వక్ష్యామి లక్షణమ్ ॥2॥

ఇపుడు నేను విజయసాధనకై నాలుగు విధములయిన మండలాలను గురించి చెబుతాను. కృత్తికా - మఘా - పుష్య - పూర్వ ఫల్గునీ - విశాఖా - భరణీ - పూర్వభాద్రపదల మండలము ఆగ్నేయమండలము. దాని లక్షణమును చెబుతాను.

యద్యత్ర చలతి వాయుర్వేష్టనం శశిసూర్యయోః ।
భూమికంపోఽథ నిర్ఘాతో గ్రహణం చంద్రసూర్యయోః ॥3॥

ధూమజ్వాలా దిశాం దాహః కేతోశ్చైవ ప్రదర్శనమ్ ।
రక్తవృష్టిశ్చోపతాపః పాషాణపతనం తథా ॥4॥

నేత్రరోగోఽతిసారాశ్చ అగ్నిశ్చ ప్రబలో భవేత్ ।

ఈ మండలమునందు వాయుప్రకోపము వచ్చినను, సూర్య-చంద్ర పరివేషము కలిగినను, భూమి కంపించినను, దేశమునకు వినాశము కలుగును. ధూమజ్వాల కనబడినను, దిక్కులు దహించుకొని పోవుచున్నట్లు కనబడినను, ధూమకేతువు కనబడినను, రక్తవృష్టి కురిసినను, ఎక్కువ వేడిగా నున్నను, రాళ్ళు కురిసినను ప్రజలకు నేత్రరోగము, అతిసారము, అగ్నిభయము కలుగును.

స్వల్పక్షీరాస్తథా గావః స్వల్పపుష్పఫలా ద్రుమాః ॥5॥

వినాశశ్చైవ సస్యానాం స్వల్పవృష్టిం వినిర్దిశేత్ ।
చాతుర్వర్ణ్యాః ప్రపీడ్యంతే క్షుధార్తా అఖిలా నరాః ॥6॥

ఆవులు తక్కువ పాలనిచ్చును. వృక్షములు ఫల పుష్పములను తక్కువగా కాచును. పంట తక్కువగును. వృక్షములు కూడ తక్కువగ వుండును. తక్కువ వర్షము పడును. నాలుగు వర్ణములవారును దుఃఖితులగుదురు. జనులు ఆకలితో బాధపడుదురు.

సైంధవా యామునాశ్చైవ గుర్జరా భోజబాహ్లికాః ।
జాలంధరం చ కాశ్మీరం సప్తమం చోత్తరాపథమ్ ॥7॥

దేశాశ్చైతే వినశ్యంతి తస్మిన్నుత్పాతదర్శనే ।

ఇట్టి ఉత్పాతములు ఏర్పడినపుడు సింధు - యమునా ప్రాంతములు - గుజరాతు - భోజ - బాహ్లీక - జాలంధర - కాశ్మీర - ఉత్తరా పథములు నశించిపోవును.

హస్తచిత్రామఘాస్వాతీ మృగో వాఽథ పునర్వసుః ॥8॥

ఉత్తరాఫల్గునీ చైవ అశ్వినీ చ తథైవ చ ।

హస్త - చిత్రా - మఘా - స్వాతీ - మృగశీర్ష - పునర్వసు - ఉత్తర ఫల్గునీ - అశ్వినీ నక్షత్రముల మండలము వాయవ్యమండలము. ఈ మండలము నందు వెనుక చెప్పిన ఉత్పాతములు కలిగినచో, ప్రజలందరూ హాహాకారము చేయుచు, నష్టప్రాయులగుదురు.

యదాత్ర భవతీ కించిద్వాయవ్యం తం వినిర్దిశేత్ ॥9॥
నష్టభూతాః ప్రజాః సర్వా హాహాభూతా విచేతసః ।
డాహలః కామరూపం చ కలింగః కోశలస్తథా ॥10॥

అయోధ్యా చ అవంతీ చ నశ్యంతే కోంకణాంధ్రకాః ।
ఆశ్లేషా చైవ మూలం తు పూర్వాషాఢా తథైవ చ ॥11॥

రేవతీ వారుణం హ్యృక్షం తథా భాద్రపదోత్తరా ।
యదాఽత్ర చలతే కించిద్వారుణం తం వినిర్దిశేత్ ॥12॥

డాహల (త్రిపుర) - కామరూప - కలింగ - కోశల - అయోధ్యా - ఉజ్జయినీ - కొంకణ - ఆంధ్ర దేశములు నష్టపడును. ఆశ్లేషా - మూల - పూర్వాషాఢా - రేవతీ - శతభిషా - ఉత్తరాభాద్రపదానక్షత్రముల మండలము వారుణమండలము.

బహుక్షీరఘృతా గావో బహుపుష్పఫలా ద్రుమాః ।
ఆరోగ్యం తత్ర జాయేత బహుసస్యా చ మేదినీ ॥13॥

ధాన్యాని చ సమర్ఘాణి సుభిక్షం పార్థివం భవేత్ ।
పరస్పరం నరేంద్రాణాం సంగ్రామో దారుణో భవేత్ ॥14॥

పైన చెప్పిన ఉత్పాతములు ఈ మండలమునందు ఉత్పన్నమైనచో ఆవుల పాలు, నేయి వృద్ధి పొందును. వృక్షములు ఫల పుష్పముల నధికముగా నిచ్చును. ప్రజలు ఆరోగ్యవంతులుగ ఉంటారు. భూమి సస్యసమృద్ధముగ నుండును. ధాన్యములు చౌకగ నుండును. దేశము సుభిక్షముగ నుండును. కాని రాజుల మధ్య ఘోరసంగ్రామములు చెలరేగును.

జ్యేష్ఠా చ రోహిణీ చైవ అనూరాధా చ వైష్ణవమ్ ।
ధనిష్ఠా చోత్తరాషాఢా అభిజిత్ సప్తమం తథా ॥15॥

యదాత్ర చలతే కించిన్మాహేంద్రం తం వినిర్దిశేత్ ।
ప్రజాః సముదితాస్తస్మిన్ సర్వరోగవివర్జితాః ॥16॥

సంధిం కుర్వంతి రాజానః సుభిక్షం పార్థివం శుభమ్ ।

జ్యేష్ఠా - రోహిణీ - అనూరాధా - శ్రవణ - ధనిష్ఠా - ఉత్తరాభాద్రపద - అభిజిత్తుల మండలము మహేంద్రమండలము. ఈ మండలము నందు పై ఉత్పాతములు సంభవించినచో ప్రజలు సౌఖ్యముతో నుందురు. రోగ భయమేమియు వుండదు. రాజులు తమలో సంధి చేసుకొందురు. భూమి సుభిక్షముగ నుండును.

గ్రాసస్తు వివిధో జ్ఞేయో ముఖపుచ్ఛకరో మహాన్ ॥17॥

చంద్రో రాహుస్తథాఽఽదిత్య ఏకరాశౌ యది స్థితః ।
ముఖగ్రాసస్తు విజ్ఞేయో జామిత్రే పుచ్ఛ ఉచ్యతే ॥18॥

భానోః పంచదశే హ్యృక్షే యదా చరతి చంద్రమాః ।
తిథిచ్ఛేదే తు సంప్రాప్తే సోమగ్రాసం వినిర్దిశేత్ ॥19॥

గ్రహణము ముఖగ్రాసము, పుచ్ఛగ్రాసమని రెండు విధములు. చంద్ర - రాహు - సూర్యులు ఏక రాశిలో వున్నపుడు ముఖగ్రాసము. రాహువు నుండి ఏడవ స్థానమునకు పుచ్ఛగ్రాసమని పేరు. చంద్రుడు సూర్యుడున్న నక్షత్రము నుండి పదునైదవ నక్షత్రమునకు వచ్చినపుడు తిథిసాధనమునుసరించి సోమగ్రాసము. అనగా పూర్ణిమా తిథి అగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మండలాదికథనం నామ త్రింశత్యధికశతతమోఽధ్యాయః ॥130॥

అగ్నిమహాపురాణంలో మండలాదికథనం అనే నూట ముప్పైయ్యవ అధ్యాయం సమాప్తం.



ఏకత్రింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ముప్పై యొకటవ అధ్యాయం

ఘాతచక్రాది – ఘాతచక్రాదులు

ఈశ్వర ఉవాచ – పరమేశ్వరుడు చెప్పసాగాడు

ప్రదక్షిణమకారాదీన్ స్వరాన్ పూర్వాదితో లిఖేత్ ।
చైత్రాద్యం భ్రమణాచ్చక్రం ప్రతిపత్పూర్ణిమాతిథిః ॥1॥

త్రయోదశీ చతర్దశీ అష్టమ్యేకా చ సప్తమీ ।
ప్రతిపత్త్రయోదశ్యంతాస్తితయో ద్వాదశ స్మృతాః ॥2॥

పూర్వాది దిక్కులందు ప్రదక్షిణక్రమమున అకారాది స్వరములు వ్రాయాలి. దానియందు శుక్లపక్ష ప్రతిపత్తు – పూర్ణిమ– త్రయోదశి – చతుర్దశి – శుక్ల పక్షాష్టమి మాత్రము – సప్తమి – కృష్ణపక్ష ప్రతిపత్తు మొదలు త్రయోదశి వరకు (అష్టమి విడిచి) పంద్రెండు తిథుల న్యాసం చేయాలి.

చైత్రచక్రే తు సంస్పర్శాజ్జయలాభాదికం విదుః ।
విషమే తు శుభం జ్ఞేయం సమే చాశుభమీరితమ్ ॥3॥

ఈ చైత్రచక్రమునందు పూర్వాది దిక్కులలో స్పర్శవర్ణములను వ్రాయుటచే జయాపజయములను గురించి, లాభములను గురించి నిర్ణయించవచ్చును. విషమ దిక్కు, విషమ స్వరము, విషమ వర్ణము అయినచో శుభమగును. అవి సమములయినచో అశుభమగును.

యుద్ధకాలే సముత్పన్నే యస్య నామ హ్యుదాహృతమ్ ।
మాత్రారూఢం తు యన్నామ ఆదిత్యో గురురేవ చ ॥4॥

జయస్తస్య సదాకాలం సంగ్రామే చైవ భీషణే ।
హ్రస్వనామ(మా) యదా యోధో మ్రియతే హ్యనివారితః ॥5॥

యుద్ధారంభసమయమున సేనాపతి మొదట ఎవరి పేరు పెట్టి పిలుచునో, అతని పేరు దీర్ఘాక్షరముతో ప్రారంభమయినచో ఘోరసంగ్రామమునందు కూడా ఆ సేనాపతికి విజయము కలుగును. పేరు హ్రస్వాక్షరముతో ప్రారంభమయినచో తప్పక మృత్యువు కలుగును. ఉదాహరణమునకు ఒకని పేరు 'ఆదిత్యుడు' మరియొకని పేరు 'గురుడు'. వీటిలో మొదటి పేరు మొదటి అక్షరము 'ఆ' దీర్ఘము రెండవవాని పేరులోని మొదటి అక్షరము హ్రస్వము. అందుచేత ఆద్యక్షరము దీర్ఘాక్షరముగా గల పేరుగలవానిని పిలిచినచో సేనాపతికి ఘోరసంగ్రామమున జయము కలుగును. హ్రస్వాక్షరము గల వానిని పిలిచిన మృత్యువు కలుగును.

ప్రథమో దీర్ఘ ఆదిస్థో ద్వితీయో మధ్యే హ్యంతకః ।
ద్వౌ మధ్యే న ప్రథమాంతౌ జాయేతే నాత్ర సంశయః ॥6॥

దీర్ఘాక్షరములు కలిగిన పేరులలోను, అన్నీ దీర్ఘాక్షరములే వున్న పేరు మొదటివర్గానికి, దీర్ఘాక్షరముతో ఆరంభమగు పేరు రెండవవర్గానికి, మొదటి మరియు మధ్యలో దీర్ఘాక్షరములు వున్న పేరు మూడవవర్గానికి చెందినవిగా పరిగణించాలి.

పునశ్చాంతే యదా చాదౌ స్వరారూఢం తు దృశ్యతే ।
హ్రస్వస్య మరణం విద్యాద్దీర్ఘస్యైవ జయో భవేత్ ॥7॥

అలాగుననే ఒక పేరు ఆరంభము నందు అంతమునందు దీర్ఘాక్షరము, దీర్ఘ స్వరాక్షరమున్నచో విజయము తథ్యము. ఆద్యంతములలో హ్రస్వాక్షరములున్నపుడు మరణము అనివార్యము.

నరచక్రం ప్రవక్ష్యామి హ్యృక్షపిండాత్మకం యథా ।
ప్రతిమామాలిఖేత్పూర్వం పశ్చాదృక్షాణి విన్యసేత్ ॥8॥

నక్షత్రపిండమును బట్టి నరచక్రమును గూర్చి చెబుతాను. మొదట ఒక మనుష్యుని ఆకారమును తయారు చేయాలి. దానిపై నక్షత్రముల న్యాసము చేయాలి. సూర్యనక్షత్రము మొదలుగా నామనక్షత్రము వరకు లెక్క పెట్టాలి.

శీర్షే త్రీణి ముఖే చైకం ద్వే ఋక్షే నేత్రయోర్న్యసేత్ ।
వేదసంఖ్యాని హస్తాభ్యాం కర్ణఋక్షద్వయం పునః ॥9॥

హృదయే భూతసంఖ్యాని షడ్ఋక్షాణి తు పాదయోః ।
నామఋక్షం స్ఫుటం కృత్వా చక్రమధ్యే తు విన్యసేత్ ॥10॥

ఆకారముయొక్క శిరస్సు మీద మొదటి మూడు నక్షత్రములను, ఒక నక్షత్రమును ముఖముపైన, రెండు నేత్రములందు, నాలుగు చేతులపైన, రెండు చెవులపైన, అయిదు హృదయముపైన, ఆరు పాదములపైన వ్రాయ వలెను. నామనక్షత్రమును స్పష్టముగ చక్రమధ్యమున వ్రాయాలి.

నేత్రే శిరోదక్షకర్ణే యామ్యహస్తే చ పాదయోః ।
హృద్గ్రీవావామహస్తే తు పునర్గుహ్యే తు పాదయోః ॥11॥

యస్మిన్నృక్షే స్థితః సూర్యః సౌరిర్భౌమస్తు సైంహికః ।
తస్మిన్ స్థానే స్థితే విద్యాద్ఘాతమేవ న సంశయః ॥12॥

ఇట్లు వ్రాసిన పిమ్మట నేత్ర – శిరో – దక్షిణహస్త – పాద – హృదయ – కంఠ – వామహస్త – గుహ్యాంగములందు ఎచట శని – కుజ – రవి – రాహు నక్షత్రములుండునో ఆ అవయవములపై యుద్ధము నందు దెబ్బతగులును.

జయచక్రం ప్రవక్ష్యామి ఆదిహాంతాంశ్చ వై లిఖేత్ ।
రేఖాస్త్రయోదశాఽఽలిఖ్య షడ్రేఖాస్తిర్యగాలిఖేత్ ॥13॥

ఇపుడు జయచక్రమును గురించి చెబుతాను. తూర్పు నుండి పశ్చిమమునకు పదమూడు రేఖలు గీసి, ఉత్తరము నుండి దక్షిణమునకు ఆరు అడ్డగీతలు గీయవలెను.

దిగ్గ్రహా మునయః సూర్యా ఋత్విగ్రుద్రస్థితిః క్రమాత్ ।
మూర్ఛనాస్మృతివేదర్క్షజినా అకడమా హ్యథః ॥14॥

ఆదిత్యాద్యాః సప్తకృతే నామాంతే బలినో గ్రహాః ।
ఆదిత్యసౌరిభౌమాఖ్యా జయే సౌమ్యాశ్చ సంధయే ॥15॥

దానిపై 'అ' నుండి 'హ' వరకు అక్షరములు వ్రాసి 10, 9, 7, 12, 4, 11, 15, 24, 18, 4, 27, 24 అంకెలను కూడా వేయాలి. అంకెలు అకారాద్యక్షరములపైన వుండునట్లు వేయాలి. శత్రునామమునందలి స్వర వ్యంజములకు ఎదురుగా అంకెలు కూడి పిండము (మొత్తము) చేయాలి. దానిని ఏడుచే భాగించగా మిగిలిన ఒకటి మొదలగు సంఖ్యలను బట్టి సూర్యాదిగ్రహముల భాగములను తెలుసుకొనాలి. శేషము 1.సూర్యుడు, 2. చంద్రుడు, 3. కుజుడు, 4. బుధుడు, 5. గురుడు, 6. శుక్రుడు, 7. శని వీరి భాగములగును. రవి – శని – కుజ భాగములు వచ్చినచో జయము కలుగును. శుభగ్రహభాగమైనచో సంధి కుదురును.

రేఖా ద్వాదశ చోద్ధృత్య షట్ చ యామ్యాస్తథోత్తరాః ।
మనుశ్చైవ తు ఋక్షాణి నేత్రే చ రవిమండలమ్ ॥16॥

తిథయశ్చ రసా వేదా అగ్నిః సప్తదశాథ వా ।
వసురంధ్రాః సమాఖ్యాతా అకటపానథో న్యసేత్ ॥17॥

ఏకైకమక్షరం న్యస్వా (స్య) శేషాణ్యేవం క్రమాన్న్యసేత్ ।
నామాక్షరకృతం పిండం వసుభిర్భాజయేత్తతః ॥18॥

వాయసాన్మండలోఽత్యుగ్రో మండలాద్రాసభో వరః ।
రాసభాద్వృషభః శ్రేష్ఠో వృషభాత్కుంజరో వరః ॥19॥

కుంజరాచ్చ పునః సింహః సింహాచ్చైవ ఖరుర్వరః ।
ఖరోశ్చైవ బలీ ధూమ్రా ఏవమాది బలాబలమ్ ॥20॥

తూర్పు నుండి పశ్చిమము వరకు పండ్రెండు రేఖలు గీయవలెను. ఆరు రేఖలు ఉత్తర దక్షిణముగ వ్రాయ వలెను. దీని పైకోష్ఠమున 14, 27, 12, 15, 6, 3, 4, 17, 8, 8 అంకెలు వ్రాసి, కోష్టములందు అకారాది స్వరముల మొదలు హ కారము వరకు వుండు అక్షరములను వ్రాయవలెను. తరువాత పేరులోని అక్షరముల ద్వారా ఏర్పడిన మొత్తమును ఎనిమిదిచే భాగించి, ఏకాది శేషమును బట్టి వాయస – మండల – రాసభ – వృషభ – కుంజర – సింహ – ఖర – ధూమ్రములను భాగనామములు ఏర్పడును. వీటిలో వాయసము కంటె మండలము, దానికంటే రాసభము, దాని కన్నా వృషభము, దాని కన్నా కుంజరము, దాని కన్నా సింహము, సింహము కన్నా ఖరము, ఖరము కన్నా ధూమ్రము శ్రేష్ఠములు. ఈవిధంగా పూర్వము కంటె ఉత్తరోత్తరములు బలీయములు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఘాతచక్రాదివర్ణనం నామ ఏకత్రింశదధికశతతమోఽధ్యాయః ॥131॥

అగ్నిమహాపురాణంలో ఘాతచక్రాదులు అనే నూట ముప్పది యొకటవ అధ్యాయం సమాప్తం.

ద్వాత్రింశదధికశతతమోఽధ్యాయః - నూట ముప్పై రెండవ అధ్యాయం
సేవాచక్రాది - సేవాచక్రాదులు

ఈశ్వర ఉవాచ - పరమేశ్వరుడు చెప్పసాగాడు.

సేవాచక్రం ప్రవక్ష్యామి లాభాలాభార్థసూచకమ్ ।
పితా మాతా తథా భ్రాతా దంపతీ చ విశేషతః ॥1॥

ఇపుడు సేవాచక్రమును గురించి చెబుతాను. దీని వలన సేవకునకు సేవించబడు (సేవ్యుని) వాని వలన కలుగు లాభనష్టములు తెలియును. ప్రధానముగా తండ్రి, తల్లి, సోదరులు, స్త్రీ పురుషులు వీరి విషయమున దీనిని బాగుగా పరిశీలించాలి.

తస్మింశ్చక్రే తు విజ్ఞేయం యో యస్మాల్లభతే ఫలమ్ ।
షడూర్ధ్వాః స్థాపయేద్రేఖా భిన్నాశ్చాష్టౌ తు తిర్యగాః(గ్గాః) ॥2॥

ఎవ్వడైనను పైన పేర్కొన్నవారి నుండి లాభము పొందునా లేదా అను విషయమును సేవాచక్రము ద్వారా తెలుసుకొనవచ్చును. తూర్పు నుండి పడమరకు ఆరు రేఖలను, ఉత్తరము నుండి దక్షిణమునకు ఆరు అడ్డరేఖలను గీయవలెను.

కోష్ఠకాః పంచత్రింశచ్చ తేషు వర్ణాన్ సమాలిఖేత్ ।
స్వరాన్ పంచ సముద్ధృత్య స్పర్శాన్ పశ్చాత్సమాలిఖేత్ ॥3॥

ఇట్లు గీయగా ముప్పది అయిదు కోష్ఠముల సేవాచక్రము ఏర్పడును. కోష్ఠముల పైన ఐదు స్వరములను వ్రాసి తరువాత స్పర్శవర్ణములను వ్రాయాలి.

కకారాదిహకారాన్తాన్ హీనాఙ్గాన్ స్త్రీన్ వివర్జయేత్ ।

సిద్ధః సాధ్యః సుసిద్ధశ్చ అరిర్మృత్యుశ్చ నామతః ।
అరిర్మృత్యుశ్చ ద్వావేతౌ వర్జయేత్సర్వకర్మసు ॥4॥

'క' కారము నుండి (ఙ, ఞ,ణ,న,మ లను విడిచి) 'హ' వరకు వర్ణములలో ఙ, ఞ, ణ వర్ణములను విడిచి పెట్టాలి. క్రింది కోష్ఠములలో వరుసగ సిద్ధ - సాధ్య - సుసిద్ధ - శత్రు - మృత్యువులను వ్రాయాలి. ఇట్లు వ్రాసిన సేవాచక్రము సర్వాంగసంపన్నమగును. ఈ చక్రమునందలి శత్రు, మృత్యు అను కోష్ఠములలోనున్న స్వర-వ్యంజనములను అన్ని కార్యములందును పరిత్యజించాలి.

ఏషాం మధ్యే యదా నామ లక్షయేత్తు ప్రయత్నతః ।
ఆత్మపక్షే స్థితాః సత్త్వాః సర్వే తే శుభదాయకాః ॥5॥

ద్వితీయః పోషకశ్చైవ తృతీయశ్చార్థదాయకః ॥6॥

ఆత్మనాశశ్చతుర్థస్తు పంచమో మృత్యుదాయకః ।
స్థానమేవార్థలాభాయ మిత్రభృత్యాదిబాంధవాః ॥7॥

సిద్ధః సాధ్యః సుసిద్ధిశ్చ సర్వే తే ఫలదాయకాః ।
అరిర్మృత్యుశ్చ ద్వావేతౌ వర్జయేత్సర్వకర్మసు) ॥8॥

అకారాంతం యథా ప్రోక్తమ్ అ ఇ ఉ ఏ ఓ విదుస్తథా ।

కాని సిద్ధ - సాధ్య - సుసిద్ధ - శత్రు - మృత్యు అను కోష్ఠములందు ఏదైన ఒక కోష్ఠమునందు సేవ్య, సేవకుల నామముల ప్రథమాక్షరములు వచ్చినచో అది సర్వథా శుభము. దీనిలో ద్వితీయకోష్ఠము పోషకము, తృతీయకోష్ఠము ధనదాయకము, నాలుగవది ఆత్మనాశకము, అయిదవది మృత్యుప్రదము. మిత్ర - భృత్య - బాంధవాదుల విషయము పరీక్షించునపుడు (వారి పేర్లున్న) స్థానములు సిద్ధ - సాధ్య - సుసిద్ధములయినచో ఉత్తమ ఫలదాయకములు. అరి - మృత్యు కోష్ఠములు రెండింటిని అన్ని కార్యములందు వదిలిపెట్టవలెను. అ,ఇ,ఉ,ఏ,ఓ లను అకారాంతము వలె భావించాలి.

పునశ్చైవాంశకాన్ వక్ష్యే వర్గాష్టకసుసంస్మృతాన్ ॥9॥

దేవాః అకారవర్గే తు దైత్యాః కవర్గమాశ్రితాః ।
నాగాశ్చైవ చ వర్గాః(ర్గే) స్యుర్గంధర్వాంశ్చ టవర్గజాః ॥10॥

తవర్గే ఋషయః ప్రోక్తా పవర్గే రాక్షసాః స్మృతాః ।
పిశాచాశ్చ యవర్గే చ శవర్గే మానుషాః స్మృతాః ॥11॥

దేవేభ్యో బలినో దైత్యాః దైత్యేభ్యః పన్నగాస్తథా ।
పన్నగేభ్యశ్చ గంధర్వాః గంధర్వాదృషయో వరాః ॥12॥

ఋషిభ్యో రాక్షసాః శూరా రాక్షసేభ్యః పిశాచకాః ।
పిశాచేభ్యో మానుషాః స్యుర్దుర్బలం వర్జయేద్బలీ ॥13॥

ఇపుడు వర్గాష్టకసంస్మృతములగు అంశములను గురించి చెబుతాను. అవర్గమునకు (అ,ఇ,ఉ,ఏ,ఓ) అధిపతులు దేవతలు. కవర్గమునకు (క,ఖ,గ,ఘ,ఙ) అధిపతులు దైత్యులు. చవర్గమునకు (చ,ఛ,జ,ఝ,ఞ) పన్నగులు. టవర్గమునకు (ట,ఠ,డ,ఢ,ణ) గంధర్వులు, తవర్గమునకు (త,థ,ద,ధ,న) ఋషులు. పవర్గమునకు (ప,ఫ,బ,భ,మ) రాక్షసులు. యవర్గమునకు (య,ర,ల,వ) పిశాచములు. శవర్గమునకు (శ,ష,స,హ) మనుష్యులు అధిపతులు. వీరిలో దేవతలకంటె దైత్యులు, వారికంటె పన్నగులు. వారికంటె గంధర్వులు, వారి కంటె రాక్షసులు, వారికంటె పిశాచములు, పిశాచములకంటె మనుష్యులు అధికబలవంతులు. బలవంతుడు దుర్బలుని విడువవలెను. సేవ్య- సేవకుల నామాద్యక్షరములు ఒకే వర్గమునకు చెందినచో ఉత్తమము.

పునర్మైత్రవిభాగం తు తారాచక్రం క్రమాచ్ఛృణు ।
నామాద్యక్షరమృక్షం తు స్ఫుటం కృత్వా తు పూర్వతః ॥14॥

ఋక్షే తు సంస్థితాస్తారా నవత్రికా యథాక్రమాత్ ।
జన్మసంపద్విపత్‌క్షేమం నామార్క్షాత్తారకా ఇమాః ॥15॥

ప్రత్యరిర్ధనదా షష్ఠీ నైధనామైత్రకే పరే ।
పరమై(త్రి)త్రాఽంతి మా తారా జన్మతారా త్వశోభనా ॥16॥

మైత్రీ విభాగమునకు చెందిన తారాచక్రమును గురించి చెప్పెదను వినుము. మొదట నామములోని ప్రథమాక్షరమును బట్టి నక్షత్రమును తెలుసుకొని, తొమ్మిది తారలను మూడు పర్యాయములు ఆవృత్తి చేసిన ఇరువదియేడు నక్షత్రముల తారలు తెలియును. ఈ విధముగ నామనక్షత్రమునకు సంబంధించిన తారను తెలుసుకొనవలెను. జన్మ – సంపత్ – విపత్ – క్షేమ – ప్రత్యరి – సాధన – వధ – మైత్ర – అతిమైత్ర అని తొమ్మిది తారలు. వీటిలో జన్మతార అశుభము.

సంపత్తారా మహాశ్రేష్ఠా విపత్తారా తు నిష్ఫలా ।
క్షేమతారా సర్వకార్యే ప్రత్యర్థి అర్థనాశినీ ॥17॥

ధనదా రాజ్యలాభాది నైధనా కార్యనాశినీ ।
మైత్రతారా చ మిత్రాయ పరిమిత్రా హితావహా ॥18॥

సంపత్తార అత్యుత్తమము, విపత్తార నిష్ఫలము. క్షేమతార అన్ని కార్యములందును గ్రాహ్యము. ప్రత్యరితారచే ధననాశము కలుగును. సాధనతారచే రాజ్యలాభము కలుగును. వధతార కార్యనాశనము. మైత్ర తార మైత్రీ కారకము. అతిమైత్రము హితకారకము.

మాత్రా వై స్వరసంజ్ఞా స్యాన్నామమధ్యే క్షిపేత్ప్రియే ।
వింశత్యా చ హరేద్భాగం యచ్ఛేషం తత్ఫలం భవేత్ ॥19॥

ప్రియురాలా! నామాక్షరము నందలి స్వరముల సంఖ్యను కూడి ఇరువదిచే భాగించి, శేషముచే ఫలము తెలియవలెను (అనగా స్వల్పశేషము కలవాడు అధికశేషము కలవాని నుండి లాభము పొందును.

ఉభయోర్నామమధ్యే తు లక్షయేచ్చ ధనం హ్యృణమ్ ।
హీనమాత్రా హ్యృణం జ్ఞేయం ధనం మాత్రాదికం పునః ॥20॥

ధనేన మిత్రతా నృణామృణేనైవ హ్యదాస(సి)తా ।
సేవాచక్రమిదం ప్రోక్తం లాభాలాభాదిదర్శకమ్ ॥21॥

సేవ్య – సేవకుల నామాక్షరములలో ఎవరికి అధిక స్వరాక్షరములుండునో అతడు ధని, అల్ప స్వరములు కలవాడు ఋణి. ధనస్వరములు మైత్రికి, ఋణస్వరములు దాసత్వమునకు మంచివి. ఈ విధంగా లాభనష్టముల జ్ఞానమునకై సేవాచక్రము చెప్పబడినది.

మేషమిథునయోః ప్రీతిర్మైత్రీ మిథునసింహయోః ।
తులాసింహౌ మహామైత్రీచైవం ధనుర్ఘటే పునః ॥22॥

మిత్రసేవాం న కుర్వీత మిత్రౌ (త్రే) మీనవృషౌ మతౌ ।
వృషకర్కటయోర్మైత్రీ కుళీరఘటయోస్తథా ॥23॥

కన్యావృశ్చికయోరేవం తథా మకరకీటయోః ।
మీనమకరయోర్మైత్రీ తృతీయైకాదశే స్థితా ॥24॥

తులామేషౌ మహామైత్రీ విద్విష్టౌ వృషవృశ్చికౌ ।
మిథునధనుషోః ప్రీతిః కర్కటమకరయోస్తథా ।
మృగకుంభకయోః ప్రీతిః కన్యామీనౌ తథైవ చ ॥25॥

మేష - మిథునరాశుల వారి మధ్య ప్రీతి, మిథున - సింహముల వారి మధ్య మైత్రి, తుల - సింహరాశుల వారి మధ్య మహామైత్రి వుండును. కాని ధనుః - కుంభరాశులవారి మధ్య మైత్రి వుండదు. అందుచే వీరు పరస్పరసేవ చేయరాదు. మీన - వృషభ, వృషభ - కర్కట, కర్కట - కుంభ, మకర - వృశ్చిక, మీన - మకరముల వారి మధ్య మైత్రి, మిథున - కుంభ, తులా - మేషములవారి మధ్య మహామైత్రి వుండును. వృషభ - వృశ్చికముల వారి మధ్య పరస్పర వైరముండును. మిథున - ధనుష్, కర్కట - మకర, మకర - కుంభ, కన్యా - మీన రాశుల వారి నడుమ ప్రీతి వుండును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సేవాచక్రాదివర్ణనం నామ ద్వాత్రింశదధికశతతమోఽధ్యాయః ॥132॥

అగ్నిమహాపురాణంలో సేవాచక్రము అనే నూట ముప్పది రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయస్త్రింశదధికశతతమోఽధ్యాయః - నూట ముప్పై మూడవ అధ్యాయం

నానాబలవర్ణనమ్ - నానాబలవర్ణనం

ఈశ్వర ఉవాచ - పరమేశ్వరుడు చెప్పసాగాడు.

గర్భజాతస్య వక్ష్యామి క్షేత్రాధిపస్వరూపకమ్ ।
నాతిదీర్ఘః కృశః స్థూలః సమాంగో గౌరపైత్తికః ॥1॥

రక్తాక్షో గుణవాన్ శూరో గృహే సూర్యస్య జాయతే ।

సూర్యాది గ్రహరాశులందు జన్మించిన శిశువుకు క్షేత్రాధిపతిని బట్టి కలుగు ఫలమును చెబుతాను. సింహలగ్నము నందు పుట్టినవాడు సమకాయుడు, ఒకప్పుడు కృశాంగుడు, ఒకప్పుడు స్థూలశరీరము కలవాడు, గౌరవర్ణుడు, పిత్తప్రకృతికలవాడు, రక్తనేత్రుడు, గుణవంతుడు, వీర్యవంతుడు అవుతాడు.

సౌభాగ్యో(సుభగో) మృదుసారశ్చ జాతశ్చంద్రగృహోదయే ॥2॥

వాతాధికోఽతిలుబ్ధాదిర్జాతో భూమిభువో గృహే ।
బుద్ధిమాన్ సుభగో మానీ జాతః సౌమ్యగృహోదయే ॥3॥

బృహత్క్రోధశ్చ సుభగో జాతో గురుగృహే నరః ।
త్యాగీ భోగీ చ సుభగో జాతో భృగుగృహోదయే ॥4॥

బుద్ధిమాన్ సుభగో మానీ జాతశ్చార్కిగృహే నరః ।
సౌమ్యలగ్నే తు సౌమ్యః స్యాత్ క్రూరః స్యాత్ క్రూరలగ్నకే ॥5॥

కర్కటలగ్నమున పుట్టినవాడు భాగ్యవంతుడు, కోమలశరీరము కలవాడు అవుతాడు. మేష - వృశ్చిక జాతుడు వాతరోగి, అత్యంతలుబ్ధుడు అవుతాడు. మిథున - కన్యా లగ్నజాతుడు బుద్ధిమంతుడు, సుందరుడు అవుతాడు. ధను - ర్మీనలగ్నజాతుడు సుందరుడు, అధిక కోపవంతుడవుతాడు. మకరలగ్నజాతుడు బుద్ధిమంతుడు, సుందరుడు, మానవంతుడు అవుతాడు. సౌమ్యలగ్నము నందు పుట్టినవాడు సౌమ్యస్వభావుడవుతాడు. క్రూరలగ్న జాతుడు క్రూరస్వభావుడవుతాడు.

దశాఫలం గౌరి వక్ష్యే నామరాశౌ తు సంస్థితమ్ ।
గజాశ్వధనధాన్యాని రాజ్యశ్రీర్విపులా భవేత్ ॥6॥

పునర్ధనాగమశ్చాపి దశాయాం భాస్కరస్య తు ।

గౌరీ! ఇపుడు నామరాశులను బట్టి సూర్యాది గ్రహదశాఫలమును చెబుతాను. సూర్యదశలో గజములు, అశ్వములు, ధనధాన్యములు, ప్రబల రాజ్యలక్ష్మి, ధనావాప్తి కలుగును.

ద్రవ్యస్త్రీదా చంద్రదశా భూమిలాభః సుఖం కుజే ॥7॥

భూమిర్ధాన్యం ధనం బౌధే గజాశ్వాదిధనం గురౌ ।
ఖాద్యపానధనం శుక్రే శనౌ వ్యాధ్యాదిసంయుతః ॥8॥

చంద్రదశలో దివ్యస్త్రీప్రాప్తి, కుజదశలో భూమిలాభము, సుఖము కలుగును. బుధదశలో భూమి లాభముతో పాటు ధనధాన్యప్రాప్తి కూడా కలుగును. గురుదశలో గజాశ్వధనప్రాప్తి కలుగును. శుక్రదశలో ఖాద్యాన్నము, గోదుగ్ధాదిపానము, ధనలాభము వుండును. శనిదశలో నానా విధములగు రోగములు కలుగును.

స్నానసేవాదినాధ్యానం వాణిజ్యం రాహుదర్శనే ।
వామనాడీప్రవాహే స్యాన్నామ చేద్విషమాక్షరమ్ ॥9॥

తదా జయతి సంగ్రామేశనిభౌమస(సు)సైంహికాః ।

రాహుదర్శనమున, అనగా గ్రహణసమయమున స్నానాదులాచరించి ధ్యానం చేయాలి. వాణిజ్యము చేయవలెను. ఎడమ శ్వాసవున్నప్పుడు నామాక్షరసంఖ్య విషమమైనచో ఆ సమయము కుజ - శని - రాహువులకు సంబంధించినది. అపుడు యుద్ధము చేసిన విజయము లభిస్తుంది.

దక్షనాడీప్రవాహేఽర్కే వాణిజ్యే చైవ నిష్ఫలమ్ ॥10॥

సంగ్రామే జయమాప్నోతి సమనామా నరో ధ్రువమ్ ।
అధశ్చారే జయం విద్యాదూర్ధ్వచారే రణే మృతిమ్ ॥11॥

కుడిశ్వాస ఆడునపుడు నామాక్షరసంఖ్య సమసంఖ్య అయినచో అది సూర్యుని సమయము. ఆ సమయమున వర్తకము చేయుట నిష్ఫలము. కాని ఆ సమయమున పదాతియై యుద్ధము చేసిన విజయము కలుగును. ఏదైన వాహనముపై ఎక్కి యుద్ధము చేసిన మృత్యువు కలుగును.

"ఓం హూం, ఓం హ్రమ్, ఓం స్ఫేమ్, అస్త్రం మోటయ, ఓం చూర్ణయ చూర్ణయ, ఓం సర్వశత్రుం మర్దయ మర్దయ, ఓం హ్రూం, ఓం హ్రః ఫట్" ॥12॥

"ఓం హూం ఓం హ్రమ్ ఓం స్ఫేం అస్త్రం మోటయ ఓం చూర్ణయ చూర్ణయ ఓం సర్వశత్రుం మర్దయ మర్దయ ఓం హ్రూం ఓం హ్రః ఫట్" అనునది మంత్రము.

సప్తవారం న్యసేన్మంత్రం ధ్యాత్వాఽఽత్మానం తు భైరవమ్ ।
చతుర్భుజం దశభుజం వింశద్బాహ్వాత్మకం శుభమ్ ॥13॥

శూలఖట్వాంగహస్తం తు ఖడ్గకట్టారికోద్యతమ్ ।
భక్షణం(కం) పరసైన్యానామాత్మసైన్యపరాఙ్ముఖమ్ ॥14॥

సమ్ముఖం శుత్రుసైన్యస్య శతమష్టోత్తరం జపేత్ ।
జపాడ్డమరుకాచ్ఛబ్దాచ్ఛస్త్రం త్యక్త్వా పలాయతే ॥15॥

ఈ మంత్రమును ఏడు పర్యాయములు న్యాసము చేసి 'నాలుగు, పది, ఇరువది భుజములు గలవాడు, శూల, ఖట్వాంగమును చేత ధరించినవాడు, ఖడ్గ కటారులను ఎత్తి పట్టుకున్నవాడు, తన సేనకు విముఖుడైనవాడు, శత్రుసేనను భక్షించుచున్నవాడు' అగు భైరవుని హృదయమునందు ధ్యానించుచు, శత్రుసేనఎదుట పై మంత్రమును నూట ఎనిమిది పర్యాయములు జపించాలి. తరువాత డమరు శబ్దము చేయగా శత్రుసేన శస్త్రములు విడిచి పారిపోవును.

పరసైన్యం(న్యే) శృణు భంగం ప్రయోగేణ పునర్వదే ।
శ్మశానాంగారమాదాయ విష్ఠాం చోలూకకాకయోః ॥16॥

కర్పటే ప్రతిమాం లిఖ్య సాధ్యస్యైవాక్షరం యథా ।
నామాథ నవధాఽఽలిఖ్య రిపోశ్చైవ యథాక్రమమ్ ॥17॥
మూర్ధ్ని వక్త్రే లలాటే చ హృదయే గుహ్యపాదయోః ।
పృష్ఠే తు బాహుమధ్యే తు నామ వై నవధా లిఖేత్ ॥18॥

మోటయేద్యుద్ధకాలే తు ఉచ్చరిత్వా (సముచ్చార్య) తు విద్యయా ।

శత్రుసైన్యపరాజయమునకు మరియొక ప్రయోగమును చెప్పెదను వినుము. శ్మశానమునందలి బొగ్గులను, కాకి – గుడ్లగూబ రెట్టలతో కలిపి, దానితో గుడ్డపై శత్రువుయొక్క చిత్రమును గీసి – వాని శిరస్సు – ముఖము – లలాటము – హృదయము – గుహ్యము – పాదములు – పృష్ఠము – బాహువులు – నడుము – వీటిపై వరుసగ వాని పేరు తొమ్మిది పర్యాయములు వ్రాయవలెను. ఆ గుడ్డను మడిచి యుద్ధమునందు తన దగ్గర ఉంచుకొని పై చెప్పిన మంత్రమును జపించినచో జయము కలుగును.

తార్క్ష్యచక్రం ప్రవక్ష్యామి జయార్థం త్రిముఖాక్షరమ్ ॥19॥

క్షిప ఓం స్వాహా తార్క్ష్యాత్మా శత్రురోగవిషాదినుత్ ।
దుష్టభూతగ్రహార్తస్య వ్యాధితస్యాఽఽతురస్య చ ॥20॥

ఇపుడు విజయప్రాప్తి సాధనమగు త్రిముఖాక్షర తార్క్ష్యచక్రమును చెప్పెదను. "క్షిప ఓం స్వాహా తార్క్ష్యాత్మా శత్రురోగవిషాదినుత్" ఇది తార్క్ష్యమంత్రము. ఈ మంత్రమునునుష్ఠించిన దుష్టబాధ, భూతబాధ, గ్రహబాధ, అనేక విధములగు రోగములు తొలగిపోవును.

కరోతి యాదృశం కర్మ తాదృశం సిద్ధ్యతే ఖగాత్ ।
స్థావరం జంగమం చైవ లూతాశ్చ కృత్రిమం విషమ్ ॥21॥

తత్సర్వం నాశమాయాతి సాధకస్యావలోకనాత్ ।
పునర్ధ్యాయేన్మహాతార్క్ష్యం ద్విపక్షం మానుషాకృతిమ్ ॥22॥

ద్విభుజం వక్రచంచుం చ గజకూర్మధరం ప్రభుమ్ ।
అసంఖ్యోరగపాదస్థమాగచ్ఛంతం ఖమధ్యతః ॥23॥

గ్రసంతం చైవ ఖాదంతం తుదంతం చాహవే రిపూన్ ।
చంచ్వా హతాశ్చ ద్రష్టవ్యాః కేచిత్పాదైశ్చ చూర్ణితాః ॥24॥

పక్షపాతైశ్చూర్ణితాశ్చ కేచిన్నష్టా దిశో దశ ।
తార్క్ష్యధ్యానాన్వితో యశ్చ త్రైలోక్యే హ్యజయో భవేత్ ॥25॥

ఈ గరుడమంత్రముచే ఏ కార్యమైనను సిద్ధించును. ఈ మంత్రసాధకుని దృష్టి ప్రసరించుటవలన స్థావర – జంగమ విషయములు, లూతావిషము, కృత్రిమవిషము అన్నియు నశించును. మహాతార్క్ష్యుని మనుష్యాకృతిలో, రెండు భుజములు, రెండు రెక్కలు కలిగి వుండి, వంకర ముక్కుతో మహాబలము కలిగి, హస్తములలో ఏనుగును, తాబేలును పట్టుకొని, అసంఖ్యాకములయిన సర్పములతో చుట్టబడివున్న పాదములు కలిగివున్నట్టు, ఆకాశమార్గమున వచ్చి రణరంగమున శత్రువులను పొడిచి పొడిచి తినుచుండునట్లు, కొందరు శత్రువులు అతని ముట్టిచే చంపబడినట్లు, కొందరు పంజాదెబ్బచే మరణించినట్లు, కొందరు రెక్కల దెబ్బలకు చూర్ణము చేయబడినట్లు, కొందరు పదిదిక్కులకు పారిపోతున్నట్లు, ధ్యానించాలి. ఇట్లు ధ్యాననిష్ఠుడగు సాధకుడు ముల్లోకములందు అజేయుడగును.

పిచ్ఛికాం తు ప్రవక్ష్యామి మంత్రసాధనజాం క్రియామ్ ॥26॥

ఓం హ్రూం పక్షిన్ క్షిప, ఓం హూం సః, మహాబలపరాక్రమసర్వసైన్యం భక్షయ భక్షయ।
ఓం మర్దయ మర్దయ। ఓం చూర్ణయ చూర్ణయ। ఓం విద్రావయ విద్రావయ। ఓం హూం
ఖః, ఓం భైరవో జ్ఞాపయతి స్వాహా॥27॥

అముం(స్య) చంద్రగ్రహణే తు జపం కృత్వా తు పిచ్ఛికామ్ ।
మంత్రయేద్భ్రామయేత్సైన్యం సమ్ముఖం గజసింహయోః ॥28॥

ధ్యానాద్రవాన్ మర్దయేచ్చ సింహారూఢో మృగాదికాన్ ।

ఇపుడు మంత్రసాధనచే సిద్ధించు పిచ్ఛికాక్రియను చెబుతాను. "ఓం హ్రూం పక్షిన్ క్షిప ఓం హూం సః మహాబలపరాక్రమసర్వసైన్యం భక్షయ భక్షయ। ఓం మర్దయ మర్దయ। ఓం చూర్ణయ చూర్ణయ। ఓం విద్రావయ విద్రావయ। ఓం హూం ఖః ఓం భైరవో జ్ఞాపయతి స్వాహా" అను మంత్రమును చంద్రగ్రహణసమయమునందు జపించి సిద్ధింపచేసికొనిన సాధకుడు యుద్ధమునందు గజమును, సింహమును కూడా ఎదిరించగలగుతాడు. మంత్ర ధ్యానముచేత శత్రువులను లేళ్ళగుంపును సింహము వేటాడినట్టు మట్టుపెడతాడు.

శబ్దాద్భంగం ప్రవక్ష్యామి దూరం మంత్రేణ బోధయేత్ ॥29॥

మాతౄణాం చరుకం దద్యాత్కాలరాత్ర్యా విశేషతః ।
శ్మశానభస్మసంయుక్తం మాలతీ చామరీ తథా ।
కార్పాసమూలమాత్రం తు తేన దూరం తు బోధయేత్ ॥30॥

దూరమునుండియే కేవలం మంత్రోచ్చారణము చేత శత్రువినాశనము చేయు ఉపాయము చెప్పబడు చున్నది. కాలరాత్రి(అశ్విని శుక్లాష్టమి)నాడు మాతృకలకు చరుప్రదానము చేసి శ్మశానభస్మము, మాలతీ పుష్పములు, చామరి, పత్తిచెట్టు వేరు – వీటితో దూరము నుండియే శత్రువును ఇట్లు సంబోధించాలి.

ఓం అహే హే మహేంద్రి, అహే మహేంద్రి భంజహి ।
ఓం జహి మసానం హి ఖాహి ఖాహి కిలి కిలి ఓం హుం ఫట్ ॥31॥

"ఓం అహే! హే మహేంద్రి! అహే మహేంద్రి! భంజహి । ఓం జహి! మసానం హి! ఖాహి ఖాహి! కిలి కిలి! ఓం హుం ఫట్" అనునది సంబోధనమంత్రము.

అరేర్నాశం దూరశబ్దాజ్జప్తయా భంగవిద్యయా ।
అపరాజితా చ ధుత్తూరస్తాభ్యాం తు తిలకేన హి ॥32॥

ఈ భంగవిద్యను జపించుట చేతను, దూరము నుండియే ధ్వనిచేయుట చేతను, అపరాజిత, ధుత్తూరముల రసమును కలిపి తిలకముగా ధరించుటచేతను శత్రువులు నశింతురు.

ఓం కిలి కిలి వికిలి, ఇచ్ఛాకిలి భూతహని శంఖిని, ఉమే దండహస్తే రౌద్రి మాహేశ్వరి,
ఉల్కాముఖి, జ్వాలాముఖి శంకుకర్ణే శుష్కజంఘే అలంబుషే హర హరసర్వదుష్టాన్
ఖన ఖన ఓం యన్మాన్నిరీక్షయేద్దేవి తాంస్తాన్మోహయ, ఓం రుద్రస్య హృదయే స్థితా
రౌద్రి సౌమ్యేన భావేనాఽత్మరక్షాం తతః కురు స్వాహా ॥33॥

బాహ్యతో మాతృాః సంలిఖ్య సకలాకృతివేష్టితాః ।
నాగపత్రే లిఖేద్విద్యాం సర్వకామార్థసాధినీమ్ ॥34॥

"ఓం కిలి కిలి వికిలి ఇచ్ఛాకిలి భూతహని శంఖిని। ఉమే దండహస్తే రౌద్రి మాహేశ్వరి, ఉల్కాముఖి, జ్వాలా ముఖి శంకుకర్ణే శుష్కజంఘే అలంబుషే హర హర। సర్వ దుష్టాన్ ఖన ఖన। ఓం యన్మానిరీక్షయేద్దేవి తాంస్తా న్మోహయ। ఓం రుద్రస్య హృదయే స్థితా రౌద్రి సౌమ్యేన భావేనాఽత్మరక్షాం తతః కురు స్వాహా" అను సర్వకార్యార్థసాధకమంత్రమును భూర్జపత్రముపై వృత్తాకారముగా వ్రాసి, బహిర్భాగమున మాతృకలను వ్రాయాలి.

హస్తాద్యైర్ధారితా పూర్వం బ్రహ్మారుద్రేంద్రవిష్ణుభిః ।
గురుసంగ్రామకాలే తు విద్యయా రక్షితాః సురాః ॥35॥

ఈ విద్యను మొదట బ్రహ్మ, విష్ణు, మహేంద్రాదులు హస్తాదులందు ధరించిరి. ఈ విద్యవలననే బృహస్పతి దేవాసురసంగ్రామమునందు దేవతలను రక్షించెను.

రక్షయా నారసింహ్యా చ భైరవ్యా శక్తిరూపయా ।
సర్వే (ర్వా) త్రైలోక్యమోహిన్యా గౌర్యాం దేవాసురే రణే ॥36॥

రక్షారూపిణియు, నారసింహియు, శక్తిరూపిణియు, భైరవియు, త్రైలోక్యమోహినియు అగు గౌరీదేవి కూడా ఈ మంత్రమువల్లనే దేవాసురసంగ్రామము నందు దేవతలను రక్షించెను.

బీజసంపుటితం నామ కర్ణికాయాం దలేషు చ ।
పూజాక్రమేణ చాంగాని రక్షాయంత్రం స్మృతం శుభే ॥37॥

అష్టదళకమలపు కర్ణికయందు, దళములందు గౌరీబీజము (హ్రీం) తో సంపుటితమయిన తన పేరు వ్రాయాలి. పూర్వదిక్కునందున్న ప్రథమాదిదళములపై పూజాక్రమమున గౌరి అంగదేవతల న్యాసం చేయాలి. ఈ విధంగా రక్షాయంత్రము ఏర్పడును.

మృత్యుంజయం ప్రవక్ష్యామి నామసంస్కారమధ్యగమ్ ।
కలాభివేష్టితం పశ్చాత్సకారేణ నిబోధితమ్ ॥38॥

నామ సంస్కారముల మధ్య సకలకలాపరివేష్టితయై సకారముచే ప్రబోధితమగు మృత్యుంజయమంత్రమును చెప్పెదను.

జకారం బిందుసంయుక్తమోంకారేణ సమన్వితమ్ ।
ధకారోదరమధ్యస్థం వకారేణ నిబోధితమ్ ॥39॥

చంద్రసంపుటమధ్యస్థం సర్వదుష్టవిమర్దకమ్ ।
అథవా కర్ణికాయాం చ లిఖేన్నామ చ కారణమ్ ॥40॥

పూర్వే దలే తథోంకారం స్వదక్షే చోత్తరం లిఖేత్ ।
ఆగ్నేయాదౌ చ హూంకారదలే షోడశకే స్వరాన్ ॥41॥

చతుస్త్రింశద్దలే కాద్యాన్ బాహ్యే మంత్రం చ మృత్యుజిత్ ।
లిఖేద్వై భూర్జపత్రే తు రోచనాకుంకుమేన చ ॥42॥

కర్పూరచందనాభ్యాం చ శ్వేతసూత్రేణ వేష్టయేత్ ।
సిక్థకేన పరిచ్ఛాద్య కలశోపరి పూజయేత్ ॥43॥

యంత్రస్య ధారణాద్రోగాః శామ్యంతి రిపవో మృతిః ।

ముందుగా ఓం కారమును వ్రాసి తరువాత బిందుయుక్తమగు జకారము వ్రాయాలి. తరువాత గర్భమున ధకారము వ్రాసి దానిని చంద్రబిందువుచే అంకితం చేయాలి. అనగా "ఓం జం ధ్వం" అను మంత్రము దుష్టులందరినీ నశింపజేయును (లేదా) గోరోచనాకుంకుమలతో గాని, మలయగిరి చందన కర్పూరములతో గాని భూర్జపత్రముపై గీచిన చతుర్దలకమలకర్ణికయందు తన పేరు వ్రాసి, నాలుగుదలములపై ఓంకారము వ్రాయవలెను. ఆగ్నేయాదికోణములందు 'హూం' కారము వ్రాయాలి. దానిపై పదునారు దళముల కమలము వ్రాయాలి. దాని దళములపై అకారాది షోడశస్వరములను వ్రాయాలి. దాని ముప్పది నాలుగు దళముల కమలమును నిర్మించాలి. దాని దళములపై 'క' నుండి 'క్ష' వరకు అక్షరములు వ్రాసి, ఆ యంత్రమును శ్వేతసూత్రముచే చుట్ట బెట్టి, పట్టుబట్టతో కప్పి, కలశముపై స్థాపించి పూజించాలి. ఈ యంత్రమును ధరించుటచేత సకలరోగములు శాంతించును. శత్రువులు నశింతురు.

విద్యాం తు భేలఖీం వక్ష్యే విప్రయోగమృతేర్హరీ (రా)మ్ ॥44॥

అం(ఓం) వాతలే వితలే బిడాలముఖి, ఇంద్రపుత్రి, ఉద్భవో వాయుదేవేన ఖీలి,
ఆః, జీ హోజా మయి, వాహ, ఇత్యాది దుఃఖనిత్యకంఠోచ్చైర్ముహూర్తాన్వయా,
అహ మాం యస్మహముపాడి, ఓం భేలఖి, ఓం స్వాహా ॥45॥

నవదుర్గాసప్తజప్తాన్ ముఖస్తంభో ముఖస్థితాత్ ।
ఓం చండి, ఓం హూం ఫట్ స్వాహా॥46॥

గృహీత్వా సప్తజప్తం తు ఖడ్గయుద్ధేఽపరాజితః ॥47॥

ఇపుడు వియోగమునందు కలుగు మృత్యువును వారించు 'భేలఖీ' విద్యను చెప్పెదను – 'ఓం అం వాతలే వితలే బిడాలముఖి, ఇంద్రపుత్రి, ఉద్భవో వాయుదేవేన ఖీలి, ఆః, జీ హోజా మయి, వాహ ఇత్యాది దుఃఖనిత్య కంఠోచ్చైర్ముహూర్తాన్వయా, ఆహ మాం యస్మహముపాడి, ఓం భేలఖి, ఓం స్వాహా'' అను మంత్రమును నవరాత్రులందు జపించి, సిద్ధిపొంది, యుద్ధమునందు ఏడు పర్యాయములు జపము చేసిన శత్రువులకు ముఖస్తంభనమగును. "ఓం చండీ ఓం హూం ఫట్ స్వాహా" అను మంత్రమును యుద్ధసమయమునందు ఏడు పర్యాయములు జపించుటచేత ఖడ్గయుద్ధమున విజయము కలుగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవే నానాబలవర్ణనం నామ
త్రయస్త్రింశదధికశతతమోఽధ్యాయః॥133॥

అగ్నిమహాపురాణంలో యుద్ధజయార్ణవమున నానాబలవర్ణనమనే
నూట ముప్పదిమూడవ అధ్యాయం సమాప్తం.



చతుస్త్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పది నాలుగవ అధ్యాయం

త్రైలోక్యవిజయవిద్యా – త్రైలోక్యవిజయవిద్య

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

త్రైలోక్యవిజయాం వక్ష్యే సర్వయంత్రవిమర్దినీమ్ ॥1॥
ఓం హూం క్షూం హ్రూం। ఓం నమో భగవతి దంష్ట్రిణి భీమవక్త్రే మహోగ్రరూపే హిలి హిలి।
రక్తనేత్రే కిలి కిలి। మహానిస్వనే కులు। ఓం విద్యుజ్జిహ్వే కులు। ఓం నిర్మాంసే కట కట।
గోనసాభరణే చిలి చిలి। శవమాలాధారిణి ద్రావయ। ఓం మహారౌద్రి సార్ద్రచర్మకృతాచ్ఛదే విజృంభ।
ఓం నృత్యాసిలతాధారిణి భృకుటీకృతాపాంగే విషమనేత్రకృతాననే వసామేదో విలిప్తగాత్రే కహ కహ।
ఓం హస హస। క్రుద్ధ క్రుద్ధ। ఓం నీలజీమూత వర్ణేఽభ్రభాలాకృతాభరణే విస్ఫుర।
ఓం ఘంటారవావకీర్ణదేహే, ఓం సింసిస్థేఽరుణవర్ణే।
ఓం హ్రాం, హ్రీం హ్రాం రౌద్రరూపే, హ్రూం హ్రీం క్లీం।
ఓం హ్రీం హ్రూమోమాకర్ష, ఓం ధూన ధూన। ఓం హే హః ఖః, వజ్రిణి ఖింద।
ఓం మహాకాయే ఛింద। ఓం కరాలిని కిటి కిటి మహాభూతమాతః సర్వదుష్టనివారిణి జయే।
ఓం విజయే ఓం త్రైలోక్యవిజయే హూం ఫట్ స్వాహా ॥2॥

నేను ఇపుడు సమస్త యంత్రములను నాశనము చేయు త్రైలోక్యవిజయము అను విద్యను చెబుతాను. "ఓం హూం క్షూం హ్రూం। ఓం నమో భగవతి దంష్ట్రిణి భీమవక్త్రే మహోగ్రరూపే హిలి హిలి। రక్తనేత్రే కిలి కిలి। మహానిస్వనే కులు। ఓం విద్యుజ్జిహ్వే కులు। ఓం నిర్మాంసే కట కట। గోనసాభరణే చిలి చిలి। శవమాలాధారిణి ద్రావయ। ఓం మహా రౌద్రి సార్ద్రచర్మకృతాచ్ఛదే విజృంభ। ఓం నృత్యాసిలతాధారిణి భృకుటీకృతాపాంగే విషమనేత్రకృతాననే వసామేదో విలిప్తగాత్రే కహ కహ। ఓం హస హస। క్రుద్ధ క్రుద్ధ। ఓం నీలజీమూత వర్ణేఽభ్రభాలాకృతాభరణే విస్ఫుర। ఓం ఘంటారవావకీర్ణదేహే, ఓం సింసిస్థేఽరుణవర్ణే, ఓం హ్రాం, హ్రీం హ్రాం రౌద్రరూపే, హ్రూం హ్రీం క్లీం, ఓం హ్రీం హ్రూయోమాకర్ష। ఓం ధూన ధూన। ఓం హే హః ఖః, వజ్రిణి ఖింద। ఓం మహాకాయే ఛింద। ఓం కరానిని కిటి కిటి మహాభూతమాతః సర్వదుష్టనివారిణి జయే। ఓం విజయే ఓం త్రైలోక్యవిజయే హూం ఫట్ స్వాహా" అను మంత్రము త్రైలోక్యవిజయవిద్యామంత్రము.

నీలవర్ణాం ప్రేతసంస్థాం వింశహస్తాం యజేజ్జయే ।
న్యాసం కృత్వా తు పంచాంగం రక్తపుష్పాణి హోమయేత్ ।
సంగ్రామే సైన్యభంగః స్యాత్రైలోక్యవిజయా పఠాత్ ॥3॥

విజయము కోరువాడు నీలవర్ణమును కలిగి, ప్రేతాధిరూఢయగు త్రైలోక్యవిజయవిద్యాదేవతకు ఇరువది హస్తములు కలిగిన ప్రతిమను నిర్మించి దానిని పూజించవలెను. పంచాంగన్యాసము చేసి, రక్తపుష్పముల హోమం చేయవలెను ఈ త్రైలోక్యవిజయవిద్యామంత్రమును యుద్ధరంగమున పఠించిన శత్రుసైన్యములు పారిపోవును.

ఓం బహురూపాయ స్తంభయ స్తంభయ। ఓం మోహయ, ఓం సర్వశత్రూన్ ద్రావయ।

ఓం బ్రహ్మాణమాకర్షయ। విష్ణుమాకర్షయ। ఓం మహేశ్వరమాకర్షయ। ఓమింద్రం టాలయ।
ఓం పర్వతాంశ్చాలయ। ఓం సప్తసాగరాన్ శోషయ। ఓం ఛింద ఛింద। బహురూపాయ నమః ॥4॥
భుజంగం నామమృన్మూర్తిసంస్థం విద్యాదరిం తతః ॥5॥

మట్టితో ఒక మూర్తిని తయారు చేసి, దానిలో శత్రువు వున్నట్లు భావన చేయుచు, ఆ శత్రువు పేరు "భుజంగు'డని తలచుచు, "ఓం బహురూపాయ స్తంభయ స్తంభయ। ఓం మోహయ। ఓం సర్వశత్రూన్ ద్రావయ। ఓం బ్రహ్మాణమాకర్షయ। విష్ణుమాకర్షయ। ఓం మహేశ్వరమాకర్షయ। ఓమింద్రం టాలయ। ఓం పర్వతాంశ్చాలయ। ఓం సప్తసాగరాన్ శోషయ। ఓం ఛింద ఛింద। బహురూపాయ నమః" అను మంత్రమును జపించిన శత్రువు నశించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవీయ త్రైలోక్యవిజయవిద్యావర్ణనం నామ చతుస్త్రింశదధికశతతమోఽధ్యాయః ॥134॥

అగ్నిమహాపురాణమున యుద్ధజయార్ణవమునందలి త్రైలోక్యవిజయవిద్య అనే నూట ముప్పై నాల్గవ అధ్యాయం సమాప్తం.



(

పంచత్రింశదధికశతతమోऽధ్యాయః - నూట ముప్పై అయిదవ అధ్యాయం

సంగ్రామవిజయవిద్యా - సంగ్రామవిజయవిద్య

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

సంగ్రామవిజయాం విద్యాం పదమాలాం వదామ్యహమ్ ।

దేవీ! ఇపుడు యుద్ధమునందు విజయమును సమకూర్చు సంగ్రామవిజయవిద్యను చెబుతాను. ఇది పదమాలా రూపమున నున్నది.

ఓం హ్రీం చాముండే శ్మశానవాసిని ఖట్వాంగకపాలహస్తే మహాప్రేతసమారూఢే మహావిమానసమాకులే కాలరాత్రి మహాగణపరివృతే మహాముఖే బహుభుజే ఘంటాడమరుకింకిణి(హస్తే), అట్టాట్టహాసే కిలి కిలి, ఓం హూం ఫట్ । దంష్ట్రాఘోరాంధకారిణి నాదశబ్దబహులే గజచర్మప్రావృతశరీరే మాంసదిగ్ధే లేలిహానోగ్రజిహ్వే మహా రాక్షసి రౌద్రదంష్ట్రాకరాలే భీమాట్టాట్టహాసే స్ఫురద్విద్యుత్ప్రభే చల చల।

ఓం చకోరనేత్రే చిలి చిలి, ఓం లలజ్జిహ్వే, ఓం భీం భృకుటిముఖి హుంకారభయత్రాసిని కపాలమాలావేష్టిత జటాముకుటశశాంకధారిణి, అట్టాట్టహాసే కిలి కిలి, ఓం హ్రూం దంష్ట్రాఘోరాంధకారిణి సర్వవిఘ్నవినాశిని, ఇదం కర్మ సాధయ సాధయ, ఓం శీఘ్రం కురు కురు, ఓం ఫట్, ఓమంకుశేన శమయ ప్రశమయ । ఓం రంగ రంగ కంపయ కంపయ, ఓం చాలయ, ఓం రుధిరమాంసమద్యప్రియే హన హన, ఓం కుట్ట, ఓం ఛింద, ఓం మారయ, ఓమనుక్రమయ, ఓం వజ్రశరీరం పాతయ, ఓం త్రైలోక్యగతం దుష్టమదుష్టం వా గృహీతమగృహీతం వాऽऽవేశయ, ఓం నృత్య, ఓం వంద, ఓం కోటరాక్ష్యూర్ధ్వకేశ్యులూకవదనే కరంకిణి దహ, ఓం పచ పచ, ఓం గృహ్ణ, ఓం మండల మధ్యే ప్రవేశయ, ఓం కిం విలంబసి బ్రహ్మసత్యేన విష్ణుసత్యేన రుద్రసత్యేనర్షిసత్యేనాऽऽవేశయ ।

ఓం కిలి కిలి। ఓం ఖిలి ఖిలి విలి విలి। ఓం వికృతరూపధారిణి। కృష్ణభుజంగవేష్టితశరీరే సర్వగ్రహావేశని ప్రలంబౌష్ఠిని భ్రూభంగలగ్ననాసికే వికటముఖి కపిలజటే బ్రాహ్మి భంజ। ఓం జ్వాలాముఖి స్వన, ఓం పాతయ। ఓం రక్తాక్షి ఘూర్ణయ భూమిం పాతయ। ఓం శిరో గృహ్ణ, చక్షుర్మీలయ। ఓం హస్తపాదౌ గృహ్ణ ముద్రాం స్ఫోటయ। ఓం ఫట్। ఓం విదారయ। ఓం త్రిశూలేన చ్ఛేదయ। ఓం వజ్రేణ హన! ఓం దండేన తాడయ తాడయ। ఓం చక్రేణ చ్ఛేదయ చ్ఛేదయ। ఓం శక్త్యా భేదయ, దంష్ట్రయా కీలయ। ఓం కర్ణికయా పాటయ। ఓం అంకుశేన గృహ్ణ। ఓం శిరోక్షి జ్వరమైకాహికం ద్వ్యాహికం త్ర్యాహికం చాతుర్థికం డాకినీస్కందగ్రహాన్ ముంచ ముంచ। ఓం పచ। ఓం ఉ త్సాదయ, ఓం భూమిం పాతయ, ఓం గృహ్ణ।

ఓం బ్రహ్మాణ్యేహి, ఓం మాహేశ్వర్యేహి, ఓం కౌమార్యేహి। ఓం వైష్ణవ్యేహి। ఓం వారాహ్యేహి, ఓం ఐంద్ర్యేహి, ఓం చాముండ ఏహి, ఓం రేవత్యేహి, ఓం ఆకాశ రేవత్యేహి, ఓం హిమవచ్చారిణ్యేహి, ఓం రురుమర్దిని, అసురక్షయంకరీ, ఆకాశగామిని, పాశేన బంధ బంధ అంకుశేన కట కట, సమయం తిష్ఠ, ఓం మండలం ప్రవేశయ, ఓం గృహ్ణ ముఖం బంధ, ఓం చక్షుర్బంధ, హస్త పాదౌ చ బంధ, దుష్టగ్రహాన్ సర్వాన్ బంధ, ఓం దిశో

బంధ, ఓం విదిశో బంధ, అధస్తాద్బంధ, ఓం సర్వం బంధ । ఓం భస్మనా పానీయేన వా, మృత్తికయా సర్షపైర్వా సర్వానావేశయ, ఓం పాతయ, ఓం చాముండే కిలి కిలి, ఓం విచ్చే హుం ఫట్ ఫట్ స్వాహా" ॥

"ఓం హ్రీం చాముండే। శ్మశానవాసిని ఖట్వాంగకపాలహస్తే మహాప్రేతసమారూఢే మహావిమానసమాకులే కాలరాత్రి మహాగణపరివృతే మహాముఖే బహుభుజే ఘంటా డమరు కింకిణి (హస్తే), అట్టాట్ట హాసే కిలి కిలి। ఓం హూం ఫట్ । దంష్ట్రాఘోరాంధకారిణి నాదశబ్దబహులై గజచర్మ వృతశరీరే మాంసదిగ్ధే లేలిహానోగ్ర జిహ్వే మహా రాక్షసి రౌద్రదంష్ట్రా కరాలే భీమాట్టాట్టహాసే స్ఫురద్విద్యు త్ప్రభే చల చల। ఓం చకోరనేత్రే చిలి చిలి, ఓం లలజ్జిహ్వే, ఓం భీం భృకుటిముఖి హుంకారభయత్రాసిని కపాలమాలావేష్టితజటాముకుటశశాంకధారిణి, అట్టాహాసే కిలి కిలి । ఓం హ్రూం దంష్ట్రాఘోరాంధకారిణి సర్వవిఘ్నవినాశిని, ఇదం కర్మ సాధయ సాధయ। ఓం శీఘ్రం కురు కురు। ఓం ఫట్, ఓమంకుశేన శమయ ప్రశమయ । ఓం రంగ రంగ కంపయ కంపయ । ఓం చాలయ । ఓం రుధిర మాంసమద్యప్రియే హన హన। ఓం కుట్ట। ఓం ఛింద। ఓం మారయ। ఓమనుక్రమయ। ఓం వజ్రశరీరం పాతయ। ఓం త్రైలోక్యగతం దుష్టమదుష్టం వా గృహీతమగృహీతం వాఽఽ ఽ వేశయ । ఓం నృత్య। ఓం వంద। ఓం కోటరాక్ష్యూర్ధ్వకే శ్యులూకవదనే కరంకిణి దహ। ఓం పచ పచ। ఓం గృహ్ణ। ఓం మండలమధ్యే ప్రవేశయ। ఓం కిం విలంబసి బ్రహ్మ సత్యేన విష్ణుసత్యేన రుద్రసత్యేనర్షిసత్యేనావేశయ । ఓం కిలి కిలి। ఓం ఖిలి ఖిలి విలి విలి । ఓం వికృతరూపధారిణి కృష్ణభుజంగవేష్టితశరీరే సర్వగ్రహావేశని ప్రలంబౌష్ఠిని భ్రూభంగలగ్న నాసికే వికటముఖి కపిలజటే బ్రాహ్మి భంజ। ఓం జ్వాలాముఖి స్వన। ఓం పాతయ। ఓం రక్తాక్షి ఘూర్ణయ భూమిం పాతయ । ఓం శిరో గృహ్ణ। చక్షు ర్మీలయ। ఓం హస్తపాదౌ గృహ్ణముద్రాం స్ఫోటయ । ఓం ఫట్, ఓం విదారయ। ఓం త్రిశూలేన చ్ఛేదయ। ఓం వజ్రేణ హన। ఓం దండేన తాడయ తాడయ। ఓం చక్రేణ చ్ఛేదయ చ్ఛేదయ। ఓం శక్త్యా భేదయ। దంష్ట్రయా కీలయ। ఓం కర్ణికయా పాటయ। ఓం అంకుశేన గృహ్ణ। ఓం శిరోక్షి జ్వర మైకాహికం ద్వ్యాహికం త్ర్యాహికం చాతుర్థికం డాకినీస్కంద గ్రహాన్ ముంచ ముంచ। ఓం పచ। ఓం ఉత్సాదయ। ఓం భూమిం పాతయ। ఓం గృహ్ణ। ఓం బ్రహ్మాణ్యేహి, ఓం మాహేశ్వర్యేహి, ఓం కౌమార్యేహి, ఓం వైష్ణవ్యేహి। ఓం నారాహ్యేహి। ఓం ఐంద్ర్యేహి, ఓం చాముండ ఏహి, ఓం రేవత్యే హి, ఓం ఆకాశ రేవత్యేహి, ఓం హిమవచ్చారిణ్యేహి, ఓం రురుమర్దిని, అసురక్షయంకరీ, ఆకాశగామిని, పాశేన బంధ బంధ అంకుశేన కట కట, సమయం తిష్ఠ, ఓం మండలం ప్రవేశయ। ఓం గృహ్ణ ముఖం బంధ। ఓం చక్షుర్బంధ। హస్త పాదౌ చ బంధ। దుష్ట గ్రహాన్ సర్వాన్ బంధ। ఓం దిశో బంధ। ఓం విదిశో బంధ। అధస్తాద్బంధ। ఓం సర్వం బంధ। ఓం భస్మనా పానీయేన వా, మృత్తికయా సర్షపైర్వా సర్వానావేశయ। ఓం పాతయ। ఓం చాముండే కిలి కిలి। ఓం విచ్చే హుం ఫట్ ఫట్ స్వాహా" ॥ (ఇది సంగ్రామ విజయ విద్యాపదమూలా మంత్రము).

పదమాలా జయాఖ్యేయం సర్వకర్మప్రసాధికా ।
సర్వదా హోమజప్యాద్యైః పాఠాద్యైశ్చ రణే జయః ॥3॥

జయా అను పేరు గల ఈ పదమాలామంత్రము అన్ని కార్యములను సిద్ధింపజేయును. దీనిని హోమము నందు వినియోగించుట చేత, జపము చేయుట చేత, పఠించుట చేత యుద్ధము నందు విజయము ప్రాప్తించును.

అష్టావింశభుజా ధ్యేయా అసిఖేటకషట్కరౌ ।
గదాదండయుతౌ చాన్యౌ శరచాపధరౌ పరౌ ॥4॥

ముష్టిముద్గరయుక్తౌ చ శంఖఖడ్గయుతౌ పరౌ ।
ధ్వజవజ్రధరౌ చాన్యౌ సచక్రపరశూ పరౌ ॥5॥

డమరూదర్పణాఢ్యౌ చ శక్తికుంతధరౌ పరౌ ।
హలేన ముసలేనాఢ్యౌ పాశతోమరసంయుతౌ ॥6॥

ఢక్కాపణవసంయుక్తావభయౌ ముష్టికాన్వితౌ ।
తర్జయంతీ చ మహిషం ఘాతినీ హోమతోఽరిజిత్ ।
త్రిమధ్వాక్తతిలైర్హోమో న దేయో యస్య కస్యచిత్ ॥7॥

ఇరువది ఎనిమిది హస్తములు గల చాముండాదేవిని ధ్యానించవలెను. ఆమె రెండు చేతులలో కత్తి-ఖేటకములను, రెండు చేతులలో గదా - దండములను, రెండు చేతులలో ధనుర్బాణములను, రెండు చేతులలో ముష్టి - ముద్గరములను, రెండు చేతులలో శంఖ - ఖడ్గములను, రెండు చేతులలో ధ్వజ - వజ్రములను, రెండు చేతులలో చక్ర - పరశువులను, రెండు చేతులలో దర్పణ - డమరువులను, రెండు చేతులలో శక్తి - కుంతములను రెండు చేతులలో హల - ముసలములను, రెండు చేతులలో పాశ - తోమరములను రెండు చేతులలో ఢక్కా - పణవములను, రెండు చేతులలో అభయముద్రలను, రెండు చేతులలో ముష్టికములను ధరించి వుండాలి.

ఆమె మహిషాసురుని భయపెట్టుచు చంపుచున్నట్టు వుండవలెను. ఈ విధంగా ధ్యానించుచు హోమము చేయుట చేత సాధకునకు శత్రువులపై విజయము లభించును. నేయి, తేనె, పంచదార కలిపిన తిలలు హోమమున ఉపయోగించాలి. ఈ సంగ్రామవిజయవిద్యను అందరికీ (అధికారము లేనివానికి) ఇవ్వరాదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవే సంగ్రామవిజయ విద్యావర్ణనం నామ పంచత్రింశ దధికశతతమోఽధ్యాయః ॥135॥

అగ్నిమహాపురాణంలో యుద్ధజయార్ణవమునందలి సంగ్రామవిజయవిద్య అనే
నూట ముప్పది అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్త్రింశ దధికశతతమోఽధ్యాయః - నూటముప్పై ఆరవ అధ్యాయం

నక్షత్రచక్రమ్ - నక్షత్రచక్రం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు

అథ చక్రం ప్రవక్ష్యామి యాత్రాదౌ చ ఫలప్రదమ్ ।
అశ్విన్యాదౌ లిఖేచ్చక్రం త్రినాడీపరిభూషితమ్ ॥1॥

దేవీ! ఇపుడు నక్షత్రముల త్రినాడీచక్రమును వివరించెదను. ఇది యాత్రాదులలో ఫలప్రదమగును. అశ్విన్యాది నక్షత్రములతో మూడు నాడులచే భూషితమగు చక్రమును గీయవలెను.

అశ్విన్యార్ద్రాదిభిః పూర్వా తతశ్చోత్తరఫల్గునీ ।
హస్తో (స్తో) జ్యేష్ఠా తథా మూలం వారుణం చాప్యజైకపాత్ ॥2॥

నాడీయం ప్రథమా చాన్యా యామ్యం మృగశిరస్తథా ।
పుష్యం భాగ్యం తథా చిత్రా మైత్రం చాప్యం చ వాసవమ్ ॥3॥

అహిర్బుధ్నం తృతీయాఽథ కృత్తికా రోహిణీ హ్యహిః ।
చిత్రా స్వాతీ విశాఖా చ శ్రవణా రేవతీ చ భమ్ ॥4॥

మొదట అశ్వినీ - ఆర్ద్రా - పునర్వసువులను, తరువాత ఉత్తర ఫల్గునీ - హస్త - జ్యేష్ఠా - మూల - శతభిషక్ - పూర్వాభాద్రలను వ్రాయవలెను. ఇది ప్రథమ నాడి. రెండవనాడి యందు భరణీ - మృగశీర్ష - పుష్య - పూర్వ ఫల్గునీ - చిత్రా - అనూరాధా - పూర్వాషాఢా - ధనిష్ఠ - ఉత్తరాభాద్రలను (వ్రాయవలెను). మూడవ నాడి యందు కృత్తికా - రోహిణీ - ఆశ్లేషా - మఘా - స్వాతీ - విశాఖా - ఉత్తరాషాడా - శ్రవణ - రేవతులను వ్రాయాలి.

నాడీత్రితయసంజుష్టగ్రహాజ్ఞేయం శుభాశుభమ్ ।
చక్రం ఫణీశ్వరం తత్తు త్రినాడీపరిభూషితమ్ ॥5॥

ఈ మూడు నాడులందున్న నక్షత్రములతో సంబంధమున్న గ్రహముల ద్వారా శుభాశుభఫలములను తెలుసుకొనవచ్చును. ఈ త్రినాడీచక్రమునకు ఫణీశ్వరచక్రమని పేరు.

రవిభౌమార్కరాహుస్థమశుభం స్యాచ్ఛుభం పరమ్ ।
దేశగ్రామయుతా భ్రాతృభార్యాద్యా ఏకశః శుభాః ॥6॥

అ భ కృ రో మృ ఆ పు పు ఆ మ పూ ఉ హ చి స్వా
వి అ జ్యే మూ పూ ఉ శ్ర ధ శ పూ ఉ రే ॥7॥

అత్ర సప్తవింశతి నక్షత్రాణి జ్ఞేయాని ॥8॥

ఈ చక్రమునందలి నక్షత్రములందు సూర్య - కుజ - శని - రాహువులున్నచో అది అశుభము. ఇతర గ్రహములున్నచో అది శుభప్రదము. దేశ - గ్రామ - భ్రాతృ - భార్యాదులు తమ తమ నామముల ఆద్యక్షరముల ననుసరించి ఒకే నాడీచక్రమునందున్నచో అది శుభకరము. ఇచట నక్షత్రములనగా అశ్విని - భరణి, కృత్తిక, రోహిణీ, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ - మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ఠ, శతభిష, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర రేవతి అను ఇరువది యేడు నక్షత్రములని గ్రహించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నక్షత్రచక్రవర్ణనం నామ షట్‌త్రింశదధికశతతమోஉధ్యాయః ॥136॥

అగ్నిమహాపురాణమున నక్షత్రచక్రం అనే నూట ముప్పై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తత్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పై యేడవ అధ్యాయం
మహామారీవిద్యాకథనమ్ – మహామారీవిద్యాకథనం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

మహామారీం ప్రవక్ష్యామి విద్యాం శత్రువిమర్దినీమ్ ॥1॥

దేవీ! ఇపుడు శత్రుసంహారిణి అయిన మహామారీవిద్యను గురించి చెబుతాను.

ఓం హ్రీం మహామారి రక్తాక్షి కృష్ణవర్ణే యమస్యాఽఽజ్ఞా(క)కారిణి సర్వభూతసంహారకారిణి, అముకం హన హన। ఓం దహ దహ। ఓం పచ పచ। ఓం ఛ్ఛింద ఛ్ఛింద। ఓం మారయ మారయ। ఓం ఉత్సాదయ ఉత్సాదయ। ఓం సర్వసత్త్వవశంకరి సర్వకామికే హూం ఫట్ స్వాహేతి ॥2॥

"ఓం హ్రీం మహామారి రక్తాక్షి కృష్ణవర్ణే యమస్యాజ్ఞాకారిణి సర్వభూతసంహారకారిణి, అముకం హన హన। ఓం దహ దహ। ఓం పచ పచ। ఓం ఛ్ఛింద ఛ్ఛింద। ఓం మారయ మారయ। ఓం ఉత్సాదయ ఉత్సాదయ। ఓం సర్వసత్త్వవశంకరి సర్వకామికే హుం ఫట్ స్వాహా' అనునది మహామారీమంత్రము.

ఓం మారి హృదయాయ నమః। ఓం మహామారీ శిరసే స్వాహా। ఓం కాలరాత్రి శిఖాయై వౌషట్। ఓం కృష్ణ వర్ణే ఖః కవచాయ హుమ్ । ఓం తారకాక్షి విద్యుజ్జిహ్వే సర్వసత్త్వభయంకరి రక్ష రక్షసర్వకార్యేషు హం త్రినేత్రాయ వషట్ । ఓం మహామారి సర్వభూతదమని మహాకాలి, అస్త్రాయ హుం ఫట్ ।

ఏష న్యాసో మహాదేవి కర్తవ్యః సాధకేన తు ॥3॥

"ఓం మారి హృదయాయ నమః। ఓం మహామారీ శిరసే స్వాహా। ఓం కాలరాత్రి శిఖాయై వౌషట్। ఓం కృష్ణ వర్ణే ఖః కవచాయ హుమ్, ఓం తారకాక్షి విద్యుజ్జిహ్వే సర్వసత్త్వభయంకరి రక్ష రక్ష। సర్వకార్యేషు హం త్రినేత్రాయ వషట్। ఓం మహామారి సర్వభూతదమని మహాకాలి అస్త్రాయ హుం ఫట్" । అనునవి అంగన్యాసాదులు. ఈ అంగన్యాసమును సాధకుడు తప్పక చేయాలి.

శవాది వస్త్రమాదాయ చతురస్రం త్రిహస్తకమ్ ॥4॥

కృష్ణవర్ణాం త్రివక్త్రాం చ చతుర్బాహుం సమాలిఖేత్ ।
పటే విచిత్రవర్ణైశ్చ ధనుః శూలశ్చ కర్తృకామ్ ॥5॥

ఖట్వాంగం ధారయంతీ చ కృష్ణాభం పూర్వమాననమ్ ।
తస్య దృష్టినిపాతేన భక్షయేదగ్రతో నరమ్ ॥6॥

శవముపై కప్పిన వస్త్రమును తీసుకొని వచ్చి దానిని చతురస్రముగా ముక్కలు చేయాలి. వాటి పొడవు వెడల్పులు మూడేసి హస్తములుండవలెను. ఆ వస్త్రముపై అనేక విధములయిన రంగులతో నల్లని దేవీ ఆకారమును

చిత్రించాలి. ఆమెకు మూడు ముఖములు, నాలుగు భుజములు వుండాలి. చేతులలో ధనస్సు, శూలము, కర్తరి, మంచము కోడులను ధరించి యుండాలి. ఆ దేవి మొదటి నల్లని ముఖము తూర్పునకభిముఖముగా నుండి, చూపునకెదురుగానున్న మనుష్యుని తినివేయునట్లు వుండాలి.

ద్వితీయం యామ్యభాగే తు రక్తజిహ్వం భయానకమ్ ।
లేలిహానం కరాలం చ దంష్ట్రోత్కటభయానకమ్ ॥7॥

రెండవ ముఖము దక్షిణాభిముఖముగా నుండి (వ్రేలాడు) ఎర్రని నాలుకతో చూచుటకు భయంకరముగా నుండవలెను. వికృతమైన ఆమె ముఖము నందు చెక్కిళ్ళను నాకుచున్న నాలుకతోను, కోరలతోను భయంకరముగా నుండాలి.

తస్య దృష్టినిపాతేన భక్ష్యమాణం హయాదికమ్ ।
తృతీయం చ ముఖం దేవ్యాః శ్వేతవర్ణాం గజాదినుత్ ॥8॥

దృష్టిపడగానే ఎదుటనున్న గుఱ్ఱములు మొదలగు వాటిని తినివేయునట్లుండవలెను. దేవి యొక్క మూడవ ముఖము తెల్లనిరంగులో పశ్చిమాభిముఖముగా నుండి, దృష్టి పడిన వెంటనే ఏనుగులు మొదలయిన వాటిని తినివేయునట్లుండాలి.

గంధపుష్పాదిమధ్వాజ్యైః పశ్చిమాభిముఖం యజేత్ ।
మంత్రస్మృతేరక్షిరోగః శిరోరోగాది నశ్యతి ॥9॥

వశ్యాః స్యుర్యక్షరక్షాశ్చ (క్షాంసి) నాశమాయాంతి శత్రవః ।
సమిధో నింబవృక్షస్య హ్యాజారక్తవిమిశ్రితాః ॥10॥

మారయేత్రోక్రధసంయుక్తో హోమాదేవ న సంశయః ।
పరసైన్యముఖో భూత్వా సప్తాహం జుహుయాద్యది ॥11॥

వ్యాధిభిర్గృహ్యతే సైన్యం భంగో భవతి వైరిణః ।
సమిధోఽష్టసహస్రం తు యస్య నామ్నా తు హోమయేత్ ॥12॥

అచిరాన్ మ్రియతే సోఽపి బ్రహ్మణా యది రక్షితః ।

ఆ దేవిని గంధపుష్పాదులతోను, తేనె, నెయ్యి, మొదలగు నైవేద్యములతో పూజించాలి. పూర్వోక్త మంత్రమును స్మరించినంత మాత్రముననే నేత్ర - శిరోరోగాదులు నశించును. యక్ష రాక్షసులు వశులగుదురు. శత్రువులు నశింతురు. మానవుడు క్రోధముతో వేపపుల్లలతో హోమము చేసి తన శత్రువులను చంపగలడు. ఇందు సందేహము లేదు. శత్రుసేనాభిముఖుడై ఒక సప్తాహము ఈ సమిధలతో హోమము చేసినచో శత్రుసైన్యము నానావిధరోగపీడితమై నశించును. ఎవని పేరున వేయి సమిధల హోమము చేయబడునో వాడు బ్రహ్మదేవుడు రక్షించినను మరణించక తప్పదు.

ఉన్మత్తసమిధో రక్తవిషయుక్తం సహస్రకమ్ ॥13॥
దినత్రయం ససైన్యశ్చ నాశమాయాతి వై రిపుః ।

వేయి ధుత్తూరసమిధలను రక్తము, విషమును కలిపి మూడు దినములు హోమము చేసినచో, శత్రువు సైన్యసమేతముగా నశించును.

రాజికాలవణైర్హోమాద్భంగో౽రేః స్యాద్దినత్రయమ్ ॥14॥

ఖరరక్తసమాయుక్తహోమాదుచ్చాటయేద్రిపుమ్ ।
కాకరక్తసమాయోగాద్ధోమాదుత్సాదనం హ్యరేః ॥15॥
వధాయ కురుతే సర్వం యత్కించిన్మనసేప్సితమ్ ।

ఆవాలు, ఉప్పుతో మూడు రోజులు హోమము చేసిన శత్రుసైన్యము కలవరముతో పారిపోవును. గాడిద రక్తమును వాటితో కలిపి హోమము చేసిన శత్రువులు పారిపోవుదురు. కాకిరక్తము కలిపి హోమము చేసిన శత్రువును సమూలముగ పెకలించవచ్చును. చంపుటకు సంకల్పించిన సాధకుని కోరిక నెరవేరును.

అథ సంగ్రామసమయే గజారూఢస్తు సాధకః ॥16॥

కుమారీద్వయసంయుక్తో మంత్రసన్నద్ధవిగ్రహః ।
దూరశంఖాదివాద్యాని విద్యయా హ్యభిమంత్రయేత్ ॥17॥

మహామాయాపటం గృహ్యం ఉచ్ఛేత్తవ్యం రణాజిరే ।
పరసైన్యముఖో భూత్వా దర్శయేత్తం మహాపటమ్ ॥18॥

సాధకుడు యుద్ధసమయమున ఇరువురు కన్యలతో గజమునెక్కి, ముందు చెప్పిన మంత్రమును అభిమంత్రించి, మహామాయాప్రతిమకు కట్టిన వస్త్రమును, రణరంగమున ఎత్తు నుండి ఎగురవేసి, దానిని శత్రు సైన్యమునకు చూపాలి.

కుమారీర్భోజయేత్తత్ర పశ్చాత్పిండీం చ భ్రామయేత్ ।
సాధకశ్చింతయేత్సైన్యం పాషాణమివ నిశ్చలమ్ ॥19॥

నిరుత్సాహం విభగ్నం చ ముహ్యమానం చ భావయేత్ ।

తరువాత ఆ కన్యలకు భోజనము పెట్టాలి. మరలా పిండిని త్రిప్పుచు శత్రుసైన్యము యుద్ధమున నిరుత్సాహముతో భయముతో పారిపోవుటకు సిద్ధముగా నున్నట్టు భావించాలి. ఇట్లు చేసిన శత్రుసేనాస్తంభనము కలుగును.

ఏష స్తంభో మయా ప్రోక్తో న దేయో యస్య కస్యచిత్ ॥20॥

త్రైలోక్యవిజయా మాయా దుర్గైవం భైరవీ తథా ।
కుంజికా భైరవీ రుద్రో నారసింహ పటాదినా ॥21॥

నాచే చెప్పబడిన ఈ స్తంభనప్రయోగమును అందరికీ ఉపదేశించరాదు. ఈమె మూడు లోకములకైనను విజయమునిచ్చు 'మాయా'. ఈమె ఆకారమును చిత్రించిన పటము మాయాపటము. దుర్గా – భైరవీ – కుంజికా రుద్ర – నరసింహమూర్తులను కూడా ఈ విధముగానే వస్త్రములపై చిత్రించవచ్చును. ఇట్టి పటములతో కూడా స్తంభనప్రయోగము చేయవచ్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మహామారీవిద్యావర్ణనం నామ సప్తత్రింశదధికశతతమోఽధ్యాయః ॥137॥

అగ్నిమహాపురాణంలో మహామారీవిద్యా అనే నూటముప్పది యేడవ అధ్యాయం సమాప్తం.



అష్టత్రింశదధికశతతమోఽధ్యాయః - నూట ముప్పై యెనిమిదవ అధ్యాయం

షట్కర్మాణి - షట్కర్మలు

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

షట్కర్మాణి ప్రవక్ష్యామి సర్వమంత్రేషు తచ్ఛృణు ।
ఆదౌ సాధ్యం లిఖేత్పూర్వం చాంతే మంత్రసమన్వితమ్ ॥1॥

పల్లవః స తు విజ్ఞేయో మహోచ్చాటకరః పరః ।

అన్ని మంత్రముల చేతను సాధించవలసిన విషయమునగల ఆరు కర్మలను గురించి చెబుతాను. ఆలకించును. (శాంతి, వశ్యము, స్తంభనము, ద్వేషము, ఉచ్చాటనము, మారణము అనునవి ఆరు కర్మలు. ఈ కర్మలన్నిటి యందుము ఆరు సంప్రదాయములు లేదా ఆరు విన్యాసములుండును. అవి: పల్లవ, యోగ, రోధక, సంపుట, గ్రథన, విదర్భములు) ఎవని ఉచ్చాటనము చేయవలెనో వాని పేరు భూర్జపత్రములపై ముందు వ్రాయాలి. తరువాత ఉచ్చాటనమంత్రము వ్రాయాలి. ఇట్లు వ్రాయు సంప్రదాయమునకు పల్లవము అని పేరు. ఇది ఉచ్చకోటికి చెందిన ఉచ్చాటనము చేయు ప్రయోగము.

ఆదౌ మంత్రస్తతః సాధ్యో మధ్యే సాధ్యః పునర్మనుః ॥2॥

యోగాఖ్యః సంప్రదాయోఽయం కులోత్సాదేషు యోజయేత్ ।

మొదట మంత్రమును వ్రాసి తరువాత సాధ్యవ్యక్తి పేరు వ్రాయవలెను. చివర మరలా మంత్రము వ్రాయవలెను. దీనికి 'యోగ' సంప్రదాయమని పేరు. శత్రువుయొక్క కులమునంతటినీ సంహరించుటకు ఈ ప్రయోగం చేయాలి.

ఆదౌ మంత్రపదం దద్యాన్మధ్యే సాధ్యం నియోజయేత్ ॥3॥

పునశ్చాంతే లిఖేన్మంత్రం సాధ్యం మంత్రపదం పునః ।
రోధకః సంప్రదాయస్తు స్తంభనాదిషు యోజయేత్ ॥4॥

మొదట మంత్రము వ్రాసి, నడుమ సాధ్యనామము వ్రాసి, అంతమునందు మరల మంత్రము వ్రాసి, మరల సాధ్యనామము వ్రాసి, మరల మంత్రము వ్రాయాలి. ఇది 'రోధక' సంప్రదాయము. దీని ప్రయోగము స్తంభనాదులందు చేయాలి.

అధోఽర్ధం యామ్యవామే తు మధ్యే సాధ్యం తు యోజయేత్ ।
సంపుటః స తు విజ్ఞేయో వశ్యాకర్షేషు యోజయేత్ ॥5॥

మంత్రమునకు పైన, క్రింద, కుడి, ఎడమ ప్రక్కల, మధ్య సాధ్యనామము వ్రాయుట 'సంపుట' సంప్రదాయము. దానిని వశ్యాకరణ, కర్షణకర్మములందు ప్రయోగించాలి.

మంత్రాక్షరం యదా సాధ్యం ప్రథితం చాక్షరాక్షరమ్ ।
ప్రథమః సంప్రదాయః స్యాదాకృష్టివశకారకః ॥6॥

మంత్రాక్షరము ఒకటి వ్రాసి, తరువాత సాధ్య ఆద్యక్షరము వ్రాసి, మరల రెండవ మంత్రాక్షరము వ్రాసి, తరువాత సాధ్య రెండవ అక్షరము వ్రాసి, ఈ విధంగా మంత్రాక్షరములు, సాధ్య నామాక్షరములు ఒకదాని తరువాత ఒకటి వ్రాయు సంప్రదాయమునకు 'ప్రథమ' సంప్రదాయమని పేరు. దీనిని ఆకర్షణ, వశీకరణములందు చేయాలి.

మంత్రాక్షరద్వయం లిఖ్యం ఏకం సాధ్యాక్షరం పునః ।
విదర్భః స తు విజ్ఞేయో వశ్యాకర్షేషు యోజయేత్ ॥7॥

మొదట రెండు మంత్రాక్షరములు వ్రాసి, తరువాత ఒక సాధ్య నామాక్షరము (తరువాత రెండు మంత్రాక్షరములు తరువాత ఒక సాధ్య నామాక్షరము) వ్రాయు సంప్రదాయమునకు 'విదర్భ' మని పేరు. దీనిని వశీకరణ, ఆకర్షణములకు ఉపయోగించాలి.

ఆకర్షణాది యత్కర్మ వసంతే చైవ కారయేత్ ।
తాపజ్వరే తథా వశ్యే స్వాహా చాకర్షణే శుభమ్ ॥8॥

ఆకర్షణాది మంత్రానుష్ఠానము వసంతమునందు చేయాలి. తాప - జ్వరనివారణ - వశీకరణ - ఆకర్షణ కర్మలందు 'స్వాహా' ప్రయోగం శుభకరము.

నమస్కారపదం చైవ శాంతివృద్ధౌ ప్రయోజయేత్ ।
పౌష్టికేషు వషట్కారమాకర్షే వశకర్మణి ॥9॥

విద్వేషోచ్చాటనే మృత్యౌ ఫట్స్యాత్ఖండీ కృతోఽశుభే ।
లాభాదౌ మంత్రదీక్షాదౌ వషట్కారస్తు సిద్ధిదః ॥10॥

శాంతి, వృద్ధికర్మలందు 'నమః' ప్రయోగం చేయాలి. పౌష్టికకర్మ - వశీకరణ కర్మలందు 'వషట్' ను ప్రయోగించాలి. ద్వేషముతో కూడిన మారణకర్మలందు, జంటను విడదీయుటవంటి అశుభకర్మలకు 'ఫట్' ను ప్రయోగించాలి. లాభాదులందును, మంత్రదీక్షాదులందు 'వషట్' కారమే సిద్ధిదాయకము.

యమోఽసి యమరాజోఽసి కాలరూపోఽసి ధర్మరాట్ ।
మయాదత్తమిమం శత్రుమచిరేణ నిపాతయ ॥11॥

మంత్రదీక్షనిచ్చు ఆచార్యుని యమునిగా భావించి, "ప్రభో! నీవు యముడవు! యమధర్మరాజువు! కాల రూపుడవు! ధర్మరాజువు! నేను సమర్పించు ఈ శత్రువును శీఘ్రముగ సంహరించుము" అని ప్రార్థించాలి.

నిపాతయామి యత్నేన నివృత్తో భవ సాధక ।
సంహృష్టమనసా బ్రూయాద్దేశికోఽరిప్రసూదనః ॥12॥

అపుడు శత్రుసంహారకుడగు ఆచార్యుడు ప్రసన్నచిత్తముతో ఈ విధంగా ప్రత్యుత్తరము ఇవ్వవలెను "సాధకా! నీవు సఫలుడవగుదువు గాక! నేను ప్రయత్నపూర్వకముగ శత్రువును చంపెదను" అని.

పద్మే శుక్లే యమం ప్రార్చ్య హోమాదేతత్ప్రసిద్ధ్యతి ।
ఆత్మానం భైరవం ధ్యాత్వా తతో మధ్యే కులేశ్వరీమ్ ॥13॥

శ్వేతకమలముపై యమధర్మరాజును పూజించి, హోమము చేయుట వలన ఈ ప్రయోగము సిద్ధించును. తనను భైరవునిగా భావించుచు తనలో కులేశ్వరి కూడా ఉన్నట్లు భావన చేయాలి.

రాత్రౌ వార్తాం విజానాతి ఆత్మనశ్చ పరస్య చ ।
దుర్గే దుర్గేరక్షణీతి దుర్గాం ప్రార్చ్యారిహా భవేత్ ।
జప్త్వా హసక్షమలవరయుం భైరవీం ఘాతయేదరిమ్ ॥14॥

ఇట్లు చేయుట చేత సాధకునకు రాత్రి యందు తన వృత్తాంతము, శత్రువునకు సంబంధించిన వృత్తాంతము తెలియును. "దుర్గే దుర్గే రక్షిణి" అను మంత్రముతో దుర్గాపూజ చేసిన సాధకుడు శత్రునాశనసమర్థుడగును. 'హ స క్ష మ ల వ ర యు మ్' అను భైరవీ మంత్రమును జపించిన సాధకుడు శత్రుసంహారము చేయగలుగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే షట్కర్మకథనం నామ అష్టాత్రింశదధికశతతమోఽధ్యాయః ॥138॥

అగ్నిమహాపురాణంలో షట్కర్మలు అనే నూట ముప్పై యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనచత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట ముప్పై తొమ్మిదవ అధ్యాయం
షష్టిసంవత్సరవర్ణనమ్ - అరువది సంవత్సరముల వర్ణనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

షష్ట్యబ్దానాం ప్రవక్ష్యామి శుభాశుభమతః శృణు ।
ప్రభవే యజ్ఞకర్మాణి విభవే సుఖినో జనాః ॥1॥

మహాదేవీ! ఇపుడు అరువది సంవత్సరముల శుభాశుభఫలాలను చెబుతాను. సావధానముగా వినుము. 'ప్రభవ' సంవత్సరమున యజ్ఞకర్మలు అధికముగ జరుగును. 'విభవ' యందు ప్రజలు సుఖముగా నుందురు.

శుక్లే తు సర్వసస్యాని ప్రమోదేన ప్రమోదితాః ।
ప్రజాపతౌ ప్రవృద్ధిః స్యాదంగిరా భోగవర్ధనః ॥2॥

'శుక్ల' యందు సమస్త ధాన్యసమృద్ధిని, 'ప్రమోద'మున సకలానందమును కలిగివుందురు. 'ప్రజాపతి' యందు వృద్ధి, 'అంగిరస' మందు భోగవృద్ధి వుండును.

శ్రీముఖే వర్ధతే లోకో భావే భావః ప్రవర్ధతే ।
యూనా చ ప్లవతే శక్రో ధాతా సర్వౌషధీకరః ॥3॥

'శ్రీముఖ' మున జనసంఖ్యావృద్ధి, 'భావ' మున భావసమృద్ధి, 'యువ' యందు ప్రచురవర్షము. 'ధాత' యందు ఓషధుల అధికోత్పత్తి కలుగును.

ఈశ్వరే క్షేమమారోగ్యం బహుధాన్యః సుభిక్షదః ।
ప్రమాథీ మధ్యవర్షస్తు విక్రమే సస్యసంపదః ॥4॥

'ఈశ్వర' యందు క్షేమము, ఆరోగ్యప్రాప్తి, 'బహుధాన్య'ము సుభిక్షము నిచ్చును. ప్రమాధి' యందు మధ్య వృష్టి. 'విక్రమ' యందు అన్న సమృద్ధి.

వృషో వృష్యతి సర్వాశ్చ చిత్రభానుశ్చ చిత్రితామ్ ।
సుభానుః (నౌ) క్షేమమారోగ్యం తారణే జలదాః శుభాః ॥5॥

'వృష' యందు సకల ప్రజాపోషణము. 'చిత్రభాను'వు నందు విచిత్రములు. 'సుభాను' వు నందు కల్యాణ ఆరోగ్యములు, 'తారణ' యందు శుభకరములగు మేఘములు వుండును.

పార్థివే సస్యసంపత్తిరితి వృష్టిస్తథా వ్యయే ।
సర్వజిత్యుత్తమా వృష్టిః సర్వధారీ సుభిక్షదః ॥6॥

'పార్థివ'మున సస్య సంపద, 'అవ్యయ'మున అతివృష్టి, 'సర్వజిత్తు'న ఉత్తమ వృష్టి, 'సర్వధారి'లో ధాన్యాది సమృద్ధి వుండును.

విరోధీ జలదాన్‌హంతి వికృతిశ్చ భయంకరః ।
ఖరే భవేత్పుమాన్ వీరో నందనే నందతే ప్రజా ॥7॥

'విరోధి' యందు మేఘ వినాశనము. 'వికృతి' యందు భయము, 'ఖర'యందు పురుషులలో పౌరుషాధిక్యము 'నందన'లో ప్రజానందము వుండును.

విజయః శత్రుహంతా చ శత్రు రోగాది మర్దయేత్ ।
జ్వరార్తో మన్మథే లోకే దుష్కరే దుష్కరాః ప్రజాః ॥8॥

'విజయ' యందు శత్రునాశనము, 'జయ' యందు రోగనాశనము, 'మన్మథ' యందు జ్వరపీడ, 'దుష్కర'మున ప్రజలలో దుష్కర్మప్రవృత్తి వుండును.

దుర్ముఖే దుర్ముఖో లోకో హేమలంబేన సంపదః ।
సంవత్సరో మహాదేవి విలంబస్తు సుభిక్షదః ॥9॥

వికారీ శత్రుకోపాయ విజయే (శార్వరీ) సర్వదా క్వచిత్ ।
ప్లవే ప్లవంతి తోయాని శోభనే శుభకృత్ప్ర(శుభకృచ్ఛోభనే ప్ర)జా ॥10॥

'దుర్ముఖ'మున కటు భాషిత్వము, 'హేమలంబ'మున సంపత్ప్రాప్తి, 'విలంబ'మున అన్నప్రాచుర్యము, 'వికారి' యందు శత్రుకోపము, 'శార్వరి' యందు అక్కడక్కడ సర్వలాభము, 'ప్లవ' యందు వరదలు, 'శోభన'మున నామానుకూలముగ ప్రజలకు శుభములు కలుగును.

రాక్షసే నిష్ఠురో లోకో వివిధం ధ్యానమాననే (లే) ।
సువృష్టిః పింగలే క్వాపి కాలే హ్యుక్తో (లయుక్తే)ధనక్షయః ॥11॥

సిద్ధార్థే సిధ్యతే సర్వం రౌద్రే రౌద్రం ప్రవర్తతే ।
దుర్మతౌ మధ్యమా వృష్టిర్దుందుభిః క్షేమధాన్యకృత్ ॥12॥

'రాక్షస' యందు ప్రజలలో నిష్ఠురత్వము, 'అనల' యందు వివిధ ధాన్యోత్పత్తి, 'పింగల' యందు అచ్చటచ్చట వర్షము, 'కాలయుక్త'మున ధనహాని, 'సిద్ధార్థ' మున సకలకార్యసిద్ధి. 'రౌద్ర'ము నందు ప్రపంచమందంతటను రౌద్ర భావప్రవృత్తి, 'దుర్మతి' యందు మధ్యవృష్టి, 'దుందుభి' యందు మంగలము, ధనధాన్యప్రాప్తి.

స్రవంతే(తి) రుధిరోద్గారీ రక్తాక్షః క్షే క్రోధనో(నే) జయః ।
క్షయే క్షీణధనో లోకః షష్టిసంవత్సరాణి తు ॥13॥

'రుధిరోద్గారి', 'రక్తాక్ష'రములందు రక్తపానము, 'క్రోధన'మున విజయము, 'క్షయ' యందు ప్రజాక్షయము కలుగును. ఈ విధంగా అరువది సంవత్సరములలో కొన్నింటి ఫలమును గూర్చి చెప్పబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యుద్ధజయార్ణవే షష్టిసంవత్సరవర్ణనం నామ
ఏకోనచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥139॥

అగ్నిమహాపురాణంలో యుద్ధజయార్ణవమున నిరూపించిన అరువది సంవత్సరముల ఫలములు
అనే నూట ముప్పై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

చత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలబైయవ అధ్యాయం

వశ్యాది యోగాః - వశ్యాది యోగములు

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

వశ్యాదియోగాన్ వక్ష్యామి లిఖేద్వ్యష్టపదే త్విమాన్ ।
భృంగరాజః సహదేవీ మయూరస్య శిఖా తథా ॥1॥

పుత్రం జీవకృతం జాలీ హ్యధఃపుష్పీ రుదంతికా ।
కుమారీ రుద్రజటా స్యాద్విష్ణుక్రాంతా శి(సి)తోఽర్కకః ॥2॥

లజ్జాలుకా మోహలతా కృష్ణధత్తూరసంజ్ఞితా ।
గోరక్షః కర్కటీ చైవ మేషశృంగీ స్నుహీ తథా ॥3॥

ఇపుడు వశీకరణాది యోగములను గురించి చెబుతాను. భృంగరాజము, (16), సహదేవీ (3), మయూరశిఖా(8), పుత్ర జీవకవృక్షపు బెరడు (2), అధఃపుష్ప పుద్రదంతిక (4) కుమారి (11), రుద్రజటా(8), విష్ణుక్రాంతా (10), శ్వేతార్కము(5), లజ్జాలుక(4), మోహలతా(9), కృష్ణధత్తూరము(6), గోరక్షకర్కటీ(12), మేష శృంగి (1), స్నుహి (15), అను ఓషధుల పేర్లను పదునారు కోష్ఠములు గల చక్రమునందు వ్రాయాలి.

ఋత్విజో వహ్నయో నాగాః పక్షౌ మునిమనూ శివః ।
వసవో దిగ్రసా వేదా గ్రహర్తురవిచంద్రమాః ॥4॥

తిథయశ్చ క్రమాద్భాగా ఓషధీనాం ప్రదక్షిణమ్ ।
ప్రథమేన చతుష్కేణ ధూపశ్చోద్వర్తనం పరమ్ ॥5॥

ఓషధుల భాగములు ప్రదక్షిణ క్రమమున 16,11,8,10,5,4,9,6,12,1,15 అను సంఖ్యలలో నిర్దేశించబడును. మొదటి నాలుగు ఓషధులను చూర్ణము చేసి దాని ధూపమును ఉపయోగించాలి.

తృతీయేనాంజనం కుర్యాత్స్నానం కుర్యాచ్చతుష్కతః ।
భృంగరాజానులోమాచ్చ చతుర్థా లేపనం స్మృతమ్ ॥6॥

లేదా వీటిని నీటితో మర్దించి, ముద్ద చేసి, శరీరావయవములకు పట్టించుకొనవలెను. (మొదటి మూడు లేదా) 9,10,11,12 సంఖ్యల ఓషధులతో అంజనము తయారుచేసి నేత్రములకు పూయవలెను. (చివరి) నాలుగు ఓషధులు కలిపిన జలముతో స్నానం చేయాలి. భృంగరాజముతో మొదలయిన మొదటి నాలుగు ఓషధులను మర్దించి లేపమునకు ఉపయోగించాలి.

మునయో దక్షిణే పార్శ్వే యుగాద్యాశ్చోత్తరాః స్మృతాః ।
భుజగాః పాదసంస్థాశ్చ ఈశ్వరా మూర్ధ్ని సంస్థితాః ॥7॥

అధోపుష్పను దక్షిణపార్శ్వమునందు, లాజవంతి మొదలైన వాటిని వామపార్శ్వము నందును ధరించాలి. మయూరశిఖను పాదములందు, ఘృతకుమారిని శిరస్సుపైన ధరించాలి.

మధ్యేన సార్కశశిబిర్ధూపః స్యాత్ సర్వకార్యకే ।
ఏతర్విలిప్తదేహస్తు త్రిదశైరపి పూజ్యతే ॥8॥

రుద్రజట, గోరక్షకర్కటి, మేషశృంగుల ధూపమును అన్ని కార్యములందును ఉపయోగించాలి. వీటిని మర్దించి, ముద్దచేసి శరీరముపై అలముకున్నవానిని దేవతలు కూడ గౌరవింతురు.

ధూపస్తు షోడశాద్యస్తు గృహాద్యుద్వర్తనే స్మృతః ।
యుగాద్యాశ్చాంజనే ప్రోక్తా బాణాద్యాః స్నానకర్మణి ॥9॥

భృంగరాజాద్యోషధులు నాలుగును ధూపమునకు ఉపయోగించును. వాటిని మర్దించి శరీరమునకు పూసుకొన్నచో గ్రహాది జనితబాధ తొలగును. లజ్జాలుకాద్యోషధులు అంజనమునకు, శ్వేతార్కాదులు స్నానమునకు ఉపయోగించును.

రుద్రాద్యా భక్షణే ప్రోక్తాః పక్షాద్యాః పానకే స్మృతాః ।
ఋత్విగ్వేదర్తునయనైస్తిలకం లోకమోహనమ్ ॥10॥

ఘృత కుమార్యాదులు తినుటకు, పుత్ర జీవకాదులు నీటిలో కలిపి త్రాగుటకు ఉపయోగించును. 16,4,6,2 సంఖ్యల ఓషధులతో తయారుచేసిన తిలకము సకలలోకమోహనము.

సూర్యత్రిదశపక్షైశ్చ శైలైః స్త్రీ లేపతో వశా ।
చంద్రేంద్రఫణిరుద్రైశ్చ యోనిలేపాద్వశాః స్త్రియః ॥11॥

గోరక్ష కర్కటి, కృష్ణ ధత్తూరము, పుత్ర జీవకము, అధఃపుష్ప అను ఓషధులను తన శరీరముపై పూసుకొనటచే స్త్రీ వశమగును. మేషశృంగి, రుద్రదంతిక, మయూరశిఖ, కుమారి అను ఓషధులను యోని యందు లేపము చేయుటచే స్త్రీ వశమగును.

తిథిదిగ్యుగబాణైశ్చ గుటికా తు వశంకరీ ।
భక్ష్యే భోజ్యే తథా పానే దాతవ్యా గుటికా వశే ॥12॥

స్నుహి – అపరాజితా – లాజవంతీ – శ్వేతార్కములతో తయారుచేసిన గుటికలు జనమును వశము చేయును. ఎవనిని వశము చేసికొనవలెనో, వాని భక్ష్య – భోజ్య – పేయ పదార్థములలో ఈ గుళికలను కలిపి ఇవ్వాలి.

ఋత్విగ్గ్రహాక్షిశైలైశ్చ శస్త్రస్తంభే ముఖే ధృతా ।
శైలేంద్రవేదరంధ్రైశ్చ అంగలేపాజ్జలే వసేత్ ॥13॥

భృంగరాజ - మోహలతా - పుత్రజీవక - అధఃపుష్పా ఓషధులను నోటిలో ధరించుట చేత శత్రువులుపయోగించు అస్త్ర శస్త్రములు స్తంభితములగును. అధఃపుష్పా - రుద్రదంతీ - లాజవంతీ - మోహలతలను శరీరముపై పూసుకున్నవాడు నీటిలో నివసించగలడు.

బాణాక్షిమనురుద్రైశ్చ గుటికా క్షుత్తృషాదినుత్ ।
త్రిషోడశ దిశాబాణైర్లేపాత్స్త్రీ దుర్భగా శుభా ॥14॥

శ్వేతార్క - పుత్రజీవక - రుద్రదంతీ - కుమారీ ఓషధులతో తయారు చేసిన వటి ఆకలిదప్పులు మొదలగు వాటిని తొలగించును. సహదేవీ - భృంగరాజ - అపరాజితా - శ్వేతార్క ఓషధుల లేపముచే దుర్భగ యగు స్త్రీ సుభగయగును.

త్రిదశాక్షి దిశానేత్రైర్లేపాత్క్రీడేచ్చ పన్నగైః ।
త్రిదశాక్షేశభుజగైర్లేపాత్ స్త్రీ సూయతే సుఖమ్ ॥15॥

కృష్ణధత్తూర - పుత్రజీవక - విష్ణుక్రాంతా - సహదేవీ ఓషధులను శరీరముపై నలుదుకున్నవాడు సర్పములతో ఆడుకొనవచ్చును. కృష్ణధత్తూర - పుత్రజీవక - ఘృతకుమారీ - మయూరశిఖా ఓషధుల లేపమును పూనుకొనుటచే స్త్రీ సుఖముగా ప్రసవించును.

సప్తదిఙ్మునిరంధ్రైశ్చ ద్యూతజిద్వస్త్రలేపతః ।
త్రిదశాక్ష్యబ్ధిమునిభిర్ధ్వజలేపాద్రతౌ సుతః ॥16॥

అధఃపుష్పా - అపరాజితా - అధఃపుష్పా - మోహలతా ఓషధులను వస్త్రమునకు లేపనము చేసుకున్నవాడు ద్యూతమునందు విజయము పొందును. కృష్ణధత్తూర - పుత్రజీవక - అధఃపుష్పా - రుద్రదంతికా ఓషధులను పూనుకుని రతి చేసిన కుమారుడు పుట్టును.

గ్రహాబ్ధిసర్వ్యత్రిదశైర్గుటికా స్యాద్వశంకరీ ।
ఋత్విగ్పదస్థితౌలషధ్యాః ప్రభావః ప్రతిపాదితః ॥

మోహలతా - అధఃపుష్పా - గోరక్షకర్కటీ - కృష్ణధత్తూర ఓషధులతో తయారు చేసిన వటి సర్వ వశంకరము. ఈ విధంగా పదునారు పదములలో ఉన్న ఓషధుల ప్రభావము వర్ణించబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వశ్యాదియోగవర్ణనం నామ చత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥145॥

అగ్నిమహాపురాణంలో వశ్యాదియోగములు అనే నూట నలబై అయిదవ అధ్యాయం సమాప్తం.



ఏక చత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలభై యొకటవ అధ్యాయం

షట్త్రింశత్పదకజ్ఞానమ్ - షట్త్రింశత్పదకజ్ఞానం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

షట్‌త్రింశత్పదసంస్థానామోషధీనాం వదే ఫలమ్ ।
అమరీకరణం నృణాం బ్రహ్మరుద్రేంద్రసేవితమ్ ॥1॥

ఇపుడు ముప్పది యారు పదములలో (కోష్ఠములలో) సూచించబడిన ఓషధుల ఫలితమును చెబుతాను. ఈ ఓషధులను సేవించిన మానవులు అమరులవుతారు. వీటిని బ్రహ్మ - రుద్ర - ఇంద్రాదులు సేవించియున్నారు.

హరీతక్యక్ష్య(క్ష) ధాత్ర్యశ్చ మరీచం పిప్పలీ శిఫా ।
వహ్నిః శుణ్ఠీ పిప్పలీ చ గుడూచీ వచనింబకాః ॥2॥

వాసకః శతమూలీ చ సైంధవం సింధువారకమ్ ।
కంటకారీ మో(గో) క్షురకా బిల్వం పౌనర్నవం బలా ॥3॥

ఏరండముండీరుచకో భృంగః క్షారోఽథ పర్పటః ।
ధన్యాకో జీరకశ్చైవ శతపుష్పీ జ(య)వాణి(ని)కా ॥
విడంగ ఖదిరశ్చైవ కృతమాలా హరిద్రయా ।
వచా సిద్ధార్థ ఏతాని షట్‌త్రింశత్పదగాని హి ॥5॥

హరీతకీ - అక్షధాత్రీ - మరీచ - పిప్పలీ - శిఫా - వహ్ని - శుంఠీ - పిప్పలీ - గుడూచీ - వచా - నింబకా - వాసక - శతమూలీ - సైంధవ - సింధువార - కంటకారి - గోక్షుర - బిల్వ - పునర్నవా - బలా - ఏరండ - ముండీ-రుచక-భృంగ - క్షార - పర్పట - ధాన్యాక - జీరక - శతపుష్పి - యవానీ - విడంగ - ఖదిర - కృతమాలా - హరిద్రా - వచా - సిద్ధార్థా అను ఓషధులను ముప్పదియారు పదములందు స్థాపించాలి.

క్రమాదేకాదిసంజ్ఞాని హ్యౌషధాని మహాంతి హి ।
సర్వరోగహరాణి స్యురమరీకరణాని చ ॥6॥

ఒకటి - రెండు మొదలైన సంఖ్యలు గల ఈ మహౌషధులు సమస్త రోగములను దూరము చేసి అమరత్వము నిచ్చును.

వలీపలితభేత్తృణి సర్వకోష్ఠగతాని తు ।
ఏషాం చూర్ణం చ వటికా రసేన పరిభావితా ॥7॥

అవలేహః కషాయో వా మోదకో గుడఖండకః ।
మధుతో ఘృతతో వాఽపి ఘృతం తైలమథాపి వా ॥8॥

సర్వాత్మనోపయుక్తం హి మృతసంజీవనం భవేత్ ।

అన్ని కోష్ఠముల (పదములు)లోని ఓషధులు శరీరముపై ముడతలు పడకుండగ, వెంట్రుకలు నెరవకుండునట్లుగను చేయును. వీటి చూర్ణములతో గాని, రసము చేతగాని, భావన చేసిన వటులను, అవలేహములను, కషాయములను, లడ్డులను, గుడఖండాదులను నెయ్యితో గాని, తేనెతో గాని తిన్నచో, లేదా వీటి రసముతో భావన చేసిన నేయి గాని, తైలము గాని ఏ ప్రకారముగా ఉపయోగించినను, అది మృతసంజీవనముగా పని చేయును.

కర్షార్ధం కర్షమేకం వా పలార్ధం పలమేకకమ్ ॥9॥

యథేష్టాచారనిరతో జీవేద్వర్షశతత్రయమ్ ।
మృతసంజీవనీకల్పే యోగో నాస్మాత్పరోఽస్తి హి ॥10॥

సగము కర్షము లేదా ఒక కర్షము, సగము పలము లేదా ఒక పలము పరిమాణములలో ఈ ఓషధులను ఉపయోగించువాడు ఆహార విహారములందు యథేష్టముగనున్నను మూడు వందల సంవత్సరములు జీవించును. మృతసంజీవనీకల్పము నందు దీనికి మించిన యోగం లేదు.

ప్రథమాన్నవకాద్యోగాత్సర్వరోగైః ప్రముచ్యతే ।
ద్వితీయాచ్చ తృతీయాచ్చ చతుర్థాన్ముచ్యతే రుజః ॥11॥

మొదటి నవకము (తొమ్మిది ఓషధుల సముదాయము) నందలి ఓషధులు కలిపి చేసిన ఔషధమును సేవించిన మానవుడు సర్వరోగ విముక్తుడగును. ద్వితీయ, తృతీయ, చతుర్థ నవకములందలి ఓషధుల ప్రయోగము చేత కూడా రోగవిముక్తుడగును.

ఏవం షట్కాచ్చ ప్రథమాత్ద్వితీయాచ్చ తృతీయతః ।
చతుర్థాత్పంచమాత్షష్ఠాత్తథా నవచతుష్కతః ॥12॥

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ, షష్ఠ షట్కముల (ఆరు ఓషధుల సముదాయము)ను సేవనము చేసినను మానవుడు రోగవిముక్తుడగును. ముప్పది యారు ఓషధులకు తొమ్మిది చతుష్కము లేర్పడును (నాల్గింటి సముదాయము చతుష్కము). ఏ చతుష్కములోని ఓషధులను సేవించినను రోగవిముక్తుడగును.

ఏకద్విత్రిచతుష్పంచషట్సప్తాష్టమతోఽనిలాత్ ।
అగ్నిభాస్కరషడ్వింశసప్తవింశైశ్చ పిత్తతః ॥13॥

ప్రథమ - ద్వితీయ - తృతీయ - చతుర్థ - పంచమ - షష్ఠ - సప్తమ - అష్టమ కోష్ఠములందలి ఓషధులను సేవించిన వాతదోషము తొలగును. తృతీయ - ఏకాదశ - షడ్వింశ - సప్తవింశ ఓషధుల సేవనముచే పిత్తరోగము నశించును.

బాణర్తుశైలైర్వసుభిస్తిథిభిర్ముచ్యతే కఫాత్ ।
వేదాగ్నిభిర్బాణగుణైః షడ్గుణైః స్యాద్వశే ధృతే ॥14॥

గ్రహాదిగ్రహణాంతైశ్చ సర్వైరేవ విముచ్యతే ।

షష్ఠ – సప్త – అష్టమ – పంచదశ ఓషధుల సేవనముచే కఫదోషము తొలగిపోవును. చతుస్త్రింశత్, పంచత్రింశత్, షట్‌త్రింశత్ కోష్టములందలి ఓషధులను ధరించుటచే వశీకరణము సిద్ధించును. గ్రహబాధ, భూత బాధ మొదలు నిగ్రహము వరకును గల అన్ని బాధలు తొలగును.

ఏకద్విత్రిరసైః శైలైర్వసుగ్రహశివైః క్రమాత్ ॥15॥

ద్వాత్రింశత్తిథిసూర్యైశ్చ నాత్ర కార్యా విచారణా ।
షట్‌త్రింశత్పదకజ్ఞానం న దేయం యస్య కస్యచిత్ ॥16॥

ప్రథమ – ద్వితీయ – తృతీయ – షష్ఠ – సప్త – అష్టమ – నవమ– ఏకాదశ ఓషధులను ద్వాత్రింశత్ – పంచదశ – ద్వాదశ ఓషధులను ధరించినను పై ఫలము లభించును. సందేహించపని లేదు. ముప్పది యారు కోష్ఠములలో చెప్పిన ఓషధుల విషయమును ఎవరంటే వారికి (అందరికీ) తెలియజేయరాదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే షట్‌త్రింశత్పదకజ్ఞానాఖ్యం నామైకచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥141॥

అగ్నిమహాపురాణంలో షట్త్రింశత్పదకజ్ఞానము అనే నూట నలభై యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్విచత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలభై రెండవ అధ్యాయం

మంత్రౌషధాది - మంత్రౌషధాదులు

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

మంత్రౌషధాని చక్రాణి వక్ష్యే సర్వప్రదాని చ ।
చౌరనామ్నో వర్ణగుణో విఘ్నే మాత్రాశ్చతుర్గుణాః ॥1॥

నామ్నా హృతే భవేచ్ఛేషశ్చౌరోఽథ జాతకం వదే ।

ఇపుడు సంపూర్ణమనోరథములనిచ్చు మంత్రచక్ర ఔషధములను గురించి చెబుతాను. చౌర్యము (దొంగతనము) చేసినట్లు సందేహము గల వ్యక్తిని గురించి ఏదైనా ఒక వస్తువు పేరు చెప్పి, దానిలో ఉన్న అక్షరముల సంఖ్య రెట్టింపు చేసి ఒకచోట ఉంచుకొనవలెను. ఆ పేరులోని మాత్రల సంఖ్యను నాలుగుచే గుణించి ఆ గణన ఫలమును మరొకచోట ఉంచుకొనవలెను. మొదటి సంఖ్యతో రెండవ సంఖ్యము భాగించాలి. శేషమున్నచో ఆ వ్యక్తి చోరుడని, శేషము లేనిచో చోరుడు కాడని గ్రహించవలెను. ఇపుడు పుట్టబోవు శిశువును గూర్చి చెబుతాను.

ప్రశ్నే యే విషమా వర్ణాస్తే గర్భే పుత్రజన్మదాః ॥2॥

నామవర్ణైః సమైః కాణో వామాక్షి విషమైః పునః ।
దక్షిణాక్షి భవేత్కాణం స్త్రీపున్నామాక్షరస్య చ ॥3॥

మాత్రావర్ణాశ్చతుర్నిఘ్నా వర్ణపిండే గుణే కృతే ।
సమే స్త్రీ విషమే నా స్యాద్విశేషే చ మృతిః స్త్రియాః ॥4॥

ప్రథమం రూపశూన్యేఽథ ప్రథమం మ్రియతే పుమాన్ ।
ప్రశ్నం సూక్ష్మాక్షరైర్గృహ్యం ద్రవ్యైర్భోగేఽఖిలే మతమ్ ॥5॥

ప్రశ్నలోని వర్ణములు విషమసంఖ్యలో ఉన్నచో గర్భస్థశిశువు పురుషుడు. ప్రశ్నించువాడు చెప్పిన వస్తువు పేరు స్త్రీలింగమయినచో, దాని అక్షరములు సమసంఖ్యలో నున్న యెడల పుట్టబోవు బాలునికి ఎడమ కన్ను గ్రుడ్డి దగును. దీనికి విరుద్ధమైనచో దోషము లేదు. స్త్రీ, పురుష నామముల మాత్రల సంఖ్యను, అక్షరముల సంఖ్యను వేరు వేరుగా నాలుగుచే గుణించి వేరు వేరుగా ఉంచుకొనవలెను. మొదటిది మాత్రాపిండము, రెండవది వర్ణ పిండము, వర్ణపిండమును మూడుచే భాగించవలెను. శేషము సమమైనచో కన్య, విషమమైనచో పుత్రుడు జన్మించును. శూన్యము శేషమైనచో భర్త కంటె ముందు భార్య చనిపోవును. మాత్రాపిండమును మూడుచే భాగించగా శూన్యము శేషమైనచో, స్త్రీ కంటే ముందు పురుషుడు మరణించును. సమస్త భాగము నందు సూక్ష్మాక్షరములు గల ద్రవ్యముల ద్వారా ప్రశ్నను గ్రహించినచో అభీష్టఫలజ్ఞానము కలుగును.

శనిచక్రం ప్రవక్ష్యామి తస్య దృష్టిం పరిత్యజేత్ ।

రాశిస్థః సప్తమే దృష్టిశ్చతుర్దశశతేఽర్ధికా ॥6॥

ఏకద్వ్యష్టద్వాదశమః పాదదృష్టిశ్చ తత్త్యజేత్ ।
దినాధిపః ప్రహరభాక్శేషా యామార్ధభాగినః ॥7॥

ఇపుడు శనిచక్రమును గురించి చెబుతాను. శనిదృష్టియున్న లగ్నము సర్వదా త్యాజ్యము. ఏడవ స్థానముపై శనిదృష్టి పూర్ణముగాను, చతుర్థ – దశమరాశులపై సగము, ప్రథమ, ద్వితీయ, అష్టమ, ద్వాదశములందు పాదము ఉండును. శుభకర్మలందు వీటినన్నిటినీ వదలివేయవలెను. ఏ దినమునకు ఏ గ్రహము అధిపతియో ఆ దినము నందలి మొదటి జాము ఆ గ్రహమునకు సంబంధించును. మిగిలిన గ్రహములు ఆ దినము నందలి అర్ధయామములకు అధిపతులు.

శనిభాగం త్యజేద్యుద్ధే దినరాహుం వదామి తే ।
రవౌ పూర్వేఽనిలే మందే గురో యామ్యేఽనలే భృగౌ ॥8॥

అగ్నౌ కుజే భవేత్సౌమ్యే స్థితే రాహుర్బుదే సదా ।
ఫణిరాహుస్తు ప్రహరమైశే వహ్నౌ చ రాక్షసే ॥9॥

వాయౌ సంవేష్టయిత్వా చ శత్రుం హంతీశసమ్ముఖమ్ ॥

శనిభాగమైన సమయమున యుద్ధము చేయరాదు. ఇపుడు దినమున రాహుస్థితిని గురించి చెప్పెదను. రాహువు రవివారము నందు తూర్పు నందును, శనివారమున వాయవ్యమునను, గురువారమున దక్షిణమునను, శుక్రవారము, మంగళవారములందు ఆగ్నేయమునను, బుధవారమున ఉత్తరమునను ఉండును. ఫణిరాహువు ఈశాన్య – ఆగ్నేయ – నైరృతి – వాయవ్యములందు ఒక్కొక్క జాము ఉండును. యుద్ధమునందు తన ఎదుట నున్న శత్రువును ఆవేష్టించి చంపివేయును.

తిథిరాహుం ప్రవక్ష్యామి పూర్ణిమాఽఽగ్నేయగోచరే ॥10॥

అమావాస్యాం వాయవే చ రాహుః సమ్ముఖశత్రుహా ।

ఇపుడు తిథిరాహువును గురించి చెబుతాను. రాహువు పూర్ణమి నాడు ఆగ్నేయమునందు, అమావాస్యనాడు వాయవ్యము నందును ఉండును. సంముఖ రాహువు శత్రునాశకుడు.

కాద్యా జాంతాః సమ్ముఖే స్యుః సాద్యా దాంతాశ్చ దక్షిణే ॥11॥

శుక్లే త్యజేత్కాజగుణాంధాద్యామాంతాశ్చ పూర్వతః ।
యాద్యాహాంతా ఉత్తరే స్యుస్థితిదృష్టం వివర్జయేత్ ॥12॥

పూర్వాశ్చ దక్షిణాస్త్రిస్రో రేఖా వై మూలభేదకే ।
సూర్యరాశ్యాది సంలిఖ్య దృష్టౌ హానిర్జయోఽన్యథా ॥13॥

పశ్చిమము నుండి తూర్పునకు మూడు నిలువగీతలు గీసి, ఈ మూలరేఖలను ఛేదించుచు దక్షిణము నుండి ఉత్తరమునకు మూడురేఖలు గీయవలెను. ఈ విధంగా ఒక్కొక్క దిశయందు మూడేసి రేఖలగును. సూర్యుడు ఏ రాశిపై నుండునో దానికి ఎదుటనున్న దిక్కున వ్రాసి క్రమముగ పండ్రెండు రాశులను ప్రదక్షిణక్రమమున ఆ రేఖాగ్రములపై వ్రాయాలి. పిదప 'క' నుండి 'జ' వరకు గల అక్షరములను ఎదుటనున్న దిక్కునందు వ్రాయాలి. 'ఝ' నుండి 'ద' వరకు అక్షరములు దక్షిణమునను, 'ధ' నుండి 'మ' వరకు తూర్పునను, 'య' నుండి 'హ' వరకు ఉత్తరమునను వ్రాయాలి. వీటికి రాహుగుణములు అని పేరు. శుక్లపక్షమునందు వీటిని త్యజించాలి. తిథి రాహు సమ్ముఖదృష్టి కూడా త్యజించాలి. రాహుదృష్టి ఎదుట నున్నచో హాని కలుగును. అట్లుకానిచో విజయము కలుగును.

విష్టిరాహుం ప్రవక్ష్యామి అష్టౌ రేఖాస్తు పాతయేత్ ।
శివాద్యమం యమాద్వాయుం వాయోరింద్రం తతోఽంబుపమ్ ॥14॥

నైరుతాచ్చ నయేచ్చంద్రం చంద్రాదగ్నిం తతో జలే ।
జలాదీశే చరేద్రాహుర్విష్ట్యా సహ మహాబలః ॥15॥

ఇపుడు విష్టిరాహువును గురించి చెప్పెదను. ఈశాన్యము నుండి దక్షిణమునకు, దక్షిణము నుండి వాయవ్యమునకు, వాయవ్యము నుండి తూర్పునకు, తూర్పు నుండి నైరృతి వరకు, నైరృతి నుండి ఉత్తరమునకు, అచటి నుండి ఆగ్నేయమునకు, అచటి నుండి పశ్చిమము వరకు, పశ్చిమము నుండి ఈశాన్యము వరకు ఎనిమిది రేఖలు గీయవలెను. ఈ రేఖలపై విష్టీ(భద్ర)తో కూడిన మహాబలవంతుడగు రాహువును గురించి విచారింతుము.

ఐశాన్యాం చ తృతీయాదౌ సప్తమ్యాదౌ చ యామ్యకే ।
ఏవం కృష్ణే సితే పక్షే వాయౌ రాహుశ్చ హంత్యరీన్ ॥16॥

కృష్ణపక్ష తృతీయాది తిథులలో విష్టిరాహువు ఈశాన్యమునందు, సప్తమ్యాదులందు దక్షిణము నందు వుండును. ఈ విధంగా కృష్ణ - శుక్లపక్షములందు వాయవ్యమునందున్న సమ్ముఖరాహువు శత్రువినాశనము చేయును.

ఇంద్రాదీన్ భైరవాదీంశ్చ బ్రహ్మాణ్యాదీన్ గ్రహాదికాన్ ।
అష్టాష్టకం చ పూర్వాదౌ యామ్యాదౌ వాతయోగినీమ్ ॥17॥

యాం దిశం వహతే వాయుస్తత్రస్థో ఘాతయేదరీన్ ।

విష్టిరాహుచక్రమున పూర్వాది దిక్కులందు ఇంద్రాది అష్టదిక్పాలకులను, మహాభైరవాద్యష్టభైరవులను, బ్రహ్మాణ్యాది అష్టశక్తులను, సూర్యాది అష్టగ్రహములను స్థాపించాలి. పూర్వాది దిక్కులందు ఒక్కొక్క దాని యందు బ్రహ్మాణ్యాది అష్టశక్తుల ఎనిమిది అష్టకములను కూడ స్థాపించాలి. దక్షిణాది దిక్కులందు వాతయోగినిని వ్రాయవలెను. రాహువు వాయువు వీచుచున్న వైపున వీరందరితో కలిసి ఉండి శత్రువినాశనము చేయును.

దృఢీకరణమాఖ్యాస్యే కంఠే బాహ్వాదిధారితా ॥18॥

పుష్యోద్ధతా కాండలక్ష్యం వారయేచ్ఛరపుంఖికా ।
తథాఽపరాజితాపాతాద్ద్వాభ్యాం ఖడ్గం నివారయేత్ ॥19॥

ఇపుడు అవయవములను సుదృఢము చేయు ఉపాయము చెప్పెదను. శరపుంఖికా అను ఓషధిని పుష్య నక్షత్రము నందు పెకలించి, చెప్పబోవు అపరాజితామంత్రమును జపించి, కంఠమునందు గాని, భుజమునందు గాని ధరించిన, శత్రుబాణములకు లక్ష్యము కాకుండ రక్షించును. 'అపరాజితా', 'పాఠా' అను ఓషధులను కూడ ఈవిధంగానే ధరించినచో ఖడ్గప్రహారము నుండి తప్పించుకొనవచ్చును.

"ఓం నమో భగవతి వజ్రశృంఖలే హన హన। ఓం భక్ష భక్ష। ఓం ఖాద। ఓం అరే రక్తం పిబ కపాలేన। రక్తాక్షి రక్తపటే భస్మాంగి భస్మలిప్తశరీరే వజ్రాయుధే వజ్రప్రాకారనిచితే పూర్వాం దిశం బంధ బంధ। దక్షిణాం దిశి బంధ బంధ। ఓం ఉత్తరాం దిశి బంధ బంధ। పశ్చిమాం దిశి బంధ బంధ (నాగాన్ బంధ బంధ నాగపత్నీన్ బంధ బంధ। ఓం అసురాన్ బంధ బంధ। ఓం) యక్షరాక్షస పిశాచాన్ బంధ బంధ। ఓం ప్రేత భూత గంధర్వాదయో యే కేచిదుపద్రవాస్తేభ్యో రక్ష రక్ష। ఓం ఊర్ధ్వం రక్ష రక్ష। అధో రక్ష రక్ష। ఓం క్షురికం బంధ బంధ। ఓం జ్వల మహాబలే ఘటి ఘటి। ఓం మోటి మోటి సటాబలివజ్రాగ్ని వజ్రప్రాకారే హుం ఫట్, హ్రీం హ్రూం శ్రీం ఫట్, హ్రీం హః ఫూం ఫేం, ఫః సర్వగ్రహేభ్యః సర్వవ్యాధిభ్యః సర్వదుష్టోపద్రవేభ్య హ్రీం అశేషేభ్యో రక్ష రక్ష" ॥20॥

గ్రహ జ్వరాదిభూతేషు సర్వకర్మసు యోజయేత్ ॥21

ఓం నమో అను ఈ అపరాజితమంత్రమును గ్రహ – జ్వర – భూతాది బాధలు తొలగించుటకు ప్రయోగించవచ్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మంత్రౌషధాదివర్ణనం నామ ద్విచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥142॥

అగ్నిమహాపురాణంలో మంత్రౌషధాదులు అనే నూట నలభై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రిచత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలభై మూడవ అధ్యాయం

కుబ్జికాపూజ - కుబ్జికాపూజ

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

కుబ్జికాక్రమపూజాం చ వక్ష్యే సర్వార్థసాధనీమ్ ।
యయాఽసురా జితా దేవైః శస్త్రాద్యై రాజ్యసంయుతైః ॥1॥

సమస్తమనోరథములను సిద్ధింపచేయు కుబ్జికాక్రమపూజను గూర్చి చెబుతాను. కుబ్జికాశక్తి సహాయముచే రాజ్యమునందున్న దేవతలు అస్త్రశస్త్రాదులతో అసురులపై విజయము సాధించిరి.

మాయాబీజం చ గుహ్యాంగే షట్కమస్త్రం కరే న్యసేత్ ।
కాలీ కాలీతి హృదయం దుష్టచాండాలికా శిరః ॥2॥

హ్రీం స్ఫేం హ స ఖ క ఛ డ ఓంకారో భైరవః శిఖా ।
ఖేలఖీ కవచం దూతీనేత్రాఖ్యా రక్తచండికా ॥3॥

తతో గుహ్యకుబ్జికాస్త్రం మండలే స్థానకే యజేత్ ।

మాయాబీజమైన 'హ్రీం' ను, హృదయాది షణ్మంత్రములను క్రమముగ గుహ్యాంగము నందు, హస్తమునందు న్యాసము చేయాలి. 'కాలీ కాలీ' - ఇది హృదయమంత్రము. 'దుష్ట చండాలికా' ఇది శిరోమంత్రము. 'హ్రీం స్ఫేం హ స ఖ క ఛ డ ఓంకారో భైరవః' ఇది శిఖామంత్రము. 'ఖేలఖీ దూతీ' ఇది కవచమంత్రము. 'రక్తచండికా' - ఇది నేత్రమంత్రము. 'గుహ్య కుబ్జికా' ఇది అస్త్రమంత్రము. వీటితో అంగన్యాస కరవ్యాసములు చేసి, యథాస్థానమున మండలముపై వీటిని పూజించాలి.

అగ్నౌ కూర్చశిరో రుద్రే నైరృత్యేఽథ శిఖాఽనిలే ॥4

కవచం మధ్యతో నేత్రమస్త్రం దిక్షు చ మండలే ।
ద్వాత్రింశతా కర్ణికాయాం స్రోంహసక్షమలనవషట్ సచాత్మమంత్రబీజకమ్ ॥5॥

బ్రహ్మాణీ చైవ మాహేశీ కౌమారీ వైష్ణవీ తథా ।
వారాహీ చైవ మాహేంద్రీ చాముండా చండికేంద్రకాత్ ॥6॥

మండలమునందు ఆగ్నేయమున 'హూం', ఈశాన్యమున 'స్వాహా', నైరృతి యందు 'వషట్' అని లిఖించి పూజించవలెను. ముప్పది రెండు అక్షరములతో కూడిన ముప్పది రెండు దళముల కమలకర్ణికలో 'స్రోం హ స క్ష మ ల న వ వ ష ట్ స చ లను, ఆత్మబీజమంత్రము 'అమ్' ను న్యసించి పూజించవలెను. కమలము నలువైపుల పూర్వదిక్కుతో ప్రారంభించి క్రమముగా బ్రహ్మాణీ, మాహేశీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, మాహేంద్రీ, చాముండా, చండికా (శక్తులను) న్యాసం చేసి పూజించాలి.

యజేద్రవలకసహాం శివేంద్రాగ్నియమేఽగ్నిపే ।
జలే తు కుసుమమాలామద్రికాణాం చ పంచకమ్ ॥7॥

జాలంధరం పూర్ణగిరిం కామరూపం క్రమాద్యజేత్ ।
మరుదీశాగ్నినైరుత్యే మధ్యే వై వజ్రకుబ్జికామ్ ॥8॥

ఈశాన్య – పూర్వ – ఆగ్నేయ – దక్షిణ – నైరృతి – పశ్చిమములందు ర, వ, ల, క, స, హ, లను న్యసించి పూజించాలి. తరువాత ఇవే దిక్కులందు క్రమముగ కుసుమమాలలను జాలంధర – పూర్ణగిరి – కామరూప, మొదలయిన అయిదు పర్వతములను స్థాపించి పూజించాలి. తరువాత వాయవ్య – ఈశాన్య – ఆగ్నేయ – నైరృతులయందు, మధ్యభాగమునందు వజ్రకుబ్జికను పూజించాలి.

అనాదివిమలః పూజ్యః సర్వజ్ఞవిమలస్తతః ।
ప్రసిద్ధవిమలశ్చాథ సంయోగవిమలస్తతః॥9॥

సమయాఖ్యోఽథ విమల ఏతద్విమలపంచకమ్ ।
మరుదీశాననైరృత్యే వహ్నౌ చోత్తరశృంగకే ॥10॥

తరువాత వాయవ్య – ఈశాన్య – నైరృతి – ఆగ్నేయ – ఉత్తరశిఖరములపై క్రమముగ అనాదివిమల, సర్వజ్ఞవిమల, ప్రసిద్ధవిమల, సంయోగవిమల, సమయవిమలలను అయిదు గురు విమలులను పూజించాలి.

కుబ్జార్థం ఖింఖినీ షష్ఠీ సోపన్నా సుస్థిరా తథా ।
రత్నసుందరీ చైశానే శృంగే చాష్టాదినాథకాః ॥11॥

కుబ్జికాప్రసాదము కొరకు ఈ శిఖరముల మీదనే క్రమముగ ఖింఖినీ – షష్ఠీ – సోపన్నా – సుస్థిరా – రత్న సుందరీశక్తులను పూజించాలి ఈశాన్యమున ఉన్న శిఖరముపై ఎనమండుగురు ఆదినాథులను పూజించాలి.

మిత్ర ఔడీశషష్ఠ్యాఖ్యా వర్షా అగ్న్యంబుపేఽనిలే ।
భవేద్గగనరత్నం స్యాచ్చాఽఽప్యే కవచరత్నకమ్ ॥12॥

బ్రుం మర్త్యః పంచనామాఖ్యో మరుదీశానవహ్నిగః ।
యామ్యాగ్నేయే పంచరత్నం జ్యేష్ఠా రౌద్రీ తథాఽంతికా ॥13॥

ఆగ్నేయశిఖరముపై మిత్రుని, పశ్చిమశిఖరముపై ఔడీశవర్షమును, వాయవ్యశిఖరముపై షష్ఠివర్షమును పూజించాలి. పశ్చిమదిక్కునందున్న శిఖరముపై గగనరత్న – కవచరత్నములను, వాయవ్య – ఈశాన్య – ఆగ్నేయములందు 'బ్రుం' బీజసహితుడగు పంచనాముడను మర్త్యుని, దక్షిణ – ఆగ్నేయములందు 'పంచరత్న'ములను అవే దిక్కులందు జ్యేష్ఠ, రౌద్రి, అంతిక అను త్రిసంధ్యాధిష్ఠానదేవతలను పూజించాలి.

తిస్రో హ్యాసాం మహావృద్ధాః పంచప్రణవతోఽఖిలాః ।
సప్తవింశత్యష్టావింశభేదాత్సంపూజనం ద్విధా ॥14॥

వీరికి సంబంధించిన ఐదుగురు మహావృద్ధులను ప్రణవోచ్చారణపూర్వకముగా పూజించాలి. వీరి పూజ ఇరువది ఎనిమిది భేదములచే ద్వివిధముగ చెప్పబడుచున్నది.

ఓం ఐం గూం క్రమగణపతిం ప్రణవం బటుకం యజేత్ ।
చతురస్రే మండలే చ దక్షిణే గణపం యజేత్ ॥15॥

వామే చ బటుకం కోణే గురూన్ షోడశనాథకాన్ ।
వాయవ్యాదౌ చాష్ట(ష్టా)దశ ప్రతిషట్కోణకే తతః ॥16॥

చతుష్కోణమండలమున కుడివైపున గణపతిని, ఎడమవైపున వటుకుని పూజించాలి. క్రమగణపతిని 'ఓం ఐం గూం క్రమగణపతయే నమః' అను మంత్రము చేతను, 'ఓం వటుకాయ నమః' అను మంత్రముచే వటుకుని పూజించాలి. వాయవ్యాది దిక్కులందు నలుగురు గురువులను, పదునెనిమిది షట్కోణములందు పదునారుగురునాథులను పూజించాలి.

బ్రహ్మాద్యాశ్చాష్టపరితస్తన్మధ్యే చ నవాత్మకః ।
కుబ్జికా కులటా చైవ క్రమపూజా తు సర్వదా ॥17॥

మండలము నలువైపులా బ్రహ్మాది ఎనమండుగుస్త్ర దేవతలను మధ్యభాగమున తొమ్మిదవదేవతగా కుబ్జికను, కులటాదేవిని పూజించాలి. సర్వదా ఈ క్రమముననే పూజ చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కుబ్జికాపూజా కథనం నామ త్రిచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥143॥

అగ్నిమహాపురాణంలో కుబ్జికాపూజా కథనం అనే నూట నలుబది మూడవ అధ్యాయం సమాప్తం.



చతుశ్చత్వారింశదధికశతతమోऽధ్యాయః - నూట నలబై నాల్గవ అధ్యాయం

కుబ్జికాపూజా - కుబ్జికాపూజ

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు

శ్రీమతీం కుబ్జికాం వక్ష్యే ధర్మార్థాదిజయప్రదామ్ ।
పూజయేన్మూలమంత్రేణ పరివారయుతేన వా ॥1॥

ఇపుడు ధర్మ - అర్థ - కామ - విజయాదులను ప్రసాదించు కుబ్జికాదేవి మంత్రమును చెబుతాను. మూల మంత్రముతో పరివారసహితురాలగు ఈ దేవియొక్క పూజ చేయాలి.

"ఓం ఐం హ్రౌం శ్రీం ఖైం హ్రేం హ స క్ష మ ల చ వ యం భగవతి అంబికె । హ్రాం హ్రీం క్షీం క్షౌం క్షూం క్రీం కుబ్జికే హ్రామ్, ఓం జ ఞ న ణ మేऽఘోరముఖి వ్రాం ఛ్రాం ఛీం కిలి కిలి క్షౌం విచ్చే ఖ్యోం శ్రీం క్రోమ్। ఓం హ్రూం ఐం వజ్రకుబ్జిని స్త్రీం త్రైలోక్యకర్షిణి హ్రీం కామాంగద్రావిణి హ్రీం స్త్రీం మహాక్షోభకారిణి ఐం హ్రీం క్షౌమ్, ఐం హ్రీం శ్రీం ఫేం క్షౌం నమో భగవతి క్షౌ కుబ్జికే హ్రూం హ్రూం క్రైం జఞణనమే అఘోరముఖి ఛ్రాం ఛాం విచ్చే। ఓం కిల కిలి'

"ఓం ఐం హ్రౌం శ్రీం ఖైం హ్రేం హ స క్ష మ ల చ వ యం భగవతి అంబికె। హ్రాం హ్రీం క్షీం క్షౌం క్షూం క్రీం కుబ్జికే హ్రామ్, ఓం జ ఞ న ణ మేऽఘోరముఖి వ్రాం ఛ్రాం ఛీం కిలి కిలి క్షౌం విచ్చే ఖ్యోం శ్రీం క్రోమ్। ఓం హ్రూం ఐం వజ్రకుబ్జిని స్త్రీం త్రైలోక్యకర్షిణి హ్రీం కామాంగద్రావిణీ హ్రీం స్త్రీం మహాక్షోభకారిణి ఐం హ్రీం క్షౌమ్, ఐం హ్రీం శ్రీం ఫేం క్షౌం నమో భగవతి క్షౌ కుబ్జికే హ్రూం హ్రూం క్రైం జఞణనమే అఘోరముఖి ఛ్రాం ఛాం విచ్చే। ఓం కిల కిలి' అనునది కుబ్జికామంత్రము.

కృత్వా కరాంగన్యాసం చ సంధ్యావందనమాచరేత్ ।
వామా జ్యేష్ఠా తథా రౌద్రీ సంధ్యాత్రయమనుక్రమాత్ ॥3॥

అంగన్యాస, కరన్యాసములు చేసి వామా - జ్యేష్ఠా - రౌద్రీ అను ముగ్గురు సంధ్యలకు క్రమముగ వందనం చేయాలి.

'కులవాగీశి విద్మహే! మహాకాలీతి ధీమహి ।

తన్నః కౌలీ ప్రచోదయాత్' అనునది కౌలీ గాయత్రీమంత్రము.

మంత్రాః పంచ ప్రణవాద్యాః పాదుకాం పూజయామి చ ।
మధ్యే నామ చతుర్థ్యంతం ద్వినవాత్మకబీజకాః ॥5॥

దీనిలో అయిదు మంత్రములున్నవి. ప్రారంభమున 'ప్రణవము', అంతమున 'నమః' ప్రయోగించాలి. మధ్య అయిదుగురు నాథుల పేర్లు, అంతమున 'శ్రీ పాదుకాం పూజయామి' అను వాక్యమును చేర్చాలి. మధ్య

యందలి దేవతానామమునకు చతుర్థ్యంతము చేర్చాలి. ఈ విధంగా ఐదు మంత్రములలో ఒక్కొక్కటి దాదాపు పదునెనిమిది బీజాక్షరములు కలిగివుండును.

నమోంతా వాఽథ షష్ఠ్యా తు సర్వే జ్ఞేయా వదామి తాన్ ।
కౌలీశనాథః సుకలా జన్మతః కుబ్జికా తతః ॥6॥

శ్రీకంఠనాథః కౌలేశో గగనానందనాథకః ।
చటులా దేవీ మైత్రేశీ కరాలీ తూర్ణనాథకః ॥7॥

అతలదేవీ శ్రీచంద్రా దేవీత్యంతాస్తతస్త్విమే ।
భగాత్మపుంగణదేవమోహినీం పాదుకాం యజేత్ ॥8॥

అతీతభువనానందరత్నాఢ్యాం పాదుకాం యజేత్ ।
బ్రహ్మజ్ఞానాఽథ కమలా పరమా విద్యయా సహ ॥9॥

'నమః' శబ్దముతో అంతమగు ఈ పేర్లను షష్ఠీవిభక్తితో ప్రయోగించాలి. ఈ విధంగా వాక్యయోజన చేసి ఈ మంత్రముల స్వరూపమును తెలుసుకోవాలి. కౌలీశనాథ - శ్రీకంఠనాథ - కౌలనాథ - గగనానందనాథ - తూర్ణనాథులను వారు పంచనాథులు. వీరి పూజామంత్రవాక్యములు 'ఓం కౌలీశనాథాయ నమస్తస్మై పాదుకాం పూజయామి' ఇత్యాదిగా వుండాలి. గూనిని కలిగి వున్నందున ఆమెకు కుబ్జికా అను పేరు. ఆమెకు సకలాదేవి అని కూడా పేరు. సకలాదేవి, చటులా దేవి, వికలారూపము గల మైత్రేశీదేవి, అతలదేవి, శ్రీచంద్రాదేవి అను ఈ అయిదుగురు దేవతలను పంచనాథులుతోపాటు పూజించవలెను. వీరి పేర్లకు చివర 'దేవీ' అని వుండును. పూజామంత్రవాక్యములు - "సుకలాదేవ్యై నమస్తస్యై భగాత్మపుంగణదేవ మోహినీం పాదుకాం పూజయామి" అని ఉండవలెను. చటులాదేవి పాదుకకు 'అతీతభువనానంద రత్నాఢ్యాం' అను విశేషమును, మూడవదేవి పాదుకకు 'బ్రహ్మజ్ఞానాఢ్యామ్' అను విశేషణమును, నాలుగవదేవి పాదుకకు 'కమలాఢ్యామ్' అను విశేషణమును, అయిదవదేవి పాదుకకు 'పరమవిద్యాఢ్యామ్' అను విశేషణమును చేర్చాలి.

విద్యా దేవీ గురుశుద్ధిస్త్రిశుద్ధిం ప్రవదామి తే ।
గగనశ్చటులీ చాఽత్మా పద్మానందో మణిః కలా ॥10॥

కమలో మాణిక్యకంఠో గగనః కుముదస్తథా ।
శ్రీపద్మో భైరవానందో దేవః కమల ఇత్యతః ॥11॥

శివో భవోఽథ కృష్ణశ్చ నవసిద్ధాశ్చ షోడశ ।
చంద్రపూరోఽథ గుల్మశ్చ శుభః కామోఽతిముక్తకః ॥12॥

కంఠో వీరః ప్రయోగోఽథ కుశలో దేవభోగకః ।
విశ్వదేవః ఖడ్గదేవో రుద్రో ధాతాఽసిరేవ చ ॥13॥

ముద్రాస్ఫోటో వంశపూరో భోజః షోడశ సిద్ధకాః ।
సమయాన్యస్తు దేహస్తు షోఢాన్యాసేన యంత్రితః ॥14॥

ఈ విధంగా విద్యాశుద్ధి – దేవీశుద్ధి – గురుశుద్ధులకు 'త్రిశుద్ధి' అని పేరు. గగనానంద – చటులీ – ఆత్మానంద – పద్మానంద – మణి – కలా – కమల – మాణిక్యకంఠ – గగన – కుముద – శ్రీపద్మ – భైరవానంద – కమలదేవ – శివ – భవ – కృష్ణులు అను పదునారుగురు నూతనసిద్ధులు. చంద్రపూర– గుల్మ – శుభ–కామ – అతిముక్తక – వీరకంఠ – కుశల – దేవభోగక–విశ్వదేవ – ఖడ్గదేవ – రుద్ర – ధాతృ – అసి – ముద్రాస్ఫోట – వంశపూర – భోజులు అనువారు పదునారుగురు సిద్ధులు. వీరి దేహము కూడ షడ్విధన్యాసనియంత్రితమై ఆత్మతో సమానముగనుండును.

ప్రక్షిప్య మండలే పుష్పం మండలాన్యథ పూజయేత్ ।
అనంతం చ మహాంతం చ సర్వదా శివపాదుకామ్ ॥15॥

మహావ్యాప్తిం చ శూన్యం చ పంచతత్త్వాత్మమండలమ్ ।
శ్రీకంఠనాథపాదుకాం శంకరానంతకౌ యజేత్ ॥16॥

మండలముపై పుష్పములు చల్లి మండలపూజ చేయాలి. అనంత – మహత్ – శివ పాదుకా – శూన్య – పంచతత్త్వాత్మకమండల పూజ – శ్రీకంఠనాథ పాదుకాపూజ – శంకరపూజ – అనంతపూజ చేయాలి.

సదాశివః పింగలశ్చ భృగ్వానందశ్చ నాథకః ।
లాంగూలానందసంవర్తౌ మండలస్థానకే యజేత్ ॥17॥

నైరుత్యే శ్రీమహాకాలః పినాకీ చ మహేంద్రకః ।
ఖడ్గో భుజంగో బాణశ్చ అఘాసిః శబ్దకో వశః ॥18॥

ఆజ్ఞారూపో నందరూపో బలిం దత్త్వా క్రమం యజేత్ ॥19॥

హ్రీం ఖం ఖం హూం సౌం బటుకాయ, అరు, అరు అర్ఘ్యం, పుష్పం ధూపం దీపం గంధం బలిం పూజాం గృహ్ణ గృహ్ణ నమస్తుభ్యమ్। ఓం హ్రాం హ్రీం హ్రూం క్షేం క్షేత్రపాలాయావతరావతర। మహాకపిలజటాభార భాస్వర త్రినేత్ర జ్వాలాముఖ, ఏహ్యేహి। గంధపుష్పబలిపూజాం గృహ్ణ గృహ్ణ। ఖం, ఖః, ఓం కః, ఓం లః, ఓం మహాడామరాధిపతయే స్వాహా ॥20॥

సదాశివ – పింగల – భృగ్వానంద – నాథసముదాయ – లాంగూలానంద – సంవర్తులనునాథులను మండల స్థానమున పూజించాలి. నైరృతి యందు శ్రీమహాకాల – పినాకి – మహేంద్ర – ఖడ్గ – నాగ – బాణ – అఘాసి – శబ్ద – వశ – ఆజ్ఞారూప – నందరూపములకు బలి ఇచ్చి, క్రమముగా వాటిని పూజించాలి. వటుకునకు అర్ఘ్య – పుష్ప – ధూప – దీప – గంధ – బలులను, క్షేత్రపాలునకు పుష్పబలులను సమర్పించాలి. ఈ సందర్భమున క్రమముగా "హ్రీం ఖం ఖం హూం సౌం వటుకాయ, అరు అరు అర్ఘ్యం, పుష్పం, ధూపం, దీపం, గంధం, బలిం, పూజాం గృష్ణ గృహ్ణ నమస్తుభ్యమ్", "ఓం హ్రాం హ్రీం హ్రూం క్షేం క్షేత్రపాలాయ అవతర అవతర,

మహాకపిలజటాభారభాస్వర త్రినేత్ర జ్వాలాముఖ ఏహ్యేహి, గంధపుష్ప బలిపూజాం గృహ్ణ గృహ్ణ", "ఖః ఖః ఓం కః, ఓం లః, ఓం మహాడామరాధిపతయే స్వాహా" అను మంత్రములను వినియోగించుకోవాలి.

బలిశేషేఽథ యజేద్ధీం హ్రూం హాం శ్రీం వై త్రికూటకమ్ ।
వామే చ దక్షిణే హ్యగ్రే యామ్యే నిశానాథపాదుకాః ॥21॥

దక్షే తమోఽరినాథస్య హ్యగ్రే కాలానలస్య చ ।
ఉడ్డియాణం జాలంధరం పూర్ణం వై కామరూపకమ్ ॥22॥

గగనానందదేవం చ స్వర్గానందం స్వర్గకమ్ ।
పరమానందదేవం చ సత్యానందస్య పాదుకామ్ ॥23॥

బలి చివర కుడిప్రక్కన, ఎడమప్రక్కన, ఎదుట త్రికూటమును 'హ్రీం హ్రూం హ్రాం శ్రీం త్రికూటాయ నమః' అను మంత్రముతో పూజించాలి. తరువాత ఎడమప్రక్కన నిశానాథుని, కుడిప్రక్కన తమోరినాథుని (సూర్య నాథుని) ఎదుట కాలానలుని పాదుకలను పూజించాలి. తరువాత ఉడ్డీయాన – జాలంధర – పూర్ణగిరి అను కామరూపులను గగనానంద – దేవవర్గసహితస్వర్గానందదేవ – పరమానందదేవ – సత్యానందదేవ నాగానందదేవుల పాదుకులను పూజించాలి.

నాగానందం చ వర్గాఖ్యముక్తం తే రత్నపంచకమ్ ।
సౌమ్యే శివే యజేత్షట్కం సురనాథస్య పాదుకామ్ ॥24॥

శ్రీమత్సమయకోటీశం విద్యాకోటీశ్వరం యజేత్ ।
కోటీశం బిందుకోటీశం సిద్ధకోటీశ్వరం తథా ॥25॥

సిద్ధచతుష్కమాగ్నేయామమరీశేశ్వరం యజేత్ ।
చక్రీశనాథం కురంగేశం వృత్రేశం చంద్రనాథకమ్ ॥26॥

యజేద్గంధాదిభిశ్చైతాన్యామ్యే విమలపంచకమ్ ।
యజేదనాదివిమలం సర్వజ్ఞవిమలం తతః ॥27॥

యజేద్యోగీశవిమలం సిద్ధాఖ్యం సమయాఖ్యకమ్ ।

ఈ విధంగా 'వర్గము' అను పేరు గల పంచరత్నములను గూర్చి చెప్పబడినది. ఉత్తర – ఈశాన్యములందు సురనాథపాదుకలను, సమయ కోటీశ్వరుని, విద్యా కోటీశ్వరుని, కోటీశ్వరుని, బిందుకోటీశ్వరుని, సిద్ధకోటీశ్వరుని పూజించాలి. ఆగ్నేయమున నలుగురు సిద్ధులను, అమరీశేశ్వర – చక్రీశేశ్వర – కురంగేశ్వర – వృత్రీశ్వర – చంద్రనాథులను గంగాది పంచోపచారములతో పూజించాలి. దక్షిణమున (అనాదివిమల – సర్వజ్ఞవిమల – యోగీశవిమల – సిద్ధవిమల – సమయవిమల అను పంచవిమలులను పూజించాలి.

నైర్ఋత్యే చతురో వేదాన్ యజేత్కందర్పనాథకమ్ ॥28॥

పూర్వాః శక్తీశ్చ సర్వాశ్చ కుబ్జికాపాదుకాం యజేత్ ।
నవాత్మకేన మంత్రేణ పంచప్రణవకేన వా ॥29॥

నైరృతియందు నాలుగు వేదములను, కందర్పనాథుని, వెనుక చెప్పిన శక్తులను, కుబ్జికాశ్రీపాదుకలను పూజించాలి. కుబ్జికాపూజను ('ఓం హ్రాం హ్రీం కుబ్జికాయై నమః') అను నవాక్షరమంత్రముతో గాని లేదా కేవలము పంచప్రణవరూపమగు మంత్రముతో గాని చేయాలి.

సహస్రాక్షమనవద్యం విష్ణుం శివం సదా యజేత్ ।
పూర్వాచ్ఛివాంతం బ్రహ్మాది బ్రహ్మాణీ చ మహేశ్వరీ ॥30॥

కౌమారీ వైష్ణవీ చైవ వారాహీ శక్రశక్తికా ।
చాముండా చ మహాలక్ష్మీః పూర్వాదీశాంతమర్చయేత్ ॥31॥

సహస్రనేత్రుడగు ఇంద్రుని, అనవద్యుడగు విష్ణువును, శివుని సదా పూజించాలి. తూర్పు మొదలు ఈశాన్యము వరకు బ్రహ్మ - ఇంద్ర - అగ్ని - యమ - నిరృతి - అనంత - వరుణ - వాయు - కుబేర - ఈశానులను దశదిక్పాలకులను, అటులనే ఎనిమిది దిక్కులలో క్రమముగ బ్రహ్మాణీ - మాహేశ్వరీ - కౌమారీ - వైష్ణవీ - వారాహీ - ఐంద్రీ - చాముండా - మహాలక్ష్ములను పూజించాలి.

డాకినీ రాకినీ పూజ్యా లాకినీ కాకినీ తథా ।
శాకినీ యాకినీ పూజ్యా వాయవ్యాదుగ్రషట్కసు చ ॥32॥

యజేద్ధ్యాత్వా తతో దేవీం ద్వాత్రింశద్వర్ణకాత్మికామ్ ।
పంచప్రణవకేనాపి హ్రీంకారేణాథ వా యజేత్ ॥33॥

వాయవ్యము మొదలు ఆరు ఉగ్రదిక్కులందు వరుసగ డాకినీ - రాకినీ - లాకినీ - కాకినీ - శాకినీ - యాకినీలను పూజించాలి. తరువాత ముప్పది రెండు వ్యంజనాక్షరములను స్వరూపముగా గలిగిన కుబ్జికాదేవిని ధ్యానపూర్వకముగా పూజించాలి. ఆమెను పూజించునపుడు ఐదు ప్రణవములను గాని, హ్రీం గాని బీజరూపమున ఉచ్చరించాలి.

నీలోత్పలదలశ్యామా షడ్వక్త్రా షట్ప్రకారికా ।
చిచ్ఛక్తిరష్టాదశాఖ్యా బాహుద్వాదశసంయుతా ॥34॥

సింహాసనసుఖాసీనా ప్రేతపద్మోపరి స్థితా ।
కులకోటిసహస్రాఢ్యా కర్కోటో మేఖలాస్థితః ॥35॥

తక్షకేణోపరిష్టాచ్చ గలే హారశ్చ వాసుకిః ।
కులికః కర్ణయోర్యస్యాః కూర్మః కుండమండలః ॥36॥

ఆమె దేహచ్ఛాయ నీలకమలదలశ్యామము. ఆరు ముఖములుండును. వాటి కాంతి ఆరు విధములుగా నుండును. ఆమె చైతన్యశక్తిస్వరూపురాలు. ఆమె అష్టాదశాక్షరమంత్రముచే ప్రతిపాదించబడినది. పండ్రెండు భుజములు కలది. సింహాసనమున సుఖాసీనురాలు. ఆమెకు కర్కోటకుడు మేఖల యందు, తక్షకుడు శిరస్సుపై నుండును. వాసుకి కంఠహారము. ఆమె రెండు చెవులకు కులికుడు, కూర్మడు అను నాగములు కుండలములుగా నుండును.

భ్రువోః పద్మో మహాపద్మో వామే నాగః కపాలకః ।
అక్షసూత్రం చ ఖట్వాంగం శంఖం పుస్తం చ దక్షిణే ॥37॥

త్రిశూలం దర్పణం ఖడ్గం రత్నమాలాంకుశం ధనుః ।
శ్వేతమూర్ధం ముఖం దేవ్యా ఊర్ధ్వశ్వేతం తథాఽపరమ్ ॥38॥

పూర్వాస్యం పాండురం క్రోధి దక్షిణం కృష్ణవర్ణకమ్ ।
హిమకుందేందుభం సౌమ్యం బ్రహ్మా పాదతలే స్థితః ॥39॥

విష్ణుస్తు జఘనే రుద్రో హృది కంఠే తథేశ్వరః ।
సదాశివో లలాటే స్యాచ్ఛివస్తస్యోర్ధ్వతః స్థితః ॥40॥

ఆఘూర్ణికా కుబ్జికైవం ధ్యేయా పూజాదికర్మసు ॥41॥

పద్మ, మహాపద్మములను నాగములు ఆమెకు రెండు కనుబొమ్మలు. వామహస్తములందు నాగ–కపాల – అక్షసూత్ర – ఖట్వాంగ – శంఖ – పుస్తకములను, దక్షిణహస్తములందు త్రిశూల – దర్పణ – ఖడ్గ – రత్నమాలా – అంకుశ – ధనుస్సులను ధరించియుండును. ఆమె ముఖము రెండు వైపులా వుండి, ఒకటి పూర్తి తెల్లగాను, రెండవది సగము తెల్లగాను వుండును. తూర్పుముఖము పాండు వర్ణములోను, దక్షిణముఖము కోపముతో నున్నట్లును కనబడును. పశ్చిమముఖము నల్లగాను, ఉత్తరముఖము హిమ – కుంద – చంద్రుల వలె తెల్లగా నుండును. ఆమె చరణతలమున బ్రహ్మయు, జఘనమున విష్ణువు, హృదయమున రుద్రుడు, కంఠమునందు ఈశ్వరుడు, లలాటమునందు సదాశివుడు ఆమె పై భాగమునందు శివుడును అందురు. కుబ్జికాదేవి ఊగుచున్నట్లుండును. పూజాసమయములందు కుబ్జికను ఈ విధంగా ధ్యానించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కుబ్జికాపూజాకథనం నామ చతుశ్చత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥144॥

అగ్నిమహాపురాణంలో కుబ్జికాపూజాకథనం అనే నూట నలబై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచచత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలభై అయిదవ అధ్యాయం
మాలినీమంత్రాదిన్యాసవిధిః - మాలినీమంత్రాదిన్యాసవిధి

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు

నానామంత్రాన్ ప్రవక్ష్యామి షోఢా న్యాసపురస్సరమ్ ।
న్యాసస్త్రిధా తు షోఢా స్యుః శాక్తశాంభవయామలాః ॥1॥

ఇపుడు షడ్విధ (ఆరు విధములయిన) న్యాసపూర్వకములగు నానావిధమంత్రములను గురించి చెప్పెదను. ఈ షడ్విధన్యాసములు శాంభవ - శాక్త - యామలము లని మూడేసి విధములు.

శాంభవే శబ్దరాశిః షట్షోడశగ్రంథిరూపవాన్ ।
త్రివిద్యా తద్గ్రహో న్యాసస్త్రితత్త్వాత్మాభిధానకః ॥2॥

చతుర్థో వనమాలాయాః శ్లోకద్వాదశరూపవాన్ ।
పంచమో రత్నపంచాత్మా నవాత్మా షష్ఠ ఈరితః ॥3॥

శాంభవన్యాసము నందు షట్షోడశ గ్రంథిరూపమగు శబ్దరాశి ప్రధానము. మూడు విద్యలు, వాటి గ్రహణము ద్వితీయ న్యాసము. త్రితత్త్వాత్మకన్యాసము మూడవది. వనమాలాన్యాసము నాలుగవది. ఇది పంద్రెండు శ్లోకములలో నుండును. రత్నపంచకన్యాసము అయిదవది. నవాక్షరమంత్రన్యాసము ఆరవది.

శాక్తే పక్షే చ మాలిన్యాస్త్రివిద్యాత్మా ద్వితీయకః ।
అఘోర్యష్టకరూపోఽన్యో ద్వాదశాంగశ్చతుర్థకః ॥4॥

పంచమస్తు షడంగః స్యాచ్ఛక్తిశ్చాన్యాఽస్త్రచండికా ।

శాక్తపక్షమున మాలినీన్యాసము మొదటిది. త్రివిద్యాన్యాసం రెండవది. అఘోర్యష్టకన్యాసం మూడవది. ద్వాదశాంగన్యాసం నాలుగవది. షడంగన్యాసం అయిదవది. అస్త్రచండిక యను శక్తిన్యాసం ఆరవది.

క్లీం హ్రీం క్లీం శ్రీం క్రూం ఫట్ త్రయం స్యాత్తూర్యాఖ్యం సర్వసాధకమ్ ॥5॥

మాలిన్యా నాదిఫాంతం స్యాన్నాదినీ చ శిఖా స్మృతా ।
అగ్రసనీ శిరశి స్యాచ్ఛిరోమాలానివృత్తిః శః ॥6॥

ట శాంతిశ్చ శిరో భూయాచ్చాముండా చ త్రినేత్రగా ।
ధ ప్రియదృష్టిర్ద్వినేత్రే చ నాసాగా గుహ్యశక్తినీ ॥7॥

న నారాయణీ ద్వికర్ణే చ దక్షకర్ణే తమోహనీ ।
జ ప్రజ్ఞా వామకర్ణస్థా వక్త్రే చ వజ్రిణీ స్మృతా ॥8॥

క కరాలీ దక్షదంష్ట్రా వామాంసా ఖ కపాలినీ ।
గ శివా ఊర్ధ్వదంష్ట్రా స్యాత్ ఘ ఘోరా వామదంష్ట్రికా ॥9॥

ఉ శిఖా దంతవిన్యాసా ఈ మాయా జిహ్వయా స్మృతా ।
అ స్యాన్నాగేశ్వరీ వాచి వ కంఠే శిఖివాహినీ ॥10॥

'క్లీం క్రీం హ్రీం క్లీం శ్రీం క్రూం ఫట్' అను ఆరు బీజముల షడ్విధన్యాసమే 'యామల'న్యాసము. ఈ ఆరింటిలో 'శ్రీం' బీజన్యాసము సకలమనోరథ సిద్ధిప్రదము. 'న' మొదలు 'ఫ' వరకు చేయు న్యాసము 'మాలినీ'న్యాసము. 'న'తో ప్రారంభించు లేదా నాదమును చేయు శక్తిని శిఖపై న్యాసం చేయాలి. 'అ' గ్రసనీశక్తి, 'శ' శిరోమాలా నివృత్తిశక్తి, ఈ రెండింటి స్థానము శిరస్సు. శాంతి ప్రతీకమగు 'ట' న్యాసము కూడ శిరస్సు పై చేయాలి. చాముండా ప్రతీకయైన 'చ' న్యాసమును నేత్ర త్రయముపై చేయాలి. ప్రియదృష్టిస్వరూపమగు 'ధ'ను నేత్రద్వయ మందును, గుహ్యశక్తి ప్రతీకయైన 'నీ' ని నాసికా ద్వయమందు, నారాయణీరూపమగు 'న' ను కర్ణ ద్వయమునందు, మోహినీరూపమగు 'త'ను కుడి చెవియందు, ప్రజ్ఞాప్రతీకమగు 'జ'ను ఎడమ చెవియందు, వజ్రిణీదేవిని ముఖమునందు, కరాళీశక్తి ప్రతీకయైన 'క'ను కుడి కోరయందు, కపాలినీరూపమగు 'ఖ' ను ఎడమ భుజము పైన, శివప్రతీకమైన 'గ'ను పై పలువరుస యందు, ఘోరాశక్తి ప్రతీకమగు 'ఘ'ను ఎడమ కోరయందు, శిఖాశక్తి సూచకమగు 'ఉ'ను దంతములందు, మాయాప్రతీకమగు 'ఈ'ని నాలుకపైన, నాగేశ్వరీరూపమగు 'అ'ను వాగింద్రియముపైన, శిఖివాహినీబోధకమగు 'వ'ను కంఠమునందు న్యాసం చేయాలి.

భ భీషణీ దక్షస్కంధే వాయువేగా మ వామకే ।
డ నామా దక్షబాహౌ తు ధ వామే చ వినాయకా ॥11॥

ప పూర్ణిమా ద్విహస్తే తు ఓంకారాద్యంగులీయకే ।
అం దర్శనీ వామాంగుల్య అః స్యాత్సంజీవనీ కరే ॥12॥

ట కపాలినీ కపాలం శూలదండే త దీపనీ ।
త్రిశూలే చ జయంతీ స్యాద్ వృద్ధిర్యః సాధనీ స్మృతా ॥13॥

భీషణశక్తి అయిన 'భ'ను కుడి స్కంధమునందు, వాయువేగ అయిన 'మ'ను ఎడమ స్కంధమునందు, వామశక్తి అయిన 'డ'ను కుడిభుజమునందు, వినాయకాదేవి స్వరూపమయిన 'ధ'ను ఎడమభుజము నందు, పూర్ణిమాశక్తి యగు 'ప'ను రెండు హస్తములందు, ప్రణవసహిత ఓంకారశక్తిని కుడిచేతి వ్రేళ్ళయందు, 'అం' సహిత దర్శనీశక్తిని ఎడమ చేతివ్రేళ్ళయందు, 'అః' సంజీవనీశక్తులను హస్తము నందు, 'ట' కపాలినీశక్తులను కపాలమునందు, 'త' సహిత దీపనీశక్తిని శూలదండమునందు, జయంతీశక్తిని త్రిశూలము నందు, 'య' సహిత సాధనీదేవిని వృద్ధి యందును న్యాసం చేయాలి.

జీవే శ పరమాఖ్యాద్ధ ప్రాణే చ అంబికా స్మృతా ।
దక్షస్తనే ఛ శరీరా న వామే పూతనా స్తనే ॥14॥

అ స్తనక్షీరే ఆ మోటో లంబోదర్యుదరే చ థ ।
నాభౌ సంహారికా క్ష స్యాన్మహాకాలీ నితంబకమ్ ॥15॥

గుహ్యే స కుసుమమాలా ష శుక్రే శుక్రదేవికా ।
ఉరుద్వయే చ తారా స్యాద్దజ్ఞానాదక్షజానుని ॥16॥

వామే స్యాదౌ క్రియా శక్తిరో గాయత్రీ చ జంఘగా ।
ఓ సావిత్రీ వామజంఘా దక్షే దో దోహనీ పదే ॥17॥

ఫ ఫేత్కారీ వామపాదే నవాత్మా మాలినీ మనుః ।

'శ' పరమాఖ్యాదేవులను జీవుని యందు, 'హ' అంబికా దేవులను ప్రాణమునందు, 'ఛ'సహిత శరీరాదేవిని దక్షిణ స్తనమునందు, 'నీ' సహిత పూతనను వామస్తనమునందు, 'అ'సహిత ఆమోటిని స్తనదుగ్ధమునందు, 'థ' సహిత లంబోదరిని ఉదరమునందు, 'క్ష' సహిత సంహారికను నాభియందు, 'మ' సహిత మహాకాళిని నితంబము నందు, 'స' సహిత కుసుమమాలాదేవిని గుహ్యదేశమునందు, 'ష' సహిత శుక్రదేవిని శుక్రము నందు, 'త' సహిత తారాదేవిని ఊరుద్వయమునందు, 'ద' సహిత జ్ఞానశక్తిని కుడి మోకాలునందు, 'ఔ' సహిత క్రియాశక్తిని ఎడమ మోకాలియందు, 'ఓం' సహిత సావిత్రీదేవిని ఎడమ పిక్కయందు, 'ద' సహిత దోహినిని కుడిపాదమునందు, 'ఫ' సహిత ఫేత్కారిని ఎడమ పాదమునందు న్యాసం చేయాలి. మాలినీమంత్రములో తొమ్మిది అక్షరములుండును.

అ శ్రీకంఠః శిఖాయాం స్యాదా వక్త్రే స్యాదనంతకః ॥18॥
ఇ సూక్ష్మో దక్షనేత్రే స్యాదీ త్రిమూర్తిస్తు వామకే ।
ఉ దక్షకర్ణేఽమరీశ ఊ కర్ణేఽర్ధాంశకోఽపరే ॥19॥

ఋ భావభూతిర్నాసాగ్రే వామనాసాతి థీశ ౠ ।
ఌ స్థాణుర్దక్షగండే స్యాద్వామగండే హరశ్చ ౡ ॥20॥

'అ' సహిత శ్రీకంఠుని శిఖయందు, 'ఆ' సహిత అనంతుని ముఖమునందు, 'ఇ' సహిత సూక్ష్ముని కుడి కంటియందు, 'ఈ' సహిత త్రిమూర్తులను ఎడమకంటియందు, 'ఉ' సహిత అమరీశుని దక్షిణకర్ణమునందు, 'ఊ' సహిత అర్ధాంశకమును వామకర్ణమునందు, 'ఋ'సహిత భావభూతిని దక్షిణ నాసాగ్రమునందు, 'ౠ' సహిత తిథీశుని వామనాసాగ్రమునందు, 'ఌ' సహిత స్థాణువును దక్షిణ కపోలమునందు, 'ౡ' సహిత హరుని వామ కపోలమునందు న్యాసం చేయాలి.

కటీశో దంతపంక్తావే భూతీశశ్చోర్ధ్వదంత ఐ ।
సద్యోజాత ఓ అధర ఊర్ధ్వోష్ఠేఽనుగ్రహీశ ఔ ॥21॥

అం క్రూరో ఘటకాయాం స్యాదః మహాసేనజిహ్వయా ।
క క్రోధీశో దక్షస్కంధే ఖశ్చండీశశ్చ బాహుషు ॥22॥

పంచాంతకః కర్పూరే గో (గ) ఘ శిఖీ దక్షకంకణే ।
జ ఏకపాదశ్చాంగుల్యో వామస్కంధే చ కూర్మకః ॥23॥

'ఎ' సహిత కటీశుని క్రింది దంతపంక్తియందు, 'ఐ' సహిత భూతీశులను పై దంతపంక్తియందు, 'ఓ' సహిత సద్యోజాతులను క్రింది ఓష్ఠము నందు, 'ఔ' సహిత అనుగ్రహీశులను పై ఓష్ఠమునందు, 'అం' సహిత క్రూరులను కంఠబిలమునందు, 'అః' సహిత మహాసేనలను జిహ్వా యందు, 'క' సహిత క్రోధీశులను దక్షిణ స్కంధమునందు, 'ఖ' సహిత చండీశులను బాహువులందును, 'గ' సహిత పంచాంతకులను మోచేతి యందు, 'ఘ' సహిత శిఖులను దక్షిణకంకణమునందు, 'జ' సహిత ఏకపాదులను వామాంగుళులయందు, 'చ' సహిత కూర్మకులను వామస్కందమునందు న్యాసం చేయాలి.

ఛ ఏకనేత్రో బాహౌ స్యాచ్చతుర్వక్త్రో జ కూర్పరే ।
ఝ రాజసః కంకణగో ఞ సర్వకామదోఽంగులీ ॥24॥

ట సోమేశో నితంబే స్యాద్దక్ష ఊరుర్ట (రౌ ఠ) లాంగలీ ।
డ దారుకో దక్షజానౌ జంఘా ఢోఽర్ధజలేశ్వర ॥25॥

ణ ఉమాకాంతకోఽంగులస్యస్త ఆషాఢీ నితంబకే ।
థ దండీ వామ ఊరౌ స్యాద్ద భిదో వామజాను ॥26॥

ధ మీనో వామజంఘాయాం న మేషశ్చారణాంగులీ ।
ప లోహితో దక్షకుక్షౌ ఫ శిఖీ వామకుక్షిగః ॥27॥

బ గలండః పృష్ఠవంశే భో (భ) నాభౌ చ ద్విరండకః ।
మ మహాకాలో హృదయే య వాణీశస్త్వవిస్మృతః ॥28॥

ర రక్తే స్యాద్భుజంగేశో ల పినాకీ చ మాంసకే ।
వ ఖడ్గీశః స్వాత్మని స్యాద్వకశ్చాస్థిని శః స్మృతః ॥29॥


ష శ్వేతశ్చైవ మజ్జాయాం స భృగుః శుక్రధాతుకే ।
ప్రాణే హ నకులీశః స్యాత్క్ష సంవర్తశ్చ కోషగః ।
రుద్రశక్తీః ప్రపూజ్య హ్రీం బీజేనాఖిలమాప్నుయాత్ ॥30॥

'ఛ' సహిత ఏకనేత్రులను బాహువులందు, 'జ' సహిత చతుర్ముఖులను మోచేతి యందు, 'ఝ' సహిత రాజసులను వామకంకణమునందు, 'ఞ' సహిత సర్వకామాదులను వామాంగుళులయందు, 'ట' సహిత సోమేశ్వరులను నితంబమునందు, 'ఠ' సహిత లాంగలులను కుడి తొడయందు, 'డ' సహిత దారుకులను ఎడమ మోకాలునందు, 'ఢ' సహిత అర్ధజలేశ్వరులను కుడి పిక్కయందు 'ణ' సహిత ఉమాకాంతులను దక్షిణ పాదాంగుళు ల యందు, 'త' సహిత ఆషాఢులను నితంబము నందు, 'థ' సహిత దండులను ఎడమ తొడ యందు, 'ద' సహిత భిదులను ఎడమ మోకాలియందు, 'ధ' సహిత మీనములను ఎడమ పిక్కలయందు, 'న' సహిత మేషములను

వామ పాదాంగుళులయందు, 'ప' సహిత లోహితులను దక్షిణకుక్షియందు, 'ఫ'సహిత శిఖులను వామకుక్షి యందు, 'బ'సహిత గలండులను పృష్ఠ వంశమునందు, 'భ'సహిత ద్విరండకులను నాభియందు, 'మ' సహిత మహాకాలులను హృదయమునందు, 'య'సహిత వాణీశులను త్వక్కునందు, 'ర'సహిత భుజంగేశులను రక్తమునందు, 'ల'సహిత పినాకులను మాంసమునందు,'వ'సహిత ఖడ్గీశులను శరీరమునందు, 'శ'సహిత బకులను ఎముకలందు, 'ష'సహిత శ్వేతులను మజ్జయందు 'స'సహిత భృగువును శుక్రధాతువునందు, 'హ'సహిత నకులీశులను ప్రాణమునందు, 'క్ష'సహిత సంవర్తకులను పంచకోశములందును న్యాసము చేయవలెను. 'హ్రీం' బీజముతో రుద్రశక్తులను పూజించినవాడు సకల మనోరథములను పొందును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మాలినీమంత్రాదిన్యాసవిధికథనం నామ పంచచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥145॥

అగ్నిమహాపురాణంలో మాలినీమంత్రాదిన్యాసవిధి కథనం అనే
నూట నలుబది అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్చత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలభై ఆరవ అధ్యాయం

అష్టాష్టకదేవీకథనమ్ - అష్టాష్టకదేవీకథనం

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

త్రిఖండీం సంప్రవక్ష్యామి బ్రహ్మవిష్ణుమహేశ్వరీమ్ ॥1॥

"ఓం నమో భగవతే రుద్రాయ నమః । నమశ్చాముండే నమశ్చాకాశమాతౄణాం। సర్వకామార్థసాధనీనామ జరామరీణాం సర్వత్రాప్రతిహతగతీనాం, స్వరూపపరివర్తనీనాం సర్వసత్త్వవశీకరణోత్సాదనోన్మూలనసమస్తకర్మ ప్రవృత్తానాం సర్వమాతృగుహ్యం హృదయం పరమసిద్ధం పరకర్మచ్ఛేదనం పరమసిద్ధికరం మాతౄణాం వచనం శుభమ్"॥2॥

బ్రహ్మఖండపదే రుద్రైరేకవింశదధికం శతమ్ ॥3॥

ఇపుడు బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులకు సంబంధించిన త్రిఖండిని గురించి చెబుతాను - "ఓం నమో భగవతే రుద్రాయ నమః । నమశ్చాముండే నమశ్చాకాశమాతౄణాం సర్వకామార్థసాధనీనాం అజరామరీణాం సర్వత్రాప్రతిహతగతీనాం, స్వరూపపరివర్తనీనాం, సర్వసత్త్వ వశీకరణోత్సాదనోన్మూలనసమస్తకర్మప్రవృత్తానాం సర్వమాతృగుహ్యం హృదయం పరమసిద్ధం పరకర్మచ్ఛేదనం పరమసిద్ధికరం మాతౄణాం వచనం శుభమ్" అను బ్రహ్మఖండపదమునందు రుద్రమంత్రమునకు సంబంధించిన నూట ఇరువది యొక్క అక్షరములున్నవి.

తద్యథా - ఓం నమశ్చాముండే బ్రహ్మాణి, అఘోరేఽమోఘే వరదే విచ్చే స్వాహా ।
ఓం నమశ్చాముండే చండి, అఘోరేఽమోఘే వరదే విచ్చే స్వాహా ।
ఓం నమశ్చాముండ ఈశాని అఘోరేఽమోఘే వరదే విచ్చే స్వాహా॥4॥

యథాక్షరపదానాం హి విష్ణుఖండం ద్వితీయకమ్ ॥5॥

"ఓం నమశ్చాముండే బ్రహ్మాణి, అఘోరేఽమోఘే వరదే విచ్చే స్వాహా । ఓం నమశ్చాముండే చండి, అఘోరేఽమోఘే వరదే విచ్చే స్వాహా । ఓం నమశ్చాముండే ఈశాని అఘోరేఽమోఘే వరదే విచ్చే స్వాహా॥" అను యథోచితాక్షరములు గల రెండవ మంత్రఖండము విష్ణుఖండపదము.

ఓం నమశ్చాముండ ఊర్ధ్వకేశి జ్వలితశిఖరే విద్యుజ్జిహ్వే తారకాక్షి పింగలభ్రువే వికృతదంష్ట్రే క్రుద్ధే। ఓం మాంసశోణితసురాసవప్రియే హస హస। ఓం నృత్య నృత్య। ఓం విజృంభయ విజృంభయ। ఓం మాయాత్రైలోక్య రూపసహస్రపరివర్తినీనాం ఓం బంధ బంధ। ఓం కుట్ట కుట్ట చిరి చిరి హిరి హిరి భిరి భిరి త్రాసిని త్రాసిని భ్రామణి భ్రామణి। ఓం ద్రావణి ద్రావణి క్షోభణి క్షోభణి మారణి మారణి సంజీవని సంజీవని హేరి హేరి గేరి గేరి ఘేరి ఘేరి ఓం సురి సురి, ఓం నమో మాతృగణాయ నమో నమో విచ్చే ॥6॥

ఏకత్రింశత్పదం శంభోః శతమంత్రైకసప్తతిః ।
హేం ఘౌం పంచప్రణవాద్యంతాం త్రిఖండీం చ జపేద్యజేత్ ॥7॥

'ఓం నమశ్చాముండ ఊర్ధ్వకేశి జ్వలితశిఖరే విద్యుజ్జిహ్వే తారకాక్షి పింగలభ్రువే వికృతదంష్ట్రే క్రుద్ధే। ఓం మాంసశోణితసురాసవప్రియే హస హస। ఓం నృత్య నృత్య। ఓం విజృంభయ విజృంభయ। ఓం మాయాత్రైలోక్య రూపసహస్రపరివర్తినీనాం ఓం బంధ బంధ। ఓం కుట్ట కుట్ట చిరి చిరి హిరి హిరి భిరి భిరి త్రాసిని త్రాసిని భ్రామణి భ్రామణి। ఓం ద్రావణి ద్రావణి క్షోభణి క్షోభణి మారణి మారణి సంజీవని సంజీవని హేరి హేరి గౌరి గౌరి ఘౌరి ఘౌరి ఓం సురి సురి। ఓం నమో మాతృగణాయ నమో నమో విచ్చే" అనునది మహేశ్వరఖండము. ఇందులో ముప్పది యొక్క పదములున్నవి. దీనిలో నూట డెబ్బది యొకటి అక్షరములున్నవి. ఈ మూడు ఖండములకు 'త్రిఖండి' అని పేరు. ఈ త్రిఖండీమంత్రమునకు ఆద్యంతములందు 'హేం ఘౌం' లను పంచమంత్రములను చేర్చి జప పూజాదులు చేయాలి.

హేం ఘౌం శ్రీకుబ్జికాహృదయం పదసంధౌ తు యోజయేత్।
అకులాది త్రిమధ్యస్థం కులాదేశ్చ త్రిమధ్యగమ్ ॥8॥

మధ్యమాది త్రిమధ్యస్థం పిండం పాదే త్రిమధ్యగమ్।
త్రయార్ధమాత్రాసంయుక్తం ప్రణవాద్యం శిఖాశివామ్ ॥9॥

ఓం క్షౌం శిఖాభైరవాయ నమః (స్థాం స్థీం స్థేం సబీజత్ర్యక్షరః) ॥10॥

'హేం ఘౌం శ్రీ కుబ్జికాయై నమః' అను మంత్రమును త్రిఖండీపదముల సంధులయందు చేర్చాలి. అకులాది త్రిమధ్యగ, కులాది త్రిమధ్యగ, మధ్యమాది త్రిమధ్యగ, పాదత్రిమధ్యగలు అనునవి నాలుగు విధములగు మంత్రపిండములు. మూడున్నరమాత్రలు గల ప్రణవమును మొదట చేర్చి, వీటి జపమును, పూజను చేయాలి. తరువాత 'ఓం క్షౌం శిఖాభైరవాయ నమః' అను భైరవశిఖామంత్రజపము, పూజ చేయవలెను. స్థాం స్థీం స్థేం ఇవి మూడు సబీజత్ర్యక్షరములు.

హ్రాం హ్రీం హ్రైం నిర్బీజం త్ర్యర్ణం ద్వాత్రింశద్వర్ణకం పరమ్।
క్షాదయశ్చ కకారాంతా అకులా చ కులక్రమాత్ ॥11॥

హ్రాం హ్రీం హ్రైం ఇవి మూడు నిర్బీజత్ర్యక్షరములు. విలోమక్రమమున – క్ష మొదలు క వరకు నున్న ముప్పది రెండు అక్షరముల వర్ణమాలకు 'అకులా' అని పేరు. దీనికే అనులోమక్రమమున 'సకులా' అని పేరు.

శశినీ భానునీ చైవ పావనీ శివ ఇత్యతః।
గాంధారీ ణశ్చ పిండాక్షీ చపలా గజజిహ్వికా ॥12॥

మ మృషా భయసారా స్యాన్మధ్యమా ఫో౦జరాయ చ।
(కుమారీ కాలరాత్రీ న సంకటా ద ధ కాలికా ॥13॥

ఫ శివా భవఘోరా ణ ట బీభత్సా త విద్యుతా।
ఉ విశ్వంభరా శంసిన్యా ఢ జ్వాలామాలయా తథా) ॥14॥

కరాలీ దుర్జయా రంగీ వామా జ్యేష్ఠా చ రౌద్ర్యపి।
ఖ కాలీ క కులాలంబీ అనులోమా ద పిండినీ ॥15॥

ఆ వేదినీ ఇరూపీ వై శాంతిమూర్తిః కలాకులా ।
ఋూ ఖడ్గినీ ఉ వనితా లు కులా లూ తథా యది ॥16॥

సుభగా(గే) వేదనాదిన్యా కరాలీ అం చ మధ్యమా ।
అః అపతేరయాః పీఠే పూజ్యాశ్చ శక్తయః క్రమాత్ ॥17॥

శశినీ - భావనీ - పావనీ - శివ - గాంధారీ - 'ఞ' పిండాక్షీ - 'వ' అజరా, 'య' కుమారీ, 'న' కాలరాత్రీ, 'ద' సంకటా, 'ధ' గజ జిహ్వికా - 'మ' మృషా - భయ సారా - మధ్యమా - 'ఫొ' అజరాయ - కుమారీ - కాలరాత్రీ - 'న' సంకటా, 'ద,ధ' కాలికా - 'ఫ' శివా - 'ఞ' భవఘోరా - 'ట' బీభత్సా - 'త' విద్యుతా - 'ఉ' విశ్వంభరా - శంసినీ - 'ధ' జ్వాలామాలా - కరాలీ - దుర్జయా - రంగీ - వామా - జ్యేష్ఠా - రౌద్రీ - 'ఖ' కాలీ - 'క' కులాలంబీ - అనులోమా - 'ద' పిండినీ - 'ఆ' వేదినీ - 'ఇ' రూపీ - 'వై' శాంతిమూర్తి - కలాకులా - 'ఋూ' ఖడ్గినీ - 'ఉ' వనితా - 'లు' కులా 'లూ ' సుభగా - వేదనాదినీ - కరాలీ - 'అం' మధ్యమా, 'అః' అపేతరయా అను శక్తులను యోగపీఠముపై క్రమంగా పూజించాలి.

స్ఖాం, స్ఖీం, స్ఖాం మహాభైరవాయ నమః ॥18॥

'స్ఖాం, స్ఖీం, స్ఖాం మహాభైరవాయ నమః' అనునది మహాభైరవపూజామంత్రము.

అక్షోద్యా హ్యక్షకర్ణీ చ రాక్షసీ క్షపణక్షయా ।
పింగాక్షీ చాక్షయా క్షేమా బ్రహ్మాణ్యష్టకసంస్థితాః ॥19॥

బ్రహ్మాణి అష్టకదలమున అక్షోద్యా - అక్షకర్ణీ, రాక్షసీ, క్షపణ, క్షయా, పింగాక్షీ, అక్షయా, క్షేమా అను శక్తులుండును.

ఇలా లీలావతీ నీలా లంకా లంకేశ్వరీ తథా ।
లాలసా విమలా మాలా మాహేశ్వర్యష్టకే స్థితాః ॥20॥

ఇలా - లీలావతీ - నీలా - లంకా - లంకేశ్వరీ - లాలసా, విమలా - మాలా వీరు మాహేశ్వరీ అష్టకమున నుందురు.

హుతాశనా విశాలాక్షీ హూంకారీ వడవాముఖీ ।
హాహారవా తథా క్రూరా క్రోధా బాలా ఖరాననా ।
కౌమార్యా దేహసంభూతాః పూజితాః సర్వసిద్ధిదాః ॥21॥

హుతాశనా - విశాలాక్షీ - హూంకారీ - వడవాముఖీ - హాహారవా - క్రూరా - క్రోధా - ఖరాననా అనువారు కౌమారీశరీరమునుండి ప్రకటమైనవారు. వీరిని పూజించినచో సకల సిద్ధులను అనుగ్రహింతురు.

సర్వజ్ఞా తరలా తారా ఋగ్వేదా చ హయాననా ॥22॥

సారాసారస్వయంగ్రాహా శాశ్వతీ వైష్ణవీకులే ।

సర్వజ్ఞా - తరలా - తారా - ఋగ్వేదా - హయాననా - సారాసారా - స్వయంగ్రాహా - శాశ్వతీ అను ఎనిమిది మంది శక్తులు వైష్ణవీకులమున ప్రకటమైనవారు.

తాలుజిహ్వా చ రక్తాక్షీ విద్యుజ్జిహ్వా కరంకిణీ ॥23॥

మేఘనాదా ప్రచండోగ్రా కాలకర్ణీ కలిప్రియా ।
వారాహీ కులసంభూతాః పూజనీయా జయార్థినా ॥24॥

తాలుజిహ్వా - రక్తాక్షీ - విద్యుజ్జిహ్వా - కరంకిణీ - మేఘనాదా - ప్రచండోగ్రా - కాలకర్ణీ - కలిప్రియా అనువారు వారాహీకులమునందుత్పన్నమైనవారు. విజయము కోరువారు ఈ శక్తులను పూజించాలి.

చంపా చంపావతీ చైవ ప్రచంపా జ్వలితాననా ।
పిశాచీ పిచువక్త్రా చ లోలుపా ఐంద్రీసంభవాః ॥25॥

చంపా - చంపావతీ - ప్రచంపా - జ్వలితాననా - పిశాచీ - పిచువక్త్రా - లోలుపా అనువారు ఇంద్రాణీ శక్తికులమునందుత్పన్నమయినవారు.

పావనీ యాచనీ చైవ వామనీ దమనీ తథా ।
బిందువేలా బృహత్కుక్షీ విద్యుతా విశ్వరూపిణీ ॥26॥

చాముండాకులసంభూతా మండలే పూజితా జయే ।

పావనీ - యాచనీ - వామనీ - దమనీ - బిందువేలా - బృహత్కుక్షీ - విద్యుతా - విశ్వరూపిణులు చాముండాకులోత్పన్నులు. వీరిని మండలమున పూజించినచో విజయమును కలుగచేయుదురు.

యమజిహ్వా జయంతీ చ దుర్జయా చ యమాంతికా ॥27॥
బిడాలీ రేవతీ చైవ జయా చ విజయా తథా ।
మహాలక్ష్మీ కులే జాతా అష్టాష్టకముదాహృతమ్ ॥28॥

యమజిహ్వా - జయంతీ - దుర్జయా - యమాంతికా - బిడాలీ - రేవతీ - జయా - విజయా వీరు మహాలక్ష్మీకులమునందు ఉత్పన్నమయినవారు. ఈ విధంగా ఎనిమిది అష్టకములు వర్ణించబడినవి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అష్టాష్టకదేవీకథనం నామ షట్చత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥146॥

అగ్నిమహాపురాణంలో అష్టాష్టకదేవీ కథనం అనే నూట నలుబది ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తచత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలబై యేడవ అధ్యాయం

త్వరితాపూజా - త్వరితపూజ

ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పసాగాడు.

ఓం గుహ్యకుబ్జికే హుం ఫట్‌ మమ సర్వోపద్రవాని యంత్ర మంత్ర తంత్ర చూర్ణప్రయోగాదికం యేన కృతం కారితం కురుతే కరిష్యతి కారయిష్యతి తాన్ సర్వాన్ హన హన దంష్ట్రాకరాలిని హ్రైం హ్రీం హ్రూం గుహ్యకుబ్జికాయై స్వాహా హ్రౌం ఓం ఖే వోం గుహ్యకుబ్జికాయై నమః ॥1॥

"ఓం గుహ్యకుబ్జికే హుం ఫట్, మమ సర్వోపద్రవాని యంత్ర మంత్రతంత్రచూర్ణప్రయోగాదికం యేన కృతం కారితం కురుతే కరిష్యతి కారయిష్యతి తాన్ సర్వాన్ హన హన దంష్ట్రాకరాలిని హ్రైం హ్రీం హ్రూం గుహ్యకుబ్జికాయై స్వాహా హ్రౌం, ఓం ఖే వోం గుహ్యకుబ్జికాయై నమః" ఈ గుహ్యకుబ్జికామంత్రముతో గుహ్యకుబ్జికా దేవి యొక్క జపములు, పూజలు చేయాలి.

హ్రీం సర్వజనక్షోభణీ జనానుకర్షిణీ తతః (నమః)।
ఓం ఖేం ఖ్యాం సర్వజనవశంకరీ తథా స్యాత్ జనమోహినీ ॥2॥

ఓం ఖ్యౌం సర్వజనస్తంభనీ ఐం ఖం ఖాం క్షోభణీ తథా।
ఐం త్రితత్త్వం బీజం శ్రేష్ఠం కులే పంచాక్షరో తథా ॥3॥

ఫం శ్రీం క్షీం శ్రీం హ్వాం క్షేం వచ్ఛే క్షే క్షే హ్రూం ఫట్ హ్రీం నమః।
ఓం హ్రాం క్షే వచ్ఛే క్షే క్షో హ్రీం ఫట్ ॥4॥

"హ్రీం సర్వజనక్షోబిణీ జనానుకర్షిణీ నమః, ఓం ఖేం ఖ్యాం సర్వజనవశంకరీ జనమోహినీ, ఓం ఖ్యౌం సర్వజనస్తంభనీ ఐం ఖం ఖాం క్షోభణీ, ఐం త్రితత్త్వం బీజం శ్రేష్ఠం కులే పంచాక్షరః" ఫం శ్రీం క్షీం శ్రీం హ్వాం క్షేం వచ్ఛే క్షే క్షో హ్రూం ఫట్ హ్రీం నమః। ఓం హ్రాం క్షే వచ్ఛే క్షే క్షో హ్రీం ఫట్".

నవేఽయం త్వరితా (ప్రోక్తా) పునర్జ్ఞేయాఽర్చితా జయే।
హ్రౌం సింహాయేత్యాసనం స్యాద్ధ్రీం క్షే హృదయమీరితమ్ ॥5॥

వచ్ఛేఽథ శిరసే స్వాహా త్వరితాయాః శివః స్మృతః।
క్షేం హ్వాం శిఖాయై వౌషట్ స్యాద్భవేత్ క్షేం కవచాయ హుమ్ ॥6॥

హ్రూం నేత్రత్రయాయ వౌషట్ హ్రీమంతం చ ఫడంతకమ్।

ఇది నవత్వరితామంత్రము. దీనిని మాటి మాటికి జపించిన విజయము నిచ్చును. 'హ్రౌం సింహాయ నమః' అను మంత్రముతో ఆసనపూజ చేసి దేవికి సింహాసనము సమర్పించాలి. 'హ్రీం క్షే హృదయాయ నమః' అను మంత్రముతో హృదయమును, 'వచ్ఛే శిరసే స్వాహా' అను మంత్రముతో శిరసును స్పృశించవలెను. ఇట్లు

త్వరితా మంత్రశిరోన్యాసము చెప్పబడినది. క్షేం హ్రీం శిఖాయై వౌషట్' అని శిఖను, 'క్షేం కవచాయ హుం' అని భుజమును, 'హ్రూం నేత్రత్రయాయ వౌషట్' అని నేత్రద్వయమును, 'ఓం హ్రీం అస్త్రాయ ఫట్' అని లలాటమధ్యభాగమును స్పృశించి చప్పట్లు కొట్టాలి.

హ్రీంకారీం ఖేచరీ చండా ఛేదనీ క్షోభణీ క్రియా ॥7॥
క్షేమకారీ చ హ్వీంకారీ ఫట్కారీ నవ శక్తయః ।
అథ దూతీః ప్రవక్ష్యామి పూజ్యా ఇంద్రాదిగాశ్చతాః ॥8॥

హ్రీంకారీ – ఖేచరీ – చండా – ఛేదినీ – క్షోభణీ – క్రియా – హేమకారీ – హూంకారీ, ఫట్కారీ – వీరు నవ శక్తులు. ఇపుడు వీరి దూతికలను గూర్చి చెప్పెదను. వీరిని పూర్వాది దిక్కులందు పూజించాలి.

హ్వీం నలే బహుతుండే చఖగే హ్వీం ఖేచరే జ్వాలిని జ్వల ఖ ఖే ఛ ఛ్ఛే శవవిభీషణే చ ఛ్ఛే చండే ఛేదని ఖరాలి ఖ ఖే ఛే ఖే ఖరహాంగీ హ్వీం క్షే వక్షే కపిలే హ క్షే హ్రూం క్రూం తేజీవతి రౌద్రి మాతః హ్వీం ఫే వే ఫేఫే వక్త్రే వరీ ఫే పుటి పుటి ఘోరే హ్రూం ఫట్ బ్రహ్మవేతాలి మధ్యే ॥9॥

"హ్వీం నలే బహుతుండే చఖగే హ్వీం ఖేచరే జ్వాలిని జ్వల ఖ ఖే చ ఛే శవవిభీషణే చ ఛ్ఛే చండే ఛేదిని ఖరాలి ఖ ఖే ఛే ఖే ఖరహాంగీ హ్వీం క్షే వక్షే కపిలే హ క్షే హ్రూం క్రూం తేజీవతి రౌద్రిమాతః హ్వీం ఫే వే ఫేఫే వక్త్రే వరీ ఫే పుటి పుటి ఘోరే హ్రూం ఫట్ బ్రహ్మ వేతాలి మధ్యే" అది త్వరితాదేవి దూతీమంత్రము.

గుప్తాంగాని చ తత్త్వాని త్వరితాయాః పునర్వదే ।
హ్వాం హః హృదయే ప్రోక్తం హ్రూం హెూంశ్చ శిరః స్మృతమ్ ॥10॥

ఫాం జ్వల జ్వలేతి చ శిఖా వర్మ ఇలే హ్రం హుమ్ ।
క్రోం క్షూం శ్రీం నేత్రమిత్యుక్తం క్షౌమాస్త్రం వై తతశ్చ ఫట్ ।
హుం ఖే వచ్ఛే క్షేః, హ్వీం క్షేం హుం ఫట్ వా ॥11॥

హుం శిరశ్చైవ మధ్యే స్యాత్పూర్వాదౌ ఖే సదా శివే ।
వ ఈశశ్ఛే మనోన్మానీ మక్షే తార్క్ష్యే హ్రౌం చ మాధవః ।
క్షేం బ్రహ్మే హుం తథాఽఽదిత్యో దారుణం ఫట్ స్మృతాః సదా ॥13॥

తరువాత త్వరితా గుహ్యాంగములను తత్త్వములను గురించి చెబుతాను – "హ్వాం హ్రూం హః హృదయాయ నమః' అని హృదయమునందు, 'హ్రీం హ్రం శిరసే స్వాహా' అని శిరస్సునందు, 'ఫాం జ్వల జ్వల శిఖాయై వషట్' అని శిఖయందు, 'ఇలే హ్వం హుస్త్రం హమ్' అని రెండు భుజములందు, 'క్రోం క్షూం శ్రీం నేత్రత్రయాయ ఔషట్' అని నేత్ర లలాటమధ్యములందును న్యాసము చేసి, 'క్షాం అస్త్రాయ ఫట్' అని చప్పట్లు కొట్టాలి. మధ్య భాగమున 'హ్రం స్వాహా' అని వ్రాసి, పూర్వాది దిక్కులందు 'ఖే సదాశివే, వ ఈశః, ఛే మనోన్మనీ, మక్షే తార్క్ష్యః హ్రీం మాధవః క్షేం బ్రహ్మే హూం ఆదిత్యః దారుణం ఫట్' అని వ్రాసి పూజ చేయాలి. ఈ విధంగా ఎనిమిది దిక్కులందు పూజింపదగిన దేవతలను గూర్చి చెప్పబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే త్వరితాపూజాదివిధికథనం నామ సప్తచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥147॥

అగ్నిమహాపురాణంలో త్వరితపూజావిధికథనం అనే నూట నలభై యేడవ అధ్యాయం సమాప్తం.

అష్టచత్వారింశదధికశతతమోఽధ్యాయః – నూట నలభై యేనిమిదవ అధ్యాయం

సంగ్రామవిజయపూజా – సంగ్రామవిజయపూజ

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

ఓం డే ఖ ఖ్యాం సూర్యాయ సంగ్రామవిజయాయ నమః ।
హ్రాం హ్రీం హ్రూం హ్వేం హ్వీం హ్వః ॥1॥

షడంగాని తు సూర్యస్య సంగ్రామే జయదస్య హి ॥2॥

"ఓం డే ఖ ఖ్యాం సూర్యాయ సంగ్రామవిజయాయ నమః" అనునది సంగ్రామవిజయమంత్రము. 'హ్రాం హ్రీం హ్రూం హ్వేం హ్వీం హ్వః' అనునవి సంగ్రామము నందు విజయమునిచ్చు సూర్యునికి సంబంధించిన ఆరు అంగములు.

ఓం హం ఖం ఖశౌల్కాయ స్వాహా ।(స్ఫూం హ్రూం హుం క్రూమ్, ఓం హ్రౌం క్రేమ్ ॥3॥

'ఓం హం ఖం ఖశౌల్కాయ స్వాహా' ఇది పూజామంత్రము. 'స్ఫూం హ్రూం హుం క్రూం ఓం హ్రౌం క్రేమ్' ఇవి అంగన్యాస బీజమంత్రములు.

ప్రభూతం విమలం సారమారాధ్యం పరమం సుఖమ్) ।
ధర్మం జ్ఞానం చ వైరాగ్యమైశ్వర్యాద్యష్టకం యజేత్ ॥4॥

పీఠస్థానమున ప్రభూత – విమల – సార – ఆరాధ్య – పరమసుఖులను పూజించవలెను. పాద పీఠములందు, మధ్యనున్న నాలుగు దిక్కులందు వరుసగా ధర్మ – జ్ఞాన – వైరాగ్య – ఐశ్వర్య – అధర్మ – అజ్ఞాన – అవైరాగ్య – అనైశ్వర్యములను పూజించాలి.

అనంతాసనం సింహాసనం పద్మాసనమతః పరమ్ ।
కర్ణికా కేసరాణ్యేవ సూర్యసోమాగ్నిమండలమ్ ॥5॥

దీప్తా సూక్ష్మా జయా భద్రా విభూతిర్విమలా తథా ।
అమోఘా విద్యుతా పూజ్యా నవమీ సర్వతోముఖీ ॥6॥

తరువాత అనంతాసన – సింహాసన – పద్మాసనములను పూజించి, కమలకర్ణికను, కేసరములను, అచ్చోటనే సూర్యమండల – సోమమండల – వహ్నిమండలములను అర్చించి, దీప్త – సూక్ష్మ – జయ – భద్ర – విభూతి – విమల – అమోఘ – విద్యుత – సర్వతోముఖీ అను నవశక్తులను పూజించాలి.

సత్త్వం రజస్తమశ్చైవం ప్రకృతిం పురుషం తథా ।
అత్మానం చాంతరాత్మానం పరమాత్మానమర్చయేత్ ॥7॥

తరువాత సత్త్వ – రజస్ – తమస్సులను – ప్రకృతి – పురుషులను, ఆత్మను – అంతరాత్మ – పరమాత్మలను పూజించాలి.

సర్వే బిందు సమాయుక్తా మాయానిలసమన్వితాః ।
ఉషా ప్రభా చ సంధ్యా చ సాయా మాయా బలాన్వితా ॥8॥

బిందువిష్ణుసమాయుక్తా ద్వారపాలాస్తథాఽ ఽ ష్టకమ్ ।
సూర్యం చండం ప్రచండం చ పూజయేద్గంధకాదిభిః ।
పూజయా జపహోమాద్యైర్యుద్ధాదౌ విజయో భవేత్ ॥9॥

ఆద్యక్షరమును అనుస్వారయుక్తము చేసి, అంతమున 'నమః' చేర్చి చతుర్థ్యంతము చేసిన పూజా మంత్రములగును. (ఉదాహరణకు 'సం సత్త్వాయ నమః'). ఉష – ప్రభ – సంధ్య – సాయా – మాయా – బల – బిందు, విష్ణువు అను ఎనిమిది మంది ద్వారపాలులను పూజించి, గంధాదులతో సూర్య – చండ – ప్రచండులను పూజించవలెను. ఈ విధముగ పూజ – జప – హోమాదులను చేయుటచేత యుద్ధాదులందు విజయము చేకూరును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సంగ్రామవిజయపూజాకథనం నామ
అష్టచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥148॥

అగ్నిమహాపురాణంలో సంగ్రామవిజయపూజాకథనం అనే
నూట నలబై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనపంచాశదధికశతతమోఽధ్యాయః – నూట నలబై తొమ్మిదవ అధ్యాయం
లక్షకోటిహోమః – లక్షకోటిహోమం

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పసాగాడు.

హోమాద్రణాదౌ విజయో రాజ్యాప్తిర్విఘ్ననాశనమ్ ।
కృచ్ఛ్రేణ శుద్ధిముత్పాద్య ప్రాణాయామశతేన చ ॥1॥

అంతర్జలే చ గాయత్రీం జప్త్వా షోడశధాఽఽచరేత్ ।
ప్రాణాయామాంశ్చ పూర్వాహ్ణే జుహుయాత్పావకే హవిః ॥2॥

హోమము చేయుటవలన రణమునందు విజయము కలుగును. విఘ్నము నశించును. రాజ్యలాభము కలుగును. ముందుగా కృచ్ఛ్రవ్రతము చేసి దేహమును శుద్ధము చేసుకోవాలి. వంద ప్రాణాయామములతో శరీరమును శుద్ధము చేసుకొని, నీటి యందు నిలిచి గాయత్రీమంత్రజపమును చేసి పదునారు ప్రాణాయామములు చేయాలి. పూర్వాహ్ణము నందు అగ్నిలో ఆహుతులు సమర్పించాలి.

భైక్ష్యయావకభక్షీ చ ఫలమూలాశనోఽపి వా ।
క్షీరశ(స)క్తుఘృతాహార ఏకమాహారమాశ్రయేత్ ॥3॥

భిక్షాప్రాప్తమగు యవనిర్మిత భోజ్యపదార్థములను, ఫలమూలములను, క్షీరమును, పేలాల పిండిని, ఘృతమును యజ్ఞకాలమున ఆహారముగా తీసుకోవాలి.

యావత్సమాప్తిర్భవతి లక్షహోమస్య పార్వతి ।
దక్షిణా లక్షహోమాంతే గావో వస్త్రాణి కాంచనమ్ ॥4॥

పార్వతీ! లక్ష హోమములు పూర్తియగువరకు ఒక పర్యాయమే భోజనం చేయాలి. లక్ష హోమములు పూర్ణాహుతి చేసిన తరువాత గోవులను, వస్త్రములను, సువర్ణమును దక్షిణగా ఇవ్వాలి.

సర్వోత్పాతసముత్పత్తౌ పంచభిర్దశభిర్ద్విజైః ।
నాస్తి లోకే స ఉత్పాతో యో హ్యనేన న శామ్యతి ॥5॥

ఏ విధమయిన ఉత్పాతములు కనబడినను ఐదుగురు లేదా పదిమంది ఋత్విక్కులతో పైన చెప్పిన యజ్ఞము చేయించాలి. ఈ లోకమున యజ్ఞముతో శాంతించని ఉత్పాతమేదియు లేదు.

మంగల్యం పరమం నాస్తి యదస్మాదతిరిచ్యతే ।
కోటిహోమం తు యో రాజా కారయేత్పూర్వవద్ద్విజైః ॥6॥

న తస్య శత్రవః సంఖ్యే జాతు తిష్ఠంతి కర్హిచిత్ ।
అతివృష్టిరనావృష్టిర్మూషకాః శలభాః శుకాః ॥7॥

రాక్షసాద్యాశ్చ శామ్యంతి సర్వే చ రిపవో రణే ।

దీనిని మించిన మంగళకరమైన యజ్ఞము మరియొకటి లేదు. పూర్వోక్తవిధిననుసరించి ఋత్విక్కులచే ఈ యజ్ఞమును చేయించిన రాజును రణరంగమున ఎదిరించు శత్రువులుండజాలరు. అతివృష్టి-అనావృష్టి-ఎలుకలబాధ-మిడతలబాధ-చిలుకలబాధ, భూతరాక్షసాదులవలన కలుగు బాధలు తొలగును. యుద్ధము నందు శత్రువులు నశింతురు.

కోటిహోమే తు వరయేద్బ్రాహ్మణాన్ వింశతిస్తథా ॥8॥

శతం చాథ సహస్రం వా యథేష్టాం భూతిమాప్నుయాత్ ।
కోటిహోమం తు యః కుర్యాద్ద్విజో భూపోఽథ వా చ విట్ ॥9॥

యదిచ్ఛేత్ప్రాప్నుయాత్తత్తత్సశరీరో దివం వ్రజేత్ ।

కోటి హోమముల కొరకు ఇరువది మందినిగాని, వంద మందినిగాని, వేయి మందినిగాని బ్రాహ్మణులను వరణము చేయాలి. దీనిచే యజమానునకు అభీష్టధనవైభవప్రాప్తి కలుగును. కోటి హోమాత్మకయజ్ఞము చేసిన బ్రాహ్మణుడు గాని, క్షత్రియుడు గాని, వైశ్యుడు గాని, కోరిన దానిని పొందగలడు. అతడు స్వర్గమును సశరీరుడుగా చేరును.

గాయత్ర్యా గ్రహమంత్రైర్వా కూష్మాండైర్జాతవేదసైః ॥10॥

ఐంద్రవారుణవాయవ్యయామ్యాగ్నేయైశ్చ వైష్ణవైః ।
శాక్తేయైః శాంభవైః సౌరైర్మంత్రైర్హోమార్చనాత్తతః ॥11॥

పూజహోమాదులు గాయత్రీమంత్ర-గ్రహమంత్ర-కూష్మాండమంత్ర-అగ్నిమంత్ర-ఐంద్ర మంత్ర-వారుణ -వాయవ్య-యామ్య-ఆగ్నేయ-వైష్ణవ-శాక్త-శైవ-సూర్య మంత్రములతో చేయు పద్ధతి వివరించబడినది.

అయుతేనాల్పసిద్ధిః స్యాల్లక్షహోమోఽఖిలార్తినుత్ ।
సర్వపీడాది (వి)నాశాయ కోటిహోమోఽఖిలార్థదః ॥12॥

అయుతహోమముచే అల్పమైన సిద్ధి కలుగును. లక్షహోమము సకల దుఃఖములను తొలగించును. కోటిహోమము సకల క్లేశములను నశింపచేయును. సకల సంపదలను సమకూర్చును.

యవవ్రీహితిలక్షీరఘృతకుశప్రసాతికాః ।
పంకజోశీరబిల్వామ్రదలా హోమే ప్రకీర్తితాః ॥13॥

యవ - ధాన్య - తిల - క్షీర - ఘృత - కుశ - ప్రసాతికా - కమల - ఉశీర - బిల్వ - ఆమ్ర దలములు హోమము నందుపయోగించుటకు ప్రశస్తములైనవి.

అష్టహస్తప్రమాణేన కోటిహోమేషు ఖాతకమ్ ।
తస్మాదర్ధప్రమాణేన లక్షహోమే విధీయతే ॥14॥
హోమోఽయుతేన లక్షేణ కోట్యాద్యాజ్యైః ప్రకీర్తితః ॥15॥

కోటి హోమమునకు ఎనిమిది హస్తముల లోతు గల అగ్నికుండమును, లక్ష హోమమునకు నాలుగు హస్తముల లోతు గల అగ్నికుండమును నిర్మించాలి. అయుత-లక్ష-కోటి హోమములందు ఆజ్యము ఉపయోగించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే లక్షకోటిహోమవిధికథనం నామ ఏకోనపంచాశదధికశతతమోఽధ్యాయః ॥149॥

అగ్నిమహాపురాణంలో లక్షకోటిహోమవిధికథనం అనే నూట నలభై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



పంచాశదధికశతతమోఽధ్యాయః - నూట యేబదవ అధ్యాయం

మన్వంతరాణి - మన్వంతరములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

మన్వంతరాణి వక్ష్యామి ఆద్యః స్వాయంభువో మనుః ।
ఆగ్నీధ్రాద్యాస్తస్య సుతా యమో నామ తదా సురాః ॥1॥

ఔర్వాద్యాశ్చ సప్తర్షయ ఇంద్రశ్చైవ శతక్రతుః ।
పారావతాః సతుషితా దేవాః స్వారోచిషేఽంతరే ॥2॥

విపశ్చిత్తత్ర దేవేంద్ర ఊర్జస్తస్మాదయో ద్విజాః ।
చైత్ర కింపురుషాః పుత్రాస్తృతీయశ్చోత్తమో మనుః ॥3॥

సుశాంతిరింద్రో దేవాశ్చ సుధామాద్యా వసిష్ఠజాః ।
సప్తర్షయోఽజాద్యాః పుత్రాశ్చతుర్థస్తామసో మనుః ॥4॥

స్వరూపాద్యాః సురగణాః శిఖరి(రీ)ంద్రః సురేశ్వరః ।
జ్యోతిర్హోమాదయో విప్రాః నవ ఖ్యాతిముఖాః సుతాః ॥5॥

ఇపుడు వివిధ మనువులను గురించి (మన్వంతరాలను) చెబుతాను. మొట్టమొదటి మనువు స్వాయంభవుడు. అగ్నీధ్రాదులు అతని కుమారులు. స్వాయంభువమన్వంతరమున యమాదులు దేవతలు, ఔర్వాదులు సప్తర్షులు, శతకృతువు అనువాడు ఇంద్రుడు. రెండవ మనువు స్వారోచిషుడు. అతని కాలమున పారావతులు, సుషితులు అనువారు దేవతలు. విపశ్చిత్ అనువాడు దేవేంద్రుడు. ఊర్జస్వంతాదులు సప్తర్షులు (ద్విజులు). చైత్ర కింపురుషాదులు అతని కుమారులు. మూడవ మనువు ఉత్తముడు. (అతని యుగమున) సుశాంతి అనువాడు ఇంద్రుడు. సుధామాదులు దేవతలు. వసిష్ఠమహర్షి కుమారులు సప్తర్షులు. అజాదులు అతని కుమారులు. నాలుగవ మనువు తామసుడు. అతని మన్వంతరమున స్వరూపాదులు దేవతలు. శిఖరి అనువాడు దేవేంద్రుడు. జ్యోతిర్హోమాదులు సప్తర్షులు. ఖ్యాతి మొదలగు తొమ్మిదిమంది అతని పుత్రులు.

రైవతే వితథశ్చేంద్రో అమితాభాస్తథా సురాః ।
హిరణ్యరోమాద్యా మునయో బలబంధాదయః సుతాః ॥6॥

అయిదవదయిన రైవత మన్వంతరమున వితథుడు ఇంద్రుడు, అమితాభాదులు దేవతలు. హిరణ్యరోమాదులు సప్తర్షులు. బలబంధాదులు అతని కుమారులు.

మనోజవశ్చాక్షుషేఽథ ఇంద్రః స్వాత్యాదయః సురాః ।
సుమేధాద్యాః మహర్షయః పురుప్రభృతయః సుతాః ॥7॥

ఆరవదయిన చాక్షుషమన్వంతరమున మనోజవుడు ఇంద్రుడు. స్వాత్యాదులు దేవతలు. సుమేధాదులు సప్తర్షులు. పురు మొదలగువారు అతని పుత్రులు.

వివస్వతః సుతో విప్రః శ్రాద్ధదేవో మనుస్తతః ।
ఆదిత్యవసురుద్రాద్యా దేవా ఇంద్రః పురందరః ॥8॥

తరువాతి (ఏడవ) మన్వంతరమున వివస్వతుని సుతుడైన శ్రాద్ధదేవుడు మనువు. ఆదిత్య, వసు, రుద్రాదులు దేవతలు. పురందరుడు ఇంద్రుడు.

వసిష్ఠః కాశ్యపో౽థాత్రిర్జమదగ్నిః సగౌతమః ।
విశ్వామిత్రభరద్వాజౌ మునయః సప్త సాంప్రతమ్ ॥9॥

వసిష్ఠ, కాశ్యప, అత్రి, జమదగ్ని, గౌతమ, విశ్వామిత్ర, భరధ్వాజులు సప్తర్షులు

ఇక్ష్వాకుప్రముఖాః పుత్రాః అంశేన హరిరభవత్ ।
స్వాయంభువే మానసో౽భూదజితస్తదనంతరే ॥10॥

సత్యో హరిర్దేవవరో వైకుంఠో వామనః క్రమాత్ ।

ఈ వైవస్వతమనువుకు ఇక్ష్వాకు మొదలగువారు పుత్రులు. (ఇది ఇపుడు జరుగుచున్న మన్వంతరము.) ఈ వంశముననే శ్రీహరి తన అంశతో అవతరించినాడు. (శ్రీమహావిష్ణువు) స్వాయంభువమన్వంతరమున 'మానసుడు' అను పేరుతోను, మిగిలిన ఆరు మన్వంతరములలో క్రమముగా అజిత, సత్య, హరి, దేవ, వర, వైకుంఠ, వామన రూపములలో అవతరించాడు.

ఛాయాజః సూర్యపుత్రస్తు భవితా చాష్టమో మనుః ॥11॥

పూర్వజస్య సవర్ణో౽సౌ సావర్ణిర్భవితా౽ష్టమః ।
సుతపాద్యా దేవగణా దీప్తిమద్ద్రౌణికాదయః ॥12॥

మునయో బలిరింద్రశ్చ విరజప్రముఖాః సుతాః ।

సూర్యునకు ఛాయాదేవి యందు జన్మించిన సావర్ణి అనువాడు ఎనిమిదవ మనువు కాగలడు. అతని శరీర వర్ణము తన సోదరుడైన శ్రాద్ధదేవుని వర్ణముతో సమానముగా వుండుటవలన అతడు 'సావర్ణి' అనబడినాడు. అతని మన్వంతరమున సుతపాదులు దేవతలు. దీప్తిమంతుడు, ద్రౌణుకాదులు సప్తర్షులు. బలిచక్రవర్తి ఇంద్రుడు. విరజాది ప్రముఖులు అతని కుమారులు.

నవమో దక్షసావర్ణిః పారాద్యాశ్చ తదా సురాః ॥13॥

ఇంద్రశ్చైవాద్భుతస్తేషాం సవనాద్యా ద్విజోత్తమాః ।
ఘృతకేత్వాదయః పుత్రా బ్రహ్మాసావర్ణిరిత్యతః ॥14॥

సుఖాదయో దేవగణాస్తేషాం శాంతిః శతక్రతుః ।
హవిష్యాద్యాశ్చ మునయః సుక్షేత్రాద్యాశ్చ తత్సుతాః ॥15॥

తొమ్మిదవ మనువు దక్షసావర్ణి. పారాదులు దేవతలు. అద్భుతుడు ఇంద్రుడు. సవనాదులు సప్తర్షులు. ఘృతకేత్వాదులు అతని కుమారులు. తరువాతి మనువు బ్రహ్మాసావర్ణి. సుఖాదులు దేవతలు. శాంతి ఇంద్రుడు. హవిష్యాదులు సప్తర్షులు. సుక్షేత్రాదులు అతని కుమారులు.

ధర్మసావర్ణికశ్చాథ విహంగాద్యాస్తదా సురాః ।
గణశ్చేంద్రో నిశ్చరాద్యా మునయః పుత్రకా మనోః ॥16॥

సర్వత్రగాద్యా రుద్రాఖ్యః సావర్ణిర్భవితా మనుః ।
ఋతధామా సురేంద్రశ్చ హరితాద్యాశ్చ దేవతాః ॥17॥

తపస్యాద్యాః సప్తర్షయః సుతా వై దేవవన్ముఖాః ।
మనుస్త్రయోదశో రౌచ్యః సూత్రామాణాదయః సురాః ॥18॥

ఇంద్రో దివస్పతిస్తేషాం దానవాదివిమర్దనః ।
నిర్మోహాద్యాః సప్తర్షయశ్చిత్రసేనాదయః సుతాః ॥19॥

ధర్మసావర్ణి పదనుకొండవ మన్వంతరమున మనువు. విహంగాదులు దేవతలు. గణుడు ఇంద్రుడు. నిశ్చరాదులు సప్తర్షులు. సర్వత్రగాదులు మనువు కుమారులు. రుద్రసావర్ణి పండ్రెండవ మనువు. ఋతధాముడు ఇంద్రుడు. హరితాదులు దేవతలు. తపస్యాదులు సప్తర్షులు. దేవవంతుడు మొదలగువారు మనువు కుమారులు. పదమూడవ మనువు రౌచ్యుడు. ఆ మన్వంతరమున సుత్రామాణాదులు దేవతలు. దివస్పతి ఇంద్రుడు. ఇతడే దానవాదులను సంహరించువాడు. నిర్మోహాదులు సప్తర్షులు. చిత్రసేనాదులు రౌచ్యమనువు పుత్రులు.

మనుశ్చతుర్దశో భౌత్యః శుచిరింద్రో భవిష్యతి ।
చాక్షుషాద్యాః సురగణాః అగ్నిబాహ్వాదయో ద్విజాః ॥20॥

చతుర్దశస్య భౌత్యస్య పుత్రా ఊరుముఖా మనోః ।
ప్రవర్తయంతి వేదాంశ్చ భువి సప్తర్షయో దివః ॥21॥

దేవా యజ్ఞభుజస్తే తు (స్తైస్తు) భూః (స్వ) పుత్రైః పరిపాల్యతే ।
బ్రహ్మణో దివసే బ్రహ్మన్మనవస్తు చతుర్దశ ॥22॥

పదునాల్గవ మనువు భౌత్యుడు. ఆ మన్వంతరమున శుచి ఇంద్రుడు. చాక్షుషాదులు దేవతలు. అగ్ని బాహ్వాదులు సప్తర్షులు. పదునాల్గవ మనువయిన భౌత్యునికి ఉరు మొదలయినవారు కుమారులు. సప్తర్షులు భూమండలమున వేదములను ప్రచారము చేయుదురు. దేవతలు స్వర్గమున యజ్ఞభుక్కులుగా నుందురు. మను పుత్రుల చేత ఈ భూమి పరిపాలించబడును. బ్రహ్మదేవుని ఒక్క దినకాలమున పదునాలుగు మంది మనువులు ఆవిర్భవింతురు. దేవతలు, ఇంద్రులు పదునాలుగుసార్లు పుట్టుదురు.

మన్వాద్యాశ్చ హరిర్వేదం ద్వాపరాంతే బిభేద సః ।
ఆద్యో వేదశ్చతుష్పాదః శతసాహస్రసమ్మితః ॥23॥

ఏకశ్చాసీద్యజుర్వేదస్తం చతుర్ధా వ్యకల్పయత్ ।
ఆధ్వర్యవం యజుర్భిస్తు ఋగ్భిర్హోత్రం తథా మునిః ॥24॥

ఔద్గాత్రం సామభిశ్చక్రే బ్రహ్మత్వం చాప్యథర్వభిః ।

శ్రీమహావిష్ణువు ద్వాపరయుగాంతమున (వేదవ్యాసరూపమున) అవతరించి వేదమును భాగములుగా విభజించును. మొదటివేదము నాలుగు పాదములు గలిగి, లక్షఋక్కులతో ఒకే సమూహముగా నుండెడిది. దానిని వేదవ్యాసుడు నాలుగు భాగములు విభజించెను. అధ్వర్యువు యజుర్వేదఋక్కుల చేతను, హెూత ఋగ్వేద ఋక్కల చేతను, ఉద్గాత సామవేదమంత్రముల చేతను బ్రహ్మ అథర్వమంత్రముల చేతను తమ తమ ఆర్త్విజ్యము నడుపవలెనని నిర్ణయించెను.

ప్రథమం వ్యాసశిష్యస్తు పైలో హ్యృగ్వేదపారగః ॥25॥

ఇంద్రః ప్రమతయే ప్రాదాద్వాష్కలాయ చ సంహితామ్ ।
బౌధ్యాదిభ్యో దదౌ సోఽపి చతుర్ధా నిజసంహితామ్ ॥26॥

వ్యాసుని మొదటి శిష్యుడయిన పైలుడు ఋగ్వేదపారంగతుడు. ఇంద్రుడు ప్రమతికి, భాష్కలునికి (రెండు) సంహితాభాగముల నిచ్చాడు. (భాష్కలుడు) తనకిచ్చిన సంహితాభాగమును నాలుగు భాగములుగా విభజించి, బౌద్ధాదులకు ఇచ్చాడు.

యజుర్వేదతరోః శాఖా సప్తవింశన్మహామతిః ।
వైశంపాయననామాఽసౌ వ్యాసశిష్యశ్చకార వై ॥27॥

వ్యాస శిష్యుడు మహామతి అయిన వైశంపాయనుడు యజుర్వేదవృక్షమును ఇరువది ఏడు శాఖలతో విస్తరింపచేసెను.

కాణ్వా వాజసనేయాద్యా యాజ్ఞవల్క్యాదిభిః స్మృతాః ।
సామవేదతరోః శాఖా వ్యాసశిష్యః స జైమినిః ॥28॥

యాజ్ఞవల్క్యాదులు కాణ్వ – వాజసనేయాది శాఖలను సంపాదనము చేశారు. వ్యాసశిష్యుడైన జైమిని సామవేద తరువుకు (కొన్ని) కొమ్మలను కలుగచేశాడు.

సుమంతుశ్చ సుకర్మా చ ఏకైకాం సంహితాం తతః ।
గృహ్ణతే చ సుకర్మాఖ్యః సహస్రం సంహితాం గురుః ॥29॥

సుమంతు, సుకర్మలు అను ఋషులు ఒక్కొక్క సంహితను సమకూర్చారు. సుకర్మ తన గురువు నుండి వేయి సంహితలను సంగ్రహించాడు.

సుమంతుశ్చాథర్వతరుం వ్యాసశిష్యో బిభేద తమ్ ।
శిష్యానధ్యాపయామాస పైప్పలాదీన్ సహస్రశః ॥30॥

పురాణసంహితా చక్రే సూతో వ్యాసప్రసాదితః ॥31॥

వ్యాస శిష్యుడైన సుమంతుడు అధర్వవృక్షమును (అనేక) సంహితా భాగములుగ విభజించి అధ్యాపనము చేశాడు వ్యాసానుగ్రహపాత్రుడయిన సూతుడు పురాణసంహితలను పెంపొందింపచేశాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మన్వంతరవర్ణనం నామ పంచాశదధికశతతమోఽధ్యాయః ॥150॥

అగ్నిమహాపురాణంలో మన్వంతరవర్ణమనే నూట యేబదవ అధ్యాయం సమాప్తం.

ఏకపంచాశదధికశతతమోஉధ్యాయః - నూట యేబది ఒకటవ అధ్యాయం

వర్ణేతరధర్మాః - వర్ణేతరధర్మాలు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

మన్వాదయో భుక్తిముక్తి (క్తీ) ధర్మాంశ్చీర్త్వాஉప్నువంతి యాన్ ।
ప్రోచే పరశురామాయ వరుణోక్తం తు (క్తాంస్తు) పుష్కరః ॥1॥

మన్వాదులు ఏ ధర్మాలనాచరించి భుక్తి ముక్తుల నొందారో, ఆ ధర్మాలను వరుణుడు పరశురామునకు చెప్పినట్లుగానే పుష్కరుడు చెప్పనారంభించాడు.

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

వర్ణాశ్రమేతరాణాం తే ధర్మాన్వక్ష్యామి సర్వదాన్ ।
మన్వాదిభిర్నిగదితాన్ వాసుదేవాది తుష్టిదాన్ ॥2॥

వాసుదేవాదులకు సంతోషము కలిగించునవి, మన్వాదులచే చెప్పినవి అయిన వర్ణ-ఆశ్రమ, ఇతర సాధారణధర్మాలను నీకు చెబుతాను.

అహింసా సత్యవచనం దయా భూతేష్వనుగ్రహః ।
తీర్థానుసరణం దానం బ్రహ్మచర్యమమత్సరః ॥3॥

దేవద్విజాతిశుశ్రూషా గురూణాం చ భృగూత్తమ ।
శ్రవణం సర్వధర్మాణాం పితౄణాం పూజనం తథా ॥4॥

భక్తిశ్చ నృపతౌ నిత్యం తథా సచ్ఛాస్త్ర నేత్రతా ।
ఆనృశంస్యం తితిక్షా చ తథా చాస్తిక్యమేవ చ ।
వర్ణాశ్రమాణాం సామాన్యం ధర్మాధర్మం సమీరితమ్ ॥5॥

భృగుపుత్రుడా! అహింస, సత్యము, భూతదయ, జీవులపట్ల అనుగ్రహము, తీర్థయాత్ర, దానము, బ్రహ్మచర్యము, అమత్సరము (మాత్సర్యరహితము), దేవ, బ్రాహ్మణ, పూజనము, గురుశుశ్రూష, సర్వధర్మశ్రవణము, మాతాపితరులసేవ, రాజభక్తి, సర్వదా శాస్త్రయుక్తముగా జ్ఞానమునార్జించుట, క్రౌర్యము లేకుండుట, ఓర్పు గలిగివుండుట, ఆస్తిక్యబుద్ధి అను గుణములు అన్ని వర్ణములదారికి, అన్ని ఆశ్రమములదారికి సాధారణ ధర్మాలుగా చెప్పబడినాయి.

యజనం యాజనం దానం వేదాద్యధ్యాపనక్రియా ॥6॥

ప్రతిగ్రహం చా(హశ్చా)ధ్యయనం విప్రకర్మాణి నిర్దిశేత్ ।
దానమధ్యయనం చైవ యజనం చ యథావిధి ॥7॥

క్షత్రియస్య సవైశ్యస్య కర్మేదం పరికీర్తితమ్ ।
క్షత్రియస్య విశేషేణ పాలనం దుష్టనిగ్రహః ॥8॥

యజ్ఞము చేయుట, యజ్ఞము చేయించుట, దానము, వేదాధ్యాపనకర్మ, ప్రతిగ్రహము (దానము స్వీకరించుట), అధ్యయనము ఇవి బ్రాహ్మణవర్ణములవారి ధర్మములు. యథావిధిగ దానము, అధ్యయనము, యజ్ఞములు చేయుట, అనునవి క్షత్రియ, వైశ్యవర్ణముల ధర్మములుగా చెప్పబడినవి. ప్రజలను పాలించుట దుష్టులను నిగ్రహించుట క్షత్రియవర్ణములవారి విశేషధర్మములు.

కృషి గోరక్ష్యవాణిజ్యం వైశ్యస్య పరికీర్తితమ్ ।
శూద్రస్య ద్విజసుశ్రూషా సర్వశిల్పాని వాఽ పృథ ॥9॥

అటులనే వ్యవసాయము, గోసంరక్షణము, వాణిజ్యము వైశ్యవర్ణములవారి విశేషధర్మములు. శూద్రునకు ద్విజుల (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యవర్ణములవారి) శుశ్రూష, లేదా సమస్తకర్మలనాచరించుట ధర్మముగా విధించబడినది.

మౌంజీబంధనతో జన్మ విప్రాదేశ్చ ద్వితీయకమ్ ।
అనులోమ్యేన వర్ణానాం జాతిర్మాతృసమా స్మృతా ॥10॥

బ్రాహ్మణాదులకు ఉపనయమైనది మొదలు రెండవజన్మగా పరిగణించబడును. అనులోమమున (ఉత్తమజాతికి చెందిన పురుషునికి అథమ జాతికి చెందిన స్త్రీకి) పుట్టినవారి జాతి తల్లిజాతితో సమమగును.

చండాలో బ్రాహ్మణీ పుత్రః శూద్రాచ్చ ప్రతిలోమతః ।
సూతస్తు క్షత్రియాజ్జాతో వైశ్యాద్వై దేవలస్తథా ॥11॥

ప్రాతిలోమమున (ఉత్తమజాతి స్త్రీకి, అధమజాతి పురుషునికి జన్మించుట) శూద్రునివలన బ్రాహ్మణస్త్రీకి పుట్టినవాడు చండాలుడు అనబడతాడు. క్షత్రియుని వలన బ్రాహ్మణస్త్రీకి జన్మించినవాడు సూతుడు అనబడతాడు. వైశ్యుని వలన బ్రాహ్మణియందు పుట్టినవాడు దేవలుడు అనబడతాడు.

పుక్కసః క్షత్రియాపుత్రః శూద్రాత్స్యాత్ ప్రతిలోమజః ।
మాగధః స్యాత్తథా వైశ్యాచ్ఛూద్రాదాయోగవోఽ భవేత్ ॥12॥

క్షత్రియస్త్రీ యందు శూద్రునివలన పుట్టినవాడు పుక్కసుడు అనబడతాడు. క్షత్రియస్త్రీకి శూద్రుని వలన జన్మించినవాడు మాగధుడు అనబడతాడు. వైశ్యస్త్రీకి శూద్రునివలన పుట్టినవాడు అయోగవుడు అనబడతాడు.

వైశ్యాయాం ప్రతిలోమేభ్యః ప్రతిలోమాః సహస్రశః ।
వివాహః సదృశైస్తేషాం నోత్తమైర్నాధమైస్తథా ॥13॥

వైశ్య స్త్రీ యందు ప్రతిలోమపురుషుని వలన జన్మించినవాడు, అదేవిధముగా ప్రతిలోమ స్త్రీలకు ప్రతిలోమ పురుషుని వలన జన్మించినవారు వేలాది కులములుగా పరిగణించబడతారు. వారి వివాహములు వారితో సమానమైన

జాతుల లేదా కులముల వారితోనే జరుగవలెను. అంతేగాని అధములు ఉత్తములైన వారితోను, ఉత్తములు అధములతోను వివాహసంబంధములు చేసుకొనరాదు.

చండాలకర్మ నిర్దిష్టం వధ్యానాం ఘాతనం తథా ।
స్త్రీజీవనం తు తద్రక్షా ప్రోక్తం వైదేహకస్య చ ॥14॥

వధ్యులను చంపుట చండాలుర వృత్తిగా నిర్దేశించబడినది. స్త్రీలకుపకరించువస్తువులను తయారు చేయుట, స్త్రీలను రక్షించుట వైదేహకుల వృత్తి.

సూతానామశ్వసారథ్యం పుక్కసానాం చ వ్యాధతా ।
స్తుతిక్రియా మాగధానాం తథా చాయోగవస్య చ ॥15॥

రంగావతరణం ప్రోక్తం తథా శిల్పైశ్చ జీవనమ్ ।
బహిర్గ్రామవివాసశ్చ మృతచేలస్య ధారణమ్ ॥16॥

న సంస్పర్శస్తథైవాన్యైశ్చండాలస్య విధీయతే ।
బ్రాహ్మణార్థే గవార్థే వా దేహత్యాగోఽత్ర యః కృతః ॥17॥

స్త్రీబాలాద్యుపపత్తౌ వా బాహ్యానాం సిద్ధికారణమ్ ।
సంకరే జాతయో జ్ఞేయాః పితుర్మాతుశ్చ కర్మతః ॥18॥

అశ్వపోషణ, రథనిర్మాణ, సారథ్యాదులు సూతుల వృత్తి. వేటచే జీవనము పుక్కసుల వృత్తి. స్తుతించుట మాగధుల వృత్తి. అటులనే రంగస్థలముపై రంజింపచేయుట అయోగవుల వృత్తి. శిల్పజీవనము గ్రామమునకు బయట నివసించుట, శవములపైని వస్త్రములను ధరించుట, ఇతర వర్ణములవారిచేత తాకబడకుండుట చండాలునికి విధించబడినది. గో, బ్రాహ్మణుల నిమిత్తము, స్త్రీ, బాలాదుల సంరక్షణనిమిత్తము దేహత్యాగము చేయు బాహ్యులు ఉన్నత స్థితులను పొందుతారు. సంకరజాతులవారి జాతిని వారి తల్లిదండ్రులనుబట్టి లేదా జాతిసిద్ధమగు వారి వృత్తులను బట్టి నిర్ణయించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వర్ణేతరధర్మవర్ణనం నామ ఏక పంచాశదధికశతతమోఽధ్యాయః ॥151॥

అగ్నిమహాపురాణంలో వర్ణేతరధర్మవర్ణనం అనే నూట యేబది యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్విపంచాశదధికశతతమోఽధ్యాయః - నూట యేబది రెండవ అధ్యాయం

గృహస్థవృత్తిః - గృహస్థవృత్తి

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

ఆజీవం తు యథోక్తేన బ్రాహ్మణః స్వేన కర్మణా ।
క్షత్రవిట్శూద్రధర్మేణ జీవన్నైవ తు శూద్రజాత్ ॥1॥

బ్రాహ్మణుడు జీవించినంతకాలం తనకు విధించిన కర్మలతోనే జీవించాలి. అట్లు జీవించలేని బ్రాహ్మణుడు క్షత్రియ, వైశ్య, శూద్రధర్మములచే కూడా జీవించవచ్చును. గాని శూద్రుల (వలను ఏర్పడిన) సంకర జాతుల) వృత్తుల నవలంబించరాదు.

కృషివాణిజ్యగౌరక్ష్యం కుసీదం చ ద్విజశ్చరేత్ ।
గోరసం గుడలవణ క్షారమాంసాని వర్జయేత్ ॥2॥

ద్విజుడు (ఆపత్కాలమున) వ్యవసాయము, వాణిజ్యము, గోరక్షణము, వడ్డీవ్యాపారమును కూడా చేయ వచ్చును. కాని గోక్షీరాదులు, బెల్లము, లవణము, క్షారము, మాంసములతో చేయు వ్యాపారము చేయరాదు.

భూమిం భిత్త్వౌషధీశ్ఛిత్వా హత్వా కీటపిపీలికాన్ ।
పునంతి ఖలు యజ్ఞేన కర్షకాదేవ పూజనాత్ ॥3॥

వ్యవసాయదారులు భూమిని బ్రద్దలు కొట్టుట, ఓషధు(మొక్క)లను ఛేదించుట, కీటక పిపీలికాదులను చంపుట మొదలగు కర్మల వలన ఏర్పడిన పాపములను యజ్ఞముచేతను, దేవతాపూజనముతోను తొలగించుకొన గలరు.

హలమష్టగవం ధర్మం షడ్గవం జీవితార్థినామ్ ।
చతుర్గవం నృశంసానాం ద్విగవం ధర్మఘాతినామ్ ॥4॥

జీవికకోసం ధర్మాత్ముడు ఎనిమిది ఎద్దుల నాగలిని ఉపయోగించుట ధర్మము. వ్యవసాయజీవికగలవారు ఆరు ఎద్దుల నాగలిని, క్రూరులు నాలుగు ఎద్దుల నాగలిని, ధర్మఘాతకులు రెండు ఎద్దుల నాగలిని ఉపయోగించాలి.

ఋతామృతాభ్యాం జీవేత మృతేన ప్రమృతేన వా ।
సత్యానృతాభ్యామపి వా న శ్వవృత్త్యా కదాచన ॥5॥

ఋతము (రాలినగింజల నాహారముగా జీవించుట) చేత గాని, అమృతము (ఆయాచితముగా లభించిన దాని)చేత గాని, మృతము (భిక్షాన్నము) చేతగాని, ప్రమృతము (వ్యవసాయము) చేతగాని, సత్యానృతవర్తకముల (వర్తకము) చేత గాని జీవించవలెను. శ్వవృత్తి (సేవావృత్తి)తో ఎప్పుడూ జీవించరాదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే గృహస్థవృత్తివర్ణనం నామ ద్విపంచాశదధికశతతమోఽధ్యాయః ॥152॥

అగ్నిమహాపురాణంలో గృహస్థవృత్తి వర్ణనం అనే నూట ఏబది రెండవ అధ్యాయం సమాప్తం.

త్రిపంచాశదధికశతతమోఽధ్యాయః - నూట యేబది మూడవ అధ్యాయం

బ్రహ్మచర్యాద్యాశ్రమధర్మాః - బ్రహ్మచర్యాది ఆశ్రమధర్మాలు

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

ధర్మమాశ్రమిణాం వక్ష్యే భుక్తిముక్తిప్రదం శృణు ।
షోడశర్తుర్నిశాః స్త్రీణామాద్యాస్తిస్రస్తు గర్హితాః ॥1॥

ఇపుడు భక్తిముక్తిప్రదములయిన ఆశ్రమధర్మాలను గురించి చెబుతాను. విందురు గాక! స్త్రీల ఋతు కాలము పదునారు రాత్రులు. వీటిలో తొలి మూడు రాత్రులు నింద్యములు త్యాజ్యములు.

వ్రజేద్యుగ్మాసు పుత్రార్థీ కర్మాధానికమిష్యతే ।
గర్భస్య స్పష్టతాజ్ఞానే సవనం స్పందనాత్పురా ॥2॥

పురుషసంతానము కోరువారు మిగిలిన రాత్రులలో (మొదటి మూడు రాత్రులను విడిచి) సరిసంఖ్య గల రాత్రులలో స్త్రీసమాగమము చేయాలి. ఇది గర్భాధానసంస్కారము. గర్భవతియైనదని నిశ్చయము కలుగగానే, శిశువుకదలికకు పూర్వమే పుంసవనసంస్కారం చేయాలి.

షష్ఠేఽష్టమే వా సీమంతం పుత్రీయం నామభం శుభమ్ ।
అచ్ఛిన్ననాద్యాం కర్తవ్యం జాతకర్మ విచక్షణైః ॥3॥

ఆరవ లేదా ఎనిమిదవ మాసములలో గర్భిణిస్త్రీకి సీమంతోన్నయనసంసారం చేయాలి. బాలుడు పుట్టిన తరువాత నాభిచ్ఛేదమునకు పూర్వమే జాతకర్మసంస్కారం చేయాలి.

ఆశౌచే తు వ్యతిక్రాంతే నామకర్మ విధీయతే ।
శర్మాంతం బ్రాహ్మణస్యోక్తం వర్మాంతం క్షత్రియస్య ॥4॥

గుప్తదాసాత్మకం నామ ప్రశస్తం వైశ్యశూద్రయోః ।
బాలం నివేదయేద్భర్త్రే తవ పుత్రోయమిత్యుత ॥5॥

సూతకము (అశౌచము) తొలగిన తరువాత నామకరణ సంస్కారం విధించబడింది. బ్రాహ్మణశిశువుకు పేరుకు చివర 'శర్మా' అని, క్షత్రియు శిశువుకు 'వర్మా' అని, వైశ్య, శూద్రులకు క్రమంగా 'గుప్త', 'దాసు' అను పదములు చేర్చుట శ్రేయస్కరము. ఈ సంస్కారసమయమున భార్య 'ఇతడు నీ పుత్రుడు' అని చెప్పుచూ భర్త ఒడిలో బాలుని వుంచాలి.

యథాకులం తు చూడాకృద్బ్రాహ్మణస్యోపనాయనమ్ ।
గర్భాష్టమేఽష్టమే వాఽబ్దే గర్భాదేకాదశే నృపే ॥6॥

గర్భాత్తు ద్వాదశే వైశ్యే షోడశాబ్దాదితో న హి ।
ముంజానాం వల్కలానాం తు క్రమాన్ మౌంజ్యః ప్రకీర్తితాః ॥7॥

తరువాత వారి వారి కులాచారములననుసరించి చూడాకరణసంస్కారము చేయాలి. బ్రాహ్మణునకు ఉపనయనసంస్కారము గర్భాష్టమమునందు లేదా ఎనిమిదవ యేటను, క్షత్రియునకు గర్భైకాదశమునందు, వైశ్యునకు గర్భద్వాదశమునందు చేయవలెను. బ్రాహ్మణాదులకు పదునారు సంవత్సరములు దాటిన తరువాత చేయు ఉపనయనము నిష్ప్రయోజనము. (మొదటి మూడు వర్ణములవారికి వరుసగా ముంజ (కుశ), ప్రత్యంచా (చెట్టు బెరడు) వల్కలము (గుడ్డ)లతో చేసిన మేఖలలు (ఉదరబంధములు) విధించబడినాయి.

మార్గవైయాఘ్రవాస్తాని చర్మాణి వ్రతచారిణామ్ ।
పర్ణపిప్పలబిల్వానాం క్రమాద్దండాః ప్రకీర్తితాః ॥8॥

వ్రతధారులకు జింక, పులి, మేక చర్మాలు విధించబడినాయి. ఇట్లే మూడు వర్ణముల వారికి వరుసగా పలాశ, పిప్పల, బిల్వదండాలు విధించబడినాయి.

కేశదేశలలాటాస్యతుల్యాః ప్రోక్తాః క్రమేణ తు ।
అవక్రాః సత్వచః సర్వే నాగ్నిప్లుష్టాస్తు దండకాః ॥9॥

బ్రాహ్మణ బ్రహ్మచారి దండము కేశముల వరకు, క్షత్రియుని దండము నుదురు వరకు, వైశ్యుని దండము నోరు వరకు (పొడువు కలిగి) వుండాలి. అటులనే ఆ దండములు వంకరగాను, చర్మరహితముగాను, నిప్పు తగిలినవిగాను వుండకూడదు.

వాసోపవీతే కార్పాసక్షౌమోర్ణానాం యథాక్రమమ్ ।
ఆదిమధ్యావసానేషు భవచ్ఛబ్దోపలక్షితమ్ ॥10॥

ఉపవీతములు క్రమముగా ప్రత్తి, పట్టు, ఉన్నితో చేసినవిగా వుండాలి. అటులనే వారు 'భవతి భిక్షాం దేహి' అని భిక్షను కోరునపుడు బ్రాహ్మణవటువు 'భవతి' శబ్దమును ఆరంభమునను, క్షత్రియుడు మధ్యలోను, వైశ్యుడు అంతమునందు ప్రయోగించాలి.

ప్రథమం తత్ర భిక్షేత యత్ర భిక్షాం ధ్రువం భవేత్ ।
స్త్రీణామమంత్రతస్తాని వివాహస్తు సమంత్రతః ॥11॥

తప్పక భిక్ష లభించుచోటనే ప్రథమభిక్ష యాచించవలెను. స్త్రీలకు వివాహము తప్ప మిగిలిన అన్ని సంస్కారములను మంత్రరహితముగా చేయాలి. వివాహసంస్కారము మాత్రము వైదికమంత్రములతో చేయాలి.

ఉపనీయ గురుః శిష్యం శిక్షయేచ్ఛౌచమాదితః ।
ఆచారమగ్నికార్యం చ సంధ్యోపాసనమేవ చ ॥12॥

శిష్యునకు ఉపనయనము చేసి, గురువు ముందుగా సదాచారము, శౌచాచారము, అగ్నికార్యము, సంధ్యోపాసన నేర్పాలి.

ఆయుష్యం ప్రాఙ్ముఖో భుంక్తే యశస్యం దక్షిణాముఖః ।
శ్రియం ప్రత్యఙ్ముఖో భుంక్తే ఋతం భుంక్తే ఉదఙ్ముఖః ॥13॥

తూర్పునకభిముఖముగా కూర్చొని భోజనము చేయువాడు ఆయుర్దాయమును, దక్షిణాభిముఖముగా భుజించువాడు కీర్తిని, పశ్చిమ ముఖముగా భోంచేయువాడు ఐశ్వర్యమును, ఉత్తరాభిముఖముగా చేయువాడు సత్యమును అనుభవిస్తాడు (పొందుతాడు).

సాయం ప్రాతశ్చ జుహుయాన్నామేధ్యం వ్యస్తహస్తకమ్ ।
మధుమాంసం జనైః సార్ధం గీతం నృత్యం చ వై త్యజేత్ ॥14॥

బ్రహ్మచారి సాయం, ప్రాతఃకాలములందు అగ్నికార్యం చేయాలి. అపవిత్రమైన (అమేధ్యాది) వస్తువులను హోమము చేయరాదు. హోమసమయమున చేతివ్రేళ్ళను దూరముగా నుంచుకొనాలి. మధు మాంసములను స్వీకరించరాదు. జనముతో కలిసి గీతనృత్యాదులలో పాల్గొనరాదు.

హింసాం పరాపవాదం వా అశ్లీలం చ విశేషతః ।
దండాది ధారయేన్నష్టమప్సు క్షిప్త్వాఽన్యధారణమ్ ॥15॥

హింసకు, పరాపవాదనలకు, ప్రత్యేకముగా అశ్లీలసంభాషణమునకు దూరముగా వుండాలి. విరిగిన దండములను నీటియందు విసర్జించి క్రొత్తదండమును గ్రహించాలి.

వేదస్వీకరణం కృత్వా స్నాయాద్వై దత్తదక్షిణః ।
నైష్ఠికో బ్రహ్మచారీ వా దేహాంతం నివసేద్గురౌ ॥16॥

వేదాధ్యయనము తరువాత గురువునకు దక్షిణ సమర్పించి, దీక్షాంతస్నానమాచరించాలి. లేదా నైష్ఠిక బ్రహ్మచారియై ఆజీవనాంతము గురుకులము నందే వుండిపోవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే బ్రహ్మచర్యాద్యాశ్రమవర్ణనం నామ త్రిపంచాశదధికశతతమోఽధ్యాయః ॥153॥

అగ్నిమహాపురాణంలో బ్రహ్మచర్యాద్యాశ్రమవర్ణనం అనే నూట యేబది మూడవ అధ్యాయం సమాప్తం.



చతుష్పంచాశదధికశతతమోఽధ్యాయః - నూట యేబది నాలుగవ అధ్యాయం

వివాహః - వివాహం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

విప్రశ్చతస్రో విందేత భార్యాస్తిస్రస్తు భూమిపః ।
ద్వే చ వైశ్యో యథాకామం భార్యైకామపి చాంత్యజః ॥1॥

బ్రాహ్మణుడు తన ఇచ్ఛానుసారము (నాలుగు వర్ణములకు చెందిన) నలుగురు భార్యలను, క్షత్రియుడు ముగ్గురు, వైశ్యుడు ఇద్దరు, శూద్రుడు ఒక్క భార్యను వివాహమాడవచ్చును.

ధర్మకార్యాణి సర్వాణి న కార్యాణ్యసవర్ణయా ।
పాణిర్గ్రాహ్యః సవర్ణాసు గృహ్ణీయాత్ క్షత్రియా శరమ్ ॥2॥

ధర్మకార్యములేవియును అసమవర్ణభార్యను కలిగినవాడు చేయరాదు. సమానవర్ణకన్యను వివాహమాడునపుడు మాత్రమే పాణిగ్రహణం చేయాలి. బ్రాహ్మణునితో క్షత్రియకన్యకు వివాహమగునపుడు ఆమె అతని చేతిలోనున్న బాణమును పట్టుకోవాలి.

వైశ్యా ప్రతోదమాదద్యాద్దశాం వైం చాంత్యజా తథా ।
సకృత్కన్యా ప్రదాతవ్యా హరంస్తాం చౌరదండభాక్ ॥3॥

వైశ్యకన్య బ్రాహ్మణ క్షత్రియులతో వివాహము చేసుకొనునపుడు, ఆమె అతని చేతిలోని కొరడా (ప్రతోదం)ను పట్టుకొనాలి. శూద్రకన్య వస్త్రపు కొనను పట్టుకోవాలి. కన్యాదానమనునది ఒక్కసారి మాత్రమే జరుగవలెను. ఇచ్చిన కన్యను అపహరించినవానిని చోరుని దండించినట్టు దండించాలి.

అపత్యవిక్రయాసక్తే నిష్కృతిర్న విధీయతే ।
కన్యాదానం శచీయోగో వివాహోఽథ చతుర్థికా ॥4॥
వివాహమేతత్కథితం నామ కర్మచతుష్టయమ్ ।

సంతానమును అమ్మువానికి పాపవిముక్తి ఉండదు. కన్యాదానము, శచీయోగము, చతుర్థికా, వివాహము అను నాలుగు వివాహమునకు పర్యాయపదాలు. ఈ నాలుగు సంస్కారములు అన్ని వర్ణములవారు తప్పక అనుసరించవలసినవి.

నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ ॥5॥

పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే ।
మృతే తు దేవరే దేయా తదభావే యథేచ్ఛయా ॥6॥

పతిజాడ తెలియకపోయినా, పతి మరణించినా, సన్యాసము స్వీకరించినా, నపుంసకుడైనా, పతితుడైనా ఈ అయిదు ఆపత్సమయములందు స్త్రీలు మరియొక భర్తను పొందవచ్చును. భర్త మరణించిన కన్యను అతని తమ్మునికి (మరిదికి) ఆమెను ఇవ్వవలెను. మరిది లేనపుడు ఇష్టము వచ్చినవారికి ఇవ్వవచ్చును.

పూర్వాత్రితయమాగ్నేయం వాయవ్యం చోత్తరాత్రయమ్ ।
రోహిణీ చేతి చరణే భగణః శస్యతే సదా ॥7॥

వరవధూవరణములకు మూడు ఉత్తరా నక్షత్రములు, కృత్తిక, స్వాతి, రోహిణీ నక్షత్రములు, మూడు పూర్వా నక్షత్రములు శ్రేష్ఠమైనవి.

నైకగోత్రాం తు వరయేన్నైకార్షేయాం చ భార్గవ ।
పితృతః సప్తమాదూర్ధ్వం మాతృతః పంచమాత్తథా ॥8॥

ఓ భార్గవా! సమానగోత్రప్రవరలు గల కన్యను వివాహమాడరాదు. తండ్రి తరువాత ఏడు పురుషములు, తల్లి తరువాత ఐదు పురుషములు దాటినవారిని వివాహము చేసుకొనవచ్చును.

ఆహూయ దానం బ్రాహ్మః స్యాత్కులశీలయుతాయ తు ।
పురుషాంస్తారయేత్తజ్జో నిత్యం కన్యాప్రదానతః ॥9॥

ఉత్తమవంశమునందు పుట్టిన, సదాచారవంతుడైన వరుని పిలిచి కన్యాదానం చేయుట బ్రాహ్మవివాహము. ఇటువంటి వివాహము కన్యాదానం చేసినవారి పూర్వీకులనందరినీ తరింపచేయును.

తథా గోమిథునాదానాద్వివాహస్త్వార్ష ఉచ్యతే ।
ప్రార్థితా దీయతే యస్య ప్రాజాపత్యః స ధర్మకృత్ ॥10॥

వరుని నుండి ఒక ఆవును లేదా ఎద్దును తీసుకొని కన్యాదానం చేసిన అది 'ఆర్షవివాహము' అవుతుంది. అడిగినవానికి కన్యాదానం చేసిన అది 'ప్రాజాపత్యవివాహము' అనబడుతుంది. దీని వలన ధర్మసిద్ధి కలుగుతుంది.

శుల్కేన చాసురో మందో గాంధర్వో వరణాన్మిథః ।
రాక్షసో యుద్ధహరణాత్ పైశాచః కన్యకాచ్ఛలాత్ ॥11॥

శుల్కము తీసుకొని కన్యాదానం చేసిన, అది 'అసురవివాహ' మవుతుంది. ఇది నీచకృత్యము. వధూవరులు తాము ఇష్టపడి చేసుకొనిన వివాహము 'గాంధర్వవివాహము'. యుద్ధము చేసి కన్యను హరించి చేసుకొనునది 'రాక్షస వివాహము'. మోసముతో కన్యను అపహరించి చేసుకొను వివాహము 'పైశాచవివాహము'.

వైవాహికేఽహ్ని కుర్వీత కుంభకారమృదా శచీమ్ ।
జలాశయే తు తాం పూజ్య వాద్యాద్యైః స్త్రీం (స్త్రీ) గృహం నయేత్ ॥12॥

వివాహదినమున కుమ్మరిమట్టితో శచీప్రతిమను తయారుచేసి జలాశయ సమీపమున దానిని మంగళవాద్యాలతో పూజ చేయించి వధువును ఇంటికి తీసుకొని వెళ్ళాలి.

ప్రసుప్తే కేశవే నైవ వివాహః కార్య ఏవ హి ।
పౌషే చైత్రే కుజదినే రిక్తావిష్టితిథౌ న చ ॥13॥

న శుక్రజీవేఽస్తమితే న శశాంకే గ్రహాదితే ।
అర్కార్కి భౌమయుక్తే భే వ్యతీపాతహతే న హి ॥14॥

శ్రీమహావిష్ణువు నిదురించిన (ఆషాఢ శుద్ధఏకదాశి నుండి కార్తిక శుద్ధఏకాదశి వరకు) సమయమున వివాహము చేయరాదు. 'పౌష, చైత్ర మాసములందు మంగళవారమునాడు, రిక్తా, భద్రా తిథులందు, గురు, శుక్రులు అస్తంగతులైనపుడు, చంద్రగ్రహణము పట్టబోవునపుడు, లగ్నము నందు రవి, శని, కుజులు ఉన్నపుడు, వ్యతీపాతదోషము వున్నపుడు వివాహములు నిషిద్ధములు.

సౌమ్యం పిత్ర్యం చ వాయవ్యం సావిత్రం రోహిణీ తథా ।
ఉత్తరా త్రితయం మూలం మైత్రం పౌష్ణం వివాహభమ్ ॥15॥

మానుషాఖ్యస్తథా లగ్నే మానుషాఖ్యాంశకః శుభః ।
తృతీయే చ తథా షష్ఠే దశమైకాదశేఽష్టమే ॥16॥

అర్కార్కిచంద్రతనయాః ప్రశస్తా న కుజోఽష్టమః ।
సప్తాన్త్యాష్టమవర్గేషు శేషాః శస్తా గ్రహోత్తమాః ॥17॥

మృగశిర, మఘ, స్వాతి, హస్త, రోహిణి, ఉత్తరాత్రయము, మూల, అనూరాధ, రేవతి ఇవి వివాహమునకు అనుకూలమైన నక్షత్రములు. పురుషవాచకమగు లగ్నము, దాని నవమాంశము వివాహమునకు శుభదాయకములు. లగ్నము నుండి తృతీయ, షష్ఠ, దశమ, ఏకాదశ, ద్వాదశస్థానములందు రవి, శని, బుధులున్న శుభము. అష్టమమున కుజుడున్న అశుభము. మిగిలిన గ్రహములు సప్తమ, అష్టమ స్థానములందు వున్నచో శుభము.

తేషామపి తథా మధ్యాత్షష్ఠః శుక్రో న శస్యతే ।
వైవాహికే భే కర్తవ్యా తథైవ చ చతుర్థికా ॥18॥

న దాతవ్యా గ్రహాస్తత్ర చతురాద్యాస్తథైకగాః ।
పర్వవర్జం స్త్రియం గచ్ఛేత్సత్యా దత్తా సదా రతిః ॥19॥

షష్ఠశుక్రుడు అశుభుడు. చతుర్థీకర్మ కూడా వైవాహిక నక్షత్రమునందే చేయాలి. లగ్న చతుర్థాది స్థానములందు గ్రహములు లేకుండుట మంచిది. పర్వదినములను విడిచి ఇతరదినములందే స్త్రీసమాగమము చేయవలెను. దీనివలన సతీదేవి ఆశీర్వాదముచే సర్వదా సుఖము కలుగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వివాహభేదకథనం నామ చతుష్పంచాశదధికశతతమోఽధ్యాయః ॥154॥

అగ్నిమహాపురాణంలో వివాహం అనే నూట యేబది నాలుగవ అధ్యాయం సమాప్తం.

పంచపంచాశదధికశతతమోऽధ్యాయః - నూట యేబది ఐదవ అధ్యాయం

ఆచారః - ఆచారం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

బ్రాహ్మే ముహూర్తే చోత్థాయ విష్ణ్వాదీన్ దైవతాన్ స్మ(దిదేవతాః స్మ రేత్ ।
ఉభే మూత్రపురీషే తు దివా కుర్యాదుదఙ్ముఖః ॥1॥

ప్రతిదినము బ్రాహ్మీముహూర్తమున మేల్కొని విష్ణ్వాది దేవతలను స్మరించాలి. పగలు మల మూత్రవిసర్జనములను ఉత్తరాభిముఖుడై చేయాలి.

రాత్రౌ చ దక్షిణే కుర్యాదుభే సంధ్యే యథా దివా ।
న మార్గాదౌ జలే వీథ్యాం సతృణాయాం సదాऽऽచరేత్ ॥2॥

రాత్రి యందు దక్షిణాభిముఖముగా మలవిసర్జనాదులను చేయవలెను. సంధ్యలందు పగటి వలె చేయాలి. మార్గాదులందు, నీటియందు, వీథులందు, గడ్డినేల మీద మలమూత్రవిసర్జన చేయరాదు.

శౌచం కృత్వా మృదాऽऽచమ్య భక్షయేద్దంతధావనమ్ ।
నిత్యం నైమిత్తికం కామ్యం క్రియాంగం మలకర్షణమ్ ॥3॥

క్రియాస్నానం తథా షష్ఠం షోఢాస్నానం ప్రకీర్తితమ్ ।
అస్నాతస్యాఫలం కర్మ ప్రాతః స్నానం చరేత్తతః ॥4॥

మట్టితో హస్త పాదాదులు శుభ్రము చేసుకుని దంతధావనము చేసుకున్న తరువాత ఆహారము స్వీకరించ వలెను. స్నానము నిత్యము, నైమిత్తికము, కామ్యము, క్రియాంగము, మలకర్షణము, క్రియాస్నానము అని ఆరు విధములుగా చెప్పబడినది. స్నానము చేయనివాడు చేయు కర్మలన్నియు నిష్ఫలములు. అందువలన లేచిన వెంటనే స్నానం చేయాలి.

భూమిష్ఠముద్ధృతాత్పుణ్యం తతః ప్రస్రవణోదకమ్ ।
తతోऽపి సారసం పుణ్యం తస్మాన్నాదేయముచ్యతే ॥5॥

తీర్థతోయం తతః పుణ్యం గాంగం పుణ్యం తు సర్వతః ।

స్నానమునకు బావినీటికన్నా భూమిలోని నీరు శ్రేష్ఠమైనది. దానికన్నా సెలయేటి నీరు ఉత్తమము. దాని కన్నా తటాకోదకము, దానికన్నా నదీజలము, దానికన్నా తీర్థోదకము పవిత్రమైనవి. అన్నిటికన్నా గంగాజలము పరమపవిత్రమైనది.

సంశోధితమలః పూర్వం నిమగ్నశ్చ జలాశయే ॥6॥

ఉపస్పృశ్య తతః కుర్యాదంభసః పరిమార్జనమ్ ।
హిరణ్యవర్ణాంస్తిసృభిః శం నో దేవీతి చాప్యథ ॥7॥

ఆపో హిష్ఠేతి తిసృభిరిదమాపస్తథైవ చ ।
తతో జలాశయే మగ్నః కుర్యాదంతర్జలం జపమ్ ॥8॥

తత్రాఘమర్షణం సూక్తం ద్రుపదాం వా తథా జపేత్ ।
యుంజతే మన ఇత్యేవం సూక్తం వాఽ పృథ పౌరుషమ్ ॥9॥

ముందు మలమును శుభ్రం చేసుకొని నీటిలో మునిగి శరీరమునందలి మలమును కడిగికొని ఆచమనము చేసి, 'హిరణ్యవర్ణాః', అను ఋక్త్రయ మంత్రమును 'శం నో దేవీ రభీష్టయ' అను మంత్రముతోను 'ఆపో హిష్ఠా' ఇత్యాది మంత్రములు మూడింటిని 'ఇదమాపః' ఇత్యాది మంత్రముల నుచ్చరించుచు మార్జనము చేసుకొనాలి. తరువాత జలాశయమునందే 'అఘమర్షణసూక్తము' గాని, 'ద్రుపదాదివ' అను మంత్రమును గాని, 'యుంజతే మనః' అను మంత్రమును గాని, పురుషసూక్తమును గాని జపించాలి.

గాయత్రీం తు విశేషేణ అఘమర్షణసూక్తకే ।
దేవతా భావవృత్తస్తు ఋషిశ్చైవాఘమర్షణః ॥10॥

ఛందశ్చానుష్టుభం తస్య భావవృత్తో హరిః స్మృతః ।
ఆపీడమానః శాటీం తు దేవతాపితృతర్పణమ్ ॥11॥

గాయత్రీమంత్రము జపార్హము. అఘమర్షణసూక్తమునకు విశేషించి దేవత భావవృత్తము. ఋషి అఘమర్షణుడు. ఛందస్సు అనుష్టుప్. ఈ మంత్రము ద్వారా భావవృత్తుడగు హరిని స్మరించాలి. బట్టలు పిండుచూ దేవతా పితృతర్పణం చేయాలి.

పౌరుషేణ తు సూక్తేన దదేచ్చైవోదకాంజలిమ్।
తతోఽగ్నిహవనం కుర్యాద్దానం దత్త్వా తు శక్తితః ॥12॥

తతః సమభిగచ్ఛేత యోగక్షేమార్థమీశ్వరమ్ ।

తరువాత పురుషసూక్తముతో జలాంజలి సమర్పించి, అగ్నిహోత్రమును చేసి, యథాశక్తి దానము నిచ్చి, యోగక్షేమార్థమై పరమేశ్వరుని శరణుపొదాలి.

ఆసనం శయనం యానం జాయాఽపత్యం కమండలుః ॥13॥
ఆత్మనః శుచిరేతాని పరేషాం న శుచిర్భవేత్ (చీని వై) ।

ఆసనము, పరుపు, వాహనము, భార్య, సంతానము, కమండలము ఇవి తనకు సంబంధించినవయినపుడే పవిత్రములు. ఇతరులకు సంబంధించినవి తనకు అపవిత్రములు.

భారాక్రాంతస్య గుర్విణ్యాః పంథా దేయో గురుష్వపి ॥14॥

బరువు మోయువానికి, గర్భిణీ స్త్రీలకు, పెద్దలయిన గురువులకు తాను తప్పుకొని మార్గము నీయవలెను.

న పశ్యేచ్చార్కముద్యంతం నాస్తం యాంతం న చాంభసి ।
నేక్షేన్నగ్నాం స్త్రియం కూపం శూనాస్థానమఘౌఘినమ్ ॥15॥

ఉదయించే సూర్యుణ్ణి, అస్తమించే సూర్యుణ్ణి, నీటిలో ప్రతిబింబించే సూర్యుణ్ణి, నగ్న స్త్రీని, బావిలోనికి, హత్యాప్రదేశమును, పాపాత్ములను చూడరాదు.

కార్పాసాస్థి తథా భస్మ నాక్రామేద్యచ్చ కుత్సితమ్ ।
అంతఃపురం విత్తగృహం పరదౌత్యం వ్రజేన్న హి ॥16॥

దూది, ఎముకలు, భస్మము, జుగుప్సాకరమగు వస్తువులను దాటరాదు. ఇతరుల అంతఃపురములలోనికి, కోశాగారములలోనికి ప్రవేశించరాదు. ఇతరులకు దూతగా వెళ్ళరాదు.

నారోహేద్విషమాం నావం న వృక్షం న చ పర్వతమ్ ।
అర్థాయతనశాస్త్రేషు తథైవ స్యాత్ కుతూహలమ్ ॥17॥

విరిగిన నావ, చెట్టు, పర్వతములను ఎక్కరాదు. సంపాదనమునందు, గృహవిషయములందు, శాస్త్రముల యందు కుతూహలమును కలిగియుండాలి.

లోష్టమర్దీ తృణచ్ఛేదీ నఖఖాదీ వినశ్యతి ।
ముఖాదివాదనం నేహేద్వినా దీపం న రాత్రిగః ॥18॥

మట్టి పెళ్ళలను నలగుగొట్టువాడు, గడ్డి త్రుంచువాడు, గోళ్ళు కొరుకువాడు నాశమునొందును. ముఖాదులతో వాద్యశబ్దములు చేయరాదు. దీపము లేకుండా రాత్రిపూట తిరగరాదు.

నాద్వారేణ విశేద్వేశ్మ న చ వక్త్రం విరాగయేత్ ।
కథాభంగం న కుర్వీత న చ వాసోవిపర్యయమ్ ॥19॥

ద్వారమునందు గాక ఇతరమార్గముల ద్వారా ఇంట ప్రవేశించరాదు. ముఖమున (ఇతరుల పట్ల) అనుచితభావములు ప్రదర్శించరాదు. ఇతరులతో చేయు సంభాషణము అర్థాంతరంగా నిలిపివేయరాదు. ధరించిన వస్త్రములను పరస్పరము మార్చుకొనరాదు.

భద్రం భద్రమితి బ్రూయాన్నానిష్టం కీర్తయేత్క్వచిత్ ।
పాలాశమాసనం వర్జ్యం దేవాదిచ్ఛాయయా వ్రజేత్ ॥20॥

'శుభం', 'మంచిది' అని మాత్రమే చెప్పుచుండవలెను. ఇతరులకయిష్టము, నష్టము కలిగించు మాటల నెన్నడూ పలకరాదు. మోదుగు (పలాశ) ఆసనమును ఉపయోగించరాదు. దేవతాదుల (దేవాలయాది) నీడ నుండి దూరంగా వెళ్ళాలి.

న మధ్యే పూజ్యయోర్యాయాన్నోచ్ఛిష్టస్తారకాదిదృక్ ।
నద్యాం నాన్యాం నదీం బ్రూయాన్న కండూయేద్విహస్తకమ్ ॥21॥

పూజ్యులైన ఇద్దరు పెద్దల నడుమ నుండి వెళ్ళరాదు. ఎంగిలి పడుచూ, (భోజనం చేస్తూ) నక్షత్రాదులను చూడరాదు. ఒక నదిలో వున్నపుడు మరియొక నది పేరు పలకరాదు. రెండు చేతులతో (దురదను) గోకుకొనరాదు.

అసంతర్ప్య పితౄన్ దేవాన్నదీపారం చ న వ్రజేత్ ।
మలాది ప్రక్షిపేన్నాప్సు న నగ్నః స్నానమాచరేత్ ॥22॥

ఒక నదిని సమీపించినపుడు అందులో దేవతా, పితృతర్పణములు చేయకుండా దానిని దాటరాదు. మలాదులను నీటిలో పడవేయరాదు. నగ్నుడై స్నానం చేయరాదు.

తతః సమభిగచ్ఛేత యోగక్షేమార్థమీశ్వరమ్ ।
స్రజం నాత్మనాऽపనయేత్ఖరాదికరజస్త్యజేత్ ॥23॥

యోగక్షేమములకై పరమేశ్వరుని శరణుపొందాలి. శరీరముపైనున్న మాలను తన చేతులతో తీసి వేయరాదు. గాడిద విదిలించు దుమ్ముకు దూరంగా వుండాలి.

హీనాన్నావహసేత్గృచ్ఛేన్నాదేశే నివసేచ్ఛతైః ।
వైద్యరాజనదీహీనే మ్లేచ్ఛస్త్రీ బహునాయకే ॥24॥

తనకంటే తక్కువవారిని చూచి నవ్వరాదు. పరిహసింపరాదు. వారితో కలిసి ఒకేచోట నివాసముండరాదు. వైద్యుడు, రాజు, నది లేని దేశమునందు నివసించరాదు. మ్లేచ్ఛులు, స్త్రీలు, బహునాయకత్వమున్న ప్రదేశములందు వసించరాదు.

రజస్వలాదిపతితైర్న భాషేత్కేశవం స్మరేత్ ।
నాసంవృతముఖః కుర్యాద్ధాసం జృంభాం తథా క్షుతమ్ ॥25॥

రజస్వలలతోను, పతితాదులతో మాట్లాడరాదు. సదా కేశవస్మరణ చేయాలి. నోటిని (చేతితో లేదా వస్త్రముతో) ఆచ్ఛాదించకుండా నవ్వుట, ఆవలించుట, తుమ్ముట చేయరాదు.

ప్రభోరప్యవమానం స్వం గోపయేద్వచనం బుధః ।
ఇంద్రియాణాం నానుకూలీ వేగరోధం న కారయేత్ ॥26॥

తెలివైనవాడు స్వామికి జరిగిన అవమానమును, తనకు జరిగిన అవమానమును రహస్యముగా వుంచుకొన వలెను. ఇంద్రియములు చెప్పినట్లు చేయరాదు. అదేవిధంగా వాటిని బలవంతముగా నిరోధించరాదు.

నోపేక్షితవ్యో వ్యాధిః స్యాద్రిపురల్పోऽపి భార్గవ ।
రథ్యాతిగః సదాऽऽచామేద్బిభృయాన్నాగ్నివారిణీ ॥27॥

భార్గవా! చిన్నవయినా వ్యాధులను, శత్రువులను ఉపేక్షించరాదు. మార్గమును దాటి (ఇంట చేరి)న తరువాత ఆచమనం తప్పక చేయాలి. నీటిని నిప్పును ఒకేసారి పట్టుకొనరాదు.

న హుం కుర్యాచ్ఛివం పూజ్యం పాదం పాదేన నాక్రమేత్ ।
ప్రత్యక్షం వా పరోక్షం వా కస్యచిన్నాప్రియం వదేత్ ॥28॥

పూజ్యులు, పెద్దలు అయిన గురువుల విషయమున కోపముతో హుంకరించరాదు. (వారి ఎదుట) కాలిపై కాలు వేసుకొని కూర్చొనరాదు. ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని ఎవ్వరితోను అప్రియమైన మాటలు పలుక రాదు.

వేదశాస్త్రనరేంద్రర్షిదేవనిందాం వివర్జయేత్ ।
స్త్రీణామీర్ష్యా (ర్ష్యా)న కర్తవ్యా విశ్వాసం తాసు వర్జయేత్ ॥29॥

వేదములను, శాస్త్రములను, ప్రభువులను, ఋషులను, దేవతలను నిందించరాదు. స్త్రీలపట్ల ఈర్ష్య వుండరాదు. ఎన్నడునూ వారిని విశ్వసించకను వుండరాదు.

ధర్మశ్రుతిం దేవరతిం కుర్యాద్ధర్మాది నిత్యశః ।
సోమస్య పూజాం జన్మర్క్షే విప్రదేవాదిపూజనమ్ ॥30॥

ధర్మమునుపదేశించు శ్రుతుల పట్ల, దేవతల పట్ల భక్తిని కలిగి వుండుటను నిత్యధర్మముగా పాటించాలి. జన్మనక్షత్ర దినములందు చంద్రుని, బ్రాహ్మణులను, దేవతాదులను పూజించాలి.

షష్టీచతుర్దశ్యష్టమ్యామభ్యంగం వర్జయేత్తథా ।
దూరాద్గృహాన్ మూత్రవిష్ఠే నోత్తమైర్వైరమాచరేత్ ॥31॥

షష్టీ, అష్టమీ, చతుర్దశీ దినములందు తైలాభ్యంగ (తలంటు) స్నానము చేయరాదు. ఇంటి నుండి దూరముగా పోయి మలమూత్రవిసర్జన చేయాలి. ఉత్తములతో శత్రుత్వము చేయరాదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఆచారకథనం నామ పంచపంచాశదధికశతతమోఽధ్యాయః ॥155॥

అగ్నిమహాపురాణంలో ఆచారమనే నూట యేబది అయిదవ అధ్యాయం సమాప్తం.

卐 卐 卐

షట్పంచాశదధికశతతమోఽధ్యాయః – నూట యేబది ఆరవ అధ్యాయం

ద్రవ్యశుద్ధిః – ద్రవ్యశుద్ధి

పుష్కర ఉవాచ – పుష్కరుడు చెప్పసాగాడు.

ద్రవ్యశుద్ధిం ప్రవక్ష్యామి పునః పాకేన మృన్మయమ్ ।
శుధ్యేన్మూత్రపురీషాద్యైః స్పృష్టం తామ్రం సువర్ణకమ్ ॥1॥

ఆవర్తితం చాన్యథా తు వారిణామ్లేన తామ్రకమ్ ।
క్షారేణ కాంస్యలోహానాం ముక్తాదేః క్షాళనేన తు ॥2॥

ఇపుడు ద్రవ్యశుద్ధిని గురించి చెబుతాను. మట్టిపాత్ర కాల్చటంచేత శుద్ధమవుతుంది. మూత్రపురీషాదుల స్పర్శచేత అశుద్ధమైన మట్టిపాత్రలు కాల్చినను శుద్ధము కావు. అపవిత్రవస్తువుల స్పర్శ కలిగిన తామ్ర, సువర్ణపాత్రలు కడిగినచో శుద్ధమవుతాయి. తామ్రపాత్ర పులుపును రాసి నీటితో కడిగిన శుద్ధమవుతుంది. కాంస్యలోహపాత్రలు క్షారముల చేత శుద్ధమవుతాయి. ముత్యములు మొదలగునవి కేవలం నీటితో కడిగిన మాత్రముననే శుద్ధమవుతాయి.

అబ్జానాం చైవ భాండానాం సర్వస్యాశ్మమయస్య చ ।
శాకరజ్జుమూలఫల వై దలానాం తథైవ చ ॥3॥

జలము నుండి పుట్టిన శంఖాదులతో చేసిన పాత్రలు, రాతిపాత్రలు, మూలికలు, త్రాళ్ళు, పుష్పములు, వేళ్ళు, వెదురు మొదలైన వాటితో తయారుచేసిన వస్తువులు నీటితో కడిగిన శుద్ధమవుతాయి.

మార్జనాద్యజ్ఞపాత్రానాం పాణినా యజ్ఞకర్మణి ।
ఉష్ణాంబునా సస్నేహానాం శుద్ధిః సమ్మార్జనాద్గృహే ॥4॥

యజ్ఞకర్మలందుపయోగించు యజ్ఞపాత్రలు (కుడి) చేతితో కుశలతో మార్జనము చేసిన శుద్ధమవుతాయి. (నేయి లేదా తైలము తగిలి) జిడ్డుగా నున్న పాత్రలు వేడినీటితో శుద్ధమవుతాయి. చీపురుతో తుడిచి అలుకుటచే ఇల్లు శుద్ధమవుతుంది.

శోధనాన్మక్షణాద్వస్త్రే మృత్తికాద్భిర్విశోధనమ్ ।
బహువస్త్రే ప్రోక్షణాచ్చ దారవాణాం చ తత్క్షణాత్ ॥5॥

శోధన, ప్రోక్షణలచే వస్త్రములు శుద్ధమవుతాయి. మృత్తికోదకముతో శోధనం చేయాలి. వస్త్ర సమూహము నీరు చల్లుటతో శుద్ధమవుతుంది. దారుపాత్రులు చెక్కుటచే శుద్ధమవుతాయి.

ప్రోక్షణాత్సంహతానాం తు ద్రవాణాం చ తథోత్ప్లవాత్ ।
శయనాసనయానానాం శూర్పస్య శకటస్య చ ॥6॥

శుద్ధిః సంప్రోక్షణాజ్జ్ఞేయా పలాలేంధనయోస్తథా ।
సిద్ధార్థకానాం కల్కేన శృంగదంతమయస్య చ ॥7॥

దారువుతో చేయబడిన వస్తుసముదాయము ప్రోక్షణముతో శుద్ధమవుతుంది. నీటిపై తేలియాడునట్లు చేయుట వలన కొన్ని ద్రవములను శుద్ధి చేయతగును. శయనము, ఆసనము, వాహనము, చేట, శకటము, పలాల ఇంధనములు, జలసంప్రోక్షణముచే శుద్ధమవుతాయి. శృంగ–దంతాదులతో తయారుచేసిన వస్తువులు, పచ్చిఆవాలు ముద్దచేసి పూసినచో శుద్ధమవుతాయి.

గోవాలైః పలపాత్రాణామస్థ్నాం స్యాచ్ఛృంగవత్తథా ।
నిర్యాసానాం గుడానాం చ లవణానాం చ శోషణాత్ ॥8॥

కుసుంభకుసుమానాం చ ఊర్ణాకార్పాసయోస్తథా ।
శుద్ధం నదీగతం తోయం పణ్యం తద్వత్ప్రసారితమ్ ॥9॥

ఎముకలు, దంతములతో చేసిన వస్తువులు ఆవుతోక వెంట్రుకలతో రాయగా శుద్ధమవుతాయి. జిగురు బెల్లము, ఉప్పు, కుసుంభపుష్పము, ఉన్ని, పత్తి ఎండలో ఎండబెట్టుటవలన శుద్ధమవుతాయి. నదీజలము సర్వదా శుద్ధము. ఆపణములో అమ్ము వస్తువులన్నీ శుద్ధములు.

ముఖవర్జం చ గౌః శుద్ధా శుద్ధమశ్వాజయోర్ముఖమ్ ।
నారీణాం చైవ వత్సానాం శకునీనాం శునో ముఖమ్ ॥10॥
ముఖైః ప్రస్రవణే వృత్తే మృగయాయాం సదా శుచి ।

ముఖము తప్ప ఆవు యొక్క అవయవములన్నీ శుద్ధములే. గుర్రము, మేకయొక్క ముఖములు శుద్ధములు. స్త్రీల యొక్క ముఖము, ఆవు లేగదూడ ముఖము, (చెట్టుమీద పండ్లు కొట్టిన) పక్షుల ముఖము, (వేటాడు సమయమున) కుక్కల ముఖము శుద్ధములు, పవిత్రములు, శుభములు.

భుక్త్వా క్షుత్వా తథా సుప్త్వా పీత్వా చాంభో విగాహ్య చ ॥11॥
రథ్యామాక్రమ్య చాచా మే ద్వాసో విపరిధాయ చ ।
మార్జారశ్చంక్రమాచ్ఛుద్ధశ్చతుర్థేఽహ్ని రజస్వలా ॥12॥

భోజనము, ఉమ్మి వేయుట, నిదురించుట, నీరు త్రాగుట, స్నానము, మార్గగమనము, వస్త్రధారణము,ఈ పనులు చేసిన తరువాత ఆచమనం చేయాలి. పిల్లి అటు ఇటు తిరుగుటచే శుద్ధమవును. రజస్వల నాలుగవ దినమున శుద్ధ అగును.

స్నాతా స్త్రీ పంచమే యోగ్యా దైవే పిత్ర్యే చ కర్మణి ।
పంచాపానే దశైకస్మిన్నుభయోః సప్తమృత్తికాః ॥13॥

ఏకాం లింగే మృదం దద్యాత్కరయోస్త్రిద్విమృత్తికాః ।
బ్రహ్మచారివనస్థానాం యతీనాం చ చతుర్గుణమ్ ॥14॥

శ్రీఫలైరంశుపట్టానాం క్షౌమాణాం గౌరసర్షపైః ।
శుద్ధిః పర్యుక్ష్య తోయేన మృగలోమ్నాం ప్రకీర్తితా ॥15॥

పుష్పాణాం ఫలానాం చ ప్రోక్షణాజ్జలతోఽఖిలమ్ ॥16॥

ఋతుస్నాత అయిన స్త్రీ అయిదవరోజున దేవ, పితృకార్యములలో పాల్గొనవచ్చును. శౌచానంతరము మట్టిచేతులతో గుదమును అయిదు సార్లు, చేతులను పది మార్లు, రెండుచేతులను ఏడుసార్లు, లింగమును ఒకసారి కడిగికొని శుద్ధం చేసుకోవాలి. బ్రహ్మచారి, వానప్రస్థ, సన్యాసాశ్రములవారికి దీనికి నాలుగురెట్లు శౌచము విధించబడింది. పట్టుగుడ్డలను బిల్వఫలముల గుజ్జుచేతను, క్షామములను తెల్లఆవాలు తోను, మృగచర్మ, రోమాదులతో నిర్మితములగు వస్త్రములను, ఫలపుష్పములను నీరు చల్లుటచేత శుద్ధిచేయవచ్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ద్రవ్యశుద్ధికథనం నామ షట్పంచాశదధికశతతమోఽధ్యాయః ॥156॥

అగ్నిమహాపురాణంలో ద్రవ్యశుద్ధి కథనం అనే నూట యేబది ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తపంచాశదధికశతతమోऽధ్యాయః – నూట యేబది యేడవ అధ్యాయం

శావాశౌచాది – శావాశౌచాదులు

పుష్కర ఉవాచ –పుష్కరుడు చెప్పసాగాడు.

ప్రేతశుద్ధిం ప్రవక్ష్యామి సూతికాశుద్ధిమేవ చ ।
దశాహం శావమాశౌచం సపిండేషు విధీయతే ॥1॥

ఇపుడు ప్రేతశుద్ధిని, సూతికాశుద్ధిని చెబుతాను. సపిండుల (మూలపురుషుని మొదలు ఏడవతరము వరకు వుండువారి)లో మరణాశౌచము పది దినములు.

జననే చ తథా శుద్ధిర్బ్రాహ్మణానాం భృగూత్తమ ।
ద్వాదశాహేన రాజన్యః పక్షాద్వైశ్యోऽథ మాసతః ॥2॥

శూద్రోऽనులోమతో దాసే స్వామితుల్యం త్వశౌచకమ్ ।
షడ్భిస్త్రిభిరథైకేన క్షత్రవిట్శూద్రయోనిషు ॥3॥

జనన అశౌచము కూడా అన్నే దినములు. పరశురామా! ఇది బ్రాహ్మణుల విషయమున చెప్పిన అశౌచము. క్షత్రియులకు పండ్రెండు దినములు, వైశ్యులకు పదిహేను దినములు, శూద్రులకు ఒక మాసము అశౌచము. (అనులోమజాతికి చెందినవారికి, వారి స్వామికి ఎన్ని రోజులు అశౌచములో వీరికిని అన్ని రోజులే అశౌచములు. క్షత్రియ, వైశ్య, శూద్రులు జనన అశౌచము నుండి) క్రమముగా ఆరు, మూడు, ఒక రోజులో శుద్ధులౌతారు.

బ్రాహ్మణః శుద్ధిమాప్నోతి క్షత్రియస్తు తథైవ చ ।
విట్శూద్రయోనిః శుద్ధిః (ద్ధః) స్యాత్క్రమాత్పరశురామకః ॥4॥

పరశురామా! బ్రాహ్మణ, క్షత్రియ వైశ్య శూద్రులును ఇదేవిధంగా శుద్ధిని పొందుతారు.

షడ్రాత్రేణ త్రిరాత్రేణ షడ్భిః శూద్రే తథా విశః ।
ఆదంతజననాత్సద్యా ఆచూడాన్నైశికీ శ్రుతిః ॥5॥

త్రిరాత్రమావ్రతాదేశాద్దశరాత్రమతః పరమ్ ।
ఊనత్రైవార్షికే శూద్రే పంచాహాచ్ఛుద్ధిరిష్యతే ॥6॥

ఒక్కొక్కసారి బ్రాహ్మణుడు ఆరురాత్రుల తరువాత, క్షత్రియుడు మూడురాత్రుల తరువాత, శూద్ర–వైశ్య జాతులిరువురూ ఆరు రాత్రుల తరువాత శుద్ధులవుతారు. (పుట్టిన శిశువు) దంత ఉత్పత్తికి ముందే మరణించిన, జనన అశౌచము సద్యఃశుద్ధి (వెంటనే) కలుగుతుంది. దంతములు వచ్చి చూడాకరణమునకు ముందు మరణించిన త్రిరాత్రాశౌచము. ఉపనయనము తరువాత మరణించిన దశరాత్రాశౌచము వుండును. మూడు సంవత్సరముల లోపు వున్న బాలుడు మరణించిన శూద్రునకు ఐదు రోజుల తరువాత అశౌచనివృత్తి కలుగును.

ద్వాదశాహేన శుద్ధిః స్యాదతీతే వత్సరత్రయే ।
గతైః సంవత్సరైః షడ్భిః శుద్ధిర్మాసేన కీర్తితా ॥7॥

మూడేళ్ళు వయసు దాటిన తరువాత మరణించిన, శిశువుకు పంద్రెండవ రోజునను, ఆరేళ్ళ తరువాత మరణించిన ఒక నెల రోజుల తరువాత అశౌచము తొలగును.

స్త్రీణామకృతచూడానాం విశుద్ధిర్నైశికీ స్మృతా ।
తథా చ కృతచూడానాం త్ర్యహాచ్ఛుధ్యంతి బాంధవాః ॥8॥

చూడాకర్మ సంస్కారం జరగని కన్య మరణించిన ఒక్కరాత్రి మరణాశౌచముండును. చూడాకర్మ జరిగిన తరువాత మరణించిన కన్య బంధువులకు మూడు దినముల తరువాత అశౌచము తొలగును.

వివాహితాసు నాశౌచం పితృపక్షే విధీయతే ।
పితృగృహే ప్రసూతానాం విశుద్ధిర్నైశికీ స్మృతా ॥9॥

వివాహితస్త్రీల మరణాశౌచము పితృకులమువారికి వుండదు. తండ్రియింటిలో పుత్రిక బిడ్డను కన్నచో జాతా శౌచము ఒక్కరాత్రి మాత్రమే వుండును.

సూతికా దశరాత్రేణ శుద్ధిమాప్నోతి నాన్యథా ।
వివాహితా హి చేత్కన్యా మ్రియతే పితృవేశ్మని ॥10॥

తస్యాస్త్రిరాత్రాచ్ఛుధ్యంతి బాంధవా నాత్ర సంశయః ।
సమానం లఘ్వశౌచం తు ప్రథమేన సమాపయేత్ ॥11॥

అసమానం ద్వితీయేన ధర్మరాజవచో యథా ।

ప్రసవించినస్త్రీ మాత్రము పదిరోజుల తరువాత శుద్ధురాలగును. వివాహితకన్య పితృగృహమున మరణించిన పితృకులమువారికి అశౌచము మూడు రాత్రులుండును. సమాన అశౌచమునకు ముందు శుద్ధి చేసుకోవాలి. అసమానాశౌచమునకు తరువాత శుద్ధి చేసుకోవలెనని ధర్మరాజు మతము.

దేశాంతరస్థః శ్రుత్వా తు కుల్యానాం మరణోద్భవౌ ॥12॥

యచ్ఛేషం దశరాత్రస్య తావదేవాశుచిర్భవేత్ ।
అతీతే దశరాత్రే తు త్రిరాత్రమశుచిర్భవేత్ ॥13॥

దేశాంతరములలో ఉన్నవాడు జాతమరణ అశౌచములను విన్నపుడు పదిరోజులలో మిగిలిన రోజులకు మాత్రమే అశౌచము పట్టవలెను. పదిరోజుల తరువాత విన్నచో మూడు రోజులు అశౌచము పట్టవలెను.

తథా సంవత్సరేఽతీతే స్నాత ఏవ విశుధ్యతి ।
మ (మా)తామహే తథాఽతీతే ఆచార్యే చ తథామృతే ॥14॥

సంవత్సరము దాటిన తరువాత జాతమరణ వార్తలను విన్నవాడు స్నానమాత్రముతో శుద్ధుడవుతాడు. అటులనే మాతామహుడు లేదా ఆచార్యుడు మరణించినను స్నానమాత్రముతో శుద్ధుడవుతాడు.

రాత్రిభిర్మాసతుల్యాభిర్గర్భస్రావే విశోధనమ్ ।
సపిండే బ్రాహ్మణే వర్ణాః సర్వ ఏవావిశేషతః ॥15॥

దశరాత్రేణ శుధ్యంతి ద్వాదశాహేన భూమిపః ।
వైశ్యాః పంచదశాహేన శూద్రా మాసేన భార్గవ ॥16॥

భార్గవా! గర్భస్రావము ఎన్నవ మాసమున జరిగినదో, అన్ని రాత్రుల తరువాత ఆ స్త్రీ శుద్ధి అగును. సపిండ బ్రాహ్మణకులము నందు అశౌచము అయినచో అందరికీ పది రోజుల తరువాతనే శుద్ధి కలుగును. క్షత్రియులకు పదుకొండు రోజులలోను, శూద్రునకు ఒక మాసము తరువాతను శుద్ధి కలుగును.

ఉచ్ఛిష్టసన్నిధావేకం తథా పిండం నివేదయేత్ ।
కీర్తయేచ్చ తథా తస్య నామగోత్రే సమాహితః ॥17॥

(శ్రాద్ధమునందు) ఉచ్ఛిష్ట సమీపమున వేదిని ఏర్పరచి, మరణించినవాని గోత్ర నామముల నుచ్చరించుచు భక్తితో పిండప్రదానం చేయాలి.

భుక్తవత్సు ద్విజేంద్రేషు పూజితేషు ధనేన చ ।
విసృష్టాక్షతతోయేషు గోత్రనామానుకీర్తనైః ॥18॥

బ్రాహ్మణులు భుజించిన తరువాత వారిని పూజించి, ధనముతో సత్కరించి, నామ-గోత్రోచ్చారణ పూర్వకముగా అక్షితసహితజలమును విడువవలెను.

చతురంగులవిస్తారం తత్ఖాతం తావదంతరమ్ ।
వితస్తిదీర్ఘం కర్తవ్యం వికర్షూణాం తథా త్రయమ్ ॥19॥

వికర్షూణాం సమీపే చ జ్వాలయేజ్జ్వలనత్రయమ్ ।
సోమాయ వహ్నయే రామ యమాయ చ సమాసతః ॥20॥

జుహుయాదాహుతీః సమ్యక్సర్వత్రైవ చతుస్త్రయః ।
పిండనిర్వపణం కుర్యాత్ప్రాగ్వదేవ పృథక్పృథక్ ॥21॥

నాలుగు అంగుళముల వెడల్పు, అంతే లోతుగల జానెడు గోతిని త్రవ్వి అందులో మూడు వికర్షువులను తయారు చేసి, వాటితో మూడు అగ్నులను ప్రజ్వలింపజేయాలి. ఓ రామా! ఆ అగ్నులందు మూడేసి లేదా నాలుగేసి ఆహుతులను సోమ, వహ్ని, యమ దేవతలకు సమర్పించాలి. అటులనే (మరణించిన వారికి) ఇంతకు ముందు వలె అన్నిచోట్లను పిండప్రదానము వేరు వేరుగా చేయాలి.

అన్నేన దధ్నా మధునా తథా మాంసేన పూరయేత్ ।
మధ్యే చేదధిమాసః స్యాత్కుర్యాదభ్యధికం తు తత్ ॥22॥

పిండములను అన్నము, పెరుగు, తేనె, మినుములతో చేయవలెను. ఆ సంవత్సరమున అధికమాసమున్నచో దానికొక పిండము అధికంగా చేయాలి.

అథవా ద్వాదశాహేన సర్వమేతత్సమాపయేత్ ।
సంవత్సరస్య మధ్యే చ యది స్యాదధిమాసకః ॥23॥

లేదా పండ్రెండు మాసముల మాసికశ్రాద్ధములన్నియు పండ్రెండవ రోజుననే పూర్తిచేయాలి.

తదా ద్వాదశకే శ్రాద్ధే కార్యం తదధికం భవేత్ ।
సంవత్సరే సమాప్తే తు శ్రాద్ధం శ్రాద్ధవదాచరేత్ ॥24॥

ఆ సంవత్సరమున అధికమాసం రానున్నచో ద్వాదశాహశ్రాద్ధదినముననే ఆ మాసము కొరకు ఒక పిండమును అధికముగా నీయవలెను. సంవత్సరము పూర్తిఅయిన తరువాత శ్రాద్ధమును సామాన్యశ్రాద్ధము వలెనే చేయాలి.

ప్రేతాయ తత ఊర్ధ్వం చ తస్యైవ పురుషత్రయే ।
పిండాన్వినిర్వపేత్తద్వచ్చతురస్తు సమాహితః ॥25॥

సపిండీకరణశ్రాద్ధమునందు ప్రేతకు పిండము వేరుగా ఇచ్చి తరువాత మూడు తరముల పితరులకు మూడు పిండములు వేరు వేరుగా నీయవలెను. ఈ విధంగా నాలుగు పిండములను శ్రద్ధతో నీయాలి.

సంపూజ్య దత్వా పృథివీ సమానా ఇతి చాప్యథ ।
యోజయేత్ప్రేతపిండం తు పిండేష్వన్యేషు భార్గవ ॥26॥

ప్రేతపాత్రం చ పాత్రేషు తథైవ వినియోజయేత్ ।
పృథక్పృథక్ప్రకర్తవ్యం కర్మైతత్కర్మపాత్రకే ॥27॥

ఓ భార్గవా! పిండములను పూజించి దానముల నిచ్చి, 'పృథివీ తే పాత్రమ్' 'యే సమానాః" ఇత్యాది మంత్రములను పఠించుచు, యథోచితకర్మ చేసి ప్రేతపిండమును మూడు భాగములు చేసి, వాటిని వరుసగా పితృ-పితామహ-ప్రపితామహ పిండములందు కలిపి వేయాలి. అంతకు ముందు ప్రేతార్ఘ్యపాత్రలను పిత్రాద్యర్ఘ్యపాత్రలతో కలిపివేయవలెను ఈ రెండు పనులను వేరు వేరుగా చేయుట మంచిది.

మంత్రవర్జమిదం కర్మ శూద్రస్య తు విధీయతే ।
సపిండీకరణం స్త్రీణాం కార్యమేవం తదా భవేత్ ॥28॥

శూద్రునకు ఈ శ్రాద్ధకర్మను మంత్రరహితముగా చేయాలి. స్త్రీల సపిండీకరణమును ఆ సమయము నందు ఈ విధంగానే చేయాలి.

శ్రాద్ధం కుర్యాచ్చ ప్రత్యబ్దం ప్రేతే కుంభాన్నమబ్దకమ్ ।
గంగాయాః సికతా ధారా యథా వర్షతి వాసవే ॥29॥

శక్యా గణయితుం లోకే న త్వతీతాః పితామహాః ।
కాలే సతతగే స్థైర్యం నాస్తి తస్మాత్క్రియాం చరేత్ ॥30॥

పితృదేవతలకు ప్రతి సంవత్సరము శ్రాద్ధము చేయాలి. ప్రేతకు మాత్రము సాన్నోదక, కుంభదానము ఒక సంవత్సరము పాటు చేయాలి. వర్షాకాలము నందు గంగానదిలోని ఇసుకను లెక్క పెట్టవచ్చునేమో గాని లోకమునందు అతీతులయిన పితరులను లెక్క పెట్టలేము. కాలము నిరంతరము గమనశీలి. దానికి స్థిరత్వముండదు. అందువలన కర్మలను తప్పక చేయుచుండాలి.

దేవత్వే యాతనాస్థానే ప్రేతః శ్రాద్ధం కృతం లభేత్ ।
నోపకుర్యాన్నరః శోచన్ ప్రేతస్యాత్మన ఏవ వా ॥31॥

మరణించినవారు దేవత్వమును పొందివున్ననూ, శ్రాద్ధమును అచటనే గ్రహించును. మరణించినవానిని గురించి ఏడ్చువాడు, తనకు గాని, మరణించినవానికి గాని ఉపకారమును చేసినవాడు కాజాలడు.

భృగ్వగ్నిపాశకాంభోభిర్మృతానామాత్మఘాతినామ్ ।
పతితానాం చ నాశౌచం విద్యుచ్ఛస్త్రహతాశ్చ యే ॥32॥

పర్వతము నుండి దుమికి, అగ్నిలో పడి, ఉరి వేసుకొని, నీట మునిగి, ఆత్మహత్య చేసుకున్నవారి మరణము యొక్క అశౌచము బంధువులకు తగలదు. పిడుగు వలన, శస్త్రఘాతము వలన మరణించినవారి వలన కూడా అశౌచము ఉండదు.

యతివ్రతిబ్రహ్మచారినృపకారుకదీక్షితాః ।
రాజాజ్ఞాకారిణో యే చ స్నాయాద్వై ప్రేతగామ్యపి ॥33॥

యతులకు, వ్రతులకు, బ్రహ్మచారులకు, రాజులకు, శిల్పులకు దీక్షితులకు అశౌచము వుండదు. రాజాజ్ఞ పాలనమున మరణించినవారికిని అశౌచముండదు. వీరి శవయాత్రలలో పాల్గొనినవారు స్నానముచే శుద్ధు లగుదురు.

మైథునే కటధూమే చ సద్యః స్నానం విధీయతే ।
ద్విజం న నిర్హరేత్ప్రేతం శూద్రేణ తు కథంచన ॥34॥

న చ శూద్రం ద్విజేనాపి తయోర్దోషో హి జాయతే ।
అనాథవిప్రప్రేతస్య వహనాత్స్వర్గలోకభాక్ ॥35॥

మైథునము తరువాత, మండుతున్న కాటినుండి వెలువడిన ధూమము తాకినను వెంటనే స్నానం చేయాలి. మరణించిన బ్రాహ్మణుని శూద్రుని చేత మోయించకూడదు. అట్లే శూద్రుని బ్రాహ్మణుని చేత మోయించరాదు. అట్లు చేసిన ఇద్దరికీ దోషమంటును. అనాథబ్రాహ్మణశవమును మోసి అంత్యేష్టికి తీసుకొని వెళ్ళువాడు స్వర్గమును పొందును.

సంగ్రామే జయమాప్నోతి ప్రేతేఽనాథే చ కాష్ఠదః ।
సంకల్ప్య బాంధవం ప్రేతమపసవ్యేన తాం చితిమ్ ॥36॥

పరిక్రమ్య తతః స్నానం కుర్యుః సర్వే సవాససః ।
ప్రేతాయ చ తథా దద్యుస్త్రీంస్త్రీంశ్చైవోదకాంజలీన్ ॥37॥

అనాథప్రేతసంస్కారమునకై కాష్ఠమునిచ్చువాడు యుద్ధమునందు విజయమును పొందును. శవమును చితిపై నుంచి, దహించి, బంధువులు చితికి అపసవ్యముగ ప్రదక్షిణము చేసి, సచేలస్నానమాచరించి, ప్రేతనిమిత్తము మూడు పర్యాయములు జలాంజలి నీయాలి.

ద్వార్యశ్మని పదం దత్త్వా ప్రవిశేయుస్తథా గృహమ్ ।
అక్షతాన్నిక్షిపేద్వహ్నౌ నింబపత్రం విదశ్య చ ॥38॥

గృహద్వారమునందు మొదట ఱాతిపై పాదము నుంచి అగ్నిలో అక్షతలు వేసి, వేపాకులు నమలి, ఇంటిలో ప్రవేశించాలి.

పృథక్శయీరన్ భూమౌ చ క్రీతలబ్ధా(ఘ్వా)శనో భవేత్ ।
ఏకః పిండః దశాహే తు శ్మశ్రుకర్మకరః శుచిః ॥39॥

ఇంటిలోని వారు ఆ రోజున కొన్న ఆహారమును స్వల్పముగా భుజించి, అందరికి దూరముగ నేలపై చాప వేసుకొని నిదురించాలి. పదిరోజుల వరకు రోజుకొక పిండమును ప్రదానం చేయాలి. పదవరోజున పిండము నిచ్చిన తరువాత క్షౌరము చేయించుకొనుటచే పరిశుద్ధుడగును.

సిద్ధార్థకైస్తిలైర్విద్వాన్ మజ్జేద్వాసోఽమ్బరం దధత్ ।
అజాతదంతే తనయే శిశౌ గర్భస్రుతే తథా ॥40॥

కార్యో నైవాగ్నిసంస్కారో నైవ చాస్యోదకక్రియా ।
చతుర్థే చ దినే కార్యస్తథాఽస్థ్నాం చైవ సంచయః ॥41॥

అస్థిసంచయనాదూర్ధ్వమంగస్పర్శో విధీయతే ॥42॥

పదవరోజున ఆవాలు, తిలలను శరీరమునకు పూసుకొని, నీటిలో మునిగి స్నానముచేసి నూతనవస్త్రములు ధరించాలి. దంతోత్పత్తికిపూర్వమే మరణించిన బాలునకు, గర్భస్రావముచే పోయిన శిశువునకు దహనసంస్కార జలాంజలులు వుండవు. శవదహనసంస్కారానంతరము నాలుగవ రోజున అస్థిసంచయము చేయాలి. అస్థిసంచయము తరువాత అంగస్పర్శ విధించబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శావాశౌచకథనం నామ సప్తపంచాశదధికశతతమోఽధ్యాయః ॥157॥

అగ్నిమహాపురాణంలో శావాశౌచాదులు అనే నూట యాబది ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టపంచాశదధికశతతమోఽధ్యాయః – నూట యేబది యెనిమిదవ అధ్యాయం

స్రావాద్యశౌచమ్ – స్రావాద్యశౌచం

పుష్కర ఉవాచ – పుష్కరుడు చెప్పసాగాడు.

స్రావాశౌచం ప్రవక్ష్యామి మన్వాదిమునిసమ్మతమ్ ।
రాత్రిభిర్మాసతుల్యాభిర్గర్భస్రావే త్ర్యహేణ వా ॥1॥

చాతుర్మాసికపాతాంతే దశాహం పంచమాసతః ।
రాజన్యే చ చతూరాత్రం వైశ్యే పంచాహమేవ చ ॥2॥

అష్టాహేన తు శూద్రస్య ద్వాదశాహాదతః పరమ్ ।
స్త్రీణాం విశుద్ధి రుదితా స్నానమాత్రేణ వై పితుః ॥3॥

మన్వాది ఋషులు ప్రవచించిన గర్భస్రావ అశౌచమును చెబుతాను. నాలుగవ మాసమువరకు జరిగిన గర్భపాతమునకు ఎన్ని మాసములో అన్ని రాత్రులు బ్రాహ్మణస్త్రీకి అశౌచము. లేదా మూడు రోజులు మాత్రము అశౌచముండును. అయిదవ, ఆరవ నెలలలో జరిగిన గర్భస్రావానికి పదిరోజులు అశౌచము. క్షత్రియులకు నాలుగు రాత్రులు, వైశ్యులకు ఐదు రాత్రులు, శూద్రునకు ఎనిమిది దినములు అశౌచము ఉండును. ఏడు మాసముల కంటె అధికమైనచో అందరు స్త్రీలకు పండ్రెండు రోజులు అశుద్ధి. అశౌచము స్త్రీలకు మాత్రమే. తండ్రికి స్నాన మాత్రముననే శుద్ధి కలుగును.

న స్నానం హి సపిండే స్యాత్త్రిరాత్రం సప్తమాష్టయోః ।
సద్యః శౌచం సపిండానామాదంతజననాత్తథా ॥4॥

సపిండులకు ఆరు మాసముల వరకు శౌచము లేదు. ఏడు ఎనిమిది మాసములలో స్రావము జరిగిన మూడు రాత్రులు అశౌచము. దంతజననమునకు ముందే మృత్యువైనచో సపిండులకు సద్యఃశౌచము.

ఆచూడాదేకరాత్రం స్యాదావ్రతాచ్చ త్రిరాత్రకమ్ ।
దశరాత్రం భవేదస్మాన్ మాతాపిత్రోస్త్రిరాత్రకమ్ ॥5॥

చూడాకరణము లోపల కలుగు అశౌచమునకు ఒక రాత్రి, ఉపనయనము లోపల కలుగు అశౌచమునకు మూడు రాత్రులు, అది దాటిన తల్లిదండ్రులిద్దరికీ తరువాత పది రాత్రులు అశౌచము.

అజాతదంతే తు మృతే కృతచూడేఽర్భకే తథా ।
ప్రేతే న్యూనే త్రిభిర్వర్షైర్మృతే శుద్ధిస్తు నైశికీ ॥6॥

ద్వ్యహేన క్షత్రియే శుద్ధిస్త్రిర్వైశ్యే మృతే తథా ।
శుద్ధిః శూద్రే పంచభిః స్యాత్ప్రాగ్వివాహాద్ద్విషట్ త్వహః ॥7॥

దంతములు రాకమునుపే మృతుడైతే మూడు రాత్రులు, చూడాకరణానికి ముందు మృత్యువు కలిగినను మూడు రాత్రులే. మూడు సంవత్సరముల లోపు బ్రాహ్మణబాలుడు మృతుడైన సపిండులకు ఒక రాత్రి అశౌచము. బాలుడు మరణించిన క్షత్రియులకు రెండు రోజులు, వైశ్యులకు మూడు రోజులు, శూద్రులకు అయిదు రోజులు అశౌచము.

యత్ర త్రిరాత్రం విప్రాణామశౌచం సంప్రదృశ్యతే ।
తత్ర శూద్రే ద్వాదశాహః షణ్ణవక్షత్రవైశ్యయోః ॥8॥

బ్రాహ్మణులకు మూడు రోజుల అశౌచము చెప్పినచోట శూద్రులకు పండ్రెండు రోజులు, క్షత్రియులకు ఆరు రోజులు, వైశ్యులకు తొమ్మిది రోజులు అశౌచములు.

ద్వ్యబ్దే నైవాగ్నిసంస్కారో మృతే తం నిఖనేద్భువి ।
న చోదకక్రియా తస్య నామ్ని చాపి కృతే సతి ॥9॥

రెండు సంవత్సరముల బాలునకు అగ్నిసంస్కారము లేదు. వానిని భూమిలో పాతిపెట్టాలి. అతనికి ఉదకక్రియ కూడా వుండదు. నామకరణము అయిన బాలునికిని ఇదే విధానం ననుసరించాలి.

జాతదంతస్య వా కార్యా స్యాదుపనయాద్దశ ।
ఏకాహాచ్ఛుధ్యతే విప్రో యోఽగ్నివేదసమన్వితః ॥10॥

జాతదంతునికి అగ్నిసంస్కారము, ఉదకదానం చేయాలి. ఉపనయనము తరువాత మరణించిన పదిరోజులు అశౌచము. వేదాధ్యయనం, అగ్నిహోత్రం చేయు బ్రాహ్మణుడు ఒక్క దినమునకే పరిశుద్ధుడగును.

హీనే హీనతరే చైవ త్ర్యహశ్చతురహస్తథా ।
పంచాహేనాగ్నిహీనస్తు దశాహాద్బ్రాహ్మణబ్రువః ॥11॥

అతని కంటే హీనుడు (తక్కువవాడు) మూడు దినములు, హీనతరుడు (చాల తక్కువవాడు) నాలుగు దినముల తరువాత శుద్ధుడగును. అగ్నిహెూత్రముచేయని బ్రాహ్మణునకు అయిదుదినములు అశౌచము. పేరుకు బ్రాహ్మణుడనబడువానికి పదిరోజులు అశౌచము.

క్షత్రియో నవసప్తాహాచ్ఛుధ్యేద్విప్రో గుణైర్యుతః ।
దశాహాత్సగుణో వైశ్యో వింశాహాచ్ఛూద్ర ఏవ చ ॥12॥

సద్గుణవంతుడయిన బ్రాహ్మణుడు ఏడు దినములలోను, గుణవంతుడయిన క్షత్రియుడు తొమ్మిది దినములలోను, వైశ్యుడు పది దినములలోను, శూద్రుడు ఇరువది దినములలోను శుద్ధుడగును.

దశాహాచ్ఛుధ్యతే విప్రో ద్వాదశాహేన భూమిపః ।
వైశ్యః పంచదశాహేన శూద్రో మాసేన శుధ్యతి ॥13॥

సాధారణమగు పరిస్థితులలో సాధారణుడగు బ్రాహ్మణుడు పది దినములలోను, క్షత్రియుడు పన్నెండు దినములలోను, వైశ్యుడు పదునైదు దినములలోను శూద్రుడు ఒక మాసమునకు శుద్ధుడవుతాడు.

గుణోత్కర్షే దశాహాప్తౌ త్ర్యహమేకాహకం త్ర్యహే ।
ఏకాహాప్తౌ సద్యః శౌచం సర్వత్రైవం సమూహయేత్ ॥14॥

గుణాధిక్యము వున్నచో పదిరోజుల అశౌచము మూడు రోజులలోను, మూడురోజుల అశౌచము ఒక్క రోజులోను, ఒక్కరోజు అశౌచము తక్షణమే తొలగిపోవును. ఇట్లే అన్ని చోట్లను వూహించాలి.

దాసాంతేవాసిభృతకాః శిష్యాశ్చైకత్రవాసినః ।
స్వామితుల్యమశౌచం స్యాన్మృతే పృథక్పృథగ్భవేత్ ॥15॥

దాసులు, శిష్యులు, భృత్యులు మొదలగువారు తమ స్వామి లేదా గురువుతో కలిసి నివసించునపుడు ఆ స్వామి లేదా గురువు ఇంట ఎవరు మరణించినను వారందరికీ (గురువు) కుటుంబములోని వారితో సమానంగా అశౌచముండును.

మరణాదేవ కర్తవ్యం సంయోగో యస్య నాగ్నిభిః ।
దాహాదూర్ధ్వమశౌచం స్యాద్యస్య వైతానికో విధిః ॥16॥

అశౌచ సమయమును అగ్నిసంస్కారమును బట్టి కాకుండా మరణదినము నుండియే పరిగణించాలి. కాని వైతానికవిధి ననుసరించి అశౌచము దహనసంస్కారం తరువాతనే ఆరంభమగును.

సర్వేషామేవ వర్ణానాం త్రిభాగాత్స్పర్శనం భవేత్ ।
త్రిచతుష్పంచదశభిః స్పృశ్యవర్ణాః క్రమేణ తు ॥17॥

అన్ని వర్ణములవారికి మూడవవంతు అశౌచము గడిచిన తరువాత స్పర్శాధికారము సిద్ధించును. ఈ నియమాన్ననుసరించి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు క్రమముగా మూడు, నాలుగు, అయిదు, పది రోజుల తరువాత స్పర్శార్హులు అవుతారు.

చతుర్థే పంచమే చైవ సప్తమే నవమే తథా ।
అస్థిసంచయనం కార్యం వర్ణానామనుపూర్వశః ॥18॥

బ్రాహ్మణాదులు అస్థిసంచయము వరుసగ నాలుగు, అయిదు, ఏడు, తొమ్మిది దినములందు చేయాలి.

అహస్త్వదత్తకన్యాసు ప్రదత్తాసు త్ర్యహం భవేత్ ।
పక్షిణీ సంస్కృతాస్వేవ స్వస్రాదిషు విధీయతే ॥19॥

వివాహము గాని కన్య మరణించినపుడు ఆమె బంధువులకు ఒక రోజు, వివాహితస్త్రీ మరణించినపుడు మూడు రోజులు అశౌచము. వివాహిత అయిన పుత్రిక గాని, సోదరి గాని మరణించిన రెండు దినముల ఒక రాత్రి అశౌచము.

పితృగోత్రం కుమారీణాం వ్యూఢానాం భర్తృగోత్రతా ।
జలప్రదానం పిత్రే చ ఉద్వాహే చోభయత్ర తు ॥20॥

కన్యలకు తండ్రిగోత్రమే గోత్రము. వివాహితులకు భర్తగోత్రమే గోత్రము. వివాహమైన కుమార్తెకు జలదానవిధి తండ్రికి, భర్తకు ఇద్దరికీ వుండును.

దశాహోపరి పిత్రోశ్చ దుహితుర్మరణే త్ర్యహమ్ ।
సద్యః శౌచం సపిండానాం పూర్వం చూడాకృతేర్ద్విజ ॥21॥

జన్మించిన పది దినముల తరువాత చూడాకరణమునకు ముందు పుత్రిక మరణించిన మాతాపితరులకు మూడు దినములు అశౌచము. ఇతర సపిండబంధువులకు తాత్కాలిక అశౌచము వుండును.

ఏకాహతో హ్యావివాహాదూర్ధ్వం హస్తోదకాత్ర్యహమ్ ।
పక్షిణీ భ్రాతృపుత్రస్య సపిండానాం చ సద్యతః ॥22॥

చూడాకరణము తరువాత వివాహమునకు ముందు మరణించిన, బంధువులకు ఒక రోజు అశౌచము. వాగ్దానం తరువాత వివాహమునకు ముందు మరణించిన మూడు రోజుల అశౌచము. తరువాత ఆ కన్య భ్రాతృ పుత్రులకు రెండు రోజుల ఒకరాత్రి అశౌచము. అన్యసపిండులకు మాత్రము తాత్కాలికశుద్ధి.

దశాహాచ్ఛుధ్యతే విప్రో జన్మహానౌ స్వయోనిషు ।
షడ్భిస్త్రిభిరహై (ప్నై) కేన క్షత్రవిట్శూద్రయోనిషు ॥23॥

సజాతీయులలో జనన మరణములందు, కలిసి వున్న బ్రాహ్మణుల కుటుంబములందు పదిరోజులలో శుద్ధి జరుగును. క్షత్రియ, వైశ్య, శూద్రాదులు వరుసగా ఆరు, మూడు, ఒక్కరోజులలో పరిశుద్ధులవుతారు.

ఏతజ్జ్ఞేయం సపిండానాం వక్ష్యే చానౌరసాదిషు ।
అనౌరసేషు పుత్రేషు భార్యాస్వన్యగతాసు చ ॥24॥

పరపూర్వాసు చ స్త్రీషు త్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యతే ।
వృథా సంకరజాతానాం ప్రవ్రజ్యాసు చ తిష్ఠతామ్ ॥25॥

ఆత్మనస్త్యాగినాం చైవ నివర్తేతోదకక్రియా ।

ఈ అశౌచములన్నీ సపిండులకు సంబంధించినవి మాత్రమే. ఔరసులుకాని వారికి సంబంధించిన అశౌచాన్ని చెబుతాను విను. ఔరసులు కాని పుత్రులు, తనను విడిచి మరొకనితో సంబంధము పెట్టుకొనిన తన భార్యకాని, ముందుపరుని భార్యఅయిన తరువాత తన భార్య అయిన స్త్రీ గాని మరణించినపుడు అశౌచము మూడు రోజులు మాత్రమే వుండును. స్వధర్మమును వదలి తన జన్మను వ్యర్థము చేసుకొన్నవాడు, వర్ణసంకరముచేత జన్మించినవాడు, పరివ్రాజకుడు, విషాదుల ద్వారా ఆత్మహత్య చేసుకున్నవాడు - ఇటువంటి వారికి జలాంజలి ఇవ్వవలసిన పనిలేదు. (వారికి ఉదకక్రియా నివృత్తి జరిగిపోయినది).

మాత్రైకయా ద్విపితరౌ భ్రాతురావన్యగామినౌ ॥26॥

ఏకాహః సూతకే తత్ర మృతకే తు ద్వ్యహౌ (హం) భవేత్ ।
సపిండానామశౌచం హి సమానోదకతాం వదే ॥27॥

ఒక తల్లికి ఇద్దరు తండ్రుల ద్వారా పుట్టినవారిలో తానొక తండ్రి కొడుకై మరొకడు ఇంకొక తండ్రి కొడుకైనపుడు అట్టి సోదరుని విషయమున జాతాశౌచము ఒక రోజు, మృతాశౌచము రెండు రోజులు మాత్రమే. ఇంత వరకు సపిండుల అశౌచము చెప్పబడినది. ఇపుడు సమానోదకుల అశౌచాన్ని చెబుతాను.

బాలే దేశాంతరస్థే చ పృథక్పిండే చ సంస్థితే ।
సవాసా జలమాప్లుత్య సద్య ఏవ విశుధ్యతి ॥28॥

దేశాంతరమునందున్న సపిండశిశువు మరణించిన సచేలస్నానము చేతనే అశౌచము తొలగును.

దశాహేన సపిండాస్తు శుధ్యంతి ప్రేతసూతకే ।
త్రిరాత్రేణ సకుల్యాస్తు స్నానాచ్ఛుధ్యంతి గోత్రిణః ॥29॥

జనన మరణములందు సపిండులకు పదిదినములలో శుద్ధి కలుగును. ఒకే కులమునకు చెందిన అసపిండులకు మూడు రాత్రులలో శుద్ధి. సమానగోత్రులకు స్నానమాత్రముననే శుద్ధి కలుగును.

సపిండతా తు పురుషే సప్తమే వినివర్తతే ।
సమానోదకభావస్తు నివర్తేతాచతుర్దశాత్ ॥30॥

మనుషులలో సపిండత్వము ఏడవతరముతో తొలగిపోవును. పదునాలుగవతరము నుండి సమానోదక భావము తొలగును. (కొందరి మతము ననుసరించి జన్మనామముల జ్ఞానము (జ్ఞాపకము) లేనపుడు సమానోదక సంబంధము తొలగిపోవును).

జన్మనామస్మృతే వై తత్తత్పరం గోత్రముచ్యతే ।
విగతం తు విదేశస్థం శృణుయాద్యో హ్యనిర్దశమ్ ॥31॥

యచ్ఛేషం దశరాత్రస్య తావదేవాశుచిర్భవేత్ ।
అతిక్రాంతే దశాహే తు త్రిరాత్రమశుచిర్భవేత్ ॥32॥

జన్మించిన ఋషి వంశమును, పేరును గుర్తుచేయునది గోత్రము అనబడుతుంది. విదేశమునందు మరణించిన బంధువును గురించిన వార్త విన్నవాడు పదిరోజులలో మిగిలిన రోజులు మాత్రము అశౌచము పట్టవలెను. దశాహము దాటిన తరువాత మరణవార్త తెలిసినచో అశౌచము మూడు రోజులు పట్టవలెను.

సంవత్సరే వ్యతీతే తు స్పృష్ట్వైవాపో విశుధ్యతి ।
మాతులే పక్షిణీ రాత్రిః శిష్యర్త్విగ్బాంధవేషు చ ॥33॥

సంవత్సరము తరువాత మరణవార్త తెలిసినచో జలస్పర్శ మాత్రము చేతనే శుద్ధుడవుతాడు. మేనమామ, శిష్యుడు, ఋత్విక్కు, బంధువులు మరణించినపుడు ఒకపగలు, ఒకరాత్రి, ఒకపగలు (పక్షిణి) అశౌచము వుండును.

మృతే జామాతరి ప్రేతే దౌహిత్రే భగినీసుతే ।
శ్యాలకే తత్సుతే చైవ స్నానమాత్రం విధీయతే ॥34॥

జామాతా, దౌహిత్రుడు, మేనల్లుడు, బావమరిది అతని కుమారులు మరణించినపుడు స్నానమాత్రము చేతనే అశౌచము తొలగును.

మాతామహ్యాం తథాఽఽచార్యే మృతే మాతామహే త్ర్యహమ్ ।
దుర్భిక్షే రాష్ట్రసంపాతే ఆగతాయాం తథాఽఽపది ॥35॥

మాతామహి, ఆచార్యుడు, మాతామహుడు మరణించినపుడు అశౌచము మూడు దినములు. దుర్భిక్షము, దేశమునందు ప్రాకృతికమైన ఉపద్రవములు ఏర్పడినపుడు సద్యఃకాలశుద్ధి చెప్పబడింది.

ఉపసర్గమృతానాం చ దాహే బ్రహ్మవిదాం తథా ।
సత్రివ్రతి బ్రహ్మచారిసంగ్రామే దేశవిప్లవే ॥36॥

దానే యజ్ఞే వివాహే చ సద్యః శౌచం విధీయతే ।
విప్రగోనృపహంతౄణామనుక్తం చాత్మఘాతినామ్ ॥37॥

ఉపద్రవమున మరణించిన, మంటలలో పడి మరణించిన, బ్రహ్మవేత్తలకు, యజ్ఞముచేయువానికి, వ్రతము నాచరించినవానికి తత్కాలమందే శుద్ధి జరుగును. దానము, యజ్ఞము, ఉపద్రవము, వివాహము, యుద్ధము (వీటి యందు మరణించిన వారి బంధువులకు) సద్యఃశుద్ధి చెప్పబడినది. మహామారి (కలరా) మొదలయిన ఉపద్రవములచే మరణించినవారి విషయమునందు కూడా సద్యఃశౌచము సిద్ధించును. బ్రాహ్మణుని గోవును, రాజును చంపినవారు, ఆత్మహత్యచేసుకున్నవారు మరణించినపుడు తత్కాలశుద్ధి చెప్పబడినది.

అసాధ్యవ్యాధియుక్తస్య స్వాధ్యాయే చాక్షమస్య చ ।
ప్రాయశ్చిత్తమనుజ్ఞాతమగ్నితోయప్రవేశనమ్ ॥38॥

స్వస్థత పొందలేని వ్యాధులతో బాధపడువానికి, స్వాధ్యాయము చేయలేని అసమర్థునికి, అగ్నియందు గాని జలమునందు గాని, ప్రవేశించి మరణించుటను ప్రాయశ్చిత్తముగా చెప్పబడినది.

అపమానాత్తథా క్రోధాత్ స్నేహాత్పరిభవాద్భయాత్ ।
ఉద్బధ్య మ్రియతే నారీ పురుషో వా కథంచన ॥39॥

ఆత్మఘాతీ చైకలక్షం వసేత్స నరకేఽశుచౌ ।
వృద్ధః శ్రౌతస్మృతేర్లుప్తః పరిత్యజతి యస్త్వసూన్ ॥40॥

త్రిరాత్రం తత్ర చాశౌచం ద్వితీయే చాస్థిసంచయమ్ ।
తృతీయే తూదకం కార్యం చతుర్థే శ్రాద్ధమాచరేత్ ॥41॥

అవమానము, క్రోధము, స్నేహము, పరాభవము, భయము వీటివలన ఉరివేసుకొని గాని, మరొక విధంగా గాని ఆత్మహత్యచేసుకున్న పురుషుడైనా, స్త్రీఅయినా లక్షసంవత్సరాలు అశౌచమను నరకములో వుండిపోతాడు. శ్రుత్యధ్యయనము, స్మృత్యాచారములు ఏ మాత్రమూ పరిచయములేని వృద్ధుడు మరణించిన అశౌచము మూడు రాత్రులే. రెండవరోజున అస్థిసంచయము, మూడవరోజున జలదానము, నాలుగవరోజున శ్రాద్ధము చేయాలి.

విద్యుదగ్నిహతానాం చ త్ర్యహం శుద్ధిః సపిండకే ।
పాషండాశ్రితా భర్తృఘ్నో నాశౌచోదకగాః స్త్రియః ॥42॥

పిడుగుపడి చనిపోయినవారి అశౌచము సపిండులకు మూడు దినములు. భర్తలను చంపి, పాషండులను ఆశ్రయించిన స్త్రీ మరణించినపుడు అశౌచము వుండదు. ఆమెకు ఉదకదానం కూడా వుండదు.

పితృమాత్రాదిపాతే తు ఆర్ద్రవాసా హ్యుపోషితః ।
అతీతేஉబ్దే ప్రకుర్వీత ప్రేతకార్యం యథావిధి ॥43॥

పితృమాత్రాదుల మరణవార్త ఒక సంవత్సరము తరువాత అందినను, సచేలస్నానం చేసి, ఉపవసించి, విధిపూర్వకముగా ప్రేతకార్యములు చేయాలి.

యః కశ్చిత్తు హరేత్ప్రేతమసపిండం కథంచన ।
స్నాత్వా సచైలం స్పృష్ట్వాగ్నిం ఘృతం ప్రాశ్య విశుధ్యతి ॥44॥

అసపిండుని శవము మోసినవాడు సచేలస్నానం చేసి, అగ్నిని స్పృశించి, నేయిని తిన్నచో శుద్ధుడవుతాడు.

యద్యన్నమత్తి తేషాం తు దశాహేనైవ శుధ్యతి ।
అనదన్నమహ్నైవ న వై తస్మిన్ గృహే వసేత్ ॥45॥

అతడు ఆ చనిపోయిన కుటుంబమువారి అన్నము భుజించిన వాడయితే, అతనికి పదిరోజుల తరువాతనే అశౌచము తొలగును. ఆ యింటివారి అన్నము తినక, ఆ యింటిలో వాసముచేయనివాడు ఒక్కరోజునకే శుద్ధుడవుతాడు.

అనాథం బ్రాహ్మణం ప్రేతం యే వహంతి ద్విజాతయః ।
పదే పదే యజ్ఞఫలం శుద్ధిః స్యాత్స్నానమాత్రతః ॥46॥

అనాథ బ్రాహ్మణశవమును మోసిన బ్రాహ్మణులకు అడుగడుగునా యజ్ఞఫలము లభించును. స్నానమాత్రము చేతనే వారికి అశౌచము తొలగును.

ప్రేతీభూతం ద్విజః శూద్రమనుగచ్ఛన్త్ర్యహాచ్ఛుచిః ।
మృతస్య బాంధవైః సార్ధం కృత్వా చ పరిదేవనమ్ ॥47॥

వర్జయేత్తదహోరాత్రం దానశ్రాద్ధాదికామతః ।
శూద్రాయాః ప్రసవో గేహే శూద్రస్య మరణం తథా ॥48॥

భాండాని తు పరిత్యజ్య త్ర్యహాద్భూలేపతః శుచిః ।
న విప్రం స్వేషు తిష్ఠత్సు మృతం శూద్రేణ నాయయేత్ ॥49॥

శూద్రునిశవమును అనుసరించి నడిచిన బ్రాహ్మణునకు మూడు రోజులకు శుద్ధి కలుగును. మరణించిన వాని బంధువులతో కలిసి విలాసాదులు చేసిన బ్రాహ్మణుడు ఒక పగలు, ఒక రాత్రి, దాన శ్రాద్ధాదులను పరిత్యజించాలి. తన ఇంటిలో శూద్ర స్త్రీ ప్రసవించినా, శూద్రుడు మరణించినా, మూడు రోజులలో ఇంటిలోని భాండాదులను పారవేసి, భూమిని అలకినచో శుద్ధుడగును. సజాతీయులు వుండగా బ్రాహ్మణశవమును శూద్రులచే మోయించరాదు.

(నయేత్ప్రేతం స్నాపితం చ పూజితం కుసుమైర్దహేత్ ।
నగ్నదేహం దహేన్నైవ కించిద్దేహం పరిత్యజేత్ ॥50॥

(శవమునకు స్నానము చేయించి పూవులతో పూజించి దహనకార్యము చేయాలి. నగ్నదేహమునే దహించాలి. దేహభాగమునేమాత్రము వదలరాదు.

గోత్రజస్తు గృహీత్వా తు చితాం చారోపయేత్తదా ।
ఆహితాగ్నిర్యథాన్యాయం దగ్ధవ్యస్త్రిభిరగ్నిభిః) ॥51॥

సగోత్రుడు శవమును ఎత్తి చితిపై ఉంచాలి. అగ్న్యాధానము చేసినవానిని యథావిధిగ మూడు అగ్నులతో దహనం చేయాలి.)

అనాహితాగ్నిరేకేన లౌకికేనాపరస్తథా ।
అస్మాత్త్వమభిజాతోఽసి త్వదయం జాయతాం పునః ॥52॥

అసౌ స్వర్గాయ లోకాయ ముఖాగ్నిం ప్రదదేత్సుతః ।
సకృత్ప్రసించత్స(న్యు)దకం నామగోత్రేణ బాంధవాః ॥53॥

ఉపనయనము జరిగి, అగ్న్యాధానము చేయనివానిని ఒక (ఆహవనీయ) అగ్నితోను, ఇతరులను లౌకికాగ్నితోనూ దహించవలెను. "అస్మాత్ త్వం అభిజాతోఽసి త్వదయం జాయతాం పునః । అసౌ స్వర్గాయ లోకాయ స్వాహా" (ఏ తేజస్సు నుండి నీవు జన్మించావో ఆ తేజస్సులోనికే నీవు ప్రవేశించెదవు గాక!) అను మంత్రమును పఠించుచు పుత్రుడు తండ్రిశవముయొక్క ముఖభాగమున అగ్నిని వుంచాలి. తరువాత ప్రేతము (మరణించినవాని) యొక్క నామగోత్రముల నుచ్చరించుచు బంధువులు ఒక్కొక్కరు జలప్రదానం చేయాలి.

ఏవం మాతామహాచార్యప్రేతానాం చోదకక్రియా ।
కామ్యోదకం సఖీప్రేతస్వస్త్రీయశ్వశురర్త్విజామ్ ॥54॥

ఇదేవిధంగా మాతామహాచార్యులు మరణించినపుడును ప్రేతములకు జలాంజలి, దానకర్మ నిర్వహించాలి. మిత్రులను, వివాహితులగు పుత్రీ-సోదర్యాదులకు, మేనల్లునకు, ఋత్విక్కులకు, మామకు జలదానము నిచ్చుట వారి వారి అభీష్టములను అనుసరించి వుండును.

అపానః శోశుచదయం దశాహం చ సుతోఽర్పయేత్ ।
బ్రాహ్మణే దశ పిండాః స్యుః క్షత్రియే ద్వాదశ స్మృతాః ॥55॥
వైశ్యే పంచదశ ప్రోక్తాః శూద్రే త్రింశత్ప్రకీర్తితాః ।
పుత్రో వా పుత్రికాఽన్యో వా పిండం దద్యాచ్చ పుత్రవత్ ॥56॥

పుత్రుడు తండ్రికి పది రోజుల పాటు 'అపానః శోశుం చత్ అఘమ్' అను మంత్రము పఠించుచు, జలాంజలిని సమర్పించాలి. బ్రాహ్మణునకు పది, క్షత్రియునకు పండ్రెండు, వైశ్యునకు పదునైదు, శూద్రునకు ముప్పది పిండములను సమర్పించాలి. పుత్రుడైనా, పుత్రికైనా, మరెవరైనా పుత్రునివలెనే మరణించినవానికి పిండప్రదానము చేయాలి.

విదశ్య నింబపత్రాణి నియతో ద్వారి వేశ్మనః ।
ఆచమ్య చాగ్నిముదకం గోమయం గౌరసర్షపాన్ ॥57॥
ప్రవిశేయుః సమాలభ్య కృత్వాఽశ్మని పదం శనైః ।
అక్షారలవణాన్నాః స్యుర్నిర్మాంసా భూమిశాయినః ॥58॥

దహనసంస్కారము తరువాత (శ్మశానమునకు వెళ్ళినవారు) ఇంటికి తిరిగివచ్చి, మనస్సును అదుపులో వుంచుకుని, ఇంటిద్వారము వద్ద నిలిచి, రెండు వేపాకులు నమిలి ఆచమనం చేసి, అగ్నిని, జలమును, గోమయమును, పచ్చని ఆవాలును స్పృశించాలి. తరువాత ముందుగా ఱాతి మీద మెల్లగా పాదముంచి ఇంటిలో ప్రవేశించాలి. ఆనాటి నుండి బంధువులు పులుపు, ఉప్పు, మాంసము తినకూడదు. అందరును నేలపై శయనించాలి.

క్రీతలబ్ధాశనాః స్నాతా ఆదికర్తా దశాహకృత్ ।
అభావే బ్రహ్మచారీ తు కుర్యాత్పిండోదకాదికమ్ ॥59॥

స్నానము చేసి, మూల్యమిచ్చి కొన్న ఆహారమును తినవలెను. మొదట దహనసంస్కారము చేసినవాడు పదిదినముల వరకును కర్మ చేయాలి. అధికారముగలవారు లేనిపక్షమున బ్రహ్మచారియే పిండదానము, జలాంజలి దానం చేయాలి.

యథేదం శవమాశౌచం సపిండేషు విధీయతే ।
జననేఽప్యేవమేవ స్యాన్నిపుణాం శుద్ధిమిచ్ఛతామ్ ॥60॥

సపిండులకు పై చెప్పిన ప్రకారము మరణాశౌచము కలిగినట్లే, జాతాశౌచము కూడా కలుగును. విజ్ఞులయిన నిపుణులు యథావిధిననుసరించి పరిశుద్ధులు కావాలి.

(సర్వేషాం శావమాశౌచం మాతాపిత్రోశ్చ సూతకమ్ ।
సూతుకం మాతురేవ స్యాదుపస్పృశ్య పితా శుచిః ॥61॥

మరణాశౌచము సపిండులందరికీ వచ్చును. జాతాశౌచము వలన కలుగు అస్పృశ్యత్వము విశేషముగా తల్లిదండ్రులకు మాత్రమే వచ్చును. వారిలోను విశేషముగా తల్లికే అశౌచముండును. తండ్రి స్నానమాత్రముచేత స్పర్శయోగ్యుడవుతాడు.

పుత్రజన్మదినే శ్రాద్ధం కర్తవ్యమితి నిశ్చితమ్ ।
తదహస్తత్ప్రదానార్థం గోహిరణ్యాదివాససామ్ ॥62॥

పుత్రుని జన్మదినమున తప్పక శ్రాద్ధం చేయాలి. ఆ దినమున గో, సువర్ణ వస్త్రాదిదానములు చేయుట శ్రేయస్కరము.

మరణం మరణేనైవ సూతకం సూతకేన తు ।
ఉభయోరపి యత్పూర్వం తేనాశౌచేన శుధ్యతి ॥63॥

మరణాశౌచము మరణాశౌచముతోను, సూతకాశౌచము సూతకముతోను తొలగిపోవును. ఈ రెండింటిలో మొదటి అశౌచముతో రెండవ అశౌచము శుద్ధియగును.

సూతకే మృతకం చేత్స్యాన్మృతకే త్వథ సూతకమ్ ।
తత్రాధికృత్య మృతకం శౌచం కుర్యాన్న సూతకమ్ ॥64॥

జన్మాశౌచమునందు మరణాశౌచమైనను, మరణాశౌచమునందు జన్మాశౌచమైనను, మరణాశౌచముతో జన్మాశౌచనము నివర్తించినట్లు గ్రహించి శుద్ధిచేసుకోవాలి. జన్మాశౌచముతో మరణాశౌచము తొలగదు.

సమానం లఘ్వశౌచం తు ప్రథమేన సమాపయేత్ ।
అసమానం ద్వితీయేన ధర్మరాజవచో యథా ॥65॥

రెండూ సమానమైన అశౌచములయినపుడు మొదటిదానితో రెండవదానిని సమాప్తము చేసుకోవాలి. అవి రెండు సమానములు కానపుడు రెండవదానితో మొదటి దానిని సమాప్తము చేసుకోవాలి. ఇది ధర్మరాజు మతము.

శావాంతః శావ ఆయాతే పూర్వాశౌచేన శుధ్యతి ।
గురుణా లఘు బాధ్యేత లఘునా నైవ తద్గురు ॥66॥

ఒక మరణాశౌచములోపల మరియొక మరణాశౌచము వచ్చినపుడు, రెండవది మొదటి దానితో అంతమై శుద్ధి కలుగును. పెద్దదైన (మొదటిదైన) అశౌచముతో లఘువైన రెండవ అశౌచము బాధితమగును గాని, లఘ్వా శౌచముతో గురు అశౌచము బాధితము కాదు.

మృతకే సూతకే వాఽపి రాత్రి మధ్యేఽన్యదాపతేత్ ।
తచ్ఛేషేణైవ శుధ్యేరన్ రాత్రిశేషే ద్వ్యహాధికాత్ ॥67॥

మృతకాశౌచము లేదా సూతకాశౌచము చివరిరాత్రి మధ్య, రెండవ అశౌచము వచ్చినచో, మొదటి అశౌచములో మిగిలిన భాగముతోనే రెండవ అశౌచము పూర్తిగా నివృత్తమై పోవును. గాన సపిండులందరికి శుద్ధి కలుగును. రాత్రి చివరిభాగమున రెండవ అశౌచము వచ్చినచో మరి రెండు రోజుల తరువాత అశౌచము నివర్తించును.

ప్రభాతే యదృశౌచం స్యాచ్ఛుద్ధ్యేరంశ్చ త్రిభిర్దినైః ।
ఉభయత్ర దశాహాని కులస్యాన్నం న భుజ్యతే ॥68॥

అశౌచము చివరిరాత్రి గడిచిపోయిన తరువాత వచ్చిన దినముయొక్క ప్రాతఃకాలమున మరియొక అశౌచము వచ్చిన, మరి మూడు రోజులు తరువాత అశౌచము తొలగును. రెండు విధములయిన అశౌచములందును పదిరోజుల పాటు సపిండుల కుటుంబములందు అన్నము తినరాదు.

దానాది వినివర్తేత భోజనే కృత్యమాచరేత్ ।
అజ్ఞాతే పాతకం నాఽఽద్యే భోక్తురేకమహోఽన్య(హరన్య)థా ॥69॥

అశౌచ దినములందు దానాద్యధికారము కూడా వుండదు. అశౌచ సమయమున ఇతరుల యింట భోజనము చేసిన ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. తెలియక భోజనము చేసినచో పాపము రాదు. తెలిసి భుజించినవానికి ఒక రోజు అశౌచము కలుగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే స్రావాద్యశౌచకథనం నామ అష్టపంచాశదధికశతతమోఽధ్యాయః ॥158॥

అగ్నిమహాపురాణంలో స్రావాద్యశౌచమనే నూట యేబది యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనషష్ట్యధికశతతమోఽధ్యాయః - నూట యేబది తొమ్మిదవ అధ్యాయం

అసంస్కృతాదిశౌచమ్ - అసంస్కృతాదిశౌచం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

సంస్కృతస్యాసంస్కృతస్య స్వర్గో మోక్షో హరిస్మృతేః ।
అస్థ్నాం గంగాంభసి క్షేపాత్ప్రేతస్యాభ్యుదయో భవేత్ ॥1॥

మరణించినవారికి సంస్కారము జరిగినను, జరగకపోయినను, హరినామస్మరణము చేసినవానికి స్వర్గమోక్షములు రెండును సిద్ధించును. మృతుని అస్థికలను గంగానదిలో పడవేయుటవలన అతనికి అభ్యుదయము కలుగును.

గంగాతోయే నరస్యాస్థి యావత్తావద్దివి స్థితిః ।
ఆత్మనస్త్యాగినాం నాస్తి పతితానాం తథా క్రియా ॥2॥

తేషామపి తథా గాంగే తోయేఽస్థ్నాం పతనం హితమ్ ।
తేషాం దత్తం జలం చాన్నం గగనే తత్ప్రలీయతే ॥3॥

గంగలో వదిలిన మరణించినవాని అస్థికలు ఎంతకాలము గంగలో వుండునో అంతకాలము అతని ఆత్మ స్వర్గమునందు వసించును. ఆత్మహత్య చేసుకున్నవానికి, పతితునకు పిండోదకక్రియలు లేకున్నను, అతని అస్థికలను గంగలో కలిపిన అతనికి మంచి కలుగును. అతనికి సమర్పించిన జలదానము, పిండప్రదానము ఆకాశమున లీనమగును.

అనుగ్రహేణ మహతా ప్రేతస్య పతితస్య చ ।
నారాయణబలిః కార్యస్తేనానుగ్రహమశ్నుతే ॥4॥

పతితుడయినవాని ప్రేతమునుద్దేశించి భక్తితో సమర్పించు నారాయణబలి అతనిని పరమేశ్వరుని అనుగ్రహమునకు పాత్రుని చేయును.

అక్షయః పుండరీకాక్షః తత్ర దత్తం న నశ్యతి ।
పతనాత్త్రాయతే యస్మాత్తస్మాత్పాత్రం జనార్దనః ॥5॥

పుండరీకాక్షుడయిన శ్రీహరి నాశరహితుడు. అందువలన అతనికి సమర్పించిన దేదియూ నశించదు. పతితులయిన జీవులను రక్షించువాడు గనుకనే అతనికి జనార్దనుడన్న నామము సార్థకమయినది.

పతతాం భుక్తిముక్త్యాదిప్రద ఏకో హరిర్ధ్రువమ్ ।
దృష్ట్వా లోకాన్ మ్రియమాణాన్ సహాయం ధర్మమాచరేత్ ॥6॥

పతితులయినవారికి భుక్తి, ముక్తులను అనుగ్రహించగలిగినవాడు ఒక్క హరియే అన్న విషయమున సందేహము లేదు. జన్మించినవారు మరణించక తప్పదన్న సత్యమును గుర్తించినవాడు తనకు నిజముగ సహాయముగా నిలుచు ధర్మమునే ఆచరించాలి.

మృతోఽపి బాంధవః శక్తో నానుగంతుం నరం మృతమ్ ।
జాయావర్జం హి సర్వస్య యామ్యః పంథా విభిద్యతే ॥7॥

మరణించినవాని బంధువులెవరూ తాము మరణించియూ అతనిని అనుసరించి వెళ్ళలేరు. భార్య మినహా ప్రతివ్యక్తి పిల్లల నందరినీ వదలి యమలోకమార్గము ననుసరించక తప్పదు. అయితే ఆ మార్గము ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా వుంటుంది.

ధర్మ ఏకో వ్రజత్యేనం యత్ర క్వచన గామినామ్ ।
శ్వః కార్యమద్య కుర్వీత పూర్వాహ్ణే చాపరాహ్ణికమ్ ॥8॥

జీవుడెక్కడికి వెళ్ళినను అతనిని అనుసరించేది, సహకరించేది అతను ఆచరించిన ధర్మము మాత్రమే. అందువలన రేపు చేయవలసిన పనిని ఈ రోజుననే చేయాలి. మధ్యాహ్నము చేయవలసిన పనిని పూర్వాహ్ణము (ఉదయమే) చేయాలి.

న హి ప్రతీక్షతే మృత్యుః కృతం వాఽస్య న వా కృతమ్ ।
క్షేత్రాపణగృహాసక్తమన్యత్రగతమానసమ్ ॥9॥

వృకీవోరణమాసాద్య మృత్యురాదాయ గచ్ఛతి ।
న కాలస్య ప్రియః కశ్చిద్ద్వేష్యశ్చాస్య న విద్యతే ॥10॥

(ఎందువలననగా) ఇతడు చేయవలసినపని ముగిసినదా లేదా అని (దానికోసం) మృత్యువు నిరీక్షించదు. పొలములు, వ్యాపారము, ఇల్లు వంటి విషయములందు ఆసక్తచిత్తుడైనవానిని, ఏమరపాటునున్న గొర్రెను తోడేలు తన్నుకుని పోయినట్టు, మృత్యువు తీసుకొనిపోవును. కాలానికి (యమునికి) ప్రియులు, అప్రియులు ఎవరూ వుండరు.

ఆయుష్యే కర్మణి క్షీణే ప్రసహ్య హరతే జనమ్ ।
నాప్రాప్తకాలో మ్రియతే విద్ధః శరశతైరపి ॥11॥

ఆయుర్దాయము, (ప్రారబ్ధ)కర్మ పూర్తిఅయిన మరుక్షణముననే మృత్యువు హఠాత్తుగా వచ్చి తీసుకొని పోవును. కాలమురానివానిని వందల కొలది బాణములు సైతము చంపజాలవు.

కుశాగ్రేణాపి సంస్పృష్టః ప్రాప్తకాలో న జీవతి ।
ఔషధాని న మంత్రాద్యాస్త్రాయంతే మృత్యునాఽన్వితమ్ ॥12॥

(మరణ)కాలము వచ్చినవానికి గడ్డిపోచ తాకుడుతోనే మరణము సంభవించును. మృత్యుగ్రస్తుని ఔషధములు, మంత్రములు కాపాడజాలవు.

వత్సవత్ప్రాక్కృతం కర్మ కర్తారం విందతి ధ్రువమ్ ।
అవ్యక్తాది వ్యక్తమధ్యమవ్యక్తనిధనం జగత్ ॥13॥


లేగదూడ తన తల్లిని చేరునంత సహజముగ పూర్వజన్మకృతమైనకర్మ కర్తను అనుసరించును. ఈ జగత్తు యొక్క ఆరంభము అవ్యక్తము. అంతము కూడా అవ్యక్తమే. కేవలము మధ్య(వర్తమాన)కాలము మాత్రమే వ్యక్తము.

కౌమారాది యథా దేహే తథా దేహాంతరాగమః ।
నవమన్యద్యథా వస్త్రం గృహ్ణాత్యేవం శరీరకమ్ ॥
దేహీ నిత్యమవధ్యోఽయం యతః శోకం తతస్త్యజేత్ ॥14॥

శరీరమునకు కౌమారాద్యవస్థలు (దశలు) వచ్చిన విధముగానే మరియొక శరీరము కూడా వచ్చును. మానవుడు క్రొత్తదయిన మరియొక వస్త్రమును ధరించినట్టే, వెనుకటి శరీరమును వదలి కొత్తశరీరమును పొందును. దేహి (ఆత్మ) శాశ్వతుడు. నాశనము లేనివాడు, మరణించడు. అందువలన శోకమును వదిలిపెట్టవలెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అసంస్కృతాదిశౌచకథనం నామ ఏకోనషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥159॥

అగ్నిమహాపురాణంలో అసంస్కృతాది శౌచమనే నూట యేబది తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



షష్ట్యధికశతతమోஉధ్యాయః - నూట అరవైయ్యవ అధ్యాయం

వానప్రస్థాశ్రమః - వానప్రస్థాశ్రమం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

వానప్రస్థయతీనాం చ ధర్మం వక్ష్యే యథా శృణు ।
జటిత్వమగ్నిహోత్రత్వం భూశయ్యాஉజినధారణమ్ ॥1॥

వనే వాసః పయోమూలనీవారఫలవృత్తితా ।
ప్రతిగ్రహనివృత్తిశ్చ త్రిఃస్నానం బ్రహ్మచారితా ॥2॥

దేవాతిథీనాం పూజా చ ధర్మోயం వనవాసినః ।
గృహీ హ్యపత్యాపత్యం చ దృష్ట్వాஉరణ్యం సమాశ్రయేత్ ॥3॥

ఇపుడు వానప్రస్థాశ్రమాన్ని ఆచరిస్తున్న యతుల ధర్మాలను చెబుతాను వినండి. జటలను కలిగివుండుట, అగ్నిహోత్రమును చేయుట, నేలపై పరుండుట, మృగచర్మాలను ధరించుట, అడవిలో నివసించుట, పాలు, దుంపలు, అడవిధాన్యము, ఫలములను ఆహారముగా స్వీకరించుట, ప్రతిగ్రహము(ఇతరుల నుండి వస్తు స్వీకారము)ను వదలిపెట్టుట, ముమ్మారులు స్నానము చేయుట, బ్రహ్మచర్యమును పాటించుట, దేవతలను అతిథులను పూజించుట అనునవి వానప్రస్థాశ్రమము నందున్న వారి ధర్మాలు. గృహస్థాశ్రమమునందుండు వాడు పౌత్రుడు (మనుమడు) జన్మించిన వెంటనే అరణ్యము నాశ్రయించాలి.

తృతీయమాయుషో భాగమేకాకీ వా సభార్యకః ।
గ్రీష్మే పంచతపా నిత్యం వర్షాస్వభ్రావకాశికః ॥4॥

ఆర్ద్రవాసాశ్చ హేమంతే తపశ్చోగ్రం చరేద్బలీ ।
అపరావృత్తిమాస్థాయ వ్రజేద్దిశమజిహ్మగః ॥5॥

వానప్రస్థమును ఒంటరిగా గాని, భార్యాసమేతుడుగా గాని తన ఆయుర్దాయము నందలి మూడవ భాగమును గడుపవలెను. (శరీరము అనుమితించినంతకాలం) గ్రీష్మర్తులో పంచాగ్ని మధ్యమునను, వర్షాకాలమునందు ఆరు బయటను, హేమంతఋతువులో తడివస్త్రములను ధరించి తీవ్రమైన తపస్సు చేయవలెను. వెనుకకు మరలక అవక్రగతియై ముందుకే వెళ్ళాలి. అనగా మరల గృహస్థాశ్రమమునకు తిరిగి రాకుండా సన్న్యాసాశ్రమును గ్రహించుటకే ప్రయత్నించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వానప్రస్థాశ్రమకథనం నామ షష్ట్యధికశతతమోஉధ్యాయః ॥160॥

అగ్నిమహాపురాణంలో వానప్రస్థాశ్రమం అనే నూట అరవైయ్యవ అధ్యాయం సమప్తం.



ఏకషష్ట్యధికశతతమోఽధ్యాయః – నూట అరవై యొకటవ అధ్యాయం
యతిధర్మాః – యతిధర్మాలు

పుష్కర ఉవాచ – పుష్కరుడు చెప్పసాగాడు.

యతిధర్మం ప్రవక్ష్యామి జ్ఞానమోక్షాదిదర్శకమ్ ।
చతుర్థమాయుషో భాగం ప్రాప్య సంగాత్పరివ్రజేత్ ॥1॥

జ్ఞాన మోక్షాది ఫలాలను ప్రసాదించే యతిధర్మాలను చెబుతాను. ఆయుర్దాయములోని నాలుగవ భాగము లోనికి రాగానే సమాజంనుంచి సన్న్యాసాశ్రమంలోనికి ప్రవేశించాలి.

యదహ్నా విరజేద్ధీరస్తదహ్నా చ పరివ్రజేత్ ।
ప్రాజాపత్యాం నిరూప్యేష్టిం సర్వవేదసదక్షిణామ్ ॥2॥

ఆత్మన్యగ్నీన్ సమారోప్య ప్రవ్రజేద్బ్రాహ్మణో గృహాత్ ।
ఏక ఏవ చరేన్నిత్యం గ్రామమన్నార్థమాశ్రయేత్ ॥3॥

ధీరుడైనవానికి ఏ రోజు వైరాగ్యభావం కలుగుతుందో అదే రోజునే సన్న్యసించాలి. సర్వవేదసదక్షిణ మగు ప్రాజాపత్యేష్టిని నిర్వర్తించి, అగ్నులను తన యందు ఆరోపించుకుని బ్రాహ్మణుడు ఇంటి నుండి నిష్క్రమించవలెను. నిరంతరం ఒంటరిగా సంచరించాలి. కేవలం ఆహారం కోసమే గ్రామములోనికి ప్రవేశించాలి.

ఉపేక్షకోఽసంచయి(య) కో మునిర్జ్ఞానసమన్వితః ।
కపాలం వృక్షమూలం చ కుచేలమసహాయతా ॥4॥

సమతా చైవ సర్వస్మిన్నేతన్ముక్తస్య లక్షణమ్ ।
నాభినందేత మరణం నాభినందేత జీవనమ్ ॥5॥

ముని అయినవాడు ప్రతివస్తువు పట్లా ఉపేక్షాబుద్ధిని కలిగివుండి, రేపటికోసం దేనినీ కూడబెట్టకుండా, జ్ఞానసమన్వితుడై యుండాలి. చేత కపాలము పట్టి వృక్షమూలనివాసము చేయుచు మాసినవస్త్రమును ధరించి ఒంటరి తనముతో గడుపుచు, సర్వసమదృష్టిని కలిగివుండుట అన్నవి ముక్తుని లక్షణాలు. మరణమును అభినందించ కూడదు. జీవనము(జననము)ను అభినందించకూడదు.

కాలమేవ ప్రతీక్షేత నిదేశం భృతకో యథా ।
దృష్టిపాతం న్యసేత్పాదం వస్త్రపూతం జలం పిబేత్ ॥6॥

ప్రభువు ఆజ్ఞకై భృత్యుడు ఎదురుచూచునట్లు మరణకాలమునకై ఎదురుచూచుచుండాలి. క్రింద చూచుకొని అడుగుపెట్టాలి. వస్త్రములో వడబోసిన నీరు త్రాగాలి.

సత్యపూతాం వదేద్వాచం మనఃపూతం సమాచరేత్ ।
అలాబుదారుపాత్రాణి మృణ్మయం వైణవం యతేః ॥7॥

సత్యపూర్ణమైన మాటలే మాట్లాడవలెను. మనఃపూతమైన కర్మలనే ఆచరించాలి. ఆనపకాయబుర్ర, దారుపాత్ర, మట్టిపాత్ర, వెదురుపాత్ర – ఇవి సన్న్యాసి ఉపయోగించదగిన పాత్రలు.

విధూమే న్యస్తముసలే వ్యంగారే భుక్తవజ్జనే ।
వృత్తే శరావసంపాతే భిక్షాం నిత్యం యతిశ్చరేత్ ॥8॥

యతి అయినవాడు ఎప్పుడును గ్రామములోని ఇండ్లలో పొగ శాంతించినతరువాత, రోకళ్ళ శబ్దము ఆగిన తరువాత, నిప్పును ఆర్పిన తరువాత, జనులందరు భోజనం చేసిన తరువాత, పాత్రలు కడిగిన తరువాత భిక్షాటనకై బయలుదేరాలి.

మాధూకరమసంక్లప్తం ప్రాక్ప్రణీతమయాచితమ్ ।
తాత్కాలికం చోపపన్నం భైక్షం పంచవిధం స్మృతమ్ ॥9॥

మాధుకరము (అనేకగృహముల నుండి కొంచెము కొంచెముగా సేకరించునది), అసంక్లప్తము (ఒకే గృహము నుండి ఆ రోజుకు సరిపడుపదార్థమును స్వీకరించుట), ప్రాక్ప్రణీతము (ముందుగా అడిగి సిద్ధము చేసుకొన్నది), అయాచితము (అడగకుండా లభించినది) తాత్కాలికోపపన్నము (భుజించు సమయమునకు దొరికినది) అని భైక్షము అయిదు విధాలు.

పాణిపాత్రీ భవేద్వాపి పాత్రే పాత్రాత్సమాచరేత్ ।
అవేక్షేత గతిం నృణాం కర్మదోషసముద్భవామ్ ॥10॥

హస్తములనే పాత్రలుగా ఉపయోగించాలి. లేదా (భిక్షాన్నమును భుజించునపుడు) పాత్ర నుండి హస్త పాత్రలోనికి మార్చుకొనాలి. కర్మ దోషముల వలన మానవులనుభవించు వివిధబాధలను గమనించాలి.

శుద్ధభావశ్చరేద్ధర్మం యత్ర తత్రాశ్రమే రతః ।
సమః సర్వేషు భూతేషు న లింగం ధర్మకారణమ్ ॥11॥

ఏ ఆశ్రమమునందున్నను పరిశుద్ధమైన భావముతో ఆయా ఆశ్రమధర్మములను పాటించాలి. సమస్త జీవరాసులందు సమదృష్టిని కలిగియుండాలి. ఆశ్రమసూచకములైన వేషములను (చిహ్నములను) ధరించిన ప్రయోజనము లేదు.

ఫలం కతకవృక్షస్య యద్యప్యంబు ప్రసాదకమ్ ।
న నామగ్రహణాదేవ తస్య వారి ప్రసీదతి ॥12॥

కతకవృక్షఫలము (ఇందుపకాయ) నీటిలోని మలినమును తొలగించి స్వచ్ఛము చేయుననుమాట నిజమే, కాని కతకవృక్షఫలముయొక్క పేరును వుచ్చరించిన మాత్రమున నీరు నిర్మలము కాదు కదా?

అజిహ్మః షండకః పంగురంధో బధిర ఏవ చ ।
సద్భిశ్చ ముచ్యతేఽసద్భిరజ్ఞానాత్సంసృతో ద్విజః ॥13॥

అజ్ఞానముచేత సంసారమున చిక్కుకున్న ద్విజుడు (యతి) షండుడైనను, కుంటివాడైనను, గ్రుడ్డివాడైనను, చెవిటివాడైనను కుటిలత్వము లేనిఎడల అతను సత్కర్మల వలన అసత్కర్మల నుండి ముక్తుడవుతాడు.

అహ్ని రాత్ర్యాం చ యాన్ జంతూన్ హినస్త్యజ్ఞానతో యతిః ।
తేషాం స్నాత్వా విశుధ్యర్థం ప్రాణాయామాన్ షడాచరేత్ ॥14॥

పగలు మరియు రాత్రి చేయు యాచనసమయములందు తనకు తెలియకుండ అజ్ఞానముతో చేసిన జీవహింసను తొలగించుకొనుటకు స్నానము చేసి, ఆరు మారులు ప్రాణాయామము చేయాలి.

అస్థిస్థూణం స్నాయుయుతం మాంసశోణితలేపనమ్ ।
చర్మావనద్ధం దుర్గంధం పూర్ణం మూత్రపురీషయోః ॥15॥

జరాశోకసమావిష్టం రోగాయతనమాతురమ్ ।
రజస్వలమనిత్యం చ భూతావాసమిమం త్యజేత్ ॥16॥

ఎముకలను స్థంభములను కలిగినదియు, నాడులతో కలుపబడినదియు, రక్తమాంసములతో నింపబడినదియు, చర్మముతో కప్పబడినదియు, దుర్గంధభూయిష్ఠమైన మలమూత్రములతో నిండివున్నదియు ముసలిముప్పులతో కూడుకున్నదియు, రోగములకు నిలయమైనదియు, గడ్డిపైని మంచువలె అనిత్యమైనదియు పంచభూతావాసమైన ఈ శరీరమును వదలిపెట్టుటకు సిద్ధముగ వుండాలి.

ధృతిః క్షమా దమోఽఽస్తేయం శౌచమింద్రియనిగ్రహః ।
హ్రీర్విద్యా సత్యమక్రోధో దశకం ధర్మలక్షణమ్ ॥17॥

స్థైర్యము, ఓర్పు, అంతరింద్రియనిగ్రహము కలిగివుండుట, పరధనమును ఆశించకుండుట, శుద్ధ మనస్కుడుగ వుండుట, బాహ్యేంద్రియముల వశమునందుంచుకొనుట, స్థిరమైనబుద్ధిని కలిగివుండుట, జ్ఞానమును సంపాదించుట, సత్యమును తెలుసుకొనుట, కోపమును త్యజించుట అను పది గుణములు ధర్మము యొక్క లక్షణములు.

చతుర్విధా భిక్షవస్తు కుటీచకబహూదకౌ ।
హంసః పరమహంసశ్చ యో యః పశ్చాత్ స ఉత్తమః ॥18॥

కుటీచక, బహూదక, హంస, పరమహంస అని యతులు (భిక్షువులు) నాలుగు విధాలు. వీరిలో వరుసగ తరువాతి తరువాతి వారు ఉత్తములుగా పరిగణించబడతారు.

ఏకదండీ త్రిదండీ వా యోగీ ముచ్యేత బంధనాత్ ।
అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యాపరిగ్రహౌ ॥19॥

యమాః పంచాథ నియమాః శౌచం సంతోషణం తపః ।
స్వాధ్యాయేశ్వరపూజా చ పద్మకాద్యాసనం యతేః ॥20॥

ఏకదండమును ధరించిన యోగిగాని, త్రిదండిని ధరించిన యోగిగాని ప్రాపంచికబంధనాలనుండి విముక్తుడవుతాడు. అహింస, సత్యము, ఆస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము (ఇతరుల నుండి దేనినీ స్వీకరించకుండుట) అను అయిదు యమములు, శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరపూజ అను అయిదు నియమములు, మరియు పద్మాసనాదులు యతి అయినవానికి విధించబడినాయి.

ప్రాణాయామస్తు ద్వివిధః సగర్భోఽగర్భ ఏవ చ ।
జపధ్యానయుతో గర్భో విపరీతస్త్వగర్భకః ॥21॥

ప్రాణాయామము సగర్భము, అగర్భము అని రెండు విధాలు. జపధ్యానాదులతో కూడుకొన్నది సగర్భ ప్రాణాయామము, జపధ్యానాదులు లేనిది అగర్భప్రాణాయామము.

ప్రత్యేకం త్రివిధః సోఽపి పూరకకుంభకరేచకైః ।
పూరణాత్పూరకో వాయోర్నిశ్చలత్వాచ్చ కుంభకః ॥22॥

రేచనాద్రేచకః ప్రోక్తో మాత్రాభేదేన చ త్రిధా ।
ద్వాదశాత్తు చతుర్వింశః షట్త్రింశన్మాత్రికోఽపరః ॥23॥

మరల ఈ రెండు ప్రాణాయామములు ఒక్కొక్కటి పూరక, కుంభక, రేచకములని మూడు విధములు. వాయువును నాసికద్వారా శ్వసించుట పూరకము. శ్వసించిన వాయువును లోపల స్థిరముగ బంధించుట కుంభకము, వాయువును బయటికి వదలుట రేచకము. ప్రాణాయామము పంద్రెండు మాత్రకము, ఇరువది నాలుగు మాత్రకము, ముప్పది యారు మాత్రకము అని మరలా మూడు విధములు.

తాలో లఘ్వక్షరో మాత్రాప్రణవాది చరేచ్ఛనైః ।
ప్రత్యాహారో జాపకానాం ధ్యానమీశ్వరచింతనమ్ ॥24॥

మాత్ర అనగా ఒక లఘు అక్షరమును వుచ్చరించుటకు పట్టు సమయము. ప్రాణాయామసమయమున 'ఓం' కారాదులను మెల్లిగా జపించుచు ప్రాపంచికవిషయములకు దూరమగుట ప్రత్యాహారము. 'అనంతము, నిత్యము అయిన బ్రహ్మతత్త్వముపై ఏకాగ్రత నుంచుట ధ్యానము.

మనోధృతిర్ధారణా స్యాత్సమాధిర్బ్రహ్మణి స్థితిః ।
అయమాత్మా పరం బ్రహ్మ సత్యం జ్ఞానమనంతకమ్ ॥25॥

విజ్ఞానమానందం బ్రహ్మ తత్త్వమస్యహమస్మి తత్ ।
పరం బ్రహ్మ జ్యోతిరాత్మా వాసుదేవో విముక్త ఓమ్ ॥26॥

మనసును స్థిరముగా నిలుపుట ధారణ. బ్రహ్మపదార్థమునందు స్థిరమగుట సమాధి. ఈ పరబ్రహ్మమే ఆత్మ. ఇది సత్యము, జ్ఞానరూపము, అనంతము, విజ్ఞానము, ఆనందమయము, నీవు ఆ బ్రహ్మపదార్థమే. నేను ఆ బ్రహ్మమునే. పరబ్రహ్మ జ్యోతిస్వరూపుడు. అతడే వాసుదేవుడు, ఓంకారస్వరూపుడు.

దేహేంద్రియమనోబుద్ధిప్రాణాహంకారవర్జితమ్ ।
జాగ్రత్స్వప్నసుషుప్త్యాదిముక్తం బ్రహ్మ తురీయకమ్ ॥27॥

దేహ – ఇంద్రియ – మనో – బుద్ధి – ప్రాణ – అహంకార శూన్యమైనది ఈ బ్రహ్మపదార్థము. ఇది జాగ్రత్ – స్వప్న – సుషుప్త్యాది స్థితులకతీతమైనది, తురీయస్థితి యందుండునది.

నిత్యశుద్ధబుద్ధముక్తసత్యమానందద్వయమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిరక్షరం సర్వగం హరిః ॥28॥

బ్రహ్మ నిత్యము, శుద్ధము, జ్ఞానరూపము, ముక్తము, సత్యము, ఆనందము, ఒక్కటే అయినది. అహం, బ్రహ్మ, పరంజ్యోతి, అక్షరం (అను శబ్దములతో వ్యవహరించబడినది), సర్వవ్యాపకమైనది. హరి అని పిలువ బడినదియు అదియే.

యోఽసావాదిత్యపురుషః సోఽసావహమఖండ ఓమ్ ।
సర్వారంభపరిత్యాగీ సమదుఃఖసుఖః క్షమీ ॥29॥

భావశుద్ధశ్చ బ్రహ్మాండం భిత్త్వా బ్రహ్మ భవేన్నరః ।

ఆదిత్యునిలోనున్న అఖండపురుషుడను నేనే. ఓంకారముచే సూచింపబడువాడను నేనే. మానవుడైనవాడు సర్వకర్మలను త్యజించి, సుఖదుఃఖములందు సముడై, ఓర్పుకలవాడై, పరిశుద్ధమైన భావము కలవాడై, బ్రహ్మాండమును ఛేదించుకుని తానే బ్రహ్మ అగుచున్నాడు.

ఆషాఢ్యాం పౌర్ణమాస్యాం చ చాతుర్మాస్యం వ్రతం చరేత్ ॥30॥
తతో వ్రజేన్నవమ్యాదౌ హ్యృతుసంధిషు వాపయేత్ ।
ప్రాయశ్చిత్తం యతీనాం చ ధ్యానం వాయుయమస్తథా ॥31॥

ఆషాఢమాస పౌర్ణమినుండి చాతుర్మాస్యవ్రతము నారంభించాలి. కార్తికమాసము శుక్లపక్షము నవమి నుండి సంచారము చేయాలి. ఋతుసంధి దినములందు ముండనము చేయించుకోవలెను. సన్న్యాసులకు ధ్యానము, ప్రాణాయామములే ప్రాయశ్చిత్తములు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే యతిధర్మకథనం నామ ఏక షష్ట్యధికశతతమోఽధ్యాయః ॥161॥

అగ్నిమహాపురాణంలో యతిధర్మాలు అనే నూట అరువది యొకటవ అధ్యాయం సమాప్తం.

ద్విషష్ట్యధికశతతమోऽధ్యాయః - నూట అరవై రెండవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ - ధర్మశాస్త్రం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

మనుర్విష్ణుర్యాజ్ఞవల్క్యో హారీతోऽత్రిర్యమోऽంగిరాః ।
వసిష్ఠదక్షసంవర్తశాతాతపపరాశరాః ॥1॥

ఆపస్తంబోశనోవ్యాసాః కాత్యాయనబృహస్పతీ ।
గౌతమఃశంఖలిఖితౌ ధర్మమేతే యథాऽబ్రువన్ ॥2॥

తథా వక్ష్యే సమాసేన భుక్తిముక్తిప్రదం శృణు ।

మనువు, విష్ణువు, యాజ్ఞవల్క్యుడు, హారీతుడు, అత్రి, యముడు, అంగిరసుడు, వశిష్ఠుడు, దక్షుడు, సంవర్తుడు, శాతాతపుడు, పరాశరుడు, ఆపస్తంబుడు, ఉశనుడు, వ్యాసుడు కాత్యాయనుడు, బృహస్పతి, గౌతముడు, శంఖ లిఖితుడు, – వీరు బోధించినవిధంగా భుక్తి, ముక్తులను కలుగ జేసే ధర్మస్వరూపాన్ని సంక్షిప్తంగా చెబుతాను ఆలకించండి.

ప్రవృత్తం చ నివృత్తం చ ద్వివిధం కర్మ వైదికమ్ ॥3॥
కామ్యం కర్మ ప్రవృత్తం స్యాన్నివృత్తం జ్ఞానపూర్వకమ్ ।

మానవుడు చేయవలసిన కర్మలు ప్రవృత్తములు, నివృత్తములు అని రెండు విధములు. (ఫలాపేక్షతో చేయు) కామ్యకర్మలు ప్రవృత్తికర్మలు, (ఫలాపేక్షరహితముగా) జ్ఞానపూర్వకకర్మలు నివృత్తికర్మలు అని వేదము చెబుతున్నది.

వేదాభ్యాసస్తపో జ్ఞానమింద్రియాణాం చ సంయమః ॥4॥

అహింసా గురుసేవా చ నిఃశ్రేయసకరం పరమ్ ।
సర్వేషామపి చైతేషామాత్మజ్ఞానం పరం స్మృతమ్ ॥5॥

వేదాభ్యాసము, తపస్సు, జ్ఞానము, ఇంద్రియనిగ్రహము, అహింసా, గురుసేవ వంటి కర్మలు నిఃశ్రేయసకరములు. ఇవి నివృత్తికర్మలు. వీటన్నిటిలో ఆత్మజ్ఞానము అత్యంతశ్రేష్ఠమైనది.

తచ్చాగ్ర్యం సర్వవిద్యానాం ప్రాప్యతే హ్యమృతం తతః ।
సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని ॥6॥

సమం పశ్యన్నాత్మయాజీ స్వారాజ్యమధిగచ్ఛతి ।

జ్ఞానములన్నిటిలోనూ ఆత్మజ్ఞానము శ్రేష్ఠతమము. ఇది అమృతము(మోక్షము)ను సిద్ధింపజేయును. లోకమునందలి సమస్తజీవరాసులలో తనను, తన యందు సమస్తజీవరాసులను సమానముగా చూచు ఆత్మ

జ్ఞానసంపన్నుడు స్వారాజ్యము ననుభవించుచున్నాడు.

ఆత్మజ్ఞానే స(శ)మే చ స్యాద్వేదాభ్యాసే చ యత్నవాన్ ॥7॥
ఏతద్ద్విజన్మసామర్థ్యం బ్రాహ్మణస్య విశేషతః ।

ఆత్మజ్ఞానముతో జీవజాలము నంతటినీ సమానభావనతో చూచుచు వేదాధ్యయనం చేయాలి. ఇదియే ద్విజుల సామర్థ్యము, ప్రధాన కర్తవ్యము. విశేషముగా బ్రాహ్మణులు ఈ సామర్థ్యమును కలిగి వుండాలి.

వేదశాస్త్రార్థతత్త్వజ్ఞో యత్ర తత్రాశ్రమే వసన్ ॥8॥
ఇహైవ లోకే తిష్ఠన్స్ బ్రహ్మభూయాయ కల్పతే ।

వేదశాస్త్రములనధ్యయనము చేసినవాడు, ఏ ఆశ్రమము నందున్నను, ఈ లోకమునందు జీవించివుండ గానే బ్రహ్మత్వమును పొందుటకు అర్హుడవుతాడు.

స్వాధ్యాయానాముపాకర్మ శ్రావణ్యాం శ్రవణేన తు ॥9॥
హస్తే చౌషధివారే చ పంచమ్యాం శ్రావణస్య చ ।

శ్రావణమాసమున శ్రవణానక్షత్రయుక్తదినమున గాని, హస్తానక్షత్రయుక్తశ్రావణశుక్లపంచమి దినమున గాని, (తమ శాఖకు సంబంధించిన గృహ్యసూత్రముననుసరించి) నియమపూర్వకముగా వేదాధ్యయనమును (ఉపాకర్మను) చేయవలెను.

పౌషమాసస్య రోహిణ్యామష్టకాయామథాపి వా ॥10॥
జలాంతే ఛందసాం కుర్యాదుత్సర్గం విధివద్బహిః ।

పుష్యమాసమున రోహిణీనక్షత్రమునందు అష్టకతిథినాడు నగరమునకు వెలుపల జలసమీపమున వేదాధ్యయనమును (ఉత్సర్గను) ఆరంభించాలి.

త్ర్యహం ప్రేతేష్వనధ్యాయః శిష్యర్త్విగ్గురుబంధుషు ॥11॥

ఉపాకర్మణి చోత్సర్గే స్వశాఖాశ్రోత్రియే తథా ।
సన్ధ్యాగర్జితనిర్ఘాతే భూకంపోల్కానిపాతనే ॥12॥

సమాప్తవేదం హ్యనిశమారణ్యకమధీత్య చ ।
పంచదశ్యాం చతుర్దశ్యామష్టమ్యాం రాహుసూతకే ॥13॥

ఋతుసంధిషు భుక్త్వా వా శ్రాద్ధాదికం ప్రతిగృహ్య చ ।

శిష్యుడు, ఋత్విక్కు, గురువు, బంధువులు మరణించినపుడు ఉపాకర్మ, ఉత్సర్గదినముల మొదటి మూడు దినములు వేదాధ్యయనము చేయరాదు. అటులనే తన వేదశాఖకు చెందిన వేదాధ్యేత మరణించినపుడు, సంధ్యాకాలమునందు, ఉరుముచున్నపుడు, ఉత్పాతసూచకములగు ధ్వనులు వినబడినప్పుడు, భూమి కంపించినపుడు, ఉల్కలు రాలినప్పుడు, వేదాధ్యయనసమాప్తిచేసిన తరువాత, ఆరణ్యక(వేదభాగ)మును చదివిన

తరువాత, పక్షమునందలి చతుర్దశి, అమావాస్య, పున్నమి (పంచదశులు) అష్టమి తిథులందు, రాహుగ్రహణమునందు, ఋతు సంధులందు శ్రాద్ధాన్నభోజనము చేసినప్పుడు, శ్రాద్ధదానము స్వీకరించినప్పుడు ఒక దినము వేదాధ్యయనము చేయరాదు. (అనధ్యయనము)

పశుమండూకనకుల శ్వాహిమార్జారసూకరైః ॥14॥
కృతేఽంతరే త్వహోరాత్రం శక్రపాతే తథోచ్ఛ్రయే ।

స్వాధ్యాయము చేయువారి మధ్య నుండి పశువు, కప్ప, ముంగిస, కుక్క, పాము, పిల్లి, పంది అడ్డముగా వెళ్ళినచో ఒక దినము అనధ్యయనము. ఇంద్రధ్వజమును ఎత్తిన దినమునను, దింపిని దినమునను అనధ్యయనము పాటించాలి.

శ్వక్రోష్టుగర్దభోలూక సామబాణార్తనిస్వనే ॥15॥
అమేధ్యశవశూద్రాన్త్యశ్మశానపతితాంతికే ।
అశుభాసు చ తారాసు విద్యుత్స్తనితసంప్లవే ॥16॥

కుక్క, నక్క, గాడిద, గుడ్లగూబ – వీటి అరుపులు వినిపించినపుడు, సామగానము, బాణనాదము, ఆర్తనాదము వినబడినపుడు, అమేధ్యము, శవము, శూద్రుడు, అంత్యజుడు, శ్మశానము, పతితుడు – వీరు సమీపము నందున్నపుడు, అశుభతారలు వున్నప్పుడు, మాటిమాటికి మెఱుపులు మెరిసినప్పుడు తాత్కాలిక అనధ్యయనము (అనగా వెంటనే వేదాధ్యయనము నిలిపివేయాలి.)

భుక్త్వాఽర్ద్రపాణిరంభోంతరర్ధరాత్రేఽతిమారుతే ।
పాంసువర్షే దిశాం దాహే సంధ్యానీహారభీతిషు ॥17॥

భోజనానంతరము తడిచేతులతోను, నీటిలోపల, అర్ధరాత్రి సమయములందు, దుమ్ముపడుచున్నప్పుడు, పెనుగాలులు వీచునప్పుడు, దిగ్దాహ సమయములందు, సంధ్యలందు, మంచు వర్షించునపుడు, భయము గలిగినపుడు వేదాధ్యయనము చేయరాదు.

ధావతః ప్రాణిబాధే చ విశిష్టే గృహమాగతే ।
ఖరోష్ట్రయానహస్త్యశ్వనౌకావృక్షాదిరోహణే ।
సప్తత్రింశదనధ్యాయానేతాంస్తాత్కాలికాన్విదుః ॥18॥

పరుగెత్తునపుడు, ఏదైనా ప్రాణి బాధపడుచున్నపుడు, శిష్యులు ఇంటికి వచ్చినపుడు, అధ్యయనము చేయరాదు. గాడిద, ఒంటె, రథము, మొదలగు వాహనముల నెక్కినపుడు, ఏనుగు, గుఱ్రము, నావ, వృక్షము మొదలైన వాటిని ఎక్కినపుడు, మరుభూమియందు అధ్యయనము చేయరాదు. ఈ ముప్పది ఏడు దినములు తాత్కాలిక అనధ్యయన దినములుగా తెలియాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ధర్మశాస్త్రవర్ణనం నామ ద్విషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥162॥

అగ్నిమహాపురాణంలో ధర్మశాస్త్రం అనే నూట అరవై రెండవ అధ్యాయం సమాప్తం.

త్రిషష్ట్యధికశతతమోऽధ్యాయః - నూట అరవై మూడవ అధ్యాయం

శ్రాద్ధకల్పవర్ణనమ్ - శ్రాద్ధకల్పవర్ణనం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

శ్రాద్ధకల్పం ప్రవక్ష్యామి భుక్తిముక్తిప్రదం శృణు ।
నిమంత్ర్య విప్రాన్పూర్వేద్యుః స్వాగతేనాపరాహ్ణతః ॥1॥

ప్రాచ్యోపవేశయేత్పీఠే యుగ్మాన్ దైవేऽథ పిత్ర్యకే ।
అయుగ్మాన్ ప్రాఙ్ముఖాన్ దైవే త్రీన్పిత్ర్యే చైకమేవ వా ॥2॥

భుక్తి ముక్తిప్రదమైన శ్రాద్ధకల్పమును గురించి చెబుతాను. సావధానముగా ఆలకించండి. (శ్రాద్ధకర్త) శ్రాద్ధదినమునకు ఒక రోజు ముందుగా బ్రాహ్మణులను ఆహ్వానించవలెను. శ్రాద్ధముచేయు దినము మధ్యాహ్న సమయమున వారిని స్వాగతాదులతో పూజించి పీఠములపై కూర్చుండచేయవలెను. దైవస్థానమున పూర్వాభిముఖముగా సరిసంఖ్య గలవారిని, పితృస్థానమున బేసిసంఖ్యవారిని కూర్చొనబెట్టవలెను. పితృస్థానమున ముగ్గురిని గాని, ఒక్కరిని గాని కూర్చొనపెట్టాలి. లేదా రెండింటి యందును ఒక్కొక్కరినే కూర్చొనబెట్టవచ్చును.

మాతామహానామప్యేవం తంత్రం వా వైశ్వదేవికమ్ ।
పాణిప్రక్షాళనం దత్త్వా విష్టరార్థం కుశానపి ॥3॥

ఆవాహయేదనుజ్ఞాతో విశ్వేదేవా స ఇత్యృచా ।
యవైరన్వవకీర్యాథ భాజనే సపవిత్రకే ॥4॥

శం నో దేవ్యాః పయః క్షిప్త్వా యవోऽసీతి యవాంస్తథా ।
యా దివ్యా ఇతి మంత్రేణ హస్తే హ్యర్ఘం వినిక్షిపేత్ ॥5॥

మాతామహులకు చేయు శ్రాద్ధమునందును ఇదే విధానము ననుసరించాలి. పాణిప్రక్షాళమునకు ఉదకమును, ఆసనమునకై దర్భలను పరచి అనుమతిని పొంది 'విశ్వేదేవాసః' ఇత్యాది మంత్రముతో ఆవాహనం చేసి, సపవిత్రకమైన పాత్రలో యవలు చల్లి 'శం నో దేవీః' అను మంత్రముతో నీళ్ళు పోసి, 'యవోऽసి' అను మంత్రముతో యవలు చల్లి, 'యా దివ్యా ఆపః' అను మంత్రముతో హస్తమునందు అర్ఘ్యము నీయాలి.

దత్త్వోదకం గంధమాల్యం ధూపదానం ప్రదీపకమ్ ।
అపసవ్యం తతః కృత్వా పితౄణామప్రదక్షిణమ్ ॥6॥

ద్విగుణాంస్తు కుశాన్ కృత్వా హ్యుశంతస్త్వే త్యృచా పితౄన్ ।
ఆవాహ్య తదనుజ్ఞాతో జపేదాయాంతు నస్తతః ॥7॥

తరువాత ఉదకమును, గంధమాల్యాదులను, ధూపదీపములను ఇవ్వాలి. తరువాత అపసవ్యము చేసుకొని, పితృదేవతలకు అప్రదక్షిణముగా ద్విగుణములగు కుశలను ఆసనముగా పరచి, 'ఉశంతస్త్వా' అను మంత్రముతో పితృదేవతలను ఆవాహనము చేసి, అనుమతిని పొంది, 'ఆయాంతు నః' అను మంత్రమును చదవాలి.

యవార్థాస్తు తిలైః కార్యాః కుర్యాదర్ఘ్యాది పూర్వవత్ ।
దత్త్వాఽర్ఘ్యం సంస్రవాన్ శేషాన్ పాత్రే కృత్వా విధానతః ॥8॥

(పితృభ్యః స్థానమాసీతి న్యుబ్జం పాత్రం కరోత్యధః ।
అగ్నౌ కరిష్య ఆదాయ పృచ్ఛత్యన్నం ఘృతప్లుతమ్ ॥9॥

కురుష్వేతి హ్యనుజ్ఞాతో హుత్వాఽగ్నౌ పితృయజ్ఞవత్ ।
హుతశేషం ప్రదద్యాత్తు భాజనేషు సమాహితః ॥10॥

యథా లాభోపపన్నేషు రౌప్యేషు తు విశేషతః)
దత్త్వాఽన్నం పృథివీపాత్రమితి పాత్రాభిమంత్రణమ్ ॥11॥

ఇచట యవలకు బదులు తిలలను వాడవలెను. వెనుకటివలె అర్ఘ్యాదుల నిచ్చి, సంస్రవమును (కారిన నీటిని) పితృపాత్రలో గ్రహించి, దానిని "పితృభ్యః స్థానమసి' అని చెప్పుచు పాత్రను అధోముఖం చేయాలి. "అగ్నౌ కరిష్యే" అని అనుజ్ఞను అడిగి, 'కురుష్వ' అని ఆజ్ఞను పొంది, ఘృతమిశ్రితమగు అన్నము గ్రహించి పితృయజ్ఞమునందువలె అగ్నిలో హోమము చేసి, హోమము చేయగా మిగిలిన అన్నమును పాత్రలలో వుంచాలి. సమీపమున అందుబాటులోనున్న పాత్రలలో విశేషించి రజతపాత్రలలో అన్నమునుంచి 'పృథివీ తే పాత్రమ్' ఇత్యాది మంత్రముతో పాత్రాభిమంత్రణం చేయాలి.

కృత్వేదం విష్ణురిత్యన్నే ద్విజాంగుష్ఠం నివేశయేత్ ।
సవ్యాహృతికాం గాయత్రీం మధు వాతా ఇతి త్ర్య(తృ)చమ్ ॥12॥

జప్త్వా యథాసుఖం వాచ్యం భుంజీరంస్తేఽపి వాగ్యతాః ।
అన్నమిష్టం హవిష్యం చ దద్యాజ్జప్త్వా పవిత్రకమ్ ॥13॥

అన్నమాదాయ తృప్తాఃస్థ శేషం చైవాన్నమస్య చ ।
తదన్నం వికిరేద్భూమౌ దద్యాచ్చాపః సకృత్సకృత్ ॥14॥

తరువాత 'ఇదం విష్ణుః' అను మంత్రము నుచ్చరించుచు ద్విజుని అంగుష్ఠమును అన్నము నందుంచాలి. వ్యాహృతులతో కూడిన గాయత్రీమంత్రమును, 'మధు వాతా' ఇత్యాది ఋక్త్రయమును జపించి "సుఖముగా భుజించండి' అని చెప్పాలి. వారు కూడా మౌనముగా భుజించాలి. వారికి ఇష్టము, హవిర్యోగ్యము అయిన అన్నమును వడ్డించాలి. పవిత్రమంత్రమును జపించి, అన్నమును భుజించి, 'తృప్తి చెందినారా?' అని అడిగి, 'తృప్తి చెందితిమి' అని సమాధానమును పొందవలెను. వారు భుజించగా మిగిలిన అన్నమును భూమిపై చల్లి, ఒక్కొక్క పర్యాయము కొంచెము కొంచెము నీటిని వదలవలెను.

సర్వమన్నముపాదాయ సతిలం దక్షిణాముఖః ।
ఉచ్ఛిష్టసన్నిధౌ పిండాన్ ప్రదద్యాత్పితృయజ్ఞవత్ ॥15॥

ఆ అన్నమునంతను సేకరించి, దక్షిణాభిముఖుడై ఉచ్ఛిష్టసమీపమున పితృయజ్ఞమునందు వలె పిండ ప్రదానం చేయాలి.

మాతామహానామప్యేవం దద్యాదాచమనం తతః ।
స్వస్తి వాచ్యం తతః కుర్యాదక్షయ్యోదకమేవ చ ॥16॥

మాతామహులకు కూడా ఇట్టే చేయవలెను. తరువాత ఆచమనము నిచ్చి, స్వస్తివాచనం చేయాలి. అక్షయ్యోదకమును ఈయవలెను.

దత్త్వా తు దక్షిణాం శక్త్యా స్వధాకారముదాహరేత్ ।
వాచ్యతామిత్యనుజ్ఞాతః స్వపితృభ్యః స్వధోచ్యతామ్ ॥17॥

కుర్యురస్తు స్వధేత్యుక్తే భూమౌ సించేత్తతో జలమ్ ।
ప్రీయంతామితి వా దైవం విశ్వేదేవా జలం దదేత్ ॥18॥

దాతారో నోభివర్ధంతాం వేదాః సంతతిరేవ చ ।
శ్రద్ధా చ నో మా వ్యగమద్బహు దేయం చ నోఽస్త్వితి ॥19॥

యథాశక్తిగా దక్షిణ సమర్పించి 'వాచ్యతామ్' అని అనుజ్ఞను పొంది, 'స్వధా' అని పలుకవలెను. 'అస్తు స్వధా' అని వారు పలికిన తరువాత జలమును నేలపై విడువవలెను. 'ప్రీయంతాం విశ్వే దేవాః' అని అనుచు ఉదకము వదలుచు ఈ క్రింది విధముగా పలుకవలెను - 'మాలో దాతలు వృద్ధిపొందుదురుగాక! వేదములు, సంతానము వృద్ధిపొందుగాక! మా శ్రద్ధ తగ్గకుండుగాక! ఇతరుల కిచ్చుటకు మా వద్ద అధికధనాదికములుండు గాక!' - అని

ఇత్యుక్త్వా తు ప్రియా వాచః ప్రణిపత్య విసర్జయేత్ ।
వాజే వాజ ఇతి ప్రీతపితృపూర్వం విసర్జనమ్ ॥20॥

ప్రియమైన మాటలు పలుకుచు నమస్కరించి విసర్జించవలెను. ముందు 'వాజే వాజే' ఇత్యాది మంత్రముతో పితృదేవతావిసర్జనం చేయాలి.

యస్మింస్తు సంస్రవాః పూర్వమర్ఘ్యపాత్రే నిపాతితాః ।
పితృమాత్రం తదుత్తానం కృత్వా విప్రాన్ విసర్జయేత్ ॥21॥

ఇంతక ముందు సంస్రవములతో నింపిన అర్ఘ్యపాత్రను ఉత్తానము చేసి బ్రాహ్మణులను పంపాలి.

ప్రదక్షిణమనువ్రజ్య భుక్త్వా తు పితృసేవితమ్ ।
బ్రహ్మచారీ భవేత్తాం తు రజనీం బ్రాహ్మణైః సహ ॥22॥

ఆ బ్రాహ్మణులను ప్రదక్షిణక్రమమున కొంతదూరము అనుసరించివెళ్ళి మరల తిరిగి వచ్చి, పితృదేవత భుక్తశేషమును భుజించి, ఆ రాత్రికి తాను బ్రాహ్మణులతో గూడా బ్రహ్మచారిగా గడపాలి.

ఏవం ప్రదక్షిణం కృత్వా వృద్ధౌ నాందీముఖాన్ పితౄన్ ।
యజేత దధికర్కంధుమిశ్రాన్ పిండాన్యవైః క్రియాః ॥23॥

ఇదేవిధంగా పుత్రజన్మాది వృద్ధిసమయములందు ప్రదక్షిణలు చేసి నాందీముఖులయిన పితృదేవతలను పూజించవలెను. పెరుగు, కర్కంధూఫలము కలిపిన అన్నముతో పిండదానము చేసి, తిలస్థానమున యవలను ఉపయోగించాలి.

ఏకోద్దిష్టం దైవహీనమేకార్ఘ్యైకపవిత్రకమ్ ।
ఆవాహనాగ్నౌకరణరహితం హ్యాపసవ్యవత్ ॥24॥

ఏకోద్దిష్ట శ్రాద్ధమున విశ్వేదేవపూజ వుండదు. ఒకే అర్ఘ్యపాత్ర, ఒకే పవిత్రము వుండాలి. ఆవాహనము, అగ్నౌకరణము వుండదు. యజ్ఞోపవీతమును అపసవ్యముగా చేసుకొని అన్నికార్యములు చేయాలి.

ఉపతిష్ఠతామిత్యక్షయ్యస్థానే పితృవిసర్జనే ।
అభిరమ్యతామితి వదేద్బ్రూయుస్తేఽభిరతాః స్మ హ ॥25॥

'అక్షయ్యమస్తు' అనుటకు బదులు 'ఉపతిష్ఠతామ్' అని చెప్పాలి. 'వాజే వాజే' ఇత్యాది మంత్రముతో బ్రాహ్మణవిసర్జన సమయమున 'అభిరమ్యతామ్' అని అడుగగా, వారు 'అభిరతాః స్మః' అని పలుకవలెను.

గంధోదక తిలైర్యుక్తం కుర్యాత్పాత్రచతుష్టయమ్ ।
అర్ఘార్థపితృపాత్రేషు ప్రేతపాత్రం ప్రసేచయేత్ ॥26॥

సపిండీకరణశ్రాద్ధము నందు వెనుక చెప్పిన విధముగా అర్ఘ్యసిద్ధికొరకు గంధ, జల, తిల యుక్తములగు నాలుగు అర్ఘ్యపాత్రలు సిద్ధము చేసుకొనవలెను. ప్రేతపాత్ర జలమును పితృపాత్రలోనికి పోయవలెను.

యే సమానా ఇతి ద్వాభ్యాం శేషం పూర్వవదాచరేత్ ।
ఏతత్సపిండీకరణమేకోద్దిష్టం స్త్రియా సహ ॥27॥

ఆ సమయమున 'యే సమానాః' ఇత్యాది మంత్రద్వయమును పఠించి మిగిలిన క్రియాకలాపమును ఇంతకు ముందువలె చేయాలి. ఈ సపిండీకరణ ఏకోద్దిష్టశ్రాద్ధములు తల్లికి కూడా చేయాలి.

అర్వాక్సపిండీకరణం యస్య సంవత్సరాద్భవేత్ ।
తస్యాప్యన్నం సోదకుంభం దద్యాత్సంవత్సరం ద్విజ ॥28॥

సపిండీకరణము సంవత్సరమునకు ముందుగానే చేసినవాడు సంవత్సరము పాటు ఉదకుంభసహిత అన్నమును బ్రాహ్మణుల కీయవలెను.

మృతాహని చ కర్తవ్యం ప్రతిమాసం తు వత్సరమ్ ।
ప్రతిసంవత్సరం కార్యం శ్రాద్ధం వై మాసికాన్నవత్ ॥29॥

ఒక సంవత్సరము పాటు ప్రతిమాసమునందును ఒక పర్యాయము మృతాహతిథి యందు ఏకోద్దిష్టము చేయుట ఉచితము. మాసికాన్నమువలెనే శ్రాద్ధకర్మ ప్రతిసంవత్సరం చేయాలి.

హవిష్యాన్నేన వై మాసం పాయసేన తు వత్సరమ్ ।
మాత్స్యహారిణకౌరభ్రశాకునచ్ఛాగపార్షతైః ॥30॥

ఐణరౌరవవారాహశాశైర్మాంసైర్యథాక్రమమ్ ।
మాసవృద్ధ్యాఽభితృప్యంతి దత్తైరేవ పితామహాః ॥31॥

శ్రాద్ధము నందు ప్రతిమాసము హవిష్యాన్నముతో పాటు పాయసము నిచ్చుటచేత ఒక సంవత్సరము వరకు పితృదేవతలకు తృప్తి కలుగును. మత్స్య, హరిణ, ఉరభ్ర, శకుని, భాగ, పృషత, ఐణ, రురు, వరాహ, శశ మాంసములు ఇచ్చినచో పితామహులకు వరుసగా ఒక్కొక్కమాసము అధికముగ తృప్తి కలుగును.

ఖడ్గామిషం మహాశల్కం మధుయుక్తాన్నమేవ చ ।
లోహామిషం కాలశాకం మాంసం వార్ధీనసస్య చ ॥32॥

యద్దదాతి గయాస్థశ్చ సర్వమానంత్యమశ్నుతే ।
తథా వర్షాత్రయోదశ్యాం మఘాసు చ న సంశయః ॥33॥

ఖడ్గమృగమాంసము, మహాశల్కమాంసము, మధుయుక్తాన్నము, లోహమాంసము, కాలశాకము, వార్ధీనస మాంసమును గయలో నిర్వహించిన శ్రాద్ధమున సమర్పించిన అనంతతృప్తిని కలుగచేయును. విశేషించి మాఘమాసమున లేదా మఘానక్షత్రయోగమున (భాద్రపద కృష్ణ) త్రయోదశి యందు పితృదేవతలకు శ్రాద్ధము నిచ్చిన అది నిస్సందేహముగా అక్షయఫలము నిచ్చును.

కన్యాం ప్రజాం వందినశ్చ పశూన్ ముఖ్యాన్ సుతానపి ।
ఘృతం కృషిం చ వాణిజ్యం ద్విశఫైకశఫం తథా ॥34॥

బ్రహ్మవర్చస్వినః పుత్రాన్ స్వర్ణరూప్యే సకుప్యకే ।
జ్ఞాతిశ్రైష్ఠ్యం సర్వకామానాప్నోతి శ్రాద్ధదః సదా ॥35॥

శ్రాద్ధము చేసినవాడు సర్వదా శీలవతి అయిన కన్యను, సంతతిని, స్తోత్రపాఠకులను, పశువులను, సుతులను, నేతిని, వ్యవసాయమును, వాణిజ్యమును, రెండు డెక్కల జంతువులను, ఏకశఫము గల జంతువులను, బ్రహ్మ తేజస్సుగల పుత్రులను, స్వర్ణమును, వెండిని, జ్ఞాతులలో శ్రేష్ఠత్వమును సర్వకామములను పొందుచున్నాడు.

ప్రతిపత్ప్రభృతిష్వేతాన్ వర్జయిత్వా చతుర్దశీమ్ ।
శస్త్రేణ తు హతా యే వై తేషాం తత్ర ప్రదీయతే ॥36॥

చతుర్దశి తిథి తప్ప, ప్రతిపత్తు మొదలు పక్షములోని పదనైదు తిథులందు శస్త్రహతులకు శ్రాద్ధము చేయవచ్చును.

స్వర్గం హ్యపత్యమోజశ్చ శౌర్యం క్షేత్రం బలం తథా ।
పుత్రశ్రైష్ఠ్యం ససౌభాగ్యమపత్యం ముఖ్యతాం సుతాన్ ॥37॥

ప్రవృత్తచక్రతాం పుత్రాన్ వాణిజ్యం ప్రభుతాం తథా ।
అరోగిత్వం యశో వీతశోకతాం పరమాం గతిమ్ ॥38॥

ధనం విద్యాం భిషక్సిద్ధిం రూప్యం గాశ్చాప్యజావికమ్ ।
అశ్వానాయుశ్చ విధివద్యః శ్రాద్ధం సంప్రయచ్ఛతి ॥39॥

కృత్తికాదిభరణ్యంతే స కామానాప్నుయాదిమాన్ ।

శ్రాద్ధమును కృత్తిక మొదలు భరణి పర్యంతము యథావిధిగ నిర్వహించినవాడు తేజస్సంపన్నులయిన పుత్రులను, స్వర్గమును, పరాక్రమమును, బలమును, సౌభాగ్యమును, యశోవంతులయిన సంతానమును, వాణిజ్యమునందు ఉన్నతస్థితిని, యశస్సును, ఆరోగ్యమును, ధనమును, విద్యను, అశ్వాదివాహనములను, దీర్ఘ ఆయువును పొందును.

వసురుద్రాదితిసుతాః పితరః శ్రాద్ధదేవతాః ॥40॥

ప్రీణయంతి మనుష్యాణాం పితౄన్ శ్రాద్ధేన తర్పితాః ।
ఆయుః ప్రజాం ధనం విద్యాం స్వర్గం మోక్షం సుఖాని చ ॥41॥

ప్రయచ్ఛంతి తథా రాజ్యం ప్రీతా నృణాం పితామహాః ॥42॥

శ్రాద్ధమును స్వీకరించిన వసు, రుద్ర, ఆదిత్యరూపులైన పితృదేవతలు సంతోషాతిశయముతో మనుష్యులకు ఆయు, ప్రజ, ధన, విద్య, స్వర్గ, మోక్ష, సామ్రాజ్యములను అనుగ్రహించెదరు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శ్రాద్ధకల్పవర్ణనం నామ త్రిషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥163॥

అగ్నిమహాపురాణంలో శ్రాద్ధకల్ప వర్ణనం అనే నూట అరవై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుష్షష్ట్యధికశతతమో౽ధ్యాయః – నూట అరవై నాలుగవ అధ్యాయం

నవగ్రహహెూమః – నవగ్రహహోమం

పుష్కర ఉవాచ – పుష్కరుడు చెప్పసాగాడు.

శ్రీకామః శాంతికామో వా గ్రహయజ్ఞం సమారభేత్ ।
దృ(వృ)ష్ట్యాయుఃపుష్టికామో వా తథైవాభిచరన్ పునః ॥1॥

సంపదను కోరువాడు, శాంతిని కోరువాడు, వర్షమును, ఆయువును, ఆరోగ్యము(శరీరదార్ఢ్యము)ను కోరువాడు, అటులనే అభిచారవిద్యలనభ్యసించగోరువాడు గ్రహ(యజ్ఞ)పూజను ప్రారంభించాలి.

సూర్యః సోమో మంగలశ్చ బుధశ్చాథ బృహస్పతిః ।
శుక్రః శనైశ్చరో రాహుః కేతుశ్చేతి గ్రహాః స్మృతాః ॥2॥

సూర్యుడు, చంద్రుడు, కుజుడు (మంగల), బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శనైశ్చరుడు, రాహువు, కేతువు వీరు (తొమ్మిది) గ్రహములుగా పిలువబడినారు.

తామ్రకాత్స్ఫటికాద్రక్తచందనాత్స్వర్ణకాదుభౌ ।
రజతాదయసః సీసాద్గ్రహాః కార్యాః క్రమాదిమే ॥3॥

ఈ గ్రహముల మూర్తులను క్రమముగా రాగి, స్ఫటికము, రక్తచందనము, స్వర్ణము నుండి ఇద్దరిని (బుధ గురువులు), రజతము, ఇనుము, సీసము నుండి ఇద్దరిని (రాహు కేతువులు) తయారు చేయాలి.

సువర్ణైర్వా యజేల్లిఖ్య గంధమండలకేషు వా ।
యథావర్ణం ప్రదేయాని వాసాంసి కుసుమాని చ ॥4॥

గంధాశ్చ వలయశ్చైవ ధూపో దేయస్తు గు(గౌ)గ్గులః ।
కర్తావ్యా మంత్రవంతశ్చ చరవః ప్రతిదైవతమ్ ॥5॥

లేదా ఆయా గ్రహముల రంగులతో వ్రాసి గాని, గంధమండలములపై గాని పూజించాలి. ఆయా గ్రహముల రంగుల ననుసరించి వస్త్రములు, పుష్పములు, గంధములు, బలులు, గుగ్గుల ధూపము ఈయవలెను. ప్రతి గ్రహమునకు మంత్రపూర్వకములైన చరువులు ఇవ్వాలి.

ఆకృష్ణేన ఇమం దేవా అగ్నిమూర్ధా దివః కకుత్ ।
ఉద్బుధ్యస్వేతి చ ఋచో యథాసంఖ్యం ప్రకీర్తితాః ॥6॥

బృహస్పతే అతి యదర్యస్తథైవాల్పాత్పరిశ్రుతః ।
శం నో దేవీస్తథా కాండాత్కేతుం కృణ్వన్నిమాస్తథా ॥7॥

ఈ గ్రహములకు వరుసగా 'ఆకృష్ణేన'...,' 'ఇమం దేవా...', 'అగ్నిర్మూర్ధా దివః కకుత్....' 'ఉద్బుధ్యస్వ...' 'బృహస్పతే అతి యదర్యః....' 'అల్పాత్పరిశ్రుతః...', 'శం నో దేవీః...' 'కాండాత్కేయం...' 'కేతుం కృణ్వన్నిమాన్...' అను ఋక్మంత్రముల నుపయోగించాలి.

అర్కః పలాశః ఖదిరో హ్యపామార్గో౭థ పిప్పలః ।
ఉదుంబరః శమీ దూర్వా కుశాశ్చ సమిధః క్రమాత్ ॥8॥

ఏకైకస్యామ(స్య అ)ష్టశతమష్టావింశతిరేవ వా ।
హోతవ్యా మధుసర్పిభ్యాం దధ్నా చైవ సమన్వితాః ॥9॥

ఈ గ్రహములకు క్రమముగా అర్క, పలాశ, ఖదిర, అపామార్గ, పిప్పల, ఉదుంబర, శమీ, దూర్వా కుశలను సమిధలుగా ఉపయోగించాలి. ఒక్కొక్కగ్రహమునకు ఈ సమిధలు నూట ఎనిమిది గాని, ఇరువది ఎనిమిది గాని, మధు, ఆజ్య, దధులతో హోమం చేయాలి.

గుడౌదనం పాయసం చ హవిష్యం క్షీరయష్టికమ్ ।
దధ్యోదనం హవిః పూపాన్మాంసం చిత్రాన్నమేవ చ ॥10॥

దద్యాద్గ్రహక్రమాదేతద్ద్విజేభ్యో భోజనం బుధః ।
శక్తితో వా యథాలాభం సత్కృత్య విధిపూర్వకమ్ ॥11॥

ఈ గ్రహములను ఉద్దేశించి బ్రాహ్మణులకు పెట్టు భోజనమునందు వరుసగా బెల్లముతో వండిన అన్నము, పాయసము, హవిష్యము, క్షీరయష్టికము, దధ్యోదనము, హవిస్సు, అపూపములు, మాంసము, చిత్రాన్నమును (విధిగా) వడ్డించవలెను. వారిని యథాశక్తి యథావిధి యథాలాభము సత్కరించాలి.

ధేనుః శంఖస్తథా౭నడ్వాన్ హేమ వాసో హయస్తథా ।
కృష్ణా గౌరాయసశ్ఛాగ ఏతా వై దక్షిణాః క్రమాత్ ॥12॥

ఈ గ్రహముల నుద్దేశించి వరుసగా ఈ క్రింది దక్షిణలను ఇవ్వాలి – ధేనువు, శంఖము, ఎద్దు, సువర్ణము, వస్త్రము, అశ్వము, కపిలధేనువు, మేక.

యశ్చ యస్య యదా దూష్యః స తం యత్నేన పూజయేత్ ।
బ్రహ్మణైషాం వరో దత్తః పూజితాః పూజితస్య చ ॥13॥

ఏ గ్రహము ఎవనికి దుష్టస్థానములందుండుట చేత అపకారిగా నున్నదో, అతడు ఆ గ్రహమును పూజించాలి. 'మిమ్ములను ఎవరు పూజింతురో వారిని మీరు పూజించి, రక్షించాలి' అని ఈ గ్రహములకు బ్రహ్మదేవుడు వరములనిచ్చి యున్నాడు.

గ్రహాధీనా నరేంద్రాణాముచ్ఛ్రాయాః పతనాని చ ।
భావాభావౌ చ జగతస్తస్మాత్పూజ్యతమా గ్రహాః ॥14॥

రాజుల ఉన్నతి, పతనము గ్రహాధీనమున వుండును. జగత్తుయొక్క స్థితి లయలు కూడా గ్రహములపై ఆధారపడి వున్నది. అందుకే గ్రహములు పరమపూజ్యములు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నవగ్రహహోమవర్ణనం నామ చతుష్షష్ట్యధికశతతమో౭ధ్యాయః ॥164॥

అగ్నిమహాపురాణంలో నవగ్రహహోమం అనే నూట అరువది నాలుగవ అధ్యాయం సమాప్తం.

పంచషష్ట్యధికశతతమోఽధ్యాయః - నూట అరవై అయిదవ అధ్యాయం

నానాధార్మాః - వివిధధర్మాలు

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

ధ్యేయ ఆత్మా స్థితో యోఽసౌ హృదయే దీపవత్ప్రభుః ।
అనన్యవిషయం కృత్వా మనో బుద్ధిః(ద్ధిం)స్మృతీంద్రియమ్ ॥1॥

ఏ పరమాత్మ (జీవుల) హృదయమునందు దీపమువలె ప్రకాశించుచు ఆత్మరూపమున స్థిరమైయున్నాడో, ఆ పరమాత్మునొక్కనినే విషయముగా చేసుకొని మనో-బుద్ధీంద్రియ-స్మృతుల ద్వారా అతనిని ధ్యానించాలి.

శ్రాద్ధం తు ధ్యాయినే దేయం గవ్యం దధి ఘృతం పయః ।
ప్రియంగవో మసూరాశ్చ వార్తాకుః కోద్రవో నహి ॥2॥

అట్లు ధ్యానము చేయు బ్రాహ్మణునకే ఆవునేయి, పెరుగు, పాలు మొదలగు పదార్థములను శ్రాద్ధము నిమిత్తము దానం చేయాలి. ప్రియంగు, మసూరము, వంకాయ, కొఱ్ఱలు ఇవ్వరాదు.

సైంహికేయో యదా సూర్యం గ్రసతే పర్వసంధిషు ।
హస్తిచ్ఛాయా తు సా జ్ఞేయా శ్రాద్ధదానాదికేఽక్షయా ॥3॥

పర్వసంధులందు, రాహువు సూర్యుని గ్రసించునపుడు 'హస్తిచ్ఛాయాయోగము' అనబడును. ఈ సమయము నందు చేయు శ్రాద్ధకర్మలు, శుభకర్మలు అక్షయఫలముల నిచ్చును.

పిత్రే(త్ర్యే)చైవ యదా సోమో హంసే చైవ కరే స్థితే ।
తిథిర్వైవస్వతీ నామ సా ఛాయా కుంజరస్య తు ॥4॥

చంద్రుడు మఘా - హస్త నక్షత్రములందుండు తిథిని 'వైవస్వతీ తిథి' అంటారు. ఇది కూడా 'హస్తిచ్ఛాయా యోగం వంటిదే.

అగ్నీకరణశేషం తు న దద్యాద్వైశ్వదేవికే ।
అగ్న్యభావే తు విప్రస్య హస్తే దద్యాత్తు దక్షిణే ॥5॥

బలివైశ్వదేవము చేయగా మిగిలిన అన్నమును బలివైశ్వదేవమండలమున ఉంచరాదు. అగ్ని లేనిచో దానిని బ్రాహ్మణుని కుడిచేతిలో హోమం చేయాలి.

న స్త్రీ దుష్యతి జారేణ న విప్రోఽవేదకర్మణా ।
బలాత్కారోపభుక్తా చేద్వైరిహస్తగతాఽపి వా ॥6॥

సంత్యజేద్దూషితాం నారీమృతుకాలేన శుధ్యతి ।

వేదోక్తకర్మ చేయకపోవుట చేత బ్రాహ్మణుడు, జారపురుషునిచే (అనుభవించబడిన) స్త్రీయు దూషితులు కారు. బలత్కారముచే భోగింపబడిన స్త్రీని, శత్రువులకు వశమైన స్త్రీని ఋతుకాలపర్యంతము పరిత్యజించాలి. ఋతుదర్శనానంతరము ఆమె శుద్ధురాలగును.

య ఆత్మవ్యతిరేకేణ ద్వితీయం నాత్ర పశ్యతి ॥7॥

బ్రహ్మభూతః స ఏవేహ యోగీ చాత్మరతోఽమలః ।
విషయేంద్రియసంయోగాత్కేచిద్యోగం వదంతి వై ॥8॥

ఆత్మకంటె భిన్నమైన రెండవ వస్తువును సృష్టిలో చూడనివాడే బ్రహ్మభూతుడు, అతడే స్వచ్ఛమైన ఆత్మ రతుడైన యోగి అనబడతాడు. విషయేంద్రియసంయోగమే యోగమని కొందరి మతము.

అధర్మో ధర్మబుద్ధ్యా తు గృహీతస్తైరపండితైః ।
ఆత్మనో మనసశ్చైవ సంయోగం చ తథాఽపరే ॥9॥

(పండితులుకానివారి చేత అధర్మము ధర్మముగా పరిగణించబడుతుంది) ఆత్మ-మనసుల సంయోగమే యోగమని మరికొందరి మతము.

వృత్తిహీనం మనః కృత్వా క్షేత్రజ్ఞే పరమాత్మని ।
ఏకీకృత్య విముచ్యేత బంధాద్యోగోఽయముత్తమః ॥10॥

మనసును వృత్తిహీనముగా చేసి క్షేత్రజ్ఞుడైన పరమాత్ముని యందు ఐక్యము చేసినవాడు బంధవిముక్తుడగును. ఇది ఉత్తమమయిన యోగము.

కుటుంబైః పంచభిర్గ్రామః షష్ఠస్తత్ర మహత్తరః ।
దేవాసురమనుష్యైర్వా స జేతుం నైవ శక్యతే ॥11॥

ఐదు ఇంద్రియముల సమూహము గ్రామమనబడినది. ఆరవ ఇంద్రియమైన మనస్సు చాల బలీయమైనది. ఇది దేవాసురమనుష్యులచేతను జయించుటకు సాధ్యము కాదు.

బహిర్ముఖాని(ణి) సర్వాణి కృత్వా చాభిముఖాని వై ।
మనస్యేవేంద్రియగ్రామం మనశ్చాత్మని యోజయేత్ ॥12॥

బహిర్ముఖములగు అన్ని ఇంద్రియములను అంతర్ముఖములుగ చేసి ఇంద్రియగ్రామమును మనసు నందు, మనసును ఆత్మయందు నిలుపవలెను.

సర్వభావవినిర్ముక్తం క్షేత్రజ్ఞం బ్రహ్మణి న్యసేత్ ।
ఏతజ్జ్ఞానం చ ధ్యానం చ శేషోఽన్యో గ్రంథవిస్తరః ॥13॥

సర్వభావశూన్యుడగు జీవుని బ్రహ్మయందు నిలుపవలెను. ఇదియే జ్ఞానము, ధ్యానము. ఇక ఏమి చెప్పినను గ్రంథవిస్తరమే యగును.

యన్నాస్తి సర్వలోకస్య తదస్తీతి విరుధ్యతే ।
కథ్యమానం తథాఽన్యస్య హృదయే నావతిష్ఠతే ॥14॥

లోకుల దృష్టిలో ఏది లేదో అది (బ్రహ్మ పదార్థము) ఉన్నదని చెప్పి, తద్భిన్నములైన వాటి నన్నిటినీ నిషేధించడం జరుగును. ఈ విధంగా చెప్పిన విషయము శ్రోతలహృదయమున నిలువదు.

స్వసంవేద్యం హి తద్బ్రహ్మ కుమారీ స్త్రీసుఖం యథా ।
అయోగీ నైవ జానాతి జాత్యంధో హి ఘటం యథా ॥15॥

బాలికకు స్త్రీసుఖము ఎట్లు అనుభవగోచరము కాదో, అటులనే (అనుభవైకవేద్యమైన) బ్రహ్మము కూడా తెలియ శక్యముకాదు, పుట్టుకతో గ్రుడ్డివాడు ఘటమను వస్తువు నెట్లు తెలుసుకొనలేడో యోగి కానివాడు బ్రహ్మను తెలుసుకొనజాలడు.

సంన్యసంతం ద్విజం దృష్ట్వా స్థానాచ్చలతి భాస్కరః ।
ఏష మే మండలం భిత్త్వా పరం బ్రహ్మాధిగచ్ఛతి ॥16॥

సన్న్యసించే ద్విజుని చూచి, 'ఇతడు నా మండలమును ఛేదించుకొని పరబ్రహ్మమును పొందబోవుచున్నాడు' అని సూర్యుడు చలించిపోవునట.

ఉపవాసవ్రతం చైవ స్నానం తీర్థం ఫలం తపః ।
ద్విజసంపాదనం చైవ సంపన్నం తస్య తత్ఫలమ్ ॥17॥

ఏకాక్షరం పరం బ్రహ్మ ప్రాణాయామః పరం తపః ।
సావిత్ర్యాస్తు పరం నాస్తి పావనం పరమం స్మృతమ్ ॥18॥

సన్న్యాసికి ఉపవాసవ్రతము, స్నానము, తీర్థము, ఫలము, తపస్సు, ద్విజసంపాదనము - ఇవి జ్ఞానఫల రూపమున వున్న సంపదలు. అతనికి ఏకాక్షర(ఓంకార)మే పరబ్రహ్మము. ప్రాణాయామమే గొప్ప తపస్సు. సావిత్రీ (గాయత్రీ) మంత్రము కంటే పవిత్రమైన మంత్రము మరియొకటి లేదు.

పూర్వం స్త్రియః సురైర్భుక్తాః సోమగంధర్వవహ్నిభిః ।
భుంజతే మానుషాః పశ్చాన్నైతా దుష్యంతి కేనచిత్ ॥19॥

అసవర్ణేన యా గర్భః స్త్రీణాం యోనౌ నిషిచ్యతే ।
అశుద్ధా తు భవేన్నారీ యావచ్ఛల్యం న ముంచతి ॥20॥

నిఃసృతే తు తతః శల్యే రజసా శుధ్యతే తతః ।

స్త్రీలు ముందుగా సోమ, గంధర్వ, అగ్నిదేవతలచేత అనుభవించబడుదురు. మనుషులు ఆ తరువాత అనుభవింతురు. అందుచే వీరు ఎవనిచేతను దూషింపబడరు. అసవర్ణుడైనవానిచే స్త్రీయోనియందు గర్భము

ఏర్పడినచో ఆ పిండము స్త్రీగర్భములో వున్నంతవరకు ఆమె అశుద్ధురాలు. ఆ పిండము వెలుపలికి వచ్చిన తరువాత వచ్చు రజస్సు చేత ఆమె శుద్ధురాలగును.

ధ్యానేన సదృశం నాస్తి శోధనం పాపకర్మణామ్ ॥21॥

శ్వపాకేష్వపి భుంజానో ధ్యానేన హి విశుధ్యతి ।
ఆత్మా ధ్యాత్వా మనో ధ్యానం ధ్యేయో విష్ణుః ఫలం హరిః ॥22॥

పాపకర్మలను పోగొట్టుకొనుటకు ధ్యానమునకు మించిన సాధన లేదు. కుక్కమాంసమును తిను చండాలు రింట భోజనము చేసినవాడును ధ్యానముచేత శుద్ధుడగును. ఆత్మ ధ్యానము చేయువాడు. ధ్యాన సాధనము మనస్సు. ధ్యానింపదగినవాడు విష్ణువు (సర్వము వ్యాపించినవాడు). ధ్యాన ఫలము హరియే.

అక్షయాయ యతిః శ్రాద్ధే పంక్తి పావన పావనః ।
ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రచ్యవతే ద్విజః ॥23॥

ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్స ఆత్మహా ।

శ్రాద్ధమునందు పంక్తిపావనుడైన యతి అక్షయఫలము నిచ్చును. నైష్ఠికధర్మమును (సన్న్యాసాశ్రమమును) స్వీకరించి అచట నుండి పతితుడైన ద్విజునకు శుద్ధిని కలిగించు ప్రాయశ్చిత్తము లేదు. అటువంటివాడు ఆత్మ ఘాతకుడగుచున్నాడు.

యే చ ప్రవ్రజితాః పత్న్యాం యా చైషాం బీజసంతతిః ॥24॥

విదురా నామ చండాలా జాయంతే నాత్ర సంశయః ।
శతికో మ్రియతే గృధ్రః శ్వాసీ ద్వాదశికస్తథా ॥25॥

భాసో వింశతివర్షాణి సూకరో దశభిస్తథా ।
అపుష్పో విఫలో వృక్షో జాయతే కంటకావృతః ॥26॥

తతో దావాగ్నిదగ్ధస్తు స్థాణుర్భవతి సానుగః ।

ఈ విధంగా ఆరూఢపతితులయినవారు, వారి భార్యయందు కలిగిన సంతతి నిస్సందేహంగా విదురా అను చండాలురుగా జన్మిస్తారు. అట్టి సన్న్యాసి నూరుసంవత్సరముల ఆయువు గలిగిన గృధ్రము (గ్రద్ద)గా పుట్టి మరణించును. తరువాత పండ్రెండు సంవత్సరముల ఆయువుగల శునకము గాను, ఆ తరువాత ఇరువది వర్షముల ఆయువు గలిగిన భాసపక్షి గాను, పది సంవత్సరముల ఆయువు గలిగిన సూకరము గాను, ఆ తరువాత ఫల పుష్ప రహితము కంటకావృతమైన వృక్షముగాను జన్మించి, దావాగ్నిదగ్ధుడై తన సహచరులతో పాటు మోడుగా మిగిలి, తరువాత

తతో వర్షశతాన్యష్టౌ ద్వే చ తిష్ఠత్యచేతనః ॥27॥

పూర్ణే వర్షసహస్రే తు జాయతే బ్రహ్మరాక్షసః ।
ప్లవేన లభతే మోక్షం కులస్యోత్సాదనేన వా ॥
యోగమేవ నిషేవేత నాన్యం మంత్రమఘాపహమ్ ॥28॥

నూట ఎనిమిది సంవత్సరములు చైతన్యరహితునిగా వుండి, తరువాత వేయి సంవత్సరముల తరువాత బ్రహ్మరాక్షసుడగును. తరువాత తన కులమును సమూలముగా నశింపచేసుకొనటవలన గాని, తారకమగు యోగమువలనగాని (వానరముగా జన్మించుటచే గాని) మోక్షమును పొందును. అందువలన యోగమునే ఆశ్రయించాలి. పాపమును నశింపచేయు మరి ఏ ఇతర మంత్రమును సేవించినను ప్రయోజనముండదు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నానాధర్మవర్ణనం నామ పంచషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥165॥

అగ్నిమహాపురాణంలో వివిధ ధర్మాలు అనే నూట అరువది అయిదవ అధ్యాయం సమాప్తం.



షట్షష్ట్యధికశతతమోఽధ్యాయః - నూట అరవై ఆరవ అధ్యాయం

వర్ణధర్మాదివర్ణనమ్ - వర్ణధర్మాదులవర్ణనం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

వేదస్మార్తం ప్రవక్ష్యామి ధర్మం వై పంచధా స్మృతమ్ ।
వర్ణత్వమేకమాశ్రిత్య యోధికారః ప్రవర్తతే ॥1॥

వర్ణధర్మః స విజ్ఞేయో యథోపనయనం త్రిషు ।

ఇపుడు శ్రౌత(వేద)స్మార్తధర్మములను చెప్పెదను. ఇది అయిదు విధములు. ఇవి కేవలము వర్ణత్వమును మాత్రమే ఆధారముగా చేసుకొన్న ధర్మములు. అందుకే ఇది వర్ణధర్మమనబడినది. ఉదాహరణకు ఉపనయన సంస్కారము మొదటి మూడు వర్ణములవారికి మాత్రమే విధించబడినది.

యస్త్వాశ్రమం సమాశ్రిత్య పదార్థః సంవిధీయతే ॥2॥

ఉక్త ఆశ్రమధర్మస్తు భిన్నపిండాదికో యథా ।
ఉభయేన నిమిత్తేన యో విధిః సంప్రవర్తతే ॥3॥

నైమిత్తికః స విజ్ఞేయః ప్రాయశ్చిత్తవిధిర్యథా ।

ఆశ్రమములను బట్టి వివరించు ధర్మములు ఆశ్రమధర్మములు. ఉదాహరణకు : భిన్న పిండాదివిధానము. ఈ రెంటినీ (వర్ణ, ఆశ్రమ) నిమిత్తము చేసుకొని విధించు ధర్మములు నైమిత్తికధర్మములని తెలియాలి. ఉదా: ప్రాయశ్చిత్తవిధానము.

బ్రహ్మచారీ గృహీ వాఽపి వానప్రస్థో యతిర్నరః ॥4॥

ఉక్త ఆశ్రమధర్మస్తు ధర్మః స్యాత్పంచధాఽపరః ।
షాడ్గుణ్యస్యాభిధానే యో దృష్టార్థః స ఉదాహృతః ॥5॥

స త్రేధా మంత్రయాగాద్యదృష్టార్థ ఇతి మానవాః ।
ఉభయార్థో వ్యవహారస్తు దండధారణమేవ చ ॥6॥

తుల్యార్థానాం వికల్పః స్యాద్యాగమూలః ప్రకీర్తితః ।

మానవుడు బ్రహ్మచారిఅయినా, గృహస్థుడయినా, వానప్రస్థుడయినా, సన్న్యాసి అయినా అతనికి విధించబడు ధర్మము ఆశ్రమధర్మము. మరొకవిధమున కూడా ఆశ్రమధర్మము అయిదు విధములు. సంధి-విగ్రహాది-షాడ్గుణ్యవిధానము దృష్టఫలము. మంత్రయజ్ఞాదులు అదృష్టఫలములు. ఇవి అయిదు ధర్మములని మనువు మతము. దృష్టాదృష్ట (ఉభయ) ప్రయోజనములు గల వ్యవహారము, దండధారణము, తుల్యార్థవికల్పములు, యజ్ఞమూలకమగు ధర్మమునకు అంగములు.

వేదే తు విహితో ధర్మః స్మృతౌ తాదృశ ఏవ చ ॥7॥

అనువాదం స్మృతిః సూతే కార్యార్థమితి మానవాః ।
గుణార్థః పరిసంఖ్యార్థో వాఽనువాదో విశేషతః ॥8॥

విశేషదృష్ట ఏవాసౌ ఫలార్థ ఇతి మానవాః ।

వేదము విధించిన ధర్మములనే స్మృతులును విధించుచున్నవి. కార్యనిర్వహణమునకై వేదోక్తధర్మములను స్మృతులు అనువదించు(మరల చెప్పు)చున్నవి అని మనువు మతము. స్మృతులలో చెప్పిన ధర్మము వేదోక్తధర్మమునకు గుణ, పరిసంఖ్యా, అనువాదరూపములని, విశిష్టదృష్టఫలనిరూపణకై ఉద్దేశించబడినవని మనువు సిద్ధాంతము.

స్యాదష్టచత్వారింశద్భిః సంస్కారైర్బ్రహ్మలోకగః ॥9॥

గర్భాధానం పుంసవనం సీమంతోన్నయనం తతః ।
జాతకర్మ నామకృతిరన్నప్రాశనచౌడకమ్ ॥10॥

సంస్కారశ్చోపనయనం వేదవ్రతచతుష్టయమ్ ।
స్నానం స్వధర్మచారిణ్యా యోగః స్యాద్యజ్ఞపంచకమ్ ॥11॥

దేవయజ్ఞః పితృయజ్ఞో మనుష్యభూతయజ్ఞకాః ।
బ్రహ్మయజ్ఞః సప్త పాకయజ్ఞసంస్థాః పురోష్టకాః ॥12॥

పార్వణశ్రాద్ధం శ్రావణ్యాగ్రహాయణీ చ చైత్ర్యపి ।
ఆశ్వయుజీ సప్తహవిర్యజ్ఞసంస్థాస్తతః స్మృతాః ॥13॥

అగ్న్యాధేయమగ్నిహోత్రం దర్శః స్యాత్పౌర్ణమాసకః ।
చాతుర్మాస్యాగ్రహాయణేష్టిర్నిరూఢః పశుబంధకః ॥14॥

సౌత్రామణిః సప్తసోమసంస్థాఽగ్నిష్టోమ ఆదితః ।
అత్యగ్నిష్టోమ ఉక్థ్యశ్చ షోడశీ వాజపేయకః ॥15॥

అతిరాత్ర స్తథాప్తోర్యామో హ్యష్టౌ చాత్మగుణాస్తతః ।

ఈ క్రింద చెప్పబోవు నలుబది ఎనిమిది సంస్కారములు చేసుకున్న మానవుడు బ్రహ్మలోకమును పొందుచున్నాడు. అవి వరుసగా - గర్భాధానము, పుంసవనము, సీమంతోన్నయనము,జాతకర్మ, నామకరణము, అన్నప్రాశనము, చూడాకర్మ, ఉపనయనము, నాలుగు వేదవ్రతములు, స్నానము, వివాహము, దేవ-పితృ-మనుష్య-భూత- బ్రహ్మ అను అయిదు యజ్ఞములు, ఏడు పాకయజ్ఞసంస్థలు, అష్టకాసహితములగు మూడుపార్వణ శ్రాద్ధములు, శ్రావణి, ఆగ్రహాయణి, చైత్రి, అశ్వయుజి, అగ్న్యాధేయ, అగ్నిహోత్ర, దర్శ, పౌర్ణమాస, చాతుర్మాస్య, ఆగ్రహాయణేష్టి, నిరూఢపశుబంధ, సౌత్రామణులు, ఏడు హవిర్యజ్ఞములు, అత్యగ్నిష్టోమ, ఉక్థ్య, షోడశీ, వాజపేయ, అతిరాత్ర, ఆప్తోర్యామములను సప్తహోమసంస్థలు ఇవి మొత్తము నలుబది ఎనిమిది సంస్కారములు)

దయా క్షమాఽనసూయా చ అనాయాసోఽథ మంగలమ్ ॥16॥
అకార్పణ్యాస్పృహాశౌచం యస్యైతే స పరం వ్రజేత్ ।

దయ, క్షమ, అనసూయ, అనాయాసము, మంగళము, అకార్పణ్యము, అస్పృహ, శౌచము అను ఎనిమిది ఆత్మగుణములు. ఎవనియందు ఈ ఎనిమిది గుణములుండునో అతడు స్వర్గమును చేరును.

ప్రచారే మైథునే చైవ ప్రస్రావే దంతధావనే ॥17॥
స్నానభోజనకాలే చ షట్సు మౌనం సమాచరేత్ ।

మార్గగమనము, మైథునము, మలమూత్రవిసర్జనము, దంతధావనము, స్నానము, భోజనము చేయునపుడు మౌనమును పాటించాలి.

పునర్దానం పృథక్పానమాజ్యేన పయసా నిశి ॥18॥
దంతచ్ఛేదనముష్ణం చ సప్త శత్రుషు వర్జయేత్ ।

మరల దానముచేయుట, నేయి, పాలు కలిపి త్రాగుట, రాత్రి త్రాగుట, దంతములతో కొరుకుట, చాల వేడిపదార్థములు సేవించుట – ఈ ఏడు పనులను శత్రువులుగా భావించి త్యజించాలి.

స్నాత్వా పుష్పం న గృహ్ణీయాద్దేవాయోగ్యం తదీరితమ్ ॥19॥

స్నానము చేసి పుష్పములు కోయరాదు. అవి దేవతాపూజకు పనికిరావు.

అన్యగోత్రోప్యసంబద్ధః ప్రేతస్యాగ్నిం దదాతి యః ।
పిండం చోదకదానం చ స దశాహం సమాపయేత్ ॥20॥

అన్యగోత్రీయునకు ఎవరికైనా అగ్నిసంస్కారము చేసినచో, పది దినముల వరకును పిండోదకదానములు అతడే చేయాలి.

ఉదకం చ తృణం భస్మ ద్వారం పంథాస్తథైవ చ ।
ఏభిరంతరితం కృత్వా పంక్తిదోషో న విద్యతే ॥21॥

పంచప్రాణాహుతీర్దద్యాదనామాంగుష్ఠయోగతః ॥22॥

జలము, తృణము, భస్మము, ద్వారము, మార్గము ఇవి మధ్యలో నున్నచో పంక్తిదోషము లేదు. అనామిక – అంగుష్ఠములను కలిపి పట్టి పంచప్రాణాహుతులను తీసుకొనాలి.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే వర్ణధర్మాదివర్ణనం నామ షట్షష్ట్యధికశతతమోఽధ్యాయః ॥166॥

అగ్నిమహాపురాణంలో వర్ణధర్మాదుల వర్ణనం అనే నూట అరవై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తషష్ట్యధికశతతమోఽధ్యాయః – నూట అరవది యేడవ అధ్యాయం
అయుతలక్షకోటిహోమః – అయుతలక్షకోటిహోమం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

శ్రీశాంతివిజయాద్యర్థం గ్రహయజ్ఞం పునర్వదే ।
గ్రహయజ్ఞోఽయుతహోమలక్షకోట్యాత్మకస్త్రిధా ॥

ఐశ్వర్యము, శాంతి, విజయము మొదలైనవాటిని పొందుటకు గ్రహయజ్ఞమును గూర్చి మరలా చెప్పెదను. అయుత (పదివేలు) హోమములు, లక్ష హోమములు, కోటి హోమములు అని గ్రహయజ్ఞము మూడు విధములు.

వేదేరైశే హ్యగ్నికుండాద్గ్రహానావాహ్య మండలే ।
సౌమ్యే గురుర్బుధశ్చైశే శుక్రః పూర్వదలే శశీ ॥2॥

ఆగ్నేయే దక్షిణే భౌమో మధ్యే స్యాద్భాస్కరస్తథా ।
శనిరాప్యేఽథ నైర్‌ఋత్యే రాహుః కేతుశ్చ వాయవ్యే ॥3॥

అగ్నికుండవేదికి ఈశాన్యమునందు మండలమున గ్రహములను ఆవాహనచేయాలి. ఉత్తరదళమున గురువును, ఈశాన్యదళమున బుధుని, పూర్వదళమున శుక్రుని, ఆగ్నేయదళమున చంద్రుని, దక్షిణదళమున కుజుని, మధ్యభాగమున సూర్యుని, పశ్చిమదళమున శనిని, నైఋతిదళమున రాహువును, వాయువ్యదళమున కేతువును ఆవాహన చేయాలి.

ఈశశ్చోమా గుహో విష్ణుర్బ్రహ్మేంద్రౌ యమకాలకౌ ।
చిత్రగుప్తశ్చాధిదేవా అగ్నిరాపః క్షితిర్హరిః ॥4॥

ఇంద్ర ఐంద్రీ దేవతా చ ప్రజేశోఽహిర్విధిః క్రమాత్ ।
ఏతే ప్రత్యధిదేవాశ్చ గణేశో దుర్గయాఽనిలః ॥5॥
ఖమశ్వినౌ చ సంపూజ్య యజేద్బీజైశ్చ వేదజైః ।

శివుడు, పార్వతి, కార్తికేయుడు, విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుడు, యముడు, కాలుడు, చిత్రగుప్తుడు – వీరు అధిదేవతలు. అగ్ని, వరుణుడు, భూమి, హరి, ఇంద్రుడు, శచి, ప్రజాపతి, సర్పము, బ్రహ్మ వీరు క్రమముగా ప్రత్యధిదేవతలు. గణేశ–దుర్గా–వాయు–ఆకాశ–అశ్వినీకుమారులు వీరు కర్మసాద్గుణ్యదేవతలు. ఈ దేవతలనందరినీ వైదికబీజాక్షరములతో పూజించాలి.

అర్కః పలాశః ఖదిరో హ్యపామార్గశ్చ పిప్పలః ॥6॥

ఉదుంబరః శమీ దూర్వా కుశాశ్చ సమిధః క్రమాత్ ।
మధ్వాజ్యదధిసంమిశ్రా హోతవ్యాశ్చాష్టధా శతమ్ ॥7॥

అర్క, పలాశ, ఖదిర, అపామార్గ, పిప్పల, ఉదుంబర, శమీ, దూర్వాకుశలు : ఇవి వరుసగా సూర్యుడు మొదలగు గ్రహములకు సమిధలు. వీటిని మధువు, ఆజ్యము, పెరుగులతో కలిపి నూరు చొప్పున ఎనిమిది పర్యాయములు హోమం చేయాలి.

ఏకాష్టచతురః కుంభాన్ పూర్య పూర్ణాహుతిం తథా ।
వసోర్ధారాం తతో దద్యాద్దక్షిణాం చ తతో దదేత్ ॥8॥

నూట ఎనిమిది మరియు నాలుగు పూర్ణకుంభములను వుంచి, పూర్ణాహుతిని, వసుధారను ఇవ్వాలి. ఆ తరువాత బ్రాహ్మణులకు దక్షిణనీయవలెను.

యజమానం చతుర్భిస్తైరభిషించేత్సమంత్రకైః ।
సురాస్త్వామభిషించంతు బ్రహ్మవిష్ణుమహేశ్వరాః ॥9॥

వాసుదేవో జగన్నాథ స్తథా సంకర్షణః ప్రభుః ।
ప్రద్యుమ్నశ్చానిరుద్ధశ్చ భవంతు విజయాయ తే ॥10॥

ఆఖండలోఽగ్నిర్భగవాన్ యమో వై నైర్‌ఋతస్తథా ।
వరుణః పవనశ్చైవ ధనాధ్యక్షస్తథా శివః ॥11॥

బ్రహ్మణా సహితః శేషో దిక్పాలాః పాంతు వః సదా ।

నాలుగు కలశములలోని జలములతో యజమానునకు మంత్రపూర్వకముగా అభిషేకం చేయాలి. అభిషేకసమయమున ఇట్లు పలకవలెను – 'బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాది దేవతలు నీకు అభిషేకము చేయుదురు గాక! జగన్నాథుడయిన వాసుదేవుడు, సంకర్షణుడు, ప్రద్యుమ్నుడు, అనిరుద్ధుడు నీకు విజయమునిచ్చుగాక! దేవరాజైన ఇంద్రుడు, అగ్ని, యముడు, నిరృతి, వరుణుడు, వాయువు, ధనాధ్యక్షుడైన కుబేరుడు. శివుడు, బ్రహ్మ, ఆదిశేషుడు, సకలదిక్పాలకులు సర్వదా నిన్ను రక్షించుదురుగాక!

కీర్తిర్లక్ష్మీర్ధృతిర్మేధా పుష్టిః శ్రద్ధా క్రియా మతిః ॥12॥

బుద్ధిర్లజ్జా వపుశ్శాంతిస్తుష్టిః కాంతిశ్చ మాతరః ।
ఏతాస్త్వామభిషించంతు ధర్మపత్న్యః సమాగతాః ॥13॥

కీర్తి, లక్ష్మి, ధృతి, మేధ, పుష్టి, శ్రద్ధ, క్రియ, మతి, బుద్ధి, లజ్జ, వపువు, శాంతి, తుష్టి, కాంతి లోకమాతలైన ఈ ధర్మపత్నులు వచ్చి నీకు అభిషేకం చేయుదురుగాక!

ఆదిత్యశ్చంద్రమా భౌమో బుధజీవసితార్కజాః ।
గ్రహాస్త్వామభిషించంతు రాహుః కేతుశ్చ తర్పితాః ॥14॥

ఆదిత్య, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని, రాహు, కేతువులు సంతృప్తులై నీకు అభిషేకము చేయుదురు గాక!

దేవదానవగంధర్వా యక్షరాక్షసపన్నగాః ।
ఋషయో మనవో గావో దేవమాతర ఏవ చ ॥15॥

దేవపత్న్యో ద్రుమా నాగా దైత్యాశ్చాప్సరసాం గణాః ।
అస్త్రాణి సర్వశస్త్రాణి రాజానో వాహనాని చ ॥16॥

ఔషధాని చ రత్నాని కాలస్యావయవాశ్చ యే ।
సరితః సాగరాః శైలాస్తీర్థాని జలదా నదాః ॥17॥
ఏతే త్వామభిషించంతు సర్వకామార్థసిద్ధయే ।

దేవతలు, దానవులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, నాగులు, ఋషులు, మనువులు, గోవులు, దేవమాతలు, దేవాంగనలు, వృక్షములు, నాగులు, దైత్యులు, అప్సరసమూహము, అస్త్రశస్త్రములు, రాజులు, వాహనములు, ఓషధులు, రత్నములు, కాలవిభాగములు, నదులు, సముద్రములు, పర్వతములు, తీర్థములు, మేఘములు - ఇవి మిమ్ము అభిషేకింతురు గాక!

అలంకృతస్తతో దద్యాద్ధేమగోఽన్నభువాదికమ్ ॥18॥

కపిలే సర్వదేవానాం పూజనీయాఽసి రోహిణి ।
తీర్థదేవమయీ యస్మాదతః శాంతిం ప్రయచ్ఛ మే ॥19॥

అభిషేకమునకు తరువాత అలంకృతుడైన యజమాని ఈ క్రింది మంత్రములను పఠించుచూ, సువర్ణ- గో- భూదానాదుల నీయవలెను. 'ఓ కపిల ధేనువా! రోహిణీ! నీవు సమస్తదేవతలచేత పూజించదగినదానవు. నీవు సకలతీర్థదేవతా స్వరూపిణివి. అందువలన నాకు నీవు శాంతిని ప్రసాదించుము!

పుణ్యస్త్వం శంఖపుణ్యానాం మంగలానాం చ మంగలమ్ ।
విష్ణునా విధృతో నిత్యమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥20॥

ఓ శంఖమా! నీవు పుణ్యవంతమయిన వాటిలో పుణ్యమైనవాడవు. మంగళకరములలో మంగళకరమైన వాడవు. అందుకే నీవు నిత్యము విష్ణువుచేత ధరించబడుచున్నావు. అందువలన నీవు నాకు శాంతిని ప్రసాదించుము.

ధర్మ త్వం వృషరూపేణ జగదానందకారకః ।
అష్టమూర్తేఽరధిష్ఠానమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥21॥

ఓ ధర్మమా! నీవు వృషభరూపమున జగదానందకారకుడవు. పరమశివునకే వాహనమైనవాడవు. అందువలన నీవు నాకు శాంతిని ప్రసాదించుము.

హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః ।
అనంతపుణ్యఫలదమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥22॥

హిరణ్యగర్భుని గర్భమునందున్న సూర్యుని హేమబీజము అనంత పుణ్యప్రదమైనది. ఓ హేమబీజమా! నాకు శాంతిని ప్రసాదించుము.

పీతవస్త్రయుగం యస్మాద్వాసుదేవస్య వల్లభమ్ ।
ప్రదానాత్తస్య వై విష్ణురతః శాంతిం ప్రయచ్ఛ మే ॥23॥

పీతవస్త్రద్వయములారా! మీరు వాసుదేవున కత్యంతప్రీతి పాత్రములు. మిమ్ము సమర్పించుట చేత విష్ణువు సంతసించును. అందువలన మీరు నాకు శాంతిని ప్రసాదించుడు.

విష్ణుస్త్వం మత్స్యరూపేణ యస్మాదమృతసంభవః ।
చంద్రార్కవాహనో నిత్యమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥24॥

ఓ విష్ణూ! నీవు మత్స్యరూపమున అమృతోత్పత్తికి కారణమైనవాడవు. చంద్రార్కవాహనుడవు. అందువలన నీవు నాకు నిత్యము శాంతిని ప్రసాదించుము.

యస్మాత్త్వం పృథివీ సర్వా ధేనుః కేశవసన్నిభా ।
సర్వపాపహరా నిత్యమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥25॥

ఓ పృథివీ! నీవు ధేనువుగా విష్ణుసాన్నిధ్యమున వుండి, అనునిత్యము సర్వపాపములను నశింప చేయుచున్నావు. అందువలన నీవు నాకు శాంతిని ప్రసాదించుము.

యస్మాదాయసకర్మాణి తవాధీనాని సర్వదా ।
లాంగలాద్యాయుధాదీని అతః శాంతిం ప్రయచ్ఛ మే ॥26॥

ఓ అయోవికారమైనదానా! ఎల్లప్పుడు అన్ని పనులు నీ అధీనమునందే వుండును. లాంగలాది ఆయుధములు నీ అధీనమునందే వుండును. అందువలన శాంతిని ప్రసాదించుము.

యస్మాత్త్వం సర్వయజ్ఞానామంగత్వేన వ్యవస్థితః ।
యోనిర్విభావసోర్నిత్యమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥27॥

నీవు సర్వయజ్ఞములకు అంగముగా వున్నావు. అందువలననే అగ్నికి నీవు కారణ(యోని)మైనదానవు. అందువలన నాకు శాంతిని ప్రసాదించుము.

గవామంగేషు తిష్ఠంతి భువనాని చతుర్దశ ।
యస్మాత్తస్మాచ్ఛివం మే స్యాదిహలోకే పరత్ర చ ॥28॥

గోవుయొక్క సర్వాంగములందు పదునాలుగు భువనములు స్థిరమై యున్నవి. అందువలన ఇహ పరలోకములందు నాకు మంగళమగు గాక!

యస్మాదశూన్యం శయనం కేశవస్య శివస్య చ ।
శయ్యా మమాప్యశూన్యాఽస్తు దత్తా జన్మని జన్మని ॥29॥

కేశవుశయ్యము, శివుని శయ్యము ఎన్నడును శూన్యములు కావు. నేనిచ్చు శయ్య కూడా జన్మ జన్మములందును శూన్యముకాకుండ వుండుగాక!

తథా రత్నేషు సర్వేషు సర్వే దేవాః ప్రతిష్ఠితాః ।
తథా శాంతిం ప్రయచ్ఛంతు రత్నదానేన మే సురాః ॥30॥

సర్వదేవతలు సమస్తరత్నములలో ప్రతిష్ఠించబడివున్నారు. అందుచే ఈ రత్నదానముచే దేవతలు నాకు శాంతిని ప్రసాదించుదురుగాక!

యథా భూమిప్రదానస్య కలాం నార్హంతి షోడశీమ్ ।
దానాన్యన్యాని మే శాంతిర్భూమిదానాద్భవత్విహ ॥31॥

ఇతర దానము లేవియు భూదానమునకు పదునారవ అంశమునకును సాటిరావు. అందుచే భూదానము వలన నాకు శాంతికలుగుగాక!

గ్రహయజ్ఞోఽయుతహోమో దక్షిణాభీ రణే జితిః ।
వివాహోత్సవయజ్ఞేషు ప్రతిష్ఠాదిషు కర్మసు ॥32॥

సర్వకామాప్తయే లక్షకోటిహోమద్వయం మతమ్ ।

అయుతహోమములతో సదక్షిణముగా చేయు గ్రహయజ్ఞము యుద్ధమున విజయమును చేకూర్చును. వివాహములు, ఉత్సవములు, యజ్ఞములు, ప్రతిష్ఠాదిసమయములలో ఈ గ్రహయజ్ఞమును చేయాలి. లక్షహోమమును, కోటిహోమములను సకలవాంఛావాప్తికి చేయాలి.

గృహే దేశే మండపేఽథ అయుతే హస్తమాత్రకమ్ ॥33॥

మేఖలాయోని సంయుక్తం కుండం చత్వార ఋత్విజః ।
స్వయమేకోఽపి వా లక్షే సర్వం దశగుణం హి తత్ ॥34॥

గృహమునందు మండపము ఏర్పరచి, అయుతహోమముల నిమిత్తము ఒక హస్తప్రమాణము గల కుండమును ఏర్పరచాలి. దానికి మేఖలలు, యోని, నలుగురు ఋత్విక్కులు వుండాలి. లేదా తానొక్కడే కూడా చేయవచ్చును. లక్షహోమములందు అన్నియు పదిరెట్లు వుండాలి.

చతుర్హస్తం ద్విహస్తం వా తార్క్ష్యం చాత్రాధికం యజేత్ ।
సామధ్వనిశరీరస్త్వం వాహనం పరమేష్ఠినః ॥35॥
విషస్యాపహరో నిత్యమతః శాంతిం ప్రయచ్ఛ మే ।
పూర్వవత్కుండమామంత్ర్య లక్షహోమం సమాచరేత్ ॥36॥

వసోర్ధారాం తతో దద్యాచ్ఛయ్యాభూషాదికం దదేత్ ।
తత్రాపి దశ చాష్టౌ చ లక్షహోమే తథర్త్విజః ॥37॥

పుత్రాన్నరాజ్యవిజయభుక్తిముక్త్యాది చాప్నుయాత్ ।
దక్షిణాభిః ఫలేనాస్మాచ్ఛత్రుఘ్నః కోటిహోమకః ॥38॥

కుండము నాలుగు లేదా రెండు హస్తముల ప్రమాణమున వుండాలి. ఇందు తార్క్ష్యుని ప్రధానముగా ఇట్లు పూజించవలెను – 'ఓ తార్క్ష్యా! నీ శరీరము సామధ్వనిస్వరూపము. నీవు పరమేశ్వరుని వాహనము. విషమును నశింపచేయువాడవు. అందుచే నాకు నిత్యము శాంతిని ప్రసాదించుము' అని. తరువాత 'వసోర్ధారాం' అని చెప్పిన తరువాత శయ్యాభూషణాదికములను దానమీయవలెను.

తరువాత ఇంతకుముందువలె కుండమును ఆమంత్రించి లక్షహోమము నాచరించవలెను – లక్ష హోమము నందు పది లేదా ఎనిమిది మంది ఋత్విక్కులు వుండాలి. ఈ హోమము వలన పుత్రులను, అన్నమును, రాజ్యమును, విజయమును, భుక్తి, ముక్త్యాదులను పొందవచ్చును. కోటిహోమయజ్ఞమును దక్షిణాదులతో చేసిన పైన పేర్కొనిన ఫలములతో పాటు శత్రువినాశనము కూడా జరుగును.

చతుర్హస్తం చాష్టహస్తం కుండం ద్వాదశ చ ద్విజాః ।
పంచవింశం షోడశం వా పటే ద్వారే చతుష్టయమ్ ॥
కోటిహోమం సర్వకామీ విష్ణులోకం స గచ్ఛతి ॥39॥

కోటిహోమయజ్ఞమునకు, నాలుగు లేదా ఎనిమిది హస్తప్రమాణము గల కుండము, పన్నెండు మంది ఋత్విక్కులు, పటమునందు ఇరువది అయిదు, లేదా పంద్రెండు కలశములను, ద్వారము నందు నాలుగు కలశములను స్థాపించాలి. కోటిహోమయజ్ఞము చేసినవాడు సర్వకామములను పొంది విష్ణులోకమును చేరును.

హోమస్తు గ్రహమంత్రైర్వా గాయత్ర్యా వైష్ణవైరపి ॥40॥

జాతవేదోముఖైః శైవైర్వైదికైః ప్రథితైరపి ।
తిలైర్యవైఘృతైర్ధాన్యైరశ్వమేధఫలాదిభాక్ ॥41॥

ఈ గ్రహహోమమును గ్రహమంత్రములతో గాని, గాయత్రీమంత్రముతో గాని, వైష్ణవమంత్రములతో గాని, జాతవేదముఖమంత్రములతో గాని, శైవమంత్రములతో గాని, ప్రసిద్ధములైన వైదికమంత్రములతో గాని, తిల–యవ–ధాన్య–ఘృతములనుపయోగించి హోమములు చేయాలి. ఇట్లు చేసినవాడు అశ్వమేధాది యాగములు చేసిన ఫలమును పొందును.

విద్వేషణాభిచారేషు త్రికోణం కుండమిష్యతే ।
సమిధో వామహస్తేన శ్యేనాస్థ్యనలసంయుతాః ॥42॥

రక్తభూషైర్ముక్తకేశైర్ధ్యాయద్భిరశివం రిపోః ।
దుర్మిత్రయాస్తస్మై సంతు యో ద్వేష్టి హూంఫడితి చ ॥43॥

ఛింద్యాత్క్షురేణ ప్రతిమాం పిష్టరూపం రిపుం హనేత్ ।
యజేదేకం పీడకం వా యః స కృత్వా దివం వ్రజేత్ ॥44॥

ద్వేషముతో అభిచారహోమం చేయునపుడు కుండము త్రికోణాకారములో వుండాలి. దేగ ఎముకలతో కూడిన సమిధను అగ్నిలో ఎడమచేతితో హోమము చేయాలి. హోమము చేయువాడు శత్రువునకు అమంగళమును కోరుచు, ఎఱ్ఱని అలంకరణములు ధరించి, జుట్టు విరబోసికొని, 'దుర్మిత్రాస్తస్మై సంతు యో ద్వేష్టి హూం ఫట్' అను మంత్రము చదువుచు హోమము చేయాలి. క్షురముతో ప్రతిమను ఛేదించాలి. పిష్టముతో చేసిన శత్రువును చంపాలి. దానిని అగ్నియందు హెూమము చేయాలి. ఈ విధంగా చేసినవాడు స్వర్గము పొందును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అయుతలక్షకోటిహెూమవర్ణనం నామ సప్తషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥167॥

అగ్నిమహాపురాణంలో అయుతలక్షకోటి హెూమవర్ణనం అనే నూట అరువది యేడవ అధ్యాయం సమాప్తం.



అష్టషష్ట్యధికశతతమోऽధ్యాయః – నూట అరువది యెనిమిదవ అధ్యాయం

మహాపాతకాదికథనమ్ – మహాపాతకాదికథనం

పుష్కర ఉవాచ – పుష్కరుడు చెప్పసాగాడు.

దండం కుర్యాన్నృపో నృణాం ప్రాయశ్చిత్తమకుర్వతామ్ ।
కామతోऽకామతో వాऽపి ప్రాయశ్చిత్తం కృతం చరేత్ ॥1॥

ప్రాయశ్చిత్తముచేసుకొనని మానవులను రాజు దండన చేయవలెను. తప్పు తెలిసి చేసినా, తెలియకచేసినా ప్రాయశ్చిత్తమును తప్పక చేసుకోవాలి.

మత్తకృద్ధాతురాణాం చ న భుంజీత కదాచన ।
మహాపాతకినా స్పృష్టం యచ్చ స్పృష్టముదక్యయా ॥2॥

గణాన్నం గణికాన్నం చ వార్ధుషేర్గాయకస్య చ ।
అభిశప్తస్య షండస్య యస్యాశ్చోపపతిర్గృహే ॥3॥

రజకస్య నృశంసస్య బందినః కితవస్య చ ।
మిథ్యాతపస్వినశ్చైవ చౌరదండికయోస్తథా ॥4॥

కుండగోలస్త్రీజితానాం వేదవిక్రయిణస్తథా ।
శైలూషతంతువాయాన్నం కృతఘ్నస్యాన్నమేవ చ ॥5॥

కర్మారస్య నిషాదస్య చేలనిర్ణేజకస్య చ ।
మిథ్యాప్రవ్రాజితస్యాన్నం పుంశ్చల్యాస్తైలికస్య చ ।
ఆరూఢపతితస్యాన్నం విద్విష్టాన్నం స వర్జయేత్ ॥6॥

మత్తులు, క్రుద్ధులు, రోగగ్రస్తులు – వీరి అన్నమును ఎప్పుడును తినకూడదు. రజస్వల స్పృశించిన అన్నమును, సామూహికాన్నమును, వేశ్యాస్త్రీ అన్నమును భుజించరాదు. మహాపాతకములు చేసినవాడు, వడ్డీ వ్యాపారము చేయువాడు, గాయకుడు, దాయకుడు, అభిశప్తుడు, నపుంసకుడు, ఉపపతితో నివసించు స్త్రీ, రజకుడు, క్రూరుడు, బంది, జూదగాడు, కపటి, తపస్వి, చోరుడు, దండధారి అయిన భటుడు, స్త్రీకి భర్త వుండగా పరుని వలన పుట్టినవాడు, స్త్రీకి భర్త చనిపోయిన తరువాత జారునివలన పుట్టినవాడు, స్త్రీకి లొంగిపోయినవాడు, వేదమును అమ్ముకున్నవాడు, నటుడు, సాలివాడు, కృతఘ్నుడు, కమ్మరి, నిషాదుడు, బట్టలకు రంగులు వేయువాడు, కపటసన్న్యాసి, జారిణి, తిలఘాతకుడు, ఆరూఢపతితుడు, శత్రువు – వీరి అన్నము తినకూడదు.

తథైవ బ్రాహ్మణస్యాన్నం బ్రాహ్మణేనానిమంత్రితః ॥7॥

బ్రాహ్మణాన్నం చ శూద్రేణ నాద్యాచ్చైవ నిమంత్రితః ।
ఏషామన్యతమస్యాన్నమమత్యా వా త్ర్యహం క్షిపేత్ ॥8॥

మత్యా భుక్త్వా చరేత్కృచ్ఛ్రం రేతో విణ్మూత్రమేవ చ ।
చండాలశ్వపచాన్నం తు భుక్త్వా చాంద్రాయణం చరేత్ ॥9॥

బ్రాహ్మణునిచే నిమంత్రితు(ఆహ్వానితు)డు కానిచో బ్రాహ్మణాన్నము తినకూడదు. నిమంత్రితుడయినను శూద్రుడు బ్రాహ్మణాన్నమును భుజించరాదు. పైన పేర్కొన్నవారి అన్నమును తెలియక తిన్నచో మూడు దినములు ఉపవాసము చేయాలి. తెలిసి తిన్నచో కృచ్ఛ్రవ్రతమును ఆచరించాలి. వీర్యము, మలము, మూత్రము, చండాలాన్నము, శ్వపచాన్నము తిన్నచో చాంద్రాయణవ్రతమును ఆచరించాలి.

అనిర్దశం చ ప్రేతాన్నం గవాఽఽఘ్రాతం తథైవ చ ।
శూద్రోచ్ఛిష్టం శునోచ్ఛిష్టం పతితాన్నం తథైవ చ ॥10॥

తప్తకృచ్ఛ్రం ప్రకుర్వీత అశౌచే కృచ్ఛ్రమాచరేత్ ।
అశౌచే యస్య యో భుంక్తే సోప్యశుద్ధస్తథా భవేత్ ॥11॥

పదిరోజులు దాటని ప్రేతకు ఇచ్చిన అన్నమును, ఆవు వాసనచూసిన అన్నమును, శూద్రోచ్ఛిష్టము, శునకోచ్ఛిష్టము, పతితుని అన్నమును తిన్నచో తప్తకృచ్ఛ్ర వ్రతమును చేయాలి. ఆశౌచములో ఉన్నవారి అన్నమును తిన్నవాడు కూడా అశుద్ధుడగును. అతడు కూడా తప్తకృచ్ఛ్ర వ్రతము చేయాలి.

మృతపంచనఖాత్కూపాదమేధ్యేన సకృద్యతాత్ ।
అపః పీత్వా త్ర్యహం తిష్ఠేత్సోపవాసే ద్విజోత్తమః ॥12॥

సర్వత్ర శూద్రే పాదః స్యాద్ద్విత్రయం వైశ్యభూపయోః ।

ఏదైన ఐదువ్రేళ్ళు కలిగిన జంతువు మరణించిన బావినీటినిగాని, మేధ్యసంబంధం ఏర్పడిన బావినీటిని గాని త్రాగిన ద్విజుడు మూడుదినములు ఉపవాసము వుండాలి. పై పాపములన్నింటియందును దోషము శూద్రునకు ఒక్క పాదము మాత్రమే అంటును. (ప్రాయశ్చిత్తములు కూడా అంతే). వైశ్య, క్షత్రియులకు రెండు, మూడు పాదములు క్రమముగ అంటును.

విడ్వరాహఖరోష్ట్రాణాం గోమాయోః కపికాకయోః ।
ప్రాశ్య మూత్రపురీషాణి ద్విజశ్చాంద్రాయణం చరేత్ ॥13॥

ఊరపంది, గాడిద, ఒంటె, నక్క, కోతి, కాకి వీటి మూత్రపురీషములు తిన్న ద్విజుడు చాంద్రాయణ వ్రతం చేయాలి.

శుష్కాణి జగ్ధ్వా మాంసాని ప్రేతాన్నం కరకాణి చ ॥14॥

క్రవ్యాదసూకరోష్ట్రాణాం గోమాయోః కపికాకయోః ।
గోనరాశ్వఖరోష్ట్రాణాం ఛత్రాకం గ్రామకుక్కుటమ్ ॥15॥

మాంసం జగ్ధ్వా కుంజరస్య తప్తకృచ్ఛ్రేణ శుధ్యతి ।
ఆమశ్రాద్ధే తథా భుక్త్వా బ్రహ్మచారీ మధుత్వదన్ ॥16॥

ఎండిన మాంసమును, ప్రేతాన్నమును, కరకములను, మాంసమునుతిను అరణ్యమృగములు, సూకరములు, ఉష్ట్రము, నక్క, కోతి, కాకి, గోవు, నరుడు, అశ్వము, గాడిద వీటి మాంసమును, ఛత్రాకమును, గ్రామ్యకుక్కుటమును, ఏనుగుమాంసమును తిన్నవాడు తృప్తకృచ్ఛ్ర వ్రతము నాచరించిన విశుద్ధుడగును.బ్రహ్మచారి ఆమశ్రాద్ధమున భుజించినను, మద్యము సేవించినను, తప్తకృచ్ఛ్ర వ్రతమును చేయాలి.

లశునం గుంజనం చాద్యాత్ప్రాజాపత్యాదినా శుచిః ।
భుక్త్వా చాంద్రాయణం కుర్యాన్మా(న్మాం)సం చాత్మకృతం తథా ॥17॥

వెల్లుల్లి, విషముతిన్న పశువుయొక్క మాంసము(గృంజనము)ను తిన్నవాడు ప్రాజాపత్యాదులతో శుద్ధుడగును. తనకోసం మాంసము వండించుకుని తిన్నవాడు చాంద్రాయణవ్రతమును చేయాలి.

పీలుగవ్యం చ పీయూషం తథా శ్లేష్మాతకం మృదమ్ ।
వృథా కృసరసం యావపాయసాపూపశష్కులీః ॥18॥

అనుపాకృతమాంసాని దేవాన్నాని హవీంషి చ ।

పీలుగవ్యము, జున్ను, శ్లేష్మాతకము, మట్టి, కారణంలేకుండా వండిన పులులగము, సంయావము, పాయసము, అప్పములు, చేగోడీలు మొదలైనవాటిని, సంస్కరించని మాంసములను, దేవాన్నములను, హవిస్సులను తిన్నవాడు పై చెప్పిన చాంద్రాయణవ్రతాచరణతో ప్రాయశ్చిత్తము చేసుకోవాలి.

గవాం చ మహిషాణాం చ వర్జయిత్వా తథాఽప్యజామ్ ॥19॥

సర్వక్షీరాణి వర్జ్యాని తాసాం చైవాప్యనిర్దశమ్ ।

ఆవులు, గేదెలు, మేకలు తప్ప ఇతర పశువుల పాలు వర్జ్యములు. పై పశువుల పాలు కూడా ఈనిన పది రోజుల లోపున నిషిద్ధములు.

శశకః శల్యకీ గోధా ఖడ్గః కూర్మస్తథైవ చ ॥20॥

భక్ష్యాః పంచనఖాః ప్రోక్తాః పరిశేషాశ్చ వర్జితాః ।
పాఠీనరౌహితాన్మత్స్యాన్ సింహతుండాంశ్చ భక్షయేత్ ॥21॥

చెవులపిల్లి, శల్యకీ, ఉడుము, ఖడ్గమృగము, కూర్మము అను ఐదు గోళ్ళు గలిగిన అయిదు జంతువులు మాత్రమే భక్ష్యములు. ఇతర జంతువులు భక్ష్యములు కావు. వేయికోరల చేప – కొఱ్ఱమీను (పాఠీనము)లను, ఎఱ్ఱ మత్స్య(రోహిత)ములను, సింహతుండములను భక్షించవచ్చును.

యవగోధూమజం సర్వం పయసశ్చైవ విక్రియాః ।
వాగషాంగవచక్రాదీన్ సస్నేహముషితం తథా ॥22॥

అగ్నిహోత్రపరీద్ధాగ్నిర్బ్రాహ్మణః కామచారతః ।
చాంద్రాయణం చరేన్మాసం వీరవధ్యాసమం హి తత్ ॥23॥

అగ్నిహోత్రయాగమున అగ్నిని ప్రజ్వలింపచేసిన బ్రాహ్మణుడు స్వేచ్ఛగా యవ, గోధుమలతో చేసిన పదార్థములను, పాలతో చేసిన భక్ష్యములను, వాగషాంగవచక్రాదులను, నూనెవస్తువులను, నిలువ వున్న వస్తువులను తిన్నచో ఒక మాసము చాంద్రాయణము చేయాలి. ఈ వ్రతాచారణము వీరవధతో సమానము.

బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వాంగనాగమః ।
మహాంతి పాతకాన్యాహుః సంయోగశ్చైవ తైః సహ ॥24॥

బ్రాహ్మణహత్య, సురాపానము, చౌర్యము, గురుస్త్రీసంగమము – ఇవి మహాపాతకములు. ఈ మహాపాతకులతోటి సంబంధము కూడా మహాపాతకము.

అనృతే చ సముత్కర్షే రాజగామి చ పైశునమ్ ।
గురోశ్చాలీకనిర్బంధః సమానం బ్రహ్మహత్యయా ॥25॥

అసత్యమును పెద్దదిగా పెంపొందించుట, రాజు విషయమున చాడీలు చెప్పుట, పూజ్యులను అనవసరముగా బంధించుట : ఇవి బ్రహ్మహత్యతో సమానము.

బ్రహ్మోర్ఝ్యంవేదనిందా చ కౌటసాక్ష్యం సుహృద్వధః ।
గర్హితాన్నాజ్యయోర్జగ్ధిః సురాపానసమాని షట్ ॥26॥

వేదమును పరిత్యజించుట, వేదములను నిందించుట, కపటసాక్ష్యము, మిత్రుని చంపుట, నింద్యమైన అన్నమును, ఆజ్యమును తినుట, ఈ ఆరును సురాపాన సమానములు.

నిక్షేపస్యాపహరణం నరాశ్వరజతస్య చ ।
భూమివజ్రమణీనాం చ రుక్మస్తేయసమం స్మృతమ్ ॥27॥

నిక్షేపము(దాచివుంచినసంపద)ను అపహరించుట, నరులను, అశ్వములను, వెండిని అపహరించుట, భూమిని, వజ్రములను, మణులను హరించుట సువర్ణస్తేయముతో సమానము.

రేతః సేకః స్వయోనీషు కుమారీష్వంత్యజాసు చ ।
సఖ్యుః పుత్రస్య చ స్త్రీషు గురుతల్పసమం విదుః ॥28॥

తోబుట్టువులు, బాలికలు, అంత్యజాతుల స్త్రీలు, మిత్రుని స్త్రీలు, పుత్రుని స్త్రీలు – వీరితో కలయిక (రేతఃసేకము) గురుపత్నీగమనసమానము.

గోవధోఽయాజ్యసంయాజ్యం పారదార్యాత్మ విక్రయః ।
గురుమాతృపితృత్యాగః స్వాధ్యాయాగ్న్యోః సుతస్య చ ॥29॥

పరివేత్తా చానుజేన పరివేదనమేవ చ ।
తయోర్దానం చ కన్యాయాస్తయోరేవ చ యాజనమ్ ॥30॥

కన్యాయా దూషణం చైవ వార్ధుష్యం వ్రతలోపనమ్ ।
తడాగారామదారాణామపత్యస్య చ విక్రయః ॥31॥

వ్రాత్యతా బాంధవత్యాగో భృతాధ్యాపనమేవ చ ।
భృతాచ్చాధ్యయనాదానమవిక్రేయస్య విక్రయః ॥32॥

సర్వాకారేష్వధికారో మహాయంత్రప్రవర్తనమ్ ।
హింసౌషధీనాం స్త్ర్యాజీవః క్రియాలంఘనమేవ చ ॥33॥

ఇంధనార్థమశుష్కాణాం ద్రుమాణాం చైవ పాతనమ్ ।
యోషితాం గ్రహణం చైవ స్త్రీనిందకసమాగమః ॥34॥

అత్మార్థం చ క్రియారంభో నిందితాన్నాదనం తథా ।
అనాహితాగ్నితాస్తేయమృతానాం చానపక్రియా ॥35॥

అసచ్ఛాస్త్రాధిగమనం దౌశ్శీల్యం వ్యసనక్రియా ।
ధాన్యకుప్యపశుస్తేయం మద్యపస్త్రీనిషేవణమ్ ॥36॥

స్త్రీశూద్రవిట్క్షత్రవధో నాస్తిక్యం చోపపాతకమ్ ।

గోవధ, యాగముచేయు అర్హత లేనివారిచేత యాగము చేయించుట, పరస్త్రీసంబంధము, తనను ఇతరులకు అమ్మివేయుట, గురువును, తల్లిని, తండ్రిని వదలివేయుట, స్వాధ్యాయమును, అగ్నిని, పుత్రుని పరిత్యజించుట, తమ్ముడు వివాహము చేసుకొనగా తాను అవివాహితుడుగా వుండుట (పరివిత్తత్వము), తమ్ముడు అన్న కంటె ముందుగా వివాహమాడుట (పరివేదన), అట్టివారికి కన్యనిచ్చుట, వారికి యాజకుడుగా వుండుట, కన్యను చెరచుట, వడ్డీతో జీవించుట, వ్రతమునకు విఘాతము కలిగించుట, తటాకమును, ఆరామమును, భార్యను, సంతానమును విక్రయించుట, స్వధర్మపరిత్యాగము, బాంధవత్యాగము, జీతమునకు వేదాధ్యయనము చేయించుట, జీతము తీసుకొనువాని నుండి వేదాధ్యయనము చేయుట. అమ్మకూడని వాటిని అమ్ముట, గనులపై అధికారము కలిగివుండుట, పెద్ద యంత్రములను నడుపుట, ఓషధులను హింసించుట, స్త్రీపై ఆధారపడి జీవించుట, కర్తవ్యమును దాటవేయుట, కట్టెలకొరకై సజీవములైన చెట్లను నరుకుట, స్త్రీలను నిర్బంధించుట, స్త్రీలను నిందించువారితో స్నేహము, స్వలాభముకొరకై పనులు ప్రారంభించుట, నిందితుల అన్నము తినుట, అగ్న్యాధానము చేయకుండుట, చౌర్యము, ఋణములు తీర్చకపోవుట, అసచ్ఛాస్త్రముల అభ్యాసము, దుష్టశీలము, ధాన్యమును, వెండివస్తువులను, పశువులను అపహరించుట, మద్యమునుత్రాగు స్త్రీని సేవించుట, స్త్రీని, శూద్రుని, వైశ్యుని, క్షత్రియుని చంపుట, నాస్తికత్వము – ఇవి ఉపపాతకములు.

బ్రాహ్మణస్య రుజః కృత్యం ఘ్రాతిరఘ్రేయమద్యయోః ।
భక్ష్యం పుంసి చ మైథున్యం జాతిభ్రంశకరం స్మృతమ్ ॥37॥

బ్రాహ్మణునకు పీడకల్గించుట, వాసనచూడరానివాటిని, మద్యమును వాసనచూచుట, వక్రత్వము, పురుషునితో మైథునము – ఇవి జాతిభ్రష్టత్వమును కలిగించును.

శ్వఖరోష్ట్రమృగేంద్రాణామజావ్యోశ్చైవ మారణమ్ ॥38॥


సంకీర్ణకరణం జ్ఞేయం మీనాహినకులస్య చ ।
నిందితేభ్యో ధనాదానం వాణిజ్యం శూద్రసేవనమ్ ॥39॥

అపాత్రీకరణం జ్ఞేయమసత్యస్య చ భాషణమ్ ।
కృమికీటకయోర్హత్యా మద్యానుగతభోజనమ్ ।
ఫలైధః కుసుమస్తేయమధైర్యం చ మలావహమ్ ॥40॥

కుక్క, గాడిద, ఒంటె, సింహము, మేక, గొఱ్ఱె - వీటిని చంపుట, చేపలు, పాములు, ముంగిసలను చంపుట - వీటిని సంకీర్ణకరణములందురు. నిందితుల నుండి ధనమును స్వీకరించుట, వాణిజ్యము, శూద్రసేవ, అసత్యభాషణము - ఇవి అపాత్రీకరణములు. క్రిమి-కీటక-పక్షులను చంపుట, మద్యము కలిపిన భోజనము, ఫలములను, పుష్పములను అపహరించుట, అధైర్యము - ఇవి పాపహేతువులు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మహాపాతకాదికథనం నామ అష్టషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥168॥

అగ్నిమహాపురాణంలో మహాపాతకాది కథనం అనే నూట అరువది ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనసప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట అరువది తొమ్మిదవ అధ్యాయం

ప్రాయశ్చిత్తాని - ప్రాయశ్చిత్తములు

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

ఏతత్ప్రభృతి పాపానాం ప్రాయశ్చిత్తం వదామి తే ।
బ్రహ్మహా ద్వాదశాబ్దాని కుటీం కృత్వా వనే వసేత్ ॥1॥

ఇప్పటి నుండి నీకు పాపములకు ప్రాయశ్చిత్తములను తెలిపెదను. బ్రహ్మహత్యచేసినవాడు కుటీరము నిర్మించుకుని పండ్రెండు సంవత్సరములు వనమునందు వాసము చేయాలి.

భిక్షేతాత్మవిశుధ్యర్థం కృత్వా శవశిరోధ్వజమ్ ।
ప్రాస్యేదాత్మానమగ్నౌ వా సమిద్ధేత్రిరవాక్ఛిరాః ॥2॥

ఆత్మశుద్ధికై కపాలమును తన దండమునకు పైభాగమున వుంచుకుని భిక్షాటనం చేయాలి. లేదా మండుతున్నఅగ్నిలో తలక్రిందులుగా తన శరీరమును పడవేయాలి.

యజేత వాఽశ్వమేధేన స్వర్జితా గోసవేన వా ।
జపన్వాఽన్యతమం వేదం యోజనానాం శతం వ్రజేత్ ॥3॥

లేదా అశ్వమేధయాగమును గాని, లేదా స్వర్గమునిచ్చుగోసవము గాని చేయాలి. లేదా ఏదైనా ఒక వేదమును జపించుచు నూరు యోజనముల దూరము నడచివెళ్ళాలి.

సర్వస్వం వా వేదవిదే బ్రాహ్మణాయోపపాదయేత్ ।
వ్రతైరేతైర్వ్యపోహంతి మహాపాతకినో మలమ్ ॥4॥

లేదా వేదవేత్తయగు బ్రాహ్మణునకు తన సర్వస్వమును ఇచ్చివేయాలి. మహాపాతకములు చేసినవారు ఈ వ్రతములచే తమ పాపములను పోగొట్టుకొనుచున్నారు.

ఉపాపాతకసంయుక్తో గోఘ్నో మాసం యవాన్పిబేత్ ।
కృతవాపో వసేద్గోష్ఠే చర్మణా తేన సంవృతః ॥5॥

ఉపపాతకములు చేసినవారు, గోహత్యచేసినవారు ఒక నెలరోజులు యవలను త్రాగాలి. అటులనే ముండనము చేయించుకుని గోచర్మమును ధరించి, గోష్ఠమునందు నివసించాలి.

చతుర్థకాలమశ్నీయాదక్షారలవణం మితమ్ ।
గోమూత్రేణ చరేత్స్నానం ద్వౌ మాసౌ నియతేంద్రియః ॥6॥

దివానుగచ్ఛేద్గాశ్చైవ తిష్ఠన్నూర్ధ్వం రజః పిబేత్ ।
వృషభైకాదశా గాస్తు దద్యాద్ధి చరితవ్రతః ॥7॥

అవిద్యమానే సర్వస్వం వేదవిద్భ్యో నివేదయేత్ ।

ఉప్పు, పులుపు లేని ఆహారమును మితముగా దినమునందలి నాల్గవభాగమున భుజించాలి. నియతేంద్రియుడై రెండు మాసములు గోమూత్రముతో స్నానం చేయాలి. పగలు గోవుల వెంటతిరుగుచు, ఎదురుగా నిలబడి గోపరాగమును (ఆవుగిట్టలచే లేపబడిన దుమ్మును లేదా గోగిట్టల దుమ్ము కలిపిన జలమును) సేవించాలి. వ్రతమును పూర్తిచేసుకొని పది గోవులను ఒక వృషభమును దానం చేయాలి. అట్లు దానము చేయలేనిచో తన సర్వస్వమును వేదవేత్తలకు దానమీయాలి.

పాదమేకం చరేద్రోధే ద్వౌ పాదౌ బంధనే చరేత్ ॥8॥
యోజనే పాదహీనం స్యాచ్చరేత్సర్వం నిపాతనే ।

గోవును నిరోధించునపుడు చనిపోయినచో ఒక పాదము ప్రాయశ్చిత్తమును, కట్టివేయుటచే చనిపోయినచో రెండు పాదముల ప్రాయశ్చిత్తమును, నాగలికి కట్టినపుడు చనిపోయినచో మూడు పాదముల ప్రాయశ్చిత్తమును, కొట్టగా చనిపోయినచో పూర్తి ప్రాయశ్చిత్తమును చేసుకోవాలి.

కాంతారేష్వథ దుర్గేషు విషమేషు భయేషు చ ॥9॥

యది తత్ర విపత్తిః స్యాదేకపాదో విధీయతే ।
ఘంటాభరణదోషేణ తథైవార్ధం వినిర్దిశేత్ ॥10॥

దమనే దామనే రోధే శకటస్య నియోజనే ।
స్తంభశృంఖలపాశేషు మృతే పాదోనమాచరేత్ ॥11॥

అడవులందు, దుర్గములందు, విషమప్రదేశములందు, భయముతో గోవుకు ఆపత్తి కలిగిన ఒక పాదము ప్రాయశ్చిత్తము, అలంకారమునకై కట్టు ఘంటాదులచే మరణించిన రెండు పాదముల ప్రాయశ్చిత్తము, గోవును లొంగ దీసుకొను(దమనము)నపుడు గాని, త్రాటితో కట్టుటచే చనిపోయినచోగాని మూడు వంతుల ప్రాయశ్చిత్తము ఆచరించాలి.

శృంగభృంగేఽస్థిభంగే చ లాంగూలచ్ఛేదనే తథా ।
యావకం తు పిబేత్తావద్యావత్సుస్థా తు గౌర్భవేత్ ॥12॥

గోమతీం చ జపేద్విద్యాం గోస్తుతిం గోమతీం స్మరేత్ ।

గోవుకు కొమ్ము విరిగినను, ఎముక విరిగినను, తోక తెగినను, దానిని పూర్తిగా ఆరోగ్యము చేకూరు వరకు (యజమాని) గంజిత్రాగుచు, గోమతీవిద్యను జపించుచు, గోస్తుతిని, గోమతులను స్మరించుచుండాలి.

ఏకా చేద్బహుభిర్దైవాద్యత్ర వ్యాపాదితా భవేత్ ॥13॥

పాదం పాదం తు హత్యాయాశ్చరేయుస్తే పథక్పృథక్ ।
ఉపకారే క్రియమాణే విపత్తౌ నాస్తి పాతకమ్ ॥14॥

దైవవశమున ఒక గోవును అనేకులు చంపినచో, వారు ఒక్కొక్కరు ఒక్కొక్కపాదము చొప్పున వేరు వేరుగా ప్రాయశ్చిత్తము చేసుకోవాలి. గోవుకు సహాయము చేయబోగా అది మరణించిన, దానికి ప్రాయశ్చిత్తము లేదు.

ఏతదేవ వ్రతం కుర్యురుపపాతకినస్తథా ।
అవకీర్ణా చ శుద్ధ్యర్థం చాంద్రాయణమథాపి వా ॥15॥

ఉపపాతకములు చేసినవారందరును అవకీర్ణ(అనగా వ్రతమధ్యమున స్త్రీసంగమము చేసినవాడు) తప్ప, ఇతరులు శుద్ధికోసం ఈ వ్రతమును లేదా చాంద్రాయణవ్రతమును చేయాలి.

అవకీర్ణీ తు కాలేన గర్దభేన చతుష్పథే ।
పాకయజ్ఞవిధానేన యజేత నిర్ఋతిం నిశి ॥16॥

అవకీర్ణి మాత్రము రాత్రి యందు చతుష్పథమున (మార్గకూడలిలో) నిరృతిని ఉద్దేశించి నల్లని గాడిదను రాత్రిపూట పాకయజ్ఞవిధానమున పూజించాలి.

కృత్వాఽగ్నిం విధివద్ధీమానంతతస్తు సమిత్యృచా ।
చంద్రేంద్రగురువహ్నీనాం జుహుయాత్సర్పిషాఽఽహుతిమ్ ॥17॥

అథ వా గార్దభం చర్మ వసిత్వాఽబ్దం చరేన్మహీమ్ ।

తరువాత ధీమంతుడైన అతడు 'సమాసించంతు మరుతః' ఇత్యాది ఋక్కుతో చంద్ర, ఇంద్ర, గురువులను ఉద్దేశించి 'ఘృతాహుతి' ఈయవలెను. లేదా గార్దభచర్మము కప్పుకొని ఒక సంవత్సరము భూమిపై తిరుగాలి.

హత్వా గర్భమవిజ్ఞాతం బ్రహ్మహత్యావ్రతం చరేత్ ॥18॥

తెలియక భ్రూణహత్యచేసినవాడు బ్రహ్మహత్యాప్రాయశ్చిత్తము చేసుకోవాలి.

సురాం పీత్వా ద్విజో మోహాదగ్నివర్ణాం సురాం పిబేత్ ।
గోమూత్రమగ్నివర్ణం వా పిబేదుదకమేవ వా ॥19॥

మోహముచేత తెలియక సురాపానము చేసిన బ్రాహ్మణుడు అగ్నివలె కాలుతూవున్న సురను గాని, గోమూత్రమును గాని, నీటిని గాని త్రాగాలి.

సువర్ణస్తేయకృద్విప్రో రాజానమభిగమ్య తు ।
స్వకర్మ ఖ్యాపయన్ బ్రూయాన్ మాం భవాననుశాస్త్వితి ॥20॥

గృహీత్వా ముసలం రాజా సకృద్ధన్యాత్స్వయం గతమ్ ।
వధేన శుద్ధ్యతే స్తేనో బ్రాహ్మణస్తపసైవ వా ॥21॥

సువర్ణమును అపహరించిన ద్విజుడు రాజు వద్దకు వెళ్ళి, తను చేసిన అపరాధమును తెలియచేసి, నన్ను మీరు శాసించాలి అని చెప్పాలి. తనకు తానై వచ్చి చేసినతప్పును తెలియచేసినవానిని రాజు ముసలముతో ఒకే దెబ్బతో చంపవలెను. ఈ విధంగా చచ్చుటచే గాని, తపస్సు చేయుటవలన గాని సువర్ణస్తేయము చేసిన బ్రాహ్మణుని పాపము తొలగును.

గురుతల్పో నికృత్యైవ శిశ్నం చ వృషణం స్వయమ్ ।
నిధాయ చాంజలౌ గచ్ఛేదానిపాతాచ్చ నైర్ఋతిమ్ ॥22॥

చాంద్రాయణాన్వా త్రీన్మాసానభ్యసేన్నియతేంద్రియః ।

గురుపత్నీ గమనం చేసినవాడు స్వయముగ శిశ్నమును, వృషణములను ఖండించుకొని, వాటిని దోసిటిలో వుంచుకుని చనిపోవు వరకు నైఋతిదిక్కు వైపు వెళ్ళవలెను లేదా నియతేంద్రియుడై మూడు మాసముల పాటు చాంద్రాయణవ్రతం చేయాలి.

జాతిభ్రంశకరం కర్మ కృత్వాన్యతమనిచ్ఛయా ।
చరేచ్ఛాం(త్సాం)తపనం కృచ్ఛ్రం ప్రాజాపత్యమనిచ్ఛతా ॥23॥

జాతిభ్రంశకరమైన పాపమును తెలిసిచేసినవాడు 'సాంతపనకృచ్ఛ్రము' అను వ్రతమును, తెలియకచేసినవాడు 'ప్రాజాపత్యకృచ్ఛ్రము' అను వ్రతము చేయాలి.

సంకరీపాత్రకృత్యాసు మాసం శోధనమైందవమ్ ।
మలినీకరణీయేషు తప్తం స్యాద్యావకం త్ర్యహమ్ ॥24॥

"సంకరీకణ', 'అపాత్రీకరణ' పాపములను చేసినవాడు చాంద్రాయణవ్రతమును చేయాలి.

తురీయో బ్రహ్మహత్యాయాః క్షత్రియస్య వధే స్మృతః ॥25॥

వైశ్యేఽష్టమాంశో వృత్తస్థే శూద్రే జ్ఞేయస్తు షోడశః ।

'మలినీకరణ' పాపముచేసినవాడు మూడు దినముల తప్తయావకమును త్రాగాలి. క్షత్రియుని చంపినవాడు బ్రహ్మహత్యా ప్రాయశ్చిత్తములో నాలుగవవంతు, వైశ్యుని వధించినవాడు బ్రహ్మహత్యా ప్రాయశ్చిత్తములో ఎనిమిదవ వంతు, సదాచారవంతుడైన శూద్రుని వధించినవాడు పదునారవ వంతు ప్రాయశ్చిత్తం చేసుకొనాలి.

మార్జారనకులౌ హత్వా చాషం మండూకమేవ చ ।
శ్వగోధోలూకకాకాంశ్చ శూద్రహత్యావ్రతం చరేత్ ॥26॥

చతుర్ణామపి వర్ణానాం నారీం హత్వానవస్థితామ్ ॥27॥

అమత్యైవ ప్రమాథ్య స్త్రీం శూద్రహత్యావ్రతం చరేత్ ।

పిల్లి, ముంగిస, నెమలి, కప్ప, కుక్క, ఉడుము, గుడ్లగూబ, కాకి వీటిని గాని, నాలుగు వర్ణములకు చెందిన ఏ స్త్రీనైన గాని, మతిస్థిమితములేని స్త్రీని గాని చంపినచో శూద్రహత్యా ప్రాయశ్చిత్తము చేసుకోవాలి.

సర్పాదీనాం వధే నక్తమనస్థ్నాం వాయుసంయమః ॥28॥

సర్పాదులను చంపినపుడు నక్తవ్రతమునూ, ఎముకలులేని జీవులను చంపినపుడు ప్రాణాయామమునూ చేయాలి.

ద్రవ్యాణామల్పసారాణాం స్తేయం కృత్వాఽన్యవేశ్మతః ।
చరేచ్చాం(త్సాం)తపనం కృచ్ఛ్రం వ్రతం నిర్వాప్య శుధ్యతి ॥29॥

ఇతరుల గృహముల నుండి అల్పమూల్యములైన వస్తువులను తస్కరించినవాడు కృచ్ఛ్రసంతపనవ్రతముచే శుద్ధుడగును.

భక్షభోజ్యాపహరణే యానశయ్యాసనస్య చ ।
పుష్పమూలఫలానాం చ పంచగవ్యం విశోధనమ్ ॥30॥

భక్ష్యభోజ్యములను, యాన – శయ్యా – ఆసనములను, పుష్ప – ఫల – మూలములను అపహరించిన వానికి పంచగవ్యప్రాశనము ప్రాయశ్చిత్తము.

తృణకాష్ఠద్రుమాణాం తు శుష్కాన్నస్య గుడస్య చ ।
చేలచర్మామిషాణాం తు త్రిరాత్రం స్యాదభోజనమ్ ॥31॥

తృణ–కాష్ఠ – వృక్షములను, వడ్లు, బెల్లము, వస్త్రము, చర్మము, మాంసము (వీటిని) అపహరించినవాడు మూడు రోజులు భోజనము చేయరాదు.

మణిముక్తాప్రవాలానాం తామ్రస్య రజతస్య చ ।
అయః కాంస్యోపలానాం చ ద్వాదశాహం కణాన్నభుక్ ॥32॥

మణులు, ముత్యములు, ప్రవాళములు, రాగి, వెండి, ఇనుము, కంచు, రాళ్ళు అపహరించినవాడు పంద్రెండు రోజులు పరిమితమైన అన్నపు మెతుకులను తినాలి.

కార్పాసకీటజీర్ణానాం ద్విశఫైకశఫస్య చ ।
పక్షిగంధౌషధీనాం తు రజ్జ్వా చైవ త్ర్యహం పయః ॥33॥

నూలు, పట్టు, ఉన్ని బట్టలను, రెండు డెక్కలు, ఒక డెక్కగల పశువులను, పక్షులను, గంధములను, ఓషధులను, త్రాడును అపహరించినవాడు మూడు దినములు పాలు మాత్రమే త్రాగాలి.

గురుతల్పవ్రతం కుర్యాద్రేతః సిక్త్వాస్వయోనిషు ।
సఖ్యుః పుత్రస్య చ స్త్రీషు కుమారీష్వంత్యజాసు చ ॥34॥

పితృేష్వస్రేయీం భగినీం స్వస్త్రీయాం మాతురేవ చ ।
మాతుశ్చ భ్రాతురాప్తస్య గత్వా చాంద్రాయణం చరేత్ ॥35॥

సమానోదరులగు స్త్రీలతోను, మిత్ర – పుత్రాది స్త్రీలతోను, బాలికలతోను, అంత్యజాతిస్త్రీలతోను, మేనత్త కూతురుతోను, సోదరితోను, తల్లి సోదరి కుమార్తెతోను, తల్లి సోదరుని కుమార్తెతోను, ఆప్తుని స్త్రీతోను సంగమము చేసినవాడు చాంద్రాయణవ్రతము నాచరించాలి.

అమానుషీషు పురుష ఉదక్యాయామయోనిషు ।
రేతః సిక్త్వా జలే చైవ కృచ్ఛ్రం సాన్తపనం చరేత్ ॥36॥

మానవులుకాని పశువాదులందు, రజస్వలయందు, యోనిభిన్నప్రదేశములందు, జలమునందు రేతఃసేకము చేసినవాడు కృచ్ఛ్రసంతపవ్రతం నాచరించాలి.

మైథునం వా సమాసేవ్య పుంసి యోషితి వా ద్విజః ।
గోయానేఽప్సు దివా చైవ సవాసాః స్నానమాచరేత్ ॥37॥

ఎద్దుల బండియందు, నీటియందు, పగటిపూట స్త్రీతో గాని, పురుషునితో గాని మైథునము చేసిన ద్విజుడు సచేలస్నానం చేయాలి.

చాండాలాంత్యస్త్రియోగత్వా భుక్త్వా చ ప్రతిగృహ్య చ ।
పతత్యజ్ఞానతో విప్రో జ్ఞానాత్సామ్యం తు గచ్ఛతి ॥38॥

విప్రుడు చాండాలస్త్రీతోగాని, అంత్యజాతిస్త్రీలతో గాని సమాగమము చేయుట, భుజించుట, దానము స్వీకరించుట అను పనులు తెలియకచేసిన పతితుడగును. తెలిసిచేసినచో వారితో సముడగును.

విప్రదుష్టాం స్త్రియం భర్తా నిరుంధ్యాదేకవేశ్మని ।
యత్పుంసః పరదారేషు తదేనాం చారయేద్వ్రతమ్ ॥39॥

చెడిపోయిన స్త్రీని భర్త ఒక ఇంటిలో నిరోధించి వుంచి, పరదారసంబంధముగల పురుషుడు ఏ వ్రతము చేయవలెనో ఆ వ్రతమును ఈమెతో చేయించాలి.

సా చేత్పునః ప్రదుష్యేత సదృశేనోపమంత్రితా ।
కృచ్ఛ్రం చాంద్రాయణం చైవ తదస్యాః పావనం స్మృతమ్ ॥40॥

సమానజాతీయునిచే పిలువబడి ఆమె మరలా చెడిపోయినచో కృచ్ఛ్ర, చాంద్రాయణ వ్రతములు రెండింటినీ చేయవలెను. దానితో ఆమె పవిత్రురాలగును.

యత్కరోత్యేకరాత్రేణ వృషలీసేవనం ద్విజః ।
తద్భైక్ష్యభుగ్జపేన్నిత్యం త్రిభిర్వర్షైర్వ్యపోహతి ॥41॥

ద్విజుడు ఒకరాత్రి శూద్రస్త్రీసమాగమముచేసిన పాపమును, నిత్యము భిక్షాన్నముతినుట ద్వారా మూడు సంవత్సరములలో పోగొట్టుకొనును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాయశ్చిత్తవర్ణనం నామ ఏకోనసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥169॥

అగ్నిమహాపురాణంలో ప్రాయశ్చిత్తములు అనే నూట అరువది తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



సప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట డెబ్బదవ అధ్యాయం

ప్రాయశ్చిత్తాని - ప్రాయశ్చిత్తములు

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

మహాపాపానుయుక్తానాం ప్రాయశ్చిత్తాని వచ్మి తే ।
సంవత్సరేణ పతతి పతితేన సహాఽఽచరన్ ॥1॥

మహాపాపాత్ములతో సంబంధము కలవారిప్రాయశ్చిత్తములను నీకు తెలిపెదను వినుము. పతితునితో పాటు కలిసి తిరుగువాడు సంవత్సరకాలములో పతితుడగును.

యాజనాధ్యాపనాద్యౌనాన్న తు యానాశనాసనాత్ ।

ఈ పతిత్వము, పతితునిచే యజ్ఞము చేయించుటచేతను, అధ్యయనము చేయించుటచేతను, వైవాహిక సంబంధము ఏర్పరుచుకొనుటచేతను మాత్రమే తొలగించబడును. వానితో ప్రయాణముచేయుట చేతను, భుజించుట చేతను, కలిసికూర్చొనుటచేతను కలుగదు.

యో యేన పతితేనైషాం సంసర్గం యాతి మానవః ॥2॥

స తస్యైవ వ్రతం కుర్యాత్సంసర్గస్య విశుద్ధయే ।

ఈ పతితులలో సంసర్గమును పొందినవాడు సంశుద్ధికొరకు ఆ పతితుడు చేయవలసిన ప్రాయశ్చిత్తమును చేసుకోవాలి.

పతితస్యోదకం కార్యం సపిండైర్బాంధవైః సహ ॥3॥

నిందితేఽహని సాయాహ్నే జ్ఞాత్యృత్విగ్గురుసన్నిధౌ ।
దాసీఘటమపాం పూర్ణం పర్యస్యేత్ప్రేతవత్సదా ॥4॥

అహోరాత్రముపాసీరన్నశౌచం బాంధవైః సహ ।
నివర్తయేరంస్తస్మాత్తు జ్యేష్ఠాంశం భాషణాదికే ॥5॥

జ్యేష్ఠాంశం ప్రాప్నుయాచ్చాస్య యవీయాన్ గుణతోఽధికః ।
ప్రాయశ్చిత్తే తు చరితే పూర్ణం కుంభమపాం నవమ్ ॥6॥

తేనైవ విధిం కుర్యాద్యోషిత్సు పతితాస్వపి ।
వస్త్రాన్నపానం దేయం తు వసేయుశ్చ గృహాంతికే ॥7॥

పతితుని సపిండులు, బంధువులతో కలిసి నిందితదినమునాటి సంధ్యాసమయమున, వంశానికి చెందినవారు, ఋత్విక్కులు, గురువులు, మొదలగువారి సమక్షమున ఆ పతితునికై (జీవించివుండగానే) ఉదకక్రియ

చేయాలి. తరువాత ప్రేతకు చేసిన విధముగ, జలముతో నింపిన కుండను అతనిచే తన్నించవలెను. సపిండులు బంధువులతో సహ ఒకరోజు అశౌచము పాటించాలి. అతడు ఇతరులతో సంభాషించకుండగ చూడాలి. అతని జ్యేష్ఠభాగమును ఉపసంహరించాలి. గుణములచే అధికుడగు చిన్నవానికి జ్యేష్ఠభాగము చెందునట్లు చేయాలి. ప్రాయశ్చిత్తము చేసుకొనిన తరువాత బంధువులు అతనితోపాటు పుణ్యనదిలో స్నానము చేసి, నీటితో నింపిన క్రొత్తకుండను నీటిలో విసిరివేయాలి. పతితస్త్రీలకు కూడా ప్రాయశ్చిత్తము ఈ విధంగానే చేయించాలి. వారికి వస్త్రములు, అన్నపానములు మాత్రము ఇవ్వాలి. గృహసమీపమున వారికి వాసము ఏర్పరచాలి

తేషాం ద్విజానాం సావిత్రీ నానూద్యేత యథావిధి ॥8॥

తాం శ్చారయిత్వా త్రీన్కృచ్ఛ్రాన్యథావిధ్యుపనాయయేత్ ।
వికర్మస్థాః పరిత్యక్తాస్తేషామప్యేతదాదిశేత్ ॥9॥

జపిత్వా త్రీణి సావిత్ర్యాః సహస్రాణి సమాహితాః ।
మాసం గోష్ఠే పయః పీత్వా ముచ్యతేఽసత్పరిగ్రహాత్ ॥10॥

గాయత్రీఉపదేశము పొందని ద్విజులచేత మూడు కృచ్ఛ్రములు చేయించి తరువాత యథావిధిగ ఉపనయనము చేయాలి. నిషిద్ధకర్మలు చేయుచు పరిత్యక్తులైనవారి విషయమున కూడా ఇట్లే చేయాలి. చెడ్డదానములు స్వీకరించినవాడు మూడువేల గాయత్రీమంత్రజపము చేసి, సమాహితచిత్తుడై ఒక మాసము గోష్ఠమునందు నివసించుచు పాలుమాత్రము త్రాగినచో పరిశుద్ధుడగును.

వ్రాత్యానాం యజనం కృత్వా పరేషామంత్యకర్మ చ ।
అభిచారమహీనానాం త్రిభిః కృచ్ఛ్రైర్వ్యపోహయేత్ ॥11॥

సంస్కారరహితులచే యజ్ఞము చేయించినను, ఇతరులకు అంత్యేష్టి నిర్వహించినను, మంచివారి విషయమున అభిచారప్రయోగములు చేసినను, బ్రాహ్మణుడు మూడు ప్రాజాపత్యములు చేయాలి.

శరణాగతం పరిత్యజ్య వేదం విప్లావ్య చ ద్విజః ।
సంవత్సరం యతాహారస్తత్పాపమపసేధతి ॥12॥

ద్విజుడు శరణాగతుని పరిత్యజించినను, అనధికారికి వేదోపదేశము చేసినను, ఒక సంవత్సరకాలము నియమితాహారము భుజించుట ద్వారా పాపవిముక్తుడగును.

శ్వశృగాలఖరైర్దష్టో గ్రామ్యైః క్రవ్యాద్భిరేవ చ ।
నరోష్ట్రాశ్వైర్వరాహైశ్చ ప్రాణాయామేన శుధ్యతి ॥13॥

కుక్క, నక్క, గాడిద, పిల్లి, ముంగిస, మనిషి, గుర్రము, ఒంటె, పంది ఇవి కరిచినచో ప్రాణాయామముచే శుద్ధుడగును.

స్నాతకవ్రతలోపే చ కర్మత్యాగే హ్యభోజనమ్ ।
హుంకారం బ్రాహ్మణస్యోక్త్వా త్వంకారం చ గరీయసః ॥14॥

స్నాత్వాఽనశ్నన్నహః శేషమభివాద్య ప్రసాదయేత్ ।

వ్రతలోపము చేసినను, నిత్యకర్మలను ఉల్లంఘించినను, స్నాతకుడు ఉపవాసము చేయాలి. బ్రాహ్మణుని విషయమున హుంకరించినవాడు, పెద్దలను 'నువ్వు' అని సంబోధించినవాడు స్నానముచేసి, ఆ దినమంతయు ఉపవాసం చేసి, తను హుంకరించిన వారికి నమస్కరించి ప్రసన్నులను చేసుకొనాలి.

అవగూర్య చరేత్కృచ్ఛ్రం అతికృచ్ఛ్రం నిపాతనే ॥15॥

కృచ్ఛ్రాతికృచ్ఛ్రం కుర్వీత విప్రస్యోత్పాద్య శోణితమ్ ।

బ్రాహ్మణుని కొట్టుటకు కర్ర ఎత్తినవాడు కృచ్ఛ్రమును, కొట్టినవాడు అతికృచ్ఛ్రమును, రక్తముకారునట్లు కొట్టినవాడు కృచ్ఛ్రమును, అతికృచ్ఛ్రమును రెంటినీ చేయాలి.

చండాలాదిరవిజ్ఞాతో యస్య తిష్ఠేత వేశ్మని ॥16॥

సమ్యగ్జ్ఞాతస్తు కాలేన తస్య కుర్వీత శోధనమ్ ।
చాంద్రాయణం పరాకం వా ద్విజానాం తు విశోధనమ్ ॥17॥

ప్రాజాపత్యం తు శూద్రాణాం శేషం తదనుసారతః ।
గుడం కుసుంభం లవణం తథా ధాన్యాని యాని చ ॥18॥

కృత్వా గేహే తతో ద్వారి తేషాం దద్యాద్ధుతాశనమ్ ।
మృన్మయానాం తు భాండానాం త్యాగ ఏవ విధీయతే ॥19॥

ద్రవ్యాణాం పరిశేషాణాం ద్రవ్యశుద్ధిర్విధీయతే ।

ఒక చండాలుడు తెలియకుండా వచ్చి ఇంటిలో కాపురమున్నచో తెలిసిన పిమ్మట ప్రాయశ్చిత్తము చేసుకోవాలి. చాంద్రాయణమును గాని, పరాకవ్రతమును గాని చేసినచో ద్విజులకు శుద్ధి అగును. శూద్రులకు ప్రాజాపత్యవ్రతముచే శుద్ధి అగును. మిగిలినదంతయు ద్విజులవలెనే అతడును చేయాలి. ఇంటిలోవున్న బెల్లము, కుంకుమపువ్వు, లవణము, ధాన్యము మొదలగు పదార్థములను ద్వారము వద్ద కుప్పగాపోసి తగులబెట్టాలి. మట్టిపాత్రలను పారవేయవలెను. మిగిలిన ఇతరద్రవ్యములకు శాస్త్రోక్తశుద్ధి చేయాలి.

కూపైకపానసక్తా యే స్పర్శాత్సంకల్పదూషితాః ॥20॥

శుధ్యేయురుపవాసేన పంచగవ్యేన వాఽపృథ ।
యస్తు సంస్పృశ్య చండాలమశ్నీయాచ్చ స్వకామతః ॥21॥

ద్విజశ్చాంద్రాయణం కుర్యాత్తప్తకృచ్ఛ్రమథాపి వా ।

చండాలుడు తాకుటచేత దూషితమైన బావినుండి నీరు త్రాగిన బ్రాహ్మణుడు ఉపవాసము గాని, పంచగవ్యముచేత గాని శుద్ధుడగును. స్వ ఇచ్ఛతో చండాలుని స్పృశించి భోజనము చేసిన బ్రాహ్మణుడు చాంద్రాయణము గాని, తప్తకృచ్ఛ్రము గాని చేయాలి.

భాండసంకులసంకీర్ణశ్చాండాలాదిజుగుప్సితైః ॥22॥

భుక్త్వా పీత్వా తథా తేషాం షడ్రాత్రేణ విశుధ్యతి ।

చాండాలాదినీచజాతుల స్పర్శచే భోజనాదిపాత్రలు అపవిత్రమైనచో బ్రాహ్మణుడు షడ్రాత్రవ్రతము చేయాలి. దానితో శుద్ధుడగును.

అంత్యానాం భుక్తశేషం తు భక్షయిత్వా ద్విజాతయః ॥23॥

వ్రతం చాంద్రాయణం కుర్యుస్త్రిరాత్రం శూద్ర ఏవ తు ।

అంత్యజాతివాని ఉచ్ఛిష్టము తిన్న బ్రాహ్మణుడు చాంద్రాయణవ్రతము చేయాలి. శూద్రుడు త్రిరాత్ర వ్రతమును చేయాలి.

చండాలకూపభాండేషు అజ్ఞానాత్పిబతే జలమ్ ।
ద్విజః శాంత(సాంత)పనం కుర్యాచ్ఛూద్రశ్చోపవసేద్దినమ్ ॥24॥

చండాలుని కూపమునుండి గాని, పాత్రనుండి గాని, తెలియక నీరు త్రాగిన ద్విజుడు శాంతపన కృచ్ఛ్రమును, శూద్రుడు ఏకదినోపవాసమును చేయాలి.

చండాలేన తు సంస్పృష్టో యస్త్వపః పిబతే ద్విజః ॥25॥

త్రిరాత్రం తేన కర్తవ్యం శూద్రశ్చోపవసేద్దినమ్ ।
ఉచ్ఛిష్టేన యది స్పృష్టః శునా శూద్రేణ వా ద్విజ ః ॥
ఉపోష్య రజనీమేకాం పంచగవ్యేన శుధ్యతి ॥26॥

చండాలుడు తాకిన జలమును త్రాగిన ద్విజుడు, త్రిరాత్రవ్రతమును చేయాలి. శూద్రుడు ఒక దినము ఉపవాసము వుండాలి. ఉచ్ఛిష్టమైన కుక్కచేత గాని, శూద్రునిచే గాని స్పృశించబడిన ద్విజుడు ఒకరాత్రి ఉపవాసము పంచగవ్యస్వీకారముతో శుద్ధుడగును.

వైశ్యేన క్షత్రియేణైవ స్నానం నక్తం సమాచరేత్ ॥27॥

అట్లు స్పృశించబడిన వైశ్యుడు గాని, క్షత్రియుడు గాని రాత్రిస్నానముతో శుద్ధుడగును.

అధ్వానం ప్రస్థితో విప్రః కాంతారే యద్యనూనకే ।
పక్వాన్నేన గృహీతేన మూత్రోచ్చారం కరోతి వై ॥28॥

అనిధాయైవ తద్ద్రవ్యమంకే కృత్వా తు సంస్థితమ్ ।
శౌచం కృత్వాన్నమభ్యుక్ష్య అర్కస్యాగ్నేశ్చ దర్శయేత్ ॥29॥

మార్గమధ్యమున ప్రయాణించు బ్రాహ్మణుడు, నీరు దొరకని అడవిలో, పక్వాన్నము చేతిలో వుండగా మూత్రవిసర్జనము చేసినచో ఆ ఆహారమును క్రిందపెట్టకుండా తన శరీరముపైననే వుంచుకొని, శౌచము చేసుకొని ఆ అన్నమును ప్రోక్షించి, సూర్యునకు, అగ్నికి చూపించాలి.

మ్లేచ్ఛైర్గతానాం చౌరైర్వా కాంతారే వా ప్రవాసినామ్ ।
భక్ష్యాభక్ష్యవిశుద్ధ్యర్థం తేషాం వక్ష్యామి నిష్కృతిమ్ ॥30॥

అరణ్యమునందు మ్లేచ్ఛులతో గాని, చోరులతో గాని, సంబంధమేర్పడినవారికి, లేదా ప్రవాసములో నున్నవారికి భక్ష్యాభక్ష్య శుద్ధికొరకు ఉపాయమును చెబుతాను.

పునః ప్రాప్య స్వదేశం చ వర్ణానామనుపూర్వశః ।
కృచ్ఛ్రస్యాంతే బ్రాహ్మణస్తు పునః సంస్కారమర్హతి ॥31॥

వర్ణక్రమానుసారమున బ్రాహ్మణుడు మరలా స్వదేశమునకు తిరిగి వచ్చి, కృచ్ఛ్రవ్రతమును చేసికొన్న తరువాత మరలా సంస్కారములను చేసుకోవాలి.

పాదేనాంతే క్షత్రియశ్చ అర్ధాంతే వైశ్య ఏవ చ ।
పాదం కృత్వా తథా శూద్రో దానం దత్త్వా విశుధ్యతి ॥32॥

క్షత్రియుడు మూడు వంతుల ప్రాయశ్చిత్తమును, వైశ్యుడు సగము ప్రాయశ్చిత్తమును చేసుకొని శుద్ధులగుదురు. శూద్రుడు పాదము ప్రాయశ్చిత్తము చేతగాని, దానము ఇచ్చుట చేతగాని, శుద్ధుడగును.

ఉదక్యా తు సవర్ణా యా స్పృష్టా చేత్స్యాదుదక్యయా ।
తస్మిన్నేవాహని స్నాత్వా శుద్ధిమాప్నోత్యసంశయమ్ ॥33॥

రజస్వలా తు నాశ్నీయాత్సంస్పృష్టా హీనవర్ణయా ।
యావన్న శుద్ధిమాప్నోతి శుద్ధిస్నానేన శుధ్యతి ॥34॥

సవర్ణయగు రజస్వలచే స్పృశించబడిన రజస్వలాస్త్రీ ఆ దినమునందే స్నానము చేసినచో శుద్ధురాలగును. తక్కువ వర్ణముగల రజస్వలస్త్రీచే స్పృశించబడిన రజస్వల శుద్ధస్నానముచేత శుద్ధురాలగును. స్నానము చేయునంత వరకు భుజించగూడదు.

మూత్రం కృత్వా వ్రజన్వర్త్మ స్మృతిభ్రంశాజ్జలం పిబేత్ ।
అహోరాత్రోషితో భూత్వా పంచగవ్యేన శుద్ధ్యతి ॥35॥

మార్గములో ప్రయాణం చేయుచు మూత్రవిసర్జనము చేసి, వేమరుపాటుతో నీరు త్రాగినచో, ఒక రాత్రి ఒక పగలు ఉపవాసంచేసి పంచగవ్య స్వీకారముతో శుద్ధుడగును.

మూత్రోచ్చారం ద్విజః కృత్వా అకృత్వా శౌచమాత్మనః ।
మోహాద్భుక్త్వా త్రిరాత్రం తు యవాన్పీత్వా విశుద్ధ్యతి ॥36॥

మూత్రవిసర్జనము చేసిన ద్విజుడు శౌచము చేసికొనకుండా అజ్ఞానముచే భోజనము చేసినచో మూడు రాత్రులు యవలు తాగిన శుద్ధుడగును.

యే ప్రత్యవసితా విప్రాః ప్రవ్రాజ్యాదిబలాత్తథా ।
అనాశకనివృత్తాశ్చ తేషాం శుద్ధిః ప్రచక్ష్యతే ॥37॥

బలాత్కారాది కారణములచేత సన్న్యసించిన విప్రులు, ఆ జీవనము గడపలేక మరలా గృహస్థాశ్రమమునకు రాదలచుకున్నవారికి శుద్ధిని చెప్పెదను.

చారయేత్త్రీణి కృచ్ఛ్రాణి చాంద్రాయణమథాపి వా ।
జాతకర్మాదిసంస్కారైః సంస్కుర్యాత్తం తథా పునః ॥38॥

మూడు కృచ్ఛ్రములు గాని, లేదా చాంద్రాయణమును గాని వారిచే చేయించాలి. మరలా వారిని జాత కర్మాది సంస్కారములచే సంస్కరించాలి.

ఉపానహమమేధ్యం చ యస్య సంస్పృశతే ముఖమ్ ।
మృత్తికాగోమయే తత్ర పంచగవ్యం చ శోధనమ్ ॥39॥

పాదుకగాని, అమేధ్యము గాని ముఖమునకు తగిలినచో మృత్తిక, గోమయము, పంచగవ్యములతో శుద్ధి చేసుకొనాలి.

వాపనం విక్రియం చైవ నీలవస్త్రాదిధారణమ్ ।
తపనీయం హి విప్రస్య త్రిభిర్కృచ్ఛ్రైర్విశుద్ధ్యతి ॥40॥

నీలిమందు పండించుట, నీలిమందు అమ్ముట, నీలవస్త్రాది ధారణముచేసినా బ్రాహ్మణుడు పతితుడగును. అటువంటివాడు మూడు కృచ్ఛ్రములచే శుద్ధుడగును.

అంత్యజాతిస్వపాకేన సంస్పృష్టా స్త్రీ రజస్వలా ।
చతుర్థేఽహని శుద్ధా సా త్రిరాత్రం తత్ర ఆచరేత్ ॥41॥

అంత్యజాతివానిచేతను, శ్వపాకునిచేతను స్పృశించబడిన రజస్వల, త్రిరాత్రము చేసినచో నాలుగవ రోజున శుద్ధురాలగును.

చాండాలశ్వపచౌ స్పృష్ట్వా తథా పూయం చ సూతికామ్ ।
శవం తత్స్పర్శినం స్పృష్ట్వా సద్యః స్నానేన శుధ్యతి ॥42॥

చండాల-శ్వపచులను, పాచినవస్తువును, సూతికాస్త్రీని, శవమును స్పృశించినవానిని స్పృశించినవాడు సద్యఃస్నానముచే శుద్ధుడగును.

నారం స్పృష్ట్వా తు సస్నేహం స్నాత్వా విప్రో విశుధ్యతి ।
రథ్యాకర్దమతోయేన అధో నాభేర్మృదోదకైః ।
వాంతో విరిక్తః స్నాత్వా తు ఘృతం ప్రాశ్య విశుద్ధ్యతి ॥43॥

పచ్చిగా నున్న మనిషి ఎముకను తాకిన విప్రుడు స్నానముచే శుద్ధుడగును. దారిలోని బురదనీరు మీద పడినపుడు నాభిక్రిందభాగమును మట్టితోను, ఉదకముతోను శుద్ధిచేసుకోవాలి. వాంతి చేసుకొన్నవాడు, విరేచనములకు వెళ్ళినవాడు స్నానము చేసి, ఘృతప్రాశనము చేసినచో శుద్ధుడగును.

స్నానాత్ క్షురకర్మకర్తాకృచ్ఛ్రకృద్గ్రహణేఽన్నభుక్ ॥44॥

అపాంక్తేయాశీ గవ్యాశీ శునా దష్టస్తథా శుచిః ।
కృమిదష్టశ్చాత్మఘాతీ కృచ్ఛ్రాజ్జప్యాచ్చ హోమతః ॥45॥

హోమాద్యైశ్చానుపాతేన పూయంతే పాపినోఽఖిలాః ॥46॥

క్షౌరము చేయించుకున్నవాడు స్నానము చేతను, గ్రహణసమయమున అన్నముతిన్నవాడు కృచ్ఛ్రము చేతను శుద్ధుడగును. పంక్తిబాహులతో కలసి భోజనము చేసినవాడు, కుక్కగాని-కృమిచేతగాని కరవబడినవాడు అశుచి అయినవాడు, పంచగవ్యముల చేత శుద్ధుడగును. ఆత్మహత్యా ప్రయత్నము చేసినవాడు. కృచ్ఛ్రము చేత, జపము చేత శుద్ధుడగును. పాపాత్ములందరూ హోమాదుల చేతను, పశ్చాత్తాపములచేతను శుద్ధులగుదురు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాయశ్చిత్తవర్ణనం నామ సప్తత్యధికశతతమోఽధ్యాయః ॥170॥

అగ్నిమహాపురాణంలో ప్రాయశ్చిత్తములు అనే నూట డెబ్బదవ అధ్యాయం సమాప్తం.



ఏకసప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట డెబ్బది యొకటవ అధ్యాయం

రహస్యాదిప్రాయశ్చిత్తాని - రహస్యాదిప్రాయశ్చిత్తములు

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

ప్రాయశ్చిత్తం రహస్యాది వక్ష్యే శుద్ధికరం పరమ్ ।
పౌరుషేణ తు సూక్తేన మాసం జప్యాదినాఽఘహా ॥1॥

మిక్కిలి శుద్ధికారకములైన రహస్యాది ప్రాయశ్చిత్తములను చెప్పెదను ఆలకింతురు గాక! ఒక మాసము రోజులు పురుషసూక్తమును జపించినచో అది సర్వపాపములను నశింపచేయును.

ముచ్యతే పాతకైః సర్వైర్జప్త్వా త్రిరఘమర్షణమ్ ।
వేదజప్యాద్వాయుయమాద్గాయత్ర్యా వ్రతతోఽఘహా ॥2॥

అఘమర్షణసూక్తము మూడు పర్యాయములు జపించిన సర్వపాపముల నుండి విముక్తి కలుగును. వేదమును జపించుటవలన, ప్రాణాయామము చేయుటవలన, గాయత్రీజపము చేయుటవలన, వివిధవ్రతముల వలనను పాపములు తొలగిపోవును.

ముండనం సర్వకృచ్ఛ్రేషు స్నానం హోమో హరేర్యజిః ।
ఉత్థితస్తు దివా తిష్ఠేదుపవిష్టస్తథా నిశి ॥3॥

ఏతద్వీరాసనం ప్రోక్తం కృచ్ఛ్రకృత్తేన పాపహా ।
అష్టభిః ప్రత్యహం గ్రాసైర్యతిచాంద్రాయణం స్మృతమ్ ॥4॥

అన్నివిధములయిన కృచ్ఛ్రవ్రతములందు ముండనము, స్నానము, హోమము, విష్ణుపూజ ప్రధానాంగములు. కృచ్ఛ్రవ్రతము చేయువాడు పగలు నిలబడి, రాత్రి కూర్చొనియే వుండాలి. దీనినే వీరాసనమందురు. వీరాసనము వేసిన పాపములన్నియు తొలగిపోవును. ప్రతిదినము ఎనిమిది గ్రాసముల చొప్పున ఆహారము తీసుకొన్న అది యతిచాంద్రాయణవ్రతము.

ప్రాతశ్చతుర్భిః సాయం చ శిశుచాంద్రాయణం స్మృతమ్ ।
యథాకథంచిత్పిండానాం చత్వారింశచ్ఛతద్వయమ్ ।
మాసేన భక్షయేదేతత్సురచాంద్రాయణం చరేత్ ॥5॥

ప్రాతఃకాలము నాలుగు, సాయంకాలము నాలుగు గ్రాసములు తిన్నచో అది శిశుచాంద్రాయణవ్రత మనబడును. ఏ విధంగానైనా మొత్తము మాసములో రెండువందల నలభైగ్రాసములు ఆహారముగా స్వీకరించిన అది సురచాంద్రాయణము.

త్ర్యహముష్ణం పిబేదా(ద)పస్త్ర్యహముష్ణం పయః పిబేత్ ॥6॥

త్ర్యహముష్ణం ఘృతం పీత్వా వాయుభక్షీ భవేత్త్ర్యహమ్ ।
తప్తకృచ్ఛ్రమిదం ప్రోక్తం శీతైః శీతం ప్రకీర్తితమ్ ॥7॥

మూడు దినములు వేడినీరు, మూడు దినములు వేడిపాలు, మూడు దినములు వేడినేయి త్రాగి, మూడు దినములు వాయుభక్షణము చేయాలి. దీని పేరు తప్తకృచ్ఛ్రము. ఈ పదార్థములే చల్లనివి తీసుకొన్నచో అది శీతకృచ్ఛ్రము.

కృచ్ఛ్రాతికృచ్ఛ్రం పయసా దివసానేకవింశతిమ్ ।
గోమూత్రం గోమయం క్షీరం దధి సర్పిః కుశోదకమ్ ॥8॥

ఏకరాత్రోపవాసశ్చ కృచ్ఛ్రం సాంతపనం స్మృతమ్ ।

ఇరువది యొక్క దినములు పాలు మాత్రమే సేవించినచో కృచ్ఛ్రాతికృచ్ఛ్రవ్రతము. గోమూత్రము, గోమయము, గోక్షీరము, పెరుగు, నెయ్యి, కుశోదకము, ఒకరాత్రి ఉపవాసము – ఇది కృచ్ఛ్రసాంతపనము.

ఏతచ్ఛ ప్రత్యహాభ్యస్తం కృచ్ఛ్రం సాంతపనం స్మృతమ్ ॥9॥

త్ర్యహాభ్యస్తమథైకైకమతిసాంతపనం స్మృతమ్ ।
కృచ్ఛ్రం పరాకసంజ్ఞం స్యాద్ద్వాదశాహమభోజనమ్ ॥10॥

ఈ విధంగా ప్రతిదినము చేసినచో అది మహాసాంతపనము. ఒక్కొక్కటి మూడేసి రోజులు చేసినచో అది అతిసాంతపనము. పండ్రెండు దినములు భోజనములేకుండుట పరాకృచ్ఛ్రము.

ఏకభక్తం త్ర్యహాభ్యస్తం క్రమాన్నక్తమయాచితమ్ ।
ప్రాజాపత్యముపోష్యాంతే పాదః స్యాత్కృచ్ఛ్రపాదకః ॥11॥

మూడుదినములు ప్రాతఃకాలము, మూడుదినములు సాయంకాలము, మూడుదినములు అయాచితాన్నమును భుజించి ఉపవాసము చేసినచో అది ప్రాజాపత్యము. దీనిలో నాలుగవ వంతు చేసిన పాద కృచ్ఛ్రము.

ఫలైర్మాసం ఫలం కృచ్ఛ్రం బిల్వైః శ్రీకృచ్ఛ్ర ఈరితః ।
పద్మాక్షైః స్యాదామలకైః పుష్పకృచ్ఛ్రం తు పుష్పకైః ॥12॥

ఒక మాసము కేవలము ఫలములను మాత్రమే ఆహారముగ తీసుకొన్న అది ఫలకృచ్ఛ్రము. బిల్వఫలములు తీసుకొన్న అది శ్రీకృచ్ఛ్రము. తామరగింజలను, ఆమలకములను, పుష్పములను ఆహారముగా తీసుకున్న అది పుష్ప కృచ్ఛ్రమనబడినది.

పత్రకృచ్ఛ్రం తథా పత్రైస్తోయకృచ్ఛ్రం జలేన తు ।
మూలకృచ్ఛ్రం తథా మూలైర్దధ్నా క్షీరేణ తక్రతః ॥13॥

పుష్పముల చేత పుష్పకృచ్ఛ్రము, పత్రములు తిన్న పత్రకృచ్ఛ్రము, ఉదకము మాత్రమే తీసుకున్న ఉదక కృచ్ఛ్రము, దుంపలు తీసుకున్న మూలకృచ్ఛ్రము, దధి – క్షీర – తక్రములతో వున్న వరుసగా దధికృచ్ఛ్రము, క్షీర కృచ్ఛ్రము, తక్రకృచ్ఛ్రములు.

మాసం వాయవ్యకృచ్ఛ్రం స్యాత్పాణిపూరాన్నభోజనాత్ ।
తిలైర్ద్వాదశరాత్రేణ కృచ్ఛ్రమాగ్నేయమార్తినుత్ ॥14॥

చేయిపట్టునంత అన్నమును మాత్రమే ఒక మాసము స్వీకరించిన అది వాయవ్యకృచ్ఛ్రము. పండ్రెండు దినములు తిలలు – మాత్రమే ఆహారముగా స్వీకరించిన అది పీడావినాశకమగు ఆగ్నేయకృచ్ఛ్రము.

పక్షం ప్రసృత్యా లాజానాం బ్రహ్మకూర్చం తథా భవేత్ ।
ఉపోషితశ్చతుర్దశ్యాం పంచదశ్యామనంతరమ్ ॥15॥

పంచగవ్యం సమశ్నీయాద్ధవిష్యాశీత్యనంతరమ్ ।
మాసేన ద్విర్నరః కృత్వా సర్వపాపైః ప్రముచ్యతే ॥16॥


చారెడు లాజలు మాత్రమే తీసుకొనిన అది బ్రహ్మకూర్చము. చతుర్దశి, పూర్ణిమదినములందు ఉపవాసము చేసి తరువాత పంచగవ్యములను, హవిస్సును భుజించాలి. ఇట్లు మాసమున రెండు పర్యాయములు చేసినవాడు సర్వపాపవిముక్తుడగును.

శ్రీకామః పుష్టికామశ్చ స్వర్గకామోఽఘనష్టయే ।
దేవతారాధనపరః కృచ్ఛ్రకారీ స సర్వభాక్ ॥17॥

ధనకాముడు, పుష్టి (ఆరోగ్య) కాముడు, స్వర్గకాముడు, పాపవినాశార్థమై దేవతారాధనపరుడై, కృచ్ఛ్రములు చేసినచో సర్వమనోరథములను పొందును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే రహస్యాదిప్రాయశ్చిత్తవర్ణనం నామ ఏకసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥171॥

అగ్నిమహాపురాణంలో రహస్యాదిప్రాయశ్చిత్తములు అనే నూట డెబ్బది యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్విసప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట డెబ్బది రెండవ అధ్యాయం

పాపనాశన స్తోత్రవర్ణనమ్ - పాపనాశన స్తోత్రవర్ణనం

పుష్కర ఉవాచ - పుష్కరుడు చెప్పసాగాడు.

పరదారపరద్రవ్యజీవహింసాదికే యదా ।
ప్రవర్తతే నృణాం చిత్తం ప్రాయశ్చిత్తం స్తుతిస్తథా ॥1॥

మానవుల మనస్సు పరభార్య, పరధన, జీవహింసాదుల పట్ల ప్రసరించునపుడు విష్ణుస్తుతి లేదా విష్ణుస్తోత్రమే ప్రాయశ్చిత్తము. (ఆ స్తుతి ఇట్లు చేయాలి.)

విష్ణవే విష్ణవే నిత్యం విష్ణవే విష్ణవే నమః ।
నమామి విష్ణుం చిత్తస్థమహంకారగతం హరిమ్ ॥2॥

సర్వవ్యాపియైన విష్ణువుకు నిత్యము నమస్కారము. చిత్తమునందున్నవాడు, అహంకారమునకు గతియైనవాడు, హరి అయిన విష్ణువుకు నమస్కరించుచున్నాను.

చిత్తస్థమీశమవ్యక్తమనంతమపరాజితమ్ ।
విష్ణుమీడ్యమశేషేణ హ్యనాదినిధనం విభుమ్ ॥3॥

చిత్తమునందుండువాడు, ఈశుడు, వ్యక్తముకానివాడు, అంతములేనివాడు, పరాజయము తెలియనివాడు, సర్వవ్యాపకుడు, ఆదిలేనివాడు. సంపదగలవాడు అయిన విష్ణువును పూర్తిగా పూజించుచున్నాను.

విష్ణుచిత్తగతో యన్మే విష్ణుర్బుద్ధిగతశ్చ యత్ ।
యచ్చాహంకారగో విష్ణుర్యద్విష్ణుర్మయి సంస్థితః ॥4॥

చిత్తమునందుండునాడు,బుద్ధియందు స్థిరమైనవాడు, అహంకారమున చోటుచేసుకున్నాడు. అంతటా వ్యాపించివున్నవాడు అయిన విష్ణువుకు నమస్సులు.

కరోతి కర్మభూతోఽసౌ స్థావరస్య చరస్య చ ।
తత్పాపం నాశమాయాతు తస్మిన్నేవ హి చింతితే ॥5॥

చరాచరాత్మకమైన ఈ ప్రపంచమంతటికీ కర్మభూతుడై, అకర్మగా వుంటూ, నాచే కర్మలు చేయించు ఆ విష్ణువు, స్మరించిన మాత్రముననే నా పాపములు నశింపచేయుగాక!

ధ్యాతో హరతి యత్పాపం స్వప్నే దృష్టస్తు భావనాత్ ।
తముపేంద్రమహం విష్ణు ప్రణతార్తిహరం హరిమ్ ॥6॥

ధ్యానముచేసిన మాత్రమున పాపమును హరించునో, ఏ భావనాబలమువలన స్వప్నమున కనబడునో, అట్టి ఉపేంద్రుడు, ప్రణతార్తి హరుడగు విష్ణువునకు నా నమస్కారము.

జగత్యస్మిన్నిరాధారే మజ్జమానే తమస్యధః ।
హస్తావలంబనం విష్ణుం ప్రణమామి పరాత్పరమ్ ॥7॥

నిరాధారమైన ఈ జగత్తుయొక్క అధోలోకముల చీకటియందు కూరుకుపోయిన నన్ను తన హస్తావలంబనముతో ఉద్ధరించు పరాత్పరుడైన విష్ణువుకు నా నమస్కారము.

సర్వేశ్వరేశ్వర విభో పరమాత్మన్నధోక్షజ ।
హృషీకేశ హృషీకేశ హృషీకేశ నమోఽస్తు తే ॥8॥

ఓ సర్వేశ్వరేశ్వరా! విభో! పరమాత్మా! అధోక్షజా! ఓ హృషీకేశా! ఓ హృషీకేశా! ఓ హృషీకేశా! నీకు నమస్కారము.

నృసింహానత గోవింద భూతభావన కేశవ ।
దురుక్తం దుష్కృతం ధ్యాతం శమయాఘం నమోఽస్తు తే ॥9॥

ఓ నృసింహరూపా! గోవిందా! భూతభావనా! కేశవా! నేను దుష్టవాక్కులు పలుకుటచేత, దుష్కార్యములు చేయుటచేత, దురాలోచనలు చేయుటచేత కలిగిన పాపమును శమింపచేయుము. నీకు నా నమస్సులు.

యన్మయా చింతితం దుష్టం స్వచిత్తవశవర్తినా ।
అకార్య(ర్యం)మహదత్యుగ్రం తచ్ఛమం నయ కేశవ ॥10॥

కేశవా! నా చిత్తమునకు లొంగిపోయి నేను చేసిన దురాలోచనలను, తీవ్రమైన దుష్కార్యములను నశింపచేసి సన్మార్గమున నన్ను నడిపించుము.

బ్రహ్మణ్యదేవ గోవింద పరమార్థ పరాయణ ।
జగన్నాథ జగద్ధాతః పాపం ప్రశమయాచ్యుత ॥11॥

బ్రహ్మణ్యదేవా! గోవిందా! పరమార్థపరాయణా! జగన్నాథ! జగత్పోషకా! అచ్యుతా! నా పాపమును శాంతింప చేయుము.

యథాఽపరాహ్ణే సాయాహ్నే మధ్యాహ్నే చ యథా నిశి ।
కాయేన మనసా వాచా కృతం పాపమజానతా ॥12॥

జానతా చ హృషీకేశ పుండరీకాక్ష మాధవ ।
నామత్రయోచ్చారణతః పాపం యాతు మమ క్షయమ్ ॥13॥

తెలిసీ తెలియక, నేను ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము, రాత్రి సమయములందు మనోవాక్కాయములచే చేసిన పాపములు హృషీకేశా! పుండరీకాక్షా! మాధవా! నీ మూడు నామములు పలికిన మాత్రముననే నశించుగాక!

శరీరం మే హృషీకేశ పుండరీకాక్ష మాధవ ।
పాపం ప్రశమయాద్య త్వం వాక్కృతం మమ మాధవ ॥14॥

హృషీకేశా! పుండరీకాక్షా! మాధవా! ఈ శరీరముచేత, వాక్కుచేత చేయబడిన ఈ పాపమును దినముననే శమింపచేయుము.

యద్భుంజన్యత్స్వపంస్తిష్ఠన్ గచ్ఛన్ జాగ్రద్యదా స్థితః ।
కృతవాన్పాపమద్యాహం కాయేన మనసా గిరా ॥15॥

భుజించునపుడు గాని, నిదురించునపుడు గాని, నిలబడినపుడు గాని, మెలుకువలో గాని, ఈ రోజున మనోవాక్కాయములచేత చేసిన పాపమును శమింపచేయుము.

యత్స్వల్పమపి యత్స్థూలం కుయోనినరకావహమ్ ।
తద్యాతు ప్రశమం సర్వం వాసుదేవానుకీర్తనాత్ ॥16॥

పాపజన్మలచేత, నరకముచేత కలిగిన పాపము అల్పమైనను, అధికమైనను, అటువంటి పాపము వాసుదేవ నామసంకీర్తన మాత్రముచేతనే శమించుగాక!

పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం చ యత్ ।
తస్మిన్ ప్రకీర్తితే విష్ణౌ యత్పాపం తత్ప్రణశ్యతు ॥17॥

పరబ్రహ్మము, పరంధామము, పరమపవిత్రము అయిన శ్రీమహావిష్ణువును స్మరించిన మాత్రముననే చేసిన పాపములు ఉపశమించుగాక!

యత్ప్రాప్య న నివర్తంతే గంధస్పర్శాదివర్జితమ్ ।
సూరయస్తత్పదం విష్ణోస్తత్సర్వం శమయత్వఘమ్ ॥18॥

ఏ స్థానమును చేరిన జ్ఞానులు తిరిగి రారో, గంధ-స్పర్శాదులు లేని అటువంటి విష్ణుపదము పాపమంతటినీ నశింపచేయుగాక!

పాపప్రణాశనం స్తోత్రం యః పఠేచ్ఛృణుయాదపి ।
శారీరైర్మానసైర్వాగ్జైః కృతైః పాపైః ప్రముచ్యతే ॥19॥

పాపప్రనాశకమగు ఈ స్తోత్రమును చదివినవాడు, విన్నవాడు, మనోవాక్కాయములచేత చేసిన పాపములనుండి విముక్తుడగుచున్నాడు.

సర్వపాపగ్రహాదిభ్యో యాతి విష్ణోః పరం పదమ్ ।
తస్మాత్పాపే కృతే జప్యం స్తోత్రం సర్వాఘమర్దనమ్ ॥20॥

సర్వపాపగ్రహాదుల నుండి కూడా విముక్తుడై, శ్రీ మహావిష్ణువుయొక్క అత్యుత్తమ స్థానమును చేరుచున్నాడు. అందువలన పాపము చేసినపుడు సర్వపాపసంహారకమగు ఈ స్తోత్రమును జపించాలి.

ప్రాయశ్చిత్తమఘౌఘానాం స్తోత్రం వ్రతకృతే వరమ్ ।
ప్రాయశ్చిత్తైః స్తోత్రజపైర్వ్రతైర్నశ్యతి పాతకమ్ ॥21॥

పాపపరిహారమునకై ప్రాయశ్చిత్తం. వ్రతము చేయువానికి స్తోత్రము. శ్రేష్ఠమైన సాధనము. పాపము ప్రాయశ్చిత్తములచేతను, వ్రతములచేతను, స్తోత్రములచేతను, జపములచేతను పరిహరించబడును.


తతః కార్యాణి సంసిద్ధ్యైతాని వై భుక్తిముక్తయే ॥22॥

అటు తరువాత సిద్ధికై చేయు కర్మలు భుక్తి, ముక్తిప్రదములవుతాయి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పాపనాశనస్తోత్రవర్ణనం నామ ద్విసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥172॥

అగ్నిమహాపురాణంలో పాపనాశన స్తోత్రవర్ణనమనే

నూట డెబ్బది రెండవ అధ్యాయం సమాప్తం.



త్రిసప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట డెబ్బది మూడవ అధ్యాయం

ప్రాయశ్చిత్తవర్ణనమ్ - ప్రాయశ్చిత్తవర్ణనం

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

ప్రాయశ్చిత్తం బ్రహ్మణోక్తం వక్ష్యే పాపోపశాంతిదమ్ ।
స్యాత్ప్రాణవియోగఫలో వ్యాపారో హననం స్మృతమ్ ॥1॥

పాపములనుండి ఉపశాంతిని కలిగించు ప్రాయశ్చిత్తమును బ్రహ్మదేవుడు చెప్పినవిధంగా చెబుతాను. ప్రాణమును వేరుచేయు కార్యకలాపము 'హననము' అనబడినది.

రాగాద్ద్వేషాత్ప్రమాదాచ్చ స్వతః పరత ఏవ వా ।
బ్రాహ్మణం ఘాతయేద్యస్తు స భవేద్బ్రహ్మఘాతకః ॥2॥

రాగమువలన గాని, ద్వేషమువలన గాని, ప్రమాదమువలన గాని, తానే స్వయముగా గాని, పరప్రేరణతో గాని ఒక బ్రాహ్మణుని చంపినవాడు బ్రహ్మఘాతకుడు అవుతాడు.

బహూనామేకకార్యాణాం సర్వేషాం శస్త్రధారిణామ్ ।
యద్యేకో ఘాతకస్తత్ర సర్వే తే ఘాతకాః స్మృతాః ॥3॥

ఒకే కార్యము చేయుటకు చాలా మంది ఉద్యుక్తులై, శస్త్రధారులై వచ్చినచో వారిలో ఒక్కడు మాత్రమే బ్రాహ్మణుని చంపినను, దానికై వచ్చిన వారందరూ బ్రహ్మహత్య చేసినట్లే.

ఆక్రోశితస్తాడితో వా ధనైర్వా పరిపీడితః ।
యముద్దిశ్య త్యజేత్ప్రాణాంస్తమాహుర్బ్రహ్మఘాతకమ్ ॥4॥

తిట్టబడి గాని, ధనాపహారాదులచే పీడించబడి గాని, బ్రాహ్మణుడు ఎవని మూలముగా ప్రాణములు కోల్పోవుచున్నాడో అతడే బ్రహ్మహత్య చేసినవాడవుతాడు.

ఔషధాద్యుపకారే తు న పాపం స్యాత్కృతే మృతే ।
పుత్రం శిష్యం తథా భార్యాం శాసతో న మృతే హ్యఘమ్ ॥5॥

ఔషధాది ఉపకారము చేసినపుడు మరణించినచో అపుడు బ్రహ్మహత్యాదోషము వుండదు. పుత్రుని, శిష్యుని, భార్యను శాసించినపుడు వారు మృతులైనచో పాపము వుండదు.

దేశం కాలం వయః శక్తిం పాపం చావేక్ష్య యత్నతః ।
ప్రాయశ్చిత్తం ప్రకల్ప్యం స్యాద్యత్ర చోక్తా న నిష్కృతిః ॥6॥

దేశమును, కాలమును, వయస్సును, శక్తిని, పాపమును బాగుగా పరీక్షించి, వేరొక విమోచనోపాయము లేనపుడు మాత్రమే ప్రాయశ్చిత్తమును చేసుకోవాలి.

గవార్థే బ్రాహ్మణార్థే వా సద్యః ప్రాణాన్ పరిత్యజేత్ ।
ప్రాస్యేదాత్మానమగ్నౌ వా ముచ్యతే బ్రహ్మహత్యయా ॥7॥

బ్రహ్మహత్యచేసినవాడు మరొక బ్రాహ్మణుని కాపాడుటకు లేదా గోరక్షణకై తన ప్రాణములు విడిచినా లేదా అగ్నిలో దుమికినా అతని బ్రహ్మహత్యాపాపము తొలగిపోవును.

శిరః కపాలీ ధ్వజవాన్ భైక్షాశీ కర్మ వేదయన్ ।
బ్రహ్మహా ద్వాదశాబ్దాని మితభుక్శుద్ధిమాప్నుయాత్ ॥8॥

బ్రహ్మహత్యచేసినవాడు, మృతుని పుర్రెను తన దండధ్వజగుర్తుగా చేసుకొని, భిక్షాటనము చేయుచు మితముగా తినుచు, తాను చేసిన అపరాధమును తెలియజేస్తూ పండ్రెండు సంవత్సరములు గడిపిన శుద్ధిని పొందును.

షడ్భిర్వర్షైశ్శుద్ధచారీ బ్రహ్మహా పూయతే నరః ।
విహితం యదకామానాం కామాత్తు ద్విగుణం స్మృతమ్ ॥9॥

పరిశుద్ధమైన నడివడిక కలిగిన బ్రహ్మఘాతకుడు ఆరు సంవత్సరములలో విముక్తుడగును. తెలిసీ ఈ పాపమును చేసినవాడు, తెలియక బ్రహ్మహత్యచేసినవానికి ఏ ప్రాయశ్చిత్తము విధించబడినదో, దానికి రెట్టింపు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.

ప్రాయశ్చిత్తం ప్రవృత్తస్య వధే స్యాత్తు త్రివార్షికమ్ ।
బ్రహ్మఘ్ని క్షత్రే ద్విగుణం విట్ఛూద్రే జ్ఞేయస్తు షోడశ ॥10॥

బ్రహ్మహత్య చేయుటకు పూనుకున్నవానికి మూడు సంవత్సరములు ప్రాయశ్చిత్తము. బ్రహ్మహత్యచేసిన క్షత్రియునకు రెట్టింపు ప్రాయశ్చిత్తము, వైశ్యునకు శూద్రునకు పదునారవవంతు ప్రాయశ్చిత్తం చేయాలి.

అన్యత్ర విప్రే సకలం పాదోనం క్షత్రియే మతమ్ ।
వైశ్యేఽర్ధపాదం క్షత్రే స్యాద్వృద్ధస్త్రీబాలరోగిషు ॥11॥

ఇతర పాపముల విషయమున బ్రాహ్మణునకు పూర్తి ప్రాయశ్చిత్తము, క్షత్రియునకు మూడు పాదములు, వైశ్యునకు సగము, వృద్ధులకు, స్త్రీలకు, బాలురకు, రోగులకు ఒక పాదము ప్రాయశ్చిత్తము.

తురీయో బ్రహ్మహత్యాయాః క్షత్రియస్య వధే స్మృతమ్ ।
వైశ్యేఽష్టమాంశో వృత్తస్థే శూద్రే జ్ఞేయస్తు షోడశః ॥12॥

క్షత్రియవధ చేసినవారికి, బ్రహ్మహత్యాప్రాయశ్చిత్తములో నాలుగవ వంతు ప్రాయశ్చిత్తము, వైశ్యుని వధించిన ఎనిమిదవ వంతు, సదాచారవంతుడగు శూద్రుని వధించిన పదహారవ వంతు ప్రాయశ్చిత్తం చేయాలి.

అప్రదుష్టాం స్త్రియం హత్వా శూద్రహత్యావ్రతం చరేత్ ।
పంచగవ్యం పిబేద్గోఘ్నో మాసమాసీత సంయతః ॥13॥

గోష్ఠే శయో గోఽనుగామీ గోప్రదానేన శుధ్యతి ।
కృచ్ఛ్రం చైవాతికృచ్ఛ్రం వా పాదహ్రాసో నృపాదిషు ॥14॥

దుష్టురాలుకాని స్త్రీని చంపినవాడు శూద్రహత్యకు విధించిన ప్రాయశ్చిత్తమును చేసుకోవాలి. గోవును చంపినవాడు మాసము రోజులపాటు పంచగవ్యములు భక్షించుచు నియతుడై రాత్రికి గోష్ఠమునందు శయనించుచు, పగలు గోవులను అనుసరించుచు, (అంతిమమున) గోవును దానముచేసిన శుద్ధుడగును. లేదా కృచ్ఛ్రమును, అతికృచ్ఛ్రమును చేయవచ్చును. క్షత్రియాదులందు పాదము చొప్పున ప్రాయశ్చిత్తము తగ్గను.

అతివృద్ధామతికృశామతిబాలాం చ రోగిణీమ్ ।
హత్వా పూర్వవిధానేన చరేదర్ధం వ్రతం ద్విజః ॥15॥

బ్రాహ్మణాన్ భోజయేచ్ఛక్త్యా దద్యాద్ధేమతిలాదికమ్ ।
ముష్టి చపేట కీలేన తథా శృంగాదిమోటనే ॥16॥

లగుడాది ప్రహారేణ గోవధం తం వినిర్దిశేత్ ।

చాలా ముసలిది, చాల దుర్బలముగా నున్నది, చాల బాల్యావస్థలో నున్నది అయిన గోవును చంపిన ద్విజుడు పైన పేర్కొన్న వ్రతమునందు సగం చేయాలి. ముష్టిఘాతముల చేత, చెంపదెబ్బల చేత, కీలము చేత గాని గోవును హింసించినా, కొమ్ములు మొదలగు అవయవములను ఛేదించినా, కఱ్ఱ మొదలగు వాటితో కొట్టినా దానిని గోవధగా పరిగణించాలి. దానితోపాటు బ్రాహ్మణులను యథాశక్తి భోజనాదులను చేయించి బంగారుదానము, తిలాదానము చేయాలి.

దమనే దామనే చైవ శకటాదౌ చ యోజనే ।
స్తంభశృంఖలాపాశైర్వా మృతే పాదోనమాచరేత్ ॥17॥

గోవును లొంగదీసుకొనునపుడు, లొంగదీయించునపుడు, బండికి కట్టినపుడు, స్తంభమునకు గొలుసుతో గాని త్రాడుతోగాని బంధించునపుడు, గోవు చనిపోయిన ఇంతకు ముందు పేర్కొన్న ప్రాయశ్చిత్తములో ఒక పాదము తక్కువ ప్రాయశ్చిత్తం చేయాలి.

కాష్ఠే సాంతపనం కుర్యాత్ప్రాజాపత్యం తు లోష్టకే ।
తప్తకృచ్ఛ్రం తు పాషాణే శస్త్రే చాప్యతికృచ్ఛ్రకమ్ ॥18॥

కఱ్ఱచే కొట్టగా చనిపోయిన సాంతపనవ్రతమాచరించాలి. మట్టిబెడ్డతో కొట్టినందువలన చనిపోయిన ప్రాజాపత్యమును, రాయితో కొట్టగా చనిపోయిన తప్తకృచ్ఛ్రమును, శస్త్రముచే చనిపోయిన అతికృచ్ఛ్రమును ఆచరించాలి.

మార్జార గోధా నకుల మండూక శ్వ పతత్రిణః ॥19॥

హత్వా త్ర్యహం పిబేత్క్షీరం కృచ్ఛ్రం చాంద్రాయణం చరేత్ ।

వ్రతం రహస్యే రహసి ప్రకాశేఽపి ప్రకాశకమ్ ।
ప్రాణాయామశతం కార్యం సర్వపాపానుపాత్తయే ॥20॥

పిల్లిని, ఉడుమును, ముంగిసను, కప్పను, కుక్కను, పక్షిని చంపినవాడు మూడు దినములు పాలు మాత్రమే త్రాగుచు కృచ్ఛ్రమును, చాంద్రాయణమును చేయాలి. ఈ వధలు రహస్యముగా చేసినచో వ్రతమును కూడా రహస్యముగానే చేయాలి. ప్రకాశముగా అనగా అందరికీ తెలియునట్లు చేసిన, వ్రతమును కూడా ప్రకాశముగానే చేయాలి. సర్వపాపములు తొలగించుకొనుటకు నూరు ప్రాణాయామములు చేయాలి.

పానకం ద్రాక్షమధుకం ఖార్జూరం తాలమైక్షవమ్ ॥21॥

మాధ్వీకం టంకమాధీ(ధ్వీ)కం గైరేయం నారికేలజమ్ ।
న మద్యాన్యపి మద్యాని పైష్టీ ముఖ్యా సురా స్మృతా ॥22॥

పానకము, ద్రాక్షామధువు, ఖర్జూరజన్యము, తాళవృక్షభము (తాటి కల్లు), ఇక్షురసభవము, మాధ్వీకము, టంకమాధ్వీకము, గైరేయము, నారికేళజలము, – ఇవి అన్నియూ మద్యములే (మాదకములే) అయినను మద్యములు కావు. పిష్టముతో తయారు చేసినదే నిజమైన సుర.

త్రైవర్ణస్య నిషిద్ధాని పీత్వా తప్త్వాప్యాపః శుచిః ।
కణాన్వా భక్షయేదబ్దం పిణ్యాకం వా సకృన్నిశి ॥23॥

మూడు వర్ణములవారికి నిషేధించిన మద్యములను త్రాగినవాడు బాగా మరుగుచున్న నీళ్ళు త్రాగిన శుద్ధుడగును. లేదా ఒక సంవత్సరము ధాన్యకణములను మాత్రమే తినుచు గాని, లేదా రాత్రియందు ఒక్కసారి మాత్రమే తెలకపిండి తినుచు ఒక సంవత్సరము కాలము గడపాలి.

సురాపానాపనుత్త్యర్థం వనవాసీ జటీ ధ్వజీ ।
అజ్ఞానాత్ప్రాశ్య విణ్మూత్రం సురాసంస్పృష్టమేవ చ ॥24॥

పునః సంస్కారమర్హంతి త్రయో వర్ణా ద్విజాతయః ।

సురాపాన దోషనివృత్తికి, జటాధారియై, ధ్వజమును ధరించి వనవాసం చేయాలి. తెలియక మలమూత్రములు, సుర తగిలిన ఆహారమును భుజించిన మూడు వర్ణములవారును మరలా సంస్కారములు చేయించుకోవాలి.

మద్యభాండస్థితాశ్చాపః పీత్వా స్యాత్షడ్దినం వ్రతీ ॥25॥

చాండాలస్య తు పానీయం పీత్వా సప్తదినం వ్రతీ ।
చండాలకూపభాండేషు పీత్వా సాంతపనం చరేత్ ॥26॥

పంచగవ్యం త్రిరాత్రాంతే పీత్వాచాంత్యజలం ద్విజః ।
మత్స్యకంటకశంబూకశంఖశుక్తికపర్దకాన్ ॥27॥

పీత్వా నవోదకం చైవ పంచగవ్యేన శుధ్యతి ।

మద్యభాండములోనున్న నీటిని త్రాగినవాడు ఆరు రోజులు వ్రతమును చేయాలి. చాండాలోదకమును త్రాగినవాడు ఏడు దినములు వ్రతమును చేయాలి. చండాలుర కూప-భాండములందలి నీరు త్రాగినవాడు సాంతపనవ్రతమును చేయాలి. అంత్యజాతీయుల జలము త్రాగిన ద్విజుడు, త్రిరాత్రోపవాసము చేసి చివరన పంచగవ్యప్రాశనము చేయాలి. మత్స్యములు, కంటకములు, శంబూకము (నత్తగుల్ల), శంఖములు, ముత్యపు చిప్పలు, కపర్దములు తిన్నవాడు, నవోదకము త్రాగినవాడు పంచగవ్యములచే శుద్ధుడగును.

శవకూపోదకం పీత్వా త్రిరాత్రేణ విశుధ్యతి ॥28॥

అంత్యావసాయినామన్నం భుక్త్వా చాంద్రాయణం చరేత్ ।
ఆపాత్కాలే శూద్రగృహే మనస్తాపేన శుధ్యతి ॥29॥

శవకూపోదకము తాగినవాడు, మూడు రాత్రులలో శుద్ధుడగును. చాండాలాన్నము తిన్నవాడు చాంద్రాయణ వ్రతము చేయాలి. ఆపత్కాలమున శూద్రుని ఇంట భుజించినవాడు మనస్తాపముచే శుద్ధుడగును.

శూద్రభాజనభుగ్విప్రః పంచగవ్యాదుపోషితః ।
కటుపక్వం స్నేహపక్వం స్నేహం చ దధిసక్తవః ॥30॥

శూద్రాదనింద్యాన్యేతాని గుడక్షీరరసాదికమ్ ।

శూద్రునిపాత్రలో భుజించిన విప్రుడు, ఉపవాసము చేసి, పంచగవ్యభక్షణముతో శుద్ధుడగును. కటుపక్వము, తైలపక్వము, స్నేహపదార్థము, పెరుగులో కలిపిన సక్తువు, గుడక్షీరరసాదికములు శూద్రుని నుండి గ్రహించినను అనింద్యములు.

అస్నాతభుక్చోపవాసీ దినాంతే తు జపాచ్ఛుచిః ॥31॥

స్నానము చేయకనే భుజించినవాడు ఉపవాసం చేసి దినాంతమున జపము చేయుటచే శుద్ధుడగును.

మూత్రోచ్చార్య శుచిర్భుక్త్వా త్రిరాత్రేణ విశుధ్యతి ।
కేశకీటావపన్నం చ పాదస్పృష్టం చ కామతః ॥32॥

భ్రూణఘ్నావేక్షితం చైవ సంస్పృష్టం వాஉప్యుదక్యయా ।
కాకాద్యైరవలీఢం చ శునా సంస్పృష్టమేవ చ ॥33॥

గవాద్యైరన్నమాఘ్రాతం భుక్త్వా త్ర్యహముపావసేత్ ।
రేతో విణ్మూత్రభక్షీ తు ప్రాజాపత్యం సమాచరేత్ ॥34॥

మూత్రవిసర్జన చేసి అశుచితో భుజించినవాడు మూడు రోజుల రాత్రి ఉపవాసముచే శుద్ధుడగును. కేశ కీటాదులతో వున్న దానిని, కావలెనని పాదముతో స్పృశించినదానిని, కాకులు తిన్నదానిని, కుక్క ముట్టినదానిని, గవాదులు వాసన చూసినదానిని తిన్నవాడు మూడు దినములు ఉపవాసము చేయాలి. రేతస్సును, మలమూత్రములను భక్షించినవాడు ప్రాజాపత్యము నాచరించాలి.

చాంద్రాయణం నవశ్రాద్ధే పరాకో మాసికే మతః ।
పక్షత్రయేతికృచ్ఛ్రం స్యాత్షణ్మాసే కృచ్ఛ్రమేవ చ ॥35॥

ఆబ్దికే పాదకృచ్ఛ్రం స్యాదేకాహః పునరాబ్దికే ।
పూర్వేద్యుర్వార్షికం శ్రాద్ధం పరేద్యుః పునరాబ్దికమ్ ॥36॥

నవశ్రాద్ధమునందు భోజనము చేసినవాడు చాంద్రాయణవ్రతమును, మాసికశ్రాద్ధమునందు భోజనము చేసినవాడు పరాకప్రాయశ్చిత్తమును, పక్షత్రయ శ్రాద్ధమునందు అతికృచ్ఛ్రమును, షణ్మాస శ్రాద్ధమునందు కృచ్ఛ్రమును, ఆబ్దికము నందు పాదకృచ్ఛ్రమును, మరల ఆబ్ధికము నందు ఏకాహము, వెనుకటిరోజున వార్షికశ్రాద్ధము, మరునాడు మరలా ఆబ్దికమునందు ఏకాహము చేయాలి.

నిషిద్ధభక్షణే భుక్తే ప్రాయశ్చిత్తముపోషణమ్ ।
భూస్తృణం లశునం భుక్త్వా శిశుక కృచ్ఛ్రమాచరేత్ ॥37॥

నిషిద్ధవస్తువులను భుజించినవానికి ఉపవాసముండుటయే ప్రాయశ్చిత్తము. భూతృణము, లశునము (వెల్లుల్లి)ను తిన్నవాడు శిశుకకృచ్ఛ్రమును చేయాలి.

అభోజ్యానాం తు భుక్త్వాఽన్నం స్త్రీశూద్రోచ్ఛిష్టమేవ చ ।
జగ్ధ్వా మాంసమభక్ష్యం చ సప్తరాత్రం పయః పిబేత్ ॥38॥

అభోజ్యుల (తినకూడనివారి) అన్నమును తిన్నను, స్త్రీ,శూద్రులు వదిలిపెట్టిన అన్నమును తిన్నను, అభక్ష్యమాంసమును తిన్నను ఏడు (రాత్రులు) దినములు పాలు త్రాగాలి.

మధు మాంసం చ యోఽశ్నీయాచ్ఛావం సూతకమేవ వా ।
ప్రాజాపత్యం చరేత్కృచ్ఛ్రం బ్రహ్మచారీ యతిర్వ్రతీ ॥39॥

మధుమాంసములను, శవాశౌచాన్నమును తిన్న బ్రహ్మచారి యతివ్రతము నాచరించుచు ప్రాజాపత్య కృచ్ఛ్రమును చేయాలి.

అన్యాయేన పరస్వాపహరణం స్తేయముచ్యతే ।
ముసలేన హతో రాజ్ఞా స్వర్ణస్తేయీ విశుధ్యతి ॥40॥

అన్యాయముగా ఇతరుల ధనమునపహరించుట స్తేయమనబడును. బంగారమును దొంగిలించినవాడు రాజుచేత ముసలముతో కొట్టి చంపబడుటచేత శుద్ధుడగును.

అధః శాయీ జటాధారీ పర్ణమూలఫలాశనః ।
ఏకకాలం సమశ్నానో ద్వాదశాబ్దే విశుధ్యతి ॥41॥

లేదా జటాధారియై వట్టినేలపై పడుకొనుచు ఆకులు, దుంపలు, ఫలములును ఒక్కపూటమాత్రమే తినుచు పండ్రెండు సంవత్సరముల పాటు గడిపినచో శుద్ధుడగును.

రుక్మస్తేయీ సురాపశ్చ బ్రహ్మహా గురుతల్పగః ।
స్తేయం కృత్వా సురాం పీత్వా కృచ్ఛ్రం చాబ్దం చరేన్నరః ॥42॥

బంగారు దొంగలించినవాడు, సురాపానము చేసినవాడు, బ్రహ్మహత్య చేసినవాడు, గురుతల్పగతుడు ఒక సంవత్సరముపాటు కృచ్ఛ్రవ్రతము నాచరించాలి.

మణిముక్తాప్రవాలానాం తామ్రస్య రజతస్య చ ।
అయస్కాస్యాంపలానాం చ ద్వాదశాహం కణాన్నభుక్ ॥43॥

మణులను, ముత్యాలను, ప్రవాళములను, రాగి, వెండి, ఇనుము, కంచు, రాళ్ళు – వీటిని దొంగిలించినవాడు పండ్రెండు రోజులపాటు అన్నకణములను మాత్రమే భుజించాలి.

మనుష్యాణాం తు హరణే స్త్రీణాం క్షేత్రగృహస్య చ ।
వాపీకూపతడాగానాం శుద్ధిశ్చాంద్రాయణం స్మృతమ్ ॥44॥

మనుషులను, స్త్రీలను, పొలములను, ఇళ్ళను, బావులను, కూపములను, తటాకములను వీటిని అపహరించినవానికి చాంద్రాయణవ్రతము విధించబడినది.

భక్ష్యే భోజ్యాపహరణే యానశయ్యాసనస్య చ ।
పుష్పమూలఫలానాం చ పంచగవ్యం విశోధనమ్ ॥45॥

భక్ష్యములను, భోజ్యములను, వాహనములను, శయ్యను, ఆసనములను, పుష్పములను, ఫలములను, దుంపలను అపహరించినవాడు పంచగవ్యభక్షణముతో శుద్ధుడగును.

తృణకాష్ఠద్రుమాణాం చ శుష్కాన్నస్య గుడస్య చ ।
చేలచర్మామిషాణాం చ త్రిరాత్రం స్యాదభోజనమ్ ॥46॥

తృణ – కాష్ఠ – ద్రుమములను, శుష్కాన్నమును, బెల్లమును, వస్త్ర – చర్మ – మాంసములను అపహరించినవాడు మూడు దినముల ఉపవాసముచేత శుద్ధుడగును.

పితుః పత్నీం చ భగినీమాచార్యతనయాం తథా ।
(ఆచార్యాణీం(నీం) సుతాం స్వాం చ గచ్ఛంశ్చ గురుతల్పగః ॥47॥
గురుతల్పేఽభిభాష్యైనస్తప్తే స్వర్ణాద్యయోమయే ।
సూక్ష్మం జ్వలంతీం చాశ్లిష్యే మృత్యునా స విశుధ్యతి ॥

చాన్ద్రాయణాన్వా త్రీనిమాస్నానభ్యస్య గురుతల్పగః ॥48॥

గురుతల్పగతుడు అనగా తండ్రి భార్యతో, సోదరితో, ఆచార్యపుత్రితో, గురుభార్యతో, స్వసుతతో సంగమించినవాడు, చేసిన తప్పును చెప్పుచు కాలుచున్న ఇనుపపెనుముపై ప్రజ్వలించుచున్న ఇనుప లేదా సువర్ణస్త్రీమూర్తిని కౌగిలించుకొని మరణించినచో శుద్ధి పొందును. లేదా మూడు మాసములు చాంద్రాయణవ్రతం నాచరించాలి.

ఏవమేవ విధిం కుర్యాద్యోషిత్సు పతితాస్వపి ॥49॥

యత్పుంసః పరదారేషు తచ్చైనాం కారయేద్వ్రతమ్ ।
రేతః సిక్త్వా కుమారీషు చాండాలీషు సుతాసు చ ॥50॥

సపిండాపత్యదారేషు ప్రాణత్యాగో విధీయతే ।

పతితులైన స్త్రీలకు కూడా ఇదే ప్రాయశ్చిత్తమును అన్వయించాలి. పరభార్యాగాములైన పురుషుల కేది ప్రాయశ్చిత్తమో అదియే స్త్రీలకు కూడా ప్రాయశ్చిత్తము. బాలికలు, చాండాలస్త్రీలు, కుమార్తెలు, సపిండుల కుమార్తెలు, భార్యలు - వీరి సంగమము చేసినవానికి మరణమే ప్రాయశ్చిత్తము.

యత్కరోత్యేకరాత్రేణ వృషలీసేవనం ద్విజః ॥51॥
తద్భైక్ష్యభుగ్జపన్నిత్యం త్రిభిర్వర్షైర్వ్యపోహతి ।

ఒక రాత్రి శూద్రస్త్రీసంగమము చేసిన ద్విజుడు, భిక్షాన్నము తినుచు, నిత్యము జపము చేసినచో మూడు సంవత్సరములలో ఆ దోషమును పోగొట్టుకొనును.

పితృవ్యదార గమనే భ్రాతృభార్యా గమే తథా ॥52॥

చాండాలీం పుక్కసీం వాఽపి స్నుషాం చ భగినీం సఖీమ్ ।
మాతుః పితుః స్వసారం చ నిక్షిప్తాం శరణాగతమ్ ॥53॥

మాతులానీం స్వసారం చ సగోత్రామన్యమిచ్ఛతీమ్ ।
శిష్యభార్యాం గురోర్భార్యాం గత్వా చాంద్రాయణం చరేత్ ॥54॥

తండ్రి సోదరుని భార్య, సోదరుని భార్య, చాండాలస్త్రీ, పుక్కసీస్త్రీ, కోడలు సోదరి, సఖురాలు, తల్లిదండ్రుల సోదరి, తన దగ్గర రక్షణనిమిత్తమై వుంచిన స్త్రీ, శరణుజొచ్చిన స్త్రీ, మేనమామ కూతురు, సోదరి, సగోత్రమైన స్త్రీ, అన్యుని కోరుచున్న స్త్రీ, శిష్యుని భార్య, గురువుభార్య - వీరితో సంగమముచేసినవాడు చాంద్రాయణవ్రతము నాచరించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాయశ్చిత్తవర్ణనం నామ త్రిసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥173॥

అగ్నిమహాపురాణంలో ప్రాయశ్చిత్త వర్ణనం అనే నూట డెబ్బదిమూడవ అధ్యాయం సమాప్తం.

చతుస్సప్తత్యధికశతతమోऽధ్యాయః - నూట డెబ్బది నాలుగవ అధ్యాయం

ప్రాయశ్చిత్తాని - ప్రాయశ్చిత్తములు (అర్చనాలోపములు)

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

దేవాశ్రమార్చనాదీనాం ప్రాయశ్చిత్తం తు లోపతః ।
పూజాలోపే చాష్టశతం జపేద్ద్విగుణపూజనమ్ ॥1॥

దేవాలయాదులలో చేయు అర్చనాది కైంకర్యములలో జరిగిన లోపములకు ప్రాయశ్చిత్తం చేయాలి. పూజాలోపము జరిగినచో నూట ఎనిమిది పర్యాయములు జపం చేసి, రెట్టింపు పూజ చేయాలి.

పంచోపనిషదైర్మంత్రైర్హుత్వా బ్రాహ్మణభోజనమ్ ।
సూతికాంత్యజకోదక్యాస్పృష్టే దేవే శతం జపేత్ ॥2॥

పంచోపనిషదైః పూజాం ద్విగుణం స్నానమేవ చ ।
విప్రభోజ్యం హోమలోపే హోమస్నానం తథార్చనమ్ ॥3॥

పంచోపనిషన్మంత్రములతో హోమము చేసి బ్రాహ్మణభోజనము చేయించాలి. సూతికకలవారు గాని, అంత్యజులు గాని, రజస్వల గాని, దేవుని స్పృశించినచో నూరు పర్యాయములు జపము చేసి, పంచోపనిషన్మంత్రములతో రెట్టింపు పూజను, అభిషేకమును చేయాలి. హోమమునందు లోపమున్నచో బ్రాహ్మణభోజనం, హోమస్నానం, అర్చనం చేయాలి.

హోమద్రవ్యే మూషికాద్యైర్భక్షితే కీటసంయుతే ।
తావన్మాత్రం పరిత్యజ్య ప్రోక్ష్య దేవాది పూజయేత్ ॥4॥

హోమద్రవ్యము ఎలుకలు మొదలగు వాటిచే భక్షించబడినను, కీటకము(పురుగు)లు చేరినను, ఆ భాగమును వదలిపెట్టి, మిగిలిన దానిని జలముతో ప్రోక్షించి దేవాదులపూజకు ఉపయోగించుకొనవచ్చును.

అంకురార్పణమాత్రం తు ఛిన్నం భిన్నం పరిత్యజేత్ ।
అస్పృశ్యైశ్చైవ సంస్పృష్టే అన్యపాత్రే తదర్పణమ్ ॥5॥

అంకురార్పణపాత్ర భిన్నమైనను, ఛిన్నమైనను దానిని పరిత్యజించవలెను. ఆ అంకురార్పణపాత్ర అస్పృశ్యులచే తాకబడినచో (దానిని వదలిపెట్టి) మరియొక పాత్రలో వుంచి సమర్పించాలి.

దైవమానుషవిఘ్నఘ్నం పూజాకాలే తథైవ చ ।
మంత్రద్రవ్యాదివ్యత్యాసే మూలం జప్త్వా పునర్జపేత్ ॥6॥

పూజాసమయమున దేవ-మానవుల చేత విఘ్నములు కలుగకుండుటకు, పూజలో మంత్ర, ద్రవ్యాదుల వ్యత్యాసము జరిగినపుడు మూలమంత్రమును జపించి మరల జపం చేయాలి.

కుంభే నష్టే శతజపో దేవే తు పతితే కరాత్ ।
భిన్నే నష్టే చోపవాసః శతహోమాచ్ఛుభం భవేత్ ॥7॥

దేవాలయమునందలి కుంభము నష్టమైనచో శతవారజపము, దేవతాప్రతిమ చేతినుండి జారిపడినచో ఉపవాసము చేసి నూరు హోమములు చేసినచో శుభము కలుగును.

కృతే పాపేఽనుతాపో వై యస్య పుంసః ప్రజాయతే ।
ప్రాయశ్చిత్తం తు తస్యైకం హరిసంస్మరణం పరమ్ ॥8॥

పాపము చేసి పశ్చాత్తాపము చెందువానికి హరినామస్మరణము ఒక్కటే పరమప్రాయశ్చిత్తము.

చాంద్రాయణం పరాకో వా ప్రాజాపత్యమఘౌఘనుత్ ।
సూర్యేశశక్తిశ్రీశాదిమంత్రజప్యమఘౌఘనుత్ ॥9॥

చాంద్రాయణము, పరాకము, ప్రాజాపత్యము, పాపములను తొలగించును. సూర్య, శివ, శక్తి, విష్ణు మంత్రముల జపము కూడా పాపములను తొలగించును.

గాయత్రీ ప్రణవస్తోత్రమంత్రజప్యమఘాంతకమ్ ।
కాద్యైరాబీజసంయుక్తైరాద్యైరాద్యైస్తదంతకైః ॥10॥

సూర్యేశశక్తిశ్రీశాదిమంత్రాః కోట్యాధికాః పృథక్ ।

గాయత్రీ, ప్రణవ, స్తోత్ర, మంత్రముల జపము కూడ పాపములనణచివేయును. 'క' కారముతో ఆరంభమైనవి, 'రా' బీజముతో కూడుకొన్నవి, 'ర' కార, 'అ' కారములతో ఆరంభమై అవే అక్షరములతో అంతమగు సూర్య, శివ, శక్తి, విష్ణుమంత్రములు ఒక్కొక్కటి కోట్లాది ఫలములను కలుగచేయును.

ఓం హ్రీమాద్యాశ్చతుర్థ్యంతా నమోంతాః సర్వకామదాః ॥11॥

'ఓం'కార 'హ్రీం' కారములతో ప్రారంభమై, 'నమః' శబ్దముతో అంత్యమగు చతుర్థ్యంతమంత్రములు సర్వకామప్రదాయకములు.

నృసింహద్వాదశాష్టార్ణమాలామంత్రాద్యఘౌఘనుత్ ।
ఆగ్నేయస్య పురాణస్య పఠనం శ్రవణాదికమ్ ॥12॥

నృసింహద్వాదశాక్షరీ, అష్టాక్షరీమాలామంత్రములజపము పాపసమూహమును తొలగించును. అగ్ని పురాణమును చదివినను, విన్నను సకలపాపములు తొలగిపోవును.

ద్వివిద్యారూపకో విష్ణురగ్నిరూపస్తు గీయతే ।
పరమాత్మా దేవముఖం సర్వవేదేషు గీయతే ॥13॥

విష్ణువు రెండు రూపములలో ఆరాధించబడుచున్నాడు. అందు మొదటిరూపము అగ్నిరూపము. అతడు పరమాత్ముడని, దేవతాముఖుడని సర్వవేదములచేత స్తుతించబడుచున్నాడు.

ప్రవృత్తౌ తు నివృత్తౌ తు ఇజ్యతే భుక్తిముక్తిదః ।
అగ్నిరూపస్య విష్ణోర్హి హవనం ధ్యానమర్చనమ్ ।
జప్యం స్తుతిశ్చ ప్రణతిః శరీరస్థాద్యఘౌఘనుత్ ॥14॥

అగ్నిరూపమునందున్న విష్ణువును హవనము చేత, ధ్యానము చేత, అర్చనము చేత, జపము చేత, స్తోత్రముల చేత నమస్కారముల చేత, పూజించిన శరీరమునందలి ఋగ్మతలు తొలగించి ప్రవృత్తిమార్గమున భౌతికసుఖమును, నివృత్తిమార్గమున ముక్తిని ప్రసాదించుచున్నాడు.

దశ స్వర్ణాని దానాని ధాన్యద్వాదశమేవ చ ॥15॥
తులాపురుషముఖ్యాని మహాదానాని షోడశ ।
అన్నదానాని ముఖ్యాని సర్వాణ్యఘహరాణి హి ॥16॥

పది విధములైన స్వర్ణదానములు, పండ్రెండు విధములైన ధాన్యదానములు, తులాపురుషదానమువంటి పదునారు విధములైన మహాదానములు, ముఖ్యమైన అన్నదానములు సర్వపాపములను తొలగించును.

తిథివారర్క్షసంక్రాంతియోగమన్వాదికాలకే ।
వ్రతాది సూర్యేశశక్తిశ్రీశాదేరఘఘాతనమ్ ॥17॥

తిథి, వార, నక్షత్ర, సంక్రమణ, యోగ, మన్వంతరాది కాలములందు సూర్య, శివ, శక్తి, విష్ణువులకు సంబంధించిన వ్రతములు పాపనాశకములు.

గంగా గయా ప్రయాగశ్చ కాశ్యయోధ్యా హ్యవంతికా ।
కురుక్షేత్రం పుష్కరం చ నైమిషం పురుషోత్తమః ॥18॥

శాలగ్రామప్రభాసాద్యం తీర్థం చాఘౌఘఘాతకమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిరితి ధ్యానమఘౌఘనుత్ ॥19॥

గంగ, గయ, ప్రయాగ, కాశి, అయోధ్య, అవంతికా, కురుక్షేత్ర, పుష్కర, నైమిశ, పురుషోత్తమ, సాలగ్రామ, ప్రభాసాది తీర్థములన్నియు సర్వపాపవినాశకములు. 'నేనే బ్రహ్మమును, నేనే పరంజ్యోతిని' అని చేయు ధ్యానము పాపములన్నిటినీ తొలగించును.

పురాణం బ్రహ్మ చాగ్నేయం బ్రహ్మో విష్ణుర్మహేశ్వరః ।
అవతారాః సర్వపూజాః ప్రతిష్ఠాప్రతిమాదికమ్ ॥20॥

జ్యోతిఃశాస్త్రపురాణాని స్మృతయస్తు తపో వ్రతమ్ ।
అర్థశాస్త్రం చ సర్గాద్యా ఆయుర్వేదో ధనుర్మతిః ॥21॥

శిక్షా ఛందో వ్యాకరణం నిరుక్తం చాభిధానకమ్ ।
కల్పో న్యాయశ్చ మీమాంసా హ్యన్యత్సర్వం హరిః ప్రభుః ॥22॥

బ్రహ్మపురాణము, ఆగ్నేయపురాణము, బ్రహ్మ - విష్ణు-మహేశ్వరుల వివిధ అవతారముల పూజ, దేవతా ప్రతిష్ఠలు, ప్రతిమలు, జ్యోతిశ్శాస్త్రము, పురాణాలు, స్మృతులు, వ్రతములు, తపస్సు, అర్థశాస్త్రము, సృష్టితత్త్వము ఆయుర్వేదము, ధనుర్వేదము, శిక్షా, ఛందస్సు, వ్యాకరణము, నిరుక్తము, కోశము, కల్పము, న్యాయము, మీమాంసా మొదలైన సమస్తవిద్యలు ప్రభువైన శ్రీహరి స్వరూపములే.


ఏకో ద్వయోర్యతో యస్మిన్యః సర్వమితి వేద యః ।
తం దృష్ట్వాఽన్యస్య పాపాని వినశ్యంతి హరిశ్చ సః ॥23॥

విద్యాష్టాదశరూపశ్చ సూక్ష్మః స్థూలోఽపరో హరిః ।
జ్యోతిః సదక్షరం బ్రహ్మ పరం విష్ణుశ్చ నిర్మలః ॥24॥

ఒకే విష్ణువు వ్యక్తావ్యక్తరూపములలో వున్నాడు. అతనివలననే ఈ జగము జనించి అతనియందే స్థిరమై యుండి, అతనిలోనే లయమగునని ఎవడు తెలుసుకొనుచున్నాడో, అటువంటి వానిని చూడగనే సమస్తపాపములు నశించుచున్నవి. విష్ణువు అష్టాదశవిద్యాస్వరూపుడు, సూక్ష్మ - స్థూల స్వరూపుడు, అపరుడు, జ్యోతిస్వరూపుడు, సత్స్వరూపుడు, అక్షరుడు, నిర్మలుడు అటువంటివాని స్మరణమాత్రముననే మానవుడు పరిశుద్ధుడవుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రాయశ్చిత్తకథనం నామ చతుఃసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥174॥

అగ్నిమహాపురాణంలో ప్రాయశ్చిత్తములు అనే నూట డెబ్బది నాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచసప్తత్యధికశతతమోఽధ్యాయః – నూట డెబ్బది అయిదవ అధ్యాయం

వ్రతపరిభాషావిధానమ్ – వ్రతపరిభాషా విధానం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

తిథివారర్క్షదివసమాసర్త్వబ్దార్కసంక్రమే ।
నృస్త్రీవ్రతాది వక్ష్యామి వసిష్ఠ శృణు తత్క్రమాత్ ॥1॥

ఓ వసిష్ఠ మహర్షీ! తిథి, వార, నక్షత్ర, దిన, మాస, ఋతు, సంవత్సర, సూర్యసంక్రమణాది సమయములందు పురుషులు, స్త్రీలు ఆచరించదగిన వ్రతములను క్రమముగ చెప్పెదను. ఆలకించుడు.

శాస్త్రోదితో హి నియమో వ్రతం తచ్చ తపో మతమ్ ।
నియమాస్తు విశేషాస్తు వ్రతస్యైవ దమాదయః ॥2॥

వ్రతం హి కర్తృసంతాపాత్తప ఇత్యభిధీయతే ।
ఇంద్రియగ్రామనియమాన్నియమశ్చాభిధీయతే ॥3॥

శాస్త్రములలో చెప్పబడిన నియమములే వ్రతములు. అదియే తపస్సు అనబడినది. దమము మొదలగు విశేషమైన నియమములే వ్రతమనబడినవి. కర్తను తపింపచేయు వ్రతమే తపస్సు. ఇంద్రియ సముదాయమును వశములో వుంచుకొనుటయే నియమము – అని చెప్పబడినది.

అనగ్నయస్తు యే విప్రాస్తేషాం శ్రేయోఽభిధీయతే ।
వ్రతోపవాసనియమైర్నానాదానైస్తథా ద్విజైః ॥4॥

తే స్యుర్దేవాదయః ప్రీతా భుక్తిముక్తిప్రదాయకః ।

ఈ వ్రతములు అగ్నిరహితులయిన విప్రులకు శ్రేయోదాయకములయిన సాధనములని చెప్పబడినవి. బ్రాహ్మణుని వ్రతోపవాస నియమములచేత, వివిధదానముల చేత దేవతలు సంతృప్తులై భుక్తి ముక్తులను ప్రసాదింతురు.

ఉపావృత్తస్య పాపేభ్యో యస్తు వాసో గుణైః సహ ॥5॥

ఉపవాసః స విజ్ఞేయః సర్వభోగవివర్జితః ।

పాపకర్మలనుండి మరలి, (సత్) గుణములతో నివసించుచు సమస్తభోగములను విడనాడుటయే ఉపవాసము.

కాంస్యం మాంసం మసూరం చ చణకం కోరదూషకమ్ ॥6॥

శాకం మధు పరాన్నం చ త్యజేదుపవసన్స్త్రియమ్ ।

ఉపవాసము చేయువాడు కంచుపాత్రలు, మాంసము, మసూరము (చిరుశనగలు), శనగలు, కొఱ్ఱలు, శాకము, మధువు, పరాన్నము, స్త్రీలు – వీటిని విడచిపెట్టాలి.

పుష్పాలంకారవస్త్రాణి ధూపగంధానులేపనమ్ ॥7॥

ఉపవాసే న శస్యతి దంతధావనమంజనమ్ ।
దంతకాష్ఠం పంచగవ్యం కృత్వా ప్రాతర్వ్రతం చరేత్ ॥8॥

ఉపవాససమయమున పుష్పములు, అలంకారవస్త్రములు, దూపగంధానులేపనములు, దంతకాష్టముతో దంతధావనము, అంజనము - ఇవి నిషిద్ధములు. ప్రాతఃకాలమున పంచగవ్యములు చేసి ఉపవాసవ్రతము ఆరంభించాలి.

అసకృజ్జలపానాచ్చ తాంబూలస్య చ భక్షణాత్ ।
ఉపవాసః ప్రదుష్యేత దివా స్వప్నాచ్చ మైథునాత్ ॥9॥

మాటిమాటికి నీరుత్రాగినా, తాంబూలచర్వణము చేసినా, పగలు నిదురించినా, మైథునమున పాల్గొన్నా ఉపవాసము భంగమగును.

క్షమా సత్యం దయా దానం శౌచమింద్రియనిగ్రహః ।

దేవపూజాఽగ్నిహరణం సంతోషోఽస్తేయమేవ చ ।
సర్వవ్రతేష్వయం ధర్మః సామాన్యో దశధా స్మృతః ॥10॥

పవిత్రాణి జపేచ్చైవ జుహుయాచ్చైవ శక్తితః ॥11॥

ఓర్పు, సత్యము, దయ, దానము, శౌచము, ఇంద్రియనిగ్రహము, దేవపూజ, అగ్నిహరణము, సంతోషము, అస్తేయము అను పదిధర్మములు అన్ని వ్రతములందును పాటించవలసిన సామాన్యధర్మములు. పవిత్రమైన మంత్రములను జపించుచు వుండవలెను. యథాశక్తి హెూమములు చేయాలి.

నిత్యస్నాయీ మితాహారో గురుదేవద్విజార్చకః ।
క్షారం క్షౌద్రం చ లవణం మధుమాంసాని వర్జయేత్ ॥12॥

నిత్యము స్నానముచేయుట, మితాహారమును భుజించుట, గురు - దేవ - బ్రాహ్మణులను పూజించుట, క్షారము, తేనె, లవణము, మధువు, మాంసభక్షణములను వర్జించుట చేయాలి.

తిలముద్గాదృతే శస్యం శస్యే గోధూమకోద్రవౌ ।
చీనకం దేవధాన్యం చ శమీధాన్యం తథైక్షవమ్ ॥13॥

శితధాన్యం తథా పణ్యం మూలం క్షారగణః స్మృతః ।
వ్రీహిషష్టికముద్గాశ్చ కలాయాః సతిలా యవాః ।
శ్యామాకాశ్చైవ నీవారా గోధూమాద్యా వ్రతే హితాః ॥14॥

తిలలు, పెసలు తప్ప మిగిలిన పప్పుదినుసులు, సస్యములలో గోధుమలు, కొఱ్ఱలు, చీనకము, దేవధాన్యము, శమీధాన్యము, చెఱుకునుండి తయారయిన పదార్థములు, శితధాన్యము, పణ్యము, మూలము - ఇవి క్షారగణమునకు

చెందినవిగాన త్యాజ్యములు. వ్రీహిషష్ఠి, మినుములు, కలాయములు, తిలలు, యవలు, శ్యామాకములు, గోధుమాదులు, వ్రతమునందుండు వారు గ్రహించదగినవి.

కూష్మాండాబువార్తాకాన్ పాలంకీ పూతికాం త్యజేత్ ॥15॥

గుమ్మడి, ఆనపకాయ, వంకాయ, పాలంకి, పూతికలను త్యజించాలి.

చరుభక్ష్యం సక్తుకణాః శాకం దధిఘృతం పయః ।
శ్యామాకశాలినీవారా య (యా) వకం మూలతండులమ్ ।
హవిష్యం వ్రతనక్తాదావాగ్నికార్యాదికే హితమ్ ॥16॥

మధు మాంసం విహాయాన్యద్వ్రతే వా హితమీరితమ్ ॥17॥

వ్రతములందు, నక్తాదులందు, అగ్నికార్యములందు, భిక్షాలబ్ధమగు చరువు, సక్తుకణములు, శాకము, పెరుగు, నెయ్యి, పాలు, శ్యామాక, శాలీ, నీవారములు, యవలు, మూలతండులములు, హవిష్యములు శ్రేయోదాయకమైనవి. మధు, మాంసములు తప్ప మిగిలినవన్నియు వ్రతాచరణమున హితములే.

త్ర్యహం ప్రాతస్త్ర్యహం సాయం త్ర్యహమద్యాదయాచితమ్ ।
త్ర్యహం పరం చ నాశ్నీయాత్ప్రాజాపత్యం చరన్ద్విజః ॥18॥

ప్రాజాపత్యవ్రతమునాచరించు ద్విజుడు, మూడుదినములు ప్రాతఃకాలమున, మూడుదినములు సాయంకాలమున అయాచితాహారమును భుజించాలి. దానికి తరువాత మూడుదినములు ఏమియూ తినకూడదు.

(ఏకైకం గ్రాసమశ్నీయా) త్ర్యహాణి త్రీణి పూర్వవత్ ।
త్ర్యహం చోపవసేదంత్యమతికృచ్ఛ్రం చరన్ద్విజః ॥19॥

అతికృచ్ఛ్రవ్రతమును పాటించు ద్విజుడు, పైన చెప్పినట్లు మొదటి మూడుదినములు ఒక్కొక్క గ్రాసమును తినవలెను. చివరి మూడుదినములు ఉపవాసం చేయాలి.

గోమూత్రం గోమయం క్షీరం దధి సర్పిః కుశోదకమ్ ।
ఏకరాత్రోపవాసశ్చ కృచ్ఛ్రం సాంతపనం స్మృతమ్ ॥20॥

గోమూత్రము, గోమయము, క్షీరము, పెరుగు, నెయ్యి, కుశోదకములను భుజించుచు ఒక రాత్రి ఉపవాసము చేయుట కృచ్ఛ్రసాంతపనవ్రతము.

పృథక్సాంతపనం ద్రవ్యైః షడహః సోపవాసకః ।
సప్తాహేన తు కృచ్ఛ్రోఽయం మహాసాంతపనోఽఘహా ॥21॥

సాంతపన వ్రతమునకై చెప్పిన ద్రవ్యములను ఒక్కొక్కదానిని ఒక్కొక్కరోజు చొప్పున భక్షించుచు ఆరు దినములు గడిపి ఏడవరోజున ఉపవాసము చేసిన అది మహాసాంతపనవ్రతము. ఇది పాపములను నశింపచేయును.

ద్వాదశాహోపవాసేన పరాకః సర్వపాపహా ।
మహాపరాకస్త్రిగుణస్త్వయమేవ ప్రకీర్తితః) ॥22॥

పంద్రెండురోజుల ఉపవాసము సర్వపాపపరిహారాత్మకమయిన పరాకవ్రతము అనబడును. దీనిని మూడురెట్లు చేసిన మహాపరాకవ్రతమగును.

పౌర్ణమాస్యాం పంచదశగ్రాస్యమావాస్యభోజనః ।
ఏకాపాయే తతో వృద్ధౌ చాంద్రాయణమథోఽ_న్యథా ॥23॥

పున్నమినాడు పదునైదు గ్రాసములు భుజించి, తరువాత ప్రతిదినము ఒక్కొక్కగ్రాసము తగ్గించుచు అమావాస్యనాడు ఉపవాసం చేయాలి. మరలా ప్రతిపత్తు నాడు ఒక గ్రాసము తినుటతో ప్రారంభించి ప్రతి దినము ఒక్కొక్కగ్రాసమును పెంచుతూ వెళ్ళాలి. ఇది చాంద్రాయణవ్రతము. ఈ వ్రతమును పైన చెప్పిన క్రమమునకు విరుద్ధముగా కూడా చేయవచ్చును.

కపిలాగోః పలం మూత్రమర్ధాంగుష్ఠం చ గోమయమ్ ।
క్షీరం సప్తఫలం దద్యాద్దధ్నశ్చైవ పలద్వయమ్ ॥24॥

ఘృతమేకపలం దద్యాత్ పలమేకం కుశోదకమ్ ।
గాయత్ర్యాఽ_గృహ్య గోమూత్రం గంధద్వారేతి గోమయమ్ ॥25॥

ఆప్యాయస్వేతి చ క్షీరం దధిక్రాణ్ణేతి వై దధి ।
తేజోఽ_సీతి తథా చాజ్యం దేవస్యేతి కుశోదకమ్ ॥26॥

బ్రహ్మకూర్చో భవత్యేవమాపోహిష్ఠేత్యృచం జపేత్ ।
అఘమర్షణసూక్తేన సంయోజ్య ప్రణవేన వా ॥27॥

ఒక పలము గోమూత్రము, అర్ధాంగుష్ఠప్రమాణమగు గోమయము, ఏడు పలముల పాలు, రెండు పలముల పెరుగు, ఒక పలము ఘృతము, ఒక పలము కుశోదకము – వీటితో గోమూత్రమును గాయత్రీమంత్రము చేతను, గోమయమును 'గంధ ద్వారా' ఇత్యాది మంత్రముచేతను, పాలను 'ఆప్యాయస్వ' ఇత్యాది మంత్రముచేతను, పెరుగును 'దధిక్రాణ్ణః' ఇత్యాది మంత్రముచేతను, ఆజ్యమును 'తేజోఽ_సి' ఇత్యాది మంత్రము చేతను, ఆజ్యమును, కుశోదకమును 'దేవస్య' ఇత్యాది మంత్రముచేతను, 'బ్రహ్మకూర్చమును 'అపో హిష్ఠా' అను మంత్రముతో గాని అఘమర్షణసూక్తముతోగాని ప్రణవముతో సంయోజనము చేసి జపించాలి.

పీత్వా సర్వాఘనిర్ముక్తో విష్ణులోకీ హ్యుపోషితః ।
ఉపవాసీ సాయంభోజీ యతిః షష్ఠాత్మకాలవాన్ ॥28॥

మాంసవర్జీ చాశ్వమేధీ సత్యవాదీ దివం వ్రజేత్ ।

ఈ ద్రవ్యమును సేవించి ఉపవాసము పాటించినవాడు సర్వపాపవిముక్తుడై విష్ణులోకము చేరును. పగలు ఉపవాసముండి సాయంకాలము భుజించువాడు, దినమునకున్న ఎనిమిది భాగములలో కేవలము ఆరవ

భాగమునందు మాత్రమే భుజించు సన్న్యాసి, మాంసభక్షణముము మానినవాడు, అశ్వమేధయాజి, సత్యము పలుకువాడు స్వర్గమునకు వెళ్ళుదురు.

అగ్న్యాధేయం ప్రతిష్ఠాం చ యజ్ఞదానవ్రతాని చ ॥29॥

దేవవ్రతవృషోత్సర్గచూడాకరణమేఖలాః ।
మాంగల్యమభిషేకం చ మలమాసే వివర్జయేత్ ॥30॥

అగ్న్యాధానము, ప్రతిష్ఠ, యజ్ఞము, దానము, వ్రతము, దేవవ్రతము, వృషోత్సర్గము, చూడాకరణము, మేఖలాబంధనము, వివాహము, అభిషేకము వంటి మంగళకార్యములు మలమాసమున చేయకూడదు. (మలమాసమనగా రెండు పున్నమలు వచ్చు నెల అనగా అధిక మాసము)

దర్శాద్దర్శస్తు చాంద్రః స్యాత్త్రింశాహశ్చైవ సావనః ।
మాసః సౌరస్తు సంక్రాంతేర్నాక్షత్రో భవివర్తనాత్ ॥31॥

అమావాస్య నుండి అమావాస్యకు నడుమనున్న ముప్పది దినములు చాంద్రమాసమును 'సావనమాసము' అనబడును. సంక్రాంతి నుండి సంక్రాంతికి మధ్యనున్న కాలమును సౌరమాసమనబడును. అన్ని నక్షత్రములు ఒక పర్యాయము సంచరించుటను నక్షత్రమాసమనబడును.

సౌరో మాసో వివాహాదౌ యజ్ఞాదౌ సావనః స్మృతః ।
ఆబ్దికే పితృకార్యే చ చాంద్రో మాసః ప్రశస్యతే ॥32॥

వివాహాదులకు సౌరమాసము, యజ్ఞాదులకు సావనమాసము, శ్రాద్ధాది పితృకార్యములకు చాంద్రమాసము ఉత్తమమైనవి.

ఆషాఢీమవధిం కృత్వా యః స్యాత్పక్షస్తు పంచమః ।
కుర్యాచ్ఛ్రాద్ధం తత్ర రవిః కన్యాం గచ్ఛతు వా న వా ॥33॥

ఆషాఢపూర్ణిమ తరువాత వచ్చు ఐదవపక్షమున పితరులకు తప్పక శ్రాద్ధము చేయాలి. అప్పటికి సూర్యుడు కన్యారాశి చేరినాడా లేదా అను విచారము అనావశ్యకము.

మాసి సంవత్సరే చైవ తిథిద్వైధం యదా భవేత్ ।
తత్రోత్తరోత్తమా జ్ఞేయా పూర్వా తు స్యాన్మలిమ్లుచా ॥34॥

మాసిక, వార్షికవ్రతములకు ఏదైన ఒక తిథి దినద్వయవ్యాప్తమైనచో రెండవ దినము నందలి తిథి శ్రేష్ఠమైనది. మొదటిది మలినము.

ఉపోషితవ్యం నక్షత్రం యేనాస్తం యాతి భాస్కరః ।
దివా పుణ్యాస్తు తిథయో రాత్రౌ నక్తవ్రతే శుభః ॥35॥

నక్షత్రవ్రతమున సూర్యుడు ఏ నక్షత్రమున అస్తమించుచున్నాడో ఆ నక్షత్రమునందే ఉపవాసం చేయాలి. దివసవ్రతములకు దినవ్యాపితిథులు, నక్తవ్రతములకు రాత్రివ్యాపి తిథులు పుణ్యప్రదములు, శుభకరములు.

యుగ్మాగ్నికృతభూతాని షణ్మున్యోర్వసురంధ్రయోః ।
రుద్రేణ ద్వాదశీ యుక్తా చతుర్దశ్యాఽథ పూర్ణిమా ॥36॥

ప్రతిపద్య త్వమావాస్యా తిథ్యోర్యుగ్మం మహాఫలమ్ ।
ఏతద్వ్యస్తం మహాఘోరం హంతి పుణ్యం పురాకృతమ్ ॥37॥

ద్వితీయతో తృతీయ, చతుర్దశితో పూర్ణిమ, అమావాస్యతో ప్రతిపత్తు కలియుట మంచిది. ఇది గొప్ప ఫలముల నిచ్చును. దీనికి విరుద్ధముగ ప్రతిపత్తుతో ద్వితీయవంటి కలయికలు ఏర్పడినకాలము అత్యంత భయానకము. అంతేకాదు ఆ కలయిక పూర్వముచేసిన పుణ్యఫలములను నాశనము చేయును.

నరేంద్రమంత్రివ్రతినాం వివాహోపద్రవాదిషు ।
సద్యః శౌచం సమాఖ్యాతం కాంతారాపది సంసది ॥38॥

రాజు, మంత్రి, వ్రతమధ్యమునందున్నవాడు - వీరికి వివాహములు, ఉపద్రవములు, దుర్గమస్థానములు సంకటసమయములు, యుద్ధములు - వీటికి తత్కాలశుద్ధి చెప్పబడినది.

ఆరబ్ధదీర్ఘతపసాం న రాజా వ్రతహా స్త్రియాః ।
గర్భిణీ సూతికా నక్తం కుమారీ చ రజస్వలా ।
యదాఽశుద్ధా తదాఽన్యేన కారయేత క్రియాః సదా ॥39॥

దీర్ఘకాలికమైన వ్రతములనారంభించిన స్త్రీ మధ్యలో రజస్వల అయినను వ్రతభంగము కాదు. గర్భవతి, ప్రసవగృహమునందున్న స్త్రీ, రజస్వలయైన కన్య, అశుద్ధులై వ్రతముచేయుటకు అనర్హులయినపుడు ఆ శుభకార్యమును ఇతరులతో చేయించాలి.

క్రోధాత్ప్రమాదాల్లోభాద్వా వ్రతభంగో భవేద్యది ॥40॥
దినత్రయం న భుంజీత ముండనం శిరసోఽథవా ।

కోపముచేత గాని, పొరపాటువలన గాని, లోభముచేత గాని, వ్రతభంగమయిన ఎడల మూడు దినములు ఉపవాసము చేయవలెను లేదా శిరోముండనము చేయించుకోవాలి.

అసామర్థ్యే వ్రతకృతౌ పత్నీం వా కారయేత్సుతమ్ ॥41॥

సూతకే మృతకే కార్యం ప్రారబ్ధం పూజనోజ్ఝితమ్ ।

స్వయముగ వ్రతము నాచరించుటకు సామర్థ్యము లేనిచో భార్యచేత గాని, పుత్రునిచేత గాని వ్రతము చేయించాలి. ప్రారంభించిన వ్రతమును జననాశౌచ, మరణాశౌచములందు కూడా కొనసాగించాలి. పూజాకార్యము మాత్రము చేయకూడదు.

వ్రతస్థం మూర్ఛితం దుగ్ధపానాద్యైరుద్ధరేద్గురుః ॥42॥

వ్రతమునవలంబించినవాడు ఉపవాసముచేయుటవలన మూర్ఛితుడైనచో గురువు అతనికి పాలు త్రాగించుటచేత గాని, లేదా మరేదైనా ఉపాయముచేతగాని, అతనిని స్పృహలోనికి వచ్చునట్లు చేయాలి.

అష్టౌ తాన్యవ్రతఘ్నాని ఆపో మూలం ఫలం పయః ।
హవిర్బ్రాహ్మణకామ్యా చ గురోర్వచనమౌషధమ్ ॥43॥

నీరు, ఫలము, మూలము, పాలు, హవిష్యము (నెయ్యి), బ్రాహ్మణేచ్ఛాపూర్తి, గురువచనము, ఔషధము – ఈ ఎనిమిది వ్రతభంగకరములు కావు.

కీర్తిసంతతివిద్యాది సౌభాగ్యారోగ్యవృద్ధయే ।
నైర్మల్యభుక్తిముక్త్యర్థం కుర్వే వ్రతపతే వ్రతమ్ ॥44॥

ఇదం వ్రతం మయా శ్రేష్ఠం గృహీతం పురతస్తవ ।
నిర్విఘ్నం సిద్ధిమాయాతు త్వత్ప్రసాదాజ్జగత్పతే ॥45॥

గృహీతేఽస్మిన్ వ్రతవరే యద్యపూర్ణే మ్రియే హ్యహమ్ ।
తత్సర్వం పూర్ణమేవాస్తు ప్రసన్నే త్వయి సత్పతౌ ॥46॥

వ్రతము చేయువాడు వ్రతాధిష్ఠానదైవమును గురించి – ఓ వ్రతపతే! కీర్తి, సంతాన, విద్యాదుల కొరకు, సౌభాగ్య, ఆరోగ్య అభివృద్ధి, నిర్మలతా, భుక్తి, ముక్తుల కొరకు నేను ఈ వ్రతమును చేయుచున్నాను. నీ ఎదుటనే ఈ శ్రేష్ఠమైన వ్రతమును గ్రహించినాను. హే జగత్పతీ! నీ అనుగ్రహముచే ఈ వ్రతము నిర్విఘ్నముగ కొనసాగుగాక! ఓ వ్రతపాలకా! ఆరంభించిన ఈ వ్రతము పూర్తికాకుండా నేను మరణించినచో, నీ అనుగ్రహముతో ఇది పరిపూర్ణమగుగాక!

వ్రతమూర్తిం జగద్భూతిం మండలే సర్వసిద్ధయే ।
ఆవాహయే నమస్తుభ్యం సన్నిధౌ భవ కేశవ ॥47॥

ఓ కేశవా! వ్రతస్వరూపుడవు, జగత్కారణభూతుడవు అగు నిన్ను సర్వసిద్ధికై మండలముపై ఆవాహనము చేయుచున్నాను. నీకు నమస్కారము. సన్నిహితుడవు కమ్ము.

మనసా కల్పితైర్భక్త్యా పంచగవ్యజలైః శుభైః ।
పంచామృతైః స్నాపయామి త్వమేవ భవ పాపహా ॥48॥

భక్తితో మానసికములగు పంచగవ్యములతోను, శుభకరములైన జలములతోను, పంచామృతములతోను అభిషేకము చేయుచున్నాను. నీవు నా పాపములను తొలగించుము.

గంధపుష్పోదకైర్యుక్తమర్ఘ్యమర్ఘ్యపతే శుభమ్ ।
గృహాణ పాద్యమాచామమర్ఘార్హం కురు మాం సదా ॥49॥

ఓ అర్ఘ్యపతీ! గంధ, పుష్పోదకముతో కల్పించిన మంగళకరమైన అర్ఘ్యమును, పాద్యమును స్వీకరించి నన్ను సర్వదా అర్ఘ్యార్హునిగా చేయుము.

వస్త్రం వస్త్రపతే పుణ్యం గృహాణ కురు మాం సదా ।
భూషణాద్యైః సువస్త్రాద్యైశ్ఛాదితం వ్రతసత్పతే ॥50॥

ఓ వస్త్రపతీ! పుణ్యమైన వస్త్రములను గ్రహింపుము. ఓ వ్రతసత్పతీ! నిన్ను సువస్త్రభూషణాదులతో అలంకరణ చేయనిమ్ము.

సుగంధిగంధం విమలం గంధమూర్తే గృహాణ వై ।
పాపగంధవిహీనం మాం కురు త్వం హి సుగంధికమ్ ॥51॥

ఓ గంధమూర్తీ! విమలము సువాసితము అయిన సుగంధమును స్వీకరించుము. నన్ను పాపగంధరహితుని చేసి సుగంధయుక్తునిగా చేయుము.

పుష్పం గృహాణ పుష్పాదిపూర్ణం మాం కురు సర్వదా ।
పుష్పగంధం సువిమలమాయురారోగ్యవృద్ధయే ॥52॥

పుష్పములను స్వీకరించుము. నన్ను పుష్పపూర్ణునిగాను, పుష్పగంధసువాసితునిగాను చేయుము. ఆయురారోగ్య సంవృద్ధికై నన్ను అనుగ్రహించుము.

దశాంగం గుగ్గులుఘృతయుక్తం ధూపం గృహాణ వై ।
స(సు)ధూపధూపితం మాం త్వం కురు ధూపిత సత్పతే ॥53॥

దశాంగుల, గుగ్గుల, ఘృతయుక్తమగు ధూపమును ఆఘ్రాణించుము. ధూపితుడవైన సత్పతీ! నన్ను ధూపధూపితునిగా చేయుము.

దీపమూర్ధ్వశిఖం దీప్తం గృహాణాఖిలభాసకమ్ ।
దీపమూర్తే ప్రకాశాఢ్యం సర్వదోర్ధ్వగతిం కురు ॥54॥

ఓ దీపమూర్తీ! ఊర్ధ్వశిఖగలది, సమస్తమును ప్రకాశింపచేయునది అయిన జ్వలించుచున్న దీపమును గ్రహించుము. నన్ను సర్వదా ప్రకాశించువానినిగాను, ఊర్ధ్వలోకగామిగాను అనుగ్రహించుము.

అన్నాదికం చ నైవేద్యం గృహాణాన్నాదిసత్పతే ।
అన్నాదిపూర్ణం కురు మామన్నదం సర్వదాయకమ్ ॥55॥

అన్నాదులకు ప్రభువైనవాడా! అన్నాదికమగు నైవేద్యమును స్వీకరించుము. నన్ను అన్నాదులతో పూర్ణునిగాను, అన్నదానం చేయువానినిగాను, సర్వదాతగాను అనుగ్రహించుము.

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మయా ప్రభో ।
యత్పూజితం వ్రతపతే పరిపూర్ణం తదస్తు మే ॥56॥

ఓ ప్రభూ! ఓ వ్రతపతీ! నేను చేసిన పూజ మంత్రహీనముగా, క్రియాహీనముగా, భక్తిహీనముగా గాని అయియున్నచో దానిని మన్నించి నే చేబట్టిన వ్రతమును పరిపూర్ణమగునట్లుచేసి అనుగ్రహించుము.

ధర్మం దేహి ధనం దేహి సౌభాగ్యం గుణసంతతిమ్ ।
కీర్తిం విద్యాం దేహి చాయుః స్వర్గం మోక్షం చ దేహి మే ॥57॥

నాకు ధర్మమును, ధనమును, సౌభాగ్యమును, గుణసముదాయమును, కీర్తిని, విద్యను, ఆయుర్దాయమును, స్వర్గమును, మోక్షమును ప్రసాదించుము.

ఇమాం పూజాం వ్రతపతే గృహీత్వా వ్రజ సాంప్రతమ్ ।
పురనరాగమనాయైవ వరదానాయ వై ప్రభో ॥58॥

ఓ వ్రతపతీ! నాచే చేయబడిన ఈ పూజను ఇపుడు స్వీకరించి, పునరాగమనమునకు, వరముల నిచ్చుటకు ఇపుడు నిర్గమించుము.

స్నాత్వా వ్రతవతా సర్వవ్రతేషు వ్రతమూర్తయః ।
పూజ్యాః సువర్ణజాస్తా వై శక్త్యా వై భూమిశాయినా ॥59॥

అన్ని వ్రతములందును వ్రతమునుఆచరించు వ్రతధారి స్నానము చేయుచు, భూమిపై శయనించుచు, సువర్ణమయములగు దేవతామూర్తులను యథాశక్తి పూజించాలి.

జపో హోమశ్చ సామాన్యవ్రతాంతే దానమేవ చ ।
చతుర్వింశా ద్వాదశ వా పంచ వా త్రయ ఏకకః ॥60॥

విప్రాః ప్రపూజ్యా గురవో భోజ్యాః శక్త్యా తు దక్షిణా ।
దేయా గావః సువర్ణాద్యాః పాదుకోపానహౌ పృథక్ ॥61॥

జలపాత్రం చాన్నపాత్రమృత్తికాఛత్రమాసనమ్ ।
శయ్యావస్త్రయుగం కుంభాః పరిభాషేయమీరితా ॥62॥

వ్రతాంతమునందు జపము, హోమము, దానము అనునవి సాధారణకర్తవ్యములు. ఇరువది నలుగురు, లేదా పంద్రెండు మంది లేదా అయిదు లేదా ముగ్గురు లేదా ఒక్క బ్రాహ్మణుని గాని భుజింపచేయాలి. యథా శక్తి దక్షిణలుగా ఒక్కొక్కరికి వేరు వేరుగా గోవులను సువర్ణాదులను, పాదుకలను, జలపాత్రలను, అన్నపాత్రను, మృత్తికను, ఛత్రమును, ఆసనమును, శయ్యను, వస్త్రయుగ్మమును కుంభములను దానం చేయాలి. ఇట్లు వ్రతపరిభాష చెప్పబడినది.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వ్రతపరిభాషావర్ణనం నామ పంచసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥175॥

అగ్నిమహాపురాణంలో వ్రతపరిభాషావిధానం అనే నూట డెబ్బది అయిదవ అధ్యాయం సమాప్తం

షట్సప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట డెబ్బది ఆరవ అధ్యాయం

ప్రతిపద్వ్రతాని - ప్రతిపత్తు లేదా పాడ్యమివ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వక్ష్యే ప్రతిపదాదీని వ్రతాన్యఖిలదాని తే ।
కార్తికాశ్వయుజే చైత్రే ప్రతిపద్బ్రహ్మణస్తిథిః ॥1॥

సమస్త సంపదలను అనుగ్రహించు ప్రతిపత్తు లేదా పాడ్యమినాడు చేయవలసిన వ్రతములను నీకు చెప్పెదను. కార్తిక, ఆశ్వయుజ, చైత్రమాసములలో వచ్చు ప్రతిపత్తు బ్రహ్మకు ప్రీతికరమైన తిథి.

పంచదశ్యాం నిరాహారః ప్రతిపద్యర్చయేదజమ్ ।
ఓం తత్సద్బ్రహ్మణే నమో గాయత్ర్యా వాఽబ్దమేకకమ్ ॥2॥
అక్షమాలాం స్రువం దక్షే వామే స్రుచ (చం) కమండలుమ్ ।
లంబకూర్చం చ జటిలం హైమం బ్రహ్మాణమర్చయేత్ ॥3॥

పున్నమినాడు ఉపవాసము చేసి పాడ్యమినాడు ఓం తత్సద్బ్రహ్మణే నమః' అను మంత్రముతో బ్రహ్మను పూజించాలి. లేదా గాయత్రీమంత్రముతో ఒక సంవత్సరము పాటు - కుడి చేతులలో అక్షమాలను, స్రువమును, ఎడమ చేతులలో స్రుక్కును, కమండలమును ధరించి, పొడవైన గడ్డముతో, జటధారి అయిన సువర్ణవర్ణమున ప్రకాశించు బ్రహ్మదేవుని పూజించాలి.

శక్త్యా క్షీరం ప్రదద్యాత్తు బ్రహ్మా మే ప్రీయతామితి ।
నిర్మలో భోగభుక్స్వర్గే భూమౌ విప్రో ధనీ భవేత్ ॥4॥

'బ్రహ్మదేవుడు నన్ను అనుగ్రహించు గాక!' అని పలుకుచు శక్త్యనుసారముగ క్షీరమును సమర్పించాలి. ఈవిధంగా చేసిన విప్రుడు, పాపవిముక్తుడై భూమియందు ధనవంతుడై స్వర్గమునందు సుఖము ననుభవించును.

ధన్యం వ్రతం ప్రవక్ష్యామి అధన్యో ధన్యతాం వ్రజేత్ ।
మార్గశీర్షే ప్రతిపది నక్తం హుత్వాఽప్యుపోషితః ॥5॥
అగ్నయే నమ ఇత్యగ్నిం ప్రార్చ్యాబ్దం సర్వభాగ్భవేత్ ।
ప్రతిపద్యేకభక్తాశీ సమాప్తే కపిలాప్రదః ॥6॥
వైశ్వానరపదం యాతి శిఖివ్రతమిదం స్మృతమ్ ॥7॥

ఇపుడు ధన్యవ్రతమును చెబుతాను. దీనిని చేయుటచే అధన్యుడు ధన్యుడవుతాడు. మార్గశీర్షమాస ప్రతిపత్తునాడు రాత్రి హెూమం చేసి, ఉపవాసం చేసి, 'అగ్నయే నమః' అను మంత్రమును పఠించుచు ఒక సంవత్సరకాలము అగ్నిపూజచేసినవాడు సర్వకామములను పొందుతాడు. ప్రతిపత్తునాడు ఒక్క పర్యాయమే భుజించుచు వ్రతాంతమున కపిలగోవును దానము చేసినవాడు వైశ్వానరుని స్థానమును చేరును. ఇదియే శిఖివ్రతము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ప్రతిపద్వ్రతవర్ణనం నామ షట్సప్తత్యధికశతతమోఽధ్యాయః ॥176॥

అగ్నిమహాపురాణంలో ప్రతిపత్తు లేదా పాడ్యమి వ్రతములు అనే నూట డెబ్బది ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తసప్తత్యధికశతతమోఽధ్యాయః – నూట డెబ్బది యేడవ అధ్యాయం

ద్వితీయావ్రతాని – ద్వితీయ(విదియ)నాటి వ్రతములు

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

ద్వితీయావ్రతకం వక్ష్యే భుక్తిముక్త్యాదిదాయకమ్ ।
పుష్పాహారో ద్వితీయాయామశ్వినౌ పూజయేత్సురౌ ॥1॥
అబ్దం స్వరూపసౌభాగ్యం స్వర్గభాగ్జాయతే వ్రతీ ।

భుక్తి ముక్తులను కలుగజేయు విదియనాడు చేయవలసిన వ్రతములను చెబుతాను. ప్రతిమాసములోను విదియ తిథినాడు అశ్వినీదేవతలను పూజించాలి. వ్రతమును చేయువాడు ఒక్క సంవత్సరము పాటు పుష్పములను ఆహారముగా చేసుకొని వ్రతమును చేయుటవలన జీవించి వుండగా సౌందర్యమును, సౌభాగ్యమును, (మరణించిన తరువాత) స్వర్గమును పొందును.

కార్తికే శుక్లపక్షస్య ద్వితీయాయాం యమం యజేత్ ॥2॥

అబ్దముపోషితః స్వర్గం గచ్ఛేన్న నరకం వ్రతీ ।

కార్తీకమాసం శుక్లపక్షం విదియనాడు యముని పూజించాలి. ఒక సంవత్సరము పాటు ప్రతిమాసము శుక్ల ద్వితీయనాడు ఉపవాసపూర్వకముగ వ్రతమునాచరించు వ్రతధారి స్వర్గమునకు వెళ్ళును. నరకమునకువెళ్ళడు.

అశూన్యశయనం వక్ష్యే అవైధవ్యాదిదాయకమ్ ॥3॥

కృష్ణపక్షే ద్వితీయాయాం శ్రావణస్య చరేదిదమ్ ।
శ్రీవత్సధారిన్ శ్రీకాంత శ్రీధామన్ శ్రీపతేఽవ్యయ ॥4॥

గార్హస్థ్యం మా ప్రణాశం మే యాతు ధర్మార్థకామదమ్ ।
అగ్నయో మా ప్రణశ్యంతు మా ప్రణశ్యంతు దేవతాః ॥5॥

ఇపుడు స్త్రీలకు అవైధవ్యము మొదలయినవాటిని ప్రసాదించు అశూన్యశయన వ్రతమును తెలియ చేస్తున్నాను. దీనిని శ్రావణ కృష్ణపక్ష ద్వితీయనాడు అనుష్ఠించాలి. "వక్షఃస్థలమునందు శ్రీవత్సమును ధరించిన ఓ శ్రీకాంతుడా! నీవు లక్ష్మీనిలయుడవు, లక్ష్మీపతివి, అవ్యయుడవు! ధర్మార్థకామములనిచ్చు నా గార్హస్థ్యాశ్రమము నీ కృపచే స్థిరముగా నుండుగాక! నా గృహమునందలి అగ్ని ఎన్నటికిని చల్లారకుండుగాక! గృహదేవత ఎన్నడును అదృశ్యురాలు కాకుండుగాక!

పితరో మా ప్రణశ్యంతు మత్తో దాంపత్యభేదతః ।
లక్ష్మ్యా విముచ్యతే దేవో న కదాచిద్యథా భవాన్ ।
తథా కలత్రసంబంధో దేవ మా మే విభిద్యతామ్ ॥6॥

లక్ష్మ్యా న శూన్యం వరద యథా తే శయనం విభో ॥7॥

శయ్యా మమాప్యశూన్యాఽస్తు తథైవ మధుసూదన ।
లక్ష్మీం విష్ణుం యజేదబ్దం దద్యాచ్ఛయ్యాం ఫలాని చ ॥8॥

నా పితరులకు నాశము కలుగకుండుగాక! నా దాంపత్యము విహతము కాకుండుగాక! నీకెట్లు ఎన్నడును లక్ష్మీవియోగము కలుగదో అట్లే నాకును పత్నీవియోగమెన్నడును కలుగకుండుగాక! వరదాతవైన ఓ ప్రభూ! నీ శయనము ఎట్లు లక్ష్మీవిహీనము కాదో, అదేవిధంగా నా శయ్య కూడా పత్నీవిహీనము కాకుండు గాక!" అని శ్రీమహావిష్ణువును ప్రార్థించి వ్రతము నారంభించాలి. ఒక సంవత్సరకాలము ప్రతిమాసముయొక్క ద్వితీయ తిథినాడు లక్ష్మీనారాయణులను పూజించవలెను. వ్రతాంతమున శయ్యాదానము, ఫలదానం చేయాలి.

ప్రతిమాసం చ సోమాయ దద్యాదర్ఘ్యం సమంత్రకమ్ ।
గగనాంగణ సందీప దుగ్ధాబ్ధిమథనోద్భవ ॥9॥

భాభాసితదిగాభోగ రమానుజ నమోస్తు తే ।
ఓం శ్రీం శ్రీధరాయ నమః సోమాత్మానం హరిం యజేత్ ॥10॥

ప్రతిమాసము నందలి ద్వితీయతిథినాడు చంద్రునకు మంత్రోచ్చారణపూర్వకముగ అర్ఘ్యప్రదానము చేయుచు – 'ఓ చంద్రా! ఆకాశమండలమును ప్రకాశింపచేయువాడా! క్షీరసాగరమథనమున జన్మించినవాడా! సమస్తదిక్కులను నీ ప్రకాశముచే ప్రకాశింపచేయువాడా! లక్ష్మీభ్రాతా! నీకు నమస్కారము' అని స్తుతించాలి. 'ఓం శ్రీం శ్రీధరాయ నమః' అను మంత్రముతో సోమరూపుడగు శ్రీహరిని పూజించాలి.

ఘం టం హం సం శ్రియై నమో దశరూపమహాత్మనే ।
ఘృతేన హోమో నక్తం చ శయ్యాం దద్యాద్ద్విజాతయే ॥11॥

'ఘం, టం, హం, సం, శ్రియై నమః' అను మంత్రముతో లక్ష్మీదేవిని 'దశరూపమహాత్మనే నమః' అని శ్రీమహావిష్ణువును పూజించవలెను. రాత్రి ఆజ్యహోమము చేసి, బ్రాహ్మణునకు శయ్యాదానం చేయాలి.

దీపాన్నభాజనైర్యుక్తం ఛత్రోపానహమాసనమ్ ।
సోదకుంభం చ ప్రతిమాం విప్రాయాథ చ పాత్రకమ్ ॥12॥

దానితో పాటు, దీపము, అన్నపాత్ర, ఛత్రము, పాదుకలు, ఆసనము, జలపూర్ణకలశము, శ్రీహరి ప్రతిమ, పాత్ర కూడా బ్రాహ్మణునకు దానమీయాలి. ఈ వ్రతమునాచరించినవాడు జీవించివుండగా భుక్తిని, మరణము తరువాత ముక్తిని పొందును.

కాంతివ్రతం ప్రవక్ష్యామి కార్తికస్య సితే చరేత్ ।
నక్తభోజీ ద్వితీయాయాం పూజయేద్బలకేశవౌ ॥13॥

వర్షం ప్రాప్నోతి వై కాంతిమాయురారోగ్యకాదికమ్ ॥14॥

ఇపుడు కాంతివ్రతమును చెప్పెదను. దీనిని కార్తిక శుక్ల విదియనాడు ఆరంభించవలెను. పగలు ఉపవాసము వుండి, రాత్రి భోజనము చేసి శ్రీకృష్ణబలరాములను పూజించవలెను. ఇట్లు ఒక సంవత్సరము పాటు వ్రతమునాచరించినవాడు తేజస్సును, ఆయువును, ఆరోగ్యమును పొందును.

అథ విష్ణువ్రతం వక్ష్యే మనోవాంఛితదాయకమ్ ।
పౌషశుక్లద్వితీయాది కృత్వా దినచతుష్టయమ్ ॥15॥

మనోవాంఛలను సిద్ధింపచేయు విష్ణువ్రతమును చెప్పెదను వినుము. పుష్య శుక్ల ద్వితీయనాడు వ్రతమును ఆరంభించి నాలుగు రోజులు చేయవలెను.

(పూర్వం సిద్ధార్థకైః స్నానం తతః కృష్ణతిలైః స్మృతమ్ ।
వచయా చ తృతీయేఽహ్ని సర్వౌషధ్యా చతుర్థకే ॥16॥

మొదటిదినమున ఆవాలు కలిపిన జలముతో స్నానం చేయాలి. రెండవదినమున నూవులు కలిపిన జలముతోను, తరువాతదినమున వచ అను ఓషధి కలిపిన నీటితోను, నాలుగవదినమున సర్వౌషధులు కలిపిన జలముతోను స్నానం చేయాలి.

సురామాంసీ వచా కుష్ఠం శైలేయం రజనీద్వయమ్ ।
శటీ చంపకముస్తం చ సర్వౌషధిగణః స్మృతః ॥17॥

సురామాంసి, వచ, కుష్ఠము, శైలేయము, రెండు రకముల పసుపు, శటి, చంపకము, ముస్తము అను ఓషధుల సముదాయమునకు సర్వౌషధులని పేరు.

నామ్నా కృష్ణాచ్యుతానంత హృషీకేశేతి పూజయేత్ ।
పాదేనాభ్యాం చక్షుషి చ క్రమాచ్ఛిరసి పుష్పకైః ॥18॥

మొదటిదినమున 'శ్రీకృష్ణాయ నమః', రెండవదినమున, 'అచ్యుతాయ నమః', మూడవదినమున 'అనంతాయ నమః', నాలుగవదినమున 'హృషీకేశాయ నమః' అను నామమంత్రములతో వరుసగా భగవంతుని చరణ, నాభి, నేత్ర, శిరములందు పుష్పములు సమర్పించుచు పూజచేయాలి.

శశిచంద్రశశాంకేందుసంజ్ఞాభిశ్చార్ఘ్య ఇందవే ।
నక్తం భుంజీత చ నరో యావత్తిష్ఠతి చంద్రమాః ॥19॥

ప్రతిదినము ప్రదోషసమయమున చంద్రునకు 'శశినే నమః, చంద్రాయ నమః, శశాంకాయ నమః, ఇందవే నమః' అను మంత్రములతో అర్ఘ్యప్రదానం చేయాలి. రాత్రి చంద్రుడు కనబడునంతకాలము లోపల భోజనం చేయాలి.

షణ్మాసం పారణం చాబ్దం ప్రాప్నుయాత్సకలం వ్రతీ ।
ఏతద్వ్రతం నృపైః స్త్రీభిః కృతం పూర్వం సురాదిభిః ॥20॥

ఈవిధంగ ఆరు మాసములుగాని, ఒక సంవత్సరముగాని ఈ వ్రతమాచరించినవాడు సమస్త వాంఛితములను పొందును. ఈ వ్రతమును పూర్వకాలమున రాజులు, స్త్రీలు, దేవతలు కూడా ఆచరించారు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ద్వితీయావ్రతకథనం నామ సప్తసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥177॥

అగ్నిమహాపురాణంలో ద్వితీయ (విదియ)నాటి వ్రతములు అనే నూట డెబ్బది ఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టసప్తత్యధికశతతమోఽధ్యాయః – నూట డెబ్బది యెనిమిదవ అధ్యాయం

తృతీయావ్రతాని – తృతీయా(తదియ) వ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

తృతీయావ్రతాన్యాఖ్యాస్యే భుక్తిముక్తిప్రదాని తే ।
లలితాయాం తృతీయాయాం మూలగౌరీవ్రతం శృణు ॥1॥

ఇపుడు తృతీయా(తదియ)తిథినాడు చేయదగిన మరియు భుక్తి ముక్తి ప్రదాలయిన వ్రతాలను చెబుతాను వాటిలో లలితాతృతీయనాడు చేయు మూలగౌరీవ్రతాన్ని గురించి వినుము.

తృతీయాయాం చైత్రశుక్లే ఊఢా గౌరీ హరేణ హి ।
తిలస్నాతోఽర్చయేచ్ఛంభుం గౌర్యా హేమఫలాదిభిః ॥2॥

శివుడు పార్వతీదేవిని చైత్ర శుక్ల తృతీయనాడు వివాహమాడాడు. అందువలన ఆ దినమున తిల మిశ్ర జలముతో స్నానము చేసి పార్వతీసమేతుడగు పరమేశ్వరుని బంగారముతోను, ఫలములు మొదలయిన వాటితోను పూజించాలి.

నమోఽస్తు పాటలాయైవ పాదౌ దేవ్యాః శివస్య చ ।
శివాయేతి చ సంకీర్త్య జయాయై గుల్ఫయోర్యజేత్ ॥3॥

'నమోఽస్తు పాటలాయై' అను మంత్రముతో శివపార్వతుల పాదములను, 'శివాయ నమః' 'జయాయై నమః' అను మంత్రములతో వారి గుల్ఫములను పూజించాలి.

త్రిపురఘ్నాయ రుద్రాయ భవాన్యై జంఘయోర్ద్వయోః ।
శివం రుద్రాయేశ్వరాయ విజయాయై చ జానునీ ॥4॥

'త్రిపురఘ్నాయ నమః' 'రుద్రాయనమః' 'భవాన్యై నమః' అనుచు వారి జంఘల(పిక్కల)ను, 'రుద్రాయేశ్వరాయ నమః', 'విజయాయై నమః' అని శివపార్వతుల జానువుల(మోకాళ్ళ)ను పూజించాలి.

ఈశాయేతి కటిం దేవ్యాః శంకరాయేతి శంకరమ్ ।
కుక్షిద్వయం చ కోటవ్యై శూలినం శూలపాణయే ॥5॥

'ఈశాయై నమః', 'శంకరాయ నమః', అని కటి(నడుము)భాగములను, 'కోటవ్యై నమః', 'శూలపాణయే నమః' శివపార్వతుల కుక్షిభాగమును పూజించాలి.

మంగలాయై నమస్తుభ్యముదరం చాభిపూజయేత్ ।
సర్వాత్మనే నమో రుద్రమైశాన్యై చ కుచద్వయమ్ ॥6॥

'మంగళాయై నమః', 'తుభ్యం నమః' అనుచు ఉదరభాగమును, 'సర్వాత్మనే నమః', ఈశాన్యై నమః' అనుచు శివపార్వతుల కుచ(పైయెద)ప్రాంతములను పూజించాలి.

శివం దేవాత్మనే తద్వద్హ్రాదిన్యై కంఠమర్చయేత్ ।
మహాదేవాయ చ శివమనంతాయై కరద్వయమ్ ॥7॥

'దేవాత్మనే నమః', 'హ్రాదిన్యై నమః' అనుచు కంఠప్రదేశములను, 'మహాదేవాయ నమః' 'అనంతాయై నమః' అనుచు హస్తములను పూజించాలి.

త్రిలోచనాయేతి హరం బాహుం కాలానలప్రియే ।
సౌభాగ్యాయై మహేశాయ భూషణాని ప్రపూజయేత్ ॥8॥

'త్రిలోచనాయ నమః', 'కాలానలప్రియాయై నమః' అనుచు భుజములను, 'మహేశాయ నమః', 'సౌభాగ్యాయై నమః' అనుచు వారి అలంకారభూషణములను పూజించాలి.

అశోకమధువాసిన్యై ఈశ్వరాయేతి చోష్ఠకౌ ।
చతుర్ముఖప్రియా చాస్యం హరాయ స్థాణవే నమః ॥9॥

'అశోకమధువాసిన్యై నమః', 'ఈశ్వరాయ నమః' అనుచు శివపార్వతుల ఓష్ఠము(పెదవు)లను, 'చతుర్ముఖ ప్రియాయ నమః', 'హరాయ స్థాణవే నమః' అని ముఖములను పూజించాలి.

నమోఽర్ధనారీశహరమమితాంగ్యై చ నాసికామ్ ।
నమ ఉగ్రాయ లోకేశం లలితేతి పునర్భ్రువౌ ॥10॥

'అర్ధనారీశాయ నమః', 'అమితాంగాయై నమః' అనుచు నాసికలను, 'ఉగ్రాయ నమః', 'లలితాయై నమః అనుచు కనుబొమ్మలను పూజించాలి.

శర్వాయ పురహంతారం వాసంత్యై చైవ తాలుకమ్ ।
నమః శ్రీకంఠనాథాయై శితికంఠాయ కేశకమ్ ।
భీమోగ్రాయ సురూపిణ్యై శిరః సర్వాత్మనే నమః ॥11॥

'శర్వాయ నమః', 'వాసంత్యై నమః' అనుచు తాలుప్రదేశములను, 'శ్రీకంఠనాథాయై నమః', 'శితికంఠాయ నమః' అనుచు శివపార్వతుల కేశపాశములను పూజించాలి. 'భీమోగ్రాయ నమః', 'సురూపిణ్యై నమః' అనుచు శిరస్సులను, 'సర్వాత్మనే నమః' అనుచు శివపార్వతులపూజను ఉపసంహరించాలి.

మల్లికాశోకకమలకుందం తగరమాలతీ ॥12॥

కదంబం కరవీరం చ బాణమమ్లానకుంకుమమ్ ।
సింధువారం చ మాసేషు సర్వేషు క్రమశః స్మృతమ్ ॥13॥

చైత్రము మొదలు పండ్రెండు మాసములందు వరుసగా మల్లిక, అశోక, కమల, కుంద, తగర, మాలతీ, కదంబ, కరవీర, బాణ, ఆమ్లాన, కుంకుమ, సింధువారపుష్పములతో శివపార్వతులపూజ చేయాలి.

ఉమామహేశ్వరౌ పూజ్య సౌభాగ్యాష్టకమగ్రతః ।
స్థాపయేద్ఘృతనిష్పావకుసుంభక్షీరజీవకమ్ ॥14॥

తృణరాజేక్షులవణం కుస్తుంబరుమథాష్టకమ్ ।
చైత్రే శృంగోదకం ప్రాశ్య దేవదేవ్యగ్రతః స్వపేత్ ॥15॥

పూజానంతరము శివపార్వతుల ఎదుట ఘృతమిశ్రితమైన నిష్పావము, కుసుంభము, దుగ్ధము, జీవకము, దూర్వలు, చెరుకు గడ, ఉప్పు, కుస్తుంభము (కొతిమిర) అను ఎనిమిది ద్రవ్యములను ఎదుట వుంచాలి. చైత్ర మాసమున పర్వతశిఖరాగ్రజలమును త్రాగి పార్వతీపరమేశ్వరుల సముఖమున నిదురించాలి.

ప్రాతః స్నాత్వా సమభ్యర్చ్య విప్రదాంపత్యమర్చయేత్ ।
తదష్టకం ద్విజే దద్యాల్లలితా ప్రీయతాం మమ ॥16॥

ప్రాతఃకాలమున లేచి స్నానము చేసి పార్వతీపరమేశ్వరులను పూజించి బ్రాహ్మణదంపతులను అర్చించి, "లలితా ప్రీయతాం మమ" అని పలుకుచు ఆ అష్టసౌభాగ్యద్రవ్యములను వారికి దానం చేయాలి.

శృంగోదకం గోమయం చ మందారం బిల్వపత్రకమ్ ।
కుశోదకం దధిక్షీరం కార్తికే పృషదాజ్యకమ్ ॥17॥

గోమూత్రాజ్యం కృష్ణతిలం పంచగవ్యం క్రమాశనమ్ ।
లలితా విజయా భద్రా భవానీ కుముదా శివా ॥18॥

వాసుదేవీ తథా గౌరీ మంగలా కమలా సతీ ।
చైత్రాదౌ దానకాలే చ ప్రీయతామితి వాచయేత్ ॥19॥

వ్రతమాచరించువాడు, చైత్రాదిమాసవ్రతదినములలో వరుసగా పర్వతశిఖర జలమును, గోమయమును, మందారమును, బిల్వపత్రములను, కుశోదకమును ఘృతమిశ్రమగు పెరుగును, కార్తికమాసమునందు, గోమూత్రమును, ఘృతమును, నల్లని తిలలను, పంచగవ్యమును భుజించవలెను. అటులనే సౌభాగ్యాష్టకము దానముచేయు సమయమున చైత్రాదిమాసములందు "లలితా ప్రీయతాం మమ" అను మంత్రములోని 'లలితా' అను పదమునగా బదులుగా వరసగా విజయా, భద్రా, భవానీ, కుముదా, శివా, వాసుదేవీ, గౌరీ, మంగలా, కమలా సతీ అను పదములను చేర్చాలి.

ఫలమేకం పరిత్యాజ్యం వ్రతాంతే శయనం దదేత్ ।
ఉమామహేశ్వరం హైమం వృషభం చ గవా సహ ॥20॥

వ్రతము ముగిసినతరువాత ఏదైన ఒక ఫలమును పరిత్యజించవలెను. (గురువునకు) తలగడలతో కూడిన శయ్యను, స్వర్ణనిర్మితమగు ఉమామహేశ్వరమూర్తిని, గోసహితవృషభమును దానం చేయాలి.

గురుం చ మిథునాన్యర్చ్య వస్త్రాద్యైర్భుక్తిముక్తిభాక్ ।
సౌభాగ్యారోగ్యరూపాయుః సౌభాగ్యశయనవ్రతాత్ ॥21॥

ఇట్లు గురువును, బ్రాహ్మణదంపతులను వస్త్రాదులతో సత్కరించిన వ్రతధారి జీవించివుండగా భుక్తిని మరణానంతరము ముక్తిని పొందుతాడు. 'సౌభాగ్యశయన' మను ఈ వ్రతమును ఆచరించిన మానవుడు సౌభాగ్య ఆరోగ్యరూపమైన, ధీర్ఘాయువును పొందుతాడు.

నభస్యే వాఽథ వైశాఖే కుర్యాన్మార్గశిరస్యథ ।
శుక్లపక్షే తృతీయాయాం లలితాయై నమో యజేత్ ॥22॥

ప్రతిపక్షం తతః ప్రార్చ్య వ్రతాంతే మిథునాని చ ।
చతుర్వింశతిమభ్యర్చ్య వస్త్రాద్యైర్భుక్తిముక్తిభాక్ ॥23॥

భాద్రపద, వైశాఖ, మార్గశీర్ష శుక్ల తృతీయతిథులందు కూడా ఈ వ్రతమును చేయవచ్చును. 'లలితాయై నమః' అని చెప్పుచు పార్వతీపూజ చేయవలెను. ప్రతి పక్షమునందును ఈ విధంగా పూజించి వ్రతాంతము నందు ఇరువది నలుగురు దంపతులకు వస్త్రదానము చేసిన వ్రతధారి భుక్తి, ముక్తులను పొందుతాడు.

ఉక్తో మార్గో ద్వితీయోఽయం సౌభాగ్యవ్రతమావదే ।
ఫాల్గునాదితృతీయాయాం లవణం యస్తు వర్జయేత్ ॥24॥

ఇది మరియొక విధమయిన సౌభాగ్యశయనవ్రతము. ఇపుడు సౌభాగ్యవ్రతమును చెబుతాను. ఈ వ్రతమును ఫాల్గుణాది మాసములలో శుక్లపక్ష తృతీయా తిథులలో చేయాలి. ఈ వ్రతధారి వ్రతసమయములో ఉప్పు పరిత్యజించాలి.

సమాప్తే శయనం దద్యాద్గృహం చోపస్కరాన్వితమ్ ।
సంపూజ్య విప్రమిథునం భవానీ ప్రీయతామితి ॥25॥

వ్రతసమాప్తిలో బ్రాహ్మణదంపతులపూజ చేసి "భవానీ ప్రీయతామ్' అని చెప్పుచు శయ్యాది సమస్తసామగ్రిని కలిగివున్న గృహదానము చేయాలి.

సౌభాగ్యార్థం తృతీయోక్తా గౌరీలోకాదిదాయినీ ।
మాఘే భాద్రే చ వైశాఖే తృతీయావ్రతకృత్తథా ॥26॥

ఈ వ్రతము సౌభాగ్యమునకు చేయు మూడవ వ్రతము. ఇది పార్వత్యాది లోకములను ప్రసాదించును. దీనిని మాఘ, భాద్రపద, వైశాఖ తృతీయా తిథులందు చేయాలి.

దమనక తృతీయాకృచ్చైత్రే దమనకైర్యజేత్ ।
ఆత్మతృతీయా మార్గస్య ప్రార్చ్యేచ్ఛాభోజనాదినా ॥27॥

చైత్రమునందు దమనకతృతీయనాడు వ్రతమాచరించి దమనకపుష్పముతో పార్వతిని పూజించాలి. ఇందులో పార్వతీపూజ చేసి బ్రాహ్మణులకు యథేచ్ఛగా భోజనము పెట్టాలి.

గౌరీ కాళీ ఉమా భద్రా దుర్గా కాంతిః సరస్వతీ ।
వైష్ణవీ లక్ష్మీః ప్రకృతిః శివా నారాయణీ క్రమాత్ ।
మార్గతృతీయామారభ్య సౌభాగ్యం స్వర్గమాప్నుయాత్ ॥28॥

మార్గశీర్షమున తృతీయతో ఆరంభించి, క్రమముగా పౌషాది మాసములలో పై వ్రతమును ఆచరించి 'గౌరీ, కాళీ, ఉమా, భద్రా, దుర్గా, కాంతి, సరస్వతీ, వైష్ణవీ, లక్ష్మీ, ప్రకృతి, శివా, నారాయణీ' అను నామములకు 'ప్రీయతామ్' అను పదమును చేర్చి పలకవలెను. ఈ విధముగ వ్రతమాచరించినవాడు సౌభాగ్యమును స్వర్గమును పొందుతాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే తృతీయావ్రతకథనం నామ అష్టసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥178॥

అగ్నిమహాపురాణంలో తృతీయా (తదియ) వ్రతములు అనే నూట డెబ్బది యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనాశీత్యధికశతతమోऽధ్యాయః - నూట డెబ్బది తొమ్మిదవ అధ్యాయం

చతుర్థీ వ్రతాని - చతుర్థీ(చవితి)వ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

చతుర్థీవ్రతాన్యాఖ్యాస్యే భుక్తిముక్తిప్రదాని తే ।
మాఘే శుక్లచతుర్థ్యాం తు ఉపవాసీ యజేద్గణమ్ ॥1॥

భుక్తి ముక్తులను ప్రసాదించే చతర్థీతిథినాడు చేసే వ్రతాలను నీకు చెబుతాను. మాఘమాసం శుక్లపక్షం చతుర్థీ(చవితి)నాడు ఉపవాసము చేసి గణేశుని పూజించాలి.

పంచమ్యాం తు తిలాన్నాదీ వర్షాన్నిర్విఘ్నతః సుఖీ ।
గం స్వాహా మూలమంత్రోऽయం గామాద్యం హృదయాదికమ్ ॥2॥

(వ్రతములో భాగముగ) పంచమినాడు తిలాన్నమును భుజించినవాడు అనేక సంవత్సరములు విఘ్న రహితుడై, సుఖజీవనమును చేయును. 'గం స్వాహా' అనునది (గణేశుని) మూలమంత్రము. 'గాం నమః' ఇద్యాది బీజాక్షరములతో హృదయాది న్యాసములు చేయాలి.

ఆగచ్ఛోల్కాయ చావాహ్య గచ్ఛోల్కాయ విసర్జనమ్ ।
ఉల్కాంతైర్గాదిగంధాద్యైః పూజయేన్మోదకాదిభిః ॥3॥

'ఆగచ్ఛోల్కాయ' అను మంత్రముతో (గణేశుని) ఆవాహనము చేయవలెను. 'గచ్ఛోల్కాయ' అని విసర్జనము చేయాలి. ఈ విధముగ 'గ కార'ముతో ఆరంభమై, 'ఉల్కా' శబ్దముతో అంతమగు మంత్రముతో ఆవాహనాదులు చేయాలి. గంధాద్యుపచారములను, మోదకాది నైవేద్యములను సమర్పించి గణపతిపూజ చేయాలి.

ఓం మహోల్కాయ విద్మహే వక్రతుండాయ ధీమహి.
తన్నో దంతీ ప్రచోదయాత్ ॥

'ఓం మహోల్కాయ విద్మహే వక్రతుండాయ ధీమహి! తం నో దంతీ ప్రచోదయాత్' అనునది గణపతి గాయత్రీమంత్రము.

మాసి భాద్రపదే చాపి చతుర్థీకృచ్ఛివం వ్రజేత్ ॥4॥

భాద్రపద శుక్ల చతుర్థీ తిథినాడు వ్రతము చేసినవాడు శివలోకమును చేరును.

చతుర్థ్యంగారకేऽభ్యర్చ్య గణం సర్వమవాప్నుయాత్ ।
చతుర్థ్యాం ఫాల్గునే నక్తమవిఘ్నాఖ్యా చతుర్థ్యపి ॥5॥

చతుర్థ్యాం దమనైః పూజ్య చైత్రే ప్రార్చ్య గణం సుఖీ ॥6॥

మంగళవారము కలిసిన చతుర్థినాడు గణపతిపూజ చేసినవాడు సకలాభీష్టఫలములను పొందును. ఫాల్గున చతుర్థినాడు రాత్రి మాత్రమే భోజనం చేయాలి. దీనికి 'అవిఘ్నా చతుర్థీ' అని పేరు. చైత్ర చతుర్థినాడు దమనకపుష్పములతో గణపతిపూజ చేసినవాడు సుఖసంతోషముల ననుభవించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే చతుర్థీవ్రతకథనం నామ

ఏకోనాశీత్యధికశతతమోఽధ్యాయః ॥179॥

అగ్నిమహాపురాణంలో చతుర్థీ (చవితి) వ్రతములు అనే

నూట డెబ్బది తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



అశీత్యధికశతతమోఽధ్యాయః – నూట యెనబదవ అధ్యాయం

పంచమీవ్రతాని – పంచమీవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

> **పంచమీవ్రతకం వక్ష్యే ఆరోగ్యస్వర్గమోక్షదమ్ ।**
> **నభోనభస్యాశ్వినే చ కార్తికే శుక్లపక్షకే ॥1॥**
>
> **వాసుకిస్తక్షకః పూజ్యః కాలీయో మణిభద్రకః ।**
> **ఐరావతో ధృతరాష్ట్రః కర్కోటకధనంజయౌ ॥2॥**
>
> **ఏతే ప్రయచ్ఛంత్యభయమాయుర్విద్యా యశః శ్రియమ్ ॥3॥**

ఆరోగ్యమును, స్వర్గమును, మోక్షముననుగ్రహించు పంచమీవ్రతమును చెప్పెదను. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తిక శుక్లపక్ష పంచమీ తిథులందు వాసుకి, తక్షక, కాలీయ, మణిభద్ర, ఐరావత, ధృతరాష్ట్ర, కర్కోటక, ధనంజయులు అను నాగులను పూజించాలి. ఈ నాగములు అన్నియు అభయ, ఆయువు, విద్యా, యశస్సు అనెడి సంపదలను ప్రసాదింతురు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పంచమీవ్రతం నామ
అశీత్యధికశతతమోఽధ్యాయః ॥180॥

అగ్నిమహాపురాణంలో పంచమీ వ్రతములు అనే
నూట యెనబదవ అధ్యాయం సమాప్తం.



ఏకాశీత్యధికశతతమోఽధ్యాయః – నూట యెనబది యొకటవ అధ్యాయం

షష్ఠీవ్రతాని – షష్ఠీవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

షష్ఠీవ్రతాని వక్ష్యామి కార్తికాదౌ సమాచరేత్ ।
షష్ఠ్యాం ఫలాశనోఽర్ఘ్యాద్యైర్భుక్తిముక్తిమవాప్నుయాత్ ॥1॥

ఇపుడు షష్ఠితిథినాడు చేయదగిన వ్రతములను చెబుతాను. కార్తికమాసము కృష్ణపక్షము షష్ఠితిథినాడు ఫలాశియై కార్తికేయునకు అర్ఘ్యాదులనిచ్చువాడు భుక్తి ముక్తులను పొందును.

స్కందషష్ఠీవ్రతం ప్రోక్తం బాద్రే షష్ఠ్యామథాక్షయమ్ ।
కృష్ణషష్ఠీవ్రతం వక్ష్యే మార్గశీర్షే చరేచ్చ తత్ ।
అనాహారో వర్షమేకం భుక్తిముక్తిమవాప్నుయాత్ ॥2॥

దీనికి 'స్కందషష్ఠీవ్రత' మని పేరు. భాద్రపద కృష్ణపక్ష షష్ఠినాడు 'అక్షయషష్ఠీవ్రత' మాచరించాలి. దీనిని మార్గశీర్షమునందు కూడా చేయవచ్చును. ఒక సంవత్సకాలము అక్షయ షష్ఠీదినమున ఉపవాసముండు వాడు భుక్తి ముక్తులను పొందును.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే షష్ఠీవ్రతకథనం నామ ఏకాశీత్యధికశతతమోఽధ్యాయః ॥181॥

అగ్నిమహాపురాణంలో షష్ఠీ వ్రతములు అనే నూట ఎనబది యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్వ్యశీత్యధికశతతమోఽధ్యాయః – నూట యెనబది రెండవ అధ్యాయం

సప్తమీవ్రతాని – సప్తమీవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు,

సప్తమీవ్రతకం వక్ష్యే సర్వేషాం భుక్తిముక్తిదమ్ ।
మాఘమాసేఽబ్జకే శుక్లే సూర్యం ప్రార్చ్య విశోకభాక్ ॥1॥

అందరికీ భుక్తి ముక్తులను కలిగించే సప్తమీవ్రతములను చెబుతాను. మాఘమాసం శుక్లపక్షం సప్తమీ తిథినాడు కమలముపై సూర్యుని పూజించువాడు శోకరహితవుతాడు.

సర్వావాప్తిస్తు సప్తమ్యాం మాసి భాద్రేఽర్కపూజనాత్ ।
పౌషే మాసి సితేఽనశ్నన్ ప్రార్చ్యార్కం పాపనాశనమ్ ॥2॥

భాద్రపదమాసం శుక్లపక్షం సప్తమినాడు సూర్యుని పూజించిన సమస్త కోరికలు సిద్ధించును. పౌషమాసం శుక్లపక్షం సప్తమినాడు ఉపవాసము చేసి సూర్యుని ఆరాధించినవాని సకలపాపములు నశించును.

కృష్ణపక్షే తు మాఘస్య సర్వావాప్తిస్తు సప్తమీ ।
ఫాల్గునే తు సితే నందా సప్తమీ చార్కపూజనాత్ ॥3॥


మాఘమాసం కృష్ణపక్షం సప్తమినాడు 'సర్వావాప్తిసప్తమీ' వ్రతము నాచరించువానికి అభీష్టవస్తువులు సిద్ధించును. ఫాల్గుణ కృష్ణపక్షమునందు చేయు అర్కపూజ 'నందసప్తమీ' అని పిలువబడినది.

మార్గశీర్షే సితే ప్రార్చ్య సప్తగీ చాపరాజితా ।
మార్గశీర్షే సితే చాబ్దం పుత్రీయా సప్తమీ స్త్రియాః ॥4॥

మార్గశీర్ష శుక్లపక్షమున 'పుత్రీయసప్తమీ' వ్రతమును ఒక సంవత్సరము పాటు చేసిన స్త్రీలకు పుత్రసంతానము కలుగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే సప్తమీవ్రతకథనం నామ ద్వ్యశీత్యధికశతతమోఽధ్యాయః ॥82॥

అగ్నిమహాపురాణంలో సప్తమీవ్రతములు అనే నూట ఎనబది రెండవ అధ్యాయం సమాప్తం.



త్ర్యశీత్యధికశతతమోఽధ్యాయః - నూట యెనబది మూడవ అధ్యాయం

అష్టమీవ్రతాని - అష్టమీవ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వక్ష్యే వ్రతాని చాష్టమ్యాం రోహిణ్యాం ప్రథమం వ్రతమ్ ।
మాసి భాద్రపదేఽష్టమ్యాం రోహిణ్యామర్ధరాత్రకే ॥1॥

కృష్ణో జాతో యతస్తస్యాం జయంతీ స్యాత్తతోఽష్టమీ ।
సప్తజన్మకృతాత్పాపాన్ముచ్యతే చోపవాసతః ॥2॥

అష్టమితిథినాడు చేయు వ్రతములను ఇపుడు చెప్పెదను. ఆ వ్రతములలో మొదటిది రోహిణీయుక్త అష్టమీవ్రతము. భాద్రపద శుక్లపక్షమున రోహిణీయుక్త అష్టమితిథియందు అర్ధరాత్రి శ్రీకృష్ణుడు జన్మించాడు. అందువలన ఆ సందర్భము అష్టమి(కృష్ణ)జయంతిగా చెప్పబడినది. ఆ దినమున ఉపవాసము చేయువాడు ఏడు జన్మలలో తాను చేసిన పాపములనుండి విముక్తుడవుతాడు.

కృష్ణపక్షే భాద్రపదే అష్టమ్యాం రోహిణీయుతే ।
ఉపోషితోఽర్చయేత్కృష్ణం భుక్తిముక్తిప్రదాయకమ్ ॥3॥

భాద్రపదమాసమున, కృష్ణపక్షమున రోహిణీయుక్త అష్టమితిథినాడు ఉపవాసము చేసి శ్రీకృష్ణుని అర్చించాలి. ఈ వ్రతము భుక్తి ముక్తి ప్రదము.

ఆవాహయామ్యహం కృష్ణం బలభద్రం చ దేవకీమ్ ।
వసుదేవం యశోదాం గాః పూజయామి నమోఽస్తు తే ॥4॥

యోగాయ యోగపతయే యోగేశాయ నమో నమః ।
యోగాదిసంభవాయైవ గోవిందాయ నమో నమః ॥5॥

'నేను శ్రీకృష్ణ బలరామ, దేవకీ, వసుదేవ, యశోదా, గోవులను ఆవాహనము చేసి పూజించుచున్నాను. మీ అందరికీ నమస్కారము. యోగస్వరూపునకు, యోగపతికి, యోగీశ్వరునకు నమస్కారము. యోగమునకు కారణభూతుడు అగు గోవిందునకు నమస్కారము'.

స్నానం కృష్ణాయ దద్యాత్తు అర్ఘ్యం చానేన దాపయేత్ ।
యజ్ఞాయ యజ్ఞేశ్వరాయ యజ్ఞానాం పతయే నమః ॥6॥

యజ్ఞాదిసంభవాయైవ గోవిందాయ నమో నమః ।
గృహాణ దేవ పుష్పాణి సుగంధీని ప్రియాణి తే ॥7॥

ఇట్లు శ్రీకృష్ణుని ఆవాహనము చేసి, స్నానము చేయించి 'యజ్ఞస్వరూపుడా! యజ్ఞేశ్వరుడా! యజ్ఞపతీ! నీకు నమస్కారము. యజ్ఞావిర్భావమునకు కారణమైన గోవిందుడా నీకు నమస్కారము' అని అర్ఘ్యదానము చేయ వలెను. 'దేవా! నీకు ప్రియమైన సుగంధయుక్తములగు ఈ పూవులను స్వీకరించుము'.

సర్వకామప్రదో దేవ భవ మే దేవవందిత ।
ధూపధూపిత ధూపత్వం ధూపితైస్త్వం గృహాణ మే ॥8॥

'దేవతలచే నమస్కరింపబడువాడా! నీవు నా సమస్త కోరికలను తీర్చుము. నీవు సదా ధూపముచే ధూపితుడవు. నేను సమర్పించిన ధూపము నుండి ధూపసుగంధమును గ్రహింపుము. నన్ను సర్వదా ధూపసుగంధసంపన్నుని చేయుము, అని చెప్పుచు పుష్పధూపములు సమర్పించాలి.

దీపదీప్త మహాదీపం దీపదీప్తిద సర్వదా ।
మయా దత్తం గృహాణ త్వం కురు చోర్ధ్వగతిం చ మామ్ ॥9॥

'ఓ ప్రభూ! నీవు ఎల్లప్పుడు దీపములను దీపింపచేయువాడవు. మహాదీపమయినవాడవు. నేను సమర్పించు మహాదీపమును స్వీకరించి నన్ను దీపమువలె ఊర్ధ్వగతికలవానిగా అనుగ్రహించుము'.

విశ్వాయ విశ్వపతయే విశ్వేశాయ నమో నమః ॥10॥
విశ్వాదిసంభవాయైవ గోవిందాయ నివేదితమ్ ।

"ఓ విశ్వమయుడా! విశ్వపతీ! విశ్వేశా! నీకు నమస్కారము. విశ్వసంభవమునకు కారణమైనవాడా! గోవిందుడా! నీకు దీపమును సమర్పించుచున్నాను', అని చెప్పుచు దీపమును సమర్పించాలి.

ధర్మాయ ధర్మపతయే ధర్మేశాయ నమోనమః ।
ధర్మాది సంభవాయైవ గోవిందాయ చ పావనమ్ ॥11॥

"ఓ ధర్మరూపుడా! ఓ ధర్మాధిపతి! ధర్మేశా! నీకు నమస్కారము. ధర్మావిర్భావ కారణుడయిన గోవిందా! నీవిపుడు శయనించుము' అని శయనమును సమర్పించాలి.

సర్వాయ సర్వపతయే సర్వేశాయ నమో నమః ॥12॥
సర్వాదిసంభవాయైవ గోవిందాయ చ పావనమ్ ।

'సర్వునకు, సర్వపతికి, సర్వేశునకు నమస్కారములు' అని చెప్పుచు శ్రీ కృష్ణుని శయనింపచేయాలి.

క్షీరోదార్ణవసంభూత! అగ్నినేత్రసముద్భవ ॥13॥

గృహాణార్ఘ్యం శశాంకేదం రోహిణ్యా సహితో మమ ।
స్థండిలే స్థాపయేద్దేవం సచంద్రాం రోహిణీం యజేత్ ॥14॥

క్షీరసాగరమున పుట్టినవాడా! అత్రినేత్ర సంభూతుడా! తేజస్స్వరూపుడగు ఓ శశాంకా! రోహిణీ సమేతుడవై నేను అర్పించు అర్ఘ్యమును స్వీకరించుము' అని చెప్పుచు స్థండిలమున శ్రీకృష్ణుని ప్రతిష్ఠించి చంద్రునితో పాటు వున్న రోహిణిని పూజించాలి.

దేవకీం వసుదేవం చ యశోదాం నందకం బలమ్ ।
అర్ధరాత్రే పయోధారాః పాతయేద్గుడసర్పిషా ॥15॥

అర్ధరాత్రియందు దేవకిని, వసుదేవుని, యశోదను, నందుని, బలరాముని గుడమిశ్ర క్షీరధారలతో అభిషేకించాలి.

వస్త్రహేమాదికం దద్యాద్బ్రాహ్మణాన్ భోజయేద్వ్రతీ ।
జన్మాష్టమీవ్రతకరః పుత్రవాన్ విష్ణులోకభాక్ ॥16॥

తరువాత వ్రతధారి బ్రాహ్మణులను భుజింప చేసి, వారికి దక్షిణగా, వస్త్ర, సువర్ణాదులను ఇవ్వాలి. జన్మాష్టమీవ్రతమును చేయువాడు సంతతిని పొంది, (మరణానంతరము) విష్ణులోకమును చేరుచున్నాడు.

వర్షే వర్షే తు యః కుర్యాత్పుత్రార్థీ వేత్తి నో భయమ్ ।
పుత్రాన్ దేహి ధనం దేహి ఆయురారోగ్యసంతతిమ్ ॥17॥

ధర్మం కామం చ సౌభాగ్యం స్వర్గం మోక్షం చ దేహి మే ॥18॥

పుత్రప్రాప్తి నాశించి ప్రతిసంవత్సరము ఈ వ్రతమునుచేయువాడు పున్నామనరకవిముక్తుడగును. (గనుక వ్రతధారి) హే ప్రభూ! నాకు పుత్రులను, ధనమును, ఆయువును, ఆరోగ్యమును, సంతతిని ఇమ్ము! గోవిందా! నాకు ధర్మ, కామ, సౌభాగ్య, స్వర్గ, మోక్షములను ప్రసాదించుము' అని ప్రార్థించాలి.

ఇత్యాదిమహాపురాణే ఆగ్నేయే జయంత్యష్టమీవ్రతకథనం నామ త్ర్యశీత్యధికశతతమోఽధ్యాయః ॥183॥

అగ్నిమహాపురాణంలో అష్టమీవ్రతములు అనే నూట యెనబది మూడవ అధ్యాయం సమాప్తం.



చతురశీత్యధికశతతమోఽధ్యాయః - నూట యెనబది నాలుగవ అధ్యాయం

అష్టమీవ్రతాని - అష్టమీవ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

బ్రహ్మాదిమాతృయజనాజ్జపేన్మాతృగణాష్టమీమ్ ।
కృష్ణాష్టమ్యాం చైత్రమాసే పూజ్యాబ్దం కృష్ణమర్థభాక్ ॥1॥

చైత్రమాసం కృష్ణపక్షం అష్టమినాడు అష్టమీవ్రతమాచరించి ఆ దినమున బ్రహ్మాదిదేవతలను, మాతృగణదేవతలను అర్చించాలి. జపించవలెను. కృష్ణపక్ష అష్టమ తిథులందు (అవిచ్ఛిన్నముగా) ఒక సంవత్సరము పాటు కృష్ణుని పూజించువాడు అష్టైశ్వర్యాలను పొందుతాడు.

కృష్ణాష్టమీవ్రతం వక్ష్యే మాసే మార్గశిరే (శీర్షే) చరేత్ ।
నక్తం కృత్వా శుచిర్భూత్వా గోమూత్రం ప్రాశయేన్నిశి ॥2॥

ఇపుడు కృష్ణాష్టమీవ్రతవిధానమును చెబుతాను. ఈ వ్రతము మార్గశీర్షమాసములో(అష్టమినాడు) చేయాలి. రాత్రిని (పవిత్రముగా) గడిపి, (ఉదయము) స్నానాదులతో పవిత్రుడై గోమూత్రముతో వ్రతపారణ చేయాలి.

భూమిశాయీ నిశాయాం చ శంకరం పూజయేద్వ్రతీ ।
పౌషే శంభుం ఘృతం ప్రాశ్య మాఘే క్షీరం మహేశ్వరమ్ ॥3॥

రాత్రులలో నేలమీద పరుండవలెను. పుష్యమాసములో ఘృతాహారమును మాత్రమే తీసుకొనుచు శివుని పూజించుచు మాఘమాసమున దుగ్ధాహారముతో వుండాలి.

మహాదేవం ఫాల్గునే చ తిలాశీ సముపోషితః ।
చైత్రే స్థాణుం యవాశీ చ వైశాఖేఽథ శివం యజేత్ ॥4॥

కుశోదాశీ పశుపతిం జ్యేష్ఠే శృంగోదకాశనః ।
ఆషాఢే గోమయాశ్యుగ్రం శ్రావణే సర్వకర్మభుక్ ॥5॥

త్ర్యంబకం చ భాద్రపదే బిల్వపత్రాశనో నిశి ।
తండులాశీ చాఽశ్వయుజే ఈశం రుద్రం తు కార్తికే ॥6॥

దధ్యాశీ హోమకారీ స్యాద్వర్షాంతే మండలే యజేత్ ।
గోవస్త్రహేమ గురవే దద్యాద్విప్రేభ్య ఈదృశమ్ ॥7॥

ప్రార్థయిత్వా ద్విజాన్ భోజ్య భుక్తిముక్తిమవాప్నుయాత్ ।
నక్తాశీ త్వష్టమీషు స్యాద్వత్సరాంతే చ ధేనుదః ॥8॥

పౌరందరం పదం యాతి స్వర్గతివ్రతముచ్యతే ।

ఫాల్గుణమాసములో ఉపవాసముండి తిలాహారమును మాత్రమే తీసుకొనుచు మహాదేవుని పూజించాలి. చైత్రమాసములో యవలను మాత్రమే భుజించుచు స్థాణువును పూజించాలి. వైశాఖమాసములో కుశోదకముతో వ్రతపారణము చేసి శివుని పూజించాలి. జ్యేష్ఠమాసములో శృంగోదక (నదీజల)మును మాత్రమే స్వీకరించుచు పశుపతిని పూజించాలి. ఆషాఢమాసమున గోమయమును భక్షించుచు ఉగ్రు(శివు)ని పూజించాలి. శ్రావణమాసములో మందారపుష్పములను ఆహారముగా స్వీకరించుచు శర్వుని పూజించవలెను. భాద్రపదమాసములో రాత్రిపూట బిల్వపత్రములను భుజించుచు, త్ర్యంబకుని, ఆశ్వయుజమాసములో బియ్యమును తినుచు ఈశుని, కార్తికమాసములో పెరుగును స్వీకరించుచు రుద్రుని పూజించాలి. సంవత్సరాంతములో హోమము చేసి, సర్వతోభద్రమండలముపై లింగమును ప్రతిష్ఠించి) శంకరుని పూజించాలి. తరువాత గురువుకు గో, వస్త్ర, సువర్ణాదులను దానం చేయాలి. విప్రులకు ఇటువంటి దానములతో పాటు భోజనాదులతో సంతృప్తి పరచాలి. ఇట్లు వ్రతధారి భుక్తి ముక్తులను పొందుతాడు. ప్రతిమాసముననను అష్టమి తిథినాడు రాత్రి మాత్రమే ఆహారమును స్వీకరించుచు, సంవత్సరాంతమున గోదానము చేయు వ్రతధారి మరణానంతరము ఇంద్ర పదవినిపొందును. దీనికి 'స్వర్గతివ్రత'మని పేరు.

అష్టమీ బుధవారేణ పక్షయోరుభయోర్యదా ॥9॥

తదా వ్రతం ప్రకుర్వీత అథవా సగుడాశితా ।
తస్యాం నియమకర్తారో న స్యుః ఖండితసంపదః ॥10॥

శుక్లపక్షమునందు గాని, కృష్ణపక్షమునందు గాని అష్టమీతిథి, బుధవారము కలిసి వచ్చినపుడు ఈ వ్రతము నాచరించి ఒకమారు భోజనం చేయాలి. ఈ వ్రతము చేయువానికి గృహ ఐశ్వర్యాదులకు లోపముండదు.

తండులస్యాష్టముష్టీనాం వర్జయిత్వాఽంగులీద్వయమ్ ।
భక్తం కృత్వా చామ్రపుటే సకుశే సకులాంబికామ్ ॥11॥

సాత్త్వికం పూజయిత్వాంగం భుంజీత చ కథాశ్రవాత్ ।
శక్తితో దక్షిణాం దద్యాత్కర్కటీతండులాన్వితామ్ ॥12॥

రెండు వ్రేళ్ళు విడిచిన పిడికిలితో ఎనిమిది పిడికిళ్ళ బియ్యమును అన్నము వండి, కుశములతో కుట్టిన మామిడాకుల దొన్నెలో వుంచి కులాంబికాసమేతుడైన బుధుని పూజించి బుధాష్టమీవ్రత కథ విని భోజనము చేయాలి. తరువాత బ్రాహ్మణులకు తండులసహితమగు కర్కటి దానమును, యథాశక్తి దక్షిణను ఇవ్వవలెను.

ధీరో ద్విజోఽస్య భార్యాస్తి రంభా పుత్రస్తు కౌశికః ।
దుహితా విజయా తస్య ధీరస్య ధనదో వృషః ॥13॥

కౌశికస్తం గృహీత్వా తు గోపాలైశ్చారయన్ వృషమ్ ।
గంగాయాం స్నానకృత్యేఽథ నీతైశ్చోరైర్వృషస్తదా ॥14॥

స్నాత్వా వృషమపశ్యన్ స వృషం మార్గితమాగతః ।
విజయాభగినీ యుక్తో దదర్శ స సరోవరే ।
దివ్యస్త్రీయోషితాం వృందమబ్రవీద్దేహి భోజనమ్ ॥15॥

(బుధాష్టమీవ్రతకథ) – ధీరుడను బ్రాహ్మణుడుండెను. అతనికి రంభ అను భార్య, కౌశుకుడను పుత్రుడు, విజయ అను కూతురు వుండిరి. అతనికి ధనదము అను ఎద్దు కూడా వుండెడిది. కౌశికుడు ఎద్దును మేపుటకు గోపాలురతో కలిసి అడివికి వెళ్ళెను. కౌశికుడు గంగలో స్నానమాడుచుండగా ఒక దొంగ అతని ఎద్దును అపహరించెను. స్నానము తరువాత ఎద్దును కానక, దానిని వెదుకుటకు సోదరియగు విజయతో కలిసి బయలు దేరెను. అతడు ఒక సరోవర(సమీప)మునందున్న కొందరు దేవతాస్త్రీలను చూచి భోజనము పెట్టమని అడిగెను.

స్త్రీవృందమూచే వ్రతకృద్భుంక్ష్వ త్వమతిథిర్యతః ॥16॥

వ్రతం కృత్వా స బుభుజే ప్రాప్తవాన్ వనపాలకమ్ ।
గతో ధీరః స వృషభో విజయా సహితస్తదా ॥17॥

ధీరేణ విజయా దత్తా యమాయాంతరితః పితా ।
వ్రతభావాత్కౌశికోఽపి హ్యయోధ్యాయాం నృపోఽభవత్ ॥18॥

పిత్రోఽస్తు నరకే దృష్ట్వా విజయాఽర్తిం యమే గతా ।
మృగయామాగతం ప్రోచే ముచ్యతే నరకాత్కథమ్ ॥19॥

అపుడా దేవతాస్త్రీలు 'నీవు మాకు అతిథివి గనక నీవు వ్రతము చేసి భుజించుము' – అని పలికిరి. అపుడు కౌశికుడు బుధాష్టమీవ్రతము చేసి భోజనము చేసెను. వనరక్షకుని వద్దకు వెళ్ళి తన ఎద్దును తీసుకొని విజయతో ఇంటికి చేరెను. ధీరుడు యథాకాలమున విజయకు వివాహము చేసి మరణానంతరము యమలోకమునకు పోయెను. వ్రతప్రభావముతో కౌశికుడు అయోధ్యకు రాజయ్యెను. తన తల్లిదండ్రుల నరకయాతనలను అనుభవించుట చూచిన విజయ యముని శరణు జొచ్చెను. కౌశికుడు వేటకై వనమునకు వెళ్ళినపుడు 'నా తల్లిదండ్రులు నరకము నుండి ఎప్పుడు విముక్తులగుదురు' అని ప్రశ్నించెను.

వ్రతద్వయాద్యమః ప్రోచే ప్రాప్య తత్కౌశికో దదౌ ।
బుధాష్టమీద్వయఫలం స్వర్గతౌ పితరౌ తతః ॥20॥

విజయా హర్షితా చక్రే వ్రతం భుక్త్యాదిసిద్ధయే ।

అపుడు యముడు ప్రత్యక్షమై 'రెండు బుధాష్టమీవ్రతములు చేసిన విముక్తులగుదురు' అని చెప్పగా కౌశికుడు రెండు బుధాష్టమీవ్రతముల ఫలములను తల్లిదండ్రులకు ధారపోసెను. వారు స్వర్గమునకు వెళ్ళిరి. విజయ కూడా సంతసించి భోగమోక్షాదిసిద్ధికై ఈ వ్రతమునాచరించెను.

అశోకకలికాశ్చాష్టౌ యే పిబంతి పునర్వసౌ ॥21॥

చైత్రే మాసి సితాష్టమ్యాం న తే శోకమవాప్నుయుః ।
త్వామశోక హరాభీష్ట మధుమాససముద్భవ ॥22॥

పిబామి శోకసంతప్తో మామశోకం సదా కురు ।
చైత్రాదౌ మాతృపూజాకృదష్టమ్యాం జయతే రిపూన్ ॥23॥

చైత్రమాసము శుక్లపక్ష అష్టమితిథి పునర్వసు నక్షత్రయుక్తమైనపుడు ఎనిమిది అశోకపుష్పమొగ్గల రసమును త్రాగినవాడు ఎన్నడును శోకము పొందదు. - చైత్రమునందు వికసించు ఓ అశోకమా! నీవు శంకరునకు ఇష్టమైనదానవు. నేను శోకసంతప్తుడనై నీ (కళికల) మొగ్గల రసమును త్రాగుచున్నాను. నీవలె నన్నును శోకరహితుని చేయమను అర్థముగల "త్వామశోక" ఇత్యాది మంత్రమును పఠించుచు కలికారసపానము చేయవలెను. చైత్రాద్యష్టములందు మాతృగణపూజ చేయువాడు శత్రువులపై విజయమును సాధించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అష్టమీవ్రతకథావర్ణనం నామ చతురాశీత్యధికశతతమోఽధ్యాయః ॥184॥

అగ్నిమహాపురాణంలో అష్టమీవ్రతములు అనే నూట యెనబది నాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచాశీత్యధికశతతమోఽధ్యాయః – నూట యెనబది అయిదవ అధ్యాయం

నవమీవ్రతాని – నవమీవ్రతములు

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

నవమీవ్రతకం వక్ష్యే భుక్తిముక్త్యాదిసిద్ధిదమ్ ।
దేవీం పూజ్యాఽఽశ్వినే శుక్లే గౌర్యాఖ్యా నవమీవ్రతమ్ ॥1॥

భుక్తి ముక్త్యాదులను కలుగజేసే నవమీవ్రతాలని గురించి చెబుతాను. ఆశ్వయుజమాసం శుక్లపక్షం నవమినాడు దేవిని ఉద్దేశించి గౌరీనవమీవ్రతమును చేయాలి.

పిష్టకాఖ్యా తు నవమీ పిష్టాశీ దేవిపూజనాత్ ।
అష్టమ్యామాశ్వినే శుక్లే కన్యార్కే మూలభే యదా ॥2॥

అఘార్దనా సర్వదా వై మహతీ నవమీ స్మృతా ।
దుర్గా తు నవగేహస్థా ఏకాగారస్థితాఽథవా ॥3॥

పూజితాఽష్టాదశభుజా శేషాః షోడశసత్కారాః ।
శేషాః షోడశహస్తాః స్యురంజనం డమరుం తథా ॥4॥

దీనికి 'పిష్టకనవమీ' అని పేరు. ఈ వ్రతముచేయువాడు దేవీపూజ చేసి పిష్టాన్నమును భుజించాలి. ఆశ్వయుజ శుక్ల నవమినాడు మూలానక్షత్రము వుండి సూర్యుడు కన్యారాశి గతుడైతే దానికి 'మహానవమి' అని పేరు. అది సర్వపాపవినాశకము. ఆనాడు నవదుర్గలను తొమ్మిది స్థానములందు గాని, ఒకే స్థానమునందు గాని, స్థాపించి పూజించాలి. మధ్యలో అష్టాదశభుజమహాలక్ష్మిని, రెండు వైపులా మిగిలిన దుర్గలను వుంచి పూజించాలి. వీరిలో దుర్గాదేవి పదునెనిమిది భుజములతోను, మిగిలినవారు పదునారు భుజములతో ఆయా ఆయుధములను కలిగియుండాలి. ఆయుధములలో అంజన, డమరులను తప్పక కలిగియుండాలి.

రుద్రచండా ప్రచండా చ చండోగ్రా చండనాయికా ।
చండా చండవతీ పూజ్యా చండరూపాతిచండికా ॥5॥

క్రమాన్మధ్యే చోగ్రచండా దుర్గా మహిషమర్దినీ ।

నవదుర్గలను ఈ క్రిందచెప్పు క్రమమున స్థాపించాలి – రుద్రచండా, ప్రచండా, చండోగ్రా, చండనాయికా, చండా, చండవతీ, చండరూపా, అతిచండికా. వీరి అందరి మధ్య అష్టాదశభుజములతో నున్న ఉగ్రచండను, మహిషమర్దనీరూపములో దుర్గను పూజించాలి.

ఓం దుర్గే దుర్గే రక్షణి స్వాహా దశాక్షరో మంత్రః ॥6॥

దీర్ఘాకారాది మంత్రాదిర్నవనేత్రో నమోఽంతకః ।
షడ్భిః పదైర్నమః స్వధావషట్కారహృదాదికమ్ ॥7॥

అంగుష్ఠాదికనిష్ఠాంతం న్యస్యాంగాని జపేచ్ఛివామ్ ।
ఏవం జపతి యో గుహ్యం నాఽసౌ కేనాఽపి బాధ్యతే ॥8॥

'ఓం దుర్గదుర్గే రక్షణి స్వాహా' అనునది దశాక్షరమంత్రము. అటులనే దీర్ఘ ఆకారమును ఆదిలో కలిగి, నవనేత్రాక్షరమును మధ్యలో వుండి 'నమః' పదమును అంతమునందున్నది (అం హ్రీం) కూడా మంత్రమే. దీనికి నమః, స్వధా, వషట్ కారములను చేర్చవచ్చును. ఈ దుర్గాదేవికి అంగుష్ఠవ్రేలితో ఆరంభించి కనిష్ఠిక వరకు మంత్రపూర్వకముగ అంగన్యాసమును చేయాలి. ఈవిధంగా జపించువారికి ఎవరి నుండియు బాధలు కలుగవు.

కపాలం ఖేటకం ఘంటాం దర్పణం తర్జనీం ధనుః ।
ధ్వజం డమరుకం పాశం వామహస్తేషు బిభ్రతీమ్ ॥9॥

శక్తిముద్గరశూలాని వజ్రం ఖడ్గం చ కుంతకమ్ ।
శంఖం చక్రం శలాకాం చ ఆయుధాని చ పూజయేత్ ॥10॥

దుర్గాదేవి ఎడమచేతులలో కపాల, ఖేటక, ఘంటా, దర్పణ, తర్జనీ, ధను, ధ్వజ, డమరు, పాశములను కుడిచేతులలో శక్తి, ముద్గర, త్రిశూల, వజ్ర, ఖడ్గ, కుంతక, శంఖ, చక్ర, శలాకలను ధరించియుండాలి. ఈ ఆయుధములను కూడా పూజించాలి.

పశుం చ కాలీ కాలీతి జప్త్వా ఖడ్గేన ఘాతయేత్ ।
కాలి కాలి వజ్రేశ్వరి లోహదండాయై నమః ॥11॥

తదుత్థం రుధిరం మాంసం పూతనాయై చ నైర్‌ఋతే ।
వాయవ్యాం పాపరాక్షస్యై చరక్యై నమ ఈశ్వరే ॥12॥

విదారికాయై చాగ్నేయ్యాం మహాకౌశికమగ్నయే ।

'కాళి కాళి వజ్రేశ్వరి లోహదండాయై నమః' అను మంత్రమును పఠించుచు ఖడ్గముతో బలిపశువును చంపవలెను. ఆ బలిపశువు రక్తమాంసములను 'పూతనాయై నమః' అని నైఋతిదిక్కునందు, 'పాపరాక్షస్యై నమః' అని వాయవ్యమునందు, 'చరక్యై నమః' అని ఈశాన్యమునందు, 'విదారికాయై నమః' అని ఆగ్నేయము నందు ఆ దేవతలనుద్దేశించి సమర్పించాలి. అటులనే మహాకౌశికమను మాంసభాగమును అగ్నికి సమర్పించాలి.

తస్యాగ్రతో నృపః స్నాయాచ్ఛత్రుం పిష్టమయం హరేత్ ।
దద్యాత్స్కందవిశాఖాభ్యాం బ్రాహ్మ్యాద్యా నిశితా యజేత్ ॥13॥

జయంతీ మంగలా కాలీ భద్రకాలీ కపాలినీ ॥14॥

దుర్గా క్షమా శివా ధాత్రీ స్వాహా స్వధా నమోఽస్తు తే ।
దేవీం పంచామృతైః స్నాప్య పూజయాచ్చార్హణాదినా ।
ధ్వజాదిరథయాత్రాదిబలిదానం వరాదికృత్ ॥15॥

రాజయినవాడు దుర్గ ఎదుట స్నానముచేసి స్కందవిశాఖల నిమిత్తము పిష్టనిర్మితమైన శత్రువులను చంపాలి. రాత్రియందు బ్రాహ్మీ మొదలగు శక్తులకు పూజచేసి, 'జయంతి, మంగళ, కాళి, భద్రకాళి, కపాలిని, దుర్గ, శివ, క్షమ, ధాత్రి, స్వాహ, స్వధా అను నామములు గల ఓ దేవీ! నీకు నమస్కారము' - ఇత్యాది మంత్రములను పఠించుచు ప్రార్థించాలి. దేవికి పంచామృతస్నానము చేయించి వివిధోపచారములతో పూజించాలి. దేవి నుద్దేశించి చేయు ధ్వజదానము, రథయాత్ర, బలిదానము సకలాభీష్టములను నెరవేర్చును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నవమీవ్రతకథనం నామ పంచాశీత్యధికశతతమోఽధ్యాయః ॥185॥

అగ్నిమహాపురాణంలో నవమీ వ్రతములు అనే నూట యెనబది అయిదవ అధ్యాయం సమాప్తం.



షడశీత్యధికశతతమోఽధ్యాయః – నూట యెనబది ఆరవ అధ్యాయం

దశమీవ్రతమ్ – దశమీవ్రతం


అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

దశమీవ్రతకం వక్ష్యే ధర్మకామాదిదాయకమ్ ।
దశమ్యామేకభక్తాశీ సమాప్తే దశధేనుదః ।
దిశశ్చ కాంచనీర్దద్యాద్బ్రాహ్మణాధిపతిర్భవేత్ ॥1॥

ధర్మ కామాదుల ననుగ్రహించు దశమీవ్రతమును చెప్పెదను. దశమినాడు ఒక్కపూట మాత్రమే భోజనము చేసి అంతమున పది గోవులను దానము చేసి, పది బంగారు నాణెములను దక్షిణగా ఇచ్చువాడు బ్రాహ్మణాధిపతి యగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దశమీవ్రతకథనం నామ
షడశీత్యధికశతతమోఽధ్యాయః ॥186॥

అగ్నిమహాపురాణంలో దశమీవ్రతం అనే
నూట యెనబది ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తాశీత్యధికశతతమోऽధ్యాయః – నూట యెనబది యేడవ అధ్యాయం

ఏకాదశీవ్రతమ్ – ఏకాదశీవ్రతం

అగ్నిరువాచ – అగ్ని చెప్పసాగాడు.

ఏకాదశీవ్రతం వక్ష్యే భుక్తిముక్తిప్రదాయకమ్ ।
దశమ్యాం నియతాహారో మాంసమైథునవర్జితః ॥1॥

భుక్తి ముక్తులను ప్రసాదించే ఏకాదశీవ్రతమును గురించి చెబుతాను. దశమినాడు నియతాహారుడై మాంసమైథునములను వర్జించాలి.

ఏకాదశ్యాం న భుంజీత పక్షయోరుభయోరపి ।
ద్వాదశ్యేకాదశీ యత్ర తత్ర సన్నిహితో హరిః ॥2॥

కృష్ణ, శుక్ల రెండు పక్షములందును ఏకాదశిరోజున భోజనం చేయరాదు. ఏకాదశీ ద్వాదశులు కలిసిన దినమున శ్రీహరి అక్కడే సన్నిహితుడై వుండును.

తత్ర క్రతుశతం పుణ్యం త్రయోదశ్యాం తు పారణే ।
ఏకాదశీకలా యత్ర పరతో ద్వాదశీ గతా ॥3॥

తత్ర క్రతుశతం పుణ్యం త్రయోదశ్యాం తు పారణే ।

ఆ రోజున ఉపవాసము చేసి త్రయోదశినాడు పారణము చేసిన, నూరు యజ్ఞములు చేసిన ఫలము లభించును. ఏకాదశినాడు ఏకాదశి కొంతకాలమే వుండి తరువాత ద్వాదశి వచ్చుదినమున ఉపవాసము చేసి త్రయోదశినాడు పారణము చేసినవానికి నూరు యజ్ఞములు చేసిన ఫలము లభించును.

దశమ్యేకాదశీమిశ్రా నోపోష్యా నరకప్రదా ॥4॥

ఏకాదశినాడు దశమి కలిసివున్నచో ఉపవాసము వుండరాదు. ఉపవాసము చేసిన నరకము వచ్చును.

ఏకాదశ్యాం నిరాహారో భుక్త్వా చైవాపరేऽహని ।
భోక్ష్యేऽహం పుండరీకాక్ష శరణం మే భవాచ్యుత ॥5॥

ఏకాదశినాడు ఉపవాసము వుండి మరుసటి దినమున 'పుండరీకాక్షా! నేనీ రోజున భుజింతును. నాకు రక్షకుడవు కమ్ము' అని ప్రార్థించి భోజనం చేయాలి.

ఏకాదశ్యాం సితే పక్షే పుష్యర్క్షం తు యదా భవేత్ ।
సోపోష్యాऽక్షయ్యఫలదా ప్రోక్తా సా పాపనాశినీ ॥6॥

శుక్లైకాదశియందు పుష్యమీనక్షత్రము ఉన్నపుడు ఉపవాసము చేసినచో అది అధికఫలప్రదము, మరియు పాపనాశకము అని చెప్పబడినది.

ఏకాదశీ ద్వాదశీ యా శ్రవణేన చ సంయుతా ।
విజయా సా తిథిః ప్రోక్తా భక్తానాం విజయప్రదా ॥7॥

ఏకాదశీ, ద్వాదశీతిథులు శ్రవణనక్షత్రయుక్తములయినచో ఆ తిథిని 'విజయాతిథి' అందురు. ఇది భక్తులకు విజయప్రదము.

ఏషైవ ఫాల్గునే మాసి పుష్యర్క్షేణ చ సంయుతా ।
విజయా ప్రోచ్యతే సద్భిః కోటికోటిగుణోత్తరా ॥8॥


ఫాల్గుణమాసమున పుష్యమీనక్షత్రయుక్తమగు ఏకాదశి కూడ 'విజయాతిథి'యే', ఇది అనేక కోట్ల రెట్టింపు ఫలముల నిచ్చును.

ఏకాదశ్యాం విష్ణుపూజా కార్యా సర్వోపకారిణీ ।
ధనవాన్ పుత్రవాన్ లోకే విష్ణులోకే మహీయతే ॥9॥

ఏకాదశినాడు విష్ణుపూజ చేయవలెను. అది అందరికీ ఉపకారకమే. అట్లు పూజించువాడు ధనవంతుడు పుత్రవంతుడు అయి ఈ లోకమునను తరువాత విష్ణులోకమునందును గౌరవించబడును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే ఏకాదశీవ్రతకథనం నామ సప్తాశీత్యధికశతతమోఽధ్యాయః ॥187॥

అగ్నిమహాపురాణంలో ఏకాదశీవ్రతం అనే నూట యెనబది ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాశీత్యధికశతతమో౽ధ్యాయః - నూట యెనబది యెనిమిదవ అధ్యాయం

ద్వాదశీవ్రతాని - ద్వాదశీవ్రతములు

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు.

ద్వాదశీవ్రతకం వక్ష్యే భుక్తిముక్తిప్రదాయకమ్ ।
ఏకభక్తేన నక్తేన తథైవాయాచితేన చ ॥1॥

భుక్తి ముక్తిప్రదమైన ద్వాదశీవ్రతములను చెబుతాను. ద్వాదశినాడు రాత్రి మాత్రమే భుజించాలి. ఎవరి నుండి ఏమియు గ్రహించరాదు.

ఉపవాసేన భైక్ష్యేణ చైవ ద్వాదశికవ్రతీ ।
చైత్రే మాసి సితే పక్షే ద్వాదశ్యాం మదనం హరిమ్ ।
పూజయేద్భుక్తిముక్త్యర్థీ మదనద్వాదశీవ్రతీ ॥2॥

ద్వాదశవ్రతి ఉపవాసము చేతగాని, భిక్షాన్నముతో గాని గడపవలెను. చైత్రశుక్లద్వాదశినాడు మదనద్వాదశీ వ్రతము నాచరించువాడు భోగమును మోక్షమును కోరుచు కామదేవరూపుడగు హరిని పూజించాలి.

మాఘశుక్లే తు ద్వాదశ్యాం భీమద్వాదశికవ్రతీ ॥3॥

నమో నారాయణాయేతి యజేద్విష్ణుం ససర్వభాక్ ।

మాఘ శుక్ల ద్వాదశినాడు 'భీమద్వాదశివ్రతము'ను చేయువాడు 'నమో నారాయణాయ' అను మంత్రముతో శ్రీమహావిష్ణువును పూజించి సర్వకామములను పొందును.

ఫాల్గునే చ సితే పక్షే గోవిందద్వాదశీవ్రతీ ॥4॥

విశోకద్వాదశీకారీ యజేదాశ్వయుజే హరిమ్ ।

ఫాల్గుణ శుక్ల ద్వాదశినాడు 'గోవిందద్వాదశీవ్రతము'ను ఆచరించాలి. ఆశ్వయుజమునందు 'విశోక ద్వాదశీవ్రతము'ను చేయువాడు శ్రీమహావిష్ణువును పూజించాలి.

లవణం మార్గశీర్షే తు కృష్ణమభ్యర్చ్య యో నరః ॥5॥

దదాతి శుక్లద్వాదశ్యాం స సర్వరసదాయకః ।

మార్గశీర్ష శుక్ల ద్వాదశినాడు శ్రీకృష్ణుని పూజించి లవణదానం చేసినవాడు సకలరసదానములు చేసిన ఫలమును పొందుతాడు.

గోవత్సం పూజయేద్భాద్రే గోవత్సద్వాదశీవ్రతీ ॥6॥

మాఘ్యాం తు సమతీతాయాం శ్రవణేన తు సంయుతా ।
ద్వాదశీ యా భవేత్ కృష్ణా ప్రోక్తా సా తిలద్వాదశీ ॥7॥

భాద్రపదమాసమున 'గోవత్సద్వాదశీ' వ్రతము చేయువాడు గోవత్సము (దూడ)ను పూజించాలి. మాఘ మాసము తరువాత వచ్చు ఫాల్గుణ కృష్ణ ద్వాదశి, శ్రవణానక్షత్రయుక్తమైనచో దానికి 'తిలాద్వాదశి' అని పేరు.

తిలైః స్నానం తిలైర్హోమో నైవేద్యం తిలమోదకమ్ ।
దీపశ్చ తిలతైలేన తథా దేయం తిలోదకమ్ ॥8॥

ఈ దినమున తిలలతో స్నానము చేసి, తిలలతో హోమము చేసి, తైలదీపము వెలిగించి చిమ్మిలి నైవేద్యం పెట్టాలి. దేవాలయమునందు తైలదీపము వెలిగించి, పితరులకు తిలతర్పణములు వదలవలెను.

తిలాశ్చ దేయా విప్రేభ్యః ఫలం హోమోపవాసతః ।
ఓం నమో భగవతేఽథో వాసుదేవాయ వై యజేత్ ॥9॥

సకులః స్వర్గమాప్నోతి షట్తిలద్వాదశీ వ్రతీ ।

బ్రాహ్మణులకు తిలదానము చేయాలి. హోమము, ఉపవాసముల వలెననే తిలద్వాదశీ వ్రతఫలము లభించును. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అను మంత్రముతో శ్రీమహావిష్ణువును పూజించాలి. ఇట్లు ఆరుసార్లు 'తిలద్వాదశీవ్రతము' చేసినవాడు, తన కులముతో పాటు స్వర్గమును పొందుచున్నాడు.

మనోరథద్వాదశీకృత్ఫాల్గునే తు సితేఽర్చయేత్ ॥10॥

నామద్వాదశీవ్రతకృత్కేశవాద్యైశ్చ నామభిః ।
వర్షం యజేద్ధరిం స్వర్గీ న భవేన్నారకే నరః ॥11॥

ఫాల్గుణ శుక్లపక్షమున 'మనోరథద్వాదశీ' వ్రతమునుచేయువాడు శ్రీమహావిష్ణువును పూజించాలి. ఆ దినముననే 'నామద్వాదశి' అను వ్రతమును చేయదలచినవాడు ఒక సంవత్సరము పాటు కేశవాది నామములతో శ్రీమహావిష్ణువును పూజించాలి. అతడు మరణానంతరము స్వర్గమునకు వెళ్ళును. నరకమున కెన్నడూ వెళ్ళడు.

ఫాల్గునస్య సితేఽభ్యర్చ్య సుమతిద్వాదశీవ్రతీ ।
మాసి భాద్రపదే శుక్లే అనంతద్వాదశీవ్రతీ ॥12॥

ఫాల్గుణ శుక్ల పక్షమున 'సుమతిద్వాదశి' వ్రతమును చేయువాడు విష్ణువును పూజించాలి. భాద్రపద శుక్ల పక్షమున 'అనంతద్వాదశీ' వ్రతము చేయాలి.

ఆశ్లేషర్క్షే తు మూలే వా మాఘే కృష్ణాయ వై నమః ।
యజేత్తిలాంశ్చ జుహుయాత్తిలద్వాదశీకృన్నరః ॥13॥


మాఘ శుక్లపక్షమున ఆశ్లేషతో గాని, మూలతో గాని కూడిన 'తిలద్వాదశి'ని చేయువాడు 'కృష్ణాయనమః' అను మంత్రముతో శ్రీకృష్ణుని పూజించి, తిలహోమము చేయాలి.

సుమతిద్వాదశీకారీ ఫాల్గునే తు సితే యజేత్ ।
జయ కృష్ణ నమస్తుభ్యం వర్షం స్యాద్భుక్తిముక్తిగః ।
పౌషశుక్లే తు ద్వాదశ్యాం సంప్రాప్తిద్వాదశీవ్రతీ ॥14॥

ఫాల్గుణ శుక్లపక్షమున సుమతిద్వాదశివ్రతము చేయువాడు ఒక సంవత్సరము పాటు, 'జయ కృష్ణ నమస్తుభ్యం' అను మంత్రముతో శ్రీకృష్ణుని పూజించాలి. ఇట్లు చేయుటవలన వ్రతధారి భుక్తి, ముక్తులను రెండింటినీ పొందును. పుష్య శుక్లద్వాదశినాడు 'సంప్రాప్తిద్వాదశీ' వ్రతము చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నానాద్వాదశీవ్రతకథనం నామ అష్టాశీత్యధికశతతమోఽధ్యాయః ॥188॥

అగ్నిమహాపురాణంలో ద్వాదశీవ్రతములు అనే నూట యెనబది యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోననవతితమోఽధ్యాయః - నూట యెనబది తొమ్మిదవ అధ్యాయం

శ్రవణద్వాదశీవ్రతమ్ - శ్రవణద్వాదశీవ్రతం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

శ్రవణద్వాదశీం వక్ష్యే మాసి భాద్రపదే సితే ।
శ్రవణేన యుతా శ్రేష్ఠా మహతీ సా హ్యుపోషితా ॥1॥

ఇపుడు భాద్రపదమాసం శుక్లపక్షం ద్వాదశితిథినాడు చేయబడు 'శ్రావణద్వాదశీ' వ్రతమును చెబుతాను. శ్రవణనక్షత్రయుక్తమైన ద్వాదశి శ్రేష్ఠమైనది. ఆనాడు ఉపవాసము చేసినచో గొప్పఫలము నిచ్చును.

సంగమే సరితాం స్నానాచ్ఛ్రవణద్వాదశీఫలమ్ ।
బుధశ్రవణసంయుక్తా దానాదౌ సుమహాఫలా ॥2॥

శ్రవణద్వాదశినాడు చేయు నదీసంగమస్నానము విశేషఫలప్రదము. బుధవారము మరియు శ్రవణ నక్షత్రములు కలిసిన ద్వాదశినాడు చేయు దానములు గొప్పఫలముల నిచ్చును.

నిషిద్ధమపి కర్తవ్యం త్రయోదశ్యాం తు పారణమ్ ।
ద్వాదశ్యాం చ నిరాహారో వామనం పూజయామ్యహమ్ ॥3॥

ఉదకుంభే స్వర్ణమయం త్రయోదశ్యాం తు పారణమ్ ।
ఆవాహయామ్యహం విష్ణుం వామనం శంఖచక్రిణమ్ ॥4॥

సితవస్త్రయుగచ్ఛన్నే ఘటే సచ్ఛత్రపాదుకే ।
స్నాపయామి జలైః శుద్ధైర్విష్ణుం పంచామృతాదిభిః ॥5॥

ఛత్రదండధరం విష్ణుం వామనాయ నమో నమః ।
అర్ఘ్యం దదామి దేవేశ అర్ఘ్యార్హాద్యైః సదాఽర్చితః ॥6॥

భుక్తిముక్తిప్రజాకీర్తిసర్వైశ్వర్యయుతం కురు ।
వామనాయ నమో గంధం హోమోఽనేనాష్టకం శతమ్ ॥7॥

త్రయోదశినాడు పారణము నిషిద్ధమైనను ఈ వ్రతముయొక్కపారణము త్రయోదశి యందే చేయవలెను. 'నేను ద్వాదశినాడు ఉపవాసముండి జలపూర్ణకలశముపైనున్న సువర్ణమయవామనమూర్తిని పూజించి వ్రతపారణము త్రయోదశినాడు చేసెదను' అని సంకల్పించవలెను. 'శ్వేతవస్త్రద్వయముచే అలంకరించబడి, ఛత్ర పాదుకలను, శంఖు చక్రములను ధరించిన వామనుని కలశముపై ఆవాహము చేయుచున్నాను'. 'ఛత్ర, దండ అలంకృతుడగు విష్ణువును పంచామృతములతోను, శుద్ధజలములతోను స్నానము చేయించుచున్నాను'. 'వామనాయ నమో నమః' అను మంత్రముతో, 'అర్ఘ్యమునకు తగినవారిచేతను, ఇతరులచేతను పూజితుడవగు ఓ దేవేశా! నీకు అర్ఘ్యమును

సమర్పించుచున్నాను, నాకు భోగ, మోక్ష, సంతాన, యశస్సు, పరమైశ్వర్యములను ప్రసాదించుము' అని ప్రార్థించాలి. తరువాత 'వామనాయ నమః' అను మంత్రముతో గంధ ద్రవ్యములను సమర్పించి ఈ మంత్రముతోనే నూటఎనిమిది హెూమములను చేయాలి.

ఓం నమో వాసుదేవాయ శిరః సంపూజయేద్ధరేః ।
శ్రీధరాయ ముఖం తద్వత్కంఠే కృష్ణాయ వై నమః ॥8॥

నమః శ్రీపతయే వక్షౌ భుజౌ సర్వాస్త్రధారిణే ।
వ్యాపకాయ నమో నాభిం వామనాయ నమః కటిమ్ ॥9॥

త్రైలోక్యజననాయేతి మేఢ్రం జంఘే యజేద్ధరేః ।
సర్వాధిపతయే పాదౌ విష్ణోః సర్వాత్మనే నమః ॥10॥

తరువాత ఈ క్రింది విధంగా శ్రీవామనునకు సర్వాంగపూజ చేయవలెను. 'ఓం నమో వాసుదేవాయ' అని శిరస్సును, 'శ్రీధరాయ నమః' అని ముఖమును, 'కృష్ణాయ నమః' అని కంఠమును, శ్రీపతయే నమః' అని వక్షఃస్థలమును, 'సర్వాస్త్రధారిణే నమః' అని భుజములను, 'వ్యాపకాయ నమః' అని నాభిని, 'వామనాయ నమః' అని నడుమును 'త్రైలోక్యజననాయ నమః' మేఢ్రమును, 'సర్వాధిపతయే నమః' అని పిక్కలను (జంఘములను), 'సర్వాత్మనే నమః' అని పాదములను పూజించాలి.

ఘృతపక్వం చ నైవేద్యం దద్యాద్దధ్యోదనైర్ఘటాన్ ।
రాత్రౌ చ జాగరం కృత్వా ప్రాతః స్నాత్వా చ సంగమే ॥11॥

గంధపుష్పాదిభిః పూజ్య వదేత్పుష్పాంజలిస్త్విదమ్ ।

తరువాత వామనునకు ఘృతపక్వ పదార్థములను, దధ్యోదనమును నింపిన పాత్రలలో నైవేద్యం చేయాలి. రాత్రియందు జాగరము చేసి, ప్రాతఃకాలమున నదీసంగమమున స్నానం చేసి, గంధపుష్పాదులతో పూజించి పుష్పాంజలిని ఘటించి ఇట్లు ప్రార్థించాలి.

నమో నమస్తే గోవింద బుధశ్రవణసంజ్ఞితః ॥12॥

అఘౌఘసంక్షయం కృత్వా సర్వసౌఖ్యప్రదో భవ ।
ప్రీయతాం దేవదేవేశ మమ నిత్యం జనార్దన ॥13॥

'బుధుడు, శ్రవణుడు అను పేర్లతో వ్యవహరించబడుతున్న గోవిందా నీకు నమస్కారము!. నా పాప సమూహమును నశింపచేసి, సర్వసుఖసంపదలను ప్రసాదించుము. దేవదేవేశ్వరా! జనార్దనా! నేను సమర్పించిన ఈ పుష్పాంజలితో సర్వదా ప్రసన్నుడవు కమ్ము' అని.

వామనో బుద్ధిదో దాతా ద్రవ్యస్థో వామనః స్వయమ్ ।
వామనః ప్రతిగృహ్ణాతి వామనో మే దదాతి చ ॥14॥

ద్రవ్యస్థో వామనో నిత్యం వామనాయ నమో నమః ।
ప్రదత్తదక్షిణో విప్రాన్ సంభోజ్యాన్నం స్వయం చరేత్ ॥15॥

తరువాత ఈ క్రింది విధంగా చెప్పుచు పూజాద్రవ్యములను బ్రాహ్మణులకు దానము చేయాలి – 'వామనుడే బుద్ధి నిచ్చువాడు, వామనుడే దాత, ఈ ద్రవ్యములలో వున్నవాడు వామనుడే. వామనుడే దీనిని గ్రహించుచున్నాడు, 'వామనుడే ఇచ్చుచున్నాడు. వామనుడు అన్నిద్రవ్యములందున్నాడు. వామనరూపుడగు విష్ణువునకు నమస్కారము– అని దానం చేయాలి. తరువాత బ్రాహ్మణులకు భోజనము పెట్టి తాను భుజించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శ్రవణద్వాదశీవ్రతకథనం నామ ఏకోననవతితమోఽధ్యాయః ॥189॥

అగ్నిమహాపురాణంలో శ్రవణద్వాదశీవ్రతం అనే నూట యెనబది తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



నవత్యధికశతతమోఽధ్యాయః - నూట తొంబదవ అధ్యాయం

అఖండద్వాదశీవ్రతమ్ - అఖండద్వాదశీవ్రతం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

అఖండద్వాదశీం వక్ష్యే వ్రతసంపూర్ణతాకృతమ్ ।
మార్గశీర్షే సితే విష్ణుం ద్వాదశ్యాం సముపోషితః ॥1॥

ఇపుడు సమస్తవ్రతములకు సంపూర్ణత్వమును సంపాదించు అఖండద్వాదశీవ్రతమును గూర్చి చెబుతాను. మార్గశీర్షమాస శుక్లపక్ష ద్వాదశినాడు ఉపవాసము చేసి శ్రీమహావిష్ణువును పూజించాలి.

పంచగవ్యజలే స్నాతో యజేత్తత్ప్రాశనో వ్రతీ ।
యవవ్రీహియుతం పాత్రం ద్వాదశ్యాం హి ద్విజేఽర్పయేత్ ॥2॥

పంచగవ్యమిశ్రజలముతో స్నానము చేసి దానితోనే పారణము చేయాలి. తరువాత యవవ్రీహియుక్త మైన పాత్రను ద్వాదశినాడు ద్విజునకు సమర్పించాలి.

సప్తజన్మని యత్కించిన్మయాఖండం వ్రతం కృతమ్ ।
భగవంస్త్వత్ప్రసాదేన తదఖండమిహాస్తు మే ॥3॥

యథాఽఖండం జగత్సర్వం త్వమేవ పురుషోత్తమ! ।
తథాఽఖిలాన్యఖండాని వ్రతాని మమ సంతు వై ॥4॥

"ఓ భగవంతుడా! ఏడు జన్మములందు నేను చేసిన వ్రతాలలో ఏదైన ఖండమై యుండినచో అది నీ అనుగ్రహముచే ఇపుడు అఖండఫలదాయకమగు గాక! ఓ పురుషోత్తమా! నీవు ఈ చరాచర విశ్వరూపమున అఖండముగా ఉన్నట్లే నా వ్రతములు కూడా అఖండములగుగాక!" అని ప్రార్థించాలి.

ఏవమేవానుమాసం చ చాతుర్మాస్యో విధిః స్మృతః ।
అన్యచ్చైత్రాదిమాసేషు సక్తుపాత్రాణి చార్పయేత్ ॥5॥

శ్రవణాదిషు చారభ్య కార్తికాంతేషు పారణమ్ ।
సప్తజన్మసు వైకల్యం వ్రతానాం సఫలం కృతే ।
ఆయురారోగ్యసౌభాగ్యరాజ్యభోగాదిమాప్నుయాత్ ॥6॥

ఈవిధంగా నాలుగు మాసములు ఈ వ్రతము ఆచరించాలి. చైత్రమునుండి ఆషాఢము వరకును ఈ వ్రతమును చేసి పేలాలపిండి నింపినపాత్రను దానము చేయాలి. శ్రావణమునందు ప్రారంభించి, కార్తికము నందు కూడా వ్రతసమాప్తి చేయవచ్చును. ఈ విధంగా అఖండద్వాదశీవ్రతము చేయుటచే ఏడు జన్మలలో ఖండితములైన (అసంపూర్ణములైన) వ్రతములు సంపూర్ణఫలప్రదములగును. ఈ వ్రతము నాచరించినవానికి దీర్ఘాయువు, ఆరోగ్యము, సౌభాగ్యము, రాజ్యాది వివిధ భోగములు లభించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అఖండద్వాదశీవ్రతకథనం నామ నవత్యధికశతతమోఽధ్యాయః ॥190॥

అగ్నిమహాపురాణంలో అఖండద్వాదశీవ్రతము అనే నూట తొంబదవ అధ్యాయం సమాప్తం.

ఏక నవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబది యొకటవ అధ్యాయం

త్రయోదశీవ్రతాని – త్రయోదశీవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

త్రయోదశీవ్రతానీహ సర్వదాని వదామి తే ।
అనంగేన కృతామాదౌ వక్ష్యేఽనంగత్రయోదశీమ్ ॥1॥

అన్నిటినీ ప్రసాదించే త్రయోదశీవ్రతాన్ని గురించి ఇపుడు చెబుతాను. పూర్వమొకప్పుడు అనంగుడి (మన్మథుడి)చే చేయబడిన అనంగత్రయోదశీవ్రతమును మొదట చెబుతాను.

త్రయోదశ్యాం మార్గశీర్షే శుక్లేఽనంగహరం యజేత్ ।
మధు సంప్రాశయేద్రాత్రౌ ఘృతహోమస్తిలాక్షతైః ॥2॥

మార్గశీర్షమాసం శుక్ల త్రయోదశినాడు మన్మథుని అనంగుని చేసిన హరుని పూజించాలి.(వ్రతమునకు ముందురోజు) రాత్రి మధువును ప్రాశనము చేసి తిలాక్షతమిశ్రఘృతముతో హోమం చేయాలి.

పౌషే యోగేశ్వరం ప్రార్చ్య చందనాశీ కృతాహుతిః ।
మహేశ్వరం మౌక్తికాశీ మాఘేఽభ్యర్చ్య దివం వ్రజేత్ ॥3॥

పుష్యమాసమున చందనాహారమును భుజించి యోగేశ్వరునికి ఆహుతులనిచ్చి అర్చించాలి. మాఘమాసమున మౌక్తికజలాహారమును భుజించి, మహేశ్వరుని పూజించిన వ్రతధారి స్వర్గమును పొందును.

కాకోలం ప్రాశ్య వీరం తు ఫాల్గునే పూజయేద్వ్రతీ ।
కర్పూరాశీ సురూపం చ చైత్రే సౌభాగ్యవాన్ భవేత్ ॥4॥

ఫాల్గుణమాసములో కాకోలమును ప్రాశనము చేసి వ్రతధారి వీరభద్రుని పూజించాలి. చైత్రమాసమున సురూపుని పూజించి కర్పూరాహారమును తీసుకొనువాడు సౌభాగ్యమును పొందును.

మహారూపం తు వైశాఖే యజేజ్జాతీఫలాశ్యపి ।
లవంగాశీ జ్యేష్ఠమాసే ప్రద్యుమ్నం పూజయేద్వ్రతీ ॥5॥

వైశాఖమున మహారూపుని పూజించి జాతీఫలము భుజించాలి. జ్యేష్ఠమాసమున ప్రద్యుమ్నుని పూజించి, లవంగము భక్షించాలి.

తిలోదాశీ తథాఽఽషాఢే ఉమాభర్తారమర్చయేత్ ।
శ్రావణే గంధతోయాశీ పూజయేచ్ఛూలపాణినమ్ ॥6॥

ఆషాఢమున ఉమాపతిని పూజించి, తిలమిశ్రజలమును త్రాగాలి. శ్రావణమాసమున శూలపాణిని పూజించి సుగంధిజలము త్రాగాలి.

సద్యోజాతం భాద్రపదే ప్రాశితాగురుమర్చయేత్ ।
సువర్ణవారి సంప్రాశ్య ఆశ్వినే త్రిదశాధిపమ్ ॥7॥

భాద్రపదమాసమున సద్యోజాతుని అర్చించి, ఆగురును భక్షించవలెను. ఆశ్వయుజమున త్రిదశాధిపతి (శివుని)ని పూజించి సువర్ణజలము సేవించాలి.

విశ్వేశ్వరం కార్తికే తు మదనాశీ యజేద్వ్రతీ ।
శివం హైమం తు వర్షాంతే సంఛాద్యామ్రదలేన తు ॥8॥

వస్త్రేణ పూజయిత్వా తు దద్యాద్విప్రస్య గాం తథా ।
శయనం ఛత్రకలశాన్ పాదుకారసభాజనమ్ ॥9॥

కార్తికమున విశ్వేశ్వరుని పూజించి లవణముతో ఉపవాసముండాలి. ఈ విధంగా సంవత్సరకాలము గడచిన తరువాత సువర్ణనిర్మితలింగమును మామిడాకులు, వస్త్రములతో అలంకరించి గోవు, శయ్యను, చత్రము, కలశము, పాదుకలు, రసపూర్ణపాత్రలను బ్రాహ్మణులకు దానమీయాలి.


త్రయోదశ్యాం సితే చైత్రే రతిప్రీతియుతం స్మరన్ ।
అశోకాఖ్యం నగం లిఖ్య సిందూరరజనీముఖైః ॥10॥

అబ్దం యజేత్తు కామార్థీ కామత్రయోదశీవ్రతమ్ ॥11॥

చైత్ర శుక్ల త్రయోదశినాడు అశోకమూలమున (ఏనుగు) బొమ్మను సిందూర మరియు నల్లనిరంగులతో చిత్రించి దానిమూలమున రతిప్రీతి యుతుడైన కాముని పూజించాలి. ఇట్లు పూజించినవాడు ఒక సంవత్సరం పాటు తన సమస్తకామములను తీర్చుకొనుచున్నాడు. దీనికే 'కామత్రయోదశీవ్రత'మని పేరు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే త్రయోదశీవ్రతకథనం నామ ఏకనవత్యధికశతతమోఽధ్యాయః ॥191॥

అగ్నిమహాపురాణంలో త్రయోదశీవ్రత వ్రతమనే నూట తొంబది యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్వినవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబది రెండవ అధ్యాయం

చతుర్దశీవ్రతాని – చతుర్దశీవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వ్రతం వక్ష్యే చతుర్దశ్యాం భుక్తిముక్తిప్రదాయకమ్ ।
కార్తికే తు చతుర్దశ్యాం నిరాహారో యజేచ్ఛివమ్ ॥1॥

భుక్తి ముక్తిప్రదాయకములగు చతుర్దశీ వ్రతములను చెబుతాను. కార్తికమాసము చతుర్దశి తిథినాడు ఉపవాసము చేసి శివుని పూజించాలి.

వర్షం భోగధనాయుష్మాన్ కుర్వన్ శివచతుర్దశీమ్ ।
మార్గశీర్షే సితేఽష్టమ్యాం తృతీయాయాం మునివ్రతః ॥2॥

ద్వాదశ్యాం వా చతుర్దశ్యాం ఫలాహారో యజేత్సురమ్ ।
త్యక్త్వా ఫలాని దద్యాత్తు కుర్వన్ ఫలచతుర్దశీమ్ ॥3॥

సంవత్సరమునందలి ప్రతిమాసమునందు వచ్చు చతుర్దశినాడు 'శివచతుర్దశీవ్రతము'నుచేయువాడు భోగమును, ధనమును, దీర్ఘాయువును పొందును. మార్గశీర్ష శుక్లపక్షమున అష్టమీ, తృతీయా, ద్వాదశీ, చతుర్దశీ తిథులలో ఒకనాడు మౌనవ్రతమును పాటించుచు, ఫలములను మాత్రమే భుజించుచు దేవతాపూజ చేయాలి. కొన్ని ఫలములను త్యజించి వాటిని ఇతరులకు దానము చేయాలి.

చతుర్దశ్యామథాష్టమ్యాం పక్షయోః శుక్లకృష్ణయోః ।
అనశ్నన్ పూజయేచ్ఛంభుం స్వర్గ్యుభయచతుర్దశీమ్ ॥4॥

అటులనే రెండు పక్షములలో వచ్చు చతుర్దశీ, అష్టమీ తిథులలో ఉపవాసము చేసి శివుని పూజించాలి. ఇటువంటి ఉభయచతర్దశీవ్రతములను చేసినవానికి స్వర్గము లభించును.

కృష్ణాష్టమ్యాం తు నక్తేన తథా కృష్ణచతుర్దశీమ్ ।
ఇహ భోగానవాప్నోతి పరత్ర చ శుభాం గతిమ్ ॥5॥

కృష్ణపక్షమునందు వచ్చు అష్టమీ, చతుర్దశీ తిథులందు రాత్రిభోజనము మాత్రము చేయువాడు ఇహ లోకమున అభీష్టమైన భోగములను, పరలోకమున ఉత్తమగతులను పొందును. దీనిని 'కృష్ణచతుర్దశీవ్రత'మంటారు.

కార్తికే చ చతుర్దశ్యాం కృష్ణాయాం స్నానకృత్సుఖీ ।
ఆరాధితే మహేంద్రే తు ధ్వజాకారాసు యష్టిషు ॥6॥

కార్తీకమాసం కృష్ణచతుర్దశినాడు స్నానముచేసి ధ్వజాకారముగనుండు వెదురుగడలపై ఇంద్రుని పూజించినవాడు సుఖవంతుడవుతాడు.

తతః శుక్లచతుర్దశ్యామనంతం పూజయేద్ధరిమ్ ।
కృత్వా దర్భమయం చైవ వారిధానీ సమన్వితమ్ ॥7॥

తరువాత ప్రతిమాసము నందు శుక్ల చతుర్దశినాడు దర్భలతో అనంతుడైన విష్ణువువిగ్రహమును నిర్మించి, దానిని జలపూర్ణకలశముపై వుంచి పూజించాలి.

శాలిప్రస్థస్య పిష్టస్య పూపనామ్నః కృతస్య చ ।
అర్ధం విప్రాయ దాతవ్యమర్ధమాత్మని యోజయేత్ ॥8॥

ఆనాడు ఒక ప్రస్థము బియ్యపుపిండితో అప్పములు వండి, అందులో సగము బ్రాహ్మణులకు దానము చేసి మిగిలినసగము తాను ఉపయోగించుకొనాలి.

కర్తవ్యం సరితాం చాంతే కథాం కృత్వా హరేరితి ।
అనంతసంసారమహాసముద్రే మగ్నాన్ సమభ్యుద్ధర వాసుదేవ! ॥9॥

అనంతరూపే వినియోజయస్వ హ్యనంతరూపాయ నమో నమస్తే ।
అనేన పూజయిత్వాఽథ సూత్రం బద్ధ్వా తు మంత్రితమ్ ।
స్వకే కరే వా కంఠే వా త్వనంతవ్రతకృత్సుఖీ ॥10॥

ఈ వ్రతమును నదీతీరమునందు నిర్వహించి అనంతవ్రతకథను వినిపింపచేయాలి. "ఓ వాసుదేవా! అనంతమైన సంసారసముద్రమునందు మునిగిన మమ్ము ఉద్ధరించుము. నీ అనంతరూపమునందు మమ్ములను కలుపుకొనుము. ఓ అనంతరూపా! నీకు నమస్కారము" అని హరిని పూజించి మంత్రించిన కంకణసూత్రమును తన కంఠమునందు గాని చేతికి గాని కట్టుకొనవలెను. ఈ విధంగా 'అనంత' వ్రతమాచరించిన సాధకుడు పరమానందసంపన్నుడగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నానాచతుర్దశీవ్రతకథనం నామ ద్వినవత్యధికశతతమోఽధ్యాయః ॥192॥

అగ్నిమహాపురాణంలో అనేక చతుర్దశీవ్రతములు అనే నూట తొంబది రెండవ అధ్యాయం సమాప్తం.



త్రినవత్యధికశతతమోऽధ్యాయః - నూట తొంబది మూడవ అధ్యాయం

శివరాత్రివ్రతమ్ - శివరాత్రివ్రతం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

శివరాత్రివ్రతం వక్ష్యే భుక్తిముక్తిప్రదం శృణు ।
మాఘఫాల్గునయోర్మధ్యే కృష్ణా యా తు చతుర్దశీ ॥1॥

కామయుక్తా తు సోపోష్యా కుర్వన్జాగరణం వ్రతీ ।
శివరాత్రివ్రతం కుర్వే చతుర్దశ్యామభోజనమ్ ॥2॥

రాత్రిజాగరణేనైవ పూజయామి శివం వ్రతీ ।
ఆవాహయామ్యహం శంభుం భుక్తిముక్తిప్రదాయకమ్ ॥3॥

భుక్తి ముక్తి ప్రదమైన శివరాత్రివ్రతమును గురించి చెబుతాను వినుడు. మాఘ, ఫాల్గుణ మాసముల మధ్య వచ్చు కృష్ణచతుర్దశినాడు కోరికలుగలవాడు ఉపవాసముండి, రాత్రి జాగరణము చేసి ఇట్లు చెప్పవలెను - 'నేను చతుర్దశినాడు ఉపవాసముండి శివుని పూజించుచున్నాను. భోగమోక్షములను అనుగ్రహించు శంభువును ఆవాహనము చేయుచున్నాను'.

నరకార్ణవకోత్తారనావం శివ నమోऽస్తు తే ।
నమః శివాయ శాంతాయ ప్రజారాజ్యాదిదాయినే ॥4॥

నరకమను సముద్రమును దాటించు నౌకవంటివాడవు నీవు. నీకు నమస్సులు. నీవు మంగళమయుడవు. శాంతిస్వరూపుడవు. సంతతి సామ్రాజ్యాదుల నిచ్చువాడవు.

సౌభాగ్యారోగ్యవిద్యార్థం స్వర్గమార్గప్రదాయినే ।
ధర్మం దేహి ధనం దేహి కామభోగాది దేహి మే ॥5॥

'సౌభాగ్య, ఆరోగ్య, విద్యా, ధనములనిచ్చువాడవు. శాశ్వతసుఖానందదాయకమైన స్వర్గమునకు మార్గ నిర్దేశకుడవు. నాకు ధర్మమును, ధనమును కామభోగాదిసుఖములను అనుగ్రహింపుము'.

గుణకీర్తిసుఖం దేహి స్వర్గం మోక్షం చ దేహి మే ।
లుబ్ధకః ప్రాప్తవాన్ పుణ్యం పాపీ సుందరసేనకః ॥6॥

'నన్ను గుణ, కీర్తి, సుఖసంపన్నుని చేయుము. నాకు స్వర్గమోక్షముల నిమ్ము' - అని. ఈ విధంగా శివరాత్రివ్రతమును చేసి పాపాత్ముడైన సుందరసేనుడను వ్యాధుడు పుణ్యవంతుడైనాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే శివరాత్రికథనం నామ త్రినవత్యధికశతతమోऽధ్యాయః ॥193॥

అగ్నిమహాపురాణంలో శివరాత్రివ్రతం అనే నూట తొంబది మూడవ అధ్యాయం సమాప్తం.



చతర్నవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబది నాలుగవ అధ్యాయం

అశోకపూర్ణిమాదివ్రతమ్ – అశోకపూర్ణిమాదివ్రతం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

అశోకపూర్ణిమాం వక్ష్యే భూధరం చ భువం యజేత్ ।
ఫాల్గున్యాం సితపక్షాయాం వర్షం స్యాద్భుక్తిముక్తిభాక్ ॥1॥

అశోకపూర్ణిమావ్రతాన్ని గురించి చెబుతాను. ఫాల్గుణ శుక్ల పూర్ణిమనాడు శ్రీవరాహమూర్తిని, భూదేవిని పూజించాలి. ఈ వ్రతమును సంవత్సరకాలము ఆచరించినవాడు భుక్తి ముక్తులను పొందుతాడు.

కార్తిక్యాం తు వృషోత్సర్గం కృత్వా నక్తం సమాచరేత్ ।
శైవం పదమవాప్నోతి వృషవ్రతమిదం పరమ్ ॥2॥

కార్తిక పూర్ణిమనాడు వృషోత్సర్గము చేసి, రాత్రి వ్రతమును అనుష్ఠించినవాడు శివలోకమును పొందును. దీనికే శ్రేష్ఠమైన 'వృషోత్సర్గవ్రతమ'ని చెబుతారు.

పిత్ర్యా యాఽమావాసీ(స్యా) తస్యాం పితౄణాం దత్తమక్షయమ్ ।
ఉపోష్యాబ్దం పితౄనిష్ట్వా నిష్పాపః స్వర్గమాప్నుయాత్ ॥3॥

ఆశ్వయుజమున పితృపక్ష అమావాస్యనాడు పితృదేవతల నుద్దేశించి చేసిన దానము అక్షయమైన ఫలాలను కలుగచేయును. ఏ సంవత్సరమందయినా ఈ అమావాస్యనాడు నిరాహారియై పితృపూజ చేయువాడు పాపముక్తుడై స్వర్గమును పొందుతాడు.

పంచదశ్యాం చ మాఘస్య పూజ్యాజం స్వర్గమాప్నుయాత్ ।
వక్ష్యే సావిత్ర్యమావాస్యాం భుక్తిముక్తికరీం శుభామ్ ॥4॥

మాఘమాసం అమావాస్యనాడు బ్రహ్మను పూజించినవాడు సకల అభీష్టాలను పొందుతాడు. ఇపుడు భుక్తిముక్తుల ననుగ్రహించే శుభప్రదమగు 'వటసావిత్రీ వ్రతము'ను గురించి చెబుతాను.

పంచదశ్యాం వ్రతీ జ్యేష్ఠే వటమూలే మహాసతీమ్ ।
త్రిరాత్రోపోషితా నారీ సప్తధాన్యైః ప్రపూజయేత్ ॥5॥

ఈ వ్రతము నాచరించు స్త్రీ మూడుదినములు ఉపవాసం చేసి, జ్యేష్ఠ అమావాస్యనాడు వటవృక్ష మూలమునందు మహాపతివ్రతయగు సావిత్రిని సప్తధాన్యములతో పూజించాలి.

ప్రరూఢైః కంఠసూత్రైశ్చ రజన్యాం కుంకుమాదిభిః ।
వటావలంబనం కృత్వా నృత్యగీతైః ప్రభాతకే ॥6॥

రాత్రి చివరిఝామున, ఆ వటవృక్షమునకు కంఠసూత్రమును చుట్టి, కుంకుమాదులతో దానిని పూజించాలి. ప్రభాతసమయమున ఆ వటవృక్షసమీపమున దేవిని నృత్యగీతములతో అర్చించాలి.

నమః సావిత్ర్యై సత్యవతే నైవేద్యం చార్పయేద్ద్విజే।
వేశ్మ గత్వా ద్విజాన్ భోజ్య స్వయం భుక్త్వా విసర్జయేత్ ॥7॥

సావిత్రీ ప్రీయతాం దేవీ సౌభాగ్యాదికమాప్నుయాత్ ॥8॥

'నమః సావిత్ర్యై సత్యవతే' అనుచు సావిత్రీ సత్యవంతులకు నమస్కరించి, వారికి నివేదించిన నైవేద్యమును బ్రాహ్మణునకు దానం చేయాలి. తరువాత ఇంటికి చేరి బ్రాహ్మణులకు భోజనము చేయించి తరువాత తాను భుజించాలి. 'సావిత్రీదేవీ ప్రీయతామ్' అని అనుచు వ్రతసమాప్తి చేయవలెను. ఇట్లు చేసిన స్త్రీ సౌభాగ్యాది సుఖములను పొందును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అశోకపూర్ణిమాది వ్రతం నామ చతుర్నవత్యధికశతతమోఽధ్యాయః ॥194॥

అగ్నిమహాపురాణంలో అశోకపూర్ణిమాది వ్రతం అనే నూట తొంబది నాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచ నవత్యధికశతతమోఽధ్యాయః - నూట తొంబది అయిదవ అధ్యాయం

వారవ్రతాని - వారవ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వారవ్రతాని వక్ష్యామి భుక్తిముక్తిప్రదాని హి ।
కరః పునర్వసుః సూర్యే స్నానే సర్వౌషధీ శుభా ॥1॥

శ్రాద్ధీ చాదిత్యవారే తు సప్తజన్మస్వరోగభాక్ ।

భుక్తి ముక్తి ప్రదాలయిన వారవ్రతాలను గురించి ఇపుడు చెబుతాను. ఆదివారము నాడు హస్త, పునర్వసు నక్షత్రములు వచ్చినపుడు పవిత్రమగు సర్వౌషధిజలముతో స్నానము చేసి శ్రాద్ధముచేయువాడు ఏడు జన్మలలో ఎటువంటి రోగముచేతను పీడించబడడు.

సంక్రాంతౌ సూర్యవారో యః సోఽర్కస్య హృదయః శుభః ॥2॥

కృత్వా హస్తే సూర్యవారం నక్తేనాబ్దం స సర్వభాక్ ।
చిత్రాభసోమవారాణి సప్త కృత్వా సుఖీ భవేత్ ॥3॥

సంక్రాంతిపండుగ భానువాసరమున వచ్చిన అది మంగళకరమైన 'ఆదిత్యహృదయ'మనబడినది. ఆ దినమున గాని, హస్తనక్షత్రయుక్త భానువారము నందు గాని, ఒక సంవత్సరకాలము నక్తవ్రతము చేయువానికి సర్వమూ సిద్ధించును. చిత్రానక్షత్రయుక్త సోమవారవ్రతములు ఏడింటిని చేసినవాడు సుఖవంతుడగును.

స్వాత్యాం గృహీత్వా చాంగారం సప్తనక్త్యార్తివర్జితః ।
విశాఖాయాం బుధం గృహ్య సప్తనక్తీ గ్రహార్తినుత్ ॥4॥

స్వాతీనక్షత్రయుక్త మంగళవారమునాడు ఏడు మంగళ నక్తవ్రతములు చేయువాడు అన్ని కష్టములనుండి విముక్తుడగును. విశాఖానక్షత్రయుక్త బుధవారమున ఆరంభించి ఏడు బుధవార నక్తవ్రతములు ఆచరించువాడు బుధగ్రహపీడ నుండి విముక్తుడగును.

అనురాధే దేవగురుం సప్తనక్తీ గ్రహార్తినుత్ ।
శుక్రం జ్యేష్ఠాసు సంగృహ్య సప్తనక్తీ గ్రహార్తినుత్ ।
మూలే శనైశ్చరం గృహ్య సప్తనక్తీ గ్రహార్తినుత్ ॥5॥

అనూరాధానక్షత్రయుక్త గురువారము నాడు ప్రారంభించి ఏడు గురువారనక్తవ్రతములు చేయువాడు బృహస్పతిగ్రహపీడనుండి విముక్తుడగును. జ్యేష్ఠానక్షత్రయుక్త శుక్రవారమునాడు ప్రారంభించి ఏడు శుక్రవారనక్తవ్రతములు చేయువాడు శుక్రగ్రహపీడనుండి విముక్తుడగును. మూలనక్షత్రయుక్త శనివారము నాడు ఆరంభించి ఏడు శనివారనక్తవ్రతములు చేయువాడు శనిగ్రహపీడనుండి విముక్తుడగును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వారవ్రతవర్ణనం నామ పంచనవత్యధికశతతమోఽధ్యాయః ॥195॥

అగ్నిమహాపురాణంలో వారవ్రత వర్ణనం అనే నూట తొంబది అయిదవ అధ్యాయం సమాప్తం.

షణ్ణవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబది ఆరవ అధ్యాయం

నక్షత్రవ్రతాని – నక్షత్రవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

నక్షత్రవ్రతకం వక్ష్యే భే హరిః పూజితోఽర్థదః ।
నక్షత్రపురుషం చాదౌ చైత్రమాసే హరిం యజేత్ ॥1॥

ఇపుడు నక్షత్రవ్రతములను గురించి చెబుతాను. ఆయా నక్షత్రవిశేషములందు అర్చించబడిన శ్రీమహావిష్ణువు (వ్రతధారుల) సకల అభీష్టాలను నెరవేర్చుతాడు. అన్నిటికన్నా ముందు నక్షత్రపురుషుడైన శ్రీమహావిష్ణువును చైత్రమాసమునందు పూజించాలి.

మూలే పాదౌ యజేజ్జంఘే రోహిణీష్వర్చయేద్ధరిమ్ ।
జానునీ చాశ్వినీయోగే ఆషాఢాసూరుసంజ్ఞకే ॥2॥

మేఢ్రం పూర్వోత్తరాస్వేవ కటిం వై కృత్తికాసు చ ।
పార్శ్వే భాద్రపదాభ్యాం తు కుక్షిం వై రేవతీషు చ ॥3॥

స్తనౌ చైవానురోధాసు ధనిష్ఠాసు చ పృష్ఠకమ్ ।
భుజౌ పూజ్యౌ విశాఖాసు పునర్వస్వంగులీర్యజేత్ ।
ఆశ్లేషాసు నఖాన్ పూజ్య కంఠం జ్యేష్ఠాసు పూజయేత్ ॥4॥

మూలానక్షత్రమున శ్రీమహావిష్ణువుయొక్క చరణకమలములను, రోహిణీనక్షత్రమున జంఘలను అశ్వినీనక్షత్రమున మోకాళ్ళను, పూర్వాషాఢ–ఉత్తరాషాఢలందు ఊరుద్వయమును, పూర్వఫల్గుణ–ఉత్తరఫల్గుణుల యందు మేఢ్రమును, కృత్తికయందు కటిప్రదేశమును, పూర్వాభాద్ర–ఉత్తరాభాద్రలందు పార్శ్వములను, రేవతీ నక్షత్రమునందు కుక్షిని, అనూరాధయందు స్తనద్వయమును, ధనిష్ఠయందు పృష్ఠభాగమును, విశాఖయందు భుజద్వయమును, పునర్వసునందు వ్రేళ్ళను, ఆశ్లేషయందు నఖములను, జ్యేష్ఠయందు కంఠమును (పూజించాలి).

శ్రోత్రే విష్ణోశ్చ శ్రవణే ముఖం పుష్యే హరేర్యజేత్ ॥5॥

యజేత్స్వాతిషు దంతాగ్రమాస్యం వారుణభేఽర్చయేత్ ।
మఘాసు నాసాం నయనే మృగశీర్షే లలాటకమ్ ॥6॥

చిత్రాసు చార్ద్రాసు కచానబ్దాంతే స్వర్ణకం హరిమ్ ।
గుడపూర్ణే ఘటేఽభ్యర్చ్య శయ్యాగోఽర్థాదిదక్షిణా ॥7॥

శ్రవణమునందు కర్ణములను, పుష్యమియందు వదనమును, స్వాతియందు దంతాగ్రములను, శతభిషము నందు ముఖము(నోరు)ను, మఘయందు నాసికను, మృగశిరయందు నేత్రములను, చిత్రయందు లలాటమును,

ఆర్ద్రయందు కేశసమూహమును పూజించాలి. సంవత్సరాంతమున బెల్లముతో నింపినకలశముపై శ్రీమహావిష్ణువుయొక్క స్వర్ణమూర్తిని పూజించి, బ్రాహ్మణులకు దక్షిణలతో పాటు శయ్యా, గో, ధనాది వస్తువులను దానము చేయాలి.

నక్షత్రపురుషో విష్ణుః పూజనీయః శివాత్మకః ।
శాంభవనీయవ్రతకృన్మాసభే పూజయేద్ధరిమ్ ॥8॥

కార్తికే కృత్తికాయాం చ మృగశీర్షే మృగాస్యకే ।
నామభిః కేశవాద్యైస్తు అచ్యుతాయ నమోఽపి వా ॥9॥

సర్వపూజ్యుడు నక్షత్రపురుషుడు అయిన శ్రీమహావిష్ణువునకు శివునకు భేదము లేదు. శాంభవీయవ్రతం ఆచరించువాడు కృత్తికాసంబంధమగు కార్తికమాసమునందు, మృగశీర్ష సంబంధమగు మార్గశీర్షమాసము నందు కేశవాది నామములతో గాని, 'అచ్యుతాయ నమః' ఇత్యాది మంత్రముతో గాని శ్రీమహావిష్ణువును పూజించాలి.

కార్తికే కృత్తికాభేఽహ్ని మాసనక్షత్రగం హరిమ్ ।
శాంభవాయనీవ్రతకం కరిష్యే భుక్తిముక్తిదమ్ ॥10॥

"నేను కార్తికమాసముయొక్క కృత్తికాసంబంధమైన పూర్ణిమనాడు మాస నక్షత్రములందు స్థితుడగు శ్రీహరిని పూజింతును. భుక్తి ముక్తి ప్రదమగు శాంభవీయవ్రతమును ఆచరించెదను" అని సంకల్పము చేసుకోవాలి

కేశవాది మహామూర్తిమచ్యుతం సర్వదాయకమ్ ।
ఆవాహయామ్యహం దేవమాయురారోగ్యవృద్ధిదమ్ ॥11॥

'కేశవాదిమూర్తులందు వసించువాడు, ఆయురారోగ్యములను వృద్ధిచేయువాడు, దైవము అయిన అచ్యుతుని ఆవాహము చేయుచున్నాను' అని ఆవాహనం చేయాలి.

కార్తికాదౌ సదా దేయమన్నం మాసచతుష్టయమ్ ।
ఫాల్గునాదౌ చ కృశరమాషాఢాదౌ చ పాయసమ్ ॥12॥

కార్తికమునుండి (మాఘము వరకు) నాలుగు మాసములు అన్నదానము చేయాలి. ఫాల్గుణము నుండి (ఆషాఢము వరకు) ముద్గాన్నము, ఆషాఢమునుండి (ఆశ్వయుజము వరకు) పాయసము దానం చేయాలి.

దేవాయ బ్రాహ్మణేభ్యశ్చ నక్తం నైవేద్యమాశయేత్ ।
పంచగవ్యజలే స్నాతస్తస్యైవ ప్రాశనాచ్ఛుచిః ॥13॥

రాత్రియందు శ్రీమహావిష్ణువునకు, బ్రాహ్మణులకు నైవేద్యము సమర్పించాలి. పంచగవ్యజలముతో స్నానము చేసి, దానిని సేవించుటవలన పవిత్రుడవుతాడు.

అర్వాగ్విసర్జనాద్ద్రవ్యం నైవేద్యం సర్వముచ్యతే ।
విసర్జితే జగన్నాథే నిర్మాల్యం భవతి క్షణాత్ ॥14॥

ఉద్వాసనకు ముందు జగన్నాథునకు సమర్పించినదంతయు నైవేద్యమనబడును. ఉద్వాసన చెప్పిన వెంటనే ఆ నైవేద్యమంతయు నిర్మాల్యమగును. తరువాత క్రిందివిధంగా ప్రార్థించాలి.

నమో నమస్తేఽచ్యుత మే క్షయోఽస్తు పాపస్య వృద్ధిం సముపైతు పుణ్యమ్ ।
ఐశ్వర్యవిత్తాది సదాఽక్షయం మేఽక్షయం చ మా సంతతిరభ్యుపైతి ॥15॥

'అచ్యుతా! నీకు నమస్కారము. నా పాపములు నశించుగాక! పుణ్యము వృద్ధినొందుగాక! నా ఐశ్వర్య ధనములు సదా అక్షయములగుగాక! నా సంతానపరంపర వృద్ధిపొందుగాక!

యథాఽచ్యుతస్త్వం పరతః పరస్తాత్ స బ్రహ్మభూతః పరతః పరాత్మన్ ।
తథాఽచ్యుతం త్వం కురు వాంఛితం మే మయా కృతం పాపహరాప్రమేయ ॥16॥

అచ్యుతానంత! గోవింద! ప్రసీద! యదభీప్సితమ్ ।
అక్షయం మామమేయాత్మన్ కురుష్వ పురుషోత్తమ! ॥17॥

'ఓ అచ్యుతా! నీవు పరము కన్నా పరుడవై, బ్రహ్మవై, నీ మర్యాదాసీమనుండి నీవెట్లు చ్యుతుడవు కావో, అట్లే నా మనోవాంఛితకార్యములను సఫలము చేయుము. ఓ పాపవినాశకా! నేను చేసిన పాపముల తొలగించుము. అచ్యుతా! అనంతా! గోవిందా! అప్రమేయస్వరూపా! పురుషోత్తమా! నన్ను అనుగ్రహించి నా అభీష్టములైన పదార్థములను అక్షయము చేయుము" అని.

సప్తవర్షాణి సంపూజ్య భుక్తిముక్తిమవాప్నుయాత్ ।

ఈ విధముగ ఏడు సంవత్సరములు శ్రీహరిని పూజించినవాడు భోగమోక్షములను పొందును.

అనంతవ్రతమాఖ్యాస్యే నక్షత్రవ్రతకేఽర్థదమ్ ॥18॥

మార్గశీర్షే మృగశిరే (శీర్షే) గోమూత్రాశీ యజేద్ధరిమ్ ।
అనంతం సర్వకామానామనంతో భగవాన్ ఫలమ్ ॥19॥

దదాత్యనంతం చ పునస్తదేవాన్యత్ర జన్మని ।
అనంతపుణ్యోపచయం కరోత్యేతన్మహావ్రతమ్ ॥20॥

యథాభిలషితప్రాప్తిం కరోత్యక్షయమేవ చ ।

ఈ నక్షత్రవ్రత సందర్భమున సకలాభీష్టప్రదమగు 'అనంతవ్రతము'ను గురించి చెప్పెదను. మార్గశీర్ష మాసమందు మృగశీర్షనక్షత్రము వచ్చినపుడు గోమూత్ర ప్రాశనము చేసి శ్రీహరిని పూజించాలి. ఈ అనంతుడు సర్వకామప్రదాత. అనంతఫలములనిచ్చువాడు. ఈ వ్రతము చేయువానికి రాబోవు జన్మలలో కూడా అనంతఫలము లభించును. ఈమహావ్రతమువలన అనంతమహాపుణ్యము లభించును. ఈ వ్రతము అభిలషిత వస్తువుల నిచ్చుటే గాక, వాటిని అక్షయములు కూడా చేయును.

పాదాది పూజ్యం నక్తే తు భుంజీయాత్తైలవర్జితమ్ ॥21॥

ఘృతేనానంతముద్దిశ్య హోమో మాసచతుష్టయమ్ ।
చైత్రాదౌ శాలినా హోమః పయసా శ్రావణాదిషు ॥22॥

అనంతుని చరణకమలాదులను పూజించి, రాత్రిపూట తైలరహితమగు భోజనం చేయాలి. అనంతుని ఉద్దేశించి మార్గశీర్షము నుండి నాలుగు మాసములు (ఫాల్గుణము వరకు) ఘృతముతోను, చైత్రము నుండి (ఆషాఢము వరకు) బియ్యముతోను, శ్రావణము నుండి (కార్తికము వరకు) క్షీరముతోను హోమం చేయాలి.

మాంధాతాఽభూద్యువనాశ్వాదనంతవ్రతకాత్సుతః ॥23॥

ఈ అనంతవ్రతమును ఆచరించుట చేతనే యవనాశ్వునకు మాంధాత అను పుత్రుడు జన్మించెను.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నక్షత్రవ్రతవర్ణనం నామ షణ్ణవత్యధికశతతమోఽధ్యాయః ॥196॥

అగ్నిమహాపురాణంలో నక్షత్రవ్రతములు అనే నూట తొంబది ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తనవత్యధికశతతమోఽధ్యాయః - నూట తొంబది యేడవ అధ్యాయం

దివసవ్రతాని - దినవ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

దివసవ్రతకం వక్ష్యే హ్యాదౌ ధేనువ్రతం వదే ।
యశ్చోభయముఖీం దద్యాత్ప్రభూతకనకాన్వితామ్ ॥1॥

దినం పయోవ్రతస్తిష్ఠేత్స యాతి పరమం పదమ్ ।
త్ర్యహం పయోవ్రతం కృత్వా కాంచనం కల్పపాదపమ్ ।
దత్త్వా బ్రహ్మపదం యాతి కల్పవృక్షవ్రతం స్మృతమ్ ॥2॥

ఇపుడు ప్రతిదినము చేయదగిన వ్రతములను గురించి చెబుతాను. మొదట ధేనువ్రతమును గురించి చెబుతాను. ముఖము, తోకభాగములను బంగారుతాపడముతో చేసిన ధేనువును గోదానము చేసి, ఒకదినము పయోవ్రతమును చేయువాడు పరమపదమును పొందుతాడు. మూడుదినములు పయోవ్రతము చేసి, స్వర్ణమయకల్పవృక్షమును దానము చేయువాడు బ్రహ్మపదమును పొందుతాడు. దీనికి 'కల్పవృక్షవ్రత' మని పేరు.

దద్యాద్వింశత్పలాదూర్ధ్వం మహీం కృత్వా తు కాంచనీమ్ ॥3॥
దినం పయోవ్రతస్తిష్ఠేద్రుద్రగః స్యాద్దివావ్రతీ ।

ఇరువది పలముల కంటె అధికమగు స్వర్ణముతో పృథివిని చేయించి, దానిని దానము చేసి, ఒకరోజు పయోవ్రతము చేసి, పగటియందు మాత్రము వ్రతమునాచరించువాడు రుద్రలోకమును పొందుతాడు.

పక్షే పక్షే త్రిరాత్రం తు భక్తేనైకేన యః క్షపేత్ ॥4॥
విపులం ధనమాప్నోతి త్రిరాత్రవ్రతకృద్దినమ్ ।

ప్రతి పక్షమునందు మూడురాత్రులు ఏకభుక్తము చేయు వ్రతధారి, పగలు నిరాహారుడై 'త్రిరాత్రవ్రతము' చేయువాడు అమితమైన సంపదను పొందుతాడు.

మాసే మాసే త్రిరాత్రాశీ ఏకభుక్తీ గణేశతామ్ ॥5॥

ప్రతి మాసమునందు మూడు ఏకభుక్తనక్తవ్రతములు చేయువాడు గణపతిసాయుజ్యమును పొందుతాడు.

యస్త్రిరాత్రవ్రతం కుర్యాత్సముద్దిశ్య జనార్దనమ్ ।
కులానాం శతమాదాయ స యాతి భవనం హరేః ॥6॥

జనార్దనుని ఉద్దేశించి త్రిరాత్రవ్రతము ఆచరించువాడు తన నూరు కులములతో వైకుంఠమును చేరుచున్నాడు.

నవమ్యాం తు సితే పక్షే నరో మార్గశిరస్యథ ।
ప్రారభేత త్రిరాత్రాణాం వ్రతం తు విధివద్వ్రతీ ॥7॥

మార్గశీర్ష శుక్ల నవమినుండి యథావిధి వ్రతధారి 'త్రిరాత్రివ్రతము'ను ఆరంభించాలి.

ఓం నమో భగవతే వాసుదేవాయ సహస్రం వా శతం జపేత్ ।
అష్టమ్యామేకభుక్తాశీ దినత్రయముపావసేత్ ॥8॥

'ఓం నమో భగవతే వాసుదేవాయ' అను మంత్రమును వేయి పర్యాయములు లేదా వంద పర్యాయములు జపం చేయాలి. అష్టమినాడు ఏకభుక్తవ్రతముచేసి, తరువాత వరుసగా మూడు రోజులు (నవమి, దశమి, ఏకాదశి) ఉపవాసము వుండాలి.

ద్వాదశ్యాం పూజయేద్విష్ణుం కార్తికే కారయేద్వ్రతమ్ ।
విప్రాన్ సంభోజ్య వస్త్రాణి శయనాన్యాసనాని చ ॥9॥

ఛత్రోపవీతపాత్రాణి దదత్సంప్రార్థయేద్విజాన్ ।
వ్రతేఽస్మిన్ దుష్కరే చాపి వికలం యదభూన్మమ ॥10॥

భవద్భిస్తదనుజ్ఞాతం పరిపూర్ణం భవత్వితి ।
భుక్తభోగో వ్రజేద్విష్ణుం త్రిరాత్రవ్రతకవ్రతీ ॥11॥

ద్వాదశినాడు శ్రీమహావిష్ణువును పూజించాలి. ఈవ్రతమును కార్తికమాసమందు చేయాలి. వ్రత సమాప్తియందు బ్రాహ్మణులకు భోజనం పెట్టి, వారికి వస్త్ర, శయ్యా, ఆసన, ఛత్ర, యజ్ఞోపవీత, పాత్రలను దానం చేయాలి. దాన సమయమున బ్రాహ్మణులతో ఇట్లు చెప్పాలి – "దుష్కరమగు ఈ వ్రతము నాచరించు సమయమున నా వలన దొరలిన లోపములన్నియు మీ అనుగ్రహముచే తొలగిపోవుగాక! ఈ త్రిరాత్రవ్రతము చేయువాడు ఇహలోకమున భోగములు అనుభవించి, మరణానంతరము శ్రీమహావిష్ణుసన్నిధిని చేరును.

కార్తికవ్రతకం వక్ష్యే భుక్తిముక్తిప్రదాయకమ్ ।
దశమ్యాం పంచగవ్యాశీ ఏకాదశ్యాముపోషితః ॥12॥

(కార్తికస్య సితేఽభ్యర్చ్య విష్ణుం దేవో విమానగః ।
చైత్రే త్రిరాత్రం నక్తాశీ అజాపంచప్రదః సుఖీ ॥13॥

ఇపుడు భుక్తిముక్తిప్రదమగు కార్తికవ్రతమును గూర్చి చెబుతాను. దశమినాడు పంచగవ్యప్రాశనము చేసి, ఏకాదశినాడు ఉపవాసముండాలి. కార్తిక శుక్ల ద్వాదశినాడు విష్ణువును పూజించినవాడు విమానముపై సంచరించు భాగ్యమును పొందును. చైత్రమున త్రిరాత్రవ్రతము నాచరించి, రాత్రిమాత్రమే భోజనము చేయుచు, వ్రతాంతమున అయిదు మేకలను దానము చేసినవాడు సుఖసంపదను పొందును.

త్రిరాత్రం పయసః పానముపవాసపరస్త్ర్యహమ్) ।
షష్ఠ్యాది కార్తికే శుక్లే కృచ్ఛ్రో మాహేంద్ర ఉచ్యతే ॥14॥

కార్తిక శుక్ల షష్ఠి మొదలు మూడుదినములు పాలుమాత్రము త్రాగి తరువాత మూడుదినములు ఉపవాసము చేయు వ్రతమునకు 'మహేంద్రకృచ్ఛ్రవ్రత' మని పేరు.

పంచరాత్రం పయః పీత్వా దధ్యాహారో హ్యుపోషితః ।
ఏకాదశ్యాం కార్తికే తు కృచ్ఛ్రోఽయం భాస్కరోఽర్థదః ॥15॥


కార్తిక శుక్లైకాదశినాడు 'పాంచరాత్రవ్రతము'ను ప్రారంభించవలెను. మొదటిదినమున పాలు, రెండవ దినమున పెరుగు తీసుకొని, మూడవదినము నుండి మూడుదినములు ఉపవాసము చేయాలి. ఇది 'భాస్కర కృచ్ఛ్రవ్రతము.

యవాగూం యావకం శాకం దధి క్షీరం ఘృతం జలమ్ ।
పంచమ్యాది సితే పక్షే కృచ్ఛ్రః సంతాపనః స్మృతః ॥16॥

శుక్ల పంచమి నుండి ప్రారంభించి ఆరు దినములు వరుసగా యవలగంజి, శాకములు, పెరుగు, పాలు, నేయి, జలమును ఆహారముగా గ్రహించాలి. దీనికి 'సాంతపన కృచ్ఛ్రము' అని పేరు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దివసవ్రతకథనం నామ సప్తనవత్యధికశతతమోఽధ్యాయః ॥197॥

అగ్నిమహాపురాణంలో దినవ్రతములు అనే నూట తొంబది యేడవ అధ్యాయం సమాప్తం.



అష్టనవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబది యెనిమిదవ అధ్యాయం

మాసవ్రతాని – మాసవ్రతములు

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

మాసవ్రతకమాఖ్యాస్యే భుక్తిముక్తిప్రదాయకమ్ ।
ఆషాఢాదిచతుర్మాసమభ్యంగం వర్జయేత్సుధీః ॥1॥

నేనిపుడు భుక్తి ముక్తిదాయకములగు మాసవ్రతాలను చెబుతాను. ఆషాఢాది నాలుగు మాసములందు అభ్యంగస్నానము విసర్జించాలి. దీనివలన బుద్ధిమంతుడగును.

వైశాఖే పుష్పలవణం త్యక్త్వా గోదో నృపో భవేత్ ।
గోదో మాసోపవాసీ చ భీమవ్రతకరో హరిః ॥2॥

వైశాఖమాసమున పుష్పములను, లవణమును త్యజించి గోదానము చేయువాడు రాజ్యమును పొందును. ఒక మాసము ఉపవాసముండి గోదానం చేయువాడు, దుష్కరమగు ఈ 'భీమవ్రత' ప్రభావముచే విష్ణుసాయుజ్యమును పొందును.

ఆషాఢాదిచతుర్మాసం ప్రాతఃస్నాయీ చ విష్ణుగః ।
మాఘే మాస్యథ చైత్రే వా గుడధేనుప్రదో భవేత్ ॥3॥

గుడవ్రతస్తృతీయాయాం గౌరీశః స్యాన్మహావ్రతీ ।
మార్గశీర్షాదిమాసేషు నక్తకృద్విష్ణులోకభాక్ ॥4॥

ఆషాఢాది నాలుగు మాసములందు నియమపూర్వకముగ ప్రాతఃస్నానము చేయువాడు విష్ణులోకము చేరును. మాఘమాసము తృతీయనాడు లేదా చైత్ర తృతీయనాడు గుడ(బెల్ల)మును, ధేనువును దానము చేయుట 'గుడధేనువ్రతము'. ఈ వ్రతమును చేయువాడు శివస్వరూపుడగును. మార్గశీర్షాదిమాసములలో నక్తవ్రతము ఆచరించువాడు విష్ణులోకమునకు యోగ్యుడగును.

ఏకభుక్తవ్రతీ తద్వద్ద్వాదశీవ్రతకం పృథక్ ।
ఫలవ్రతీ చతుర్మాసం ఫలం త్యక్త్వా ప్రదాపయేత్ ॥5॥

ఏకభుక్తవ్రతము నారంభించువాడు, ఆ విధముగనే వేరుగా 'ద్వాదశీవ్రత'పాలనము కూడా చేయవచ్చును. ఫలవ్రతముచేయువాడు చాతుర్మాస్యమున ఫలములు పరిత్యజించి వాటిని దానం చేయాలి.

శ్రావణాదిచతుర్మాసం వ్రతైః సర్వం లభేద్వ్రతీ ।
ఆషాఢస్య సితే పక్ష ఏకాదశ్యాముపోషితః ॥6॥

చాతుర్మాస్యవ్రతానాం తు కుర్వీత పరికల్పనమ్ ।
ఆషాఢ్యాం చాథ సంక్రాంతౌ కర్కటస్య హరిం యజేత్ ॥7॥

శ్రావణము మొదలు నాలుగు మాసములలో వ్రతమునాచరించుటచేత సర్వమును పొందవచ్చును. చాతుర్మాస్యము నిట్లు ఆచరించవలెను – ఆషాఢ శుక్ల ఏకాదశినాడు ఉపవాసం వుండాలి. ఆషాఢమున వచ్చు కర్కటసంక్రాంతియందు శ్రీమహావిష్ణువును పూజించాలి.

ఇదం వ్రతం మయా దేవ గృహీతం పురతస్తవ ।
నిర్విఘ్నాం సిద్ధిమాయాతు ప్రసన్నే త్వయి కేశవ! ॥8॥

గృహీతేஉస్మిన్ వ్రతే దేవ యద్యపూర్ణే మ్రియే హ్యహమ్ ।
తన్మే భవతు సంపూర్ణం త్వత్ప్రసాదాజ్జనార్దన! ॥9॥

'దేవా! నేను నీ సమక్షమున ఈ వ్రతమును స్వీకరించుచున్నాను. కేశవా! నీ అనుగ్రహముచే ఇది నిర్విఘ్నముగ సిద్ధించుగాక! దేవాధిదేవా! జనార్దనా! ఈ వ్రతారంభము తరువాత నేను మరణించినచో నీ కృపచే ఇది పరిపూర్ణమగుగాక!' అని ప్రార్థించాలి.

మాంసాది త్యక్త్వా విప్రః స్యాత్తైలత్యాగీ హరిం యజేత్ ।
ఏకాంతరోపవాసీ చ త్రిరాత్రీ విష్ణులోకభాక్ ॥10॥

వ్రతమాచరించు విప్రుడు మాంసాదులను, తైలమును వర్జించి శ్రీమహావిష్ణువును పూజించాలి. రోజు విడచి రోజు ఉపవాసము చేయుచు 'త్రిరాత్రవ్రతము' ఆచరించువాడు విష్ణులోకమును పొందును.

చాంద్రాయణీం విష్ణులోకీ మౌనీ స్యాన్ముక్తిభాజనమ్ ।
ప్రాజాపత్యవ్రతీ స్వర్గీ సక్తుయావకభక్షకః ॥11॥

దుగ్ధాద్యాహారవాన్ స్వర్గీ పంచగవ్యాంబుభుక్ తథా ।
శాకమూలఫలాహారీ నరో విష్ణుపురీం వ్రజేత్ ॥12॥

చాంద్రాయణము చేయువాడు విష్ణులోకమున కేగును. మౌనవ్రతము పాటించువాడు మోక్షమునకు అధికారి అగును. ప్రాజాపత్యవ్రతము నాచరించువాడు స్వర్గమును చేరును. సక్తువులను, యవలను తినుచు, క్షీరాదులు సేవించుచు లేదా పంచగవ్యములను, జలములను గ్రహించుచు 'కృచ్ఛ్రవ్రతము' చేయువాడు స్వర్గము చేరును. అటులనే శాక, మూల, ఫలాహారములను మాత్రము భుజించుచు 'కృచ్ఛ్రవ్రతము' చేయువాడు వైకుంఠమును చేరును.

మాంసవర్జీ యవాహారో రసవర్జీ హరిం వ్రజేత్ ।

మాంసమును, రసములను పరిత్యజించి యవలు మాత్రము భుజించువాడు శ్రీహరిసాన్నిధ్యమును చేరును.

కౌముదవ్రతమాఖ్యాస్యే ఆశ్వినే సముపోషితః ॥13॥

ద్వాదశ్యాం పూజయేద్విష్ణుం ప్రలిప్యాబ్జోత్పలాదిభిః ।
ఘృతేన తిలతైలేన దీపనైవేద్యమర్పయేత్ ॥14॥

ఓం నమో వాసుదేవాయ మాలత్యా మాలయా యజేత్ ।
ధర్మకామార్థమోక్షాంశ్చ ప్రాప్నుయాత్కౌముదవ్రతీ ॥15॥

సర్వం లభేద్ధరిం ప్రార్చ్య మాసోపవాసకవ్రతీ ॥16॥

ఇపుడు 'కౌముదవ్రతము'ను గూర్చి చెప్పెదను. అశ్వయుజ శుక్ల ఏకాదశినాడు ఉపవాసముండి, ద్వాదశి నాడు శ్రీమహావిష్ణువు అవయవములకు చందనాదులు పూసి, ఉత్పలాదులతో పూజించాలి. తరువాత తైలదీపమును సమర్పించి, ఘృతపక్వాన్నమును నైవేద్యమిడవలెను. 'ఓం నమో వాసుదేవాయ' అను మంత్రము నుచ్చరించుచు, శ్రీమహావిష్ణువునకు మాలతీపుష్పములు సమర్పించి వ్రతసమాప్తి చేయాలి. ఈ విధంగా కౌముదవ్రతముచేయువాడు ధర్మ – అర్థ – కామ – మోక్షములను స్వాధీనము చేసుకొనును. మాసోపవాసము చేయువాడు శ్రీహరిని అర్చించి అన్నిటినీ పొందగలడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మాసవ్రతకథనం నామ అష్టనవత్యధికశతతమోఽధ్యాయః ॥198॥

అగ్నిమహాపురాణంలో మాసవ్రతములు అనే నూట తొంబది యెనిమిదవ అధ్యాయం సమాప్తం.



నవనవత్యధికశతతమోఽధ్యాయః - నూట తొంబది తొమ్మిదవ అధ్యాయం

నానావ్రతాని - నానావిధవ్రతములు

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

ఋతువ్రతాన్యహం వక్ష్యే భుక్తిముక్తిప్రదాతాని తే ।
ఇంధనాని తు యో దద్యాద్వర్షాది చతురో హ్యృతూన్ ॥1॥

ఘృతధేనుప్రదశ్చాంతే బ్రాహ్మణోఽగ్నివ్రతీ భవేత్ ।
కృత్వా మౌనం తు సంధ్యాయాం మాసాంతే ఘృతకుంభదః ॥2॥

తిలఘంటా వస్త్రదాతా సుఖీ సారస్వతవ్రతీ ।
పంచామృతేన స్నపనం కృత్వాబ్దం ధేనుదో నృపః ॥3॥

భుక్తి ముక్తి దాయకములయిన ఋతువ్రతములను గురించి ఇపుడు చెబుతాను. వర్షర్తువులో ఆరంభమగు నాలుగు ఋతువు(వర్ష - శరత్ - హేమంత - శిశిరము)లలో కట్టెలు మరియు ఘృత, ధేనుదానము చేసినవాడు మరుజన్మలో అగ్నిహోత్రుడైన బ్రాహ్మణుడుగా జన్మిస్తాడు. ఒక మాసముపాటు సంధ్యాసమయములో మౌనముగా వుండి మాసాంతములో (బ్రాహ్మణునకు) ఘృతకుంభము, తిలలు, ఘంట, వస్త్రములు దానముచేయువాడు సారస్వత వ్రతమాచరించిన సుఖవంతుడగును. ఒక సంవత్సరము పాటు పంచామృతస్నానము చేసి గోదానము చేయువాడు రాజగును.

ఏకాదశ్యాం తు నక్తాశీ చైత్రే భక్తం నివేదయేత్ ।
హైమం విష్ణోః పదం యాతి మాసాంతే విష్ణుసద్వ్రతీ ॥4॥

చైత్ర ఏకాదశినాడు నక్తభుక్తవ్రతము చేసి, చైత్ర మాసాంతమున సువర్ణమయవిష్ణుప్రతిమను దానముచేసినవాడు విష్ణుపదమును పొందును.

పాయసాశీ గోయుగదః శ్రీభాగ్దేవీవ్రతీ భవేత్ ।
నివేద్య పితృదేవేభ్యో యో భుంక్తే స భవేన్నృపః ॥5॥

ఒక సంవత్సరము పాటు పాయసభోజనము చేసి, రెండు గోవులను దానముచేసినవాడు దేవీవ్రతముచే సంపన్నుడగును. ఒక సంవత్సరము పాటు పితృదేవతలకు సమర్పించిన అన్నమును భుజించువాడు రాజ్యమును పొందును.

వర్షవ్రతాని చోక్తాని సంక్రాంతివ్రతకం వదే ।
సంక్రాంతౌ స్వర్గలోకీ స్యాద్రాత్రిజాగరణాన్నరః ॥6॥

ఇవి వర్షవ్రతములు. ఇపుడు సంక్రాంతివ్రతములను చెప్పెదను. సంక్రాంతి నాడు జాగరణ చేసినవాడు స్వర్గమును పొందును.

అమావాస్యాం తు సంక్రాంతే శివార్కయజనాత్తథా ।
ఉత్తరే త్వయనే చేజ్యః ప్రాతఃస్నానేన కేశవః ।
ద్వాత్రింశత్పలమానేన సర్వపాపైః ప్రముచ్యతే ॥7॥

అమావాస్యనాడు సంక్రాంతి వచ్చినపుడు శివసూర్యులను పూజించినవాడు స్వర్గమును పొందుతాడు. మకరసంక్రాంతినాడు ప్రాతఃస్నానము చేసి కేశవుని అర్చించాలి. (ఉద్యాపనమున) ముప్పది రెండు పలముల స్వర్ణమును దానము చేసినవాడు సర్వపాపవిముక్తుడగును.

ఘృతక్షీరాదినాఽఽస్నాప్య ప్రాప్నోతి విషువాదిషు ॥8॥

విషువాది యోగములందు (శ్రీహరికి) ఘృతమిశ్రదుగ్ధాదులతో స్నానముచేయించినవాడు సర్వమును పొందును.

స్త్రీణాముమావ్రతం శ్రీదం తృతీయాస్వష్టమీషు చ ।
గౌరీం మహేశ్వరం చాపి యజేత్సౌభాగ్యమాప్నుయాత్ ॥9॥

స్త్రీలకు ఉమావ్రతము లక్ష్మీప్రదము. వారు తృతీయా, అష్టమీతిథులందు గౌరీశంకరులను పూజించి, అఖండసౌభాగ్యమును పొందవచ్చును. అటువంటివారికి ఎన్నడును పతివియోగము కలుగదు.

ఉమామహేశ్వరౌ ప్రార్చ్య అవియోగాది చాప్నుయాత్ ।
మూలవ్రతకరీ స్త్రీ చ ఉమేశవ్రతకారిణీ ॥10॥
సూర్యభక్తా తు యా నారీ ధ్రువం సా పురుషో భవేత్ ॥11॥

'మూలవ్రతమును', 'ఉమేశవ్రతమును' ఆచరించు స్త్రీ, మరియు సూర్యుని భక్తురాలగు స్త్రీ తరువాతి జన్మలో తప్పక పురుషునిగా పుట్టును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నానావ్రతవర్ణనం నామ నవనవత్యధికశతతమోఽధ్యాయః ॥199॥

అగ్నిమహాపురాణంలో నానావిధవ్రతములు అనే నూట తొంబది తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



ద్విశతతమోऽధ్యాయః - రెండువందలవ అధ్యాయం

దీపదానవ్రతమ్ - దీపదానవ్రతం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

దీపదానవ్రతం వక్ష్యే భుక్తిముక్తిప్రదాయకమ్ ।
దేవద్విజాతికగృహే దీపదోऽబ్దం స సర్వభాక్ ॥1॥

ఇపుడు భుక్తిముక్తిప్రదమగు 'దీపదానవ్రతము'ను గురించి చెబుతాను. దేవాలయమునందు గాని, బ్రాహ్మణగృహమునందు గాని ఒక సంవత్సరకాలము దీపదానవ్రతము చేసినవాడు సకలకామములను పొందును.

చా(చ)తుర్మాసే(సం) విష్ణులోకీ కార్తికే స్వర్గలోక్యపి ।
దీపదానాత్పరం నాస్తి న భూతం న భవిష్యతి ॥2॥

చాతుర్మాస్యమునందు దీపదానముచేసినవాడు విష్ణులోకమునకు, కార్తికమాసమున దీపదానము చేసినవాడు స్వర్గమునకు వెళ్ళుదురు. దీపదానమును మించిన శ్రేష్ఠమైన వ్రతము మరియొకటి వుండలేదు, ప్రస్తుతము లేదు, భవిష్యత్తులో వుండబోదు.

దీపేనాయుశ్చ చక్షుష్మాన్ దీపాల్లక్ష్మీసుతాదికమ్ ।
సౌభాగ్యం దీపదః ప్రాప్య స్వర్గలోకే మహీయతే ॥3॥

దీపదానము ఆయుర్దాయమును, కంటిచూపును పెంపొందించును. సంపదను, సంతానమును సిద్ధింప చేయును. దీపదానం చేయువాడు సౌభాగ్యవంతుడై స్వర్గమున పూజింపబడును.

విదర్భరాజదుహితా లలితా దీపదానభాక్ ।
చారుధర్మక్ష్మాపపత్నీ శతభార్యాదికాऽభవత్ ॥4॥

విదర్భరాజకుమారి లలిత దీపదానపుణ్యముచేతనే చారుధర్మమహారాజుకు భార్యయై, అతని నూర్గురు భార్యలలో పట్టపురాణి ఐనది.

దదౌ దీపసహస్రం సా విష్ణోరాయతనే సతీ ।
పృష్టా సా దీపమాహాత్మ్యం సపత్నీభ్య ఉవాచ హ ॥5॥

ఆమె ఒకసారి విష్ణ్వాలయమున సహస్రదీపములను దానంచేసెను. ఆమె సవతులు దీప దాన మాహాత్మ్యమును గురించి ప్రశ్నించగా, ఆమె ఇట్లు చెప్పెను.

లలితోవాచ - లలిత చెప్పసాగెను.

సౌవీరరాజస్య పురా మైత్రేయోऽభూత్పురోహితః ।
తేన చాయతనం విష్ణోః కారితం దేవికాతటే ॥6॥

పూర్వము సౌవీరరాజుచెంత మైత్రేయుడను పురోహితుడు వుండెడివాడు. అతడు దేవికా నదీతీరమున శ్రీమహావిష్ణువునకు ఆలయము నిర్మించెను.

కార్తికే దీపకస్తేన దత్తః సంప్రేరితో మయా ।
వక్త్రప్రాంతన నశ్యంత్యా మార్జారస్య తదా భయాత్ ॥7॥

నిర్వాణవాన్ ప్రదీప్తోఽభూద్వర్త్యాం మూషికయా తదా ।
మృతా రాజాత్మజా జాతా రాజపత్నీ శతాధికా ॥8॥

కార్తికమాసమున అతడు (ఆలయానికి) దీపదానం చేసాడు. ఆలయ బొరియలోనున్న ఆడఎలుక పిల్లికి భయపడి పారిపోవుచుండగా దాని ముఖాగ్రము తగిలి, అక్కడ ఆరిపోవుటకు సిద్ధముగానున్న దీపపువత్తి ఎగత్రోయబడి దీపము మరలా ప్రజ్వలించసాగింది. మరణానంతరము ఆ ఆడ ఎలుక రాజకుమార్తెగా జన్మించి రాజుగారి వంద భార్యలలో ప్రధానురాలైనది.

అసంకల్పితమప్యస్య ప్రేరణం యత్కృతం మయా ।
విష్ణ్వాయతనదీపస్య తస్యేదం భుజ్యతే ఫలమ్ ॥9॥

ఈవిధంగా అనుకోకుండానే నేను విష్ణ్వాలయమందలి దీపపువత్తిని ఎగత్రోయుటవలన కలిగిన పుణ్యఫలమును అనుభవించుచున్నాను.

జాతిస్మరా హ్యతో దీపాన్ ప్రయచ్ఛామి త్వహర్నిశమ్ ।
ఏకాదశ్యాం దీపదో వై విమానే దివి మోదతే ॥10॥

దీనివలననే నాకు పూర్వజన్మస్మృతి కూడా లభించినది. అందువలననే నేను సదా దీపదానం చేయుచున్నాను. ఏకాదశినాడు దీపదానముచేయువారు స్వర్గమున విమానమునెక్కి ఆనందింతురు.

జాయతే దీపహర్తా తు మూకో వా జడ ఏవ చ ।
అంధే తమసి దుష్పారే నరకే పతతే కిల ॥11॥

విక్రోశమానాంశ్చ నరాన్ యమకింకర ఆహ తాన్ ।
విలాపైరలమత్రాపి కిం వో విలపితే ఫలమ్ ॥12॥

యదా ప్రమాదిభిః పూర్వమత్యంతసముపేక్షితః ।
జంతుర్జన్మసహస్రేభ్యో హ్యేకస్మిన్ మానుషో యది ॥13॥

దీపమును దొంగిలించినవాడు మూగవానిగా లేదా బుద్ధిహీనునిగా పుట్టి, అంతులేని చీకటిలో నరకము ననుభవించును. నరకమున విలపించుచున్నవారిని గురించి యమకింకరుడు ఇట్లు అన్నాడు. "ఇక్కడ విలపించి ఏమి ప్రయోజనము? (గత జన్మలో) మీరు మైమరచి మీ ధర్మమునుపేక్షించినారు. కొన్ని వేల జన్మల తరువాత ప్రాణి మనుష్యుడుగా పుడతాడు.

తత్రాప్యతివిమూఢాత్మా కిం భోగానభిధావతి ।
స్వహితం విషయాస్వాదైః క్రందనం తదిహాగతమ్ ॥14॥

అప్పుడు కూడా మూఢబుద్ధియై ప్రాపంచిక భోగాలవెనుక పరుగెడుతాడు. అపుడు అనుభవించిన విషయ సుఖభోగాల ఫలితంగానే ఇలా ఇక్కడ ఆక్రందిస్తున్నారు.

భుజ్యతే చ కృతం పూర్వమేతత్కిం వో న చింతితమ్ ।
పరస్త్రీషు కుచాభ్యంగం ప్రీతయే దుఃఖదం హి వః ॥15॥

చేసిన పాపఫలము అనుభవించక తప్పదని మీరు ఎందుకు ఆలోచించలేదు? పరభార్యాకుచమర్దనసుఖమే మీకు ఈ దుఃఖమును కలిగించుచున్నది.

ముహూర్తవిషయాస్వాదోఽనేకకోట్యబ్దదుఃఖదః ।
పరస్త్రీహారి యద్గీతం హా మాతః కిం విలప్యతే ॥16॥

ఒక ముహూర్తకాలము సుఖమునందించు విషయాస్వాదనము కోట్లాది సంవత్సరముల దుఃఖమును కలుగచేయును. పరస్త్రీలను అపహరించుటవలన కలుగు పరిణామములు తెలిసి ఇపుడు అయ్యో! అమ్మా! అని విలపించుటెందులకు?

కోఽతిభారో హరేర్నామ్ని జిహ్వయా పరికీర్తనే ।
వర్తితైలేఽల్పమూలేఽపి యదగ్నిర్లభ్యతే సదా ॥17॥

శ్రీహరినామమునుచ్చరించుటకు మీ నాలుక కెందుకంత భారము? నూనె, వత్తి చాల తక్కువ మూల్యము కలిగిన వస్తువులు. అగ్ని అంతటా ఎల్లప్పుడూ వున్నదే.

దానాశక్తైర్హరేర్దీపో హృతస్తదాఽతిదుఃఖదమ్ ।
ఇదానీం కిం విలాపేన సహధ్వం యదుపాగతమ్ ॥18॥

మీరు దీపదానము నందు అనాసక్తులై విష్ణ్వాలయము నుండి దీపమును హరించినారు. అదియే మీకిప్పటి దుఃఖకారణము. విలపించి ఏమి ప్రయోజనము? వచ్చిన యాతనను అనుభవించండి"

అగ్నిరువాచ - అగ్ని చెప్పసాగాడు

లలితోక్తం చ తాః శృత్వా దీపదానాద్దివం యయుః ।
తస్మాద్దీపప్రదానేన వ్రతానామధికం ఫలమ్ ॥19॥

లలిత చెప్పిన ఈ ఉపాఖ్యానమును విన్న సవతులు, తామును దీపదానవ్రతము(చేసి దాని ప్రభావము)తో స్వర్గమును చేరిరి. అందువలన దీపదానం అన్ని వ్రతములకన్నను అధికఫలదాయకము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దీపదానవ్రతవర్ణనం నామ ద్విశతతమోఽధ్యాయః ॥200॥

అగ్నిమహాపురాణంలో దీపదానవ్రతములు అనే రెండువందలవ అధ్యాయం సమాప్తం.

ఏకాధికద్విశతతమోఽధ్యాయః - రెండువందల యొకటవ అధ్యాయం

నవవ్యూహార్చనమ్ - నవవ్యూహార్చనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

నవవ్యూహార్చనం వక్ష్యే నారదాయ హరీరితమ్ ।
మండలేఽబ్జేర్చయేన్మధ్యే అబీజం వాసుదేవకమ్ ॥1॥

వసిష్ఠ మహర్షీ! నారదునకు శ్రీమహావిష్ణువు చెప్పిన నవవ్యూహార్చనా విధానమును చెప్పెదను. పద్మాకార మండల మధ్యభాగమున 'అం' బీజాక్షరముతో కూడిన వాసుదేవుని పూజించాలి.(ఉదా: అం వాసుదేవాయ నమః)

ఆబీజం చ సంకర్షణమం ప్రద్యుమ్నం చ దక్షిణే ।
అః అనిరుద్ధం నైర్ఋతే ఓం నారాయణమప్సు చ ॥2॥

తత్సద్బ్రహ్మాణమనిలే హ్రూం విష్ణుం క్ష్రౌం నృసింహకమ్ ।
ఉత్తరే భూర్వరాహం చ ఈశే ద్వారి చ పశ్చిమే ॥3॥

కం టం సం శం గరుత్మంతం పూర్వవక్త్రం చ దక్షిణే ।
ఖం ఛం వం హుం ఫడితి చ ఖం ఠం ఫం శం గదాం విధౌ ॥4॥

బం ణం మం క్షం కోణే శం చ ధం దం భం హం శ్రియం యజేత్ ।
దక్షిణే చోత్తరే పుష్టిం గం డం బం శం స్వబీజకమ్ ॥5॥

మండలమునకు ఆగ్నేయమున 'ఆం' బీజాక్షరముతో నున్న సంకర్షుని, దక్షిణమున 'అం' బీజాక్షరయుక్తుడైన ప్రద్యుమ్నుని, నైఋతిన 'అః' బీజయుక్త అనిరుద్ధుని, పశ్చిమమున 'ఓం' కారయుక్త నారాయణుని, వాయవ్యమున 'తత్సద్ బ్రహ్మను, ఉత్తరమున 'హుం' బీజయుక్త విష్ణువును, 'క్ష్రౌం' బీజయుక్త నృసింహుని, ఈశాన్యమున పృథివిని పశ్చిమద్వారమున వరాహమూర్తిని పూజించాలి. కం, టం, శం, సం, బీజయుక్త గరుత్మంతుని పూర్వాభిముఖునిగా దక్షిణమున పూజించాలి. ఖం, ఛం, వం, హుం, ఫట్ అను బీజములతోను చంద్రమండలమునందు గదను ఖం,ఠం, ఫం, శం, అను బీజములతో బం, ణం, మం, క్షం అను బీజాక్షరములతోను శం, చం, ధం, దం, భ, హం అను బీజాక్షరములతోను శ్రీ లక్ష్మిని కోణములందు పూజించాలి. దక్షిణోత్తరములందు గం, డం, బం, శం బీజములతో పుష్టిదేవిని పూజించాలి.

పీఠస్య పశ్చిమే ధం వం వనమాలాం చ పశ్చిమే ।
శ్రీవత్సం చైవ సం హం లం ఛం తం యం కౌస్తుభం జలే ॥6॥

పీఠపశ్చిమభాగమునందు ధం, వం బీజములతో వనమాలను, పశ్చిమమున సం, హం, లం బీజములతో శ్రీవత్సమును, జలమునందు భం, తం, యం బీజములతో కౌస్తుభమును పూజించాలి.

దశమాంగక్రమాద్విష్ణోర్నమోఽనంతమధోఽర్చయేత్ ।
దశాంగాదిమహేంద్రాదీన్ పూర్వాదౌ చతురో ఘటాన్ ॥7॥

తరువాత దశమాంగక్రమమున విష్ణువును, అతని క్రిందిభాగమున అనంతుని, వారి పేర్లకు 'నమః'శబ్దము జోడించి పూజించాలి. పూర్వాదిదిక్కులందు దశాంగాదులను, మహేంద్రాది దశదిక్పాలకులను, పూర్వాది దిక్కులందు నాలుగు కలశములను పూజించాలి.

తోరణాని వితానం చ అగ్న్యనిలేందుబీజకైః ।
మండలాని క్రమాద్ధ్యాత్వా తనుం వంద్య తతః ప్లవేత్ ॥8॥

తోరణ - వితాన - అగ్ని - వాయు - చంద్రుల బీజములతో కూడిన మండలములను క్రమముగా ధ్యానించి, తన శరీరమును వందనపూర్వకముగా అమృతప్లావితము చేయాలి.

అంబరస్థం తతో ధ్యాత్వా సూక్ష్మరూపమథాత్మనః ।
సితామృతే నిమగ్నం చ చంద్రబింబాత్స్రుతేన చ ॥9॥

తదైవ చాత్మనో బీజమమృతం ప్లవసంస్థితమ్ ।
ఉత్పద్యమానం పురుషమాత్మానముపకల్పయేత్ ॥10॥

ఆకాశమునందున్న ఆత్మయొక్క సూక్ష్మరూపమును ధ్యానించి, ఆ ఆత్మ చంద్రమండలమునుండి ప్రవహించుచున్న శ్వేతామృతధారలో నిమగ్నమైనట్లు భావించాలి. ప్లవనసంస్థితమైన అమృతమే ఆత్మబీజము. ఆ అమృతము నుండి పుట్టిన పురుషుడే తానని భావన చేయాలి.

ఉత్పన్నోఽస్మి స్వయం విష్ణుర్బీజం ద్వాదశకం న్యసేత్ ।
హృచ్ఛిరస్తు శిఖా చైవ కవచం చాస్త్రమేవ చ ॥11॥

వక్షోమూర్ధశిఖాపృష్ఠలోచనేషు న్యసేత్పునః ।
అస్త్రం కరద్వయే న్యస్య తతో దివ్యతనుర్భవేత్ ॥12॥

యథాఽత్మని తథా దేవే శిష్యదేహే న్యసేత్తథా ।

'నేనే విష్ణుస్వరూపమున ప్రకటమైతిని' అని భావన చేయాలి. తరువాత ద్వాదశబీజన్యాసము చేయాలి. క్రమముగ, వక్షస్థలము - మస్తకము - శిఖ - పృష్ఠభాగము - నేత్రద్వయము - హస్తద్వయములందు హృదయము - శిరస్సు - శిఖా - కవచ - నేత్రత్రయము, హస్తములందు అంగన్యాసము చేయాలి. రెండు హస్తములందును అస్త్రన్యాసము చేసిన తరువాత సాధకుని శరీరమునకు దివ్యత్వము వచ్చును. తన శరీరము నందు చేసినట్టుగానే దేవతావిగ్రహశరీరమునందు, శిష్యుని శరీరమునందును అంగన్యాసం చేయాలి.

అనిర్మాల్యా స్మృతా పూజా యద్ధరేః పూజనం హృది ॥13॥

సనిర్మాల్యా మండలాదౌ బద్ధనేత్రాశ్చ శిష్యకాః ।
పుష్పం క్షిపేయుర్యన్మూర్తౌ తస్య తన్నామ కారయేత్ ॥14॥

హృదయములో చేయు శ్రీమహావిష్ణుపూజ నిర్మాల్యరహితపూజ. మండలాదులపై చేయుపూజ నిర్మాల్య సహితపూజ. దీక్షాకాలమున శిష్యుని నేత్రములు బంధించబడివుండును. ఆ సమయమున అతడు ఇష్టదేవతా విగ్రహముపై విసిరిన పుష్పమును బట్టి దానికి ఆ పేరు పెట్టవలెను.

నివేశ్య వామతః శిష్యాంస్తిలవ్రీహిఘృతం హువేత్ ।
శతమష్టోత్తరం హుత్వా సహస్రం కాయశుద్ధయే ॥15॥

నవవ్యూహస్య మూర్తీనామంగానాం చ శతాధికమ్ ।
పూర్ణాన్ దత్వా దీక్షయేత్తాన్ గురుః పూజ్యశ్చ తైర్ధనైః ॥16॥

శిష్యులను ఎడమప్రక్క కూర్చుండబెట్టుకొని అగ్నియందు తిలలు, బియ్యము, ఘృతములతో హోమము చేయాలి. నూట ఎనిమిది ఆహుతులిచ్చిన తరువాత కాయశుద్ధికొరకు వేయి హోమములు చేయాలి. తరువాత పూర్ణాహుతినిచ్చి గురువు శిష్యులకు దీక్ష ఇవ్వవలెను. శిష్యులు ధనముచే గురువును పూజించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నవవ్యూహార్చనం నామ ఏకాధికద్విశతతమోఽధ్యాయః ॥201॥

అగ్నిమహాపురాణంలో నవవ్యూహార్చనం అనే రెండువందల యొకటవ అధ్యాయం సమాప్తం.



ద్వ్యధికద్విశతతమోఽధ్యాయః – రెండు వందల రెండవ అధ్యాయం

పుష్పవర్గకథనమ్ – పుష్పవర్గకథనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

పుష్పగంధధూపదీపనైవేద్యైస్తుష్యతే హరిః ।
పుష్పాణి దేవయోగ్యాని హ్యయోగ్యాని వదామి తే ॥1॥

శ్రీమహావిష్ణువు పుష్ప, గంధ, ధూప, దీప, నైవేద్యముల సమర్పణచేత సంతుష్టుడవుతాడు. అందువలన శ్రీహరి అర్చనకు తగిన, తగని పుష్పాలను గురించి నీకు చెబుతాను.

పుష్పం శ్రేష్ఠం మాలతీ చ తమాలో భుక్తిముక్తిమాన్ ।
మల్లికా సర్వపాపఘ్నీ యూథికా విష్ణులోకదా ॥2॥

మాలతీపుష్పము శ్రేష్ఠమైనది. తమాలపుష్పము ఇహలోకభుక్తిని పరలోకమోక్షమును కలుగచేయును. మల్లికాపుష్పము సర్వపాపనాశకము. యూథికాపుష్పము వైకుంఠమును అనుగ్రహించును.

అతిముక్తమయం తద్వత్పాటలా విష్ణులోకదా ।
కరవీరైర్విష్ణులోకీ జపాపుష్పైశ్చ పుణ్యవాన్ ॥3॥

అతిముక్తకలోధ్రపుష్పములు వైకుంఠమును చేర్చును. కరవీరపుష్పపూజ విష్ణులోకవాసమును కలుగ చేయును. జపాపుష్పములు పుణ్యప్రదములు.

పావంతీ కుబ్జకాద్యైశ్చ తగరైర్విష్ణులోకభాక్ ।
కర్ణికారైర్విష్ణులోకః కురుంటైః పాపనాశనమ్ ॥4॥

పావంతి, కుబ్జక, తగరాది పుష్పములు విష్ణులోకవాసము నిచ్చును. కర్ణికారపుష్పములతో చేయు పూజ విష్ణులోకము చేర్చును. కురంటపుష్పపూజ పాపనాశకము.

కమలైః కేతకీభిశ్చ కుందపుష్పైః పరా గతిః ।
బాణపుష్పైర్బర్బరాభిః కృష్ణాభిర్హరిలోకభాక్ ॥5॥

కమల, కేతకీ, కుందపుష్పములతో చేయుపూజ పరమగతిని ప్రసాదించును. బాణపుష్ప, కృష్ణతులసీ పత్రపూజ విష్ణులోకము చేర్చును.

అశోకైస్తిలకైస్తద్వదాటరూషభవైస్తథా ।
ముక్తిభాగీ బిల్వపత్రైః శమీపత్రైః పరా గతిః ॥6॥

అశోక, తిలక, అటరూషపుష్పగుత్తులతో చేయుపూజ మోక్షమునకు యోగ్యుని చేయును. బిల్వ, శమీ పత్రములతో చేయుపూజ పరమగతిని ప్రసాదించును.

విష్ణులోకీ భృంగరాజైస్తమాలస్య దలైస్తథా ।
తులసీ కృష్ణగౌరాఖ్యా కల్హారోత్పలకాని చ ॥7॥

పద్మం కోకనదం పుణ్యం శతాబ్జమాలయా హరిః ।

తమాలదళములతోను, భృంగరాజకుసుమములతో చేయుపూజ విష్ణులోకము చేర్చును. కృష్ణతులసీ, శుక్లతులసీ, కల్హార, ఉత్పల, పద్మ, కోరక, కోకనదపుష్పములచే చేయుపూజ పుణ్యప్రదము. వందకమలముల మాలను అర్పించిన హరి ప్రసన్నుడవుతాడు.

నీపార్జునకదంబైశ్చ బకులైశ్చ సుగంధిభిః ॥8॥

కింశుకైర్మునిపుష్పైస్తు గోకర్ణైర్నాగకర్ణకైః ।
సంధ్యాపుష్పైర్బిల్వతకైరంజనీకేతకీభవైః ॥9॥

కూష్మాండతిమిరోత్థైశ్చ కుశకాశశరోద్భవైః ।
ద్యూతాదిభిర్మరుబకైః పత్రైరన్యైః సుగంధకైః ॥10॥

నీప, అర్జున, కదంబ, కింశుక, అగస్త్య, గోకర్ణ, నాగకర్ణ, సంధ్యాపుష్పీ, బిల్వాతక, రంజనీ ,కేతకీ, కూష్మాండ, గ్రామకర్కటీ, కుశ, కాశ దర్భలతోను, ద్యూత, విభీతక పూలతోను మరువకాది పత్రములతోను ఇతర సుగంధయుక్తపుష్పములతోను పూజించిన విష్ణువు ప్రసన్నుడవుతాడు.

భుక్తిర్ముక్తిః పాపహానిర్భక్త్యా సర్వైస్తు తుష్యతి ।
స్వర్ణలక్షాదికం పుష్పం మాలా కోటిగుణాధికా ॥11॥

వీటితో పూజించినవాడు పాపవిముక్తుడై భుక్తి ముక్తులను పొందుతాడు. భగవంతునికి లక్షస్వర్ణముల కన్నా, పుష్పసమర్పణము కోట్ల రెట్లు శ్రేష్ఠము.

స్వవనేఽన్యవనే పుష్పైస్త్రిగుణం వనజైః ఫలమ్ ।
విశీర్ణైర్నార్చయేద్విష్ణుం నాధికాంగైర్న మోటితైః ॥12॥

తన ఉద్యానవనము నుండి, లేదా ఇతరుల ఉద్యానవనము నుండి తెచ్చిన పూలకన్నా, అడవిలో పూచిన పూలతో పూజించిన మూడు రెట్లు అధికఫలమని చెప్పబడినది. రాలిన, అధిక అవయవములు కలిగిన, నలిగిపోయిన పూవులతో విష్ణువును పూజించరాదు.

కాంచనారైస్తథోన్మత్తైర్గిరికర్ణికయా తథా ।
కుటజైః శాల్మలీయైశ్చ శిరీషైర్నరకాదికమ్ ॥13॥

అటులనే కాంచనార, ఉన్మత్త (ఉమ్మెత్త), గిరికర్ణికా (కొండ గన్నేరు), కుటజ, శాల్మలీ, శిరీష (దిరిసెన) పూవులతో విష్ణువును పూజించినవాడు నరకమునకు వెళతాడు.

సుగంధైర్బ్రహ్మపద్మైశ్చ పుష్పైర్నీలోత్పలైర్హరిః ।
అర్కమందారధత్తూరకుసుమైరర్చ్యతే హరః ॥14॥

సుగంధముల వెదజల్లు రక్తకమలములు, నీలకమలములతో హరిని, అర్క, మందార, దుత్తూర, కుసుమములతో శివుని పూజించాలి.

కుటజైః కర్కటీపుష్పైః కేతకీం న శివే దదేత్ ।
కూష్మాండనింబసంభూతం పైశాచం గంధవర్జితమ్ ॥15॥

కుటజ, కర్కటీ, కేతకీ(మొగలి)పూవులతో శివుని ఆరాధించరాదు. గుమ్మడి, వేపపూవులు, మరియు గంధహీనములగు ఇతర పుష్పములు పైశాచములు అని చెప్పబడినవి.

అహింసా ఇంద్రియజయః క్షాంతిర్జ్ఞానం దయా శ్రుతమ్ ।
భావాష్టపుష్పైః సంపూజ్య దేవాన్స్యాద్భుక్తిముక్తిభాక్ ॥16॥

అహింసా, ఇంద్రియజయము, ఓర్పు, జ్ఞానము, దయ, స్వాధ్యాయము మొదలగు ఎనిమిది పూవులతో దేవతలను పూజించు మానవుడు భుక్తి ముక్తి పాత్రుడవుతాడు.

(అహింసా ప్రథమం పుష్పం పుష్పమింద్రియనిగ్రహః ।
సర్వపుష్పం దయాభూతే పుష్పం శాంతిర్విశిష్యతే ॥17॥

వీటిలో అహింస మొదటి కుసుమము, ఇంద్రియ నిగ్రహము రెండవది. సకలప్రాణులపై దయ మూడవ పుష్పము. ఓర్పు నాలుగవదైన శ్రేష్ఠమైన పుష్పము.

శమః పుష్పం తపః పుష్పం ధ్యానం పుష్పం చ సప్తమమ్ ।
సత్యం చైవాష్టమం పుష్పమేతైస్తుష్యతి కేశవః ॥18॥

శమము, తపస్సు, ధ్యానము, సత్యము అనునవి అయిదవ, ఆరవ, ఏడవ, ఎనిమిదవ పుష్పములు వీటితో పూజించిన కేశవుడు సంతుష్టుడవుతాడు.

ఏతైరేవాష్టభిః పుష్పైస్తుష్యత్యేవార్చితో హరిః ।
పుష్పాంతరాణి సంత్యత్ర బాహ్యాని మనుజోత్తమ ॥19॥

భక్త్యా దయాన్వితైర్విష్ణుః పూజితః పరితుష్యతి ।

వరశ్రేష్ఠుడా! పూవులు పూజకు బాహ్యోపకరణములు మాత్రమే. శ్రీమహావిష్ణువు భక్తి, దయా సమన్వితములగు ఎనిమిది భావపుష్పములతో పూజించిన అత్యంత సంతుష్టుడవుతాడు.

వారుణం సలిలం పుష్పం సౌమ్యం ఘృతపయోదధి ॥20॥

ప్రాజాపత్యం తథాఽన్నాది ఆగ్నేయం ధూపదీపకమ్ ।
ఫలపుష్పాదికం చైవ వానస్పత్యం తు పంచమమ్ ॥21॥

పార్థివం కుశమూలాద్యం వాయవ్యం గంధచందనమ్ ।
శ్రద్ధాఖ్యం విష్ణుపుష్పం చ సర్వదా చాష్టపుష్పికా ॥22॥


జలము వారుణ పుష్పము, నేయి, పాలు, పెరుగు, సౌమ్యపుష్పాలు. అన్నాదులు ప్రాజాపత్యపుష్పములు. ధూప దీపములు ఆగ్నేయపుష్పములు. ఫల పుష్పాదులు వానస్పత్యపుష్పములు. కుశ మూలాదులు పార్థివ పుష్పములు. గంధ చందనాదులు వాయుపుష్పములు. శ్రద్ధాదిభావములు వైష్ణవపుష్పములు. ఈ ఎనిమిది విధములయిన పుష్పములు సర్వకామప్రదములు.

ఆసనం మూర్తిపంచాంగం విష్ణుర్వా చాష్టపుష్పికాః (కా) ।
విష్ణోస్తు వాసుదేవాద్యైరీశానాద్యైః శివస్య వా ॥23॥

ఆసనము (యోగపీఠము), పంచాంగన్యాసము, అష్టపుష్పములు – ఇవి విష్ణుస్వరూపములు. ఈ ఎనిమిది విధములయిన పుష్పములతో పూజించబడిన విష్ణువు ప్రసన్నుడవుతాడు. ఇవికాక వాసుదేవాది నామములతో శ్రీమహావిష్ణువును, ఈశానాది నామములతో శివుని పూజించాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే పుష్పవర్గవర్ణనం నామ ద్వ్యధికద్విశతతమోఽధ్యాయః ॥202॥

అగ్నిమహాపురాణంలో పుష్పవర్గ కథనం అనే రెండువందల రెండవ అధ్యాయం సమాప్తం.



త్ర్యధికద్విశతతమోఽధ్యాయః - రెండువందల మూడవ అధ్యాయం

నరకస్వరూపం - నరకస్వరూపం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

పుష్పాద్యైః పూజనాద్విష్ణోర్న యాతి నరకాన్వదే ।
ఆయుషోఽన్తే నరః ప్రాణైరనిచ్ఛన్నపి ముచ్యతే ॥1॥

పుష్పాదులతో విష్ణువును పూజించినవాడు నరకమునకు వెళ్ళడు. ఇపుడు నరకమును గురించి చెబుతాను. ఆయుర్దాయము తీరిన వెంటనే ఇష్టము లేకున్నను మానవుడు మరణించితీరును.

జలమగ్నిర్విషం శస్త్రం క్షుద్వ్యాధిః పతనం గిరేః ।
నిమిత్తం కించిదాసాద్య దేహీ ప్రాణైర్విముచ్యతే ॥2॥

దేహధారి అయిన మానవుడు, నీరు, అగ్ని, విషము, శస్త్రఘాతము, ఆకలి, వ్యాధి, పర్వతమునుండి పతనము మొదలైన ఏదో ఒక కారణమును నిమిత్తము చేసుకొని ప్రాణమును విడుచును.

అన్యచ్ఛరీరమాదత్తే యాతనీయం స్వకర్మభిః ।
భుంక్తేఽథ పాపకృద్దుఃఖం సుఖం ధర్మాయ సంగతః ॥3॥

స్వకర్మానుసారముగ యాతనలను అనుభవించుటకు మరియొక శరీరమును గ్రహించును. పాపకర్మలు చేసినవాడు దుఃఖమును అనుభవించును. పుణ్యకర్మచేసినవాడు సుఖమును అనుభవించును.

నీయతే యమదూతైస్తు యమం ప్రాణిభయంకరైః ।
కుపథే దక్షిణద్వారి ధార్మికః పశ్చిమాదిభిః ॥4॥

యమాజ్ఞప్తైః కింకరైస్తు పాత్యతే నరకేషు చ ।
స్వర్గే తు నీయతే ధర్మాద్వసిష్ఠాద్యుక్తిసంశ్రయాత్ ॥5॥

మరణానంతరము భయంకరాకారులైన యమదూతలు వచ్చి పాపాత్ముని దుర్గమమార్గమున యమపురిలోని దక్షిణద్వారముద్వారా తీసుకునివెళ్ళి యముని ఆజ్ఞతో నరకంలో పడవేస్తారు. వసిష్ఠాది ఋషులు బోధించినరీతిన ధర్మమును ఆచరించిన ధర్మాత్ములను మాత్రం పశ్చిమద్వారము ద్వారా స్వర్గమునకు తీసుకుపోతారు.

గోఘాతీ తు మహావీచ్యాం వర్షలక్షం తు పీడ్యతే ।
తామ్రకుంభే మహాదీప్తే బ్రహ్మహా భూమిహారకః ॥6॥

మహాప్రలయకం యావద్రౌరవే పీడ్యతే శనైః ।

గోహత్యచేసినవాడు లక్ష సంవత్సరాలు 'మహావీచీ' అను నరకమున బాధలను అనుభవించును. బ్రహ్మహత్య చేసినవాడు మండుతున్న 'తామ్రకుంభ'మున పడవేయబడతాడు. భూమిని అపహరించినవాడు రౌరవాది నరకములో మెల్లమెల్లగా మహాప్రళయమువరకు బాధించబడతాడు.

స్త్రీబాలవృద్ధహంతా తు యావదింద్రాశ్చతుర్దశ ॥7॥

మహారౌరవకే రౌద్రే గృహక్షేత్రాదిదీపకః ।
దహ్యతే కల్పమేకం స చౌరస్తామిస్రకే పతేత్ ॥8॥

స్త్రీ - బాల - వృద్ధులను చంపిన పాపాత్ములు పదనాలుగుమంది ఇంద్రుల రాజ్యపాలనము ముగియునంతవరకు మహారౌరవమను భయంకరమైన నరకబాధల ననుభవించెదరు. ఇతరుల ఇళ్ళను, పొలములను తగులబెట్టినవారు ఒక కల్పమువరకు మహారౌరవనరకమున కాల్చబడుదురు. దొంగతనము చేసినవారు తామిస్రమను నరకమున బాధల ననుభవింతురు.

నైకకల్పం తు శూలాద్యైర్భిద్యతే యమకింకరైః ।
మహాతామిస్రకే సర్పజలౌకాద్యైశ్చ పీడ్యతే ॥9॥

అటు తరువాత యమకింకరులు వారిని శూలములతో పొడుచుచు 'మహాతామిస్ర' మను నరకమున సర్పముల చేతను, జలగల చేతను పీడింతురు.

యావద్భూమిర్మాతృహాద్యా అసిపత్రవనేఽసిభిః ।
నైకకల్పం తు నరకే కరంభబాలుకాసు చ ॥10॥

యేన దగ్ధో జనస్తత్ర దహ్యతే బాలుకాదిభిః ।
కాకోలే కృమివిష్ఠాశీ ఏకాకీమిష్టభోజనః ॥11॥

మాతృహత్యాది పాపములు చేసినవారిని 'అసిపత్రవన' మను నరకమున పడవేసి, వారి అవయవములను కత్తులతో ఈ భూమివున్నంత కాలము నరుకుచుందురు. ఈ లోకమున ఇతర ప్రాణులను కాల్చిచంపినవారు, అనేక కల్పములపాటు 'కరంభవాలుక' అను నరకమున వేడిగానున్న ఇసుకపై వేయించబడుదురు. మృష్టాన్నమును ఇతరులకు పెట్టకుండా తినువాడు 'కాకోల'మను నరకమునందు పురుగులను, రెట్టలను తినుచుండును.

కుట్టలే మూత్రరక్తాశీ పంచయజ్ఞక్రియోజ్ఝితః ।
సుదుర్గంధే రక్తభోజీ భవేచ్చాభక్ష్యభక్షకః ॥12॥

పంచమహాయజ్ఞములను, నిత్యకర్మలను త్యజించినవాడు 'కుట్టల'మను నరకమున మూత్రమును, రక్తమును త్రాగుచుండును. తినకూడని పదార్థములను తిన్నవాడు మహాదుర్గంధభూయిష్టమైన నరకమున పడి రక్తమును ఆహారముగా తీసుకొనును.

తైలపాకే తు తిలవత్పీడ్యతే పరపీడకః ।
తైలపాకే తు పచ్యేత శరణాగతఘాతకః ॥13॥

ఇతరులనుపీడించువాడు 'తైలపాక'మను నరకమున నువ్వులవలె నలగగొట్టబడును. శరణాగతుడైన వానిని చంపినవాడును తైలపాకనరకమున పక్వము చేయబడును.

నిరుచ్ఛ్వాసే దాననాశీ రసవిక్రయకోఽధ్వరే ।
నామ్నా వజ్రకటాహే చ మహాపాతే తదాఽనృతీ ॥14॥

యజ్ఞమునకై ఒక వస్తువు నిచ్చెదనని చెప్పి ఇవ్వనివాడు, 'నిరుచ్ఛ్వాస' మను నరకమును పొందును. రస విక్రయము చేయువాడు 'వజ్రకటాహ' మను నరకమునందు, అసత్యములాడువాడు 'మహాపాత'మను నరకము నందు పడవేయబడుదురు.

మహాజ్వాలే పాపబుద్ధిః క్రకచేఽగమ్యగామినః ।
సంకరీ గుడపాకే చ ప్రతుదేత్పరమర్మకృత్ ॥15॥

క్షారహ్రదే ప్రాణిహంతా క్షురధారే చ భూమిహృత్ ।
అంబరీషే గోస్వర్ణహృద్ద్రుమచ్ఛిద్వజ్రశస్త్రకే ॥16॥

మధుహర్తా పరీతాపే కాలసూత్రే పరార్థహృత్ ।
కశ్మలేఽత్యంతమాంసాశీ ఉగ్రగంధే హ్యపిండదః ॥17॥

పాపబుద్ధికలవాడు 'మహాజ్వాల' నరకమునందు, వెళ్ళకూడని చోటికి వెళ్ళినవాడు 'క్రకచ' నరకము నందు, వర్ణసంకరసంతానమును పొందినవాడు 'గుడపాక' నరకము నందు, ఇతరుల మర్మస్థానములందు బాధ కలిగించువాడు 'ప్రతుద' నరకమునందు, ప్రాణిహింసచేయువాడు 'క్షారహ్రద' నరకమునందు, భూమి అపహరించినవాడు 'క్షురధారా' నరకమునందు, గోవులను స్వర్ణమును దొంగిలించినవాడు 'అంబరీష' నరకము నందు, చెట్లను నఱుకువాడు 'వజ్రశస్త్ర' నరకమునందు, మధువు దొంగిలించినవాడు 'పరీతాప' నరకమునందు, ఇతరుల సొత్తు అపహరించినవాడు 'కాలసూత్ర' నరకమునందు, అధికముగా మాంసము తినువాడు 'కశ్మల' నరకమునందు, పితరులకు పిండప్రదానము చేయనివాడు 'ఉగ్రగంధము' అను నరకమునందు, యమభటుల చేత పడవేయబడతారు.

దుర్ధరే హ్యుత్కోచభక్షీ బంధిగ్రాహరతాశ్చ యే ।
మంజూషే నరకే లోహేఽప్రతిష్ఠే శ్రుతినిందకః ॥18॥

పూతవక్త్రే కూటసాక్షీ పరిలుంఠే ధనాపహా ।
బాలస్త్రీవృద్ధఘాతీ చ కరాలే బ్రాహ్మణార్తికృత్ ॥19॥

విలేపే మద్యపో విప్రో మహాప్రేతే తు భేదినః ।
తథాఽక్రమ్య పారదారాన్ జ్వలంతీమాయసీం శిలామ్ ॥20॥

లంచము తీసుకొనువాడు 'ధుర్ధర' నరకమునందు, నిరపరాధులను బంధించినవానిని 'లోహమయమంజూష' నరకమునందు, వేదనిందకుని 'అప్రతిష్ఠ' మను నరకమునందు, అబద్ధపు సాక్ష్యమిచ్చు వానిని 'పూతివక్త్ర' నరకమునందు, ధనము అపహరించినవానిని 'పరిలుంఠ' నరకమునను, బాల, స్త్రీ, వృద్ధులను చంపినవానిని, బ్రాహ్మణపీడకుని, 'కరాల'మను నరకమునను, మిత్రులందు భేదభావముకలిగించువానిని 'మహాప్రేత'మను నరకమునను పడద్రోయుదురు.

శాల్మలాఖ్యే తమాలింగేన్నారీ బహునరంగమా ।
ఆస్ఫోటజిహ్వోద్ధరణం స్త్రీక్షణాన్నేత్రభేదనమ్ ॥21॥

పరస్త్రీగామి యగు పురుషుడు, అనేక పురుషగామిని అయిన స్త్రీ 'శాల్మల'మను నరకమున కాలుచున్న లోహాకారము నందున్న ప్రేయసిని లేదా ప్రియుని ఆలింగనము చేసికొనవలసివచ్చును. చాడీలు చెప్పువాని నాలుకను లాగిపారవేయుదురు. పరస్త్రీలను కుదృష్టితో చూచువాని కళ్ళు పెరికివేసెదరు.

అంగారరాశౌ క్షిప్యంతే మాతృపుత్ర్యాది గామినః ।
చౌరాః క్షురైశ్చ భిద్యంతే స్వమాంసాశీ చ మాంసభుక్ ॥22॥

మాసోపవాసకర్తా వై న యాతి నరకం నరః ।
ఏకాదశీవ్రతకరో భీష్మపంచకసద్వ్రతీ ॥23॥

మాతా-పుత్రీగాములను కణకణలాడుచున్న నిప్పులపై పడద్రోయుదురు. చోరులను ఛురికతో నరుకుదురు. మాంసభక్షణముచేయు నరపిశాచులకు వారి మాంసమునే కోసి తినిపింతురు. మాసోపవాసము గాని, ఏకాదశీవ్రతము గాని, భీష్మపంచకవ్రతమును గాని చేయువాడు నరకమునకు వెళ్ళడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే నరకస్వరూపవర్ణనం నామ త్ర్యధికశద్విశతతమోఽధ్యాయః ॥203॥

అగ్నిమహాపురాణంలో నరకస్వరూపం అనే రెండు వందల మూడవ అధ్యాయం సమాప్తం.



చతురధికద్విశతతమోఽధ్యాయః – రెండు వందల నాలుగవ అధ్యాయం

మాసోపవాసవ్రతమ్ – మాసోపవాసవ్రతం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వ్రతం మాసోపవాసం చ సర్వోత్కృష్టం వదామి తే ।
కృత్వా తు వైష్ణవం యజ్ఞం గురోరాజ్ఞామవాప్య చ ।
కృచ్ఛ్రాద్యైః స్వబలం బుద్ధ్వా కుర్యాన్మాసోపవాసకమ్ ॥1॥

వానప్రస్థో యతిర్వాఽథ నారీ వా విధవా మునే! ॥2॥

ఓ మునీ! అన్నిటికన్నను సర్వశ్రేష్ఠమైన మాసోపవాసవ్రతమును గురించి నీకు చెబుతాను. వైష్ణవయజ్ఞము చేసి, ఆచార్యుని ఆజ్ఞమేరకు కృచ్ఛ్రాదివ్రతముల నాచరించుట ద్వారా తనశక్తిని తెలుసుకున్నవాడు మాసోపవాస వ్రతమును ఆచరించాలి. వానప్రస్థాశ్రమమునందుండువాడు, యతి అయినవాడు, విధవ అయిన స్త్రీ ఈ వ్రతమును చేయాలి.

ఆశ్వినస్యామలే పక్ష ఏకాదశ్యాముపోషితః ।
వ్రతమేతత్తు గృహ్ణీయాద్యావత్త్రింశద్దినాని తు ॥3॥

అశ్వయుజమాసము శుక్లపక్షం ఏకాదశినాడు ఉపవాసముండి ముప్పది దినముల పాటు ఈ వ్రతము నాచరించుటకు ఇట్లు సంకల్పించాలి.

అద్య ప్రభృత్యహం విష్ణో యావదుత్థానకం తవ ।
అర్చయే త్వామనశ్నన్హి యావత్త్రింశద్దినాని తు ॥4॥

“ఓ మహావిష్ణూ! నేను నేటినుండి ముప్పదిదినములు నీ ఉత్థానపర్యంతము నిరాహారునిగా వుండి నిన్ను పూజించెదను.

కార్తికాశ్వినయోర్విష్ణో యావదుత్థానకం తథా ।
మ్రియే యద్యంతరాలేఽహం వ్రతభంగో న మే భవేత్ ॥5॥

సర్వవ్యాపివైన శ్రీహరీ! ఆశ్వయుజ శుక్ల ఏకాదశిమొదలు నీ ఉత్థానకాలమైన కార్తిక శుద్ధ ఏకాదశి లోపల నేను మరణించినచో నీ కృపచే వ్రతభంగము కలుగకుండుగాక!”

త్రికాలం పూజయేద్విష్ణుం త్రిఃస్నాతో గంధపుష్పకైః ।
విష్ణోర్గీతాదికం జప్యం ధ్యానం కుర్యాద్వ్రతీ నరః ॥6॥

వ్రతదీక్షితుడు దినమున మూడు పర్యాయములు స్నానము చేయుచు, సుగంధద్రవ్యములతోను, పుష్పముల తోను, ప్రాతఃకాలము, మధ్యాహ్నము, సాయంకాలములందు శ్రీమహావిష్ణువును పూజించాలి. తత్సంబంధ గాన, ధ్యాన, జపాదులు చేయవలెను.

వృథావాదం పరిహరేదర్థాకాంక్షాం వివర్జయేత్ ।
నావ్రతస్థం స్పృశేత్కించిద్వికర్మస్థాన్న చాలయేత్ ॥7॥

వ్యర్థాలాపములను విడువవలెను. ధనాశను పరిత్యజించాలి. వ్రతహీనులను స్పృశించరాదు. నిషిద్ధ కర్మలనాచరించువారిని ప్రేరేపించరాదు.

దేవతాయతనే తిష్ఠేద్యాయవత్త్రింశద్దినాని తు ।
ద్వాదశ్యాం పూజయిత్వా తు భోజయిత్వా ద్విజాన్ వ్రతీ ।
సమాప్య దక్షిణా దత్త్వా పారణం తు సమాచరేత్ ॥8॥

భుక్తిముక్తిమవాప్నోతి కల్పాంశ్చైవ త్రయోదశ ॥9॥

ముప్పదిదినముల పాటు దేవాలయమునందే నివసించాలి. వ్రతధారి కార్తిక శుక్ల ద్వాదశినాడు శ్రీమహావిష్ణువును పూజించి, ద్విజులను భోజనదక్షిణలతో సత్కరించి తానుకూడా పారణము చేసి వ్రతసమాప్తి చేయాలి. ఈ విధంగా పదమూడు మాసోపవాసములు చేసినవాడు భుక్తి ముక్తులను రెంటినీ పొందును.

కారయేద్వైష్ణవం యజ్ఞం యజేద్విప్రాంస్త్రయోదశ ।
తావంతి వస్త్రయుగ్మాని (ణి) భాజనాన్యాసనాని చ ॥10॥

ఛత్రాణి సపవిత్రాణి తథోపానద్యుగాని చ ।
యోగపట్టోపవీతాని దద్యాద్విప్రాయ తైర్మతః ॥11॥

తరువాత వైష్ణవయజ్ఞము చేసి, పదముగ్గురు బ్రాహ్మణులకు భోజనము పెట్టి, వారి ఆజ్ఞచే వారికి పదమూడు ఉత్తరీయములు, పదమూడు అధోవస్త్రములు, పాత్ర, ఆసన, ఛత్ర, పవిత్ర, పాదుకా, యోగపట్ట, యజ్ఞోపవీతములను దానం చేయాలి.

అన్యవిప్రాయ శయ్యాయాం హైమం విష్ణుం ప్రపూజ్య చ ।
ఆత్మనశ్చ తథా మూర్తిం వస్త్రాద్యైశ్చ ప్రపూజయేత్ ॥12॥

తరువాత శయ్యపై తన ప్రతిమను, సువర్ణమయమగు విష్ణుప్రతిమను పూజించి, వాటిని మరియొక బ్రాహ్మణునకు దానం చేయాలి.

సర్వపాపవినిర్ముక్తో విప్రవిష్ణుప్రసాదతః ।
విష్ణులోకం గమిష్యామి విష్ణురేవ భవామ్యహమ్ ॥13॥

వ్రజ వ్రజ దేవబుద్ధే విష్ణోః స్థానమనామయమ్ ।
విమానేనామలస్తత్ర తిష్ఠ విష్ణుస్వరూపధృక్ ॥14॥

'నేను సర్వపాపవిముక్తుడనై, బ్రాహ్మణుల మరియు శ్రీమహావిష్ణుని అనుగ్రహముచే విష్ణులోకమునకు వెళ్ళెదను. విష్ణువునే అయ్యెదను' అని అతడు పలుకగా బ్రాహ్మణులు – 'ఓ దేవాత్మకా! నీవు అనామయమగు విష్ణులోకమునకు వెళ్ళి, విష్ణువుయొక్క సారూప్యమును పొంది విమానమున విరాజిల్లుదువు గాక!' అని పలుకవలెను.

ద్విజానుక్త్వాఽథ తాం శయ్యాం గురవేఽథ నివేదయేత్ ।
కులానాం శతముధృత్య విష్ణులోకం నయేద్వ్రతీ ॥15॥

తరువాత వ్రతధారి ద్విజులకు నమస్కరించి, ఆ శయ్యను ఆచార్యునికి దానము చేయవలెను. ఇట్లు మాసోపవాసవ్రతము చేసినవాడు, తాను జన్మించిన నూరు కులములను ఉద్ధరించి, వారిని విష్ణులోకమునకు తీసుకొనివెళ్ళును.

మాసోపవాసీ యద్దేశే స దేశో నిర్మలో భవేత్ ।
కిం పునస్తత్కులం సర్వం యత్ర మాసోపవాసకృత్ ॥16॥

మాసోపవాసముచేయువాడు నివసించుదేశము పాపరహితమై నిర్మలమై యుండును. ఇక అతడు జన్మించినకులము గురించి వేరుగా చెప్పవలెనా?


వ్రతస్థం మూర్ఛితం దృష్ట్వా క్షీరాజ్యం చైవ పాయయేత్ ।
నైతే వ్రతం వినిఘ్నంతి హవిర్విప్రానుమోదితమ్ ॥17॥

క్షీరం గురోర్హితే(తౌ)షధ్య ఆపో మూలఫలాని చ ।
విష్ణుర్మహౌషధం కర్తా వ్రతమస్మాత్సముద్ధరేత్ ॥18॥

వ్రతము నాచరించువాడు మూర్ఛచెందినచో అతనికి నెయ్యి కలిపిన పాలు త్రాగించాలి. ఈ క్రింద చెప్పబోవు పదార్థములు వ్రతభంగకరములు కావు - బ్రాహ్మణుని అనుమతితో గ్రహించిన హవిస్సు, ఆచార్యుని అనుమతితో గ్రహించిన పాలు, ఓషధులు, ఫలములు, మూలఫలములు. ఈ వ్రతమునందు 'శ్రీమహావిష్ణువే మహా ఔషధము, అతడే అంతటికి కర్తా' అను విశ్వాసముతో వ్రతమాచరించువాడు ఉద్ధరించబడుచున్నాడు.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే మాసోపవాసవ్రతకథనం నామ చతురధికద్విశతతమోఽధ్యాయః ॥204॥

అగ్నిమహాపురాణంలో మాసోపవాసవ్రతం అనే రెండు వందల నాలుగవ అధ్యాయం సమాప్తం.



పంచాధికద్విశతతమోఽధ్యాయః – రెండు వందల అయిదవ అధ్యాయం

భీష్మపంచకవ్రతమ్ – భీష్మపంచకవ్రతం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

భీష్మపంచకమాఖ్యాస్యే వ్రతరాజం తు సర్వదమ్ ।
కార్తికస్యామలే పక్ష ఏకాదశ్యాం సమాచరేత్ ॥1॥

దినాని పంచ త్రిఃస్నాయీ పంచవ్రీహితిలైస్తథా ।
తర్పయేద్దేవ పిత్రాదీన్ మౌనీ సంపూజయేద్ధరిమ్ ॥2॥

సమస్తమనోరథాలను ఈడేర్చే వ్రతరాజమైన భీష్మపంచకవ్రతమును ఇపుడు చెబుతాను. దీనిని కార్తిక మాసము శుక్లపక్షము ఏకాదశినాడు ప్రారంభించి, అయిదుదినముల పాటు, మూడువేళల స్నానము చేసి, తిలలు యవలతో దేవతలకు, పితరులకు, అయిదు తర్పణములు ఇవ్వాలి. వ్రతసమయమున మౌనమును పాటించుచు శ్రీమహావిష్ణువును పూజించాలి.

పంచగవ్యేన సంస్నాప్య దేవం పంచామృతేన చ ।
చందనాద్యైః సమాలిప్య గుగ్గులం సఘృతం దహేత్ ॥3॥

శ్రీమహావిష్ణువునకు పంచగవ్యములతోను, పంచామృతముతోను స్నానము చేయించి, చందనాది సుగంధ ద్రవ్యములను పూసి, ఘృతయుక్తమగు గుగ్గులమును వెలిగించాలి.

దీపం దద్యాద్దివారాత్రౌ నైవేద్యం పరమాన్నకమ్ ।
ఓం నమో వాసుదేవాయ జపేదష్టోత్తరం శతమ్ ॥4॥

ప్రాతఃకాలముననను, రాత్రిసమయమునందును శ్రీహరికి దీపము వెలిగించి పరమాన్నమును నైవేద్యమిడవలెను. 'ఓం నమో వాసుదేవాయ' అను అష్టాక్షరీమంత్రమును నూట ఎనిమిది పర్యాయములు జపించాలి.

జుహుయాచ్చ ఘృతాభ్యక్తాంస్తిలవ్రీహీంస్తతో వ్రతీ ।
షడక్షరేణ మంత్రేణ స్వాహాకారాన్వితేన చ ॥5॥

వ్రతధారి ద్వాదశాక్షరమంత్రమునకు చివర 'స్వాహా' కారమును చేర్చి నేతితో తడిపిన తిలలు, యవలతో హోమం చేయాలి.

కమలైః పూజయేత్పాదౌ ద్వితీయే బిల్వపత్రకైః ।
జానుసక్థి తృతీయేఽథ నాభిం భృంగరజేన తు ॥6॥

బాణిబిల్వజపాభిస్తు చతుర్థే పంచమేఽహని ।
మాలత్యా భూమిశాయీ స్యాదేకాదశ్యాం తు గోమయమ్ ॥7॥

గోమూత్రం దధి దుగ్ధం చ పంచమే పంచగవ్యకమ్ ।
పౌర్ణమాస్యాం చరేన్నక్తం భుక్తిం ముక్తిం లభేద్వ్రతీ ॥8॥

మొదటిదినమున తామరపూవులతో పాదములను, రెండవదినమున బిల్వపత్రములతో మోకాళ్ళను తొడలను, మూడవదినమున భృంగరాజపుష్పములతో నాభీమండలమును, నాలుగవదినమున బాణపుష్ప – బిల్వపత్ర – జపాకుసుమములతో (హృదయసీమను), అయిదవదినమున మాలతీపుష్పములతో సర్వాంగములను పూజించవలెను. వ్రతధారి భూమిపై శయనించవలెను. ఏకాదశినాడు గోమయమును, ద్వాదశినాడు గోమూత్రమును, త్రయోదశినాడు గోదధిని (పెరుగును), చతుర్దశినాడు పాలను, చివరిదయిన అయిదవనాడు పంచగవ్యములను ఆహారముగా గ్రహించవలెను. పౌర్ణమాసియందు నక్తవ్రతము చేయవలెను. ఇట్లు ఆచరించు వ్రతధారి భుక్తి ముక్తులను పొందును.

భీష్మః కృత్వా హరిం ప్రాప్తస్తేనైవ భీష్మపంచకమ్ ।
బ్రహ్మణః పూజనాత్పంచ ఉ(కో)పవాసాది(త్మ)కం వ్రతమ్ ॥9॥

భీష్ముడు ఈ వ్రతమునాచరించి శ్రీహరిని చేరుకున్నాడు. అందువలననే ఈ వ్రతము 'భీష్మపంచకవ్రతము' అనబడినది. ఈ వ్రతము ఉపవాసమును పాటించుచు బ్రహ్మను అర్చించు వ్రతములలో ఉత్తమమైనది

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే భీష్మపంచకవ్రతకథనం నామ పంచాధికద్విశతతమోఽధ్యాయః ॥205॥

అగ్నిమహాపురాణంలో భీష్మపంచకవ్రతం అనే రెండు వందల అయిదవ అధ్యాయం సమాప్తం.



షడధికద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఆరవ అధ్యాయం

అగస్త్యార్ఘ్యదానకథనమ్ – అగస్త్యార్ఘ్యదానకథనం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

అగస్త్యో భగవాన్ విష్ణుస్తమభ్యర్చ్యాఽప్నుయాద్ధరిమ్ ।
అప్రాప్తే భాస్కరే కన్యాం సత్రిభాగైస్త్రిభిర్దినైః ॥1॥

అర్ఘ్యం దద్యాదగస్త్యాయ పూజయిత్వా హ్యుపోషితః ।
కాశపుష్పమయీం మూర్తిం ప్రదోషే విన్యసేద్ఘటే ॥2॥

అగస్త్యమహర్షి సాక్షాత్తు విష్ణుస్వరూపుడు. అందువలన ఆ మహర్షిని అర్చించినవాడు శ్రీహరిసన్నిధిని చేరుతాడు. సూర్యుడు కన్యారాశిలోనికి ప్రవేశించడానికి ముందు, మూడు ముప్పావు దినములు ఉపవాసము చేసి అగస్త్యుని పూజించి అర్ఘ్యము నివ్వవలెను. మొదటిదినము ప్రదోషసమయమున కాశపుష్పమయుడగు అగస్త్యమూర్తిని ఘటమునందు న్యాసం చేయాలి.

మునేర్యజేత్తాం కుంభస్థాం రాత్రౌ కుర్యాత్ప్రజాగరమ్ ।
అగస్త్యమునిశార్దూల తేజోరాశే మహామతే ॥3॥

ఇమాం మమ కృతాం పూజాం గృహ్ణీష్వ ప్రియయా సహ ।

ఘటస్థుడైన మహర్షిని వ్రతధారి పూజించాలి. అతడు ఆ రాత్రికి జాగరణము చేయాలి. తరువాత అగస్త్య మహర్షి నిట్లు ప్రార్థించాలి. – "మునిశార్దూలమైన ఓ అగస్త్యమహర్షీ! నువ్వు తేజోరాశివి! మహామతివి! నాచే చేయబడుచున్న ఈ పూజను నీ భార్యయగు లోపాముద్రతో పాటు ఏతెంచి స్వీకరించుము!"అని

ఆవాహ్యార్ఘ్యం చ సామ్ముఖ్యం ప్రార్చయేచ్చందనాదినా ॥4॥

అగస్త్యమహర్షిని ఆవాహనము చేసి, గంధ, పుష్ప, ఫల, జలాదులతో అర్ఘ్యమును సమర్పించి, చందనాదుల నలది, అతని సాముఖ్యమును ప్రార్థించాలి.

జలాశయసమీపే తు ప్రాతర్నీత్వాఽర్ఘ్యమర్పయేత్ ।
కాశపుష్పప్రతీకాశ అగ్నిమారుతసంభవ ।
మిత్రావరుణయోః పుత్ర కుంభయోనే నమోఽస్తు తే ॥5॥

రెండవదినము ప్రాతఃకాలమున కలశస్థుడైన మహర్షిని ఏదైనా జలాశయ సమీపమునకు తీసుకొని వెళ్ళి, అక్కడ పూజించి అర్ఘ్యము నిచ్చి ఇట్లు ప్రార్థించాలి. "కాశపుష్పము వలె ప్రకాశించువాడా! అగ్ని వాయువుల నుండి జన్మించినవాడా! మిత్రావరుణుల కుమారుడా! కుంభసంభవుడా! నీకు నమస్కారము.

ఆతాపిర్భక్షితో యేన వాతాపిశ్చ మహాసురః ॥6॥

సముద్రః శోషితో యేన సోఽగస్త్యః సమ్ముఖోఽస్తు మే ।
అగస్తిం ప్రార్థయిష్యామి కర్మణా మనసా గిరా ॥7॥

"ఎవని చేత ఆతాపి, వాతాపి అను మహారాక్షసులు భక్షింపబడినారో, ఎవని చేత సముద్రము ఆపోసనము పట్టబడినదో అటువంటి అగస్త్యమహర్షి నాపట్ల అనుగ్రహమును చూపుగాక! అతనిని మనసా, వాచా, కర్మణా ప్రార్థించుచున్నాను.

అర్చయిష్యామ్యహం మైత్రం పరలోకాభికాంక్షయా ।
ద్వీపాంతరసముత్పన్నం దేవానాం పరమం ప్రియమ్ ॥8॥

రాజానం సర్వవృక్షాణాం చందనం ప్రతిగృహ్యతామ్ ।

"ఉత్తమలోకములను పొందవలెనన్న ఆకాంక్షతో మైత్రుడయిన (అగస్త్యుని) అర్చించుచున్నాను. ద్వీపాంతరములందు జన్మించినది, దేవతల కత్యంతప్రీతిపాత్రమయినది, వృక్షములన్నిటికీ రాజయినటువంటిది అయిన చందనవృక్షముయొక్క చందనమును స్వీకరించుము.

ధర్మార్థకామమోక్షాణాం భాజనీ పాపనాశినీ ।
సౌభాగ్యారోగ్యలక్ష్మీదా పుష్పమాలా ప్రగృహ్యతామ్ ॥9॥

"ధర్మార్థకామమోక్షములను సిద్ధింపచేయునది, పాపముల నశింపచేయునది, సౌభాగ్య – ఆరోగ్య – సంపదలను అనుగ్రహించు ఈ పుష్పమాలను పరిగ్రహింతురుగాక!

ధూపోఽయం గృహ్యతాం దేవ భక్తిం మే హ్యచలాం కురు ॥10॥

"నేను సమర్పించు ఈ ధూపమును స్వీకరించి నీయందు నాకు అచంచలమైన భక్తి స్థిరమగునట్లు ప్రసాదింతురుగాక!

ఈప్సితం మే వరం దేహి పరత్ర చ శుభాం గతిమ్ ।
సురాసురైర్మునిశ్రేష్ఠ! సర్వకామఫలప్రద! ॥11॥

"సురాసురులచేత పూజించబడు ఓ మునిశ్రేష్ఠుడా! ఈ లోకమున నేను కోరిన కోరికలు నెరవేరునట్టు, పరలోకమున ఉన్నతగతిని నాకు ప్రసాదించుము.

వస్త్రవ్రీహిఫలైర్హేమ్నా దత్తస్త్వర్ఘ్యో హ్యయం మయా ।
అగస్త్యం బోధయిష్యామి యన్మయా మనసోద్ధృతమ్ ॥12॥

"బంగారముతో కూడుకున్న వస్త్ర, వ్రీహి, ఫలములను అర్ఘ్యముగా సమర్పించుచున్నాను. నా మనసులోని విషయములను మీకు విన్నవించుచున్నాను.

ఫలైరర్ఘ్యం ప్రదాస్యామి గృహాణార్ఘ్యం మహామునే ।

ఓ మహామునీ! నేనిచ్చు ఈ ఫలార్ఘ్యమును స్వీకరింపుము. ఇలా ప్రార్థించి:-

అగస్త్య ఏవం ఖననాద్ధరిత్రీం పూజామపత్యం బలమీహమానః ।
ఉభౌ కర్ణావృషి రుగ్రః పుపోష సత్యా దేవేష్వాశిషో వై జగామ ॥13॥

అను వైదికమంత్రమును పఠించుచు అర్ఘ్యమునీయాలి.

రాజపుత్రి! నమస్తుభ్యం మునిపత్ని! మహావ్రతే! ।
అర్ఘ్యం గృహ్ణీష్వ దేవేశి! లోపాముద్రే! యశస్విని! ॥14॥

"మునిపత్నివయిన ఓ లోపాముద్రా! నీవు రాకుమార్తెవు! మహావ్రతపరిపాలకురాలవు! యశస్సంపన్నురాలవు! దేవేశ్వరివి! నీకు నమస్కారము. నాచే సమర్పించబడుచున్న అర్ఘ్యమును స్వీకరించుము" అని ఆ తరువాత అగస్త్యమహర్షి అర్ధాంగి అయిన లోపాముద్రను ఇలా ప్రార్థించాలి.

పంచరత్నసమాయుక్తం హేమరూప్యసమన్వితమ్ ।
సప్తధాన్యవృతం పాత్రం దధిచందనసంయుతమ్ ॥15॥

అర్ఘ్యం దద్యాదగస్త్యాయ స్త్రీశూద్రాణామవైదికమ్ ।
అగస్త్య మునిశార్దూల తేజోరాశే చ సర్వదా ॥॥16॥

ఇమాం మమ కృతాం పూజాం గృహీష్వ వ్రజ శాంతయే ।
త్యజేదగస్త్యముద్దిశ్య ధాన్యమేకం ఫలం రసమ్ ॥17॥

అగస్త్యమహర్షికి పంచరత్నములతోను, సప్తధాన్యములతోను, దధిచందనాదులతోను నింపబడిన బంగారు (రంగుతో ప్రకాశించు) పాత్రతో అర్ఘ్యమివ్వవలెను. స్త్రీలు, శూద్రులు, వైదికము కాని (పౌరాణిక) పద్ధతిలో అగస్త్యునకు అర్ఘ్యము నీయవలెను. చివరన "మునిశార్దూలమయిన ఓ అగస్త్యమహర్షీ! నీవు సదా తేజస్సంపన్నుడవు. నాచే నిర్వహించబడిన పూజను స్వీకరించి ప్రశాంతచిత్తుడవై సంతోషముతో నిర్గమించుము" అని పూజ ముగించాలి. అగస్త్యమహర్షి కొరకై ఒక రసమును గాని, ఫలమును గాని, ధాన్యమును గాని ఏదో ఒక దానిని పరిత్యజించాలి.

తతోఽన్నం భోజయేద్విప్రాన్ ఘృతపాయసమోదకాన్ ।
గాం వాసాంసి సువర్ణం చ తేభ్యో దద్యాచ్చ దక్షిణామ్ ॥18॥

తరువాత బ్రాహ్మణులకు నేతితో వండిన పాయస మోదకములతో భోజనం పెట్టాలి. సువర్ణ, గో, వస్త్రములతో పాటు దక్షిణలనిచ్చి సంతృప్తిపరచాలి.

ఘృతపాయసయుక్తేన పాత్రేణాచ్ఛాదితాననమ్ ।
సహిరణ్యం చ తం కుంభం బ్రాహ్మణాయోపకల్పయేత్ ॥19॥

ఘృతపాయసముతో నింపి మూతలచే కప్పబడిన పాత్రలను, బంగారముతో కూడిన కుంభములను బ్రాహ్మణులకు ఇవ్వాలి.

సప్తవర్షాణి దత్త్వాఽర్ఘ్యం సర్వే సర్వమవాప్నుయుః ।
నారీ పుత్రాంశ్చ సౌభాగ్యం పతిం కన్యాం నృపో భువమ్ ॥20॥

ఈ విధముగ ఏడు రోజులపాటు అగస్త్యార్ఘ్యము నిచ్చు వారందరూ సర్వవాంఛితములను పొందగలరు. దీనివలన స్త్రీలు సౌభాగ్యమును, సత్పుత్రులను పొందుదురు. కన్యకు భర్త లభించును. రాజుకు రాజ్యము సిద్ధించును

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే అగస్త్యార్ఘ్యదానకథనం నామ షడధికద్విశతతమోఽధ్యాయః ॥206॥

అగ్నిమహాపురాణమున అగస్త్యార్ఘ్యదానకథనం అనే రెండు వందల ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తాధికద్విశతతమోఽధ్యాయః - రెండు వందల యేడవ అధ్యాయం

కౌముదవ్రతమ్ - కౌముదవ్రతం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

కౌముదాఖ్యం మయోక్తం చ చరేదాశ్వయుజే సితే ।
హరిం యజేన్మాసమేకమేకాదశ్యాముపోషితః ॥1॥

ఇపుడు కౌముదవ్రతమును గురించి చెబుతాను. దీనిని ఆశ్వయుజమాసం శుక్లపక్షములో ఏకాదశినాడు ఆరంభించవలెను. నెలరోజులు ఆచరించవలసిన ఈ వ్రతసమయంలో శ్రీమహావిష్ణువును పూజించాలి.

ఆశ్వినే శుక్లపక్షేఽహమేకాహారో హరిం జపన్ ।
మాసమేకం భుక్తిముక్త్యై కరిష్యే కౌముదం వ్రతమ్ ॥2॥

'నేను ఆశ్వయుజ శుక్లపక్షములో ఒక్కపూట మాత్రమే భోజనము చేయుచు, శ్రీ మన్నారాయణుని నామాన్ని జపిస్తూ భుక్తి ముక్తి కొరకు ఒక మాసపర్యంతము కౌముదవ్రతాన్ని ఆచరిస్తాన'ని సంకల్పము చేసుకోవాలి.

ఉపోష్య విష్ణుం ద్వాదశ్యాం యజేద్దేవం విలిప్య చ ।
చందనాగురుకాశ్మీరైః కమలోత్పలపుష్పకైః ॥3॥

కల్హారైర్వాఽథ మాలత్యా దీపం తైలేన వాగ్యతః ।
ఆహోరాత్రం చ నైవేద్యం పాయసాపూపమోదకైః ॥4॥

వ్రతసమాప్తమయిన తరువాత ఏకాదశిదినమున ఉపవాసము చేసి ద్వాదశినాడు శ్రీమహావిష్ణువును పూజించాలి. శ్రీ మహావిష్ణువు విగ్రహముపై చందనము, అగరు, కేసరములు అనులేపనము చేసి, కమల-ఉత్పల - కల్హార - మాలతీపుష్పములతో విష్ణువును పూజించాలి. వాక్కును సంయమనమందుంచుకొని నూనె దీపాన్ని వెలిగించి, రెండు వేళలా పాయసము, అపూపములు, మోదకములను నైవేద్యము పెట్టాలి.

ఓం నమో వాసుదేవాయ విజ్ఞాప్యాథ క్షమాపయేత్ ।
భోజనాది ద్విజే దద్యాద్యావద్దేవః ప్రబుధ్యతే ॥5॥
తావన్మాసోపవాసః స్యాదధికం ఫలమప్యతః ॥6॥

'ఓం నమో భగవతే వాసుదేవాయ' అను మంత్రమును నిరంతరము జపించాలి. తరువాత బ్రాహ్మణ భోజనము చేయించి క్షమాపూర్వకంగా వ్రతవిసర్జన చేయాలి. దేవజాగరణీ ఏకాదశివరకు ఒక నెలరోజులు ఉపవాసము చేయటచే కౌముదవ్రతము పరిసమాపనమవుతుంది. ఇంతకు ముందు తెలిపిన మాసోపవాసము కూడా ఇన్ని దినములే జరుగును. కాని ఈ కౌముదవ్రతము దాని కన్నను అధికఫలప్రదము.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే కౌముదవ్రతకథనం నామ సప్తాధికద్విశతతమోఽధ్యాయః ॥207॥

అగ్నిమహాపురాణంలో కౌముదవ్రతం అనే రెండు వందల యేడవ అధ్యాయం సమాప్తం.

అష్టాధికద్విశతతమోఽధ్యాయః – రెండు వందల యెనిమిదవ అధ్యాయం

వ్రతదానాదిసముచ్చయః – వ్రతదానాది సముచ్చయం

అగ్నిరువాచ – అగ్నిదేవుడు చెప్పసాగాడు.

వ్రతదానాని సామాన్యం ప్రవదామి సమాసతః ।
తిథౌ ప్రతిపదాదౌ చ సూర్యాదౌ కృత్తికాసు చ ॥1॥

విష్కంభాదౌ చ మేషాదౌ కాలే చ గ్రహణాదికే ।
యత్కాలే యద్వ్రతం దానం యద్ద్రవ్యం నియమాది యత్ ॥
తద్ద్రవ్యాఖ్యం చ కాలాఖ్యం సర్వం వై విష్ణుదైవతమ్ ॥2॥

వశిష్ఠమహర్షీ! ఇపుడు సామాన్యవ్రతాలను, సామాన్యదానాలను సంక్షిప్తంగా చెబుతాను. ప్రతిపదాది తిథులలోను, సూర్య(ఆది)వారములలోను, కృత్తికాదినక్షత్రములలోను, విష్కంభాదియోగములలోను, మేషాది రాశులలోను, గ్రహణాదిసమయములలోను చేయదగిన వ్రతములు, దానములు, వాటికి సంబంధించిన ద్రవ్యములను, నియమములను గురించిన సమస్తవిషయాలను చెబుతాను. వ్రతదానోపయోగములగు ద్రవ్యములకు, కాలమునకు శ్రీమహావిష్ణువు అధిష్ఠానదేవత.

రవీశబ్రహ్మ లక్ష్మ్యాద్యాః సర్వే విష్ణోర్విభూతయః ॥3॥

తముద్దిశ్య వ్రతం దానం పూజాది స్యాత్తు సర్వదమ్ ।

సూర్య – శివ – బ్రహ్మ – లక్ష్మ్యాది దేవతలందరూ శ్రీమహావిష్ణువుయొక్క విభూతులే. అందువలన అతనిని వుద్దేశించి చేయు వ్రత, దాన, పూజాదులన్నియు సకల మనోరథప్రదములే.

జగత్పతే! సమాగచ్ఛ ఆసనం పాద్యమర్ఘ్యకమ్ ॥4॥

మధుపర్కం తథాఽఽచామం స్నానం వస్త్రం చ గంధకమ్ ।
పుష్పం ధూపశ్చ దీపశ్చ నైవేద్యాది నమోఽస్తు తే ॥5॥

"ఓ జగత్పతీ! నీకు నమస్కారము! రమ్ము! నాచే సమర్పించు ఆసనము, పాద్యము, అర్ఘ్యము, మధుపర్కము, ఆచమనము, స్నానము, వస్త్రము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యాదులను గ్రహించుము" అని ప్రార్థించి పూజించాలి.

ఇతి పూజావ్రతే దానే దానవాక్యం సమం శృణు ।
అద్యాముకసగోత్రాయ విప్రాయాముకశర్మణే ॥6॥

ఏతద్ద్రవ్యం విష్ణుదైవం సర్వపాపోపశాంతయే ।
ఆయురారోగ్యవృద్ధ్యర్థం సౌభాగ్యాదివివృద్ధయే ॥7॥

గోత్రసంతతివృద్ధ్యర్థం విజయాయ ధనాయ చ ।
ధర్మాయైశ్వర్యకామాయ తత్పాపశమనాయ చ ॥
సంసారముక్తయే దానం తుభ్యం సంప్రదదే హ్యహమ్ ॥8॥

పూజా – వ్రత – దానము లందు సామాన్యదాన సంకల్పమును ఇట్లు చేయాలి – ఇపుడు 'ఈ రోజున – అను గోత్రమున జన్మించిన, (ఈ.......... శర్మ అను పేరు గలిగిన) బ్రాహ్మణునకు నేను సమస్తపాపశాంతి, ఆయురారోగ్య, సౌభాగ్యాదుల అభివృద్ధి కొరకు–గోత్రమున సంతానాభివృద్ధి కొరకు....... విజయమునకు, ధనప్రాప్తికి, ధర్మ – అర్థ – కామ సంపాదనకు, పాపనాశకపూర్వకముగ, సంసారమునుండి విముక్తికొరకు, విష్ణువునకు సంబంధించిన ఈ వస్తువును దానముచేయుచున్నాను. ఏతద్దానసాద్గుణ్యార్థమై మీకు సువర్ణాది ద్రవ్యములను కూడా సమర్పించుచున్నాను.

ఏతద్దానప్రతిష్ఠార్థం తుభ్యమేతద్దదామ్యహమ్ ॥9॥

ఏతేన ప్రీయతాం నిత్యం సర్వలోకపతిః ప్రభుః ।
యజ్ఞదానవ్రతపతే విద్యాకీర్త్యాది దేహి మే ॥10॥

'నేను చేసిన దానముతో సకలలోకేశ్వరుడగు శ్రీహరి సర్వదా ప్రసన్నుడగుగాక! ఓ యజ్ఞ – దాన – వ్రతాధీశా! నాకు విద్యాకీర్తులను అనుగ్రహించుము'.

ధర్మకామార్థమోక్షాంశ్చ దేహి మే మనసేప్సితమ్ ।
యః పఠేచ్ఛృణుయాన్నిత్యం వ్రతదానసముచ్చయమ్ ॥11॥

స ప్రాప్తకామో విమలో భుక్తిముక్తిమవాప్నుయాత్ ।
తిథివారర్క్షసంక్రాంతియోగమన్వాదికం వ్రతమ్ ॥
నైకధా వాసుదేవాదేర్నియమాత్పూజనాద్భవేత్ ॥12॥

"ధర్మార్థ కామ మోక్షరూపములగు నాలుగు పురుషార్థములను, మనోవాంఛితములగు వస్తువుల ననుగ్రహించుము." అని ప్రార్థించవలెను. ఈ వ్రతదాన సముచ్చయమును ప్రతిదినమూ పఠించువాడు అభీష్టలాభములను పొంది, పాపరహితుడై, భుక్తి ముక్తులను, రెండింటినీ పొందును. వాసుదేవాదులకు సంబంధించిన ఇట్టి పూజానియమాదులతో అనేక విధములగు తిథి, వార, నక్షత్ర, సంక్రాంతి, యోగ, మన్వాది సంబంధవ్రతముల ననుష్ఠించిన ఫలము సిద్ధించును.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే వ్రతదానసముచ్చయకథనం నామ అష్టాధికద్విశతతమోఽధ్యాయః ॥208॥

అగ్నిమహాపురాణంలో వ్రతదానాదిసముచ్చయం అనే రెండు వందల యెనిమిదవ అధ్యాయం సమాప్తం.

నవాధికద్విశతతమోऽధ్యాయః - రెండు వందల తొమ్మిదవ అధ్యాయం

దానపరిభాషాకథనమ్ - దానపరిభాషా కథనం

అగ్నిరువాచ - అగ్నిదేవుడు చెప్పసాగాడు.

దానధర్మాన్ ప్రవక్ష్యామి భుక్తిముక్తిప్రదాన్ శృణు ।
దానమిష్టం తథా పూర్తం ధర్మం కుర్వన్హి సర్వభాక్ ॥1॥

మునిశ్రేష్ఠుడా! ఇపుడు భుక్తి ముక్తి ప్రదములయిన దానధర్మములను గురించి చెబుతాను. దానము ఇష్టము, పూర్తము అని రెండు విధాలు. ధర్మమును ఆచరించువాడు సమస్తమును పొందుతాడు.

వాపీకూపతడాగాని దేవతాయతనాని చ ।
అన్నప్రదానమారామాః పూర్తం ధర్మం చ ముక్తిదమ్ ॥2॥

దిగుడుబావి, కూపము, చెరువులు, దేవాలయములు, అన్నసత్రములు ఉద్యానవనములు వీటిని స్థాపించుటను, నిర్మాణము చేయుటను పూర్తము అంటారు. ఇది ముక్తిప్రదము.

అగ్నిహోత్రం తపః సత్యం వేదానాం చానుపాలనమ్ ।
ఆతిథ్యం వైశ్వదేవం చ ప్రాహురిష్టం చ నాకదమ్ ॥3॥

అగ్నిహోత్రము, సత్యభాషణము, స్వాధ్యాయము, (వేదాధ్యయనము), అతిథిసత్కారము, బలివైశ్వదేవము వీటికి 'ఇష్టము' అని పేరు. ఇదియు స్వర్గప్రదము.

గ్రహోపరాగే యద్దానం సూర్యసంక్రమణేషు చ ।
ద్వాదశ్యాదౌ చ యద్దానం పూర్తం తదపి నాకదమ్ ॥4॥

గ్రహణసమయములందు, సూర్యసంక్రమణసమయములందు, ద్వాదశ్యాది తిథులందు చేయుదానము పూర్తధర్మము. ఇది స్వర్గఫలప్రదము.

దేశే కాలే చ పాత్రే చ దానం కోటిగుణం భవేత్ ।
అయనే విషువే పుణ్యే వ్యతీపాతే దినక్షయే ॥5॥

యుగాదిషు చ సంక్రాంతౌ చతుర్దశ్యష్టమీషు చ ।
సితపంచదశీసర్వద్వాదశీష్వష్టకాసు చ ॥6॥

యజ్ఞోత్సవవివాహేషు తథా మన్వంతరాదిషు ।
వైధృతే దృష్టదుఃస్వప్నే ద్రవ్యబ్రాహ్మణలాభతః ॥7॥

దేశ - కాల - పాత్రలందు చేయబడిన దానము కోటిరెట్ల ఫలము నధికముగా నిచ్చును. ఉత్తరాయణ - దక్షిణాయన ప్రవేశకాలములందు, పుణ్యప్రదములగు విషువకాలమునందు, వ్యతీపాత, తిథి, క్షయ, యుగారంభ,

సంక్రాంతి, చతుర్దశీ, అష్టమీ, పూర్ణిమా, ద్వాదశీ, అష్టకాశ్రాద్ధ, యజ్ఞోత్సవ, వివాహ, మన్వంతరారంభ, వైధృతియోగ, దుఃస్వప్నదర్శన, ధనప్రాప్తి, సద్బ్రాహ్మణప్రాప్తి వంటి సమయములందు దానం చేయాలి.

శ్రద్ధా వా యద్దినే తత్ర సదా వా దానమిష్యతే ।
అయనే ద్వే విషువే ద్వే చతస్రః షడశీతయః ॥8॥

చతస్రో విష్ణుపద్యశ్చ సంక్రాంత్యో ద్వాదశోత్తమాః ।

ఏ దినమయినను, 'దానము నీయవలె'నను ఆలోచన కలిగిన దినముననే దానం చేయాలి, లేదా ఎల్లప్పుడును దానము చేయుచు వుండవచ్చును. రెండు అయనములు, రెండు విషువులు, నాలుగు సంక్రాంతులందు, 'షడశీతి ముఖములని ప్రసిద్ధములైన నాలుగు సంక్రాంతులందును 'విష్ణుపద' అను నాలుగు సంక్రాంతులందును, ఈ పన్నెండు సంక్రాంతులందును, చేయుదానం ఉత్తమమయినది.

కన్యాయాం మిథునే మీనే ధనుష్యపి రవేర్గతిః ॥9॥

షడశీతిముఖాః ప్రోక్తాః షడశీతిగుణాః ఫలైః ।
అతీతానాగతే పుణ్యే ద్వే ఉదగ్దక్షిణాయనే ॥10॥

కన్యా, మిథున, మీన, ధనూరాశులలో సూర్యసంక్రాంతికి 'షడశీతిముఖ' అని పేరు. ఇవి ఎనబది యారురెట్ల ఫలము నిచ్చును. ఉత్తరాయణ, దక్షిణాయన సంక్రాంతులందు అతీత, అనాగత అను రెండు ఘటికలు పవిత్రమైనవి.

త్రింశత్కర్కటకే నాడ్యో మకరే వింశతిః స్మృతాః ।
వర్తమానే తులామేషే నాడ్యాస్తూభయతో దశ ॥11॥

కర్కటకసంక్రాంతిలోని ముప్పది ఘడియలు, మకరసంక్రాంతిలోని ఇరువది ఘడియలు పుణ్యకార్యములకు ఉత్తమములైనవి. తులా, మేష సంక్రాంతులందు వెనుక, ముందు పది, పది ఘడియలు పుణ్యకాలములు.

షడశీత్యాం వ్యతీతాయాం షష్టిరుక్తాస్తు నాడికాః ।
పుణ్యాఖ్యా విష్ణుపద్యాం చ ప్రాక్పశ్చాదపి షోడశ ॥12॥

షడశీతిముఖాసంక్రాంతి ముగిసిన తరువాత వచ్చు అరువదిఘడియలు ఉత్తమపుణ్యకాలము. విష్ణుపద సంక్రాంతులందు ముందు వెనుకా పదునారు ఘడియలు పుణ్యకాలము.

శ్రవణాశ్విధనిష్ఠాసు నాగదైవతమస్తకే ।
యదా స్యాద్రవివారేణ వ్యతీపాతః సః ఉచ్యతే ॥13॥

శ్రవణ, అశ్వినీ, ధనిష్ఠానక్షత్రములందు, ఆశ్లేష ప్రథమచరణమునందు, రవివార సంబంధమున్నపుడు 'వ్యతీపాతయోగము' అనబడును.

నవమ్యాం శుక్లపక్షస్య కార్తికే నిరగాత్కృతమ్ ।
త్రేతాసితతృతీయాయాం వైశాఖే ద్వాపరం యుగమ్ ॥14॥

దర్శే వై మాఘమాసస్య త్రయోదశ్యాం నభస్యకే ।
కృష్ణే కలిం విజానీయాజ్ఞేయా మన్వంతరాదయః ॥15॥

కార్తిక శుక్ల నవమినాడు కృతయుగము ప్రారంభమగును. వైశాఖ శుక్ల తృతీయనాడు త్రేతాయుగ ప్రారంభము. ఇపుడు ద్వాపరమును గురించి వినుము. మాఘ పూర్ణిమనాడు ద్వాపర మారంభమగును. భాద్రపద కృష్ణ తృతీయనాడు కలియుగము ప్రారంభమగును. మన్వంతర ప్రారంభమును ఈ విధంగా గ్రహించాలి.

అశ్వయుక్శుక్లనవమీ ద్వాదశీ కార్తికే తథా ।
తృతీయా చైవ మాఘస్య తథా భాద్రపదస్య చ ॥16॥

ఫాల్గునస్యాప్యమావస్యా పౌషస్యైకాదశీ తథా ।
ఆషాఢస్యాపి దశమీ మాఘమాసస్య సప్తమీ ॥17॥

శ్రావణే చాష్టమీ కృష్ణా తథాஉஉషాఢే చ పూర్ణిమా ।
కార్తికే ఫాల్గునే తద్వజ్జ్యేష్ఠే పంచదశీ తథా ॥18॥

ఆశ్వయుజ శుక్ల నవమి, కార్తిక ద్వాదశి, మాఘ భాద్రపద మాసముల తృతీయా తిథులు, ఫాల్గుణ అమావాస్య, పౌష ఏకాదశి, ఆషాఢ దశమీ, మాఘ సప్తమీ, శ్రావణమాస కృష్ణాష్టమి, ఆషాఢ పూర్ణిమ, కార్తీక - ఫాల్గుణ - జ్యేష్ఠ మాసముల పున్నములు,

ఊర్ధ్వే చైవాగ్రహాయణ్యా అష్టకాస్తిస్ర ఈరితాః ।
అష్టకాఖ్యా చాష్టమీ స్యాదాసు దానాని చాక్షయమ్ ॥19॥

మార్గశీర్ష పూర్ణిమ తరువాత వచ్చు మూడు అష్టములకు 'అష్టకా' అని పేరు. అష్టమియే అష్టకా. ఈ అష్టకలందు చేయు దానము అక్షయఫలములనిచ్చును.

గయాగంగాప్రయాగాదౌ తీర్థే దేవాలయాదిషు ।
అప్రార్థితాని దానాని విద్యాన్న కన్యకాని హి ॥20॥

గంగా, యమునా, ప్రయాగాది తీర్థములందు, దేవాలయములందు అడగకుండ ఇచ్చిన దానం ఉత్తమము. కన్యాదానవిషయమున ఇది వర్తించదు.

దద్యాత్పూర్వముఖో దానం గృహ్ణీయాదుత్తరాముఖః ।
ఆయుర్వివర్ధతే దాతుర్గ్రహీతుః క్షీయతే న తత్ ॥21॥

దానమునిచ్చు దాత పూర్వాభిముఖుడుగా దానమీయవలెను. స్వీకరించు ప్రతిగ్రహీత ఉత్తరాభిముఖుడై గ్రహించాలి. (దీనిచేత) దానమిచ్చువాని ఆయుర్దాయము పెరుగును. తీసుకొనువాని ఆయుర్దాయమును క్షీణించదు.

నామగోత్రం సముచ్చార్య సంప్రదానస్య చాత్మనః ।
సంప్రదేయం ప్రయచ్ఛంతి కన్యాదానే పునస్త్రయమ్ ॥22॥

దాత తన పేరును, ప్రతిగ్రహీత పేరును చెప్పుచు దానమీయవలెను. కన్యాదానమునందు ఈ విధంగా మూడుసార్లు చేయాలి.

స్నాత్వాఽభ్యర్చ్య వ్యాహృతిభిర్దద్యాద్దానం తు సోదకమ్ ।
కనకాశ్వతిలా నాగా దాసీరథమహీగృహాః ॥23॥

కన్యా చ కపిలా ధేనుర్మహాదానాని వై దశ ।

స్నానపూజాదులు ముగించి, చేత జలమును గ్రహించి, వ్యాహృతులతో దానము నీయవలెను. సువర్ణ, అశ్వ, తిల, గజ, దాసీ, రథ, భూ, గృహ, కన్యా, కపిల గోవుల దానములు అనునవి పది మహాదానములు.

శ్రుతశౌర్యతపః కన్యాయాజ్యశిష్యాదుపాగతమ్ ॥24॥

శుల్కం ధనం హి సకలం శుల్కం శిల్పానువృత్తితః ।
కుసీదకృషివాణిజ్యప్రాప్తం యదుపకారతః ॥25॥

విద్యా, పరాక్రమము, తపస్సు, కన్య, యజమానుడు, శిష్యుడు వీరి వలన లభించినది దానము కాదు. శుల్కము, శిల్పకలాదుల వలన లభించిన ధనము కూడా శుల్కమే. వడ్డీ, వ్యవసాయము, వాణిజ్యము, ఇతరులకు ఉపకారము చేయుట – వీటివలన లభించిన ధనం సాత్త్వికము.

పాశకద్యూతచౌర్యాదిప్రతిరూపకసాహసైః ।
వ్యాజేనోపార్జితం కృత్స్నం త్రివిధం త్రివిధం ఫలమ్ ॥26॥

ద్యూతము, దొంగతనము, వేషమువేయుట, సాహసకర్మలవలన లభించు ధనం రాజసము. మోసగించి సంపాదించునది తామసము. వీటివలన వచ్చు ఫలము కూడ సాత్త్విక, రాజస, తామసరూపమున నుండును.

అధ్యగ్న్యధ్యావాహనికం దత్తం చ ప్రీతికర్మణి ।
భ్రాతృమాతృపితృప్రాప్తం షడ్విధం స్త్రీధనం స్మృతమ్ ॥27॥

నిశ్చితార్థ సమయమున వరునివైపువారు పెట్టినది, అత్తవారింటికి వెళ్ళునపుడు ప్రీతితో ఇచ్చునది, భర్త ఇచ్చునది, సోదరుడు ఇచ్చునది, తల్లి ఇచ్చునది, తండ్రి ఇచ్చునది – ఈ ఆరు విధములైన ధనము 'స్త్రీధనము' అని చెప్పబడినది.

బ్రహ్మక్షత్రవిశాం ద్రవ్యం శూద్రస్యైషామనుగ్రహాత్ ।
బహుభ్యో న ప్రదేయాని గౌర్గృహం శయనం స్త్రియః ॥28॥

శూద్రునకు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యుల అనుగ్రహముచే లభించిన ధనము, గోవు, గృహము, శయ్య, స్త్రీ – ఇవి అనేకులకు (అందరికీ) దానము చేయరానివి. దానం చేసిన అది పాపహేతువగును.

కులానాం తు శతం హన్యాదప్రయచ్ఛన్ ప్రతిశ్రుతమ్ ।
దేవానాం చ గురూణాం చ మాతాపిత్రోస్తథైవ చ ॥29॥

పుణ్యం దేయం ప్రయత్నేన యత్పుణ్యం చార్జితం క్వచిత్ ।
ప్రతిలాభేచ్ఛయా దత్తం యద్ధనం తదపార్థకమ్ ॥30॥

మాట ఇచ్చి తరువాత దానం చేయనివాని నూరుకులములు నశించును. ఎటుల ఎక్కడ సంపాదించిన ధనమయినను పుణ్యదేవతలకు, ఆచార్యులకు, తల్లిదండ్రులకు ప్రయత్నపూర్వకముగ సమర్పించాలి. పుణ్యము వలన సంపాదించినది కొంచెమే అయినను దానిని దానము ఇచ్చుటకే ప్రయత్నించాలి. లాభమునపేక్షించి ఇచ్చిన దానము నిష్ఫలము.

శ్రద్ధయా సాధ్యతే ధర్మో దత్తం వార్యపి చాక్షయమ్ ।
జ్ఞానశీలగుణోపేతః పరపీడాబహిష్కృతః ॥31॥

అజ్ఞానాం పాలనాత్త్రాణాత్తత్పాత్రం పరమం స్మృతమ్ ।

ధర్మము శ్రద్ధచేత సిద్ధించును. శ్రద్ధతో ఉదకమిచ్చినను అది అక్షయమగును. జ్ఞాన – శీల – సంపన్నుడు, ఇతరుల నెన్నడనూ పీడించనివాడు, అజ్ఞానవంతులైనవారిని రక్షించువాడు, కాపాడువాడు (దానమునకు) పాత్రుడని చెప్పబడినాడు.

మాతుః శతగుణం దానం సహస్రం పితురుచ్యతే ॥32॥

అనంతం దుహితుర్దానం సోదర్యే దత్తమక్షయమ్ ।
అమనుష్యే సమం దానం పాపే జ్ఞేయం తునిష్ఫలమ్ ॥33॥

తల్లికిచ్చిన దానము వందరెట్లు ఫలమును, తండ్రికిచ్చిన దానము వేయిరెట్ల ఫలము నిచ్చును. పుత్రికకు, సహోదరునకు ఇచ్చిన దానము అనంతము, అక్షయఫలము నిచ్చును. మనుష్యేతరప్రాణుల కిచ్చిన దానము ఎక్కువ తక్కువలు గాక, సమానముగా వుండును. పాపాత్ములకిచ్చు దానము పూర్తిగ నిష్ఫలము.

వర్ణసంకరే ద్విగుణం శూద్రే దానం చతుర్గుణమ్ ।
వైశ్యే చాష్టగుణం క్షత్రే షోడశకం ద్విజ బ్రువే ॥34॥

వేదాధ్యాయే శతగుణమనంతం వేదబోధకే ।
పురోహితే యాజకాదౌ దానమక్షయముచ్యతే ॥35॥

శ్రీవిహీనేషు యద్దత్తం తదనంతం చ యజ్వని ।

వర్ణసంకరునికిచ్చిన దానం రెట్టింపు ఫలమును, శూద్రునకిచ్చు దానం నాలుగు రెట్లును, వైశ్యునకుగాని క్షత్రియునకు గాని ఇచ్చిన దానము ఎనిమిది రెట్లును, నామమాత్ర బ్రాహ్మణునకు చేసిన దానం పదునారు రెట్లును, వేదాధ్యయనం చేయు బ్రాహ్మణునకిచ్చినది వందరెట్ల ఫలమును, వేదార్థవేత్తకిచ్చినది అనంతఫలము నిచ్చును. పురోహితులకు, యజ్ఞము చేయించువారికిచ్చునది అక్షయమగునని చెప్పబడినది. దరిద్రుడయిన బ్రాహ్మణునకు, యజ్ఞముచేసిన బ్రాహ్మణున కిచ్చునది అనంతఫలదాయకము.

అతపస్త్వనధీయానః ప్రతిగ్రహరుచిర్ద్విజః ॥36॥
అంభస్యశ్మప్లవేనైవ సహ తేనైవ మజ్జతి ।

తపస్సు చేయని, స్వాధ్యాయము చేయని, కేవలము దానమును స్వీకరించుటకు మాత్రమే ఇష్టపడు బ్రాహ్మణుడు రాతినావమీద గూర్చున్నవానితో సమానుడు. అతడా నావతో పాటు మునిగిపోవును.

స్నాతః సమ్యగుపస్పృశ్య గృహ్ణీయాత్ప్రయతః శుచిః ॥37॥

ప్రతిగృహీతా సావిత్రీం సర్వదైవ ప్రకీర్తయేత్ ।
తతస్తు కీర్తయేత్సార్థం ద్రవ్యేణ సహ దైవతమ్ ॥38॥

బ్రాహ్మణుడు స్నానాచమనాదులతో శుద్ధుడై దానం స్వీకరించాలి. దానము పట్టువాడు సదా గాయత్రీజపము చేయాలి. దానితో పాటు ప్రతిగ్రహించిన ద్రవ్యమును, దేవతపేరును ఉచ్చరించాలి.

ప్రతిగ్రాహీ పఠేదుచ్చైః ప్రతిగృహ్య ద్విజోత్తమాత్ ।
మందం పఠేత్క్షత్రియాత్తు ఉపాంశు చ తథా విశః ॥39॥

మనసా చ తథా శూద్రాత్స్వస్తివాచనకం తథా ।

ప్రతిగ్రాహి (దానమును పట్టువాడు) శ్రేష్ఠుడైన బ్రాహ్మణుని నుండి ప్రతిగ్రహించునపుడు ఉచ్చైఃస్వరమునను, క్షత్రియుని నుండి గ్రహించునపుడు మందస్వరమునను, వైశ్యుని నుండి గ్రహించునపుడు ఉపాంశువుగను జపము చేయవలెను. శూద్రునినుండి ప్రతిగ్రహము చేసినపుడు మానసికజపమును., స్వస్తివాచనమును చేయాలి.

అభయం సర్వదైవత్యం భూమిర్వై విష్ణుదేవతా ॥40॥

కన్యా దాసస్తథా దాసీ ప్రాజాపత్యాః ప్రకీర్తితాః ।
ప్రాజాపత్యో గజః ప్రోక్తస్తురగో యమదైవతః ॥41॥

మునిశ్రేష్ఠా! (ద్రవ్యములకు అధిష్ఠానదేవతలు చెప్పబడుచున్నారు) అభయము నిచ్చుటకు సర్వదేవతాగణము, భూమికి విష్ణువు అధిష్ఠానదేవత, కన్యకు, దాసీదాసులకు, గజములకు ప్రజాపతి, అశ్వములకు యముడు అధిష్ఠానదేవత.

తథా చైకశఫం సర్వం యామ్యశ్చ మహిషస్తథా ।
ఉష్ట్రశ్చ నైరృతో ధేనూ రౌద్రీ ఛాగోఽనలస్తథా ॥42॥

ఆప్యో మేషో హరిః క్రోడ ఆరణ్యాః పశవోఽనిలాః ।
జలాశయం వారుణం స్యాద్వారిధానీ ఘటాదయః ॥43॥

ఒక డెక్కగల పశువులకు సర్వదేవతాగణము, మహిషమునకు యముడు, ఒంటెకు నిరృతి, ధేనువుకు రుద్రుడు, మేకకు అగ్ని, గొఱ్ఱె – సింహము – వరాహము – వీటికి జలదేవత. వన్యపశువులకు వాయువు. జల పాత్ర – ఘటాది – జలాశయములకు వరుణుడు అధిష్ఠానదేవత.

సముద్రజాని రత్నాని హేమలోహాని చానలః ।
ప్రాజాపత్యాని సస్యాని పక్వాన్నమపి సత్తమ ॥44॥

గాంధర్వం గంధమిత్యాహుః వస్త్రం బార్హస్పతం స్మృతమ్ ।
వాయవ్యాః పక్షిణః సర్వే విద్యా బ్రాహ్మీ తథాఽఽంగకమ్ ॥45॥

సారస్వతం పుస్తకాది విశ్వకర్మా తు శిల్పకే ।
వనస్పతిర్ద్రుమాదీనాం ద్రవ్యదేవా హరేస్తనుః ॥46॥

సముద్రము నుండి ఉత్పన్నములయిన రత్నములకు, స్వర్ణలోహాది ధాతువులకు అగ్ని, పక్వాన్నమునకు - ధాన్యమునకు ప్రజాపతి, సుగంధములకు గంధర్వుడు, వస్త్రములకు బృహస్పతి, అన్ని పక్షులకు వాయువు, విద్యకు, విద్యాంగములకు బ్రహ్మ, పుస్తకాదులకు సరస్వతి, శిల్పమునకు విశ్వకర్మ, వృక్షములకు వనస్పతి దేవతలు. ఈ సమస్తద్రవ్యములు, దేవతలు శ్రీమహావిష్ణువునకు అంగములే.

ఛత్రం కృష్ణాజినం శయ్యా రథ ఆసనమేవ చ ।
ఉపానహౌ తథా యానముత్తానాంగిర ఈరితమ్ ॥47॥

ఛత్రము - కృష్ణాజినము - శయ్యా - రథ - ఆసన - పాదుక - వాహనములకు ఊర్ధ్వాంగిరసులు దేవతలు.

రణోపకరణం శస్త్రం ధ్వజాద్యం సర్వదైవతమ్ ।
గృహం చ సర్వదైవత్యం సర్వేషాం విష్ణుదేవతా ॥48॥

శివో వా న తతో ద్రవ్యం వ్యతిరిక్తం యతోఽస్తి హి ।
ద్రవ్యస్య నామ గృహ్ణీయాద్దదామీతి తథా వదేత్ ॥49॥

తోయం దద్యాత్తతో హస్తే దానే విధిరయం స్మృతః ।
విష్ణుర్దాతా విష్ణుర్ద్రవ్యం ప్రతిగృహ్ణామి వై వదేత్ ॥50॥

స్వస్తిప్రతిగ్రహం ధర్మం భుక్తిముక్తిఫలద్వయమ్ ।

యుద్ధమునకుపకరించు సామగ్రికి, శస్త్రములకు, ధ్వజాదులకు సర్వదేవగణములు దేవతలు. గృహమునకును సర్వదేవగణములు దేవతలు. సకలపదార్థములకు దేవత విష్ణువు లేదా శివుడు. ఎందువలననగా ఏ పదార్థము కూడా ఆ దేవతల కంటే భిన్నముగ లేదు. గనుక దానముచేయుసమయమున ముందుగా ద్రవ్యముపేరు చెప్పి, తరువాత 'దదామి' అని పలికి, సంకల్పజలమును ప్రతిగ్రహీత చేతిలో విడువవలెను. దానగ్రహీత "విష్ణువే దాత, విష్ణువే ద్రవ్యము, నేను ఈ దానమును స్వీకరించుచున్నాను. ధర్మానుగుణమగు ఈ దానము (భుక్తి ముక్తి) కల్యాణ ప్రదమగు గాక" అని పలుకవలెను.

గురూన్ భృత్యానుజ్జిహీర్షురర్చిష్యన్ దేవతాః పితౄన్ ॥51॥

సర్వతః ప్రతిగృహ్ణీయాన్న తు తృప్యేత్స్వయం తతః ।
శూద్రీయం న తు యజ్ఞార్థం ధనం శూద్రస్య తత్ఫలమ్ ॥52॥

గురువు (మాతాపితరులను), భృత్యు (తనపై ఆధారపడినవార)ల పోషణార్థము, దేవతాపితృపూజార్థము, అందరినుండి దానము స్వీకరించవచ్చును. కాని దానిని తన కొరకై వినియోగించరాదు. శూద్ర ధనమును యజ్ఞకార్యమునకు వినియోగించరాదు. అట్లుచేసిన ఆ యజ్ఞఫలము అతనికి చెందిపోవును.

గుడతక్రరసాద్యాశ్చ శూద్రాద్గ్రాహ్యా నివర్తినా ।
సర్వతః ప్రతిగృహ్ణీయాదవృత్యా కర్షితో ద్విజః ॥53॥

వృత్తివిహీనుడైన బ్రాహ్మణుడు శూద్రుని నుండి బెల్లము, మజ్జిగ, రసము మొదలగు పదార్థములను గ్రహించవచ్చును. జీవిక నడవని బ్రాహ్మణుడు అన్నిటినీ గ్రహించవచ్చును.

నాధ్యాపనాద్యాజనాద్వా గర్హితాద్వా ప్రతిగ్రహాత్ ।
దోషో భవతి విప్రాణాం జ్వలనార్కసమా హి తే ॥54॥

ఎందువలననగా బ్రాహ్మణుడు సహజముగ సూర్యాగ్నుల వలె పవిత్రుడు. అందువలన ఆపత్సమయము నందు నిందితులకు చదువు చెప్పుట, యజ్ఞము చేయించుట, దానము గ్రహించుట చేయవచ్చును. దీనివలన అతనికి పాపము రాదు.

కృతే తు దీయతే గత్వా త్రేతాస్వానీయ దీయతే ।
ద్వాపరే యాచమానాయ కలౌ త్వనుగమాన్వితే ॥55॥

కృతయుగమున బ్రాహ్మణుని ఇంటికి వెళ్ళి దానమిచ్చెడివారు. త్రేతాయుగమున తమ యింటికి పిలిచి దానము యిచ్చెడివారు. ద్వాపరమున బ్రాహ్మణుడు అడిగినచో దానము ఇచ్చెడివారు. కలియుగములో వెంబడించిననే దానము చేయుదురు.

మనసా పాత్రముద్దిశ్య జలం భూమౌ వినిక్షిపేత్ ।
విద్యతే సాగరస్యాంతో నాంతో దానస్య విద్యతే ॥56॥

సముద్రముయొక్క అంతమును పొందవచ్చును గాని దానమునకు అంతముండదు. దాత తన మనస్సులో ఈ క్రింది విధంగా సత్పాత్రునుద్దేశించి సంకల్పించి జలము నేలపై విడువవలెను.

అద్య సోమార్కగ్రహణసంక్రాంత్యాదౌ చ కాలకే ।
గంగాగయాప్రయాగాదౌ తీర్థదేశే మహాగుణే ॥57॥

తథా చాముకగోత్రాయ తథా చాముకశర్మణే ।
వేదవేదాంగయుక్తాయ పాత్రాయ సుమహాత్మనే ॥58॥

యథానామ మహాద్రవ్యం విష్ణురుద్రాదిదైవతమ్ ।
పుత్రపౌత్రగృహైశ్వర్యపత్నీధర్మార్థసద్గుణాః ॥59॥

కీర్తివిద్యామహాకామసౌభాగ్యారోగ్యవృద్ధయే ।
సర్వపాపోపశాంత్యర్థ్యం స్వర్గార్థం భుక్తిముక్తయే ॥60॥

ఏతత్తుభ్యం సంప్రదదే ప్రీయతాం మే హరిః శివః ।
దివ్యాంతరిక్షభౌమాదిసముత్పాతౌఘఘాతకృత్ ॥61॥

ధర్మార్థకామమోక్షాప్త్యై బ్రహ్మలోకప్రదోఽస్తు మే ।

'నేను ఈరోజున సూర్యగ్రహణసమయమున లేదా చంద్రగ్రహణసమయమున, లేదా సంక్రాంతి సమయమున, గంగా - గయా - ప్రయాగాద్యనంతగుణసంపన్నమగు తీర్థదేశమున, (అముక పలానా) గోత్రము కలవాడు, వేదవేదాంగవేత్త, మహాత్ముడు, సత్పాత్రము అయిన అముక (పలానా) శర్మకు విష్ణువునకు లేదా శివునకు లేదా మరొక దేవతకు సంబంధించిన అముక (పలానా) ద్రవ్యమును - పుత్ర - పౌత్ర - గృహ - ఐశ్వర్య - పత్నీ - ధర్మార్థ సద్గుణముల కొరకు, కీర్తి - విద్యా - మనోరథ - సౌభాగ్య - ఆరోగ్యాదుల ప్రాప్తికొరకు సమస్త పాపశాంతికొరకు, స్వర్గముకొరకు, భుక్తిముక్తులకొరకు, నీకు దానము చేయుచున్నాను. మంగళమయుడైన శ్రీహరి, లేదా పరమశివుడు సంతృప్తుడగును గాక! ద్యు - అంతరిక్ష - భూలోకములకు సంబంధించిన సమస్త ఉత్పాతములను నశింపచేయు శ్రీమహావిష్ణువు, పరమశివుడు ప్రసన్నుడై, ధర్మార్థకామమోక్షములను ప్రసాదించి, బ్రహ్మలోకమును ప్రసాదించుగాక"! అని చెప్పవలెను.

యథా నామ సగోత్రాయ విప్రాయాముకశర్మణే ॥62॥
ఏతద్దానప్రతిష్ఠార్థం సువర్ణం దక్షిణాం దదే ।
అనేన దానవాక్యేన సర్వదానాని వై దదేత్ ॥63॥

తరువాత అముక (ఫలానా) గోత్రముగల బ్రాహ్మణుడైన అముక (పలానా) శర్మకు ఇచ్చిన దానము సఫలమగుటకై సువర్ణదక్షిణ నిచ్చుచున్నాను అని దానవాక్యమును చెప్పి సమస్తదానములు చేయాలి.

ఇత్యాది మహాపురాణే ఆగ్నేయే దానపరిభాషావర్ణనం నామ నవాధికద్విశతతమోఽధ్యాయః ॥209॥

అగ్నిమహాపురాణంలో దానపరిభాషా కథనమనే రెండు వందల తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

అగ్నిపురాణం పూర్వార్ధం సమాప్తం.

